TIGHT BINDING BOOK

UNIVERSAL
LIBRARY
OU_204637
UNIVERSAL
LIBRARY

OUP--881—5-8-74—15,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81.1 Accession No. T724

Author R18A ఆముక్త మాల్యద.

Title

This book should be returned on or before the date last marked below.

1971

విష్ణుచిత్తీయము

ఆముక్తమాల్యద



PUBLISHED BY
A. RAMASWAMY SASTRULU & SONS,
"THE VEDA SAKA MAHA SHAVALEE",
59, MALLA REDDY STREET, MADRAS.

1st Edition 1000
2nd Edition 1500
3rd Edition 2000
4th Edition 1000

యొరుగుమీాద నిద్రించుచున్న బ్రాహ్మణునిలో
న్యాగ్రమం దిచట నేల యొంటిగాా బరుండి
''అయ్యా! నేనుపర దేశపుబ్రాహ్మణుడను. ా
జేసికొని నేతుస్నా నేచ్ఛచే రామేశ్వరమ
నంతలోా బ్రొద్దు గ్రుంక చీాకటి పడినంద
బండుకొంటి'' నని విప్రుడు మాాయు :
స్థమం! నీవనేక దేశములా జూచివ
మిత్తి తాాచ' అనుా
యుందువు. నీకనే
ధ్యానిలో సారన
ఖ్యంపగా

్యము గలవాఁ డీవరాలమూటఁ బుచ్చుకొన
ుకుఁ బ్రకటనప త్రికల నంపుమని ఉపదేశిం
రాజు మిక్కిలి సంతోషించి తన పురోహి

ేవులు, కాపాలికులు, శాక్తేయులు,
, సాంఖ్యులు, పాశుపతులు మొదలు
వడిన సిద్ధాంత ప్రవర్తకు లగువారు
రకు వచ్చి రాజాస్థాన

టప త్రికా
గవచ్చిం

మన్నారాయణుఁడే పరుఁడనియు, అతఁడే ఉపాస్యుఁడనిఁ
మోక్షప్రదాతయనియు సిద్ధాంతీకరించెను. అంతట విదా
స్వయముగాఁ దెగి నేలఁగూలెను. ప్రతివాదు లండఱు
చిత్తులయిరి. రాజు విష్ణుచిత్తుని సామర్థ్యమునకు భ
నకు సంతసిల్లి యాతని నేనుంగున్నె నెక్కించి ఊరే
మును గావించెను. ఆసమయమందుఁ దనభక్తిఁ
మాభ్యుదయము నీక్షింపఁగోరి లక్ష్మీకాంతుఁడు
యుఁడై యంతరిక్షమున గరుడవాహ నుఁడ
మును ప్రసాదించెను. విష్ణుచిత్తుఁ
సూక్ష్మ వాక్యములతో స్తుతించి
గ్రామమునకుఁ బోయెను.

బ్రాహ్మణుఁ డొకఁడు కృష
మధురలో రాజపురోహితునిం
పండుకొని తోడి విప్రులతో న
నొకటిన్నెన " మాసాద్ధమట్లే
తికిఁ బోవుచుండఁగా వినెన
మును విష్ణుచిత్తుఁడు భాగవ
వ్యయపఱచుటచేఁ దిక్కుఁడఁ
గృహమును మణిమయమ
పుమని దేవశిల్పి యగు
ున్నది. ఈ కథ
ాయంశములు గానరా
ోపన్యాసమున జేయ

ండలి వీరనారాయణపురము. తండ్రి పేరు ఈశ్వరముని.
నగ జోళదేశమునేలు రాజుయొక్క పురోహితుఁడు
గనునతఁడు లోకాతిశాయి పాండిత్యము గలవాఁడై ఆకాం
ంననుండు పండితుల నందఱను వాదమం దోడించి వారి
ొనుచు "విద్వజ్జనకోలాహలుఁడ"ను బిరుదము
ం యామునముని తనగురువునొద్దఁ బొకముును
పురోహితుఁడు తన కీయవలసిన కరము నిమ్మని
కొక- ాబు నంపెను. ఆగురువు దరిద్రుఁడగు
ందఁజూచి యామునార్యుఁడా పత్రి
శియొక పత్రిమును దీసికొని "నవ
లతంత్రపారగా, అపితు ప్రతీవాది
ా" అను శ్లోకమును దానిపై
పురోహితుఁడగు ఆక్కయాళ్వా
ంప నారాజు తనపురోహితు
చ్చేయు మని యామునార్యునిఁ

రాజసభకుం బోయెను.
ాధ్యస్థ్యము వహించుటకు
ి. అ ్తఆ శ్రీవైష్ణవమత
మనపురోహితుని యీ
సెను.అందులకు రాజు
ి నీకర్ణరాజ్య మొస
ఁ ేకు నీ
ుఁ

కళనలెదినదినప్రవర్ధమాన యౌచు నసమాన
నేత్రాహ్లాదకారిణియయ్యె. చిన్ననాఁటనుండిఁ
మెండుగ నుండెను. శ్రీమన్నారాయణునిఁదప్ప
వానినైనఁ బెండ్లియాడనని ప్రతినవట్టెను. తన
స్వామికొఱకు నమర్చిపెట్టినకుసుమమాలికల మె
కొప్పున ధరించి బావిలో సౌందర్యమును జూ
దండల నెప్పటియట్ల తండ్రికిఁ దెలియకుండఁ బు
ష్పట్లనేకదినములు జరుగఁగా నొకనాఁ డామెమా
నుట జనకుని కంటఁబడెను.అతఁ డామెను నోనాఁ
కర్పించఁదగిన మాలికల నీ విట్లు ధరించుట య
మందలించి యాదివసమున స్వామికి మాలికాసవ
ఆనాఁటిరాత్రి స్వామి విష్ణుచిత్తునికి స్వప్నమందు
ములు సమర్పించక పోవుటకుఁ గారణ మడిగెను.
''స్వామీ ముగ్ధయగు నాపుత్రిక భాల్యసులభ చ
లికను ధరించఁగా జూచి యది నిర్మాల్య మయ్యెన
మఱియొకటిఁ గట్ట బూవులు లేకపోయెను. తుమింప
స్వామి నవ్వితోష్ణపుటముతో నిట్లనియె.''ఓయీ! ఆ
ఱుంగనివాఁడ వగుటచే నిట్లుగర్చితివి. ఆమె లోక
విభూతియం దిట్టిరూపముతో నవతరించిన లక్ష్మి.
నీకు లభించెను. ఇటనుండి నీవు నిర్మించుమాలికల
ప్పున నలంకరించి పిమ్మట మాకుఁదెమ్ము.ఆమె దాల్చిన
స్పృహణీయము. ఆమె కబరీ సంపర్కములేని ప్రజ
అప్పటినుండి విష్ణుచిత్తుఁ డామెయందు పుత్రికయను
మును విడిచి పరదేవతా భావమును జూపఁదొడఁగె.
ముగా గోదాదేవి సంప్రాప్త యౌవనయై గోపికలవ
దత్యర్థానురాగముఁ బూని అహర్నిశములు దత్ప్రాప్తి
చుండెను. కృష్ణసంశ్లేషముకొఱకు గోపాంగనలు కాత
నాచరించిరని విని యీమెయు వారిననుకరించి ధనుర్
ప్పది రోజులు వేకువజామునలేచి తోడిబాలికలతో

సేవించుచు దినమునకొక్కొక్కగాథను(శ్లోకము)
చి స్వామిసన్నిధిని విన్నవించుచు వ్రతము జే
ఎయం దీమె అత్యంతాసుర క్షయై విగళితాన్య
క ర్తవ్యతామూఢుఁడై విస్మృచిత్తుఁ డొకనాఁ డీమె
తో విన్నవింప నాశౌరి యీమెను శ్రీరంగము
గనాథునకిచ్చి వివాహముఁ జేయు మని ఉపదేశిం
ట్లు గావింప నీమె రంగనాథుని సాయుజ్యపదవి

ంపరాప్రభావములో వక్కాణించఁబడిన గోదా
గా ప్రబంధములోఁ జెప్పఁబడిన కథకును గొంచెము
న; ఈ గోదాదేవి పూర్వభవమున భూదేవిగావున
సువలన మరాళికా, స్రగ్వినీ, ఏకావళీ, హారిణీ,
మధేయములుగల నాగకన్యక లీమెతోఁగూడ నీ
సుములో బ్రాహ్మణ గృహములయం దవతరించి
లులయి యుండిరని కవి చెప్పుచున్నాఁడు. ఇదిగాక
ము. అనఘత్యుఁడు ఛాందసుఁడు లోకానుభవ విహీ
వింత్తుఁడు కృష్ణునియం దనురాగముగల గోదాదేవియొ
నెఱుంగఁజాలక వటపత్త్రశాయిస్వామితోనామెకున్నా
దని దైన్యముతో విన్నవింప నాస్వామి లోకస్థితి నెఱుఁ
న్యమునకు నవ్వి ''తొల్లిభూదేవికి వహనసమయమందు
ఁ జెప్పఁబడిన చండాల బ్రహ్మరక్షస్సంవాద మను నొక
ఁకిఁదెల్పి యీ నీపుత్త్రిక పూర్వజన్మంబున ధాత్రీకాంత
నకల పూజోపచారంబులలో గానంబె నా కెక్కువ ప్రీతి
శేషఫలప్రదం బనియు నక్కథలో వినియుండుటవలన
మై యవతరించి ప్రత్యహంబును తనకు భగవంతునియం
రాగమును బట్టఁజాలక యీరీతినిఁ బాటలబాడుచు
న్నది. వేఱొండుగాదు. నీకుమేలయ్యెడు ఈమెను రంగేశు
గంబునకుఁ దోడుకొని పొమ్మని సెలవిచ్చెను.

చండాల బ్రహ్మరాక్షస్సంవాదము.

ఈకథ వరాహపురాణాంతర్గతము. వరాహభూదేవి సంవాదములో భగవద్ధ్యాన మాహాత్మ్యమును బ్రతిపాదించు నలువదినాలుగవ సర్గలో నిట్లు చెప్పఁబడినది.

శ్రీవరాహ ఉవాచ.శ్లో.''జాగర్తేతు విశాలాక్షి జానతోవా ప్య జానతః,యోమే ప్రణామయ తే గీతం మమభక్త్యా వ్యవస్థితః, యావంతి త్వ క్షరాణ్యత్ర గీయమానే యశస్వినిి, తావ ద్వర్షసహస్రాణి స్వర్గలోకే మ హీయ తే,ఏవం తు వచనం శ్రుత్వా తత్పిసాచాద్వసుంధరా, వరాహరూపి ణం దేవం ప్రత్యువాచ శుభాననా, అహో గీత ప్రభావోవై య స్త్వ యా పరికీర్తితః, కశ్చిద్గీతప్రభావేన సిద్ధిం ప్రాప్తో మహాతపాః, వదస్వ మమ దేవేశ ప్రసాదసుముఖో యది''.

శ్రీభగవానువాచ. ''శృణు తత్త్వే నమే భూమే కథ్యమానం యశస్విని, యస్తు గీతప్రభావేన సిద్ధిం ప్రాప్తో మహాతపాః, అ స్తి దక్షిణదిగ్భాగే మహేంద్రోనామ పర్వతః, తత్ర క్షీరనదీ పుణ్యా దక్షిణే సాగరంగమా, తత్రసిద్ధాశ్రమే భద్రే చండాలఃకృతనిశ్చయః, దూరా జ్జాగరణే గాతిమమ భక్త్యావ్యవస్థితః'' అని యున్నది.

ఈ చండాలుఁడు పరమభక్తుఁడు తననివాసమునకుఁ గొంత దవ్వుగా మఱియొకయూరిలోనున్న దేవాలయమునకుఁ బోయి యచట భగవత్సన్నిధియందు నిత్యము భగవత్కల్యాణ గుణప్రతిపాదకము లగు గీతములఁ బాడుచు భగవంతుని స్తోత్రము జేయుచుండును. ఇట్లు పదినంవత్సరములు గానక్షైంకర్యముచేఁ గడపెను. ఒక కాలమందు కార్తిక శుక్ల ద్వాదశినాఁటిరాత్రి యామముకాఁగా వీణనెత్తుకొని మంగళశాసినిఁ బాడుటకు దేవాలయమునకుఁ జనుచుండెను.''కాము దస్యతు మానస్య ద్వాదశ్యాం శుక్లపక్షే,సుస్థే జనేగతే యామే వీణా మాదాయ నిర్యయౌ'' అంతట దారిలో బలవంతుఁడు క్రూరుఁడు నైన బ్రహ్మరాక్షసుఁ డొకఁడు వీనిని బట్టుకొని ''నేఁటికి పదిదినములనుండి నాకాహారము లభించలేదు. దైవవశమున నీవు నాకంటఁబడితివి. నిన్ను భక్షించెదన''ని చెప్పెను. దానికేమాలదాసరి భయము నొందక ''అ ట్లైన నీవు నాశరీరమును భక్షింపవచ్చును. ఈశరీరము నీదియే. కాని నే

నీప్రాంతముననున్న దేవనదనమునకుంబోయి భగవత్సన్నిధిలో మంగళ కైశికీగానముచే భగవంతుని రంజింపఁజేసి సూర్యుఁడుదయించకమునుపు నీకడకుఁ దప్పకరాఁగలను. నామాటనమ్ము మ" నిచెప్పి రాక్షసునకు విశ్వాసముఁబుట్టించుట కనేకవిధముల శపథముల జేసెను. ఎంత నమ్మించినను దనుజుఁడు నరకు గొననందున నెట్టకేలకు శ్రీమన్నారాయణు నన్యదేవతలతోఁ సమానముగాఁ జూచినవాని మహాపాతకమును బొందెదనన నా రాక్షసుఁడు వానిని విడిచిపెట్టెను. వాఁడును ద్వరితగతి దేవళమునకుఁ జని యారాత్రియంతయు జాగరణ మొనరించి కైశికి గానముచే సర్వేశునిఁగీర్తించి తరువాత స్వప్రతిజ్ఞానుగుణముగ రక్షోని వాసభూత మగు న్యగ్రోధపాదపంబు దరిఁజేరి "ఇదె చూడు, వచ్చి యున్నాఁడను. నీయిచ్చవచ్చినటుల నన్నిక భక్షింపు మ"ని ఎలుగెత్తి చెప్పెను. ఆమాట విని రాక్షసుఁడీ మాలదాసరిసత్యప్రతిజ్ఞకు విస్మయ ము నొంది, " ఆహా! వీఁ డెట్టి మహానుభావుఁడు! వీనివలన నా కీదుర వస్థ నివృత్తంబగు న"ని తలంచి,"ఓయి చండాలుఁడా! త్వమద్యరాత్రౌ చండాల విష్ణో ర్జాగరణంప్రతి, ఫలంగీతన్యమే దేహి" నీ వీరాత్రి విష్ణు సన్నిధిలో జాగరణముజేసి పాడిన పాటయొక్క ఫలమును నాకిచ్చి తరిం పఁజేయుము. లేక తదర్ధమయిన నొసంగుము ; అందులకు సమ్మతింప వేని యొకయామములోఁ బాడినపాటయొక్క ఫలమ్మైన నాకమ్ము ; దానికి నంగీకారము లేనియడఁ గొనపాట యగు కైశికియొక్క సుకృ తము నయిన నాకు ధారవోయు మ"ని రాక్షసుఁడు దాసరి పాద ములపైఁబడి పలువిధములఁ బ్రార్థింప దుట్టతుద కాతఁడు కరుణించి కైశికీ గానఫలము నిచ్చెను. తక్షణంబ వాని పిశాచత్వము నివర్తిం చెను. ఇట్లు శ్వపాకుని కృపచే నివృత్తరక్షోజన్ముఁడైన యాతఁడు బ్రా హ్మణుఁడై యెదుటనిలిచి తనపూర్వజన్మవృత్తాంతము నిప్పగిదిం జెప్పె. " నేను పూర్వము చరకగోత్రోత్పన్నుఁడనైన సోమశర్మ యను విప్రుఁ డ. నేను చేయఁబూనినయజ్ఞకర్మ సమాప్తి నొందకమున్ను శూలదోష ముచే దీక్షాదినములలో మృతినొందితిని. దాన నీజన్మము సంభవించెను. నీదయచే నిపు డుత్తీర్ణుఁడనైతిని. పోయి వచ్చెద, సెలవిమ్ము." అని పలికి యా మాతంగుని వీడ్కొల్పి తనయిచ్ఛం జనెను.

పై నుపపాదింపఁబడిన మాతంగ బ్రహ్మారక్షస్సంవాదమునకు బ్రధానకథతో సంబంధము లేకపోయినను కవి యేదోయొక విధమున సంబంధముఁ గల్పించి కొన్ని మార్పులఁజేసి దీనిలో విశిష్టాద్వైత మతసంప్రదాయంబును, యుక్తి చాతుర్యంబును, జ్ఞానపూర్తియుం గనఁబఱచి మిక్కిలి సొగసుగా వ్రాసినాఁడు ? ఎట్లన.

మాలదాసరి తనపల్లెనుండి తిరుక్కురుంగుడి యను దివ్యదేశ మందున్న దేవాలయమునకుఁ బోవుచుండ మార్గమధ్యమున రాక్షసునిచేఁ బట్టుకొనఁబడియె. అనేకనీతులను ధర్మములను సయుక్తిక ముగ బోధించినను విడువలేదు. తుద ''కన్యదేవతలతో శ్రీమన్నారాయణునిఁ దుల్యముగాఁ జూచినవాని పాపము నొందినవాఁడ నగుదు'' నని ఘోరప్రమాణముఁజేయఁగా రాక్షసుఁడు వానిని విడిచెను. దాసరి కురుంగుడినంబి కోవెలకుఁ జని క్షేశికగానముచే భగవంతు నానందింపఁజేసి తిరుగ బ్రహ్మారక్షస్సుకడకు వచ్చి ''నా ప్రతిజ్ఞా ప్రకారము వచ్చినాఁడను, నన్నిఁక భక్షింపుము''ని నుడివిన, యారక్కసుఁడు మనఃపరిపాకముఁ జెంది జ్ఞానోదయముఁ గలవాఁడై ''ఓయి మహానుభావా! ఇటపై నా అయోగ్యతను గణింపకుము. ఎవ్వఁడైన నీవంటి భాగవతవతంసుఁ డొకఁడు వచ్చి నన్నెన్నఁడైనఁ దరింప జేయునా యని వేచియుంటి. నీ విట్లనతిచ్చుట న్యాయమా. ను న్నీపిశాచత్వమునుండి యుద్ధరించుట కుపాయ మాలోచింపుము. ఘంటాకర్ణునికంటె నేనధికతర పాపమొనర్చలేదు. అట్టివానికి శ్రీయఃపతి పరిశుద్ధునిఁజేసి మహోన్నతపదవి నొసంగెను. ఆభగవంతుని భక్తులైన భాగవతులు నట్టివారె. ఎట్టిపాపులనైన రక్షించఁగలరు. కావున నీవిపుడు భగవత్సన్నిధిని బాడినపాటయొక్క ఫలము నాకిచ్చి నన్నురక్షింపుము''ని యనేక విధముల మొఱలిడ విష్ణుభక్తుఁడైన దాసరి యొప్పుకొనలేదు. అందుపై రాక్షసుఁడు గుర్వాజ్ఞ నుల్లంఘించి గోప్యమయిసమంత్రమును సకలజనుల కుద్ఘోషించిచెప్పిన శ్రీవైష్ణవసిద్ధాంత కర్తయగు శ్రీరామానుజుని పరసమృద్ధియు పరోపకారబుద్ధియును గొనియాడి నీవు నాపగిదిని నావిషయమయి యుపకరింప వలయునని ప్రార్థించి, తిరుగ నారామానుజమునియే మరియొకజన్మం[illegible]మ్యజామాతృయోగియై యవ

తరించె ననియు, నతఁడె కాలాంతరమున శఠకోపుఁడై జనించి జ్ఞాన హీనులయిన మనుజులకు జ్ఞాన ముపదేశించి భగవద్భక్తుల నొనరించె ననియుఁ జెప్పెను. ఇది శ్రీవైష్ణవమత సంప్రదాయగ్రంథ విరుద్ధము. శఠకోపునికంటె రామానుజముని చాలకాలమున కీవల జన్మించినవాఁడు. శఠకోపుఁడు విష్వక్సేనాంశ సంభూతుఁ డనియు, రామానుజముని శేషాంశసంభూతుఁ డనియు, విశిష్టాద్వైతమత గ్రంథములు చెప్పుచున్నవి. ఇదికాక మరియొకవిశేషము. శఠకోపునికంటె తరువాతి వాఁడైన రామానుజమునిని భూతకాలక్రియచేతను, ప్రాచీనుఁడైన శఠకోపుని తనకు సమకాలికుఁడైన వేదాంతదేశికుని భవిష్యత్కాలక్రియచేతను కవి నిర్దేశించెను.

వరాహపురాణాంతర్గత బ్రహ్మరాక్షసుఁ డెక్కడ? వానికంటె బహుకాలము తరువాత జనించిన శఠకోప రామానుజ వేదాంతదేశికాదులెక్కడ? అని చదువరులకుఁ గలుగు సంశయమును, కవి "ఇట్టి యేమ్యంబులు మదీయ దివ్యబోధంబున నెఱిఁగియుండుదు" నని" తన దివ్యజ్ఞానముతో భవిష్యత్తు నెఱిఁగి బ్రహ్మరక్షస్సు చెప్పినట్లు వాఁడిసి చమత్కారముగాఁ దొలఁగించెను.


పిమ్మట సిపిశాచము దానరితోఁ దనపూర్వవృత్తాంతమును జెప్పుటలో దానొకకాలమందు పథికసామర్థ్యముతో గ్రామాంతర మునకుఁ బోవుచుండ దారిలో దొంగ లడ్డగించుకొని బాటసారులను దోఁచుకొని రనియు, ఆదస్యువులతో నొకఁడు తనసంచిని దీసికొనఁగా నెదిరించిన తననుఁ గట్టితో నఱికెననియు, కాకశ్మశ్రునాముఁడగు నా చోరుని ఘోరరూపము దనకట్టెదుట వ్రేలాడదీసినట్లుండ వ్రణవేదనచే మృతినొందఁ దనకీ భీభత్సరూపము కలిగెననియుఁ జెప్పెను. ఇదియంతయు గురుపరంపరాస్వభావములో ననుక్తము. అంత దానరి యారక్కసునికి క్షేశికగాన సుకృత మొసంగుటవలన విప్రత్వంబె కాక భాగవతశ్రీయునుం గలిగి పరమానందభరితుండై యావిష్ణుభక్తునిఁ బూజించె. ముక్తసంసార సంగుండై బదరీవనాది పుణ్యక్షేత్రంబులఁ దీర్థయాత్రఁ జరింపఁబోయె.

ఖాండిక్య కేశిధ్వజసంవాదము.

ఇది శ్రీ పరాశర కృత శ్రీవిష్ణుపురాణషష్ఠాంశములో షష్ఠన ప్త మాధ్యాయములలోఁ బరాశరునిచే మైత్రేయబుషికిఁ జెప్పఁబడియె.

ఈకథ శ్రీమద్భాగవత నవమస్కంధమందు పదమూఁడవ యధ్యాయములో నించుకంత సూచన జేయఁబడినది.

''కృతధ్వజసుతో రాజ న్నాత్మవిద్యావిశారదః,
ఖాండిక్య కర్మతంత్రజ్ఞో భీతః కేశిధ్వజాద్గతః'' 20 శ్లో.



ఈఖాండిక్యకేశిధ్వజులు పైని వ్రాయఁబడిన వృత్తముచలన సన్నిదమ్ముల బిడ్డలని స్పష్ట మగుచున్నది. వీరిరువురు రాజ్యామిషలోలు లై చిరకాల మొకరితోనొకరు పోరాడిరి. తుదకు కేశిధ్వజుఁడు రాజ్య మును గెల్చుకొనఁగా ఖాండిక్యుఁడు మంత్రి పురోహిత భటవర్గముతో నరణ్యమునకుఁ జని పర్ణకుటీరంబుల నివసించుచుండెను. కేశిధ్వజుఁడు రాజ్యము వశపఱచుకొని స్వర్గోపాప్తికై యజ్ఞములఁ గావించుచుండ నొకకాలంబున మృతోద్దిష్టమయి విడువఁబడిన యజ్ఞపశువు వ్యాఘ్రుం బుచే భక్షితంబయ్యె. ఈయజ్ఞపశుభంగంబున కనుహ్రపంబుగఁ బ్రాయ శ్చిత్తంబు నెవ్వరును జెప్పఁజాలక ఖాండిక్యునికడకుఁ బోయి తెలిసికొని రమ్మని కేశిధ్వజున కుపదేశించిరి.

అపుడు కేశిధ్వజుఁడు ఖాండిక్యునియొద్దకుఁ జని వినయనమ్రుఁడై పశులోపమునకు నిమ్మృతిఁ గనుంగొని గురుదక్షిణ గ్రహింపు మని యాతని నిర్బంధించెను. అతఁడందుల కియ్యకొనక నీవాత్మవిద్యావిశారదుఁడవు గావున నాకాత్మతత్త్వము నుపదేశించి యీ సంసారబంధము నుండి తొలఁగింపుము. నా కితరకంటె నెద్దియుఁ బ్రార్థ్యతరము గాదని వేఁడుకొనెను. కేశిధ్వజుఁడు ఖాండిక్యునికి యథాపార్థితముగా నాత్మవిద్య నుపదేశించి యాతనికుమారునిఁ దోడితెచ్చి తా నపహరించిన రాజ్య మప్పాలుని కిచ్చి పట్టాభిషేకముఁ జేసెను.

కవి యీకథను లేశమును మార్చలేదు. శ్రీవిష్ణుపురాణమం దెట్లున్నదో అట్లనే వ్రాసియున్నాఁడు.

పాండ్యరాజులచరిత్రము.

ఈప్రబంధములో వర్ణింపఁబడిన మత్స్యధ్వజుఁడును దక్షిణమధురాపట్టణపురాజు పాండ్యవంశజుఁడు, విష్ణుచిత్తుని సమకాలికుఁడు. గావున నీతని కాలమును నిర్ణయించుటయు నీప్రకరణములోఁ బాండ్యులచరిత్రమును గొంత వివరించుటయుఁ బ్రాస్తావసర మని యెంచి యాపృత్తాంతము నిచటఁ బొందుపఱుచు చున్నాఁడను.

ఈపాండ్యవంశపురాజులు మిక్కిలి ప్రాచీనులు. దక్షిణహిందూదేశపుచరిత్రముఁ బట్టిచూడఁగా వీరు క్రీస్తుశకమునకు ముందు నాల్గవశతాబ్ది మొదలుకొని పదునాఱవ శతాబ్ది కొనవఱకు రాజ్యముఁ బాలించినట్లు కానవచ్చుచున్నది. వీరిరాజ్యమొకప్పుడు తూర్పుసముద్రతీరము మొదలుకొని పశ్చిమసముద్రతీరమువఱకును, దక్షిణమందు కన్యాకుమార్యగ్రమువఱకును వ్యాపించియుండె ననియు, నిప్పుడు మధుర తిరునెల్వేలి కోయంబుత్తూరు తిరువాన్కూరు ననునవి యారాజ్యములోని వనియు, గీర్కు భూగోళజ్ఞుఁడగు టాలమీ యనువాఁడు చరిత్రములో వ్రాసియున్నాఁడు. ఈపాండ్యులరాజ్యమునకు మధుర రాజధాని. యుధిష్ఠిరసోదరుఁడైన అర్జునుఁడు మలయధ్వజుఁడను రాజుయొక్క పుత్త్రికయగు చిత్రాంగదయం దొకకన్యకను బెండ్లియాడెననియు, వారుభయులకు జనించిన సంతానమువలన నీవంశమునకుఁ పాండ్యవంశ మని

వేరొండవె ననియు నొకపతిహ్యముగలదుకాని, యిట్టిపురాణగాథల సత్య త్వా సత్యత్వములను నిశ్చయించుట మనకు శక్యము గాదు. వీనివలన వా స్తవచరిత్రాంశ మేమియుఁ దేలదు. ఏలయన, మనపూర్వులు తాము రచించిన గ్రంథములయందుఁ దమభూపాపరిశ్రమమును దమకవితా చాతుర్యమును గనఁబఱచుటయందును, వఱ్ఱ్యలయిన నాయకులకు లేని మహిమల నారోపించి వాయుటయందు నెక్కువ శ్రద్ధను వహించిరి గాని, వా స్తవచరిత్రమును దెలుపుటయం దుత్సాహము జూపలేరి. అం దుచే మన ప్రాచీనగ్రంథములవలన నిపాండ్యుల వా స్తవచరిత్రమును మనము దెలిసికొనఁ జాలము.

Vincent Smith's "Ancient History of India", Krishnaswamy Aiyangar's "Ancient History of India", Dr. Bhandarkar's "History of Deccan", Kanakasabai Pillai's "Tamils 1800 Years ago" అనుగ్రంథములవలనను, సింహళద్వీపబౌద్ధుల మహావంశమను గ్రంథమునలనను, ప్రాచీనతమిడ వాఙ్మయములనలనను (Ancient Tamil Literature) ప్రథమపరాంతకుఁడు మొదలుకొని తృతీయ కులోత్తుంగుని వరకు రాజ్యమేలిన చోళదేశపు రాజుల శాసనములవలనను పాండ్యుల చరిత్రము సవిస్తరముగాఁ దెలియనగు.

తాను పాలించుచుండెడి భరతఖండమునందే కాక ఐరోపా మొదలగు విదేశములందుఁ గూడఁ బరమధార్మికుఁడని ప్రసిద్ధిగాంచిన అశోక మహారాజు సుమారు రెండువేల నూటడెబ్బది సంవత్సరముల క్రిందట రాజ్యముజేయుచున్నసమయమం దీతనిరాజ్య మీ భరతఖండ ములోఁ బెద్దభాగ మైయుండుటయేకాక దక్షిణమున మైసూరు రాజ్య మందున్న సిద్ధపురమువరకు వ్యాపించి యుండెను. అప్పుడీ హిందూ ద్వీపకల్పమునొక్క దక్షిణార్ధభాగము కొన్ని స్వతంత్రరాజకుటుం బములచేఁ బరిపాలింపఁబడుచుండెను. వానిలోఁ బ్రధానమయినది పాండ్యరాజ కుటుంబము. చిరకాలము ప్రందటనుండియు నీ పాండ్యు లుత్తమ నాగరకు లయియుండి రనుటకు శ్రీరామాయణము మహా భారతము వాయు మత్స్య మార్కండేయాది పురాణములు ప్రబల ప్రమాణములు. శ్రీరామాయణములో కిష్కింధాకాండము నలువది

యవసర్గలో సుగీవుడు సీతాన్వేషణార్థమయి దక్షిణదిక్కునకు బంపఁ బడిన హనుమదాది వానరపుంగవులతో "తతో హేమమయం దివ్యం ముక్తామణి విభూషితమ్, యుక్తం కవాటం పాండ్యానాం గతాద్రక్ష్యథవానరాః" అని చెప్పియున్నాఁడు. మహాభారతమందును పాండవ కనిష్ఠుఁడగు సహదేవుఁడు సభాపర్వములో ముప్పదియవ యధ్యాయ మందు "యయౌ చ పాండ్యరాజేన దివసం నకులానుజః, తం జిత్వా స మహాబాహుః స్రయయౌ దక్షిణాం దిశమ్" అనుశ్లోకములో పాండ్య రాజుతో యుద్ధముజేసి వానిని జయించినట్లుచెప్పఁబడియున్నది. పూర్వోక్త వచన ప్రామాణ్యముంబట్టి యీపాండ్యులు చిరకాలపు వారని యు బలపరాక్రమైశ్వర్య సంపన్నులనియుఁ దెలియవచ్చుచున్నది.

పతంజలి వ్యాకరణశాస్త్రమునకు ముందు సూటయేఁబది సంవత్సరముల నాఁటివాఁడనియు, కాత్యాయనుఁడు మున్నూట యేఁబది సంవత్సర ములనాఁటివాఁడనియు, పాణిని యేడవశతాబ్దము నాఁటివాఁడనియును పండిత భండారుకారు వ్రాసియున్నాఁడు. ఈపాణికి సమకాలమునందె భరతఖండమునొక్క దక్షిణాగ్నిభాగమునం దార్యులు వ్యాపించి స్థిరపడినట్లు నిరాధనిదర్శనములవలన గానవచ్చుచున్నది. ఏలయన; పాండ్యశబ్ద నిర్వచనము పాణినిసూత్రములలోఁ గానరాకుండుటచేతను కాత్యాయనుని వార్తికములలోఁ గాననచ్చుటచేతను దక్షిణహిందూ స్థానమునొక్క సమగ్రాంతము పాణినికంటెఁ గాత్యాయనుని కెక్కువ గాఁ దెలిసియుండవచ్చునని యూహింపఁదగియున్నది. (జనపదశబ్దాత్ క్షత్రియాదఞ్. 4-1-168. దీనిపై వార్తికములు. క్షత్రియసమానశబ్దా జ్జన పదాత్తస్య రాజన్యస్య పత్యుక్తే; పూర్వోరణ్వాక్ష్వాకోః; పాండోర్వ్యూఢే — తే తద్రాజాః 4-1-174.)

"Kâtyâyana, however, the object of whose aphorisms called Vartikas is to explain and supplement Panini, shows an acquaintance with southern nations. Panini gives rules for the formation of derivatives from the names of tribes of warriors which are at the same time the names of the countries inhabited by them in the sense of "one sprung from an individual belonging to that tribe," and also, it must be understood, in the sense of "king of

the country." Thus a man sprung from an individual of the tribe of the Panchalas or the king of the country Panchâlas, is to be called Pânchâla; a descendant of a Salva or the king of the country of the Salvas, is to be called Sâlvaya. Kâtyâyana notices here an omission; the name Pândya is not explained by Panini; Katyayana therefore adds, "one sprung from an individual of the tribe of the Pândus or the king of their country, should be called a Pandya"

Dr. Bhandarkar's Early of History of the Deccan, VIth Page.

ఆర్యులీ దేశమునకు వచ్చుకాలమునకే వీరిచట స్థిరనివాసులై యుండుటచే గొందఱు వీరి ననార్య (Non-Aryans) సంతతివారని వ్యవహరించుచున్నారు. అట్లు వ్యవహరించువారు "పండు=పూర్వము అను నర్థమిచ్చు ద్రావిడభాషాపదమునుండి యీ పాండ్యశబ్ద ముత్పన్నమయిన దని వక్కాణించెదరు. ద్రావిడభాషలో నీ పాండ్యులకు "పంచవర్, కారియర్" అని పేర్లుండుటచే గాత్యాయనుని యభిప్రాయము సమర్థించఁ బడెనని వేఱుగాఁ జెప్పనవసరములేదు. ఈ వ్యుత్పత్తి వలసినే వీరార్యులని ఋజువుఁ జేయుటకుఁ బుష్కలసాక్ష్యముండఁగా బండితులయినవా రెవ్వరును వీరార్యేతరు లని చెప్పఁజాలరు.

సింహళద్వీపమునకు మొదటిరాజైన విజయుఁడనువాఁడు క్రీస్తుశకమునకు ముందు 478-వ సంవత్సరమందు బుద్ధుఁడు నిర్వాణమునొందినదినమందె సింహళద్వీపమున నోడదిగి వచ్చెను. ప్రతిసంవత్సరము తానుపాయనముల నిచ్చుచున్న పాండ్యనృపాలుని పుత్రికను బెండ్లియాడెనని మహావంశమను బౌద్ధగ్రంథమందుఁ జెప్పఁబడియున్నది. ఈ కథలో నిజమేమైన నున్నయెడల పాండ్యరాజ్యము సింహళమునకంటెఁ బ్రాచీనతర మయినదని యిందునులన గ్రహింపనగు. క్రీస్తువునకుముందు మూఁడవశతాబ్దిలో గ్రీకురాయబారి యగు మెగాస్థనీసనువాఁడు పాండ్యరాజ్యోత్పత్తిని గురించి యొకచిత్రమయిన కథఁజెప్పెను. వాఁడిట్లు వ్రాయుచున్నాఁడు. "తరువాత పాండ్యు వచ్చెను. హిందూదేశములోని దొకటియే స్త్రీచే నేలఁ బడుచుండెడిజాతి. హెరకిల్సను

వానికిఁ బుత్రసంతతి లేదు. ఒక కూఁతు రుండెను. అతఁడు దానియం దధిక వ్రేమగలవాఁడై దాని కొక గొప్పరాజ్య మొసంగెను. ఆమె సంతతివారు మున్నూఱు గ్రామములకు నొకలక్ష యేఁబదివేల పదాతి సైన్యమునకు నయిదువందల యేనుఁగులకు నధిపతులయి యుండిరి.'' పాండ్యరాజ్య స్థాపనమును గురించిన కథకే గ్రీకుదేశపురాయబారి వికృతమయిన మరియొకపాఠాంతరమును గల్పించె ననుటకు సందియ ములేదు.

క్రీస్తువునకు ముందు రెండవ శతాబ్దియందలి బౌద్ధమతస్థులచి హ్నము లిప్పటికి నీపాండ్యదేశమం దచ్చటచ్చట గానవచ్చుచున్నవి. బౌద్ధభిక్షువు లిష్టదేవతా ధ్యానాసక్తులై సుఖముగ నివసించెడు గుహలు, వానిలో శిలాశయ్యలు నా దేశమం దిప్పటికిని ప్రతిపర్వతమందును గానవచ్చుచున్నవి. సింహళదేశపు బౌద్ధమతబోధకుల బోధనదార్ఢ్యముచే నీ పాండ్యదేశస్థులందఱు నాకాలమందు బౌద్ధమతము నవలంబించిరి. క్రీస్తుశకమునకుముందు నాల్గవశతాబ్దినుండియు వీరికి సింహళద్వీపవాసులతో సంబంధ ముండుటచే నా నూతనమత సిద్ధాంతముల నెఱింగిన వారయి యుండిరని సంభావించుటకుఁ దగిన హేతుసామగ్రి కానవచ్చుచున్నది.

ఈ పాండ్యదేశస్థులు క్రీస్తుశకమునకుముందు మొదటి శతాబ్ది నుండి క్రీస్తువునకు వెనుక నాఱవశతాబ్దివఱకును నాగరకతా సంపన్నులైన పడమటి జాతులవారితో ముఖ్యముగా రోమకపురీ వాసులతో వాణిజ్యసంబంధము గలిగి యుండిరి. గ్రీసు, ఈజిప్టు, రోము, పారసీకము, అరేబియా, చైనా, మొదలగు దేశములనావలు వస్తకము కొఱకు దక్షిణ హిందూస్థానం చుండు రేవులకుఁ దఱుచుగ వచ్చుచుండెను. తామ్రపర్ణినదీగతము లయిన మౌక్తికములు రోమకనగరములో శతగుణిత మూల్యమునకు విక్రయింపఁబడుచుండె నని ప్లినీ (Pliny) యను భూగోళశాస్త్రజ్ఞుఁడు వ్రాసియున్నాఁడు. ముత్యములు, సుగంధద్రవ్యములు, ఆభరణములు మొదలగువస్తువులను రోమకపురీవణిజులు పాండ్యదేశమునుండి కొనిపోయినట్లు ప్రాచీన ద్రావిడగ్రంథములయందు వ్రాయఁబడి యున్నది.

ఈ పాండ్యులచరిత్ర మింతవఱకును విదేశీయులుచెప్పెడి వృత్తాంతములవలనను, బౌద్ధగ్రంథముల వలనను మనకుఁ దెలియవచ్చినది. ఇటుపైని వీరిచరిత్రమును దెలియుటకు ముఖ్యాధారములయిన ప్రాచీన ద్రావిడగ్రంథంబులఁ గొన్నిటిని పరిశీలింతము. అవి యెవ్వియన; 1 ఇరైయనా రగప్పొరుళ్. 2 పత్తుప్పాట్టు. 3 పురనానూర్. 4 శిలప్పదికారం. 5 మణిమేకలై మొదలగునవి. వీనిని వ్రాసిన ప్రాచీనకవులిప్పటివారివలెఁ దమకవితాచాతురిని, కల్పనలను, శబ్దనైచిత్రిని గనఁబఱచుటమాని కేవలము తాముప్రతిపాదింపఁబూనుకొనిన యంశముల యొక్కసత్యతనే వెల్లడిచేయఁగోరి తమకు సమకాలికులు పోషకులు నయిన ప్రాచీనరాజపుంగవుల వాస్తవచరిత్రమును లోకమందుఁ బ్రకాశింపఁ జేసిరి. ఇట్లు వ్రాసిన ప్రాచీనద్రావిడగ్రంథకర్తలలో నెరుం బనరుప్పద మనుగ్రంథమును వ్రాసిన కడియలూరు రుద్రంగన్నానారను గ్రంథకర్త సర్వాధికుఁడు. కాని యీగ్రంథము లేకాలమందు వ్రాయఁబడెనో ఆకాలమును నిశ్చయించుటకుఁ దగిన సాధనము లెవ్వియుఁ గానరావు. ఈయంశమును నిర్ణయించుటకు మనము పై ప్రమాణములనె (External Authorities) సాధనముగాఁ జేసికొనవలయును. ఈవిషయమందు మొన్న మొన్నటివఱకు మనకు సహాయమొనర్పఁదగిన పరికరమేమియు లేకయుండెను. కాని యిటీవల కొలఁది దినములక్రిందటఁ గ్రొత్తగాఁ గనుంగొనఁబడిన చిన్నమనూరుశాసన ములవలనను, వేళ్విక్కుడి శాసనములవలనను పాండ్యదేశాధిపతుల యొక్క వృత్తాంతమును సాకల్యముగాను తృప్తిగాను దెలిసికొనుటకు సమర్థులమయితిమి.

Mr. K. U. Subrahmania Iyer, B.A., M.R. A.S., Christian College Magazine, 1914.

ఇంతియకాక ద్రావిడ మహాభారతమును రచించిన పెరుం దేవనా రనుతఁడు పైనిచెప్పఁబడిన ప్రాచీనద్రావిడగ్రంథములనన్నింటిని సంగ్రహించి యొకచోట జేర్చి వాని కన్నిటికిని వ్యాఖ్యానము

నుపోద్ఘాతమును రచించెను. తనపోషకుఁ డగు నందిపోతవర్మ యను పల్లవవంశపురాజు నీతఁడు గ్రంథాదిని బేర్కొనుటచే నీతని కాలము నిష్కృష్టముగాఁ దెలియవచ్చుచున్నది. ఈ పల్లవరాజు నవమశతక ప్రారంభమందు రాజ్యమేలిన ట్లితర ప్రమాణములవలనఁ గానవచ్చుచున్నది. కావున నీయాధారమునుబట్టి పై నుదాహరింపఁ బడిన ప్రాచీన ద్రావిడగ్రంథములకు నాయకు లయిన పాండ్యరాజులలోఁ గొండఱి వృత్తాంతము స్పష్టముగా మనకుఁ దెలియుచున్నది. చిన్నమనూరు వేల్వికుఁడి శాసనములయందుఁ జెప్పఁబడినవారును ప్రాచీనద్రావిడ గ్రంథములయందు వర్ణింపఁబడినవారు నొక్కటియే కావున, వీరి వంశానుక్రమణికను వంశవృక్షరూపముగా నిచటఁ జూపుచున్నాఁడను.

చిన్నమనూరుశాసనమునందలి రాజులు.

1 అరికేసరిపరాంకుశమారవర్మ

2 జటిలవర్మ

3 రాజసింహుఁడు

4 వరగుణమహారాజు


5 శ్రీమారశ్రీవల్లభపరచక్రకోలాహలుఁడు

6 వరగుణవర్మ (A D 862) సింహాసన మెక్కెను.

7 పరాంతకవీరనారాయణశేదయన్

8 ద్వితీయ రాజసింహమారవర్మ.

వేల్వికుఁ—డిశాసనము.


1 పాల్యగసవై ముడుకుడుమికాలాభ్ధి.
2 కడంగన్
3 మారవర్మన్
4 సెలియన్ శేందన్
5 అరికేసరి అసమసమన్ మారవర్మ
6 శదయన్ రణధీర
7 తెర్మారన్
8 నెడుంజడైయన్
9 రాజసింహ
10 వరగుణమహారాజ
11 శ్రీమారశ్రీవల్లభ
12 వరగుణవర్మన్
13 పరాంతకవీరనారాయణ శదయన్
14 రాజసింహ.

ఒక పట్టికలోనున్న జటిలుఁడు మొదలుగాఁగలరాజులే రెండవ పట్టికలోఁగూడ గానవచ్చుచున్నారు. ఈ చిన్నమనూరు శాసనము రెండవపట్టికలో పదునాల్గవ వాఁడయిన రాజసింహునికాలములోఁ బుట్టినది. ఇతఁడు తంజావూరి రాజుతోఁ బోరాడినట్లు శాసనమందుఁ జెప్పఁబడియున్నది. క్రీస్తు వెనుక 917-959 సంవత్సరములలో రాజ్యము జేసిన ప్రథమపరాంతకుఁ డొక పాండ్యదేశపురాజును జయించినట్లు చోళదేశపు శాసనములవలనఁ దెలియఁబడుచున్నది. కావున చిన్న మనూరు శాసనము పదియవ వత్సరశతకమందు వ్రాయఁబడె ననిచెప్పవచ్చును. ఈ రాజసింహుని పినతండ్రియయిన వరగుణవర్మ యను వాఁడు క్రీస్తుశకమునకు వెనుక 862 సంవత్సరమున బట్టాభిషిక్తుఁడయ్యె ననునంశము వరగుణవర్మయొక్క తమ్మునికుమారుఁడైన రాజసింహుఁడు ప్రథమపరాంతకునిచే జయింపఁబడిన రాజసింహుఁడునొక్కఁడేయని స్థిరపఱుచుటకు సహకారిగానున్నది. ఈవరగుణ వర్మయొక్క పట్టాభిషేకపు సంవత్సరము మనకుఁ దెలియుటవలన ప్రథమపట్టికలో రెండవవాఁడును, ద్వితీయపట్టికలో నెనిమిదవవాఁడు నైనట్టియు, జటిలవర్మయను సంస్కృతనామమును, నెడుంజడైయన్ (దీర్ఘమయిన జడిలుగలవాఁడు) అనుదాక్షిణాత్యనామమును గలిగినవాఁడైనట్టిరాజు యెనిమిదవశతాబ్దము యొక్క మూఁడవ భాగమం దున్నట్లు మన మూహించుకొనవచ్చును. మధుర జిల్లాలోనున్న ఆనైమలై (గజగిరి) అను కొండమీదఁ గట్టఁబడిన నృసింహాలయములో దొరికినదియు, 770 వ సంవత్సరమున వ్రాయఁబడినదియు నైన యొకశాసనమువలన నీ జటిలవర్మ యనువాఁడు నెడుంజడైయ ననువాఁడు నొక్కఁడే యని మనము స్థిరపఱుచుటకు సమర్థులమగుచున్నాము. వైష్ణవమతగురువు లయిన పన్నిద్దరాళ్వార్లలో నొకఁడయిన మధురకవి యీజటిలవర్మకు మంత్రిగా నుండె ననియు నాతని యధికారమం దీ దేవాలయము కట్టఁబడె ననియు నాశాసనము వలన స్పష్టమగుచున్నది. వేల్వికుడి దానశాసనములలోఁ గూడ నీ యంశములే చెప్పఁబడుచున్నవి.

ప్రథమపట్టికలో శ్రీమారశ్రీవల్లభ పరచక్ర కోలాహలుఁ డనియు ద్వితీయ పట్టికలో శ్రీమార శ్రీవల్లభుఁడనియుఁ జెప్పఁబడిన రాజు క్రీస్తు వెనుక 862వ సంవత్సరమున సింహాసనము నధిష్ఠించిన వరగుణ

వర్మయొక్క తండ్రి. ఇందువలన నితఁడు తొమ్మిదవ శతాబ్దియందున్న వాఁడని మనము నిశ్చయముగాఁ జెప్పఁగలము. గురుపరంపరా ప్రభావము, ప్రపన్నామృతము, దివ్యసూరిచరిత్రము మొదలగు శ్రీవైష్ణవ మతగురు చరిత్రములలో నితఁడే శ్రీవల్లభదేవుఁ డని చెప్పఁబడుచున్నాఁడు. ఇతఁడే విష్ణుచిత్తుని (పెరియాళ్వారు) రావించి మతతత్త్వనిర్ణయము జేయించి విద్యాశుల్క గ్రంథి నొసంగినవాఁడు.

ఇతని నీ ప్రబంధకర్త "తత్పురంబేలు పాండ్యమత్స్యధ్వజుండు" అని నిర్దేశించి యున్నాఁడు. మత్స్యధ్వజుఁ డనఁగా మత్స్యమును ధ్వజమందు చిహ్నముగాఁగలవాఁ డని యర్థము జనకునికి సీరధ్వజుఁ డనియు, అర్జునునికి గపిధ్వజుఁ డనియు ధ్వజచిహ్నములచే బిరుదములు గలిగిన ట్లీతనికిఁ గూడ ధ్వజమందు మత్స్య చిహ్నముండుటచే మత్స్యధ్వజుఁ డని వ్యవహరింపఁ బడెను. ఇది ప్రకృతమునకు విరోధించదు. ఈ రాజుపేరు వల్లభదేవుఁడు కాఁడని సమర్థించుట కిది యుపపత్తి కానేరదు. ఈ విష్ణుచిత్తుఁ డాళ్వార్ల కోవలో నాల్గవవాఁడు.

"భూతం, సరస్య, మహదాహ్వాయ, భట్టనాథ, శ్రీభక్తసార, కులశేఖర, యోగివాహన్, భక్తాంఘ్రిరేణు, పరకాల, యతీంద్ర మిశ్రాన్, శ్రీమత్పరాంకుశమునిం, ప్రణతోస్మి నిత్యమ్" ఇది శ్రీవైష్ణవుల గురుపరమ్పరానుసంధాన శ్లోకము. మొదటి మువ్వురాళ్వార్ల యొక్క కాలమును నిర్ణయించుటకుఁ దగిన చరిత్రాంశములుగాని శాసనములుగాని యెచటను దొరకనందున వారికాలము మనకుఁ దెలియదు. వారు పురాణకథిత పురుషులవంటివారు కాని (Mythical personages) చరిత్రతో సంబంధించినవారు కారు. కలియుగము నలువదియాఱుసంవత్సరములయిన తరువాత నీవిష్ణుచిత్తుఁడు జనన మొందినట్లు మత్ గ్రంథములలో వ్రాయఁబడియున్నది. ఈకాలమును మన మొప్పుకొన్నయెడల నీ విష్ణుచిత్తుఁడు క్రీస్తుశకమునకుముందు మూఁడువేల యేఁబదియాఱుసంవత్సరముల క్రిందట నున్నవాఁడు కావలయును. అట్లయినచో బాండ్యులెక్కఁడ? వీరి చరిత్ర మెక్కఁడ? పాణిని సయితము క్రీస్తునకుముందు ఏడవశతాబ్దినాఁటివాఁడనియు, ఆసమయమం దే ఆర్యులు దక్షిణ హిందూస్థానమందు స్థిరపడిరనియు, క్రీస్తువునకుముందు నూటయేఁబది సంవత్సరముల క్రిందటివాఁ డైన కాత్యాయనునిచే బాండ్యశబ్ద నిర్వచనార్థక

మయిన వా ర్తికము వా ర్యఁబడెను గాన నీపాఁడ్యుల ప్రారంభము పాణి
ని కాత్యాయనుల కాలమునకు మధ్యనయి యుండనలయు ననియు,
డాక్టరు భండారుకారు తనగ్రంథమందు వా ర్సె నని యిదివఱకే చెప్పి
యున్నాఁడను. మనపూర్వులకు కాలగణన విద్యయందు (Chronology)
శ్రద్ధ మంద మని లోఁగడ వా ర్సియుంటిని.

కావున సమకాలికు లగు విష్ణుచిత్త వల్లభదేవు లుభయులు
తొమ్మిదవ శతాబ్దము వా రని పై చర్చవలనఁ దేలిన సారాంశమై
యున్నది.

ఈ ప్రబంధమును రచించిన కవికిఁ గలిగిన చిత్రమయిన కాల
విషయక భ్రాంతిని (Anachronism) గనఁబఱచుట కిట్టి కాలనిర్ణయ
చర్చాప్రకరణమే సముచిత స్థల మని యెంచి యీయంశమునుగూడ
నిచట వివరించుచున్నాను.

చతుర్థాశ్వాసములో విష్ణుచిత్తునికథ ముగిసిన తరువాత "ఒక్క
నాఁడు మధ్యాహ్న సమయ మూలికారోపణానంతరంబున మందిరంబు
నకుఁ బోవు నతనిం బ్రసాదమందస్థిత వళక్షుం బగు కటాక్షంబున
వీక్షించి ఏక్షిపుంగవకేతనుండు పుండరీకనికేతన కిట్లనియె"

తే॥ యీ మునీంద్రాచార్యుఁ డొక్కఁడు నీమహత్త్వఁడొక్కఁడును గాఁ నెన్నఁ బ్రతి బుద్ధరంచి
రస్మదీయు క్రియాసాధకమున ననిన, నిందిరాదేవి తనభక్తి కిట్టు లనియె.

క. ఇతనికథ యెఱిఁగినదిగా, మతఁడేమి యొనర్చె ననిన నబ్జాక్షుం డా
శతపత్త్రనిలయ కిట్లను, నతఁ డిలలో నిలఁగ డొకఁడు మత్పదాశ్రితుఁ డిలలోనన్.

ఆ. ఆతఁడు చిఱునాఁడె యాచార్య కులమున, వేడ్క వేదశాస్త్ర విద్య లభ్య
సిద్ధమండనపుడు చెలువ యిప్పటిపాండ్య, నృపతి పూర్వపంక్తి నుండెఁ గాదె.

ఈ మొదలగు పద్యములను విచారించఁగాఁ దేలిన యంశమే
మన ; విష్ణుచిత్తునివలన నుపదేశమునొంది వైష్ణవమతావలంబి యయిన
పాండ్యవల్లభదేవుని వంశమందుఁ బుట్టిన పూర్వపు రాజొకఁడు శైవ
మతమందుఁ బుట్టుదలఁగలవాఁడై యుండి నీ యామునాచార్యుఁ డతని
కడకేఁగి తనయుక్తులచే నా శైవమతమును ఖండించి వైష్ణవ మతస్థాపన
చేసి యారాజును స్వమతమందుఁ గలిపె నని చెప్పుట.

"ఇప్పటి పాండ్యనృపతి" యగువాఁడు వల్లభదేవుఁడు. ఇతఁడును విష్ణుచిత్తుఁడును సమకాలికులనియు, తొమ్మిదవశతాబ్దియం దున్నవారనియు పైనిచెప్పఁబడినది. ప్రథమకులోత్తుంగుఁడు, (1070-1118) విక్రమచోళుఁడు (1118-1135) ద్వితీయకులోత్తుంగుఁడు (1123-1146) అను ముప్పురు పాండ్యరాజుల రాజ్యపాలన కాలమం దున్నవాఁడును, 1017వ సంవత్సరములోఁబుట్టి 1137వ సంవత్సరమువఱకు (120 సంవత్సరములు) జీవించి వైష్ణవమతమును స్థాపించి దానిని వ్యాపింపఁజేసినవాఁడు వైన శ్రీరామానుజమునికి సమకాలికుఁడైన (K. V. Rangaswamy Aiyangar's Ancient History of India) యామునాచార్యుఁడు తొమ్మిదవ శతాబ్దములో జీవించిన వల్లభదేవునికంటెఁ బూర్వుఁడైన యొకరాజుకాలమునందున్నవాఁడనుట యెట్లుపొసఁగును? అట్లయినచో యామునాచార్యుఁడు విష్ణుచిత్తునికంటె మిక్కిలి ప్రాచీనుఁడై యుండవలయును. చరిత్రములవలనను, మతగ్రంథములవలన నట్లు కానరాదు. ఇదియునుగాక రామానుజముని ముప్పదినవసంవత్సరముల ప్రాయముగలవాఁడై యుండ యామునాచార్యుఁడు పరమపదము నలంకరించెనని గురుపరంపరాప్రభావము మొదలుగాఁగల గ్రంథములు చెప్పుచున్నవి కావున, యామునాచార్యుఁడు విష్ణుచిత్తునికంటెఁ బ్రాచీనుఁడని చెప్పుట కవికృత ప్రమాదము. యామునాచార్యుఁడు చోళదేశముననుండు వీరనారాయణపురనివాసి యని లోగడఁ జెప్పియుంటిని. ఇతనిని వాదమునకుఁ బిలిపించిన రాజుగూడ చోళదేశపురాజు. ప్రబంధకర్త పాండ్యవంశజుఁడని చెప్పుట మరియొక తప్పు.

విష్ణుచిత్తుఁడుపన్యసించిన వేదాంతము.

విశిష్టాద్వైతమతము రెండుభాగములుగా విభజింపఁబడియున్నది. వానిలో మొదటిది సభలలో వాదక్షమమయి ప్రతివాదులను జయించుటకు సాధనమయి బ్రహ్మసూత్రభాష్యము, గీతాభాష్యము, ఉపనిషద్భాష్యము, సహస్రనామభాష్యము, సిద్ధిత్రయము మొదలగు ననేక సంస్కృతగ్రంథములచేఁ బ్రతిపాదింపఁబడుచున్నది. రెండవ భాగము పూర్వోక్త సంస్కృత గ్రంథంబుల యర్థంబును సాకల్యముగ

బ్రతిపాదించునవియు, స్వగోష్ఠి నిష్టములయి కేవల గురు పరంపరా సంప్రదాయ ప్రాప్తంబులయిన యర్థవిశేషంబులఁ దెల్పునవియు, సకల శాస్త్ర సిద్ధాంతములను సులభముగాఁ దెల్పునవియు, భక్తిప్రపత్తి జ్ఞాన వైరాగ్యాదులను సమృద్ధిఁ బొందించు నవియు నగు ద్రావిడగ్రంథములచే బోధింపఁబడుచున్నది. ఈ విష్ణుచిత్తుఁ డుపన్యసించిన యుపన్యాసమును బట్టి విమర్శింపఁగా నీ పరిబంధ కర్తకు సాంఖ్యయోగ మీమాంసాద్వయాది తంత్రంబులయందె కాక, పూర్వోత్తరభయవిధ విశిష్టాద్వైతమత గ్రంథములయందుఁ గూడ నిరుపమాన మయిన పాండిత్య మున్నదని నిస్సంశయముగాఁ జెప్పనగు. ప్రధానకథతో సంబంధము లేకపోయినను ఖాండిక్య కేశిధ్వజ సంవాదముఁ దీసికొని వచ్చి యొక రీతి సంగతిఁ గల్పించి వ్రాసినది కవి తనకు యోగ శాస్త్రమం దున్న ప్రవేశమును వెల్లడిజేయుటకే యని యూహింపవచ్చును. అట్లనే యామునాచార్య చరిత్రమును మాతంగబ్రహ్మరక్షస్సంవాదమును ప్రధాన ప్రతిపాద్య మగు గోదాచరిత్రముతో సంబంధము లేకపోయినను సంబంధముఁగల్పించి యే సంస్కృతమత గ్రంథములయందును గానరాని విశిష్టాద్వైత ద్రావిడమత సంప్రదాయ రహస్యములను బ్రకాశింపఁజేసి యున్నాఁడు. ఇందువలన నీకవి కీమతమందుఁ గల భక్తి విశేషము, నమ్మకము, శ్రద్ధ, పట్టుదల మొదలగునవి స్పష్ట మగుచున్నవి.

ఇఁక, విష్ణుచిత్తుఁ డుపన్యసించిన వేదాంతాంశములను గొంత మట్టుకు విమర్శింతము.

"ఆ. జగదుద్భవకీర్తి బీజము ప్రధానమన నీక్షత్యాది వీశునశబ్దవాది
భూరినీశుఁడే నన భోగమాత్రేత్యాదుపాహ్వతిస్ఫూర్తి మాయావివాది
ఫలియింపఁ గ్రియయనా ఫలమంతయిత్యాది సర్వేశుఁగానని యపూర్వవాది
శాస్త్రయోనిత్వాదికరణి నీశ్వరునిఁ బొల్పొందుననుమానమన్వీలువాది

తే. నిత్యులంచెల్ల నిశ్యుఁడె మృత్యుర్యా క్తి, ముక్తికసగ్వ్యక్తి తేశ సాగతవివాది
ననుపపత్తేర్న మయు నాత్రమాదియైన, వాని న్యపతీశుఁ బ్రత్యక్షవాది గెలిచె.

ఈ సీసపద్యములో మొదటిపాదమున సాంఖ్యమతము ఖండింపఁబడినది.

ప్రకృతి (నకలమునకు కారణము) సత్త్వరజస్తమస్సులయొక్క సామ్యావస్థ (Primordial matter) దీనికే ప్రధానము, అవిద్య, అజ్ఞానము, మాయ అనిపేర్లు. దీనినుండి మహత్తత్త్వము (బుద్ధి) దీనివలన అహంకారము (Ego), అహంకారము వలన శబ్ద, స్పర్శ, రూప, రస, గంధతన్మాత్రలు (Primary Elements), (తన్మాత్రలనగా భూతపంచకముయొక్క సూక్ష్మావస్థ.) పంచతన్మాత్రల వలన పంచభూతములు, కర్మేంద్రియపంచకము, జ్ఞానేంద్రియపంచకము, మనస్సు. ఇవి యిరువదినాలుగు తత్త్వములుకలిగెను. ఆత్మ పురుషాది శబ్దవాచ్యుడగు జీవుడిరువది యయిదవవాడు. నిత్య బుద్ధ శుద్ధస్వభావుడు. బంధమోక్షములు లేనివాడు. రక్తవస్త్రసంపర్కమువలన శుద్ధస్ఫటికమునకు రక్తిమ కలిగినట్లు, ప్రకృతి సంసర్గమువలన నాత్మ సుఖ దుఃఖాదుల ననుభవించుచున్నట్లు కానవచ్చుచున్నది. ఆత్మకు కర్తృత్వము లేదు. తామరాకునకు జలమంటనట్లు ఆత్మకు కర్మలేప మంటదు. ప్రకృతి జగత్సర్గముఁ జేయునది. కాని జడము. పంగ్వంధసంయోగమువలన గమనాది వ్యాపారములు సిద్ధించునట్లు, ప్రకృతిపురుష సంయోగముచే సృష్ట్యాది వ్యాపారములుపపన్న మగుచున్నవి. కావున, అచేతనమయిన ప్రకృతియే జగత్కారణము. దీనికి శబ్దము ప్రమాణము కాకపోవుటచే నానుమానికము కావున నశబ్దమని సాంఖ్యుల సంకేతము. ఇదియే పురుషునికి భోగమోక్షముల నిచ్చునది. ఇది సాంఖ్యమతము.

దీని ఖండన మిట్లు చేయఁబడినది.

ఛాందోగ్యములో ''సదేవ సోమ్యేదమగ్ర ఆసీ దేకమే వాద్వితీయమ్, తద్ధైక్షత బహుస్యాం ప్రజాయేయ'' ఓయి శ్వేతకేతువా, యీసృష్టికంటె ముందు సచ్ఛబ్ద వాచ్య మయిన వస్తు వొక్కటియే యుండెను. ఆవస్తువు ''నేను బహుత్వావస్థ నొందుదును గాక'' అని చూచెను (సంకల్పించెను). ఈశ్రుతిలోఁ బ్రయోగింపఁబడిన 'ఈక్షతి' అను ధాతువు అచేతనమయిన ప్రధానమునకు కుదరకపోవుటచేతను, లేక యీ క్షణము అముఖ్య మనుకొన్న యెడల శ్రుతిలోఁ బైన నాత్మశబ్ద ముండ చేతను, ''తన్నిష్ఠస్య మోక్షోపదేశాత్'' 7. 1. 1. అని, తరు

వాతి సూత్రములో సదాత్మకత్వానుసంధాననిష్ఠునికి మోక్షము ముపదే శించుటచేతను ప్రధానము జగత్కారణము కానేరదు.

ఈ రెండవపాదములో నద్వైతమతఖండనము. ఈ

బ్రహ్మపదార్థం బొక్కటియే సత్యము. జగమంతయు మిథ్య. శుక్తియందు రజతమువలె బ్రహ్మ యను నధిష్ఠానమందు పంచము మాయచేఁ గల్పింపఁబడినది. జీవత్వముకూడఁ గల్పితమే. జీవబ్రహ్మల కభేదము.

ఈ దీనిఖండనము. ఈ

బ్ర.సూ. "భోగమాత్రసామ్యలింగాచ్చ 21-4-4. జగద్వ్యాపారవర్జం ప్రకరణాదసన్నిహితత్వాచ్చ 4-4-19. సోశ్నుతే సర్వాన్కామాన్సహ బ్రహ్మణా విపశ్చితా" ఇత్యాది శ్రుతిసూత్ర వాక్యములచే ముక్తునకు బ్రహ్మయాధాత్మ్యానుభవరూప భోగమునందే బ్రహ్మసామ్యము ప్రతిపాదింపఁబడుట వలనను, జగత్సృష్ట్యాది వ్యాపారములలో ముక్తుని కెంతమాత్రము బాధ్యత లేదని శ్రుతి వక్కాణించుట వలనను, బ్రహ్మకంటె జీవునికి భేదము సిద్ధించుచున్నది.

ఈ మూఁడవపాదములోఁ బూర్వమీమాంసమతఖండనము. ఈ

ఈమతమందు ప్రపంచకము సత్యము. జీవులు నిత్యులు. అనంతములు. వేదము లపౌరుషేయములు. వేదవిహితమయిన యాగాది కర్మల నొనరించుటచేఁ గలిగిన అపూర్వము (సుకృతఫలము) ఆత్మలకు స్వర్గమునిచ్చును. చిరకాలార్జిత పుణ్యవిశేషముగల జీవులే యీజగత్తును సృజించుచున్నారు. ఇంద్రాయస్వాహా, వరుణాయస్వాహా ఇత్యాదులయందుండు చతుర్థ్యంత ప్రతిపాదితమైన దేవతయే బ్రహ్మము. వేరే ఈశ్వరు నొప్పరు.

ఈ దీని ఖండనము. ఈ

ఫలమత ఉపపత్తేః, 3. 2. 37. యాగ దాన హో మాదులచేతను, ఉపాసనచేతను ఆరాధితుఁడైన పరమపురుషుఁ డిహ, ముష్మిక భోగములను స్వస్వరూపావాప్తిరూపమయిన మోక్షమునిచ్చు వాఁడుకాని యచేతనమయిన అపూర్వమున కట్టి శక్తిలేదు; అహం

హి సర్వాయజ్ఞానాం భోక్తాచ ప్రభురేవచ", "యాంతి మద్యాజినోపి మామ్" అని భగవద్గీతావాక్యము.

+ నాల్గవపాదమందు తార్కిక మతఖండనము. +

తార్కికుఁడీ జగమునకు పరమాణువు లుపాదానకారణ మనియు అనుమానికమైన ఈశ్వరుఁడు నిమిత్తకారణ మనియు, సంసార మనాది యనియు, ఈశ్వరోపాసనచే సుఖదుఃఖప్రయత్నజ్ఞానేచ్ఛాదులు పూర్ణముగా నశించుటయే ఆత్మకు మోక్షమనియు వక్కాణించెను. తార్కికులము క్ష పాషాణము క్షే; అనఁగా నాత్మ మోక్షదశయందు జ్ఞానాది రహితమయి పాషాణమువలె నుండు ననుట.

+ దీని ఖండనము. +

శాస్త్రయోనిత్వాత్, 1. 1. 3, (తెలిసికొనుటకు శాస్త్రము కారణముగాఁ గలవాఁడై యుండుటవలన) భగవంతునిఁ దెలియుటకు శాస్త్రమీకారణము. ఇతరప్రమాణములవలన బరబ్రహ్మము తెలియఁబడఁడు. అనుమానమువలన నొకరీతియైన నిర్ణయము తేలునుగాని, అట్టివాఁడు నిత్యుఁడు, సర్వజ్ఞుఁడు, సర్వశక్తి, అకర్మవశ్యుఁడునై యుండకపోవచ్చును. కావున సకలేతర పరిమాణాసాధ్య సమస్తవస్తు విజాతీయుఁడు, సార్వజ్ఞ్య సత్యసంకల్పత్వాద్యనవధికోదార గుణసాగరుఁడు, నిఖిల హేయ ప్రత్యనీకుఁడు నగు పరబ్రహ్మ శాస్త్రముపలననే సిద్ధించును గాని, యితరప్రమాణమువలన సిద్ధింపఁడు.

+ బౌద్ధమతఖండనము. +

బౌద్ధుఁడీ జగము పరమాణుసంఘాతమయి ప్రత్యక్షసిద్ధమయి నదియనియు, ప్రతిక్షణము జ్ఞానము మాఱుచుండు ననియు, వేఱొక ఆత్మ లేదనియు, స్థిరత్వబుద్ధి సంసారమనియు, క్షణికత్వబుద్ధి మోక్షమనియు పార్థివతైజసాప్యవాయవీయ పరమాణువులు పరస్పరము మిళితములయి పృథివ్యప్తేజోవాయువులను సృజించుచున్నవనియు, అపృథివ్యాదులనుండి శరీరేంద్రియ విషయరూపసంఘాతము లుద్భవిల్లుచున్నవనియు, సర్వసంస్కారములు క్షణికములను జ్ఞానమువలన మోక్షము సిద్ధించు ననియు చెప్పుచున్నాఁడు.

+ఓ+ దీని ఖండనము. +ఓ+

ఉత్తరకాలిక ఘటము పుట్టినపుడు పూర్వకాలిక ఘటము నష్ట మయినందున నభావ మన్నిటికి హేతు వగుటచే, సర్వఘటములు సర్వ కాలములయందు నుత్పన్నములు కావలసివచ్చును. నిన్నటిదినమం దు మన మవలోకించిన గోవ్యక్తిని మరల నీదినమందుఁజూచి నిన్నటిగోవని యానవాలు పట్టుచున్నాము. జగత్తులోనుండు సర్వపదార్థములు క్షణి కములే అయినయెడల నిట్టి ప్రత్యభిజ్ఞానశక్తి లోకులకు లేకపోవలసి వచ్చును. అందువలన లోకవ్యవహృత్తి జరగదు. కావున బౌద్ధమతమందు క్షణికత్వము కుదరదు.

సీ. ఆదిత్యాదాయుఁ డాయెనొక్కఁడబ్రహ్మ లేఁడు మహేశుఁడు లేఁడు లేదు
రోదసిలేఁడు సూర్యుఁడు లేఁడు చంద్రుఁడు లేఁడు నక్షత్రము ల్లేవు నీళ్లు
లేదగ్నియుట్టుండ లీల నేకాకిత చనదు పెక్కయ్యెద ననుచు నయ్యో
జీవచిద్వ్యయంబు సాచ్చి యని చాందోగ్యంబు దెలిపెడునంతరాదిత్యవిద్య
తే.నక్కలోఁ బుండరీకాక్షుఁ డతఁడయగుట, కక్షిణీయని యష్టవ్యక్తిక్రియాక్ష దక్ష
తాక్షవిధ్వంసకరశక్తిదులందు నొకఁడు, కామి కాశ్రుతియే విలక్షణతఁ దెలిపె.

ఈపద్యమందు ''ఏకోహవై నారాయణ ఆసీత్ న బ్రహ్మా నేశానః'', '' నతత్రసూర్యోభాతి నచన్ద్రతారకం, నేమావిద్యుతో భాన్తి కుతోఽయమగ్నిః'' (సృష్టికంటె ముందు బ్రహ్మ, రుద్రుఁడు, సూర్యచంద్రాదిగ్రహములు, తారకలు మొదలగునవి లేవనియు, శ్రీమన్నారాయణుఁ డొక్కఁడే యుండె ననియు, ''సఏకాకీనరమేత'' (అపర బ్రహ్మమగు నారాయణుఁ డొంటిగా నుండలే డనియు) '' సోఽకామయత బహుస్యాం ప్రజాయేయ'' (నేను పెక్కయ్యెద నని అతఁడు సంకల్పించె ననియు) ''తత్సృష్ట్వాతదేవానుప్రావిశత్'' (దానిని ఆపఞ్చమును సృజించి దానిలోఁ జొచ్చె ననియు) నర్థమిచ్చు శ్రుతులు మొదటి నాలుగుపాదములయందు వివరింపఁబడినవి.

పద్యశేషముచే ''అంతరాదిత్యవిద్య'' తెలుపఁ బడియె. 1.121 సూ. "అంతస్తద్ధర్మోపదేశాత్'' సూర్యమండలాంతర్వర్తి యై యుండెడువాఁడు పుణ్యవిశేషము గల గరుడాదిగ యక్షగంధర్వాదులలో నొకఁడా ? లేక చతుర్ముఖుఁడా ? లేకరుద్రుఁడా ? ఇంద్రుఁడా ? యని పెనుక

సూత్రములయందు శంకించి యీసూత్రమునకు విషయవాక్యమయిన శ్రుతి "ఆదిత్యవర్ణంతమసస్తు పరస్తా"త్ అపహతపాప్మత్వాదివిశిష్టుఁడనియు గంభీరాంభస్సముద్భూతసుమృష్టనాళరవికర వికసిత పుండరీక దళా మలాయతేక్షణుఁడనియుఁ జెప్పుటచే నధికారిత్వ విరూపాక్షత్వ విశిష్టు లయిన బ్రహ్మ రుద్రేంద్రాదులకు చెల్లదని నిషేధించెను.

"మ. తులలేకుండు స్వరూపరూపగుణభూతుల్ కోరఁ జేతచ్ఛ్రితిన్
దలమై లోవెలిఁ దానె యున్కి— చెలిపె న్నారాయణం బాయణం
బుల సామాన్యవిశేషరీతి నిఖలంబు న్బుద్ధజాలంబు ని
ర్మలనారాయణశబ్దమందునె తుద న్బర్యాప్తమయ్యెన్ శ్రుతిన్"

ఈ పద్యములో " యచ్చకించి జ్జగత్యస్మిన్ దృశ్యతే శ్రూయ తేఽపివా, అ న్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థితః" అను తైత్తిరీయోపనిషచ్ఛ్రుతి వివరింపఁబడెను.

రామానుజ బ్రహ్మసూత్రభాష్యనిర్వాహము మరియొకటి పద్య శేషంబునఁ బ్రతిపాదింపఁ బడియె. ఎట్లన,

"పశునా యజేత"(పశువుచే యజ్ఞముఁ జేయవలయును.) అను దానిలోనే పశువు యజ్ఞమందు వినియోగింపఁబడవలయు ననే సంశయ మొదవఁగా,"ఛాగస్యనపాయా మేదసః", "ఛాగోవా మస్త్యవర్ణాత్" అను పూర్వమీమాంసాన్యాయము ననుసరించి సామాన్య వాచక మయిన పశుశబ్దమునకు విశేషవాచకమైన ఛాగ (మేక) మర్థమయిన ట్లు ఉపనిషత్తులలోఁ గారణవాక్య ప్రతిపాదితములయిన " సద్బ్రహ్మే త్యాది " సామాన్య శబ్దములకు దేవతాంతరభ్రాంతి జనకములగు "శివశంభు హిరణ్యగర్భాది" శబ్దములకును, "అపహతపాప్మాదివ్యో దేవ ఏకోనారాయణః" అను శ్రుత్యుక్తి విశేషవాచకమగు "నారా యణ " పదమందు పర్యవసానము.

"తొల్లి జామదగ్ని భయంబునఁ బరిత్యక్తరాజ్యం డై" ఇత్యా ది వచనమందు రామానుజ సూత్ర భాష్యాంశములు పెక్కులు వివరిం పఁబడినవి. అవి విశిష్టాద్వైత సిద్ధాంతమున కాధారభూతములు.

బృహదారణ్యకోపనిషత్తులో పంచమాధ్యాయ సప్తమ బ్రాహ్మ ణమందు:—

" యః పృథివ్యాం తిష్టన్ - యస్య పృథ్వీశరీరమ్ "
" యోఽప్సుతిష్టన్ యస్యాపశ్శరీరమ్ "
" యోఽగ్నౌతిష్టన్ - యస్యాగ్నిశ్శరీరమ్ "
" య ఆదిత్యేతిష్టన్ - యస్యాదిత్యశ్శరీరమ్ "
" య ఆత్మని తిష్టన్ - యస్యాత్మాశరీరమ్ "

ఇత్యాది వాక్యము లనేకములు గలవు. పరబ్రహ్మ సర్వచిదచిద్వస్తువుల కంతర్యామిగా నుండుటచే " సర్వం ఖల్విదం బ్రహ్మ, ఐతదాత్మ్యమిదం సర్వం, అన్తఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా, జగత్సర్వం శరీరం తే, తత్సర్వం వై హరేస్తనుం " ఇత్యాది శ్రుతిస్మృతిప్రామాణ్యముంబట్టి చేతనాచేతనాత్మక సర్వజగము పరబ్రహ్మకు శరీరము. భగవంతుఁడు శరీరి. శరీర వాచక శబ్దములు లోకములో శరీరిని బోధించుట మన మెఱుఁగుదుము. ఎట్లన; దేవదత్తుఁడు పరుగిడుచున్నాఁడనుచో దేవదత్త శబ్దము శరీరమునకు వేరుగాని ఆత్మకుఁగాదు. ఆత్మరహితముగా దేవదత్త శరీరమునకు ధావన ముపపన్నముగాదు. కావున దేవదత్తుని యాత్మకుఁగూడ చెల్లును. అట్లనే కౌషీతకీబ్రాహ్మణోక్త ప్రతర్దనవిద్యయందు దివోదాసాత్మజుఁడైన ప్రతర్దనుఁడనువాఁడిం(ద్రుని యొద్దకుఁ బోయి " త్వమేవ మే వరం వృణీష్వ; యం త్వం మనుష్యాయ హితతమం మన్యసే " (ఏది నీవు మనుష్యునికి మిక్కిలి హితమయినదని తలంచెదవో దానిని నీవే నాకుఁ గోరి పెట్టుము) అని ప్రార్థింపఁగా " ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా ", " తం మా మాయు రమృత మిత్యుపాస్వ "(నాజీవుని అమృతుని యుపాసించుము) అని ఇంద్రుఁడుపదేశించెను. ఇచట నింద్రజీవ శబ్దనిర్దిష్టుఁడు కేవలజీవుఁడా? లేక పరబ్రహ్మమా? యని చర్చాఁగా నీ శ్రుతియొక్క ఉత్తరవాక్యమునందు " ఆనందోఽమృతోఽజరః " అని జీవుని కసంభావితములయిన అజరత్వామృతత్వాదు లుపన్యసింపఁబడుటచే నింద్రజీవ నిర్దిష్టుఁడు " ఇంద్రజీవశరీరకుఁడైన పరమాత్మగాని కేవలజీవుఁడు గాడని తాత్పర్యము. ఇది యనుభవ విరుద్ధము గాదా? ఎక్కడ నైన నిట్టి యుపదేశ ముండునా యనఁగా:—

" శాస్త్రదృష్ట్యా తూపదేశో వామదేవవత్ " సూ. 31.1.1.

ఇట్టి యుపదేశము నింద్రుఁడు తొంటి వామదేవునివలె శాస్త్రదృష్టిచే

జేసెను. "మా ముపాస్వ" అని స్వాత్మ శబ్దముచే బరమాత్మోపదేశ ము విరుద్ధముకాదు. ఎట్లన; తొల్లి పరమాత్మజ్ఞానసంపన్నుఁ డైన వామ దేవుఁ డను నొకబుషి స్వాత్మశరీరకుఁడైన పరమాత్మను జూచుచు "నేను మనువును, సూర్యుఁడను కవీవంతుఁడను వి ప్ర్షినయితి"నఁనెను.

విధి శివ పానక వ్యాన భాను భార్గ వార్జున వి త్తేశాదిదేవతలు భగవచ్ఛరీరభూతు లయిన నహంకారయుక్తజీవుల నధిష్ఠించి యుండు టచే ముముక్షువుల కనుపాస్యులు.

"పితాచ రక్షక శ్శేషీ భర్తా జ్ఞేయో రమాపతిః. స్వామ్యాధా రోయమూత్మాచ భోక్తా చాద్యమనూదితః" అని జీవునికి ఈశ్వరునకు నవవిధ సంబంధము లున్నవని విశిష్టాద్వైతసంప్రదాయము.

ఖాండిక్య కేశిధ్వజ సంవాద విమర్శనము.

ఆ త్మగాని మేన నాత్మబుద్ధియును న,స్వంబునందు మిథుల స్వత్వమతియు
నవనిపా యవిద్య యను మహితకువు ను,త్పత్తికిఁ బ్రయోజనంబు విత్తు మొదలు. 3. 65.
విష్ణుపురాణము 6 అంశము. 7 అధ్యాయము.

అనాత్మన్యాత్మబుద్ధిర్యా అస్వే స్వ మితియామతిః,
అవిద్యాతరుసంభూతి బీజమేతద్ద్విధాస్థితమ్.

ఆ. ప్రాణికోటికెల్ల బంధంబు మోక్షంబు, చేయుటకును మనసు కారణంబు
విషయసంగియైన విను బంధకారి ని,ర్విషయమైన ముక్తి విధినకాఁడి. వి. పురా.

మనఏవ మనుష్యాణాం కారణం బన్ధమోక్షయోః,
బన్ధాయవిషయాసంగి ముక్త్యై నిర్విషయం మనః.

దిగువ వ్రాయఁబడిన శ్లోకములకుఁ బైపద్యములు సరియైన యనువాదము.

యోగము.

యోగమనఁగాఁ జిత్తముయొక్క రజస్తమోవృత్తులను నిరో ధించుట. దీనికి యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సమాధి అని యెనిమిది అంగములు. వీనిలో ధారణాదులు సమాధికి సాక్షా దుపకారకములు; అహింసా

స్తేయ సత్యాదులు ప్రతిపక్ష భూత హింసాద్యున్మూలన ద్వారముగా సమాధి కుపకారకములు.

యమములు:—అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము.

పరుల నెవ్విధమునను హింసించకుండుట అహింస; యథార్థ కథనము సత్యము; ఒరు లెఱిఁగినగాని యెఱుఁగకుండినగాని పరద్రవ్యమును హరింపకుండుట అస్తేయము; జితేంద్రియత్వము బ్రహ్మచర్యము; దేహధారణ కపేక్షితమైనదానికంటె నెక్కుడుగ స్వభోగము కొఱకు స్వీకరింపక పోవుట అపరిగ్రహము.

నియమములు:— శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానము.

శౌచము బాహ్యమని అభ్యంతరమని రెండువిధములు. మృజ్జలాదులచే శరీర క్షాళనము బాహ్యశౌచము; మైత్రీ, ముదిత, కరుణ, ఉపేక్ష అను నాల్గు భావనలచే చిత్తమలమును బోనడచుట ఆంతర శౌచము; ప్రాణధారణ మాత్రమునకే దుష్టికొందుట సంతోషము; శీతోష్ణ సుఖదుఃఖాదుల సహించుట తపస్సు; ప్రణవాభ్యాసము స్వాధ్యాయము. సర్వకర్మల నీశ్వరునియందు సమర్పించుట ఈశ్వర ప్రణిధానము.

స్థిరసుఖముఁ గలుగఁజేయునది ఆసనము.

శ్వాసప్రశ్వాసముల గతినిరోధము ప్రాణాయామము.

ఇంద్రియములను బాహ్యవిషయములనుండి మరలించుట ప్రత్యాహారము.

హృదయకమలమందు ధ్యానింపఁబడు శుభాశ్రయమును దీర్ఘకాలము నిలుపుట ధారణము.

ఖిలధారావదవిచ్ఛిన్నస్మృతి సంతానముతో శుభాశ్రయమును జింతించుట ధ్యానము.

అతిస్వచ్ఛమయిన చిత్తవృత్తియొక్క ప్రవాహరూపమయిన ధ్యానమే అర్థస్వరూపముగా నిర్భాసించుట సమాధి యనంబడును.

ఇట్టి అష్టాంగయోగం బభ్యసించు యోగికి, భావనాత్రయ వియుక్తం బయిన బ్రహ్మస్వరూపంబె ధ్యేయంబు.

భావనాత్రయ మనఁగఁ గర్మభావన, బ్రహ్మభావన, ఉభయభావన, అనునవి. కర్మభావన యనఁగాఁ గర్మల నాచరింపవలయు ననెడి యుద్దేశము. బ్రహ్మభావనయనఁగాఁ బ్రహ్మము నుపాసించుట కుద్దేశము. ఉభయభావన యనఁగాఁ బూర్వోక్తోభయమందు నుద్దేశముఁ గలిగియుండుట. ననందనాదులు బ్రహ్మభావనాపరులయ్యును ప్రాక్కల్పంబుల సంచరించినవా రగుటచే భావనాబద్ధులే గాన యోగికి ధ్యేయులుగారు. హిరణ్యగర్భాదు లుభయభావనాబద్ధులు గావున వారును సేవ్యులుగారు.

" ద్వేరూపే బ్రహ్మణ స్తస్య మూర్తంచా మూర్తమేవచ,
క్షరాక్షర స్వరూపే తే సర్వభూతేషుచ స్థితే,
విష్ణుశక్తిః పరాప్రోక్తా క్షేత్రజ్ఞాఖ్యాతథాపరా,
అవిద్యా కర్మసంజ్ఞాన్యా తృతీయా శక్తి రిష్యతే,
యయాక్షేత్రజ్ఞ శక్తిస్సా వేష్టితాన్యప సర్వగా,
సంసారతాపానఖిలానవాప్నోత్యతి సంతతాన్."

శ్రీవిష్ణుపురాణము ఖాండిక్య కేశి ధ్వజసంవాదము 6 అం॥

ధారణ సిద్ధించుటకై శుభాశ్రయమును జెప్పుటకు పరబ్రహ్మమగు విష్ణువుయొక్క శక్తి యని చెప్పఁబడెడి రెండు రూపములను మూర్తామూర్త విభాగముతోఁ దెలియఁజేసి, మూఁడవశక్తి కర్మమనెడి యవిద్యచేత నావరింపఁబడిన యచేతనముతోఁ గూడిన క్షేత్రజ్ఞుఁడనెడి మూర్తవిభాగము భావనాత్రయముతోఁ జేరి యుండుటచే నశుభమని చెప్పి కర్మమనెడి యవిద్య లేనిదియయి అచేతనముతోఁ జేరక యుండి జ్ఞానమాత్ర స్వరూప మైన అమూర్తమనెడి రెండవవిభాగము యోగము సిద్ధించినవారలచే ధ్యానింపఁ బడఁదగినది కాదని నిషేధించి ప్రధానాది విశేషాంతచేతనాచేతనాత్మక ప్రపంచభావం బగు స్థూలరూపం బుపక్రాంత యోగునకుఁ జింతింపశక్యం బని చెప్పఁబడినది.

సీ. " శ్రీవిష్ణు నీగతి జింతింప వలయు " నను నీ పద్యమందు యోగాభ్యాసము జేయు పురుషుఁడు భగవంతుని యీ విధమున ధ్యానింపవలయునని యుపదేశింపఁ బడియున్నది.

మొదట నొక అవయవమును ధ్యానింపఁదొడఁగి అది ధారణ లో స్థిరపడిన పిదప, మరియొక అవయవమును ధ్యానింప వలయును. అది వశమయిన వెనుక నింకొకటియు నిట్లనే క్రమక్రమముగా ధ్యేయ మూర్తి అంతయు దా నేయవస్థలో నున్నను చిత్తమందు స్థిరముగా నిలుచున ట్లభ్యాస మొనర్చవలయును. ఈ యంశము శ్రీమద్భాగవత మున ద్వితీయస్కంధములో ద్వితీయాధ్యాయమునందు జెప్పఁబడినది.

8 శ్లో. "కేచి త్స్వ దేహా న్తర్హృదయావకాశే
ప్రాదేశమాత్రం పురుషం వసంతం,
చతుర్భుజం కంజ రథాంగ శంఖ
గదాధరం ధారణయా స్మరంతి.

9 శ్లో. ప్రసన్నవక్త్రం నలినాయతేక్షణం
కదంబ కింజల్కపిశంగ వాససమ్,
లసన్మహారత్న హిరణ్మయాంగదం
స్ఫురన్మహా రత్నకిరీటకుండలమ్,
ఈక్షేత చింతామయమేవ మీశ్వరం
యావన్మనోధారణ యావతిష్ఠతే.

13 శ్లో. ఏకైకశో ఽంగా నిధియానుభావయే
త్పాదాది యావద్ధసితంగదాభృతః,
జితం జితం స్థానమహో మ్యధారయే
త్పరంపరం శుద్ధ్యతి ధీర్యథాయథా.

శ్లో. విభేద జనకే జ్ఞానే నాశ మాత్యంతి కంగతే, [6-7 అ॥
ఆత్మనో బ్రహ్మణోభేద మసంతం కః కరిష్యతి" విష్ణుపురాణము.

(భేదముఁ గలిగించు జ్ఞానము బొత్తిగా నశించగా నాత్మకును బ్రహ్మకును లేని భేదము నెవ్వఁడు గల్పించును) పై నుదాహరింపఁ బడిన సీసపద్యముయొక్క తేటగీతియం దీ శ్లోకార్థ మిరీతిగ వివరించియున్నాఁడు.

"సురాది భేదసంజన కాజ్ఞానమేదఁ బిదప, నలము కల్యాణ గుణముల హరికిఁ దనకు, లేని భేదమెవ్వాఁడు కల్పింపఁగలఁడు".

విశిష్టాద్వైతమతసంగ్రహము.

ఈ మతమందు చిత్తు (జీవుఁడు), అచిత్తు (ప్రకృతి), ఈశ్వరుఁడు అని తత్త్వములు మూఁడు.

చిత్తు :—అనఁగా జీవస్వరూపము శరీరేంద్రియాదులకంటె విలక్షణము. జ్ఞానానందమయమయినది. నిత్యము. అణు పరిణామము. ఈశ్వరునికి నియామ్యము. శేషము నయినది. మోక్షదశయం దీశ్వర సాధర్మ్యము నొందునది.

అచిత్తు :—దీనికి ప్రకృతియనియు, మాయయనియు, అవిద్యయనియు నామాంతరములు గలవు. ఇది జడము. వికారాస్పదము. భగవదిచ్ఛచే నానావిధముగాఁ బరిణమించును. భగవంతునికి క్రీడాపరికర భూతము. సంసారమున కిదియ మూలము.

ఈశ్వరుఁడు :—ఇతఁడు నిత్యుఁడు, నిఖిల హేయప్రత్యనీకుఁడు, సకలకల్యాణగుణాకరుఁడు. జగత్సర్గ స్థితి సంహారకర్త. చేతనాచేతనముల కంతర్యామి. పైని చెప్పఁబడిన చిదచిత్తు లతని కపృథక్సిద్ధ విశేషణములు (వేఱుగాని విశేషణములు). కారణావస్థయందు (సృష్టిలేని కాలమందు) పరమాత్మ సూక్ష్మావస్థ నొందిన యీ చిదచిత్తులచే విశిష్టుఁడై యుండును. కార్యావస్థయందు (సృష్టికాలమందు) స్థూలావస్థ నొందిన చిదచిత్తులచే విశిష్టుఁడై యుండును కావున నిట్టి ఉభయవిధమయిన పరమాత్మల కైక్యమును బోధించుటచే నీ సిద్ధాంతమునకు విశిష్టాద్వైత మని పేరు.

ఈశ్వరుఁ డఖిల పదార్థములకు నంతర్యామియై యుండుటచేఁ బైని వాక్యములఁబడిన ప్రకారముగా శరీర శరీరి భావ నిబంధన సామానాధికరణ్యముచే సర్వశబ్దవాచ్య మతనికి సిద్ధించుచున్నది. పరము, వ్యూహము, విభవము, అంతర్యామి, అర్చ యని ఈశ్వర పంచరూపమయిదు విధములు. జ్ఞానము, భక్తి, ప్రపత్తి ఆచార్యోపవృత్తి అనునవి మోక్షసాధనములు. "శ్వపచోపి మహీపాల విష్ణుభక్తో ద్విజాధికః," "విప్రాద్ద్విషడ్గుణయుతా దరవిందనాభ పాదారవింద

విముఖాచ్చ్వపచం వరిష్ఠం, మన్యే తదర్పిత మనోవచనే హితార్థ
ప్రాణాః పునాతి సకులం నతు భూరిమానః" ఇత్యాది ప్రమాణ వచన
ములచే జ్ఞానభక్తి వైరాగ్యములు గలవాఁడెట్టి వాఁడైన నాదరణీయుఁ
డను నంశముఁ గవి చండాల బ్రహ్మరక్ష స్సంవాదమందు గనఁబఱిచెను.
ముఖ్యముగా నీయంశము నుదాహరించుటకే యీకథ యీప్రబంధ
మందు వక్కాణింపఁబడిన దని యూహించెద. పైని వ్రాయఁబడిన
విశేషాంశము లన్నియు నీప్రబంధమున నచ్చ టచ్చటఁ బూర్ణముగాఁ
జూపింపఁబడినవి.

ఇందువలన నీ గ్రంథకర్తకు విశిష్టాద్వైత మతమందుఁ గల
భక్తివిశ్వాసములు, నిరుపమానమయిన జ్ఞానము, పాండిత్యము మొద
లగునవి వెల్లడి యగుచున్నవి.

---

❷ప్రబంధకథాపురుషుల శీలవర్ణనము.

(CHARACTER-DELINEATION.)

తాను రచించిన నాటకములయం దాయాయి ప్రకరణముల కను
గుణములయిన రసములతోఁ బాత్రలయొక్క లక్షణములను గుణదోష
ములను శీలమును లోకస్వభావమునకు సరిపడునట్లు వర్ణించి సామాజి
కాంతఃకరణవృత్తులను శోకభయాదిరసవీచికలలోముంచుట కాంగ్లేయ
కవులు సమర్థులు. వారిలో ముఖ్యముగా షేక్స్పియర్ (Shakespeare)
మహాకవియు నుత్సాహమును శ్రమను చాతుర్యమును బూనినట్లు
మనవారిలో నాంధ్రికవులె కాక, ప్రసిద్ధులయిన సంస్కృత కవులు
గూడ నిట్టిపనికిఁ బ్రయత్నించినవారుకారు. కావ్యనాటకాదులయందు
వర్ణింపఁబడు స్త్రీ పురుషపాత్రలు నిజముగా నెట్టివారైనను వారితలయం
దలంకార శాస్త్రములో నేర్పఱుపఁబడిన లక్షణములుగల ఖండి
తాది నాయకిత్వమును ధీరోదాత్తాది నాయకత్వము నారోపించి
గతానుగతికముగా వారినిఁజూచి వీరు, వీరినిఁ జూచి వారు వర్ణించుచు
తమకుఁ గవిత్వమందు గల శక్తిని జూపుటతప్ప, నాయికలకును నాయ
కులకును దక్కిన పాత్రలకును వారి చర్యను బట్టి విలక్షణస్థితి నీయఁ

జాలరు. కవితా మాధుర్యచాతుర్యములకుఁ బ్రసిద్ధికెక్కినవని వ్యవహరింపఁబడు సంస్కృతనాటకములు నాటికలు నొక తీరుననే వ్రాయఁబడినవి. రాజశేఖరుఁడు వ్రాసిన విద్ధసాలభంజిక, శ్రీహర్ష కృతములయిన రత్నావళీ ప్రియదర్శనలు, రాజచూడామణి దీక్షితుని కమలిసికలహంసయుఁ, గాళిదాసుని మాళవికాగ్నిమిత్ర మును బోలి యున్నవి. వీనిలో వీని కే విషయమందును లేశమయిన వైలక్షణ్యము గానరాదు. ఇరుగుపదండి మల్లికామారుతము, భవభూతి విరచితమాలతీమాధవమునకును, మురారి అనర్ఘరాఘవము మహా వీరచరిత్రమునకును పాఠాంతరము లని నమ్ముడు. ఒకటి చదివినచో నింకొకటి నిస్సారముగా నగపడును. అట్లు మనతెలుఁగు ప్రబంధములుగూడఁ జాలమట్టుకు నీతిని ధర్మమును బోధించు కథాసందర్భముగాని, వర్ణ్యనాయకుల శీలవర్ణనగాని లేనివి యయియున్నవి. వానిఁగూర్చిన కవులందఱు నేకరీతిగాఁ దమకు స్వప్నమందు సాక్షాత్కరించిన పరదేవతయొక్క ఆజ్ఞచే గావ్యరచనకుఁ దొడంగితి మని ప్రతిజ్ఞచేసి తమ కిచ్చ వచ్చిన వర్ణనల కెడమిచ్చునేదో యొకగుణీభూతమయిన కథను దీసికొని దానియందు పురమును, చాతుర్వర్ణ్యమును, పుష్పలావికాజనమును, పురాధిపతిని, ఋతువులను, నాయకుని, ఆనాయకుఁడు జూచి మోహించిన స్త్రీ రత్నమును, వారి పరస్పరానురాగమును, తుదకు వారి వివాహమును వర్ణించి కావ్యమును ముగింతురు. దీని కుదాహరణముగాఁ గూచిమంచి తిమ్మకవిరచించిన రసికజనమనోభిరామము, రెంటూరి రంగరాజు భానుమతీపరిణయము, కాకమానిమూర్తి రాజవాహనవిజయము మొదలగునవి పై యాక్షేపణకు లోఁబడిన వనులకు సందియము లేదు. ఈ కవుల వ్రాతలలో సంవాదము (Harmony) పరస్పరానుగుణ్యమును (Proportion) మృగ్యములు. దీని కుదాహరణముగ నొకదానిం జెప్పెద వినుఁడు. కూచిమంచి తిమ్మకవి రచించిన రుక్మిణీపరిణయములో కథానాయిక యగు రుక్మిణి కృష్ణసంప్రాప్తి కొఱకత్యంతార్తి గలది యయి కృష్ణుని శీఘ్రముగాఁ దోడి తెమ్మని పంపిన విప్రకుమారుఁడు ద్వారకకుఁ బోవు మధ్యమార్గంబున నొక శివాలయముం బొడగాంచి

యందుండు శివుని దండకాదులతో దీర్ఘముగ స్తుతించినటుల వర్ణింపఁబడి యున్నది. గ్రంథకర్త తానెంత శివభక్తుఁడై నను శివస్తుతిచేసి తనభక్తి ప్రకర్షను గనఁబఱచుట కిది యా సమయము? ఇది ఔచిత్య సంపాదక మగునా? నాయిక ప్రాణవల్లభుని సంశ్లేషము కొఱకు బరమోత్కంఠి తయయి యొక త్రుటికాలము నొక యుగముగాఁ గడపుచు వెతల గుందుచున్నతఱిని ప్రియుని సందేశము నతిత్వరలోఁ దెచ్చి యామె విరహాబాధను శమింపఁజేయుట సమయోచితముగాను రసోచితము గాను గన్పట్టును. విచారించిన నిట్టి వెన్నియో ప్రబంధములయందు గలవు. గ్రంథవిస్తర భీతిచే వాని నుడిగితిని.

ఏది యెట్లున్నను బూర్వోక్త దూషణగంధవర్జితము లయిన గ్రంథములు మనలోఁ గొన్ని లేకపోలేదు. మితముగా నున్నవి. ఆంధ్ర కవులకందఱకు ననుకార్యము నుదాహరణ భూతము నగు నాంధ్రభార తములో మనుష్యుల నిజమయిన జీవనము, స్వభావము, వారి తలం పులు చక్కఁగాఁ వర్ణింపఁబడినవి. దానిమార్గము ననుసరించిన కొందఱు మహాకవులు నటులే వ్రాసిరి. శ్రీనాథుఁడు, పెద్దనార్యుఁడు నకలంకమ యినచరిత్రము, దృఢవ్రతము, యోగ్యతయుఁగల మహాపురుషులను (Characters) పాత్రలగా సృజించిరి. శ్రీనాథుఁడు హరవిలాసములో శివుఁడు జంగమవేషము ధరించి చిఱుతొండరాజు నొద్దకుఁ బోయి వాని నిశ్చలభక్తిని పరీక్షించుటకు " నీకుమారునిఁ జంపి వాని మాంసము ను భక్షించుటకు నాకిమ్ము " ని యడుగఁగా, నారాజు దృఢవ్రత ము నవలంబించి వెనుదీయక పుత్త్రునిఁజంపి యాజంగమున కిచ్చెను. ఆహా! యీ రా జెట్టి మహానుభావుఁ డనవచ్చును? ఎంతదైవభక్తి యున్న నిట్టిపనిజేయుట దుష్కరముకదా?

పెద్దనార్యుని స్వారోచిషమనుసంభవ మందు వర్ణింపఁబడిన ప్రవ రాఖ్యుఁడు నట్టి సచ్చరిత్రుఁడే. తపస్వాధ్యాయ నిరతుఁడు, నిత్యాగ్ని హోత్రి, దేవాతిథి పూజాపరాయణుఁడు, ఏకపత్నీవ్రతుఁడు. ఇట్టి సద్గుణకదంబమునకు శిరశ్శేఖరం బగు నింద్రియ సంయమమును గల వాఁడు. "జాతా స్వాదో వివృతజఘనాం కో విహాతుం సమర్థః" అను నట్లు లోకోత్తరసౌందర్యముగల దివ్యాప్సరస మోహించి మీఁదఁ బడఁ

గా మనస్సునందు కామవికారమునకు లేశమునెడమీయక చిత్తదార్ఢ్య ముగలవాఁడై పరాఙ్ముఖతనొంది మీఁదు మిక్కిలి స్వగాత్రము తచ్ఛరీర సంస్పర్శచే దూషితమయ్యె నని దిగులొంది శుద్ధజలస్నాన పూతుఁ డై యింటికిఁ జనెను. అతఁడు "తా సుతే ష్వవ్యవా సక్తస్నాతో దభ్రలో నరాకృతిః" అను శ్లోకమున కుదాహరణభూతుఁడు.

ఏతత్ప్రబంధకర్తయుఁ బూర్వోక్తమహాకవుల మార్గమునే యవలంబించి విశిష్టాద్వైతమతగురు చరిత్రమునుండి కొందఱి మహాశయులను దీసికొని వారిగుణగణమును, సచ్చరిత్రమును జక్కఁగాఁ జిత్రించి యున్నాఁడు.

అట్టివారిలో నగ్రగణ్యుఁడు విష్ణుచిత్తుఁడు. ఇతని భగవద్భక్తి, కైంకర్యధురంధరత్వము, భాగవతజననపర్యాశ్రద్ధయు మిక్కిలి శ్లాఘనీయములు. "శాస్త్రజ్ఞానం బహుక్లేశం బుద్ధేశ్చలనకారణం, ఉపదేశాద్ధరిం బుద్ధ్వా విరమేత్సర్వకర్మను" అనునట్లు శాస్త్రవాదంబులనుమాని తొల్లిరహూగణుండను సౌవీరదేశపురాజున కాత్మజ్ఞానం బుపదేశించిన జడభరతునిభంగి, పరులచే దుర్విభావ్యం బయిన జ్ఞానసంపత్తి గలవాఁడై పరమపదంబునందు సయితము ముక్తుఁడనేక దేహంబులఁ బరిగ్రహించి భగవత్కైంకర్యమే సలుపుచుండుం గావున, భగవత్పరిచర్య సేయుటయ పరమ పురుషార్థం బని నిశ్చయించి, శ్రీవిల్లిపుత్తూరు (నవ్యధన్విపురము) వటపత్రశాయిస్వామికి మాలాకారునివలె మాలికాకైంకర్యంబు సేయఁ దొడంగె.

"క. న్యాయార్జితవిత్తంబున, నాయోగీశ్వరుఁడు వెట్టు నన్నం బాప్రా
లేయపటీరాచలప, ద్యాయాతాయాత వైష్ణవావలికెల్లన్" 79. 1. అ.

ఆవిష్ణుచిత్తుఁడు తొలుత మొదలుకొని దక్షిణమువరకు వచ్చుచుఁ బోవుచుండెడి శ్రీవైష్ణవులకుఁ దాను న్యాయముతో నార్జించిన ధనమును వ్యయపఱచి అతిథ్య మిచ్చువాఁడు.

"శా. అభిష్టానిధిగేహసీమ నడు రే యాలించినన్వోగ్రయా
తేనాగేంద్రశయాను పుణ్యకథలుం దివ్యప్రబంధానుసం
ధానధ్యానము నాస్తికాబహుతానాస్యున్మతానాస్వపూ
పోనాస్వాదనసోష్మవంచ కృపయాభోక్తవ్యమన్నాటలన్." 84. 1. అ.

ఆవిష్ణుచిత్తునిగృహమం దర్ధరాత్రివేళచని వినినను భగవద్గుణాను సంధానము, దివ్యప్రబంధాను సంధానము, కూరలులేవు, భక్ష్యములు లేవు, అన్నసౌకర్యములేదు, అన్నము వేడిగాలేదు, భాగవతులారా, మీరు నాయండుఁ గృపచే నారగింపుఁ డని అతిథులతో నావిష్ణు చిత్తుఁడు చెప్పెడు సుపచార వాక్యములును వినవచ్చెడిని.

వటపత్రశాయి యీతనిఁబిలిచి "నీవు పాండ్యరాజు సభకుఁ జని పండితులతో వాదించి మనవిశిష్టాద్వైత సిద్ధాంతమును స్థాపించిరమ్ము" నియాజ్ఞాపింపఁగా నీతఁ డొసంగిన నవినయ ప్రత్యుత్తరము వేనోళ్లఁబొగ డఁ దగి యున్నది.

శా. స్వామీ నన్ను నితఁపురాపతితళా స్త్రీగర్భజాత్యంధునా
రామత్కాళనక్రియాకర ఖనిత్రగ్రాహితోద్యత్కృణ
స్తోమాస్నిగ్ధకరు న్భవద్భవన దాసు న్వాదిగాఁ బంపుటో
భూమిభృత్సభి నోటమైన నయశంబు న్నీకు రాకుండునే. 81. 2. ఆ.

"మ. గృహసమ్మార్జనమో జలాహరణమో గృంగారపల్యంకికా
సహనంబో ననమాలికా కరణమో వాల్లభ్యలభ్యధ్వజ
గ్రహణంబో వ్యజనాతపత్రధృతియో ప్రాగ్దీపికాగోపమో
నృహరీవాదములేల లేరె యితరు ల్నీలీలకుం బాత్రముల్. 92. 2. ఆ

మొదట విష్ణుచిత్తుఁ డింత వినయమును, స్వాజ్ఞతను, స్వనైచ్య మునుగనఁబఱచి మాటలాడినప్పటికిని, కొనకు రాజసభలో నీతఁడు గొప్ప వక్తృత్వముతో సకలశాస్త్రముల నుపన్యసించి వాదములోఁ బండితు లఁగెలిచి స్వమతమును స్థాపించెనని చెప్పుటలో సంభవించిన స్వవచన వ్యాఘాతమును (Inconsistency) కవి "దేవుఁ డనుగ్రహించి యితని కింత శాస్త్రజ్ఞానముఁ గలిగించె నని చెప్పుటచేఁ దొలగించుకొనెను.

తన పుత్త్రిక యైన ఆముక్తమాల్యద రంగనాథుని యందనురాగ ము గలదియయి విరహవేదనచే బాధనొందుచున్నపు డీమెయవస్థ ను వటపత్రశాయితో వర్ణించిచెప్పిన మాటలవలన నితఁడు కేవలము భగవత్కైంకర్యనిమగ్నమానసుండనియు, నవిదిత విషయాంతరుండని యు స్పష్ట మగుచున్నది.

ఈమె జన్మకథారహస్యము మనకుఁ దెలియదు. కవి ఈమె శీలమునంత పరిణమింపఁ జేయలేదు. తక్కిన కవులు తమతమ ప్రబంధ ములయందు వర్ణ్యులైన స్త్రీల యౌవనము వర్ణించిన ట్లీతఁడు నీమె యౌ వనమును వర్ణించెను. ఆని యీమె చిన్ననాఁటి యాటపాటలను ముద్దు పల్కులను వర్ణించ లేదు. క్రమముగా నీమె ప్రాప్తయౌవన యయి విష్ణువునం దనురాగము గలది యయి తన యుత్కంఠాతిశయమును చెలులతోఁ జెప్పుటను, తనవలెనతనియం దనురక్తలయిన స్త్రీలనంద ఱి నాశౌరి యవతారములయందు పూర్ణమనోరథలం జేయలేదని యా తని దూఱుటను, కవి మిక్కిలి సొగసుగా వర్ణించియున్నాఁడు. కొన కీమె మనోరథానుగుణముగా శ్రీరంగనాథునిం బెండ్లియాడెను. రంగనాథుఁడీమెను హఠాత్తుగాఁ దనలోనికిఁ దీసికొనినపుడు తండ్రి యేడువసాగెను. ఈమె భగవంతునియం దాసక్త చిత్తురా లయినను చిన్ననాఁటనుండి పెంచి సకలవిధముల సంరక్షించిన తండ్రివిషయమయి తగినవిశ్వాసమును జూపించినట్లు కానరాదు. ఇది యొక్కటియె యీమెయందుండు లోపము. ఈమె భూదేవియొక్క యవతారమని చెప్పఁబడుచున్నది. అట్టి దేవతోచితమయినశీలము కవి యీమెయం దున్నట్లు వర్ణించలేదు.

ఖాండిక్యుఁడు.

ఖాండిక్యుఁడు తనరాజ్య మపహరించి తన్నరణ్యమున కంపిన పరమ శత్రువగు కేశిధ్వజుఁడు పశులోపమునకు బ్రాయశ్చిత్త మడుగ నిల్లు జొచ్చుకొనిరాఁగాఁ దన మంత్రిపురోహితాద్యాప్తజనులు,

"క. పాలుగలవాఁడు మనకొక, జాలియిడక తానె తారసానకు నిచ్చెఁ
వేళయిఁ దెలెమ్మనృపకృప, చాలు న్గారాకు మేపి చంపకు ప్రజలన్. 32.3 అ.

"క. ఆతనిపనిఁదీర్పరాజ్య, ద్వితయము నినుఁ జేరు నెట్టి వెఱవున నైనన్
క్షితిపులకరిజయముగదో, న్నతియుఁ బరిజానీతిరక్షణము ధర్మంబుల్." 35.3 అ.

"క. అన్యాయంబున దుస్సహ, మన్యుం డగుప్రబలరిపుని మడియించిన ధ
ర్మన్యక్కృతి కగునిష్కృతి, సన్యాయంబుగఁ బరిజాళి సంరక్షింపన్." 36.3 అ.

అని వానిని జంపవలయు నని బోధించినను వినక,

"క. పరలోకసుఖము శాశ్వత, మరయ మహీరాజ్యసౌఖ్య మల్పానేహ
పరిభోగ్యం బిందులకై, సురితేము కావించి తొలఁగుసునె పరమునకున్" 49.3 ఆ.

"క. బద్ధాంజలిపుటుడీనుఁ, గృద్ధతఁ దన మఱుఁగు సొరఁగఁ గూల్చుట కడుకీ
డుద్ధతి పరలోకార్జన, బుద్ధికి నను కణ్వవాక్యములు దలఁపరొకో. 50.3 ఆ.

తనమంత్రుల నీతిని బ్రీత్యుత్తరమిచ్చి కేశిధ్వజునికి దర్శన మిచ్చి యాతఁ డడిగిన దానికి ననుకూలముగా సదుత్తర మొసంగి పంపెను. ఇట్లు శత్రువు దనచేతఁ జిక్కినపుడు వానిని తుమతోఁ జూచుటయేగాక మఱింత వాని కుపకార మొనర్చుట సామాన్యుని లక్షణమా? ఇతఁడు మహానుభావుఁడు. వీతరాగుఁడు. ఐహికమం దపేక్ష లేనివాఁడు. మహాజ్ఞాని. ఇతని శీలసంపద మిక్కిలి స్తవనీయము.

+ కేశిధ్వజుఁడు. +

కేశిధ్వజుఁడు ఖాండిక్యునిపల్ల నుపకారస్మృతిగలవాఁ డై తా నపహరించిన యాతనిరాజ్య మాతని కుమారున కిచ్చి నీఋణఁ డయ్యెను. ఇదియును స్తోత్రార్హ మే.

+ మాలదాసరి. +

మాలదాసరి, మున్ను వామనుఁడు నివసించిన సిద్ధాశ్రమమున కామడ దూరమం దున్న యొక పల్లెటూరిలో జీవించువాఁడు. ఇతఁడు జాతిచేఁ జండాలుఁడైనను శీలసంపదచే నధికుఁడు,పరిశుద్ధాంతఃకరణుఁడు, పరమభాగవతోత్తముఁడు, నిరంతర భగవద్గుణానుసంధానపరుఁడు. తనను బ్రహ్మరాక్షసుఁడు మ్రింగుట కుద్యమించినపుడు నిర్భయుఁడై స్వప్రాణవ్యయముఁగూడ సరకుగొనక,

"ఆ. హీనజన్మమఱుట యెన్నఁడొకో ప్రాణి, సంతసిలుట ముక్తి పొంతగనుట
మేలకొ? రేపిరియు మేల్బంతిగాఁడైన, శ్వరప్రదేహమమ్మి పరముఁగొనుట. 29.6 ఆ.

అని జవాబు చెప్పెను. తాను రాక్షసునితోఁ జేసిన ప్రతిజ్ఞాప్రకారము మరలి వచ్చి భక్షింపుమని తన శరీరమును రక్కసుని కొసంగెను. పరులకొఱకుఁ దమదేహా మర్పించిన శిబి, నాగానందనాటక నాయకుఁడైన జీమూతవాహనుఁడు, కపోతము, మొదలగు మహనీయులలో నితనిఁగూడఁ జేర్పవలదా? ఇతఁడు తనకు ప్రాణాపాయముఁ దలంచిన

వానికే స్వార్జిత పుణ్యఫలముఁ గొంత ధారవోసి యు త్తీర్ణునిఁ జేసెఁ. ఇది మఱింత ప్రశంసనీయము.

+ఖ+ పాండ్యరాజు. ఖ+

వేశ్యాగృహంబునకుఁ జనుచున్న పాండ్యరాజు పరదేశబ్రాహ్మణుఁడు చదివిన "వస్త్రార్ధమస్తో ప్రయతేతమాసాన్" అను శ్లోకమును విన్నతోడనే జాతవైరాగ్యుఁడై పరమార్థ చింతలేక యూరక కాలము గడపుచున్న తనస్థితిని దలంచుకొనినిర్వేదమునొంది వెంటనే పరతత్త్వ నిర్ణయముకొఱకు సభగావింపఁ బ్రియత్నించె ననికవి వ్రాసియున్నాఁడు. ఇంత మహా విభవ సంపత్తితోఁ దులఁదూగుచు నైహిక భోగలంపటుఁడై యున్నవానికి శ్లోకశ్రవణ మాత్రమున విరక్తి జనించి భగవదుపాసనయం దాభిముఖ్యము కలిగె నని చెప్పుట యాశ్చర్యకరముగాఁ గానవచ్చును. కాని, భగవత్కటాక్షమూలముగాఁ గల్గినచోఁ గల్గవచ్చును.

యామునాచార్యుఁడు వైష్ణవునిగా నొనర్చిన శైవపాండ్యరాజు భార్య మఱియొక సుశీల. ఈమె చాతుర్యము మిక్కిలి కొనియాడఁదగినది. లోకములో దంపతు లిరువురు విరుద్ధమతావలంబులు. విరుద్ధమనోవృత్తులు నయినచోఁ బరస్పరానురాగ ముండుట దుర్ఘటము. ఈమె యటువలెఁగాక తన భర్త అపమార్గం దుండెనని చింతిల్లుచు,

సీ. "వింగడంబైనట్టి ముంగిట నెలకొన్న బృందావనికి ముగ్గుఁ బెట్టుదాన
దశమినాఁ డేకభక్తముఁజేసి యవలినాఁ డూర్చి జాగరముతో నుండునిటుల్
బారసి పోనీసుపైనిదర్భాంకుటక్కలువాడు మత్పుణ్యకథలఁ దోయు
నేసుంపుమూనాళ్లు కొమిండ పదనాస్థ చుఱుచాడు కన్నుల మనసుదనియ

తే. నారజపువన్నెఁ బ్రతిసెజ్జకరుగుఁ గూర్మ,నరుగుఁ గో నాభిఁ దడిచి కప్పురపునాభి
బెట్టు నిట్టులుమద్భక్తి పుట్టియును నిజేశు నెడఁబాయ కిత్తిచెడదుమదిట్టులగునట. 50. 4 ఆ.

అను పద్యమునందుఁ జెప్పఁబడినట్లు తన నియమములను నెఱవేర్చుకొనుచు భర్తనుస్తుతురా లయి మెలఁగుచు రహస్యమందు యామునార్యుని వృత్తాంతం బాతని కెఱిఁగించి యతని రప్పించి మెల్లగ రామానుజమతమునకుఁ ద్రిప్పెను. కవి యీమె పాతివ్రత్యమును బాగుగ వర్ణించెను.

కథ.

ఈ ప్రబంధములోఁ బ్రధాన ప్రతిపాద్యము గోదా విష్ణుచిత్తుల కథ. గోదాదేవి కథనుబట్టి ''అముక్తమాల్యద'' అనియు, విష్ణు చిత్తుని కథనుబట్టి విష్ణుచిత్తీయమనియు నీగ్రంథమునకు నామద్వయ మబ్బినది. తక్కిన ప్రబంధములయందు వలెఁ బూర్వోత్తర సందర్భ ములతో ననుస్యూత మయి యవిచ్ఛిన్నమగు నొక కథ కాదు. శ్రీ విష్ణు పురాణాంతర్గత ఖాండిక్య కేశిధ్వజ సంవాదము, వరాహపురాణస్థ మాతంగ బ్రహ్మరక్షస్సంవాదము, గురుపరంపరా ప్రభావ (శ్రీవైష్ణవుల ద్రావిడమత గ్రంథము) గతమయిన యామునాచార్య చరిత్రమునను నీమూఁడు కథలకుఁ బ్రధాన కథతో నెంతమాత్రము సంబంధము లేక పోయినను కవి యొకరీతి సందర్భమును గల్పించి ప్రబంధ ప్రతిపాద్య మగు ముఖ్యకథతో నతికెను. వీనిలో మొదటికథయగు ఖాండిక్య కేశిధ్వజ సంవాదమందుఁ గవి మార్పు లొనర్పకపోయినను రెండు కథలలో దనయిచ్ఛకు వచ్చినటులు మార్చి యేయే ప్రకరణ ములయం దెట్లు వాయవలయునో అట్లాయాయి ప్రకరణములందు రసౌచిత్యమును భావౌచిత్యమును, గనఁబఱచి తనకు సర్వతంత్రముల యందున్న నిరంకుశ జ్ఞానమును బ్రకాశింపఁజేసినాఁడు. ఆయాయికథల యొక్క మార్పులను నే నీవ్యాసముయొక్క మొదటనే జూపితిని. కవి ప్రబంధీకరించిన యిక్కథ కేవలము మతవిషయక మయినది. వేదాంత మత సిద్ధాంతమునందుఁ బరిచయము లేనివారి కీకథా సందర్భమంత గా రుచింపదని నాయభిప్రాయము. చదువురాని విష్ణుచిత్తుని పండిత సభలో గెలిపించుట, అమనుష్యసంభూత యయిన కన్యకను బెండ్లి యాడుట మొదలగునవి లోకాతిగములయిన దైవకర్మలు. ఇట్టివా నిలో విశ్వాసము లేనివా రీప్రబంధ ప్రతిపాద్యాంశముయొక్క మర్మ ములను గ్రహింపఁ జాలరు.

ప్రబంధశైలి, గుణములు, దోషములు.

ఆంధ్రీవాఙ్మయములో నింతపొడిపబంధ మిదియ కాని మఱేదియు లేదు. వ్యంగ్యప్రధానమయిన ఉత్తమకావ్యము. దీనిలో నంగముగా శృంగారాదిరసము లనుపవిష్టము లయియున్నను ప్రధాన

రసము శాంతరసాంతర్భూత భక్తిరసము. కవనపాకము ప్రచుర ముగా నారికేళపాకము. అచ్చటచ్చట ద్రాక్షాపాకస్ఫురణముగల పద్య ములును విరళముగాఁ గన్పట్టుచున్నవి. ఇందలికల్పనలు వర్ణనలు నత్యద్భుతములు, నపూర్వములు. అన్యకవి నజాతీయ కల్పనలు వెదకిననుగానరావు. శైలి ఓజోగుణ భూయిష్ఠము.ఓజస్సనఁగా దీర్ఘసమాసము లను గలిగియుండుట. ఓజోగుణలక్షణమును గుఱించి ఆచార్యదండి కావ్యాదర్శమం దిట్లని జెప్పియున్నాఁడు.

"ఓజస్సమాసభూయస్త్వ మేతద్గద్యస్యజీవితమ్, పద్యే ఽ ప్య దాక్షిణాత్యానా మిదమేకం పరాయణమ్. తద్గురూణాం లఘూనాంచ బాహుళ్యాల్పత్వమిశ్రణై, ఉచ్చావచపరికారం తద్దృశ్యమాఖ్యాయి కాదిషు. ఇతి పద్యేపి పౌరస్త్యా బధ్నంతోజస్వినీర్గిరః, అన్యేత్వనాకు లం హృద్య మిచ్ఛంతోజోగిరాంయథా." 1 - 80, 81, 83.

(ఓజస్సనఁగా సమాసప్రాచుర్యము. ఇది గద్యమునకు బ్రధానము. గౌడరీతి నవలంబించుకవులు పద్యమునందుఁగూడఁ దీని నుపయోగిం తురు. హర్షచరిత్రా ద్యాఖ్యాయికలయం దిది బాహుళ్యాల్పత్వ విశిష్టములయిన గురు లఘు వర్ణములయొక్క పరస్పర సంమేళనము వలన ననేకప్రకారములుగా వ్యాయఁబడుచున్నది. కాని, మతికొందఱు దీర్ఘ సమాస మెప్పుడును శీఘ్రార్థప్రతీతికి భంజకముకావున, తాము రచిం చు సమాసములను నాతిదీర్ఘములుగాను, అనుద్ధత వర్ణోపేతములుగాను, సహృదయ మనోరంజకముగాను వ్యాయుదురు.)

మొదటఁ జెప్పఁబడిన ఓజోలక్షణ మీ కవి పద్యములయందుఁ బూర్ణముగాఁ బట్టినది.

ఉదాహరణము:—

శా. "కాంచె న్వైప్లవ డర్ధయోజనజటాఘాటోత్థశాఖోపశా
ఖాంచద్ఘూట చరన్మరుత్పథ దవీయుస్సర్పిషీతోద్యచ్ఛదో
దంచద్ధూమ శిఖాకలాపకలన లిప్యాపదితా గ్నవ్యని
స్సంచారా త్తవహాఫలోపమఫలస్ఫాయద్వటౌఘజమ్. 16. 6. ఆ.

కవిత్వసరణి వైదర్భమార్గము, గౌడమార్గ మని రెండు విధములు. వానిలో ప్రసాదము, సుకుమారత, అర్థవ్యక్తి, ఉదారత్వము మొదలగు గుణములతోఁ గూడినది వైదర్భమార్గము. దీనికి విపర్యయ మయినది గౌడమార్గము.

"ఏషాంవిపర్యయాः ప్రాయో దృశ్యతే గౌడవర్త్మని, శ్లిష్టమస్పృష్ట శైథిల్య మల్పప్రాణాక్షరోత్తరమ్, అనుపాసిధియా గౌడైస్తదిష్టం బన్ధగౌరవాత్". అనుపాసము మొదలగు శబ్దాలంకారములు దీనిలోఁ గానరాకున్నను, బంధగాఢత్వమును బట్టిచూడఁగా పైనివాసిన లక్షణములగల గౌడరీతి నవలంబించె నని నిస్సంశయముగాఁ జెప్ప వచ్చును. ప్రసాదమాధుర్యాది గుణములతోఁ గూడిన పద్యములును కాదాచిత్కముగాఁ గానవచ్చు చున్నవి.

ఉ. ఎక్కడి రాజ్యవైభవము లెక్కడి భోగము లేటిసంభ్రమం
బక్కట బుబ్బుదప్రతిమ మైన శరీరము నమ్మి మోక్షపుం
జక్కి గణింపకుంటి యుగసంధుల నిల్వియుఁ గాలుచేతి బల్
గ్రొక్కుల నమ్మనుప్రభృతులుం చుద రూపఱకుండ నేర్చి రే. 78. 2. అ.

వసుచరిత్రకారునికివలె శ్లేష, యమకానుప్రాసాదిశబ్దాలంకారములయం దీకవి కిష్టమున్నట్లు కానరాదు. అర్థాలంకారము లగు నుపమ, ఉత్ప్రేక్ష, అతిశయోక్తి, రూపకము, సహోక్తి, అపహ్నుతి, అర్థాంతరన్యాసము, పరిసంఖ్య మొదలగువానిని విశేషముగా వాసియున్నాఁడు. ఇందుఁ బ్రయోగింపఁబడిన సంస్కృతపదములుగాని ఆంధ్రపదములుగాని సంస్కృతభాషలోని యేచంపూకావ్యనాటకాదులయందును, తెలుఁగు ప్రబంధములయందును గానరావు. అట్టి శబ్దముల పట్టిక నొకదాని నీక్రింద బొందుపఱచి యున్నాను.

సంస్కృతశబ్దముల పట్టిక.

1 మత్తల్లి, మతల్లికారూపాంతర
2 హల్లీసక [ము.
3 పాదూవాహ
4 కష్ఠల
5 మణిధనువు
6 కలంబ
7 శృంగాటక
8 ఘుర్మగవి
9 ఝాట
10 కుథ
11 కర్బుర
12 ఘుణ
13 కతక
14 అయనిష్ట
15 పాడబ
16 చాండాలిక
17 పర్జనీ
18 దివాకీర్తి
19 ప్లవ
20 చండాతక
21 కర్కరీ
22 కీకట
23 వారవాణ
24 ఖురళీ
25 మండ
26 భృంకుంస
27 శృంగిబేర
28 వళభ
29 వైజనన
30 కృకలాస
31 పాటచ్చర
32 ఉంభిత
33 సామి
34 సేవధి
35 ఘుసృణ
36 నృణి
37 కాశ్మీర
38 కరండ
39 మైరేయ
40 ఇరంమద
41 భల్లాతకి
42 శిఖ
43 ధామార్గవ
44 జంభల
45 ధూమ్య
46 మిహికా
47 వైశికి
48 కడార
49 వర్ధకి
50 ఏధన
51 అధ్వసీన
52 అందూ
53 అగస్తి
54 వితీర్ణి
55 హాట్ట
56 కేకర

57 హస్తిక
58 దాత్ర
59 వార్ధశ్రవస
60 వార్ధుషిక
61 తృణతా, ఇత్యాదులు

ఆంధ్రపదముల పట్టిక.

1 అడ్డిగము
2 జడి
3 ఉలియ
4 భారాసి
5 చుయ్యంకి
6 సన్నగాళె
7 ఎడకాండ్రు
8 కక్కసము
9 ఇట్టింకులు
10 వింగడము
11 నిట్రు
12 తపారంబు
13 ఎలగోలు
14 హాదను
15 ఓహారిసాహారి
16 కేలసము
17 కినరు
18 గండె
19 గార
20 కొడిమెలు
21 దాపెకత్తె
22 తూపరాణి
23 కరుసులు
24 చావడము
25 ఔంకి
26 దివెదారికొమ్ము
27 లాపరా
28 మరులుదీగె
29 కాడుపడి
30 పొట్రిను
31 ఉరు
32 ఎరవు
33 త్రాడ్గొరికికోన్
34 కొంగవాలు
35 మలకవాలు
36 గనపరాకులు
37 ఒరుదలకాడు
38 సరపణి
39 గిరవుంచుట
40 పాగడము
41 దుసికిలుట
42 పెరంజు
43 తెండి

అనేక నిఘంటువ్యాకరణ సహాకారముచే నిరూఢ మగు సంస్కృత భాషాపాండిత్యముగలవారికిఁ గాని సామాన్య జ్ఞానముఁగలవారికిఁగాని వర్ణనలతోను గల్పనలతోను గూడుకొన్న పద్యములు దుర్జ్ఞేయములు. కథాభాగమును దెలుపు పద్యములు గొన్ని సామాన్య జ్ఞానముగలవారి కర్థమగును. మహాకావ్యమున కపేక్షితము లయిన పురచాతుర్వర్ణ్య రాజ ఋతు వివాహాదివర్ణన లిందులో నున్న వి.గీ.ష్మవర్షాశరద్వసంతము లిందులో వర్ణింపఁబడినవి. ఇన్ని ఋతువులు మఱి యేప్రబంధమందును వర్ణింపఁబడి యుండలేదు. చంద్ర సూర్యోదయాదివర్ణనలులేవు. అయ్యల రాజు రామభద్రకవి సామాభ్యుదయమందును, పింగళిసూరన రాఘవ పాండవీయమందును, పుష్పగిరి తిమ్మన సమీరకుమారవిజయమందును, తక్కు కవులు తక్కుప్రబంధములందును ఋతువర్ణన జేసిరిగాని, యిట్టి యత్యద్భుతకల్పన లెందును గానరావు. కల్పనలయందును సంస్కృత భాషాపాఠ్యచుర్యమందును దాదాపుగా దీనికి సరిపచ్చునది చంద్రికాపరిణయ మొక్కటియే యని యూహించెద.

దీనిలో ద్వివిధ మగు శైలి గానవచ్చుచున్నది. వర్ణనలో నుపయోగింపఁబడిన బంధకార్కశ్యముగల శైలి యొకటి; ఉదాహరణము,

"శా. తారుణ్యాతిగచూత నూత్నఫలయు క్తైలాభిఘారస్వన
ద్ధారాధూపితశుష్యదంబుహృతమాత్స్యచ్ఛేదపాశోద్గతో
ద్గారంపుంగనరాద్భుభోగులకు సంధ్యావేళలం గేళికాం
తారాభ్యంతరవాలుకాస్థిత హిమాంతర్నారికేళాంబువుల్."

68. 2. అ. ఇత్యాదికము.

ప్రకరణానుకూల సౌలభ్యముగలదియయి రసవంతమయి కథా భాగమును దెల్పునపుడు కవిచే నుపయోగింపఁబడునది మఱియొకటి.

దీని కీ దిగువవాగ్రసిన పద్యములే సాక్షి.

"చ. గగనము నీరుబుగ్గకెనగా జడివెట్టినవాఁడు భార్యకో
ళ్ళగసారమండ నారికెడపుం బొజియల్దవులించి ఏడన
య్యగపలమంచిపెట్టు గలమాన్ము నొల్చినప్రపున్నాలుగే
ళ్ళాగిపినహారలు స్వడియము ల్వరుగు ల్వెరుగున్ ఘృతప్లుష్టవ్." 80. 1. అ.

" మ. గృహసమ్మార్జనమో జలాహరణమో శృంగారపల్యంకికా
పహనంబో వనమాలికాకరణమో వాల్లభ్య లభ్యధ్వజ
గ్రహణంబో వ్యజనాతపత్రధృతియో ప్రాగ్దీపికారోపమో
నృహరీ వాదములేల లేరె యితరుల్ నీలీలకుం బాత్రముల్." 91. 2. ఆ.

రామరాజభూషణుఁడు, కాకమానిమూర్తి, పుష్పగిరితిమ్మన, కంకంటిపాపరాజు మొదలగువారి కవనము సంస్కృతశబ్దబహుళముగా నున్నదిగానియీ గ్రంథకర్తవలె నింతగాఢసంస్కృతము నెవ్వరునువాడుక చేయలేదు. ఈయంశమున కీప్రబంధమంతయు నుదాహరణమయి యుండినను నొకటిరెండు పద్యములు నిచట గనఁబఱచుచున్నాఁడను.

" సీ. స్యందనస్థిత బిడౌజఃక్షత్తృజాడ్య కృజ్జఘూమరుద్గుజ్జృంభక్లాంతములు
క్రవ్యాశికాడ్డాత్రకవదసృగ్గాహనస్నుటశల్యహవ్యాభుక్పూక్లాంతములు
యోధవర్తిత హృత్పుటోత్క్రాంత నిజపాతసాలాశ్మక్లాంత ముహుస్తాక్లాంతములు
పతితోగ్రరక్షఃకబంధభారభృశార్తి భుగ్న భోగ ఫణీంద్ర శ్రాంతములు

తే. భ్రాంత రథ్యనిరంతరచ్ఛాయదములు, దివ్యతానక కాయ్మకోత్పేరితములు
కలుషము లడించు గాతలంకాపురాంగ, ణాంబరచరత్కలంబకదంబకములు."

" శా. ఆద్ధావాగ్విభు మ్మహోపచన కవ్యాహార మాహోపచ
స్నిగ్ధమ్మాఃకృతతాంగితఃకలిరితి శ్రీనూక్తి విద్యాధర
మ్మిశ్రద్ధేయమగా ల్లయం హి కుధయామిత్థంవదత్కన్నర
మ్మర్ధిరాగ్రణి గెల్పుటుత్సవమునందయ్యె న్నభమ్మంత్యమున్." 6. 4. ఆ.

" మ. చని కాంచె న్వరజాభిధాంతర వపుస్సహ్యోద్భవాతీరనం
దనవాటీవలయ ప్రమూవలి ప్రశాంతిర్వర్ణ్యపాపాళిభం
జనచాంపేయ సుమాయమాన విషమస్వర్ణాంబుజాత్రాత ర
శ్మి నభస్పృక్కిఖరాళి దీపకళికా శృంగంబు శ్రీరంగమున్." 91. 6. ఆ.

ఈ ప్రబంధకర్త న్యాయవైశేషికములందును, పూర్వోత్తర మీమాంసలయందును, సాంఖ్యయోగ తంత్రములు గుందును, నిరంకుశ పాండిత్యము గలవాఁ డని బుజువుచేయుట కీప్రబంధమే నిదర్శన మని యిదివఱకే వ్రాసియున్నాఁడను.

" తే. .....ఎండ్రి రవిఁజేర మూఁడవయెడపుఁజేరు
తరణిధరణిం బ్రమోద సంధాయిగాఁడె." 77. 4. ఆ.

మ. "మునుపే చంద్రబలంబుగల్గి మలయంపుం గమ్మలేగాడ్పు దే
గున నేతెంచు లతాంతబాణునకు సూర్యుండు న్మహింగ్రొత్తగా
ననుకూలించె....." 101. 5. అ.

ఈ పైనివ్రాసిన వాక్యములంబట్టి యాలోచింపఁగా నితనికి జ్యోతిశ్శాస్త్రమందుఁగూడ ప్రౌఢిమ్య మున్నట్లు కన్పట్టుచున్నది.

ఈకవి యిట్టిసర్వతంత్రస్వతంత్రుఁ డైనను గ్రంథమం దచ్చటచ్చటఁ గొన్ని స్ఖలితముల నొనరించుట కెద్దియు నుపపత్తి కానరాదు. "ప్రమాదో ధీమతా మపి" అను న్యాయ మున్నదికదా? ఇందుకిరణ నందోహమందు డిందుకందువలె గుణభాహుళ్యమందు దోషలేశ మున్న నడఁగిపోవును. ఏతాదృశాల్పదోషము లిట్టి యుత్తమకావ్య శోభకు భంజకములు గానేరవు.

పాండ్యరాజు సభలో విష్ణుచిత్తుఁడు విపక్షులను జయించుటకు జేసిన ఉపన్యాసములో,

"సీ. జగగురుద్గతికిని బీజము ప్రధాన మన నీక్ష త్యాదిపీకు నశబ్దవాది,
బొరి నీశుఁ డేనన భోగమాత్రేశాస్యుదాహృతి సూచ్ఛ మాయావివాది.
... ... "

ఇచట రెండవపాదములో "భోగమాత్ర సామ్యలింగాచ్చ" (4 అ. 4 పా. 21 సూ) అను సూత్రముచేత, మాయావాది ననఁగా నద్వైతుని ఖండించె నని కవి చెప్పుచున్నాఁడు. ఈసూత్రము రామానుజ బ్రహ్మసూత్రభాష్యములో జగద్వ్యాపార వర్జాధికరణములోనిది. ఆ యధికరణముయొక్క తాత్పర్య మేమనఁగా, ముక్తినొందిన జీవుని కీశ్వరునికివలె జగత్సృష్ట్యాది వ్యాపారముల నొనరించుటకు శక్తికలదా లేదా యని శంకించుకొని "ఈశ్వరుని కొక్కనికే జగత్సృష్ట్యాదులను జేయుటకు శక్తికలదుగాని, అట్టిపనులలో ముక్తజీవుని కెంతమాత్రము వంతులేదని సిద్ధాంతీకరించిరి. "భోగమాత్ర సామ్యలింగాచ్చ" అను సూత్రముచే పైనిచెప్పఁబడిన యర్థమే బలపఱుపఁబడినది. ఎట్లన; ముక్తునికి బ్రహ్మానందానుభవరూప భోగమందె బ్రహ్మసామ్యముగాని యితరమం బ్రహ్మసామ్యము లేదు. కావున, జగత్సృష్ట్యాదులతో ముక్తుని కవసర లేదని యర్థము. కావున నీయధికరణము జగత్సృష్ట్యాది

వ్యాపారములయందు ముక్తుని కెంతమాత్రము సంబంధములేదని తెలి
యఁజేయుటకుఁ బుట్టినదిగాని ''జీవుఁ డీశ్వరునికంటె భిన్నుఁడు'' అను
సంశయమును సాధించుటకై ప్రవర్తిల్లినది కాదు. జీవబ్రహ్మలకైక్యము
సిద్ధింపదు.''జీవుఁడువేఱు, బ్రహ్మవేఱు''అను సంగతిని సమర్థించు సూత్ర
కదంబము ప్రథమాధ్యాయ ప్రథమపాద ద్వితీయపాదములలోఁ బ్రతి
పాదింపఁబడెను. ఎట్లన ; ఆనందమయోఽభ్యాసాత్. I. 113

1. తైత్తిరీయక శ్రుతియందు శతగుణితోత్తరముగా నావృత్తి
జేయఁబడిన నిరతిశయానందము జీవునికి సంభవింపదు గావున శ్రుతిలో
నానందమయశబ్దముచేఁ జెప్పఁబడినవాఁడు జీవునికంటె భిన్నుఁడైన
ఈశ్వరుఁడు.

2. తద్ధేతువ్యపదేశాచ్చ. I. 11. 15

ఈశ్వరుఁ డానందహేతు వని శ్రుతి చెప్పుటచే జీవునికంటె
భిన్నుఁడు.

3. నేతరోఽనుపపత్తేః. I. 1. 17. బహుభవనసంకల్ప సర్వజ్ఞత్వ
సర్వశక్తిత్వాదులు జీవుని కుపపన్నములు కావు గనుక జీవునికంటె
నీశ్వరుఁడు వేఱు.

4. కర్మకర్తృ వ్యపదేశాచ్చ. I. 2. 4.

ఈశ్వరుఁ డుపాస్యుఁ డగుటచేఁ గర్మయనియు, జీవుఁ డుపాసించు
వాఁడగుటచేఁ గర్తయనియు శ్రుతి చెప్పుటచే జీవేశ్వరులు భిన్నులు.

ఇత్యాది జీవేశ్వర భేదసాధక సూత్రగణము మాయావాది
మతఖండనమందు గవిన్యాసినచో బాగుగ నుండు నని యూహించెద.

ఈ విష్ణుచిత్తుఁడు శ్రీ విష్ణుపురాణమునకు వ్యాఖ్యానము జేసి
నట్లు కవి వ్రాసి యున్నాఁడు. ఇదియు భ్రాంతిమూలకమే. విష్ణు
పురాణవ్యాఖ్యాత యగు విష్ణుచిత్తుఁడు వేఱు. ఇతఁడు రామానుజుల
వారి శిష్యుఁడు.ఆచార్యాజ్ఞచే నీపురాణమునకువ్యాఖ్యానము వ్రాయు
చున్నా నని వ్యాఖ్యానప్రథమశ్లోకమందె ప్రతిజ్ఞ చేసియ న్నాఁడు.

'' తే. ఆలసతబగున్న మనుజుండు గలియుగంబు
ద్వాపరంబెన్నఁగూర్చున్నవాఁడు త్రేత

యుత్థితుఁడు యాయిమరి కృతయుగమటన్న
నముచి దమనోక్తి బుగ్బ్రాహ్మణమున వినవె.''

[7 పంచిక, 3 అధ్యాయము.

''కలిశ్మయానో భవతి సంజిహానస్తు ద్వాపరః, ఉత్తిష్ఠం స్త్రేతాభవతికృతం సమ్పద్యతేచరమ్'', ఐతరేయ బ్రాహ్మణము, 7 పంచిక, 3 అధ్యాయము.

ఈ కవిమార్గము తక్కిన కవులమార్గమువలె గాక కొన్ని విషయములందు కేవల విసజాతీయముగఁ గానవచ్చుచున్నది.

1. కొన్నిచోట్ల సంస్కృతమునందువలె విశేషణములకు లింగ వచనాదులయందు విశేష్యనిఘ్నత కానంబడుచున్నది.

''ఉ. అయుగ్మ యుగ్మాకృతి కరాగ్రనఖాంచలవాంతవారి ధా
రాయుత చంద్రకాంత ఫలకోవళి బింబితయై....'' 29. 4. అ.

ఇచట ''ఆకృతిశబ్దము'' (క్తిన్నంత మగుటచే స్త్రీలింగము గావున దాని విశేషణ మగు ''బింబిత'' యనునది గూడ స్త్రీలింగ రూపములో నుంపఁబడెను.

''...సాత్త్వికపు మనోగతి యెయ్యదిగలను దాని
బ్రహ్మసంబంధినిగ జేయు పొగిడిసూవె....'' 74. 3. అ.
''కవచిత కుధాకర్బురలను కరినర కరేణుకంధరలన్''

ఇట్టివి మఱికొన్ని సై విషయమున కుదాహరణములు.

2. కొన్ని స్థలములయందు సంస్కృతజాతీయమును (Sanskrit idiom) కలదు.

''ఉ....ఉరువిద్యుద్దీపకళిక యమిసిన ధూమస్ఫురణ .....'' 138. 4. అ.

ఇచట ''నిష్ప్యాతోద్గీర్ణవాంతాది గౌణవృత్తి వ్యపాశ్రయమ్, అతిసుందర మన్యత్ర గ్రామ్యకక్ష్యాం విగాహతే'' అను ఆచార్య దండి వచనానురోధముగాఁ గవి ''ఉమిసిన'' అను శబ్దమును, నిష్ప్యాతశబ్దార్థ మందు గౌణవృత్తిలో (Metaphorical sense) బ్రయోగించెను.

3. మఱికొన్ని తావులయందు ద్రావిడజాతీయము. (Tamil idiom).

"క. ...మీరు నాకనురక్తు ల్పరికించి పదింబదిగానరయుఁడు మది నెద్దిమేలు ప్రార్థించుటకున్." 55. 3. అ.

ఇందులో "పదింబదిగా" అనునది ద్రావిడములో "పత్తుం పత్తాగ"అనఁగా, పది-పదిగా పదిలోనొక్కటియు దక్కువ గాకుండ-సరిగా అని తాత్పర్యము.

4. కొన్నిచోట్ల ద్రావిడశబ్దప్రయోగము.

(1) "...ఎండ గాలి పసితాఁకుం జూడఁగా ప్రాణముల్." 7. 6. అ

ఇచట "పసి" ఆఁకలి.

(2) "...వెండి యేజంగ మెత్తిన వెలుగుపడును." 48. 4. అ.

ఎత్తిన=స్తుతించిన. ద్రావిడము "ఎత్తు=స్తుతించు.

(3) "భక్తిద్రోహకు సాధ్వి పరికిరంబులువెట్టి కట్టిన పొరివిళిం గాయగములు..."

ఇచట విళంగాయ = వెలగకాయ. [97. 2. అ.

(4) "...కడుమొగిత పెద్దినుడిం గని రాఘవరాజమూర్ధునకున్." 10. 4. అ.

పెన్‌దిరువడి=పెరియ తిరువడి, పెద్దశ్రీపాదమని యర్థము. ఇది గరుడునికి ద్రావిడవైష్ణవమత పరిభాషానామము. గరుడుఁడు భగవంతు నికి పాదస్థానీయుఁడు.

".. ఉద్దామపిత్యప్రసూప్లవగిదైన్యరుతోత్థ రథాంగపోతచింతామయ నిద్ర లఁబొలసి తాపముసేయుఁదొడంగె నింతకిన్." 87. 5. అ.

ఇచట సంధ్యాసమయము విరహిణుల కుద్దీపక మను నంశము చెప్పఁబడినది. ఇది ద్రావిడ కవిసమయ సిద్ధముగాని సంస్కృతకవి సమయ సిద్ధము కాదు.

ఈకవిపుంగవుండు గూర్చినసంధులును,బ్రయోగించిన ప్రయో గములును, కొంతమట్టుకు లక్షణాపేతములయి గానవచ్చు చున్నవి.

1. తే. "నింగిటుత్రిళింకుకతిన మాతిండి వాటి యయ్యెనికి నుండఁదగదని..."82.2.అ.

నింగి+ఇటు-ఇకారమునకు సంధి.

2. "...నిట్టతాడువఁటతివరమించే దా ముసలియయ్యె రహిన్..."68. 5. అ.

తొడువంటి+అతివ.

తత్సమము లం దకారసంధులు.

3. " ...ప్రోల్చెడని కడంక దంచెనపుజేతులు గంగనుకొసె దూరగా..."

గంగ+అనుకొసె.

[9. 2. ఆ.

4. " ...వడఁకుచెకొక చేష్టుడిగె నిష్టము పట్టులుజానువుల్ చొరన్" 118. 4. ఆ.

చేష్ట+ఉడిగె.

5. " ...ఈబక్కం ద్విజాఁజూడరయ్య సభవా రీరంగభర్తంచు దుఃఖాబ్ధిం బడి..." 108. 6. ఆ.

శ్రీరంగభర్త+అంచు.

6. సీ. "తమసేగిదెప్పలో దయమీరవినిచీర జించిచ్చువా దీవించువాఁడు"

చించి+ఇచ్చు క్త్వార్థకసంధి.

7. " ...నీదుకఱుట్లందీనదస్తాలకొంతారాంతర్న్నకపాలకుంద..." 25. 6. ఆ.

అంది+ఈన్ - క్త్వార్థక్తునకు సంధి. [85. 6. ఆ.

8. " కొంగవాల్నరుము లంగుళుల బట్టుక జబ్బలంటగుట్టిడ వెజ్జు నరయువాఁడు .."

పట్టుకొని యనుటకు పట్టుక. [వాఁడు...." 80. 6. ఆ.

9. " ...తలఁబడ్డ గుదియ దెబ్బలఁబాతమసియిడి యంబలి గంజిండ్లు నడుగు

గంజి+ఇండ్లున్.

10. " ...పుట్టుస్నీగెద దీని నానోదవి యోపుణ్యాత్మ యెట్లంటివే" 54. 6. ఆ.

పుట్టున్+ఈగెద=పుట్టునీగెద అని యుండవలయును.

మఱికొన్ని చిత్రమయిన ప్రయోగములు గలవు.

1 " ఇంక రెణ్డాళ్లుచూచి..."

2 " ...శలిందజాతటక్షితి దున నేటికి..."

3 " కళ్లాన శూర్పవాత ఘట్టనల బారు."

ఈకవికి ఝాటశబ్దమును (సమూహ చేయు నలవాటు గలిగియున్నది.

మ. "అసు శేత ద్వదనేందురాగమిళినా ప్రాదుర్భవత్కోరకం బులతే నెల్సుధ
లంచు..." 132. 5. ఆ.

ఈపద్యముయొక్క ప్రథమపాదమందలి యతి విచారణీయము, వ్యాఖ్యాత "ప్ర" అనుచోట "ఆజ్" ఉపశ్లేషముచేసి యతి నిర్విహింప వలయు నని వాఁసి యున్నాఁడు. ఉపసర్గ లనియు గతు లనియు నుపసర్గలకు రెండు పేర్లు. "ఉపసర్గాఃక్రియాయోగే" 1. 4. 59. 'గతిశ్చ' 1. 4. 60. ప్ర, పరా, ఆజ్, అపి, అధి మొదలగునవి ఉపసర్గలనియు; ఊరీ, ఉరరీ, అంగీ, ప్రాదుఃఆవిఃతిరః మొదలగునవి గతు లనియు వాడుక. ఇచట "ప్రాదుఃభవ" అనునది వ్యస్తపదముగాని సమస్తపదము కాదు. అందుచే 'ప్ర' అను దానిపై "ఆజ్" నుపశ్లేషముచేయుట కవకాశము లేదు. ఇందులకు అప్పకవి. తే.గీ. ఆంధ్రీము నకుఁ జేరని పరాజపులు (పరా+ఆజ్+అపి) మూఁడు, గాక తక్కిన యుపసర్గకముల తలల, స్వరము లతికినవాని కవ్వలననిలుచు, నచ్చుయిన హల్లయినఁ బ్రాదియతి యనంగ." 132 ప. 134 పుట.

→ యామునాచార్యుఁడు కుమారుని కుపదేశించిన నీతి. ←

ఈ నీతినిఁబట్టి విమర్శింపఁగా రాజ్యపాలనానుభవమంచుఁబండిన బుద్ధిగల రాజన్యుఁ డిట్లు వాగ్యఁగలుగునుగాని, కేవలగ్రంథాధ్యయనమువలన నీతిశాస్త్రమందుఁ బాండిత్యము సంపాదించిన బ్రాహ్మణ పండితుఁ డిట్లువాగ్యఁజాలఁ డనియు, దీనిచే నీగ్రంథకర్త రాజ్యపాలనమం దారితేరిన క్షత్త్రియుఁ డనియు నిస్సంశయముగాఁ జెప్పవచ్చును.

→ అలంకార విమర్శ. ←

ఈప్రబంధమందుఁ గవి ఉపమ, ఉత్ప్రేక్ష, రూపకము, అతిశయోక్తి, సహోక్తి, అర్థాంతరన్యాసము, స్వభావోక్తి, పరిసంఖ్యాలంకారములను వాడుకచేసియున్నాఁడు.

→ ఉపమ. ←

"శాచ, పు జమహీభుక్పతత్రప్రభంజనములు
నాగ్, ఘట్టనలభాతి నెనుపాలకట్లుపోలె."

కళ్లములోఁబోసిన ధాన్యరాశిఁ జేట
లిచి ధాన్యపుపొల్లు పై కెగిరి పోయినట్లు స్వా
చేవతలతోఁ గలసిన రజ: పిశాచసంఘము
యిచేఁ దూలిపోయి రని తాత్పర్యము. క
యుపసు యెంత సొష్టనము గలిగియున్నదో
పన్నదో చిత్తగింపుఁడు. ఇట్టి వనేకములు గల్గు
ాయఁ జాలను.

వ. యుగవనసీమ చేసికొని ముల్లిశిగ్రుద్దట వెండిచేఁ
త్తనకయి వేసువెల్లకియుఁ ద్రవ్వేముకర్ణసునట్లు
నెనసియుయైన చుర్చులమేళనియైన నిజాత్మచి తతి
క నెగిడఁజేసి లోనమరి కంటకశోధనజేయు టొప్ప

స్వభావోక్తి.

మనపూర్వకవులు గోరంతను కొండం
శఁ మోక్ష్యత్యుక్తులచే వర్ణించుట దప్ప యథ
వా గమనమును దెల్పి జనమనోరంజన మొనర్చుట
కారని యిప్పు డి యిరువదియవ శతాబ్దమునందలి
రసభావనాపరిపక్వహృదయు లగు మనవారు కొ
న్నారు. ఇట్టి యాక్షేపణకుఁ బాత్రు లయినవా
లలోఁ గొందఱు లేకపో లేదు. ఉన్నారు కాని, తి
సూరనార్యుఁడు మొదల గు కతిపయ కవిశిరోమణు
ల్హ్లాదకరములయిన స్వభా వోక్త్యలంకృత సూక్తులను
యున్నారు. ఈకవికూఁ శ నట్టివాఁడె. ఇందుల
"ద్రావిడాంగనలు కొలఁకు లలో స్నానముచేసి దివ్య
సంధించుచు నభిషేకజలపు ఘటింపుచు
ఘటించి తోఁటలలోనడిచెద" ర్న ఘటములఁ గట్టి
స్వభావోక్తియో చూడుఁడు.

"మ. శతపూజాంబుజము ల్ఘటింప దడబడఁ జం
దనదప్పనసపాడి పాఁడపు పాదంబొప్ప

ము గటిం గీలించి దివ్యప్రబం
ధనల్ నడుతు యుద్యానంబులో త్రోవలన్. 56. 1.

ఉత్ప్రేక్ష.

పల్లియొఱిదాకం దేటనీరొప్పుర
జూచి పెలభీవ్యాసంగితుంగగ్రు శా
ఖన్ లకుమును ల్కించెపడున్ లేచు క్రము
విశేషరచితి డొడాకు నగసంబుకన్. 57. 1. ఆ.

నూతులలోఁ గనఁబడు మత్స్యములఁ జూచి
వ్యాపించియున్నతరుశాఖలలో రెక్క-లాడించి
కుచు లేచుచున్న లకుముకిపిట్టలు గృహాలమ్మి
డనుండి ఆడుచున్న బంతులవలె నున్న వని

భ్రాంతిమదలంకారము.

క్కి-బాకువులు కేగారంపు గుల్యాంతర
-చి యా రెకు లుస్నాత్రపయాత్రద్విజా
ుల స్వలిఁ దదావాసంబుఁ జేర్పంగరే
ాయవాని గని నవ్వున్ శాలిగోప్యాస్తులున్.

ాపమందున్న వరిమళ్ళకు భా యు కాలువలయంద
భావగుణముచేత దలలు తె రెక్కలలోఁ బెట్టుకొని
గ్రామముఁ గాపాడువాఁ వు వానిని జూచి ప్రాత్
ెమ్మె యాకాలువలకు వచ్చిన బ్రాహ్మణోత్తములు
కట మఱచినారని తీలంచి మరల వారిగృహ
చుటకై రేవులలో దిగఁగా నాపఱులు పఱి
సుగాపాడుచున్న స్త్రీ లాతలవరులను హా
ట్టుకొని నిద్రించుబాతులు హెల్లగా నన్నీ
కాంతి.

ాలంకారము.

బట్టుకారులం బట్టుటయు సాధ్య
ద, కాసెచుట్టుటయు గతిగట్టుటయ

హంబులయంద, ధాతువాదంబులు తరుచగుట శాబ్దికుల ఇత్యాదులు.

గ్రంథకర్తనిరూపణము.

ఈ పరిబంధ ప్రామాణ్యముం బట్టియు ప్రబంధశైలిని బట్టియు విచారింపఁగాఁ గృష్ణదేవరాయలే దీనిని రచించినట్లు నిష్కృష్టముగాఁ జెప్ప వచ్చును. ఈతఁడు చంద్రవంశోత్పన్నుఁడగు నరసింహరాయని కుమారుఁడు. తుంగభద్రానదీతీరముననుండు ఆనెగొందె యను నామాంతరము గల విజయనగర మీతని రాజధాని. పూర్వకాలమునందు మాలవదేశాధీశ్వరుఁడగు భోజరాజు సంస్కృత భాషనెట్లాదరించెనో, అట్లే యీకృష్ణదేవరాయ లాంధ్రభాషనాదరించి కవుల సమ్మానించి గ్రంథరచనము చేయించుటచేత నితఁడాంధ్రభోజుఁడని ప్రఖ్యాతిఁ గాంచెను. ఇతఁడు నవరత్నస్థానమందనేక విద్వత్కవుల నునిచి వారిచేఁ గావ్యములను జేయించుట మాత్రమే కాక, సంస్కృతాంధ్రభాషలయందసాధారణ ప్రజ్ఞావిశేషముఁగలవాఁడగుటచేఁ దాను స్వయముగా నుభయభాషలయందును గావ్యముల రచించుటకుఁ దగిన దక్షతఁ గలిగి యుండెను. ఇతఁడు, కవులను బ్రోత్సాహపఱచి కావ్యములు చేయించియుఁ, దాను స్వయముగాఁ జేసియు, నాంధ్రభాషకు మహోపకారము నొనరించి యున్నాఁడు. దక్షిణ హిందూదేశమును బాలించిన రాజులలో నింతదేశమును జయించి యేలిన వాఁడును, ఇంత ప్రసిద్ధి నొందినవాఁడును మఱెవ్వఁడును లేఁడు.

ఇతఁడు, తెలుఁగున రచించిన గ్రంథము విష్ణుచిత్తీయ మను నామాంతరముగల ఆముక్తమాల్యద. ఇతఁడు సంస్కృత భాషయందు గూడఁ గొన్ని గ్రంథములను రచించినట్లు విష్ణుచిత్తీయము నందలి ఉపోద్ఘాతము వలనఁ దెలియ వచ్చుచున్నది.

తుల్యప్రతిపమలజాతి పెంపెక్కి సరసులౌనన మదాలసచరిత్ర
స్వనివ్యంగ్యసేవధగాఁ జెప్పితివి సత్యావధూప్రీణనంబు
పురాణోపసంహితలేర్చికూర్చితి సకలకథాసారసంగ్రహంబు
శుకచ్ఛటలువిచ్చుగరచించిత్సూక్తినై పుణి జ్ఞానచింతామణికృతి

తే. మతియు రసమంజరీముఖ్యమధురకావ్య, రచనఁ జెప్పించుకొంటి గీర
నంధ్రభాషా యసాధ్యంబె యనుచునొక్క, కృతి విని ర్మింపు మిటమ

[చూడండి]

ఈ పద్యమునం దుదాహరింపఁ బడిన సంస్కృతగ్రంథము లెవ్వియు నిప్పుడు గానరావు.

ఈతని కాలమునఁ జే కొత్తగాఁ బ్రబంధరచన మారబ్ధ మయ్యెను. అవఱ కుండెడు నాంధ్రకవులు, పురాణములు మొదలగు సంస్కృత గ్రంథములను మృదుమధుర శైలిని నాంధ్రీకరించి యున్నారు గాని, నూతనముగా స్వాతంత్ర్యము నవలంబించి కొత్త ప్రబంధము లను రచియించినవా రెవ్వరును గానరారు. ప్రథమమందుఁ బ్రబంధరచ నకు మార్గమును జూపించినవాఁడు కృష్ణరాయల యాస్థానకవులలో సుప్రసిద్ధుఁ డగు నల్లసాని పెద్దనార్యుఁడు.

అల్లసాని పెద్దన, నందితిమ్మన, మాదయ్యగారి మల్లన, అయ్య లరాజు రామభద్రకవి, పింగళసూరనామాత్యుఁడు, రామరాజ భూషణుఁడు, తెనాలి రామకృష్ణుఁడు, ధూర్జటికవి, అని యెనమండ్ర కవులు కృష్ణరాయల యాస్థానమం దుండిరనియు, వారి కష్ట దిగ్విజయ ములని పేరనియు, లోకములో వాడుక కలదు గాని కడపటఁ బేరొక్కనఁ బడిన మువ్వురును కృష్ణరాయని యాస్థానమున నున్నవారని ధారా ళముగాఁ జెప్పుటకుఁ దగిన ప్రమాణములు గానరావు. ఒకవేళ నాతని కాలమం దున్నను మిక్కిలి బాల్యదశలో నున్నవారు గావలయును గాని యాతని యాస్థానకవులు మాత్రము గాఁ జాలరు. అందును గుఱించి తెలిపెడు కథలు నమ్మఁదగినవి కావు.

ఈ దిగువ వ్రాయఁబడిన హేత్వాభాసములఁ బట్టి కొంద ఱాముక్తమాల్యద పెద్దనార్యకృత మని వాదించెదరు. కాని యది విచారవిధుర మయిన యంశము.

1. కృష్ణరాయవిరచిత మగు నాముక్తమాల్యదలో యందు మనుచరిత్రములో నుదాహరింపఁ బడిన పద్యము కానవచ్చుచున్నవి. అందుచే నిది పెద్దనార్యకృతమును రాయ విరచితము గాదు.

కృష్ణరాయఁడు భగవదాజ్ఞచే నీయాముక్తమాల్యద యను మహాకావ్యమును రచింప సమకట్టి కృత్యాదియందు గ్రంథకర్తృవంశమును వర్ణించుట పరమావశ్యకము నాచారము గావున నాప్రకారము తన వంశమును వర్ణింపఁ బూనును. రాయలు ''అవికత్థనఃక్షమావా నతిగంభీరోమహాసత్త్వఃస్థేయాన్నిగూఢమానోధీరోదాత్తోదృఢవ్రతఃకథితఃఁ'' అను కారికలోఁ జెప్పఁబడిన ధీరోదాత్తలక్షణములు గలవాఁడు గావునఁ, దన్ను దన వంశస్థులను శ్లాఘించుకొనుట కిష్టము లేక, తన యాస్థాన కవీశ్వరుఁడు తన కాంతరంగికుఁ డైన పెద్దనార్యుఁడింతకు మున్ను రచించిన మనుచరిత్రములోని స్వవంశవర్ణనాపరములయిన పద్యములనే యిచట దిరుగ వాడినచో నేమి దోషము? ఇంతమాత్రముచేఁ గృష్ణరాయని పాండిత్యమునకు లోపమా? ఇందువలనఁ బెద్దనార్యుఁడే యీకృతిని రచించెనని సమర్థించుట కదిసాధనమగునా?

2. కృష్ణదేవరాయ లల్లసాని పెద్దనను రామరాజభూషణుని బ్రిబంధముల రచించి తెమ్మని యాజ్ఞాపించెననియు, తదాజ్ఞానుసారముగా నాయిద్దరు కవులు గ్రంథములను రచించి రాయల కడకుఁ దేగా రాయలు చూచి వసుచరిత్రముకంటె మనుచరిత్రము కొంచెము లేతపాకముగా నున్నదని చెప్పఁగా నందుచ్చఁ బెద్దన కుపితుఁ డై అతికాఠిన్యముతో నాముక్తమాల్యదను రచించెననియుఁ జెప్పుదురు.

ఇది కేవల మసంగతము. మనుచరిత్రము రచింపఁబడిన తరువాత, మఱికొంత కాలమునకు వసుచరిత్ర ముత్పన్నమయిన దనియు, రామరాజభూషణుఁ డీగ్రంథకర్తయే కృష్ణరాయని యాస్థానమందు లేఁ డనియు, ఋజువు చేయుటకు ప్రబలప్రమాణములు గలవు. మనుచరిత్రము కృష్ణరాయల దిగ్విజయ యాత్రకుఁ దరువాతను రాచూరి ముట్టడికిఁ బూర్వమందును రచింపఁబడి యుండుట స్పష్టము. అనఁగా క్రీస్తుశకము 1516వ సంవత్సరమునకును 1520 సంవత్సరమునకును మధ్యకాలమున రచింపఁబడినది. వసుచరిత్రము క్రీస్తుశకము 1577వ సంవత్సరమునకుఁ దరువాతనే రచియింపఁబడిన దని మనము

నిర్ధారణజేయఁ గలము. వసుచరిత్రమును గృతినందిన తిరుమల దేవరాయలు 1567వ సంవత్సరమున దన రాజధానిని పెను గొండకు మార్చుకొనెను. ఈతఁడు పెనుగొండను రాజధానిగాఁ జేసి కొనిన తరువాత మహమ్మదీయులతోఁ జేసిన యుద్ధమును గుఱించి వసుచరిత్రములోఁ గవి యీవిధముగఁ జెప్పియున్నాఁడు.

"చ. తిరుమలరాయ శేఖరుని ధీరచమూధిప రాజయోజి భీ
కర యవనేశ్వర ప్రహిత భూవలయంబుల జక్కఁ జేయు ని
ర్ధరఁ బెనుగొండ కొండలుఁ బదద్విపనర్మకి పాలమాలికా
పరికర భూషితంబులయి వల్వడి గాంచె గిరీశభావమున్.

ప్రస్తుశకము 1577 వ సంవత్సరమునందుఁ దురుష్కులు తిరుమల దేవరాయని పెనుగొండనుండి చంద్రగిరికిఁ దరిమినట్లుగా మహమ్మదీయచరిత్రకారులు వ్రాసి యున్నారు. ఇంతియకాక, వసు చరిత్రమును గృతినందిన తిరుమలరాయఁడు శ్రీరంగరాజు కుమారుఁడు. ఈశ్రీరంగరాజునకుతిరుమలరాజుగాక కోనరాజు, తిమ్మరాజు, రామరాజు, వెంకటరాజు నని మఱి నలుగురు పుత్త్రులుగలరు. వీరిలో రామరాజు కృష్ణరాయని యల్లుఁడు. ఇతని కళియరామరాజనివేరు.

క. శ్రీరంగ రాజసుతులు వ, రారంగక్ష్మాపుత్త్రులళియరామాధీశున్...
ఆయ్యలరాజు రామభద్రకవి రామాభ్యుదయము.

కృష్ణరాయని యనంతర మితఁడు 1547వ సంవత్సరమున విజయ నగర రాజ్యము నాక్రమించుకొని యేలె నని నరపతివిజయమందును, రామాభ్యుదయ మందునుఁ జెప్పఁబడియున్నది.

గీ. సలకవిభుత్వ రాజుసేనలను ద్రుంచి, గుత్త పెనుగొండమఁటిగండికోటకంద
నోలిపురమాడ లేనవలీలగెలిచి, తోలుదోలుత రామనృపతి వీర్యములు మెరసె.

ఉ. ఆపటుకీర్తిరామ వసుధాధిప చంద్రుఁడు కృష్ణరాయధా
త్రీపతిసార్వభౌమ సహితేతృప్రియుఁడై విత తప్రతాపసం
తాపితశత్రుఁ డై యుల సదాశివరాయనిరంతరాయ వి
ద్యాపుర రాజ్యలక్ష్మికిని దానము దానయిమించె నెంతయున్.

కాఁబట్టి, వసుచరిత్రము 1570 సంవత్సరమునకు దరువాతనే ప్రారంభ మయినది. ఇందువలన వసుచరిత్రమును రచించిన రామరాజ భూషణుఁ డనునామాంతరముగల భట్టుమూర్తి కృష్ణరాయల ఆస్థాన మందుండెడు కవికాఁ డనియు, మనుచరిత్రము రచింపఁబడిన కొంతకాల మునకుఁగాని వసుచరిత్ర ముత్పాదితము కాలేదనియుఁ, గృష్ణరాయల కాలమునకు కృతిపతియగు దిరుమలరాయఁడు బాల్యదశలో నుండె ననియు స్పష్ట మగుచున్నది. కావునఁ జెప్పఁబడిన ఆముక్తమాల్య దోత్పత్తి అసద్ధేతుకముగాని సద్ధేతుకము కాదు.

సీ. కృష్ణరాయలకేళి నిడి నీవుఁ జయించితివి తొల్లి విష్ణుచిత్తీయ మనఁగ
గౌరవ్యమర్థంబు గ్రాహ్యంబు గాదు సాధారణులకని భూధవుఁడు బలుకఁ
దరువాత మనుచరిత్రము నొనరించి తుత్తుంగకావ్యము మహోన్నతముగఁ బిదపఁ
జెక్కఁ గావ్యములను బొం పెక్కఁ బెంచి మంటివి రాజసన్మానమునను
భంగమొందిన యలరామలింగముఖులు, సాటిరాగల వారె నీతోటివారి
యూఁదఁగ కవితాపితామహా యల్లసాని, పెద్దనార్యవిశేష వివేకధుర్య.

ఈపద్య మెవరు రచించియున్నారో ఏగ్రంథములోనిదో ఎవ్వరికిం దెలియదు. ఇట్టి యపరిమాణమయిన పద్యముంబట్టి మన వారుకొందఱు విష్ణుచిత్తీయము పెద్దనార్యకృత మని నాఁచెదరు.

దీనిప్రామాణ్యమును గొంచెమరయుదము. ఇందులో నీకవి మొదట నాముక్తమాల్యదయుఁ, బిదప మనుచరిత్రమును వ్రాయఁబడి నట్లు చెప్పియున్నాఁడు. కాని పూర్వమందు మనుచరిత్రము, దరువాత నాముక్తమాల్యదయు రచింపఁబడె నని యీగ్రంథద్వయ సాహ్యమువల ననే మనము నిర్ణయింపవచ్చును. కృష్ణరాయలు రాచూరు ముట్ట డించి ఎడిల్ పాను జయించెననియు, బీజపురసుల్తాను దేశముమీఁదికి దండెత్తిపోయి కలుబర్గ సాగరు మొదలగుపట్టణములను గైకొని తురు ష్కులఁ బాఱఁదోలె ననియు, మనుచరిత్రములోఁ జెప్పి యుండకపోవు టను బ్రయుద్ధవృత్తాంతముల నాముక్తమాల్యదలో నుదాహరించి యుండుటను జూడఁగా నాయుద్ధములకు బూర్వమునందు మనుచరిత్ర మును, దరువాత నాముక్తమాల్యదయు రచింపఁబడినట్లు స్పష్ట మగు చున్నది.పద్యశేషమందు ''భంగమొందిన యల రామలింగముఖులు,

సాటి రాఁగలవారె నీతోటినౌర" అని పెద్దనార్యుని సంబోధించుటజూడఁ గా నీపద్యమును విమర్శజ్ఞానము లేనివాఁ డెవఁడో రచించినట్లుగానవచ్చు చున్నది. రామలింగకవి కృష్ణరాయల యాస్థానమండలి వాఁ డనుట మృషోద్యమని నేనిదివఱ కే వ్రాసియున్నాను. విభిన్నకాలికుఁ డైన రామలింగకవి యీతనిచేఁ బరాభవము నొందుటయెట్లు సంభవించును? కావున, నీచాటుధారపద్యము విశ్వసనీయము కాదు.

4. ఆముక్తమాల్యద కవిత్వము మిక్కిలి కఠినముగానుండుట కును, అచ్చటచ్చట కొన్నిస్ఖాలిత్యంబులు గలిగి యుండుటకును గార ణంబు జూడ నీగ్రంథంబు పెద్దనకృతంబు గాదనియు, రాయలు రచించె ననియు లోకులకుఁ దోచుటకై పెద్దన బుద్ధిపూర్వకంబుగాఁ గొన్నితప్పు లను వ్రాసి యంతకఠినముగా నాముక్తమాల్యదను రచించె ననియు లేదా, పైనివ్రాసినపద్యపరికారము విష్ణుచిత్తీయము మనుచరిత్రకంటె మొదట వ్రాయఁబడినయెడలఁ, బ్రథమరచిత గ్రంథంబు గావున దప్పు లుండుట సహజం బనియుఁ గొందఱయభిప్రాయము.

ఇది విచారసహముకాదు. సామాన్యముగా పండితుఁ డైన వాఁ డెవ్వఁ డైన పరులకొఱకు స్వగౌరవమును భోఁగొట్టుకొని యిట్లు తప్పులు వ్రాయునా? దానిలో విశేషించి పెద్దననంటి మహాపండితుఁడు లక్షణవేత్త మతియొకఁడు దీనిని రచించి నాఁడని లోకులను నమ్మించు టకు వ్యాకరణదోష దుష్టముగా నీగ్రంథమును రచించెననుట పండితు లయినవారు విశ్వసింతురా?

ఈ ప్రబంధమును రచించినవాఁడు కృత్రియుఁ డై యుండవల యుఁ గాని బ్రాహ్మణుఁడు గాఁడనుట గ్రంథమందె కొన్నిసాక్ష్యము లున్నవి.

శా. తాసుజ్యోతిఁ చూతనూత్న ఫలయుక్తాభిభూరస్వన
ద్ధారాసూపిత శుభ్యదంబు హృతమాత్స్యచ్ఛేదపాకోద్గతో
ద్గారంపుగ నరారు భోగులకు సుధ్యావేళలం గేళికా
శారాభ్యంతగ వాలుకాస్థిత హిమాంతర్నారికేళాంబువుల్. 68. 2. అ.

ఈ పద్యముంబట్టి విచారింపఁగాఁ గేవలము మత్స్యములను దిను వాఁడును, అందులోఁ గూడ రాజభోగ్యముగా దానిని పచనముచేయు

విధముం దెలిసినవాఁడు గాని యిట్టి వర్ణనము చేయంజాలఁడు. కావున నీయాముక్తమాల్యద మత్స్యమాంస భోజియగు క్షత్త్రియునిచేఁ గాని లేక, అతనికి సమానుఁడగు మరియొక వర్ణము వానిచేఁగాని రచియింపఁ బడియుండవలెను గాని, మత్స్యభుక్కులు గాని బ్రాహ్మణు లగు పెద్ద నాదులవలన రచియింపఁబడలేదని నిశ్చయముగాఁ జెప్పనచ్చును.

శ్రీకృష్ణరాయని తండ్రియగు నరసింహరాజు ప్రకృతమందు 'కనరా' యని వ్యవహరింపఁబడు తుళువదేశమునుండి బయలు వెడలి కావేరీనదిని దాఁటివెళ్లి శ్రీరంగపట్టణమును ముట్టడించె ననియైనూగు శాసనములలో నున్నది. దీనికిఁ దార్కాణముగా నాముక్తమాల్యద లో "వాని వంశంబు తుళువాన్వవాయమయ్యె" నని చెప్పఁబడి యున్నది. ఇంతియ కాక "కన్నడరాయ యమ్మొడువ గళ్పుప్రియా పరిభూత భాక్కథన్" అను పద్యములో నీతఁడు కన్నడరాయఁ డని సంబోధించఁబడెను. ఈ తులుభాష కన్నడ భాషలో నొకశాఖ. అందుచే నితఁడు కణ్కినరు (4. 175) = నేత్రరక్తము; హిండితములు, (5. 93) = కలుషఁ బడినవి; మొదలగు కన్నడ శబ్దములను ప్రయోగించి యున్నాఁడు.

ఇది కాక మరియొక విశేషము. పాండ్యరాజు తన కనిష్ఠసోదరిని యామునాచార్యున కిచ్చి వివాహముచేసె నని ప్రబంధములో వ్రాయఁ బడినది.

ఈ యంశము కేవలము కవి కల్పితము. మూలగ్రంథమందు లేదని మున్నే చెప్పియున్నాఁడను. బ్రాహ్మణునితో యీసనంబంధము జేయుట క్షత్త్రియుని కుత్కర్షహేతువు. బ్రాహ్మణుఁడు తనపిల్లను క్షత్త్రియునికిచ్చుట తన కపకర్షమని తలంచును. ఈ గ్రంథమును రచించిన వాఁడు క్షత్త్రియుఁడు గాని యెడల నిట్లు వ్రాయఁడు. మేనల్లునికి రాజ్యమిచ్చుట(మరుమక్కళ్ దాయమ్),(మరుమగన్),అనఁగా ద్రావిడములో మేనల్లునికిపేరు. ఈ యాచారము మలయాళదేశమం దిప్పటికి నున్నది. యామునాచార్యుఁడు కుమారునికిఁ జేసిన నీత్యుపదేశము మొదలగు నంశములు విమర్శింపఁగా నీగ్రంథకర్త క్షత్త్రియుఁ డై యుండకతీరదు.

వేయేల; ప్రతివారును స్వానుభూతిచే పరికించిన బోధమగును. మనుచరిత్ర నొకచేతిలోను, ఆముక్తమాల్యద మరియొకచేతిలోను, బట్టుకొని వరునగాఁ బద్యములఁ జదివిన, మనుచరిత్ర పద్యముల కున్న శ్రావ్యత, (music) మాధుర్యము, ప్రసాదము, సరళత మొదలగు గుణములు ఆముక్తమాల్యదా పద్యముల కున్నవా ? ఈ తారతమ్య జ్ఞానమును గలిగి యుండుట కెవ్వనికిని విశేష పాండిత్య మక్కఱ లేదు. మనుచరిత్రపద్యములు చదువువారికి వినువారికిని హృదయ మునం దమృతము జిలికిన ట్లుండును. ఈ స్వర్ణపరీక్షకు శ్రవణేంద్రియ మే నికషోపలము. ఆముక్తమాల్యద యన్ననో పాషాణ కల్పము. పాకమా నారికేళపాకము. శబ్దగ్రథనమా దీర్ఘసమాస జటిలము. ఇందుఁ బ్రయోగింపఁబడిన ''తృణతా'' (ధనువు) మొదలగు సంస్కృత పదములుగాని, ''తెండి,'' (శయనించి) మొదలగు నాంధ్రపదములు గాని మాఱుమూలవి. ఏనిఘంటువులయందును గానరానివి. సామా న్యముగాఁ గవులెప్పరును వాజ్మయమం దిట్టి పదముల నుపయోగించుట గానరాదు. ''కపిరపిచ కాపిశాయన మదమత్తో వృశ్చికేన సందష్టః'' అనున ట్లుందుపైఁ బ్రతిపాద్యము విశిష్టాద్వైత మతసంప్రదాయైక సమ ధిగమ్యము. ఇందలి వేదాంత ఘట్టములు రామానుజ బ్రహ్మసూత్ర భాష్యమును గూలంకషముగా వ్యాసంగము జేసిన శ్రీవైష్ణవపండితు నికిఁదక్క యాసంప్రదాయ మెఱుంగని యద్వైతపండితులలోఁ గొప్ప వారైనవారికిఁ గూడ దుర్జ్ఞేయము. ప్రబంధమంతయు విశిష్టాద్వైత సంప్రదాయముతో నిండియున్నది.

పెద్దనార్యుని ప్రజ్ఞయు సర్వతోముఖ మయినది. పాండిత్యమం దును గవిత్వమందు సీతని కితండె సాటి. ఇది నిర్వివాద మయిన యంశము. మనుచరిత్రములోఁ గృత్యాదియందు,

క. ''కొలుతు న్మద్గురువిద్యా, నిలయు న్గరుణాకటాక్ష నిబిడజ్యోత్స్నా
దళితాశ్రితజనదురిత, చ్ఛలగాఢధ్వాంతసమితి శరగోప యతిన్.

అని యితఁ డొనర్చిన గురువందనము వలన నితఁడును విశిష్టా ద్వైతసంప్రదాయవేత్త యనియు, రామానుజ మతావలంబి యనియు,

శ్రీవైష్ణవ శిష్యుఁడనియు స్పష్టమగుచున్నది. కావున, పెద్దన యిట్టి శ్రీవైష్ణవమత సంప్రదాయ విశిష్టంబగు గ్రంథంబును వ్రాయుట కసమర్థుఁడని యెవ్వ రనలేరు. కాని, యితఁ డొరులకుఁ దెలియకుండ మిక్కిలి కాఠిన్యముతో గ్రంథమును రచింపవలయు నని సంకల్పించి పూనిక వహించినను, తా నిదివఱకు రచించియున్న గ్రంథములలోఁ దనకు సహజముగాఁ బట్టువడిన శైలి, అభిప్రాయసాంకర్యము, పదప్రయోగ సరణి, కవితయొక్క స్నిగ్ధత్వము మొదలగునవి లేశము గానరాకుండ నొక్కపండితుఁడె తా జన్మాంతరము నొందినవానివగిది, కేవల విజాతీయముగాఁ గవనము జెప్పఁగల్గె ననుట స్వభావవిరుద్ధమును,అనుభవాసంవేద్యముగను గానవచ్చును.సంస్కృతకవులలో శిఖామణు లనఁదగు కాళిదాస భవభూతులును, తక్కు సంస్కృత కవీశ్వరులును గఠినశైలితోను సులభశైలితోను కావ్యములను నాటకములను చంపూప్రబంధములును రచించియున్నారు. వారివారి కవిత్వములలోఁ గన్పట్టు నభిప్రాయములం బట్టియు,పదప్రయోగములం బట్టియు,నాగ్రంథము నీగ్రంథమును రచించినవాఁ డొక్కఁడే యని సులభముగా నూహింపవచ్చును.అందుల కుదాహరణము. బాణకవి, కాదంబరీ హర్షచరిత్రలను వ్రాసెను. వీనిలో హర్షచరిత్ర మొదట వ్రాయఁబడినది. కావున కఠిన పాకము గలది. కవిత్వ పాండిత్యములు పరిపాకావస్థ నొందినపిదప విరచితమగుటచేఁ గాదంబరి మిక్కిలి రసవంతముగాను సులభముగా నుండెను. అయిన, నీగ్రంథద్వయమందు నభిప్రాయైక్య మెట్లు కానవచ్చుచున్నదో చూడుఁడు.

హర్షచరిత్రము.

ప్రథమోచ్ఛ్వాసము, నలువదియవపుట. (Bombay Edition), చ్యవనముని దౌహిత్రుఁడైన దధీచి యనువానిని జూచి మోహించిన సరస్వతితో వాని దూతి యగు మాలతి యిట్లు చెప్పుచున్నది.

''దేవి కిం వా విజ్ఞాపయామి, అనురూపో దేవ్యా ఇత్యాత్మసంభావనా, శీలవానితి ప్రక్రమవిరుద్ధమ్, ధీర ఇత్యవస్థా విపరీతమ్, సుభగ ఇతి త్వదాయత్తమ్, జానాతి నేషతు మిత్యస్మాభిరాలోచితమ్, త్వంతస్య మృత్యురిత్యప్రియమ్, స్వప్నేఽస్యభవానీశ కృతప్రసాదాసీత్య సాధీకమ్,

వారితోపి బలా దాగచ్ఛతీతి పరిభవః, తదేవ మగోచరేగిరామసీతి, ''శ్రుత్వా దేవీ ప్రమాణమ్''

కాదంబరి.

కాదంబరి పూర్వభాగముయొక్క చివరపంక్తులు చూడుఁడు. కాదంబరి చండాలపీడునికిఁ బంపిన సందేశములో ''భ్రాతాజహ్నుమికింవా గందిశాతు అతిప్రియోఽసీతి పౌనరుక్త్యమ్, త్వయిగరీయాననురాగ ఇతి వేశ్యాలాపః, త్వయా వినా నజీవామీ త్యనుభవ విరోధః, అవశ్య మాగంతవ్య మితి సౌభాగ్యగర్వః, స్వయ మాగచ్ఛామీతి స్త్రీచాపలమ్, అనన్యరక్తోయం పరిజన ఇతి స్వభక్తనివేదనలాఘవమ్, జ్ఞాస్యసి మరణేన ప్రీతి మిశ్యసంభావ్య మేవ''

తెలుఁగు ప్రబంధమునుండి మరియొక యుదాహరణము.

కూచిమంచి తిమ్మకవి, రాజశేఖరవిలాసమును రుక్మిణీ పరిణయమునుగూడ రచించెను.

రాజశేఖరవిలాసము (వావిళ్లివారిప్రతి) ప్రథమాశ్వాసము, 17 వ పుట, 56 వ పద్యము, స్రురీవాజి వర్ణనము

''చ. గుఱుతుగ నప్పరింగలుగు ఘోటక సంఘముతోడ నెంతయున్
బరువిడనోడి వేగ వరిఁబులు వాయునిశాధినాథశే
కిరులను జేరి యైన నధికం బగు వైరము దీర్పలేక యా
కిరణిన యుండె నథ్యమిది కొదన వానికి నట్టులేటికిన్.

రుక్మిణీపరిణయము ప్రథమాశ్వాసము 47 వ పద్యము. పురాశ్వవర్ణనములోఁ బై పద్యమందున్న కల్పనయే యిందులో నున్నది. వృత్తముమాత్రము భిన్నము.

క. హరిణము లప్పరమునఁగల, తురగంబులతోడఁ బోరి తుది నోడి మహా
త్వరితేమునఁ బవనహిమకర, గిరిజేశుల శరణునొందెఁ గేవలభీతిన్.

ఇట్లేకకర్తృకములను ననేక సంస్కృతాంధ్ర కావ్యములయందు గ్రంథకర్తైక్యసాధకలింగములు బహుళముగాఁ గానవచ్చుచున్నవి.

అయినను, స్థాలీపులాకన్యాయానుసారముగ నొకటి రెండిటినిమాత్ర మే కనఁబఱచితి.ఏతాదృశ గ్రంథకర్తృక్యసాధకలింగములు (పీఠికలోని పద్యములు తప్ప) పైనికనఁబఱచి నట్లుభయసాధారణముగా మనుచరి త్రాము క్తమాల్యదలలోఁ గానవచ్చునా? లేదు సరియే కదా,మీఁదు మిక్కిలి పెద్దనార్యుఁడు మఱచి తిప్పినను స్వప్నమందైనను పరిహాస ముననైనను చేసి యెఱుఁగని నియమోల్లంఘనముతోఁ గూడిన ప్రయోగములు మెండుగా నాముక్తమాల్యదలోఁ గానవచ్చుటంజేసి, ఆముక్తమాల్యద కృష్ణరాయకృతముగాని, పెద్దనార్య విరచితముకా దని ఘంటాఘోషముతోఁ జెప్పవచ్చును. దీనియందు మనుచరిత్రము లోని పదవిన్యాస లాలిత్యముకాని రసపుష్టిగాని యంతగా లేదు. ఏల యన;కృష్ణరాయఁడు మహారాజగుటచే పెద్దన మొదలగు వారివలె గు రూపదేశ పూర్వకముగా విద్యల నభ్యసించినవాఁడు కాకపోవచ్చును. అయినను,నిరంతరము పండితగోష్ఠినుండువాఁడగుటచే ముందు శ్రుతిపాం డిత్యంబు విశేషంబుగ సంపాదించి యావల శాస్త్ర సంప్రదాయంబుల నేర్చి యసాధారణ శేముషీసంపన్నుండు గావునఁ గవిత్వంబుఁ జెప్పఁ దొడఁగె. విద్యలఁ గ్రమశిక్షితుండుగాఁ డనుట కీతని పదబంధౌజ్జ్వల్య మే మనకు నిదర్శనము. భావము గంభీరమయి చానికి సదృశమయిన పదములఁ బ్రయోగింపని యెడల నాభావము సులభముగాఁ బ్రకాశిం పదు. ఇష్టానుసారంబుగఁ బ్రయోగించిన పదంబు లగుటంజేసి శీఘ్రిం బుగా భావనివేదకములు గావు. కావునఁ జెనిచెప్పిన యుపపత్తులచే నీగ్రంథము పెద్దనార్యకృతము గాదనియుఁ గృష్ణరాయకృతమనియు స్పష్టముగాఁ జెప్పనగు.

ఇదికాక మరియొక విశేషము. రాయల కాలములో గొప్ప కవులలో నొకఁ డగు ముక్కు తిమ్మనార్యుఁడు, తాను రచించి కృతి యిచ్చిన పారిజాతాపహరణములో నీ కృష్ణరాయని గుఱించి,

క. "శ్రీవేంకటగిరివల్లభ, సేవాపరితంత్రహృదయు చిన్నమదేవీ
జీవితనాయక కవితా, ప్రావీణ్యఫణీశ కృష్ణరాయమహీశా."

అని వ్రాసియున్నాఁడు. "కవితాప్రావీణ్యఫణీశ"అను విశేషణమును బట్టి కృష్ణరాయఁడు కవిత్వమం దతి సమర్థుఁ డని యూహింపవచ్చును.

ఇతఁడును ప్రత్యాశ్వాసాంతమందును నైషధకారకుఁ డగు శ్రీహర్షుని వలె తాను రచించిన ట్లొక్కొక పద్యమును వ్రాసియున్నాఁడు. "స్థిత స్యగతి శ్చింతనీయా" అనున్యాయము ననుసరించి శబ్ద ప్రమాణ సిద్ధుఁ డైన కర్తను బరిత్యజించి అనుమానాదులచేఁ గర్తృంతరమును సాధింప నుద్యమించుట సత్తర్కలక్షణముగాదు. అట్లయినచో భోజకృత మగు చంపూరామాయణము, కులశేఖరవర్మ విరచిత మగు తపతీసంవరణ ము, హాలాపరనామక శాలివాహనప్రణీత గాథా సప్తశతి, శూద్రకవి రచిత మృచ్ఛకటికము మొదలగు వాని గతి యేమగును ? మహీపాల కులైన వారిలో నెవ్వనికి గ్రంథకరణ సామర్థ్యము లేదనినచో సీపూ ర్వోక్తగ్రంథము లన్నియుఁ దమ తమ యాస్థానపండితులు రచించి యాయాయి రాజుల పేరుపెట్టి నా రనవలయును. ఇట్టివాడుక మన వా రిలో లేకపోలేదు. కాని, పైని చెప్పిన రాజు లందఱు గ్రంథరచనా సా మర్థ్యము గలవారని ప్రమాణాంతరములచే సత్యముగాఁ దెలియవచ్చు చున్నది. అంత ప్రాచీనులైనవారి గ్రంథ కర్తృత్వము తథ్య మని మన మొప్పు కొనినచోఁ బ్రబలతర లేఖన ప్రమాణవిదిత సర్వవృత్తాంతుఁడు నవీనుఁడు వాస్తవచరిత్రాంశములచేఁ బూర్ణముగఁ దెలియఁబడినవాఁ డైన కృష్ణరాయని గ్రంథకర్తృత్వమును మనమేల యొప్పుకొనఁ గూ డదు ? ఇట్టి వాదివిప్రతిపన్నాంశములు కేవలము "విద్యావివా దాయ" అనునట్లు వివాదాధ్యాసితములుగావున తుషావహనన కల్పం బగు నీ ప్రసంగమునుండి విరమించుచున్నాఁడను.

బుధవరుల కొకవిజ్ఞప్తి.

పాఠకమహాశయులారా ! చెన్నపురీనివాసులును మా ప్రియ మిత్త్రులు నగు వావిళ్ల. వేంకటేశ్వరులుగారు నే నేమో విశేషజ్ఞుఁడ ననుకొని యీ యాముక్త మాల్యద కుపోద్ఘాతము వ్రాయునట్లు నన్నుఁ బురికొల్పిరి. ఇంతవఱకు నముద్రితము లైన సంస్కృతాంధ్ర గ్రంథ ములను ముద్రించి, వారు లోకమున కొనరించుకొన్న మహోపకార మును దలంచి యిట్టి లోకోపకర్తల కొకపాటి తోడ్పాటు గావించుటకు దైవవశమున నిన్నాళ్లకు నాకు లభించిన యీమంచియవకాశమును బో

గొట్టుకొనుట కిష్టములేక నేతురచనోద్యత చిక్కోడన్యాయము నవలం బించి తగిన యధికారము లేనివాఁడనైన నీపనికిఁ బూనుకొంటి. దిన మంతయుఁ గళాశాలాధ్యాపన కర్మవ్యగ్రుఁడనై యుండుటఁజేసి చాలి నంత యవకాశము లేకపోవుటచే రాత్రులయందుఁ గొంతమట్టుకు శనై శ్చరాదిత్యవారములయందు మఱికొంతమట్టుకు వ్రాసి యెట్టెట్టో రెండుమాసములకు ముగించఁగలిగితి. నాచే నైనంతమట్టుకు గొన్ని కొన్ని యంశములను విమర్శించి వ్రాసితిని. కాలము చాలదు. స్ఖలిత ములు మెండుగ నుండు నని నాభయము. ఇట్టి ప్రౌఢప్రబంధమును నే నెన్నఁడు విమర్శించి యుండలేదు. ఇదియే నాకు బ్రథమము. కావున, నాయందు దయనుంచి నాతప్పులను క్షమించి యొప్పులను గ్రహించుటకు మిక్కు వేఁడుకొనుచున్నాఁడను.

ఈవ్యాసలేఖనమందు శ్రీయుత గాడిచెర్ల - హరి సర్వోత్తమ రావుగారు, మ. రా. శ్రీ. చిలుకూరి వీరభద్రరావుగారు వ్రాసిన గ్రంథ ములు నాకనల్పమయిన సహాయము నాచరించినవి గావున వారికిని, నన్నీవిషయమునఁ బ్రోత్సాహపఱచిన మాప్రియమిత్రులగు మ.రా.రా.శ్రీ. గురజాడ.అప్పారావుపంతులు బి. ఏ. యఫ్. యం. యూ. గారికిని నా కృతజ్ఞతలు.

ఇట్లు విన్నవించు భవద్విధేయుఁడు

మేడేపల్లి. వేంకటరమణాచార్యులు

విజయనగరము,
4 నవంబరు, 1914

విజయనగర మహారాజ సంస్థాపితాంగ్లేయ పాఠశాలా సంస్కృతోపాధ్యాయుఁడు.



ఈ గ్రంథమునందు ముఖ్యవిషయ మాముక్తమాల్యదకు శ్రీరంగనాయకులు పెండ్లియాడుట యగుటంజేసి దీనికి గ్రంథకర్త యిడిననామ మాముక్తమాల్యద యని యుండిన నాయమతండ్రి యగు విష్ణుచిత్తునియొక్క చరితమే యతిశయముగా వర్ణింపం బడియున్నది గాన లోకులు దీనిని విష్ణుచిత్తీయమని వాడుచుందురు. మతీయు దీని నాలవయాశ్వాసమునఁ బ్రసంగసంగతిచేత యామునాచార్యుని చరిత మంతయు వక్కాణింపఁబడినది. వీరు వైష్ణవమతమున కాచార్యులు. ఈ విషయమునుబట్టి యిది వైష్ణవుల కాదరణీయమైన గ్రంథమని చెప్పవలసి యున్నను గవితాచమత్కృతిచేత నెల్ల పండితులమనంబు లను స్వాయత్తములు కావించుకొనుచున్నది. దీనియాశ్వాసాంతము లందుఁ గర్ణాటకదేశాధిపతిగా నున్న శ్రీకృష్ణదేవరాయఁడు దీని రచించినట్లును అతనిసభయం దష్టదగ్గజములని బిరుదు వహించి యున్న యష్టకవులలో నాంధ్రకవితాపితామహుం డని నుతికెక్కిన యల్ల సాని పెద్దనగారు రచించినట్లు సంప్రదాయజ్ఞు లైనపండితులు వాడు కొనుచున్నారు. ఈ కృష్ణదేవరాయనివంశానుక్రమణికను దెలుపు పద్యము లీగ్రంథముమొదట నున్నవియు నభిన్నములుగా నుండుట పండితుల వాడుకకుఁ గొంచెము నిదర్శనముగా నున్నది. దీనికిఁ బూర్వ పండితులు రచించిన టీకలు పెక్కులుండిన నొకటియైనను మొదట నుండి కడవఱకు నేకరూపముగా నుండునది కాదు. అవియును లభిం చుట యరుదు. మూలమును లేఖకప్రమాదాదులచేత నానావిధపాఠ ములుగా నుండెను. ఈ హేతువుచేతనే దీని నిదివఱ కెవరును ముద్రిం పఁ బూనరైరి. ఇట్టి యీగ్రంథమును జాలినంత ప్రయాసపడి భిన్న

దేశపుస్తకములను దెప్పించి శక్యమైనవఱకు శోధించి యెల్లవారి
లోనివిషయము సుగమ మగునట్లు రుచి యను నొకటీక వ్రాసి
నితోడ ముద్రించినాడను.

తండయార్పేట,
చెన్నపురి.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు.



శ్రీ ర స్తు.

ఆ ము క్త మా ల్య ద

స వ్యా ఖ్యా న ము.

పీ ఠి క.

ఉ. శ్రీ కమనీయ హార మణిఁ ♦ జెన్నుగఁ దానును గౌస్తుభంబునం
దా కమలావధూటియు ను♦దారతఁ దోఁచఁ బరస్పరాత్మలం
దా కలితంబు లైన తమ♦యాకృతు లచ్ఛతఁ బైకిఁ *దోఁప న
స్తోకత నందుఁ దోఁచె నన ♦ శోభిలు వేంకటభర్తఁ గొల్చెదన్. 1

టీక. శ్రీకమనీయ హారమణిక్ – శ్రీ=లక్ష్మియొక్క, క = ము=మనోహరం బగు, హార = హారమందలి, మణిక్ = రత్నమునందు (నాయకమణియందనుట), చె న్నుగక్ = ఒప్పనట్లు, తానును = వేంకటభర్తయును, కౌస్తుభంబునందుక్ = కౌస్తు భమణియందు, ఆకమలావధూటియును = ఆలక్ష్మీదేవియును, ఉదారతక్ = అతిశయ మూటచేత, తోఁపక్ = ప్రతిబింబింపఁగా, పరస్పరాత్మలందుక్ = ఒకరొకరిమనం బులందు, ఆకలితంబు లైన = (ప్రేమాతిశయముచే) నిలిచిన, తమ = తమయిద్దఱియొ క్క, ఆకృతులు = ఆకారములు, అచ్ఛతక్ = శరీరస్వచ్ఛతచేతను, పైకిక్ తోఁ పక్ = ప్రకాశములుకొఁగా, ఆస్తోకతక్ = అధిక్యముచేత, అందుక్ = ఆరత్నము లందు, తోఁచెక్ = కానవచ్చెను, అనక్ = అనునట్లుగ, శోభిలు = (లక్ష్మితోఁ) ప్రకాశింపుచున్న, వేంకటభర్తన్ = వేంకటేశ్వరస్వామిని, కొల్చెదక్ = సేవించెదను.

తాత్పర్యము. లక్ష్మీదేవియొక్క సుందర మగు హారమణియందు వేంకటేశుం డును, తనికౌస్తుభమం దాలక్ష్మియుం ప్రతిబింబింపఁగాఁ బరస్పరమనంబులందుఁ ప్రేమాతిశయముచేత నిలిచియున్న తమయిద్దఱి యాకారములును శరీరము స్వచ్ఛ

---

* దోఁచి, యు.

మాటచేత బహిఃప్రకాశము లై యారతనములంగ
వేంకటేశ్వరుని సేవించెద ననుట. ౧౭

ఇంక శ్రీమహావిష్ణువు లక్ష్మీయు నొండొర్వు నాయక రత్నములందుఁ బ్రతిఫలించినట్లు వర్ణించుటవలన ప్రబంధమందు వక్ష్యమాణ మైన యాముక్తమాల్యదా రంగనాయకపరిణయసమ్మోత పరస్పరాభిముఖావస్థితి వ్యంగ్య మార్యాదచేఁ దోఁచుచున్నది. ఈపద్యమందు శ్రీభూలక్ష్మీదేవుల నిద్దఱను వర్ణించి పద్యాంతమందు వేంకటేశ్వరునిమాత్రమే గ్రహించుటకు నభిప్రాయము. 'యతో హరి స్తతో లక్ష్మీ' అనియు, 'విష్ణో రేషానపాయినీ' యనియును, 'వాగర్థా వివ సంపృక్తా' అనియు, 'శ్రియం దేవీం నిత్యానపాయినీ' యనియు 'అనన్యా రాఘవేణాహం భాస్కరేణ ప్రభాయథా' యనియు, 'అర్థో వా ఏష ఆత్మనో యత్పత్నీ' యనుశ్రుతియు నివి మొదలగు ప్రమాణముల యర్థమును బర్యాలోచింపఁగా భగవంతునిదేహమును విడిచి లక్ష్మీ యుండ దని తెలియవచ్చుచున్నది. ప్రబంధము మొదటఁ దఱుచుగా మగణ సిద్ధ్యర్థము శార్దూలవిక్రీడితవృత్తమ్ ప్రయోగించుట గలిగియున్నను నీగ్రంథకర్త యుత్పలమాలావృత్తము ప్రయోగించుటవలన నాముక్తమాల్యద యుత్పలమాలా సమర్పణము చేయుటచేత భగవన్ముఖోల్లాసము కలిగినకథ రచింపఁగలవాఁడై తానును నుత్పలమాలికావృత్తరూపమైన వాక్కుసుమదామమును సమర్పించెనని తోఁచుచున్నది. మఱియు, 'కే.గీ.' వేమూలకెల్ల నోంకార మాసియైన,కరణిఁ గృతులకు నెల్ల శ్రీకార మాది, గానఁ ఎవరు లెల్లను దానిఁ దక్క, నితర వర్ణంబు లిడరు సత్కృతుల మొదల' నన్నట్లు శుభకవి యగు నీగ్రంథకర్త చేశ్రీశబ్ద మాసత్కృతిమొదలం బ్రయోగింపఁబడినది. కొన్నవర్ణగణాదినిబంధనలును గలవు. 'దేవతావాచకో శబ్దో యేచ భద్రాదివాచకాః, తే సర్వేపైవ నిర్వాహ్యా స్సుస్థిరిపితో గణతోపి వా' యనునది ప్రమాణము. ఇదియునుంగాక దీనియందు విశిష్టదేవతానమస్కారరూపమంగళమును జేయంబడినది. 'అశీర్నమస్క్రియా వస్తు నిర్దేశో వాపి తన్ముఖ' మనునది ప్రమాణము.

౨. సిరి నొక్కప్పుడు కన్నొఱంగి హరి ద ఃస్థైర్య మ్బిహార్షించును
ర్వరకు *స్వంచనఁ గూడఁ గాఁ గలుగు భాఃస్వచ్ఛంద్ర శాలాపరం
పర లయ్యె న్బఱి పైన యెవ్వని ఫణాఃపద్మ్ముల్ లభ్జింతు న్నిరం
తరముం దాంతుని నయ్యనంతుని నతీఃతబ్రహ్మకల్పాంతునిన్. 2

టీ. పఱిపైనయెవ్వనిఫణాపంక్తుల్ - పఱిపైన = విశాలములగు, ఎవ్వని = ఏశేషునియొక్క, ఫణాపద్మ్ముల్ = పడగలబంతులు, హరి = విష్ణుమూర్తి, ఒక్కప్పు

* స్వంచనఁ గాఁ.

డు=ఒకసమయమున, సిరిక్=లక్ష్మిని, కనుమ్మంగి=కికురించి, తక్=తన్ను, చేరక్=కదియఁగా, ప్రహర్షించు-కడుఁబ్రీతినొందుచున్న, ఉర్వరక్=భూమికి, ని.'ఉర్వరా సర్వసస్యాఢ్యా' యని యమరము,నంచనక్=నంచనచేత,కూడఁగాక్=పొందఁగా (గుప్తక్రీడఁ జేయునిమిత్తమనుట),కలుగు=సిద్ధించినట్టి, భాస్వత్=ప్రకాశించుచున్న, చంద్రశాలా=ఉప్పరిగలయొక్క, పరంపరలు=గుంపులు, ఆయ్యెన్=ఆయెనో, దాంతుక్=ఇంద్రియనిగ్రహము గలయట్టిము, అతీత=అతిక్రమింపఁబడిన, బ్రహ్మకల్పాంతునిక్=బ్రహ్మప్రళయములుగల, అయ్యనంతునిక్=ఆశేషుని, నిరంతరముక్=ఎల్లప్పుడును, భజింతుక్=కొల్చెదను. ని. 'చన్ద్రశాలా శిరోగృహమ్' అనియు, 'శేషో నన్తః' అనియు నమరము.

తా. ఎల్లప్పుడును, దన్నెడఁబాయకుండెడిలక్ష్మిని స్వామి యొకసమయమున మఱుఁగుపఱిచి కదియఁగా నాప్రీతితో గుప్తక్రీడ సేయుఁదలఁచినభూదేవికి నెవ్వని యొక్క విశాలంబు లైనపడగలు మేడలచాళ్లాయెనో, నిత్యుఁడై యింద్రియనిగ్రహము గలవాఁడైనయాశేషుని నిరంతరమును సేవించెద ననుట.

సీ. ఖనట త్పయోబ్ధి వీ క్ష్య ప్రసాతలాన్యోన్య,
పిండీకృ తాంగ భోగా డజములు
ధృత కులాయార్థ ఖండిత సమిల్లవ రూప,
చరణాంతికభ్రమ త్తరువనములు
ఘన గుహా ఘటిత ఝూంకర ణోత్కైక ద్వి,
దుందుభీకృత మేరుమందరములు
చటుల ఝంపాతర స్వ నగరీ విపరీత,
పాతితాశాకోణ పరిబృంహములు
తే. బలతర ఫాడబీకృ తేరమ్మదములు
స్వైరమ్మదీకృత భోడబములు
పన్నగ సమూహోత్పత త్ర్ప భంజ
నవనీతూలాఘములఁ దూఁ.

టీ. ఘటన్ = ...ములు - ఖ=...క్.
...దములయంచు.
...కటి, పి.
...

పోఁగాఁ బాతాళద్వారము బట్టబయలై కనుపడఁగా నచట పాములు తమకుఁ బక్షీ
రాజగు గరుత్మంతుఁడు నిత్యశత్రుఁ డౌటచేత భయపడి యొండొరులఁ గఱచికొని
ముద్దలుగా నణఁగి యుండె ననుట),ధృత...చరములు-ధృత=ధరింపఁబడిన,కులాయా
ర్థ = గూఁటికొఱకు, ని. 'కులాయో నీడ మస్త్రియామ్' అని యమరము. ఖండిత=
విఱువఁబడిన, సమిత్ = సమిధలయొక్క, లవ=తుంటలయొక్క, రూప = ఆకా
రములుగల, చరణ = (గరుడుని) పాదములకు, అంతిక=సమీపమందు, భ్రమత్ =
తిరుగుచున్న, తరువరములు = వెనుమాఱ్ఱికులు గలవియును, (ఆనఁగా నొక్కఁ లగాలి
చేత గొప్పమాఱ్ఱికులు పెల్లగిలి యతనిపాదములవెంబడినీసుడి గొనిపోఁగా గరుత్మం
తుఁడు పక్షీ యగుటఁజేసి గూఁటినిమిత్తమై కొల్లి నిటికికొనిపోవుచున్నకట్టియలవలెఁ
గన్పట్టెనను, ఘన...రములు - ఘన=గొప్పలైన, గుహా = గుహలయందు, ఘటిత=
చేర్పఁబడిన, ఝంకరణ = ఝంకారముచేత, లోక = లోకములకు, ఏక=ముఖ్య
ముగా, ద్విగుణీభీకృత=రెండుభేరులుగాఁజేయఁబడిన, మేరుపందరములు = మేరు
మందరపర్వతములుగలవియును, (ఆనఁగా నొక్కఁలవాయువులు పర్వతగుహలలోఁ
బ్రవేశింపఁగా నప్పుడా పర్వతములు, మారు మొరయ లోకముల కెల్ల వినఁబడునట్లు
శబ్దించు రెండుమూఁపురులలోయని తోఁచుచున్నవనుట.),చటుల...డములు-చటుల=
చంచలమగు, ఝంపా = సుడియుటయొక్క, తరళ = వేగముచేతను, స్వ = తమ
యొక్క, నగరీ=పట్టణములనుండి, విపరీత = వ్యత్యస్తముగునట్లు, పాతిత=త్రోయఁ
బడిన, ఆశాకోణ=దిక్కోణములయొక్క,పరిబృఢములు=ప్రభువుగలవియు, (గాడ్పు
గముగా విసరుటచేతను దిక్కులయొక్కయు మూలలయొక్కయుఁ బాలకులు
ట్టామములయందు నిలుచుటకు వలసుగాక త్రోపువడి మతీయొక్కదిక్కునకు
రనుట), ప్రబల...ములు-ప్రబలతర=మిక్కిలి ప్రబలములగు, బాడబీ
ంగాఁ జేయఁబడిన, ఇరమ్మదములు=మెఱుపులు గలవియు (మేఘు
ంటినుండి సముద్రములలోనఁ గూలఁద్రోయు [illegible]),భా
= ప్రజ్వలించుచున్న, ఇరమ్మదీకృత = [illegible]పులుగాఁ
బాగ్నులుగలవియు, (సముద్రములయత్న [illegible]బడబాగ్ని
ం.), ఇట్టిదైన, పతగసమాఱ్ఱిట్-ప [illegible] = పక్షులకు,
నియొక్క, పత్తత్రి = నొక్క [illegible] ప్రభంజన
ంపము లనియొడి, శ్ర [illegible] యొక్క,
తూలిపోవునట్లు, మ్మో [illegible] చేఁగావు
నొక్కఁల [illegible] ంపము లని
ంచుఁ [illegible] ర్థవ సేయు

తీగలయొక్క, క్రొ
చేయుగాత.

తా. నందక మను

మొసలివాయి దీపకళిక

ఉ. యాదవసార్వభౌ
దే దనుజేంద్ర
భై దివి నాత
మోదకి వె

టీక. ఓ

కృష్ణునియొక
యొక్క;
యర్థము
గ్భా

ు నాసుమాలిపై
చుఁ గావుత్త. 8

ష్ణగెడు, కొనుక్ = నడు
పేమచేతను, త్రివక్రన్ =
గా, చేసితి = చేసితివి.
ఁమును, కొప్పుక్ =
తాటిని (శబ్దచ్ఛలము
దితి ననుచు, ఏర్ప
హాఁడువంకరలు
ఱుక్కు-చున్న
క్ = సంత
హరి =
ల్లు,

వెట్టిన పెద్దపనంటివోలెక్ = ఎసరెక్కించిన పెద్దకుండవలె, ఎక్కుడువెసక్ = అధిక వేగముచేత, రాహుమస్తకమున్ = రాహువనురాక్షసునిశిరమును, కొన్న = గ్రహించిన, సుదర్శనదేవుక్ = విష్ణుచక్రమునుదేవుని, కొల్చెదక్ = సేవించెదను.

తా. కొల్లి రాహువనురాక్షసుఁడు మాయచేత దేవతావేషధారియై యమృతము త్రాగునప్పుడు విష్ణుదేవుం డెఱింగి తనసుదర్శనముచే వానిశిరంబుఁ ద్రుంచినప్పుడు కంఠమునుండి వెడలెడు రక్తధార లడుగున మండెడుమంటలుగాను నమృతమును గ్రక్కుచుండ నదియె కుండపయిపొంగుగాఁ గానంబడుమండెము గానప్పు డాశిరస్సు ప్రాయ్యిమ్మోఁదనెసరపెట్టిన పెద్దపంటివలె నుండె నని భావము.

మ. అలపన్నిద్దఱుసూరులందును సముద్యల్లీలఁ గా ఫున్న వె
గ్గలపుందాపముఁ బాప నా నిజమనఃకంజాతసంజాతపు
ష్కలమాధ్వీకఝరి న్మురారి సాగియంగాఁ జొక్కి ధన్యాత్ము లా
నిలపన్నిద్దఱుసూరులం దలఁతు మోహశ్రేచ్ఛామతిం దివ్యులక్. 10

టీక. అలపన్నిద్దఱుసూరులంగను=ఆ ప్రసిద్ధులగుద్వాదశాదిత్యులయందును, (సూర్యమండలము నారాయణస్థాన మని శ్రుతిప్రసిద్ధము.) సముద్యల్లీలక్=ఒప్పుచున్న విలాసముచేతను, కొప్పున్న వెగ్గలపుందాపముక్=నివసించుటచే సైనయధికతాపమును, పాపనాక్ = పోఁగొట్టుటకొఱ కనునట్లుగా, నిజ = స్వకీయములగు, మనఃమనస్సు లనియెడు, కంజాత=కమలములయందు, సంజాత = పుట్టినట్టియు, పుష్కల=సమృద్ధమగు, మాధ్వీక = మకరందమయొక్క, ఝరిక్ = ప్రవాహముచేతను, మురారి = హరి, సాగియంగాక్ = సుఖంపఁగా, చొక్కి = ఆనందించి, ధన్యాత్ములా = కృతార్థులయిన, ఇలపన్నిద్దఱుసూరులక్ = భూమియందలి పన్నిద్దరైన యాళువారులను, దివ్యులక్=దేవతామూర్తులగువారిని, మోహశ్రేచ్ఛామతిక్=మోహశ్రీలాషగల మనస్సు చేతను, తలఁతుక్=సంస్మరించెదను.

తా. నారాయణుఁడు సూర్యమండలమధ్యవర్తి యగుటంజేసి యానూర్య సంబంధ మగుతాపమును బోఁగొట్టుకొనుటకై భూమియందుఁ బన్నిద్దతాళువారులై యవతరించినమహాత్ములమనఃపద్మములయందుఁ జేరి వసించి సుఖంచె ననియును, పన్నిద్దరుతాళువారులు ద్వాదశాదిత్యులకంటెనుఁ బరిశుద్ధులయి తమయంతరంగములయందు

యిష్ట[illegible], నూగ[illegible] = వరుఁ[illegible]ంచి సుఖపఱిచి తా మానం

రుహక్రోడమిళిందబృందము

క్క్-, క్రోడి = మధ్యమం౮

హాము, ఎదు వెక్కక్-

సింగదేశవిజిగీషామ

సరంబు లుండి శ్రీశా

కుళనికేతనుం డగునాంధ్రమధుమథను నేపింపం బోయి హరివాస
రోపవాసం బచ్చటఁ గావింప నప్పుణ్యరాత్రచతుర్థయామంబున.

టీ. ఆని=ఇట్లు (ప్రియదేవతాప్రార్థనముఁజేసి), మున్ను=పూర్వము, ఏఁ=ఏను, కళింగదేశ=కళింగ మనుదేశముయొక్క, విజిగీషా=విజయముఁ జేయవలయు ననునిచ్ఛగల, మనీషఁ=బుద్ధిచేతను, దండెత్తి పోయి=దండయాత్ర దరలి, విజయవాటిఁ=బెజవాడయందు, కొన్నివాసరంబు లుండి = కతిపయదినంబులు నివసించి, శ్రీకాకుళనికేతనుం డగు = శ్రీకాకుళ మనియడుపుణ్యక్షేత్రము గృహముగాఁగల, ఆంధ్రమధుమథనుని=తెలుఁగువల్లభరాయఁ డనుపేరుఁగల హరిని, సేవింపఁ బోయి=భజింప నేగి, హరివాసరోపవాసంబు = ఏకాదశీవ్రతోపవాసము, అచ్చటఁ = ఆ శ్రీకాకుళమందు, కావింపఁ = చేయఁగా, అప్పుణ్యరాత్రచతుర్థయామంబునఁ = ఆపుణ్యమైన రాత్రియొక్క నాలుగవజామునందు.

సీ. నీలమేఘముఁడాలు ♦ డీలు నేయఁగఁ జాలు,
మెఱుఁగుఁజామనచాయ ♦ మేనితోడ
నరవిందములకచ్చు ♦ లడఁగించుజిగి మించు,
నాయతం బగుకన్ను ♦ దోయితోడఁ
బులుఁగురాయనిచట్టు ♦ పలవన్నె నొఱఁబట్టు,
హొంబట్టుజిలుగురెం ♦ కెంబుతోడ
నుదయార్కబింబంబు ♦ నొఱపు విడంబంబు,
దొరలంగ నాడుకౌ ♦ స్తుభముతోడఁ

తే. దమ్మికే లుండఁ బెఱికేల ♦ దండ యిచ్చు
లేము లుడిపెడులేఁజూపు ♦ లేమితోడఁ
దొలఁకుదయఁ దెల్పుచిఱునవ్వు ♦ తోడఁ గలఁ ద
దంఘ్ర జలజాతయుఁ డి ట్లని ♦ యాన తిచ్చె. 12

టీ. నీలమేఘముఁడాలు = నల్లని మేఘములకొంతిని, డీలుసేయఁగఁ = బల హీనముగాఁ జేయుటకు, చాలు=సమర్థ మగు, మెఱుఁగుఁజామనచాయ=నిద్దమై నిగ నిగలాడుచామనచాయగల,
పువ్వులయొక్క, కచ్చుల
చేతను, హొమ్మ = ఆ
దోయితోడఁ = నేత్ర

ంబను = సుందరమైన, నంద
ంపములనిరొడు, లతా =

గ్రుడగుగరుత్మంతునిచెక్కలవర్ణమును, ఒఱబట్టు=ఒటియికఱజేసెడు, హొంబట్టు=బంగారుపట్టుగలిగిన, జిలుగు=సన్నపుసేతగల, రంపెంబుతోడ=వస్త్రముతోడను, ఉదయార్కబింబంబు=బాలసూర్యబింబముయొక్క, ఒఱపు=ఒప్పిదముయొక్క, విడంబంబు=సామ్యమును, తొరలంగనాడు=తూలనాడెడు, కాస్తుభముతోడ=కాస్తుభమనియెడుగత్తముతోడను, తమ్మికేలుండెక=పద్మముబట్టినహస్తమటుండఁగా, పెఱుకేలక=ఇతరహస్తముచేతను, దండెయిచ్చు=కైదండయిచ్చెడు, లేములుడిపెడు=దారిద్ర్యధ్వంసకమను, లేఁజూపు=లేతచూపుగల, లేమతోడ=తరుణియగులక్ష్మీదేవితోడను, తొలకు=తరంగితమగు, దయ=కృపను, తెలుపు=ఎఱిఁగించెడు, చిఱునవ్వుతోడ=మందస్మితముతోడను, కలక=స్వప్నమందు, తెదంధ్రజలజాక్షుఁడు=ఆల్లతేలుఁగునెల్లపిరాయఁడు, ఇట్లని=ఏక్యమాణప్రకారముగా, అనతిచ్చెక=సెలవొసంగెను.

తా. గ్రంథకర్త నిద్రించుచుండఁగా స్వప్నమందు నల్లనిశరీరచ్ఛాయగలిగి, తామరతీయలం దగస్కరించెడుకన్నులు గలిగి, యురంబునం గౌస్తుభమణిక్యంబు గలిగి, తనపార్శ్వమందు నిలిచి లక్ష్మీదేవి యొకచేతఁ గమలంబును, రెండవచేతఁ దనహస్తంబునుం గీలించి యుండఁ జిఱునగవులయందే తనకుం గలదయ దెలియుచుండె నాయాంధ్రనల్లపిరాయఁడు ముందు చెప్పఁబోవురీతిని పలికెనని భావము.

సీ. పలికితుత్పేక్షోపమల జాతిపెం పెక్క,
రసికులౌ నన మదాలసచరిత్ర
భావధ్వనివ్యంగ్యసేవధి గాఁగఁ జె,
ప్పితివి సత్యానఘప్రణనంబు
శ్రుతిపురాణోపనంహిత లేర్చి కూర్చితి,
నకలకథాసారసంగ్రహంబు
శ్లోకగుచ్ఛటలు *వించుగ రచించితి సూక్తి,
నైపుణిజ్ఞాన చింతామణికృతి

తే. మఱియు రసమంజరీముఖ్యమధురకావ్య
రచన మెప్పించికొంటి గీర్వాణభాష
నంధ్రభాష యసాధ్యంబె యందు నొక్క
కృతి వినిర్మింపు మిఁక మాకుఁ బ్రియము

* మించుగ.

టీ. ఉత్ప్రేక్షోపమల్ = ఉత్ప్రేక్షాలంకారముచేతను నుపమాలంకారము చేతను, జాతి=స్వభావోక్తిచేతను, పెంపెక్కఁ=అతిశయించునట్లు, రసికులు=రసజ్ఞులు, ఔనన్ = ఒప్పుకొనునట్లుగా, మదాలసచరిత్ర = మదాలసచరిత్ర యను ప్రబంధమును, పలికితివి = రచించితివి. భావ...గాఁగన్ - భావ=అభిప్రాయమున కును, ధ్వని=ధ్వనులకును, వ్యంగ్య=వ్యంజనావృత్తికిని, నేనధిగాఁగన్ = నిక్షేపము ఆగునట్లుల, సత్యావధూపరిణయంబున్ = సత్యభామాపరిణయ మనుప్రబంధమును, చెప్పితివి=వచించితివి. శ్రుతి=వేదములు, పురాణ=పురాణములును, ఉపసంహితలు= పాంచరాత్రాగమాదులలో విష్వక్సేనసంహిత మొదలగువానిని, ఏర్చి=శోధించి,సకల కథాసారసంగ్రహంబున్ = సకలకథాసారసంగ్రహ మనుగ్రంథమును, కూర్చితివి= ఆనుకూలపతీచితివి. శ్రోత్ర=వినియెడువారియొక్క, అఘ = పాపములయొక్క, ఘటలు=సమూహములు, విచ్చుగన్=విచ్చిపోవునట్లు, నూక్తిపైపుణీ=భాషాచాతుర్య ముచేత, జ్ఞానచింతామణికృతిన్=జ్ఞానచింతామణి యనియెడుప్రబంధమును, రచించి తివి=చేసితివి. మతియున్ = ఇంకను, రసమంజరీ = రసమంజరి యనుగ్రంథము, ముఖ్య = మొదలగు, మధుర = మనోహరము లగు, కావ్య = కావ్యములయొక్క, రచనన్=కూర్చుటచేతను, గీర్వాణభాషన్=సంస్కృతభాషయందు, మెప్పించుకొం టివి=మెప్పువడసితివి. ఆంధ్రభాష=తెలుఁగుబాస, ఆసాధ్యంబె=(నీకు) సాధింపరాని దియా, అందున్=ఆయాంధ్రభాషయందును, మాకున్, ప్రియముగాఁగన్=ఆనంద మట్లు, ఇఁక నొకకృతి వినిర్మింపుము=ఇంక నొక్క గ్రంథము రచింపుము.

తా. ఎల్ల భాషలకును దల్లి యగుసంస్కృతభాషయందు మదాలసచరిత్ర, పరిణయము, సకల కథాసారసంగ్రహము, జ్ఞానచింతామణికృతియును, మొద లగుశృంగారకావ్యములు రచించిననీకు నాంధ్రభాష యసాధ్యము గా నాయాంధ్రభాషయందును మాకుఁ బ్రియమగున ట్లొక్క-ప్రబంధంబు నీ తెలుఁగువల్లభరాయఁడు పలికె నని భావము.

కూర్తు నన్న విను మే మును దాల్చినమాల్య మిచ్చున
గమం దయిన మెండిలి సెప్పము మున్ను గొంటి మే
యొక్క మగవాఁ డిడ నేను దెలుంగురాయఁడన్
య యొక్కదువఁ గప్పు ప్రియాపరిభుక్తభాక్కథన్. 14

న్=ఏనిన్ను, కూర్తు నన్న=కూర్తు నంటివేని, వినుము. ఏన్=గా, తాల్చిన=ధరించిన, మాల్య మిచ్చు=దండను సమర్పించిన, మూడిపిడు త్తనాంచా రనుట), రంగమంగన్=శ్రీరంగమందు, ండిలి=వివాహమును, చెప్పము=రచింపుము. మున్ను=పూర్వ

మంను, నవదండ=పుష్పమాలికను, ఒక్క–మగవాఁ డిడక్–=ఒక్క–పురుషుఁ డీఁగా, ఏవక్–=అసహ్యతచేతను, కొంటిమి = గ్రహించితిమి. నేను, తెలుంగురాయఁడక్–= తెలుఁగువల్లభరాయఁడను, కన్నడరాయ = ఓకర్ణాటరాజా! ప్రియాపరిభుక్తభాక్క–థక్–=ప్రియా=ప్రియురాలిచేతను, పరిభుక్త=లెస్సగా ననుభవింపఁబడినమాల్యమును, భాక్–=పొందినరంగమన్నారు స్వామియొక్క–, కథక్–=కథచేతను, ఆకొ్క–దువక్–= అట్టితక్క–నను, కప్పము=అచ్చాదింపుము.

తా. శ్రీరంగనాయకాద్యర్చ్యావతారములలో నేయర్చ్యావతారము నహించిన నిన్ను నాగ్రంథమునగ్గుఁ గూర్తు నంటివేని వినుము. నేనును పూలదండలను దొలుతఁ దానే ధరించి పిమ్మట నవి నాకు సమర్పించినచిన్నది యగుచూడికుడుత్తనాంచా రనియెడుపొలఁతియు శ్రీరంగమందుఁ బెండ్లాడినకథను జెప్ప మనియును, పూర్వము కృష్ణావతారమందు నొకపురుషుఁ డగు మాలాకారుఁ డొసంగిన పుష్పమాలికను మే మిష్టము లేక గ్రహించియున్నాము గావున నట్టికొఱంత దీఱునట్లు ప్రియురాలు మున్ను దాననుభవించి పిదప నొసంగఁగాఁ బ్రీతిచేత గ్రహించి యాదండను బూనుకొన్నవాఁ డగు రంగమన్నారులకథఁ జెప్ప మనియును, దానివలనఁ గాని పురుషదత్త మాల్యధారణ మనుపొచ్చెము వదల దనియును భావము.

మఱియంతరమందు మగవాఁడన్నయెడ విష్ణుచిత్తుండని యన్వయించి తల్సమర్పి తమాల్య మిష్టములేక గ్రహింపఁబడినట్లును, ఆకొ్క–ఱంతను బ్రియాపరిభుక్తభాక్క–థచేత నాచ్చాదింపు మనిన ట్లూహించినవిధంబునం గానఁబడుచున్నది.

ఆ. తెలుఁగ దేల యన్న ♦ దేశంబు తెలుఁ గేను
తెలుఁగువల్లభుండఁ ♦ దెలుఁ గొక్కండ
యెల్లనృపులు గొలువ ♦ నెఱుఁగవే బాసాడి
దేశభాషలందుఁ ♦ దెలుఁగు లెస్స. 15

టీ. తెలుఁగ దేలయన్నక్–=తెనుఁగుకొన్య మేలయంటివేని, దేశంబు=నేనిన సించియున్న దేశము, తెలుఁగు= తెలుఁగుది, ఏను=నేను, తెలుఁగువల్లభుండక్–=తెలుఁగు రాయఁడను, తెలుఁగొక్క–టియే, (అనఁగా నది వింత గా దనుట). ఎల్లనృపులు గొలువక్–=సకలరాజన్యులు సేవింపఁగా, బాసాడి=నీవు సంభాషించి, యెఱుఁగవే=కాక్యార్థమువలన సకలదేశభాషల నెఱుఁగుదు వనుట. దేశభాషలందుఁ దెలుఁగు లెస్స

తా. ఇన్ని సంస్కృతగ్రంథంబుల వ్రాసిన నన్నుఁ దెలుఁగున నేల ప్రబంధము వ్రాయు మని సెలవిచ్చుచున్నా వనవలసు. ఏమనఁగా నేను నివసించియున్న దేశము తెలుఁగుదేశము. నేను తెలుఁగువల్లభుఁడను. తెలుఁగు గ్రొత్తది గాదు. సకలసామంత

రాజులను గొలుమచుండఁగా నీవు సకలదేశభాషలను మాటలాడుచుండుట లేదా? సమస్తమైన దేశభాషలలోనను దెలుఁగే కదా చక్కని బాస.

క. అంకితమో యన నీ కల, వేంకటపతి యిష్ట మైనఁ వే ల్పగుటఁ దదీ
యాంకితము చేయు మొక్కొక,నంకేతమ కాకతఁడ రఁసన్నేఁగానే.

టీక. అంకితమో యనఁ=ఎవ్వరిపేర నంకిత మొనర్తు నంటేని, నీకుఁ, అల వేంకటపతి=అవేంకటరమణుఁడు, ఇష్టమైనవే ల్పగుటఁ=ఇష్టదేవత గావున, తదీయాంకితము=అవేంకటరమణసంబంధి యగునంకితమే, చేయుము=ఒనర్పుము. (అట్లు చేసిన నీ కేమిలాభ మని శంకింపఁగా నాశంకను బరిహరించుచున్నాఁడు.) ఒక్కొక సంకేతమ కాక=ప్రత్యేక నామభేదమే కాక, రసఁ=గూమియందును, అతఁడఁ=అవేం కటేశ్వరుఁడే, నేఁగానే=నేను గానా.

తా. నేను వ్రాయు ప్రబంధ మెవరి కంకితము చేయుగు నంచువేమో వినుము. నీ కల్లవేంకటేశ్వరస్వామి యిష్టదైనమే కనుక నతనిపేర నంకితముచేయుము. నాకును నతనికిని భేదమాత్రమే భేదముగాని నేనే యతఁడు అతఁడే నేను.

తే. పొ త్త మిటు నేయ నీ కుత్త రోత్త రాభి
వృద్ధి యని పోవ మేల్కని ♦ వెఱఁగుతోడి
భ క్తిఁ దద్గృహగోపుర ప్రణతిఁ జేసి
వేఁగుటయుఁ గల్యకరణీయ విధులు దీర్చి. 17

టీక. పొత్తము=పుస్తకము, ((ప్రబంధ మనుట) ఇటు=ఈ క్రమముగా, చేయఁ=చేయఁగా, నీకు, ఉత్తరోత్తరాభివృద్ధి=ఒకనాటికంటె నొకనాటి కభివృద్ధి (అగును),అని, పోవఁ=వేంచేయఁగా, మేల్కని=(నేను)నిద్రలేచి, వెఱఁగుతోడి=ఆశ్చర్యముతోఁగూడిన, భక్తిఁ=భక్తిచేతను, తద్గృహగోపురప్రణతిఁ=ఆయాంధ్ర నాయకస్వామియొక్క యాలయగోపురప్రణామ మాచరించి, వేఁగుటయుఁ=ప్రభా తము గాఁగానే, కల్య=ప్రత్యూషకాలమందు, కరణీయ=చేయఁదగిన, విధులు= సంధ్యావందనాదివిధులను, తీర్చి=వెఱవేర్చికొని.

తా. నేను దెప్పినచొప్పునఁ బ్రబంధము వ్రాసితివేని నీ కుత్తరోత్తరము నభి వృద్ధి యగు నని చెప్పి స్వామి యంతర్ధానము గాఁగా నేను మేలుకొని యాశ్చర్య పడుచు భక్తితో నాస్వామియాలయగోపురమునకు నమస్కారము చేసి తెల్లవాఱఁ గానే నిత్యకృత్యములు వెఱవేర్చికొని.

వ. నిం డోలగం బుండి దండనాథసామంతసందోహంబులం బెందల
కడన మందిరంబుల కనిపి వివిధవేదాగమవిదు లగువిద్వజ్జనంబులఁ

గాన్పించికొని నమస్కరించి యాశుభస్వప్నంబు వినిపించిన హర్షించి వారు సవిస్మయస్వాంతులయి దేవా దేవదేవుండు విజయంబుఁజేసిన యాస్వప్నం బనేకశోభనపరంపరలం దెలుపుచున్నయది యెట్లనినఁ బ్రథమ మప్పద్మోత్థిణ స్వప్నసాక్షాత్కారం బితోధికభక్తియు, నతండు ప్రబంధనిబంధనంబుఁ గావింపు మనుట యితోధికాగాధ సారస్వతోద్బోధనంబును, నతనిదేవీసమాగమం బితోధికాఖండ భాండాగారసమృద్ధియు, నతనియాసతిచేతివిశదశతచ్ఛదం బితో ధికాద్వితీయసితచ్ఛత్రతయు, నతం డశేషనృపసేవం దత్తద్భాష లెఱుంగవే యనుట యితోధికసమస్తసామంతసమాజసమాకర్షణం బును, బ్రియోపభోగపరిశిష్టభోగం బిం పనుట యితోధికబహుప్రేయసీప్రాప్తియు, నీకుఁ గృతి సెప్ప నుత్తరోత్తరాభివృద్ధి యగు ననుట యితోధికాపత్యపరమాయురవాప్తియు నగు నఖర్వమహిమాతిధూర్వహుం డగుదుర్వసువంశంబునం బుట్టినట్టినీ కిట్టిశోభనంబు లే మద్భుతంబు లవధరింపుము. 18

టీ. నిండు=పరిపూర్ణమగు, ఓలగంబుండి=సభయుండి, దండనాథ = సేనానాయకులయొక్కయు, సామంత=సామంతరాజన్యులయొక్కయు, సందోహంబులక=సమూహములను, పెందలకడన= తెపకడనే, మందిరంబుల కనిపి=ఉనికిపట్లకుం జన సెల వొసంగి, వివిధ=పలుచెఱంగు లగు, వేద=వేదములను, ఆగమ=పాంచరాత్రాద్యాగమములను, విమలగు=ఎతింగిన, విద్వజ్జనంబులక=విద్వాంసులను, కొన్పించికొని=దర్శనముచేయించుకొని, నమస్కరించి=(వారికి) మ్రొక్కి, అశుభస్వప్నంబు=తాఁగన్నకలను, వినిపించినక, వారు=ఆవిద్వాంసులు, హర్షించి=సంతోషించి, సవిస్మయు=ఆశ్చర్యముతోఁగూడిన, స్వాంతులై = చిత్తములవారై, దేవా= ఓరాజా, దేవదేవుండు=దేవతలకు దేవుఁడయిననారాయణుఁడు, విజయంబుఁజేసిన= విచ్చేసిన, ఆస్వప్నం బనేకశోభనపరంపరలం దెలుపుచున్నయది=ఆకల పెక్కుశుభపరంపరల కాస్పదంబై యున్నది. ఎట్లనిన, ప్రథమము=మొదట, అప్పద్మోత్థిణ=ఆకమలాతునియొక్క, స్వప్నసాక్షాత్కారము=కలలో ప్రత్యక్షదర్శనము, ఇతోధికభక్తియుక=ఇంతకంటెనధికభక్తియును, 'దృశ్యతే భగవాక్ యస్య స్వప్నే సర్వశుభావహః। తస్మిన్నేవ దృఢాభక్తిర్జాయతే తస్య సంతతమ్' సకలమంగళములను గలించు విష్ణు అనఁగా నెనగకలలో భగవానుఁడు కనుపడునో వాని కెప్పుడును - నునియంటె దృఢమైన భక్తిగలుగును. (అనియుండుటచే స్వప్నమందు

భగవత్సాక్షాత్కారము భక్తిశాంతత్యక్తారకము), ఆతండు=ఆదేవుఁడు, ప్రబంధ నిబంధనంబుక్=గ్రంథసందర్భమును, కావింపుఁమనుట=చేయుమనుట, ఇతోధిక= ఇంతకతిశయ మగు, అగాధ=గంభీరమగు, సారస్వత=విద్యయొక్క, ఉద్బోధనం బును=జ్ఞానమును, ఆతనిదేవీసమాగమంబు = ఆవిష్ణుపత్నిరాక, ఇతోధిక = ఇంతకు మిక్కిలియగు, అఖండ=ఎడతెగని, భాండాగార=ధనమునిలువచేయునిండ్లయొక్క, సమృద్ధియుక్=సంపూర్ణత్వమును, ఆతని=ఆవిష్ణునియొక్క, ఆసతిచేతి=ఆలక్ష్మిచేత నున్న, విశదశతచ్ఛదంబు - విశద=శుభ్రిమగు, శతచ్ఛదంబు=శతపత్త్రిము, (తామ రపువ్వు)ఇతోధిక=ఇంతకంటెనెక్కుడగు, అద్వితీయ=ఏకమైన, సితచ్ఛత్రతయుక్= శ్వేతచ్ఛత్రము గలుగుటయును, ఆతఁడు=ఆదేవుఁడు, ఆశేషనృప=సకలరాజులయొ క్క, సేవక=భజించుటచేతను, తత్తద్భాషలు=ఆయాదేశభాషలను, ఎఱుంగవే యనుట=తెలిసికొనవా యనుట. ఇతోధిక=ఇంతకుఁబెనఁదికులగు, సమస్తసామంత=ఎల్ల సమానరాజులయొక్క, సమాజ=సమూహముయొక్క, సమాకర్షణంబును=రాఁబట్టు టయును, ప్రియా=ప్రియురాలియొక్క, ఈపభోగ=అనుభవమునుండి, పరిశిష్ట= శేషించిన (మాల్యమను) వస్తువుయొక్క, భోగము=అనుభవము, ఇంపనుట=ఇష్టమ నుట. ఇతోధిక=ఇంతకంటె నధికలగు, బహు=పలువు రగు, ప్రేయసీ=ప్రియురాం డ్రయొక్క; ప్రాప్తియుక్=లాభమును, కృతిఁ జెప్ప నుత్తరోత్తరాభివృద్ధి యగు ననుట=ప్రబంధనిర్మాణమును జేసినచో నీకు నొకనాఁటికంటె నొకనాఁటికి శ్రేయ స్సగు ననుట. ఇతోధికాపత్యపరమాయురవాప్తియుక్=ఇంతకంటె నధిక మగుసం తానము, సంపూర్ణ మగునాయువు లభించుటయు, అగుక=కలుగును. అని శోభన పరంపరలం దెలుపుచున్న దని పూర్వముతో నన్వయము. అఖర్వ = కుఱుచగాని, (అధికమైన) 'ఖర్వోహ్రస్వశ్చవామనః' అని అమరము. మహిమ=మహత్త్వముచే తను, అతిధూర్వహుండగు=మిక్కిలిధురంధరుఁడైన, సుర్వసు=దుర్వసుఁడనుపురుషుని యొక్క, వంశంబునక=కులమునందు, పుట్టినట్టి=జనించినయట్టి, నీకుక=నీకు, ఇట్టి శోభనంబులు=ఇటువంటిశుభంబులు, ఏమఱ్ఱుతంబులు=ఏమాశ్చర్యకరములు, (ఆమ్నా తంబులు కానను) అవధరింపుము=చిత్తగింపుము.

సీ. కలశపాథోరాశి♦గర్భవీచిమతల్లి,
కడుపార నెవ్వానిఁ ♦గన్నతల్లి
యనలాక్షుఘనజటా♦వనవాటి కెవ్వాఁడు,
వన్నె వెట్టుననార్త♦వంపుఁబువ్వు
సకలదైవతబుభు♦క్షాస్ఫూర్తి కెవ్వాని,
పుట్టు కామని లేని♦మెట్టపంట

కటికిచీఁకటిదిండి।కరములగిలిగింత,
నెవ్వాఁడు దొగకన్నె । నవ్వఁ జెనకు
తే. నతఁడు వొగ డొందు మధుకైట।భారిమఱఁది
కళలనెల వగువాఁడు చు।క్కలకు తేఁడు
మిసిమిపరసీమ వలరాజు।మేనమామ
వేవెలుంగులదొరజోఁడు । రేవెలుంగు. ౧౯

టీ. కలశపాథోరాశి = క్షీరసముద్రమయొక్క, (అమృతప్రాప్తికై దేవాసురులు మథించుచున్నపుడు కలశప్రాయ మగుటఁజేసి సముద్రము కలశపాథోరాశి యనఁబడినది). గర్భ=లోపలి, పీచిమతల్లి=తరంగశ్రేష్ఠము, కడుపారక=గర్భము పరిపూర్ణమగునట్లు, ఎవ్వానిక=ఏచంద్రుని, కన్నతల్లి=ప్రసవించినజననియో (అనఁగాఁ జంద్రుఁడు క్షీరసముద్రమంచుఁ బుట్టినవాఁడు గనుక నచ్చటితరంగమునకు మాతృత్వము తోఁచుచున్న దనుట), ఎవ్వాఁడు=ఏచంద్రుఁడు, అనలాక్షు=ఫాలాక్షుఁ డగుశివుని యొక్క, ఘన=దట్టమైన, జటా=జడ యనెడు, వనవాటికిక = వనప్రదేశమునకు, వన్నెవెట్టు=శృంగారించెడిం, అనార్తవంపు=ఋతుసంబంధకొని, పువ్వు=పుష్పమో (అనఁగా శివుఁడు శిరస్సునధరించినాఁ డనుట.), ఎవ్వానిపుట్టుక=ఏచంద్రునిజన్మము, సకలదైవత=ఎల్ల వేల్పులయొక్క, బుభుక్షా=పేరాఁకటియొక్క, స్మృతికి=స్మరణకు, ఆమనిలేని=నుటిపిడికొలములేని, మెట్టపంట=దేవమాతృకభూఫలమో, ('ప్రథమాం పిబతే వహ్నిః' అను మొదలయినప్రమాణము ననుసరించి యనుట.) ఎవ్వాఁడు ఏచంద్రుఁడు, కటికి=కఠినమగు, చీఁకటి=అంధతమసము, దిండి=భక్షణముగాఁగల, కరముల=కిరణములయొక్క, గిలిగింతకి=చక్కిలిగింతచేతను, తొగకన్నెకి=కలువతీఁగయనియెడు కన్యకను, నవ్వకి=నవ్వునట్లు, చెనకుక=స్పృశించునో, మధుకైట భారిమఱఁది=మధుకైటభు లనురాక్షసులకు శత్రువగువిష్ణునకు మఱఁదియు, కళల=షోడశకళలయొక్క, నెలవగువాఁడు=స్థానమైనవాఁడు, చుక్కలకేఁడు=నక్షత్రనాథుఁడు, మిసిమిపరసీమ=మిసిమి=కాంతికి, పరసీమ=ఎల్లఁ డాఁగు పొలిమేఱయైనవాఁడు, వలరాజుమేనమామ=మన్మథునికి దల్లితోఁబుట్టినవాఁడు, వేవెలుంగులదొర=సహస్రకిరణములుగలదొరయగునూర్యునియొక్క, జోడు = ఉద్దియగువాఁడు, రేవెలుంగు=రాత్రియందుఁ బ్రకాశించెడువాఁడగు, అతఁడు=ఆచంద్రుఁడు, పొగడొందుక=నుతింపఁబడును.

కేవరాయలవంశంబునకు మూలం బగుచంద్రుఁడు పాలసముద్రంబును, శివునిజటాజూట ములంకరించినా డనియును, సమస్తచల్లక, తోయక, నుఱుపక, కొలసీర్ణయములేక, అకటితొడి

గొడుసుకిరమునుగాహార మైనవాఁ డనియుఁ, (మహోపకారియనుట), తనకిరణములచేతఁ గలువతీఁగ యనుకన్యకను నన్వఁజేయు ననుటవలన మహారసికుఁ డనియును, విష్ణునకు మఱఁది యనుటవలన మిక్కిలియాభిజాత్యము గలవాఁ డనియును, కళానిధి యనుట వలనఁ గాంతిమంతుఁ డనియును, చుక్కలకోఁ డనుటవలన రాజ్యపరిపాలనశీలుఁ డనియును, మిసిమిపగసీమ, నలరాజు మేనమామ యనుటవలన లావణ్యసౌందర్యాదిగుణములు గలవాఁ డనియును, సూర్యసఖుఁ డనుటవలనఁ బ్రతాపగుణముగలవాఁ డనియును, రేవలుం గనుటవలన స్వయంప్రకాశుం డనియును భావము.

తే. ఆసుధాధామవిభవమహాంబురాశి
కుబ్బు మీఱంగ నందనుం డుదయ మయ్యె
వేదవేదాంగశాస్త్రార్థవిశదవాస
నా త్తధిషణాధురంధరుం డైనబుధుఁడు. 20

టీ. ఆ=అల్ల, సుధాధామ=చంద్రునియొక్క, విభవ=సంపద యనెడు, మహాంబురాశికి=మహాసముద్రమునకు, ఉబ్బుమీఱంగ=సంతోషమతిశయించునట్లుగా, నందనుండు=కుమారుఁడగు, వేద=వేదములయొక్కయు, వేదాంగ=వేదముల కవయవము లగుశిక్షాదులయొక్కయు, శాస్త్ర=మీమాంసాదిశాస్త్రములయొక్కయు, ఆర్థ=అర్థములయొక్క, విశద=స్వచ్ఛమగు, వాసనా=సంస్కారము చేతను, ఆత్త=పొందఁబడిన, ధిషణా=బుద్ధియొక్క, ధురంధరుఁడైన=భారవాహియగు, బుధుఁడు=బుధగ్రహము, ఉదయమయ్యెన్=జనించెను.

తా. బుధుఁడు చంద్రునకుఁ దనయుఁడై సమస్తవేదశాస్త్రములయర్థంబులు లెస్సగా దెలిసికొనియె ననుట.

క. వానికిఁ బురూరవుఁడు ప్ర
జ్ఞానిధి జనియించె సింహసదృశుఁడు తదూ
జానికి నాయువు తనయుం
డానృపతికిఁ దనయుఁ డైన యయాతి జనించెన్. 21

టీక. వానికిన్=ఆబుధునకు, ప్రజ్ఞానిధి=మతిమంతుఁడును, సింహసదృశుఁడు=సింహసమానవిక్రముఁడును అగు, పురూరవుఁడు=పురూరవుఁ డనుచుకవి ర్తి, జనియించెన్=పుట్టెను. తదూఢజానికిన్=ఆపురూరవుపెళ్ళాకవి ర్తికి, ఆయుఁడు=ఆయువనుపేరు గలరాజు, తనయుండు=కుమారుఁడు, ఆనృపతికిన్=ఆయాయువున కి
తి=యయాతి యనుమహారాజు, తనయుఁడై=నందనుఁడై, జనించె

---

* డై నెగిడ నతీఁడు గ్రమ్మె యయాతిన రేంద్రుఁడన్.

కా. బుధునకుఁ బురూరవుండును, బురూరవునకు నాయువును, నాయువునకు యఁ యము సుతులై పొడమి రని భావము.

క. నికియదుదుర్వసులను, సుతులుద్భవమందిరహితశూదనులుకళా
తమతులు వారిలోవి,శ్రుతకీర్తివహించె దుర్వశుఁడు గుణనిధియై.

టీ. ఆతనికిక్ = ఆయయాతిమహారాజునకు, యుదుర్వసు లనుసుతులు= యఁ , దుర్వసుఁడు ననుతనయులు, ఆహితశూదనులు-ఆహిత=శత్రువులను, సూదనులు- మర్దించువారును, కళాన్వితమతులు-కళా=విద్యలతోడను, అన్విత=కూడు కొన్న, మతులు=బుద్ధిగలవారు, ఉద్భవమందిరి=పుట్టిరి. వారిలోక్ = ఆయదు దుర్వసులలో, దుర్వసుఁడు, గుణనిధియై=సుగుణనిధానమై, విశ్రుతకీర్తి వహించెక్=ప్రసస్తమైన యశస్సును బొందెను.

తా. ఆయయాతికి యదుదుర్వసు లనునిర్వురు తనయులు గలిగి రనియును, వారిలో దుర్వసుఁడు కీర్తిమంతుఁ డాయ ననియును భావము.

తే. వాని వంశంబు తుర్వసావాన్వయాయ మయ్యె
నందుఁ బెక్కండ్రు నృపులుదయంబు నొంది
నిఖిలభువనాభిపూర్ణనిర్ణిద్రకీర్తి
నధికు లైరి తదీయాన్వయమునఁ బుట్టి. 23

టీ. వాని = ఆదుర్వసునియొక్క, వంశంబు=కులము, తుర్వసావాన్వయాయ మయ్యెక్=తుర్వసకులమయ్యెను. అందక్=ఆకులమందు, పెక్కండ్రు- అనేకులగు, నృపులు=రాజులు, ఉదయంబునొంది=జనించి, నిఖిల=సమస్తములను, భువన- లోకములందు, అభిపూర్ణ=నిండింపఁబడిన, నిర్ణిద్ర=ప్రకాశించెడు, కీర్తిక్=కీర్తిచేతను, అధికులైరి=అధిక్యమును పొందిరి. తదీయాన్వయమున -తదీయ=ఆరాజుల సంబంధ యగు, అన్వయమునక్=వంశంబునందును, పుట్టి=జననమంది, ఇది ముందరిపద్యమున కన్వయము.

తా. ఆదుర్వసుని వంశము తుర్వసవంశమని పేర్వడినది. ఆవంశమందు పెక్కుమందిరాజులు పుట్టి సకలలోకములయందను నిండిన కీర్తిచే గొప్పవారయిరి. అటువంటి రాజుల వంశమునం దుద్భవించి;

మహా[illegible]. ఘనుఁడైతిమ్మక్షితీశాగ్రణిశతకమఖాగ్రావసంఘాతవాతా
గ్రాంతదంతీష్టవిర కిరుల జంఘూటము ల్నాన్వి యిమ్మే
ర్పం ష్టక పీఠ స్థిరము పటిచి కీర్తిద్యుతు లోర్వీదసింబ
యిల్నమ్ములైపార్శ్వములఁగొలువదీర్పఁ బ్రతాపంబుఁజూపెన్,

టీ. తిమ్మక్షితీశాగ్రణి = తిమ్మభూపాలశ్రేష్ఠుడు, ఘనుఁడై=అధికుఁ శత ...ఝాటములో - శత=గూఢవిప్రియకారియగు, కమఠ=కూర్మముయొక్క్‌య గావ =పర్వతములయొక్క్‌, సంఘాత=సమూహముయొక్క్‌యు, వాతాశనరాట్ త= వాయువే, ఆశన=ఆహారముగాఁగలసర్పములయొక్క్‌, రాట్=రాజైనశేషుని క్‌ యు, ఆశాంతదంతి - ఆశాంత=దిగంతములయందలి, దంతి=గజములయొక ము, స్థవిర=వృద్ధయిన, కిరి=ఆదివరాహముయొక్క్‌యు, (శతశబ్దముమొదలు గిరి శబ్దమువఱకు ద్వంద్వసమాస మగుటనాలన నంతమందలికిరిశబ్దము బహువ: ంత మైనది). జంఝాటములో=జంజాటములను, మాన్పి=పదలించి, ఇమ్మేదినిక్=ఈ భూమిని, దోర్దండైక పీఠిక్ - దోర్దండ=తనభుజాదండమనియెడు, ఏక=ముఖ్యమగు, పీఠిక్=పీఠమందు, తిరముపఠీచి=స్థిరముగా నిలిపి, కీర్తిస్యుతుల్=యశ: కాంతులు, రోదసిక్=భూమ్యాకాశములందు, పర్వక్=వ్యాపింపఁగా, ఆరాతులు=శత్రువులు, నమ్రులై=తగ్గినవారై, పార్శ్వములఁగొలువక్=చెంతలఁ జేరి సేవింపఁగా, తీవ్ర ప్రతాపంబుక్=తీక్ష్ణమగుశౌర్యమును, చూపెక్=కనఁబఱిచెను.

తా. ఆనంశమునందుఁ బుట్టి ఘనుఁడయిన తిమ్మదేవరాయఁడు మున్ను భూ మిని భరించుచున్న యాదికూర్మ, సప్తకులపర్వత, శేష, దిగ్గజాదినిరాహాములయందు వరుసగాఁ గలిగిన శతత్వకాఠిన్యవాతాశనత్వచూరనివాసిత్వవృద్ధత్వములనుదోషములఁ జూచి యట్టికమఠాదులతోడిలొడుసు భూమికి లేకుండఁ దానే తనభుజంబున భరి యించి శత్రువులు నమ్రులై తన్ను సేవించుచుండఁ దన కీర్తిప్రతాపములు భూమ్యం తరిక్షంబులయందు వ్యాపింపఁ జేసి భూమి కధిక సౌఖ్యమును గలుగఁ జేసె నని భావము.

క. వితరణఖని యాతిమ్మ, క్షితిపగ్రామణికి దేవకీదేవికి నం
చితమూర్తియీశ్వరప్రభుఁ, డతిపుణ్యుఁడు వుట్టె సజ్జనావనపరుఁడై.

టీ. వితరణఖని = దాననిధియగు, ఆతిమ్మక్షితిపతిగ్రామణికిక్ = ఆల్లతిమ్మ భూపాలశ్రేష్ఠునకు, దేవకీదేవికిక్=దేవకీదేవి యనుతనిభార్యకును, అంచితమూర్తి- అంచిత=ఒప్పుచుండి, మూర్తి=ఆకారముగల, అతిపుణ్యుఁడు=మిక్కిలిపుణ్యముగల, ఈశ్వరప్రభుఁడు=ఈశ్వరదేవరాయఁడు, సజ్జనావనపరుఁడై = సాధుజనసంరక్షణశ్రద్ధ గలవాఁడై, పుట్టెక్=జనించెను.

తా. తిమ్మభూపాలునకును దేవకీదేవమ్మకును ఈశ్వరదేవరాయలు పుట్టె నని భావము.

చ. బలమదమత్తదుష్టపురభంజనుఁడై పరిపాలితార్యుఁడై
యిలపయిఁ దొంటియీశ్వరుఁడొయీశ్వరుఁడై జనియిం

హానేత్రలం దొఱఁగి ♦ శైలవనంబుల భీతచిత్తు లై
గెడుశత్రుభూవరులు ♦ మేనులఁ దాల్చినమన్మథాంకముల్. 26

బల...జనుఁడై - బల=బలముచేతను, మద=గర్వముచేతను, మత్త=మదించిన, దుష్ట=దురాత్ములైనశత్రువులయొక్కయు, రాక్షసులయొక్కయు, పుర=పట్టణములను (త్రిపురములను), భంజనుఁడై=భంగపఱుచువాఁడై, పరి...ర్యుఁడై - పరిపాలిత=సంరక్షణముచేయఁబడిన, ఆర్యుఁడై = పెద్దలుగలవాఁడై, (పార్వతిగలవాఁడై), తొంటియీశ్వరుఁడె=మొదటి యీశ్వరుఁడే (అనఁగా శివుఁడే), ఇలపయిక = భూమిమీఁదను, ఈశ్వరుఁడై=ఈశ్వరరాజై, జనియింపక=పుట్టఁగా, జలరుహనేత్రలక=స్త్రీలను, తొఱఁగి=విడిచి, శైలవనంబులక=పర్వతారణ్యములయందు, భీతచిత్తులై=భయపడినమనస్సుగలవారై, మెల...రులు - మెలఁగెడు - సంచరించెడు, శత్రుభూవరులు=శత్రురాజులు, మేనులక=దేహములందు, తాల్చి...కముల్ - తాల్చిన=ధరించిన, మన్మథాంకముల్=మదనలాంఛనములు, రూపఱిక=రూపుమాసెను.

తా. అనఁగా నాయీశ్వరరాజు శత్రువు లతనిదాడికి నిలువనం జాలక ప్రియురాండ్రను విడిచి కొండలయందు నడవులయందును భయముపడుచుఁ దిరుగు నపుడు వారి దేహములందలి మన్మథ చిహ్నములు మాసె ననియు నీశ్వరసందర్శనముచే మన్మథచిహ్నములు మాయుట యుక్త మనియు భావము.

ఇందలివిశేషణములు, శివపరముగాను, రాజపరముగాను నన్వయించుటవలన శ్లేషాలంకారము.

సీ. నిజభుజాశ్రితధారుణీవజ్రకవచంబు, దుష్టభుజంగాహితుండికుండు
వనజేక్షణామనోధనపశ్యతోహరుఁ, డరిహంససంసదభ్రాగమంబు
మార్గణగణపికమధుమాసదివసంబు, గుణరత్నరోహణక్ష్మాధరము
బాంధవసందోహపద్మవనీహేళి, కారుణ్యరసనిమ్నగాకళత్రుఁ

తే. డన జగంబుల మిగులఁ బ్రఖ్యాతిఁ గాంచె
ధరణిధవదత్తవివిధోపదావిధాస
మార్జితశ్రీవినిర్జితనిర్జరాల
యేశ్వరుఁడు తిమ్మభూపతియీశ్వరుండు. 27

టీ. నిజ...చంబు- నిజ = స్వకీయమగు, భుజ=బాహువును, ఆశ్రిత=ఆశ్రయించిన, ధారుణీ=భూమికి, వజ్రకవచంబు=మగతాలమైమఱియనవాఁడును, దుష్టకుండు, దుష్ట=దుర్వార్తలనియెడు, భుజంగ=సర్పములకు, ఆహితుండికుండు=పాములంబట్టెడువాఁడును, వన...హరుఁడు- వనజేక్షణా=కమలలోచనలగు స్త్రీలయొక్క, మన=మనస్సులనియెడు, ధన=ధనములకు, పశ్యతోహరుఁడు=ప్రత్యక్షచోరుఁడును,

ఆరి...మంబు- ఆరి=శత్రువులనియెడు, హంస=అంచలయొక్క, సంసర్గ; మునకు, ఆభోగమంబు - ఆభోగి=మేఘములయొక్క, ఆగమంబు=కొలఁ నటు), మార్గ...సంబు - మార్గణ=యాచకులయొక్క, గణ=గుంపులని కొయిలలకు, మధుమాస=వసంతమాసముయొక్క, దివసంబు-దినమువ ఁడును, గుణరత్నరోహణక్ష్మీధరము-గుణ=గుణములనియెడు, రత్న=మణులకు,రోహణక్ష్మీధ రము=రోహణపర్వతమైనవాఁడును, బాంధవ...హేళి - బాంధవసందోహ=బంధు సమూహమనెడి, పద్మవనీ=కమలవనమునకు, హేళి=సూర్యుఁడును, కారు...కళత్రుఁ డు- కారుణ్యరస=కరుణయనునుదకమునకు, నిమ్నగాకళత్రుఁడు=నదీభర్తయగుసము ద్రుఁడును, అనఁగా, ధర...యుఁడు- ధరణిధవ=రాజులచేత, దత్త=ఈఁబడిన, వివిధ=పలుతెగలను, ఉపదా=కానుకలయొక్క, విధా=ప్రకారముచేత, సమార్జిత= సంపాదింపఁబడిన, శ్రీ=సంపదచేత, వినిర్జిత=జయింపఁబడిన, నిర్జరాలయ=స్వర్గము నకు, ఈశ్వరుఁడు=ప్రభువగునింద్రుఁడునగల, తిమ్మభూపతియీశ్వరుండు = తిమ్మభూ పాలపుత్రుఁడగునీశ్వరదేవరాయఁడు, జగంబులక్=జగత్తులయందు, మిగులక్=అతి శయించునట్లు, ప్రఖ్యాతిఁగాంచెక్=కీర్తిఁబొందెను.

తా. తిమ్మరాజదేవరాయలకుమారుఁడగునీశ్వరదేవరాయఁడు రాజులవలని కప్పంబులచేనధికసంపద గలవాఁడయి తనరయైశ్వర్యముచే నింద్రుని జయించుచుఁ దనభుజము నాశ్రయించినభూమికిఁబ్రజకనెనం బన బుట్టజను లను బాములను బాముల వానివలెఁ జెండాడుచును, మిగుల సాగసుగవాఁడు గావున మగువలమనంబులఁ దన చక్కఁదనంబుచే నాకర్షించుచు వానకొలము హంసలను దఱిమినట్లు శత్రువులను ద ఱుముచుఁ గోయిలలకు వసంతర్తువట్లు యాచకులకుఁ గాను సంతోషకరుండై రత్నం బులు రోహణపర్వతంబునంబలె గురంబులు దనయందు వెలఁగొంద సూర్యునిఁ గాంచినపద్మవనంబునంబలెఁ దన్నుఁ గాంచి చుట్టాలులు ముదంబునం బొదల సముద్రంబున నెడఁబడనిజలంబట్ల తనహృదయంబునఁ గాపుణ్యసం బూరుమండ నేలుచున్నాఁడని లోకంబులుగాఁ బ్రఖ్యాతి వహించెను.

క. ఆయీశ్వరనృపతికిఁ బు, ణ్యాయతమతి యైనబుక్కఁమాంబకుఁ దేజ స్తోయజహితులుదయించిరి, ధీయుతులగునారసింహతిమ్మనరేంద్రుల్.

టీ. ఆయీశ్వరనృపతికిఁ = ఆయీశ్వరదేవరాయలకును, పుణ్యాయతమతి యైన=పుణ్యములయందు విశాలమను మనస్సుగల, బుక్కమాంబకుఁ=బుక్కమ్మకును, తేజ...తులు- తేజఃతేజముచేతను, తోయజహితులు=సూర్యులను, ధీయుతులు=బు ద్ధిమంతులును, అగు=అయిన, నారసింహతిమ్మనరేంద్రుల్=నరసింహదేవరాయలును తిరుమలదేవరాయలును, ఉదయించిరి=జననమందిరి. ఈపద్యమున రెండవచరణమందు

బుక్క—మాంబ యనుచోట నంబాశబ్దభవ మైనయమ్మ యనునది తేలఁబలికిన నము లై నది గనుక బుక్క—మ యని యుండఁ గా దానిపైని మరల నంబాశబ్దము ప్రయోగించి నందునఁ బౌనరుక్త్యముగాఁ గానఁబడుచున్నది. ఇందుకు 'ఆర్యాంబాదికశబ్దా స్స్యు ర్యత శ్శ్రీస్థార్థగోచరాఃతత స్తదంతశబ్దేభ్యో నైవశ్రీస్థార్థగోచరాఃఅని యభర్వణ వచనము. ఈతీరున నున్నను నీప్రకారముగాఁ బ్రయోగించుటకు మూలము విచారింప వలయును.

తా. ఆటువంటి యీశ్వరరాజునకును, బుణ్యాత్ములాలైన బుక్క—మ్మకును, సూర్యునివంటి తేజశ్శాలురును, బుద్ధిమంతులును నగు నరసింహరాజును, తిమ్మరాజును బుట్టిరి.

క. అందు నరనస్రభుఁడు హరి
చందనమందారకుంద॰చం ద్రాంశునిభా
స్పందయశస్తుందిలది
క్కందరుఁ డై ధాత్రి యేలెఁ॰గలుషము లడఁగఁ. 29

టీ. అందుఁ=వారియవురగును, నరనస్రభుఁడు – నరసింహదేవరాయఁడు, హరి...రుఁడై - హరిచందన=శ్రీగంధముతోడను, మందార=పారిజాతపుష్పములతో డను, కుంద=మల్లెపువ్వులతోడను, చంద్రాంశు=చంద్రకిరణములతోడను, నిభ= సమానమైనట్టి, అస్పంద=చలింపని, యశఃకీర్తిచేత, తుందిల=పెద్దకడుపుగల, దిక్= దిక్కులయొక్క, కందరుఁడై=గుహలుగలవాఁడై, కలుషములు=పాపములు, అడఁ గఁ=నశించునట్లు, ధాత్రి=భూమిని, ఏలెఁ=పాలించెను.

తా. వారిద్దఱిలో నరసనృపాలుఁడు హరిచందనాదులతో సమానమై శుభ్ర మైన తన కీర్తి దిగంతములయందు వ్యాపించుచుండఁ గాఁ బాపము లడఁగిపోవునట్లు భూమిని పాలించెను.

సీ. అంభోధివసనవిశ్వంభరావలయంబు,
దనభాహుపురి మరణకముఁ జేసెఁ
గకుబంతనిఖిలరాణ్నికరంబుఁ జరణమం,
జీరంబు సాలభంజికలఁ జేసె
మహనీయనిజవినిర్మలయశస్సరసికి,
గగనంబుఁ గలహంసకంబుఁ జేసె
నశాంతవిశాలాంనాసారలక్ష్మికిఁ,
గవికదంబముఁ జాతకములఁ జేసె

తే. నతిశితకృపాణకృత్తమ॥త్తారివీర
మండలేశకుండల॥మకుటనూత్న
మస్తమాల్యపరంపరా॥మండనార్చి
తేశ్వరుం డగునారసిం॥హేశ్వరుండు. 30

టీ. అతి...రుండు - అతిశిత=మిక్కిలివాఁడియగు, కృపాణ=ఖడ్గముచేతను, కృత్త=నఱకఁబడిన, మత్త=మదించిన,అరివీర=శత్రులందువీరులగు, మండలేశ=రాజుల యొక్క, సకుండలమకుట = కుండలకిరీటములతోఁగూడిన, నూత్న = నూతనము లయిన, మస్త=శిరస్సులనియెడు, మాల్య=విరిసరములయొక్క, పరంపరా=సమూహ ముచేతనుగలిగిన, మండన=అలంకారముచేతను, ఆర్చిత=పూజింపఁబడిన, ఈశ్వరుం డు=సర్వేశ్వరుఁడు గలిగినవాఁడు, అగు=అయినట్టి, నారసింహేశ్వరుండు=నరసిం హదేవరాయఁడు, అంభో...యంబుక్ - అంభోధి=సముద్రము, వసన=వస్త్రిము గాఁగల, విశ్వంభరా=భూమియొక్క, వలయంబుక్=వలయమును, తన...తముక్ - తన=తనయొక్క, బాహుపురి=కేయూరమందలి, మరతకముఁజేసెక్=మరకతమణిని జేసెను. కకు...రంబుక్ - కకుప్=దిక్కులయొక్క,అంత=చెఱంగులయందలి, నిఖిల = సమస్తమయిన, రాట్=రాజులయొక్క, నికరంబుక్=సమూహమును, చర... కలక్ - చరణమంజీరంబు-చరణ = పాదముయొక్క, మంజీరంబు=గండపెండేరము యొక్క, పాలధంజికలఁజేసెక్=ప్రతిమలఁజేసెను, మహా...సికిక్-మహనీయ=ఆధి క్యమైయున్న, నిజ=స్వకీయమయిన, వినిర్మల=మిక్కిలిశుభ్రమగు, యశ=కీర్తియ యెడు, సరసికిక్=సరస్సునకు, గగనంబుక్=ఆకాశమును, కలహంసకంబుఁజేసెక్ = హంసవిశేషమునుఁజేసెను. అశ్రా...లక్ష్మికిక్- అశ్రాంత=ఎడతెగని, విశ్రాణ = వితరణమనియెడు, అసార = ధారాసంపాతముయొక్క, లక్ష్మికిక్ = సమృద్ధికి, కవికదంబముక్ = కవీశ్వరసమూహమును, చాతకములఁజేసెక్ = చాతకపక్షులను జేసెను.

తా. నరసింహరాయలు యుద్ధరంగమందు బహిరంగముగా నెదిరించినశత్రు వీరులతలలు మకుట కుండలంబులతోడం గూడఁ దనఖడ్గంబున ఖండించి, అట్టి శిర బులను విరులసరములచేఁ గఱకంఠుఁడు కపాలమాలాధరుఁడు గనుక తనిని నలంకరిం చుచుఁ జతుస్సముద్రమధ్రితభూవలయంబు ననాయాసంబుగ వహించి పాలించుచు సమస్తదేశాధీశ్వరులచే ద్రొక్కులై కొనుచు భూమ్యంతర్గతబులయంబుఁ దన యశంబు నించి యెల్లప్పు డెడతెగనిదానంబులచేఁ గవీశ్వరులకుఁ దృప్తి సేయు చుండె నని భావము.

తే. ఆనృసింహప్రభుండు దిప్పాంబవలన
నాగమాంబికవలన నందనులఁ గాంచె
వీరనరసింహరాయభూవిభుని నచ్యు
తాయతాంశజు శ్రీకృష్ణరాయ నిన్ను. 31

టీ. శ్రీకృష్ణరాయ=కృష్ణదేవరాయా ! ఆనృసింహప్రభుఁడు=ఆనరసింహదేవరాయఁడు, తిప్పాంబవలనన్=తిప్పమ్మాదేవివలన, వీరనరసింహరాయభూవిభునిన్=వీరనరసింహరాయలను, నాగమాంబికవలనన్=నాగమ్మవలన, అచ్యుతాయతాంశజున్=అచ్యుత=శ్రీకృష్ణునియొక్క, ఆయత=పూర్ణమగు, అంశ=కళచేతను, జున్=పుట్టినట్టి, నిన్నున్=నిన్ను, నందనులన్=పుత్త్రులనుగా, కాంచెన్=పడసెను.

తా. ఆనరసింహరాయలకు భార్యలగు తిప్పమ్మ, నాగమ్మ యనువారిలోఁ దిప్పమ్మకు వీరనరసింహరాయలును, నాగమ్మకు కృష్ణాంశసంభూతుఁడగు కృష్ణదేవరాయలును సుతులైరి.

క. వీరనృసింహుఁడు నిజభుజ, దారుణకరవాలపరుషధారాహత వీ
రారి యగుచు నేకాతప, వారణముగ నేలె ధరన్వారణమహిమన్.

టీ. వీరనృసింహుఁడు=వీరనృసింహరాయఁడు, నిజభుజ..యగుచున్=నిజస్వకీయమగు, భుజ=భుజమొక్క, పరుషకరవాలధారాహతవైరులైన, అరియగు=శత్రువులయొక్క, దారుణ=భయంకరమైన, కరవాల=ఖడ్గము, ధారన్=పదునుచేతను, హత=సంహరింపఁబడిన, వీర=వీరులైన, అరివారణమహిమన్=అరివారణ=శత్రువులయొక్క, వారణమహిమన్=సమూహమును, ధారన్=ధారచేతను, ఏకాతపవారణముగన్=ఏకాతపవారణముగా, ఏలెన్=పాలించెను.

ఖడ్గముచేత సంహరించినవీరులగు శత్రువుల సమూహమును ధారచేత ఏకాతపవారణముగా నేకాధిపతియై భూమిని పాలించెను.

ఆ మైఁ దిరుమ

ఖులు ♦ దేవేరులఁగాన్. 33

ఆవిభు=ఆవీరనృసింహరాయలయొక్క, అనంతరంబ=
మలేదేవియున్=తిరుమలయమ్మయు, అన్నపూర్ణాదేవియున్=
కిములాజ్ఞుఖులు=కిములమునంటియు చంద్రునిసంటియు

ముఖముగలవారు, దేవేరులుగాక=పట్టపుదేవులుగాఁగా, ధరావలయముక్=భూవలయమును, రహిమైక=సంతోషముచేతను, పూనితివి=వహించితివి.

తా. జ్యేష్ఠుఁడగునానృసింహరాయలపిమ్మటఁ గృష్ణదేవరాయలు భూభారమును వహించె ననియును, దిరుమల్దేవి, యన్నపూర్ణాదేవి యతనికిఁ బట్టపుదేవులనియును భావము.

సీ. తొలఁగెను భూమకేఁతుక్షోభ జనులకు,
నతివృష్టిదోషభయంబు వాసెఁ
గంటకాగమభీతి ♦ గడచె నుద్ధతభూమి,
భృత్కటకం బెల్ల ♦ నెత్తుపడియె
మానె నఘుస్ఫూర్తి ♦ మరుభూములందును,
నెలమూఁడువానలు ♦ నిండఁ గురిసె
నాబాలగోపాల ♦ మఖిలసద్ద్విజమును,
నానంద మగుమనిక్ ♦ నతిశయిల్లెఁ

తే. బ్రజల కెల్లను గడు రామరాజ్య మయ్యెఁ
జారుసత్త్వాఢ్య యీశ్వరనాఁ
భూవిభునికృష్ణరాయ యభ్యుదయమొంది
పెంపుతో నీవు ధాత్రిఁ బాలింపు 34

టీ. చారుసత్త్వాఢ్య - చారు=బిప్పిన గుణనుచేతను, బలముచేతను, ఆఢ్య=ఘనుఁడవైనవాఁడా! విభుని=ఈశ్వరరాయలపుత్రుఁడగునారసిఁ కృష్ణదేవరాయా! నీవు, అభ్యుదయమొంది పాలింపఁగాను - పాలించుచుండఁగా భూమకేతు=తోఁకముక్కలని, క్షోభ-వృష్టిదోషభయంబువాసెక్ = అధికనిర్వృష్టి కంటక=క్షుద్రవైరిరాజులయొక్క, ఆగమ=రాక అతిక్రమించెను, ఉద్ధత...చెల్లక్=ఉద్ధత=గర్వించిన, కటకంబెల్లక్=రాజ్యమెల్లను, ఎత్తుపడియెక్=బలహీనమ పాపములయొక్క, స్ఫూర్తి=ఆశ్రయము, మానెక్=రూ లంగను = నిర్జలభూములయందును, నెలమూఁడువానలు

నిండన్=పరిపూర్ణమగునట్లు, కురిసెన్=వర్షించెను. ('మరుభూములందును' అనుసము చ్చాయకవ్రుతేసారస్యమువలన ఫలవదూభములందు సైతము పదినమూల కొక్క-వర్షము గురియు ననుట). అబాలగోపాలము= బాలురు గోపాలురు మొదలుగా,అఖి ...ములు-అఖిల=సమస్తములగు, సత్=సజ్జనులయొక్క-,ప్రజమును=సమూహమును, ఆనందమగు=సంతోషముగల, మనిక్-క్=ప్రభుకుచేతను, అతిశయిల్లెన్ = అధికమ య్యెను. ప్రజలకెల్లను=సమస్తజనులకును, కడుక్=మిక్కిలి, రామరాజ్యమయ్యెన్=బాలమరణాదిపీడలులేని శ్రీరామరాజ్యమువలె నయ్యెను.

తా. కృష్ణదేవరాయలు శ్రీయుస్సు గలిగి రాజ్య మేలుచుండగా, భూమిపై జనులకు గుర్భిక్షభయమును, అతివృష్టిభయంబు ననావృష్టిభయంబు మొదలగునీతిబా ధలు లేవనియును, పగినకొలములయందుగావలసిన వానలు గురియుచుండె ననియును, బరరాజులు చాడి సేయరనియును, బాలురు వృద్ధులు గోపకులు మొదలుగా నెల్లవారలును నిరంతరసంతోషంబుగాంతు రనియును, బాలమరణాదిదోషంబులు లేక శ్రీరామరాజ్యమై యుండె ననియును భావము.

క. తునియలు దొమ్మిదియటఁ బదు
నెనమండ్రటఁ మోచువా రనేకపకిటికిఁ
ర్మనగాహు లేటిలావరు
లని తావకబాహు వొకఁడ ♦ యవని భరించెన్. 55

టీ. తునియలు = భూఖండములు, తొమ్మిదియటఁ = నవసంఖ్యాకంబులటఁ. మోచువారు=వహించెడువారు, పదు నెనమండ్రటఁ=అష్టదశసంఖ్యాకులటఁ. ఆనే ...హులు - అనేకప-రంటఁబానము జేసడిదిగ్గజము లెనిమిదియును, కిటి=వరాహ మొక్క-ండును, కూర్మ=ఆదికూర్మ మొక్క-ండును, నగ = కదలనికులపర్వతంబులే డును, ఆహులు= శేషుఁడొక్క-ండును,(ద్వంద్వాంతిమున బహువచనము) వీరు, ఏటి లావరులు=ఏపాటబలవంతులుఅని, తావక=నీసంబంధమగు, బాహు వొకఁడ=భుజ మొక్క-ఁడే, అవనిక్=భూమిని, భరించెన్=పూనెను.

తా. కృష్ణదేవరాయలభుజము మున్ను భూభారమును వహించియున్నవారగు, గజ, వరాహ, కమఠ, కులపర్వతి, శేషులను లెక్కించి పదునెనమండ్రని యెంతింగి భూభాగములు లెక్కించి భరితభంగడాగినవహించెనను లని తెలిసి యొక్కొక్క-ఖండఁగ బ్రద్దతీర్చుట వహించుచున్న ట్లూహించి వారి లెట్టిబలవంతు లనియెగ్గించి యట్ల తొమ్మిదిఖండంబులు గలభూమండలము బరియుఁ దానే వహించెనని భావము. ఈ పద్యంబునందలి 'యటఁ' శబ్దవ్యయం బవధారణార్థకంబై యున్నది.

సీ. తొలుదొల్త నుదయాద్రిశిలఁ దాఁకి *తీండ్రించు,
నసిలోహమున వెచ్చ ♦ నై జనించె
మఱి కొండవీఁ డెక్కి ♦ మాఱ్కొన నలియైన,
యలకసవాపాత్ర ♦ నంటి రాఁజె
నట సాఁగి జమ్మిలోయఁ బడి వేఁగి దహించెఁ,
గోనఁ బిట్టర్చెఁ గొట్టానఁ దవిలెఁ
గనకగిరిస్ఫూర్తి ♦ గఱఁచె గాతమిఁ గ్రాఁచె,
నవల నాపొటూర ♦ రవులుకొనియె

తే. † మాఁడెములు వ్రేల్చె నొడ్డాణి ♦ మసి యొనర్చెఁ
గటకపురిఁ గాల్చె గజరాజు ♦ గలఁగి పఱవఁ
దోఁకఁచి చ్చన నోర నీఁదురవగాహ
ఖేలదుగ్రప్రతాపాగ్ని ♦ కృష్ణరాయ. 36

టీ. కృష్ణరాయ=కృష్ణరాయభూపాలా, నీరు...పాగ్ని-నీ = నీయొక్క, గురిసగాహ=ప్రవేశింపశక్యమునగానియట్లు, ఖేలత్=క్రీడించుచున్న, ఉగ్ర=తీక్ష్ణము, ప్రతాప=ప్రతాపమనియెడు, అగ్ని=నిప్ప, తోఁకిచ్చినక్ = దీర్ఘనిహ్నిజ్వాలయో యన్నట్లు, తొలుదొల్తక్=ప్రప్రథమమంచు, ఉదయాద్రిశిలక్ = ఉదయగిరిశుద్ధ మనియెడుచెకుముకిరాతిని, తాఁకి-స్పృశించి, తీండ్రి...మునక్-తీండ్రించు=జ్వలించెడు, అసి=ఖడ్గమనియెడు, లోహమునక్=అగ్ని జననకారణ మగునయఃప్రతికయందు, నిచ్చసై=వేడిమిగలదియై, జనించెక్=ఆంకురించెను, (శిఖియుఁఖశిలయును లోహప్రతికయు నొలసినప్పుడు నిప్పుపుట్టు ననుట), మఱి=పిమ్మట, కొండవీఁడు=కొండవీటిదుర్గమును, ఎక్కి=ఆరోహించి, మాఱ్కొని=ప్రతిఘటించి, నలియైన=నలఁగియున్న, ఆల = అప్రసిద్ధుండగు, కసవాపాత్రుఁ డనువానిని, (నలియైన = నలఁగిన, కసవాపాత్రుక్=కసవాపాత్రుఁడనుకసవు), అంటి = తాఁకి, రాఁజెక్ = పొగసెను. (అనిప్ప నలఁగినకసవుపై బడినప్పుడు రాఁజు ననుట). అటక్=అచ్చట, సాఁగి = పెడలి, జమ్మిలోయఁబడి=జమ్మిలోయు యనుప్రదేశము ప్రవేశించి, (జమ్మిచెట్లు గల బోటియలోఁ బడియును), వేఁగిక్ = వేఁగినాఁడును, దహించెక్=కాల్చెను. వేఁగి=ప్రకాశించి, (కాల్చె ననుట), కోనక్ = కోనసీమను, బిట్టు=కతినముగా, ఏర్చి = కాల్చి, కొట్టానఁ దగిలెక్=ఘట్టాన మనుదేశము దంటుకొనియెను. (జమ్మిచెట్లు గాల్చి యాయగ్ని కొట్టమునఁగా శాల గావున దాని నంటికొనెననుట), కనకగిరి=

* కెరలునీ, యసిలోహ. † మాడుగులవ్రేల్చె నొడ్డాణి ♦ మసియొనర్చె.

కనకదుర్గమయొక్క, స్ఫూర్తిక=ఆధిక్యమును, కఱచెక=కిఱగఁజేసెను.(అగ్ని వలన బంగారము గఱఁగు ననుట),గౌతమిఁ గ్రాచెక=గోదావరిని దపింపఁ జేసెను, (అగ్నివలన జలంబులు దప్తము లగు ననుట), అవలక=అనంతరమందు, ఆపాట్నూరక=పాట్టనూరు అనుప్రదేశమందు, రవులుకొనియెక = ప్రజ్వలించెను. (అగ్ని పాట్టుమీఁదఁ బడినప్పుడు రగులుకొను ననుట), మాఁడెములు వ్రేల్చెక=మాఁడెము లనియెడుమన్నెపుదేశములు గ్రాల్చెను, ఒడ్డాణిక=ఓఢ్రదేశమును, మసియొనర్చెక = భస్మసాత్కృతముఁగావించెను. (అనఁగా బుగ్గిచేసెననుట), కటకపురిక=కటక మనుపట్టణమును, గజరాజు=గజపతి, కలఁగి=కలతపడి, పఱవక = పలాయితుఁడు గాఁగా, కొల్చెక=దహించెను. కటకపురిక=పురినంటిగిరినితఁబమును, గజరాజు= పర్వతమందలిగజశ్రేష్ఠము, పఱవక=మంటఁ జూచి పఱుగులిడునట్లు, కొల్చెక= తగులఁబెట్టెను.

తా. కృష్ణదేవరాయలప్రతాపము ప్రథమమునం గుదయగిరిదుర్గ మాక్రమించి పిమ్మటఁ గొండవీటిదుర్గమునుఁబడి కేఁగి కసవాపాత్రుని సంహరించి యచ్చట వెడలి జమ్మిలోయమీఁదఁ వేఁగి వేఁగిదేశము నాక్రమించి కోనసీమఁ గైకొని కొట్టమును గ్రహించి కనకదుర్గమును బాడుఁజేసి గోదావరిని దపింపించి పాట్టనూర వ్యాపించి మన్నెపు దేశము లాక్రమించి యోఢ్రదేశము జయించి గజపతి భయంపడి పఱచు నట్లు కటకపురి నాక్రమించె ననియును,ఆప్రతాప మగ్నివలె నుండె ననుటవలన నయ్య గ్నియుదయగిరి యనుచెకినుకిశిలఁ దాఁకి కత్తియనెనుచెకుముకి కత్తియందుఁ దొలుతఁ బుట్టి కొండవీఁ డనుకొండయెక్క నలియైనకసవాపాత్రుఁ డనుకసవు నంటి రాజు కొని జమ్మిచెట్లమీఁద వేఁగిచెట్లమీఁదఁ బడి దహించి కొట్ట మంటుకొని కనకదుర్గ మనుకనకమును గఱఁగఁజేసి గోదావరిలోనియుదకములు గ్రాఁగఁజేసి పొట్టనూ రను పొట్టుమీఁదఁ బ్రజ్వరిల్లి యావలఁగటకపురి యనుకొండవరియంగఁ జేరి యచ్చట నివ సించుచున్న యేనుఁగు పాటిపోవునట్లాప్రదేశమును దహించె నని యచ్చటచ్చట నుం డెడుశబ్దములవలన రూపకాలంకారమును, ధ్వన్యలంకారమును దోఁచుచున్నది.

ఉ. చిత్రము కృష్ణరాయనృపశేఖర నీదగుధాటి కోడి స
ర్వత్ర నిలింపకామినులవాడకుఁ గాఁపులు వోదు రుత్కల
క్షత్త్రియపాత్రు లెల్లఁ గసుగందనిమేనులఁ దొంటిపెద్ద లే
సూత్రము బన్నివారొ బలసూదనువీఁటికిఁ గొండవీఁటికిన్. 37

టీ. కృష్ణరాయనృపశేఖర=ఓకృష్ణరాయభూపాలశ్రేష్ఠుఁడా నీదగు=నీసం బంధమగు, ధాటికిక = ఔద్ధత్యముచేత, (ఇది విభక్తివ్యత్యయము), ఓడి=వాతులై,

సర్వత్ర = అన్ని దేశములరాజులు, నిలింపకామినులవాడుక = అప్సరస్త్రీలవాడుక, (అనఁగా స్వర్గమున కనుట. యుద్ధములోఁ జచ్చినవాఁ స్వర్గమందలి యచ్చరల యిండ్లకుఁ బోవునురని వర్ణించుట కవిసంప్రదాయము), కోఁపులువోఁదురు=కోఁపుర ముగాఁబోవుదురు. నీదగు=నీసంబంధియగు, ధాటికిక=దాడిపెట్టుటకు, ఓడి=భయం పడి, ఉత్క...లెల్లక - ఉత్కలఁబోధ్రిదేశమందలి, క్షత్రియపాత్రులెల్లక = పాత్రనామధేయు లగురాజు లందఱును, కసుగందని=లేఁతతీకమునెడనియట్టి, (కసు వుచేతఁ గందని యని మతియొక యర్థము), మేనులక=శరీరములచేతను, నిలింపకా మినుల=దేవతాస్త్రీలయొక్క, వాడుక=పట్టణమునకు, కోఁపులువోఁదురు=కోఁపు రము లేఁగుదురు. తొంటిపెద్దలు=పూర్వపుఁబెద్దలు, బలసూదనువీఁటికిక=ఇంద్ర పట్టణ మగుస్వర్గమునకును, కొండవీఁటికిక=కొండవీఁడనుపట్టణమునకు, ఏనూత్రముక =ఎట్టినూత్రమును, పన్ని నారొ=కల్పించినవారో, చిత్రము=ఆశ్చర్యము.

తా. కృష్ణరాయనృపశేఖరా! నీవు దాడి విడలినప్పు డుత్కలదేశపు రాజులు భయపడి గతిచిట్లనిశరీరములతోడన దేవతాస్త్రీ లున్నపట్టణమునకుఁ గాఁపురములు వోయెదరు; స్వర్గమునకును, గొండవీటికినిఁ బూర్వపుఁబెద్ద లేమిసూత్రముఁ బన్ని రొకదా! ఇది చిత్ర మనఁగా లోకములో రణరంగమం దెదురించి శత్రుశరముల వలనిఱొమ్ములగాయములతోడిశరీరము లిచ్చట విడిచినవారికే వీరస్వర్గము గలుగుఁ గాక పిఱికితనంబునఁ బఱచినవారికి స్వర్గ సౌఖ్య మెట్లబ్బును? సశరీరస్వర్గ మెట్లు గల్గు నని శంక రాఁగా కృష్ణదేవరాయలదాడి విన్నమాత్రమునకే ఉత్కలదేశస్థు లగు రాజులు భూరి గఱచి గాయ పడని దేహముతోఁ గొండవీఁడు వదలి రాజమహేంద్ర వరమునకు సమీపమందలికిరాత్రస్త్రీలపల్లెకుఁ గాపులుగాఁ బోరు నని భావము. కసువు గఱచినవారిని గొట్టఁగూడ దని యుద్ధధర్మము. నిలింపశబ్దము. 'స్యా న్నిలిమ్పః కిరా తశ్చ' యనియు, 'నిలిమ్పా దేవశబరా' అనియు నున్న నిఘంటువులవలన దేవతార్థక మును, కిరాతార్థకము నవుటంజేసి యాశబ్దముమీఁదను బలసూదనువీఁడనుశబ్దము మీఁదను శ్లేషకలిగి యిట్టి యర్థము వచ్చునట్లు చమత్కరింపఁబడియెను. ఇట బల సూదనువీఁడనఁగా నమరారామ మని కొంద ఱందురు.

ఉ. కూరిమిఁ గృష్ణరాయనృపకుంజర చేరెఁ గళింగరాజ్య ల
క్ష్మీరమణీలలామ నిను ♦ మిన్నలు ముట్టినమోహనాలతో
గారణ మట్ల లక్ష్మి గసుఁగందనివేడుకఁ గృష్ణరాయనిం
జేరునకాక వావి సెడఁ ♦ జెందునె సోదరుఁ డైనరుద్రునిన్. 38

టీ. కృష్ణరాయనృపకుంజర=కృష్ణరాయభూపాలశ్రేష్ఠుఁడా! కళింగరాజ్య లక్ష్మీరమణీలలామ=కళింగదేశరాజ్యలక్ష్మియనెడుపాలఁతిమిన్న, కూరిమిక = ప్రేమ

చేతను, మిన్నులుముట్టిన=ఆకాశమంటిన, మోహనాలతోక=ఏనుఁగులతో
పతిగజపతిగనుక నని భావము. మోహనా లనఁగాఁ గోటయుం
సాధనము లని కొంద ఱంతురు. ఆపత్తున వానిఁ బెరికి తెచ్చినాఁ
మోహనాలతోక=మోహములతో, నిరుఁజేరెక=నిన్నుఁబొందెక,
అక్రమమునఁ జేసితివు, లక్ష్మి=శ్రీదేవి, కృష్ణరాయనిక=శ్రీకృష్ణదేవుని,
దని=వాడిపోవని, వేడుకక=ప్రీతిచేతను, చేరనకాక = పొందనేకాని, స
ఖైన=సహోదరుఁడగు, రుద్రునిక=రుద్రదేవుని, వావిసెడక=వరుస చెడిపోవునట్లు,
చెంపునె=చెంపునా, చెందదనుట.

తా. కృష్ణరాయా! కళింగరాజ్యలక్ష్మి యతఁ డేరిమిచేతను నిన్నే చేరును గాని
ప్రతాపరుద్రునిఁ జేరకపోయె నేల యనఁగా నాకళింగరాజ్యలక్ష్మి లక్ష్మి యనునామ
మును ఏహించుటంజేసి తెనుఁగు బ్రియుఁడగుకృష్ణనామము ఏహించినన్నే చేరును
గాని తనకు సోదరుఁడగురుద్రునినామము ఏహించినప్రతాపరుద్రునిఁ బొంద దని
భావము. లక్ష్మీదేవికి రుద్రదేవుఁడు సోదరుఁ డైట యాగమప్రసిద్ధము.

సీ. కచసక్తఫణికంచుకము మూళి వీరకే,
దారంపుఁబాగచందంబు నొందఁ
గలయ నంగమున మర్కటకీటకృతమైన,
మగ్గంబు నేత్రసంపద వహింప
ధ్వాంతగవ్వారశిలాతాడితాళికచిక్క,
ణాస్రపంకము చంద్రమై పొనంగఁ
దనుభృశశ్రాంతవేష్టనలగ్నబర్హ్మాబ,
ర్హంబు మువ్వన్నెచుంగై చెలంగ
తే. నిద్ర మేల్కాంచి సెలయేట నీడఁ గాంచి
గోపవేషంబు సెడి తొంటిభూపవేష
మగుట యవ్వనమహిమఁగా నలికి యచటు
విడుచు గజరాజు నీధాటి వింధ్యవాటి. 39

టీ. కచ=జుట్టునందు, సక్త=తగులుకొన్న, ఫణికంచుకము=పాఁపకుబుసము,
మూళిక = శిరస్సునందు, వీరకేదారపు = వీరకేదారమనియెడిపేరుగల, సాగ =
ఉష్ణీషముయొక్క, చందంబుక=రీతిని, ఒందక = పొందఁగా, కలయక = కలి
యునట్లు, (అంతటనునుట), అంగమునక=శరీరమునందు, మర్కటకీట=పాలెపురుగు

ఆముక్తమాల్యద, సవ్యాఖ్యానము

'భూతాస్త్రీతస్తువాయోర్ణనాభమర్కటకోస్సమాః', కృత=చేయఁబడిన, రచన, క్షేత్ర...పదక్-క్షేత్ర=వలిపెంపువలువయొక్క, సంపదక=పదక=తాల్పగాను, ని.'స్యాజ్జటాంశుకయోశ్చైత్రమ్', ధ్వాంత... గవ్వార = చీఁకటిగుహయందలి, శిలా = తాతిచేతను, తాడిత = డిన, ఆళిక=నొసటియందలి, ని. 'లలాటమళికంగోధిః', చిక్కణ=చట్టమ గ్రస=రక్తముయొక్క, పంకము=బురద, చంద్రమై=చెందిరమై, (సిందూర పై ఘట), పాసంగక=ఒప్పుచుండఁగా, తను...ర్వాంబు-తను=శరీరముయొక్క, భృశ=అధికమగు, క్లాంత = బడలికచేతనైన, వేష్టన = పొర్లాడుటచేతను, లగ్న= కఱచుకొన్న, బర్హిబర్హాంబు=నెమ్మిపురి, మువ్వన్నెచుంగై = మూఁడువర్ణము లనఁగా నీలరక్త పీతవర్ణములుగల యుత్తరీయపుఁజెఱఁగై, చెలంగక=ప్రకాశించుచుండఁగా, నిద్రమేల్కాంచి=నిద్దురమేల్కని, సెలయేటక=కొండవాఁకయందు, నీడఁగాంచి= నీడఁజూచుకొని, గోపవేషంబు=తాను ధరించిన గొల్లనివేషము, చెడి = పోయి, పొంటి=పూర్వము దనకున్న, భూపవేషము=రాజవేషము, అగుట = సంభవించుట, అవ్వనమహిమఁగాక=ఆవనసంబంధియయిన మహిమచేతనుగాని, (శంకించియనుట), అలికి = భయపడి, గజరాజు = గజపతి, నీధాటిక = నీదాడిచేతను, వింధ్యవాటిక=వింధ్యపర్వతప్రాంతమందు, ఆచటు=తానున్నయాప్రదేశమును, విడుచుక= పడలును.

తా. నీవు దాడి వెడలినప్పుడు గజపతి భయపడి కళింగదేశము విడిచి వింధ్య పర్వతమునకు ఎలస పోయి యచ్చట బసులఁ గాచువానియుపాయముతో నొకయరణ్య ములోనిచీఁకటిగుహలోఁ బ్రవేశించి ఎడివడిగాఁ బోవుచుండ నాగుహలో నున్న యొక్కతాయి నొసలు దాఁకె. దానివలనఁ గ్రొత్తసెత్తు లొలికి పేరుకొనియెను. తత్ప్రదేశంబుననే యాయాసముచేత నిమురించి మేలుకొని యాసమీపమందుఁ బ్రవ హించెడు సెలయేటినీటిలో నీడఁ జూచుకొని తాను నిద్రవోవుచుండఁగా నాగుహలో నుండెడుపాపకుబుసము జుట్టునకుఁ గఱచుకొనెను గావున నది యతఁడు గానక భయభ్రాంతిచేత నుష్ణీష మునియును, తాను నిద్రించునప్పుడు తద్గుహలో నొక్కసారె ప్రుక్కు తనమీఁద మగ్గంపు నేతఁ నేయుఁగా నది రవపెల్లా యనియును, మున్ను చెప్పఁ బడిననొసటిగాయము సింహారపుఁదిలక మనియును, ఆగుహలోఁ దాను మిక్కిలి బడలిక చేతఁ బొర్లాడుటంజేసి చెమర్చి యున్నతనశరీర మెల్ల నంటికొన్న నెమలిపింఛము చిత్రవస్త్ర మనియును, భ్రిమాత్మకజ్ఞానమును బొంది తాను గుహలోఁ బ్రవేశించు నప్పుడు వహించి యున్న గోపాలవేషము రూపుచెడి తొల్లిటిభూపాలవేషము వచ్చెనే యిది యీవనమాహాత్మ్యముచేఁ గాఁబోలు ననియు వగచి యావేషముతో నచ్చట నివసించుటకు నీవలనిభయముచే నిచ్చ లంపక యావలఁ గదలు నని భావము.

చ. అభి*రతిఁ గృష్ణరాయ విజయాంకము లీవు లిఖించి తాళస
న్నిభముగఁ బొట్టునూరికడ నిల్పినకంబము సింహభూధర
ప్రభుతిరునాళ్లకుం డిగుసుఁరప్రకరంబు కళింగమేదినీ
విభునపకీర్తికజ్జలము వేమఱుఁ బెట్టి పఠించు నిచ్చలున్. 40

టీ. కృష్ణరాయ=కృష్ణదేవరాయా, విజయాంకములు - విజయ = జయించుట యొక్క, అంకములు = రేఖలు, ఈవు=నీవు, లిఖించి = వ్రాసి, పొట్టునూరికడ=పొట్నూరిసమీపమునందు, తాళసన్నిభముగఁ=త్రాటిచెట్టుపొడవునకు సమానమగునట్లు, నిల్పిన=నాటించిన, కంబము = స్తంభము, సింహ...భృకుఁ - సింహభూధర ప్రభు = సింహాచలస్వామియొక్క, తిరునాళ్లకుఁ = బ్రహ్మోత్సవమునకు, డిగు=దిగివచ్చెడు, సురప్రకరంబు=దేవసమూహము, కళింగమేదినీవిభు=కళింగదేశాధీశ్వరుండగుగజపతియొక్క, అపకీర్తి=అపయశస్సనెడు, కజ్జలము=కాటుకనీరు, వేమఱుఁ=పలుమాఱును, పెట్టి=కప్పువేసి, నిచ్చలుఁ=నిత్యమును, అభిరతిఁ = ఆసక్తిచేతను, పఠించుఁ=చదువును.

తా. నీవు విజయాక్షరమును వ్రాయించి పొట్నూరియొద్ద నాటించినజయస్తంభమునందలియక్షరములు లెస్సగా నగపడమిం జేసి గజపతియపకీర్తి యనెడునల్లని కప్పువేసి దేవతలు సింహాచలస్వామితిరునాళ్లకు వచ్చినప్పు డెల్లమిక్కిలి యాసక్తిచేఁ జదువుదురని భావము. (తాటియాకులమీఁద వ్రాయఁబడిన యక్షరములు స్పష్టముగా నగపడనివో నల్లని రంగుపూసి చదువుచుండుట ప్రసిద్ధము.)

సీ. సనకాదివిజమస్కరిఫాలగోపిచం,
దనపుండ్రవల్లిక ల్నాకి నాకి
సెలసి హాహాహూహూవులదండియలతంత్రి,
ద్రవ్వ సింగిణులుగాఁ దివిచి తివిచి
సప్తర్షికృతవియజ్ఞురవాలుకాలింగ,
సమితి ముచ్చెలకాళ్లఁ జమరి చమరి
రంభాప్రధానాప్సరఃపృథూరోజకుం,
భంబు లెచ్చటఁ గన్నఁ బట్టి పట్టి
తే. తిరుగు హరిపురసురతరుసురల మరగి
బహుళహళహళిభరితకల్బరిగనగర

* నుతి.

సగరపురవరపరిబృఢ్ఢజవనయవన
పృతన భవదసి ననిఁ దెగి ఁ కృష్ణరాయ. 41

టీ. కృష్ణరాయ=కృష్ణదేవరాయా! బహు...తన-బహుళ = దట్టమైన, హాళి హాళి=హాలాహలిచేతను, భరిత=నింపఁబడిన, కల్బరిగనగర-కల్బరిగపట్టణముయొక్క-యు, సగరపురవర-సగర=సగరునియొక్క-, పురవర=పట్టణశ్రేష్ఠ మగు నయోధ్య యొక్క-యు, పరిబృఢ్ఢ=దొరలయిన, జవన=వేగముగల, యవన=తురకలయొక్క-, పృతన=సైన్యము, ఆనిక=యుద్ధమునందు, భవదసిక-భవత్=నీయొక్క-, ఆసిక=ఖడ్గము చేతను, తెగిఁ=ఖండింపఁబడి మృతినొంది, హరి...రలక - హరి=దేవేంద్రుని యొక్క-, పుర=పట్టణమగు స్వర్గమందలి, సురతరు=కల్పవృక్షములయందలి, సుర లక=మద్యములను, మరగి=ఆలవాటు చేసికొని, సన...వల్లికల్ - సనకాది=సనక సనందనాదులను, దివిజమస్కరి=దేవముునులయొక్క-, ని.ఁ భిక్షుఃపరివ్రా ట్కర్మస్థి పారాశర్యపి మస్కరీ', ఫాల=లలాటములయందలి, గోపిచందన=మృద్విశేషముయొ క్క-, పుండ్రవల్లికల్=తీఁగెలవంటి యూర్ధ్వపుండ్రములను, నాకినాకి=మాటిమాటి కిని నాలుకలతోనాకివైచి, హాహా...తంత్రీ - హాహాహూహువుల=హాహాహూహువు లసెడుదేవగాయకులయొక్క-, దండియల=వీణలయొక్క-, తంత్రీ=తంతువులు, త్రెవ్వెక=తెగిపోవునట్లు, సెలసి=గుంజుకొని, సింగిణులుగాక=ధనుస్సులగునట్లు, లీవిచి తివిచి=ఆకర్షించి యాకర్షించి, సప్త...సమితిక - సప్తర్షి = సప్తమహర్షులచేతను, కృత=చేయఁబడిన, వియజ్జార=ఆకాశగంగయందలి, వాలుకాలింగ=సైకతలింగముల యొక్క-, సమితిక=సమూహమును, ముచ్చెలకొల్లిక=ముచ్చెలుదొడిగియున్న కొల్ల చేతను, చమరిచమరి=తొచితొచి, రంభా...భంబుల్ - రంభాప్రధాన=రంభ మొదలు గాఁగల, అప్సరఃఅచ్చరలయొక్క-, పృథు=పెద్దవియగు, ఊరోజకుంభంబులు= కుండలవంటి స్తనములను, ఎచ్చుటఁగిన్నక=ఎక్కడఁజూచినను, పట్టిపట్టి=పట్టుకొని పట్టుకొని, తిరుగుక=సంచరించును.

తా. కృష్ణరాయా! అధికకోలాహలధ్వని గలకల్బరిగపట్టణముయొక్కయు, నయోధ్యయొక్కయు నాగు లగుతురకలసేనాజనులు యుద్ధమునందు నీఖడ్గప్రహారము చేత మృతులై స్వర్గమందఁ జేరియును దొల్లి వారు భూమిపై నున్నప్పటివలెనే య చ్చటను గల్పవృక్షపుద్యములు పానము సేయుచును దేవముునులగోపిచందనపుండ్ర ముల నాకుచును మొఱుఁగుదనముచేత గంధస్వలవీణలు దాము లాగికొని విడ్డులుంచి నట్లు వించుచును, సప్తమహాముును లాకాశగంగాతీరములఁ జేయుచున్న సైకతలింగ ముల రూపుమాపుచును, రంభ మొదలగునచ్చరలగబ్బిగుబ్బలఁ బట్టి నలుపుమును బూర్వ ప్రకృతివాసన ఎవలకి తొలగుచున్నా రని భావము.

మ. అలుక న్ఘోటకధట్టికాఖురపుటీహల్య న్గురాసానిపు
చ్చలు వోఁ దున్ని చలచ్చమూగజమదాసారప్లుతి న్నీర్తిపు
ప్పలసస్యం బిడి యేకధాటి భళిరా కట్టించి తౌ దృష్టి కే
దులఖా నోగ్రకపాల మర్ఘపహరిద్భూజాంగలశ్రేణికన్. 42

టీ. అలుకన్=కోపముచేతను, ఘోట...హల్యన్ - ఘోటక=గుఱ్ఱములయొక్క, ధట్టికా=దండుయొక్క, ఖురపుటీ=దొప్పలవంటిగిట్టలనియెడు, హల్య=నాగళ్లగుంపుచేతను, కురా...చ్చలు - కురాసాని=కురాసానిదేశస్థు లగుమ్లేచ్ఛులనియెడు; పుచ్చలు=పుచ్చచెట్లు, (కురాసానిపుచ్చ లనఁగాఁ దురకల కభీష్టము లైనయా దేశపుపుచ్చచెట్లనియును జెప్పనచ్చును), పోఁదున్ని=చెడఁదున్ని, చల...ప్లుతిన్-చలత్=నడుచుచున్న, చమూ=సేనయందలి, గజ=యేనుంగులయొక్క, మదాసార=మదధారాసంపాతమనియెడుధారానిర్ఘుముచేత, ప్లుతిన్=తడుపుటచేత నయినపదనుచేతను, కీర్తి...స్యంబు - కీర్తి=యశస్సనియెడు, పుష్క-ల=సమృద్ధమగు, సస్యంబున్=పైరును, ఇడి=ఊనిచి, ఏకధాటిన్-ఏక=ముఖ్యమగు, ధాటిన్=దాడిచేతను, దృష్టికిన్=వెఱబొమ్మలొఱపు, ఏను...లమున్ - ఏనులఖానన = ఏనులఖానుఁడను మ్లేచ్ఛునియొక్క, ఉగ్ర=భయంకరమగు, కపాలమున్=పుఱికపు, అర్ఘ...ణిన్-అర్ఘప=కుబేరునియొక్క, హరిత్=దిక్కుయొక్క, భూ=భూమియందలి, జాంగల=మెట్టచేలయొక్క, శ్రేణిన్=పఙ్క్తియందు, కట్టించితౌ=కట్టించితివి, భళిరా=ఆశ్చర్యము.

తా. కృష్ణదేవరాయా! నీవు ఉత్తరదేశమందు గుఱ్ఱపు దండుతో వచ్చి కురాసాను లనుమ్లేచ్ఛుల నశింపఁజేసి యచ్చట నీకీర్తి నిల్పి యేనులఖానుఁ డనుమ్లేచ్ఛునితల నతికిఁ బ్రబలఁ గట్టించితివి గావున నది యాదేశమందలి మొదలనేయఁబడిన నీకీర్తి యనెడుపైరుగల మెట్టచేలకు దృష్టిపరిహారార్థముగా నెత్తించిన తలపుటీయ వలె నుండెను; ఏమాశ్చర్యము!

చ. సుమతిపునఃపునారచిత శోడశదానపరంపరావసం
తముల ననంతవిత్తము ననంత ననంతమహాగ్రహారభూం
దమును నొసంగుని న్నొఱసి తా రెన రాక కదా నిలింపభూ
జములు వహించు దుర్యశము షట్పదకోకిలకేతవంబునన్. 43

టీ. సుమ...ములన్ - సుమతి=మంచిమనస్సుచేతను, పునఃపునఃమాటిమాటికిని, రచిత=చేయఁబడిన, షోడశదాన=పదియాఱుదానములయొక్క, పరంపరా=సమూహమనియెడు, వసంతములన్-వసంత కోలములయందు, అనం...ముల్-అనంత=పారములేని, విత్తమున్=ధనమును, అనంతన్=భూమిని, అనంత...దమును-అనంత=

నశింపని, మహత్=గొప్పలను, అగ్రహార=విప్రవృత్తులయొక్క, బృందమును సమూహమును, ఒసంగు=ఇచ్చునట్టి, నిన్ను, ఒఱసి=కలహించి, తారు=తామ, ఎనరాక కదా=సరిరాకకదా, (అది హేతువుగా ననుట), నిలింపభూజములు = కల్పవృక్షములు, షట్ప...బునక్ - షట్పద = తుమ్మెదలనియెడు, కోకిల = కోయిలలనియెడు, కైతవంబునన్ = నెపముచేతను, దుర్యశమున్ = అపకీర్తిని, వహించున్ = మోయుచుండును.

తా. కృష్ణదేవరాయలు సేయుషోడశదానపద్ధ్యు యనువసంతకాలములయందు మిక్కిలి ద్రవ్యమును బుడమియు మహాగ్రహారము లాసంగడగా వసంతకాలములయందు దాతృత్వమును వహించెదు కల్పవృక్షము లంతము లేనివిత్తాను లియ్యలేక తుమ్మెదలు కోయిలలు అనుమిషచేతను గుప్పిర్తి వహించెను. వృక్షములయిచి శాఖాంతములు లతాంతములు మొదలయినవి కావున ననంతములుగా నియ్యంజాల వనియును వసంతకాలములయందఁ దుమ్మెదలు గోయిలలు వృక్షములమీఁదఁ జేరి యుండుట స్వభావసిద్ధం బగుటంజేసి యవి యపయశస్సూచకంబులై యున్న వనియు భావము.

తే. ప్రబలరాజాధిరాజవీరప్రతాప
రాజపరమేశ్వరార్థదుర్గానలేశ
సాహితీసమరాంగణసార్వభౌమ
కృష్ణరాయేంద్ర కృతి వినిర్మింపు మనిరి. 44

టీ. ప్రబలరాజాధిరాజవీరప్రతాప, రాజపరమేశ్వరార్థదుర్గానలేశ, (ఇవి బిరుదాంకములు), సాహితీసమరాంగణసార్వభౌమ - సాహితీ=సాహిత్యమందును, సమరాంగణ=యుద్ధరంగమందును, సార్వభౌమ=చక్రవర్తివైన, కృష్ణరాయేంద్ర=కృష్ణరాయ భూపాలా, కృతి=ప్రబంధమును, వినిర్మింపుమనిరి=రచింపుమని చెప్పిరి.

తా. సులభము.

వ. అని విన్నవించినఁ బ్రహృష్టాంతరంగుండ నై. 45

టీ. అని=ఈవిధంబున, విన్నవించిన = మనవిచేయఁగా, (మహాప్రభు వనుటం జేసి పండితులును విన్నవించి రనుట), ప్రహృ...డనై - ప్రహృష్ట=సంతసించిన, అంతరంగుండనై=మనస్సు గలవాఁడనై యని ముందటి కన్వయము.

షష్ట్యంతములు.

క. అంభోధికన్యకాకుచ, కుంభోద్భితఘృణమసృణగురవక్షునకుక్
జంభారిముఖాధ్యక్షున, కంభోజాక్షునకు సామిహార్యక్షునకుక్. 46

టీ. ఆంభోధి...నకుఁ - ఆంభోధి=సముద్రునికి, కన్యకా=పుత్త్రికయగులక్ష్మి యొక్క, కుచకుంభ = కలశములవంటి కుచములయందు, ఉద్భిత = పూయఁబడిన, ఘుసృణ=కుంకుమము చేత, మసృణ=స్నిగ్ధమగు, గురు=విశాలమగు, వక్షునకుఁ=వక్షస్థలముగలవానికిని, జంభారి...నకుఁ-జంభారి=దేవేంద్రుఁడే, ముఖ=మొదలగువారికి, అధ్యక్షునకుఁ=నాఘుఁడగువానికిని, ఆంభోజాక్షునకుఁ - ఆంభోజ=కమలముల వంటి, అక్షునకు=నేత్రములుగలవానికి, సామిహార్యక్షునకుఁ - సామి = అర్ధభాగము, హార్యక్షునకుఁ=సింహమగువానికి, 'సామిత్వర్ధే' యనియమరము (నరసింహాకృతి కలిగినవాఁడనుట).

తా. సులభము.

క. మర్దిత కాళీయఫణికిఁ గ, పర్దభృదజబింబితాచ్ఛపదనఖఘృణికిఁ
దోర్దండశార్ఙ్గకిణి కఘు, కర్దమదినమణికి దనుజకరివరసృణికిఁ. 47

టీ. మర్ది...ణికిఁ-మర్దిత=మర్దింపఁబడిన, కాళీయ=కాళీయుఁడను పేరుగల, ఫణికి=సర్పమునకలవానికి, (కాళీయుఁడను నాగేంద్రునిశిరస్సుమీఁదఁగృష్ణుఁడుతాండవమునసలిపెననుట), కపర్ద...ణికిఁ - కపర్ద = జటాజూటమును, భృత్ = భరించిన శివునిచేతను, అజ = బ్రహ్మదేవునిచేతను, బింబిత = ప్రతిఫలింపఁబడిన, అచ్ఛ = పరిశుద్ధములగు, పద=పాదములయొక్క, నఖ=గోళ్లయొక్క, ఘృణికిఁ = కాంతులుగలవానికి, (పంచాస్యచతురాస్యులువిష్ణునిపాదములకు నమస్కరింతురనుట), దోర్దండ...ణికిఁ-దోర్దండ=బండమువంటి భుజమందలి, శార్ఙ్గ=శార్ఙ్గమను పేరుగల ధనస్సుయొక్క, కిణికిఁ=కాయలుగలవానికి (శార్ఙ్గకోదండమునొఅయుటవలనఁ గాయలు గాచినబాహువు గలవాఁడనుట), అఘు...నుణికిఁ-అఘు=పాపములనెడు, కర్దమ=బురదకు, దినమణికిఁ=సూర్యుఁడగువానికి, (అనఁగాసూర్యుఁడు బురదనెండించినట్లు పాపముల శోషింపఁ జేయువానికనుట), దనుజ...సృణికిఁ-దనుజ=రక్కసులనియెడు, కరివర=గజశ్రేష్ఠములకు, సృణికిఁ=అంకుశమగువానికిని.

తా. సులభము.

క. గుహపుష్కరిణీతటఘన,గహనగుహాఖేటవంచకపులిందునకుఁ[న్.
ద్రుహిణాండతుందునకయా, వహదీక్షాపాంగకరుణావాన్వ్యందునకు

టీ. గుహ...నకుఁ - గుహపుష్కరిణీ = కుమారపుష్కరిణియొక్క, తట=దరియందు, ఘన=దట్టమగు, గహనగుహా=గుహవంటివనమందు, ఆఖేట=వేటయందు, వంచకపులిందునకుఁ=మాయచేఁదువాఁడగువానికిని, ద్రుహి...నకుఁ-ద్రుహిణాండ=బ్రహ్మాండములు, తుందునకు = కడుపునందుగలవానికి, ఆయా...నకుఁ-ఆయ=శుభములను, ఆవహ=ఆహింపఁజేసెడు, దీర్ఘ=వాలికలను, అపాంగ=కడ

గన్నులయందు, కరుణావాఁ=దయారసముయొక్క, స్యందనకుఁ=జాఱుటగలవాని కిని, (నేత్రాంతములయందుఁ గరుణారసము దొరఁగుచున్నదనుట).

తా. సులభము.

క. బంధురరథాంగధారా, గంధవహాహ్వప్రజ్వలచ్ఛిఖాపటలపున
స్సంధుక్షణహృతరాహుప, లాంధోస్పృక్స్రుతికి వేంకటాచలపతికిఁ.

టీ. బంధుర...తికిఁ - బంధుర = ఘనమైన, రథాంగ = చక్రముయొక్క, ధారా=అంచుయొక్క, గంధవహాహ్వప్ర=వాయుసఖుఁడగునగ్నిహోత్రముయొక్క, జ్వలత్=మండుచున్న, శిఖా=జ్వాలలయొక్క, పటల=సమూహముయొక్క, పునస్సంధుక్షణ=పునస్సంధానకర్తయందు, హృత=ఆజ్యమైన, రాహు=రాహువనెడు, పలాంధః - పల=మాంసమే, అంధః=ఆశనముగాఁ గలరాక్షసునియొక్క, అస్పృక్=రక్తముయొక్క, స్రుతికిఁ=స్రావముగల, వేంకటాచలపతికిఁ = వేంకటాచలరమణునకు, ఈవేంకటాచలపతికిని విశేష్యమునకుఁ బూర్వోక్తములగు షడ్వ్యంతశబ్దములు విశేషణములు.

తా. సుదర్శన చక్ర ధారాగ్నియందు రాక్షసులను హోమము చేయుట కాయగ్నియొక్క పునస్సంధాన కర్తమునందు రాహువు యొక్క కండ రక్త స్రావ మాజ్యమై యుండెను.

కథా ప్రారంభము.

వ. నా విన్నవింపం బూను నాముక్తమాల్యదామహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన. 50

టీ. నావిన్న...నకుఁ - నావిన్నవింపంబూను=నేనురచించి మీరు విన్నవించుకొనఁదలఁచిన, ఆముక్త...నకుఁ - ఆముక్త = ఆసుభద్రవిఁచివిడువఁబడిన, మాల్య=వియలసరాలను, దా=ఇచ్చినవాఁడికుడుక్తనాంచారను నామె కథ కలిగిన యీ ప్రబంధమునకు, కథాక్రమంబు, ఎట్టిదనినఁ=ఎటునంటిదనఁగా.

తా. సులభము.

మ. లలితోద్యానపరంపరాపికశుకాలాపప్రతిధ్వానము
*ల్వలభీనీలహరిన్మణీపికశుకస్వానభ్రమం బూన్ప మి
న్నులతో రాయసువర్ణసౌధముల నెం దుంజూడఁ జెన్నొంది శ్రీ
విలుబుత్తూరు సెలంగుఁ బాండ్య నగరోర్వీరత్నసీమంతమై. 51

* బలభీనీల.

గలఁచు నేవీటసిం॥హళగజంబులగాలి,
చైత్ర వేళ నుద్గ॥శాగజంబుఁ
దాల్తు రేవీటిప్రా॥క్తనభూపనిర్మాల్య,
మరకతంబులు పెఱు॥ధరణిపతులు
తే. కపివర నియు॥క్తగిరినదృ॥గ్గహననిలయ
గాత్రగాహితకనకము॥క్తాకవాట
గోపురావేదితో॥చ్చతాఁ॥క్షోభ్యవప్ర
దనరు దక్షిణమధుర సాం॥ద్రప్రమధుర. 3

టీ. ఏవీటి...ర - ఏవీటి=ఏపట్టణమందు, సతుల = స్త్రీలయొక్క, పాలిం ట్లపై = స్తనములమీఁది, గంబూర=(అలఁదిన) కస్తూరము, నవ...చు - నవ=నూతన ములైన, హారముల = ముక్తాహారములయొక్క, చిప్పకవుఁచు = శుక్తికుగర్భంధమును, మాన్పుక=పోఁగొట్టుచున్నదో (అనఁగా ముత్యపుచిప్పలుత్పత్తి యయ్యెడి తామ్రపర్ణినదికి సమీపమునుండువాయగాన నప్పటికప్పుడు తెచ్చినకాఁచు వదలని ముత్యాల హారములు ధరింపుచున్నారని భావము), ఏవీటక, మలయజంబు=శ్రీగంధనృత్తములు, తోలుచెక్కఁ దులిచి = మొదటిచెక్కఁదీసి, మేడలకిడ్డక = మేడలకుఁ బెట్టఁగా, మిగులు=మిగిలినవి, భూములకుదిగ్గు=భూములకు దిగిపెచ్చునో (అనఁగా నాపట్టణమందలి మేడలన్నియు నుత్తమ శ్రీగంధములచేఁ గట్టఁబడియున్నవనుట), ఏవీటక,సింహళగజంబులగాలి=సింహళద్వీపమునందుఁ బుట్టినయేనుఁగులయొక్కవాయువు, చైత్రవేళక = వసంతకాలములయందు, ఉద్గ...బుక=ఉత్తరపుదిక్కునందున్న యేనుఁగును, కలఁచుక=చెదరఁజేయునో, (అనఁగా నాపట్టణమందలి గజంబులు సింహళద్వీపంబునఁ బుట్టినవౌటంజేసి సింహళద్వీపవాసనంటవాసనగలవియనుట),ఏవీటి... లు - ఏవీటి, ప్రాక్తన-పూర్వికులను, భూప=రాజులయొక్క, నిర్మాల్య = ధరించి కడవేసిన, మరకతంబులు=పచ్చలను, పెఱుధరణిపతులు=ఇతరరాజులు, తాల్తురు=ధరియించుచుందురుగో (అనఁగా నుత్తమగజేంబుల కొపట్టణమునికిపట్టుగా నుండెననుట), కపి...ప్ర - కపివర=సుగ్రీవునిచే, నియుక్త=నియోగింపఁబడినట్టి, గిరి=పర్వతములతో, సదృక్=సరిపోలునట్టి, గహననిలయ=కపులయొక్క, గాత్ర = శరీరములచేత, గాహిత=ప్రవేశింపఁబడిన, కనకముక్తాకవాట=స్వర్ణయుక్తమైన ముత్యాలతలుపులు గల, గోపుర = పురద్వారముల చేత, ఆవేదిత=తెలియఁజేయఁబడిన, ఉచ్చత=పొడవుచేత, ఆక్షోభ్య=క్షోభపుచ్చనశక్యంకాని, ప్ర=కోటగలట్టియు (అనఁగా సుగ్రీవుఁడు సీతాన్వేషణార్థముగ హనుమదాదులను దక్షిణపుదిక్కునకు నంపుచుఁ దొలుత వీరు దెలిసినవాఁడనగనుక నాయాదిక్కులఁగల తావులఁ దెల్పుచును, శ్లో. ఁము

క్తా కవాటం పాండ్యానాం తత్రద్రక్ష్యథ వానరాః' అని పల్కరించిన తెఱంగున నా వానరులు కొండలంతలేసి తమశరీరములతో నాపట్టణము వాకిళ్లలోఁ జొచ్చిరనుట వలన నావాకిళ్ల కత్యున్నతత్వమును గోటకు నత్యోచ్యత్వమును దెలిపినట్లాయెను). సాంద్ర=దట్టములైన, ద్రు=వృక్షముల చేతను, మధుర = మనోహరమైనట్టి, దక్షిణ మధుర=మధురాపట్టణము, తనరుఁ=ఒప్పును. దక్షిణమధుర యనుటవలన నుత్తర మునఁగూడ నొకమధుర యున్న దని తెలియుచున్నది.

క. శమనరిపుత్రిపురభిదో, ద్యమవద్దోర్వర్జ్యవలయితస్వర్ణ గిరి
భ్రమదంబై కాంచనవ, ప్రముదీప్రం బగుచు నప్పురంబున నొప్పున్.

టీ. శమన...బై-శమనరిపు=శివునియొక్క, త్రిపురభిదా=త్రిపురములను భేదించుట యనియెడు, ఉద్యమవత్=ఉద్యోగముగల, దోః=భుజమువలన, వర్జ్య=విడువఁదగినట్టియు, వలయిత=వలయముగాఁజేయఁబడిన, స్వర్ణగిరి=మేరుపర్వతమనియెడు, భ్రమదంబై=భ్రాంతినిచ్చునదియై, కాంచనప్రము=బంగారుకోట, దీప్రంబగుచున్=ప్రకాశమగుచు, అప్పురంబునన్=ఆమధురాపట్టణమందు, ఒప్పున్=తగియుండును.

తా. త్రిపురములఁ గెలిచి యీశ్వరుఁడు కడవేసిన మేరుగిరి గను స్వనునటుల నామధురాపట్టణపుబంగారుకోట వలయాకార మై యుండే ననుట.

తే. సారిదిఁ గనుపట్టి హేమరశ్మిలు సెలంగఁ
బొడవుకతమున సూక్ష్మమై పొల్చుఁ జూడఁ
బట్టణము కోటకొమ్మలపంక్తి గగన
మండలశ్రీకి సంపంగిదండవోలె. 5

టీ. పట్టణముకోటకొమ్మలపంక్తి, సారిదిన్=బాగుగాను, హేమరశ్మిలు=సువర్ణప్రభలు, కనుపట్టి=కానుపించి, చెలంగన్=విజృంభింపఁగా, పొడవుకతమునన్=కోటపొడవైనందున, సూక్ష్మమై=కొమ్మలచాలకొంచెముగా నున్నదియై, చూడన్=చూడఁగా, గగనమండలశ్రీకిన్=ఆకాశలక్ష్మికి, సంపంగిదండవోలెన్=సంపంగిదండవలెనే, పొల్చున్=ప్రకాశించును.

తా. మధురాపట్టణపు కోట మిగులఁ బొడవైనందున నతి సూక్ష్మముగఁ గనుపడుచున్నదై సువర్ణ కాంతులు విజృంభించువేళఁ జూడఁగా గోటకొమ్మలపంక్తి యాకాశలక్ష్మి ధరించిన సంపంగిదండవలెఁ బ్రకాశించెనను.

మ. పరిఖం దత్పురకామినీజనము లంభఃకేళిసల్పంగఁ ద
ద్గురువక్షోరుహాలిప్తనంకుమదకస్తూరీమిళచ్ఛం నా

గురుతంకంబుల సౌరభంబులఁ జుమీ ♦ కుంభీనసావాసని
ర్జరకల్లోలిని కందు భోగవతి నాఁ ♦ జన్నంజ్ఞ గల్గె న్దగన్. 6

టీ. పరిఖ=ఆగడ్తలో, తత్పురకామినీజనములు=అమధురాపురస్త్రీలు, ఆంభస కేళి=జలక్రీడ, సల్పంగన్=చేయఁగా, తద్గురు...లక=చుమీ-తత్=ఆస్త్రీలయొక్క, గురు=గొప్పలైన, పయోరుహ=స్తనములయందు, లిప్త=పూయఁబడిన, సంకుమద=జవ్వాదితోడను, కస్తూరీ=కస్తూరితోడను, మిళత్=కూడుకొనియున్న, చందన=శ్రీగంధముయొక్క-యు, అగరు=అగరుగంధముయొక్క-యు, పంకంబులక్=బురదలయొక్క, సౌరభంబులఁజుమీ = వాసనలచేతనే, కుంభీనసా...కిన్ - కుంభీనస=సర్పములకు, ఆవాస=ఉనికిపట్టగునాగలోకమందన్న, నిర్జరకల్లోలినికిన్=దేవగంగకు, అందున్=ఆపాతాళలోకమందు, భోగవతి నాక్=భోగవతియనఁగా, చెక్=ఒప్పునట్టి, సంజ్ఞ=అన్వర్థనామము, తగన్=తగునటుల, కల్గెన్=కలిగెను. శ్లో. 'నదీ నగర్యో ర్నాగానాం భోగవతీ' యని యమరుఁడు.

తా. అమధురాపురస్త్రీలు కుచకుంభములకు నలఁదినపరిమళములు పాతాళమునకు వ్యాపించి యున్నయగడ్తనీళ్లే జలక్రీడలాడుతరియందు నిండింపఁబడినదిగాన నాగంధానుభవముగల నాగలోకమందలి గంగకు నక్కారణంబునంజేసి భోగవతి యనునామము గల్గెననుట. ఇచట నిరుక్త్యలంకారము 'శ్లో నిరుక్తిర్యోగతో నామ్నామన్యార్థత్వ ప్రకల్పనమ్' అని లక్షణము.

తే. క్రాడ్రవేయులు భూమియుఁ ♦ గైకొనంగ
నురగలోకంబు వెడలి తత్పరిఖనీట
నెగసి తోడనె క్రుంకుదు ♦ ర్నిలువ లేక
తత్తటాబద్ధగారుత్మతములకులికి. 7

టీ. క్రాడ్రవేయులు=సర్పములు, భూమియున్=ధరిత్రియును, కైకొనంగన్=ఆక్రమించుటకు, ఉరగలోకంబు=పాతాళలోకంబు, వెడలి=వెల్లి, తత్పరిఖనీటన్-తత్=ఆపురమయొక్క, పరిఖనీటన్ - ఆగడ్తనీటను, నెగసి = లంఘించి, తత్తటా...లకు - తత్తట = అపరిఖదరులయందు, ఆబద్ధ = ఆంతటంజెక్కఁబడిన, గారుత్మతములకు = గరుడపచ్చలకు, ఉలికి=భయపడి, తోడనె=వెంటనే, నిలువ లేక=ఉండఁజాలక, క్రుంకుదు = మునుఁగుచుఁ (నెగసి యమునోట నీటిలోనుండి భీముండు నెగయుదెంచె నని భారతప్రయోగమును హాలాదిగాఁగలదు).

తా. సర్పములు భూమినిఁగూడ నాక్రమించుటకై నాగలోకమునుండలి యాయగడ్తనీట నెగసివచ్చి యుండఁ గట్టఁబడియున్న గరుడపచ్చలకు వెఱచి నిలువఁ

జాలక వెంటనే మునుంగు ననఁగాఁ బాతాళమువఱకు నాయగడ్డ వ్యాపించియున్న దనియు, సర్పములు గరుడున కాహారముగానఁ దన్మణిదర్శనమాత్రజన్యభయముచే వెఱచినవనియు, పతిభములుగూడ రత్నఖచితమై యున్నవనియును తాత్పర్యము.

తే. తరుణశైవాలజలజపత్త్రములు వొదువ
మరకతచ్ఛాయ బొల్చుఁ దత్పరిఖజలము
కోట బంగరు సేయుటకొఱకు మున్ను
బ్రహ్మ పిడిచినమందాకుపస రనంగ. 8

టీ. తరుణ...ములు – తరుణశైవాల = లేతనాఁచుతీఁగలును, జలజపత్త్రములు=తామరాకులును, పొదువఱ్ = క్రమ్మికొనఁగా, మరకతచ్ఛాయ్ = పచ్చరాలవన్నెచేత, తత్పరిఖజలము=ఆయగడ్డనీళ్లు, మున్ను=ఆపురనిర్మాణకాలమునందు, కోటఱ్ = ప్రాకారమును, బంగరు సేయుటకొఱకు = కనకమయముగాఁజేయుటకై, బ్రహ్మ = చతుర్ముఖుఁడు, పిడిచినమందాకుపసరనంగాఱ్ = పిండినమందాకుపసరో యనునటుల, పొల్చుఱ్=ఒప్పును.

తా. అనఁగా మధురాపట్టణపుకోట బ్రహ్మనిర్మితంబై స్వర్ణమయముగా నున్న దనితాత్పర్యము.

చ. అడుగున నుండియు నబ్దిల । మై చద లంచెడుకోట నొప్పు ప్రో
లెచ్చడనికడంక దంచెనపుఁ । జేతుల గంగను కాసెఁ దూఱఁగా
నడుమన యున్కిఁ జేసి యల । నాకపురిఱ్ *సరికై పెనంగి లా
వెడలఁగఁ బట్టివ్రేయుటకు । నెత్తె నన న్దను మల్లుపోరునఱ్. 9

టీ. ఆడుగుననుండియుఱ్ = దిగువనుండియును, పదిలమై = దృఢమైనవై, చదలు=ఆకసమును, అంచెడు=తాఁచుచున్నట్టి, కోటఱ్=ప్రాకారముచేత, ఒప్పు=ప్రకాశించుచున్న, ప్రోలు = పట్టణము, చెచ్చెడనికడంకఱ్ = పాలివోనిబలిమిచేతను, దంచెనపుఁజేతులఱ్ = పిరంగు లనియెడి చేతులచేతను, గంగను = గంగయనియెడు, కాసెఱ్=దట్టికోకను, దూఱఁగా=ప్రవేశింపఁగా, నడుమన=మధ్యమునే, ఉన్కిఁ జేసి=ఉండుటచేతను, అలనాకపురిఱ్ = అస్వర్గమును, సరికై = దీటైయుండుటకై, పెనంగి=పెనఁగులాడి, లావు=బలిమి, ఎడలఁగఱ్=పోవునట్లుగా, మల్లుపోరునఱ్= మల్లయుద్ధమునందు, పట్టివ్రేయుటకుఱ్=చేతఁబట్టిక్రిందవైచుటకు, ఎత్తెఱ్=ఎత్తెను, అనఱ్=అనఁగా, చనుఱ్=ఒప్పును (గంగను కాసెనను చోట సంస్కృతశబ్దాంతమును నచ్చునకు వైకృతాచ్చుపరముగాఁగా, శ్లో. 'కుత్రచిత్సంస్కృతీయోఽపి ప్రాణోఽప్యత్రచ్యుతోభవే' త్తను వసిష్ఠోక్తి ప్రమాణము.)

* సరియై పెనంగ.

తా. ఆకాశగంగ స్వర్గమును వలయాకారమై మట్టికొని యుండునుగాన స్వర్గమునుజెట్టికి గంగ కాసెవలెనుండెననియు శత్రుభంజనార్థముగ నప్రాగ్రమందుంచిన దంచెనములనఁగా నినపగొలుసులతోఁగూడిన పాపాణవిశేషములు చేతులవలె నిడుపుగానఁ బురమునుజెట్టికి దంచెనములు హస్తములవలెనుండెననియు నామధురాపురమునుజెట్టి తనతో సాదృశ్యమునకు వెనఁగుచుఁ నాయాకాశగంగ మధ్యప్రదేశమునందే యుండుటవలన మిల్ల యిద్ధమునంఁ గోటకొమ్మలనియెఁడి హస్తములచేత గంగయను కాసెకోకదూఁబునటులఁ బట్టి బళిమిచేఁదునట్లుగా క్రిందవైచుటపనెత్తెనోయనునటుల నొప్పుమండెననఁగా నాకాశగంగనఁబట్టి గోటకొమ్మలున్నవినియు నప్పట్టణము స్వర్గముకంటె విశేషవస్తు సమృద్ధంబై నిఖిలసుఖప్రదమై యుండ నని యభిప్రాయము.

తే. ఉదుటుగుబ్బలు గలతల్పు ♦ టురముసూచి
గందపట్టెలు సూచి బం♦గారు సూచి
వీటివాకిటిచోటనే ♦ విడువ కెపుడు
సుట్లఁ బెట్టుచు నుందురు ♦ సోమరవులు. 10

టీ. సోమరవులు = చంద్రసూర్యులు, ఉదుటుగుబ్బలు=ఉదుటు = నిక్కఁబొడిచియున్న, గుబ్బలు=గుబ్బలనుపేరఁబరగినములుకులరియెడు స్తనములు, కల=కలిగినట్టి, తల్పుటగము=కవాటమనియెడునుగర్హ్యాలము, చూచి=కనియును,గందపట్టెలు సూచి=కవాటార్హ్యాగువి శేషములనియెడు గందపుగీఁతలనుచూచి, బంగారుసూచి=కవాటఖచితస్వర్ణమునుస్వర్ణభూషణముఁజూచి,వీటివాకిటి చోటనే=డూరివాకిటిదగ్గఱనే, విడువకి =నిదలకి, ఎప్పుడు=ఎల్లప్పుడు, చుట్లఁబెట్టుచునుందురు=చుట్టుకొనియుందురు.

తా. సోమరవులనువిటులు గొప్పలైనగుబ్బగోళ్లను స్తనములచేతను గందపట్టెలనియెడు మైపూఁతలచేతను కవాటమందలి బంగారుపుతగుళ్లను స్వర్ణభూషణములచేత నామధురాపట్టణ మొక స్త్రీనవలెనుండఁగా దానిఁజూచి దానివాకిళ్లువిడువకి మట్టిమట్టి తిరుగుచుందు రనిభావము. దీనియందు శ్లేష.

మ. స్థిరసౌధాగ్రవిహా*రయోవతరతి♦చ్ఛిన్నాచ్ఛహారస్ఫుర
ద్గురుముక్తావలిఁ జేటికల్విరులతోఁ ♦ గూడంగఁ ద్రోయన్నిజో
దరలగ్నం బగుదాని నెమ్మొగు లధ♦స్థ్యంబై తఱిక్ రాల్వ నా
కర మభ్రం బని యండ్రు గా కుదధిఁ ద♦క్కన్బట్టునే ముత్తెముల్.

టీ. నెమ్మొగులు=మేఘము, ఆధస్థ్యంబై=క్రిందనున్నదై, స్థిర...లిక్=స్థిర=నిశ్చలమైన, సౌధాగ్ర=మేడకొప్పులయంసు, విహార=సంచరించుచున్న, యోవత=

యువతిసమూహమయొక్క, రతి=సురతమునందు, చిన్న=తెగినట్టియు, అచ్ఛ=స్వచ్ఛమైనట్టి, హార=దండలయందు, స్ఫురత్=ప్రకాశించునట్టి, గురు=స్థూలములగు, ముక్తా=ముత్తెములయొక్క, ఆవళి=పంక్తిని, చేటికల్=పరిచారికలు, విరులతో గూడంగన్=పువ్వులతో గూడ, త్రోయన్=పాఱఁజల్లఁగా, నిజోదర...గు-నిజ=మొగులయొక్క, ఉదర=గర్భమునందు, లగ్నంబగు-తగిలికొనినట్టి, మౌక్తికపంక్తిని, తతిన్=వానఁగురియువేళ, రాల్పన్=నర్పింపఁగా, అభ్రంబు=మేఘము, ఆకరమని=ముత్యములకు జన్మస్థానమని, అండ్రుగాక-సఁచింపుదురే కాని, ఉదధిన్=సముద్రమున, తక్కన్=కాక, ముత్తెములు=మౌక్తికంబులు, పుట్టునే=జనియించునే, జనియింపవనుట.

తా. మేఘమండలాంతరంబు లగునప్పట్టణపు మేడలయందు యౌవనస్త్రీలు సుర తక్రీడ సలుపుతఱి త్రెస్సి రాలినముత్తియములఁ బరిచారికలు కసువుఁ ద్రోయువేళఁ బుష్పములతోఁగూడఁ జిమ్మిత్రోయఁగా మేఘములయందుఁ బడునుగాన వర్షాకాలమున భూమియందు నాముత్యము లుండుటంజేసి మేఘములనుగూడ మణ్యాకరంబని చెప్పంబడుటయే కాక సముద్రభిన్నం బొకటియును మణిజన్మస్థానముగాదు. దీనియందత్యుక్తి.

మ. ఘనసౌధాళి వియద్ధునీజలధి వీఁక న్నావ లై నీడ దో
ప నెలంత ల్వణిగాకృతి న్సరకు మార్పన్ గోలల న్గట్టి యి
చ్చునిజద్వీపవిచిత్రపట్టవనన*స్తోమంబు నాఁ బొల్చుఁ బె
ల్లనిలాన్యోన్యవి*మర్శితన్నగరనాకానేక కేతుచ్ఛటల్. 12

టీ. ఘనసౌధాళి - ఘన-గొప్పలైన, సౌధాళి=మేడలసముదాయము, వియద్ధునీజలధిన్ - వియద్ధునీ=ఆకాశగంగయనెడు, జలధిన్=సముద్రమునందు, వీఁకన్=స్పష్టముగాను, నావలై=ఓడలై, నీడ=మేడలనీడ, తోఁపన్=కనుపింపఁగా, నెలంతల్=ఆమేడలమీఁదనుండుననితలు, వణిగాకృతిన్=వర్తకులవలె, సరకుమార్పన్=భాండప్రతిభాండముఁజేయుటకై, కోలలన్=గడలచేత, కట్టి=బంధించి, ఇచ్చు...బు - ఇచ్చు=ఇచ్చునట్టి, నిజ=తమయొక్క, ద్వీప=దీవియందలి, విచిత్ర=నానావన్నెలైన, పట్టవసన=పట్టుస్త్రీములయొక్క, స్తోమంబు=సమూహము, నాన్=ఆనునటుల, అనిలా...ల్ - అనిల=వాయువుచేత, అన్యోన్య=ఒకటితోనొకటి, విమర్శి=ఒరయుచున్నట్టి, తన్నగర=అపురమునందలియు, నాక=స్వర్గమందలి, అనేక=అసంఖ్యాకములైన, కేతు=టెక్కములయొక్క, ఛటల్=గుంపులు, పెల్లు=తఱుచుగా, పొల్చున్=ప్రకాశించును.

---

* మర్ది.

తా. ఆకాశగంగ యను సముద్రములో మేడలనీడ గనుపింపఁగా నోడలవలె నుండెననియును, అప్సరాస్త్రీలు చేరగాండ్రుంబలె నుండిరనియు, గడలయందున్న పెక్కుములకుఁ గట్టిన వసనంబులు గాలిచేఁ గదలుటంజేసి యా స్త్రీలచేతఁ దమదీవియందలి పట్టుపటాపటులు ద్వీపాంతరవాసులకు భాండప్రతి భాండరీతిచే విక్రయింపఁబడుచున్నవో యనునటులఁ బ్రకాశించె నని తాత్పర్యము.

ఉ. సోరణగండ్లఁ రాఁ గొదమఁచుక్కలు పట్ట సతు ల్కవాటము
ల్చేరుప మా క్తికంబులని ♦ చిల్లులు వుత్తురు ద మ్మటంచుఁ బొ
ల్పారువితానహారములఁయం దొకహారత వ్రేలి ప్రొద్దు వో
గా రతి డస్సి గాడ్పులకుఁగా దెఱువ న్లను విచ్చి మేడలక్. 13

టీ. కొదమచుక్కలు=పిన్ననక్షత్రములు, సోరణగండ్లక్=గవాక్షములవలన, రాక్=రాఁగా, పట్టక్ = అనక్షత్రములఁ బట్టుటకొఱకు, సతులు = యువతులు, కవాటములు—తలుపులను, చేరుపక్=మూయఁగాను, తమ్ము=అనక్షత్రములను, మా క్తికంబులని=ముత్తెములని, చిల్లులువుత్తురు=రంధ్రములువేయుదురు, అటంచుక్=అట్లనుచు, పొల్పారు...గుక్ - పొల్పారు=సుందరమైన, వితాన=మేలుకట్లయొక్క, హారములయందుక్=సరములయందు, ఒకహారత=ఒకదండవలె, వ్రేలి=వ్రేలాడి, ప్రొద్దు=వేళలు, పోఁగాక్=గతింపఁగా, రతిక్=క్రీడచేత, డస్సి=అలసి, గాడ్పులకుఁ గాక్=వాయుసంచారముకొఱకు, తెఱువక్=తెల్పఁ దెఱువఁగా, మేడలక్=సౌధములనుండి, విచ్చి=విడచి, చనుక్=వెడలిపోవును.

తా. ఆనఁగా మేడలు నక్షత్రమండలమును ముట్టిపోయిన నని భావము.

ఉ. ఆపురసౌధవీథి నధ♦రాధరభూముల గర్జ మున్నుగా
నాపయికి న్వినంబడని♦యట్లుగఁ గ్రాలుఘనాళి దార్చి లీ
లాపరతక్ ఘటింపుదురు ♦ లాస్యము సేయఁగ మేఘరంజనా
లాపముఁ జేసి పోపితక♦లాపిఁ గలాపికలాపకుంతలల్. 14

టీ. కలాపి...లు-కలాపిన్=నెమలియొక్క, కలాప=బర్హమువంటి, కుంతలు=కురులుగలస్త్రీలు, ఆపురసౌధవీథిక్ - ఆపుర=ఆపట్టణమునియొక్క, సౌధ=మేడలయొక్క, వీథిక్=పంక్తియందు, ఆధరా...లక్ - ఆధరాధర=క్రిందటక్రిందట, భూములక్=ప్రదేశములయందు, గర్జమున్నున్ గాక్=ఉఱుములు మొగలుగా, ఆపయికిక్=ఆమేడలమీఁదికి, వినంబడనియట్లుగక్=వినరానియటుల, క్రాలుఘనాళిక్ - క్రాలు=ఒప్పు, ఘన=మొగులలయొక్క, ళిక్=సమూహమును, మేఘరంజనాలాప
జన మనురాగము నాలాపముఁజేసి, దార్చి=క్రిందనున్న మేఘములను

మేడలపైకి రప్పించి, పోషితకలాపిక-పోషిత=పెంపఁబడినట్టి, కలాపిక=నెమలిని, లీలాపరతక్=విలాసాసక్తిచేతను, లాస్యముసేయఁగఁ=నృత్యమొనర్చునటుల, ఘటింపుదురు=సంఘటనచేయుదురు, అనఁగా నాపురమందలి యువతులు గాననృత్యాదులయందు నిపుణులగునటంజేసి యామేడలు మేఘమండలాతీతంబులైయున్నను తదనుగుణ రాగాలాపములచే మొగిళులఁ బైకి రప్పించుచున్నారని యభిప్రాయము.

చ. అనిమిషపట్టణంబు పురహార్మ్యపతాకలు మువ్వమోఁతతోఁ
దనగృహపంక్తిపైఁ గలశతామరసంబులఁ గప్పఁ గ్రిందనుం
డును నిజలక్ష్మిచే సరిపణుల్ మొఱయంగఁ దదీయలక్ష్మిశం
కను మొగ మెత్తి చూచుతఱిఁ గన్నులు కేళికి మాయఁగా బలెఁ.

టీ. నిజలక్ష్మి=మధురాపురలక్ష్మి, చేసరిపణుల్=తనచేతనున్న సరిపణగొలుసులు, మొఱయంగా = ధ్వనియఁగా, తదీయలక్ష్మి = అమరావతీపురలక్ష్మి, శంకను=ఈ చప్పుడేమనుశంకచేతను, మొగమెత్తి=ముఖమునుపైకెత్తి, చూచుతఱిక్=వీక్షించు సమయమున, కన్నులు=నేత్రములను, కేళికిక్=వినోదమునకు, మాయఁగాబలెఁ = మాయుచుండఁగాననునటుల, అనిమిషపట్టణంబు=అమరావతీపట్టంబు, పురహార్మ్యపతాకలు-పుర=మధుగయొక్క-, హార్మ్య=మేడలయందలి, పతాకలు=బెక్కుములు, మువ్వమోఁతతోఁ = చిఱుగజ్జెలధ్వనితోఁగూడ, తనగృహపంక్తిపైఁ=అమరావతిగృహపంక్తియంగలి, కలశతామరసంబుల = తామరమొగ్గలనంటి కలశములను, కప్పఁ = మాయఁగా, క్రిందనుండును = మధురాపట్టణపు బెక్కుములకు దిగువనుండును.

తా. మధురాలక్ష్మిచే సరిపణగొలుసులయొక్క-ధ్వనితను విని యీమనుశంకచే నమరావతీలక్ష్మి చూచుసమయమున మధురాలక్ష్మి యాలక్ష్మియొక్క కన్నులను వేడుకకై మాసెనో యనురీతి మధురాపురపు మేడలయందలి పతాకలు గజ్జెలధ్వనితోఁగూడనిచ్చి తనగృహపంక్తిపైనున్న తామర మొగ్గలనంటి కలశములఁ గప్పుచుండఁగా నమరావతీలక్ష్మి బెక్కుములకుఁ గ్రిందనుండు నని తాత్పర్యము.

చ. ఘనగతశంపఁ గంచ మిడి కాటుకఁ దీర్చి పునుంగినోమ్మఁ ద
ట్టినది యలంది కైశికము తేవఁ బ్రభాతశశాంకుమోప వి
చ్చినననవహాల్లకాలిఁ గయిసేసి సతుల్పతితోఁ రమింతు ర
మ్మునిజరశాంగన ల్కలహాముల్కృప నేడ్వురుఁ దీర్ప మేడలక్.

టీ. మేడలక్=అప్పట్టణపు మేడలయందు, సతులు=స్త్రీలు, మునిజరశాంగనలు, ఆమ్మునిప్రసిద్ధులగుసప్తర్షులయొక్క-, జరశాంగనలు=వృద్ధస్త్రీ

గావునసే దంపతులకలహములం దీర్చుమన్నారని చెప్పంబడియె.) కృపక్ = దయ చేతను, కలహములు=సతీపతులప్రణయకలహంబులను, తీర్పక్ =పోగొట్టఁగా, ఘన గతశంపక్ - ఘన=మేఘములను, గత=పొందినట్టి, శంపక్ =మెఱుపు నెడిదీపమందు, కంచము=పళ్లెమును, ఇడి=ఉంచి, కొటుకఁదీర్చి=ఆపళ్లెమునందుఁ గలిగినకొటుకను గన్నులఁజెట్టుకొని, ఇనోష్మగదట్టినది - ఇనోష్మక్ =సూర్యునివేఁడిమిచేతను, తట్టినది= = కరిగినట్టి, పునుంగు=తట్టుపునుఁగు, అలంది=పూసికొని, కైశికము = కొప్పులను, తీపక్ =తీవిచేత, ప్రభాత=ప్రాతఃకాలమునందు, శశాంకుక్ =చంద్రుని, మోపక్ = మోపఁగా, (ఇచట రాత్రియందుఁ బ్రణయకలహంబునసే పొద్దుపుచ్చఁబడివది గావునఁ దెల్లవాఱవచ్చెనని సూచింపఁబడియె.) విచ్చిన=వికసించినట్టి,నని...లిక్ - నవ=కొత్తలను, హల్లకొలిక్ =చెంగల్వలను, కైకేసి=కృంగారించుకొని, పతోక్ = పెనిమిటితోడను, జాత్యేకవచనము. రమింతురు=క్రీడింతురు - అనఁగా సప్తర్షి మండల పర్యంత మూఁడలు గట్టంబడియున్న వని భావము.

చ. రవి యనుదివ్వో గేతువు చెఱుంగున మూసి ధృతోర్ధ్వయంత్రవా
రవిరళఘర్మ్మ యై కలరఁవాల్పరవోక్తుల వాంతధూపరా
జివరనిశ స్ఫననన్మదనఁచేతులచాతురి నెయ్యపుంగురుం
జువిదలు దార్ప విష్ణుపద మొత్తుదు బురిక్ గృహలక్ష్మ్మనూత్నతక్.

టీ. పురిక్ =పట్టణమందు, గృహలక్ష్మి=గృహలక్ష్మీయనెడిస్త్రీ, నూత్నతక్ = నవోత్సాహమునుచేతను, కనక్ =చూడఁగా, మదనచేతులక్ =మదనచేతులనియెడి చేతులయొక్క, (మదనచేతులనఁగా గృహమున కమర్చిన యంగడారువు), చాతురిక్ = నైపుణ్యముచేతను, నెయ్యపుం...లు - నెయ్యపుక్ = ప్రేమగలిగినట్టి, కురుంజువిదలు=కురుంజులనియెడిచెలులు, తార్పక్ =చేర్పఁగాను, రవియనుదివ్వెక్ =సూర్యుఁడనుదీపమును, కేతువుచెఱుంగునక్ =మూసి = లెక్క=పుగుడ్డయనెడు నైటచెఱుగునఁ గప్పి, ధృతోర్ధ్వ...యై - ధృత=ధరింపఁబడిన, ఊర్ధ్వ = ఉపరిప్రదేశమందున్న, యంత్రక్ =జలయంత్రములయొక్క, వాః = ఉదకములనియెడి, అవిరళ=ఎడతెగని, ఘర్మ్మయై=చెమటగలదై, (సాత్త్వికోదయమాయెనఁటఁట), కలరవాల్పరవోక్తులక్ - కలరవ = పావురములయొక్క, అల్పరవ = కొంచెపుధ్వనులనియెడు, ఉక్తులక్ = పలుకులచేత, వాంత...నిశక్ - వాంత = గవాక్షములనుండి వెడలెడు, ధూప=అగరుశీర్షగంధాదిధూపములయొక్క, రాజి = సమూహమనియెడు, వర = శ్రేష్ఠమైన, నిశక్ - రాత్రియందు, విష్ణుపదముక్ = విష్ణుపదము, ఆకాశ మనియెడు విష్ణుపాద
స క్తుక్ =సంవాహనముచేయును.

తా. ఆపట్టణమంగు ధ్వజపటములు సూర్యునిం గప్పఁగా, మదన చేతులతో గురుజులు మిన్ను ముట్టఁగా జలయంత్రములు ప్రవింప ధూపధూమములు మెఱయఁ బురలక్ష్మీ యాకాశమును స్పృశించెను. మఱియు, పురలక్ష్మీ విష్ణుపదమనియెడి పదద్వయ స్వారస్యముచేత నర్థాంతరముఁ దోఁచుచున్నది. నూతనస్త్రీకిఁ జెలుల ప్రేరణముచేతఁ బెనిమిటినిఁబొందుట, దీపము మఱుసపఱుచుటను, స్వల్పధ్వనితో సంభాషించుటయు, భోగగృహమందు ధూపవాసనలునిండఁబతిచరణములొత్తుటయు, స్వభావముగానఁ బురలక్ష్మీ యనుస్త్రీ ధూపధూమములనియెడి రాత్రియందు రత్యనుకూల సంభారముగలదియై విష్ణుపదము నొత్తుననుట. సమాసోక్త్యలంకారము. శ్లో. 'సమాసోక్తిః పరిస్ఫూర్తిః ప్రస్తుతే ప్రస్తుతస్యచేత్' అని వానిలక్షణము.

చ. గిటికొనుగోపురాగ్రపరికీలితపంకజరాగరశ్మిక
శ్చెటఱు యగుచాయఁ బొల్చు దివసేంద్రుఁడు నక్కనిమింటఁ బోవుచో
మఱుచి విధాత పాటలిమ ♦ మధ్యమసంధ్యకుఁ జేయ లేనియా
కొఱఁతయుఁ దీర్చుకోఁ దొగరు ♦ కొల్పినకైవడిఁ బట్టణంబునకున్.

టీ. దివసేంద్రుఁడు=సూర్యుఁడు, చక్కనిమింటఁబోవుచోఁ = ఆకాశమధ్యమునఁ బోవునపుడు, విధాత=చతుర్ముఖుఁడు, పాటలిమ=రక్తిమను, మధ్యమసంధ్యకు = మధ్యాహ్నమునకు, చేయులేని=నిర్మింపఁజాలని, ఆకొఱఁతయుఁ = ఆకొఱవును, తీర్చుకోఁ=తీర్చుకొనుటకు, తొగరు=రక్తిమను, కొల్పిన = చేసిన, కైవడిఁ = రీతిగా, గిటికొను=నిబిడమైన, గోపురాగ్ర = మేడలమీఁద, పరికీలిత = చెక్కఁబడిన, పంకజరాగ = పద్మరాగమణులయొక్క, రశ్మి = కాంతులచేత, కెచ్చెటఱు యగుచాయఁ =మిగుల సెజ్జనైనకాంతిచేత, పొల్చుఁ = ఒప్పును, పట్టణంబునకున్ = మధురయందనుట.

తా. మధురాపురగోపురములకు సరిగా నంతరిక్షమునఁ బోవుసూర్యుండు, సృష్టికాలమున బ్రహ్మ, ప్రాతస్సాయంకాలములకే రక్తిగలుగఁజేసి మధ్యాహ్నమునకుఁ జేయనేఱనున్న కొఱత దీర్చికొనుటకు రక్తిగలుగఁజేసిన విధమునఁ బురద్వారములయందుఁ జెక్కఁబడిన పద్మరాగమణుల ప్రభలచే మిగుల సెజ్జనైన చాయచేత నొప్పెనని తాత్పర్యము.

సీ. వెలఁది యీనీదండ ♦ వెలయెంత నాదండ,
కును వెలఁ బెట్ట నే♦వ్వనితరంబు
కలువతావులు గాన ♦ మలికదంబకవేణి,
కలువతావులు వాడఁకయ కలుగునె

కడివోదు నాకిమ్ము ♦ పడఁతి యీగేదంగి,
ననకడివోమి ముందటికిఁ జూడు
జాతు లే వంబుజే♦క్షణ పద్మినులు సైత,
మును నున్నయెడ జాతు ♦ లునికి యరుదె

తే. యనుచుఁ దొలి నుడి నభిలాష ♦ లెనయ మూఁగి
పలుకుతోడనె నర్మగ♦ర్భంబు గాఁగ
నుత్తరము పల్ల వశ్రేణి ♦ కొసఁగు చలరు
లమ్ముదురు పువ్వులావిక ♦ లప్పరమున. 19

టీ. వెలది=ఓయింతీ, ఈనీదండ=ఈనీయొక్క పుష్పమాలికకు, వెల=క్రయము, ఎంత=ఏమాత్రము, అని విటుఁడడుగ నావెలఁదిచెప్పు నుత్తరము, నాదండకును=నామాలికకు (నాసమీపమున నిలుచుటకును), వెలఁజెట్ట నెవ్వనితరంబు=మూల్యమింతయని నిర్ణయింప నెంతవానికైనను శక్యంబే, (వశముగాదనుట), అలికదంబకవేణీ=భృమర సమూహమువంటి జడగలయోయింతీ, కలువతావులుగానము (తావులనఁగా వాసనలకు స్థలమునకుఁ బేరగుటంజేసి)కలువదండవాసనలు గానమేమియనియు, కలువలకు, తావులు, వాసస్థానములగుకొలంకులవంటి నాభులుగాన మేమియనియునుప్రశ్న, కలువతావులు=కలువవాసనలు, (కలువస్థాన సాదృశ్యముగల నాభులును), వాడకియె=వాడుఁజూపకయె, (పరిచయములేకయే), కలుగునె=సిద్ధింపనునట, (కడియనఁగా వాసన) పడఁతి=ఓస్త్రీ, కడివోదు=వాడుఁబారదు, (కడిబోకయుండును), ఈగేదంగి నన=ఈమొగలితేకు, దానివంటి రహస్యప్రదేశమును, నాకిమ్ము, కడివోమిముందటికిఁజూడు=వాసన చెడకుండుట ముందఱరించిచూడుము, (తనతోఁ గలసి యెడబాసినప్పుడు కబళము నోటికిఁ బోకయుండునది ముందఱఁ జూచెదవనుట), అంబుజేక్షణ=ఓపద్మాక్షీ, జాతులేవి=జాజిపువ్వులేవి,(జాతియేమని ప్రశ్న), పద్మినులు సైతము=తామరపువ్వులును, (పద్మినీజాతిస్త్రీలును),రతిరహస్యమందుఁ బద్మినీజాతిలక్షణము. శ్లో. 'కమలముకుళమృద్వీఫుల్లరాజీవగంధి స్సురతపటయసి యస్యా స్సౌరభం దివ్యమగ్రే, చకితమృగదృగాభేభ్యాంతరర్త్తేవ నేత్రే స్తనయుగళమనర్ఘం శ్రీఫలశ్రీ విడంబి. వ్రజతి మృదుసలీలం రాజహంసీవతస్వీ త్రివలిలలితమధ్యా వంసవాణీసు వేషా, మృదుశుచిలఘుభుజ్యే్ మానినీగాఢలజ్జా ఘనకిశుకసుమవాసో వల్లభా పద్మినీ స్యాత్.' అని. ఉన్నయెడ=ఉన్నచోటను, జాతులునికి=జాతులుండుట, అరుదే=ఆశ్చర్యం, (ఆశ్చర్యముగాదనుట), అనుచుక్ = ఇట్లనిశ్చించుచు, తొలినుడిక్=మొ సొంచేతను, అభిలాషలు=కోరికలు, ఎనయక్=స్ఫుటమగునటుల, మూఁగి=

క్రమ్మికొని, పలుకుతోడనే=వచింపఁగానే, నర్మగర్భంబుగాఁగఁ - నర్మ=శృంగార చేష్ట,గర్భంబుగాఁగఁ=అంతస్థమైయుండఁగా, ఉత్తరము=ప్రతివాక్యమును, పల్లవశ్రేణికిఁ=విటుల సమూహమునకు,ఒసఁగుచుఁ=ఇచ్చుచును, పుష్పలావికలు=పువ్వులఁగోసి విక్రయించెడి స్త్రీలు, ఆలరులు = పుష్పములను, అప్పురమునఁ=ఆపట్టణమందు, అమ్ముచురు=విక్రయింతురు.

తా. ఆమధురయందు విలాసవంతులగు విటులు విహరించువేళ నీపద్యపాదచతుష్టయమున మొదటఁ జెప్పంబడియున్న తెఱఁగునఁ దమయభిలాషలు స్ఫుటమగునటులఁ బ్రశ్నలఁజేయుచుఁ జుట్టుకొని పలుకఁగా వెంటనే నర్మగర్భంబుగ నావిటులఁగూర్చి ప్రత్యుత్తరములిచ్చుచు రసికశిఖామణు లగుపుష్పలావికలు పువ్వులమ్ముచురని.

చ. సరసులనర్మ మింపుల నొసంగఁ గదంబపుదండఁ గట్టుచోఁ
గరఁగుటఁ దెల్పువృక్తరళకాంతులు నుత్తర మిచ్చునంతరాం
తరముల సవ్వులు స్గలువతండము మొల్లలు నంచు మిన్ను గ్రు
చ్చి రహిని రిత్తనూలొసఁగి సిగ్గు వహింతురు పుష్పలావికల్.

టీ. సరసుల=రసికులగువిటులయొక్క, నర్మము=శృంగారము, ఇంపులకి=ఇష్టములను, ఒసంగఁ = కలుగఁజేయుచుండఁగా, కదంబపుదండఁగట్టుచోఁ=కదంబపుసరముఁగట్టెడువేళ, కరఁగుటఁ = ఆవిటులసరసంపుబలుకు దమమనములు గరఁగుటను, తెల్పు...లు - తెల్పు = తెలియఁజేయుచున్నట్టి, వృక్ = నేత్రిము లయొక్క, తరళ=చంచలములగు, కాంతులు = ప్రభలు, ఉత్త...లఁ - ఉత్తరము = ప్రత్యుత్తరమును, ఇచ్చు = ఒసఁగుచున్నట్టి, అంతరాంతరములఁ = నడుమనడుమను, సవ్వులుఁ=నవ్వెడునవ్వులను, కలువతండము=ఉత్పలములు, మొల్లలు=మొల్లలును, అంచుఁ=నిశ్చయించుకొని, మిన్నుగ్రుచ్చి = బయలుగూర్చి, రహీని=విలాసముగఁ, రిత్తనూలొసఁగి = ఒట్టినూలుచేతికిచ్చి, పుష్పలావికలు= పుష్పములమ్మువారలు, సిగ్గువహింతురు=లజ్జపడుదురు. అ. ఆ మథురాపురమందుఁ బుష్పముల విక్రయించు స్త్రీలు మిసలఁ జమత్కారిణులై యున్నను రసికశిఖామణులగు విటులు సరసోక్తులచేత నట్టిచాతుర్య యుక్తస్త్రీలనుగూడ మోహింపఁజేయుచురని ముఖ్యాభిప్రాయము.

సీ. పద్మాన్య పురి ననుఁ*భవతకు నీవ యె,
త్తులు వెట్టు దనఁగ రాఁవలసె నిటకుఁ
దెలుపుమా జాముండుఁసల రింపొ ఘటికాద్వ,
యం బుండు నల రింపొ ఁ కంబుకంఠి

* భవిత.

యే వేడుటకు నీవు ♦ బుతు వేల చెప్పెద,
వువిద మే మందాఁక ♦ నోర్వఁ గలమె
చేరఁగా రాదె బా♦సికముగే లోనికిన,
యంతనే చెడునె యో♦ణాయతాక్షి

తే. యనుచుఁ బరిభాషలోలెఁ ద ♦ మ్మాస దొరల
నాడ మోవిఁ జెఱంగిడి ♦ యాఁగు నవ్వు
కంట నిగుడ విరు ల్వాన్పు♦కరణి జల్లు
సరసపుజలంబె జాణల♦మరులుకొల్పు. 21

టీ. పద్మాస్య=ఓపద్మముఖి, పురిక్ = ఈమధురలో, అనుభనితకుఁ=అనుభవించుటకు, నీన=నీవే, ఎత్తులు వెట్టుచు=పుష్పముల యెత్తులువెట్టుగువనియును, క్రీడ కొఱకు నెనురు వెచ్చము వెట్టుచు వనియును (ఎత్తులనఁగాఁ బ్రయత్నములని కొందఱందురు), ఆనఁగక్=వచించఁగా, ఇటపం=ఇచ్చటికి, రావలసెక్-నచ్చటకుఁ గారణం బాయెను,కంబుకంఠి=శంఖమువంటి మెడగలయోవనితా, జాముండు=యామమువఱకు వాసనచెడకుండు, అలరు=పుష్పము, ఇంపొ=బాగైనదో, ఘటికాద్వయంబుండు= రెండుగడియలు వాసనచెడకుండు, అలరు = పుష్పము, ఇంపొ = బాగైనదో, (ఆది యానందమునకును నాపమగుటవలన) యామపు సురతానందమిష్టమో లేక రెండుగడి యల సురతానందమిష్టమో, తెలుపుమా=తేటపఱుపుమా, ఉవిద=ఓయింతీ, ఏవేడు టకు=నేను వలయునని కోరినపుష్పమిచ్చుటకు, బుతువు=బుతుకాలమురావలయునని, ఏల=ఎందుకు, నీవు=నీవు, చెప్పెదవు=నుడివెదవు, మేమందాఁకక్=ఏమదివఱకు, ఓర్వఁగలమె=ఓర్వఁగలమా,(ఏమునీతోడిసంసర్గమును గోరిన బుతుస్నానముఁజేసినది వెసమున నయ్యెడునని చెప్పెదవు. మేమందాకనోర్వలేమనట), ఏణాయతాక్షీ - ఏణ= ఇట్టియొక్క, ఆయత=దీర్ఘములైన, అక్షి=కన్నులవంటి కన్నులుగల యోలలనా, చేరఁగారాదె=దగ్గఱఁ జేరఁగూడదా; బాసికమనఁగా బుప్పమాలిక రచనావిశేష మునకును, ఊరుమూలమునకును నామముగాదును, పుష్పమాలికయు=నీయూరుమూల మును, కేలుసోకినయంతనె=నాచేసోకిన మాత్రమునకే, చెడునే=చెడి పోవునా, అనుచుక్=ఏలస్పృశింపనియ్యనిచు, పరిభాషలోలెక్=సంకేతపుమాటలాడినటుల, తమ్ముక్=తముక్, ఆసదొరలక్=ఆళీలాపవెడలునటుల,ఆడక్=పలుకఁగా,మోవిక్= ఆధరోష్ఠమున, చెఱంగిడి=పైటకొంగు మూసికొని, ఆఁగునవ్వు - ఆఁగు=నిలిపిన, నవ్వు=హాసము, కంటక్=నేత్రములయందు, నిగుడక్=వెడలి రాఁగా, విరులు= పుష్పములను, నాన్పు=తడుపునట్టి, కరణిక్=రీతిచేత, చల్లుసరసపుజలంబె-చల్లు=

చల్లెడు, సరసపు జలంబె=రసయుక్తంబగు నుదకమే, జాణలక్=విటులను, మరులు కొల్పుక్=మోహపడఁజేయును.

తా. సుగమము.

సీ. ఇంద మంతరి దంత॰కుందాభఁ గూడి ని,
శ్చలపుఁజూపులు మున్ను ॰ సంభ్రమింప
వెలయొప్ప కవలఁబో॰విఱుచుమోవియుగోప,
మొదవెడుచూపు మో ॰ మోటఁ ద్రిప్పఁ
దిరిగినసస్మితో॰క్తియుఁ జూపుటొయ్యార,
ములు నగుఁ గా దను॰పలుకు లుడుప
నని గాని కావొ నీ॰కనుపరాసాపత్న్య,
సంపాదనంబుల ॰ నింపుఁ బెనుపఁ
తే. జతురవచనవిలాసాంగ ॰ సౌష్ఠవములఁ
బసిఁడి దా నిచ్చినట్టియ॰ప్పణఁతి మఱువఁ
బతికిఁ గైదువ లందిచ్చు ॰ రతివిధమున
విటుల కిత్తురు మఱి వారు ॰ విరులు పురిని. 22

టీ. ఇందము=ఇదిగో, అంతరి=ఆనువేళ, దంతకుందాభక్=మొల్లలసంటిదంత ములకాంతి,కూడి=చేరికొని, నిశ్చలపుఁజూపులు-నిశ్చలపు=కదలకుండునట్టి, చూపులు =చూపుఁలు, ముున్న-తోలుతనే, సంభ్రమింపక్=తొట్రుపడఁగా, వెల=క్రియ ము, ఒప్పక=సమ్మతింపక, ఆవిలఁబోక్=ఆనల మటియొకయంగడికిఁబోఁగా, విఱుచు మోవియు=ముడివఁబడిన యధరోష్ఠము, కోపమొదవెడుచూపు=కోపమును గనుపటి చుమున్న దృష్టియును, మోమోటఁద్రిప్పక=మొగమాటమునఁ ద్రిప్పఁగా, తిరిగిన= అటిటులు మరలరాఁగా, సస్మితోక్తియుక్ = చిఱునవ్వుతోఁగూడినమాటయును, చూపుటొయ్యారములును=అగ్గవపుజూపులును, ఆగుఁ గాదనుపలుకులు=ఔను కాదన్న వాక్యములను, ఉడుపక్=మాన్పఁగా, అవిగాని=అమాలికలేగాని, ఆస్త్రీలేగాని, కావొనీకు=నీకిష్టములు గావా, అను=అనునట్టి, పరాసాపత్న్యసంపాదనంబులు-పరా =ఇతరస్త్రీలకు, సాపత్న్య=తమతో సపత్నీభావమును, సంపాదనంబులు=సంపా దింపుచున్న పలుకులు, ఇంపుక్=ఇష్టమును, పెనుపక్=వృద్ధిఁజేయఁగా, (అబిడ పుచ్చేగాని నాపుచ్చ పనికిరాదా యని భావార్థము.), చతురవచన...లక్ - చతుర వచన=చాతుర్యపుమాటలచేతను, విలాస=చెష్టలచేతను, అంగసౌష్ఠవములక్=సౌం దర్యముచేతను, పసిఁడి=పైకము, తానిచ్చినట్టియప్పఁతిక్=తానిచ్చిన యాస్త్రీని,

మఱవక=మఱచిపోఁగా, పతికిక=పెనిమిటికి, కైపులు=ఆయుధములు, అందిచ్చు రతివిధమునక=చేతికందిచ్చినట్టి రతీదేవిలె, పురిని=మధురయందు, వారు=పుష్ప ములమ్ము యువతులు, విరులు=పుష్పములను, ఇత్తురు=ఒసఁగుదురు. ఆ. మన్మథునికి రతీదేవి యాయుధములఁ జేతికందిచ్చినటుల యామధురాపట్టణమందలి పుష్పలా వికలు విలాసచాతుర్య సౌందర్యములచే మోహింపఁజేయుచు వీటులకుఁ బుష్పము లమ్ముదురని యభిప్రాయము.

చ. దల మగుచంద్రఖండములు ♦ దారలు సాంకవ మొప్పుపాణిపా
టల మగుదంతపుంగరవఁడంబు శశాంకుఁడు గుంకుమైనచీ
రలజిగి కెంపుగా బయిటి♦రథ్యల నొప్పదు రిందుకాంతవే
దులపయి సంధ్యయే బహుతఁ♦దోఁచె ననన్బరి గట్టి వాల్దుతుల్.

టీ. దళ...ఖండములు - దళమగు = పాండ్రమైన, చంద్రఖండములు = కర్పూరంపుఁదునుకలు, తారలు=చుక్కలు, సాంకవము--పునుఁగు చేతను, ఇచటఁ దృతీయార్థమందు ప్రథమ. ఒప్పు=ప్రకాశించుచున్న, పాణి=హస్తముచేతను, పాటలమగు = తెలుపు ఎఱుపువర్ణముగల, దంతపుంగరవఁడంబు = దంతపుఁ గరాటము, శశాంకుఁడు=చంద్రుఁడు, కుంకుమైనచీరలజిగి=చెందిరమంటిన కోకలకాంతి, కెంపు గాఁ=ఎఱుపుగాఁగా, ఇందుకాంతవేదులపయిఁ = చంద్రకాంతపుఁ దిన్నెలమీఁదను, సంధ్యయే=సంధ్యాకాలమే, బహుతఁ=బహుశ్వముచేతను, తోఁచెనన=కానఁబడియెననునటుల, పురిఁ = పట్టణమందలి, బయిటిరథ్యలఁ=వెలపటివీథుల యందు, గట్టివాల్దుతులు=పరిమళద్రవ్యములమ్మెడు స్త్రీలు, ఒప్పుదురు = ప్రకాశించుచుందురు.

తా. ఆపట్టణమందుఁ బరిమళద్రవ్యము లమ్ముచున్న స్త్రీలు, వైటివీథులయం దున్న చంద్రకాంతమణిమయమగు వేదికలపైఁ దమచెలికుఁడు పునుఁగుచే నిండింపఁబడి హస్తకాంతిచే శుభ్రమైన దంతపుబరణి చంద్రుఁడుగాను, ఆకిరాటమందున్న కర్పూరపుఁ దునుకలు చుక్కలుగాను, కుంకుమచే నడుపఁబడిన చీరలకాంతి ఎఱ్ఱనగుచుండఁగా సంధ్యాకాలలక్షణ మొప్పుచుండెనుగాన నసేకరూపంబులఁ బొందిన సంధ్యయోయాయనటులఁ బ్రకాశించుచు నుండునని తాత్పర్యము. (గట్టివాల్దుతులు అనుపదము భారత ప్రసిద్ధము).

సీ. ఉపరిస్థజనవారణోక్తికిఁ జెవిఁ దార్చి,
యమ్మొగంబై బయ ♦ ల్చిమ్మి చిమ్మి

గవని వెన్నొ అయ మిన్నవియ దట్టించుతో,
త్రధరు బందపుదాంట్లఁ ♦ దఱమి తఱమి
చలువచే ద్వారవేఁదు లెఱింగి నిల్చి త,
జ్జనజిఘృక్షకుఁ గేలు ♦ సాఁచి సాఁచి
డిండిమంబుల కుబ్బి ♦ గండాల్పదాన మే,
ఱులుగఁ దద్వాహు తాల ♦ ఱువ్వి ఱువ్వి
తే. వేణుకాహతులకు వీడు ♦ వెడలి వెడలి
పరపథగజధ్వనికిఁ బోక ♦ తిరిగి తిరిగి
దృక్పుటలు వైరులకుఁ బంపు♦కృత్యలన వ
శానుగతిఁ జేరు వెలిఁ గరు ♦ లగ్గలికల. 24

టీ. కరులు=ఏనుఁగులు, ఊప...కిఁ=ఊపరిస్థ=పైనుండెడు, జన=మావటీల యొక్క, వారణో క్తికిఁ - వారణ=వారణార్థమైన, ఉక్తికిఁ=ఆదలింపునకు, చెవిదార్చి=చెవియొగ్గి, అమ్మొగంబై=ఆసికొమ్ముఖమై, బయలు = ఆకాశమును, చిమ్మి చిమ్మి, మిన్నవియఁ=ఆకాశము బ్రద్దలయ్యెనునట్లు, దట్టించుతోఁత్రధరుఁ - దట్టించు=ధ్వనిఁజేయుచున్న, తోత్రధరుఁ = ఈపెఱధరించినవానిని, గవనివెన్నొ అయ=డోరి వాకిలివీఁపుదాఁకఁగా, బందపుదాంట్లఁ=కుప్పెగంతుల చేతను, తఱమితఱమి, చలువచేఁ=చల్లగానుండుట చేత, ద్వారవేదులు=వాకిటనున్న తిన్నెలను, ఎఱింగి=తెలిసికొని, నిల్చి, తజ్జనజిఘృక్షకుఁ - తత్=ఆవేదికలయందలి, జన=జనములయొక్క, జిఘృక్ష=పట్టనల యునను నిచ్చచేత, కేలు = తొండము, సాఁచిసాఁచి, డిండిమంబులకుఁ=ముండఱాబోవువాఁడు వాయించెడు డిండిమవాద్యధ్వనులకు, ఉబ్బి=ఎక్కువై, గండాల్పదానము - గండ=గండస్థలమందలి, అల్ప = కొంచెమగు, దానము=మదోదకము, ఏఱులుగఁ=ఏఱులైపాఱఁగా, తద్వాహుఁ = ఆడిండిమవాద్యములఁ జేతఁబట్టియున్న వాని, తాల=శిలల చేతను, ఱువ్వి ఱువ్వి, వేణుకాహతులకుఁ=పెద్ద వెదుకోలల పెట్లకు, వీడు=పురమును, వెడలి వెడలి, పరపథగజధ్వనికిఁ=పరపథ = ఇతరమార్గములయందలి, గజధ్వనికిఁ = ఏనుఁగులబృంహితములకు, పోక తిరిగి తిరిగి, దృక్పుటలు=దొప్పలవంటికన్నులు, వైరులకుఁ=శత్రువులకు, పంపు=పంపునట్టి, కృత్యలనఁ =శక్తులోయునునట్లు, వెలిఁ = వెలపటను, వశానుగతిఁ=వశా=ఆఁడేనుఁగులయొక్క, అనుగతిఁ=అనుసరించు మార్గమున, ని. 'కరిణీ ధేను కా వశా' యని యమరుఁడు). అగ్గలికలఁ=ఉద్దండాలచేత, చేరుఁ=పట్టణము ప్రవేశించును.

తా. ఆపురమందలి మదపు టేనుఁగులు మావటీలయదలింపులు విని యాముఖము గ బయలు చిమ్ముచు ఊరివాకిటియొద్దనుండెడి యనుఁగులమీఁదనున్న జనులఁ బట్టుటకుఁ దొండములు సాఁచుచుఁ దమ్ముఁగట్టిగ దండించుచు నీటెఁబట్టి క్రిందనున్నవానిఁ దఱుముచు తమముందఱ డిండిమువాద్యధ్వనిఁజేయుచున్న వానిని మదోదకము హెచ్చుటం జేసి తాలఱువ్వుచును పెద్దవెనుకపెట్లుఁ బురంబు వెడలింపిచ్చి యావలావల వినంబడు గజబృంహితముల లక్ష్యపెట్టక శత్రురాజులమీఁదికిఁ బ్రయోగించినశక్తులో యను నటుల నుండెడు దొన్నెలవంటి కన్నులుగలవై ఆఁడేనుఁగులు పోవుమార్గముఁ బట్టి యతి ప్రయాసచేత మరలఁ బట్టణముఁ జేరు నని తాత్పర్యము.

ఉ. పైఁ ననిశంబుఁ జల్లుకొనుఁ బాంసువు పైఁ ఖగతుండఖండితా
లానమహ [illegible] ఫలచ్యుతబీజము లుత్తి పత్ర్కరాం
భోనిధిఁ జొప్పు [illegible] వఁ బొల్చునగమ్యతఁ దూలుచు న్నిరో
ద్యానముల న్మ [illegible] ములు ప్రాణముతోడినగంబులో యనన్. 25

టీ. పైఁ=దేహముమీఁదను, అనిశంబు=నిత్యమును, చల్లుకొను పాంసువు పైఁ=చల్లుకొనుఁ=రాల్చుకొనునట్టి, పాంసువుపైఁ=పరాగముమీఁదను, ఖగ...లు-ఖగ=పక్షులయొక్క, తుండ = చంచూపుటములచేతను, ఖండిత=పగుల్పఁబడిన, ఆలాన=కట్టుకంబములైన, మహత్=పొడవులైన, మహీరుహ=వృక్షములయొక్క, ఫల = పండ్లనుండి, చ్యుత=జాఱిన, బీజములు=విత్తనములు, ఉత్తి పత్=పైఁజిమ్ముకొనియెడి, కర=తొండములయందలి, అంభః=జలములయొక్క, నిధిఁ=దట్టమగు, ఆల్లుకొఁ = తడుపుటచేత, మొలపొఁ = చెల్లుపుట్టఁగా, అగమ్యతఁ = పట్టనశక్యంబగునటుల, తూలుచుఁ=ఱోఁగుచును, మదేభములు = మదపుటేనుఁగులు, పురోద్యానములఁ-పుర = పట్టణమందలి, ఉద్యానములఁ = శృంగారవనములయందు, ప్రాణముతోడి నగంబులోయనఁ=ప్రాణములుగలపర్వతములో యనునటుల, పొల్చుఁ=ఒప్పును.

తా. ఏనుఁగులకు నుమ్ము పైజల్లుకొనుట పైజమునా నట్లు నిండింపఁబడియున్న మంటిపై గజములఁ గట్టుపృక్షముల మీఁదనున్న పక్షులు ఫలములఁ బగిల్చి రాల్పఁగా బడిన బీజములు దొండముచేఁ బైఁజల్లుకొను మదకరులవలన మిగుల నాన్పఁబడి యంకు రింపఁగాఁ బట్టనశక్యంబులై యూఁగుచుఁ బురోద్యానములయందుఁ జైతన్యయుక్తంబు లగు పర్వతములో యనునటుల సంచరించుచుండు నని తాత్పర్యము.

శా. మానిక్రోధవిధూతపత్త్రిముల మా [illegible] మాతో నపత్త్రి ల్లదా
*కా నిం డంచును గేకరాళిరుచిమొఁక్క ల్పిక్కల న్మార్జతూ

---

* కానీ రండని.

ణానల్పాహిపకల్పకాండతతులం ♦ దారం బురిం బొల్చు నా
జానేయంబులు ఫేనహాస మిడి కై ♦ జామోర లల్లార్చుచున్. 26

టీ. మూని...లము - మూని=ఒకొనొకమహామునియొక్క, క్రోధ = కోపము చేతను, విధూత=పోఁగొట్టఁబడిన, పత్త్రిములమూ=ఱెక్కలుగలవారమైనట్టియనఁగా (ఱెక్కలులేని వారమనుట. ని. 'గరుత్పక్ష్మదాఃపత్త్రి'మని యమరుఁడు), మాతోఁ = ఇట్టిమాతోడను, సపత్త్రిల్ల దా=మీరు ఱెక్కలుగలవారుగదా; కొనిండంచును= తలయూఁచినట్లు, కే...లు-కేకరాక్షీ=కడకన్నులయొక్క, రుచి=కాంతులయొక్క, మొల్కలు=అంకురములు, ప్రక్కలన్=పార్శ్వములయందు, శాబ్దన్=విండ్లతోఁ గూడిన, తూణ=పొదులయందు, అనల్ప=విస్తారమైన, అహిరాజ = సర్పరాజములతో, కల్ప=తుల్యమగు, కొండ=బాణములయొక్క, తతు హములయందు, తారన్ = ప్రసరింపఁగా, ఫేనహాసమిడి = సురుఁగన , కైజామోరల్లార్చుచున్=కైజాచేసినముఖములనూఁచికొనుచు, (కైజ ఁగల్లెమువైకెత్తి బిగియఁగట్టుట), ఆజానేయతంబులు=జాతిగుఱ్ఱములు, (ఆజ యూఁకులీనాస్స్యుఃఅని యమరుఁడు), పురిన్=పట్టణమందు, పొల్చున్ = ఒప్పును.

తా. ఆపట్టణమందలి వేగశీలంబులగు జాతిగుఱ్ఱములు కళ్ళెములచే బిగింపఁబడిన ముఖము లల్లార్చుచుఁ బ్రక్కలఁ జూచుచుండ మాకు మునిశాపంబున ఱెక్కలు పోయినవి మీకు ఱెక్కలున్నవి.ఉండిననుండనిండు త్రోక్కుకొనితరలుదము రండని ప్రక్కలఁ గట్టియున్న పొదులలోనుండెడి సర్పతుల్యంబులగు బాణములఁ బిలుచుచున్నవో యనునటుల నొప్పుచుండునని తాత్పర్యము.

చ. చలమున సింగిణీతఱుక♦సంబులు గట్టుక మాన రంపపె
న్నెలగతి మాగతి న్వెనుక♦జిక్కక మానదు తప్పి దారి వె
న్నొలసినఁ దారు వెన్నెఱుఁగ♦కుండుట నొచ్చెము సాదికోటి కిం
చలమినచింతఁ ద్రవ్వికొను♦నంఘ్రి తుద న్నురిలోనివాహముల్. 27

టీ. పురిలోనివాహముల్=ఆపట్టణమందలి యుత్తమాశ్వములు, చలమునన్ = ఈసుచేత, సింగిణీతఱుకసంబులు=శాబ్దన్‌తూణీరంబులను, కట్టకమానరు=బంధింపక విడువవు, ఆంప పెన్నెలగతిన్ - ఆంప=బాణములయొక్క, పెను=అమితమైన, నెల = సుంపుయొక్క, గతి=గమనము, మాగతిన్ = మావేగమునకు, వెనుకఁ జిక్కక మానదు=వెనుకఁజిక్కకయుండదు (ఆబాణంబు లెక్కిరాలేవనుట), తప్పిదారి = ఒక వేళను, వెన్నొలసినన్ - వీఁపుదాఁకినను, తారు వెన్నెఱుఁగకయుండుటన్ = తాము వెన్నెఱుఁగకయుండుటచేత, మాఱుపీఁపనియొకపాఠము. సాదికోటికిన్=తొత్తులకు,

ని. 'అశ్వారోహాస్తుసాదిన' యనినిఘంటువు. ఒచ్చెము=తక్కువ, అంచుక = అనుచును, ఆలమినచింతక=కప్పుకొన్నచింతచేతను, అంఘ్రితుదక=కాలిగొరిసెలచేత, త్రవ్వికొనుక=భూమినిఁ ద్రవ్వుచుండును.

తా. గుఱ్ఱములకుఁ గాలిగొరిసెలచేత నేలఁ ద్రవ్వుట స్వభావము గావున శాపట్టణమందలి యశ్వము లాక్రియలొనర్చుచుండ రోషఁబులు గలయోధులు శాఙ్గధారణీరంబులఁ గట్టి శత్రువులపై శరములఁ బ్రయోగింప వాశరములగమనము దమవేగమునకు వెనుకఁ బిక్కునుగాన వీఁపెఱుఁగని సాచులకు వెన్నుఁ దగిలుననియెడి యొచ్చెము నచ్చెఁగదా యనుచింతతో నేలత్రవ్వుచున్న వసునటుల నుండు నని తాత్పర్యము. లోకమునం దొకానొకచింత గలిగినయెడ మనుజులలో నేలఁ ద్రవ్వుట ప్రసిద్ధము.

ఉ. అంజ సమానవాయుగణ ♦ మంతయు ఖంజతఁ జిక్క నజ్జవో
ష్మం జనియించుచిక్కనిస♦మానపువాయువులో నొకండు గ
ల్మిం జనియించు దుర్యశము ♦ మేలక్కని లేహనవేళ వాజు లూ
ర్పం జెడుమాణిబంధముకు♦రంబుల కాళిమ పేరఁ గారొక్కునన్. 28

టీ. అంజక = ఒక యంగలోపలనే, సమాన = సరియైన, వాయుగణమంతయుక=వాయుసమూహంబెల్లను, ఖంజతక=వేగములేమిచేత, చిక్కక=పట్టుపడఁగా, అజ్జవోష్మక=ఆవేగపువేఁడిమివలన, జని...లోక-జనియించు=పుట్టుచున్నట్టి, చిక్కని=స్వాధీనముగానియట్టియు, సమానపు=సమానంబనియొడి, వాయువు=గాడ్పు, లోక=దేహములోపల, ఒకండు=ఒక్కఁడు, కల్మిక=ఉండుటవలన, జనియించు=సరియైనదియొకటియుండెననిపుట్టిన, దుర్యశము=అపకీర్తి, మేల్కని=తెలిసి, లేహనవేళక=గుఱ్ఱములు కవణముదినుసమయమున, వాజులు=గుఱ్ఱములు, ('వాజివాహార్వగంధర్వహయసైంధవసప్తయ' యనియమరుఁడు.), ఊర్పక=ఆఘ్రాణింపఁగా, చెడు=చెడిపోవుచున్నట్టి, మాణిబంధముకురంబులక=ఆద్దములవంటి సైంధవలవణపుఁబిళ్లలయొక్క, కాళిమ=నైల్యమనియొడి, పేరక = వ్యాజముచేత, కారొక్కునక=నల్లనగును.

తా. ఆచటనుండు నశ్వముల లేహనవేళలయందుంపఁబడిన సైంధవలవణపుఁబెక్కల నాఘ్రాణింపఁగా దానియందేర్పడిన నైల్యము సమానవాయువుల నెల్లఁగెలిచి సమానమనుపేరుగలిగి తమనాభిస్థానమం'న్న వాయువును గెలుచునైపిమను నపకీర్తి జనియించెనో యనునటులనుండె ననఁగా నాయువేగముల నతిక్రమించెడి వేగముగలయశ్వము లని తాత్పర్యము.

మ. ఇలఁ బాదద్వయి రాయ నళ్కొనఁగు నెం దే పారుచో నంకవ
న్నెలు రెండై *లక్ష్మిమం దకీర్తి యిడుముఁ న్నే యెక్కుచో నిందు నెం
దులకే మాదు మటంచు సాదులల†యఁ రూపోచ్చ ములాజులం
దలరుఁ బాహ్లీక పారసీకశక‡ధారాట్ట ఘోట్టాణముల్. 29

టీ. ఎందేఁ = ఎక్కడనైనను, పారుచో = పరుగిడునపుడు, పాదద్వయి = తమిమీఁద నారోహణముజేసియున్నవారియొక్క రెండుపాదములను, ఇలఁ = భూమియందు, తాయఁ = ఒఱయఁగా, ఱుక్క = భయమును, ఒసఁగుఁ = అయారోహకులకు నిచ్చును, మున్నే = తొలుతనే, ఎక్కుచోఁ = ఎక్కునపుడు, అంకపన్నెలురెండై = రెండంకపన్నెలచేఁగాని యెక్కుటకు సాధ్యంబై, లక్ష్మిమందు = లక్షుత్వమందు, ఆకీర్తియిడుఁ = ఆపకీర్తినిచ్చును, ఇందుఁ = ఈరెంటియందు, ఎందులకే మాదుము = దేనికి నెటులఁజేయుదుము, ఆటంచుఁ = ఆట్లని, సాదులు = గుఱ్ఱపు రౌతులు, ఆలయఁ = వేసటపడఁగా, రూపోచ్చములఁ = రూపములచేఁ గొప్పనవహీంచియున్నట్టి, బాహ్లీక పారసీక శక ధారా ఆరట్ట ఘోట్టాణములు = ఈదేశములయందు జనించిన, వాజులు = జాత్యశ్వములు, ఆంగుఁ = ఆపట్టణమందు, ఆలరుఁ = ఒప్పును.

తా. పట్టణమందున్న యశ్వములు బాహ్లీకాదిదేశ సంభవము లగుటంజేసి మిగులఁ బొడవైనవిగాన రండంకపన్నెలతోఁగాని యెక్కఁగూడకపోవుటయు, పరుగిడెడి సమయమున సాఁగి నేలకు నెంగునపుడు కుఱుచలౌటవలన రౌతులపాదము నేల తాఁకకొనుచుండఁగా నీయపకీర్తులకేమి సేయువారమని గుఱ్ఱపురౌతులు నిత్యము చింతాపరులైయుండ నశ్వములచే నాపట్టణము ప్రకాశించునని తాత్పర్యము. వేగనంతంబులగు నుత్తమాశ్వంబులు పరుగిడునపుడెల్లను నేలకు నంగుటయు, మరల హెచ్చుటయు గొప్పగుఱ్ఱములకు రండేసి యంకపన్నెలు వేయుటయును లోకసిద్ధము.

సీ. ముడివిప్ప నడుగుఁదమ్ములపై నె వ్రాలుపె,
న్నెఱులు దేం ట్లగుట సంఁదియము గలదె
కన నెంతవాని లోఁగొనుట నాదర్శంబు,
నెమ్మొగం బగుట సంఁదియము గలదె
ఇఱిగొనుమింటిపై మెఱయుటఁ జక్రద్వి,
తయిచన్ను లగుట సంఁదియము గలదె
పొలుసుదొర్లఁగఁ జూచుఁకలికిచూపులమీలు,
దెలిగన్ను లగుట సంఁదియము గలదె

* లక్ష్మిమం. † యఁగూర్ణో. ‡ గట్టా.

తే. పొలసిననె తావి బుగులుకోఁనలరుదీఁగ
తిన్ననిశరీర మగుట సంఁదియము గలదె
యనఁగఁ జెలువొంది సురతవై ఁయాత్యనిధులు
పణ్యయువతులు పొలుతు రఁప్పట్టణమున. 30

టీ. ముడివిప్పక=కొప్పవిప్పఁగా, అడుగుఁదమ్ములపైనె= పాదములనుకమల ములపైనే, వ్రాలు=వ్రాలెడి, పెన్నెఱులు=పెద్దవెండ్రుకలు, తేంట్లగుటక=తుమ్మె దలగుటయంను, సందియముగలదె=సందేహముగలదా (నిస్సందేహమనుట, తఱుము గాఁగమలములమీఁద వాల్చిలునవిధుమ్మెదలుగాననిట్లు వర్ణింపఁబడియె), కనక=చూడఁ గానే, ఎంతవానిక=ఎట్టిగొప్పమనుష్యునిని, లోఁగొనుటక=తనలోనిమిడిచికొనుట నెలన, నెమ్మొగంబు=ముఖము, ఆదర్శంబు=ఆద్దము, అగుటక=అగుటయంను, సంది యముకలదె, (ఎంతటిగొప్పఁడైనను పురుషుండాస్త్రీలముఖ సౌందర్యముఁ జూచినవారికి వశ్యుఁడగుననుట), ఇఱిగొను=సూక్ష్మమైన నడుమనియెడి, మింటిపైక=ఆకాశముపై, మెఱయుటక=ప్రకాశించుటచేత, చన్నులు=స్తనములు, చక్రిద్వితయి=జక్కవపిట్ట యి, పొటక=పొటమరించు, సందియముగలదె, (మధ్యప్రదేశమాకాశమునెలకొన్న ముగనుండుటనెలన నంచుసైనుండునది చక్రద్వితయియనియూహింపఁబడియె), పొలు సుపొర్లఁగక=మత్స్యగంధముకొటిల్యమును పొర్లునటుల, (పొలుసన మత్స్యగంధమున కు, కొటిల్యమునకును బేరు) చూచుకలికిచూపులక=చూచునటువంటిసొగసైనదృష్టుల చేతను - సొగసుగాఁగనఁబడుటచేతను, మీలు=మీనములు, కన్నులొటక=నేత్రము లొటయంచు, సందియముగలదె, (తేమయంచుఁ బొలుసుండుటనెలన మీనములు గన్ను లొటకు సందేహము లేదనుట). పొలసిననే = సుడిసినప్పుడే, తావి= సుగంధము, బుగులుకోక=గమ్మనఁగా, తీన్ననిశరీరము, అలరుదీఁగ=పూఁదీఁగఅగుటసందియ ముగలదె, (పరిమళించునది పూఁదీఁగగాన సుగంధముండుటవలన నదియనియుత్ప్రే క్షింపఁబడియె), అనఁగక=అనునట్లు, చెలువొంది = ఒప్పి, సురత=రతియందు, వైయాత్య=ప్రౌఢత్వమునకు, నిధులు =స్థానములగు, పణ్యయువతులు = ప్రాయపు వేశ్యలు, అప్పట్టణమునక=ఆమధురయందు, పొలుతురు=ఒప్పుచుందురు.

తా. సుగమము.

మ. ప్రతతప్రాంతపిశంగకుంకుమజటా ఁపాళీకురంగీమదా
సికవీణాళికలస్వనంబు లెసఁగం ఁజెన్నారుకర్పూరపుం
జతతు ల్కాంటికి నారదత్వమున మించ న్గామినీకామినం
తతి కేలా యెడతెవ్వుఁ గంతుకలహో ఁన్మాదంబు లాప్రోలునన్. 31

టీ. ప్రతత...లు-ప్రతత=విస్తారమైనట్టియు, ప్రాంత=సమీపమున (కొంతిప్ర సరించుటచేత ననుట), పిశంగ=పచ్చనైన, కుంకుమజటాపాళీ=కుంకుమపురాసులను జడల సమూహములను, కురంగీసుదాపితవీణా=కస్తూరియనుల్లసైన వీణెయును, అళి కల స్వనంబులు=తుమ్మెదలఝంకారములను వీణావాదములను, ఎసఁగఁ=కూడఁగా, చెన్నారు=ఒప్పుచున్నట్టి, కర్పూరపుంజతతులు=కప్పురపురాసులు, కంటికిఁ = కన్నులకు, నారదత్వమునఁ=నారదభావముచేతను, మించఁ = అతిశయింపఁగా, కామినీ కామిసంతతికిఁ=కామునులగు స్త్రీపురుషులసమూహమునకు, కంతుకలహో న్మాదంబుల్=మన్మథయుద్ధమనియెడియున్మాదములు (సురతములనుట), ఆప్రోలునఁ= ఆపురమున, ఏలా=ఏమిటికి, ఎడ్రతెవ్వుఁ=ఎడఁబడును.

తా. ఆమధురయంచుఁ దమసమీపమునఁ గర్పూరకొంతులు ప్రసరించుటవ లనఁ గొంచెము పచ్చనై జడల కొంతినలెనున్న కుంకుమరాసులను, వీణెనలె నల్లనై యున్న కస్తూరియు అన్వితమధురమైనతుమ్మెదల ఝంకారములను గూడియుండఁ బ్రకాశించుచున్నట్టి కప్పురపురాసులు నారదభావముచేతఁ గంటి కగపడఁగా నా రదుఁడు కలహప్రియుఁడుగానఁ దద్ధర్మముగల కర్పూరపుంపసుండఁగ నాకాముక లగు స్త్రీపురుషులకు మన్మథయుద్ధమేల మానునననఁగాఁ దాదృశకర్పూరపురాసులఁ జూడఁగాఁ గామోద్రేకమున మోహితులై నిత్యము సురతక్రీడలయం దాసక్తులై యుండు రనితాత్పర్యము.

తే. నింగిటు త్రిశంకుకతన మాఁతంగవాటి
యయ్యె నిఁక నుండఁదగదని ♦ యవని కరిగి
నట్టినక్షత్రతారాఁగ్రహాలి యనఁగఁ
గాంతనవరత్నరాసు లంఁగళ్లఁ బొలుచు. 32

టీ. ఇటు=ఈప్రకారము, నింగి=ఆకసము, త్రిశంకుకతనఁ = త్రిశంకుఁడు ప్రవేశించుటచేతను, మాతంగవాటియయ్యెఁ=వెలివాడయాయెను. ని. 'మాతఙ్గో గజనీచయోఁ' అని వైజయంతి. ఇఁకనుండఁదగదని = ఇఁకమీఁద నుండఁగూడ దనుచు, అవనికిఁ=భూమికి, అరిగినట్టి=వ్రాలినట్టి, నక్షత్ర=నక్షత్రములు, తారా = అశ్వినీవ్యాదితారకలు, గ్రహ=సూర్యాదిగ్రహములు, వీనియొక్క, ఆళియనఁ = సమూహమునుబట్టి, కాంత=రమ్యములైన, నవరత్న రాసులు, అంగళ్లఁ = పణ్య గృహములయందు, పొలుచుఁ=ఒప్పును.

తా. ఆమధురాపట్టణమందలి యంగళ్లయందున్న నవరత్నరాసులు ఆకా శము త్రిశంకుచే నాక్రమింపఁ బడినదిగానఁ జండాలవాటియయ్యె నింక నుండఁ

గూడదని యభిప్రాయముగలవై భూమికినచ్చియున్న సూర్యాదిగ్రహాశ్విన్యాది నక్ష త్రములను విజ్ఞాతనామములగు జ్యోతులునో యనునటుల వెలుంగుచుండునని తాత్ప ర్యము. నక్షత్రతారలను భేదము రఘువంశమందు, శ్లో. 'నక్షత్రతారాగ్రహసంకులాఁ' అని యున్నది.

చ. చిరసముపాశ్రితాగ్నితడిఁ జెంది నశించునటంచునో కృతా
ధ్వరతఁ దదగ్నిమైనునికి దాన నొకంగము దాఁచుచేతనో
పురధరణీసురుల్నిగమభూధరము ల్జపయజ్ఞశీలురా
హరిధన దేశు లైనవలహస్తము సాఁపరు వారిధారకున్. 33

టీ. చిరసముపాశ్రితాగ్ని-చిర=బహుకాలమునుండి,సముపాశ్రిత=ఆశ్రయిం చియున్న, అగ్ని=వైశ్వానరుఁడు, తడిఁజెంది = తేమదాఁకి, నశించును=చల్లారును, అటంచునో=అప్రకారమనియో, కృతాధ్వరతన్ - కృత=చేయఁబడిన, అధ్వరతన్ = జన్నుగలవారిపాటిచేత, తదగ్ని=ఆయగ్ని, మైన్ - దేహమందు, ఉనికిన్ = ఉండుటచేతను, దానన్ = దానియందు, ఒకంగము - ఒక్కఎయవమును, దాఁచు చేతనో=దాఁచుటచేతనో, పురధరణీసురులు - పుర=పట్టణమందలి, ధరణీసురులు = బ్రాహ్మణులు, నిగమభూధరములు = వేదపర్వతములు, జపయజ్ఞశీలురు = జపయజ్ఞ పరులై, ఆ హరిధనదేశులైనన్ = ఆయింద్రకుబేరాదులు, వారిచ్చెదనన్నప్పటికిని, వారిధారకున్=దానార్థమనునుదకధారకు, వలహస్తము=దక్షిణహస్తము, చాఁపరు= చాఁచెడువారుగారు.

తా. బ్రాహ్మణుల దక్షిణహస్తంబున నగ్నియుండుట నిగమసిద్ధంబు గావున నాయగ్ని దానోదకముచేతఁ జల్లారునని యో, లేక, యెల్లరు సోమయాజులగుటచేఁ దమ యందగ్నియుండునుగాన దానియొక్కయంగమునుదాఁచవలయుననియో యాపట్టణమున నసించుచున్న బ్రాహ్మణులు దేవేంద్రాదులవంటి వారిదానోకమునైనను గ్రహింపక యుండురనఁగాఁ బ్రతిగ్రహపరాఙ్ముఖులై వేదాధ్యయన జపయజ్ఞ పరులగుచు నొప్ప మందురని తాత్పర్యము.

చ. ఉరవడిఁ బోరికై కవచమొల్లరు మంత్రములందుఁ దక్కఁ సు
స్థిరనిజశక్తి నైదుపదిసేయరు దత్తినఁ దక్కఁ మంటికై
పారల రధీశుఁ డీకమలబుద్ధి ఖభూరికఁ దక్కఁ వజ్రదో
పరిఘవశీకృతాన్యనరపాలకు లప్పురిరాకుమారకుల్. 34

టీ. ఆప్పురిక్ = ఆమధురయందలి, వజ్రదోసపరిఘుబశీకృతాన్యనరపాలకులు-వజ్ర=వజ్రాయుధతుల్యమైన, దోస్=భుజమందలి, పరిఘు=పరిఘుయను నాయుధవిశేష ముచేత, వశీకృత=స్వాధీనులుగాఁజేయఁబడిన, అన్య=ఇతరులైన, నరపాలకులు=మనుజపతులుగల, రాకుమారకులు=రాచకొమరులు, మంత్రములంచు = జపకాలంబున నుచ్చరించెడు మహామంత్రములయంచు, తక్క్=తప్ప, ఉరసడిక్=బలముగా, పోరికై=యుద్ధముజేయుటకై,కవచమొల్లరు=కవచముఁదొడుగరు, సుస్థిరభుజశక్తిక్-సుస్థిర=దృఢమగు, భుజశక్తిక్-బాహుబలముచేతను, దత్తినఁదక్క్=దానకాలమంగుఁదక్క్, ఐనుపదినేయురు=రెండుచేతులుజోడింపరు, ఖఘూరికఁదక్క్=గరడీలయంగువినాగా, ని.'ఖఘూరీఖురళీసమే' యని గరడీపర్యాయము. ఆమలబుద్ధిక్-సద్బుద్ధిగలవారుగాన, అధీశుఁడు=ఏలుచున్నప్రభువు, ఈక=ఇయ్యకయే, మంటికై=ఎట్లమంటికై - భూమికొఱకు, పొరలరు=పోర్లాడరు.

తా. మిగుల బలశాలులగు నప్పట్టణమందలి రాచకొమరులు కవచముదొడుగక యే యుద్ధముజేయుచురనియు, మంత్రజపానుష్ఠానపరులుగాన సుపాసనాకాలమందే కవచాదులు పఠింతురనియు, దృఢమైననిజశక్తిగలవారుగాన దానకాలమున సైదిచ్చు చోఁ బదిగానిచ్చునట్టి దానశీలురనియు, పరులకు బద్ధాంజలులైయుండరనియు, సాముఁజేయుటయం దతిసమర్థులనియు, విమలమతులుగాన రాజు పిలుపించియిచ్చునటుగు భూముల నపేక్షింపక యుండురనియును తాత్పర్యము.

శా. దంభావేతవితీర్ణితోయములు రథ్యందొట్టి హట్టస్థిత
స్తంభంబు ల్చిగురించుచున్నవి యన ధర్మైకనిత్యార్జనన్
సంభూతం బగుపైఁడికోటికొకటై నానాఁటికిన్ హెచ్చుచ
య్యంభోదావళిఁ గప్పుకేతువులనై శ్రేష్ఠశ్రేణి పొల్చున్పురిన్. 35

టీ. దంభా ... ములు - దంభ = దంభమువలన, ఆవేత = విడువఁబడిన, వితీర్ణి=దానసంబంధులగు, తోయములు=ఉదకములు, రథ్యందొట్టి=వీథులకగదొట్టి, హట్ట...బుల్-హట్ట=ఆంగళ్లమును, స్థిత=ఉన్నట్టి, స్తంభంబులు=కంబములు, చిగురించుచున్నవి= సంజాతపల్లవములగుచున్నవి, అనన్=అనునటుల, ధర్మైక=మర్మముచేతనే, ఏక=ముఖ్యముగాను, నిత్య=ఎల్లప్పుడును, ఆర్జనన్=సంపాదించుటచేత, సంభూతంబగుపైఁడి=లభ్యపడినట్టి ద్రవ్యముయొక్క, కోటికోకటై= కోటికొక్కపడగయై యనుట, నానాఁటికిన్ = దినదినమునకు, హెచ్చుచు=వృద్ధిఁబొందుచు, అయ్యంభోదావళిన్=అమేఘపంక్తిని,కప్పు=కప్పుచున్నట్టి, కేతువులన్= పెక్క్-ములచేత, వైశ్యశ్రేణి=గోమటులగుంపు, పురిన్=పట్టణమందు, పొల్చున్=ఒప్పును.

తా. ఆపట్టణమందుఁ దాము పారమార్థికముగ నిచ్చుదానజలంబులు వీథుల యందుఁ దొట్టియుండ దానిచేత నంగళ్లకంబములు చిగురింపుమన్నవి యా నునటుల ధర్మ ముపదలక యార్జించినద్రవ్యము కోటికిఁ బడగెత్తి నానాఁటికి హెచ్చుచుండ మేఘ బృందములఁ గప్పునట్టి యెక్కు,-ములచేఁ గోమట్లసంపు లొప్పుచుండు నని తాత్ప ర్యము.

తే. నృపులపదహాలరేఖలఁ కెల్ల మాభు
జాగ్రహాలరేఖలే మూలఁ మనుచుఁ గోటి
కొండలుగ ధాన్యరాసులు ఁ పండ వీట
సుజనభజనైకవిఖ్యాతి ఁ శూద్రజాతి. 36

టీ. నృపుల...కెల్లక్ - నృపుల = భూపతులయొక్క, పద = పాదముల యందలి, హాలరేఖలకెల్లక్ = హాలా కారరేఖల కెల్లను, మాభుజాగ్రహాలరేఖలే = మాభుజములమీఁదనున్న నాఁగేళ్లరేఖలే, మూలమనుచుక్ = మొదలనుచు, కోటికొం డలుగక్ = కొండలుకోట్లుగాను, ధాన్యరాసులు, పండక్ = ఫలింపఁగా (పండింము కొనుచు ననుట), వీటక్ = పట్టణమునం, సుజన = సత్పురుషులయొక్క, భజన = సేవ, ఏక = ముఖ్యమైన, విఖ్యాతి = కీర్తిగాఁగల, శూద్రజాతి = శూద్రకులము, పొలుచుక్ = ఒప్పును. ఈపొలుచు ననుపదము పూర్వపద్యమునుండి యధ్యాహార్యము.

తా. ఆపురమునన్నున్న కోఁపులు తాము నాఁగేలుపట్టి నున్నటచేతనేగదా రాచవారి రాచతీకపుసొగసని యెంచుకొనుచు చున్ని కొండలుకోట్లుగ నానావిధ ధాన్యములఁ బండించికొని సత్పురుషులకు సేవఁజేయుచు సుఖంబున నుండుదురు.

చ. ఉమియఁగ దన్న నవ్వ నన ఁనొచ్చెము గాంచినకొన్ని వ్రాఁకు లా
ప్రమదల నప్పగింపు మని ఁ రంజిలుసేఁతలు గన్న చెల్లకుఁ
దమ కళిశృంఖల న్వెనఁచి ఁ నమ్మక *చుట్టఁ బురంబుఁ గంతుసై
న్యముఁ గొని నా వెలిఁ శుకపి ఁకాదులఁ గేళివనాళి పొల్పగుఁ. 37

టీ. పుష్పింపఁజేసెడి పద్ధతులు దోహదమునంబడును. ఆంచు-ఉమియఁగఁ = ఉమియఁగాను, తన్నఁ = తన్నఁగాను, నవ్వఁ = నవ్వఁగాను, అనఁ = పల్కరింపఁగా ను, ఒచ్చెముఁ గాంచిన = అవమానముఁబొందిన, కొన్ని వ్రాఁకులు = కొన్ని వృక్షములు, ఆప్రమదలఁ = అయువమానపడిచిన స్త్రీలను, ఒప్పగింపు మని = తమకునొప్పింపుమని, రంజిలుసేఁతలుగన్న చెల్లపుఁ = తగినచేష్టలుగల వృక్షములకు, (తక్కిన దోహదములు గల వ్రాఁకులకునను), తమకుఁ = తమకును, ఆళిశృంఖలఁ = తుమ్మెదలను సంకిలిని,

* ముట్టఁ.

పెనఁచి=తగిలించి, నమ్మక=ఆప్పటికిని నమ్మకముచాలక, కంతుసైన్యము=మన్మథబలము, కొని=తీసికొనివచ్చి, పట్టణంబు=పురమును, చుట్టెక=ముట్టడివేసెను. నాక=ఆనఁగా, వెలిక=వెలపటను, శుకపికకోయిలక=చిలుకలు కోయిలలు మొదలగుపక్షీజాతులచేతను, కేలివనాళి=శృంగారవనములపంక్తి, పొల్పుగక=సుందరమౌను, శ్లో. 'తరుగుల్మలతాదీనా మకాలేపుష్పశాలికృత్, పుష్పాస్యుత్పాదకంద్రవ్యం దోహదం స్యాత్తు తత్క్రియా. ఆలిఙ్గనాత్కుచరవక స్తిలకో పీక్షణేనచ, కరస్పర్శేన మాకన్దో ముఖరాగేణ చమ్పకః. సల్లాపతః కర్ణికార స్సిన్ధువారోముఖానిలాత్, గీత్యాప్రియాళు ర్నితరాం నమేరుర్వాసితేనచ.' అని దోహదశాస్త్రమం దున్నది.

తా. దశదోహదములు గలవృక్షములను తుమ్మెదలు చుట్టుకొని తిరుగుటవలన సంకిల్లుగాఁగా దొలఁగనీయక మన్మథబలముఁ గూర్చికొనివచ్చి యుమియుటఁ బొదలగు నవమానంబులు చేసినస్త్రీలను దమకుఁ బట్టియిమ్మని యవమానపడినచెట్లు తక్కిన చెట్లను ముట్టడివేసెనో యనునటులఁ జిలుకలు కోయిలలు తొట్రుకొన శృంగారపుతోఁటలు పురమానుకొని సుందరముగా నుండును.

సీ. మదగంధతారత॥మ్యము యూమ్యకరికిఁ ద,
త్కరులకుం గనబలెఁ ॥ గటము లొఱసి
సురతశ్రమజ మాటఁ ॥ జూపోపకయెబలెఁ,
గామినీమృదుగండ॥ఘర్మ ముడిపి
పరిమళవాహేచ్ఛఁ ॥ బ్రాణమీబలెఁ జించు,
మృగనాభిచర్మభ॥స్త్రీకలు దూఱి
అహితపన్నగభేదు ॥ లనిబలె గృహావిటం,
కపుఁగలాఫుల నొయ్య ॥ గఱులు నిమిరి
తే. వీటిసామ్రిఁ గనుఁగొన ॥ వేగపడక
నడవఁ దనదిక్కుపువ్వదం॥తద్విపంబు
నెక్కెనో యన జడగతి ॥ నెపుడుఁ బొలయు
నందుఁ జందనశిఖరిమం॥దానిలుండు. 98

టీ. మద...ము - మద = మదముయొక్క, గంధ=వాసనయొక్క, తారతమ్యము = ఎక్కువతక్కువ, యూమ్యకరికిక - యూమ్య = యమదిక్సంబంధియైన, కరికిక = వామనమనుగజమునకును, తత్కరులకుక=ఆప్పట్టణపుచేటుఁగులకును, కనబలెక = చూచుటకొఱకుబలె, కటములు = గండస్థలములను, ఒఱసి = తాచికొని, సురతశ్రమజము-సురత = రతియందలి, శ్రమ = బడలిక చేతను, జము = పుట్టినది,

బొటక = బనందువలన, చూపోపకయెబలెక = చూడలేకవలె, కామినీ...ము-కామినీ = స్త్రీలయొక్క, మృదు=లేతలైన, గండ=చెక్కి-ళ్ళయందలి, ఘర్మము=చెమటను, ఉడిపి=పోఁగొట్టి, పరి...చ్ఛక-పరిమళ=సుగంధమును, వాహ=బహించెడి,ఇచ్ఛక=కొంతచేత,ప్రాణమిబలెక=ప్రాణమిచ్చుటకొఅకుబలె,చించు...లు-చించు=చినిఁగినట్టి, మృగ=కురంగములయొక్క, నాభి=బొడ్డుయొక్క, చర్మభ(స్త్రీ)కలు=చర్మపుఁదిత్తులను, దూతీ=ప్రవేశించి, ఆహిత...లె-ఆహిత=తనకుశత్రువులైన, పన్నగ=పాములను, భేదులనిబలె=భేదించెడురవియన్నట్టువలె, గృహ...లక-గృహ=గృహమందలి, విటంక=కొణిగలమీఁదనున్న, కలాపులక=నెమళ్ళను, ఒయ్యక=తిన్నఁగా, గఱులు=వొక్కలను, నిమిరి=తొడసి, వీటిపామ్రగిక-వీటి=పురముయొక్క, సామ్రగిక=పరిపూర్ణతను, కనుఁగొనక=చూచుటకొఅకు, వేగపడక=త్వరపడక, నడవక=సంచరింపఁగా, తనదికక్క=వాయవ్యపుదిక్కు-ననున్న, పుష్పదంతద్విపంబు=పుష్పదంతమనుసేనుఁగును, ఎక్కి-నోయనక = ఆరోహణముఁ జేసినోయనునటుల, జడగతిక=మందగమనముచేతను, ఎప్పుడుక=నిత్యమును, చంద...డు-చందనశిఖరి=చందనపర్వతమందలి, మందానిలుండు=తిన్ననిగాలి, ఆంచుక=ఆపురమునందు, పాలయుక=విసరును.

తా.యమునిదిక్కు-నందలి యేనుఁగునకుఁ బురగజాబులకును మదగంధ తారతమ్యముఁ జూతే మనునటు లయ్యేనుఁగుల గండస్థలముల నొఱసి యంచున్న పరిమళంబులం గ్రహించి రతిశ్రమవలనఁబుట్టిన చెమటనార్చునట్లు స్త్రీలచెక్కి-ళ్ళఁ బ్రసరించి తద్గంధముల సంగ్రహించికొని చించినబొడ్డుగలిగిపడియున్న కస్తూరీమృగములకుఁ బ్రాణములఁ గల్పించుచానివలె వానిబొడ్డుచర్మపుఁదిత్తులలోఁ జొచ్చి యాసుగంధమును దీసికొని గృహములయందున్న నెమళ్లు దమకు శత్రువులగు పాముల భక్షించునటియని యాస్తకచేత దువ్వెనోయనునటుల వానియొక్కల నిమిరి పట్టణప్రసకలసమృద్ధిఁ జూడనిచ్చకలదై వేగిరపడక మెల్లఁగాఁ దనదిక్కు-ననున్న పుష్పదంత మనుగజముపైక్కి-సంచరించుచున్నదో యనునటుల నాపట్టణమంచు మందమారుతముగమ్మున వాసించుచు విసరుచుండును.

సీ. ద్విద్వయోపాయధీ•విద్వద్వతంసంబు,
పాండ్యుణ్యచాతురీ•చక్రవర్తి
క్రీడాచలీకృత•శ్రీఖండగిరిరాజు,
కనకాద్రిముద్రణ•గ్రంథకర్త
యందూనిబద్ధాబ్ధి•బృందవేదండాళి,
వననిధిస్తంభనా•ధునికరఘువు

తామ్రపర్ణ్యమలపాథఃకేళిహంసంబు,
లంకేశమైత్రీప్రియంకరుండు
తే. స్వస్తికృద్వాస్తవస్తుత్యఁగస్తిమఘువ
మకుటమోటనశతకోటిమంత్రభృత్య
భూతభూతాత్తశాంభవీభూమికుండు
దత్పురం బేలుఁ బాండ్యమత్స్యధ్వజుండు. 39

టీ. ద్విద్వ...బు - ద్విద్వయ=నాలుగైన, ఉపాయ = సామదానభేదదండము లనియెడి యుపాయములయొక్క, ని. 'సామ దానే భేద దణ్డా విత్యుపాయాశ్చతుష్టయ' మ్మని యమరుఁడు. ధీ=బుద్ధియందు, విద్వద్వతంసంబు=పండితశ్రేష్ఠుఁడు, పాడ్గు...ర్తి - పాడ్గుణ్య=సంధి విగ్రహ యాన ఆసన ద్వైధీభావ సమాశ్రయము లనియెడి ఱడ్గుణములయొక్క, చాతుర్య = నిపుణతేయందు, చక్రవర్తి = సార్వభౌముఁడు, ని. 'సన్ధిర్నా విగ్రహో యాన మాసనం ద్వైధ మాశ్రయః, ఱడ్గుణాఃʼ అని యమరుఁడు. వ్యా..'ఱడ్గుణా ఏవ పాడ్గు ణ్య' మని చాతుర్వర్ణ్యం-త్రైలోక్య మన్నట్లు స్వార్థమందు ష్యఞ్ప్రత్యయము.క్రీడా...జు-క్రీడాచలీకృత=విలాసార్థమైన పర్వతముగాఁ జేయఁబడిన, శ్రీశుండగిరిరాజు=మలయపర్వతముగలవాఁడు, కనకా...ర్త - కనకాద్రి = మేరుపర్వతమును, ముద్రణ = ముద్రించుటయందు, గ్రంథకర్త = తనగెలుపు లిఖించినవాఁడు, శ్లో. 'ఉదీచీం దిశ మాక్రమ్య పాణ్డ్యాఃపరమధార్మికాఃప్రాప్యమేరు గిరిం తస్మిన్ లిలేఖ విజయాక్షరాణి స్వకీర్తిమ్' అని హాలాస్యమందు నతని గెలుపులు మేరుపర్వతమున వ్రాసినకథ వర్ణింపఁబడియున్నది. ఆందూ...ళి-ఆందూశృంఖలలచేతను, నిబద్ధ=బంధింపఁబడిన, ఆబ్దబృంద=మేఘసమూహమువంటి, వేదండాళి=గజసమూహముగలవాఁడును, సన...వు-సనినధి=సముద్రముయొక్క, స్తంభన=కట్టుటయందు, అధునికరఘువు=నూతనరాఘువుఁడు, 'అధునాభవఃʼ అధునికఃʼ అని కాలవాచకముమీఁద ఠక్ ప్రత్యయము. 'ఏతర్హి సంప్రతీదానీ మధునా' యనియమరుఁడు. తామ్ర...బు-తామ్రపర్ణి=తామ్రపర్ణియనునదియొక్క, అమల = నిర్మలమగు, పాథఃఉదకమందలి, కేళి=క్రీడించుటకు, హంసంబు=హంసప్రాయుఁడు, లంకే...డు-లంకేశ=విభీషణునితో, మైత్రీ=చెలిమియందు, ప్రియంకరుండు=ఇష్టముఁజేయువాఁడు, స్వస్తి...స్తి-స్వస్తికృత్=ఆశీర్వదించెడి, వాస్తవ=సత్యమైన, స్తుతి=స్తోత్రములచేత, అగస్తి=అగస్త్యుఁడుగలవాఁడును, 'వస్తునఇయంవాస్తవీ', 'వాస్తవీస్తుతిర్యస్యవాస్తవస్తుతఃʼఅని వ్యుత్పత్తి. (అగస్త్యశబ్దమున కగస్తిశబ్దమునుంగలదు.)మఘువ...డు-మఘువ=దేవేంద్రునియొక్క, మకుట=కిరీటమును, మోటన=మొట్టునట్టి, శతకోటి=నూఱుకోట్లు లెక్కగల, మంత్రి = మంత్రిశక్తిచేతను, భూత్యభూతి=కఁకిరిలయిన,

భూత=భూతములుగలిగి, ఆ త్త=పొందఁబడిన, శాంభవీ=రుద్రసంబంధియగు, భూమి కుండు=వేపాంతరముగలవాఁడునైన, పాండ్య మత్స్యధ్వజుఁడు=మత్స్యధ్వజుఁ డను పాండ్యదేశపురాజు, తత్పురంబు=ఆమధురాపట్టణమును, ఏలుక=పరిపాలించును.

తా. పాండ్యదేశమునేలెడి మత్స్యధ్వజుఁడనురాజు మేరుపర్వతమందుఁదన గెలుపుకథలను వ్రాసినవాఁడై వాసవునికెత్తి మెట్టినవాఁడై నూఱుకోట్ల సంఖ్యలుగలి గియున్నభూతములను మంత్రశక్తిచే వశపఱుచుకొనుటవలన నవితన్ను సేవింపుచుండ రెండవరుద్రునివలె నుండువాఁడై సామాద్యుపాయములయందును సంధి విగ్రహాది షాడ్గుణ్యవిచారణయందును నతికుశలుఁడై విలాసకోలంబులయందు మలయపర్వతమున నే విహరించుచు నసంఖ్యాతంబులగు నేనుఁగులుగలవాఁడై సముద్రబంధనముఁ జేసిన వాఁడై శుద్ధోదకనులుగల తామ్రపర్ణియందుఁ గ్రీడించువాఁడై విభీషణునితోఁ జెలి మిఁజేసి యతనికిష్టములఁదీర్చువాఁడై నిత్య మగస్త్యాశీర్వాదముఁ బొందుచు నాపట్టణ మును బాలించుచుండును.

ఉ. ఇందుకులావతంస మతఁ డేతఱి నేతరిగాఁ డరిం బ్రజ
లక్కందఁ గొనం డొరుం డొరుత లన్వినిపించినమాట డెందముం
జెంద ముదంబు దక్కి చెడఁ జేయఁ డొరు న్వినతాస్యుఁడో నుతిం
పండనుఁ బందనుం గొఱఁతవల్కఁడు శూరత దానమిచ్చియున్.

టీ. ఇందుకులావతంసము = చంద్రవంశభూషణుండగు, అతఁడు=ఆమత్స్య ధ్వజుఁడునురాజు, ఏతఱిక=ఎప్పటికిని, ఏతరిగాఁడు=నీతిప్పవాఁడుగాఁడు, ఆరిక= పన్నును, ప్రజలు=మనుష్యులు, కందక=నలుగునట్లుగ, కొనండు=గ్రహింపఁడు, ఒరుండు=పరుఁడు, ఒరుతలక=మఱియొకనిమీఁద, వినిపించిన=విన్న వించిన, మాట= కొండెపుమాట, డెందముక=హృదయమును, చెందక=పొందఁగా, ముదంబు దక్కి=సంతసమువిడిచి, ఒరుక=పరుని, చెడఁజేయఁడు=చెఱుపఁడు, తనుక=తన్ను, నుతింపక=ప్రజలుస్తోత్రముఁజేయఁగా, వినతాస్యుఁడోక=ముఖమువంచువాఁడొను- ఆనఁగా నీరాజు ధీరోదాత్తనాయకుఁడు గనుక, శ్లో. 'శౌర్యప్రతిపన్నశ్లాఘినస మద్భూర్లక్ష్మజ్ఞతే ఎందిషు' అని ప్రతాపరుద్రీయమందలి ధీరోదాత్తోదాహరణమును, శ్లో. 'మహాతాం ప్రార్థనాభఙ్గ ప్రరణస్తోత్రం నహిప్రియ' మ్మని మత్స్యభూపకథనమున నుండు రీతిగా నాత్మప్రశంసయందు నిష్టములేనివాఁడనుట. శూరత...యుక= శూరతక=శౌర్యముచేత, దానమిచ్చియుక=దానమొసఁగియును, పందక=సోమరి యగువానిని, కొఱఁతవల్కఁడు=లేకుండఁబోమాట చెప్పఁడు.

తా. ఆపురమునేలెడి మత్స్యధ్వజుఁడనురాజు ప్రజల నొప్పించి పన్నుదీయక, కొండెపుమాటలు విని జనుల బాధపెట్టక, తన్ను ప్రజలు స్తోత్రముఁ జేసినబుద్ధి,

పరాక్రమముచేత గర్వపడి పందలఁ దక్కువమాటలాడక, చంద్రవంశమునకు భూషణప్రాయుఁడై సుగుణములచే నొప్పుచు నెప్పటికిని నీతిదప్పక యుండెను.

సీ. పాటీరగిరివన౦వాటిఁ గ్రీడించియు,
నహిభయం బెఱుఁగఁ డా౦వంతయైన
నత్యంతమిత్రభాష ౦ నవికత్థనుం డయ్యుఁ,
బరులఁ గేరడమున ౦ భంగపఱుచుఁ
బ్రీతిఁ దాఁ దామ్రప౦ర్ణికి నాథుఁ డయ్యును,
సద్గోష్ఠిచే ననం౦జనత మెలఁగు
మహనీయమహిమాఁ దా ౦ మధురాస్పదుం డయ్యు,
లావణ్యకలన నుల్లాస మొందు

తే. విషధిలహారిభిదోత్పత౦త్పృషతజటిల
వలదురుక్రమతిమినర౦వాలపతన
తులితపరబలకరిశిర౦స్థలసముత్థ
బహుళముక్తావిముక్తాసి౦పాతుఁ డతఁడు. 41

టీ. పాటీ...టిక్ - పాటీరగిరి=మలయపర్వతమందలి, వనవాటిక్=వనవీథిని, క్రీడించియుక్=క్రీడసల్పుచును, అవంతయైనక్=అనగింజంతయైన, అహిభయంబు= సర్పభయంబును, ఎఱుఁగడు (శ్రీచందనాచలయందు సర్పములున్నను తద్భయం బెల్లెఱుంగఁడని విరోధముగలుగఁగ నిత్యము క్రీడాపరుఁడైయున్నను స్వపక్షభయం బెఱుంగఁడని పరిహారము. ని. 'మహీభుజామహిభయంస్వపక్షప్రభవంభయ' మ్మని యమరుఁడు. అత్యం...పక్-అత్యంత=మిక్కిలియు, మితభాషక్=అల్పభాషచేత, అవికత్థనుండయ్యుక్ - ప్రల్లదములాడనివాఁడయ్యును, గేరడమునక్ = పరిహాసముచేత, పరులక్=అన్యులను, భంగపఱుచుక్=అవమానపఱుచును. (అల్పభాషికిఁ గేరడమేమని విరోధముగల్గఁగ గేరడదోషమునందక శత్రువుల భంగపఱుచునని పరిహారము. కేరడమనుచోట శబ్దము కశబ్దమగుట - 'విషమూనంతిరోరాజా' శత్రువునురీతినిఁ గేరళ దేశపురాజునికి శత్రువు). ప్రీతిక్=ప్రేమచేతను, తామ్రపర్ణికిక్=తామ్రపర్ణియను నాఁడవేనుంగునకు, నాథుఁడయ్యును=ప్రభువయ్యును, సద్గోష్ఠిచేక్=సత్సహవాసముచేత, అనంజనతక్=(అంజనోనధిరితీ త్యనంజనఃతస్యభావ -అనంజనతా) అనువ్యుత్పత్తిచేత అంజనమను దిగ్గజముగాక, మెలఁగుక్ (తామ్రపర్ణియను పేరుగల దిక్కరిణికిఁ బెనిమిటియై యుండియు అంజనమునుదిగ్గజ మెట్లుగాకపోయెనని విరోధము జనింపఁగా - తామ్రపర్ణియనుపేరఁ బాండ్యదేశమందుఁ బ్రసిద్ధిగొందిన నదికిఁ బ్రభువై సద్గోష్ఠి

చేత, అపగతం అంజనం పాపం యస్యసః తస్యభావః, అనంజనతే యనువ్యుత్పత్తిచేత పాపరహితుఁడు గానుండెనని పరిహారము. మహ...మక్ - మహనీయ = ఒప్పుచున్నట్టి, మహిమక్ = సామర్థ్యముచేతను, తాక్ = తాను, మధురాస్పదుండయ్యును = తియ్యఁదనమునకు స్థానముగానుండియును, లావణ్యకలనక్ = లవణభావసంగతిచేతను, ఉల్లాసమొందును. మధురాస్పదుఁడైనవాఁడు లవణభావసంగతిచేత నెట్లుల్లాసమొందునని విరోధముపుట్టఁగా మధురాపట్టణమంచుండి అవయవకాంతి విశేషప్రాప్తిచేత నుల్లాసమొందుననిపరిహారము. శ్లో. 'ముక్తాస్వలేషుతారల్యమనోజ్ఞంవృశ్యతేయథా, తద్వద్ధారాలేషులోకానాం లావణ్యంవృశ్యతేబుధైః' అని లావణ్యలక్షణము. సీసపాదము నాలుగింటను విరోధాభాసాలంకారము. శ్లో. 'అభాసత్వేవిరోధస్య విరోధాభాస ఇష్యతే' యని లక్షణము. విఘి...డు-విఘి=సముద్రముయొక్క, లహరి=ప్రవాహముయొక్క, భిదా=భేదించుటచేత, ఉత్పతత్=ఎగురుచున్న, పృషత=బిందువుల యంచు, జటిల=ముప్పిరిగా, నెలత్=చుట్టుకొనియున్నట్టియు, ఉరు=విస్తారమగు, క్రమ=సంచారముగల, తిమి=పెద్దచేపయొక్క, వర=శ్రేష్ఠమైన, వాల=తోకయొక్క, పతన=పతనముతోడను, తులిత=తుల్యమైన, పరబల=శత్రుబలములయందలి, కరి=ఏనుఁగులయొక్క, శిరస్థల=కుంభస్థలములవలన, సముత్థ=ఎగిరినట్టి, ముక్తా=ముత్యములయందు, అవిముక్త=విడువఁబడని, ఆసి=ఖడ్గముయొక్క, పాతుఁడు=పతనముగలవాఁడు, అతఁడు=ఆమత్స్యధ్వజుఁడురాజు.

తా. పరబలము సముద్రమువలె నేనుంగుల కుంభస్థలములు కరుల్లవలె ముత్యములు జలబిందువులవలె ఖడ్గము తిమివాలమువలె నుండెనని యంతేటను ఉపమాలంకారము.

శా. దానత్యాగపవిత్రమై తొలుపతఃత్రం బంబుధార న్సదా
నానం దత్సితకీర్తిహంసి చను మింఁటం గ్రొత్తనేల నా
నానీరార్ద్రపవిత్రయయ్యు వడి మింఁటం బొలు తజ్జాతికే
లా నిల్చు న్గతి యన్యపత్త్రగతిఁ బ్రత్యేకప్రదేశాప్తులిక్. 42

టీ. దానత్యాగపవిత్రమై=దానమను సుదకధారాపూర్వకముగ నిచ్చునది, త్యాగమన నడుగఁగ సుదకస్పర్శలేక యిచ్చునది, పవిత్రమై=దానత్యాగములు రెండును రెండు లెక్కలుగాఁగలదై, తత్సిత...సి-తత్=ఆరాజుయొక్క, సిత=తెల్లనైన, కీర్తి=యశమనియెడి, హంసి=పెంటిహంస, తొలుపతత్రంబు=మొదటిరెక్క, 'పతిత్రం చతనూరుహ'మ్మనియమునుఁడు. అంబుధారక్=ఉదకధారచేత, సదా=ఎల్లప్పుడు, నానక్=నానఁగా, మింటక్=ఆకసమందు, చనుక్=పోవును, క్రొత్తనాసేల=ఇదిక్రొత్తయనవేటికి, నానా...యయ్యుక్ - నానా = సకలమయిన, నీర = ఉదకముల

చేతను, ఆర్ద్ర=తడుపఁబడిన, పత్రత్రయయ్యొక్=మొక్కలుగలదైనను, వడిక్=వేగముచేతను, మింటక్=ఆకాశమందు, పాఱు=పరుగుస్వభావముగల, తజ్జాతికిక్=అహంసజాతికి, అన్యపత్త్రిగతిక్=ఇతరపక్షిపరె, పత్రైక్యప్రదేశాప్లుతిక్-పత్ర=మొక్కలయొక్క, ఏకప్రదేశ=ఒకప్రక్క, ఆప్లుతిక్=తడియుటచేతను, గతి=గమనము, ఏలా=ఏమిటికి, నిల్చున్=విరమించును.

తా. అనఁగా రెండు మొక్కలుపడిసినను హంసగమనమున కవిగోధమనియుఁ దదితరజాతిపక్షులయిన యెడ నార్ద్రిమను మొక్కలతో నెగసిపోపంజాల వనియు నారాజయొక్క కీర్తి దానత్యాగము లనుమొక్కలుగల హంసీస్వరూపమై తడిసిన మొదటిమొక్కతోనే యాకాశమునందును వ్యాపించి సంచరించుచున్నది.

సీ. శుకకదంబము గొలుసులచే నిబద్ధమై,
వారాంగనాగార కారఁ బడఁగ
గిరికానికాయంబు లరిసైన్యబహుపుర,
హర్మ్యవాటికలఁ జెండాడు చుండఁ
గ్రందుగా నితరేతరంబు రాయిడి సేయు,
రాజులు దననూపురమున నొదుగ
నెగడు ననావృష్టినిజబలేభస్పర్ధి,
సమదాన్యకరటి గండములఁ జేర

తే. చానవేళల నతివృష్టి తనదు హస్త
గతముగాఁగఁ బ్రతాపాగ్నిఁ గ్రాగిపోవు
కంటకులయందు శలభత గలయనడఁగ
నేలు నాపాండ్యుఁడు మహి నిరీతిగాఁగ. 43

టీ. శుకకదంబము=చిలుకలగుంపు, గొలుసులచేక=శృంఖలలచేతను, నిబద్ధమై=కట్టఁబడినదై, వారా...రక-వారాంగనా=వేశ్యాస్త్రీలయొక్క, ఆగార=గృహములనియెడు, కార=చెఱసాలయందు, పడఁగక=ప్రవేశింపఁగా, గిరికానికాయంబులు=చిట్టెలుకలగుంపులు, అరి...లక-అరి=శత్రురాజుపరుగిడినందున, శూన్య=పాడుపడియున్న, బహుపుర=అనేకపట్టణములయందలి, హర్మ్యవాటికలక=మేడలవరుసలయందు, చెండాడుచుండక=గంతులువేయుచుండఁగా, క్రందుగాక=సందడిగా, ఇతరేతరంబు=తమలోఁదాము, రాయిడి=జగడము, చేయు=జనరించునట్టి, రాజులు=పుడమిఁ బొండ్లు, తన=తనయొక్క, నూపురమునక=పాదకటకమందే, ఒదుగక=అణఁగియుండఁగా-పాదాక్రాంతులై తనుఁ గొలుచు చుండఁగా ననుట, నెగ

డు=మిక్కుటమైన, అనావృష్టి=వర్షములేకపోవుట, నిజ=స్వకీయమైన, బల=సేనల యందలి, ఇభ=ఏనుంగులతోడను, స్పర్ధి=కలహించిన, సమద=మదముతోఁగూడిన, అన్యకరటి=ఇతరగజములయొక్క, గండములక్=చెక్కిళ్లయందును, చేరక్=ప్రవేశింపఁగా, అతివృష్టి=అతివర్షము, దానవేళలక్=దానముఁజేయు సమయములను, తనదు=తనయొక్క, హస్తగతమునాఁగ=హస్తమునఁ బ్రవేశింప, కలధౌత=కలధిదోసము, ప్రతాపాగ్నిక్-ప్రతాప=తనప్రతాపమనియెడి, అగ్ని=అగ్నియందు, క్రొంగిపోవు=మాడిపోవుచున్న, కంటకులయంతక్=శత్రుక్రకచులయందు, కలయక్=కలియునటుల, అడఁగక్=అణఁగిపోఁగా, ఆపాండ్యుఁడు=ఆపాండ్యరాజు, మహిన్=భూమిని, నిరీతిఁగాఁగన్=ఈతిబాధారహితముఁగా, ఏలుక్=పాలించును.

తా. శ్లో. 'అతివృష్టిరనావృష్టి ర్మూషకాశ్శలభా శ్శుకాశ్,అత్యాసన్నాశ్చ రాజాన ష్షడేతా ఈతయస్స్మృతాః' అనునట్టి షడ్బాధలను స్వరాష్ట్రనట్లు, నితరస్థలముల నిల్పి యా పాండ్యభూపతి రాజ్యపరిపాలనము

వ. అమ్మహీవల్లభుం డివ్విధంబున సామ్రాజ్యసుఖంబులు
చుండఁ గొంతకాలంబున.

టీ. ఆమహీవల్లభుండు=ఆభూపాలుడు
జ్యవై భవంబులు=సామ్రాజ్యసుఖంబులు
కొన్నిదినంబులకు.

తా. సుగమము.

తే. పాటలవసుంధ
మాతతమగ
ధరణిఁ బ

తా. పాడిరిచెట్లను బుష్పింపఁజేయుచు సెండమావులఁ గలుగఁజేయుచును బూరుగకొయలఁ బగలగొట్టునట్టి గ్రీష్మర్తువు, ఉద్ధతిచేత భూమియందుఁ గనిపించెను.

సీ. నిర్ఝరప్రబలవేణిక లింకఁ జట్రాలఁ,
బేరినప్రాఁచి పెఁనీఁటలెగయ
నెఱుకులు పడియనీఁరివుర గువ్వలఁబట్టఁ,
బోయునీ రాడాడఁ బొలముఁనెఱసె
సురగాలిదవదగ్ధతరుపర్ణతతిరేపఁ,
బావురాలని డేఁగఁపదుపు దూఁకె
నిద్రితద్రుచ్ఛాయ నిలువక జరుగ వెం,
డిగ నధ్వగపంక్తి పొడలునెక్కె
ని కుదికినఁచీర లాఱు
లయ్యె సకలదిశలు
సెండమావుల బయళ్లు
బ్బుఖములు రాఁజె. 46

-సెలయేళ్లయొక్క, ప్రబల-విస్తారమైన, చట్రాల=చట్టుతాలయంను, పే పెద్దబీఁటికలెగయఁగా, ఎఱు -ఉదకము, ఇవుర=ఇగిరి ఱచున్న, నీరు=ఉదకము, సెఁ=వ్యాపించెను, సు చేత, దగ్ధ=కాలినట్టి, ఁగఁగొట్టఁగా, =అడ్డ -,

ల్యయొ=చాకిరేవులాయెను. ఎండమావులక్=ఎండమావులచేతను, బయళ్లు=బహిఃప్రదేశములు, తెలుపుగదోఁచెక్=తెలుపులైతోఁచెను. ఎండక్=ఎండచేతను, ఇవి=ఈదిఙ్ముఖములు, కందెక్=వాడెను. అనక్=అనఁగా, దిఙ్ముఖములు=దిక్కులమొగములు, రాఁజెక్=భూమితములయ్యెను.

తా. గ్రీష్మర్తువు ప్రవేశింపఁగానే సెలయేఱులప్రవాహము లింకెనుగానఁ జట్రాతియందుఁ జేరియున్న ప్రాఁచిపెన్బీటలెగసెను. ఎఱుకువాండ్రు పిట్టలఁబట్టుటకుఁ బోనగాఁ బడియలయందు నీరింకియున్నంచున వారిచేతఁ బోయంబడిన యుదకము పాలములయందు గనుపించును. సుడిగాడ్పు లెండుటాకు లెగురునటుల వీఁచుచుండఁ జేఁగలు చూచియవి పావురము లని యెదురుదూఁకుచుండును. త్రోవనడుచువారు వేడిమిచేత వృక్షములక్రిందఁ బరుండి నిద్రించుమండె వృక్షములనీడ ప్రొద్దుతోఁగూడ జరుగునపుడు వెంటనే పొర్లాడుచుఁరు. నలుదిక్కుల నెండమావులు వ్యాపించియుండ నవి స్థిరవుఁడు దిగంబరుఁడుగనుక నతని కుదికి యూరవేయించినచీరలో యనునటులఁ దెల్లనై యుండును.

చ. సరియగు నిట్టివెట్టలను ♦ సర్వము నం చటమీఁదిసృష్టికై
శరధిప దిఙ్మరుజ్వలిత♦చండతరాతపవహ్ని నాఱుఁగాఁ
గరువు లజుండు వీనిపయిఁ ♦ గట్టె ననక్ గనుపట్టె వెచ్చల
స్గరి కిరికాసరాంగములఁ ♦ గప్పిన యొంపులు నంటి యూఱఁగక్ .47

టీ. వెచ్చలక్ = ఉడుకులచేతను, కరికిరి...ములక్ - కిరి = ఏనుఁగులయొక్కయు, కిరి=పెరాహాములయొక్కయు, కాసర=ఎనుబోతులయొక్క, ని. 'వాహద్విషత్కాసరసైరిభా'యని యమరము. అంగములక్=దేహాములపై, కప్పినయొంపులు=ఆచ్ఛాదించినపంకఁబులు, అంటి=పేరుకొని, ఱుఁగక్=ఎండఁగా, ఇట్టివెట్టలను=ఇట్టివేసవియందు, సర్వముక్=సకలమును, సరియగుక్=నష్టమగును, అంచుక్=అనుకొని, అటమీఁదిసృష్టికై=భావిసృజనకై, అజుండు = బ్రహ్మ, శరధిప = సముద్రముల కధిపతియగువరుణునియొక్క, దిక్=దిశయైనపడమటదిక్కుయొక్క, మరుత్=వాయువుచేతను, జ్వలిత=ప్రజ్వలింపఁజేయఁబడిన, చండతర=మిక్కిలి ప్రచండమైన, ఆతపవహ్నిక్=ఆతపమనుగ్నిచేతను, ఱుఁగక్=ఎండునటుల, వీనిపైక్=ఈకాసరాములపైని, కరువులు=మూసలు, కట్టెనవక్=కట్టెనోయనునటుల, కనుపట్టెక్=కానవచ్చెను.

తా. వేడిమిచేత నేనుంగులు వరాహములు ఎనుబోతులు వీనిదేహములయందు బేరుకొనియున్న బురద లెండఁగా నిట్టివేసవియందఁగాసరాములు నష్టమగునని పైసృ

ష్టికై చిచ్చువంటి పడమటిగాడ్పున నాఱుచుండఁ జతుర్ముఖుండు వీనిపై కరువులు గట్టె నో యనునటుల గనుపడుచుండును.

మ. దవధూమంపుఁదమంబులోఁ దమరసఁద్రవ్యంబుఁ బంకేజబాం
ధవభానుప్రతతుల్ హరింపఁ గుయివెట్టన్వెల్లి శూన్యోరుకూ
పవితానం బనఁ జూడఁ జూడఁ బుడమిఁ న్నాటిల్లి పైవిప్పలై
యవసం బంచుల నాడఁగా నెగసె వాతాళి వ్రజచ్చక్రముల్. 48

టీ. దవ...బులోఁ - దవ=గ్రీష్మసంబంధి యగుకార్చిచ్చుయొక్క, ని. 'దవోవనవహుతాశనః' అనియమరుఁడు. ధూమంపు=పొగలనియెడి, తమంబులోఁ=చీఁకటియందు, పంకేజబాంధవభానుప్రతతుల్ = సూర్యకిరణసమూహములు, తమ ..బు - తమ = తమయొక్క (అనఁగా బావులయొక్క యగుట), రస = ఉదకములనియెడు, ద్రవ్యంబు=ధనమును, హరింపఁ = గ్రహింపఁగా, కుయి వెట్టఁ= మొఱవెట్టుటకు (కుయివెంట ననుపాఠమున జాడవెంట నని యర్థము), వెల్లి... వితానంబు - వెల్లి = వెల్లిపోవుచున్నట్టి, శూన్య=పాడైన, ఊరు = బహుళంబులగు, కూపవితానంబులు=నూతులగుంపులు, 'క్రతువిస్తారయోర వితాన'స్మృనియమపురుఁడు. ఆనఁ=అనఁగా, వాతాళిఁ=వాయుసమూహముచేత, ('వాతానాంసమూహోవాత్యా' యని పాణినీయశాస్త్రికముగనుక సమూహార్థమందు యప్రత్యయము) పైవిప్పలై=విరివిగలవై, యవసంబు=కసువు, ఱంచులఁ = కొసలను, ఆడఁగాఁ = చుట్టితిరుగఁగా, చూడఁజూడఁ=వీక్షించు చుండఁగా, పుడమిఁ=భూమియందు, పాటిల్లి=విస్తరిల్లి, రజశ్చక్రములు=చక్రాకారపుబరాగములు, ఎగసెఁ=ఎగిరెను.

తా. సూర్యకిరణంబులు తమయొక్కరసములనియెడి ద్రవ్యంబులను హరింపఁగా మొఱవెట్టుటకు నెల్లుచున్న పాడుబావులగుంపులో యనునటుల సుడిగాలి చుమ్ము కసవులతో నెగసి చక్రాకారముగఁ దిరుగుచుండును.

చ. పడమరవెట్ట నయ్యుడుకుఁబ్రాణిన మొల్లక కూటిపేదలై
బడలిక నూడు నచ్చిలువఁ బ్రగ్గములఁ రవియాజ్ఞ మాటికిన్
నుడియిడఁ బిచ్చుగుంటు రథముఁ న్నిలుప స్వయనంబు సాగమిఁ
జడను వహించె నాఁగ దివసంబులు దీర్ఘము లయ్యె నత్తఱిఁ. 49

టీ. పడమగవెట్టఁ - పశ్చిమదిక్కుయొక్క వేడిమిచేత, అయ్యుడుపఁబ్రాణనము=అయుడుపుటన్నమును (ఇచ్చఁగావేడిగాలినమట.), ఒల్లక=తినకొల్లక, కూటిపేదలై=కూటికిలేనివై, బడలికఁ = అయాసముచేతను, ఊడు=వీడిపోవుచున్న, అచ్చిలుపఁబ్రగ్గములఁ=ఆపాములనియెడుప్రగ్గములను, రవియాజ్ఞఁ = సూర్యునియాజ్ఞచేతను,

మా కి=ప్రతిపదమున, ముడియిడకి=ముళ్లు వేయుటకు, పిచ్చుగుంటు=అనూరుడు, రథము =ఆరదమును, నిలుపకి=నిలుపఁగా, పయనంబు=ప్రయాణము, సాఁగమికి =సాఁగకుండుటచేత, జడనుపహించెకి=జాడ్యమును బొందెను, నాఁగకి=అనఁగా, అత్తఱికి= ఆగ్రీష్మకాలమందు, దివసంబులు = వాసరములు, దీర్ఘములయ్యెకి = పొడవులాయెను.

తా.గ్రీష్మకాలంబున నహస్సు స్నిగ్ధినొందుటకుఁ గారణమును దెల్పుచున్నాఁడు. పడమటిగాలి వేఁడియగుటనెలన నాయశనమొల్లక యన్నము లేనివియై యున్నందువలన బడలికచేత ముళ్ళుపీడిపోవుచున్నట్టి శ్రమములకుఁగట్టియున్న సర్వములను దివసేశ్వరునియాజ్ఞచేత మాటిమాటికి ముడియిడుట కనూరుఁడరదము నిలుపఁ బ్రయాణము సాఁగనిహేతువుచెత జవత్వము వహించెనోయనునటుల నాగ్రీష్మసంబంధియగు దివసంబులయం దహస్సు పొడిగెను.

క. తరణిఖరకిరణశిఖి జగ, మెరియింపఁగ బొడమి గాలి నెగసినభసితో
త్కర మనఁగ శాల్మలీతరు,పరిణతఫలతూలమర్క పథమునకెగసెకి.

టీ. తర...ఖి - తరణి=సూర్యునియొక్క, ఖర=తీక్ష్ణమైన, కిరణ = కిరణము అను,శిఖి=అగ్ని,జగము - జగత్తును,ఎరియింపఁగకి=దహింపఁగా, ని. ర్దయమణి స్తరణి ర్మిత్రః, లగ్నంతీక్ష్ణఖరతద్వ్యత్తనియు నెమయుఁడు. పొడమి=జనియించి, గాలికి= వాయువునుచేతను, ఎగసినభసితోత్కరము = ఎగసినట్టిభస్మసమూహము, అనఁగకి = అనునట్లు, శాల్మ...ము - శాల్మలీతరు=బూరుగచెట్లయొక్క, పరిణత=పరిపక్వము లైన, ఫల=ఫలములయందలి, తూలము=దూది, అర్క=పథమునకుకి=సూర్యమార్గమునకు, ఎగసెకి=ఎగిరెను.

తా. బూరుగకాయలు పగిలి యా చున్నదూది యాకసమున కెగయఁగా సూర్యకిరణంబు లనునగ్ని జగంబుల దహింప నాసమయంబున జనియించి గాలిచేత నెగసినభస్మసమూహమో యనునటుల నుండును.

చ. భరితనిజాంబుబింబితవి భాకరబింబవిజృంభిత ప్రభాం
కురముల నధ్వసీనకృత కూపకపంక్తులు వొల్చు నబ్ధిరా
డ్వీరహభరంబున నొ్బడము వెచ్చకు శాంతి యొనర్ప వాహినీ
తరుణులు మేన దట్టముగ దాల్చినము త్తెపు బేరులో యనెకి. 51

టీ. భరిత...లకి - భరిత = సంపూర్ణమైన, నిజ = తమయొక్క - చెలిముల యొక్కయనుట, అంబు - నీళ్లయందు, బింబిత = ప్రతిఫలించిన, విభాకరబింబ = సూర్యబింబమునొక్క, విజృంభిత=ప్రకాశిలములగు, ప్రభా = కాంతులయొక్క,

ఆంకురములక్ = మొలకలచేతను, అధ్వ...పజ్జులు - అధ్వనీన = ఈకి ల చేతను, కృత=ఉదక పాననిమిత్తముగాఁ జేయఁబడిన, కూపకపంక్తులు=చెలమగట్లు, ని. 'కూపకోస్తువిదారికో'యని యమరుఁడు. అబ్ధి...నన్ - అబ్ధిరాట్ = సముద్రుని యొక్క, విరహాభరంబునక్ = విరహాతిశయముచేత, పొడమువెచ్చికుక్ = జనియించిన వేడిమికి, శాంతియొనర్పక్ = ఉపశమనముఁ జేయుటకు, వాహినీతరుణులు - వాహినీ = నదులనియెడి, తరుణులు = స్త్రీలు, మేనక్ = శరీరమంను, దట్టముగక్ = నిండారఁగా, తాల్చిన = ధరియించిన, ముత్తెపుఁబేయలోయనక్ = ముత్యపుపందలో యనునటుల, పొల్చుక్ = ఒప్పను.

తా. ఉదకపానముజేయుటకై పక్షికుల చేత నదులయందుఁ జేయంబడిన సంపూర్ణములగు చెలమలచాళ్లు తమయందు సూర్యప్రభాంకురములు ప్రతిఫలింపఁగా నిజనాథుఁడగు సముద్రునితో గ్రీష్మకాలమందుఁ గలియకుండుట యను విరహముచే జనియించిన వేడిమికి శమనముఁ జేయుకొఱకు నదులనియెడు స్త్రీలు స్వశరీరములందు నిండారగా ధరియించిన ముత్యపుపందలో యనునటులఁ బ్రకాశించుచుండును.

మ. అతివృష్టి న్మును వార్ధి గూర్చునెడకాఁడౌటం దమిం గూర్చున
న్మతి లంచంబుగ హేమటంకములు మింటం బొల్చుపర్జన్యదే
వత కీ నెత్తినకే లనాఁ బొలిచె నిఁర్వారిసర్వింత న్నయ
శ్చ్యుతి నభ్రమచ్ఛదదృశ్యకర్ణికములైయున్నాళినాళీకముల్. 52

టీ. అతివృష్టిక్ = అతిశయంబగువానలచేతను, మునుక్ = మునుపు, వార్ధిక్ = సముద్రుని, కూర్చు = పొందించుటకై, ఎడకాఁడౌటక్ - సంతతకాఁడవగుటచేతను, తమిక్ = తమ్మును, కూర్చుక్ = పొందించును, ఱిక్ = అనునట్టి, మతిక్ = బుద్ధిచేతను, లంచంబుగ = ఉత్కోచముగ, హేమటంకములు = స్వర్ణటంకములు, మింటక్ = ఆంతరిక్షమున, పర్జన్యదేవతకు = పర్జన్యుఁడనుదేవతకు, ఈక్ = ఇచ్చుకొనుటకు, ఎత్తిన కేలనాక్ = ఎత్తినహస్తమునఁగా, నిర్వారి = ఉదకములేని, సర్వింత - నదియందు, పయశ్చ్యుతిక్ = నీళ్లుదఱుగుటచేత, నభ్రమ...వై - నభ్ర = పైగిన, ఛద = తోకల మీఁద, దృశ్య = కనఁబడుచున్న, కర్ణికములై = మిడ్డెలుగలవై, ఉన్నాళినాళీకముల్ - ఉత్ = ఉన్నతములైన, నాళ = కాఁడలుగల, నాళీకములు = కమలములు, పొలిచెక్ = ఒప్పెను.

తా. పూర్వమతిశయంబుగ వర్షించి మేఘుఁడు సముద్రమునకు నదులగును సంధానముఁ జేసెనాన మనల నాలాగు జేయుమని వేడి పర్జన్యునకు లంచమిచ్చుటకై బంగారు నాణెములఁ జేతులం బట్టి యున్నట్లు యుండునటుల నుండునలయం దున్న నీ

రినుకఁగాఁ గాఁడలు హస్తములవలెను తేఁకలు వ్రేళ్లవలెను మిడ్డెలు పరాలవలె నొప్పుచుండును.

సీ. నులివాడునాఁచునఁల్పుల గొంతొగర్చి లేఁ,
బాలవల్చుగాలి వేఁ ♦ బోక యొదిగి
కడకువెళ్లఁగ నొక్క♦కడనుండి త్రొక్కుచు,
నులుచలఁ జిఱుతగు♦ల్లల నమలుచు
నెండ్రి కాలితికిన♦నెగసి యొక్కించుక,
తొలఁగి శితత్రోటిఁ ♦ దూఁటి తినుచుఁ
దడియింకునిలఁ జేమ♦మడివోనితమ్మిగుం,
పులను జీలుగల నెం♦డలుగడపుచుఁ

తే. దనరుబకపంక్తులకు జానుదఘ్నమయ్యెఁ
జెఱువుగమి యుడుములన రే♦ల్దిరిగెఁ గుక్క
వసికి బావులఁ బడుటకు ♦ బసులయెరవు
లెఱులకుమొసళ్లు మలుఁగుమీ ♦ నోబతియఁ దూఁతె. 53

టీ. నులి...లక - నులివాడునాఁచు - కొంతవాడిన నాఁచుతీఁగయొక్క, వల్పులక=బొబ్బరలచేత, గొంతొగర్చి=గొంతొగరించి, లేఁబాలనల్చుగాలిక=లేత మాంసపువాసన గలవాయువుచేత, వేఁబోక=శీఘ్రముగఁజనక, ఒదిగి=శరీరము వంచికొని, ఒక్కకడనుండి - ఒక మోటనుండి, కడకువెళ్లఁగక = తుదమట్టునట్లుగ, త్రొక్కుచుక, ఉలచలక=ఊలచలనుపేరుగల చేఁపలను, చిఱుతగుల్లలక-చిఱుత=పిన్నలైన, గుల్లలక=నత్తగుల్లలను, నమలుచుక=భక్షించుచు, ఎండ్రి=ఎండ్రకాయ, కాలితికిన=తన కాలుపట్టుకొన్న, ఎగసి=ఒక్కించుకతొలఁగి, శితత్రోటిక=వాఁడి ముక్కున, తూఁటి=పొడిచి, తినుచు=నమలుచు, ని'దంచుస్తోత్రిరుభీస్త్రియా' మ్మని యమరుఁడు. తడియింకునిలక=తేపయిఁకునట్టి భూమియందు, చేమమడివోని=చేమ కూరమడిపంట, తమ్మిసంపులను=తామరసంపులయందును, జీలుగలక = జీలుగచెట్లయందును, ఎండలుగడపుచు, తనరు=ఒప్పుచున్న, బకపంక్తులకు = కొంగసంపులకు, చెఱువుగమి=చెఱువులసంపు, జానుదఘ్నమయ్యెక=మోఁకాలిబంటిదాయెను, ఉడుములనక=ఉడుములవలెనే, మొసళ్లు = మకరములు, పసులయెరవు = పశువుల యెరవుపెంటలలోని, ఎఱులకుక=ఎఱ్ఱలకు, కుక్కవసికి=కుక్కలరాయిడికి, బావులఁ బడుటకు=కూపములయందుఁ బతనమగుటకు, రేల్ =రాత్రులయందు, తిరిగెక=సంచ

రించెను, మలుఁగుమొక్క=కులఁగనుపేరుగల చేప, బొటియఁదూఅ బొక్కలో దూఅసు.

తా. ఆగ్రీష్మవాసరంబులయంగు నులివాడినవాఁచుఁదిని గొంతుకయొగరెక్కి లేతమాంసపువాసనగల గాలిచేత వేగిరఁబోక యొదిగి కడముట్టఁ గ్రొక్కుకొనిపోయి యొకచోటనున్న యులుచలను నత్తగుల్లలను నమలితిని, యెండ్రకాయతనకాలుపట్టు కొనఁగా నెగసి కొంతదూరమున నిల్చి ముక్కునఁ బొడిచి దానిం భక్షించి, చేమకూర మల్లవలె దడియాతీన తామరగుంపుల క్రిందను జీలుగ బెండుచెట్ల క్రిందను నెండలకు దాఁగియున్న కొంగలకుఁ జెఱువులు జానుదఘ్నములాయెననియు, కుక్కలకు వెఱచి మొసళ్లు బావులలోఁ బడుటకుఁ బసరముల యెరవులలోని యెఱ్ఱలకుఁగా సంచరించె ననియును, మలుఁగుమీను బొక్కలోఁ బ్రవేశించె ననియును తాత్పర్యము.

ఉ. మీఁటగుమీలనెల్ల మును ♦ మ్రింగి క్రమంబున నైనయెండపై
స్నీటికవెంటఁ దోఁచుతొగ ♦ వేరుబడి న్గొడుపై చెలంగఁగాఁ
ద్రోటికఁ గర్దమద్రవము ♦ తోఁనె నశించిన బొమ్మడాయ డా
తూఁటకులంబులం దినె బ ♦ కోటకులంబు జలహ్రదంబులన్. 54

టీ బకోటకులంబు=పెద్ద కొంగలగుంపు,ని 'బకోటస్తుమహాబకః'యని నిఘంటువు. మీటగు=గొప్పలైన, మీలనెల్లన్ = చేఁపలనన్నిటిని, మును,మ్రింగి=ముందు మ్రింగి, క్రమంబునన్=వయసగా, ఐన=ఐనట్టి, ఎండవెన్నీటికవెంటన్ = ఎండచేత నైనపెద్దఁబీఁటికలచాలున, తోఁచు=కనుపించెడి, తొగవేరుబడిన్ = కలువవేరు వెంటను, కొడుపై=కొడుపువలెనై, చెలంగఁగాన్ = ఒప్పఁగా, త్రోటికన్=ముక్కుచేతను, కర్దమద్రవముతోనె=బురదతడితోనె,నశించిన=చనిపోయిన,బొమ్మడాయ=బొమ్మడాయలనుపేరుగల చిన్నచేఁపలయొక్కయు, డాతూఁట=చేదుచేఁపలయొక్కయు, కులంబులన్=గుంపులను, ని.'బొమ్మడాయనూన్యాక్ష్మమతోన్యడాతూఁటస్థిక్తమత్స్యక'యనివిశ్వము. జలహ్రదంబులన్ = మడుఁగులయందు, తినెన్=భక్షించెను, (క్రమంబున నానె ననుపాఠమున అనెను ద్రాగె నని యర్థము - డాతూఁటకులంబులేఁజెన ననుపాఠమున జెన యనఁగా వంకరగుడ్డులలోని రక్తవిశేషము.)

తా. పెద్దకొంగలగుంపు మడుఁగులయందుఁ దొలుతఁ గొప్పచేఁపలనెల్ల భక్షించి గ్రీష్మకాలము రాఁగా నీల్గించిన పిమ్మట నేల పగులుటవలన బొరియలలోఁ గలువవేళ్ల వెంటఁ గొడుపువలె నొప్పచున్న బొమ్మడాయలనియెడి పిన్నచేఁపలను, బురదతోఁ గూడ నెగిరిన చేదుచేఁపలను భక్షించెను.

శా. ప్రాతర్వేళల నట్టివెట్ట సుగసై ♦ పాటిల్లఁ గుంభోంభనో
ద్భూతాంబుధ్వనివాద్యమై మరుదధ ♦ పుంజీభవత్పాటల

ప్రతామ్రేడిత సిక్తభూసురభిళా రామంబు కుల్యాబహు
ప్రతస్యంధుల నంధుయంత్ర ప్రతికృత్ప్రోద్దీత గేయాళిముల్. 55

టీ. ప్రాతర్వేళలఁ=ప్రాతఃకాలములయందు, అట్టివేట్టఁ=అటువంటి గ్రీష్మ మునందు, మరుద...లఁ - మరుత్=వాయువుచేతను, ఆధూ=చెట్లక్రిందను, పుంజీభవత్=రాసులఁగాఁబడిన, పాటలవ్రాత = కలిగొట్టుపుష్పములచేత, ఆమ్రేడిత=రెండుమూఁడుపర్యాయములుగా, సిక్త=తడుపఁబడిన, భూ=భూమియందు, సురభిళ = సౌరభ్యముగల, ఆరామంబు=ఉద్యానవనములయొక్క, కుల్యా = కాలువలయొక్క, బహు= అనేకములైన, ప్రోతః=ప్రవాహములయొక్క, సంధులఁ=మధ్యప్రదేశములయందు, ఆంధు...ల్-ఆంధు=బావులయొక్క, యంత్ర=ఏతములయొక్క, నతి=పెంగఁద్రొక్కుటను, కృత్=చేయఁబడుచున్న జనులచేత, ప్రోద్దీత=ఎత్తిపాడఁబడినట్టి, గేయ=గానములయొక్క, ఓఘములు = సమూహములు, కుంభో...ధ్వని - కుంభ=ఘటములయొక్క, ఉంభన=మునుఁగుటచేతను, ఉద్భూత=పుట్టినట్టి, ఆంబుధ్వని=నీళ్లిచప్పుడు, వాద్యమై=వాద్యధ్వనిసరళమై, సాగసై=సొంపుగను, పాటిల్లెఁ = ఒప్పెను. ని. 'ఆమ్రేడితం ద్విస్త్రిరుక్తం కుల్యాల్పాకృత్రిమాసరిత్, పుంస్యేవాన్ధ్రుః ప్రహిఃకూప' యనియు నమరుఁడు.

తా. వాయువుచే రాల్పఁబడిన కలిగొట్టుపుష్పములచేత రెండుమూఁడు మాఱులు తడుపఁబడినవైయున్న భూమియందుఁ బరిసరించుచున్న యుద్యానవనములయందలి పృక్షములకు నీళ్లుగట్టుటకై యేతములు ద్రొక్కుచున్నవాండ్రు గానముఁజేయుఁగా బొక్కినల ముంచునపుడు జనియించిన నీళ్లచప్పుడును తాళధ్వనిగలదియై సొగసుగా నుండెను.

తే. మెండుమీఱిన పగటి పేరెండ దాఁకి
యెల్లఁబోయిన లేబొండుమల్లెపొదల
తుదలఁ జప్పటివై కడుదొడ్డ లగుచుఁ
బొడమె మొగ్గలగము లగ్గిబొబ్బలట్లు. 56

టీ. మెండు...రండ-మెండుమీఱిన=బట్టమైన, పగట=పగటియొక్క, పేరెండ=పెద్దయెండ, తాఁకి=కొట్టి, ఎల్లఁబోయిన=మూర్ఛబోయిన, లేబొండు...ల-లేబొండుమల్లెపొదల=లేతబొండుమల్లెపొదలయొక్క, తుదల=కొనలయందు, చప్పటివై=ఆణఁగినవై, కడుదొడ్డలగుచు=మిగులగొప్పలై, అగ్గిబొబ్బలట్లు=కాలినబొబ్బలవలెను, మొగ్గలగములు=మొగ్గలసంపులు, పొడమె=పుట్టెను.

తా. ఆవేసవియందు బట్టమైనపేరెండ దాఁకి వాడినబొండుమల్లెపొదల కొనలయం దణఁగినవై మిగుల గొప్పలగుచు నగ్గిబొబ్బలవలె నా మొగ్గలగంపుల్ పుట్టెను.

మ. సుడి నాభిచ్ఛలన న్సరోజములు చఱుకప్రక్రియన్నాఁచ నై
మ్మొడి దంభంబునఁ జక్రఘోనపటలంబు ల్చన్నులు న్నవ్వుచై
నడరంజేసి నిదాఘభీతి సలిలం బాగామిబీజార్థి మై
కడవం బెట్టినవారి దేవతల నాఁ గాంతాళి యొప్పున్ బ్ర. 57

టీ. సుడి...లనఁ - సుడి = నీళ్లసుడి, నాభిచ్ఛలనఁ = బొడ్డు లనియెడివ్యాజముచేతను, సరోజములు=పద్మములు, చఱుకప్రక్రియఁ = నేర్పరితనముచేత, నాఁచు=ప్రాఁచి, మ్మొడిదంభంబునఁ = కొప్పనువ్యాజముచేతను, చక్ర...ల్ - చక్రఁ = చక్రవాకములయొక్కయు, ఘోన=ముసుఁగుయొక్కయు, పటలంబుల్ = సమూహములు, (క్రమముగా) చన్నులు=చనుదోయి, నవ్వుగాఁ = మందహాసముగా, ఆడరంజేసి=ఆదరమునట్లుచేసి, నిదాఘభీతిఁ = గ్రీష్మమునలనిభయముచేత, ఆగామి=ముందటికి, బీజార్థమై=విత్తనముకొఱకై, సలిలంబు=జలమును, కడవఁ = కుండలోఁ, పెట్టిన=ఉంచినట్టి, వారిదేవతలనాఁ = ఉదకాధిదేవతలో యనునటుల, ప్రపఁ = చలిపందిళ్లయందు, కాంతాళి=స్త్రీసమూహము, ఒప్పున్ = పొల్చును.

తా. జలదేవతాలక్షణములు స్త్రీలయవియవములకుఁ జెప్పంబడెను గానఁ జలిపందిళ్లయందుఁ నీళ్లుపోయుచున్నస్త్రీలు గ్రీష్మమునందు సకలము నట్టమునుగునని భయపడి ముందటివిత్తనముకొఱకు నీళ్లుకడవల నించికొని తమయందుఁ గలనస్తువులను నంగములుగాఁ జేసికొనియుండెడి వారిదేవతలో యనునటులఁ బ్రకాశించుచుండును.

సీ. సెగ కుల్కి మఱుఁగుఁజొ ఁచ్చినజవ్వ్రారవిజల,
సరణి మల్లెలతోడి జడలు మెఱయ
వలిచన్నుగొమరుమ్రు ఁచ్చిలినదిమ్మనుతెఱం,
గున ముంచుగరిగకాఁగులమునుంగ
ధారలోఁ దోఁచు కస్తూళికులు వాసితో,
త్పలపత్త్రిపతనసం భ్రాంతి నొసఁగ
దెలిమోమువన మెచ్చి తలయూఁచు నెఱిగి మా,
నక నవ్వునేర్పు డొ ందములఁ గరఁప
తే. దెఱువ లిటు నీరువోయుపం దిరియచేరి
యవలఁ గొఱగాక పిచ్చుగుం బై యనంగుఁ
డనువుఁగొనఁ జొచ్చెఁ గల్లగు ట్టమర వారి
కధ్వగులు లాఁచియిడువిడి యములవేర. 58

టీ. సెగకు=గ్రీష్మమునకు, ఉల్కి=భయపడి, మఱుఁగు...ణిఁ=మఱుఁగు

జొచ్చిన, జహ్నురవిజలసరణిక్=గంగాయమునలరీతిని, మల్లెలతోడిజడలు=గంగవలె మల్లెలు, యమునవలెజడలు, మెఱయక్=ఒప్పఁగా, వలిచన్నుకొమరు=వట్రువలైనతమస్తనముల సౌందర్యమును, ప్రుచ్చిలినది=హరించినది, ఇమ్మును తెఱంగునక్=ఆది మరల నిమ్మనుకరణిని, ముంచు=మునుంగఁజేయునట్టి, గరిగ=కడపముంత, కాఁగులమునుంగక్=నీళ్లకాఁగులలోమునుఁగఁగా, ధారలోక్=పథికులకుఁబోయు నీటిధారలో, తోఁచు...లు-తోఁచు=ప్రతిఫలించిన, కన్దళుకుబు=నేత్రప్రభలు, వాసి...తిక్-వాసితక్=వాసింపుచున్న, ఉత్పలపత్రి=కలువ పూలయొక్క, పతన=పడుచున్ననినియెడి, సంభ్రాంతిక్=భ్రమను, ఒసఁగక్=కలుగఁజేయఁగా, తెలిమోముపస=ఆస్త్రీలముఖసౌందర్యమును (నీరుఁద్రాగుచున్నవారు సూచి), మెచ్చి=ఆనందించి, తలయూఁచుచెలిఁగి=వారియభిప్రాయముఁగని, మానక=నీరుపోయుట చాలింపక, నవ్వు నేర్పు=నవ్వెడు చమత్కారము, డెందములక్=పథికులమనంబులను, కరఁపక్=కరఁగింపఁగా, తెఱవలు=స్త్రీలు, ఇటు=ఇట్లు, నీరుపోయుపందిరియచేరి=నీళ్లుపోయుమండెపందిటిఁబ్రవేశించి, ఆనలక్=మటియొక్కతావునకు, కొఱగాక=పనికిరాక, పిచ్చుగుంటై=పంగువై, ఆనఁగుఁడు=మన్మథుఁడు, కల్లగుట్టమర=ఆబద్ధముగనఁబడకుండ, వారికిక్=ఆస్త్రీలకు, ఆగ్వనులు=తెరువర్లు, లాఁచియిడు=ప్రీతితోనిచ్చునట్టి, విడియముల పేరక్=తాంబూలములను వ్యాజముచేతను, ఆనువుగొనక్=సుంకముఁదీసికొనుటకు, చొచ్చెక్=ప్రవేశించెను.

తా. మల్లెపూదండలు గలకొప్పులు గంగాయమునలు రెండును నెండకువెఱచి స్త్రీలమయ్యఁగఁ జొచ్చెనో యనునటుల నొప్పెననియు, నీళ్లకాఁగులలో ముంచెడి ముంతలు మాచక్కదనమును మీరుదొంగిలినాయఁగాన మరల నిమ్మని చన్నులకడవలలోఁజొచ్చి బాధించునట్లుండెనని యు, నిళ్లుపోయఁగ నాధారయంగఁ గనుపించుచున్న కన్నులకొంతులు పరిమళమునకుఁగాఁ గట్టినకలుసులో యనునట్లుండెననియు, పథికులా స్త్రీలముఖ సౌందర్యముఁజూచి తలయూఁచఁగా వాచారఁబట్టి నీళ్లుత్రాగుచుఁ జాలునని యూఁచినట్లూహింపక మానక నీళ్లుపోయుచు నవ్వెడు నేర్పు పథికులమనంబులఁ గరగింపఁగ స్త్రీలకుఁ బాంథులు మంచితనమునకై యిమ్మచివిడియములు పిచ్చుకుంటై మటియొకచోటికిఁ బోక పడియున్న మన్మథుఁడు తీసికొను సుంకమువలె నుండెను.

చ. తొడిబడ నమ్మ యక్క యని ♦ తూలుచు దీనత దోయిలొగ్గుచుక్
వడ మతి తేరఁదేర నల♦వాక్యము లెన్నక మోము గుబ్బలుక్
గడకొనురక్ష*దీధితు లె♦గాదిగఁ గన్గొనుచిట్టకంపుఁద్రా
గుడుఁ గని సన్నల న్నగిరి ♦ కొందఱు పాంథుఁ బ్రపాప్రపాలికల్.59

* దీప్తులు సె.

టీ. తొడిబడక = దాహత్వరచేత సైనతొట్రిపాటుచేత, తూలుచుక = తూఁగాడుచు, అమ్మ, అక్క, అని = అనుచు, దీనత = చైన్యముతో, దోయిలొగ్గుమక = దోసిలిపట్టుమ, ఎడమటితేరక = నీళ్లుద్రాగుటచే నట్టి వెట్ట దీరఁగా, అలవాక్యములు = మునుపన్నమాటలను, ఎన్నక = విచారింపక, మోమగుబ్బలక = ముఖములను స్తనములను, కడ...ధ్తులక - కడికొను = బయలొఱసిన, కక్ష దీధితులక = చంకలమెఱుపులను, ఎగాదిగక = పైనిఁగిందను, కిన్నొను = చూచుచున్నట్టి, చిట్టకంపుఁ దార్చఁగుడు = చేష్టలుగలతార్చఁగుటను, చిట్టకమను, కపటమనియునర్థముగలదు. కని = చూచి, పాంథుక = పథికుని, సన్నలక = సఁజ్ఞచేతను, కొందఱు = కొందఱైన, ప్రపా ప్రపాలికలు = చలిపందిటియందు నీళ్ళుపోయుచున్న స్త్రీలు, నగిరి = నవ్విరి.

తా. తొలుత నమ్మ యక్క యనుచు దీనభావముతో వచ్చి దాహత్వరచేఁ దూలుచు దోసిళ్లియందు నీళ్లుపోయఁగఁ ద్రాఁగి బడలికదీరఁగా మునుపటిమాటల విచారింపక నీళ్ళుపోయు స్త్రీలయొక్క కన్నులు, మోములు, స్తనములు, చంకలు, వీని నెగాదిగఁ జూచి వికారముతోఁ ద్రాఁగుచున్న పథికునింగని యా స్త్రీలు సైగతో నవ్విరనియు, పాంథుఁడు కొముకుఁడనియు, తొట్రుపాటుచేతఁ దొలుత నమ్మ యక్క యని పలిఁచెను.

తే. ఎసఁగు కట్టావిక్రియ నావిఁ రెగయఁ బగటి
యెండ యుడుకాఱకుండ భూఁమండలమునఁ
బొలిచె మాపటిపండువెఁన్నెల చకోర
పోతవితతికి జాఁపట్టు ఁ బోసినట్టు. 60

టీ. ఎసఁగు = పెనుమిఁదఁ బిండిఁబోయుఁగఁ జుట్టు నెగసినట్టి, కట్టావిక్రియ = కట్టపలె లేచెడియావిధిపోగవలెను, ఆవిరి రెగయఁ = ఆవిరి యెగయుచుండఁగా, పగటి యెండ, ఉడుకాఱకుండ = చల్లాఱకుండఁగ, భూమండలమునఁ = కొలిన పెనము వంటిభూమండలమున, మాపటిపండువెన్నెల = రాత్రిముదురువెన్నెల, చకోరపోత వితతికి = చకోరపుఁబిల్లలగుంపులకు, చాఁపట్టు = పలుచనిదోసెలను, పోసినట్టు = పోసినట్టువలె, పొలిచె = ఒప్పెను.

తా. పెనముమిఁద బిండిఁబోయుఁగ నెగసినయావిధి, పొగవంటియావిధివలె నెగయఁగాఁ బటఁయెండ యుడుకాఱకుండెనుగానఁ గాలిన పెనమువలెనున్న భూమండలమునందు రాత్రి ముదురువెన్నెల చకోరపుఁబిల్లలగుంపులకుఁ బలుచని దోసెలను బోసినట్లొప్పుచుండెను.

సీ. పవలెల్ల దీర్ఘకాంబువుచల్లుపోరాడ,
సొలసి మృణాళికోఁజ్జ్వలము లైస

బాహువు ల్తమదుకూఁర్పరముల కెదురుగా,
మలఁచి మాఁపులఁ గరఁతలము లునిచి
ప్రాల్మాలి మిగుల నాఁర్పమిఁ గమ్ము క్రొమ్ముడిఁ,
దని మొగ్గవిరవాదిఁదండవిరియ
ధాతగంధామోదఁశీతల స్తనములు,
వొందఁ గౌఁగిళ్లతో ఁ బోరగిల్లి
తే. నారికేళాసవపుఁదీపుఁటూరుపొలఁత
వలిపెయొంటొల్లెతో నురఁస్థనులులఁగూర్కు
ప్రియులవేకువఁ దొడ లెచ్చరించి కలసి
తెలమి ధన్యులు దటీపివె న్నెలబయళ్ళ. 61

టీ. పవలెల్లక్ = పగటివేళలెల్లను, 'క్వచిద్ధకారోపాయనుసూత్రమున గవర్ణమునకు నవర్ణము. దీర్ఘి...డక్-దీర్ఘి కా=డిగ్గియలయొక్క, ఆంబువు=నీళ్లిచేతను, చల్లుపోరాడక=చల్లులాడఁగా, సొలసి=అలసి, మృణా...లైన=మృణాళికా=తమ్మితూఁడులవలెను, ఉజ్జ్వలములైన=ప్రకాశించునట్టి, బాహువుల్=భుజములు, తమ...కుక్-తమము=తెపయొక్క, కూర్పరములకుక్ = మోఁచేతులకు, ఎదురుగాక్, మలఁచి=మరలించి, మాఁపులక్=భుజములపై, కరితలములు=ఆఁచేతులను, ఉనిచి=ఇడికొని, ప్రాల్మాలి=బద్ధగించి, మిగులక్=మిక్కిలి, ఆర్పమిక్ = ఆర్పకుండుటచేత, కమ్ము క్రొమ్ముడిక్=వ్యాపించుచున్న కొప్పనందు, తని...డ-తని=క్రొత్తలగు, మొగ్గ=మొగ్గల చెతెఁగట్టిన, విరవాదిదండ=మల్లెపువ్వులదండ, విరియక్=వికసింపఁగా, ధాత...లుధాత=కడుగఁబడిన, గంధామోద=చందనపువాసనగలిగి, శీతల=చల్లనైన, స్తనములు=చన్నులు, పొందక్=స్పృశించినటుల, కౌఁగిళ్లతోక్ = ఆలింగనములతోడ, బోరగిల్లి, నారికేళాసవపు=నారికేళమద్యమయమగు, తీపుటూరుపొలయక్=తీపుగలసిట్టూర్పు వడలఁగను, వెలిపె=సన్నమైన, ఒఁటొల్లెతో=ఏకవస్త్రముతోను, ఉరస్థనులులఁగూర్కు=ఱొమ్ములపైనిద్రించుచున్న, ప్రియులక్=ఇష్టులగు స్వస్త్రీలను, వేకువక్=వేకువ జాములయందు, తొడలు=ఊరువులను, ఎచ్చరించి=కదలించి, తటీపివెన్నెల బయళ్లక్=పండువెన్నెలగల బయళ్లను, ఎలమిక్ = సంతోషముచేత, ధన్యులు=భాగ్యవంతులు, కలసిరి=రమించిరి. తటీపివెన్నెల యనుపదమునకు లక్షణచేత బండువెన్నెల యనునర్థము సిద్ధించును.

తా. వేడిమిగలిగియుండుటచేత బగిళ్లెల్లను నడబావులయందు జలక్రీడలుసేసితూఁడులవలెఁ బ్రకాశించుచున్న హస్తములఁ దమమోఁచేతులకెదురుగ మరలించి భుజములపైఁ జేతుల నుంచికొనిప్రాల్మాలి తడిబోవున ట్లార్పఁబడమి వాసించుచున్న కొప్ప

నందున్న క్రొత్తలగువిరవాదిమొగ్గలు వికసింపఁగా కడుగఁబడిన శ్రీగంధపువాసనగలిగి చల్లనైన స్తనములు దాఁకుచుండున ట్లాలింగనముతో బోరగిల్లి పానముసేసిన వారికేళీ సనముచేతఁ దీపుగలనిట్టూర్పు వెడలఁగా సన్నమైన యొంటివస్త్రముతోఁ దమయొమ్ము లపై నిద్రించుచున్న ప్రియురాండ్రను వేకువజాములయందుఁ దొడలసంజ్ఞ చేత లేపి పండువెన్నెల బయళ్లను వారితో భాగ్యవంతు లగుపురుషులు రమించుచుందురు.

చ. హృదయము లెప్పుడు నైదియఁకే తఱచౌ వెడకొఁగిలింతలక్
గదిరెడుమేలుకార్యములఁ ♦ గల్గక మాటలయందె కల్గుచె
న్నెదురులు వట్టిశైత్యములు ♦ చాలఘనంబయి మండువేసవిన్
బొదలఁగ నిచ్చె దంపతులఁ♦బొందు లనార్యులపొందు కైవడిన్. 62

టీ. మండువేసవిన్—గ్రీష్మమందు, దంపతులపొందులు = సతీపతుల సంపర్కములు, అనార్యులపొందుకైవడిన్=గుర్జనులకూటమివలె, హృదయములు = మొమ్ములు, ఎప్పుడుఁ=ఎప్పటికిని, కదియకే=సోఁకకయే (ఉష్మప్రమచేత నగుట), తఱచౌ=మెండైన, వెడకొఁగిలింతలక్=వెట్టికౌగిలింతలను, మనస్సంగమములేక యని యర్థాంతరము. గదిరెడు=ప్రాప్తమైన, మేలుకార్యములక్=రతిక్రియలయందు, కల్గక=లేక, మాటలయందె=ఒక్కప్రయోజనములేక మాటలనేర్పునందే, కల్గు = కలుగుచున్నట్టి, పెన్నెదురులు=గొప్ప చాతుర్యములు, పెద్దఅచ్చలని యర్థాంతరము. నట్టిశైత్యములు = నట్టి చల్లదనములు(క్రియలచేతే లేవగుట), చాలఘనంబయి=మిగుల గొప్పయై, పొందలఁగక=పొందునట్లుగా, నిచ్చెక్=ఉండెను.

తా. గ్రీష్మమందు సతీపతుల సంపర్కములు గుర్జనులకూటమిఁబలె నెప్పటికిని మనస్సంగమములేక మెండైన నట్టికౌగిలింతలచేత ప్రాప్తమైన రతిక్రియలయందు లేక మాటలయందుఁ గల్గు చాతుర్యములచేతను చల్లదనముచేతను మిగుల గొప్పయై పొందునట్లుంబలె నుండెను.

ఉ. తీలగు కంతువెంబడిన ♦ తెమ్మెఱులు స్రవిదీప్తికల్కి పా
తాళముఁ బట్టుచుండఁ దమ♦ తావులు మ్రుచ్చిలఁ బట్టి యోషధీ
పాలున కొప్పగించె ననఁ ♦ బై సురభిశ్వాసనంబు నించెఁ గాం
తాలనవక్త్రిసీమ విటు ♦ లార్చు నుశీరపుఁదాళవృంతముల్. 63

టీ. విటులు=పల్లవులు, కాంతా...మక్=కాంతా=స్త్రీలయొక్క, ఆలస=బడలినట్టి, వక్త్రి=ముఖముయొక్క, సీమక్=ప్రదేశమునందు, ఆర్చు..ల్=ఆర్చు=విసరినట్టి, ఉశీరపుఁదాళవృంతముల్=వట్టివేళ్లవిసనకఱ్ఱలు, తీలగు=బలహీనుఁడైనట్టి, కంతువెంబడిన=మన్మథునివెంటనే, తెమ్మెఱులక్=శీతవాయువులును, రవిదీప్తికల్కి=సూర్యప్రతాపమునకు వెఱచి, పాతాళమున్ బట్టుచుండక్=పాతాళలోకమున్ జేరి

బోవుచుండఁగా, తమ తావులు = తమవాసనలను, క్రమచ్చిలక్ = అపహరింపఁగా, పట్టి=పట్టుకొని, ఓపధీపాలునకుక్ = చంద్రునికి, ఒప్పగించెనక్ = అప్పగించెనను నటుల, పైక్ = ముఖముమీఁద, సురభి = వాసించుచున్న, శ్వసనంబు = గాలిని, నించెక్=నిండించెను.

తా. గ్రీష్మమంను బలహీనుఁడై బాతాళమునకు వెళ్లుచున్న మన్మథుని వెన్నంటి సూర్యదీప్తికి వెఱచి పలసపోవుచున్న వాయువులను, దమవాసనల దొంగిలికొని పోవుచున్న వని పట్టి తా మోసపుధులు గనుకఁ దమపుఁ బ్రభువైన చంద్రునికి నొప్పగించెనో యనునటుల వీటులు స్త్రీలముఖములయందలి చెమటాఅవిసరెడు వట్టివేళ్లవిసన కర్ర లొప్పుచుండెనని యు, నప్పగించిన సురభిశ్వసనము మలయమారుతము. స్త్రీల ముఖములు చంద్రుఁడు. వాయువు దొంగ యని యును భావము.

చ. సమసి కథావశిష్టమగు చందనశైలసమీరణంబుఁ గృ
త్రిమగతి నింద్రజాలమునఁ దేఁ దొడఁగెన్భువిఁ దాళవృంతజా
లము లది మాయయాటకుఁ దలంప దదీయమయూరపించికా
భ్రమణమె సాక్షిగాఁ దె నగరంబున నట్టికడింది వేసవిక్. 64

టీ. సమసి = నట్టమై, కథా...బుక్ - కథావశిష్టమగు = కథామాత్రమంగు మిగులునట్టి, చందనశైలసమీరణంబుక్ - చందనశైల = మలయపర్వతమునందలి, సమీరణంబుక్=మందమారుతమును, భువిక్=భూమియందు, తాళ...బు - తాళవృంత=విసనకఱ్ఱలయొక్క, జాలములు=సమూహములు, ఇంద్రజాలమునక్=ఇంద్రజాలవిద్యచేత, కృత్రిమగతిక్ = మాయచేతను, ని. 'వ్యజనం తాలవృంతకం, చక్రం జాతంచజాలక'మ్మనియు నమరము. తేఁదొడఁగెక్=తెచ్చుట కారంభించెను, అది= ఆవాయువులఁ దెచ్చునది, మాయయాటకుక్ = కపటమాటకు, తలంపఁగక్ = విచారింపఁగా, తదీయ...మె - తదీయ = ఆతాళవృంతసంబంధియైన, మయూరపించికా భ్రమణమె - మయూర=నెమలియొక్క, పించికా = పించముయొక్క, భ్రమణమె= తిరుగుటయె, నగరంబునక్=పట్టణమునందు, అట్టి=అటువంటి, కడిందివేసవిక్=కఠిన మగుగ్రీష్మమందు, సాక్షి గాదె=గుఱుతుగాదా.

తా. మిగుల కఠినమగు గ్రీష్మమంను మలయమారుతము నట్టమైపోఁగా దానిని మాయతో గారడివిద్యచేత విసనకఱ్ఱలు దెచ్చెననియు, నది గారడిమగుటకుఁ దాళవృంతముల చుట్టును గొనలయందున్న నెమలిపించికయె సాక్ష్యమనియు, దాఁ గను పించకయుండి యిట్టివిద్యను జేసెననియును భావము. ఐంద్రజాలికునకు నెమలిపించము కావలయు ననుటకుఁ బ్రయోగము. శ్లో. 'భ్రామయక్ బర్హిబర్హాణి మోహయక్ జంతుసంతతిం, విస్తారయక్ సభాం కశ్చి దాయయా వైంద్రజాలికః' అని.

తే. అట్టివేసవి బెడిదంపు వెట్టకతన
హస్తము సెమర్పు సారెకు లస్తకంబు
దుసికిలఁగఁగాదె సవరింప వసముగాక
పుష్పబాణునిచెఱకువి ల్పుడమిఁ బడియె. 65

టీ. అట్టివేసవిక్=అట్టిగ్రీష్మమందు, బెడిదంపువెట్టకతనక్ = కఠినమగువెట్ట చేతను, హస్తము=పాణి, చెమర్పుక్=చెమటఁబోయఁగా, సారెకుక్=పలుమాఱును, లస్తకంబు=ధనుర్మధ్యము, ని. 'లస్తకస్తుధనుర్మధ్య'మ్మని నిఘంటువు.దుసికిలఁగఁగాదె=పిడికిటనుండకజాఱిపోవఁగఁగదా, సవరింపక్=చక్కఁజేయుటకు, వసముగాక=వశముగాక, పుష్ప...ల్ - పుష్పబాణుని=మన్మథునియొక్క, చెఱకువిల్=ఇక్షుధనువు, పుడమిక్=భూమియందు, పడియెక్=పతనమాయెను.

తా. ఆనఁగా నది భూమియందుఁ జెఱకుపుఁడెందుకొల మగుట.

మ. తరుణు ల్లల్లియొఱి స్తనంబు లనుపం ధన్యత్వము ల్వీములై
పెరరేఁపం జనుదెంచెఁగాక రవిదీ ప్తిం గ్రుంకి పాతాళగ
హ్వారముం దూఱినవాని నీయదుకుత్రాళ్లా తెచ్చు నా దీర్ఘత
చ్చిరకృష్టింగనునట్టిశైత్య మలరిం చెన్నూతులం దత్తఱిన్. 66

టీ. తరుణులు=యువతులు, తల్లియొఱిక్ = నూతులపైఁ గట్టియున్న పెద్దయొర మీఁదను, కుచంబులనుపక్=నీళ్లుజేయునప్పుడు స్తనములానింపఁగా, తన్యత్వముల్-తత్=ఆకుచములయొక్క, శైత్యముల్=చలువలు, వీములై=పాటిగువ్వలై, (పాటిగువ్వయనఁగా స్వజాతిపక్షుల నాకర్షింపటకుఁ బెంపఁబడినపక్షి. ఉదకశైత్యమున కాకర్షకంబులైయనుట), పెరరేఁపక్=ప్రేరేపింపఁగా, చనుదెంచెఁగాక=శైత్యము వచ్చెఁగాక, అట్లుగాకుండెనేని, రవిదీప్తిక్=సూర్యప్రతాపముచేతను, క్రుంకి=ఆణఁగి, పాతాళగహ్వారముక్ = పాతాళబిలమును, ని. 'దేవగహ్వారబిలేశుహా, గహ్వార'మ్మని యమరము. దూఱినవానిక్=చొచ్చినయుదకశైత్యములను, ఈయదుకుత్రాళ్లా = ఈముళ్లువేసినత్రాడులా, తెచ్చుక్=తేఁగలవు, నాక్=ఆనఁగా, దీర్ఘ...ష్టిక్-దీర్ఘ=పొడవైన, తత్=ఆత్రాళ్లయొక్క, చిర=తడవైన, కృష్టిక్=చేఁగుటచేతను, కనునట్టి శైత్యములు = పొందునట్టిచల్లఁదనములు, ఆ త్తఱిక్=ఆగ్రీష్మమున, నూతులందుక్=చేదుడుబావులయందు, అలరించెక్=సంతోషమొందించెను.

తా. శ్లో. 'కూపోదకం ఏటచ్ఛాయా తాంబూలం తరుణీకుచా, శీతకాలేభవా దుష్ణ ముష్ణకాలేతు శీత'మ్మను న్యాయముంబట్టి బావులయందు నీళ్లుచేఁదెడి తరుణుయొక్క కుచములు తల్లియొఱమోఁపఁగ నాకుచశైత్యములు పాటిగువ్వలై సూర్యకిరణములకు వెఱచి పాతాళము దూఱుకొనియున్న శైత్యమును రేపఁగాఁ జనుదెంచెఁగా

యీముళ్ళు వేసిన త్రాళ్లు తెమ్మనా యనుటల్లు నూతులయందున్న నీళ్లు చల్లదనమ ఉగ్రీష్మమునందు మిగుల సంతోషముపెట్టె నని తాత్పర్యము. నూతులలోనీళ్ళు పాశా శీమునంటె ననిభావము.

మ. స్వ నిదానోగ్రనిదాఘువై ఖరిన యూఁష్మన్మల్లిక ల్కామినీ
కనదానీలకచాగ్రపఙ్క్తి నెతీయల్లాఁ బొపఁగాఁ బొటల
ల్ఘనతం దేనియసోనఁ గూర్చునది యీఁగా నాభియు న్నిర్విషం
బును దోఁబుట్టువు లయ్యు వేర్పడ గుణంబు ల్యూసఁ గాఁ జూడమే.

టీ. స్వని ..న - స్వ=తీమకు, నిదాన = కారణమైనట్టి, నిదాఘువై ఖరిన = వేసవివలెనే, మల్లికల్=మల్లెలు, ఊష్మ=వేడిమిచేత, కామినీ...న్ - కామినీ= స్త్రీలయొక్క, కనత్=ఒప్పుచున్నట్టి, నీల=సర్వమునల్లనైన, కచాగ్రపఙ్క్తి=తలవెండ్రుకలకొసలను, నెతీయల్లాఁ = పగిలి బ్రద్దలగునట్లుగా, పాపఁగాఁ = పాయఁజేయఁగా, పొటలల్ = కలిగొట్టుపుష్పములు, 'పుష్పేక్షీ బేపిపాటలా' అని యమరము. ఘనతేఁ=ఆధిక్యమగునట్లుగా, తేనియసోనఁ = మధుస్రవముచేతను, కూర్చు=ఆకచాగ్ర పుబ్రద్దలనుమరలఁగలియునట్లు చేయును, ఆదియూఁగా=ఒక బుతువు నందుబుట్టినద్వివిధంబులగు పుష్పములకు విరుద్ధముగనుండు రెండుగుణము లెట్లుగల్గు ననఁగాయు క్తంబే, నాభియు=విషము, నిర్విషంబును=అమృతమును, తోఁబుట్టువు లయ్యుఁ, గుణంబులు=నైజగుణంబులను, వేర్పడఁ = వేఱుపడునట్లు, చూపఁగాఁ = అగపఱుపఁగను, చూడమే=చూడలేదా (చూచితీమనుట).

తా. గ్రీష్మమున మల్లెలు పాదిరిపుష్పములను మెండుగనుండుటవలన మల్లెలు ధరి యింపఁగా నవి విచ్చుటవలన స్త్రీలతలవెండ్రుకలు వానులుననియు పాదిరిపుష్పములధరి యింపఁగా నందున్న దేనెసోనచేత విచ్చియున్నకచాగ్రములు మరలఁ గదిసియుండునని యు తోఁబుట్టువులైనను భిన్నగుణంబులు గల్గియున్న విషామృతములంబలె మల్లెలు పాదిరిపుష్పములు నొకబుతువునందుఁ బుట్టినవైనను భిన్నగుణంబులను ప్రకాశింపఁ జేయుచుండెను.

శా. తారుణ్యాతిగచూతనూత్న ఫలయు క్తైలాభిభూరస్వన.
ద్ధారాధూపితశుష్యదంబుహృతమా త్స్యచ్ఛేదపాకోద్గతో
ద్గారంపుంగన రార్చు భోగులకు సంధ్యావేళలం గేళికాం
తారాభ్యంతరవాలుకాస్థితహిమాంతర్నారికేళాంబువుల్. 68

టీ. కేళి...ల్ - కేళికాంతార=శృంగారవనముల యొక్క, అభ్యంతర=నడు మునున్న, వాలుక=ఇసుకయందు, స్థిత=ఉంచఁబడిన, హిమాంత=అంతశ్శీతముగల,

,కేళాంబువుల్ = పెంకొయ్యనీళ్లు, తారుణ్యా...రు-తారుణ్య=తరుణత్వమును, అ
గ=అతిక్రమించిన, చూత=మామిడిచెట్లయొక్క, నూత్నఫల=దోరపండ్లతోడను,
యుక్=కూడినట్టి, తైల=నూనెయొక్క, అభిఘార=తిరుగఁబోఁతచేతను, స్వనత్=
ధ్వనించుచున్నట్టి, ధారా=అవిచ్ఛిన్నముగ, ధూపిత=పొగపఁబడినట్టి, శుష్యత్=శో
షించుచున్న, అంబు=ఉదకముగలప్రదేశమువలన, హృత=తేఁబడినట్టి, మాత్స్య=
మత్స్యసంబంధియగు, ఛేద=శకలములయొక్క, పాక=జీర్ణకాలమందు, ఊర్ధ్వత=
ఊర్ధ్వముగవెళ్లిపెచ్చునట్టి, ఉద్గారంబు=త్రేఁపులయొక్క, కనరు = కనరువాసనను,
భోగులకున్ = భోగానుభవశాలురకు, సంధ్యావేళలన్ = సంధ్యాకాలములందు,
ఆర్చున్=ఆఁతచును.

తా. ఆనఁగా నాగ్రీష్మకాలమందు భోగపరులయిన పురుషులు మామిడికాయ
లతో వండుచున్న నూనెవలన గమ్మనునట్లు దిరుగఁబోసినచేఁపలతో భోజనముఁజేసిన
త్రేఁపులు విడువఁగ నదికనరుగనుండును గాన నాకనరు మట్టుపడుటకుఁగా శృంగార
వనములయందలి యిసుకలో స్థాపించియుండుటవలన నతిశీతలమగు పెంకొయ్యనీళ్లను
సంధ్యాకాలములయందుఁ ద్రాఁగుచుందురు.

క. గ్రామగ్రామంబున నొక
సామంతున కిడినచలున+చప్పరములు * త
ర్పై మేదినిఁ గుంపటిలోఁ
దామరలుంబోలె నట్టి+తతి నొప్పారెన్. 69

టీ. గ్రామగ్రామంబునన్=ఊరూరనున్న, ఒక సామంతునకున్ = ఒక్కొక
దొరకుఁగా, ఇడిన = దట్టముగ వేసిన, చలునచప్పరములు = చలునపందిళ్లు, తర్పై=
మెండై, (తప్పై యసుపాఠమందుఁ దనియఁజేయునవియై యనియర్థము.) అట్టితతిన్
=ఆవేసమందు, మేదినిన్ =పుడమియందు, కుంపటిలో = కుంపటిలోనున్న,
తామరలుంబోలెన్=కమలములవలెను, ఒప్పారెన్=ఒప్పెను.

తా. ప్రతిగ్రామమునందుండెడి దొరలకుఁగా వేసిన యనేకములగు చలువ
పందిళ్లు మెండై యాగ్రీష్మకాలమందు భూమిలోఁ గుంపటియందుఁ దామరలు మొలి
చినరీతి నుండెను.

తే. తోఁటఁ బగ లుండి మల్లెలు+దుటిమి కావు
లమర మా పైన నిట్టియం+త్రముల కొయ్యఁ
జేరుప్రజ వొల్చె భావివృ+ష్టికిని గ్రుడ్డు
తో మధురిమేచ్ఛ డిగునెఱ్ఱ+చీమ లనఁగ. 70

---

* తప్పై.

టీ. తోఁటక్=తోఁటయందు, పగలుండి=పగలెల్లనుండి, మాపైనక్=ప్రొ
ద్దుగుంకఁగా, పల్లెలుచుటమి=మల్లెపువ్వులు శిరంబునముడుచుకొని, కావులమరక్=
పంద్రకొవిచిన్నములుసరియించి, ఇక్కుయంత్రములకుక్ = చెఱకుగానిగెలసమీపము
నకు, ఒయ్యఁజేరు=మెల్లగఁబ్రవేశించుచున్న, ప్రజ=జనము, భావిమృష్టికిక్=ముందు
గాఁగలసర్ష మునకు, గ్రుడ్డుతోక్ = గ్రుడ్డుమోచికొని, మధురిమేచ్ఛక్=తీపుమీఁది
కాంక్షచేతను, డిగు = దిగివచ్చునట్టి, ఎఱ్ఱచీమలనఁగక్ = రక్తపుపిలికలనునట్లు, పొ
ల్చెక్=ఒప్పెను.

తా. పగలెల్లను దోఁటలలోనుండి యస్తమింపఁగ మల్లెపువ్వులను శిరంబుల
సరియించుకొని చెఱకుగానిగెల సమీపములను మెల్లగఁజేరుచున్నప్రజలఁ జూడఁగా
ముందుఁగర్ష మునకు సూచకంబై గ్రుడ్డుతోఁగూడఁ దీపుపదార్థములమీఁదియాశచేత దిగి
వచ్చుచున్నయెఱ్ఱచీమలో యనునటుల నొప్పుచుండెను.

క. అప్పెనువేసవి విభవము
విప్పుగఁ దన్నగరనికట వృషగిరి హరికిం
దెప్పతిరుణాళ్ళ రా ముద
మొప్ప న్బరదేశవిప్రుఁ డొక్కఁడు భక్తిక్. 71

టీ. అప్పెనువేసవిక్=అగ్గిమ్మందు, విభవము = వైభవము, విప్పుగక్=
విస్తరింపఁగాను, తన్న...కిక్ - తన్నగర=అమరపురయొక్క, నికట=సమీపమందలి,
వృషగిరిహరికిక్ = ఆశేషపురయందుండు సుందరబాహుస్వామికి, తెప్పతిరుణాళ్లక్=
ఊడుపోత్సవము, రాక్ - రాఁగా, భక్తిక్ = ప్రియభక్తిచేతను, ముదమొప్పక్=
సంతసము పొల్చునటుల, ఒక్కఁడు=ఏకాకియైనట్టి, పరదేశవిప్రుఁడు=పరదేశమం
దలిబ్రాహ్మణుఁడు.

తా. సుగమము.

క. సేవించి పోవుతఱి మధు
రావిభవముఁ జూడ వచ్చి శ్రాంతిమెయి న్వై
పా వైఘనీటఁ గృతసం
ధ్యావిధి యై నృపపురోహితావాసమునక్. 72

టీ. సేవించి=భజించి, పోవుతఱిక్=పోవునపుడు, మధురావిభవము=మధురా
పట్టణపుశృంగారమును, చూడవచ్చి=కన్గొనుటకువచ్చి, శ్రాంతిమెయిక్ = బడలిక
చేతను, మాపు=సాయంకాలమందు, ఆ వైఘనీటక్=ప్రసిద్ధంబగు వావైఘయను నదీ
తీర్థంబులందు, కృత...విధియై - కృత = చేయఁబడిన, సంధ్యావిధియై = సంధ్యా

నుష్ఠానముగలవాఁడై, నృపపురోహితావాసమునకఁ = రాజపురోహితునిగృహముం జేరి యందు.

తా. ఆవిప్రుఁడు సుందరబాహుస్వామిని సేవించిపోవు సమయమున నా మధురాపురవైభవంబులఁ జూడ నిచ్చగలవాఁడైనచ్చి బడలి సాయంకాలమం దాప్రసిద్ధంబులగు వైఖ యను నదీతీర్థంబులయందు సంధ్యానంద నాద్యనుష్ఠానములం బరిసమాప్తి నొందించి రాజపురోహితునియొక్క యిల్లు సొచ్చి యని యభిప్రాయము.

సీ. పరిపక్వసురభిరం॰భాఫలంబులతోడ,
దలమెక్కు పనసపెం॰దొలలతోడ
ఘృతపిండనిభకర్క॰రీఖండములతోడఁ,
బలుదెఱంగుల మావి॰పండ్లతోడ
గోస్తనీమృదుగుళు॰చ్ఛస్తోమములతోడఁ,
గప్పు దేరిన వడ॰పప్పుతోడ
సుమధురస్థూలదా॰డిమబీజములతోడఁ,
* దనరారు రసదాడి॰గనెలతోడఁ

తే. బానకం బతిథుల కిడ్డఁ॰ దానుఁ గ్రోలి
యర్చనాదత్తచందన॰చర్చఁ దేలి
విరులు సిగఁ దాల్చి కర్పూర॰వీటిజబురు
గొట్టుచుఁ ద్వీపిజుండు వెన్నెల॰బెట్టుగాయ. 73

టీ. పరి...తోడక - పరిపక్వ=క్రమముగఁబర్వమై, సురభి=పరిమళించుమున్న, రంభాఫలంబులతోడక = అరటిపండ్లతోడను, దలమెక్కు=బలిసియున్న, పనసపెందొఁలతోడక=పనసతొలలతోడను, ఘృత...తోడక-ఘృతపిండనిభ= నేతికరడులవంటి, కర్క-రీఖండములతోడక = దోసపండ్ల బ్రద్దలతోడను, ని. 'ఉర్వారుఃకర్క-రీస్త్రియా' మ్మనియమరము.పలు...తోడక-పలుదెఱంగుల=అనేకవిధములయిన, మావిపండ్లతోడక = చూతఫలంబులతోడను, గో స్తనీ...తోడక - గో స్తనీ=ద్రాక్షయొక్క, ని.'మృద్వీకాగోస్తనీద్రాక్షా'యనియమరము. మృదు=కోమలంబులగు,గుళుచ్ఛ-గుత్తులయొక్క, స్తోమంబులతోడక-సమూహములతోడను, కప్పుదేరినవడపప్పుతోడక=పొట్టువదలినవడపప్పుతోడను, సుమధుర...తోడక - సుమధుర=మిక్కిలియుఁ దీపై, స్థూల=గొప్పలైయున్న, దాడిమబీజములతోడక=దానిమ్మగింజలతోను, తన...తోడక - తనరారు=ఐదువన, (తనుపారు అను పాఠమునఁ దృప్తికరములైన

* తనుపారు.

యనియర్థము.) రసదాడిగనెలతోడక=రసదాడిచెఱుకుగడలతుంటలతోను, పానకంబు =పానకమును, అతిథులకుక=అతిథులైనబ్రాహ్మణులకు, ఇడ్డక=ఆయింటిబ్రాహ్మ ణుండియ్యఁగా, తాను, క్రోలి=పుచ్చుకొని, ఆర్చ...న్ - ఆర్చనా=పూజాకాల మందు, దత్త=ఇయ్యఁబడిన, చందన=శ్రీగంధముయొక్క, చర్చక=పూఁతచేత, తేలి= తోఁగి, విరులు=పుష్పంబులు, సిగక=శిఖయందు, తాల్చి=ధరియించి, కర్పూరపీటి జబురుగొట్టుమక=కర్పూరమతిశయించినవిడియముచే జబురుకొట్టుకొనుచు, వెన్నెల బెట్టుకొయక=నుంచివెన్నెలగాయఁగా, ద్విజుఁడు=ఆపరదేశబ్రాహ్మణుఁడు.

తా. పండిన యరటిపండ్లు బెద్దవిగాఁ గన్న పనసతొలలు దోసపండ్ల బ్రద్దలు నసేకవిధములైన మామిడిపండ్లు ద్రాక్షగుత్తులు తీపుగలదాడిమువిత్తులు పొడవైనచెఱు కుతుంటలు వీనితో నాయింటిబ్రాహ్మణుఁ డతిథులకుఁ బానకంబిచ్చుచెడఁ దానును బానముసేసి తొలుతనిచ్చియున్న చందన మలసఁగొని పుష్పముల సిగయందు ధరియించి కర్పూరయుక్తంబైన తాంబూలము వేయుచు మంచి వెన్నెలయం దాపరదేశబ్రాహ్మ ణుఁ డుండఁగా.

తే. మాత్రసంచి తలాడగా ♦ మార్గవేది
నొక్కఁ డార్యలు గీత లొండొకఁడు దా సు
భాషితంబులుగాఁ దోడిబ్రాహ్మణోఘ
ముబుసుపోకకుఁ జదువఁ బఱున్న వేళ. 74

టీ. మాత్రసంచి = ఆసిమిసంచిని, తలాడగాక = తెలగడబిల్లగాఁబెట్టుకొని, మార్గవేదిక=త్రోవయందున్నయుఁగుమోదను, ఒక్కఁడు = ఒకబ్రాహ్మణుండు, ఆర్యలు=ఆర్యావృత్తములను, ఒండొకఁడు=మఱియొక్కఁడు, గీతలు=గీతలనుశ్లోక ములను, తాక=తాను, సుభాషితంబులుగాక=నీతిశ్లోకంబులుగా, తోడిబ్రాహ్మ ణోఘము=తనతోఁబరుండియున్న బ్రాహ్మణులు, ఉబుసుపోకకుక=ప్రొద్దుపుచ్చుకొ నుటకు, చదువక=పఠింపఁగా, పఱున్నవేళక=పండియున్న సమయమున.

తా. ఆసిమిసంచిఁ దలగడబిళ్ళం జేసికొని మార్గములో నున్న తిన్నెమీఁద నొకఁ డార్యావృత్తములు మఱియొకండు గీతలును, దాను నీతిశ్లోకములు నిట్లు తన తోఁగూడ నున్న బ్రాహ్మణులను ప్రొద్దుఁబుచ్చికొనుటకుఁ బఠింపఁగాఁ బరుండి యుండఁగా.

సీ. పన్నీటితోఁ గదంబముఁజేసి పూసిన,
మృగనాభిపస రాచఁనగరు దెలుపఁ
బొటలానిలము లాఁర్వఁగఁ దపారపుఁజుంగు,
లలరుఁ దావికి మూఁగు ♦ నళుల జోఁప

గర్ణడోలామౌక్తికచ్ఛాయ లెగఁబ్రాకు,
నురుహారరుచులఁ ద్రస్తరికిఁ దన్న
శశికాంతి చెంగావి దసిలిమించిన కేలి,
స్వర్ణత్సరువువాఁడివాలు మెఱయ
తే. మెలఁత యడపముఁ దేఁ జర నేఁగు పనఁగ
దలవరులు గొంద లొలసి ముందఱఁ జనంగ
నర్థి రథ్యాంతరాంతఃపురాంతరమున
భోగినీసంగతికి రాజు వోవుచుండి. 75

టీ. పన్నీటితోక=పన్నీటితోడను, కదంబముఁజేసి=పరిమళద్రవ్యముల నన్ని టిఁగలిపి, పూసిన...స - పూసిన=అలఁదినట్టి, మృగనాభి=కస్తూరియొక్క, పస = మేలిమి, రాచనగరు=రాజగృహమును, తెలుపక=కనుపఱుపఁగా, (కస్తూరి రాజులకుఁదక్క-సామాన్యులకుఁజిక్క-దనుట), పాటలానిలములు-పాటల=కిటగొట్టుపుష్పములయొక్క, ఆనిలములు=గాడ్పులు, అర్పఁగక=విసరఁగా, తసరపుఁజాంగులు = తలనుజుట్టియున్న వస్త్రపుఁ జాగులు, ఆలరుదావికిఁ=పుష్పవాసనలకు, మూఁగు నళులక - మూఁగు=చుట్టుకొనునట్టి, ఆళులక=తుమ్మెదలను,జోపక=తోలఁగా, కర్ణ...లు - కర్ణ=శ్రోత్రములందు, డోలా=కదలుచున్న, మౌక్తిక=ముత్యములయొక్క, ఛాయలు=కాంతులు, ఎగ...లక - ఎగఁబ్రాకు=పైకెగయునట్టి, ఊరు=ఆధికమైన, హార=ముత్యాలదండలయొక్క, రుచులక=కాంతులను, త్రస్తరికిక=వెనుకకు, తన్నక=కొలఁద్రోయఁగా, శశి...లు - శశి=చంద్రునియొక్క, కాంతి = కాంతినంటికాంతిగల, చెంగావిదసిలి=చెంగావిరుమాలు, మించిన=మీఱిన, కేలి = చేతఁబట్టిన, స్వర్ణత్సరువు=బంగారుపరుఁజుగల, వాడివాలు=తీక్ష్ణఖడ్గము, మెఱయక = ప్రకాశింపఁగా, మెలఁత=ఒకస్త్రీ, అడపముఁదేక=అడపంబుఁదేఁగా, చరనేఁగు వు = నడగూడుమేరుపర్వతము, అనఁగక = అనునటుల, తలవరులు = తలారులు, కొందఱు = కొందఱానుండుకొందఱు, ఒలసి=కినిపెట్టి, ముందఱక=పురోభాగమునందు, చనఁగక=పోఁగా, అర్థిక=ఆసక్తిచేతను, రథ్యాంతరాంతఃపురాంతరమునక - రథ్యాంతర=మార్గమధ్యమందలి, అంతఃపురాంతరమునక = రండవయంతఃపురమువలెనున్నగృహమునందు, భోగినీసంగతికిక=భోగస్త్రీనిభోగించుటకొఱకు, రాజు=పాండ్యుఁడు, పోవుచుండి=వెళ్లుచుండి.

తా. సులభము.

చ. వినియె నెల ల్చతుర్ద్వయిని వృష్టిదినాలికి రాత్రికే దివం
బున జర్కి వయస్సునను బూని పరంబున కిప్పు డుద్యమం

బనువుగఁ జేయఁగా వలయు నంచుఁ బురోహితధర్మ మాత్మ గీ
ల్కొన నలవిప్రుఁ డాద్విజులలోన సుభాషితము న్బఠింపఁగన్. 76

టీ. వృష్టినివారికిన్ = వర్షాకాలమైన నాలుగుమాసములకు, నెలల్ చతుర్ద్వయినిన్=తక్కినయెనిమిదినెలయంచును, రాత్రికిన్, దివాంబుకున్ = పగటియంచును, జరకైన్=ముదిమికై, నియుస్సునకు, పూని=ఆరంభించి, పరంబునకున్ = పరలోకమునకు, ఇప్పుడు=ఈశరీరమందే, ఉద్యమంబు=ప్రయత్నము, అనువుగన్ = లెస్సగా, చేయఁగానలయున్=చేయువలయును, అంచున్=అనుచును, పురోహితధర్మము, పురస్=ముందటికి, హిత=శ్రేమకరంబైన, ధర్మము = న్యాయము, ఆత్మన్ = బుద్ధియందు, కీల్కొనన్=నాటునట్లుగ, ఆలవిప్రుఁడు= అబ్రాహ్మణుఁడు, ద్విజులలోన్=విప్రులలోపల, సుభాషితమున్=నీతిప్రకాశకశ్లోకములను, పఠింపన్ = చదువఁగా, వినియెన్ = విన్నవాఁడాయెను.

తా. 'వర్షార్థమష్టౌప్రయతేతమాసాన్నిశార్ధమర్థం దినసేయతేత, వార్ధక్యహేతో ర్వ్యవసాయవేళ పరత్రహేతోరిహజన్మనాచ' అను శ్లోకార్థముచొప్పున వర్షాకాలమైన నాలుగుమాసములకు వలయుపస్తుసామగ్రులను మిగతేయగు నెనిమిది మాసములయంచును, రాత్రికిఁ బగటియంచును, జరకు నియుస్సునంచును, పరలోకమునకు వర్తమానశరీరమందును, చేయందగిన ప్రయత్నములను బాగుగాఁ జేయవలయు ననిముందటికి హితమగు న్యాయము మనంబునకంటునట్లుగా నాబ్రాహ్మణుఁడు విప్రులనడుమనుండి నీతిశ్లోకములఁ బఠింపఁగా నప్పాండ్యరాజు వినియె ననియభిప్రాయము.

క. విని తద్గర్భితార్థము నె
మ్మనమున నూహించి తెలిసి ♦ మ్రాన్పడి కడకుం
దనమోసమునకు భయపడి
జనపతి యటుచనక నిలిచి ♦ సంతాపమునన్. 77

టీ. విని, తద్గర్భితార్థమున్=ఆశ్లోకములయభిప్రాయమును, నెమ్మనమునన్=నిండుమనస్సునందు, ఊహించి=ఆలోచించి, తెలిసి=ఎఱింగి, మ్రాన్పడి=స్తబ్ధచిత్తుఁడై, కడకున్=చిట్టచివఱకు, తన=తనయొక్క, మోసమునకున్=ప్రమాదమునకు, భయపడి=భీతిల్లి, జనపతి=రాజు, అటుచనక = భోగినీగృహమునకుఁబోక, సంతాపమునన్=పరితాపముచేత, నిలిచి, పైపద్యములోక్రియ.

ఉ. ఎక్కడిరాజ్యవైభవము ♦ లెక్కడిభోగము లేటిసంభ్రమం
బక్కట బుద్బుదప్రతిమ♦మైనశరీరము నమ్మి మోక్షపుం
జిక్కి గణింపకుంటి యుగ♦సంధుల నిల్పియుఁ గాలుచేతిబల్
త్రోక్కుల నమ్మనుప్రభృతు♦లుఁ దుద రూపఱ కుండ నేర్చిరే. 78

టీ. ఎక్కడిరాజ్యవైభవములు = రాజ్యమేమిశాశ్వతము, ఎక్కడిభోగములు =తనభోగమేమినిత్యము, ఏచిసంభ్రమంబు = ఎక్కడిసంతోషము, ఆక్కట=కట కట, బుద్బుదప్రతిమమైన = నీరుబుగ్గతోడఁ దుల్యంబైన, శరీరమునమ్మి = దేహము నిత్యమనినమ్మి, మోక్షపుంజకిక్క=మోక్షమార్గమును, గణింపక=లక్ష్యపెట్టక,ఊంటిక్క =ఉన్న వాఁడనైతిని. యుగసంధులక్క=ఒక్కొక్కయుగము ముగియువఱకును, నిల్చి యుక్క=ఉండియును, కాలు...లక్క - కాలుచేతి=యమునిచేతనైన, బల్మాకిక్కఁ క్క =విశేషమగుత్రొక్కిళ్లచేత, ఆమ్మనుప్రభృతులుక్క = ప్రసిద్ధులైనమన్వాదులును, తుదక్క=శరీరత్యాగకాలమందు, రూపుకి=రూపునష్టముగాకుండఁగ, ఉండనేర్చిరే =ఉండఁగలిగిరా.

తా. ఆవిప్రుండు సెప్పిననీతశ్లోకముల యభిప్రాయమును గ్రహించి మనం బున మిగులవిచారించి స్తబ్ధచిత్తుఁడై చివరకుఁ దనకుం గలిగెడు ప్రమాదమునకు భీతిల్లి యప్పాండ్యరాజు భోగినీగృహమునకుఁ బోక మార్గమందే నిలిచి పరితాపముచేత రాజ్య మేమి శాశ్వతము భోగ మేమి నిత్య మెక్కడి సంతోషము కటకటా నీరు బుగ్గతో సమానంబగు నీశరీరమును నమ్మి మోక్షమార్గము విచారింపనైతి నొక్కొక్క యుగవత్సరములు భూమినిఁ బాలించినమన్వాదులు దమతమశరీరములను నిల్పఁగలిగి రా లేదుగదా యని విచారయుక్తుఁడై యుండె నని తాత్పర్యము.

క. ఉన్నట్ల యుండఁగా దరి
కి న్నరులను నావ చేర్చు క్రియ వెనఁ దాఁ బో
కున్నట్ల యుండి కాలం
బు న్నరులకు వయసుఁ బుచ్చి మోసముఁ దెచ్చుక్క. 79

టీ. ఉన్నట్లయుండఁగా=ఉన్న దానింబలెనుండి, నావ=ఓడ, సూ. 'స్తోవావై రై నావో' యను సూత్రముచేత నౌశబ్దమున కీరూపంబునెచ్చెను. దరికిక్క=తీరమునకు, నరులను=మనుష్యులను, చేర్చుక్రియక్క=చేర్చులాగున, తాక = తాను, వెనఁబోకున్నట్లయుండి=వేగిరముజరిగిపోకున్నట్లుగానుండి, కాలంబు=కాలము, నరులకు=మనుష్యులకు, వయసుఁబుచ్చి=ఆయువుఁబోఁగొట్టి, సూ. 'సాంతాదవయఃప్రభృతే స్లోపోఽన్యే పాం చ' యనుసూత్రముచేత ద్వితీయాభావము, మోసముఁ దెచ్చుక్క= భంగపాటు గలిగించును.

తా. నావ యొక్కఁడుగా నచటనే యున్నట్లు గనుపడుచు దరికి మనుష్యులఁ జేర్చురీతినిఁ గాలంబును నరులవయసు దెలియకుండునట్లుగఁ జేసి పోఁగొట్టి కడపటికి మోసముఁ దెచ్చు నని తాత్పర్యము.

చ. సగరు నలుం బురూరవుఁ ద్రిశంకుసుతు న్బురుకుత్సుఁ గా ర్తవీ
ర్య గయుఁ బృథుం భగీరథు సుహోత్రు శిబిం భరతుం దిలీపునిఁ
భృగుకులు యూవనాశ్వ శశిబిందు ననంగుని నంబరీషుఁ బూ
రుఁ గురుని రంతి రాఘవు మరుత్తునిఁ గాలము కోలుపుచ్చ దే. 80

టీ. షట్చక్రవర్తు లగు సగరుని, నలుని, పురూరవుని, త్రిశంకుని సుతుఁడగు హరిశ్చంద్రుని, పురుకుత్సుని, కార్తవీర్యుని, మఱియు మహారాజులగు గయుని, పృథుని, భగీరథుని, సుహోత్రుని, శిబిని, భరతుని, దిలీపుని, పరశురాముని, యూవనాశ్వుని (అనఁగా మాంధాత), శశిబిందుని, అనంగుని, అంబరీషుని, పూరుని, కురుమహారాజును, రంతిదేవుని, రాముని, మరుత్తుని, ఆగు వీరలను కాలము కోలుపుచ్చదే = కాలము మోసపుచ్చలేదా.

తా. సుగమము. ఇచ్చట పేర్కొనఁబడిన మహారాజులు, షోడశమహారాజులును, మఱియునొక్కఁడునని తెలియునది.

క. కానఁ దటిచ్చల మగురా
జ్యానందము మరగి యింద్రియారాముఁడనై
పో నింతనుండి పరలో
కానందంబున కెయత్న మాపాదింతున్. 81

టీ. కానఁ=కావునను, తటిచ్చలమగు = మెఱుపువలె ననిత్యమైన, రాజ్యానందము=రాజ్యసుఖము, మరగి=తగిలి, ఇంద్రియారాముఁడనై = ఇంద్రియపరవశుఁడనై, పోఁ=పోనను, ఇంతనుండి=ఇదిమొదలు, పరలోకానందంబునకి=పరలోకసుఖమునకే, యత్నము=ప్రయత్నమును, ఆపాదింతుఁ=ఒనరింతును.

తా. కాలము చక్రవర్తులు మొదలగువారినిఁగూడ మోసపుచ్చినది. కావున మెఱుపువలె నతిచంచలంబగు రాజ్యానంద మపేక్షించి యింద్రియపరవశుఁడనై యుండక యిదిమొదలు పరలోకసుఖమునకు వలయుప్రయత్న మొనరించెదను.

క. వర్గత్రయపరత ముహు
స్స్వర్గక్ష్మామధ్యమాధ్వజాంఘూలికతా
దుర్గతియు నొల్ల మఱి యప
వర్గదుఁ డే వే ల్పెఱింగి వాని భజింతున్. 82

టీ. వర్గత్రయపరత=ధర్మార్థకామాసక్తిచేత, ముహుః=పలుమాఱును, స్వర్గ ...యున్ - స్వర్గ=త్రివిష్టపమునొక్క, క్ష్మా=భూమియొక్క, మధ్యమ=మధ్యప్రదేశమందలి, అధ్వ=మార్గమునందు, జాంఘూలికతా=సత్వరగమనమనియెడు, దుర్గతి=

నరకమును, 'నిరయోపుర్గతిస్త్రీస్వయా' మ నియమరుఁడు. ఒల్లక=ఇష్టపడను, మతీ=మతియేమునఁగా, ఆపవర్గదుఁడు = మోక్షము నిచ్చువాఁడు, ఏవేల్పు = ఏదైవమో, ఎటింగి=తెలిసి, వానిక=ఆదైవమును, భజింతుక=సేవింతును.

తా. ధర్మార్థకామంబు లనియెడి పురుషార్థత్రయాసక్తిచేఁ బలుమాఱు స్వర్గము నుండి భూమికి భూమినుండి స్వర్గమునకునుం బోవుచుండు మార్గమునంను సత్వరగమన మను నరకమొల్లను. మతీ యేమన నపవర్గప్రదుం డగునట్టివాఁ డెవ్వఁడో వాని నెటింగి సేవించుచున్నాఁడను.

క. అని తలఁచి మెచ్చి యవ్వి
ప్రునకు స్వీటీకరండ♦మున ముద్రిత మై
యునిచినయొకముడు పార
ఱునిచే నిప్పించి నగరు♦సొచ్చి నిశి చనక. 83

టీ. అని తలఁచి=ఆట్లని యూహించి, మెచ్చి=తన కిట్టి జ్ఞానముఁ గలుగఁజేసి నంచులకై సంతసిల్లి, అవ్విప్రునకుక=ఆబ్రాహ్మణునికి, వీటీకరండమునక=నిక్క-లాకుల బరణియందు, 'గడుఃకరణ్డోలగుడో వరణ్డశ్చకిణోఘుణఃయని పుంలింగశేషమునం దమకుఁడు. ముద్రిత మై=ముద్రింపఁబడి, ఉనిచిన=ఉంచఁబడియున్న, ఒక ముడుపు= పరాలమొల్లెయొకటి, అరఱునిచేక=అముల్లెపాలించువానిచేతక, ఇప్పించి, నగరు = రాజగృహమును, చొచ్చి=ప్రవేశించి, నిశి=రాత్రి, చనక=వెళ్లఁగా.

తా. ఆప్పాండ్యరాజు పూర్వోక్తప్రకారంబుగ నూహించి తన కిట్టి జ్ఞానముఁ గలుగఁజేసిన యవ్విప్రువిషయమై యానందమొంది యతనికిఁ దాంబూలకరండంబున ముద్రింపఁబడి యుంచియున్న పరాలముడు పాకటి యాధనరక్షకునిచేత నిప్పించి తాను నగరు ప్రవేశించి తెల్లవాటిన పిమ్మట.

క. కొలువై బహుసమయంబుల
మెలఁగెడు కోవిదులఁ జూచి ♦ మీమీశాస్త్రం
బులలో నెవ్వఁడు మోక్షం
బెలయించునొ చూచి నిశ్చ♦యింపుఁ డటంచుక. 84

టీ. కొలువై=ఆస్థానమండుఁగూర్చుండి, బహు...లక - బహు=అనేకవిధం బులను, సమయంబులక = సిద్ధాంతములయందు, ని. 'సమయా శ్శపథాచార కాల సిద్ధాంతసంవిద'యని నిఘంటువు. మెలఁగెడుకోవిదులక - మెలఁగెడు=సమర్థులైన, కోవిదులక=పండితులను, చూచి = వీక్షించి, మీమీశాస్త్రంబులలోక, ఎవ్వఁడు, మోక్షంబు=అపవర్గమును, ఎలయించునో=పొందించునో, చూచి నిశ్చయింపుఁడు= పరిశీలనఁజేసి నిర్ణయింపుఁడు, అటంచుక=అలాగని, పైపద్యములో క్రియ.

తే. వాద మొనరించి గెలిచి తత్త్వంబు దెలుపు
వాని కని బీరపువ్వులఁ బోని టంక
సాలవాటులు నించి యాస్థానిఁ గట్టఁ
గాలసర్పముగతి వ్రేలుజాలెఁ జూచి. 85

టీ. వాద మొనరించి = ప్రసంగము సేసి, గెలిచి = జయము నొంది, తత్త్వంబుఁ దెలుపువానికని = ఇదియ సత్యం బని కనుపఱుచువానికనుచు, బీర...లు - బీరపువ్వులఁ బోని = బీరపువ్వులవంటి, టంక సాలవాటులు = క్రొత్తముద్రలు వేసినమాడలను, నించి = నిండఁబోసి, ఆస్థానిక్ = సభయందు, ని 'ఆస్థానీ క్ష్మీ బమాస్థాన' మ్మనియమరము. కట్టఁగా = కట్టఁగా, కాలసర్పముగతిక్ = కృష్ణసర్పముఁలె, వ్రేలుజాలెక్ = వ్రేలాడుచున్న జాలెను, చూచి = వీక్షించి.

తా. ఆస్థానమం జాపాండ్యరాజు గూర్చుండి యున్నవాఁడై యనేకశాస్త్ర సిద్ధాంతములు దెలిసికొనియున్న పండితోత్తముల రావించి వారినిఁజూచి మీమీశాస్త్ర ములయందుఁ జక్కఁగా విచారించి మోక్షప్రదుం డైనదేవుఁ డెవ్వఁడో యెఱింగింప వలయు ననుచు ప్రసంగ మొనరించి గెలిచి తత్త్వము దెలిపినవానికి నిప్పించెద నని మాడలచే నింపఁబడిన జాలెను దెప్పించి సభయందుఁ గట్టింప నావరాలజాలెను జూచి యుప్పండితులు.

క. హరు నొకఁ డన నుమ నొకఁ డన
హరి నొకఁ డన శిఖి నొకఁ డన • నర్కు నొకఁ డనఁ
గరిముఖు నొకఁ డన రజనీ
శ్వరు నొకఁ డన నజు నొకఁ డన • వా దైనతతిక్. 86

టీ. ఒకఁడు = ఒకవిద్వాంసుఁడు, హరుననక్ = శివుఁడు మోక్షప్రదుఁడనఁగా, ఒకఁడు = మఱియొకఁడు, ఉమననక్ = శక్తి మోక్షప్రదాత్రియనఁగా, ఒకఁడు = ఒక్కఁడు, హరిక్ = ఇంద్రుని, ఒకఁడు = ఒక్కఁడు, శిఖిక్ = అగ్నిని, ఒకఁడు = ఇంకొకఁడు, అర్కుక్ = సూర్యుని, ఒకఁడు, కరిముఖుక్ = విఘ్నేశ్వరుని, ఒకఁడు, అజుక్ = బ్రహ్మను, (వీరలు మోక్షప్రదాతలని) వాదు = ప్రసంగము, ఐనతతిక్ = ఐనసమయమంచు.

తా. సుగమము.

తే. విల్లిపుత్తూరులో నల్ల • విష్ణుచిత్తుఁ
డతులతులసీసుగంధమా • ల్యమును మూల

మంత్రమున నక్కు నేర్చుచో ♦ మన్నా రు
దారమధురో క్తి * నిట్లని ♦ యానతిచ్చెఁ. 87

టీ. విల్లిపుత్తూరిలోఁ = శ్రీవిల్లిపుత్తూరియందు, ఆల్లవిష్ణుచిత్తుఁడు = ఆవిష్ణుచిత్తుండు, ఆతుల...ను - ఆతుల=శ్రేష్ఠమైన, తులసీ=తులసిచేతను, సుగంధ=పరిమళించుచున్న, మాల్యమును=పుష్పమాలికను, మూలమంత్రమునఁ=శ్రీమదష్టాక్షరియను మహామంత్రముచేత, ఆక్కు నేర్చుచో = వక్షస్థలమందు సమర్పించునపుడు, మన్నారు=మన్నారుస్వామి, ఉదార=గంభీరమైన, మధురో క్తిఁ=తియ్యనిమాటలచేత, ఇట్లని=ఇవ్విధముగ, ఆనతిచ్చెఁ=పలవిచ్చెను.

తా. శ్రీవిల్లిపుత్తూరులోనున్న యావిష్ణుచిత్తుం డుత్తమంబగు తులసీదళములచేఁ బరిమళించుచున్న వనమాలిక నష్టాక్షరియను మహామంత్రంబగు మూలమంత్రమును జపించుచు వక్షస్థలంబున సమర్పింపఁగ నాసమయంబున మన్నారుస్వామి గంభీరమైన తియ్యనిమాటలచేత నిట్లని యానతిచ్చెను.

ఉ. నేఁడు మహామతీ మధుర♦నీవు రయంబునఁ జొచ్చి యందుఁ బొం
డీఁడు దివాణము న్నెఱయ ♦ † నించినఁ బ్రేలెడుదుర్మదాంధులఁ
బోఁడిమి మాన్పి మన్మహిమ♦ముం బ్రకటించి హరింపు శుల్కముఁ
వాఁడును రోసినాఁ డిహము ♦ వైష్ణవుఁగా నొనరింపు ‡ సత్కృపఁ.

టీ. మహామతీ=మహాజ్ఞానముగల విష్ణుచిత్తుఁడా, నేఁడు=ఈ ప్రొద్దు, ఈవు=నీవు, మధురఁ=మధురాపురమును, చొచ్చి=ప్రవేశించి, అందు = ఆమధురయందు, పాండీఁడు=పాండ్యరాజు (ఇది దేశోక్తి), దివాణమున్=ఆస్థానమును, నెఱయన్=నిండునట్లుగా, నించినన్=నింపఁగా, ప్రేలెడు = నానావిధంబులుగఁ బలుకుచున్న, దుర్మదాంధులన్ = దుర్మదముచేత నంధులైనవాండ్రను, పోఁడిమిమాన్పి = గర్వమణంచి, మన్మహిమన్=నాయొక్క మాహాత్మ్యమును, ప్రకటించి = ప్రసిద్ధియొనర్చి, శుల్కమున్=విద్యాశుల్కమును, హరింపు=గ్రహింపుమా, వాఁడును=ఆపాండ్యుఁడును, ఇహము=ఈలోకమును, రోసినాఁడు = ఆసహ్యపడినాఁడు, సత్కృపన్=దయచేతి, వైష్ణవుఁగాన్=విష్ణుభక్తునిఁగా, ఒనరింపుము=చేయుము.

తా. మహాబుద్ధిశాలివగు విష్ణుచిత్తుఁడా యని స్వామివారు సంబోధించి నేటి దినమున నతివేగముతో మధుర కేతెంచి యంగున్న పాండ్యరాజు దివాణము నిండఁగూర్చుండి నానావిధములుగ బలుకుచున్న దుర్మదాంధులయొక్క కైపు మాన్పి నామహిమలను కొంతఁ దెలిపి విద్యాశుల్కమును గ్రహించి యీలోకమును రోసియున్న

* నవ్విధ. † జొచ్చి. ‡ సత్కృపన్.

పాండ్యునిం గృపచేత వైష్ణవుం గావింపు మని మన్నారుస్వామి విష్ణుచిత్తునితో నెల విచ్చెను.

తే. అనిన వడవడవడఁకి సాష్టాంగమెఱఁగి
సమ్మదాశ్రులు పులకలు ♦ ముమ్మరముగ
వినయవినమితగాత్రుఁడై ♦ విప్రవరుఁడు
వెన్నునకు భక్తి నిట్లని ♦ విన్న వించె. 89

టీ. అనినన్ = ఆనఁగా, విష్ణుచిత్తుఁడు, వడవడవడఁకి = మిక్కిలిగంపించి, సాష్టాంగమెఱఁగి = సాష్టాంగప్రణామముఁజేసి, సమ్మదాశ్రులు = ఆనందాశ్రులు, పులకలు = పులకాంకురములు, ముమ్మరముగన్ = అతిశయింపఁగా, వినయవినమితగాత్రుఁడై = వినయముచేత ఐంపఁబడినదేహము గలవాఁడై, విప్రవరుఁడు = బ్రాహ్మణోత్తముండగు విష్ణుచిత్తుఁడు, వెన్నునకున్ = విష్ణునకు, భక్తిన్ = భక్తిచేతను, ఇట్లని = ఈవిధముగా, విన్న వించెన్ = విన్నపము సేసెను.

శా. మన్నారుస్వామి యూరిఁ నాజ్ఞాపింపఁగా భయమునొంది విష్ణుచిత్తుండు సాష్టాంగనమస్కారము జేసి యానందబాష్పములుఁ బులకాంకురములును విస్తరిల్లఁగా వినయముచేత నమ్రుఁడై విష్ణునకు వక్ష్యమాణక్రమంబుగా భక్తిచేత విన్నవించెను.

శా. స్వామీ నన్ను నితఃపురాపతితశాస్త్రగ్రంథజాత్యంధు నా
రామక్షౌఖనన క్రియాఖరఖనిత్రగ్రాహితోద్యత్కిణ
స్తోమాస్నిగ్ధకరు న్భవద్భవనదాసు న్వాదిఁ గాఁ బంపుచో
భూమీభృత్సభ నోట మైన నయశం బీకు రాకుండునే. 90

టీ. స్వామీ = రక్షకుఁడా, ఇతఃపురా...ధున్ - ఇతఃపురా = ఇంతకు మున్ను, అపతిత = చదువనబడని, శాస్త్రగ్రంథ = శాస్త్రగ్రంథములయందు, జాత్యంధున్ = పుట్టు గ్రుడ్డివాఁడ నైనట్టియు, ఆరామ...రున్ - ఆరామ = ఉద్యానవనముయొక్క, క్షౌ = భూమియొక్క, ఖనన = త్రవ్వుటలోఁకు, ఖర = తీక్ష్ణమైన, ఖనిత్ర = గుద్దలి యొక్క, గ్రాహిత = గ్రహించుటచేత, ఉద్యత్ = పేర్పడిన, కిణస్తోమ = కొయల సమూహముచేతను, స్నిగ్ధ = బిరుసైన, కరున్ = హస్తములు గలయట్టియు, భవ...సున్ - భవత్ = మీయొక్క, భవనదాసున్ = గృహసేవకుఁడనైనట్టి, నన్నున్ = ఇట్టినన్ను, వాదిఁగాన్ = ప్రసంగించువానిఁగాఁజేసి, పంపుచోన్ = అనిపినయపుడు, భూమీభృత్సభన్ = ఆపాండ్యరాజుయొక్కసభయందు, ఓటమైనన్ = ఓటమియైనను, అయశంబున్ = అపకీర్తి, మీకు రాకుండునే = మీకు వచ్చునుగదా.

తా. ఇంతకుమున్ను శాస్త్రముం జనువక జ్ఞానమునంగుఁ బుట్టుగ్రుడ్డినైనట్టియు, పూలతోఁట నేలఁ ద్రవ్వుటకుఁ గా గుద్దలిం బట్టుటచేతఁ గాయలు గాచి బిరుసైన హస్తములు గలయట్టియు, మీకోవెలకు దాసుఁడనైనట్టి నన్ను వాదమున కనిపితిరేని యా రాజసభయందు గెల్పు లేక యోటమి వచ్చినయెడల దేవరకే యపకీర్తి వచ్చును గదా యని విష్ణుచిత్తుండు విన్నవించెను.

మ. గృహసమ్మార్జనమో జలాహరణమో ♦ శృంగారపల్యంకికా
వహనంబో వనమాలికాకరణమో ♦ వాల్లభ్యలభ్యధ్వజ
గ్రహణంబో వ్యజనాతపత్రధృతియో ♦ * ప్రాగ్దీపికారోపమో
నృహరీ వాదము లేల లేరె యితరు ♦ ల్నీలీలకుం బాత్రముల్. 91

టీ. నృహరీ=నృసింహస్వామి, గృహసమ్మార్జనమో=మీ కోవెలయందుఁ బరిమార్జనముఁ జేయుటో, జలాహరణమో=తీర్థంబుఁ దెచ్చుటో, శృంగార పల్యంకికా వహనంబో=విలాసార్థము దేవరవా రారోహణముఁజేసిన పల్లకిమోమటయో, వనమాలికాకరణమో=తులసిదండలుగట్టి సరుర్పించుటయో, వాల్ల...బో - వాల్లభ్య = ప్రభుత్వమునకు, లభ్య = పొందఁదగిన, ధ్వజగ్రహణంబో = టెక్కెములు మోమటయో, వ్యజనాతపత్రధృతియో = విసనకఱ్ఱ గొడుగు వీనిం బట్టుటయో, ప్రాక్ = ముందఱను, దీపికారోపమో = దీపముఁ బెట్టుటయో, వాదములేల=వే అవానులేల, ఇశరుల్=అన్యులు, నీలీలకుఁ = నీవిలాసమునకు, పాత్రముల్=తగినవారు, లేరే= లేరా, ఉన్నారనుట. 'క్వచిద్ధర్మవిశేషేతు క్లీబేప్యుభయరూపతా' యను నభిధర్మోక్తి చేతఁ బాత్రములని యమహద్రూపము.

తా. సుగమము.

తే. అనినఁ దద్భక్తి కెదమెచ్చి ♦ యచ్యుతుండు
మొలకనగవొప్ప శ్రీదేవిమోము సూచి
వా దితనిచేత గెలిపింతు ♦ నాదుమహిమ
యువిద కను మని ప్రభవం ♦ బొప్పఁ బలికె. 92

టీ. అనినకఁ=అనఁగా, తద్భక్తికిఁ=ఆవిష్ణుచిత్తునిభక్తికి, ఎదమెచ్చి=మనంబున మెచ్చి, అచ్యుతుండు=శ్రీహరి, మొలకనగవొప్ప = చిఱునవ్వొలుకరింపఁగా, శ్రీదేవి మోముసూచి=లక్ష్మీముఖమువీక్షించి, వాదు=వాదము, ఇతనిచేత గెలిపింతుఁ=ఆనాఘ్రాతశాస్త్రుఁగంధుఁడైన యీవిష్ణుచిత్తునిచేతనే గెలిపింతును. నాదుమహిమ=నా

* ద్రాగ్దీపికారోపమో

సామర్థ్యమును, ఊవిద=ఓరువతీ, కనుమని=చూడుమని, ప్రాభవము=ప్రభుత్వము, ఒప్పన్=పొల్పగునట్లుగా, పల్కెన్=మటీయు నొక్క వాక్య మానతిచ్చెను.

తా. ఇట్లనఁగా నావిష్ణుచిత్తునిభక్తికి మెచ్చి మన్నారుస్వామి చిఱునవ్వు వెడలుమండ శ్రీదేవిముఖము చూచి యితనిచేతనే వాదము గెలిపించెద నాసామర్థ్యముం జూడు మని ప్రభుత్వ మొప్పనటుల మఱియొక వాక్య మానతిచ్చెను.

క. నీయిచ్చయె మిన్నక పో
వోయి మునిప్రవర నిన్ను • మెప్పింతును భూ
నాయకసభ నిందులకై
నీయత్నము వలవ దవల • నే నున్నాఁడన్. 93

టీ. మునిప్రవర=మునిశ్రేష్ఠుఁడా, నీయిచ్చయె=నీయిష్టమా, మిన్నక=ఊరక, పోవోయి=చనుము, భూనాయక=పాండ్యునిసభయందు,నిన్నున్=నిన్ను, మెప్పింతున్ = సభ్యులు శ్లాఘింపనట్లు చేయుదును, ఇందులకై = ఈకార్యమునకై, నీయత్నము = నీప్రయత్నము, వలవదు = ఆక్కఱలేదు, అవలన్=అవిలనదుచుకార్య విషయమై, నే నున్నాఁడను.

తా. మునిశ్రేష్ఠుఁడ నగు నోయి విష్ణుచిత్తుఁడా, నీయిష్టప్రకారమా, ఊరక వెళ్లు మప్పాండ్యరాజుయొక్క సభయందు నీకు మెప్పు గలుగఁ జేసెద నిందులకై నీ వేమియుం జేయవల దచ్చటి కార్యముల నెఱవేర్చుటకై నేనున్నాఁడ నని స్వామి యానతిచ్చెను.

ఆ. అనిన మాఱు వలుక • నలికి యయ్యాళువా
రియ్యకొనియెఁ బోవ • నింతలోనఁ
బద్మనయనుఁ డతని • పయనంబుఁ దూగింపు
మనుచు నంబితోడ • నానతిచ్చె. 94

టీ. అనినన్=అనఁగా, మాఱువలుకన్=ప్రత్యుత్తరమిచ్చుటకు, అలికి=వెఱచి, ఆయ్యాళువారు = అప్పెరియాళ్వారు, పోవన్=స్వామిసన్నిధినుండియాజ్ఞవహించి వెళ్ళుటకు, ఇయ్యకొనియెన్=సమ్మతించెను, అంతలోనన్ = అసమయమున, పద్మనయనుఁడు = మన్నారుస్వామి, అతనిపయనంబు = అవిష్ణుచిత్తుని ప్రయాణమును, తూఁగింపుము=సాగింపుము, అనుచున్=ఇట్లనుచు, నంబితోడన్=అర్చకునితో, ఆనతిచ్చెన్=ఆజ్ఞాపించెను.

తా. సుగమము.

క. ఆనతిఁబడి శ్రీభండా
రాన స్నంబడమునందు • ప్రాయందలమున్

స్థానికుఁ డొసంగి పనుపం
గా నానతిఁ బడిన నిమిత్తకాండ్రు వహింపఁ. 95

టీ. ఆనతిఁబడి=స్వామియాజ్ఞనుపొంది, స్థానికుఁడు = పారుపత్తి, శ్రీభండారాన=ఉగ్రాణమునుండి, సంబడము=బత్తెపుసంబళము,తన...మున్ - తనదు=తన సంబంధియైన, ప్రాయందలముక=పురాతనమైన యందలమును, ఒసఁగి = ఇచ్చి, పనుపఁ=ఆనుపఁగా, ఆనతిఁబడిన=సెలవువెంట నే,నిమిత్తకాండ్రు=మోతకాండ్రు, వహింపఁ=మోయఁగా.

తా. ఆకోవెలపారుపత్తి స్వామి యానతిచ్చినతెఱంగున నుగ్రాణమునుండి బత్తెపుసంబళము దీసియిచ్చి పురాతనమగు నందలము నొసఁగి పంపఁగా సెలవొందిన మోతకాండ్రు మోయుచుండఁగా.

క. లావు గలయట్టిగుఱ్ఱపుఁ
జావడములమీఁద మాత్రఁసంచులు దూలఁ
గోవల నేకాంగులు రా
వేవిధముల నరిసె లవనిఁవిభునకుఁ గొనుచుఁ. 96

టీ. లావు...మీఁదన్ - లావుగలయట్టి=బలిసియున్నట్టి, గుఱ్ఱపుఁజావడము లమీఁదఁ=గుఱ్ఱపుదట్టువులమీఁద, మాత్రసంచులు=ఆసిమిసంచులు, తూలఁ=వ్రేలాడుచుండఁగా, ఏకాంగులు=కోవెలయధికారులగు నేకాంగులు, (ఏకాంగులనఁగా బుత్తిమిత్తిక శ్రోత్రాదులం బరిత్యజించి భగవత్సేవైకకర్యమే పరమప్రయోజనమని కావింపత్రముల గట్టుకొని భగవత్సేవైకకార్యార్థము శరీరమును ప్రాణము నర్థమును తృణముగాఁ జూచు విరక్తులు.) క్రేవలఁ=ఇరుప్రక్కల, రాఁ=రాఁగా, వేవిధములనరిసెలు=అనేకవిధములుగాఁ జేయంబడిన యతిరసములు, అవనివిభునకుఁ = భూపతికి, కొనుచుఁ=పట్టించికొని.

తా. మిగుల బలిసియున్న గుఱ్ఱపుఁదట్టువులమీఁద నసిమిసంచులు వ్రేలాడుచుండఁగా గోవెల యధికారు లుభయపార్శ్వంబులఁ జనుదేర నానేకప్రకారంబులగు భగవత్ప్రసాదంబులయిన యతిరసంబులు రాజునకిచ్చుటకుఁగాఁ బట్టించికొని.

సీ. భక్తిఁ ద్రోవకు సాధ్వి ♦ బరికరంబులు వెట్టి,
కట్టిన పొరివిళిఁగాయ గములు
నెసటిపోఁతలు గాఁగ ♦ నేర్చి నించినచిరం,
తనపుశాలిక్షేమఁతండులములు

వడిఁబెట్టి లో జీర ♦ గుడము సాఁబా లూన్పఁ,
జెలఁగు సంబారంపుఁజింతపండు
పెల్లులోహండికాఁవిళ్ల కొమ్ములవ్రేలు,
గిడ్డిమొ త్తము నేతిఁలడ్డిగలును
తే. బెరుగువడియంబులును బచ్చిఁవరుగు బేడ
లురుతరాచ్యుతపూజోపఁకరణపేటి
కలును చా త్తిన చా త్తునిఁకులము బలసి
విధినిషేధము లెఱిఁగితే ♦ మధుర కరిగె. 97

టీ. సాధ్వి=అవిష్ణుచిత్తునిభార్య, భక్తికి=భక్తిచేతను, త్రోవకు=మార్గమునకు, పరికరంబులువెట్టి=పరికరంబులునిచి, కట్టిన=మూటఁగట్టిన, పారివిళంగాయగములు=పారివిళంగాయలపణ్యారములును, ఎనటిపోతలుగాఁగ=ఆతీరుననే వండుకొనఁదగినవైయిసుకలేకుండునట్లుగా, ఏర్చి=ఏతి, నించిన=నిండించిన, చిరంతనపు=ప్రాఁతలైన, శాలిక్షేమతండులములు, లో=లోపల, వడిఁబెట్టి=శోధించి (నలుసులు లేకుండునట్లేరుట), జీర=జీలకట్టను, గుడము=బెల్లమును, సాఁబాలు=సరివాటుగా, డొన్పఁ=ఉంచఁగా, చెలఁగు=ఒప్పుచున్న, సంబారంపుఁజింతపండు, పెల్లు...లఁ - పెల్లు=మెండైన, లోహండికావిళ్ల=లోపలహండిలుగలకావిళ్లయొక్క, కొమ్ములవ్రేలు=అగ్రములందు, వ్రేలు ..ము - వ్రేలు=వ్రేలాడుచున్నట్టి, గిడ్డి...ను - గిడ్డిమొత్తము=ఆవులసంబంధియైన, నేతిలడ్డిగలును = నెయ్యిపోసిన లడ్డిగలును (లడ్డిగలనఁగా మూఁతికూచిగనుండుపిడతలు), పెరుగువడియంబులును, పచ్చివరుగు=వేయింపనివరుగులు, బేడలు = ఓలుపుపప్ప, ఉరు...టి - ఉరుతర = గొప్పలైన, అచ్యుత=శ్రీవిష్ణునియొక్క, పూజోపకరణపేటికలును=అర్చనోపయోగివస్తుపూరితములగు పెట్టెలును, చా త్తిన=శ్రీవైష్ణవులయొక్కయు, చా త్తని = చా త్తాదులయొక్క, కులము=సమూహము (చా త్తినవారనఁగా ద్రావిడప్రబంధమధికరించియు భగవత్సన్నిధియందు సమర్పితముఁజేసిన బ్రాహ్మణోత్తములైన శ్రీవైష్ణవులు, చా త్తనివారనఁగా ద్రావిడప్రబంధమధికరించియు భగవత్సన్నిధియందు సమర్పితముఁజేయనధికారముచాలని యితరవర్ణవైష్ణవులు.) విధినిషేధము లెఱిఁగితే=ఎవ్వరెవ్వరేమేమియుండెచ్చుటకర్హులో వారలాయాపస్తువుల దెచ్చుచుండఁగా, అవిష్ణుచిత్తుఁడు, మధురకరిగె = మధురాపురంబునకుఁ జనెను.

తా. ఆపెరియాళ్వారుయొక్క భార్య పతివ్రతాశిరోమణి యగుటంజేసి మిగుల భక్తితోఁగూడినదై యతనిత్రోవకుఁ బరికరంబు లుంచి మూటఁగట్టినపారివిళంగాయలు

మిక్కిలియు పరిశోధింపఁబడిన క్షేమతండులములు, సంభారంపుఁజింతపండు, హండికావిళ్లకొనలయందు క్రేళాడుచుండెడి యావునేతిచే నింపఁబడిన కూచిమూతిపిడతలును పెరుఁగు వడియంబులు పరుగులు చాయపప్పు శ్రీవిష్ణుపూజోపయోగిపరికరణబృందపూరితంబులగు పేటికలును వీని శ్రీవైష్ణవులు చాత్తాదులు స్వస్వయోగ్యతానురూపంబుగ వెంట దెమ్ముచుండ నావిష్ణుచిత్తుండు మధురానగరమునకు వెళ్లెను.

చ. యమనియమాదిలభ్య ద్రుహిణాది*జరన్మరుదిభ్య సంసృతి
శ్రమహరనామకీర్తన మురప్రవికర్తన పాతకావలీ
దమన రమాంగనాకమన తామరసాయతనేత్ర భక్తహృ
ద్భ్రిమతృణదాత్ర భూయువతిరంజన వర్ణజితాభ్రిఖంజనా. 98

టీ. యమ నియమాదిలభ్య=యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధు లనియెడు నష్టాంగయోగములచేఁ బొందఁదగినవాఁడా, ద్రుహి...భ్య-ద్రుహిణ=బ్రహ్మ, ఆది=మొదలగు, జరత్=వృద్ధులైన, మరుత్=దేవతలకు, ఇభ్య=ప్రభువైనవాఁడా, ని. 'ధాతాబ్జయోనిర్ద్రుహిణ, ఇభ్యఆఢ్యోధనీస్వామీ మరుతో పవనామరా' యని యమరుఁడు. సంసృతి...న-సంసృతి=జన్మమరణాదిరూప సంసారమండలి, శ్రమ=ఆయాసమును, హర=హరించునట్టి, నామకీర్తన=నామసంకీర్తనముగలవాఁడా, మురప్రవికర్తన=మురాసురునిఖండించినవాఁడా, పాతకావలీదమన=పాపములహరియించువాఁడా, రమాంగనాకమన=లక్ష్మీకాముక, 'కమనఃకామనోభికే' యనియమరుఁడు. తామరసనేత్ర = తామరశేకులవలె వెడల్పులైనకన్నులుగలవాఁడా, భక్త...త్ర-భక్త=భక్తులయొక్క, హృత్=మనంబులందలి, భ్రిమ=భ్రిమలనియెడు, తృణ=గడ్డికి, దాత్ర=లవిత్రమైనవాఁడా, ని. 'దాత్రం లవిత్ర' మ్మనియమరుఁడు. భూయువతిరంజన-భూయువతి=భూమియను స్త్రీని, రంజన=సంతోషపెట్టువాఁడా, వర్ణ...నా-వర్ణ=దేహకాంతిచేతను, జిత=గెలువఁబడిన, అభ్రి=మేఘము, ఖంజనా=కోటుకపిట్టయునుగలవాఁడా, ని 'ఖఞ్జరీటస్తుఖఞ్జనఃపర్ణో ద్విజాదా శుక్లాదా అభ్రిం మేఘోవారినావా' యనియు నమరుఁడు.

తా. యమ నియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణ సమాధులనియెడియష్టాంగయోగములచేఁ బొంద సాధ్యమైనట్టియు, చతుర్ముఖుఁడుమొదలగు బృందారకబృందంబులకుఁ బ్రభువైనట్టియు, జననమరణాదిరూపసంసారజన్య శ్రమనివారకంబైన నామకీర్తనముగలయట్టిను, మురాసురునివధియించినట్టియు లక్ష్మీదేవికిఁ గామకుఁడైనట్టియు, తామరశేకులవలె విశాలంబులైన నేత్రంబులుగలయట్టియు, భక్తజనహృదయస్థితంబులగు భ్రిమలనియెడిగడ్డికి లవిత్రమైనట్టిను, భూవల్లభుండై

* భగ.

నట్టియు నిజదేహకాంతిచేత నెలువంబడిన మేఘఖండనమలయొక్క కాంతిగల యో శ్రీహరీ యని గ్రంథకర్త గ్రంథమధ్యమందుఁ జేయందగిన మంగళం బొనరించు చున్నాఁడనుట.

క. దోర్ధూర్తధుర్ధరగో, వర్ధన రాధానురాగవర్ధన లీలా
వార్ధుషికా యిషికాకృత, వార్ధశ్రవసైకనేత్రవైకృతినిపుణా. 99

టీ. దోర్ధూ...న - దోఃభుజములయొక్క, ధూఃభారముచేతను, ధృత=ధరియింపఁబడినట్టి, ధుర్ధర=అన్యులచేఁగదియింపశక్యముగాని, గోవర్ధన=గోవర్ధనపర్వతము గలవాఁడా, రాధా...న - రాధా=రాధయొక్క, అనురాగ=ప్రీతిని, వర్ధన=వృద్ధిఁ బొందించువాఁడా, లీలా...కా - లీలా=విలాసముచేతను, వార్ధుషికా=ఎడ్డిపుచ్చుకొ నువాఁడా, ని. 'పృథ్యాజీవో వార్ధుషిక' యనియమరుఁడు. (వేంకటేశ్వరుఁడు వడ్డి కాసులవాఁడనుట.) ఇషికా...ణా - ఇషికాకృత=తృణముచేతఁజేయఁబడిన, వార్ధశ్ర వస=కొకిరాపుగలజయంతునియొక్క, ఏక=ఒక్క, వైనేత్ర=కంటియొక్క, వైకృతి=భంగమునందు, నిపుణా=సమర్థుఁడా.

తా. ఇతరులచే ధరియింపశక్యంబైన గోవర్ధనపర్వతమును భుజముచేతధరియించినట్టియు, రాధకుఁ దనయందుఁగలప్రీతి నభివృద్ధిఁజేయుచున్నట్టియు, విలాసార్థము జనులచే నడ్డిఁబుచ్చుకొనునట్టియు, తృణముచేత కొకరూపము వహించి సీతాస్తనవిదా రణముచేసినజయంతుని యొకకంటియొక్క వికారమును బొందింపఁటయందలి సమ ర్థుఁడవైనట్టి యోశ్రీయఃపతీ; యని పూర్వమువలె మంగళం బొనరింపుచున్నాఁడు.

మాలినీ. గ్రహిణజముఖమూనిస్తోమనిస్తంద్రభాస్వ
ద్దహరవిహారమాణా తామ్రపాదాంబుజాతా
బహిరబహిరపారప్రాణికోటిప్రపూర్ణా
మహిమవినుతవాణీ మాధురీవేద్యపర్ణా. 100

టీ. గ్రహిణజ...తా - గ్రహిణ=బ్రహ్మవలన, జ=పుట్టిననారదుఁడు, ముఖ= మొదలగు, మూనిస్తోమ=మునిబృందముయొక్క, నిస్తంద్ర=మఱపులేని, భాస్వత్= ప్రకాశించుచున్న, దహర=దహరాకాశమందు, విహారమాణ=విహరించుచున్న, తామ్ర=ఆంతటసెల్లనై, పాదాంబుజాతా=కమలములవంటి పాదములుగలవాఁడా, బహి...ర్ణా - బహిఃశ=వెలపలను, అబహిఃశ=లోపలను, అపార=పారములేని, ప్రాణి కోటి=జంతుకోట్లయందు, ప్రపూర్ణా=సంపూర్ణుఁడైనవాఁడా, మహిమ...ర్ణా - మహి మ=మహత్త్వముయొక్క, వినుత=స్తోత్రరూపమైన, వాణీ=వాక్యములయొక్క, మాధురీ=మాధుర్యమును, వేది=తెలిసిన, అపర్ణా=సార్వతిలవాఁడా.

తా. బ్రహ్మవలన జనియించిన నారదుఁడు మొదలగువారి సమాజమునొక్క— నిశ్చలమై ప్రకాశించుచున్న దహరాకాశమందు సంచరించుచున్నట్టి మిగుల నెఱ్ఱనైయున్న కమలమువంటి పదయుగళముగలవాఁడా, వెలపలను లోపలను పారము లేక యసంఖ్యేయంబులగుజంతువులయందుఁ బరిపూర్ణుఁడా, పార్వతీదేవిచేతఁ దెలియఁబడిన నిజమాహాత్మ్యముయొక్క— స్తోత్రనాక్యమాధుర్యముగల లక్ష్మీనాయకా, అని.

మ. ఇది భూమండనకొండవీటిధరణీభృద్దుర్గపూర్వాద్రిభా
స్వదిభేశాత్మజవీరభద్రజనజీవగ్రాహరాహూయమా
ణదృఢాంచద్భుజకృష్ణరాయమహిరాణ్ణామాస్మదాముక్తమా
ల్యద నాశ్వాసము హృద్యపద్యము ద్వితీయం బై మహింబొల్పగున్.

టీ. ఇది, భూమండన...గన్ – భూమండన = భూదేవికిభూషణంబైన, ని. 'భూషణంస్యాదలంక్రియా, మణ్డనంచ' యనియమరము. కొండవీటిధరణీభృద్దుర్గ= కొండవీడను కొండదుర్గమునందు, పూర్వాద్రి=ఉదయగిరిదుర్గమునందును, భాస్వత్= ప్రకాశించు చున్న, ఇభేశాత్మజ=గజపతికుమారుఁడైన, వీరభద్ర=వీరభద్రపాత్రుని యొక్క—, జన = ప్రజయొక్క, జీవగ్రాహ = ప్రాణముతో గ్రహించుటయందు, రాహూయమాణ=రాహువువలె నాచరించెడి, దృఢ=బలిష్ఠమైన, అంచత్ = ఒప్పు చున్న, భుజ=భుజములుగలయట్టి, కృష్ణరాయమహిరాణ్ణామ=కృష్ణరాయభూపతి యను పేరుగల, అస్మత్ = నాయొక్క—, ఆముక్తమాల్యదక్ = ఆముక్తమాల్యద యందు, హృద్యపద్యము=మనోహరపద్యములుగల, ఆశ్వాసము, ద్వితీయంబై=రండ వదియై, మహిక్=భూమియందు, పొల్పగుక్ =ఒప్పగును.

గద్యము. ఇది శ్రీదక్షిణామూర్తిమంత్రోపాసనా సమాసాదితాఖండ పాపితీధురీణుండు నాత్రేయగోత్ర పవిత్రుండును వావిళ్లవంశ పయోరాశిరాకాసుధాకరుండు నగు రామస్వామిశాస్త్రిచేత నేకపూర్వవ్యాఖ్యానాభిప్రాయంబులఁ బర్యాలోచించి రచియింపఁబడిన రుచిసమాఖ్యానం బగు నాముక్తమాల్యదా వ్యాఖ్యానంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీ ర స్తు.

ఆ ము క్త మా ల్య ద

స వ్యా ఖ్యా న ము.

తృ తీ యా శ్వా స ము.

క. శ్రీ క్షితి నీళా వర దను
జోక్తప్రాణహర దంష్ట్రికోత్కృత్తహిర
ణ్యాక్షపాచర కృపా
వీక్షాదృత బాహులేయ ♦ వేంకటరాయా. 1

టీ. శ్రీ...వర - శ్రీ=లక్ష్మికి, క్షితి=భూమికి, నీళా = నీళాదేవికిని, వర = నాథుఁడైనవాఁడా, దను...ర - దనుజోక్త=నృపభిరూపుఁడైన రాక్షసునియొక్క-, ప్రాణ=ప్రాణములను, హర=హరియించినట్టివాఁడా, దంష్ట్రి...ర - దంష్ట్రికా= కోఱచేత, ఉత్కృత్త=ఖండింపఁబడిన, హిరణ్యాక్ష=హిరణ్యాక్షుఁడనునట్టి, క్షపా చర=నిశాచరుఁడుగలవాఁడా, కృపా...య - కృపా=దయతోఁగూడిన, వీక్షా= కటాక్షముచేత, ఆదృత=ఆదరింపఁబడిన, బాహులేయ=కుమారస్వామిగలవాఁడవైన, వేంకటరాయా=వేంకటేశుఁడా.

తా. కమలాక్షితినీళాదేవులకు భర్తయైనట్టియు వృషభాసురుని జీవమును వారియించినట్టియు వరాహావతారమందుఁ దన దంష్ట్రికచేత ఖండింపఁబడిన హిరణ్యాక్షుఁడు గలయట్టియుఁ గృపాకటాక్షముచేతఁ గుమారస్వామి నాదరించినట్టి వేంకటరాయా ! యని గ్రంథకర్త తన యిష్టదైవం బగు వేంకటేశుని సంబోధించి మంగళ మొనర్చెను.

వ. అవధరింపు మట్లరిగి యవ్విష్ణుచిత్తుండు. 2

టీ. అవధరింపుము = చిత్తగింపుము, అట్లరిగి = అత్తెఱఁగునవెడలి, అవ్విష్ణు చిత్తుండు.

శా. నిత్యంబు న్బ్రతిహారి వాద మగుట ♦ న్నిర్జిష్ణుఁ డై లే కపం దా
నత్యుర్జస్వలుఁ డౌట భూపతియు సంభ్యవ్రాతము స్వంకమై
బ్రత్యుత్థానముఁ జేసి మ్రొక్కఁగ సభాభాగంబు సొత్తెంచి యూ
స్నత్యప్రోజ్జ్వల రాజదత్తవరర♦త్నస్వర్ణ పీఠస్థుఁ డై. 3

టీ. నిత్యంబుక్=ప్రతిదినమంచును, వాదమగుటక్=విద్వాంసులకుఁ బరస్పర సంవాదము గలిగియుండుటచేత, ప్రతిహారి=ద్వారపాలకుఁడు, విజ్ఞప్తిలేక=ప్రభువు నకు విన్నవింపకయె,అంపక్=ఆనుపఁగా,తాన్=తాను,(అవఁగా విష్ణుచిత్తుఁడనుట) ఆత్యుర్వజ్ఞస్వలుఁడు=మిగులఁదేజముగలవాఁడు, ఔటన్=అగుటచేత, భూపతియు = ప్రభువును, సభ్యవ్రాతమున్=పండితసమూహంబును, శంకమైన్=శంకచేత, ప్రత్యు త్థానముఁజేసి=లేచి, మ్రొక్కఁగన్=నమస్కారముసేయఁగా, సభాభాగంబు=సభా ప్రదేశమును, చొత్తెంచి=చొచ్చి, ఔన్నత్య=పాండవౌటచేతను, ప్రోజ్జ్వల=ప్రకృష్ట ముగఁ బ్రకాశించుచున్నట్టియు, రాజ=ఏలిక చేతను, దత్త=ఇయ్యఁబడిన, వర=శ్రేష్ఠ ములగు, రత్న=రత్నములుదాపిన స్వర్ణపీఠస్థుఁడై=బంగారుపీఁటయందుఁ గూర్చుండి యున్నవాఁడై.

తా. నిత్యమును విద్వాంసు లేతెంచి ప్రసంగించుట దెలిసి యున్నవాఁడు గాన ద్వారపాలకుండు రాజాజ్ఞఁ బొందకయే లోపలి కనుపఁగాఁ బ్రవేశించిన విష్ణుచిత్తుండు మిగులఁ దేజోవంతుఁ డగుటం జేసి యాస్థూపాలుండును బండితులును మహోత్సుం డను శంకచేత లేచి నమస్కరింప సభాప్రదేశము సొచ్చి రాజదత్తం బైన రత్నఖచితసింహాసనమందుఁ గూర్చుండి యున్నవాఁడై

క. ఆతిథ్యము గొని హరి తన
చేతోగతి నొలయ రంతుఁ జేయని విద్వ
ద్వ్యాశ్రితంబుఁ జూచి లాఁతుల
మా తరవా యుడుగ మాటలాడుం డనుచున్. 4

టీ. ఆతిథ్యముగొని=ఆతిథిపూజనుగ్రహించి, తనచేతోగతన్=తనయొక్కచిత్త వృత్తిని, హరి=శ్రీహరి, ఒలయన్=విహరింపఁగా, రంతుచేయని=చప్పుడుచేయకున్న, విద్వద్వ్యాశ్రితంబున్=పండితసమూహమును, చూచి=వీక్షించి, లాఁతులమా=కొత్త వారమా, తరవాయి=ఊసక్రమము, ఉడుగన్=నిలుపుటకు, మాటలాడుండు=ప్రసం గముఁ జేయుండు, అనుచున్.

తా. సుగమము.

తే. కతిపయోక్తులకే వారిప్రతిభఁ దెలిసి
నగవు దళుకొత్త రాజునెమ్మొగముఁ జూచి
యీవు మాధ్వస్థ్యమున నున్న నేముఁ గొన్ని
నోడివెదము మాట లని తదనుజ్ఞ వడసి. 5

టీ. కతిపయోక్తులన్, కతిపయ=కొన్నియైన, ఉక్తులన్=మాటలచేతనే, వారి=అసభ్యులయొక్క, ప్రతిభన్=బుద్ధిని, తెలిసి=ఎటింగి, నగవు=నవ్వు, తళుకొత్తన్=అంకురింపఁగా, రాజు=రాజుయొక్క, నె మ్మొగము = ముఖమును, చూచి=కని, ఈవు=నీవు, మాధ్యస్థ్యమునన్=తటస్థభావమునంచు, ఉన్నన్=ఉన్నయెడ, ఏము=మేము, కొన్ని మాటలు=కొన్ని యుక్తులను, నొడివెదము=నచించెదము, అని=చెప్పి, తదనుజ్ఞ పడసి=ఆరాజానుమతి నొంది.

తా. విష్ణుచిత్తుం డా సభ్యులు పలుకుచున్న కొన్ని మాటలు వినుటచేతనే వారలబుద్ధిని తెలిసికొని చిఱునవ్వుతోఁ గూడినవాఁడై రాజుయొక్క ముఖమును జూచి నీవు మాధ్యస్థ్యమునం గున్నయెడ మేము కొన్ని యుక్తులు చెప్పెద మని రాజానుమతి నొంది

సీ. అందులో నొకమేటి ♦ కభిముఖుం డైన యాతఁ,
డనిన వన్నియును ము ♦ న్ననువదించి
తొడఁగి యన్నిటి కన్ని ♦ దూషణంబులు వేగ,
పడక తత్సభ యొడఁబడఁగఁ బల్కి
ప్రక్కమాటల నెన్న ♦ కొక్కొకమాటనె,
నిగ్రహస్థాన మనుగ్రహించి
క్రందుగా రేగినం ♦ గలఁగ కందఱఁ దీర్చి,
నిలిపి యమ్మొదలివా♦నికిని * మగిడి

తే. మతి శ్రుతి స్మృతి సూత్రస♦మాజమునకు
నైకకంఠ్యంబు గల్పించి ♦ యాత్మమతము
జగ మెఱుంగఁగ రాద్ధాంత♦ముగ నొనర్చి
విజితు గావించి దయ వాని ♦ విడిచి పెట్టి. 6

టీ. అందులోన్ = ఆవాక్యులలో, ఒకమేటికి = ఒకపాషండవాదికి, అభిముఖుఁడైన=ఎదురుగానున్నవాఁడై, ఆతఁడనినవన్నియును=ఆతఁడు చెప్పినయుక్తుల నన్నిటిని, మున్ననువదించి=ముందనువాదముఁజేసి, తొడఁగి=ఉపక్రమించి, అన్నిటికిన్=ఆతఁడు చెప్పినయుక్తుల కన్నిటికిని, అన్నిదూషణంబులు = అన్నిదోషంబులు, వేగ పడక = త్వరపడక, ('ప్రథమావైభక్తికమోర్బిందుశ్చమహాన్పతిక్రియార్థేషు' అను సూత్రముచేత ముపర్ణకలోపము.) తత్సభ=ఆసభ్యులు, ఒడఁబడఁగన్ = సమ్మతించునట్లుగ, పల్కి=సంభాషించి, ప్రక్కమాటలన్=పార్శ్వములనున్నవారు చెప్పునట్టి

* మగుడి.

యా యుక్తులను, ఎన్నక=గణనచేయక, ఒక్కొక్కమాటనె = ఒక్కొక్కయుక్తిచేతనే, నిగ్రహస్థాన మనుగ్రహించి=నిగ్రహస్థానమును బొందించి యనుగ్రహించి, (నిగ్రహస్థానమనఁగాఁ బ్రసంగదోషములకుఁ బేరు.) క్రందుగాఁ జేసిన=దొమ్మిగాఁ బ్రసంగింపఁ రాఁగా, కలఁగక=తొట్రుపాటుపడక, అందఱిఁ = ఎల్లరను, తీర్చి = సమాధానపఱిచి, నిలిపి=ఉంచి, ఆమొదలివానికిని = ఆమొదలివిద్వాంసునకై, మగిడి=తిరిగి, మఱి=మఱియును, శ్రుతి=వేదవేదాంతములు, స్మృతి=ధర్మశాస్త్రములు, సూత్ర=వ్యాసనూత్రములు మొదలగు దర్శననూత్రములు, వీనియొక్క, సమాజమునకు=సమూహమునకు, వికటకత్యము=ఏకగ్రీవత, కల్పించి=చేసి, ఆత్మమతము=స్వమతము, జగమెఱుంగఁగఁ=లోకమెఱుంగునట్లు, రాద్ధాంతముగఁ = సిద్ధాంతముగా, ఒనర్చి = చేసి, విజితుఁగావించి=ఓడించి, దయఁ=కరుణచేతను, వానిఁ=ఆతనిని విడిచిపెట్టి.

తా. ఆవాదులలో నొక ప్రౌఢవాది కభిముఖుఁడై యతఁడు చెప్పిన యుక్తులను ముందనువాదముఁ జేసి యుపక్రమించి పిమ్మట నాయుక్తుల కన్ని దూషణంబులను దాను త్వరపడక సభ్యులు మెచ్చునటులఁ బల్కి యిరుప్రక్కల సున్నవారు చెప్పుచున్నమాటల చెన్నక యొక్కొక్కయుక్తిచేత నిగ్రహస్థానము లాదవిన ననుగ్రహించి సభ్యులు దొమ్మిగా వచ్చి ప్రసంగింపఁ దాఁ దొట్రుపడక యందఱిని సమాధానపఱిచి యుంచి యామొదలివిద్వాంసునకే మరల వేద శాస్త్ర బ్రహ్మ సూత్రములకు నేకవాక్యతఁ గల్పించి చెప్పి పిమ్మట స్వమతము సిద్ధాంత మని లోకమెఱుంగునట్లుగాఁ జేసి యొడించి దయచేత వాని విడిచి.

క. నీ వే మంటివి రమ్మం
చావలి వానికిని మగిడి ♦ యట్లనె వానిం
గావించి యొకఁ డొకఁడు రా
నా విప్రుఁడు వాదసరణి ♦ నందఱఁ గెలిచెఁ. 7

టీ. నీవేమంటివి=తొలుతఁ దొమ్మిగఁ బ్రసంగింప వచ్చినవారలలో నొక్కనిం జూచి యీవుపల్కినదేమి, రమ్మంచు=రమ్మని యొడించి, ఆవలవానికిని = ఆపలనున్న మఱియొకనికిని, మగిడి=అభిముఖుఁడై, వానిఁ=ఆవాదినిని, అట్లనె=మొదలివాదివలెనే, కావించి=చేసి, మఱియు నీప్రకారముగఁ, ఒకఁడొకఁడు = ఒకని వెంట నొకఁడుగా, రాఁ=రాఁగా, ఆవిప్రుఁడు = ఆవిష్ణుచిత్తుఁడు, వాదసరణిఁ=వాదముఖమున, అందఱిఁ=వాదులనెల్లను, గెలిచెఁ=జయించెను.

తా. మఱియొకనిట్లు తిరిగి నీవేమంటివి రమ్మని ప్రసంగించి యొడఁగొట్టి యాపలివాని కెదురై వానిని నోడఁగొట్టి యీరీతి నొక్కొక్కఁడుగా రాఁగా నావిప్రుఁడు ప్రసంగించి యందఱఁ బ్రసంగింపుసమయమున నోడఁ గొట్టె.

సీ. జగదుద్గతికిని బీఁజము ప్రధాన మన సీ,
ఋత్యాది వీశు నఁశబ్దవాదిఁ
బొరి నీశుఁ డేనని ♦ భోగమాత్రేత్యాద్య్య,
దాహృతిస్మార్తి మాఁయావివాది
ఫలియించుఁ గ్రియయ నా ♦ ఫలమత యిత్యాది,
నర్వేశుఁ గొనని యఁపూర్వవాది
శాస్త్రయోనిత్వాదిఁసరణి నీశ్వరునిఁ దె,
ల్పెడు ననుమాన మఁస్పీలువాది

తే. నిత్యులం దెల్ల నిత్యుఁ డఁన్నిత్యురూ క్తి
ఋణికసర్వజ్ఞతేశ సౌఁగత వివాది
ననుపప త్తేర్న్న యనుసూత్ర ♦ మాది యైన
*వాని నృపతీశుఁ బ్రత్యక్షు ♦ వాదిఁ గెలిచె. 8

టీ. జగదుద్గతికిని - జగత్ = జగంబులయొక్క, ఉద్గతికిని=ఉత్పత్తికి, బీజము= కారణము, ప్రధానము=ప్రకృతి, అనఁ = ఇట్లని వాదింపఁగా, వీశుఁ=విగతేశుఁ డనఁగా నీశ్వరుండు జగత్కారణము గాదనునట్టి, ఆశబ్దవాదిఁ=సాంఖ్యుని, ఈక్షత్యాదిన్=ఈక్షత్యాదిసూత్రోక్తులచేతను, పొరిఁ=మిక్కిలి, ఏను= నేను, ఈశుఁడు= ఈశ్వరుఁడు, అనఁ=అనఁగా, మాయావివాదిఁ=మాయకుఁ గారణత్వముఁ జెప్పు చున్నట్టి యన్యైవతిని, భోగ ... ఁ - భోగమాత్రేత్యాది = భోగమాత్ర అనునది మొదలుగాఁగల సూత్రములయొక్క, ఉదాహృతి=ఉదాహరణములయొక్క, స్మార్తిఁ =స్మరించుటచేతను, క్రియయ = అగ్నిష్టోమాదిసత్క్రియయే, ఫలియించుఁ = ఫలముల నిచ్చును, నాఁ=అని వాదింపఁగా, సర్వేశుఁగొనని = సర్వేశ్వరునిఁ గొని యాడనట్టి, అపూర్వవాదిఁ=మీమాంసకుని, ఫలమతయిత్యాది=ఫలమత యను మొద లగుదానిచేతను, ఈశ్వరునిఁ=జగదీశుని, అనుమానము= 'శీత్యంకురాదికంసకర్తృ కంకార్యత్వాద్ఘటవత్' అనునట్టియనుమానమే, తెల్పెడుఁ=ఈశ్వరసద్భావమందు ప్రమాణము, ఆఁ=అనియెడు, పీలువాదిఁ = పరమాణుకారణవాదిని, శాస్త్ర... ణిఁ - శాస్త్రయోనిత్వాది = శాస్త్రయోనిత్వాత్తనుది మొదలగు, సరణిఁ=రీతి చేతను, నిత్యులందెల్లనిత్యుండు=నిత్యవస్తువులలోనిత్యుఁడీశ్వరుండు, అఁ=అనునట్టి, శ్రుత్యుక్తిఁ-శ్రుతి=వేదమయొక్క, ఉక్తిఁ=వాక్యముచేత, ఋణికసర్వజ్ఞతేశ = ఋణికత్వసర్వజ్ఞత్వాను లీశ్వరలక్షణంబులనియెడు, సౌగతవివా

* వానినె నిరీశుఁ.

దిక్ = బౌద్ధుని, ని. 'సౌగత శూన్యవాదిని' యని యమరము. అనుపపత్తేర్న యను సూత్రము, ఆదియైనవానిక్ = మొదలగువానిచేత, నృపతీశుక్ = నిగ్రహానుగ్రహసమర్థుడగు రాజే యీశ్వరుండనునట్టి, ప్రత్యక్ష వాదిక్ = ప్రత్యక్షమే సత్యమని వాదించువానిక్, (అనఁగా జార్వాకుఁ డనుట.) గెలిచెక్ = సభయందుఁ గ్రమముగ నందఱ నోడించెను.

శా. పరిదృశ్యమానం బగు నీ జగత్తునకుఁ బ్రకృతి కారణం బని వాదించునట్టి యశబ్దవాదియగు సాంఖ్యుని ఈక్షత్యాది సూత్రములచేతను, నే నీశ్వరుఁడని వాదించుచున్న యద్వైతిని భోగమాత్రేత్యాది సూత్రములచేతను, కర్మబ్రహ్మవాది యగు మీమాంసకుని ఫలమత ఇత్యాది సూత్రములచేతను, పీలుపాకవాదిని శాస్త్రయోనిత్వాది సూత్రములచేతను, నిత్యత్వసర్వజ్ఞత్వాను లీశ్వరలక్షణం బనియెడు బౌద్ధుని నిత్యో నిత్యానా మను శ్రుతిచేతను, నిగ్రహ సామర్థ్యము గలిగి కంటికి విషయుం డైయున్న రా జీశ్వరుం డను నట్టి ప్రత్యక్షవాదిని అనుపపత్తేర్న యను సూత్రముచేతను, నిత్తె ఱఁగున నా విష్ణుచిత్తుఁడు సభయంచు వాదించి, వారల నెల్లఁ గ్రమంబుగ నోడఁ గొట్టెను.

పైని చెప్పఁబడిన సూత్రముల యర్థములను శ్రీరామానుజాచార్య విరచిత బ్రహ్మసూత్ర భాష్యమునఁ గనం దగు.

శా. విద్వద్వంద్యితుఁ డాతఁ డిట్లు సుఖ సంవిత్తత్త్వబోధైకచుం
చుద్వైపాయనసూత్రసచ్ఛ్రుతుల నీశున్ మున్ని రూపించి పై
దద్విష్ణుత్వము దాని కన్య దివిష ద్వ్యావర్తనంబు న్విశి
ష్టాద్వైతంబును దేటగాఁ దెలుప మాఁటాడె న్బ్రమాణంబులక్.9

టీ. విద్వ...డు - విద్వత్ = విద్వాంసులచేతను, వంద్యితుఁడు = నమస్కరింపఁబడు, అతఁడు=ఆవిష్ణుచిత్తుండు, ఇట్లు=ఈరీతిగా, సుఖ...లక్ - సుఖ=సుఖస్వరూపమును, సంవిత్=జ్ఞానస్వరూపమునైన, తత్త్వ=పరబ్రహ్మమయొక్క, బోధైకచుంచు=జ్ఞానమునకు ముఖ్యసాధకంబైన, 'తేనవిత్తశ్చుంచుప్చుణపా' అనినూత్రము. ద్వైపాయనసూత్ర = వ్యాససూత్రములచేతను, సచ్ఛ్రుతులక్ = వేదములచేతను, ఈశున్క్=సర్వేశ్వరుని, ముక్=మున్ను, నిరూపించి=తెల్పి, పైక్=పిమ్మట, తద్విష్ణుత్వము - తత్=ఆసర్వేశ్వరునికి, విష్ణుత్వముక్=వ్యాపకత్వమును, 'విషూవ్యాప్తౌ' దానికిక్ = అవిష్ణుత్వమునకు, అన్య...నంబున్ - అన్యదివిషత్ = ఇతర దేవతలకు, వ్యావర్తనంబుక్ = లేకుండుటయును, విశిష్టాద్వైతంబును, తేటగాక్ = ప్రత్యక్షముగా, తెలుపక్=తెలుపుటకు, ప్రమాణంబులక్=ప్రమాణములచేతను, మాటాడెక్=సంభాషించెను.

తా. విద్వాంసులచే నమస్కరింపఁబడుచున్న యా విష్ణుచిత్తుండు జ్ఞానస్వరూపమును, సుఖస్వరూపమునైన పరబ్రహ్మయొక్క బోధను ప్రకటింపఁజేయునట్టి బ్రహ్మసూత్రములచేతను వేదములచేతను నీశ్వరుని మున్నగా నిరూపించి సిద్ధాంతముజేసి యా పిమ్మట వాయ్వీశ్వరునికి వ్యాపకత్వమును దదితర దేవతలకు వ్యాప్యత్వమును విశిష్టాద్వైతంబును బ్రమాణములచేతఁ బ్రత్యక్ష మగునటులఁ దెలుపుటకు సంభాషించెను.

సీ. ఆదినారాయణుం డాయె ♦ నొక్కఁడ బ్రహ్మ,
లేఁడు మహేశుండు ♦ లేఁడు లేదు
రోదసి లేఁడు సూర్యుఁడు లేఁడు చంద్రుఁడు,
లేవు నక్షత్రము ♦ ల్లేవు నీళ్లు
లే దగ్ని యట్లుండ లీల ♦ నేకాకిత,
చనదు పెక్కయ్యెద ♦ ననుచు నయ్యో
జిదచిద్ద్వయంబు సొచ్చి యని ఛాందోగ్యంబు,
దెలిపెడు నంతరాదిత్యవిద్య

తే. నర్కలోఁ బుండరీకాక్షుఁ ♦ డతఁడ యగుట
కక్షిణీ యని యష్టదృక్ర్కియఁదశశ
తాక్షవిధిరుద్రశకాదులందు నొకఁడు
కామి కాశ్రితియే విలక్షణతఁ దెలిపె. 10

టీ. ఆదిక=సృష్ట్యాదియందు, నారాయణుండు=విష్ణువు, ఒకఁడ=ఒక్కఁడె, ఆయెక=బహురూపములాయెను. బ్రహ్మ=చతుర్ముఖుఁడు, లేఁడు. మహేశుఁడు=శివుఁడు, లేఁడు. రోదసి=భూమ్యంతరిక్షప్రదేశము, లేదు. సూర్యుఁడు, లేఁడు. చంద్రుఁడు, లేఁడు. నక్షత్రములు=చుక్కలు, లేవు. అగ్ని, లేదు. అట్లుండక=ఆరీతినుండఁగా, లీలక=విలాసముచేత, ఏకాకిత=ఒక్కఁడై యుండుట, చనదు=యుక్తముగాదు. పెక్కయ్యెదక=అనేకములయ్యెదక, అనుచుక=సంకల్పించి, చిదచి...సొచ్చి - చిత్ = చిత్తు, అచిత్ = అచిత్తు, వీనియొక్కద్వయంబు = రెంటిని (అనఁగా జీవులయందును జడములయందును ననుట), చొచ్చి=ప్రవేశించి, ఆయ్యెక=తాను బహురూపంబులాయెను,అని=ఇట్లని, ఛాందోగ్యంబు=ఛాందోగ్యంబను నుపనిషత్తు, తెలిపెడుక=బోధించుచున్నది. అంతరాదిత్యవిద్యక=ఆంతరాదిత్యవిద్యయందు, అక్కలోఁబుండరీకాక్షుఁడతఁడయగుటకు=సూర్యునియందున్న పుండరీకాక్షుండు శ్రీమన్నారాయణుండొటకు 'కప్యాసం పుణ్డరీకాక్షం పుణ్డరీకే ఇవాక్షిణీ' యని ద్వివచనముచేతను, అష్ట...దుక్ - అష్టదృక్ = ఎనిమిదికన్నులుగలయట్టి, త్ర్యి

త్ర=త్రిలోచనుండైనట్టి, దశశతాక్ష = సహస్రలోచనుండైనట్టి, విధి రుద్ర శక్రాదులందుక్=బ్రహ్మేశానేంద్రాదులందు, ఒకఁడు=ఒక్కఁడును, కౌమికి=సూర్యమండలాంతర్వర్తికాపోవుటకు, అశ్రుతయే, విలక్షణతక్=వైలక్షణ్యమును, తెలిపెక్=కనఁబఱచెను.

తా. సృష్ట్యాదియందు శ్రీమన్నారాయణుం డొక్కఁడె యుండుటంజేసి యే కాకిత విలాసమునకు యుక్తము గామి నసేకరూపంబులం బొందెద ననిసంకల్పించి చిదచిద్వ్యాత్మకం బైన ప్రపంచమంతఁ దాను బ్రవేశించి బహురూపము లాయె నని వ్యాప్యవ్యాపకత్వమును సుపనిషత్తు బోధించు చున్నదనియు, ఇదియునుంగాక యంతరాదిత్య విద్యయందు సూర్యునియందున్న పుండరీకాక్షుండు నారాయణుం డనుటకు సక్షీణీ యను ద్వివచనము ముఖ్యసాధకం బనియు, బ్రహ్మరుద్రేంద్రాదులలో నెవ్వఁడుఁ గా దనుటకు అశ్రుతయే వైలక్షణ్యమును దెలుపు చున్నదనియు భావము.

మ. తుల లేకుండు స్వరూప రూప గుణ భూతుల్లోఁచె నేతచ్ఛ్రుతి
స్థలమై లో వెలిఁ దానె యున్కిఁ దెలిపెఁ నారాయణం బారుణం
బుల సామాన్య విశేషరీతినిఖిలంబు న్శబ్దజాలంబు ని
ర్మలనారాయణశబ్దమందునె తుద న్సర్వాప్తమయ్యె న్శ్రుతిన్.

టీ. తుల...ల్-తులలేకుండు=సమానములేనట్టి, స్వరూప=నారాయణునియొక్క దివ్యస్వరూపమును, రూప=దివ్యవిగ్రహమును, గుణ=ఆనంతకల్యాణగుణములను, భూతుల్=దివ్యైశ్వర్యంబును, ఏతచ్ఛ్రుతిక్=ఈవేదముచేత, తోఁచెక్=కానవచ్చెను, దలమై=తఱుచుగా, లోవెలిక్=లోపలనుబైటను, తానెయున్కిక్=శ్రీమన్నారాయణుండె యున్నవాఁడని (తైత్తిరీయోపనిషత్తునందు), నారాయణంబు=నారాయణమునుసైదపన్నము, తెలిపెక్=తెలుపుచున్నది. శ్రుతిక్=వేదమందలి, ఆరుణంబులక్=ఆరుణములందు, సామాన్యవిశేషరీతిక్=సామాన్యవిశేషన్యాయముచేతను, నిఖిలంబుక్=సకలమైన, శబ్దజాలంబు=శబ్దసమూహము, నిర్మలనారాయణశబ్దమందుసై=నారాయణశబ్దములోపలనే, తుదక్=కడపట, పర్యాప్తమయ్యెక్=పర్యవసన్నమాయెను.

తా. సాదృశ్యము లేనట్టి శ్రీహరియొక్క దివ్యస్వరూప దివ్య విగ్రహానంతకల్యాణ గుణ దివ్యైశ్వర్యములు నీ శ్రుతియందు స్పష్టముచున్న వనియు, నారాయణుండె సర్వాంతర్బహిర్వ్యాపకుఁ డై తఱుచుగా నున్నవాఁ డని తైత్తిరీయస్థమైన నారాయణమును సైదపన్నము దెలుపుచున్న దనియు, నారుణంబులందు సామాన్యవిశేష న్యాయముచేత బ్రహ్మేంద్రాది సకల శబ్దములును దుదను నారాయణ శబ్దమందె పర్యవసన్నము లాయెననియు భావము.

క. వా దపహతపాప్మాది, వ్యోదేవ యనంగఁ బరఁగుఁసూక్తులమీఁదం
బా దగు నారాయణపద, మే దేవాంతరము లేమిఁకీ శ్రుతిఁ దీర్చెఁ.

టీ. ఈశ్రుతిఁ = ఈఛాందోగ్యాదిశ్రుతులందు, అపహతపాప్మాదివ్యోదేవ యనంగఁ = శ్రు. 'అపహతపాప్మాదివ్యోదేవఏకోనారాయణః' అనునటుల, పరఁగు = ఒప్పుచున్న, సూక్తులమీఁదఁ = వేదవాక్యములమీఁదను, పాదగు = కుదురైయున్నట్టి నారాయణపదము, ఏదేవాంతరములేమికి = అంతకంటె వేఱేదైవము లేకుండుటను, వాసు = వివాదమును, తీర్చెఁ = పోఁగొట్టెను.

తా. 'అపహతపాప్మే' త్యాది శ్రుతివాక్యములమీఁద కుదురై యున్న యీ నారాయణ పదమే శ్రీమన్నారాయణునికంటే బరంబుగ నే దైవమును లేదని నిస్సందేహ మగునటుల భ్రిమాత్మకజ్ఞానజన్య వివాదమును దీర్చెను.

వ. తొల్లి జామదగ్న్యభయంబునఁ బరిత్యక్తరాజ్యుం డై వైరాగ్యం బున దివోదాసాత్మజుం డగు ప్రతర్దనుండు జనార్దను నెఱుంగక యపవర్గకాంక్షి నింద్ర నారాధించిన నతండు సన్నిహితుం డై మా ముపాస్వ యనుటయు, ముందు గర్భమునందుండియు నఖండిత తప స్స్రులిత వామదేవుం డగు వామదేవుండు సూర్యోహం మనురహం కక్షీవానహ మ్మని శరీరవాచకశబ్దంబు శరీరపర్యంతంబు పోవుటం జేసి చిదచిచ్ఛరీరకుం డగు నప్పరమాత్ముం గూర్చి యనుసంధించె ననియుఁ దెలిపి, చేతనుండైన తా జగత్కారణంబు గాని విబుధులం దెల్ల విజ్ఞానవృద్ధుం డగు నా వృద్ధశ్రవుండు తదనుసంధాన న్యాయం బున నుపదేశించె నని శ్రుతి సూత్రముఖంబుల నిగమాంత శాస్త్ర ఫక్కిక జాల వక్కాణింపంబడు నాత్మయు నవనియు ననల పవన గగన కాల మృత్యు ప్రభృ త్యఖిల చిదచిత్ప్రపంచంబు లతనిశరీ రంబు లనియు నందె వినంబడు, నట్లగుట నశేష దివిషచ్ఛరీరంబు ల న్నారాయణ శరీరంబులే కదా యని ముముక్షువున కప్పుండరీ కాక్షు దక్క నేవ్యక్తి నైన నుపాసింపవచ్చునే? విష్ణునకుఁ దత్తత్తాల విగ్రహంబు లగుటం బ్రహ్మ రుద్రార్జున వ్యాస భాను భార్గ వాది భజ నంబు త్రైవర్గికునకుం గాక యపవర్గ కాంక్షుల కయుక్తం బని స్మృతి చెప్పు, నదియునుంగాక యీశ్వరునకుఁ జేతనునకు నిత్యసం బంధంబు 'మాతా పితా భ్రాతా వాస శ్శరణం సుహృద్గతి ర్నా

రాయణ' యని సమస్తంబునకుఁ బరాయణంబుగా నతనిఁ బ్రతిపాదించు శ్రుత్యంతరంబు గల దట్టి పరమేశ్వరుం గనుటకుం దగిన యోగంబుఁ జెప్పెద ; ఖాండిక్య కేశిధ్వజ సంవాదంబు వినుమని యిట్లనియె. 13

టీ. తొల్లి=పూర్వకాలమందు, జామదగ్న్యభయంబునక్=పరశురామునివలని భయముచేత, పరిత్యక్తరాజ్యుండై=రాజ్యముఁ ద్యజించినవాఁడై, వైరాగ్యంబునక్=వైరాగ్యముచేత, దివోదాసాత్మజుండగు=దివోదాసునకుఁగుమారుఁడైన, ప్రతర్దనుండు=ప్రతర్దనుండనువాఁడు, జనార్దనున్=శ్రీహరిని, ఎఱుంగక=తెలిసికొనక, అపవర్గకాంక్షన్=మోక్షేచ్ఛచేత, ఇంద్రున్=పాకశాసనుని, ఆరాధించినన్=ఉపాసనసేయఁగా, ఆతఁడు=అయింద్రుఁడు, సన్నిహితుండై=సమీపించినవాఁడై, మాముపాస్వ=నన్ను నారాధింపుము అనుటయు, (తొలుతఁ దన్ను నారాధించుచున్న వానితో మరలఁ దన్నె యారాధింపుమనుటచేత నతనియంతర్యామి యగు నారాయణుని నుపాసన సేయుమన్న ట్లర్థము సిద్ధించె నదియెట్లనిన), మున్ను=పూర్వమందు, గర్భమునండుండియు=ఉదరమునందుండియె, ఆఖండితన్=భేదింపఁబడని, తపః = తపంబుచేతను, తులిత=సరిసేయఁబడిన, వామదేవుండగు=రుద్రుఁడుగలవాఁడైనట్టి, వామదేవుండు=వామదేవుండనుజడదారి, సూర్యోహం=సూర్యుఁడునేను, మనురహం=మనువునేను, కశీవానహం=అగ్నినేను, అని = అనుచు, శరీరవాచకశబ్దంబు = శరీరవాచకంబైన యుస్మచ్ఛబ్దంబు, శరీరపర్యంతంబు=శరీరముగల జీవపర్యంతంబు, పోవుటంజేసి=పోవుటచేతను, చిదచిచ్ఛరీరకుండగు - చిత్=జీవుఁడు, అచిత్=శరీరము, శరీరకుండు=శరీరముగాఁగలవాఁడు, చిద్రూపాచిద్రూపదేహముగలవాఁడనఁగా సర్వశరీరకుండనుట. అగు=అగునట్టి, అపరమాత్మునూహించి=అపరవాసుదేవునిఁగూర్చి, అనుసంధించెను=చింతించెను, అనియు=అట్లని, తెలిపి=ఎఱిఁగించి, చేతనుండైనతాన్=జీవుఁడైనతాను, జగత్కారణంబుగామిన్=అకౌశాదిజగత్తునకు హేతువుగాకపోవుటను, బిబుధులందెల్ల=దేవతలయందెల్లను, విజ్ఞానప్యుద్ధుండగు = విశేషజ్ఞానముచేఁ బెద్దయైన, వృద్ధశ్రవుండు=దేవేంద్రుఁడు, తదన్ - తత్=అయర్థమయొక్క, అనుసంధాన న్యాయంబున్=చింతన యను న్యాయముచేతను, ఉపదేశించెను=ఆరాజున కుపదేశముఁజేసెను, అని=అనుకొని, శ్రుతినూత్రముఖంబుల=వేదములచేతను వ్యాససూత్రములచేతను, నిగమాంతశాస్త్రపక్కిన్=వేదాంతశాస్త్ర వాక్యరీతులచేతను, మిగులన్=విశేషముగ, వక్కాణింపఁబడున్=వ్యాఖ్యానముసేయంబడుచున్నది, ఆత్మయు=జీవాత్మయును, అనియు=భూమియును, అనల పవన గగన కాలమృత్యుప్రభృతి = అగ్నివాయ్వాకాశ కాలమృత్యువులు మొదలగు, చిదచిత్ప్రపంచంబులు=చిదచిత్తులయొక్క విస్తా

రము, ఆతని=ఆప్రమాత్మునియొక్క, శరీరంబులనియు=దేహములని, ఆంచెవినం బడు=ఆవేదమంచెవినఁబడును,అట్లగుటన్=అలాగగుటచేత,ఆశే...లు-ఆశేష=సమస్తమైన, దివిషత్=బ్రహ్మాది దేవతలయొక్క, శరీరంబులు=దేహములు, అన్నారాయణుని శరీరంబులేకదా యని, ముముక్షువునకు-మోక్షేచ్ఛగలవానికి, అప్పండరీకాక్షుఁడక్కన్=అనారాయణుండుగాక, ఏవ్యక్తిసైనను=ఏశరీరముసైనను, ఉపాసింపవచ్చునే-ఉపాసనచేయఁదగునా? విష్ణునకున్=పరమాత్మునకు, తత్తత్కాల విగ్రహంబులగుటన్=సమయోచిత దేహములౌటచేతను, బ్రహ్మ రుద్రార్జున వ్యాస భీష్ము భార్గన వీరులు, ఆది=మొదలగువారియొక్క, భజనంబు=ఉపాసన, త్రైవర్గికునకుంగాక=ధర్మార్థకామాపేక్షగలవారలకేగాని, అపవర్గకాంక్షులకు=ముముక్షువులకు, అయుక్తంబని=తగదని, స్మృతి=ధర్మశాస్త్రము, చెప్పున్=తెలుపుచున్నది, ఆదియునుంగాక, ఈశ్వరునకున్, చేతనునకు=జీవునకును, నిత్యసంబంధంబు, మాతా=తల్లి,పితా=తండ్రి,భ్రాతా=తోఁబుట్టువు,ఆవాసః=ఆధిష్ఠానము, శరణా=రక్షకుఁడు, ని.'శరణం గృహరక్షిత్రోః'యని యమరము, సుహృత్=మిత్రుఁడు, గతిః=ప్రాప్యము,నారాయణః=నారాయణుండె, అని=అట్లని, 'లోపోనమ ఆపికే విసర్గస్య' యను సూత్రము చేత విసర్గలోపము.సమస్తంబునకుఁ బరాయణంబుగా=నిఖిలమునకును బరమపదంబుగా, ఆతనిక్=ఆనారాయణుని, ప్రతిపాదించు=తెలుపునట్టి, శ్రుత్యంతరంబుగలను=మఱియొకశ్రుతిగలదు, అట్టిపరమేశ్వరుంగనుటకుఁ=తాదృశదేవునిం దెలిసికొనుటకు, తగినయోగంబుసెప్పెదఁ=ఆనుకూలమైనయోగముసవించెదను, ఖాండిక్యకేశిధ్వజ సంవాదంబు, వినుమని=ఆకర్ణింపుమని, ఇట్లనియె=వక్ష్యమాణక్రమంబుగాఁ బలికెను.

తా. పూర్వకాలంబునఁ బరశురామునకు వెఱచి వైరాగ్యము నొందినట్టి దివోదాసాత్మజుండైన ప్రతర్దనుండనువాఁడు మోక్షేచ్ఛగలవాఁడై జనార్దనునిం గానకయింప నారాధింప నతండు ప్రత్యక్షమై నన్ను పాసనసేయుమనఁగా నుపసంహర్యామినుపాసన సేయుమన్నట్టియర్థమూహింపఁబడియె, నెట్లనఁగా మున్ను గర్భమునందుండియుఁ దపంబునం దీశ్వరునితోఁ దుల్యుండైనవాఁడేవుండనుముని సూర్యుఁడు నేను జంద్రుఁడు నేనగ్నియు నేనను శరీరవాచకశబ్దము శరీరిపర్యంతము వోవుటచేత నుభయశరీరకుండైనపరమాత్మునుగూర్చి యనుసంధాన మొనర్చునని తెలిపి జీవుఁడైన తానుపాస్యుండను గానని జ్ఞానవృద్ధుండగునింద్రుఁడు దదనుసంధాన న్యాయంబున నుపదేశించెనని వేదవ్యాససూత్రవేదాంతశాస్త్రములయందు వివరింపఁబడియె ననియు, బ్రహ్మ శివుఁడు భూమి మొదలగు పంచభూతములు కాలమృత్యుప్రభృతి నిఖిలం బగు చిదచిద్రూపవిస్తారంబు లతనిశరీరంబులనియు, సైనను శుద్ధంబగు నారాయణ స్వరూపమును దక్క మఱియొకస్వరూపమును భజింపఁగూడదనియు, బ్రహ్మాదులను ధర్మార్థ

కామకొంతు లుపాసన సేయుదురుగాని మోక్షార్థు లుపాసన సేయురని స్మృతులు చెలు పుచున్నవనియు, జీవేశ్వరులకు నిత్యసంబంధంబనియు, మాతా పితా భ్రాతావాసశ్శర ణం సుహృద్గతి ర్నారాయణ యని నిఖలంబు నా నారాయణుండని తెలుపునట్టి కొ న్ని శ్రుతులున్నవనియు, నట్టి పరమేశ్వరుం గనుటకు సాధకం బైనయోగంబు గలదు, ఖాండిక్య కేశిధ్వజ సంవాదంబు చెప్పెద వినుమని యిట్లనియె.

ము. జనకాఖ్యాఖిలరాజ మౌప్ప నిమివం॰శం బందు ధర్మధ్వజుం
డను భూజాని మితధ్వజాఖ్య వసుధా॰ధ్యక్షుం జగద్రక్షణా
వనజాతాక్షుఁ గృతధ్వజాఖ్యుఁ గనియె ॰ న్వారిద్దఱు న్ధర్మభృ
ద్ఘనవిజ్ఞానుఁ గ్రమంబునం గనిరి త॰త్ఖాండిక్యుఁ గేశిధ్వజున్. 14

టీ. జన...జము - జనక = జనకుఁడను, ఆఖ్య = పేరుగల, ఆఖిలరాజ ము=సమస్తరాజులుగల, నిమివం॰శంబు=నిమి యను రాజాయొక్క-వంశము, ఒప్పన్= తనరును (అనఁగా నా నిమివం॰శంబునఁబుట్టిన రాజులకెల్ల జనకులను నామము గల దనుట), ఆంచు=ఆ నిమివంశమంచు, ధర్మధ్వజుండను=ధర్మధ్వజుండనునట్టి, భూజా ని=భూపతి, మితధ్వజాఖ్య=మితధ్వజుం డనుపేరుగల, వసుధాధ్యక్షున్=ఆవనీశుని, జగ...న్-జగత్=జగత్తుయొక్క-, రక్షణా=పాలనయంచు, వనజాతాక్షున్=విష్ణువై నట్టి, కృతధ్వజాఖ్యున్=కృతధ్వజుఁడనువానిని, కనియెన్, వారిద్దఱున్=వారిరువు రును, కృమంబునన్=వరుసగా, కర్మభృత్=యాగాదికర్మశీలుఁడైనట్టి, ఖాండిక్యున్ =ఖాండిక్యుఁ డనునతనిని, ఘనవిజ్ఞానున్ -ఘన=అధికమగు, విజ్ఞానున్=జ్ఞానముగల (అనఁగా బ్రహ్మనిష్ఠుఁడనుట), కేశిధ్వజున్=కేశిధ్వజుఁ డనువానిని, కనిరి.

తా. నిమివంశమంచుఁ బుట్టిన రాజులకెల్లను జనకు లను నామము గలదనియు, ఆ నిమివంశోత్పన్నుఁ డైనట్టి ధర్మధ్వజుం డనురాజు మితధ్వజుం డనునట్టియుఁ గృత ధ్వజుఁ డనునట్టి యిద్దఱను బుత్త్రులుగాఁ బడసెననియు, వా రిరువురును క్రమంబుగ ననఁగా మితధ్వజుఁడు ఖాండిక్యుఁ డనువానిని, కృతధ్వజుఁడు బ్రహ్మనిష్ఠుం డగుకేశి ధ్వజుఁ డనువానినిం గనిరి.

క. వారిరువురుఁ దమలోపల
వైరము గొని రాజ్యకాంక్షు ॰ విజిగీషువు లై
హోరాహోరిం బోరిరి
బొరాసిదినంబు లవని ॰ ప్రజలు దలంకన్. 15

టీ. వారిరువురు = ఖాండిక్యకేశిధ్వజులు, తమలోపల్, వైరము గొని=వైర ముఁ బెట్టికొని, రాజ్యకాంక్ష= రాజ్యాపేక్ష చేత, విజిగీషువులై=జయేచ్ఛగల

వారలై, హోరాహోరిక్=ఎడతెగక, బారాసిదినంబులు=పండ్రెండు దివసములు, అనసిప్రజలు=భూమియందలిప్రజలు, తలంకక్=భయపడఁగా, పోరిరి=జగడమాడిరి. (బారాసి యనఁగా నేడని కొందఱు).

తా. పిమ్మట నాఖాండిక్యకేశిధ్వజు లిరువురును దమలో విరోధపడి రాజ్యాపేక్షచేత నొకని నొకఁడు జయింప నిచ్ఛఁగలవా రై భూమియందున్న ప్రజలు భయంపడునటులఁ బండ్రెండు దినములు ఘోర మగు యుద్ధ మొనర్చిరి.

చ. పలపల వేగ నిచ్చలును • బౌఁజులు దీర్చి యతండు నాతఁడున్
వెలువడి వచ్చి యిక్షుమతి • వేణిక యేపిరిగాఁగ వీఁగుచున్
దలపడుచుం బెనంగఁగఁ గృ • తధ్వజనందను సైనికావళీ
హళహళికిం జెడ న్విపతిగె • నా ర్తి మితధ్వజనందనుం డనిన్. 16

టీ. అతండున్=ఆఖాండిక్యుఁడును, అతఁడున్=ఆకేశిధ్వజుఁడును, నిచ్చలును=నిత్యమును, పలపలవేగ=తెల్లవాఱఁగా, పౌఁజులుదీర్చి=బారులునీర్చికొని, వెలువడి=రణమునకువెల్లి వచ్చి, ఇక్షుమతివేణిక=ఇక్షుమతీనది, ఏపిరిగాఁగన్=ఎల్లగాఁగను, వీఁగుచున్=విక్రమించుచును, తలపడుచున్=తనులు పడుచును, పెనంగఁగన్=పోరఁగా, కృత...కిన్=కృతధ్వజనందను=కేశిధ్వజునియొక్క, సైనిక=సేనాపతులయొక్క, ఆవళి=సమూహముయొక్క, హళహళికిన్=నాయిడికి, ఆర్తిన్=ఆపదచేత, మితధ్వజనందనుండు=ఖాండిక్యుఁడు, ఆనిన్=యుద్ధమంను, చెడన్విపతిగెన్=పాటిపోయెను.

తా. ప్రతిదినమును మంచుమ చెల్లవాఱఁగానే యిక్షుమతీనది నెల్లఁ జేసికొని పౌఁజులు దీర్చుకొని జగడముసేయుఁగాఁ గేశిధ్వజుని సేనాపతుల ధాటికి నిలువఁజాలక వెఱచి చెడవిటిగి ఖాండిక్యుండు యుద్ధమంచుఁ బరువిడెను.

క. చెడవిటిగి యడవిఁ బడి యెడ
నెడఁ గట్టులతుదలఁ గోవు • లిడి లోఁ గడకున్
దడుకుఁ బొడిపించి యాకుల
గుడిసెల వసియించె మంత్రి • గురుభటయుతుఁ డై. 17

టీ. చెడవిటిగి=పాటిపోయి, అడవిఁబడి=అరణ్యముఁ బ్రవేశించి, ఎడనెడన్=అక్కడక్కడను, గట్టులతుదలన్=కొండలమీఁదను, కోవులిడి=కోవరములునిచి, లోన్=లోపలను, కడకున్=తుదవెళ్లను, తడుకుఁబొడిపించి=కంపపాతించి, ఆకుల గుడిసెన్=పర్ణశాలలయందు, మంత్రి...డై=మంత్రిప్రధానులతోడను, గురు=గురువులతోడను, భట=బంట్లతోడను, యుతుఁడై=కూడినవాఁడై, వసియించెన్=ఉండెను.

తా. పరువిడి యరణ్యముసొచ్చి యక్కడక్కడనున్న కొండల కొసలయందుఁ గోవరాలుంచి లోపలఁ జుట్టును గంప నాటించి పర్ణశాలలయందు నాఖాండిక్యుఁడు మంత్రి పురోహిత భట సహితుండై వాసము సేయుచుండెను.

శా. ఆకేశిధ్వజుఁ డంత నా నృపుని రాజ్యం బెల్ల జేర న్బలం
బాకాంక్షింపక గెల్లు మృత్యువు నవిద్య న్బట్టకుండం దుదక్
జా కుండ న్వలె నంచు యోగనిరతిం ♦ జ్ఞానాశ్రయుం డై మఖా
నీకంబు ల్రచియించు చం దొకటికిం ♦ దీక్షించి తా నున్నచోన్.18

టీ. అంతఁ=పిమ్మట, ఆకేశిధ్వజుఁడు, ఆనృపునిరాజ్యంబెల్లఁ = ఖాండిక్యుని రాజ్యమంతయును, చేరఁ = రాఁగా, ఫలంబాకాంక్షింపక = యాగాదికర్మ ఫలంబులంగోరక, మృత్యువుఁ=సంసారరూపమృత్యువును, గెల్లుఁ=జయింతును; అవిద్యఁ=అజ్ఞానముచేత, పుట్టకుండఁ = మరలజనింపకుండ, తుదఁ = కడపట, చాకుండవ్వలెఁ=చావకుండవలెననుచును, యోగనిరతిఁ=యోగాసక్తిచేత, జ్ఞానాశ్రయుండై=జ్ఞానమునాశ్రయించినవాఁడై, మఖానీకంబు - మఖ=క్రతువులయొక్క, ఆనీకంబుఁ = సమూహమును, రచియించుచు = ఒనరించుచు, అందు = ఆక్రతువులయందు, ఒకటికిఁ=ఒకజన్నమునకు, దీక్షించి=దీక్షఁగైకొని, తాఁ=తాను, ఉన్నచోఁ=ఉండఁగా.

తా. పిమ్మట నా ఖాండిక్యుని రాజ్యమంతయుఁ దనస్వాధీనమై యుండఁగాఁ గర్మఫలంబుల నపేక్షింపక మృత్యువును గెలువవలెననియు, నజ్ఞానముచేత మరలఁ బుట్టక కడపటఁ జావులేకుండవలెననియు,నపేక్షించి యోగస్థితిచేతను జ్ఞానము నాశ్రయించి యసంఖ్యేయంబు లగుక్రతువులం జేయుచు నందొక క్రతువునకు దీక్షవహించి యున్న సమయంబున.

చ. పులు మఖశాలికానికట♦భూముల మేయుచు నేటివెంటఁ బె
ల్లలమెడునీఱుముం దరసి ♦ యామ్యపతాకన ఘర్మధేను వా
కెలవుల నాడు వాలభుజ♦గిం గని గోండ్రని యంగలార్చుచుఁ
గళగతఘంటమ్రోయ నుఱు♦కం బిడుగుం బలె దాఁకి యుద్ధతిఁ.

టీ. ఘర్మధేనువు=యాగధేనువు, మఖశాలికానికటభూములఁ=యజ్ఞశాలాసమీపభూములయందు, పులుఁ=కసవును, మేయుచుఁ, ఏటివెంటఁ = నదివెంబడి, పెల్ల...న్-పెల్లలమెడుఁ=మిగులదట్టమైన, ఈఱుముఁ=పొదరింటిని, సూ. 'సస్యాశ్వత్థధ్రోత్థ' యని తద్ధర్మార్థకవిశేషణమున కచ్చుపరమైనప్పుడు నకారాగమము రాఁగా నలమెడునీఱు మనియాయెను. తరసి = అనుకొని, యామ్య ... కనఁ -

యూమ్య=యమసంబంధియైన, పతాకన=ధ్వజపటమునఁగా, అకేలవులనాడు = అపార్శ్వమునందుఁ గదలుచున్న, వాలభుజగిక=పామువంటితోఁకను, కని=చూచి, గోండ్రినియంగలార్చుచుక=గోండ్రినిమిడుకుచును, గళగతఘంట - గళగత=మెడనున్న, ఘంట, మ్రోయుక=ధ్వనించుచుండఁగా, ఉఱుక=పరువెత్తఁగా, పిడుగుం బలెన్=ఆళనివలె, తాఁకి=స్పృశించి, ఉద్ధతిక=వడిచేతను.

తా. యాగధేనువు యజ్ఞశాలాసమీప ప్రదేశములందుఁ గసవు మేయుచు నేటివెంట దట్టమగు పొదరిటి నానుకొని యమ సంబంధియైన ధ్వజపట మనునటుల నాపార్శ్వమునం గదలుచున్న పామువంటి పులితోఁకను జూచి గోండ్రినియంగలార్చుచు మెడ నున్న ఘంట మ్రోయునటులఁ బరువిడినను వదలక పిడుగువలె వెంబడించి వడిచేత తాఁకెను.

ఉ. గబ్బు సమక్షీకం బయి మొగంబడువ న్దరుపర్ణము ల్పడక్
ద్రొబ్బుచుఁ గారొ్మగిళ్లరొదతోఁ బురణించెడు బొబ్బరింతగా
డ్పుబ్బి వినంజ్ఞగాఁగఁ జెవులూఁదిన వల్లవుఁ డుర్వీఁ గూలఁగా
బెబ్బులి గొంతుక్రో ల్గఱచి ♦ పెల్లున నూర్మెడఁ ద్రెళ్లఁదాటుచుక్.

టీ. గబ్బు=దుర్గంధము, సమక్షీకంబయి = ఈఁగెలతోఁగూడినదై, మొగంబడువక=ముఖమునఁ గొట్టుచుండఁగా, తరుపర్ణముల్పడక=చెట్లనున్న యాకులురాలునట్లుగా, ద్రొబ్బుచుక=త్రోయుచును, కారొ్మ...తోక-కారొ్మగిళ్లి=వర్షాకాలపు మేఘములయొక్క, రొదతోక=ధ్వనితోడను, పుర...గాడ్పు - పురణించెడుఁ=సమానమగునట్టి, బొబ్బరింత=బొప్పటయొక్క, గాడ్పు=గాలి, ఉబ్బి=ఉబ్బినవై, వినంజ్ఞగాఁగక=ఒడలెఱుఁగకుండునట్లుగాను, చెవులూఁదినక=కర్ణములఁ బ్రవేశింపఁగా, వల్లవుఁడు=గొల్ల, ఉర్విక=భూమియందు, కూలఁగాక=పడఁగా, బెబ్బులి=పెద్దపులి, గొంతుక్రోల్=గొంతుక్రోవి, కఱచి, పెల్లునక=అతిశయముచేత, మూర్మెడక=మూఁపుమెడతో, త్రెళ్లక=పడునట్లుగా, దాటుచుక=లంఘించుచును.

తా. ఈఁగెలతోఁ గూడిన దుర్గంధము ముఖమునకుఁ గొట్టుచుండఁ జెట్లయందున్నయాకులు రాలునటుల నూఁకుచును మేఘధ్వనివంటి రొదచేత నిండియున్న బొప్పవలని గాలి యుబ్బి స్మృతి దప్పినట్లుగాఁ జెవ్రలూఁదినఁ బసులకాపరియైన గొల్లవాఁడు నేలఁ బడఁగాఁ బెద్దపులి ధేనువు మెడ గొంకికి మూఁపుమెడతోఁ బడునటుల దాఁటెను.

ఆ. తనువుఁ గొమ్ము గొరిజఁ ♦ గొనకుండ మలపుచుఁ
జప్పు డెసఁగఁ దోక ♦ నప్పళించి

శోణితంబుఁ గ్రోలుచునె నేర్పుమై ఘర్మ
గవిని గవికి నీడ్చు నవసరమున. 21

టీ. ఆవ్యాఘ్రిము, కొమ్మున్క=ఆగోవుయొక్క శృంగమును, గొరిజక=గొరిసెలను, కొనకుండక=తాకకుండ, తనువుక=దేహమును, మలఁపుచు=మరలించుచు, చప్పుడెసఁగక=ధ్వనించునటుల, తోఁకక=వాలమును, ఆప్పళించి=తాటించి, శోణితంబుక=రక్తమును, క్రోలుచుక=పానముసేయుచు, నేర్పుమైక=నేర్పుతోను, ఘర్మగవిక=యాగధేనువును, గవికిక=కొండగుహకు, ఈడ్చునవసరమునక=ఈడ్చుసమయమందు.

తా. ఆ పులి యాగోవుయొక్క కొమ్ములు గొరిసెలు తాకకుండ దానిశరీరము మరలిచి తన తోఁకను జాడించుచు రక్త పానము సేసి తన సామర్థ్యమునఁ గొండగవికి నీడ్చుచున్న సమయంబున.

చ. పొలమరు లందుఁగూఁతలిడ ♦ భూసురు లన్నది *వార్చివార్చి మ్రాఁ
కుల తుద లెక్కి చప్పటలు ♦ గొట్టి యదల్పఁగ సాహిణీలు మా
వులఁ బఱపంగ వైచి సెల♦వు ల్వెస నాకుచు బోయె వృక్షమం
డలికయి †తూలుచు స్ఫుటఘు♦టధ్వని సారె మలంగి చూచుచున్.

టీ. అందుక=అక్కడ, పొలమరులు=పొలముఁదిరుగువారు, కూఁతలిడక=కూఁతలుపెట్టఁగా, భూసురులు=బ్రాహ్మణులు, అన్నది=అనదియందు, వార్చివార్చి=సంధ్యవార్చి, మ్రాఁకులతుదలెక్కి = కొనమ్రాఁకులకెక్కి, చప్పటలుగొట్టి=చప్పట్లిగొట్టి, ఆదల్పఁగక=అదలింపఁగా, సాహిణీలు=రౌతులు, మావులఁబఱపంగక=గుఱ్ఱములనెక్కి తఱుమఁగా, వైచి=ఆధేనువునువిడిచి, సెలవులు నాకుచు, వెసక=గొబ్బున, వృక్షమండలికయి=చెట్లుమెండుగ నుండుచోటికి, తూలుచుక=తూఁగుచు, ఘుటఘుటధ్వనిక=ఘుటఘుటధ్వనిచేత, సారె=మాటిమాటికి, మలంగిచూచుచుక=మరలిచూచుచును.

తా. ఆ ప్రాంతములందుఁ బొలముఁ దిరుగువారలు సూచి కూఁతలిడఁగా విని బ్రాహ్మణు లానదియందు సంధ్యవార్చి చెట్లపైకెక్కి చప్పట్లు గొట్టి యదలించుచుండ నంతలో రౌతులు గుఱ్ఱములనెక్కివచ్చి తఱుమఁగా నా పెద్దపులి సెలవులనాకుచు శీఘ్రముగా మిగుల జెట్లు గలిగియున్న చోటికి ఘుటఘుటధ్వనిఁ జేయుచుఁబలుమాఱు వెనుకఁ దిరిగి చూచుచు వెళ్లెను.

క. చుఱుచుఱుకున నెత్తు రువెలి
కుఱుకుచు రొద సేయ నతితొఱయొడపిన యార్పుల్

---

* లోనవార్చి. † తేలుచు.

పఱవ మిడిగ్రుడ్లు వడఁ
గొఱ్ఱ్రాణముతోడఁ ఓ

టీ. చుఱుచుఱుకునక్, నెత్తుర=ర్
బయలువెడలుచు, రొదసేయక్=చప్పుడుసేయ
నసె, ఊర్పులు=నిట్టూర్పులు, పఱవక్=వెడలఁగ
కఁగక్=నణఁకుచుండఁగా, కొఱ్ఱ్రాణముతోడక్
ను=తేన్ను కొనుచున్న, అమ్మొదవుక్=ఆగోవును.

తా. సుగమము.

సీ. విన్నవించుటయు బుధ్విజులఁ బ్రాయశ్చిత్త,
మడిగె రా జడిగిన ♦ నడుగు మనిరి
వారు కనేరువుఁ ♦ దా రెఱుంగక పోయి,
యతఁడును శునకుని ♦ నడుగు మనియె
నతఁడు దాను నెఱుంగ ♦ నని పల్కఁ *నృప వినుఁ,
మా బుత్విజులపిండు ♦ నాకనేరు
వేను నెఱుంగ లే ♦ మిక నొక్కయేమెకా,
దిల మతి యెవ్వాఁడు ♦ నెఱుఁగఁ డెవ్వఁ

తే. డేని సప్తాంగములు నీకు ♦ నిచ్చి చెట్లు
వట్టి పెన్రాలతిప్పలు ♦ వట్టి తిరుగు
నట్టిఖాండిక్యుఁ డొక్కఁడ ♦ యరయ నెఱిఁగె
నేనెఱుఁగు వేఁడు మది కర్జు♦మేని యనిన. 24

టీ. విన్నవించుటయుక్=ధేనువుకథను రాజునకుఁ దెలుపఁగా, రాజు, బుత్విజులక్=బుత్విజులను, ప్రాయశ్చిత్తమడిగెక్, అడిగినక్=అడుగఁగా, వారు, తా రెఱుంగకపోయిక్=తా మెఱుంగక, కనేరువుక్=కనేరువను బుషిని, అడుగుమనిరి, అతఁడును=అకనేరువును, శునకునక్=శునకమహర్షిని, అడుగుమనియెక్, అతఁడు=అశునకుండు, తానుక్=తాను, ఎఱుంగనిక్=ఎఱుఁగను, అనిపల్కి=అట్లని చెప్పి, నృపా=ఓరాజా, వినుము=అలకింపుము, అబుత్విజులపిండును=బుత్విక్సమూహమును, అకనేరువును, ఏనుక్=నేనును, ఎఱుంగలేము=ఎఱుఁగఁజాలము, ఇకనొక్కయేమెకాదు=ఒకమేమమాత్రమె యెఱుంగనివారము కాము, ఇలక్=భూమియందు,

* కృప.

ాకొనఁడు, ఎవ్వఁడేని=ఎవ్వఁడైన,
ోక్ష శాస్త్రిబలదుర్గము లనియెడి స
ైన్యములంబట్టి, పెనాగ్నిలతిప్పలువట్టి=
చరించుచున్నవాఁడో, అట్టి ఖాండిక్యుఁడు,
ఁక=విచారింపఁగా, ఎటేఁగెనేని=ఎటింగియుం
డును, ఆది=అడుగుట, కర్జమేని=కర్తవ్యమాయె
నఁక=అనఁగాఁ.

యొక్క పృత్తాంతము రాజునకు విన్నవింప నతఁడు ఋత్వి
గ్వరణ దమకుఁ దెలియకుఁగానఁ గసేరు పనుఋషి నడుగుమ
ంకసేరువు శునకుని నడుగుమనియె, నాశునకు నడుగఁగా నతఁడు
ని పల్కఁ, ఋత్విజులకును గసేరువునకును నాకును దెలియదు
ము దెవ్వరికిని దెలియదు, తెలిసియున్నయెడ నెవ్వఁడు సప్తాంగముల
చిపాలై చెట్లు గుట్టలువట్టి తిరుగుచున్న వాఁడో యట్టి ఖాండిక్యునికిఁ దె
ండనచ్చును గాన ప్రాయశ్చిత్త మడుగుట యవశ్యకముగాఁ గర్తవ్య
ము నేని యతని నడుగవలయునని చెప్పెను.

చ. నరపతి పల్కఁ మౌని వర నారిపు నిష్కృతి వేఁడ బోయిన
న్ధర హతుఁ జేసెనేని సవనంపు ఫలం బొడఁగూడుఁ గా కమ
త్సరగతిఁ జెప్పెనేని మఖతంత్ర మతంత్రముఁ గాక పూర్ణ మౌ
నిరుదెఱఁగు న్మదీప్సితమె యోగెద నంచు రథాధిరూఢుఁ డై. 25

టీ. నరపతి=రాజు, పలికెఁ = అశునకునితోఁ ననియెను, మౌనివర = ముని
శ్రేష్ఠుఁడా, నారిపుఁ = నాశత్రువును, నిష్కృతిఁ = ప్రాయశ్చిత్తమును, వేఁడఁ
బోయినఁ = ఆడుగఁబోతనేని, ధరఁ=నేలపై, హతుఁజేసెనేని = చంపెనా, సవన
ఫలంబు=యజ్ఞఫలంబు, ఒడఁగూడుఁ=సిద్ధించును, కాక=అట్లుకాక, అమత్సరగతిఁ=
మత్సరపుమార్గము విడిచి, చెప్పెనేని=ప్రాయశ్చిత్తము వచించినయెడ, మఖతంత్రము=
యజ్ఞకృత్యము, అతంత్రము గాక=క్రమము తప్పక, పూర్ణమౌఁ = సెఱవేరును, ఇరు
దెఱఁగుఁ=రెండువిధములు, మదీప్సితమె=నాకుఁ గోరఁబడినవే, ఏగెదనంచుఁ=
పోయెదనని, రథాధిరూఢుఁడై=ఆరథము నెక్కినవాఁడై.

తా. ఆకేశిధ్వజుండను రాజు శునకునితో సోయిమునిశ్రేష్ఠుఁడా ! నాయొక్క
శత్రువును ప్రాయశ్చిత్త మడుగఁబోయిన సమయంబున నేలపైఁ జంపెనేని యజ్ఞ
మధ్యంబున శరీరము విడుచుటచేత యజ్ఞఫలము చేకూరును. లేక మాత్సర్యము వదలి

ప్రాయశ్చిత్తము నెప్పేనే యజ్ఞాన్మ
ర్థంబులు నా మనోరథంబు లగుటచేతఁ.

క. హరిణాజినో త్తరీయుఁడు
నిరాయుధుఁడు నగుచు నతని ♦ నెఱ
జోర *గొట్టికాండ్రు డెక్కుమూ
బరికించి యెఱింగి కలయఁ♦బడి కూఁత లిడి

టీ. హరి...డు - హరిణాజిన=జింకచర్మము, ఉత్తరీ
రవాఁడును, నిరాయుధుఁడును=ఆయుధము లేనివాఁడును, ఱ
నెలవగు=ఆఖాండిక్యుని స్థానమైన, అడవిక్=అరణ్యమును, చొ
గాక, గొట్టికాండ్రు=అచ్చటనున్న వేగువాండ్రు, డెక్కుమూ బ
మును జూచి, ఎఱింగి=కేశిధ్వజుండని తెలిసి, కలయఁబడి = కూడి, కు
కూఁతలు పెట్టఁగా.

తా. జింకచర్మము నుత్తరీయంబుగా ధరించి నిరాయుధుండై యా ఖాం
డికు నివాసస్థానమగు నడవిఁ జొచ్చి పోఁగా నచ్చటనుండు వేగువాండ్రు డెక్కుము
లఁ జూచి కేశిధ్వజరాజని యూహించి కలసి కూఁతలువేయ సాగిరి.

క. వలస బెదర నృపతి ♦ కలఁగక ప్రజ వగ
లార్వఁ బనిచి కనమ♦లందు నిలున
వేఱు వేఱ యేర్చి♦ విలుమందిఁ బనిచి తాఁ
దడుకు పెండె మలుక ♦ వొడమ వెడలి. 27

టీ. వలసబెదరక=వలసవచ్చియున్న జనము భయపడఁగా, నృపతి=ఖాండి
క్యుఁడు, కలఁగక=చలింపక, ప్రజవగలు = జనులచింతలు, ఆర్వక=మాన్పుటకు,
పనిచి=కొందఱఁబంపి, కనములందు నిలుచక = గండ్లుకొచుటకు, విలుమందిక=
విలుకొండ్రను, వేఱువేఱయేర్చి=ఏర్పఱిచి, పనిచి=పంపి, తాక=తాను, ఆలుక=
కోపము, పొడమక=అంకురింపఁగా, తడుకుపెండెము=తెట్టువాకిటితేలుపు, వెడలి=
వెల్లివచ్చి.

తా. వలస వచ్చియున్న ప్రజలు బెదరఁగా నాఖాండిక్యుఁడు చలింపక ప్రజల
కోడు మాన్పుటకుఁ గొందఱ నియమించి గండ్లు గాచుటకు విలుకొండ్ర నేర్పఱిచి
పంపి తాను గోపముక్తుండై తడికపెండెము వెడలి వచ్చెను.

---

* గోట్టె.

• బొడముట రుష ము

• దొడుగుచుఁ బలికెఁ. 28

నదిశకునవెచ్చెడి, రిపుఁ = శత్రుఁడైనకేశిధ్వజుని,
ఱుఁబుచ్చుమఁ = వహించుము, సిరిఁగొనుట = రాజ్య
ొడముట=మగలవచ్చుట, రుష=రోషము గలుగుటయను
డగ్నులచేతను, వెచ్చనుఁ=వేఁడిగలిగి, విష్యు...న్ - విష్యు
ఁ=కదలుచున్నట్టి, చాపజ్యఁ = వింటియల్లెయును, తూపుఁ
ాణముదొడుగుచు, పలికెఁ=నచించెను.

న దిక్కునకు వచ్చుచున్న కేశిధ్వజుని భాండిక్యుండు మాపులచేతనే
రాజ్యముఁ దీసికొనుటయు మగలవచ్చుటయు రోషము గలుగుటయు
ఁ విధంబు లైన యగ్ని చేతఁ వేఁడిమిని బొంది మెఱుపులఁ జపలమైనట్లే
వల్లెయంచు బాణముఁ దొడుగుచుఁ బలికెను.

• ధన ధాన్య ద్విర దాశ్వ గోధనసమే•తం బెల్ల సా మ్రాజ్యముఁ
గొనియుం జాలక తాటకేయ ఫల భుఁక్కూటాకృతిం జింకతో
లున నాచ్ఛన్నుఁడ వై ప్రశాంతుగతిమా•లోఁజొచ్చిప్రాణంబులుఁ
గొన నేతెంచితె దుర్మతీ కెడపెద • న్గూర్చిరంపుభల్లంబునన్. 29

టీ. ధన...బు-ధనము, ధాన్యము, ద్విరద=ఏనుంగులు, ఆశ్వములు, గోధన=
గోవులనెడి ద్రవ్యములతో, సమేతంబు=కూడిన, ఎల్లసామ్రాజ్యముం గొనియుఁ=
సామ్రాజ్యమంతయుఁ గైకొనియును, చాలక=తృప్తిపొందక, తాట...తిన్-తాట
కేయ=తాటకాపుత్త్రుఁడైన, ఫలభుక్=మాంసభక్షకుఁడైన మారీచునియొక్క, కు
టాకృతిఁ=కపటాకారముతో, ని. 'మాయానిశ్చల యంత్రేషు కైతవానృతరాశిషు
ఆయోగుడే శైలశృఙ్గే సీరాగ్రేకూటమస్త్రియా ' మ్మని యమరము. జింకతోలున
=కృష్ణాజినముచేత, ఆచ్ఛన్నుఁడవైఁ=కప్పఁబడినవాఁడవై, ప్రశాంతుగతిఁ=శాంత
నింబలె, మాలోఁ=మాలోపల, చొచ్చి=ప్రవేశించి, ప్రాణంబులుఁ గొనఁ=
ప్రాణములనుం దీసికొనుటకు, ఏతెంచితె=వచ్చితివా, దుర్మతీ=దురితబుద్ధీ, గ్ర
రంపుభల్లంబునఁ=ఘోరమైనయమ్ముచేత, కెడపెదఁ=పడవేసెదను.

తా. ధనధాన్యాది సకల సామ్రాజ్య సమృద్ధంబగు రాజ్యముం గైకొనియు
దృప్తి లేక మాయావేషము ధరియించిన మారీచునిం బలె జింకతోలుఁ గప్పుకొ

---

* జూచుటయు మఱీఁ.

పెచ్చి మాలోఁ జొచ్చి మదీయ ప్రాణంబుల వారింప నచ్చితివా గుర్వుర్వీ నిన్ను బెడి దపు బాణమునఁ బడ వేసెద నని ఖాండిక్యుండు పలికెను.

మహాప్రస్థర.

అనినం జేయెత్తి యోహోయలుగక వినుఁ కానాతతాయిన్బ్రహ్మాదం బున వైకల్యంబు యాగంబునకుఁ బొడమ నేభూసురశ్రేణి వేడఁ నిను నావేదించి పంపెన్నృప యతఁడెఱుఁగుఁనిష్కృతిన్వేఁడు పో పొ మ్మని కోప మ్మెనరోపఁమ్మెన విడువు మెఁల్లిన మే లింక నన్నఁ.30

టీ. అనినఁ=ఇట్లనఁగా, కేశిధ్వజుండు, చేయెత్తి=హస్తముఁ బైకెత్తి,ఓహో, అలుగక=కోపింపక, వినుము=ఆకర్ణింపుము. అతతాయిఁ=వధోద్యతుఁడను, (వధార్హుం డనియుఁ జెప్పవచ్చును), కాఁ=కాను, శ్లో.'అగ్నిదోగరదశ్చైవ శస్త్రపాణి ర్ధనాపహః, క్షేత్రదారాపహర్తాచ షడేతే హ్యాతతాయినః, అతతాయి వమాయాం తం హన్యాదేవా విచారయన్' అని మనుస్మృతి, ప్రమాదంబునఁ=మాంద్యముచేత, యాగంబునకుఁ=యజ్ఞమునకు, వైకల్యంబు=వికలత్వము, పొడమఁ=పుట్టఁగా, ఏఁ=నేను, భూసురశ్రేణిఁ=విప్రసంఘమును, వేడన్=ప్రాయశ్చిత్తమడుగఁగా, నృప=రాజా, అతఁడు=ఖాండిక్యుఁడు, ఎఱుఁగునన్=తెలిసినవాఁడు, నిష్కృతిన్=ప్రాయశ్చిత్తమును, వేఁడుము=అడుగుము, పో పొమ్మని, నినుఁ=నిన్ను, ఆవేదించి=నిరూపించి, పంపెన్=పైనము సేసెను. ని. 'పత్నీరోప ఇషుర్ద్వయోఃఁ' అని యమ గము. విడువుము, ఎల్లినన్=ఏవిధంబైనను, ఇంకన్=ఇకమీఁదను, మేలు=క్షేమము, అన్నఁ=అనఁగా.

తా. ఖాండిక్యుండు చంపెద ననఁగా విని కేశిధ్వజుండు చేయెత్తి యోహో కోపింపకుము. మఱి 'హన్యాదేవా విచారయన్' అను మను పచనప్రకారము విచా రింపకయే వధించుటకు నే నాతతాయిని గాను. బుద్ధిమాంద్యమువలన జన్ముమునకు వైక ల్యమొదవఁగా, విప్రసంఘమును ప్రాయశ్చిత్తము వేఁడ నందులకు, నోయి రాజా! యాఖాండిక్యునకుం దక్క నెవ్వరికిం దెలియకు గాన, నతని వేఁడుము పొమ్మని నిన్నావేదించి పనిచిరి గాన నచ్చితిని. రోషమునఁ బదలి ప్రాయశ్చిత్తము సెప్పినను లేక బాణమును విడిచి వధించినను, నిక్కముం దేవిధం బైనను క్షేమంబే యని పలికెను.

వ. అనిన నతండు తరుషండంబు సొచ్చి మంత్రి పురోహిత ప్రభృతి సుహృజ్జనంబులకుఁ దద్వృత్తాంతం బంతయుఁ జెప్ప మంతనంబునకుం బొచ్చిన మంత్రు లిట్లనిరి. 31

టీ. అనినఁ = ఆకేశిధ్వజుండిట్లని చెప్పఁగా, అతండు = ఆఖాండిక్యుఁడు, తరుషండంబుసొచ్చి=చెట్లగుంపులోపలికిఁబోయి, మంత్రి పురోహిత ప్రభృతి సుహృ

జనంబులకుఁ = ప్రధానులు పురోహితులు మొదలగు నాప్తజనంబులకును, తద్వృత్తాంతంబు సెప్పి = ఆకేశిధ్వజుని యొక్కవృత్తినిఁజెప్పి, మంతనంబులకుఁ = ఆలోచించుటకు, చొచ్చినఁ = ప్రవేశింపఁగా, మంత్రులు=ప్రధానులు, ఇట్లనిరి.

తా. సుగమము.

క. పాలు గల వాఁడు మన కొక
జాలి యిడక తానె తారఁ బోసాకు వచ్చెఁ
వేళ యిదె లెమ్ము నృప కృప
చాలు న్గారాకు మేపి ♦ చంపకు ప్రజలఁ. 32

టీ. పాలుగలవాఁడు=దాయాదుఁడయినవాఁడు, మనకొక జాలియిడక=మనకొక వ్యధపెట్టకయె, తా నె, తారసానకు వచ్చెఁ=తలపడుట కేతెంచెను, 'విక్రీతాక్వచిచ్చలోపో మో ర్ధీర్ఘుశ్చాత్ర ఆదిమస్యభవే' త్తను సూత్రముచేత ములోపమును బూర్వవర్ణ దీర్ఘంబునుం గలిగె. వేళయిదె=సమయమిదె, నృప = రాజా, కృప చాలును=దయ చేసినదిచాలును, ప్రజలను=మీప్రజలను, కారాకు మేపి=ముదికూరదినిపించి, చంపకుము=వధింపకుము, లెమ్ము.

తా. మంత్రులు దాయాదుఁ డైనవాఁడు మన కొకక్రమ నియ్యక తానే తారసమునకువచ్చెఁగాన నిదె సమయము; రాజా! శత్రువు విషయమయి మీదయ చాలును, మీసేనకులగు ప్రజలను ముదికూర దినిపించి చంపకుము, శిక్షించుమగయుద్ధమునకు లెమ్ము.

ఉ. అంటలు గట్టి * చేలకును ♦ నాండ్రును బిడ్డలుఁ గూరఁగోయఁబోఁ
గంటకము ల్పదాగ్రముల ♦ †గాడఁగ దూసిననొప్పిఁ గూయిడఁ
గంటికి నిద్ర గాన కొదుఁగంబడి వేఁగెద మిందు నొక్కమా
కంటయ కాదు నీవు వడుఁనట్టియవస్థ వచింప శక్యమే. 33

టీ. ఆండ్రిను=భార్యలును, 'నిత్యం దారాదేశ్చ స్యా ల్లో ర్లులయో రుకా చ తత్ర స్థ' ఆను సూత్రముచేత నాండ్రు, బిడ్డలు, అంటలుగట్టి=సంపులుగట్టుకొని, చేలకుఁ=చెలికలకు, కూరఁగోయఁబోఁ, కంటకముల్=ముండ్లు, పదాగ్రములఁ=కాళ్లకొనలయందు, కాఁడఁగఁ=నాటఁగా, దూసిననొప్పిఁ = విడఁదీసిననొప్పిచేత, కూయిడఁ=కూతలువెట్టఁగన్, కంటికినిద్రగానక = కంటికినిద్రయెఱుంగక, ఒదుఁగంబడి=ఒదిగి, వేఁగెదము = వేగుచున్నారము, ఒక్కమాకంటయకాదు = మాకుమాత్రమనుటేకాదు, ఇందుఁ = ఇక్కడ, నీవువడునట్టియవస్థ = నీవుపడుకష్టము, వచింపఁ శక్యమే=చెప్పఁదరమా.

---

* చెలెక్కలకు. † గాడ నొదర్చిన.

తా. ఆండు బిడ్డలును పాలములయంతఁ గూరలు గోయం బోవుతఱిఁ గాళ్లు ముండ్లునాటినం దీయఁగానే నొప్పిచేతఁ గూఁతలిడఁ గంటికి నిద్ర దొట్టక యిచ్చట నొదిగికొని వేగుచున్నార మిట్టి శ్రమ మాకు మాత్రమె కాదు నీవు పడునట్టి యవస్థ యుం చెప్పఁదరము గా కున్నది గదా.

తే. స్వామ్యమాత్మసుహృత్కోశ*జనపదబల
దుర్గములు స్వామి గలిగినఁ ♦ దొలుతఁ గలవు
అంగి సుఖియైన నంగంబు ♦ లటకు మునుపె
చాల సుఖు లౌట మనకు ♦ దృష్టంబు గాదె. 34

టీ. స్వామ్య...లు-స్వామి=ప్రభుత్వము, ఆమాత్య=మంత్రులు, సుహృత్=ఆప్తులు, కోశ=భండారము, జనపద=దేశము, బల=చతురంగబలము, దుర్గములు=కోటలు, ఇవి, స్వామి=ప్రభువు, కలిగినక్=కలిగినట్లూయేనేని, తొలుతఁగలవు=ఆమాత్యాదులుండఁగలరు, అంగి=శరీరి, సుఖియైనక్=సుఖముగలవాఁడాయేనేని, అంగంబులు=కరచరణాదులు, అటకుమునుపె=అంతకుముందఱనే, చాలసుఖులౌట=మిగుల సుఖముగలవౌట, మనకు దృష్టంబుగాదె=మనకు దృష్టాంతముగావా.

తా స్వామ్యమాత్యాది సప్తాంగములు రాజు గలిగెనేని యటకు మున్నె యమాత్యాదులుం గలరు. శరీరి సుఖియైన యెడఁ గరచరణాద్యవయవములు మున్నె సుఖంబులం బడసి యుండుట మనకు దృష్టాంతముగా నుండలేదా యని నుడివిరి.

క. అతనిపనిఁ దీర్ప రాజ్య
ద్వితయము నినుఁ జేరు నెట్టి♦వెఱవున నైనన్
క్షితిపుల కరిజయము ధనో
న్నతియుఁ బ్రజా*నీతిరక్షణము ధర్మంబుల్. 35

టీ. అతనిపనిఁదీర్పక్ = ఆకేశిధ్వజునిం జంపింతివేనిని, రాజ్యద్వితయము = మీయుభయుల రాజ్యములు, నినుక్=నిన్ను, చేరుక్ = పొందును. ఎట్టివెఱవునన్నైనన్=ఏయుపాయము చేతనైనను, అరిజయము=శత్రుసంహారము, ధనోన్నతియు=ధనమార్జించుటయు, ప్రజానీతిరక్షణము=ప్రజలయొక్క నీతి చెల్లించుటయు, ఇవి, క్షితిపులకుక్=రాజులకు, ధర్మంబుల్=ధర్మములు.

తా. ఆ కేశిధ్వజుని నిధియించి వేని మీ యిరువురి రాజ్యములు నిన్నుఁ జేరును. ఎట్టి నేర్పుచేతఁ గాని శత్రుసంహారము సేయుటయు ధన మార్జించుటయుఁ బ్రజలను నీతిప్రకారముగఁ బాలించుటయు నివి క్షత్రియ ధర్మంబులు.

---

* సదయ.

క. అన్యాయంబున దుస్సహ
మన్యుం డగుప్రబలరిపుని ♦ మడియించిన ధ
ర్మన్యక్కృతి కగు నిష్కృతి
సన్యాయంబుగఁ బ్రజాళి ♦ సంరక్షింపన్. 36

టీ. దుస్సహమన్యుండగు = సహింపరాని యాగ్రహముగలవాఁడైన, ప్రబలరిపునిక్ = బలసంతుఁడైన శత్రువును, అన్యాయంబునక్ = అనీతిచేత, మడి...కిక్ - మడియించిన = మడియించుటవలని, ధర్మన్యక్కృతికిక్ = ధర్మతిరస్కారమునకు, ప్రజాళిక్ = ప్రజలసంఘమును, సన్యాయంబుగక్ = న్యాయయుక్తముగా, సంరక్షింపక్ = పరిపాలింపఁగా, నిష్కృతి = అదె ప్రాయశ్చిత్తము, అగున్.

తా. మిగుల గోపయుక్తుఁడైన శత్రువు నన్యాయముగ వధియించిన పక్షమున ధర్మతిరస్కారమగు నంద్రులకు న్యాయముగా దయతోఁ బ్రజాపాలన మొనరించిన యొడ నదియె ప్రాయశ్చిత్తమగుఁ గాక; నిరాయుధుఁడై వచ్చిన పగవానిం జంపిన యొడఁ బ్రాయశ్చిత్తి మొనరింప వచ్చునని చెప్పిరి.

క. తనరాష్ట్రిము చెడ వచ్చిన
ననిమిషపతి విప్రుఁ డనక ♦ యాచార్యుఁ ద్రిశీ
ర్షునిఁ దునుమఁడె విడువుము దయ
నిను నమ్మిన ప్రజలు నవయ ♦ నీ దయ యేలా. 37

టీ. తనరాష్ట్రిము=తనరాజ్యము, చెడవచ్చినక్=హానిఁజెందరాఁగా, అనిమిషపతి=దేవేంద్రుండు, విప్రుఁడనక=బ్రాహ్మణుఁడనక, ఆచార్యుక్ = గురువైనట్టి, త్రిశీర్షుక్=విశ్వరూపుని, తునుమఁడె = వధింపఁడా, దయక్ = శత్రునిమీఁది కృపను, విడువుము=ఎడలుము, నినునమ్మినప్రజలు, నవయక్=కష్టపడఁగా, నీదయ=నీకృప, ఏలా=ఏటికి.

తా. దేవేంద్రుండు తనరాజ్యమునకుఁ గీడొనరించుచున్న యాచార్యుండగు విశ్వరూపుని బ్రాహ్మణుం డని విచారింపకయే వధింపలేదా. శత్రునిమీఁది నున్న కృప విడువుము. నిన్ను నమ్మియుండు ప్రజలు కష్టపడుచుండఁగా నీదయవలన నేమి ప్రయోజనం మని పలికిరి

క. శిష్టు నిను నింతఁ జేసిన
దుష్టాత్ముని బిలుకు మార్చి ♦ దురితము పిదపన్
నష్టంబుగ భూవల్లభ
యిష్టాపూర్తములు సేసి ♦ యెసఁగఁగ రాదే. 38

టీ. భూనల్లభ=రాజా! శిష్టుక = శిష్టుఁడవైనట్టి, నినుక = నిన్ను, ఇంతఁజేసిన, దుష్టాత్మునిక=దురాత్ముని, పిలుకుమార్చి=చంపి, పిదపక=పిమ్మట, దురితము=పాపము, నష్టంబుగక=నశించునటుల, ఇష్టాపూర్తములు సేసి=క్రతువులు వాపీకూపాది నిర్మాణములు సేసి, ని. 'ఆథ క్రతుకర్మేష్టం పూర్తంఖాతాదికర్మ' యని యమగము. ఎసఁగఁగరాదే=ఒప్పరాదే.

తా. పూజ్యుండవైన నిన్ను వ్యథపెట్టిన దుష్టుండను శత్రునిం జంపి పిదపఁ బాపములు పోవుటకుఁ గాఁ క్రతువులు వాపి కూపాది ధర్మములు సేయఁ గూడదా యని వచించి రనుట.

తే. ఇంక రెన్నాళ్లు సూచి నీ♦వంకఁ దెగువ
గలుగ కుండినఁ బ్రజ లూళ్లు ♦ దలఁచి పోవ
మౌని వగుట యె యొండె వి♦హీనసంధి
సతనిఁ గను టొండె గా కొండు♦మతము గలదె. 39

టీ. ఇంకక=ఇఁకను, రెన్నాళ్లునూచి = రెండుదినములు నూచి, నీవంకక=నీయంగు, తెగునక=తెంపు, కలుగకుండినక = లేకయుండెనేని, ప్రజలు = జనులు, ఊళ్లుదలఁచిపోవక=తమతమయూళ్లు స్మరించి లేచిపోయినయెడల, మౌనివగుటయె=మునివగుటకాని, విహీనసంధిక = హీనమగుసంధిచేత, ఆతనిఁగనుటొండె = ఆకేశిధ్వజునిఁ జేరుటగాని, ఈరండువిధములు దక్క, ఒండుమతము = గౌరవమైన మతియొక మార్గము, కలదె=కలదా, లేదనుట.

తా. రాజా! ఇఁకమీఁద రెండు దినములు సూచి జనులు నీయంగుఁ దెగువ పుట్టకుండెనేని వారి వారి యూళ్లు తలంచుకొని వెళ్లెదరు. పిదప నీవు మునివృత్తి నాశ్రయింపవలెను; లేకి యతనితో హీన సంధియైనను జేయనలయు. ఈరెండు విధములు దక్క గౌరవంబైన మతియొకమార్గము లేదనిరి.

క. జనవర తపమునకుం జొ
చ్చినఁ గన్నులు మూసికొంటె ♦ సెల వింతియకా
క నిది ధ్యానకు బ్రహ్మం
బెనయునె పరిభవము శల్య ♦ మెదలో మెఱుమక. 40

టీ. జనవర = రాజా! తపమునకుక = తపస్సునకు, చొచ్చినక = ప్రవేశించినను, కన్నులు మూసికొంటె = కన్నులు మూసికొనుటయె, సెలవింతియకాక = ఇంతేప్రయోజనముగాని, నిదిధ్యానకు=ధ్యానమునకు, బ్రహ్మంబు=పరబ్రహ్మము,

ఎనయుఁనె=సందర్భించునా, పరిభవముశల్యము = తిరస్కారమనియెడియలుఁగు, ఎద లోఁక=హృదయమున, మెఱమఱఁక=మెఱమఱచుండఁగా.

తా. ఓ రాజా! తపం బొనర్చుట కేతెంచినను గన్నులు మూసికొనుచేఁ ప్రయోజనముగాని తిరస్కార మనియెడి యలుగు హృదయమందు మెఱమఱచుండఁగా బ్రహ్మానుసంధాన మనుకూలింపదు.

క. అవమతిఁ బితృఘ్నులగు భూ
ధవుల వెదకి పిల్లపిల్ల తరము దునిమి భా
ర్గవుఁడు ముని యయ్యె మఱి వై
భవము వలదు శాంతి కైనఁ బగ దెగ కగునే. 41

టీ. అవమతిఁ=అవమానముచేత, పితృఘ్నులగు=తండ్రినిఁ జంపినట్టి, భూధవులఁ=రాజులను, వెదకి, పిల్లపిల్లతరము, తునిమి=చంపి, భార్గవుఁడు= పరశురాముఁడు, మునియయ్యెఁ=జడదారియయ్యెను, మఱి=మఱియును, వైభవము=ప్రభుత్వము, వలదు=ఆక్కఱలేదు, శాంతికైనఁ=ఉపశాంతికైనను, పగ దెగక=పగఁదీర్చికొనక, ఆగునే=సిద్ధించునా, సిద్ధింపదనుట

తా. పరశురాముం డవమానముచేతఁ దనతండ్రినిఁ జంపిన రాజులను వెదకి పిల్లపిల్లతరము చంపి పిమ్మట మాని యయ్యెను కాన నటునెఱఁ బ్రభుత్వము వలదు, పోనీ, శాంతికైనను బగఁ దీర్చుకయె సిద్ధింప దని పల్కఁడి.

తే. పగయు వగయును లేక యే పాటి గన్న
నలరు సామాన్య సంసారి యగుట మేలు
మదిఁ దగిలె నేని శాంతిచే మఱినఁ దగదు
రాజ్యభూమికఁ దాల్చిన రాజునకును. 42

టీ. పగయు=ద్వేషము, వగయును=విచారమును, లేక, ఏపాటికన్నఁ=ఏమాత్రము గలిగినను, ఆలరు...రి - ఆలరు=సంతసించునట్టి, సామాన్య సంసారి అగుటమేలు=పరిపాటి సంసారి యగుటయే మేలు, రాజ్యభూమిక-రాజ్య=ప్రభుత్వమునెడి, భూమికఁ=వేషమును, తాల్చినరాజునకును - తాల్చిన=ధరియించిన, రాజునకును=భూపాలునకు, మదిఁ=బుద్ధిని, తగిలెనేని=శత్రుకృత తిరస్కార మంటినట్టాయెనా, శాంతిచేఁ=శమముచేత, మఱినఁదగదు=మఱినఁ దగదు.

తా. ఒకనితో ద్వేషమును జీతయును లేక యేపాటి కలిగినను సంతసించునట్టి పరిపాటి సంసారి యగుట యుత్తమము. రాజ్యమను భూమికను ధరియించిన

గాజునకు శత్రుకృత తిరస్కారము మదిం దగిలెనేని శాంతచిత్తుఁడై సమాధిమైనుండ నుపక్రమము.

క. పులి మల డిగి యూళ్లకు న
తులరుజ రా జనము మాన్పుఁగోఁ బనిచి గవిఁ
*నెలకొన సురియలు గొని చని
పోలియునో యూరఁ గుయి రేఁగి ♦ పొడుచునో చెపుమా. 43

టీ. పులి=వ్యాఘ్రిము, (ఈనినపుడు) అతులరుజఁ=కన్నులకలఁకచేత, మల డిగి=పర్వతముడిగి, ఊళ్లకుఁ=గ్రామములకు, రాఁ=రాఁగా, జనము=ప్రజ, మాన్పుఁగోఁబనిచి=భయపడే మాన్పుకొననిచ్చి, గవిఁ=గుహయందు, నెలకొనఁ=స్పష్టమైయున్న దానిమీఁద, సురియలుగొని=ఆయుధములుపట్టి, చని=పోయి, పోలియునో=దానిచేతఁజచ్చునో, లేక, ఊరఁ=కన్నుల నొప్పితో వచ్చినప్పుడు గ్రామమందున్నవారందఱు, కుయి రేఁగి=గుంపులయి కూఁతలు పెట్టుచు, పొడుచునో, చెపుమా=వచింపుమా.

తా. పులి యీనినప్పుడు కన్నులకలఁకతోఁ గొండఁ దిగి గ్రామములకు రాఁగా నందఱు పోగై కూఁత లిడుచు నచ్చి యపాయము నొందిన పులినిఁ జంపుదురో, లేక దాని నేత్రవ్యాధిని దయచేసి మాన్పుకొన నిచ్చి, దానికి నెలవగు గవియందు స్వస్థముగా నుండు తఱి జన మాయుధములం బట్టి పోయి యా పులినేఁ జచ్చునో వచింపుము.

క. ఈవేళ బలియు నతనిం
బో విడిచితి పొమ్ము వాఁడు ♦ పోయిన రాజ్యం
బేవిధిఁ గ్రమ్మఱు నావెర
వీవెర వని వ్రేలు మడచి ♦ యేర్పడఁ జెపుమా. 44

టీ. ఈవేళఁ=ఈసమయమున, బలియునతనిఁ=బలవంతుఁడగు నా కేశిధ్వజుని, పోవిడిచిపొమ్ము=పోవునట్లుగ విడిచిపెట్టితివి పో, వాఁడుపోయినఁ, రాజ్యంబు=సామ్రాజ్యము, ఏవిధిఁగ్రమ్మఱుఁ=ఏప్రకారము మరలవచ్చును, ఆవెరవు=సామ్రాజ్యమువచ్చెడి యాయుపాయము, ఈవెరవని=ఈయుపాయమని, వ్రేలుమడచి=అంగుళిమునించి, ఏర్పడఁన్=తెలియునటుల, చెపుమా=వచింపుమా.

తా. ఈసమయమందు మిగుల బలవంతుఁడగు కేశిధ్వజుని విడిచి పెట్టితివి పో వాఁడు పోయిన పిమ్మట సామ్రాజ్య మేవిధంబున మరల వచ్చునో యా యుపాయంబిది యని వ్రేలు మడచి చెప్పుము.

---

* నెలవుకొని సురియ గొని.

తే. అలసతఁ బరున్న మనుజుండు • కలియుగంబు
ద్వాపరం బెన్నఁ గూర్చున్న • వాఁడు త్రేత
యుత్థితుఁడు యాయి మఱి కృత • యుగ మటన్న
నముచిదమనోక్తి ఋగ్బ్రహ్మణమున వినవె. 45

టీ. అలసతక్=ఆయాసపడుటచేతను, పరున్న మనుజుండు = పండినవరుఁడు, కలియుగంబు=కలియుగము వంటివాఁడు, కూర్చున్న వాఁడు, ఎన్నక్ = విచారింపఁగా, ద్వాపరంబు = ద్వాపరమునంటివాఁడు, ఉత్థితుండు = లేచినవాఁడు, త్రేత=త్రేతాయుగమువంటివాఁడు, మఱి=మఱియును, యాయి=సంచరించువాఁడు, కృత యుగము=కృతయుగమువంటివాఁడు, అటన్నక్=అట్లనునట్టి, నముచిదమనోక్తిక్=ఇంద్రుని వాక్యమును, ఋగ్బ్రహ్మణమునక్ = ఋగ్వేదమందలి బ్రాహ్మణమందు, వినవే=విన్న వాఁడవుకావా. (అనఁగా నిరుద్యోగుఁడుగా నున్న వాఁడు పరమ నికృష్టుఁ డనుట.)

క. ఛిద్రప్రహారి రాష్ట్రో
పద్రవ పరిహారి యాప్త • భాషణ రుచి వే
ళోద్రిక్తుఁ డన్యవేళా
నుద్రిక్తుఁ డనల్పకాల • మూర్వి భరించున్. 46

టీ. ఛిద్రప్రహారి - ఛిద్ర=తన రాజ్యమందుఁ బుట్టిన దోషంబులను, ప్రహారి=పోఁగొట్టువాఁడును (శత్రువున కేదేని యిక్కట్టు వచ్చినప్పుడు సమయించువాఁడును), రాష్ట్రోపద్రవపరిహారి=రాజ్యమునకు శత్రువులనలన యుపద్రవమును బోఁగొట్టువాఁడును, ఆప్త=ఇష్టులయినవారియొక్క, భాషణ=వాక్యములయందు, రుచి=ప్రీతిగలవాఁడును, వేళా=శత్రువును వధింపఁదగిన సమయముదొరకినప్పుడు, ఉద్రిక్తుఁడు=త్వరపడినవాఁడు, అన్యవేళక్=సమయము కానియప్పుడు, అనుద్రిక్తుఁడు=త్వరపడక యుండువాఁడును, అనల్పకాలము=బహుకాలము, ఊర్విక్ = భూమిని, భరించుక్=పరిపాలించును.

తా. తనరాజ్యమునఁ బుట్టిన దోషములను వెంటనే పోఁగొట్టుచుఁ దనరాజ్యమునకు శత్రువుల వలని యుపద్రవము లంటకుండఁ జేయుచు శత్రుభంజనావసరము సిద్ధించినపు డాప్తుల ప్రీతి వాక్యముల విని ప్రయత్నపడుచును నాసమయములయందుఁ ద్వరపడక నిమ్మళించుచు నిత్తెఱంగునఁ బరిపాలించురాజు బహుకాలము పుడమిఁ బాలించును.

వ. లే లె మ్మనుటయుఁ బ్రధానులకు భూనాథుం డిట్లనియె. 47

క. మీ నొడివినయది కార్యం
బౌ నిప్పని నేయ రాజ్య మంతయు మనకున్
వానికిఁ బరలోకము జిత
మౌ నొక్కటి యిందు వాసు లరయఁగ వలయున్. 48

టీ. మీనొడివినయది=మీరన్నవాక్యము, కార్యంబౌన్=కర్తవ్యమవును, ఇప్పనినేయన్=ఈకార్యము సేయఁగా, రాజ్యమంతయున్ = ఎల్లరాజ్యము, మనకున్, వానికిన్=ఆకేశిధ్వజునకు, పరలోకము=స్వర్గము, జితమౌన్ = గెలువఁబడినదౌను. (అనఁగాఁ గలుగుననుట). ఒక్కటి=ఒక్కసారిగా, ఇందున్=ఈరెంటియందు, వాసులు=ఎక్కువతక్కువలు, అరయఁగవలయున్=విచారింపవలయును.

తా. మీరన్నది చేయఁదగినది యౌను. ఈలాగునఁ జేయఁగా మనకు నెల్ల రాజ్యంబును వానికిఁ బరలోకమును సిద్ధించుచున్నది యయిన నొకసారిగా నీ రెంటి యొక్క తారతమ్యము విచారింప వలయు ననిచెప్పెను.

క. పర*లోకసుఖము శాశ్వత
మరయ మహీరాజ్యసౌఖ్య మల్పానేహఁ
పరిభోగ్యం బిందుల కై
దురితము గావించి తొలఁగుఁదునె పరమునకున్. 49

టీ. పరలోకసుఖము=పరలోకానందము, అరయన్=విచారింపఁగా, శాశ్వతము=నిత్యము, మహీరాజ్యసౌఖ్యము=భూపాలనమువలనిసుఖము, అల్పానేహపరిభోగ్యంబు=స్వల్పకాల మనుభవింపఁదగినది. ని. 'కాలోదిష్టోఽప్య నేహాపి' యని యమరము. ఇందులకై=ఈయల్పసుఖమునకై, దురితము=పాపము, గావించి=చేసి, పరమునకున్=పరలోకసుఖమునకు, తొలఁగుదునె=దూరమగుదునా.

తా. విచారింపఁగాఁ బరలోకానందము నిత్యమును, రాజ్యానంద మనిత్యమును గాన నల్పకాలానుభవయోగ్యం బైన రాజ్యమునకై పాప మొనర్చి పరలోకమునకు దూరీభూతుఁడను కానొల్ల ననియె.

క. బద్ధాంజలిపుటు దీనున్
† శుద్ధతఁ దనమఱుఁగుసారఁగఁ గూల్చుట కడు కీ
డుద్ధతి పరలోకార్జన
బుద్ధికి నను కర్ణవాక్యములు దలఁప రొకో. 50

* లోకము శాశ్వతసుఖ. † శుద్ధుఁడై శరణు చొరఁగ.

టీ. బద్ధాంజలిపుటున్=ముకుళితహస్తుఁడయినట్టి, దీనున్ = దైన్యమొందినవానిని, తనమఱుఁగుసొరఁగన్=తన్నుశరణుఁజొచ్చినపుడు, క్రుద్ధతన్=కోపయుక్తుఁడై, ఊర్ధ్వతిన్=గర్వముచేత, కూల్చుట = వధియించుట, పరలోకార్జనబుద్ధికిన్=పరలోకము సంపాదించెద ననుమనంబు గలవానికి, కడుకీడు=మిక్కిలిపాపము, అను=అనునట్టి, కణ్వవాక్యములు=కణ్వమహర్షి వాక్యములు, తలఁపరొకో = విచారింపరా.

తా. బద్ధాంజలి యయి దీనత్వము వహించి శరణుఁ జొచ్చినవానిఁ బరలోక బుద్ధిగల పురుషుఁడు కోపయుక్తుఁడై గర్వముచేత వధియించెనేని యతనికి మహాపాతకం బని కణ్వమహర్షి సెప్పినవాక్యములు విచారింపరు కాఁబోలును.

ఆ. అనుచు వెడలి వచ్చి ♦ యారాజు నడిగి త
ద్ధర్మనైచికీవధక్రమంబు
దెలిసి తగిన నిష్కృతి వచింప నాతండు
* మగుడఁ గ్రతువు సాంగముగ నొనర్చి. 51

టీ. అనుచున్=ఇట్లనుచు, వెడలివచ్చి=పెండ్లెముబయలువెళ్ళివచ్చి, ఆరాజున్=ఆకేశిధ్వజుని, అడిగి, ధర్మనైచికీవధక్రమంబు = యజ్ఞధేనువధ ప్రకారమును, ని. 'ఉత్తమాగోఘ్నైచికీ' యని యమరము. తెలిసి=ఎఱింగి, తగిననిష్కృతిన్=సరియైన ప్రాయశ్చిత్తమును, వచింపన్=చెప్పఁగా, ఆతండు=ఆకేశిధ్వజుండు, మగుడన్ = మరలివచ్చి, క్రతువు=యజ్ఞము, సాంగముగన్=సంపూర్ణముగా, ఒనర్చి=చేసి.

తా. ఖాండిక్యుండు మంత్రులతో నాలోచించి యిట్లనుచుఁ బెండ్లెము వెడలి వచ్చి కేశిధ్వజునివలన యజ్ఞధేను వధక్రమం బెఱింగి తగిన ప్రాయశ్చిత్తము విచారించి చెప్పఁగా నా కేశిధ్వజుండు మరల యజ్ఞశాలకు వచ్చి క్రతువును సాంగోపాంగముగ నొనర్చెను.

ఆ. అవభృథాప్లుతో త్తమాంగుఁ డై ఋత్విక్స
దస్యగణముఁ బూజఁ ♦ దనిపి పిదప
సూత మగధ వంది ♦ వైతాళికప్రభృ
త్యర్థికోటి కభిమ♦తార్థ మొసఁగి. 52

టీ. అవ...డై-అవభృథ=అవభృథమనుయజ్ఞదీక్షాంతస్నానముచేతను, ఆప్లుత=చక్కఁగాఁదడపఁబడిన, ఉత్తమాంగుఁడై=శిరముగలవాఁడై, ఋత్వి...న్-ఋత్విక్=ఋత్విజులయొక్కఁయు, సదస్య=సభ్యులయొక్కయు, గణమున్=సమూహమును, పూజన్=దక్షిణాంతపూజచేత, తనిపి=తృప్తినొందించి, పిదపన్=పిమ్మట, సూత...

* మగుడి.

కిన్-సూత, మగధ, వంది, వైతాళికప్రభృతి=వీరలుమొదలగు, అర్థికోటికిన్=యాచకసమూహమునకు, అభిమతార్థము=కోరినవస్తువులను, ఒసఁగి=ఇచ్చి.

తా. కేశిధ్వజుండు యాగము ముగియఁగా నవభృథస్నానుఁడై ఋత్విజులకుఁ బూజనీయులగు సభ్యులకును దక్షిణాంతపూజ లొనర్చి తృప్తి నొందించి సూత మాగధాది యాచక సమాజమునకుఁ గోరిన వస్తువుల నెల్ల నిచ్చెను.

తే. మతియుఁ గోరినవారి యభీక్షలు తీర్చి
యును మనఃపూర్తి చాల కొయ్యనఁ దలంచి
యకట గురుదక్షిణ యొసంగ నయితి నంచు
మగుడఁ జని శంక నతఁడు సంభ్రమపడంగ. 53

టీ. మతియుక్ = ఇదియునుంగాక, కోరినవారి యభీక్షలు దీర్చియును = కోరినవారికోర్కులన్నియు నిచ్చియును, మనఃపూర్తిచాలక=మనస్సునకుఁ దనివితీరక, ఒయ్యనక్ = మెల్లగా, తలంచి=తలఁచుకొని, అకట, గురుదక్షిణయొసంగనైతిని = గురుదక్షిణయియ్యనైతిని, అంచుక్, మగుడక్=మరలను, చని=పోయి, అతఁడు = ఆఖాండిక్యుఁడు, శంకిన్ = అనుమానముచేతను, సంభ్రమపడంగన్ =తొట్రుపడఁగా.

తా. మతియు నాకేశిధ్వజుండు గోరిన వారి మనోరథముల నెల్లఁ బూరించియును మనస్తృప్తిలేక యాలోచించి గురుదక్షిణ యియ్యనయితినని మెల్లగఁ దలంచికొని యాఖాండిక్యుఁ డున్న నెలవుఁ గూర్చి వెళ్ళి యాఖాండిక్యుఁడు తొట్రుపడఁగా.

క. వారించి నీకు నెయ్యది
కోరిక యే తెంచినాఁడ నుర్వీదక్షిణ యీ
భూరమణ వేఁడు మనుటయు
నారాజన్యుండు మతియు నాప్తులతోడన్. 54

టీ. వారించి=నీకుశంకవలనదని తొట్రుపాటుమాన్పి, గురుదక్షిణయీన్ = గురుదక్షిణ యిచ్చుటకొఱకు, ఏతెంచినాఁడన్=వచ్చినాఁడను, భూరమణ=ఓరాజా, నీకున్=నీకు, ఎయ్యది కోరిక=ఏమేమియపేక్షితంబు, వేఁడుము=అడుగుము, అనుటయున్=అనఁగా, ఆరాజన్యుండు=ఆఖాండిక్యుఁడు, మతియున్ = మగుడన్, ఆప్తులతోడన్=ఇష్టులతోడ.

క. గురుదక్షిణ యిచ్చుట కీ
నరపరుఁ డే తెంచె మీరు నా కనుశక్తిన్

పరికించి పదింబదిగా
నరయుఁడు మది నెద్ది మేలు ♦ ప్రార్థించుటకున్. 55

టీ. గురుదక్షిణయిచ్చుటకున్, ఈనరవరుఁడు = కేశిధ్వజుండు, ఏతెంచెఁ = వచ్చెను, మీరు=మీరలు, నాకున్, అనురక్తులు = అప్తులు, ప్రార్థించుటకున్ = అడుగుటకు, ఎద్దిమేలు = ఏదియుత్తమంబు, నుదిన్ = మనస్సున, పరికించి = వెదకి, పదింబదిగా, ఆరయుఁడు=విచారింపుఁడు.

తా. గురుదక్షిణ యిచ్చుట కై కేశిధ్వజుండు వచ్చి యున్నాఁడు. మీరలు నాకాప్తులు కాన నెయ్యది యుత్తమం బపేక్షించుటకు దానిం బరికించి మనంబునఁ బదింబదిగా విచారింపుఁడీ యని పలికెను.

ఉ. నావుఁడు వార లమ్మనుజ♦నాథున కిట్లని రుబ్బి నేఁడుగా
దైవము గల్గె వేగ గురు♦దక్షిణగాఁ జతురర్ణ వీవృతో
ర్వీవలయం బశేషమును ♦ వేఁడుము భూవర మమ్ము నందఱిన్
బ్రోవుము బాంధవా ప్తజన♦పోషణకంటెను ధర్మ మున్నదే. 56

టీ. నావుఁడు=అట్లనఁగా, వారలు, అమ్మనుజనాథునకున్=అఖాండిక్ష్వునకు, ఇట్లనిరి = ఈవిధముగా నొడివిరి, ఉబ్బి=పొంగి, నేఁడుగా = నేఁడుగదా, దైవము కల్గెన్=అదృష్టము కలిగెను, వేగన్ = గొబ్బున, చతు...బు - చతురర్ణవీవృత= నాలుగు సముద్రములచేతఁ జుట్టఁబడియున్న, ఉర్వీవలయంబు = భూమండలము, అశేషము=సమస్తము, గురుదక్షిణగాన్, వేఁడుము=ప్రార్థింపుము, భూవర=రాజా, మమ్మునందఱిన్, ప్రోవుము = రక్షింపుము, బాంధవాప్త జనపోషణకంటెను = బంధు మిత్రపర్గ రక్షణకంటె, ధర్మము=పుణ్యము, ఉన్నదె=ఉన్నదా, లేదనుట.

తా. అట్లనఁగా వారలు హర్షముచేత నుబ్బి నేఁడుగదా యదృష్టము గలిగెను, నాలుగు సముద్రముల మధ్యంబున నున్న యశేష భూమండలమును దక్షిణగాఁ గోరి మమ్ముం గాపాడుము, బంధు మిత్ర జన రక్షణ కంటెను వేఱే ధర్మము లేదని ఖాండిక్యునితో విన్నవించిరి.

ఉ. ఎన్నఁడు లావు గూడు మన ♦ కెన్నఁడగు న్దతి యయ్యె నేని పో
రెన్నిక యూనె పోరిన జ♦యింపఁ నశక్యము నీదుభాగ్యసం
పన్నతఁ జేరెఁ గార్య మిటు ♦ బంధు సుహృత్తతి కొక్కకీడు రా
కున్నటులుండఁగానె సిరు ♦ లూరక చావక నోవ కబ్బునే. 57

టీ ఎన్నఁడు=ఎప్పుడు, లావుగూడు = బలిమిగల్గును, మనకున్, ఎన్నఁడు=ఎప్పుడు, తతి=సమయము, అగున్ = కొను, అయ్యెనేని = సుముయము సిద్ధించినను,

పోరు=యుద్ధము, ఎన్నికయౌనె=శ్రేష్ఠమగునా, శ్రేష్ఠము కాదనుట, పోరిన=యుద్ధమొనరించినను, జయింపన్=గెలుచుటకు, ఆశక్యము=శక్యముగాను, నీము=నీయొక్క, భాగ్యసంపన్నతకు=భాగ్యాతిశయముచేతను, కార్యము=ప్రయోజనము, ఇటు=ఈవిధంబుగ, చేరకు=ఒనగూడెను, బంధుసుహృత్తతికిన్=బంధుమిత్రివర్గమునకు, కీడు=చెఱుపు, రాక=కలుగక, ఉన్నటులుండగానె, సిరులు=సంపదలు, చావక=మరణము నొందక, నోవక=నొప్పింబడక, ఊరక, అబ్బునె=సిద్ధించునా, సిద్ధింపవనుట.

తా. ఎప్పుడు బలిమి గలుగు నెన్నాడు సమయమగునొ సమయము కల్గినను జగడము శ్రేష్ఠము గాదు కదా. అయినను జగడ మొనర్చితిమిపో జయింప నశక్యంబు, నీయదృష్టమువలన నిట్టి ఘనకార్య మొనగూడెను, బంధుమిత్రివర్గముల కపాయము సంభవింపకయే సంపదలు సిద్ధింప వనిరి.

చ. అనవుఁడు నల్ల నవ్వి మనుఁజాధిపుఁ డిట్లను మీర లర్థసా
ధనపరతంత్రకోవిదులు ♦ దక్కఁ మహాసుఖదాయి మోక్షమా
ర్గనయవిచారకోవిదులు ♦ గా రతిచంచలరాజ్యలక్ష్మి యే
మని చని వేఁడు వాఁడఁ బర♦మార్థము వేఁడక యమ్మహామతిన్. 58

టీ. అనవుఁడున్=వారిట్లనఁగా, అల్ల నవ్వి=మెల్ల గా నవ్వి, మనుజాధిపుఁడు=భూండిక్యుండు, ఇట్లనున్=ఈప్రకార మనియెను, మీరలు=మీరు, అర్థసాధన పరతంత్రకోవిదులు దక్కన్=అర్థసాధక తంత్రవేత్తలుగాని, మహాసుఖదాయి=అఖండానందము నిచ్చునట్టి, మోక్షమార్గ నయవిచారకోవిదులు=మోక్షమార్గ విచారపులు, కారు, అతిచంచల=మిగుల నస్థిరంబైన, రాజ్యలక్ష్మి=రాజ్యసంపదను, ఏమని=ఏమి పదార్థమని, పరమార్థము వేఁడక=పరమపురుషార్థము గోరక, అమ్మహామతిన్=ఆజ్ఞానిష్ఠుండగు కేశిధ్వజుని, చని=వెళ్ళి, వేఁడువాఁడన్=ప్రార్థింతును.

తా. వార లిట్లపేక్షింప మనుజాధిపుఁడగు భూండిక్యుండువిని నవ్వి మీరలర్థసాధక తంత్రవేత్తలుగాని పరమ పురుషార్థసాధక తంత్రవేత్తలుగా రమ్మహాజ్ఞానియైన కేశిధ్వజుని యొద్దకుఁ బోయి మోక్షసాధక మార్గముం గోరికి యస్థిరంబగు రాజ్యసంపద నెట్లు వేడుదు నని పలికెను.

క. నిమివంశోత్పన్నుల మఁట
మముబోఁటుల కకట రాజ్య♦మా లక్ష్యము వాఁ
డమలిన యోగాశ్రయుఁ డు
త్తమయోగము గొనుట యుఱవొ ♦ ధరఁ గొను టుఱవో. 59

టీ. నిమి=నిమిచక్రవర్తియొక్క, వంశ=కులమందు, ఉత్పన్నులమఁట=పుట్టిన వారమఁట, ఆకట = అయ్యో, మముబోఁటులకున్ = మావంటివారికి, రాజ్యమాలత్న్యము=రాజ్యము విషయమా, వాఁడు=ఆకేశిధ్వజుండు, అమ...డు - ఆమలిన = శుద్ధమైన, యోగ=యోగమునకు, ఆశ్రయుఁడు=స్థానమైనవాఁడు, ఆతనివలన, ఉత్తమయోగమునఁగొనుట, ఊఱవో=ఉచితమో, ధరన్=భూమిని, కొనుట=గ్రహించుట, ఊఱవో=యుక్తమో.

తా. అయ్యో! నిమిచక్రనర్తివంశంబునఁ బుట్టిన మావంటి వారలకు రాజ్యమొక విషయమా? వాఁడు ఉత్తమయోగి గాన వానినిలన నపవర్గప్రదం బగు నుత్తమ యోగంబుఁ గొనుట యుత్తమంబో, లేక, భూమిని గొనుట యుత్తమంబో యని పచించె ననుట.

సీ. విడుఁడని *వీడు వెల్వడి వచ్చి ఖాండిక్యుఁ,
డారాజుఁ గనుఁగొని ◆ గారవమున
గురునిష్క్రియంబు నిక్కువముగా నొనఁగెదే,
యని పల్కి యిత్తుఁ దథ్యముగ నన్న
నవనీతలేంద్ర నీ ◆ వధ్యాత్మరతుఁడవు,
దక్షిణ గురున కీ ◆ దలఁచి తేని
సకలభవక్లేశ◆సంక్షయం బెయ్యది,
యవ్విద్య బోధింపు ◆ మనిన నవ్వి
తే. యహహా నిష్కించకాస్మదీ◆యాధిరాజ్య
మడుగ నొల్లక యిది యేటి ◆ కడిగి తిపుడు
క్షత్త్రియుల † కెల్ల రాజ్యంబు◆కంటె మతి ప్రి
యంబు గలదె యటన్న ని◆ట్లనియె నతఁడు. 60

టీ. విడుఁడని=ఈమాటలు యుక్తంబులుగావు విడువుఁడని, వీడు వెల్వడివచ్చి=పాశెమువిడిచివచ్చి, ఖాండిక్యుఁడు, ఆరాజున్=కేశిధ్వజుని, కనుఁగొని=చూచి, గారవమునన్=ప్రేమచేత, గురునిష్క్రియంబు = గురుదక్షిణ, నిక్కువముగాన్=నిజముగా, ఒసఁగెదేయని=ఇచ్చెదవాయని, పల్కి=పలికి, ఇత్తున్=ఇచ్చెదను, తథ్యముగన్=సత్యముగా, అన్నన్=అనఁగా, అవనీతలేంద్ర=రాజా, నీవు=ఈవు, ఆధ్యాత్మరతుఁడవు=బ్రహ్మవిద్యానిష్ఠుండవు, దక్షిణగురునకీదలఁచితేని=గురుదక్షిణ యీఁదలఁచితివా, సకలభవక్లేశసంక్షయం బెయ్యది = సాంసారికసర్వక్లేశనాశకం బేదో,

* గుడిసె. † కెందు.

ఆవిద్యక్=ఆట్టివిద్యను, బోధింపుము=తెలుపుము, అనినక్=అనఁగా, నవ్వి = హసించి, అహహా=ఆశ్చర్యము, నిష్కం...ము=నిష్కంటక=శత్రురహితమైన, అస్మదీయ=నాసంబంధియైనట్టి, అధిరాజ్యము=ప్రభుత్వమును, అడుగనొల్లక=వేఁడవలవక, ఇదియేటికడిగితిపుడు=ఈయుధ్యాత్మవిద్య నిపుడే యడిగితివి, క్షత్త్రియులకెల్లక్=రాజులకెల్లను, రాజ్యంబుకంటెక్=ప్రభుత్వమునకంటె, మఱిప్రియంబుగలదె=అతిశయమైనయిష్టముగలదా, అటన్నక్=అట్లనఁగా, అతఁడు=ఖాండిక్యుఁడు, ఇట్లనియె=ఈప్రకారమనియె.

తా. ఈ మీమాట లత్తమంబుగాపు విడువుండని యా ఖాండిక్యుండు పాశము వెడలివిచ్చి కేశధ్వజుం గని ప్రీతితో గురుదక్షిణ నిశ్చయముగ నీ దలఁచితివా యని పల్కి— సత్యముగా నిత్తునన్న నోరాజా నీ వధ్యాత్మ విద్యయందు దత్తుండవు. గాన సాంసారిక సర్వక్లేశ నాశకం బగునది యేదో యట్టి విద్యను బోధింపు మనఁగా నవ్వి యాశ్చర్యమొంది నిష్కంటకం బగునారాజ్యము నడుగ నొల్లక యీ యధ్యాత్మవిద్య నిపు డేల యడిగితివి, రాజుల కెల్ల బ్రభుత్వమునకంటె గొప్పకార్యముం గలదే యనఁగా నాఖాండిక్యుండు నెక్కుమాణ ప్రకారంబుగ నిట్లనియె.

మ. వినుకేశిధ్వజ ధాత్రి వేఁడమికి నాఁవేదించెద స్తోతువ
జ్ఞునకుం గాక వివేకి కేల జనియింపఁచుఁ లౌల్యమొందుఁ రణం
బునఁ బొడిఁ రిపుగెల్చువాఁడియుఁ బ్రజాపోషంబు ధర్మంబు రా
జున కౌనైన నశేక్తత్వద్విజితరాజ్యు న్న * న్నఘం బంటునే. 61

టీ. కేశిధ్వజ=కేశిధ్వజుఁడా, వినుము = ఆకర్ణింపుము, ధాత్రి వేఁడమికిఁ=భూమినిఁ బ్రార్థింపకయుండుటకు, హేతువు=బీజమును, అవేదించెదఁ=తెలిపెదను, ఎందుఁ=ఎందైనను, లౌల్యంబు=చాపల్యము, అజ్ఞునకుం గాక=అవివేకికేఁగాక, వివేకికిఁ=జ్ఞానికి, ఏలజనియింపఁచుఁ=ఎందులకుఁబుట్టును, రణంబునఁ=జగడమందు, పొడిఁ=ధర్మముచేత, రిపుఁ=శత్రువును, గెల్చువాఁడియుఁ=జయించునట్టి బంటుతనము, ప్రజాపోషంబు=ప్రజలరక్షించుట, రాజునకుఁ=ప్రభువునకు, ధర్మంబౌఁ=న్యాయమగును, ఐనన్=అట్లయినను, త్వద్విజితరాజ్యున్=త్వత్=నీచేత, విజిత=జయింపఁబడిన, రాజ్యున్=రాజ్యముగలయట్టియు, ఆశక్తున్=బలిమిలేనియట్టి, నన్ను=నను, అఘంబు=పాపము, అంటునె=స్పృశించునా, అంటదనుట.

తా. ఓయి కేశిధ్వజుఁడా! రాజ్యము వేఁడకుండుటకుఁ గారణముఁ దెలిపెద వినుము. ఏవస్తువంచయినను చాపల్య మజ్ఞునకుఁ గలుగు గాక జ్ఞానికి నేల జనియించును? యుద్ధమందు ధర్మముచేత శత్రువును గెల్చుటయుఁ బ్రజల రక్షించుటయును

---

* న్నిహం.

రాజులకు ధర్మంబొ నయినను నీచేత నపహరింపఁబడిన రాజ్యము గల్గి యశక్తుఁడన్నై యున్న నన్నఘంబులు స్పృశింపవని చెప్పెను.

సీ. నరనాథ యీరాజ్యపరిపాలనారాతి,
హననాదికృతరూప యగునవిద్య
యనధికారికి విసర్జనముఁ గావింపంగఁ,
గలుషంబు రా దధికారియైన
వాఁడు విసర్జింప వచ్చు వర్ణాచార,
లోపంబుచే నగు పాపలేప
మైన నేనిత్తుఁ గొమ్మనఁ గొను ధరణిభో,
గమునకుఁ గాక ధర్మమున కగునె

తే. కాన నత్తత్త్రియులకు భైతృంబు కీడు
మత్ప్రధానులు వేఁడు సామాజ్యమనెడు
పలుకు ధర్మచ్ఛలంపులోభం బయుక్త
మది యెఱిఁగి రాజ్య మడుగ నే నిచ్చయింప. 62

టీ. నరనాథ=కేశిధ్వజుఁడా, ఈరాజ్య...ప - ఈరాజ్యపరిపాలనము, ఆరాతి హనన=శత్రు సంహారము, ఆది= మొదలగువానిచేత, కృత=చేయంబడిన, రూపయగు= స్వరూపము గలదైన, అవిద్య=అజ్ఞానము, అనధికారికిన్=అధికారము లేనివానికి, విసర్జనముఁ గావింపఁగన్=విడిచిపెట్టఁగా, కలుషంబురాదు=పాపమొందదు, అధికారియైనవాఁడు, విసర్జింపన్=విడువఁగా, వర్ణాచారలోపంబుచేన్=క్షత్త్రియ వంశాచార లోపముచేతను, ఆగు...ము - ఆగు=ఐనట్టి, పాప=కిల్బిషముయొక్క, లేపము= పూత, నచ్చున్=కలుగును, (అనఁగాఁ బాపప్రాప్తియౌననుట), ఐనన్=ఐనను, ఏన్=నేను,ఇత్తున్=ఒసఁగెదను, కొమ్మనన్=గ్రహింపుమనఁగా, కొను=గ్రహించునట్టి, ధరణి=భూమి, భోగమునకుఁగాక=అనుభవించుటకేగాని, ధర్మమునకగునె=ధర్మమునకగునా, కానఁ = గనుక, క్షత్త్రియులకున్ = పుడమి యేండ్లకు, భైతృంబు = ఆడిగిపుచ్చుకొనుట, కీడు=పాపము, మత్ప్రధానులు=నామంత్రులు, వేఁడుసామాజ్యము=రాజ్యముకొనుము, అనెడు = అనియెడు, పలుకు=మాట, ధర్మ...బు-ధర్మచ్ఛలంపు-ధర్మమనువ్యాజముగల, లోభంబు=లోభగుణము, అయుక్తము=అయుక్తముగాను, ఆదియెఱిఁగి=ఆది తెలిసి, రాజ్యమడుగన్=ప్రభుత్వము వేడుటకు, ఇచ్చయింపన్=ఆపేక్షింపను.

తా. ఓయి కేశిధ్వజుఁడా ! యీరాజ్య పరిపాలన శత్రుసంహారము మొదలగువానిచేతఁ జేయఁబడిన రూపము గలయట్టి యవిద్య యనధికారి యగువాఁడు

గ్రహింపక విడిచెనేని పాతకము రా దధికారి యగువాఁడు విడిచెనేని తత్ప్రతియవం
శాచారలోప మగుటవలని పాపలేపంబౌ నైనను నే నిచ్చెదఁ బరిగ్రహింపు మనఁగా
గ్రహించినట్టి సామ్రాజ్యము భోగమునకేఁగాని ధర్మమునకుఁగాను కౌపున రాజులకు
యాచ్ఞావృత్తిచేతఁ బుచ్చుకొనుట మిగులఁ బాతకము నామంత్రులు రాజ్యమును
గోరు మన్నమాట ధర్మ వ్యాజముగల లోభగుణం బయుక్తమైనది యని తెలిసి నే
రాజ్యమడుగక బ్రహ్మవిద్య నడిగితి నని ఖాండిక్యుఁడు పలికెను.

తే. ఆసపడుదురే బుధులు * రాజ్యమున మమత
మానని జడాత్ముల ట్లహంమానపాన
మత్తులకెకాక యది యేల ? మాదృశులకు
ననిన హర్షించి మెచ్చి యజ్జనకుఁ డనియె. 63

టీ. బుధులు=పండితులు, మమతేమానని=మమకారము విసువనట్టి, జడాత్ము
లట్లు=మూఢాత్ములఁబలె, రాజ్యమునన్=రాజ్యమంను, ఆసపడుదురే=వాంఛింతురా,
అది=అవాంఛ, అహం...కార - అహంమాన=అహంకారమనియెడి, పాన=మధు
పానముచేతను, మత్తులకేకాక=మదించినవారికేకాని, మాదృశులకున్=మావంటివా
రికి, ఏల=ఎందుకు, అనినన్=అనఁగా, హర్షించి=సంతసించి, మెచ్చి=శ్లాఘించి, అజ్జ
నకుఁడు=ఆకేశిధ్వజుండు, అనియె=పలికెను.

తా. ప్రాజ్ఞులైనవారు మమకారము విడువని మూఢులవలె రాజ్యమపేక్షింప
రను వాంఛయహంమానపానమత్తులై యున్న వారలకే కాక మముఁబోటులకేల ?
అనఁగా నజ్జనకుండు హర్షించి స్తుతిఁజేసి యొకమాట నెప్పెను.

ఆ. ఏ నవిద్యవలన ♦ మృత్యువుఁ దరియింప
ననఘ రాజ్యమును మఖాదికములు
చేయు చున్నవాఁడ ♦ క్షీణింపఁ జేయుదుఁ
బుణ్యఫలము భోగభుక్తివలన. 64

టీ. అనఘ=పాపరహితుఁడా ! ఏన్=నేను, అవిద్యవలనన్=అజ్ఞానమువలన,
మృత్యువున్=సంసారమును, తరియింపన్=దాఁటుటకై, రాజ్యమును=ప్రభుత్వము
ను, మఖాదికములు=యజ్ఞాదిసత్కర్మఫలమును, భోగభుక్తివలనన్=భోగానుభవము
చేతను, క్షీణింపఁజేయుదున్=నష్టపఱుతును.

తా. పాపరహితుఁడవగు నోయి ఖాండిక్యుఁడా ! నే నజ్ఞానమువలన సంపా
రము దాఁటుటకు ప్రభుత్వమును, యాగాది సత్కర్మములుఁ జేయుచున్నాఁడను, భో
గానుభవమువలనఁ బుణ్యఫలంబుల క్షీణింపఁ జేయుదు నని పలిచెనెను.

---

* రాజ్యంపు మమత.

క. మన యీ నిమివంశము పా
వన మగుభాగ్యమున మనుజవర తత్త్వవివే
చనచింత నీకుఁ బొడమెను
విను మిఁక వినుపింతు నేను ♦ విద్యావిధమున్. 65

టీ. మనుజవర=రాజా! మన...ము-మన=మనయొక్క, ఈనిమివంశము=నిమిచక్రపవర్తివంశము, పావ...న్-పావనమగు=పవిత్రమగునట్టి, భాగ్యమునన్=పుణ్యముచేత, తత్త్వవివేచనచింత-తత్త్వ=తత్త్వమునొక్క, వివేచన = తెలిసికొనునట్టి, చింత=విచారము, నీకున్, పొడమెన్=పుట్టెను. ఏన్=నేను, విద్యావిధమున్=జ్ఞానమార్గమును, వినుపింతున్=తెలియఁ జెప్పెదను. ఇఁక, వినుము=అలకింపుము.

తా. మానవశ్రేష్ఠుఁడా! మన యీ నిమిచక్రపవర్తివంశము పరిశుద్ధమగునట్టి పుణ్య విశేషముచేత నీకుఁ దత్త్వవివేచనచింత గలిగెను గాన నిఁక నేను జ్ఞానమార్గముం దెలిపెద నాకర్ణింపు మనియెను.

ఆ. ఆత్మకాని మేన ♦ నాత్మబుద్ధియును న
స్వంబునందు మిగుల ♦ స త్త్వమతియు
నవనివర యవిద్య ♦ యను మహాతరువు ను
త్పత్తి కీద్వయంబు ♦ విత్తు మొదలు. 66

టీ. అవనివర=భూనాథుఁడవగు నోయి ఖాండిక్యుఁడా! ఆత్మగాని=జీవుఁడు గానట్టి, మేనన్=శరీరమందు, ఆత్మబుద్ధియును = జీవజ్ఞానమును, అస్వంబునందు=తనదిగాకుండునట్టి గృహాదులయందు, సత్త్వమతియు=తనది యను బుద్ధియు, ఈద్వయంబు=ఈరెండును, అవి...కిన్ - అవిద్యయను=అజ్ఞానమనియెడు, మహాతరువు=గొప్పవృక్షముయొక్క, ఉత్పత్తికిన్=జననమునకు, 'పస్త్యాఉతో ఽచినుష్వే' అను సూత్రముచేత నుమాగమము. మొదలు=ఆదియైనట్టి, విత్తు=బీజము.

తా ఓ ఖాండిక్యమహారాజా! తానుగాని దేహమందు తాననుజ్ఞానమును, తనదిగాక యుండెడి గృహాదులయందుఁ దనది యనెడి బుద్ధియు, నీరెండు నజ్ఞానమను మహావృక్షమునకు నాదియైన బీజంబు.

క. నరనాథ పాంచభౌతిక
శరీరమున దేహి మోహసాంద్రతమతమ
పరివృతుఁ డై యే నిది నా
పరికర మని యవధిలేని ♦ భ్రమపడి తిరుగున్. 67

టీ. నరనాథ=రాజా ! దేహి=జీవుండు, పాంచ...నన్-పాంచభౌతిక=పంచ భూతపరిణామంబై, శరీరమునన్=కాయమునందు, సాంద్ర...డై-సాంద్రతమ=మిగుల దట్టమైన, తమః=అవిద్యచేతను, పరివృతుఁడై=ఆవరింపఁబడినవాఁడై, ఏన్=నేను, ఇది, నాపరికరము=నాసొమ్ము, అని=నిశ్చయించికొని, అవధిలేని, భ్రమపడి=అజ్ఞానమునఁబడి, తిరుగున్=భ్రమణముఁ జేయుచుండును.

తా. ఓరాజా! పంచభూత పరిణామంబగు దేహమందు మిగుల బలసియున్న యజ్ఞానముచేత నావరింపఁబడినవాఁడు గాన జీవుఁడు నేననియు, నాపరికరంబు లనియును దరిలేని భ్రాంతిఁజెంది తిరుగుచుండును.

క. జలవసుధాంబరపవన
జ్వలనంబులకంటెఁ దా నఁజస్రంబు వెలిఁ
వెలుఁగొందునాత్మ యుండఁగఁ
గళేబరము నెవ్వఁ డాత్మఁగాఁ దలపోయున్. 68

టీ. జల...న్-జల=ఉదకము, వసుధా=భూమి, అంబర=ఆకాశము, పవన=వాయువు, జ్వలన=అగ్ని, ఈపంచభూతములకంటె, తాన్=తాను (అనఁగా నాత్మ యనుట), అజస్రంబు=నిరంతరమును, వెలిన్=కడను, వెలుఁగొందున్=ప్రకాశించు నట్టి, ఆత్మ=జీవుఁడు, ఉండఁగన్=ఉండఁగా, కళేబరమున్=దేహమును, ఎవ్వఁడు=ఎట్టివాఁడు, ఆత్మగాన్=తానుగా, తలపోయున్=నిశ్చయముఁ జేయును.

తా. పృథ్వ్యప్తేజోవాయ్వాకాశంబు లను పంచభూతములకంటెను దా నిరంతరము వెలపటఁ బ్రకాశించు చున్న జీవుం డై యుండియు శరీరము నెవ్వఁ డాత్మ యని తలంచును.

సీ. వపు రుపభోగ్యముల్ ♦ నృప గృహక్షేత్రాదు,
లవి బొంది వోఁగాక ♦ యాత్మవగునె
యట్లన పుత్త్రిపౌత్త్రాసీకమును నాత్మ,
గాని మోఁ బుట్టుటఁ ♦ గావు తనవి
గాన మృత్యువుఁగను ♦ కాయంబున జనించు,
పుత్త్రాదులెడ స్వత్వబుద్ధి దగదు
ఎపుడేని యాత్మ వేఱై యనునప్పుడే,
యడరు భోగంబు లీయాత్మకంట

తే. వట్లుగా కీయొడలె యాత్మ ♦ యన్న నంటు
మృద్గృహము నిల్చు నె ట్లల్కు ♦ మృజ్జలాది
నట్లు భౌతికభోగాశ ♦ నాది భౌతి
కాంగములు నిల్చు భోగ మిం ♦ దాత్మ కెద్ది. 69

టీ. నృప=రాజా, వపురుపభోగ్యములు = శరీరముచేత ననుభవింపఁదగినట్టి, గృహక్షేత్రాములు=ఇండ్లు భార్యమొదలైనవి, ని. 'క్షేత్రంపత్నీ శరీరయోః'అని యమరము. అవి=ఈచెప్పఁబడినవి, బొందివి=దేహసంబంధులైనవి, ఔఁగాక, ఆత్మవగునె= ఆత్మసంబంధులైనవి యగునా, అట్లన=ఆరీతిగానే, పుత్త్రి...ము-పుత్త్రిపౌత్త్రి = కొమారులు మనుమలు, వీరియొక్క, ఆసీకమును=సంఘమును, ఆత్మగాని=జీవుఁడు గాని, మైక=దేహమందు, పుట్టుటక=జనియించుటచేత, తనవిగావు=ఆత్మవిగావు, కానక=ఆట్లగుటచేత, మృత్యువుఁగను కొయంబునక=మృత్యువును బొందునట్టి శరీరమందు, జనించు = పుట్టుచున్న, పుత్త్రాదులెడక = కుమారులు మొదలగువారియందు, స్వత్వబుద్ధి=తనదనుజ్ఞానము, తగదు=కూడదు, ఎప్పుడేని = ఎప్పుడైనను, ఆత్మ=జీవాత్మ, వేఱే=భిన్నమే, అనుక=అనుకొనినచో, అప్పుడె, అడరు = వృద్ధియగుచున్న, భోగంబులు=స్త్రీక్ష్వేడనాదులు, ఆత్మకుక=తనకు, అంటవు=స్పృశింపవు, అట్లుగాక=అటుగాక, ఈయొడలె=ఈశరీరమె, ఆత్మ=నేను, అన్నక=అన్నట్టాయెనేని, అంటున=ముట్టును, మృద్గృహము=మృణ్మయనికేతనము, అల్కు=మృజ్జలాదిక = అలికి పూసినట్టి మన్ను నీళ్లు మొదలగువానిచేత, ఎట్లు = ఏప్రకారము, నిలుచుక=ఉండునో, అట్లు=ఆప్రకారముగ, భౌతిక=భూతసంబంధులైన, భోగ=సుఖము, ఆశన=అన్నము, అదిక = మొదలుగాఁ గలవానిచేత, భౌతికాంగములు నిల్చుక=పంచభూతాత్మక శరీరములు నిలుచును, ఇందు=దీనియందు, భోగము = సుఖము, ఆత్మకుక=జీవునకు, ఎద్ది=ఏది.

తా. ఓయిరాజా! దేహోప భోగ్యంబులైన, గృహక్షేత్రాదులు, శరీర సంబంధులుగాని యాత్మ సంబంధులుగావు. ఆత్తెఱంగుననే పుత్త్రిపౌత్త్రాది సమూహము దేహమందు జనియించుటచేత నాత్మవిగావు, గాన మరణము నొందునట్టి శరీరమున జనియించిన పుత్త్రాదులందు స్వత్వబుద్ధి కూడదనియు నెపుడేని యాత్మకు దేహము భిన్నంబని భేదజ్ఞానము గలుగుచున్నదో యపుడు భోగంబు లాత్మకంట వెటుగాక శరీరమె తానని తలంచినయెడ భోగంబు లంటుచున్నవి; మంటితోఁ గట్టఁబడియున్న గృహము మృజ్జలాదులచేతి నెట్లు నిలుచునో యత్తెఱంగున పంచభూతసంబంధులైన సుఖము, ఆశనము మొదలగువానిచేత భౌతికాంగములు నిలుచును, దీనియం దాత్మకు భోగమెక్కడిది.

మ. జనిసాహస్రబహుప్రయాణ మగు సంసారంపుద్రోవ న్సదా
చనుచుండు న్నున మోహఖేదమల మంసంసారి పాంథుండు వా
సనలం ధూళి ముసుంగుఁ గాఁగ నెపుడేఁ జ్ఞానంపుటుష్ణోదకం
బునఁ దత్తొళనసేయు వాని కపు డమ్మోహశ్రమంబు న్జనున్. 70

టీ. జని...ము - జనిసాహస్ర = జన్మసహస్రము లనియెడి, బహుప్రయాణ మగు = అనేక ప్రయాణములు గల, సంసా...ఏక్ - సంసారంపు = జననమరణాది రూపమైన సంసారమనియెడు, త్రోవక్ = మార్గమునందు, సంసా...డు - సంసారి = సంసారియను, పాంథుండు = పథికుఁడు, వాసనలక్ = ఆనాదికర్మ వాసనలనియెడు, ధూళి = పరాగము, ముసుంగు గాఁగక్ = కప్పుగాఁగా, ఘన...ము - ఘన = అతిశయమగు, మోహ = మోహమనియెడు, ఖేదము = క్లేశము, అలమక్ = చుట్టుకొనఁగా, సదాచనుచుండుక్ = ఎప్పటికిని దిరుగుచుండును, ఎపుడేఁక్ = ఏసమయమున, జ్ఞానంపు టుష్ణోదకంబునక్ = శాస్త్రజన్య జ్ఞానమనియెడి యుష్ణజలంబుచేత, తత్తొళనసేయుక్ = తత్ = ఆకర్మవాసన లనియెడు పరాగమును, తొళనసేయుక్ = కడుగుకొనునో, వానికి = సంసారియను పథికునికి, అపుడు = అక్షణమందు, అమ్మోహశ్రమంబుక్ = ఆమోహమను శ్రమమును, చనుక్ = నివర్తించును.

తా. జన్మసహస్రము లనియెడి యనేకప్రయాణములగల జనన మరణాది రూప మగు సంసార మను త్రోవయందు సంసారి యనుపథికుఁడు వాసనాదికర్మవాసన లనియెడి పరాగము నిప్పుకొనఁగా నతిశయం బగు మోహ మనుక్లేశము చుట్టుకొనఁగా నెడతెగక తిరుగుచుండును. ఎపుడు శాస్త్రజన్యజ్ఞానమను నుష్ణోదకముచేత సంసారియను తెరువరి యా కర్మవాసన లనియెడి పరాగమును గడుగుకొనుచున్నాఁడో యపుడ యమ్మోహమను శ్రమము నివర్తించును.

తే. అట్టి మోహశ్రమం బొంది నాశరీరి
స్వస్థుఁడై తా ననన్యాతిశయ మబాధ
మనఁగ విలసిల్లు నిర్వాణ మనుభవించు
ననఘ తొల్లియు నిర్వాణ మనియ కాన. 71

టీ. అనఘ = పాపరహితుఁడా' అట్టి...బు - అట్టి = అటువంటి, మోహశ్ర మంబు = అజ్ఞానమనియెడి యాయాసము, అంక్ = తీఱఁగా, ఆశరీరి = ఆజీవుఁడు, స్వ స్థుఁడై = తాను సుఖపడినవాఁడై, అనన్యాతిశయము = తనకంటె నతిశయము లేనట్టిది యయ్యు, అబాధము = గుణదోషరహితమైనది, అనఁగక్ = అనఁగా, విలసిల్లు = ఒప్పుచున్న, నిర్వాణము = మోక్షానందమును, అనుభవించుక్ = భోగించును, తొల్లియు = మునుపును, నిర్వాణమనియె కాన = మోక్షశ్రయుండే కాన, (అనఁగా జీవన్ముక్తుఁడయినట).

తా. పాపరహితుండవగు నోయిరాజా! యతండు లోలుత జీవన్ముక్తుఁడే కానఁ దాదృశంబగు నజ్ఞానమనియెడి యాయాసము దీఱఁగా జీవుండు సుఖియై సర్వోత్తమంబును దుఃఖరహితము నైనది యనునట్లుగఁ బ్రకాశించుచున్న యానంద మనుభవించును.

వ. వినుఁ జనేశ్వర జలం బస్పృష్టదహనం బయ్యుఁ దదీయ యోగం బునఁ గలశోదరంబున నునికిం దా నతిశీతలం బయ్యు నుడికి శబ్దో ద్రేకాది ధర్మంబులం బొందున ట్లాత్మయుం బ్రకృతి సంబంధంబున నహంమానాది దూషితుండై ప్రాకృతంబు లగు ధర్మంబులం బొందు వీని కత్యంత విలక్షణుండు నశ్వయుండు నాత్మయ ట్లగుట నింత యనర్థమూలం బగు నీయవిద్యాబీజంబు నీ కెటింగించితి నేవం విధంబు లగు సకల క్లేశంబులకు సంక్షయ కరంబు యోగంబు దక్క మఱియొం డుపాయము లే దనుటయుఁ బ్రీతుం డై ఖాండి క్యుండును మహోత్సా యిన్నిమివంశంబున విజ్ఞాత యోగశాస్త్రా ర్థుండ వీవు నాకు నయోగంబు సమస్తంబు విస్తరింప వలయు ననినఁ గేశిధ్వజుండు కృపాళుం డై మహీపాలా వినుఁ మెందేని సంస్థితుం డై ముని మఱి పునర్భవంబునకు రాక బ్రహ్మసాధర్మ్యం బుఁ బొందు నట్టియోగంబుఁ జెప్పెద సావధానుండ వై వినుమని యిట్లనియె. 72

టీ. వినుఁ=వినుము, జనేశ్వర = రాజా, జలము = నీరు, అస్పృష్ట దహనం బయ్యుఁ=అగ్ని నంటకయుండియు, తదీ...ఁ - తదీయ=ఆయగ్ని సంబంధియైన, యోగంబునఁ=సంపర్కముచేత, కలశోదరంబునఁ=ఘటోదరమునంగ, ఉన్ని ఁ= ఉండుటంజేసి, తా ఁ=ఉదకము, అతిశీతలంబయ్యుఁ=మిగులఁ జల్లనై యుండియు, ఉడికి=కాఁగి, శబ్దోద్రేకాది ధర్మంబులఁ = సలసలయను శబ్దము పొంగు మొద లైన గుణములను, పొందునట్లు=అశ్రయించినట్లు, ఆత్మయుఁ = జీవుఁడును, ప్రకృతి సంబంధంబునఁ = శరీరసంబంధముచేత, అహంమానాదిదూషితుండై = అహంకార మమకారాదులచేత మలినుండై, ప్రాకృతంబులగు ధర్మంబులంబొందుఁ = ప్రకృతి జన్యగుణంబుల నాశ్రయించునుగాని, వీనికి = ఈప్రకృతిధర్మములకు, అత్యంతవిలక్ష ణుండును = మిగుల వేఱైనవాఁడును, అశ్వయుండును - నాశము లేనివాఁడును, ఆత్మ=జీవుఁడు, అట్లగుటఁ = అట్లుగాన, ఇంత యనర్థమూలంబగు, ఈ అవిద్యా= ఈ అజ్ఞానమునొక్క, బీజంబు=కారణమును, ఎటిఁగించితిఁ=తెలిపితిని. శ్లో. 'అనా

త్మన్యాత్మబుద్ధిర్యా అన్వేస్వమితియామతిః, అవిద్యాతిరసంభూత బీజనేత ద్విధాస్థితమ్.' అని విష్ణుపురాణము. ఏనంవిధంబులగు=నుప్రకారమైన, సకలక్లేశములకు= సమస్త దుఃఖములకు, సంక్షయకరంబు = నాశముఁ జేయునది, యోగంబుదక్క = యోగము వినా, మఱియొం డుపాయము లేదనుటయు = మఱియొక సాధనంబు లేదనఁగా, ప్రీతుండై=సంతసించినవాఁడై, భూండిక్యుండును, మహాత్మా = మహామతి యగు నోయి కేశిధ్వజుఁడా, ఈనిమినంశంబునక్, విజ్ఞాత = తెలియఁబడిన, యోగ శాస్త్రార్థుండవు = యోగశాస్త్రార్థము గలవాఁడవు, నీవు, నాకున్ = నాకును, ఆయోగ్యంబు సమస్తంబు విస్తరింపనలయు ననినన్ = ఆయోగమంతయు విపులము గాఁ జెప్పవలయు ననఁగా, కేశిధ్వజుఁడు, కృపాళుండై=దయగలవాఁడై, మహీపాల=భూనాయకుఁడా, వినుము=ఆకర్ణింపుము. ఎందేని సంస్థితుండై=ఏయోగశాస్త్ర మందు నున్నవాఁడై, మునీ=సాధకుండు, మఱి=పిమ్మట, పునర్భవంబునకున్ రాక= పునర్జన్మమునకురాక, బ్రహ్మసాధర్మ్యంబు=బ్రహ్మత్వమును, పొందున్ =పొందునో, అట్టి యోగంబుఁజెప్పెద=అయోగము వచించెదను, సావధాన చిత్తుఁడవై=నిశ్చలమన స్కుఁడవై, వినుమని=ఆకర్ణింపుమని, ఇట్లనియె.

ఆ. ప్రాణికోటి కెల్ల ♦ బంధంబు మోక్షంబు
చేరుటకును మనసు ♦ కారణంబు
విషయసంగియైన ♦ వినుబంధకారి ని
ర్విషయ మైన ముక్తి ♦ విభవకారి. 73

టీ. ప్రాణికోటికెల్లన్=ఎల్లప్రాణులకు, బంధంబు=సంసార రూపబంధము, మోక్షంబు=తద్విమోచనము, చేరుటకును=ఈరెంఁటుపొందుటకు, మనసు=మనంబు, కారణంబు=హేతువు, విషయసంగియైన=స్రక్చందనవనితాదివిషయములయందుఁ దగి లెనేని, బంధకారి=బంధము గలుగఁజేయునది, నిర్విషయమైన=విషయములయందుఁ దగులకుండెనేని, ముక్తివిభవకారి=ముక్తివైభవముం జేయునది.

తా. సకల ప్రాణులయొక్క సంసారరూపబంధమునకును మోక్షమునకును మనంబే కారణ మనియు, నామనంబు స్రక్చందనాదివిషయములయందుఁ బ్రవేశించె నేని బంధంబును, విషయములయెడఁ దగలకుండెనేని యనన్యాతిశయం బగుమోక్షం బునుం గలుగఁ జేయును.

సీ. విజ్ఞానమునఁ జేసి ♦ విషయాది వలన నె,
మ్మన మాహరించి బ్రహ్మము బ్రకాశుఁ
జింతింపవలయు ♦ నిశ్శ్రేయసంబున కట్లు,
చింతింప నతఁడు తఁచ్చింతకునకు

నాత్మభావం బిచ్చు • నాకర్షకము వికా,
ర్యశ్మసారముఁ దార్చు•నట్లు యోగ
మన యమాదికవిష•యంబైన యాత్మ ప్ర,
యత్నంబున కధీన • మైన సాత్త్వి
తే. కపుమనోగతి యెయ్యది • గలదు దాని
బ్రహ్మసంబంధినిఁగఁ జేయు•ప్రౌఢి సూవె
యిట్టి వైశిష్ట్యధర్మ మెం•దేనిగలుగు
నట్టి యోగంబు గలిగిన•యతఁడె యోగి. 74

టీ. విజ్ఞానమునఁజేసి=విశేషజ్ఞానముచేతను, విషయాదివలన = స్రక్చందనాది విషయములు మొదలగు వానివలన, నెమ్మనము=మనస్సును, ఆహరించి=మరలించి, పరేశున్‌=పరమేశ్వరుఁడైన, బ్రహ్మమున్‌ = పరబ్రహ్మను, నిశ్చేయసంబునకున్‌=మోక్షమునకు, చింతింపవలయున్‌=ధ్యానముసేయవలయు, అట్లుచింతింపన్‌=ఆలాగు ధ్యానముసేయఁగా, అతఁడు = ఆబ్రహ్మము, తచ్చింతకునకున్‌ = ఆధ్యానముసేయు వానికి, ఆకర్షకము=ఆకర్షకమైనట్టి సూదంటుఱాయి, వికారి=రూపాంతరముగల, ఆశ్మసారము=లోహమును, తార్చునట్లు=ఆకర్షించునట్లు, ఆత్మభావంబు=తనస్వరూపమును, ఇచ్చున్‌=ఒసఁగును, యోగమనన్‌=యోగమనఁగా, యమాదికంబైన=యముని యమాది విషయకమయిన, ఆత్మప్రయత్నంబునకున్‌=జీవునియొక్క వ్యవసాయమునకు, ఆధీనమైన = తగులైన, సాత్త్వి...గతి - సాత్త్వికపు = సత్త్వగుణప్రధానమైన, మనోగతి=మనోవ్యాపారము, ఎయ్యదిగలదు=ఏదికలదో, దానిన్‌ = ఆమనోవ్యాపారమును, బ్రహ్మసంబంధినిఁగాన్‌=బ్రహ్మమునుబొందినదానిఁగా, చేయుప్రౌఢి సూవె=చేయుప్రౌఢిచుమీ, ఇట్టివైశిష్ట్యధర్మము=విశేషభావముగల ధర్మము, ఎందేనిగలను=ఎక్కడఁగలదో, అట్టియోగంబు గలిగినయతఁడే యోగి=అట్టియోగముగల వాఁడె యోగి.

తా. విశేషజ్ఞానముచేత విషయాదులను హరించి బ్రహ్మానుసంధానముఁ జేయు వాని కాపరబ్రహ్మము సూదంటుఱాయి వికారముగల యినుమును దనయందు గ్రహించినట్లు నాత్మస్వరూపము నిచ్చునని, యోగమనఁగా యమనియమాది విషయకంబయిన తనప్రయత్నమున కధీనమైన సత్త్వగుణప్రధానము మనోవ్యాపారమును బ్రహ్మసంబంధిఁగాఁ జేయునట్టి ప్రౌఢిచుమీ యనియు, నిట్టివై శిష్ట్యధర్మ మెందుఁ గలదో యదే యోగ మాయోగము గలవాఁడె యోగి.

వ. మఱియు బ్రహ్మచర్యాదులగు యమంబు లేనును స్వాధ్యాయాదులగు నియమంబు లేనును నిష్కాముండై యోగి యగువాఁడు మనోనైర్మల్య సంపాదనకు నాచరింపవలయు నివి కామ్యంబు లైన విశిష్టఫలదంబులు నిష్కాములకు ముక్తిదంబు లగునట్టి యమనియమంబులు వదలక భద్రాసనాదులందు నొకటి నవలంబించి ప్రాణాభిధానం బగు పవనంబు నభ్యాసంబున వశంబు సేయవలయు నదియె ప్రాణాయామ మనంబడు నట్టి ప్రాణాయామంబు సబీజాబీజ సంజ్ఞలం బరఁగునదియె ప్రాణాపానంబుల మిథోనురోధంబుల నుభయ నిరోధనంబున రేచకాదిత్రైవిధ్యంబునుం బొందు మొదల నా చెప్పిన బీజాబీజ సంజ్ఞలందు నంతస్థూలరూపావలంబి యగునదియ సబీజం బితరం బబీజంబు మఱి శబ్దాదివిషయంబులం బ్రవణంబు లగు నింద్రియంబులం ద్రిప్పి మానసంబున కధీనంబులు సేయుట ప్రత్యాహారం బట్టి ప్రత్యాహారంబు ముముక్షున కవశ్యకర్తవ్యంబు దీనివలన నతిచంచలంబు లగు నింద్రియంబులకు నాత్మవశ్యత గలుగు నివిగన వశ్యంబులు గాకుండిన నాయోగి యోగసాధకుండు గానేరండు ప్రాణాయామంబునఁ బవనంబులు ప్రత్యాహారంబున నింద్రియంబులు వశంబు లైన పిమ్మటఁ జిత్తంబు శుభాశ్రయంబునం దిడునది యనుటయు ఖాండిక్యుఁ డిట్లనియె. 75

టీ. మఱి=మఱియును, బ్రహ్మచర్యాదులగుయమంబులేనును = బ్రహ్మచర్యము మొదలైనయమంబులైనను, స్వాధ్యాయాదులగు నియమంబులేనును = వేదపారాయణము మొదలైన నియమంబులైనను, యోగియగువాఁడు, నిష్కాముఁడై=కోరికలేనివాఁడై, మనోనైర్మల్యసంపాదనకు=మనశ్శుద్ధిని సంపాదించుటకొఱకు, ఆచరింపవలయున్=ఆచరింపవలయును, ఇవి=ఈయమనియమములు, కామ్యంబులైనన్=కోరికచేతఁజేయఁబడినయెడ, విశిష్టఫలదంబులు=సకలఫలప్రదంబులు, నిష్కాములకున్=కోరికలేనివారలకు, ముక్తిదంబులగున్=మోక్షమిచ్చునవియగును, అట్టియమనియమంబులు, వదలక=విడువక, భద్రాసనాదులయందు=భద్రాసులగునాసనవిశేషములయందు, ఒకటినవలంబించి = ఒకటినాశ్రయించి, ప్రాణాభిధానంబగు = ప్రాణమనుపేరుగల, పవనంబున్ = వాయువును, అభ్యాసంబునన్ వశంబుసేయవలయున్=వాడుకచేత వశపఱుచుకొనవలయు, అదియెప్రాణాయామమనంబడున్ =అట్టిప్రాణాయామంబు, సబీజాబీజసంజ్ఞలం బరఁగు=సబీజప్రాణాయామం బబీజప్రాణాయా

ముం బని నాపుద్వయముచేత నొప్పును, ఆదియె=ఆ ప్రాణాయామమే, ప్రాణాపానంబుల=ప్రాణాపానంబులను రెండు వాయువులయొక్క, మిథఃపరస్పరము, అనురోధంబులక=అనుసరించుటచేతను, ఉభయనిరోధనంబునక = రెంటిని నిలుపుటచేతను, రేచకాది త్రైవిధ్యంబునుక=రేచక పూరక కుంభకము లనియెడి త్రివిధత్వమునుక, పొందుక=వహించును, మొదలనాచెప్పిన=తొలుత నేఁ జెప్పిన, సబీజాబీజసంజ్ఞలందు=ఈరెండు నామములయందు, ఆంతఃలోపలను, స్థూలరూపావలంబియగునదియు=స్థూలస్వరూపము నాశ్రయించునదియు, సబీజంబు=సబీజప్రాణాయామంబు, ఇతరంబు=సూక్ష్మస్వరూపావలంబి యగునదియే, అబీజంబు=అబీజప్రాణాయామంబు, మతిశబ్దాదివిషయంబులక=శబ్ద స్పర్శ రూప రస గంధంబులను విషయములందు, ప్రవణంబులగు=న్యవహర్తలైనట్టి, ఇంద్రియంబులక=శ్రోత్ర, త్వక్, చక్షుః, జిహ్వా ఘ్రాణంబు లనుపంచేంద్రియములను, త్రిప్పి = మరలించి, మానసంబునకధీనంబులు సేయుట=మనంబునకు వశముసేయుట, ప్రత్యాహారంబు, ఇట్టిప్రత్యాహారంబు, ముముక్షునకుక=మోక్షేచ్ఛగలవానికి, అవశ్యకర్తవ్యంబు=తప్పకచేయఁదగినది, దీనిఫలనన్= ఈప్రత్యాహారయోగముఫలన, అతిచంచలంబులగు=మిగులఁజపలంబులైన, ఇంద్రియంబులకుక=పంచేంద్రియంబులకు, ఆత్మవశ్యతగలుగుక=ఆత్మవశంబౌటకలుగును, ఇవి =ఈప్రాణేంద్రియంబులు, కనక=మూడఁగా, వశ్యంబులు కాకుండినక=వశవర్తులు కాకుండినేని, అయోగి=అయోగపురుషుండు, యోగసాధకుండు కానేరండు=యోగము సాధించువాఁడుగాఁడు, ప్రాణాయామంబునక = ప్రాణాయామముచేతను, పవనంబులు = వాయువులు, ప్రత్యాహారంబునక = ప్రత్యాహారముచేత, ఇంద్రియంబులు=శ్రోత్రాదులు, వశంబులైన = ఆధీనములైన, పిమ్మటక=పిదప, చిత్తంబు = మనమును, శుభాశ్రయంబునంగను = శుభాధారమగు పరబ్రహ్మమునందు, ఇడునది = పొందింపవలయును, అనుటయు = అనఁగా, ఖాండిక్యుండు, ఇట్లనియెక=ముంచెప్పుచున్నాఁడు.

తా. బ్రహ్మచర్యము మొదలగు యమములైదును, స్వాధ్యాయము మొదలగు నియమములైదును జిత్తశుద్ధికొఱకనుష్ఠింప వలయును. ఇవి కోరికచేతఁ జేసిన పుణ్యమున విశేషఫలములనిచ్చును. కోరికలేకచేసినయెడ మోక్షమబ్బును. భద్ర ముక్త పద్మ సిద్ధ వీర ముక్త పద్మ మను నివి మొదలగు నాసనములలో నొకటి నవలంబించి వాయువును రేచక పూరక కుంభకాభ్యాసముచేత వశపఱుచుకొనవలయును. ఇట్లు ప్రాణవాయువును వశపఱచుకొనుటయే ప్రాణాయామ మనంబడును. అది సబీజం బబీజం బని ద్వివిధంబు. శబ్ద స్పర్శ రూప రస గంధము లను పంచవిషయములకుఁ బోవు శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణమ్ము లనుపంచేంద్రియంబుల మరలుచుకొనుట ప్రత్యాహారంబు. ఇది ముముక్షున కవశ్యము చేయఁదగినది. ఇట్లొనరింప నింద్రియ

ములు మనస్సున కధీనములగును. పిమ్మట శుద్ధం బగుచిత్తమును పరబ్రహ్మయందుఁ జేర్పవలయును.

క. మనమున కెద్ది శుభాశ్రయ
మనఘ యెఱింగింపు మతి సమస్తాధారం
బనఁ జన యద్వస్తువు య
న్మనన మశేషోరుదుఃఖమండలిఁ జెఱుచున్. 76

టీ. మనమునకున్=మనస్సునకు, ఎద్ది=ఏవస్తువు, శుభాశ్రయము=శుభమైన స్థానము, మతి=మతీయును, సమస్తాధారంబు=సకలమును ధరించునది, ఆనన్=అనునటుల, యద్వస్తువు=ఏవస్తువు, చనున్=ఒప్పును, యన్మననము=ఏదేవునిమననము, అశే...లిన్ - అశేష=సకలమైనట్టియు, ఉరు=విస్తారమయిన, దుఃఖమండలిన్=శోకసమూహములను, చెఱుచున్=నష్టముఁజేయునో, అనఘ=పరిశుద్ధుఁడా, ఎఱింగింపుము=తెలుపుము.

తా. మానసంబున కేది శుభమైన స్థానము, సకలాధారంబగు వస్తువేది, ఏదేవుని మననము సకల దుఃఖ సమూహంబులం బోగొట్టునో, పరిశుద్ధుండవగు నోయి కేశిధ్వజుఁడా! యెఱింగింపు మని పలికెను.

తే. అనినఁ గేశిధ్వజుఁడు వాని ∘ కినియె బ్రహ్మ
మాశ్రయంబు మనంబున ∘ కదియ పరము
నపరము ననంగఁ బొలుచు నం ∘ దపర మనఁగ
మూర్తము పరం బనంగ నమూర్త మనఘ. 77

టీ. అనినన్=ఇట్లనఁగా, కేశిధ్వజుఁడు=జనకుండు, వానికినియెన్=ఆఖాండిక్యునకుఁ జెప్పెను, అనఘ=పరిశుద్ధుండవగు నోయిరాజా, మనంబునకున్=చిత్తంబునకు, బ్రహ్మము=పరబ్రహ్మము, ఆశ్రయంబు=స్థానము, అదియ=ఆపరబ్రహ్మమే, పరమున్=పరమనియు, అపరమున్=అపరమనియు, అనంగన్=అనునటుల, పొలుచున్=ఒప్పును. అందు=ఆరెంటియందు, అపరమనఁగన్=మూర్తము, అనఁగా రూపముకలది, పరంబనంగన్=అమూర్తము, అనఁగా రూపము గాకుండునది.

తా. అట్లనఁగాఁ గేశిధ్వజుండు పరబ్రహ్మమే చిత్తమునకు నాశ్రయం బనియు, నా పరబ్రహ్మము పరాపరభేదంబులఁ బొంది యందు ననియు, నపర మనఁగా రూపవత్పదార్థమనియు, పరమనఁగా రూపరహితమనియు, నాఖాండిక్యునకుఁ దెలిపెను.

మ. మును నాఁ జెప్పిన రెంటిలోఁ బర మనన్ ∘ ముక్తాత్మ దూరం బుపా
సనఁ గావింప సమూర్త మింక పరసం ∘ జ్ఞం బబ్జగర్భాది బ

ద్ధనికాయం బది మూ_ర్త మైనను బరి•త్యాజ్యంబు శశ్వ_త్త్రిభా
వనలం గూడుట నారురుక్షున కసే•వ్యం బీద్వయంబు న్దుదక్. 78

టీ. మును=ముంను, నాచెప్పిన=నేఁ జెప్పినట్టి, రెంటిలోక్=ద్వయములో, పరమనక్=పరమనఁగా, ముక్తాత్మ=విడువఁబడిన బ్రహ్మము, అమూ_ర్తము=ఆకారము లేనిది, గనుక, ఉపాసనగావింపక్=ధ్యానముచేయుటకు, దూరంబు=శక్యముగాదు, ఇంక=ఇంకను, ఆపరసంజ్ఞంబు=అపరమను పేరుగలది, అబ్జగర్భాది = బ్రహ్మమొద లను, బద్ధనికాయంబు=బద్ధజీవుల సంఘరూపము, అది=ఆయపరము, మూ_ర్తమైనను=రూపవ_త్తైనను, శశ్వత్=మాటిమాటికిని, త్రిభావనలక్ = భావనాత్రయముతోడను, కూడుటక్=కూడియుండుటచేత, పరిత్యాజ్యంబు=సేవింపఁదగినదికాదు, ఆరురుక్షునకుక్=సాధకునికి, తుదక్=కడపట, ఈద్వయంబుక్=ఈపరాపరములు రెండును, అసేవ్యంబు=విడువఁదగినది.

తా పూర్వము నాచేతఁ జెప్పఁబడిన పరాపరములలోఁ బరము నిరాకారముగాన ముముక్షువు లగుజీవుల కుపాసనా శక్యమనియు, నపరమను సంజ్ఞగల చతుర్ముఖాది బద్ధజీవ సంఘరూపము సాకారమైనను భావనాత్రయవిశిష్ట మగుటంజేసి పరిత్యాజ్య మనియు, నారురుక్షునకు శరీరత్యాగకాలమంగు నీరెండువిధంబు లుపాసనకుఁ దగినవి కా వనియును దాత్పర్యము.

వ. ఆభావనాత్రయం బెద్ది యనినఁ జెప్పెద బ్రహ్మభావనయుం గర్మభావనయు బ్రహ్మకర్మోభయభావనయు నందు బ్రహ్మభావనాయుతులు సనందనాదులు, దేవాది స్థావరావరు లగుప్రాణు లందఱు కర్మభావనాభావకులు హిరణ్యగర్భాదు లుభయభావనాపరు లీమూఁడుతెఱఁగులవారు భావనాత్రయాన్వితులు గావున నీత్రివిధాత్మక రూపంబ సేవ్యంబు సనందనాదులునుం బ్రాగ్బ్రహ్మకల్పంబులసంచరించుట భావనాబద్ధులె యిబ్భావనాత్మకం బగు విశ్వంబు సంస్థితికి నవధి దేవమనుష్యాది విశేషజ్ఞాన కర్మంబులు క్షీణించుటయ యట్టి విశ్వంబై తోఁచు హిరణ్యగర్భాదులకంటె నన్యంబు పరాఖ్యం బిది ముక్తిరూపం బమూ_ర్తంబై యుండు నని మొదల సూచించితిం గదా తదాకారంబుఁ దేటపఱచెద పూర్వోక్త దేవాది భేదరహితంబై తద్భేదరాహిత్యంబున నిట్టి దట్టి దని వచించుటకు గోచరంబుగాక యపక్షయాది రహితంబున సచ్ఛబ్దవాచ్యంబును నాత్మసంవేద్యంబును నై జ్ఞానైకనిరూపణీయ(

బగుచు జ్ఞానశబ్ద వాచ్యంబునుం దానయై బ్రహ్మాత్మకం బగుట బ్రహ్మ సంజ్ఞయుం గాంచి యొప్పు ; మఱి భావనాత్రయాత్మక విశ్వ వైలక్షణ్యంబె లక్షణంబుగాఁగల యీరూపం బభ్యస్యమాన యోగుండగు యోగికిం జింతింప నశక్యంబు. మఱి యపరంబని చెప్పంబడిన హిరణ్యగర్భుండు వాసవుండును ప్రజాపతులు మరుత్తులు వసువులు రుద్రులు ఆదిత్యులు తారకంబులు గ్రహంబులు గంధర్వ యక్ష రక్షో దైత్యాది సమస్త దేవయోనులు మనుష్యులు పశువులు అద్రులు సముద్రంబులు ద్రుమంబులు వెండియు నేకపాద ద్విపాద బహుపాదాపాదంబు లగు నితర భూతంబులుం దదుత్పత్తి హేతువులునుగా విలసిల్లునట్టి ప్రధానాది విశేషాంత చేతనాచేతనాత్మక ప్రపంచభావం బగు స్థూలరూపం * బుపక్రాంత యోగునకుఁ జింతింప శక్యంబు. శక్యమేనియుఁ దద్భావనాత్రయాత్మకం బగుట నశుభాశ్రయంబుగావున ముక్తిసాధనంబుగా దీ చెప్పఁబడిన సకల ప్రపంచంబును విష్ణుశక్త సమన్వితంబై యతనికి శరీరంబునై యుండు నట్టి విష్ణుశక్తులు మొదల నేఁజెప్పిన పరాపరాఖ్యలను। దద తిరిక్తయగు కర్మాఖ్యనుం ద్రివిధములైయుండు నందుఁ గర్మాఖ్యశక్తి చేత వేష్టితయై యపరాఖ్య యగు క్షేత్రజ్ఞశక్తి జన్మ జరామరణాద్యనేక సంసారతాపంబు లనుభవించుచుఁ దత్తత్కర్మానుగుణ శరీరంబు లెత్తి విజ్ఞాన తారతమ్యంబుల నొందుఁ దత్ప్రకారం బాకర్ణింపుము. 79

టీ. అభావనాత్రయం బెద్దియనిన=అభావనాత్రయం బేదియనిన, చెప్పెదఁ=వచించెదను. బ్రహ్మభావనయు కర్మభావనయు బ్రహ్మకర్మోభయ భావనయు ననుమూఁడు ప్రకారములు. అందు = ఆమూటియందు, సనందనాదులు = సనందనుఁడు మొదలగు మహాయోగులెల్లను, బ్రహ్మభావనాయుతులు, దేవాదిస్థావరాంతములగు=దేవతలు మొదలు పర్వత పాషాణములుతుదగాఁగల, ప్రాణులందఱు = జీవులందఱును, కర్మభావనాభావితులు = కర్మభావనాయుతులు, హిరణ్యగర్భాదులు, ఉభయభావనాపరులు = కర్మబ్రహ్మోభయభావనాపరులు, ఈమూఁడు తెఱంగులవారు = ఈమూఁడు విధంబులవారును, భావనాత్రయాన్వితులు = త్రిభావనలతోఁ గూడి

* బుప్రశాంత.

యున్నవారు, కావునక్ = అట్లొటవలన, ఈత్రివిధాత్మకరూపంబు = మూఁడువిధంబులగు రూపంబులు, ఆసేవ్యంబు = సేవింపఁదగినవికావు, సనందనాదులు = సనందనుఁడు మొదలగువారును, ప్రాగ్బ్రహ్మ కల్పంబులక్ = మునుపటి బ్రహ్మకల్పములయందు, సంచరింపుటక్ = జన్మము లెత్తుటచేతను, భావనాబద్ధులు = బ్రహ్మభావన చేత బద్ధులైనవారు, ఈ భావనాత్మకం బగు=భావనాస్వరూపంబైన, విశ్వంబు= జగత్తుయొక్క, స్థితికిక్ = ఉనికికి, ఆవధి = మర్యాద, దేవమనుష్యాది = దేవ మనుష్యులు మొదలగు, విశేష = నానావిధప్రపంచముయొక్క, జ్ఞానకర్మంబులు, క్షీణించుట = నష్టమగుట, ఇట్టి= ఈదృశంబైనట్టి, విశ్వంబై = జగత్తై, తోఁచు = కనుపించునట్టి, హిరణ్యగర్భాదులకంటెక్ = చతుర్ముఖాదులకంటెను, అన్యంబు= ఇతరమైనది, పరాఖ్యంబు = పరమనుపేరుగలది, ఆది, ముక్తరూపంబు = రూపము లేనిది, అమూర్తంబైయుండునని, మొదల=తొలుతనే, సూచించితిఁగదా=జ్ఞాపకము సేసితిఁగదా, తదాకారంబు దేటపఱచెద = తత్స్వరూపంబుఁ దెలిపెద,పూర్వో ...బై - పూర్వోక్త = మున్ను చెప్పఁబడిన, దేవాది భేదరహితంబై = దేవాది భేదంబులు లేనిదై, తద్భేద రాహిత్యమునక్ = ఆభేదము లేకపోవుటచేత, ఇట్టిదట్టిదని వచింపుటకుక్ = ఈదృశంబు తాదృశంబని పల్కుటకు, గోచరంబుగాక = విషయముగాక, అపక్షయాది రహితంబును, అపక్షయ=నాశము, ఆది = మొదలగు వికారములచే, రహితంబు=విడువఁబడినది, సచ్ఛబ్దవాచ్యంబు - సత్ = సత్తును, శబ్ద=శబ్దముచే, వాచ్యంబు=చెప్పఁదగినది, ఆత్మసంవేద్యంబును - ఆత్మ=జీవునిచేత, సంవేద్యంబు= తెలియఁదగినదియు, జ్ఞానైకనిరూపణీయంబును = జ్ఞానముచేతనే నిరూపింపఁదగినది యును, అగుచుక్, జ్ఞానశబ్దవాచ్యంబును=జ్ఞానమను శబ్దముచేఁ జెప్పఁదగినవియును, తానయై, బ్రహ్మాత్మకంబగుటక్ = బ్రహ్మస్వరూపమగుట చేతను, బ్రహ్మసంజ్ఞయుక్= బ్రహ్మమనునట్టి నామమును, కాంచి=పొంది, ఒప్పుక్=ఒప్పును, మఱి, భావనా... బై - భావనాత్రయాత్మక = త్రిభావనస్వరూపమైన, విశ్వ = జగత్తుకంటె, వైలక్ష ణ్యంబై=వేఱగుటచే, లక్షణంబుగాఁగల = చిహ్నముగాఁగల, ఈరూపంబు = ఇట్టి రూపము, అభ్యస్యమానయోగుఁడగు = అభ్యసింపఁబడు యోగముగల, యోగికిక్= యోగపంథునికి, చింతింప నశక్యంబు=ఆనుసంధానముచేయ శక్యముగాదు, మఱి య పరంబని చెప్పంబడిన, హిరణ్యగర్భుండు = చతుర్ముఖుండు, వాసవుండు = ఇంద్రుఁడును, మొదలుగాఁ గ్రిమాంతము=ఏక పాదాదితరభూతంబులును, తదుత్పత్తి హేతువులుగాక్ = అభూతాది జన్మములకుఁ గారణంబులుగా, విలసిల్లునట్టి = ఒప్పుచున్నట్టి, ప్రధానాది విశేషాంత=ప్రధానము మొదలు వ్యక్తివిశేషములు తుదగాఁగల, చేతనా చేతనాత్మక=జ్ఞానాజ్ఞానజీవరూపమైన,ప్రపంచభావంబగు=ప్రపంచభావము గలయట్టి, స్థూలరూపంబు,ఉపక్రాంతయోగునకుక్ = యోగమున కుపక్రమించినయోగికి,చింతింప

శక్యంబు=ధ్యానసాధ్యంబు, శక్యమేనియు=ధ్యానసాధ్యంబైనను, తత్=ఆ, భావనాత్రయాత్మకంబగుటకున్=భావనాత్రయస్వరూపమగుటచేత, ఆశుభాశ్రయంబు=శుభాశ్రయముగాదు, కావునన్=కాన, ముక్తిసాధనంబుగాదు, మోక్షసాధనంబుగాదు=ఈ చెప్పఁబడిన సకల ప్రపంచంబును, విష్ణుసమన్వితంబై, ఆతనికిన్=ఆదేవునికి, శరీరంబు నైయుండుటన్, అట్టి విష్ణుశక్తులు=విష్ణుసామర్థ్యములు, మొదలనేఁజెప్పిన=తొలుతనాచేఁజెప్పఁబడిన, పరాపరాఖ్యులను=పర అపర అను నామములచేతను, తదతిరిక్తయగు=వానికివేఱైన, కర్మాఖ్యము=కర్మశక్తియనునట్లుగా, త్రివిధములైయుండును, అందు=వానియందు, కర్మాఖ్యశక్తిచేత వేష్టితయై=కర్మమను పేరుగల శక్తిచేతఁ జుట్టఁబడినదై, అపరాఖ్యయగు=అపరమను పేరుగల, క్షేత్రజ్ఞశక్తి=పురుషశక్తి, జన్మ...లన్ - జన్మ జరామరణాది=జననము ముదిమి చచ్చుట మొదలగు, అనేక సంసారతాపంబులన్=బహువిధములగు సంసారమువలని వేదనలను, అనుభవించున్, తత్క్రియ...లు - తత్క్రియ=ఆయాకర్మలకు, అనుగుణ=సరియైనట్టి, శరీరంబులు = దేహములు, ఎత్తి=పొంది, విజ్ఞానతారతమ్యంబుల = విశేష జ్ఞానంబులయొక్క వాసులను, పొందుటన్=చెందును, తత్ప్రకారంబు=తత్క్రమంబు, ఆకర్ణింపుము=వినుము.

సీ. ఉండు నప్రాణులం ♦ దొక్కించు కాశక్తి,
స్థావరశ్రేణిఁ ద ♦ జ్జాతికంబై
నెట్టి రోఁకటిబండ ♦ జెట్టి మన్దిండి ము,
న్నగు నరీసృపములం ♦ దంతకంబై
ఖగముల మఱి వానిఁ ♦ కంబై మృగావలి,
యందు నూహింపంగ ♦ నంతకంబై
దంతి గోముఖ పశు ♦ తతి నంతకంబై మా,
ర్త్యకదంబకములయం ♦ దంతకంబై

తే. యక్ష గంధర్వ నాగాళి ♦ నంతకంబై
నంతకంబై నిలింపులం ♦ దంతకంబై
హరిహయునియందు దక్షునం ♦ దంతకంబై
నాద్యుఁడు హిరణ్యగర్భునం ♦ దంతకంబై. 80

టీ. ఆశక్తి=ఆక్షేత్రశక్తి, అప్రాణులందున్ = ప్రాణరహితవస్తుజాలమందు, ఒక్కించుక=కొంచెము, ఉండుటన్=ఉండును, తజ్జాతికంబైన్ = ప్రాణరహిత వస్తుజాతికంబైను, స్థావరశ్రేణిన్=స్థావరపఙ్క్తులగు పర్వతవృక్షాదులయందు, ద్వగుణంబుగ నుండును, (ఈపద్యమునం దుదాహరింపఁబడిన స్థావరశ్రేణిశబ్దము మొదలు

హిరణ్యగర్భశబ్దముఁజుకు యథాక్రమంబుగా దత్తచ్ఛబ్దవాచ్యంబు లగు భూతముల యందు నొకదానికంటె నొకదానియం దావిష్ణుశక్తి ద్విగుణంబు హెచ్చుగా నుండు నని యూహింపఁబడయు), తజ్జాతికంటెక్=ఆస్థావరజాతికంటెను, ఎట్టలు, రోఁకటిబండలు, జెట్టిపోతులు, మన్దిండి=మన్నుదినునట్టికణుతురు, మున్నగు=మొదలయిన, సరీసృపములందున్ = సర్పములందును, ఆంతకంటెన్, ఖగములక్=పక్షులందు, వానికంటెక్, మృగావలిక్ = మృగసమూహమందు, ఱహింపక్=గ్రహింపఁగా, ఆంతకంటెక్, దంతి...న్ - దంతి=ఏనుఁగు, గో=ఆవు, ముఖ=మొదలగు, పశుపతిక్=పశుసంఘమందును, ఆంతకంటెక్, మార్త్య...దున్ - మార్త్య = మనుష్యసంబంధియైన, కదంబకములయందుక్ = గుంపులయందును, ఆంతకంటె, యక్షగంధర్వనాగాళిక్ = యక్షోరగులయందును, ఆంతకంటె, నిలింపులందుక్=దేవతలయందు, ఆంతకంటెక్, హరిహయునియందు = దేవేంద్రునియందు, ఆంతకంటె, దత్తునియందును, ఆంతకంటెక్, ఆద్యుండు = మొదలివాఁడైన, హిరణ్యగర్భునంగుక్=చతుర్ముఖునియందు, క్షేత్రజ్ఞశక్తి యుండును.

ఆ. ఇట్టిరూపకోటు లెల్ల సవిష్ణుని
తనుచయంబు సుమ్ము ధరణినాథ
యతఁడచింత్యశక్తి నిఖిలభూతముల నా
కసముఁలె నిండి యెసఁగుఁ గాన. 81

టీ. ధరణినాథ=రాజా! ఇట్టిరూపకోటులెల్లక్=ఏతాదృశరూప సహస్రింబులన్నియును, అవిష్ణుని = ఆదేవునియొక్క, తనుచయంబుసుమ్ము=దేహసమూహమునుమీ, అతఁడు=ఆదేవుఁడు, అచింత్యశక్తిక్=చింతింప నశక్యంబైన సామర్థ్యముచేత, అఖిలభూతములక్=సకలభూతములయందును, ఆకసముఁలెక్ = ఆకాశమువలె, నిండి=సంపూర్ణుఁడై, ఎసఁగుఁగానక్=ఒప్పునుగాన.

తా. ఓ ధరణినాథా! అవిష్ణుండప్రమేయంబగు నిజసామర్థ్యముచేత నిఖిలభూతములయం దాకాశమువాఁడి నిండి ప్రకాశించుచుండును గాన నుక్తంబులగు నేతాదృశరూప సహస్రింబులాదేవుని శరీరపుంజంబులు సుమీ! యని కేశిధ్వజుండు పలికెను.

సీ. ము న్నెన్ని నపరాఖ్యమునకు ద్వితీయమై,
విష్ణుసంజ్ఞఁ గను నుర్వీతలేశ
యోగిహృద్ధ్యేయ మై యొప్పు నమూర్తరూ,
పం బొండు సత్సంజ్ఞఁ బ్రాజ్ఞకోటి

చానివచించు నేతదూర్ధ్వమె నమస్త,
శక్తుల కెల్ల నాశ్రయత నొంది
ప్రాగుక్త విశ్వరూపవిలక్షణతఁ గాంచి,
కల్యాణ గుణభూతి ♦ గరిమఁ దనరి
తే. యతిమహాత్త్వంబుచే వెల్గుఁనట్టి శక్తి
నలరు బ్రహ్మంబు దేవతిర్యఙ్మనుష్య
నామచేష్టావదవతరణముల నాత్మ
లీల జగదుపకృతికిఁ గల్పించుచుండు. 82

టీ. ఊర్ధ్వలేశ=రాజా! మున్నెన్నిన పరాఖ్యమునకుక్=మునుపు చెప్పినపర మనియెడు పేరుగల బ్రహ్మమునకు, ద్వితీయమై=రండవదియై, యోగిహృద్ధ్యేయమై=యోగిచిత్తములచేత ధ్యానము సేయఁదగినదియై, ఒప్పు...బు-ఒప్పుక్=ఒప్పుచున్న, అమూర్తరూపంబు=మూర్తభిన్నరూపంబు, ఒండు=ఒకటి, విష్ణుసంజ్ఞక్ = విష్ణువను పేరును, కనుక్=పొందును. ప్రాజ్ఞకోటి=పండితసమూహము, ని. 'ధీరోమనీషీజ్ఞః ప్రాజ్ఞస్సజ్ఞ్యావాన్బుధితః కవిః' యని యమరము. దానిక్ = ఆరూపమును, సత్సంజ్ఞన్ =సత్తునామముచేత, వచించున్=పలుకును. ఏతద్రూపమె=ఈరూపమె, సమస్తశక్తుల కెల్లన్ = నానావిధములైన సామర్థ్యములకు, ఆశ్రయతన్ = స్థానమగుటను, ఒందిన్=పొంది, ప్రాగు...తన్-ప్రాగుక్త = ముంచు చెప్పఁబడిన, విశ్వరూప=జగద్రూపముకంటె, విలక్షణతన్=వైలక్షణ్యమును, కొంచి=కని, కల్యాణగుణభూతి= కల్యాణగుణ సంపత్తియొక్క,-,గరిమన్=గురుత్వముచేతను, తనరి=ఒప్పి,అతిమహాత్త్వం బుచే=అత్యంత మాహాత్మ్యముచేత, వెల్గున్=ప్రకాశించును, అట్టి, శక్తిన్ = సామర్థ్యముచేత, అలరు...బ-అలరు=ఒప్పునట్టి, బ్రహ్మంబ = పరబ్రహ్మమే, దేవ...లన్-దేవ=దేవతలయందు, తిర్యగ్=మత్స్యాది తిర్యగ్జాతులయందు, మనుష్య=మనుష్యులందు, నామచేష్టావత్=నృసింహ వామన మత్స్య కూర్మ పరాహ రామ కృష్ణాది నామములకుఁదగిన చేష్టలుగల, అవతరణములన్=అవతారములను, ఆత్మలీలన్-ఆత్మ=తనయొక్క,-,లీలన్=విలాసముచేతను, జగదుపకృతికిన్=లోకోపకారమునకు, కల్పించుచుండున్=చేయుచుండును.

తా. ఓయి భూనాయకుఁడా! మున్ను నే జెప్పిన పరబ్రహ్మమనియెడు బ్రహ్మమునకు రెండవదియై యోగులచేతఁ దెలియఁదగినది యైన మూర్తభిన్నరూపం బొక్కటి విష్ణువను నామమును బొందియున్నదనియుఁ, బండితు లట్టిరూపంబును సత్తను సంజ్ఞచేత వచించుచున్నారనియు, నీరూపంబె నానావిధసామర్థ్యముల కాశ్రయతను బొంది పూర్వము చెప్పఁబడిన జగద్రూపముకంటెను వైలక్షణ్యముం గాంచి కల్యాణ

గుణ సంపర్గుయశ్శ్వముచేత నొప్పి యత్యంత మాహాత్మ్యము గలిగి ప్రకాశించుమన్న సామర్థ్యముచేత నొప్పుననియు, నట్టి పరబ్రహ్మమే నిజవిలాసముచేత దేవతిర్యఙ్మ నుష్యులయొక్క నామములు వ్యాపారములుం గలరామకృష్ణాద్యవతారములను లోకో పకారమునకై కల్పించుచుండును.

ఆ. కర్మభుక్తికొఱకుఁ గా దిట్టి తల్లీల
యతఁడు సకలజాతులందుఁ బుట్టు
బుట్టినట్టి యతని భూరిచేష్టితము ల
వ్యాహతములు రావణాదివలన. 83

టీ. ఇట్టితల్లీల-ఇట్టి, తత్=ఆదేవునియొక్క, లీల=విలాసక్రియ, కర్మభుక్తి కొఱకుఁగాదు = కర్మానుభవము కొఱకుఁగాదు, అతఁడు = ఆవిష్ణుదేవుండు, సకల జాతులందున్=దేవమనుష్య తిర్యగాది సమస్తజాతులయందును, పుట్టున్=జన్మము నొందును. పుట్టినట్టి-జనియించిన, అతని=ఆదేవునియొక్క, భూరిచేష్టితములు=అధి కములైన వ్యాపారములు, రావణాదినలన=రావణుండు మొదలగు దుష్టులవలన, అవ్యా హతములు=భగ్నములు గావింప నశక్యంబులు.

తా. ఆవిష్ణుదేవునియొక్క విలాసక్రియ స్వకీయ కర్మానుభవము కొఱకుఁ గాదనియు, ఆతఁడు తిర్యగాది నిఖిల జాతులయందుఁ బుట్టినను, అతని వ్యాపార విస్తా రంబులు దుష్టులగు రావణాదులవలన భగ్నములు గావింప నసాధ్యంబులనియును తా.

వ. అట్టి పరమేశ్వరునకు బద్ధముక్తాది రూపంబు లనేకంబులు గలిగిన ముముక్షునకు జ్ఞానసిద్ధికిఁ బరవ్యూహ విభవాది రూపంబు లే చింతనీయంబులు; ప్రజ్వలిత శిఖుం డగుపవనసఖుండు నీరస నికుం జంబు నెట్లు దహించు నట్లు చిత్తస్థుం డగునవ్విష్ణుండు యోగి జనంబుల సకల కల్బిషంబులు నిర్దహించుఁ గావున సకలశక్త్యాశ్ర యుం డైన యప్పరమాత్మునియందుఁ జిత్తంబు నిల్పుట విశుద్ధయగు ధారణ యనంబడు; సర్వసంగంబునఁ జలాత్మకం బగుచిత్తంబునకుఁ ద్రిభావభావనాతీతుం డగునద్దేవుండు శుభాశ్రయుండై ముక్తికరుం డగు; నేతద్వ్యతిరిక్తు లగుబ్రహ్మాది దేవతలు కర్మయోను లగుట నశుద్ధులు గావునఁ జిత్తంబున కవలంబనీయులుగారు; మఱి నిరవలంబ ధ్యానంబు పొందుపడదు గావున, ధారణాధ్యాన విషయంబై శుద్ధం బగు స్థూలరూపాంతరం బయ్యనంతునకుం గలదు, దాని విస్తరంబు గాఁ జెప్పెద నాకర్ణింపుము. 84

టీ. ఆట్టిపరమేశ్వరునకు, బద్ధ,ముక్త, ఆది=మొదలైన, రూపంబులు, అనేకంబులుగలిగినట్ = వెక్కులుగలిగియుండినను, ముముక్షునకు = సాధకునికి, జ్ఞానసిద్ధికి = జ్ఞానము సిద్ధించుటకొఱకు, పర...లే-పర=వైకుంఠవాసుడైన పరవాసుదేవుడు, వ్యూహ=సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధులు, విభవ=రామకృష్ణాద్యవతారంబులు, ఆది=మొదలగు, రూపంబులె = స్వరూపములే, చింతనీయంబులు = ధ్యానవిషయంబులు, చిత్తస్థుఁడగు=మనంబున నిల్చినట్టి, విష్ణుండు=విష్ణువు, ప్రజ్వలిత శిఖుండగు=మిగుల మండుచున్న జ్వాలలుగల, పవనసఖుండు=అగ్ని, నీరసనికుంజంబు = ఎండినపొదను, ఎట్లుదహించు = ఏవిధంబుగఁగాల్చునో, అట్లు=అవిధంబుగ, యోగి...లు - యోగిజనంబుల=యోగులయొక్క, సకల కిల్బిషంబులు=సమస్తపాపములను, నిర్దహించు = కాల్చును, కావున = కానఁ, సకలశక్త్యాశ్రయుండైన = సమస్త సామర్థ్యముల కాధారమైన, అప్రమాత్మునియందుఁ, చిత్తంబునిలుపుట=మనంబుంచుట, విశుద్ధయగు ధారణ యనంబడు, సర్వసంగంబున = నిఖిలవస్తుసంబంధములచేత, చలాత్మకంబగుచిత్తంబునకుఁ = చంచలరూపమైన మనంబునకు, త్రిభావ...డు-త్రిభావ=మూఁడు భావములుగల, భావనా=ధ్యానమునకు, అతీతుండగు=వెలిగానున్నట్టి, ఆద్దేవుండు, శుభాశ్రయుండై=శుభస్థానమై, ముక్తికరుండగు=మోక్షమునిచ్చువాఁడగును, ఏతద్వ్యతిరిక్తులగు=ఈవిష్ణునకుభిన్నులైన, బ్రహ్మాదిదేవతలు=చతుర్ముఖుండు మొదలగు నిలింపులు, కర్మయోనులగుటన్ = కర్మమే కారణంబుగాఁగలవారగుటచేత, అశుద్ధులు=అయోగ్యులు(మలినులనుట), కావునఁ, చిత్తంబున కివలంబనీయులుగారు- మనస్సున కాశ్రయింపఁదగినవారలుగారు, మఱియును, నిర...బు - నిరవలంబ=ఆధారములేని, ధ్యానంబు, పొందుపడుటకావున = సిద్ధింపకుగాన, ధారణాధ్యానవిషయంబై=ధారణాధ్యానంబులకు గోచరంబై, శుద్ధంబగు=నిర్మలంబగు, స్థూలరూపాంతరంబు=మఱియొకస్థూలరూపము, ఆయ్యనంతునకున్ = ఆపరబ్రహ్మమునకు, కలదు=ఉన్నది దాని విస్తరంబుగాఁ జెప్పెద నాకర్ణింపుము.

సీ. శరదిందుచకచకస్మయజిత్ప్రసన్నాస్య,
దొడ్డకెందమ్మికన్దోయివాని
నతికమ్రిగల్లభాగాభోగఫాలాఢ్యు,
మకరాంకరత్నకర్ణికలవానిఁ
గాంబోద్యచ్ఛ్రీవిడంబివృత్తశిరోధి,
సిరి పొల్చుమచ్చ పేరురమువాని
నతనాభియుతవళిత్రితయశాతోదరు,
జానులంబిచతుర్భుజములవానిఁ

తే. గరివరకరోరురుచిరజం*ఘమణీయ
సమతబొందిన పదపల్ల వములవాని
హైమవసనుఁ గిరీటహా రాంగదాది
కలితు శంఖరథాంగాదు లలరువాని. 85

టీ. శర...స్యుక్-శరదిందు = శరత్కాలచంద్రునియొక్క, చకచక=చాకచక్యముయొక్క, స్మయ=గర్వమును, జిత్=గెలిచినట్టి, ప్రసన్న = ప్రసాదముగల, ఆస్యుక=ముఖముగలవానిని, దొడ్డ...నిక-దొడ్డ=గొప్పలైన, కెందమ్మి=ఎఱ్ఱతామర లవంటి, కన్దోయివానిక = నేత్రయుగళముగలవానిని, ఆతి...ధ్యుక-ఆతిక్రమ=మిగుల గమనీయమైన, గల్ల=చెక్కిళ్లయొక్క, భాగ=ప్రదేశముచేత, ఆభోగ=పరిపూర్తి గల, ఫాల=నొసటిచేత, ఆధ్యుక = సంపన్నుడైనవానిని, మకర...నిక-మకర=మొసళ్లు, అంక=చిహ్నముగాఁగల, రత్న = మణిఖచితములయిన, కర్ణికలవానిక=పోఁగులుగలవానిని, కొంబవె...ధిన్-కొంబవె=శంఖసంబంధియైన, ఉద్యత్=విలసిల్లుచున్న, శ్రీ = కొంతియొక్క, విడంబి = పోలికగలిగినట్టి, వృత్త = వట్టువైన, శిరోధిక = మెడగలవానిని, సిరి = లచ్చి, పొల్చుపేరమువానిక - పొల్చు = ఒప్పునట్టి, మచ్చ = శ్రీవత్సమనుమచ్చగల, పేరమువానిక = గొప్ప అమ్మగలవానిని (లక్ష్మీదేవియు శ్రీవత్సమను మచ్చయును స్వామివక్షస్థలమందుండుట ప్రసిద్ధంబు), నత...యక-నత=లోఁతైన, నాభి=బొడ్డుతోడను, యుత=కూడియున్న, వళిత్రితయ=మూఁడుతరులుగలిగిన, శాత=సూక్ష్మమైన, ఊదరుక=బొజ్జగలవానిని, జాను...నిక - జానులంబి=మోఁకాళ్లపర్యంతము వ్రేలుచున్న, చతుర్భుజములవానిక=నాలుగుచేతులు గలవానిని, కరి...యుక-కరివర=గజశ్రేష్ఠముయొక్క, కర=తొండమువంటి, ఊరు=తొడలచేత, రుచిర=మనోహరమైన, జంఘ=పిక్కలచేత, రమణీయుక=సుందరుడైనవానిని, సమ...నిక - సమతబొందిన=సమమైనట్టి, పద పల్లవములవానిక=చిగురుటాకులవంటి పాదములు గలవానిని, హైమ...నుక - హైమ=సువర్ణసంబంధమైన, వసనుక=వస్త్రముగలవానిని, కిరీట...తుక - కిరీట, హార, అంగద=బాహుపురి, ఆది=మొదలైనవానితో, కలితుక=కూడియున్న వానిని, శంఖ...లు - శంఖ=శంఖము, రథాంగ=చక్రము, ఆదులు=మొదలుగాఁగల పంచాయుధములు, అలరువానిక=ఒప్పుచున్న వానిని.

తా. శరత్కాలచంద్రునియందలి చాకచక్యమును ధిక్కరించుచుఁ బ్రసన్నమైయున్న ముఖము గలట్టియు, గొప్పవైన యెఱ్ఱతామరలనంటి నేత్రయుగళము గలిగినట్టి

* ఘమనోజ్ఞ.

యు, మిగుల సుందరమగు చెక్కిళ్లు పరిపూర్తిగలనొసలు వీనిచే సంపన్నుఁడైనట్టి యు, మకరాంగములు రత్నఖచితములు నైన ప్రోగులుగలయట్టి శంఖకాంతి ననుకరించు పట్టువగానున్న మెడగలయట్టియు, లక్ష్మీచేతను శ్రీవత్సమను మచ్చచేత నొప్పుచున్న యొమ్మగల మిగుల లోఁతైన నాభితోఁగూడిన వలిత్రయముగల నూత్మమగు బొజ్జగలయట్టియు, మోఁకాళ్లసఱకు బ్రవేలెడి చతుర్భుజములుగలట్టియు, వేనుంగు తొండమువంటి తొడలచే నతిరమణీయంబగు పిక్కలచేత సుందరుండైనట్టియు, చిగురుటాకులవంటి పాదములుగల్గి హైమనిసనము గలట్టియు, కిరీటహారాంగదాది సహితుఁడైనట్టియు, శంఖరథాంగాది పంచాయుధములచే నొప్పుచు నుక్తసకల లక్షణ లక్షితుండైయున్న జగదీశ్వరుం డగు శ్రీహరి దివ్యమంగళ విగ్రహమును సాధకుండు వక్ష్యమాణ క్రమంబున ధ్యాన మొనర్ప వలయును.

సీ. శ్రీవిష్ణు నీగతిఁ జింతింప వలయుఁ ద,
న్మయుఁ డగు యోగి క్రమంబుతోడ
నొక్కయంగమె మున్ను చిక్కఁ లో భావించి,
యది దృఢం బగుటయు నవలియంగ
కము మఱి చింతింపఁ గాఁ దగునట్టి య,
భ్యాసంబువలన నయ్యవయవములు
నడచిన నున్నమానక యెద్దియేనియుఁ,
జేయుచున్నను మదిఁ బాయఁడేని

తే. యతనిసామ్యంబు గని ముక్తుఁ డగు సురాది
భేదసంజనకాజ్ఞాన మేదఁ బిదప
నలము కల్యాణగుణముల హరికిఁ దనకు
లేని భేద మెవ్వాఁడు కల్పింపఁగలఁడు. 86

టీ. శ్రీవిష్ణుఁ=శ్రీహరిని, ఈగతిఁ=వక్ష్యమాణ ప్రకారంబుగ, చింతింప వలయుఁ=ధ్యానము సేయవలయును, తన్మయుఁడగు=అవిష్ణుస్వరూప మయ్యెడి, యోగి=యోగవంతుఁడు, క్రమంబుతోడ, మున్ను=తొలుత, ఒక్కయంగమె=ఒకయవయవమునే, చిక్కఁ=గుఱుతుచిక్కునట్లుగ, లోఁ=లోపల, భావించి=చింతించి, ఆదిదృఢంబగుటయుఁ=ఆయంగము దృఢముగ మనంబులో నిలిచినపిమ్మట, అవలియంగకము-అవలి=అవలనున్న, అంగకము, మఱి=మఱియును, చింతింపఁగాఁదగుఁ=ధ్యానము సేయవలయు, అట్టియభ్యాసంబువలనఁ=ఆటువంటివాడుకచేత, అయ్యవయవములు=అయంగములను, నడచినఁ=గమనమొనరించినను, ఉన్నఁ=స్థితుండైనను,

మానక=నడలక, ఎద్దియేనియుఁజేయుచున్నను=ఏపని సేయుచుండినను, మదిక్=బుద్ధిని, పాయఁడేని=తొలఁగకుండఁ జేసెనేని, అట్లాచరించిన సాధకుండు,అతనిసామ్యంబు-అతని=అప్పరమాత్మునియొక్క, సామ్యంబు=సారూప్యము, కని=కాంచి, ముక్తుఁడగున్=మోక్షమంఁదును,సురాది...ము - సురాది=సురలు మొదలగు, భేద=భేదమును,సంజనక=పుట్టించుచున్న, అజ్ఞానము=అవిద్య, ఏపన్=నివర్తింపఁగా, పిదపన్=పిమ్మట, అల...ములన్ - అలము=ప్రాప్తమగునట్టి, కల్యాణగుణములన్=సౌశీల్యాది శుభగుణములచేత,హరికిన్=విష్ణునకు, తనకున్=యోగికిని, లేనిభేదము=ఎన్నఁటికిలేకుండు భేదమును, ఎవ్వాఁడు=ఎట్టివాఁడు, కల్పింపఁగలఁడు=నిర్మాణముసేయ సమర్థుఁడౌను.

తా. శ్రీయుతపతియొక్క- సారూప్యం బపేక్షించువార లీప్రకారము ధ్యానము సేయవలయు, నెట్లనిన, మున్నొక్క- యపేయవమును మనంబున కంటునట్లుగా మిగుల భావన యొనర్చి యది దృఢముగ గుర్తు దగిలినపిమ్మట మతీయొక యంగమును భావించుచు నిత్తెఱంగున ననయసంబుల నెల్ల ధ్యానించి తానూరకున్నను లేక గమనాది వ్యాపారంబులు ఎడసి యున్నను మతీయ నెట్టి యవస్థ నొందియున్నను ధ్యానము మానక యుండిన నాయంగంబులు మనంబు విడిచి కదల కుండునట్లభ్యాసపాటవ మొనర్చి నేని యట్టిసాధకుండు శ్రీహరి సారూప్యము నొంది ముక్తుండగుననియు, దేవతలు మొదలగు భేదమును గల్పించుచున్న యజ్ఞానము నివర్తించిన పిదప గల్యాణ గుణ సమన్వితుండైయావిష్ణునకుం దనకును లేని భేదం బన్వాఁడేనియుం గల్పింపఁజాలఁడు.

క. నరవర యిటు బంధచ్యుతి
కొఱ కగు సంగాష్టకాఖ్య ◆ గురుయోగము వి
స్తరముగఁ జెప్పితి నింకన్
గరణీయం బెద్ది నాకుఁ ◆ గల్పింపు మనన్. 87

టీ నరవర=రాజా! ఇటు=ఈప్రకారము, బంధచ్యుతి కొఱకగు=సంసారబంధమోచనమునకైనట్టి, అంగా...ము - అంగాష్టకాఖ్య=అంగాష్టకమనుపేరంబరఁగిన, గురు=అతిశయంబగు, యోగము=సమాధిని, విస్తరముగన్=విపులమగునట్లు, చెప్పితిన్=వివించితిని, ఇంకన్=ఇఁకను, నాకున్, కరణీయంబు=చేయందగినది, ఎద్ది=ఏది, కల్పింపుము=చెప్పుము, అనన్=అనఁగా.

తా. ఓయి రాజా! ఈప్రకారముగా సంసార రూప బంధ మోచనంబునకై యంగాష్టకాఖ్యం బగు నుత్తమ యోగఁబు నెప్పితి నింక నేఁ జేయం దగినది యెద్ది యో తెలుపు మనఁగా నాఖాండిస్యుండు ముందు నచించుచున్నాఁడనుట.

తే. నృప కృతార్థుండ నైతి నా ♦ కింతకంటె
నర్థనీయంబు మఱి యెద్ది ♦ యనుచు నతని
కర్చఁ గావించి వల దన్న ♦ నతఁ డొసంగు
తనదు తొంటిరాజ్యంబునఁ ♦ దనయు నిలిపి. 88

టీ. నృప=కేశిధ్వజుండా! కృతార్థుండనైతిన్ = ధన్యుండనైతిని, నాకున్, ఇంతకంటెన్=ఈయోగముకంటెను, అర్థనీయంబు=కోరఁదగినది, మఱియెద్ది=మఱి యొకటియేది, అనుచున్, అతనికి=కేశిధ్వజునకు, అర్చఁగావించి=పూజయొనర్చి, వల దన్నను=వలపదన్నను, అతఁడు=అకేశిధ్వజుండు, ఒసఁగు=ఇచ్చినట్టి, తనదు...నన్-తనదు=తనయొక్క, తొంటిరాజ్యంబునన్=పూర్వపు రాజ్యమునందు, తనయున్=పుత్త్రికుని, ఉనిచి.

తా. ఓయి కేశిధ్వజుఁడా! ధన్యుండనైతి నీ యోగంబుకంటె వేఱఁదగినది యెద్దియును లేదనుమ నాకేశిధ్వజునకుం బూజఁ గావించి వలపదన్నను గేశిధ్వజుండిచ్చిన తన పూర్వపు రాజ్యమునందుఁ దన పుత్త్రికుని నియమించి.

వ. పురోహిత ప్రధానుల నప్రాప్తయౌవనుం డగు నతని మెలపి కొండని నియోగించి వారల దానసమ్మానాదులం బ్రోవు మని కుమారునకు నప్పగించి గోవిందచరణారవింద విన్యస్తమానసుండై ఖాండిక్యుం డుభయ కర్మంబులు డులిపి యవ్వనంబ తపోవనంబుగాఁ గొంతకాలంబు కేశిధ్వజోపదిష్టభక్తియోగానుసంధానంబున మధుమథన సాధర్మ్యంబు నొందెఁ గేశిధ్వజుండును దత్పుత్త్రునిఁ దత్పుధానులఁ దదీయ రాజ్య పరిపాలన కనిచి మగుడి మిథిలాపురంబు ప్రవేశించి యోగాశ్రయుఁడై భోగంబులం బుణ్యంబులు తదితరంబుల దురితంబులు ప్రక్షీణంబులుగా త్రోణీతలం బేలుచుండెం గావున ముముక్షున కుపాశ్రయణీయుం డధ్యోక్షజుండు పాండ్యక్షితీశా నీవతని భజియింపు మిదియె భక్తి యోగంబు దీనియందు నొక్క కొఱతగల దంతరాయంబు నొందినఁ బునర్భవంబుఁ బొందించి మఱి ముక్తిఁ జేర్చు నట్లగుట నింతకంటె సులభోపాయం బొయోధనంబున నయ్యధోక్షజుండు గాండీవి కుపదేశించిన శరణాగత ధర్మంబ నిరపాయధర్మం బని పరిణతాంతఃకరణుం డగు నతనికి మూలమంత్ర పూర్వకంబుగా ద్వయము ప్రసాదించి భాగవత ప్రధానుం గావించిన. 89

టీ. భాండిక్యుండు, పురోహితులను, ప్రధానులను, ఆప్రాప్తయౌవనుండగు =వయసురానివాఁడైయున్న, అతనిక్ = ఆకుమారుని, మెలపికొండని=తీర్చికొండని, నియోగించి=ఆజ్ఞాపించి, వారలక్ = ఆమంత్రిపురోహితులను, దాన...లక్ - దాన = ఈవులు, సమ్మాన=బహుమానములు, ఆసులక్ = మొదలగువానిచేత, ప్రోవుమని=రక్షింపుమని, కుమారున కప్పగించి=పుత్త్రికుని వశపఱిచి, గోవింద...డై-గోవింద=శ్రీవరియొక్క, చరణారవింద=పాదపద్మములయందు, విన్యస్త=ఉంచఁబడిన, మానసుండై=మనంబుగలవాఁడై, భాండిక్యుండు, ఉభయకర్మఫలంబులఁదులిపి=పుణ్యపాపములదుల్లఁగఁగొట్టి, అవ్యవధబ=తొలఁగనున్న యరణ్యంబై, తపోవనంబుగాక్ = తపమొనరించుననట్టి యాశ్రమముగా, కొంతకొలంబు=కొన్నివాళ్లు, కేశి...నక్ - కేశిధ్వజోపదిష్ట=కేశిధ్వజునిచేత నుపదేశింపఁబడిన, భక్తియోగాను సంధానమ్మునక్ = భక్తియోగము నాచరించుటచేత, మధు...నక్ - మధుమథన = శ్రీమన్నారాయణునియొక్క, సాధర్మ్యంబుక్ = సమానధర్మమును, ఒందెక్ = పొందెను, కేశిధ్వజుండును, తత్పుత్త్రుని =ఆభాండిక్యుని కుమారుని, తత్ప్రధానులక్ = ఆతని మంత్రులను, తదీయ రాజ్య పరిపాలనకనిచి=భాండిక్యునిరాజ్యమంతయు నేలుటకుఁబంపి, మనుడి=మరలి, మిథిలాపురంబు ప్రవేశించి=తాను మిథిలాపట్టణముసొచ్చి, యోగాశ్రయుండై,భోగబంధుల్ = సుఖాశుభనములచేత, పుణ్యాంబులు=పుణ్యకర్మంబులు, తదితరంబులక్ = వానికంటె వేఱైన చుఃఖానుభవములచేత,దురితంబులు=పాపములు, ప్రక్షీణంబులుగాక్ = నశించునటుల, 'ప్రారబ్ధకర్మణాభోగాదేనక్షయ' యనునట్టిన్యాయావలంబియై, క్షోణీతలంబేచుచుండెక్, కొనన=ఆటుగాన, ముముక్షునకు, ఉపాశ్రయణీయుండు= ఆశ్రయింపఁదగినవాఁడు, అత్యుద్ధోక్షజుండు=అవిష్ణుండె, పాండ్యక్షితీశా=ఓయి రాజా నీవు, అతనిక్ = అవిష్ణుని, భజింపుము=భజనసేయుము, ఇది భక్తియోగంబు, దీనియందునొక్క-కొఅంతగలను, అంతరాయంబు=విఘ్నము, ఒందినక్ = పొందినక్, పునర్భవంబుఁబొందించి=పునర్జన్మమెత్తించి, మఱిపిడప, ముక్తింజేర్చుక్ = పరమపదమునందుఁజేర్చును,అట్లఘటక్ = అలాగగుటచేత,ఇంతకంటె సులభోపాయంబు,అయోధనమునక్ = తొల్లిభారతయుద్ధమందు, అత్యుద్ధోక్షజుండు=అశ్రీకృష్ణుండు, గాండీవికిక్ = ఆర్జునునకు, ఉపదేశించిన శరణాగతధర్మంబు=శ్రీభగవద్గీతా చరమశ్లోకోక్తధర్మంబే, నిరపాయధర్మంబు=ఆపాయరహితమైన ధర్మము,అని=ఇట్లని, పరిణతాంతఃకరణుఁడగు=పరిపక్వమనస్కుఁడైన, అతనికి = ఆపాండ్యరాజునకు, మూలమంత్ర పూర్వకంబుగాక్ = శ్రీమదష్టాక్షరీమంత్ర సహితంబుగా, ద్వయంబు=వాక్యద్వయంబును, ప్రసాదించి = అనుగ్రహించి, భాగవతప్రధానుక్ = భాగవతోత్తమునిఁగా, కావించినక్ = చేయఁగా.

మ. వకుళాలంకృత యోగిహృన్నిలయ భాస్వత్పాండు భాస్వన్మ యూం
బక నాభీజలజాత సూత విధి సంప్రాప్తస్మరారిష్ట ము
ష్టికఠోరార్పణ కర్కరీఫలిత కేశిక్రూర రక్తోంగకా
కృకవాకుధ్వజ దీర్ఘి కాప్లవతపఃక్లేశోన్నవాద్యుత్సకా. 90

టీ. వకుళా...యు - వకుళ=పొగడపువ్వులచేతను, అలంకృత = అలంకరింపఁబడిన, యోగి=నమ్మాళ్వారనుయోగియొక్క, హృత్=హృదయము, నిలయ=గృహముగాఁగలవాఁడా! భాస్వ...క - భాస్వత్=సూర్యునియొక్క, పాండు= తెల్లనైన, భాస్వత్=కాంతిగల చంద్రునియొక్క, మయ=స్వరూపమైన, అంబక=నేత్రద్వయముగలవాఁడా! ని. 'స్యాదంబకమిషేదృశి' యని నిఘంటువు. నాభీ...ష్ట - నాభీజల జాత=బొడ్డుతామరయందు, సూత=పుట్టిన, విధి=చతుర్ముఖునిచేతను, సంప్రాప్త= పొందఁబడిన, స్మర=మన్మథునికి, అరిష్ట=శత్రుఁడైన శివుఁడుగలవాఁడా! (విష్ణువు నాభిన బ్రహ్మయు నతనినాభిన రుద్రుఁడును బుట్టిరనుట) ముష్టి...కా - ముష్టి=పిడికిలియొక్క, కఠోర=నిష్ఠురమైన, అర్పణ=ఈవికి (అనఁగా ముష్టిఘాతమున కనుట), కర్కరీఫలిత=దోసపండుగాఁ జేయఁబడిన, ని. 'ఊర్వారుఃకర్కరీస్త్రియా' మ్మని నిఘంటువు. కేశి=కేశియనునట్టి, క్రూర=రక్తుఁడగురిక్షసునియొక్క, అంగకా= దేహముగలవాఁడా, కృకవాకుధ్వజ=కోడిజెండాగల కుమారస్వామియొక్క, దీర్ఘికా=సరస్సునందు, ప్లవ=ఈఁతలాటగల, తపక్లేశ=గ్రీష్మర్తుసంబంధమగు తపస్సుయొక్క, ఉత్సవ=మహోత్సవమును, ఆది=మొదలగువానియందు, ఉత్సుక=ఆసక్తుఁడైనవాఁడా.

తా. భాగవత ప్రధానుండగు నమ్మాళ్వారు హృదయమందుఁ గ్రుమ్మరుచున్నట్టియు సూర్యచంద్రులు నేత్రములుగాఁగలయట్టియు తనవలనఁ బుట్టినట్టి చతుర్ముఖుని యందుం బుట్టిన రుద్రుఁడుగల యట్టియుఁ గఠోర మగు ముష్టిఘాతముచేత దోసపండుంబలెఁ బగల్వఁబడిన కేశిదనుజుఁడు గలట్టియుఁ గ్రీష్మర్తునందు స్వామిపుష్కరిణిలో నీఁదులాడుట యను నుత్సవమునందు చుత్సుకుఁడవైనవాఁడా! యని తాత్పర్యము.

క. ఊరీకృతపాండవరథ, సారథ్యసయూథ్యగోపశాబకసహకే
లీరత భక్తప్రహ్లా, దారచితస్తోత్రపులకితాంచితగాత్రా. 91

టీ. ఊ...థ్య - ఊరీకృత = అంగీకరింపఁబడిన, పాండవ=అర్జునునియొక్క, రథ=ఆరదముయొక్క, సారథ్య=సూతత్వముగలవాఁడా! సయూథ్య...రత-సయూథ్య=చెలికాండ్రైన, గోపశాబక=గొల్లపిల్లవాండ్రతోడను, ని. 'పృథుకశ్చాబకశ్శిశుః' అని నిఘంటువు సహకేళీ = కూడంగ్రీడించుటయందు, రత=ఆసక్తిగలవాఁడా! భక్త...త్ర - భక్త=అనురక్తుఁడైన, ప్రహ్లాద=ప్రహ్లాదునిచేత, విరచిత=విశేషముగాఁ

జేయంబడిన, స్తోత్ర=స్తుతిచేత, పులకిత=సంజాత పులకమైన, ఆంచిత=ఒప్పుచున్న, గాత్రుడు=దేహముగలవాఁడా.

తా. అర్జునుని రథమునకు సారథియైనట్టియు వయస్యులగు గొల్లలతోడి క్రీడల యం దాసక్తిగలయట్టియు భాగవతుం డగు ప్రహ్లాదునిచేతఁ జేయఁబడిన స్తోత్రముచేత నైన రోమాంచముచే నొప్పుచున్న దేహముగలవాఁడా యని తాత్పర్యము.

స్రగ్విణి. ఆస్థితాహీంద్రశ య్యాదవీయ స్తర
ప్రస్థితాంఘ్రీ శ్రిత వ్రాతచేతోఘదా
కస్థలప్రస్పృశ త్కాళియశ్వేళమూ
ర్ధస్థలీనృత్తమ త్తల్లిహల్లీసకా. 92

టీ. ఆస్థితా...య్యా - ఆస్థిత=శయనింపఁబడిన, ఆహీంద్ర = శేషుఁడనెడు, శయ్యా=పాన్పుగలవాఁడా! దవీ...ఘ్రి - దవీయ స్తర=మిగులపాడువుగ, ప్రస్థిత=నడచిన, అంఘ్రి=పాదములు గలవాఁడా! శ్రితవ్రాత=భక్తసమూహమునొక్క, చేతః=మనంబులందలి, అఘ=పాపములను, దా=ఖండించువాఁడా! (దో=అవఖండనే అని ధాతువు), కస్థల...కా - కస్థల=ఊదకప్రదేశములు, ప్రస్పృశత్=స్పృశించుచున్నట్టి యనఁగా నుదకమంటున్న, కాళియ=కాళియుఁడను సర్పమునొక్క, శ్వేళ=విషయుక్తమైన, మూర్ధస్థలీ=శిరస్ప్రదేశమంఁ, నృత్తమత్తల్లి - నృత్తశ్లేష్మమైన, హల్లీసకా =హల్లీసకమను తాండవము గలవాఁడా.

తా. శేషశాయియైనట్టియు వామనావతారమంఁదు గడుదూరముగ నుంచఁబడిన యంఘ్రియుగముగలయట్టియు నాశ్రిత జనపుంజ చిత్తస్థితంబులగు పాపంబులఁ బోఁగొట్టునట్టియుఁ గాళియుండనురక్కసుని శిరంబున నృత్తమొనర్చినట్టి యోశ్రీహరీ యని గ్రంథకర్త యొనర్చినధ్యానము.

మ. ఇది పాత్రీప్రహరేశ్వరప్రభృతి బంహిష్ఠోత్కలానీక గు
ప్త దివిస్పృక్పటుయంత్రికొండపలి హృద్బాహాసి కద్రాజదీ
వ్యదుదారోద్యమకృష్ణరాయనృప సంజ్ఞాస్మత్కృతాముక్తమా
ల్యద నాశ్వాసము హృద్యపద్యము తృతీయం బై మహిం బొల్పగున్.

టీ. ఇది, పాత్ర...దీ - పాత్రప్రహరేశ్వర ప్రభృతి=పాత్ర ప్రహరేశ్వరులు మొదలైన, బంహిష్ఠ=మిక్కిలి యధికులైయుండెడి, ఉత్కల=ఒడ్డరాజులయొక్క, అనీక=సమూహముచేత, గుప్త=రక్షింపఁబడిన, దివిస్పృక్పటుయంత్రికొండ పలిహృత్ =ఆకాశము నొరయుచుండెడు సమర్థమైన యంత్రములు గలిగియుండెడి కొండపల్లిదుర్గమును హరించుమనుండెడి, బాహా=భుజమందలి, అసి=ఖడ్గమునియొడు,

కద్రూజ=సర్పములయొక్క, దీప్యత్=ప్రకాశించుచునుండెడి, ఉదారోద్యమ = మహోద్యోగముగలిగిన, కృష్ణరాయనృపసంజ్ఞాస్తత్=కృతత=కృష్ణరాయలనియెడిపేరుగలిగిన నాచేతఁ జేయఁబడిన, ఆముక్తమాల్యదక్=ఆముక్తమాల్యద యనియెడు ప్రబంధమునందు, హృద్యపద్యము=మనోహరపద్యములుగల, ఆశ్వాసము, తృతీయంబై = మూఁడవదియై, మహిన్=భూమియందు, పొల్పగున్=ఒప్పుఁగాత.

గద్యము. ఇది శ్రీదక్షిణామూర్తిమంత్రోపాసనా సమాసాదితాఖండ సాహితీధురీణుండు నాత్రేయగోత్ర పవిత్రుండును వావిళ్లవంశ పయోరాశి రాకాసుధాకరుండు నగు రామస్వామిశాస్త్రిచేత ననేక పూర్వవ్యాఖ్యానాభిప్రాయంబులఁ బర్యాలోచించి రచియింపఁబడిన రుచిసమాఖ్యానం బగు నాముక్తమాల్యదా వ్యాఖ్యానంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ ర స్తు.

ఆ ము క్త మా ల్య ద

స వ్యా ఖ్యా న ము.

చ తు ర్థా శ్వా స ము.

క. శ్రీమందిరభుజమధ్యమ
గోమండలకర్షివేణు|గుంభన దృప్య
ద్భామాహృతసురజనయి
త్రీమణితాటంక వృషగి|రిస్థ ఖగాంకా. 1

టీ. శ్రీ.. మ-శ్రీ=లక్ష్మీదేవికి, మందిర-నివాసస్థానమగు, భుజమధ్యమ = నక్ష|స్థలముగలవాఁడా! గోమం...న-గోమండల-ధేనుసమూహమును, కర్షి = ఆకర్షించు చున్న, వేణు=పిల్లఁగ్రోవియొక్క, గుంభన=పూరించుటగలవాఁడా! దృప్య...క-దృప్యత్ భామ-దృప్యత్-గర్వితుఁడగు, భామ=భూసుతుండగు నరకాసురునిచెలన, అహృతి=అపహరింపఁబడిన, సురజనయిత్రీ = దేవతామాతయగు నదితియొక్క, మణి తాటంక-రత్నమయకర్ణభూషణములుగలవాఁడా! వృషగిరిస్థ=వేంకటాచల నివాసా! ఖగాంకా=గరుడకేతనా.

తా. నరకాసురుఁ డిడి|కర్ణతాటంకములు తనపరాక్రమమువిలనఁ దెచ్చియుం డెను; వానిని శ్రీకృష్ణుండు మరలఁ దీసికొనె నని శ్రీభాగవతప్రసిద్ధము. తక్కినవి వేంకటరమణస్వామికి విశేషణములు.

వ. అవధరింపు మాసమయంబున. 2

టీ. ఇది గ్రంథకర్త స్వామికి విన్నవించెడు మాట. ఆసమయంబునన్ = విష్ణుచిత్తుఁడు పరతత్త్వనిరూపణముఁ జేసిన సమయమందు.

మ. బలిమిం గ్రంపఁగఁ బోలెఁ బొయవడుచుం|బర్యాయభంగంబునన్
గలనూలెల్లను నంచు మోవఁ దెగి రా|గాఁ గొంత నేపుండి తా
బెలుచన్గంటు పుటుక్కనం దునిసి వే|పృథ్వీం బడెన్జాలె మి
న్నుల మ్రోసె న్నురదున్దుభు ల్గురిసెఁ బె|న్పోనై విరుల్వోర్వనన్.

టీ. బలిమిక్ = బలాత్కారముచేత, త్రెంపఱఁబోలెన్ = త్రెంచివేయుట చేత నన్నట్లు, పాయవడుచుక్ = విచ్చిపోవుచు, పర్యాయభంగంబునక్ = పర్యాయ= క్రమముగా, భంగంబునక్ = తెగుటచేత, కలనూలెల్లను = అసూత్రమంగఁ గలిగియున్న నూలంతయును, అంచమొనక్ = చివరదనుక, తెగిరాఁగాక్ = తెగివచ్చుచుండఁగా, కొంతసేపుండి=కొంతకాలమచ్చటనుండి, తాక్ = జాలెయనుట, పెలుచక్ = కఠినముగా, గంటు = ముడుపు, పుటుక్కనందునిసి = పుటుక్కనుశబ్దము గలుగునట్లుగా భిన్నమై, వే = త్వరితముగా, జాలె = సరహాలసంచి, పృథ్విక్ = భూమియందు, పడెక్. ఆంత, మిన్నుల్క = ఆకాశమందు, సురసుందుభుల్ = దేవతాభేరులు, క్రమోసెక్ = ధ్వనిచేసెను, విరుల్ = పుష్పములు, పెన్మోనై = పెద్దసర్పమై, బోగనక్ = బోరనిధ్వనిగలుగునట్లు, కురిసెక్ = వర్షించెను.

తా. విష్ణుచిత్తుఁడు పరతత్త్వనిరూపణము సేయఁగా నంతసమున్ను విద్వాంసులమ్ముగా వ్రేలఁగట్టించియున్న సరహాల సంచికిఁ జుట్టియున్న సూత్రమందలి నూలంతయును దనకుఁ దానే తెగి యంచునకు వెడలఁగా ముడుపు పుటుక్కనుధ్వని సేయుచు సూత్రముండి తునిసి జాలె క్రిందఁ బడెననియును, అపరతత్త్వ నిర్ణయమునకు దేవతలు సంతోషించి గందుభులు మ్రోయించి పుష్పవర్షములు గురియించిరనియు భావము.

శా. ఆవేళ న్బతి పారితోషికము లీ ♦ నందంద పంపక్ భృమ
త్సేవివ్రాతముచే ద్రుతస్ఖలిత యై ♦ దీప్యన్మణిస్వర్ణభూ
షావాసచ్ఛటజానుదఘ్న యగుచు ♦ స్సంసచ్ఛతుశ్శాలికా
ర్థై వేశ్మాంతరపద్ధతి న్నెరసె గో ♦ త్రాచిత్రమాల్యం బనన్. 4

టీ. ఆవేళక్ = అసమయమందు, పతి = పాండ్యరాజు, పారితోషికములు = సంతోషపు బహుమతులను, ఈక్ = ఇచ్చుటకై, అందంద = అచ్చటచ్చటనే, పంపక్ = సేవకులనుబంపఁగా, భృమ...చేన్ = భృమత్ = తొట్రుపడుచున్న, సేవి = సేవకులయొక్క, వ్రాతముచేక్ = సమూహముచేత, ద్రుతస్ఖలితయై = త్వరితముగా జాఱిన దై, దీప్యన్మణిస్వర్ణభూషావాసచ్ఛట (ఇది కర్తృపదము), దీప్యత్ = ప్రకాశించుచున్న, మణి = రత్నములుచెక్కిన, స్వర్ణభూషా = బంగారు సొమ్ములయొక్కయు, వాస = వస్త్రములయొక్కయు, ఘట = సమూహము, సంస...ఆక్ = సంసత్ = సభాసంబంధినియను, సతుశ్శాలికా = నాలుగు శాలలుగల మండపము యొక్కయు, గర్భ వేశ్మ = బొక్క = సపుటింటియొక్క, ఇమి, అంతగ = మధ్యప్రదేశమందలి, సద్ధతిక్ = మార్గమందు, జానుదఘ్నయగుచుక్ = మోకాలిలోతై, గో త్రా...బనక్ = గోత్రా = భూమియొక్క, చిత్ర = వానావర్ణములగల, మాల్యంబవన్ = మాలికాలంకారమో యనునట్లు, నెరసెన్ = వ్యాపించెను

తా. పాండ్యరాజసమయమంత్రు సంతోషించి విష్ణుచిత్తుడు మొదలగు వారికి బహుమతులొసంగుటకై పైపైని సేనకులను బొక్కసములకుం బంపఁగా వా రాయుధాగ్రాణముసుండి రత్నములుచెక్కిన కనకభూషణములను వస్త్రముల నవ్వారిగాఁ దెచ్చునప్పుడు త్వరపాటుచేత వారిచేతులలో నుండి జాఱిపడిన యవి రాజు మొదలగువారు గూర్చున్న సభామంటపము మొదలుకొని బొక్కసమువఱకు మార్గ మధ్యమందు మోఁకాలియెత్తున నిండియుండెనని భావము. దీనిచే జాఱిపడిన రత్నాభరణాదులే యంతమిక్కుటముగా నుండఁగా బహుమతులిచ్చిన గజ్జెలదులకు లెక్కయే లేదనుట. ఆలం. అర్థాపత్త్యుత్ప్రేక్షలు

ఆ. వేదవేద్యమైన ♦ విష్ణుతత్త్వం బిట్లు
వాదు గెలిచి తెలిపి ♦ వసుమతీశు
భక్తి నోలలార్చి ♦ భగవత్ప్రపన్నుఁగాఁ
జేసి లోకహితము ♦ సేయుటయును. 5

టీ. ఇందు విష్ణుచిత్తుఁడను కర్తృపద మధ్యాహార్యము. వేదవేద్యమైన=వేదములచేఁ దెలియఁదగిన, విష్ణుతత్త్వంబు=నారాయణతత్త్వమును, ఇట్లు, వాదుగెలిచి=వాదమునగెలిచి, తెలిపి=బోధించి, వసుమతీశుఁ=పాండ్యరాజును, భక్తిఁ=భక్తిరసమందు, ఓలలార్చి=తేలఁజేసి, భగవత్ప్రపన్నుఁగాఁ=భగవత్=శ్రీమన్నారాయణునియందు, ప్రపన్నుఁగాఁ=ప్రపత్తిగలవానిఁగా, జేసి=ఒనరించి, లోకహితము, లోకి=లోకములకు, హితము=ఉపకారమును, చేయుటయును=చేయఁగానే.

శా. అద్ధావాగ్విబుధమ్మ్ల మాహోవచనక♦వ్యాహార మాహావచ
స్సిద్ధమ్మ్ల కృతతాం గతఃకలి రితి♦ శ్రీసూక్తివిద్యాధర
మ్మిద్ధోద్ధత్య మగాల్లయంహి కుధియాం♦ మిత్థం వద త్కిన్నర
మ్మద్ధీరాగ్రణి గెల్పుటుత్సవమునం♦ దయ్యె న్నభమ్మంతయున్. 6

టీ. నభమ్మంతయున్=ఆకాశమెల్లను, ఆధీర...యున్=ఆధీరాగ్రణి=ధీరాగ్రగణ్యుడగు నావిష్ణుచిత్తునియొక్క, గెల్పుటుత్సవమునం=విజయోత్సవమునందు, అద్ధావాగ్విబుధమ్మ్ల - అద్ధా - యుగార్థమనెడు, (అద్ధా యన్నది సత్యార్థక మైన యవ్యయము.), వాక్ - మాటలుగల, విబుధమ్మ్ల=(దేవతలు) నిలదియు, ఆహోవచనక వ్యాహారము - ఆహో=ఆశ్చర్యమును, వచన=పలుకులుగల, వ్యాహారము = పితృదేవతలుగలదియు, 'హవ్యకవ్యైదైవపిత్ర్యే'యని యమరము, ఆహోసచిస్సిద్ధమ్మ్ల - ఆహో=చిత్రమనెడు, వచన=పలుకులుగల, సిద్ధమ్మ్ల=సిద్ధులుగలదియు, ఆకృతతాంగతఃకలి రితి శ్రీసూక్తివిద్యాధరమ్మ్ల - కలి = కలియుగము, కృతతాం = కృతయుగమోటను, గతః=పొందెను, ఆ=ఆశ్చర్యము, ఇతి = ఇట్లను, శ్రీసూక్త = శ్రీవాక్కులుగల,

విద్యాధరమ్ము = విద్యాధరులుగలది గు, ఇద్ధోద్ధత్యసుగాల్లయుంహికుధియామిత్థంపద త్రిన్నరమ్ము - సుధియామ్=పస్వితబుద్ధులు గలవాఁడ్రయెుక్క, ఇద్ధోద్ధత్యమ్-ఇద్ధ= స్పద్ధిఁబొందియున్న, ఔద్ధత్యమ్-ధార్ష్యము,లయమ్=నాశమును, ఆగాద్ధి- పొందెను గదా, ఇత్థంనవత్=ఇట్లుచెప్పుమన్న, కిన్నగిమ్ము = కిన్నరులుగలది గు, ఆయ్యెక్=ఆయెను, అద్ధానాగ్విబుధమ్మగునది మొదలుగా నైదు కేవలసంస్కృతేములవలెఁ గనఁబడు వాక్యములనడుమ నున్న యుద్ధాపవదములు వానికి వేఱుచేఱఁ బరమంనున్న వాగాదిసంస్కృతశబ్దములతోఁడ నన్వయించుమంచి విబుధాదిశబ్దములు సమాసాంతగత ములై తత్సమంబులగుచు నుండుటనెల నపదాన్వయాయ సుప్తిఙ్ త్వాతుమునా మను సూత్రంబునకు విరుద్ధమ్ము గాకుండుటఁజేసి సుసంగతంబు లయ్యెను.

తా. ఆవిష్ణుచిత్తుండు వాదమున జయించినప్పు డాకొశేమందుఁ జేరియున్న దేవ తలు సత్యమనియును, పిశ్చదేవత లహో యనియును, సిద్ధులాహోయనియును, విద్యా ధరులు కలియుగము కృతయుగమాయె నిది యెంగవింత యనియును, కిన్నరులు హర్షజలబిందు మకరందనిష్యందమును, మెచ్చి సంతసిల్లి పలుకుచుండిరని భావము.

సీ. సెలవులు నాఁకుచు ♦ వెలియరుంగులు సూడ,
కరిగి పాదూవాహు ♦ నరయువారు
తమమోములు నుండునం♦దలము గానక దాఁటి,
పేరెలుంగున బెస్తఁ ♦ జీరువారు
నగరు వెల్వడుదాఁకఁ ♦ దెగి పోయి మతి నిల్చి,
తోడివిద్వాంసులఁ ♦ గూడువారు
నెదురైన తమవాని ♦ గృహకృత్య మడిగి వాఁ,
డనునవి తప్ప నూఁ♦కొనెడివారు

తే. వాద మేమాయె సన్న భూ♦వరునిపట్టి
పాత మాదాసరికిఁ గల్గి ♦ బ్రతికె ననెడు
వారు నౌ లెం డిటు విమర్శ♦దూరమైన
వాకిట వసించు నెవ్వఁ డ♦న్వారు నగుచు. 7

టీ. ముంగు సెచ్చెదు సభ్యములోనుండు విద్వాంసులను కర్తృపద మధ్యా హార్యము. ఇదినఅలో వాదముసేయుచున్న యితరవిద్వాంసులు, సెలవులు-ఊర్ధ్వా ధరోష్ఠసంధికోణములను,నాఁగుచున్=విన్నఁదనమున నాకికొనుచు, వెలియరుంగులు =నగరు వాకిట నున్న పిల్లలను, చూడకి = వీక్షింపకయే, అరిగి = అవలఁబోయి, పాదూవాహున్=పా దుకలు దెచ్చువానిని,ఆరయ వారున్=వెదకెడువానిను,వాకిటి

తిన్నెలమీఁదనున్న తమ సాదుకలు చెచ్చెడు సేవకులను గానక ఆవల నరిగి వెదకు చుండి రనుట. తమ్రాలక్=తమయొనటనే, ఉండునందలముక్ = ఉన్నయందోలి కను, కానక=చూడక, దాటి=అతిక్రమించి, పేరెలుంగునక్ = పెద్దకంఠనాదము చేత, బెస్తక్=బోయిని, చీయవారక్=పిలిచెదువారును, నగరువెల్వడుదాఁకక్= రాజగృహము విడుచువఱకు, తెగిపోయి=కేడించిపోయి, మటి=పిమ్మట, నిల్చి=నిలు చుండి, తోడివిద్వాంసులక్=తమతోడిపండితులను, కూడువారుక్=కలిసికొనువా రును, రాజుధ్యముచేత నొండొరు లచ్చటఁ గలియక నగరుదాటి పోయి యొకరితో నొకరుగూడిరనుట. ఎఱుఁగన=తమకెదురుపడిన, తమవానిక్=తమకు సంబంధించినవా నిని, గృహకృత్యము=తమయింటివార్తను, అడిగి=ప్రశ్నచేసి, వాఁడు=ఆయడుగఁ బడినవాఁడు, ఆనువి=చెప్పెడు మాటలను, తెప్పక్=మనస్సునకుఁ దగులనియట్లు, ఊఁకొనెడువారు = ఊఁకొట్టెడువారును, తమయింటనుండి వచ్చినవాఁడు తమ కెరుకుపడఁగా వానిఁ దమ యిండ్లవార్త యడిగి వాఁడు చెప్పెడు పల్కులయందు మనస్సులేక జరిగిన వాదమంచే మఱి గలిగి యూరక యూఁకొనుచుండి రనుట. వాదమేమాయఁ=వాదుచెల్లినవిధమేమి, అన్నక్=అని ఎవరేని యడుగఁగా, భూ నెరుని పక్షపాతము = రాజుయొక్క పక్షపాతము, ఆదాసరికిక్ = ఆవిష్ణుచిత్తున కనుటకు బహులుగా దిరస్కారోక్తిగ నాదాసరివాని కనిరనుట. కలిగి=ఉదయించి, బ్రతికెక్=ఆదాసరి జీవించెను, రాజు పక్షపాతమునలన నావిష్ణుచిత్తుఁడు బ్రతికెనే కాక నిక్కముగను మేమే జయించితి మని చెప్పిరనుట, ఆనెడు వారును = అని చెప్పెడువారును, బొలెండు = శ్రీ నుద్దమింపుఁడు, ఇటు = ఈవిధముగా, విమర్శదూరమైన = విచారణకు దూరమను, వాకిటక్ = ద్వారమందు, ఎవ్వఁడు ఏసిందుక్ – ఎవ్వఁడు నిలుచును? అక్కవాఁ నగుచుక్ = అని పలికెడువారున్నై, కలిసి యని ముందటిపద్యమున కన్వయము. ఇట్లు న్యాయవిమర్శలేని రాజు ద్వా రమం చెవ్వఁడును నిల్వఁగూడ దని గనుట. ఇక్కడఁ బరాజితులయిన విద్వాంసుల స్వభావము వర్ణింపఁబడెఁగావ స్వభావోక్త్యలంకారము.

తే. కలిసి యొకకొంతసేపు శృంగాటకముల
నగరుదెసఁ జూచుచునె మంత్రంబు లాడి
చనిరి విద్వాంసు లిండ్ల కంజనవిభుండు
రూఢి కతనిమహాగజారూఢుఁ జేసి. 8

టీ విద్వాంసులు = అపండితులు, శృంగాటకములక్ = నలుత్రోవలు గలి సెడు చోటులయందు, కలిసి = కూడుకొని, నగరుదెసక్ = రాజగృహముతట్టు, చూచుచునే = వీక్షించుచునే, మంత్రంబులాడి = రహస్యములాడి, ఇండ్లకుఁ జనిరి=

తమ గృహములకుఁ బోయిరి. అజనవిభుండు = ఆపాండ్యరాజు, రూఢికిఁ = ప్రసిద్ధి కొఱకు, అతనిఁ = అవిష్ణుచిత్తుని, మహాగజారూఢుఁ - మహాగజ = పెద్దయేనుఁగు మీఁద, ఆరూఢుఁ = ఎక్కినవానిఁగా, చేసి = ఒనరించి; పురి నేఁగించి యను ముందటి పద్యముతోఁ నన్వయము.

మ. పురి నేఁగించి తదీయ మైననగరం♦బుం జేర్పు డంచు స్వడిఁ
దోరలఁ రాజకుమారులఁ బనుపఁగాఁ ♦ దూర్యస్వనంబు ల్నిరం
తరవందిస్తుతులుం జెలంగ గజఘం♦టావారకాంతాంఘ్రినూ
పురము ల్మ్రోయఁగ నొల్చి వా రిరుగడం ♦ బో మార్గమధ్యంబునఁ.

టీ. పురిఁ = మధురాపట్టణమును, ఏఁగించి = మెఱుపడిఁ జేయించి, ఊరేఁగించి యనుట తదీయమైన = అవిష్ణుచిత్తునిసంబంధియైన, నగరంబుఁ = పట్టణమగు శ్రీవిల్లి పుత్తూరిని, చేర్పుడంచుఁ = ప్రవేశపెట్టుండని, పాండ్యరాజనుట. దోరలఁ = రాజులను, రాజకుమారులఁ = రాచకొమరులను, పనుపఁగాఁ = పంపఁగా, తూర్యస్వనంబుల్ = వాద్యఘోషములును, నిరంతరవందిస్తుతులఁ = ఎడతెగని బట్టులకైవారములును, చెలఁగఁ = విస్తరిల్లుచుండఁగా, గజ...ల్ - గజఘంటా = ఏనుఁగులకుఁ గట్టిన గంటలును, వారకాంతాంఘ్రినూపురముల్ = ఆటకత్తియలయొక్క పాదముల యందలి అందియలును, మ్రోయఁగాఁ = ధ్వనిసేయుచుండఁగా, వారు = రాజులు, రాజకుమారులు, నందిమాగధులు, వారకాంతలు మొదలగువారు, ఇరుగడఁ = పార్శ్వద్వయమందు, ద్విగుణసమాసము; పోఁ = పోవుచుండఁగా, మార్గమధ్యంబునఁ = నడితెరువునందు, క్రియ ముందటి పద్యమం దున్నది.

ఉ. ఇంగిలికంబునం దడిపి ♦ యెత్తు కసీసపురేంచెమో యన
న్నింగి గరుత్పరంపరల ♦ నిగ్గున లేదొగ రెక్కు నంత వీ
చెం గలశాబ్ధిమీఁగడల♦జి డ్డేఁగించెడు కమ్మగాడ్పు నిం
డెం గడు మ్రోత పెన్గిరువ♦డిం గని రాఖగరాజు మూఁపునఁ. 10

టీ. నింగి = ఆకాశము, ఇంగిలికంబునఁ = హింగుళశబ్దార్థమగు నింగిలికము చేతను, తడిపి - ఆర్ద్రముఁజేసి, ఎత్తు = పైకెత్తిన, కసీసపురేంచెమో = నీలవస్త్రమో, అనఁ = అనునట్లుగా, గరు...నిగ్గునఁ - గరుత్ = ముందు చెప్పఁబడు పెరియ తిరువడి రెక్కలయొక్క, పరంపరలఁ = పంక్తులయొక్క, నిగ్గునఁ = కాంతిచేత, లేదొగ రెక్కునంతఁ = తిరుణారుణకాంతి గలుగునంతలోనే, గరుత్మంతుని రెక్క లెఱ్ఱనివిగావున వానికాంతులచే నాకాశమెఱ్ఱనయ్యెననుట. కల...డ్డు - కలశాబ్ధి = పాలసముద్రమునొక్క, మీఁగడల = మీఁగడలయొక్క, జిడ్డు = జిడ్డువాసనను, ఎటేఁగించెడు = తెలిపెడు, కమ్మగాడ్పు = సుగంధవాయువు, వీఁచెఁ = విసరును. గరు

త్మంతుఁడు కదలఁగానే యాయన యొక్కలవలనఁ బుట్టిన వాయువు క్షీరసముద్రపు మీఁగడలవాసనను రేపఁగా నావాసన లావాయువుతోఁ గూడ వచ్చె ననుట. క్రోఁత=పెద్ద ధ్వని, కడుఁక = మిక్కిలి, నిండెఁక = సంపూర్ణమయ్యెను. పెన్దిరు పడిఁక=పెరియ తిరువడియని ద్రవిడభాషయందు శ్రీవైష్ణవసంకేతితమైన నామము గల వైనతేయుని, కనిరి = ఆరాజులు మొదలగువారు సూచిరి, అఖగరాజు మూఁపునఁక-అఖగరాజు=అపక్షీంద్రుఁడగు గరుత్మంతునియొక్క, మూఁపునఁక = స్కంధమందు, క్రియ ముందటి పద్యమునం దున్నది.

తా. విష్ణుచిత్తునకుఁ బ్రత్యక్ష మగుటకు శ్రీ క్షీరసముద్రము నుండి స్వామి వెడలఁగానే గరుత్మంతుని యొక్కల యెల్లికాంతిచేత నాకాశ మింగిలీకముతోఁ దడిపి యొత్తిన నీలిగుడ్డవలె నీలలోహితవర్ణము గలిగియుండె నింతలోనే పాలమీఁగడ జిడ్డువాసనలతో వాయువులు విసరె నంతలోనే గరుత్మంతుని యొక్కల ధ్వని వినంబడె నింతలో నతిశీఘ్రవంతుండగు గరుత్మంతుండు గానఁబడియె నంత నలేని పీఁపుమీఁద స్వామియుఁ దోఁచె నని భావము.

సీ. చిగురుఁబొట్లపుదోయిఁ ♦ జెందమ్ములనఁ దార్క్ష్య,
హస్తోదరముల దివ్యాంఘ్రి లమర
నునుఁగప్పుమేనఁ దోఁచిన తదర్వచ్ఛాయ,
లీలఁ దాల్చుపసిండిఁచేల మెఱయ
వ్రాలిన యోగివర్గము నిర్మలాంతఃక,
రణములుఁబోలె హరములు దనర
సిరికి బుట్టింటినెఁచ్చెలు లౌట మనవికి,
డాసె నా మకరకుండలము లమర

తే. శ్రిత సిత మరాళ వాత్యాభిహత పరాగ
వలయమండిత కల్పశాఖలో యనంగ
శంఖచక్రాంచితోరుహస్తములు దనర
దోఁచెఁ గమలేక్షణుండు చతుర్భుజుండు. 11

టీ. చిగురు...న్ - చిగురుఁబొట్లపు=చివుళ్లపొట్లమువొయిక్క, దోయిక్ = ద్వంద్వమందు, చెందమ్ములనక్ = ఎఱ్ఱదామరపువ్వులనునట్లు, తార్క్ష్య...ములక్-తార్క్ష్య=గరుత్మంతునియొక్క, హస్తోదరములక్ = కరతలపుటములయందు, దివ్యాంఘ్రిలు=శ్రీపాదములు, ఆమరక్ = పొందుపడఁగా, నునుఁగప్పుమేనక్ = నిద్దమగునీల వర్ణముగల దివ్యమంగళవిగ్రహమందు, తోఁచిన=ప్రతిఫలించిన, తదర్వ=ఆవాహన

మను గరుత్మంతునియొక్క, ఛాయలీలన్ = కాంతివలె, తాల్చు...చేల = తాల్చు= ధరియించిన, పసిండిచేల=కనకాంబరము, మెఱయన్=ప్రకాశించుచుండఁగా, వ్రాలిన...తెన్=వ్రాలిన=చేరినట్టి, యోగినర్గము=యోగీశ్వర సమూహమునొయొక్క, నిర్మలాంతఃకరణములఁబోలెన్=నిష్కళంకములగు అంతరంగములవలెను, వ్రాలిన యను శబ్ద మంతఃకరణశబ్దముతో నన్వయించునది. ఇది సమస్తపదము. హారములు = ముక్తాహారములు, తనరన్=ఒప్పుచుండఁగా, సిరికిన్=శ్రీదేవికి, పుట్టి...టన్=పుట్టింటి=జనకగృహసంబంధులైన, నెచ్చెలులౌటన్=స్నేహితులౌటచేతను, మనవికిన్=విన్నవించుటకు, డాసెనాన్=సమీపించెనో యనునట్లు, మకరకుండలములు=మకరాకారకర్ణభూషణములు, అమరన్, శ్రీదేవియును మకరములను సముద్రమునందే జనించుటంజేసి లక్ష్మీకిఁ బుట్టినయింటి స్నేహములు గలవి గావున మిక్కిలి చనువు గలిగి శ్రీయఃపతి వీనుల సమీపమునకుఁ జేరనునట. శ్రిత...లా-శ్రిత=చేరియున్న, సిత=తెల్లనైన, మరాళ=హంసచేతను, వాహ్యా=సుడిగాడ్పుచేత, అభిహత=రేఁపఁబడిన, పరాగ=కెందూళియొక్క, వలయ=వెలయము చేతను, మండిత=అలంకరింపఁబడిన, కల్పశాఖలాయనంగన్=కల్పవృక్షపుకొమ్మలో యనునట్లు, శంఖ...లు-శంఖ=పాంచజన్యము చేతను, చక్ర=సుదర్శనము చేతను, అంచిత=ఒప్పుచున్న, ఉరు=దీర్ఘములైన, హస్తములు=భుజములు, తనరన్=ప్రకాశింపఁగా, శంఖము హంసవలెను, చక్రము పరాగ వెలయము వలెను, భుజములు కల్పశాఖవలె నున్నవనుట. కమలేక్షణుండు=తమ్మికంటి, చతుర్భుజుండు=నాల్గుభుజములు గలిగినస్వామి, తోఁచెన్=ప్రత్యక్షమయ్యెను. ఉత్ప్రేక్షాలంకారము.

క. ఎప్పుడు హరి గని రమరులు
ముప్పదియును మూఁడుకోట్లు ♦ మునిఁ గనుఁగొనువా
రప్పుడు తత్క్రమములతో
విప్పిన గొడుగులును మింట ♦ వేగమ మొగిడెన్. 12

టీ. ఎప్పుడు=ఏక్షణమందు, మునిఁగనుఁగొనువారు = విష్ణుచిత్తుని సేవించెడివారు, ముప్పదియును మూఁడుకోట్లు=త్రయస్త్రింశత్కోటిసంఖ్యగల, అమరులు=దేవతలు, హరిన్=స్వామిని, కనిరి=చూచిరో, అప్పుడు=ఆక్షణమందు, తత్క్రమలతోన్=వారిహస్తములతోడ, విప్పిన=తెఱవఁబడిన, గొడుగులును=దేవతల ఛత్రములును, మింటన్=ఆకాశమందు, వేగమ=శీఘ్రమే, మొగిడెన్=ముకుళితమయ్యెను.

తా. ముందే స్వర్గమందలి ముప్పదిమూఁడుకోట్లు దేవతలు విష్ణుచిత్తునిఁ జూడఁ దెచ్చియుండిరి గావున వారలు స్వామి వేంచేసినంతనే యనిమిషులలోఁ దెఱవఁబడియున్న గొడుగులు ముడిచి హస్తములు మొగిడ్చి నమస్కరించిరి. అలం. సహోక్తి.

తే. సామరదిదృక్షుఖస్థర॥క్షఃపిశాచ
పుంజమహిభుక్పతత్ర్ప॥భంజనములు
సోక వెఱఁ బాఱెఁ గళ్ళాన ॥ శూర్పవాత
ఘట్టనలఁ బాఱు పెనుపొల్ల ॥కట్టువోలె. 13

టీ. సామర...లు - సామర = దేవతలతోఁగూడిన, దిదృక్షు=చూడనిచ్చయించిన, ఖస్థ=ఆకాశమందు నిలిచియున్న, రక్షఃపిశాచపుంజము=రక్కసులయొక్కయు పిసాసులయొక్కయు సమూహము, రక్షఃపిశాచాదులు దేవతోయనులగుటంజేసి స్వర్గమం దుందురనుట. ఆహి ... ములు - ఆహిభుక్ = సర్పభక్షకుఁడగు గరుత్మంతుని యొక్క, పతత్ర = ఱెక్కలనెడి, ప్రభంజనములు = పెనుగాడ్పులు, సోకక్ = స్పృశింపఁగానే, వెఱక్ = వెఱపుచెందెను, కళ్ళానక్ = కళ్ళమునందు, శూర్ప...లక్ - శూర్పవాత=చేటల గాడ్పులయొక్క, ఘట్టనలన్ = ఒరపిళ్లచేత, పాఱు...న్ - పాఱు = ఎగసిపోవుచున్నట్టి, పెను = పెద్దదియగు, పొల్లకట్టువోలెన్ = తేఱకలవలె, పాఱెన్ = పరుగెత్తెను. ప్రథమపాదమందున్న సామరపదమునొక్క ప్రథమనర్ణమును రక్షఃశబ్ద మునొక్క యంతిమనర్ణముతోడ సంబంధపడునట్లు హల్ప్రధానముగా నుభయపదుల లోనిదిగా పాంబాదిశబ్దములవలె విగ్రహమును జెప్పినాఁడు. సమ్మదదిదృక్షు అను పాఠమున సమ్మోహమునఁ జూడఁగోరెడు అని యర్థము. కళ్లాన మనుటకు, 'విక్కిలి క్వచిచ్చ్వలోపో మోర్ధ్వశ్చాధి ఆదిమస్యభవే' త్తను సూత్రానుసరణముగా, కం. 'మానుగ గృతరాష్ట్రుఁడు ప్రా, ణానం గలుగంగ' ననియెడు భారతప్రయోగమువలె సంగతమైనది అంతరిక్షమం దంతకు మున్ను దేవతలతోడఁ జేరి యున్న రక్షఃపిశాచ సంఘము తమజాతికి విరోధియగుస్వామికి వాహనమైన గరుత్మంతునికి ఱెక్కలగాడ్పు తమపై వీవఁగానే భయపడి పరుగెత్తెను. దేవతలు మాత్రము నిలచి యుండిరి; ఎట్లంటేని, కళ్ళమందు ధాన్యమునిమ్మరఁ జేటలచేత విసరఁగానే గట్టి నిల్చి పాట్టు చెదరి పోయినట్లని భావము.

క. నీరంధ్రకుసుమధారా
సారచరచ్చంచరీక॥సంకులకలరుం
కారానుకారిసంస్తవ
కారి ముసిస్తోమ సామ॥గానం బెనఁగెన్. 14

టీ. నీరంధ్ర...బు - నీరంధ్ర = దట్టమైన, కుసుమధారా = పుష్పధారల యొక్క, ఆసార=వర్షమందు, చరిత్ = సంచరించుచున్న, చంచరీక = తుమ్మెదల యొక్క, 'షన్నిద్రిరశ్చిఞ్చరీక' యని యమరము. సంకుల=ఆధికమైన, కల=అస్పష్ట మధురములగు, ఝంకార=ఝంకృతులను, అనుకార=అనుకరించుచున్న, సంస్తవ-

స్తోత్రములను, కౌరి=చేయుచున్న, ముని=నారదాదిమునులయొక్క, స్తోమ=సమూహ ముయొక్క, సామగానంబు=సామవేదముపాట, ఎసఁగెఁ=విస్తరిల్లెను, స్వామితోఁ గూడ నారదాది మునీంద్రులు సామగానము సేయుచుండఁగా నది పుష్పవర్షము బడి తిరిగెడు తేఁటుల ప్రోత్తనలె మధురమై వీతెంచె ననిభావము

తే. అట్లు ప్రత్యక్షమైనపద్మాక్షు సంత
రిక్షమునఁ గాంచి ముని ప్రమోదాశ్రీజలము
నిగుడఁ బులకించి కరటిఘంటికల తాళ
ములుగ నిట్లని యమ్మహాత్మునిఁ నుతించె. 15

టీ ఆట్లు = పూర్వోక్తరీతిగా, ప్రత్యక్షమైన = సాక్షాత్కరించినట్టి, పద్మాక్షుఁ=తామరలవంటి నేత్రములుగల స్వామిని, లేక, లక్ష్మీదేవియే నేత్రములయందుఁ గలస్వామిని, అంతరిక్షమునఁ=ఆకాశమందు, కాంచి=చూచి, ముని=విష్ణుచిత్తుఁడు, ప్రమోదాశ్రీజలము=ఆనందబాష్పములు, నిగుడఁ=వెలికుబుకఁగా, పులకించి = గగుర్పాటు గలిగి, కరటిఘంటికలఁ - కరటి = తాటెకిక్కియున్న యేనుఁగులయొక్క, ఘంటికలఁ =ఇరుప్రక్కలనున్న గంటలే, తాళములుగఁ=వాయించెడు తాళములు గాఁగా, ఆత్మహాత్మునిఁ=ఆపరమాత్ముఁడగు స్వామిని, ఇట్లని=వక్ష్యమాణక్రమముగా, నుతించెఁ=కొనియాడెను.

కవిరాజవిరాజితము.

జయ జయ దానవదారణకారణ శార్ఙ్గధరాంగగదాసిధరా
జయ జయ చంద్రదినేంద్రశతాయుత సాంద్రశరీరమహఃప్రసరా
జయ జయ తామరసోదరసోదర చారుపదోజ్ఝితగాంగఝరా
జయ జయ కేశవ కేశినిషూదన శౌరి శరజ్జలజాక్షహరీ. 16

టీ. దానవ...రా - దానవ = రాక్షసులయొక్క, దారణ = ఛేదనమునకు, కారణ=హేతువులగు, శార్ఙ్గ=ధనువును, ధరా=ధరించినస్వామీ! జయజయ=సర్వోత్కృష్టుఁడవు గాఁ బ్రసిద్ధిల్లుమా. పరా అనుపాఠమందు శంఖమును గలవాఁడా యని యర్థము. దానవదారణకారణ యని ప్రత్యేక విశేషణముగానుం జెప్పవచ్చును, జయజయ యని రెండ్లు పాదములయందును వచ్చును. చంద్ర...రా - చంద్ర=చంద్రులయొక్క యు, దినేంద్ర=సూర్యులయొక్కయు, శతాయుత = అయుతశతసంఖ్యలయొక్క నలెనే, సాంద్ర=తతులైన, శరీర = దివ్యమంగళములయొక్క, మహః = కాంతులయొక్క, ప్రసరా=వ్యాప్తిగలవాఁడా, తామ...రా - తామరస = తామరపువ్వులయొక్క, సోదర=అంతరాభ్యగమునను, సోదర=తోఁబుట్టువును, చారు = సుందరమునను, పద=

పాదముచేత, ఉజ్ఝిత=విడువంబడిన, గాంగ = గంగానదీసంబంధియగు, ఝరా= ప్రవాహము గలవాఁడా! కేశినిషూదన=కేశియను రక్కసుని సంహరించినవాఁడా, శరజ్జలజాక్ష - శరత్=శరత్కాలమందలి, జలజ=కమలమువంటి, అక్ష=కన్నులుగల వాఁడా! కేశవ=బ్రహ్మరుద్రుల కుత్పత్తిస్థానమైనస్వామీ. 'కథితి బ్రహ్మణోనామ ఈశోహం సర్వదేహినామ్, ఆవాంతవాజ్ఞేసంభూతా తస్తాత్కేశవనామవాక్' అని ప్రమాణము. శౌరి=హరీ, అని మంగళాశాసనము చేసెను. భగవంతునకు జీవకోటి యాశీర్వాదము చేయనెచ్చునా యనినఁ బూర్వమట్టియాచారము కలదు. 'పూర్వాం దిశం వజ్రధరః దక్షిణాం పాతు తే యమః, వరుణః పశ్చిమాం మాశాం కుబేరస్తూత్తరాందిశ' మ్మని సీతమ్మవారు శ్రీరాములవారికి మంగళాశాసనము చేసియున్నారు.

మ. దివిజద్వేషి నుదారవారిచరమూ ర్తిం ద్రుంచి చాతుర్య మొ
ప్పవడిం జొక్కపుఁదెల్ల కొచుగమి దంభం బొంద మైఁ దాల్చి వే
దవిశుద్ధాక్షరపద్మకోగ్రమ్మఱఁగ వేఁధం జేర్చెదో నాఁగఁ ద
ద్భువనం బబ్ధిసితాంబుబిందు లలమం బ్రోద్యద్రుచిం దాఁటవే. 17

టీ. దివిజద్వేషిక్=వేదగోరకుఁ డగుహయగ్రీవాసురుని, ఉదార...ర్తిన్-ఉదార=కొలఁదిదెలియరాని, వారిచర=మీనమయొక్క, మూర్తిక్ = శరీరముచేతను, త్రుంచి=ఖండించి, చాతుర్యము=విన్నాణము, ఒప్పఁ=తనర్చునట్లు, వడిఁ=వేగముచేత, చొక్కపు ..బు-చొక్కపు=చదరమగు, తెల్లకొచము=గగనశీకొంతిగల పైపొట్టయొక్క, గమి=సమూహమునెడు, దంభంబు=వ్యాజము, ఒందఁ=పొందునట్లు, మైఁ = శరీరమందు, తాల్చి = ధరించి, వేద...పద్మక్ష్మిక్ - వేద - వేదములయొక్క, విశుద్ధ=శుద్ధములను,అక్షర=అక్షరములయొక్క,పద్మక్ష్మిక్=శ్రేణిని, క్రమ్మఱఁగఁ =మరల, వేగఁ=బ్రహ్మదేవుని,చేర్చెదో నాఁగఁ=చేర్తువోయనునట్లు, తద్భువనంబు= ఆబ్రహ్మలోకము, అబ్ధి...లు-అబ్ధి=సముద్రమయొక్క, సిత=తెల్లనైన, అంబు=ఉదకములయొక్క, బిందులు=బిందువులు, అలమున్ = వ్యాపింపఁగా, ప్రోద్యద్రుచిఁ=ప్రోద్యత్=వృద్ధిఁబొందుచున్న, రుచిఁ=కాంతిచేత, దాఁటవే = అతిక్రమింపవా. 'ఉదారోదక్షీణేఖ్యాతే దానశౌండే మహత్యపి' యని రత్నమాల. 'శ్రీయంమూర్తి స్తనుస్తనూ' అని కనుక, 'కపటోశ్రీవ్యాజదమోఘపథ్యయశ్చాదర్శకైతవే' యనియమరము. నీవు మత్స్యావతారమును ధరించి వేదగోరకుఁడగు హయగ్రీవుని వధించి వాఁడపహరించిన వేదములు వేఱొకతోఁ బనిలేకుండ బ్రహ్మకిమ్మనుటకై పోయినవోయనట్లు నీవు సంచరింపు చుండుట వలన నముద్రోదకములు సత్యలోక మాక్రమింపుచుండఁగా నీవాలోకమును దాఁటి పనియిన్నప్పుడు నిమ్నగాదిమ మేఁ తెల్లనిపాలుచు పరిశుద్ధ

ములగు వేదాక్షరములో యున్నట్లుండె ననియు భావము. కైతవాపహ్నుత్యలంకారముచే ప్రాణిత మైన యుత్ప్రేక్షాలంకారము.

చ. ఎలమియుగాంతవారి కెదురెక్కుతతిక్ వడిఁ దాలుగహ్వారం
బులఁ జనునీటివెల్లిబడిఁ బోవు సపక్షులగోరు వాశ్చరం
బులు దనుఁ దాఁకఁ దద్గతత మ్రోయు నజాండమ దైత్యవేదప
ట్టులుగొని గూల్చి *నట్టి జయభుండుభిఁ జేసితి కా మురాంతకా.

టీ. ఎలమిక్=సంతోషముచేతను, యుగాంతవారికిక్=ప్రళయోదకమునకు, ఎదురెక్కుతతిక్=ఎదురుగాఁబోవు సమయమందు, వడిక్=వేగముచేతను, తాలుగహ్వారంబులక్=దవుడలనెడు, గహ్వారంబుక్=గుహాలయంగు, చనుఁ=పోవునట్టి, నీటివెల్లిబడిక్=జలప్రవాహమువెంట, పోవు=పోయెడు, సప...లు=సపక్షనగ=అక్కలతోఁ గూడియున్న మైనాకాదిపర్వతములును, ఊరు=గొప్పలగు, వాశ్చరంబులు=తిమితిమింగిలములు మొదలగు జలచరములును, తనుక్=బ్రహ్మాండమునంటఁ, తాఁకక్=తగులఁగా, తద్గతతక్=ఆదవుడలను పొందియుండుటచేతను, మ్రోయు=ధ్వనిఁజేయుచున్న, ఆజాండమ=బ్రహ్మాండమే, దైత్యుక్=సోమకాసురుని, వేదపట్టులుగొని=వేదసమూహములను దీసికొని, గూల్చినట్టి=సంహరించినట్టి, జయభుండుభిక్=జయధ్వనిగా, చేసితికా, మురాంతకా=మురాసురహరా యని సంబోధనము. ఇచ్చట నజాండము యని ప్రథమావిభక్తి. 'ఇతరత్రచద్వితీయా తస్యాః ప్రథమాచ జడపదానాంస్యాత్' అనుసూత్ర మనుసరించి యాప్రాణి వాచకమగు జయభుండుభియందలి ద్వితీయకుఁ గుల్యమైనది. మతియు, 'కర్తాదేః కర్తృత్వ' మిత్యాది సూత్రిపద్ధతివలన జయభుండుభియందుఁ గూల్చినట్టి యనుపద మన్వయించుట సరిగా నున్నది.

మీనము తన సైజగుణముచేత నీటి కెరుకుట ప్రసిద్ధము గావున నీమత్స్యము ప్రళయోదక ప్రవాహమున కెరుకొఁచుండఁగా నావేగమునకు నిలువలేక యానీటి వెంబడి మైనాకాది పర్వతంబులను దిమిప్రముఖంబు లగు మహాజలచరంబులు నవశంబులై దొరలి యామీనముయొక్క దవుడలలోఁ బడిననియును, జలప్రళయమందు బ్రహ్మాండము సెడకుండ నామత్స్యమూర్తి తనదవుడల నునిచికొని యున్నాఁడనియును, నామైనాకాది లావేగముచేఁ నాబ్రహ్మాండము దగులఁగా నది ధ్వనిఁజేసెఁగావున నాబ్రహ్మాండమే స్వామివేదములు దీసికొని రక్కసునిఁజక్కఁజించిన వానికి జయభేరివలె నుండెనియు భావము. అనుభయతాత్పర్యరూపకాలంకారము.

చ. మితి గడవం దిమింగిలతే మెయ్యొయి వెంచిన నీదు వాతఁ గు
త్సితపలలాశియైనచిఱుఁజే పది ద్రెళ్ళుట నీవు మ్రింగుటే

* సద్వి.

శ్రుతు లగునూరుపు ల్మగుడఁ ♦ జొచ్చుతఱి న్భవదేహనైధనై
ధిత జవశ క్తి నీడ్చుకొని ♦ తెచ్చుటకాక తదల్పతాల్పతన్. 19

టీ. మితి=పరిమాణము, కడనక్=మీఱునట్లు, తిమింగిలత్వ=మహామీనత్వ ముచేత, మెయ్యై...త్వ-మెయ్యైయివెంచిన=మిక్కిలిశరీరము పెంచినట్టి, నీసు=నీసం బంధియైన, వాత=వక్త్రిమునందు, కుత్సిత...న-కుత్సితపలలాశియైన=కుత్సితరాక్ష సుఁడనియును, మీనములు మాంసము భక్షించుట ప్రసిద్ధము గావున నట్టిపలలాశియగు, చిఱుచేప=చిన్నచేప, ఆది=మత్స్యతారోపముచేత నమహాద్వాచకము, రాక్షసుఁ డనుట, త్రెళ్లుట=పడుట, నీవు(మింగుటే=నీవు కబళించుటయే యని ప్రశ్నార్థకము. శ్రుతులగు=వేదమయములగు, ఊరుపుల్=ఊర్ధ్వశ్వాసవాయువులు, మగుడన్=మరల, చొచ్చుతఱిన్=వక్త్రిమునందుఁ బ్రవేశించునప్పుడు, తదల్పతాల్పతన్-తత్=ఆపలలా శియొక్క, అల్పతాల్పతన్=అత్యంతాల్పవూటచేతను, భన...న్-భన్=నీయొక్క, ఏధనైధన = ఆతిసమృద్ధిచేతను, ఏధిత = వృద్ధిచేయఁబడిన, జవ = వేగముయొ క్క, శక్తిన్ = సామర్థ్యముచేతను, ఈడ్చికొని తెచ్చుటకాక = తీసికొనివచ్చు టయేకాక, మ్రింగుట కాదనుట. తిమింగిలత మెయ్యైయి యనుచోట నికార ము లోపించుటకు విరాటపర్వమున మ. "మగుడిం గీచకుఁ బట్ట వాఁడును బలోన్మా దంబున న్బాహుగ, ర్వగరిష్ఠుం డగునాహిడింబరిపుఁ దీవ్రక్రోధుఁ డై పట్టి బె, ట్టు గఁ ద్రోపాడఁగ నిద్దఱు న్భుజబలాటోపంబుమై నొండఁరు, న్నిగులం జాలక కొంతి సేపునఁడి మెయ్యైఁ బోరి రుగ్రాకృతిన్." అన్నపద్యంబునం జతుర్థపాదంబునను, నిర్వచనోత్తరరామాయణమందు, ఉ. "ఆటున మూర్ఛవోయినప్రహస్తుఁ గనుంగొని యింకఁ దాఁకిన, న్నీటఁడఁగించు నర్జునుఁడుకేవలుఁడే యని భీతచిత్తులై, మేటిమగ ల్బలంబెడలి మెయ్యైయి మారొక్క న లేక పాఱిన, న్గాటుకకొండవోలె దశకంఠుఁ డెదిర్చె మహీమహేంద్రునిన్." అనిన పద్యంబునఁ ద్వితీయపాదంబునను, దిక్కున సోమయాజిప్రయోగంబు కేమింజేసి యిందుం బ్రయోగింపంబడియె.

ఇంతంత యని చెప్పఁగూడని యత్యున్నతశరీరముతో మత్స్యమూర్తి విహరిం చుచుండఁగా నాయన యూర్ధ్వశ్వాసవాయువులు మగిడి ముఖమందుఁ బ్రవేశించునప్పు డావాయువుల వెంబడి నీమహామీనము నుండఱి నత్యల్పతమం డనఁగా నున్నయా రక్కసుఁడు దనకుఁ దానే త్రెళ్లినఁ గాక యాయుత్స్య మదియొకయత్నముగా వాని మ్రింగ లేదనియును మహామత్స్యములను బర్వతాకృతులను బ్రవేశించెడు వానక్త్రిమం దీకుత్సితపలలభక్షకు మనురాక్షసుఁ డనుచిన్న చేప పడిపోవుట చిత్రము గాదు. హే త్వపహ్నుత్యలంకారము.

మ. జలపూరప్లవమానమృణ్మయమహీ సంరక్షకై గారయా
బలె ముక్తామణిశుక్తిశంఖనికురుంబం బెల్లఁ జూర్ణంబుగా
బలభిద్వ్రజసదృక్సిజోపరిపరిభ్రాజిష్ణుమహామంద రా
చలసంఘృష్టిఘరట్టమైనకమఠస్వామి న్నినుం గొల్చెదన్. 20

టీ. జల...కై - జలపూర=నీర్నామియంచు, ప్లవమాన=నానుచున్న, మృణ్మయ=మృత్తికావికారమగు, మహీ=భూమియొక్క, సంరక్షకై=రక్షణముకొఱకు, గారయాబలెన్=గర్మ్చనేయుటకొఱకునలె, ముక్తా..బు-ముక్తామణి=ముత్తెముల యొక్కయు, శుక్తి=గుల్లలయొక్కయు, శంఖ=సంకులయొక్కయు, నికురుంబంబెల్లన్=సమూహమంతయును, చూర్ణంబుగాన్=సున్నమగునట్లు, బల...ము-బలభిద్వ్రజ = దేవేంద్రుని ఇజాయుధముతోడ, సదృక్ = సమానమైన, నిజోపరి=స్వకీయమైనపైభాగమందు, పరిభ్రాజిష్ణుత్=తిరుగుచున్న, మహత్=గొప్పదియైన, మందరాచల-మందరపర్వతముతోడ, సంఘృష్టి=ఒరసికొనుటకు, ఘరట్టమైన=అడుగు తిరుగలియయిన, కమఠస్వామిన్=కూర్మరాజైన, నినున్=నిన్ను, కొల్చెదన్=సేవించెదను

తా సముద్రమథనకాలమందు మందరాచలముక్రిందఁ గమఠమూర్తియొక్క కర్పరమొరసికొనుచుండఁగా సముద్రమందలి ముత్తెములు ముత్తెపుఁజిప్పలు శంఖములెల్ల నాపర్వతకర్పరములసంగునఁబడి నలిగి చూర్ణమగుచుండె గావున సముద్రోదకములయందు మృద్వికార మగుభూమి నానికరిగి నని దానిఁ గట్టిపఱుచుటకై గారకొఱకు స్వామి సున్నము నూఱుమన్నాఁడో యన్నట్లుండె నని భావము. ఫలశ్లేషాలంకారము. సంఘృష్టిఘరట్టపదము రూపకము.

చ. ఒకమతి బుడ్డగింప విలయోదకము ల్వయి కుబ్బి చిప్ప వ్ర
చ్చుకొని మహాభ్రవీథిఁ జన సూకరత న్మెయి వెంచి వెండి క్రిం
దికిఁ గయివ్రాలు తత్సలిల నిర్మలధార నతిపరస్పర
త్పృక్కృతికి నీ యజాండమును బంగరు ముంగఱఁగా నొనర్పవే. 21

టీ. ఒకమతి=ఒకతూరి, బుడ్డగింపన్=ప్రళయాకారముసేయఁగా, ఇది పెరాహాచేష్ట, విలయోదకముల్=ప్రళయజలములు, పయికుబ్బి=పైకెగసిపిక్కి, చిప్ప=బ్రహ్మాండకర్పరమును, వ్రచ్చుకొని=భేదించుకొని, మహాభ్రవీథికిన్ = మహాకాశమునొక్కవీథియందు, చనన్=పోవునట్లుగా, సూకరతన్=పెరాహాత్వముచేత, మెయివెంచి=శరీరమును వెంచి, వెండి=మరల, క్రిందికిన్=అధోభాగమునకు, కయివ్రాలు=దిగజాఱుచున్న, తత్స...ధార-తత్=మున్ను చెప్పఁబడిన, సలిల=ఉదకమునొక్క,

నిర్మల=తేటయయిన, ధారక=ధారచేతను, ఆతపర=బ్రహ్మాండమునకుఁ బరమైనట్టి యయ, స్ఫురత్=ప్రకాశించుచున్న, ప్రకృతికిక=చూయయనెడు స్త్రీకి, ఈయజాండ మును=ఈబ్రహ్మాండమును, బంగరుముంగఅగాక=సువర్ణమయ నాసాభూషణముగాఁ గ, ఒనర్పవే=చేయవా.

తా. నరాహావతారమందు నొక్కసారి ప్రళయసముద్రమందలియుదకములలో నాదినరాహాము మూఁతి నుంచి బుడ్డగింపఁగానే యాయుదకములు బ్రహ్మాండకర్పరము దాఁటి యావలఁ బైకి పోయి మగిడి వచ్చుచుండఁగా నాయుదకధార యాకర్పరమున కుఁ బైగా నున్నప్రకృతి యనెడు స్త్రీయొక్క ముక్కుకొన నున్నసన్నకోడవలె నుండె ననియును, బ్రహ్మాండ మాకోడకు నదికి యున్న బంగారుముంగఅవలె నుండెనని యు నట్లొక్కసారి బుడ్డగించినమాత్రనే సముద్రోదకములు బ్రహ్మాండమును దాఁటఁ జేయునంత బలముగలిగిన నరాహారూపమును స్వామి ధరించె ననియును భావము. రూపకము.

మ. అసురేంద్రాశయకుండికాచ్ఛురుధిరవ్యాప్తస్వకచ్ఛాయఁ గాం
చి సముద్యత్ప్రతిసింహమత్సరమిళచ్ఛేష్టక దద్దుద్దామదీ
ర్ఘసటాగుచ్ఛాటముఁ బెల్లగించుగతి నాంత్రశ్రేణిఁ గిన్కాఁ బెరం
జుసితక్రూర భవన్ననాఖళులు ప్రోఁచు న్మర్త్యపంచాననా. 22

టీ మర్త్యపంచాననా=ఓనరసింహా అనిసంబుద్ధి. అసు...న్ - అసురేంద్ర=రాక్షసేశ్వరుఁడగు హిరణ్యకశిపుయొక్క, ఆశయ=హృదయమనెడు, కుండికా=కుండికనందలి, అచ్ఛ=తేటయయిన, రుధిర=నెత్తుటియందు, వ్యాప్త=ప్రతిబింబిత మైన, స్వక-స్వీయమైన, ఛాయక్-నీడను, కాంచి-చూచి, సము...న్ - సముద్యత్=విజృంభించుచున్న, ప్రతిసింహ=అన్యసింహమనెడి, మత్సర=ఈసుతోడను, మిళత్=కూడుకొన్న, చెష్టక్-చిట్టకముచేతను, తద్...న్ - తత్=ఆప్రతిసింహ ముయొక్క, ఉద్దామ=గొప్పలగునట్టిది, దీర్ఘ-నిడుదగు, సటా=జూలువెండ్రుకలయొక్క, గుచ్ఛటమున్=సమూహమును, పెల్లగించుగతిన్=పెకలించినట్లుగా, ఆంత్రశ్రేణిక్-ప్రేగులయొక్క పంక్తిని, కిన్కాక్-కోపముచేత, పెరంజు...లు-పెరంజు=తెవుల్చుచున్నట్టి, సిత=తెల్లనైన, క్రూర-తీక్ష్ణములైన, భవన్ననాఖళులు=నీగోళ్లయొక్క పఙ్క్తులు, ప్రోమక్=ముక్కు చిక్కు చుఁ.

తా. స్వామి నృసింహావతార మెత్తినప్పుడు హిరణ్యకశిపునిహృదయముఁజీల్చి యారక్తమందు నీడఁ జూచి ప్రతిబింబించిన తనరూపును మతియొకసింహము రూప మని మత్సరించి యాకోపముచేత ప్రతిసింహమయొక్క సటలు పెల్లగించెనో యన్నట్లు హిరణ్యకశిపునిప్రేగులు పైటకి లాగఁగా ననియు, నట్లు లాగిన తెల్లనితీక్ష్ణములగుగోళ్లు

తమ్ము రక్షించు నని మంగళాశీర్వచనము చేసె ననియు భానము భాగింపమదను ప్రాణితోత్ప్రేక్షాలంకారము.

ఉ. మునుమున్దెల్పును దూఱదూఱమతికెం పున్వెండియుందూఱగం
దనగాయం గలనల్వు దోఁప నఖకోణశ్రేణిచే విక్రమం
బున వాఁడుగ్రతఁ గొన్న యట్టి విలస న్మూర్తిత్రయీ తేజముం
గొను లీల న్వివదళింపవే యసురవక్షోభిత్తి మిథ్యాహరీ. 23

టీ. మిథ్యాహరీ = మాయాసింహరూపధారివగు నృసింహస్వామియని సంబుద్ధి. మునుముఁ=మొదలను, తెల్పును=ధావళ్యమును, తూఱదూఱఁ=ఉచ్చిపోఁగా, మతి=పిమ్మట, కెంపుఁ=ఎఱుపును, వెండియుందూఱఁ=ఇంకనుందూటిపోఁగా, కందనగాయఁ=గుండెకాయయుంను, కల=కలిగినట్టి, నల్పుఁ=నీలవర్ణమును, తోఁపఁ=కనుపడఁగా, విక్రమంబునఁ=పరాక్రమముచేత, వాఁడు=ఆ హిరణ్యకశిపుఁడు, ఉగ్రతఁ=బెట్టిదముచేతను, కొన్నయట్టి=గ్రహించిన, విలస...ముఁ - విలసత్=ఒప్పుచున్న, మూర్తిత్రయీ= పంచానన చతురానన జనార్దనులనియెడు ముగ్గురు మూర్తులయొక్క, తేజముఁ=తేజస్సును, కొనులీలఁ=మరలగ్రహియించునట్లు, నఖ...చేఁ=నఖ=గోళ్ళయొక్క, కోణ=కొనలయొక్క, శ్రేణిచేఁ=పఙ్క్తిచేత, ఆసుర...న్ - ఆసురి=రాక్షసునియొక్క, వక్షోభిత్తి=గుండెయంటెనెత్తిస్థలమును, విదళింపవే=చీల్పవా.

తా. హిరణ్యకశిపుని వక్షఃస్థలము భేదించినప్పుడు మొదటభాగము తెఱగానె తెల్లగా నుండె ననియును,మతికొంత తెఱగాన ఆమాంస మెఱ్ఱగా నుండెననియు, కడకుఁ బఱగా నుండెకాయం దవిలి నల్లగానుండెనని నుమును, ఆ మూఁడుకొంతులు దోఁచుట వల్లిటవాఁడు విక్రమించి శివుని తెల్లనితేజస్సును బ్రహ్మదేవుని యఱ్ఱనితేజస్సును విష్ణుదేవుని నల్లనితేజస్సును గ్రహించెను గావున నవి వానిశరీరములోనుండఁగా స్వామివారు వాని మరల పైటికిఁ దీయుచున్నట్లుండె ననియు భానము. స్వభావోక్త్యనుప్రాణితోత్ప్రేక్షాలంకారము.

మ. బలిపై తేయభయాంధకారభరిత బ్రహ్మాండగేహంబులో
పలఁ పై మండెడుతత్ప్రితాపమయదీపజ్వాల డింద నడుం
దలమై మింటికి గ్రక్కునన్నెగయును ద్యత్తన్మహాచ్ఛాయ నాఁ
గలసీలాంగము శింశుమార మొరయం గాఁ బెంపవే వామనా. 24

టీ. బలి...లఁ - బలి=బలిచక్రవర్తియనెడు, పై తేయ=రాక్షసునినిలని, భయ=భయమనియందు, ఆంధకార కటికిచీఁకటిచేత, భరిత - నిండఁబడిన, బ్రహ్మాండ=బ్రహ్మాండమనెడి, గేహంబులోపలఁ=ఇంటిలోపలను, పైఁ - ఉపరిభాగమందు,

మండెడు...ల - మండెడు=ప్రజ్వరిల్లెడు, తత్ప్రతాపమయ=ఆ బలిచక్రవర్తియొక్క-పరాక్రమరూపమైన, దీపజ్వాల=దివ్వెవెలుంగు, డింభక్ = మఱుఁగుపడునట్లుగా, కడుక్=మిసల, దలసై=దట్టమై, మింటికిక్ = ఆకాశమునకు, గ్రక్కున్=వేగముగా, నెగయు ..యు - నెగయు=ఉద్గమించుచున్న, ఇది నకారాది పదము, ఉద్యత్=ప్రకాశించుచున్న, తత్ = ఆనీపప్రభానివారణానంతరమయిన, మహోచ్ఛాయనాక్=పెద్దనీడయోయనఁగా, కలనీలాంగము - కల=ఉన్నట్టి, నీలాంగము=నల్ల నిశరీరమును, శింశుమారము=శింశుమారచక్రము, ఒరయుంగాక్=అంటునట్లు, పెంపవే=పెనుపవా, వామనా=వామనస్వామీ ! యని మొదటికన్వయము.

తా. బలిచక్రవర్తినిని భయమునెడు చీఁకటి బ్రహ్మాండమునునింటిలో వ్యాపించియుండె ననియును, దానిమీఁద నవఁగా మూఁడులోకము లతిక్రమించి యతని ప్రతాపమునియెడుదీపము వెల్లుచుండె ననియును, దద్దీపజ్వాల యడనగున ట్లంతకంటెఁ బైఁగా శింశుమారచక్ర మంటునటుల స్వామివారు నల్లనిశరీరముఁ బెంపఁగా నది దీపమున కడ్డమగుచాయవలె నుండె ననియును భావము. రూపకానుప్రాణితోత్ప్రేక్షాలంకారము

మ. శమితక్షత్త్రికళత్రనేత్రజలవర్షావేళ నీకీర్తి హం
సము క్రొంచస్ఫుటతావకాంబకసుషిం ♦ జాఁగంగ నీక్షించి న
ర్వము రా నంచలు నంద నేఁడుఁ జను నిచ్చ న్నాటి తచ్చేష్ట వా
యమిఁ దిర్యక్కృతి దా గతానుగతికం ♦ బౌఁగాఁ కుతారీ హరీ. 26

టీ. కుతారి హరీ - పరశుధారివగుస్వామీ ! యనిసంబుద్ధి. శమిత...క్ష్-శమిత=నశింపఁ జేయఁబడిన, క్షత్త్రి=రాజులయొక్క, కళత్ర=భార్యలయొక్క, నేత్రజల=కన్నీళ్ళనియెడు, వర్షావేళ్=వర్షాకాలమందు, నీ కీర్తిహంసము = నీకీర్తియనెడునంచ, (ఇచ్చట సమాసాంతమగుటవలన మునర్ణకము వచ్చినది.) క్రొంచ...న్-క్రొంచ=క్రొంచగుబ్బియందు, స్ఫుట=వ్యక్తమైన, తావక=నీసంబంధియగు, అంబక=బాణమునెలని, సుషి=బిలమందు, 'రంధ్రంస్త్రీభిన్నపాసుషి' యనియమరము. చాఁగంగాక్=కదలిపోఁగా, ఈక్షించి = చూచి, వెన్నమురాక్ = వానరాఁగానే, అంచలుక్=హంసలును, ఇచ్చ్=మనస్సునందు, తచ్చేష్ట - తత్=ఆనీకీర్తిహంసమయొక్క-, చేష్ట=గమనవ్యాపారము, నాట=ఎఱిఁగిన, బాయమిన్=ఎడఁబాయకుండుటచేత, అంద=ఆక్రొంచబిలమునఁ, నేఁడున్ - ఈకాలమందును, చనున్=పోవును, తిర్యక్ - తిర్యక్=పశుపక్ష్యాదిప్రముఖజీవజాతులయొక్క-, కృతి=సమూహము, తాన్=తాను, గతానుగతికం=పోఁగా = ముందటఁబోయినదానివెంటనే పోవునుగదా. అర్థాంతరన్యాసము.

తా. ఓ పరశురామావతారా! నీవు రాజులను సంహరించుటవలన వారిభార్యలు దుఃఖించుచుండగా వారికన్నీరను వర్షాకాలమందు నీకీర్తిహంసము, తొల్లి నీవు కుమార స్వామివలెనే శివునొద్ద విలువిద్య నేర్చికొని పరీక్షకొఱకు క్రౌంచపర్వతమును నీ బాణముచేత భేదించితివి కావున, నాబిలములోనుండి యావలికి వెడలిపోయెననియును, ఆపోవుట సూచి భూమియందలి యితరహంసలు వర్షాకాలము రాగానే ఆ బిలములోనుండియే యిప్పటికిని మానససరస్సునకుఁ బోవుననియును, దిర్యగ్జాతి యొకదానివెంట నొక్కఁడుపోవునేకాని జంటవిడువదనియును భావము. హంసలు వర్షాకాలము రాఁగానే క్రౌంచపర్వతబిలముద్వారా మానససరస్సునకుఁ బోవుట ప్రసిద్ధము. పరశురాముఁడు క్రౌంచపర్వతమును భేదించెననుటకు 'భృగుపతియశోవర్త్మయత్క్రౌంచరంధ్ర' మ్మని కాళిదాసప్రయోగము.

మ. పవిధారాపతనంబుఁ గైకొననియఁ బ్పాలస్త్యుమై నప్తధా
తువులం దూఱఁ బరిశ్రమంబునకు నుద్యోగించె నా నప్తసా
లవిభేదం బొసరించి నిల్వక వెసం ♦ జన్నట్టి యుమ్మన్మరు
జ్జవనాస్త్రం బొసఁగు న్నిరుల్ రఘుకుల♦స్వామీ రమావల్లభా. 26

టీ. రఘుకులస్వామీ=రఘువంశనాయకా! రమావల్లభా=శ్రీనీలానాథా! పవి...బున్ – పవి=వజ్రాయుధమువొక్క, ధారా=అంచువొక్క, పతనంబున్=ప్రహారమును, కైకొ...లన్=కైకొనినిమిత్తమునఁ, ఆపాలస్త్యుఁ=అపులస్త్యవంశజుఁడైన రావణాసురుఁడువొక్క, మై=శరీరమువొక్క, సప్తధాతువులన్=త్వగ్మాంసాస్థిస్నాయుశుక్లసామజ్జలనియెడు నేడు ధాతువులను, తూఱన్ – ప్రవేశించుటకై, పరిశ్రమంబునకున్=ఆలవాటునకు, ఉద్యోగించెనాన్=ఆరంభించెనో యనునట్లు, సప్త...బు-సప్త=ఏడైన, సాల=కిష్కింధాప్రాంతమందలి వృద్ధవృక్షములయొక్క, విభేదంబు=ప్రచ్ఛేదనమును, ఒనరించి=చేసి, నిల్వక=విరమింపక, వెసన్=వేగముచేత, చన్నట్టి=పోయినట్టి, యుమ్మ...బు – యుష్మత్=నీయొక్క, మరుత్=వాయువు నెలె, జవన=వేగమునిలిగిన, అస్త్రంబు=బాణము, (వాయవ్యాస్త్రమనియెనియుంజెప్పవచ్చును.) నిరుల్=శ్రేణులు, ఒసఁగున్=ఇచ్చుగాత.

తా. దేవేంద్రుని వజ్రాయుధముచేత బ్రహరింపఁబడియు లక్ష్యముసేయని రావణాసురుని కఠినమైన శరీరమందలి సప్తధాతువులను భేదించుటకై మున్నే యులవలెఁ చుకొనుటకునలె సప్తసంఖ్యగల సాలవృక్షములమీఁద సుగ్రీవునిమ్మక్కుమొఱకు శ్రీరామస్వామివారు బాణముప్రయోగింపఁగా నది ఆసాలములలోఁబోతీ యావలఁ బోయెననియు, నట్టి బాణము మాఱు నిలలోనఁ జొచ్చి మరలియును భంగము.

సీ. స్యందనస్థితబిడౌజఃక్షత్తృజాడ్యకృ,
జ్జంఘూమరుద్గరుజ్ఝాత్కృతములు
క్రవ్యాశిరాడ్గాత్రకనదస్గ్గాహన,
స్ఫుటశల్యహవ్యభుక్కూత్కృతములు
యోధవర్మితహృత్పుటోత్తాంతనిజపాత,
సాలాశ్మకృతముహుస్తాత్కృతములు
పతితోగ్రరక్షఃకబంధభారభృశార్తి,
భుగ్నభోగఫణీంద్రఫూత్కృతములు

తే. శ్రాంతరథ్యనిరంతరశ్చాయదములు
దివ్యతావకకార్ముకోత్ఫేరితములు
కలుషము లడంచుఁ గాత లంకాపురాంగ
ణాంబరచరత్కలంబ కదంబకములు. 27

టీ. స్యందన = రథమంను, స్థిత = ఉన్నట్టి, బిడౌజః = దేవేంద్రుని యొక్క, క్షత్తృ = సారథియను మాతలికి, జాడ్య = మాంద్యమును, కృత్ = చేయుమన్న, జంఘూమరుత్ = పెనుగాడ్పులుగల, గరుత్ = గద్దలయొక్క, ఝాత్కృతములు–ఝాత్కారములు గలవియు, క్రవ్యా...లు – క్రవ్య= మాంసమును, అశి = భక్షించెడురాక్షసులకు, రాట్ = రాజైన దశకంఠుని యొక్క, గాత్ర=దేహమంబలి, కనత్ = ఒప్పుచున్న, అస్క్ = రక్తమంను, గాహన=మునుగుటచేత, స్ఫుట=వ్యక్తమైన, శల్య = ములుకులయంబలి, హవ్యభుక్ = అగ్నియొక్క, మూత్కృతములు = చూత్కారములు గలవియు, యోధ... లు – యోధ = వీరులయొక్క, వర్మిత=సంజాతకవచములను, హృత్పుట=హృదయపుటములనలన, ఉత్తాంత=వెడలిన, నిజ=స్వకీయములను, పాత = వ్రేటులచేతనను, సాల = లంకాపురి కోటలయంబలి, అశ్మ = పాషాణములచేత, కృత=చేయఁబడిన, ముహుః=పారపారకుఁగలుగను, తాత్కృతములు=తాత్కారములు గలవియు, పతిత...లు – పతిత=పడిన, ఉగ్ర = భయంకరులను, రక్షః = రక్కసులయొక్క, కబంధ--మొండెములయొక్క, భార = వ్రేగుచేతనైన, భృశ=మిక్కిలియును, ఆర్తి= పీడచేత, భుగ్న=వంగిన, భోగ--పడగిలుగల, ఫణీంద్ర=ఎనుప లేఁడగు శేషునియొక్క, ఫూత్కృతములు = ఫూత్కారములు గలవియు, శ్రాంత...లు – శ్రాంత = బడలిన, రథ్య=తేరిగుఱ్ఱములకు, నిరంతర=విడువమను, శ్చాయదములు–నీడయిచ్చునవి యును, దివ్య ...లు – దివ్య=శ్రేష్ఠమగు, తావక=నీవఁ దండ్రియగు, కార్ముక=ధనుర్విలను, ఉత్ఫేరి

రితములు = విడువఁబడినవియు, అగు, లంకా...లు - లంకాపుర = లంకాపట్టణము యొక్క, ఆంగణ=సమీపమందలి, అంబర=బైటను, చరత్=చరించుచున్న, కలం బ=బాణములయొక్క, కదంబకములు=సమూహములు, కలుషములు=మాపాపములను, ఆడంచుఁగాత=అడచివేయుఁగాత. ని. 'శతాఙ్గస్స్యందనోరథః', 'బిడౌజాఃపాకశాసనః', 'సూతః క్షత్తాచ సారథిః', 'జంఘూవాతస్సవృష్టికః', 'గరుత్పత్క్షేదాఃపత్త్రిం', 'రుధిరేస్యగ్లోహితాస్రరక్తక్షతజశోణితం', 'హుతభుగ్దవనోహవ్యవాహనః', 'భటా యోధాశ్చయోద్ధారః', 'సన్నద్ధోవర్మితస్సజ్జః', 'ప్రాకారోవరణస్సాలః', 'ముహుఃపునశ్శశ్వదభీక్ష్ణమసకృత్సమాఃసమాఃసమాఃస

క్షీతియందున=భూమియందే, అడంగెన్ = అడఁగిపోయెను, అంచున్ = అనుచు, తత్సతి=ఆసీతయొక్క, విరహార్తిన్ - విరహ = ఎడఁబాపుచేసెనె, ఆర్తిన్=పీడచేత, పాండిమమున్ = తెల్లఁదనమును, తాలిచి=ధరించి, రామశరీరము=రామావతారము, (బలరామావతారమునుట) ఈక్షీతిఖననక్రియన్-ఈక్షీ =ఈ భూమియొక్క, ఖనన= త్రవ్వుటయొక్క, క్రియన్ = కార్యముచేత, మగుడఁదిండగఁగాక = తిరిగిపొందుట కైకాక, కలింద...న్ - కలిందజా = కాళిందీనదియొక్క, తట = దరియొక్క, క్షీతిన్=భూమిని, మటి=పదంపడి, హలముచేన్ = నాఁగలిచేతను, ఆవశాత్మతన్- ఆవశ=స్వాధీనముగాని, ఆత్మశ్రేన్=శరీరముగలుగుటచేత. నీకు మునఁ నేటికిన్-మునన్= మున్నుట, నీకేటకిన్=నీకేమి యక్క-అ యనుట.—ఇచ్చట మున్ను ధాతువు 'ప్రథమ లుగ పిద్వినులోవ్వ' ఆనుసూత్రమునలన మగు ఆనియెడు ధాతువయ్యె. కం. 'దునక యు వెడ బెట్టకయును' నను మొదలగు ప్రబంధపరమేశ్వరాది మహాకవి ప్రయోగసిద్ధం బయి యున్నది.

స్వామి! పూర్వము రామావతారమెత్తినప్పుడు సీతాదేవి భూమియందు జనక చక్రవర్తి మున్నించుండఁగా బుట్టి కడపట స్వామివారి సభాస్థలిలో భూమియందే యడఁగిపోయెఁ గావున నారాయణుఁడే మగల బలరాముఁడై యవతరించి యా సీతావిర హమువలన మున్నుల్లన్నైన దేహము తెల్లనై యుండఁగా నాసీత భూమిలోనే యున్న దనియును, మున్నుదున్నుటవలననే పుట్టెఁగావున మరల మగుచ్చి యాసీతను బొందవలయునని యూహించి విరహోత్కయమువలన మైమఱచి కాళిందీతీరభూమి నాఁగటిచే దున్నితివేకాక వేఱొకప్రయోజన మేమున్న దనియును భావము. యమునాతీరమును దున్నుటకు సీతాప్రాప్తి ఫలముగా నుత్ప్రేక్షించినాడు గనుక ఫలోత్ప్రేక్ష.

ఉ. ఆయతయుష్మదాకృతి కరాగ్రనగాంచలవాంతవారిధా
రాయుతచంద్రకాంతఫలకానలి బింబిత యై వెలుంగ నా
రాయణమూర్తిమత్కవచరత్నముచేఁ బరిరక్షఁ గాంచె నా
నోయదువీరవృష్టిఁ బసి యూఁబడఁ బ్రోవవె నప్తరాత్రముల్. 29

టీ. ఓయదువీర=ఓయాదవవీరుఁడవను ప్రీకృష్ణస్వామిని యామంత్రణము. ఆయ త...ది-ఆయత-పొడువైను, యుష్మత్ -నీయొక్క, ఆకృతి=ఆకారము, కరాగ్ర... ర్థి-కరాగ్ర-కర=నీహస్తముయొక్క, అగ్ర=చివరయందలి, నగ=గోవర్ధనపర్వత ముయొక్క, అంచల=అంచులవలన, వాంత-వెడలుచున్న, వారిధారా=ఉదకధార లతోడ, యుక్త=కూడిన, చంద్రకాంతఫలక-చంద్రకాంతిపుంజములకిలయొక్క, ఆ ర్థి=పట్టుకలయందు, బింబితయై=ప్రతిఫలించినదై, వెలుంగన్=ప్రకాశించుచుండఁ గా, నారా..ర్థి - నారాయణ=నారాయణసంబంధమగు, మూర్తిమత్=శరీరము

గల, కవచరత్నముచేక=కవచశ్రేష్ఠముచేత, పరిరక్షక=మిక్కిలిసంరక్షణమును, కొంచెనాక=పొందెనోయనఁగా, వృష్టిక=దేవేంద్రనియుక్తవర్షమందు, సప్తరాత్రముల్=ఏడురాత్రులు, పసి=పశుసమూహము, డొఱడక=డొఱలఁజెందునట్లు, ప్రోవవె=సంరక్షింపవా.

తా. స్వామీ కృష్ణావతారమెత్తినప్పుడు దేవేంద్రుఁడు సప్తరాత్రములు ప్రబలమగు వర్షము గురియింపఁగా నట్టికాలమందు గోవర్ధనగిరి హస్తాగ్రమునందు ధరించి గోవులను రక్షించితివిగావున నాపర్వత మెత్తినప్పుడు చుట్టును జూఱుచున్న యుదకధారలతోఁగూడిన చంద్రకాంతములయందు నీయాకృతి ప్రతిఫలించుచుండఁగా నేదిక్కుఁజూచినఁ గృష్ణుఁడయ్యెమై యుండుటంజేసి శరీరముగల నారాయణకవచము గోవులుధరించినవియో యన్నట్లుండెనని యీయుక్తి నారాయణకవచ మాపదలనడంపుట ప్రసిద్ధంబుగావున నట్టికవచధారణంబునఁ యవి రక్షింపఁబడినట్లు గోవులను నీవు రక్షించితివని యీయుక్తి భావము. నారాయణుఁడనుపదమున కర్థ మీయుదకవాహియగు విష్ణువు గనుక నిచ్చట నుదకప్రతిబింబితమైన శ్రీకృష్ణవిగ్రహము నట్లు చెప్పెను. ఉత్ప్రేక్షాలంకారము.

మ. తరుణత్వత్పుత్ర బాణపంచకమునం ద్దైత్యాబలాశ్రేణి త
ద్వరసందోహము యుష్మదాత్మకజరద్బాణం బొకంట నైడక్
త్వరఁ గావించితి వేటికో యహహ బుద్ధం బయ్యె నీభావ మ
త్తరుణశీలతనుత్ర మేరికి ననాధ్యం బౌటఁ గా కేశవా. 30

టీ కేశవా=బ్రహ్మాశానోత్పత్తికారణమవైన స్వామీ యని సంబోధనము. తరుణ...న్-తరుణ=లేతవాఁడను, త్వత్పుత్ర=నీకొడుకగు మన్మథునియొక్క, బాణ=బాణములయొక్క, పంచకమునక=విడివిడిచేత, దైత్యాబలాశ్రేణిక - దైత్య=త్రిపురరాక్షసులయొక్క, అబలా=భార్యలయొక్క, శ్రేణి=సమూహంబును, యుష్మ...టక - యుష్మదాత్మక=భవన్మయమైన, జరత్=ముదిమిగల, బాణంబొకంటక=ఒక్కబాణముచేతను, తద్వర...ము - తత్ - ఆదైత్యస్త్రీలయొక్క, వర=భర్తలయొక్క, సందోహము=సమూహము, చెడన్=భంగపడునట్లు, ఏటికో=ఏలాగో, త్వరఁ గావించితివి=శీఘ్రముసేసితివి, ఆహహ=ఆహా! నీభావము=నీయభిప్రాయము, బుద్ధంబయ్యెన్=తెలియనయ్యె. అత్తరుణశీల-ఆస్త్రీలయొక్క- పాతివ్రత్య మనియెడు, తనుత్రము=కవచము, ఏరికిన్=ఎవ్వారికిని, అసాధ్యంబౌటఁ గా=అసాధ్యమగుటచేతఁగదా యని త్వర గావించితివనుట కన్వయము.

తా త్రిపురసంహారకాలంబున నాత్రిపురస్త్రీలపాతివ్రత్య మసాధ్యమవుటంజేసి ముందఱవారిని జెఱుచుటకు స్వామి తనకుమారుఁడగుమన్మథుఁడు దనకంటెలేతవాఁడగుట ఎలన నతని యొకబాణములకు ముసలివాఁడగు తనయస్త్రమయిన యొకబాణమును

ద్వారితముగా వారిభర్తలగు త్రిపుర రాక్షసులఁ జెఱపుట కుపయోగింపఁ జేసెనని ముఖ్యభావము.

శా. ఘోరాపారమహాఘపంచకముఁ జెక్కు ల్సేయఁగా నేర్పు నా
ధారాపంచకధావనం జెలఁగుగంధర్వంబు ద్రొక్కించు బ
ల్వీరంపున్నె అరౌతు కీకటశరాళీవారవాణీభవ
ద్దోరుద్యాఢ్యకృపాణికాద్వితయవిద్యుద్దృఢినిం గొల్చెదన్. 81

టీ. ఘోరా...న్-ఘోర = కఠోరములగునట్టిము, అపార=పారములేని, మహత్=అధికములగు, అఘ=పాపములయొక్క, పంచకమున్=ఏనింటిని, 'స్వర్ణస్తేయీ సురాపాయీ భ్రూణహా గురుతల్పగః,మహాపాతకిన స్త్వేతే తత్సంయోగిచ పఞ్చమః' అని. ఇవి మహాపాతకములు. చెక్కుల్=భేదములు, చేయఁగాన్=చేయుటకు, నేర్పున్ నాన్=నేర్పుటకొఱకొయనునట్లు,ధారా...న్-ధారా-ఆశ్వగతి విశేషము లగు నాసక్కందితధారితకేచితప్లవిక్షిప్లుతములనియెడు ధారలయొక్క, 'గతయోమూఃపఞ్చధారాः' యని యమరము. పంచక=ఐదింటియొక్క,ధావనన్=పరుగిడుటచేతను, చెలఁగు...బున్ - చెలఁగు=ప్రకాశించుచున్న, గంధర్వంబున్=ఆశ్వమును, త్రొక్కించు...తున్-త్రొక్కించు=నడిపించుచున్నట్టి, బల్=అధికమగు, వీరంపు=వీరగుణముగల, నెఱరౌతున్=పూర్ణారోహత్తయినట్లును, కీకట...థిన్-కీకట=బోయలయొక్క, కీకటదేశవాసులు బోయలు, 'దేశభేదేచకీకటాः' యని నిఘంటువు. శరాళీ=బాణసమూహములకు, వారవాణీభవత్=కవచమగుచున్న, దోः=భుజములయందు, ఉద్యాఢ్యంత=త్రిప్పఁబడుచున్న, కృపాణికా=పట్టాకత్తులయొక్క, ద్వితయ=జంటయనియెడు, విద్యుద్దృఢినిన్-మెఱపులముడి గలిగిన, నిన్=కల్కియగునిన్ను, కొల్చెదన్=సేవించెదను.

తా. స్వామి కల్క్యవతారమం దుత్తమాశ్వముమీఁద నెక్కి బవిరి,గువాలంబు, రవిగాలు, జోడన, జలిపి యను వేగములలోలయైను గమన విశేషములచేత నడుపుచుండఁగాఁ బంచమహాపాపముల నడఁగించుకొఱకు వైరు విసములగు గమనములు సేయుచున్న ట్లుండుననియును, రెండు చేతుల రెండు పట్టాకత్తులు పూని త్రిప్పుచుండఁగా నన్ని ప్రక్కలమెఱపులు మెఱసినట్లుండునని యును, నాభద్రాశ్వ సంచారమే యాకాలమంగల స్వామి వెనుకొంపఁగల బోయల బాణ పరంపరలకుఁ గనపడకయే యాబాణములను బైకి రానీకుండు వనియును భావము.

చ. అని నుతియింపఁగా హరి సుధాశనవర్ధకీ జూచి పాండ్యుఁ డి
చ్చినధన మిమ్మునీశ్వరుఁ డశేషము భాగవతాన్మదీయగే

హానివహాసాత్కరించి యకటా కడు రిక్తత నొందు నేతదీ
యనిలయ మప్పరి న్మణిమయంబును సార్థముఁ జేయు నావుడున్. 32

టీ. అని = ఈరీతి గాను, సుస్తీయింపఁగాఁ = స్తోత్రము సేయఁగా, హరి = స్వామి, సుధాశనవర్ధకిఁ - సుధాశన = దేవతలయొక్క, వర్ధకిఁ = వర్ధంగియగు విశ్వ కర్మను, 'తక్షాతు వర్ధకీ త్వష్టా'యని యమరము. చూచి = ఈక్షించి, పాండ్యుఁడిచ్చిన ధనము = పాండ్యరాజ్ఞా సంగిన ద్రవ్యమును, ఇమ్మునీశ్వరుఁడు = ఈ విష్ణుచిత్తుఁడు, ఆశేషము = సమస్తమును, భాగ...చి - భాగవత = భగవద్భక్తులవియమంగు, ఆస్మదీయ = నాసంబంధులగు, గేహ = ఆలయములయొక్క, నినహ = సమూహమునకు, సాత్కరించి = వినియోగ పఱిచి, అకటా = అయ్యో, కడుఁ = మిక్కిలి, రిక్తత = లేమిని, ఒందుఁ = పొందును ఏతదీయనిలయము - ఏతదీయ - ఈవిష్ణుచిత్తుని సంబంధియగు, నిలయము = గృహమును, మణిమయంబును = మణివికారముగాను, సార్థముఁ = ధనసహిత మైనదిగాను, ఆప్పరిఁ = ఆవిల్లిపుత్తూరియందు, చేయు = చేయును, నావుడుఁ = అనఁగా.

తా. సుగమము.

తే. విశ్వకర్మయు నట్ల కా నించె నంత
నంబుజాతుఁడు నమ్మని నాదరించి
యీత్తణాగోచరుం డయ్యె ఋషియు నేగి
పౌరులు భజింప విల్లిపుత్తూరి కరిగె. 33

టీ. ఈత్తణాగోచరుండయ్యెఁ = అంతర్ధానముం జెందెను. కడమ సుగమము.

క. స్థానికులు దన్మునిదివ్య
తానందితు లగుచుఁ బురము నలంకరింపఁ
బ్రజల్ నరుగ నాగవాసము
తో నెదురుగ నేగి రంత తూర్యము లులియన్. 34

టీ. స్థానికులు - శ్రీవిల్లిపుత్తూరిలోని దేవస్థానముందలి యధికారులు, తన్మునిఁ = ఆవిష్ణుచిత్తునియొక్క, దివ్యతా = చూడనిచ్చి చేతి, ఆనందితులు = సంతోషపడిన వారగుచు, పురమునఁ = విల్లిపుత్తూరిని, కై కొనసి = అలంకరించి, ప్రజల్ = పౌరులు, తో నరుగఁ = కూడి పోఁగా, నాగవాసము తోఁ - భోగము మేళముతోడ, ఎదురుగ నేగిరి = అభిముఖముగాఁ బోయిరి తూర్యములు - వాద్యములు, ఉలియఁ - ధ్వని సేయుచుండఁగా, అంతఁ = పిమ్మట, ఇది మొదటి కన్యయము.

తా. సుగమము.

వ. ఇ ట్లెదురొక్కని పట్టపవిత్ర భగవత్ప్రసాదతీర్థంబు లుపాయనంబు లుగాఁ బ్రణామంబు లాచరించి లేచి ప్రాంజలులై భర్మపరికర్మవర్మి తం బగుబ్రహ్మరథంబున నభ్యాగవతవతంసంబు నునిచికొని పోవు సమయంబునఁ, బరస్పరసమేతంబు లగుపౌరజానపదజనంబులు గలసి మెలసి నడుచునెడ మృదంగం బుపాంగం బొనజంబు దండెతాళం బురుమ కిన్నెర సన్నగాళి వీణె ముఖవీణె వాసెక్రోలు డోలు మహారి భేరి గారు గుమ్మెటంబు డుక్క డక్కి చక్కి చయ్యంకి లోనగు నసంఖ్యాతవాద్యత్రితయ పరంపరలు మొరయ, నెడనెడఁ బడఁతుకలు మలఁపుగొనఁ, బట్టణాగతగజ ఘట్టఘోట్టాణఘోటక ఘంటికాకదంబ ఘుర్ఘుర ఘోషంబుల కనుప్రాసంబులై విలాసినీమంజుమంజీరంబు లెలుఁగియ్య, నల్లనల్లనం జాఁగుతఱిఁ గెలంకులఁ గవచితకుథాకర్బుర లగుకరివరకరేణుకంధరలం గనకాంకుశంబులు చేఁబూని సేవించి పోవుసామంత భూకాంతకుమారధట్టంబులం బిట్టు గాంచి యొండొరుఁ గడవ, సంభ్రమించుచు మ్రొక్కి సిక్కి చేయెత్తి యొత్తిలి నేత్రంబు లుత్తానతరళతారకంబులుగా మగిడి మగిడి పొగడుచుం బోవుతఱిఁ, దద్రాజకదంబకం బచ్చటిపడంతుకలకుం దమకుం బురికిం జనుదెంచినప్పు డెల్ల నెడకాం డ్రగుట మేలమాడఁబోలు నా ప్రోలిమేళంపుఁ గళావతుల వ్రేయునెపంబునం గ్రమగ్రమగ్రామణు లొసంగునారంగమాతులుఁగజంబీరకుందకందుకాదులం బూర్వాను భుక్త లగునక్తంకరముఖుల వైవ, ధళధళత్తరళతాటంకంబును నంకు రితస్మితంబునుగా నాతన్ముఖప్రేంఖోళితస్నీతసాకూతవిభ్రమాకేకరా పాంగ విలోకనంబును నాచలితధమ్మిల్లంబునుంగా మొగంబులు మొగిచికొని సంమర్దంబునం జనుమార్దంగికుల మూఁపుల మఱుఁగులం డాఁగి యన్నాగవాసంబు నాగరకవిలోకనంబునం జెలరేఁగి మొగంబులు బిగించికొని వేము రెత్తినగతి నరిదియెత్తఁ బ్రతిపదంబును మర్దళముఖావమర్దనకుఁ గ్రుంగుటయు, బయలుపడి చేయునది లేక యాకిడకు మగిడి తుఱుము దిద్దుచుఁ దద్వారణాభినయవత్ప రాచీనకరాబ్జులై సుడివడునెడం బొడముకర్ణకునుమావతంసకపోల ఖురళీ కించిచ్చలనోపలక్ష్యులై లక్ష్య హాసకుందంబులు సాంద్రతర

చంద్రికాకందంబులం దీటుకొలుపఁ, జాటూక్తివాచాటలగుజరఠవని
తలు తమకు మ్రొక్కఁ దారు మ్రొక్క కొక్కించుక యోరమోమి
డివారి యిరుపక్కయుల నొదిఁగి తొంటియంటుఁ దలంచి తలవాంచిన
వంచనం గిటకిఁంచి యొక్కనక్కెంబునకుఁ దమచేత మ్రొక్కించు
కొనువేడ్క నక్కడం బుడమితేఁడు లేమి సామాన్యమానవులం గై
కొనక సుమాళంబు వేడ్యంబుగా విద్యావయోవృద్ధుల రగుమీరు
మ్రొక్కఁ దారు మ్రొక్కమి యెట్లు మ్రొక్కింపుఁ డనుటయు, గ
క్కునం బొడమ మ్రొక్కనగవుల మోముదమ్ములకు వేఱొక్కవింత
తెలివియెక్క మ్రొక్క కక్కడఁ గెడఁగూడి నడచు తోడిచేడియల
కద్దొరలకుఁ దమకుం దద్దయుం బొందు గలదను పెద్దఱికం బెఱుక
పఱుపఁ గెమ్మోవులు మలంచి లోలోన నోయ్యసనుచుక్కన నక్కి
లెఱింగి దక్కి సొమ్మని తమ్మునమ్ముదుసళ్లు ముందఱికి నూకి యక్క
క్క మ్రొక్కవే మనపాలివేలు పని బుజ్జగించియు బొమలుగొని
జంకించియు నెట్టకేలకు నొడంబఱిచినఁ, ద్రపాతరళనయనలై విరళ
విరళాంగుళాంజలిబంధంబుగా మ్రొక్కి కక్కసాన నిట్లు మ్రొక్కిం
చి హెచ్చి యచ్చెయ్యాట మెడఁ బడకయుండఁ జిగురుగండలుఁ
బోలె నల్లుకొని గొల్లన నగునల్లోలాంగనలఁ గల్లకోపంబునం గొట్టి
కసరుఁ జూప, భూపసంఘంబుపై నిగుడ మగుడ మఱుపడు కొమిరె
హరిణలోచనలచలితకంకణ సంకులక్రేంకారంబు లాననామోద మే
దురాళి ఝంకారంబుల బెంకంబు లడంపఁ, జెవులసంకులు లోవంక
భుజంబులు కొంకి సిగలు గావిదుప్పటులు నొప్ప సిమ్మెపరంబై
ముప్పున నప్పరంబు సేసి, రసికజనబాంధవంబున బంధువియోగంబు
మఱచి, గంధకలనాకుసుమ స్రగ్గ్రథనాదుల నాంధ్యంబులే కలరునం
ధ్రదేశీయు లగు గంధకారులు పాటిపాటి పద్యంపుమ్రొక్కులతో
వెట్టివెట్టికై వారంబుల గారు తత్తడులపై వచ్చు రాచవారిపై నా
డువారిపై నాళువారిపైఁ జల్లగాఁ జల్లఁబెల్లెగసి సృష్టియెల్లను ముష్టీ
కరించు నస్పష్టభేద యగు పరిమళసమష్టిం బెట్టు పిష్టాతకంబు నభో
మండలికిం జండాతకంబై చండకిరణంబులు మాటుపఱుపఁ, బన్నీరు
సించిన నన్నీరుతిత్తి లొ్ల్ల, పియత్తలంబునం బొటి క్రొవ్వాలు ధా

రల వాద్యంబులు దడిసిన విద్యోపజీవులు పుష్కరంబులు గ్రాపన్గి రోయుచుండ, నమ్మొత్తమత్తఱి నృత్తంబుఁ జూడ నిలిచి మెత్తమెత్తన నడుచుచుండు మిండతండంబునుం దారునప్పిండు పుండరీకాస్య లవకాశంబుఁ గాంచి కాశకుసుమప్రతిఫలనపాండురంబులై పద్మాతి హృద్యపార్శ్వద్వయోద్యానపాదపంబులకుం బొఱుచెంగలువకా లువలకుండిగ్గి, కాసరదధిమండమాసరంబులుగాఁ బిసికి యూరంబెట్టిన నారంగశృంగిబేరభంగంబులతోఁ గట్టిన కలమాన్నంపుఁజల్లి పోక పొత్తులంగుడువఁ గూర్చుండ వీక్షించి,కుక్షింభరిత్వంబున తూలాము లై తిరిగితిరిగి వేసరియోసరిలిన దాసరిగుంపు వారిపాల గోపాలభిక్ష భిక్షించి భక్షింపఁ దీరక్షోణి నిలిపిన తోరంపుదివెదారికోలల (తిరువలి కోఁకలల) రంధ్రగోళంబుల నుత్కీలంబులై మండు ధగధగనిజగ జ్జ్యోతిదీపజాలంబుల మధ్యధూపకుండికాంగారంబులు నీరాఁ గ్రాఁ చి నాదుఁబరికింప వాయించు ధిమిధిమిధ్వానంబులకుం బెదరి యూ వలి యుపవనశుకంబు లావలికావలియు పవనశుకంబు లీవలికి దట్టం బుగాఁ గట్టనితోరణంబుల్గె పఱువఁ, దలలు విసరుటయు నోరు దెఱ చుటయుఁ గేలు సఱచుటయుఁ దక్క మిక్కుటంబగు నకోలాహలం బున నేపటియుం బొట వినరాక మూకగట్టిన భాగవతజాతంబు లే తేర, నూరూరి సంతసంతకుం దిరుగఁ బెద్ద లింటింట సంతరించిన పిలుకవాటుగోడిగల జావడంబులకుం బుట్టి కాల్గట్టి విమువ నెత్తంబున మెత్తని గజీకమేసి పోసరించి మాపుమాపున మేపుసజ్జకవణంపు మేపునఁ బిడుక గొఱపంబుతో మకంబునఁ బుటపుటనై కటియకం బడి వ్రాతఁ గని యైన నీడకని యైనం బెదరుకొదమతట్టువగుంపు కాలి కొలందికి వేర్లు లాలుకుంచెలు గీలించిన గవ్వదంటలగంటల నలంకరించి మోలుగుమడ్డిం దోఁచి మూర కొక్కండును జేన కొక్కండునుగాఁ గుట్టినడొల్లు టుల్లారు లుల్లసిల్ల బల్లించిన పల్లం బుల్పఁ జిల్లతెలంబును వాసనకొడుపులం బూనినమణుంగుఁజంద్ర కచేలలె రవణంబులుగా నెదురుగా వేసుకకుం జూడవచ్చిన యవ్వీటి మేటిసాలె యగసాలె పటుసాలె వానె నైజాతి సాతు లెత్తెలకొమి రెలు తుములన్గై వచ్చు శచ్చమూసామజంబులం జూచి యేచిన

వెఱుం దమయెక్కిరింత లెక్కికొని వాగె లిరుగేలం గుదియంబట్టిన నిలువ కయ్యుత్సవం బీక్షింపవచ్చినప్రజలం ద్రొక్కుచుం బోవఁ, దన్మధ్యవృద్ధవధ్వాతురాదులు దిట్ట నిట్టట్టనలేక ప్రాణంబులు పిడికిటం బట్టుకొని పోవుచున్న విధవిధకేదారంబులం ద్రెళ్లి చట్టలు దిగంబడి వెడల లేకుండం దారు దిగ నిమ్ములేక బిమ్మటిగొని నలుదెసలుం జూడం జూచి కేలు చఱచి కొహో యని గేలిసేయు గణికాకదంబంబుల చప్పటులు నిబిడనిష్కుటవిటపిరిఘాటమ్ములం బ్రతిశబ్దంబులు పుట్టింప,నిట్లనూనవిభవంబు సిగురొత్తన త్తిరుపతి సొచ్చి యచ్చక్రధరు నగరిమోసల నిలుచుటయు, నవిష్ణుచిత్తుండు దద్రథావతరణంబు చేసి ధరణీధవ సమూహస్థాని కవ్యూహంబు వెంటరా నవ్వెకుంఠు సేవించి, తత్ప్రసాదలబ్ధం బగు పరిధట్టంబున నలంకృతుండై, నానాలంకార సహితంబును రత్నకాంచనమయంబు నగు నాత్మీయభవనంబుం గాంచి విస్మితుండై వుండరీకాక్ష మహిమాభిలబ్ధవై భవంబుకాఁ దెలిసి తత్రత్యధాత్రీకళత్రవర్గంబుల ననిపి, ప్రవేశించి తొంటికంటె శతగుణంబుగా భాగవతపూజాప్రవణుండై యుండె నంత. 35

టీ. ఇట్లు=పూర్వోక్తప్రకారముగా, ఎదుర్కొని=ఎదురుగావచ్చి, పట్ట=తిరుప్పరివట్టమును, పవిత్ర=పావనములైన, భగవత్ప్రసాద తీర్థంబులు=రంగమన్నారుస్వామియొక్క యభిషేకోదకనిర్మాల్యాదులును,(ఇచ్చట గ్రన్థకర్త 'ఆల్వాచ్చరంపూర్వ' మ్మని ద్వంద్వమునకు నిషేధమున్నప్పటికిని'లక్షణహేత్వోఃక్రియాయా' యనుజ్ఞాపకసూత్రముచేఁ బరోగించియున్నాఁడు.) ఉపాయనంబులు కొఁ = కానుకలు కొఁగా, ప్రణామంబులాచరించి=నమస్కరించి, లేచి=ఉత్థితులై, ప్రాంజలులై=చేతులు జోడించినవారై, భర్మ...బగు - భర్మ=బంగారుమయమైన, పరికర్మ=అలంకారముచేతను, సన్నద్ధమగు = సన్నద్ధమైన, బ్రహ్మరథంబునఁ=బ్రహ్మరథమందు, ఆబ్భాగవతేనతేంసఁబుక్ = భగవన్నక్తశిరోభూషణమయిన యావిష్ణుచిత్తుని, ని. 'గాజ్ఞేయం భర్మకర్బురం', 'పరికర్మాబ్జసంస్కారః', 'సన్నద్ధో వర్మితస్సజ్జః','పుంస్యుత్తంసావతంసౌద్వౌ కర్ణపూరేపి శేఖరే', యనియమరము. ఊనిచి=ఊంచి, కొనిపోవు సమయంబునఁ=వేంచేపు చేసికొని వెళ్ళుకాలమందు, పరస్పర...లగు - పరస్పర=అన్యోన్యము, సమేతంబులగు=కలసియున్నటువంటి, పౌర...బులు - పౌర=పట్టణమందలి, జానపద=పల్లెలయందలి, జనంబులు = నరులు, కలసి = కూడికొని,

మెలసి=వ్యాప్తమై, నడమునెడక = సోనుతతీ, మృదంగంబు = మద్దెల, ఉపాంగంబు=తిత్తి, ఆనజము=సుంజ, దండె=తంబురా, తాళంబు=లయకుసరిగావాయించుకంచువాద్యము, ఊరువు=వాద్యవిశేషము, కిన్నెర = తంత్రీవాద్యవిశేషము, సన్నగాళి=తిరుచ్చిన్నము, వీణె=విపంచి, ముఖవీణె = మోర్చింగు, వాసెక్రోలు = పిల్లనగ్రోవి, డోలు = వాద్యవిశేషము, భేరి = నాగసరమును, భేరి = దుందుభి, 'భేరీ శ్రీ దుందుభిః పుమాక్' అని యమరము. గోరు=కొమ్ములి, గుమ్మెట=తుడుము, గుమ్మెటంబు=డప్పు, డుక్క, చక్కి, డక్కి, వాద్యవిశేషములు. చుయ్యంకి=సాన్నాయి, లోనగు=మొదలుగాగల, అసంఖ్యాత = లెక్కకుమిక్కుటమైన, (అంక్యాదివాద్యత్రితయు మునుపుసామ్యముగలదు) వ్యాది...లు - వాదిత్ర=వాద్యములయొక్క, త్రితయ=మూఁటియొక్క, పరంపరలు = సమూహములు, ని. 'తౌర్యత్రికం నృత్తగీతవాద్యం నాట్యమిదత్రితయ' మ్మని యమరము. మొరయఁ = ధ్వనిచేయఁగా, ఎడనెడక = నడుమనడుమ, పడఁతుకలు=నాట్యస్త్రీలు, మురఁపుగొనఁ = ఎనుపుతిరిగినాట్యముచేయఁగా, పట్టణా...కుఁ - పట్టణ = నగరములనుండి, ఆగత = వచ్చినటువంటి, గజగట్ట=ఏనుంగుల సమూహముయొక్క, భూట్టాణ = భూట్టాణదేశమందుఁబుట్టిన, భూటక=అశ్వములయొక్క, భూటాకరంబ=గంటలసమూహమునొక్క, ఘర్ఘరఘోషంబులకుఁ = ఘర్ఘరధ్వనులకు, అనుప్రాసంబులై=అనుకరణములై, విలాసినీ...లు - విలాసినీ స్త్రీలయొక్క, మంజు=సుందరములయిన, 'మనోజ్ఞమంజుమంజీర' మ్మని యమరము. మంజీరంబులు - అందెలు, 'మంజీరో నూపురో స్త్రియా' మ్మని యమరము. ఎలుఁగియ్యఁ = ధ్వనిచేయఁగా, అల్లనల్లనఁ = మెల్లమెల్లగా, చాగుతతీఁ = నడచుసమయమందు, కెలంకులఁ = ప్రాంతములందు, కనచి...లను - కనచి = కంచుకములుగాఁ జేయఁబడినటువంటి, కుథా=పృష్ఠాస్తరణములచేత, కర్బురలగు=చిత్రవర్ణములయిన, ని. 'ప్రవేణ్యాస్తరణంవర్ణఃపరిస్తోమఃకుథోధ్వయోఃయని యమరము. కరి...లఁ - కరిసర=గజశ్రేష్ఠములయొక్క, కరేణు=పిడియేనుంగులయొక్క, కంధరలఁ = కంధప్రదేశములయందు, ని. 'కరేణురిభ్యాంస్త్రీనేపి'యనియు, 'కంధరాగళోఽథగ్రీవాయాం శిరోధఃకంధరేత్యపి'యని యమరము. కనకాంబరంబులు=బంగారుపుస్యములు, చేబూని = చేతఁబట్టి, సేవించిపోవు=విజ్ఞపించిత్తు నను సరించిపోవుచున్నట్టి, సామంత...బులఁ - సామంత=తనదేశమును జుట్టుకొనియున్న దేశములకు నధపతులైన, భూకాంత = రాజులయొక్క, కుమార = పుత్త్రులయొక్క, భట్టంబులఁ = సమూహముల, బిట్టుగాంచి = మిగులఁజూచి, ఒండొరుఁ...చున్ - ఒండొరుఁ = ఒకరొకరిని, కడపన్ = అతిక్రమించుటకొఱకు, సంధిమించుమన్ = త్వరపడుము, క్రొమ్మిఁ = ఆంజలిఁజేసి, నిక్కి = ఊచికి, చేయెత్తి = హస్తపరిసారణముఁజేసి, ఒత్తిలి =

ఒకపార్శ్వమున కొదిఁగి, నేత్రంబులు=కన్నులు, ఉత్తాన...గాన్ - ఉత్తాన=ఉలికి నట్టియు, తరళ=చంచలమయిన, తారకంబులుగాన్=కనీనికలు గలిగినవికాఁగా, (కనుపాపలుగలిగినవికాఁగా ననుట.) ని. 'నిమ్నంగభీరంగంభీర ముత్తానం తద్విపర్యయే, చఞ్చలం తరళం చైవ తారకాక్ష్ణ కనీనికా' యనియు నమరము. మగిడిమగిడి=ఎనుక తిరిగితిరిగి, పొగడుచుం బోవుతఱిన్=ప్రొద్దుమొనరించుచు వెళ్లుసమయంబున, తద్రాజకదంబకంబు = ఆరాజకుమారవర్గము, ఆచటిపడఁతులకున్ = ఆక్కడనున్న స్త్రీలకును, తమకున్=తమకును, (నచ్చినవారికనుట). పురికిం జనుదెంచి నపుడెల్లన్ =మధురకు వచ్చినప్పుడంతయు, ఎడకొండ్రగుటన్=కుందెనగాండ్రగుటచేత, మేల మాడన్=పరిహాసమాడుటకొఱకు, పోలు=తగిన, ఆ ప్రోలి...లన్ - ఆ ప్రోలి=ఆప్పట్టణమందలి, 'పట్టణంబున కాఖ్యలై బరగుచుండు,ప్రోలనఁగ వీడనంగను శూలపాణి' యని యాంధ్రనామసంగ్రహము. మేళంపు=నాగవాసము గూడివచ్చిన, కళావతులన్=వేశ్యలను, ప్రేయమునెపంబునన్ = ప్రేయమునట్టి వ్యాజముచేత, గ్రామ...లు-గ్రామగ్రామ=ఊరూరియొక్క యు, గ్రామణులు=గ్రామాధికారులు, ని. 'గ్రామణీర్నాపితేశ్రేష్ఠ' యని యమరుఁడు. ఒసంగు...లన్-ఒసంగు=తెచ్చియిచ్చిన, నారంగ=తీయనారింజ (కిచ్చిలి) పండ్లచేతను, మాతులుంగ=మాదీఫలములచేతను, జంబీర=నిమ్మపండ్లచేతను, కుందకందకొదులన్=మొల్లపూబంతులు మొదలగువానిచేతను, ని. 'ఫలపూరో బీజపూరో రుచకో మాతులుఙ్గకః' యనియు, 'స్యుర్జంబీ రదంతశఠజంబ జంబీరజంభలా' యనియు, 'గేందుకః కందుకః'యనియు నమరము. పూర్వానుభుక్త=ముందనుభవింపఁబడి నటువంటి, నక్తం...లన్-నక్తంకర=చంద్రునివంటి,ముఖులన్= మోములుగల స్త్రీలను, వైవన్=ప్రేయఁగా, ని. 'నక్తశ్చేశ శుక్లపాకరః' యని యమరము. ధళధళ...ను-ధళధళత్=తళతళమనునట్లుగా, తరళ=మెఱుఁగుమున్న, తాటంకంబును=కమ్మలుగలిగినదియు, ని. 'తాటంకః కర్ణపూరకః' యని యమరము. ఆంఘ్ర...ను-ఆంఘ్రరిత=ఉదయించినటువంటి, స్మితంబును గాన్=చిఱునవ్వుగలదియు నగునట్లుగ, తన్ముఖ...ను - తన్ముఖ=వీటముఖ పర్యంతము, ప్రేంఖోళిత=ఱోగినటువంటి, ని. 'ఆజీవదర్థేభ్వాప్తౌ సీమ్ని వ్యర్థే ధాతుయోగజ' యనియు, 'ప్రేంఖోళిత స్తరళిత స్తులితాందోళితావపి' యనియు నమరము. స్నిగ్ధ=విశాలమైన, సాకూత=అభిప్రాయ సహితమైన, విభ్రమ=విలాసముగలిగిన, ఆకేకర=ఇంచుకంతయోరగా చూచుచున్నట్టి, అపాంగ=కడకన్నులయొక్క, ని. 'విశాలంవిపులంస్నిగ్ధ' మనియు, 'అపాంగో నేత్రయో రంతే' అనియు విశ్వామరములు. విలోకనంబును=చూపులు గలుగునట్లుగా, అచలిత...గాన్ - అచలిత = ఇంచుకంతచలింపఁబడిన, ధమ్మిల్లంబునుగాన్=కొప్పుగలుగునట్లుగా, 'ధమ్మిల్లస్సంయతాకచాః' యని యమరము. మొగంబులు తిగిచికొని=ముఖంబులఁ ద్రిప్పికొని, సమ్మర్దంబునన్=సంఘమందు,

చను...నక్ - చను=వెళ్లుచున్న, మార్దంగికుల=మద్దెలవాయించువారలయొక్క, మూపుల=భుజములయొక్క, పఱుఁగులక్=చాటున, డాఁగి=అదృశ్యమై, ఆన్నాగవాసంబు = అవేశ్యాసమూహము, నాగరక...నక్ - నాగరక = ఆపట్టణపు జనులయొక్క, విలోకనంబునక్=చూచుటచేతను, చెలరేఁగి=బిట్టురేగి, మొగంబులు=ముఖములు, బిగించి=ముడిచికొని, వేసరె త్తినగతిక్=వెల్లె త్తినరీతిని, 'వెడగువేదురు వెట్టివేరడి వీరడి వెంగలి వెంబరవి త్తనంగ'నని యాంధ్రనామ సంగ్రహము. ఆరిదియె త్తక్=ఆశ్చర్యమగునట్లు, (ఆరులెత్తక్ - అనుపాఠమందు దరువుబట్టుటకని యర్థము.) ప్రతివచనంబును = అడుగడుగునకును, నుర్దల...నుక్ - మర్దలముఖ=మృదంగముఖముయొక్క, అవమర్దనకుక్ = వాయించుటకు, క్రుంగుటయు = పంగఁగా, బయలువడి=బయటఁబడి, (మద్దెలకొండ్ర చాటున దాఁగియున్న వేశ్యలనుట.) చేయునదిలేక=ఒనరించినట్టి యుపాయాంతరము దోఁచక, ఆకడకుమిగిడి = నారంగాగుల వేయుచున్న విటులవైపునఁదిరిగి, తుఱుముదిద్దుచుక్ = కొప్పుసవరించుచు, తద్వా...లువి - తత్=ఆకంచుకోసులయొక్క, వారణ=నివారించుటయందు, ఆభినయవత్=వ్యంజకముతోఁగూడిన, పరాచీన=పరాఙ్ముఖములైన, 'పరాఙ్ముఖఃపరాచీన' యని యమరము. కరాబ్జలై=హస్తారవిందములుగలవారై, సుడివడునెడక్=తిరుగుచున్న సమయమందు, పాడము...లు-పాడము=కనుపడుచున్నటువంటి, కర్ణకుసుమావతంస - కర్ణ=చెవులయందున్న, కుసుమ = పుష్పరూపమైన, అవతంస=భూషణముయొక్క, యు, కపోల=గండస్థలములనియెడు, ఖురళీ=సాముచేయుప్రదేశముల యందు, కించిచ్చలన = ఇంచుకంతకంపనముతో, ఊపలక్ష్య=కూడుకొన్నటువంటి, వైలక్ష్య=ఆశ్చర్యముతోఁగూడినటువంటి, 'విలక్షోవిస్మయాన్విత' యని యమరము. హాసకుందంబులు=మల్లెమొగ్గలవంటి నగవులు, సాంద్ర...లన్ - సాంద్రతరమైనదట్టమైన, 'ఘనంనిరంతరం సాంద్ర' మని యమరము. చంద్రికా=వెన్నెలయొక్క, కందంబులక్ = మూలప్రదేశములను, దీటుకొలుపక్=సామ్యమునుబొందింపఁగా, ముఖము లనేకములుగాన బహువచనప్రయోగము చాటూక్తి...లు - చాటూక్తి = చతురవాక్యములచేతను, వాచాట=గర్వ్యవాక్యములు గలిగినవారు, ని. 'వాచాటోబహుగర్వ్యవా' క్కిని యమరము. అగుజరావినిర్ధులు=అయినవృద్ధాంగనలు,'జరశౌజీర్ణ కర్క్కశా' అని నానార్థరత్నమాల. తమకున్=ఆ విటులకు, ప్రమోక్కున్=నమస్కరింపఁగా, తాఁకు=తాము, ప్రమోక్కక=అంజలిగావింపక, ఒక్కించుక=ఇంచుకంత, ఓనమోమిడి=మాఱుమొగమునిచి,వారి...లన్ - వారి=ఆ వృద్ధస్త్రీలయొక్క, ఇరుపక్కియలన్=ఒడిగి,ఇరు=రెండైన,పక్కియలన్=పార్శ్వములయందు,ఒదిగి=ఒత్తిగిలి, తొంటియంటుదలంచి=పూర్వపు సంబంధమును స్మరించి, తలవాంచినన్=శిరస్సువంపఁగా, వించినన్=అరాజకుమారులు ఆస్త్రీలు నమస్కరింపని కపటమును

కటాక్షించి=చూచి,ఎక్కసక్కెంబునకున్ =పరిహాసమునకు,తమచేతన్ = ఆ స్త్రీల చేత, మ్రొక్కించుకొనువేడ్కన్ =వందనము చేయించుకొనవలయునను కుతూహలము చేతను, అక్కడన్=ఆస్థలమంచు,పుడమి యేడులేమిన్=రాజులేనంచువలన,సామాన్య మానవులన్ =సాధారణ జనులను, కైకొనక=లక్ష్యపెట్టక, సుమాళంబు=మనోభావము, వేడ్కంబొగాన్ = తెలియుటకొఱకు, విద్వాంసులైనవృద్ధులను - విద్వాంసులనగానగులచేతను, వయఃవయస్సుచేతను, వృద్ధులను=పెద్దలను, మీరమ్రొక్కన్ =మీరు నమస్కరింపగా, తారు=తాము, (వయస్త్రీలనుట) మ్రొక్కమియెట్లు=నమస్కరింపక పోవుటెట్లు, మ్రొక్కింపుడనుటయు=మీరు నమస్కరింపఁ జేయుఁడనుటయు, గ్రక్కునన్=శీఘ్రముగ, పొడము...లన్ -పొడము=పుట్టుచున్న, మొక్కనగవులన్ = హాసాంకురములచేత, మోమునదమ్ములకున్=ముఖపద్మములకు, వేఱొక్కవింత తెలివియొక్కన్=మఱియొక యాశ్చర్యపుతేట గనుపట్టఁగా, మ్రొక్కక=నమస్కరింపక, అక్కడన్=ఆ స్థలమంచు, కెడగూడి=జతగూడి, నడచు=చనుచున్న, తోడిచేడియలకున్=సహవాసపుస్త్రీలకు, అద్దారలకున్=ఆ రాజకుమారులు, తమకు నువారాంగనలకు, తద్వయంబొందుగలదను - తద్వయున్=ఎక్కసెక్కగా, పొందుగలదను = అనుకూల్యము గలదను, పెద్దతీకంబు=గొప్పతనము, ఎఱుకపఱుపన్=బయలుపఱుచుటకొఱకు, కెమ్మోవులు=ఎఱ్ఱనియధరోష్ఠములు, మలంచి=మడిచి, (పెదవులు విటీచియను) లోలోనన్=లోలోపల, ఒయ్య నొయ్యనన్ = మిగుల శీఘ్రముగను, చుక్కనన్=రిక్కవేయఁగా, (అనఁగా నాశ్చర్యకరమైన ధ్వని విశేషముచేయఁగానగుట)ఆక్కిలెతింగి=ఆజాడదెలిసి, దక్కొమ్మని=ధనము దొఱకెనని, తమ్మున్ = ఆస్త్రీలను, అమ్మునుసళ్లు=అవృద్ధవేశ్యలు, ముందటికినూకి=అగ్రభాగమునకుద్రోచి, ఆక్కక్కన్=ఓయక్కిక్కి, (ఆదరముచేత ద్విరుక్తి.) మనపాలివేలుపు = మనపాలిటిదైవము, మ్రొక్కవే =వందనముసేయుము, అని, బుజ్జగించియుక్ = మంచిమాటలాడియును, భూమలగొని = భ్రూసంజ్ఞచేతను, జంకించియుక్ = వెఱపించియును, ఎట్టకేలకుక్ = కొంతిసేపటికి, ఒడంబఱిచినక్ = సమ్మతింపఁజేయఁగా, త్రపా...లై - త్రపా=లజ్జచేత, తరళ=చంచలములైన, నయనాలై = నేత్రములుగలవారై, విరళ...గాక్ - విరళవిరళ = మిక్కిలి యెడములైన, అంగుళీ = వ్రేళ్లుగల, అంజలి బంధంబులుగాక్ = జోడింపబడినచేతులు గలుగునట్లుగా, మ్రొక్కి=వందన మొనరించి, (విరళవిరళాంజలి బంధమనియును పాఠము గలదు.) నిక్కసంబునక్ = బహుసంకటముచేతను, అట్లు - ఇలాగున, మ్రొక్కించి= నమస్కారముచేయించి, పెచ్చి = అతిశయించి, అచ్చయ్యాట మెడపడకయుండక్ = ఓసల్లాప మెడముగాపుండఁగా, జిగుసుగండలువోలెక్=జిగురు గండల

లాగున, (జిగురుగండెలనఁగాఁ బళులఁబట్టుటకొఱకు నశ్వత్థ శీరాదులచేత వండఁబడి వీనెలకుఁ బూయఁబడి యుండు పక్షీగ్రహణ యంత్ర విశేషములు) అల్లుకొని=చుట్టి కొని, గొల్లనవగు=గొల్లనవాసించుచున్న, అల్లోలాంగనలక్ = అవృద్ధవేశ్యలను, కల్ల కోపంబునక్ = ఆబద్ధపు కోపముచేత, కొట్టి = ప్రహరించి, కసురుఁజూపు=కోపదృష్టి, ఆబ్భూపసంఘంబుపైక్ = ఆ రాజకుమార సంఘముమీఁద, నిగుడక్ = ప్రసరించు నట్లుగ, మగుడక్ = పురలను, మఱుపడు=అదృశ్యములగునట్టి, కొమిరె...నలు-కొమిరె =పిన్నవయస్సుగల, హరిణలోచనల=లేడికన్నులవంటి కన్నులుగల స్త్రీలయొక్క, చలిత...రంబు-చలిత=కదలింపఁబడిన, కంకణ=కరభూషణములయొక్క, సంకుల= సంకీర్ణములైన, ని. 'సంకీర్ణం సంకులాకీర్ణే' యని యమరము. క్రేంకారంబులు=క్రేంకారధ్వనులు, ఆననా...లక్-ఆననామోద - ఆనన=ముఖమునయొక్క, ఆమోద=పరిమళమునకు, ని. 'ఆమోదస్సంతి నిర్హారీ' యని యమరము మేదుర=దట్టమైన, ఆళి =తుమ్మెదలయొక్క, ఝంకారంబులక్ = ఝంకారధ్వనులను, బింకంబులడంపక్ = గర్వముల నణఁపఁగా, తిరస్కరింపఁగా ననుట, చెవులసంకులు - చెవుల = కర్ణ ప్రదేశములయందలి, సంకులు=సంకుపూసలును, లోవంకభుజంబులు - లోనంక = లోపలికినంగిన, భుజంబులుక్ = బాహువులును, కొంకిసిగిలు=నంకరకోశబంధంబులు, కావిచప్పట్లుక్ = చాయుబట్టలును, ఒప్పక్ = అనుకూలయుండఁగా, ఇమ్ము=స్వస్థలము, దెప్పరంబై=తెప్పిపోయి, ముప్పునక్ = వార్ధక్యమందు, అప్పురంబు=ఆ శ్రీవిల్లిపుత్తూరు, చేరి=ప్రవేశించి, రసిక...నన్-రసిక జన=సజ్జనులయొక్క, బాంధవంబునక్ = సహవాసమును చేత, బంధువియోగంబు మఱచి-బంధువియోగంబుక్ = బాంధవుల నెడబాయుటను, మఱచి=విస్మృతిజెంది, గంధకిలనా...లక్ - గంధకిలనా బుక్కా చేయిట, కుసుమస్రక్ = పుష్పమాలికలయొక్క, గ్రథనాదులన్ = కూఱ్పుట మొదలగువానియందు, ఆనాద్యంబులేక = మాధ్యము లేక, అలరు=ఒప్పుచున్నట్టి, ఆంధ్ర దేశీయులను = తెనుఁగు దేశమందుండినచ్చిన, గంధకారులు=బుక్కావాండ్రు, పాటి ...తోక్ - పాటిపాటి = కొంచెకొంచెపు, పద్యంపు=పద్యములతోఁ గూడిన, క్రొమ్మెక్కులతోక్ = దండెములతోడను, వెట్టివెట్టికైవారంబులక్ = చేతులు సాచి చేయు పిచ్చిపిచ్చి స్తోత్రములతో, గౌరు తిత్తడులపైచ్చు = ఏనుంగులమీఁదను గుఱ్ఱములమీఁదను వచ్చెడి, రాచరపైక్ = రాజసంఘంబులమీఁదను, ఆఁడువారిపైక్ = నాట్యమాడు స్త్రీలమీఁదను, అసివారిపైక్ = పెకియాళ్వారి (విష్ణుచిత్తుని) పైని, చల్లఁగాఁజల్లక్ = మిగుల నవకీర్ణము చేయఁగా, పెల్లెగసి=బిట్టెగసి, సృష్టియెల్లను=సర్గజగమంతయును, ముట్టీకిరిచు=పిడికిటిపట్టున వ్యాపించిన, అస్పష్టభేదయగు =భేద మేర్పడికయున్న, పటమళిసముష్టిబెట్టు=వాసనలనీనుచున్న, పిష్టాతకంబు= బుక్కా, ని. 'పిష్టాతం పటవాసకం' యని యమరము. నభోమండలికిక్ = ఆంతరిక్ష

ప్రదేశమునకు, చండాతకంబై=ఆర్ద్రోరుకమై, చండకరకిరణమ్ములక్=సూర్యకిరణములను, మాటుపఱుపక్=ఆచ్ఛాదింపఁగా, పన్నీరునించిన=హిమాంబువులచే నిండించిన, ఆన్నీరు తిత్తులా త్తక్=(తన్నీరుతిత్తులనియును బాఠముకలదు.) ఆపన్నీటి చర్మభస్త్రీకలను బిగియఁబట్టఁగా, వియత్తలంబునంబారి=ఆంతరిక్షమునకెగసి, కైవ్రాలు=క్రిందుగా వంగుచున్న, ధారలక్=ఉదకధారలచేతను, వాద్యంబులు=మృదంగాదులు, తడసినక్=క్లిన్నములుగాఁగా, విద్యోపజీవులు=ఆవాద్య విద్యలచేతే జీవనము చేయువారు, పుష్కరంబులుగాకిపక్-పుష్కరంబులు = వాద్యభాండముఖంబులు, క్రోపక్=కోఁచుటలో అకు, ని. 'పుష్కరం కరిహస్తాగ్రేవాద్యభాణ్డముఖేజలే' అని యమరము. అగ్గిరోయుచుండక్=నిష్ప్రయత్నమవదకుచుండఁగా, ఆమ్మొత్తము = ఆసమూహము, ఆత్తఱిక్=ఆసమయమందు, నృత్తంబుజూడనిలిచి=నాట్యమాడుటను వీక్షింపనిలిచి, మెత్తమెత్తనక్=మెల్ల మెల్లన, నడమచుండు=ఆరుగుచున్నట్టి, మిండమితండంబును=విటసమూహమును, తారుక్=తామును, అప్పిండు...లు-అప్పిండు=ఆసమూహమందలి, పుండరీకాస్యలు=స్త్రీలు, అనకాశంబుక్=సమయమును, కాంచి=చూచి, కాశ...లు-కాశకుసుమ=అల్లపుపువ్వులయొక్క, ప్రతిఫలన=ప్రతిబింబించుటచేతను, పాండురంబులు=తెల్లనై, పద్యా...కుము-పద్యా=మార్గములయందు, ని. 'హరిణఃపాండురఃపాండుఃసరణిఃపద్ధతిఃపథ్యా' యని యమరము అతిహృద్య = మిగుల మనోహరములైన, పాగ్భవ్యయ = ఇరుప్రక్కలయందును, ఉద్యానపాపవంబులకుక్=ఆక్రీడావనమందున్న వృక్షములకు, పాఱు...కుక్-డిగ్గి - పాఱు=ప్రసరించుచున్న, చెంగలువ కొలువలకుడిగ్గి - చెంగలువ = ఎఱ్ఱకలువలయొక్క, కొలువలకుక్ = సారణులకు, డిగ్గి - దిగి, కొసరీకరణమండ మాసరంబులుగాఁ బిసికి - కొసరీ - గీదెలయొక్క, దధి = పెరుగుచేతను, మండ - మీఁగడచేతను, ని. 'మండదధిధఠంమస్తు'అని యమరము. మాసరంబులుగాక్=దట్టముగాను, పసికి=కలిపి, ఊరగంబెట్టిన నారంగశృంగిబేర భంగంబులతోక్ కట్టిన - ఊరంబెట్టిన=లవణముతోఁ బేర్చి నానఁబెట్టిన, నారంగ = నారంగాకాయల (నారదబ్బ కాయల) యొక్కయు, శృఙ్గిబేర=అల్లముయొక్కయు, భంగంబులతోక్ - తునకలతోడను, ని. 'ఆర్ద్రికంశృంగిబేరంస్యా' త్తని యమరము. కట్టిన=బంధించిన, కలమాన్న పున్నల్లి=రాజనపుర బర్బ్యుషి తాన్నము, 'మోస్తువిభక్త్యేకవచనకేపుంపూ'అని శబ్దానుశాసనుఁడు సూత్రించినాఁడు గనుక కలమాన్న మనుప్రయోట పుకారమునకుఁ బుమాదేశము నచ్చెను. పోకపాత్తులక్-క్రముకపుపట్టలయందు, పాత్తులక్=ఏకపాత్రలయందు, సుఖనక్=భోజనము సేయుటకు, కూర్చుండక్=ఆసీనులుకాఁగా, వీక్షించి-చూచి, కుత్సింభిరిత్వంబునక్=ఆదరపోరిత్వంబుచేతను, ఱుళ్ళాములై=ఆఁకలిచేఁ గృశించినవారై, తరిగిసరిగి=సంచరించి సంచరించి, వేసరి=విసికి, ఓసరిలిన=ఆలసినట్టి, దాసరిగుపు = దాసశ్రీసమూహము, వారి

పాలక్ = చల్లిగుడుమవిటులయొద్ద, గోపాలభిక్ష = అన్నభిక్ష, (దాసర్లు భిక్షకుఁ బోవుపుడు గోపాలభిక్ష యని యడుగుట ప్రసిద్ధముగాన నిచ్చట గోపాలభిక్షయని ప్రయోగించినాఁడు. మాధుకర మన్నట్లు) భిక్షించి=యాచించి, భక్షింపక్ = భోజనము చేయుటకు, తీరక్షోణులక్ = ఏటిదరినేలలయందు, నిలిపిన=ఉనిచిన, తోరంపు= లావగు, దివెదారికోలల = దీపపు కంబములయొక్క, (తీరనిళీకోక్కలలను పాఠమున నిదె యర్థము.) రంధ్రగోళంబులక్=సుషిరప్రదేశములనండి, ఉత్కీలంబులై=ఊర్ధ్వత జ్వాలలై, మందు=వెలుఁగుచున్న, ధగధగని = ధగధగమనియెడు, జగజ్జ్యోతి దీపజా లంబులక్ - జగజ్జ్యోతి (యనఁగాఁ బ్రమిదెలు మొదలగువానియందు వర్తిపేయక మధ్య ప్రదేశమందుఁ జమురుచేతఁ దడపఁబడిన గుడ్డలులోను గాఁగలవానినించి వెలుఁగించు దీపము.),దీపజాలంబులక్=దీపసమూహములచేతను, 'జాలంగవాక్ష అనాయే తౌరకే కపశే గణే'యని విశ్వము. మధ్య...లక్ - మధ్య=మార్గముయొక్క, నడుమనువేసిన, ధూపకుండికాం గారంబులక్-ధూప=ఉపచారార్థమువేసిన సాంబ్రాణి పొగయొక్క, కుండికా = పాత్రలయందున్న, వి. 'పుంసిచకుండఃపితరేతోయాధారేచవహ్నిగర్తేచ, కుండోజారాజ్ఞాతస్వభర్తృకాయాంకమండలౌకుండీ'యని నానార్థరత్నమాల అంగా రంబులక్-ఆస్నలయందు, ని. 'అంగారోఽలాతములుల్మకే'మ్మని యమరుఁడు. నీరా రంగ్రాఁచి, నీరారక్=తడియాఱునట్లుగ, క్రోఁచి=తప్తముచేసి, నాదఁబరికింపక్= ధ్వనిచూచుటకు, వాయించు=ధ్వనిజేయునట్టి, ధిమిధిమిధ్వానంబులకుక్ = ధిమిధిమి యను ధ్వనులకు, బెదరి=జడసి, ఈవలియుపనన శుకంబులు - ఈవలి-ఇవతలి వైపున నున్న, ఉపవన=ప్రాంతోద్యాననమందలి, శుకంబులు=చిలుకలు, ఆనెలికిక్=ఆవలి వైపునకును, ఆవలి యుపనశుకంబులు=ఆనలి తోటయందగ్గన్న చిలుకలు, ఈవలికిక్ =ఇవతలికిని, దట్టంబుగాక్ - ఎడతెగకుండి, కట్టనితోరణంబులై = ఏర్పఱుపని మకర తోరణంబులై, పఱవక్ =వ్యాపింపఁగా, తలలు విసరుటయు=శిరఃకంపనములు చేయు టయును, (అళీనయించునపుడు తలలు కదలుచుండునను.) నోరు దెఱుచుటయు = పాడుటకు వదనములు విప్పుటయు, కేలుపఱచుటయు = చప్పట్లు గొట్టుటయును, తక్కక్=తప్ప, మిక్కుటంబగు=అతిశయమైన, ఆకోలాహలంబునక్ = ఆకలకల ధ్వనియందు, 'కోలాహలఃకలకలఃయని యమరము.ఏపాటియు=ఎంతమాత్రమును, పాటవినరాక=పాడుట వినఁబడక యుండఁగా, మూకికట్టిన = గుంపులైయున్న, భాగవతజాతంబులే లేరక్ - భాగవత=భగవద్భక్తులయొక్క, జాతంబులు = సంఘం బులు, 'ఉత్పన్నభూతయోర్జాతిఃబృందజాతోర్వ్యస్తనద్వయోఃయని యుత్పలమాల. ఏలేరన్=ఎచ్చుచుండఁగా, ఊరూరి సంతసంతికున్-ఊరూరి=ప్రతిగ్రామమునియొక్క, సంతసంతికున్ = ప్రతిసంతెనును, (సంతె యనఁగా వారమున కొకపర్యాయము సకల వస్తువులుఁజేర్చికొని యందఱికిను విక్రయించుటయుఁ గ్రయమునకుఁ దీసికొనుటయు

నిట్టి వ్యాపారమునకు నిర్ణయించుకొన్న ప్రదేశము.) తిరుగన్ = సంచరించుటకు, పెద్దలు=ప్రముఖులు, ఇంటింటన్=ప్రతిగృహమందును, సంత...కున్ - సంతరించిన=పోషించిన, పిలుకవాటు=పిల్లలనిచ్చునట్టి, గోడిగలజావడములకున్ = ఱేడు గుట్టిపు తట్లకు, పుట్టి=జనియించి,కొలుగట్టివిడువన్=పాడువైన ప్రాణాటిచే బాదబంధన మొనరించి విడువఁగా, నెత్తంబునన్ = ఊరఁబాటియందు, మెత్తన=మృదువులైన, గతిక మేసి=దూర్వనుదిని, బోసరించి=గర్వించి, మూపుమాపునన్ = ప్రతి పాయంకాలమందును, మేపు తినిపించుచున్న, సజ్జకపెణంపు మేపునన్ = గంపెకోటి మేతచేతను, పిడుక=కరీషమును, గొరపంబు=గుట్టముయు దోమునట్టి సాధనముచేత,తోమకంబునన్= శరీరశోధనముచేత, పుటపుటనై=నున్ననున్ననై, కరియకంబడి ప్రాతఁగనియైనన్= నల్లకంబడి గుడ్డచూచినను, నీడఁగనియైనన్=మనుష్యాగులనీడను వీక్షించినను,బెదరు= జడుపుఁగొనుచున్న కొదమతట్టునసంపు, కొదమ = లేతలైన, తట్టువ = గుట్టముల యొక్క, గుంపు=సమూహము, కొలికొలందికి=పాదముల పర్యంతము, ప్రేలు=లంబితములై యున్న, లాలుకుంచెలు = ఎట్టని కుచ్చులు, లాలుకుంచెలనఁగా గంగెద్దుల వాండ్రు చేతబట్టుకొనివచ్చు సారంపుకుచ్చులని కొందఱు. కీలించిన=కట్టిన, గవ్వాదండలన్=వరాటికాసరములచేతను, కంటలన్=గంటలచేత, అలంకరించి=ప్రసాధనముఁ జేసి, మొలుగుమడ్డిందోచి = మోగుగుచెక్క వేసి కాఁచినసీళ్లితోఁ దడిసి, మూరకొక్కండును=హస్తప్రమాణమున కొకటియును, జేనకొక్కండునుగాన్ = అరమూరకొక్కటియును గలుగునట్లుగ, కుట్టిన=కుట్టబడిన, డొల్లుటుల్లారులుల్లసిల్లన్ - డొల్లుటుల్లారులు=ప్రేలుజాలరు, ఉల్లసిల్లన్=వెలుఁగునట్లుగా, (మోగుగుచెక్క రసముచేతను రంగువేయఁగా, నలుపువర్ణము పచ్చుగాన నెట్టని కుచ్చుల నడుమను వీని నొక్కటిని జేర్చి కట్టఁబడియున్న జాలరుల ననుట.) పల్లంచిన = ఆయితపతీచిన, పల్లంబుల పైన్ = పల్యాణముల మీఁద, చిల్లతెలంబును = ఇడుగపగరును, వాసనకొడుపులన్ = పరిమళయుక్తమైన శలాకలచేతను, పూసిన = లేపనము చేయఁబడిన, మణుంగు = చలువచేయఁబడినటువంటి, చంద్రికచేలలె = తెల్లబట్టలై, రవణంబులుగాన్ = భూషణములుగాను, ఎదురుగాన్ = అభిముఖముగాను, వేడుకకుం జూడవచ్చిన=సంతోషముచేత వీక్షించుటకైవచ్చిన,ఆప్వీటె...లె - ఆప్వీటి=ఆశ్రీవిల్లిపుత్తూరియందున్న, మేట = ప్రబలులైన, సాలె=నిస్త్రకాయలును, ఆగసాలె=స్వర్ణకాయలును, పటుసాలె=పట్టూలువాండ్రును, వానె=హీనజాతికోమట్లును, వైజాతి =పలుపవాండ్రును, సాతులు=గోనెలు నేయువాండ్రును, (అనఁగాఁ బెరికివాండ్రనుట) ఎత్తెల=చాపలు నేయువాండ్రును, వీరలయొక్క, కొమిరెలు=స్త్రీలు, (కొమరులు అనుపాఠమున చిన్నవాండ్రనియర్థము.) తుములమై=సంకులమై, పచ్చు...లన్-పచ్చు=ఏలెంచుచున్న, తచ్చుసామజంబులకుఁజాచి = ఆసేనయందలి యేనుంగుల

వీక్షించి, ని. 'పృతనానీకినీచమూ:' యని 'సామజ: పేచకీభూర్వ్రతిర్వేదణ్ణ ఇత్యపి' యనియు నమరము. ఏచిన=అధికమైన, వెఱక=భయముచేతను, తమ=తమయొక్క, ఎక్కిరింతలెత్తికొని=అశ్వములు దమపైనున్న వారినెత్తుకొని, వాఁగెలిగుగేలంగుదియంబట్టినన్ - వాఁగెలు=కళ్లెములను, ఇరుగేలన్=రెండుచేతులచేతను, కుదియంబట్టినన్=బిగియఁబట్టినను, నిలువక=ఆ స్థలమంచుండకయె, ఆయ్యుత్సవంబీక్షింపవచ్చిన=ఆ తిరునాళ్లఁజూడ నేతెంచినట్టి, ప్రజలన్=మనుష్యులను, త్రోక్కుచున్, పోవన్=పారిపోవఁగ, నెతన్మధ్యవృద్ధపథ్వాతురాగులుదిట్టన్ - తన్మధ్య=ఆ త్రోక్కుఁడుపడుచున్న వారి నడుమనున్న, వృద్ధ=ముసలివారిని, వధూ=స్త్రీలను, ఆతుర=రోగపీడితులను, అడులు=లోనగువారు, తిట్టన్=శపింపఁగా, ఇట్టిట్టనలేక=మాఱుమాటాడలేక, ప్రాణంబులుపిడికిటంబట్టికొని=అరచేతిలో నుసురులంబెట్టికొని, పోవుచున్=వెళ్లుచును, నవీనసవిధకేదారంబులన్ - నవీన=నూతనమైన, సవిధ=సమీపమంచున్న, కేదారంబులన్=దమ్ములచేసిన వరిమళ్లలోను, ని. 'కేదారకంస్యాత్కైదార్యంక్షేత్రం కైదారకం గణే' యనియమరము. క్రైల్లి=తుల్లి, చెట్లలుదిగంబడి=చంకలవఱకుఁ గ్రుంగిపోయి, (చప్పటలనీయను భాతముగలను) వెడలలేకుండన్=పైకిలేవజాలకుండఁగా, తారు=తామ, దిగన్=దిగుటకు, ఇమ్ము లేక=స్థలముగానక, పిప్పుటఁగొని, ఊంగిటగుడిచి=మనోదుఃఖముబొంది, నలుదెసలన్=నాలుగు దిక్కులను, చూడన్=వీక్షింపఁగా, చూచి=వారినిజూచి, కేలుచఱచి=చప్పట్లుగొట్టి, కోహోయని=కోహోయ యు పరిహాస వ్యంజకమగుధ్వని విశేషముచేసి, గేలిసేయు=పరిహాసముఁజేయుచున్న (లేరిచూచి హోయని గేలిసేయి నగ్నికాకదంబంబులయని యొక పాఠము) (నగ్నికయనఁగా సమర్థాడనిది) గణికాకదంబంబుల=వేశ్యాసంఘములయొక్క, చప్పటులు=చేతులు తట్టుటలు, నిబిడనిష్కుటవిటపిఘూటంబులన్ - నిబిడ=దట్టమైన, నిష్కుట=ఉపవనములయొక్క, విటప=వృక్షములయొక్క, ఘూటంబులన్=సమూహములందు, ప్రతిశబ్దంబులు=ప్రతిధ్వనులు, పుట్టింపన్=ఇయ్యఁగా, ఇట్లు=ఇత్తెఱంగున, ఆనూనవిభవంబు=మహావైభవము, చిసురొత్తన్=ఆకురింపఁగా, ఆ త్రిపురపతి=ఆ శ్రీవిల్లి పుత్తూరు, చొచ్చి=ప్రవేశించి, ఆచ్చక్రధరు=ఆ శ్రీమహావిష్ణునియొక్క, నగర=దివ్యమందిరమునొక్క, మొసలన్=ముఖశాలయందు, నిలుచుటయున్=ఉండఁగా, ఆ విష్ణుచిత్తుండు=ఆ పెరియాళ్వారు, తద్రథానతిరణంబుజేసి=ఆ బ్రహ్మరథమునుడిగ్గి, ధరణీధవ సమూహస్థానిక వ్యూహంబులు - ధరణీధవ=రాజులయొక్క, సమూహ=సంఘమును, స్థానిక=దేవస్థానాధికారులయొక్క, వ్యూహంబులు=సమూహములను, వెంటరాన్=వెంబడించిరాఁగా, ఆవ్వైకుంఠునేవించి=ఆస్వామిని దర్శనముచేసి, తత్ప్రసాదలబ్ధంబగు=ఆ పుండరీకాక్షుని యనుగ్రహమువలనఁ బొందఁబడినదైన, 'ప్రసాదస్తు ప్రసన్నతా' యని యమరము. పరివట్టంబునన్=తిరుపరివట్టంబుచేత, అలంకృతుండై=భూషితుం

డై, నానాలంకారసహితంబును - నానాలంకార=అనేక విధములగు ప్రసాధనముల తోడ, సహితంబును=కూడికొనినదియును, రత్న=మణులయొక్క-యు, కాంచన=బంగారముయొక్క-యు, మయంబునునగు=వికారమునైన, ఆత్మీయభవనంబు=తాంచి=స్వీయగృహమునుజూచి, విస్మితుండై=ఆశ్చర్యమునొందినవాడై, పుండ...గాక - పుండరీకాక్ష=శ్రీమహావిష్ణునియొక్క, మహిమ=ప్రభావము చేతను, ఆభిలబ్ధ=పొందబడిన, వైభవంబుగా=ప్రాభవముగాను, తెలిసి=ఎఱింగి, తత్రత్య...లక్ - తత్రత్య=ఆ చ్చటనున్న, ధాత్రీకళత్ర=రాజులయొక్క, వర్గంబులక్=సమూహములను, అనిపి=పంపి, ప్రవేశించి=గృహప్రవేశమొనరించి, లోంటికంటెక్=మునుపటికంటెను, శతగుణంబుగాక=నూఱింతలధికముగా, భాగవతపూజాప్రవణుడై - భాగవత=విష్ణుభక్తులయొక్క, పూజా=సపర్యయందు, ప్రవణుండై=ఆసక్తి గలవాడై, ఉండెక్=ఉండెను. అంతక్=తరువాత.

తా. శ్రీవిల్లిపుత్తూరిలోనుండు దేవస్థానమందలి యధికారులు నృత్తగీత వాద్యములతోడ నా విష్ణుచిత్తునెదుర్కొని నమస్కరించి యతనిం దాను తెచ్చిన స్వర్ణమయంబైన బ్రహ్మరథమునం దునిచికొనిపోవుతలి సుహృద్వైష్ణవులతో నందఱు వెంట నంటిరాగా నా విష్ణుచిత్తుండు పురము ప్రవేశించి కోవెలముందఱ బ్రహ్మరథంబుడిగ్గి యచ్యుతుని సేవించి యాదేవుని యనుగ్రహంబున లబ్ధంబైన కాంచననిర్మితంబగు తన గృహము ప్రవేశించి తొల్లింటికంటె నధికంబుగ భాగవతపూజాపరాయణుండై యుండెనని భావము.

మ. ఉలుపాల్పట్టినయిండ్లు మజ్జననృపాభ్యోదారభుక్తిక్రియా
జ్జ్వలులై రే హరికొల్వునక్ వివిధలాస్యస్పర్ధి సుభ్రూభృకుం
సులవాదు ల్సరి దీర్చి పుచ్చి మణివాసోభూషణగ్రామముల్
జలజాతాక్షునకుక్ సమర్పణము నిష్ఠం జేసి యవ్వేకువన్. 36

టీ. ఉలుపాల్పట్టిన=కానుకలు తెచ్చిన, ఇండ్లక్ = వారి గృహములయందు, మజ్జన=అభ్యంగాదులచేతను, నృపార్హ = రాజయోగ్యమైన, భుక్తిక్రియా = భోజన వ్యాపారములచేతను, ఉజ్జ్వలులై = వెలుఁగుచున్న వారలై, రే=రాత్రియందు, హరి కొల్వునక్ = భగవత్సన్నిధానమందు, వివిధలాస్యస్పర్ధి - వివిధ = పలుఁదెఱంగులైన, లాస్య=నాట్యములయందు, 'లాస్యంనృత్తంచనర్తన'మ్మని యమరము. స్పర్ధి = వివాదపడుచున్న, సుభ్రూ=స్త్రీలయొక్క-యు, భ్రుకుంసుల=నర్తకులయొక్క-యు, 'భ్రుకుంసశ్చ భ్రుకుంసశ్చ భ్రూకుంసశ్చేతి నర్తక'ఇయని యమరము. వారులు = వివాదములను, సరిదీర్చి=సరిపుచ్చి, (సమ్మోపఱుచియనుట.) పుచ్చి=ఱంపి, (ఇచ్చి యనుపాఠమున వారికి బహుమతులిచ్చి యని యర్థము.) మణివాసోభూషణగ్రామముల్ - మణి=రత్న

ములును, వాసఁ=నవ్రస్రములును, భూషణ=ఆభరణములును, గ్రామముల్ = ఊళ్లును, జలజాతాక్షునకున్ =పుండరీకాక్షునకు, నిష్ఠన్ =భక్తిచేతను, సమర్పణముఁ జేసి = సమర్పించి, అవ్వేకువఁన=ఆతెల్లవాఱుజామున.

తా. అప్పుడా విష్ణుచిత్తుడనుసరించి వచ్చియున్న పుడమిదేవుండు తమకుఁ గానుకలుదెచ్చి యిచ్చియున్న వారి గృహములయందు నవ్యంగస్నానములను రాజయోగ్యంబు లయిన భోజనకృత్యంబులం దీర్చికొని రాత్రియందు భగవత్కైంకర్యాసక్తచిత్తులై యాదేవమందిరముల కరుగుదెంచి యందనేకవిధ నాట్యములయందు వానులిడుచున్న నర్తకీనర్తకుల వాదములు దీర్చి ప్రుత్తెంచి యప్పండరీకాక్షునకు నతిభక్తితోడం బ్రత్నరత్నభూషణాంబర గ్రామావళు లొసంగి తెల్లవాఱఁగానే.

తే. ప్రభువు లరిగిరి క్రమ్మఱఁ ♦ బాండ్యనగరి
కమ్మునియు నట్లు వైష్ణవా♦భ్యర్చనంబుఁ
దనచిరంతనతులసికా♦దామకరణ
దాస్యమును జేసికొనుచుఁ ద♦త్పరత నుండె. 37

టీ. క్రమ్మఱిఁ = తిరిగియు, ప్రభువులు = అధికారులు, పాండ్యనగరికిఁ = మధురకు, అరిగిరి=వెళ్లిరి, అమ్మునియుఁ =ఆ విష్ణుచిత్తుడును, అట్లు=పూర్వప్రకారము, వైష్ణవాభ్యర్చనంబుఁ=భాగవతారాధనమును, తన...ను - తన=తనయొక్క, చిరంతన=బహుకాలమునుండి యొప్పియున్న, తులసికాదామ = తులసిమాలికలయొక్క, కరణ=చేయుటయును, దాస్యమును=కైంకర్యమును, చేసికొనుచు = సలుపుకొనుచు, తత్పరతఁ=భగవద్దాస్యశక్తిచేతను, 'తత్పరేప్రసితాసక్తా' అని యమరము. ఉండెఁ.

తా. అప్పుడాప్రభువులు మధురాపురంబునకు మరలనేతెంచిరి. పిమ్మట మునివరుండైన యావిష్ణుచిత్తుండు మునుపటియట్ల తాను భాగవతారాధనమును, చిరకాలానుష్ఠితంబై యున్న తులసీమాలికాకరణరూపంబగు భగవత్కైంకర్యమును జేసికొనుచు నాదేవునియం దాసక్తిగలవాఁడై యుండెను.

వ. ఒక్కనాఁడు మధ్యాహ్న సమయమాలికారోపణానంతరంబున మందిరంబునకుం బోవునతనిం బ్రసాదమందస్మితవళక్షుం బగుకటాక్షుం బున వీక్షించి పక్షిపుంగవకేతనుండు పుండరీకనికేతన కిట్లనియె.

టీ ఒక్కనాఁడు=ఒకదినము, మధ్యాహ్న...నఁ - మధ్యాహ్నసమయ=మధ్యాహ్నకాలమందు, ని. 'సమయాస్సిద్ధాంతాచారకాలసిద్ధాంతసంవిదః' యని యమరము. మాలికారోపణానంతరంబునఁ=పుష్పమాల సమర్పణముఁ జేసిన పిదప, మందిరంబునకుంబోవు=తన గృహమునకు వెళ్లుచున్న, అతనిఁ=ఆవిష్ణుచిత్తుని, ప్రసాదమందస్మిత

వళిత్కంబగు - ప్రసాద = అనుగ్రహముచేతనైన, మందస్మిత = చిఱునవ్వుచేతను, వళిత్కంబగు=తెల్లనైన, ని. 'వళిత్కోధవళో2ర్జునః' యని యమరము. కటాక్షంబు నక్=అపాంగదర్శనముచేత, వీక్షించి=చూచి, పక్షిపుంగవకేతనుండు=గరుడధ్వజుండు, (భగవంతుఁడనుట.) పుండరీకనికేతనకున్=లక్ష్మితో, ఇట్లు=ఎట్యమాణక్రమంబున, అనియెన్=పలికెను.

తా. ఒక్కనాఁడావిష్ణుచిత్తుండు మధ్యాహ్నకాలమున నిత్యము తాను పుష్పమాలికను స్వామికి సొసంగుటకై సమర్పించి తెనయింటికి వెళ్లుచుండఁగా నప్పుడప్పక్షిపుంగవకేతనుండైన విష్ణుదేవుఁ డతనిం దన కరుణాకటాక్షమునకుఁ బాత్రుంజేసి యా పద్మనికేతన యగులక్ష్మీదేవితో నిట్లని పలికెను.

తే. యామునాచార్యుఁ డొక్కఁడు ♦ నీమహాత్ముఁ
డొక్కఁడును గాఁడె మన్మతం ♦ బుద్ధరించి
రస్మదీయకృపాతిశ♦యమున ననిన
నిందిరాదేవి తనభ ర్తి ♦ కిట్లు లనియె. 39

టీ. యామునాచార్యుఁడొక్కఁడు=యామునాచార్యుఁ డొక్కఁడును, ఈమహాత్ముఁడొక్కఁడును=ఈవిష్ణుచిత్తుఁడొకఁడును, కాఁడె=వీరలిరువురే గదా, మన్మతంబు=శ్రీవైష్ణవసిద్ధాంతమును, ఉద్ధరించిరి=నిర్వహించిరి, అస్మ...నక్ - అస్మదీయ=నాసంబంధయైన, కృపాతిశయమునన్ = దయాధిక్యముచేతను, అనినన్ = ఇట్లనఁగా, ఇందిరాదేవి = లక్ష్మీదేవి, 'ఇందిరా లోకమాతా మా' యని యమరము. తనభర్తకున్ = తనకు భర్తయైన శ్రీమహావిష్ణువునకు, ఇట్టులనియన్ = ఎట్యమాణక్రమంబున నిచించెను.

తా. యామునాచార్యుండును ఆళిందారుఁడు, విష్ణుచిత్తుఁడును, వీరిరువురకేదా నాకృపకుం బాత్రులై శ్రీవైష్ణవసిద్ధాంతం బుద్ధరించి రనఁగా విని యా లక్ష్మీదేవి తనభర్తయైన శ్రీవిష్ణుదేవునితో నిట్లనియె.

క. ఇతనికథ యెఱిఁగినది కా
యతఁ డేమి యొనర్చె ననిన ♦ నబ్జాక్షుం డా
శ్రితపత్త్రినిలయ కిట్లను
నతివ కలం డొకఁడు మత్స్వ♦దాశ్రితుఁ డాదిన్. 40

టీ. ఇతనికథ=ఈవిష్ణుచిత్తునిచరిత్రము, ఎఱిఁగినదికాఁ=తెలియఁబడినదిగదా, అతఁడు=ఆయామునాచార్యుఁడు, ఏమియొనర్చెన్=ఏమిచేసెను, అనినన్=ఇట్లు మందలింపఁగా, అబ్జాక్షుండు=పుండరీకాక్షుఁడు, శ్రితపత్త్రినిలయకున్=అయిందిరా

దేవికి, ఇట్లనుక=ఈలాగునఁబలికెను, ఆతివ=ఓ లక్ష్మీ, ఆదిక=తొలుదొల్తను, మత్పదాశ్రితుఁడు, మత్పద=నాచరణములను, ఆశ్రితుఁడు=ఆశ్రయించినవాఁడు, ఒకఁడు=ఒక్కఁడు, కలఁడు=ఉండెను.

తా. ఈ విష్ణుచిత్తుని చరిత్రంబెల్లఁ దెలియంబడియున్నదిగాని యయ్యామునాచార్యుఁ డేమి యొనరించెనో తెలియఁబడదు గాన వినరించి తెలుపుమనవుఁ డప్పుడప్పండరీకాక్షుం డాయబ్జాలయతో నోయింతీ యింతకుమున్ను మదీయచరణారవిందమరంద పాన ప్రమోదిత హృదయుం డై యొక్కఁడుం డుండె నని యానతిచ్చెను.

ఆ. అతఁడు చిఱుతనాఁడె యాచార్యకులమున
వేడ్క వేదశాస్త్రవిద్య లభ్య
సించు చుండ నపుడు చెలువ యిప్పటిపాండ్య
నృపతి పూర్వవంశ్యుఁడే యొకండు. 41

టీ. ఆతఁడు = ఆ యామునాచార్యుఁడు, చిఱుతనాఁడె – పిన్ననయస్సునఁనే, ఆచార్యకులమునన్=గురుని గృహమందు, ని. 'సభావాసకులం కీర్తిః' యని యమరశేషము. వేదశాస్త్ర-వేద=శ్రుతులు, శాస్త్ర-షట్శాస్త్రములు, విద్యలన్=కళలను, అభ్యసించుచుండఁగా=నేర్చుకొనుచుండఁగా, (అనఁగా జదువులు చదువఁగా ననుట.) చెలువ= ఓలక్ష్మీదేవి, అపుడు = ఆ కాలమందు, ఇప్పటి పాండ్యనృపతి పూర్వవంశ్యుఁడే=ఈపాండ్యరాజునంశమునఁ బూర్వము జనించినవాఁడే, ఒకఁడు=ఒకరాజు.

తా. యామునాచార్యుఁడు బాల్యమందె గురుకులవాస మొనరించుచు వేదశాస్త్రాది నిఖిలవిద్యలు గఱచుచుండు నవసరంబున నిప్పటి పాండ్యరాజాయొక్కవంశజుఁడగు పూర్వపు రాజులలో నొక్కఁడుండుఁడెను. ఇక్కడ యామునాచార్యునికంటె విష్ణుచిత్తుఁడు పూర్వుఁడైనను యామునాచార్యుఁడు పూర్వుఁడని భగవంతుఁడు చెప్పుటవలన లోకసంరక్షణార్థము భగవదవతారము లెట్లు పలుమాఱులగునో ఆట్లే భాగవతావతారము లని యెఱుఁగునది.

తే. వెట్టిశైవంబు ముదిరి మద్వినుతి వినఁడు
నతి యొనర్చఁడు మామకప్రతిమలకును
హారుఁడె పరతత్త్వ మను మదీయాలయముల
నుత్సవంబుల కులుకు నెయ్యురును నట్ల. 42

టీ. వెట్టిశైవంబు=చిత్తిథిరూపమైన శివభక్తి, ముదిరి=అతిశయించి, మద్వినుతివినఁడు=నాస్తోత్రముల నాలకింపఁడు.(అనఁగా వెవులఁబెట్టఁడనుట) మామకప్రతిమలకును=నా సంబంధులయిన విగ్రహములకును, నతియొనర్చఁడు=నమస్కరింపఁడు,

హరుఁడె=శివుఁడె, పరతత్త్వమునక్=పరబ్రహ్మమును, మదీయాలయములక్=విష్ణుమందిరములయందలి, ఉత్సవములకుక్=తిరునాళ్లకును, ఊలుకుక్=ఆదరిపడును, నెయ్యుఁడను=ఆతని స్నేహితులును, అట్లు=ఆరాజునలెనే, (ఊలుకుగురనుట.)

తా. ఆ రాజునకు వెట్టిశైవము ముదిరి విష్ణుస్తవములు చెవియందుబెట్టక విష్ణువిగ్రహములకు నమస్కరింపక విష్ణుమందిరములయందు జరిగింపంబడు నుత్సవాదుల కసహ్యపడుచు శివుఁడే పరబ్రహ్మ మని తాను తనస్నేహితులతోఁగూడ నివ్విధంబు గానుండెను.

సీ. అశ్రాంత జంగమార్చా శ్రద్ధ వర్తిలు,
వేదవిద్విజపూజ వీటఁ గలుపు
భౌమవారపు వీరభద్ర ప్లవేర మిడు,
గృహదైవతంబు లిష్టింకు లింక
షణ్ణవతిశ్రాద్ధచయ మారఁ బెట్టు శం,
కరదాస మయ్య భక్తప్రతతికి
నాద్యంబు లైన దేవాలయంబులు వ్రాల,
నవని నిరాశ మంతాళి నిలుపుఁ

తే. జండె ముత్తరశైవంబుఁ జెండి వ్రేంచుఁ
బతితు లారాధ్యదేవత్వ ప్రాప్యు లనుచు
నుపనిషత్తులు వారిచే నుబ్బ వినును
వెండి యే జంగ మెత్తిన వెఱఁగుపడును. 43

టీ. అశ్రాంతజంగమార్చాశ్రద్ధక్ - అశ్రాంత=ఎడతెగని, జంగమార్చా=జంగములపూజయందు, శ్రద్ధక్=ఆసక్తిచేత, (అశ్రాంతజంగమార్చా శ్రద్ధనని యిట్లు భాషకులదు.) వర్తిలుక్=ప్రవర్తించును, వేదవిద్విజపూజక్ - వేదవిత్=వేదార్థమెఱింగిన, ద్విజ=బ్రాహ్మణులయొక్క, పూజక్=సపర్యమును, వీటఁగలపుక్=వ్యర్థమగునట్లుచేయును, భౌమ...ము - భౌమవారపు=ఆంగారకవారసంబంధమైన, వీరభద్రప్లవేరము=వీరభద్రప్లవేరమునగణార్చనను, ఇడుక్=ఒనర్చును, గృహదైవతంబులు=ఇలువేల్పులు, ఇష్టింకులింకక్=మిక్కిలి యింకిపోఁగా, (బెదిరిముడిగియుండఁగానని కొందఱు, అపక్వమున నిష్టింకులవఁగా జింకలుభయముఁజెంది దూరముగవెళ్లుటకు యత్నించుసమయమున బెదరి ముడిగియుండు నవస్థావిశేషము.) షణ్ణవతిశ్రాద్ధచయము=తొంబదియాఱుతిథులు. శ్లో.'అమాయాంగమనక్రాంతిర్గ్రహణాతిమహాలయాః, అష్టకాశ్చ విజ్ఞేయా షణ్ణవత్యాఖ్యా ప్రకీర్తితాః' అరిక్=నశింపఁగా, శంకరదాసమయ్య=

శంకరదాస్యముగల యయ్యులనియెడు, భక్తప్రతతికిన్=సేవక సమూహములకు, పెట్టుక=ఇడును, అన్యంబులైన=పురాతనములగు, దేవాలయంబులు=కోవెలలు, వ్రాలక=పడిపోఁగా, అవనిక=భూమియందు, నిరా...ళి-నిరాశ=జంగములకు, మఠాళి=సన్న్యాసులు మొదలగువారుండుగృహసమూహములు, నిలుపుక=కట్టించును,(జంగమశ్రేష్ఠులకు స్థిరంతులనియును, మఠీయు వారలకే చరంతులనియు,లింగధారులయొక్క గురువులకు నయ్యలనియును వారిలో వ్యవహారము గనుక స్థిరాళిమఠాళి యను పాఠమున స్థిరంతులమఠముల నని యర్థము.) జంధెము=యజ్ఞోపవీతమును, ఉత్తర్ణశైవంబుక=పిమ్మటనిచ్చిన శైవంబును, చెంది=ఆంగికరించి, త్రేతంచున్ = త్రేతిచినైచును, పతితులు=వేదబాహ్యులైన, ఆరాధ్యదేనీ-ఆరాధ్యనైనతములె (ఆనఁగా లింగధారులనుట.), ప్రాప్యులనుచున్ - పొందఁదగిన వారనుచును, ఉపనిషత్తులు=కొలాగ్ని రుద్రాద్యుపనిషత్తులను, వారిచేన్=ఆ యాచారాధ్యులచేతను, ఉబ్బి=సంతోషించి, వినుచున్=ఆలకించివినుచును, వెఱఁడి=మఠీయును, ఏ జంగము=ఏ జంగమదేవరైనను, ఎత్తినన్=ప్రశంసచేసినను, వెఱఁగుపడున్=ఆశ్చర్యపడును.

తా. ఆనఁగా నప్పాండ్యరాజు వైదికంబులగు కర్మముల మాని జంగాల సేవించుము బాగు చెప్పు శైవ శాస్త్రములనే యాదరించుచుండె నని ముఖ్యతాత్పర్యము.

క. శివలింగముఁ దాల్చినజన
నివహము లేమైనఁ జేయఁనిది పాపము దా
నవ్రఁగాదనఁ డాసమయము
నవునను విప్రులక యగ్రహారము లిచ్చున్. 44

టీ. శివలింగముఁదాల్చిన=శివలింగము ధరించికొనిన, జననివహములు=నరసమూహములు,ఏమైనఁజేయున్=ఏపనిచేసినను, తాన్=తాను, ఇది=ఇట్లొనర్చుట, పాపము=దురితమని, అవ్రఁగాదనఁడు = యుక్తమనిగాని అయుక్తమనికొని చెప్పఁడు, ఆసమయమున్=ఆయాచారమును, ని. 'సమయాశ్చోపథాచార కౌలసిద్ధాంత సంవిద' యని యమరము. ఆవునను విప్రులక = ఆదియుక్తిమని చెప్పచున్న పుడమి వేలుపులకే, అగ్రహారము లిచ్చున్=గ్రామముల నొసంగును.

తా. మఠీయు నారాజు లింగధారులగు జనంబు లెటువంటి దుష్కృత్యము లొనర్చినను విచారింపక యుండుటయొకొక,యా శైవాచారము యుక్తమని తన యభిప్రాయము ననుసరించి పలుకుచుండు బ్రాహ్మణుల కగ్రహారముల నిచ్చుచుండెను.

తే. అతఁడు రాజ్యంబుఁ బాలించుఁనవసరమునఁ
దనవశం బైనయట్టియత్తామ్రపర్ణి

గలుగు నలపుట్టరానిము•క్తామణివర
కులము మాహేశ్వరులకంథ•రలకుఁ దీఱె. 45

టీ ఆతఁడు=ఆప్పాండ్యరాజు, రాజ్యంబుక్=దేశమును, పాలించు నవస రమునన్=ఏలుచున్న కాలమంఁ, తననళంబైనయట్టి=తనయిష్టమైన, ఆతామ్రపర్ణిన్ =ఆతామ్రపర్ణియనుననదియంఁ, కలుగు...బు-కలుగు = జనించుచున్న, ఆల=ప్రసిద్ధ మైన, పుట్టరాని=అపూర్వములైన, ముక్తామణివర = శ్రేష్ఠంబులగుముత్తియములయొ క్క-, కులంబు=రాశి, మాహేశ్వరుల కంథరలపక్=లింగధారుల మెడలకు,తీఱెక్ =సరిపోయెను,(కంథలకును దీఱెనను పాఠమున బొంతలకు సరిపోయె నని యర్థము.)

తా. ఆరాజు రాజ్యపాలనం బొనర్చుచుండఁ దనదేశమంఁదున్న తామ్రపర్ణి యను నదియం దుద్భవించి యమూల్యంబులై చెలంగుచున్న ముత్తియపురాసు లాలింగధారుల కు హారములయ్యెనని భావము.

తే. అప్పు డిచ్చకు లగుబ్రాహ్మ•ణోత్తమెల్ల
నాత్మజనిభూమి విడువలే • కలికభూమి
గడ్డముల నాన రుదురాక•లిడ్డ సంది
సూతసంహిత లిఖికించి • చొరఁ దొడఁగిరి. 46

టీ. అప్పుడు=ఆక్కాలమంఁ, ఇచ్చకులగు = ఇచ్చానుసర్తులైన, బ్రాహ్మణో త్తమెల్లక్=విప్రులందఱును, ఆత్మ జనిభూమిక్ = తమజన్మభూమిని, విడువలేక= త్యజింపఁజాలక, ఆకలికభూతి -ఆలిక=చుఱుచుఁదనమ్, భూతి=భస్మము, గడ్డములక్= చుబుకప్రదేశములయంఁ, ఆనక్=నిండఁగా, రుదు...వక్-రుదురాకలిడ్డ = రుద్రా క్షలుకట్టికొనిన, సంది=సంది టియందును, సూతసంహితలు=సూతసంహితా గ్రంథము లను, ఇఖికించికొని=ఊనిచికొని, చొరఁదొడఁగిరి=ప్రవేశింపనారంభించిరి. ని. 'జని రుత్పత్తిసద్భవ' యనియు, 'భూతి ర్భస్మని ర్భసిత' యనియు నమరము.

తా. ఆప్రకు జన్మభూమియం దపేక్షగల కొందఱు బ్రాహ్మణు లా రాజుయొ క్క యిచ్ఛానువర్తనముగలవారలై తమముఖములయంఁ గడ్డములపెఱకు వ్యాపించు నట్లు విభూతిఁబూసి రుద్రాక్షలు ధరించికొని చంకలో సూతసంహిత యను గ్రంథ ము నిఖికించికొని యెసుటికి రా సాగి రని తాత్పర్యము.

క. శీలముఁ బట్టియు గంజా, హోలు పాంశున భుజించు•నధములు బైటం
జాలఁడు వైవక్ విప్ర, స్థాలిత్యము బైట వేసి • కనుగిఱువు సభక్.47

టీ. శీలముక్=జంగమదీక్ష, పట్టియుక్=పూనియును, గంజాహోలు-గంజా =గంజాయిని, హోలు=వివిధమద్యములను, ఉపాంశునక్=రహస్యమంఁ, భుజించు

నిగములక్ = సేవించుమన్న నీమలను, బైటవైక్=బయలుఁబెట్టుటకు, చాలఁడు= శక్తిహీనుఁడగును, విప్రస్థాలిత్యము=- విప్ర=బ్రాహ్మణులయొక్క-, స్థాలిత్యము=తప్పితమును, బైటవేసి=ప్రకటనచేసి, సభక్=కొలువుకూటమందు, కనుగిలువుక్=హేళనముచేయుమని సభ్యులఁజూచి కనుసంజ్ఞఁజేయును. ని. 'సురాహాలిప్రియాహాలా' యనియు, 'రహశ్శోపాంశు చాలిఙ్గ' యనియు నమరము.

తా. శైవదీక్ష వహించియు రహస్యముగా గంజాయిఁ దిని మద్యపానముఁ జేయుచున్నట్టి భ్రష్టులనుబట్టి విచారించి శిక్షింపఁడుగాని, బ్రాహ్మణులకుఁ బ్రమాదము చేత సంభవించిన కొంచెపుతప్పితములను సభయందు బయలుపఱిచి సభ్యులఁజూచి హేళనముచేసి యాక్షేపింపుఁడని కనుసంజ్ఞఁ జేయుచుండును.

క. ఆరాజుమహిషి నియతి మ, దారాధనపరత నుండు నట్లుండియు దు
ర్వారవ్యధకుంగానదు, పారము విభుఁ డస్మదంఘ్రిభక్తుఁడు గామిన్.

టీ. ఆ రాజుమహిషి=ఆ పుడమి యేనిపట్టపురాణి, నియతిన్=భాగ్యముచేతను, మదారాధనపరతన్-మన్=నాయొక్క-, ఆరాధన=పూజనమందు, పరతన్=ఆసక్తి చేత, ఉండున్=వర్తించును, అట్లుండియున్=మచ్చిత్తురాలైయుండియును, విభుఁడు =ప్రియుఁడు, అస్మదంఘ్రిభక్తుఁడుకామిన్- అస్మత్=నాయొక్క-, అంఘ్రి=పాదములకు, భక్తుఁడుగామిన్=భక్తుఁడుకాకుండుటంజేసి, దుర్వారవ్యధకున్=మితిలేని మనోదుఃఖమునకు, పారమున్=తుదను, కానదు=చెందదు.

తా. ఆ రాజాయొక్క భార్య మాత్రము తనసుకృతముచే నాసపర్యయం దనురక్తిగలదియైయుండియుఁ, దనమగండు నాకు భక్తుఁడుగాకయుండుటఁజేసి, తా నపారంబగు దుఃఖసముద్రంబున మునింగియుండు.

వ. మతియు నప్పురంధ్రీరత్నంబు. 49

టీ. మతియున్=ఇంకను, అప్పురంధ్రీరత్నంబు-పురంధ్రీ=సచ్చరిత్రగలసని తలలోపల, రత్నంబు=శ్రేష్ఠమైన యాపట్టపుదేవి.

సీ. వింగడం బైనట్టి ముంగిట *నెలకొన్న,
బృందావనికి నుగ్గు బెట్టు దాన
దశమినాఁ డేకభక్తముఁ జేసి యవలినాఁ,
డార్చి జాగరముతో నుండు నిట్లు
పారసి పోనీదు పైనిద్ర పొమ్మట,
క్కలువాము మత్పుణ్యకథలఁ ద్రోయు

* నిడికొన్న.

నేమంపుమూనాళ్లు ♦ కామింప దధినాథు,
మఱునాఁడు కన్నును ♦ మనసు దనియ
తే. నారజపువన్నెఁ బ్రతి సెజ్జ ♦ కరుగుఁ గూర్మి
నరుగుచో నాభిఁ దుడిచి కప్పురపునాభి
బెట్టు నిట్టలు మద్భక్తి ♦ పుట్టియును ని
జేశునెడ భక్తి చెడదు మఁదిష్ట మగుట. 50

టీ. వింగడం బైనట్టి=విరళముగనున్నయట్టి, ముంగిటక్ = ముంగిలియందు, నెలకొన్న=పాముకొనియున్న, బృందావనికిక్ = తులసీవనమునకు, తాన = తానె, మ్రుగ్గుఁబెట్టుక్ = రంగవల్లినిడును, దశమినాఁడు=దశమిదినసమందు, ఏకభక్తముఁజేసి =ఒక్కప్రొద్దుండి, ఆఏలినాఁడు=మఱుచటిదినము, (అనఁగా నేకాదశియందనుట.) ఓర్చి=సహించి, జాగరముతోఁ=నిద్రలేమితోడను, ఉండునిట్టు = ఉపవాసముండును, బారసి=ద్వాదశీవ్రతేము, పోనీము=విడుచును, పై నిద్రక్ = పారణానంతరమందుఁగలుగునిసురను, పాఱుటక్కులవాఁడు=బ్రాహ్మణస్త్రీలు పాడునట్టి, 'పాఱుఁడనఁగఁ బుడమివేల్పు బాఁపఁడనఁగ' నని యాంధ్రనామసంగ్రహము. మత్ = నాయొక్క, పుణ్యకథలన్=పవిత్రకరంబులగు చరిత్రములచేతను, త్రోయుక్ = కడపును, నేమంపుమూనాళ్లు, నేమంపు=నియమమైన, మూనాళ్లు=దశమి యేకాదశి ద్వాదశి యను మూఁడు దివసములును, ఆధినాథుక్=పెనిమిటిని, కామింపదు=కోరదు, మఱునాఁడు=ఆ మూఁడురోజులు కడచినమెుక, కన్నులు=నేత్రంబులు, మనస్సుక్=మనంబును, తనియక్ = ఆనందించునట్లు, ఆరజపువన్నెక్ = ఆరజపు = మనోహరమైన, వన్నెక్=సొగసుతోడను, పతి=ప్రియునియొక్క, సెజ్జకుక్ = పానుపుమీఁదికి, కూర్మిక్=ప్రేమచేత, అరుగుక్=వెళ్లును, అరుగుచోక్=ప్రియునింగలయుటకు వెళ్ళునపుడు, నాభిక్=నిదుపుగఁబెట్టిన కస్తూరిబొట్టును, తుడిచి = తీసివేసి, కప్పురపునాభిక్=కర్పూరపుబొట్టును, పెట్టుక్=పెట్టుకొనును, (విభూతిమక్కయని పెనిమిటి కగపడునట్లనుట.) ఇట్టులక్=ఇవ్విధంబుగ, మద్భక్తిపుట్టియును=నాయందుఁబూజ్యానురాగ ముదయించియును, నిజేశునెడక్=తనభర్తయందు, భక్తిచెడదు=అనురాగము విడునదు, మదిష్టమగుటన్ = నాకిష్టమైనయదియగుటచేతను, (స్త్రీలు పతివ్రతలై యుండుట తమకిష్టమని తెలిసి యామె పతిభక్తి విడునదనుట).

తా. మతియు సచ్ఛాత్రులు గలవనితారత్నం బైన యారాణియు, విశాలం బైన నగర్లయొక్కముంగిళ్ళయందు నెలకొనియున్నతులసీవనమందుఁ దాన మ్రుగ్గులు పెట్టుచు దశమినాఁ డొక్కప్రొద్దుండి యేకాదశిని శుద్ధోపవాసజాగరణములచేఁ గడపి ద్వాదశినాఁడు పారణయొనర్చి బ్రాహ్మణస్త్రీలు పాడుచున్న విష్ణుస్తోత్రపాఠ

ములచేత నిదురపోకయు ప్రొద్దుపుచ్చి యామామాడురాత్రులు పతిసంభోగముఁ గోరక నియమముచేత ని ట్లేకాదశీవ్రతమాచరించి యామఱునాఁడు ప్రియుఁ డుత్సహించు నట్లు కన్నులపండువై సొబగైయున్న యలంకారమునఁజెలంగుము నత్యంతప్రీతితోడం గాంతునిఁ గూడం దలంచిపోవు నవసరంబున ముంగు దనముఖంబున నిలువుగ నునిచి కొనియున్న కస్తూరితిలకముచుముడిచి శైవదీక్ష నహించియున్న తనభర్త విభూతి యని యుత్సహించునట్లు కర్పూరముతోఁ జుక్కబొట్టు పెట్టి పతిశయ్యం జేయును. నా యం దిట్లుభక్తుఁడైనభక్తి జనించియును స్త్రీలకుఁ బతివ్రతాధర్మం బత్యంతాదరణీయం బని యుచ్చాసనంబు నెటింగియ పతిభక్తియందు మిగుల నమర్థురాలై యుండె నని భావము.

క. వనజజరుద్రాదులు మ, త్తనువుల తత్పూజనంబు ♦ తథ్యము మత్పూ
జనమతదీప్సితఫలదా, తను నే నల్లినఁ గలవు ♦ తరతమవృత్తుల్.

టీ. వనజజరుద్రాదులు=బ్రహ్మయు, రుద్రుఁడు మొదలగువారు, మత్తనువుల=నాశరీరములే, తత్పూజనంబు-తత్=వారలయొక్క, పూజనంబు=ఆర్చించుట, మత్పూజనమ=నన్నుఁ గూర్చి యొనర్చినపూజయే, సత్యము=యథార్థము. తదీ...ను-తత్=అట్లా బ్రహ్మరుద్రాదులను బూజించువారలయొక్క, ఈప్సితఫల = ఇష్టసిద్ధులకు, దాతను=ఇచ్చువాఁడను, నేన=నేనే. అల్లినఁ=అలాగైనప్పటికిని, తరతమవృత్తుల్=హెచ్చుతగ్గులు, కలవు=కలిగియుండును.

తా. ఈశానుఁడు, బ్రహ్మయు లోనగువారంతయును నాశరీరంబు లగుటఁజేసి వారల నారాధించినయెడ యథార్థముగ నన్నారాధించినట్లు సంతసించి యట్లొనర్చిన మనుజులకు నభీష్టార్థముల నిచ్చువాఁడను నేనయైనను నాపను వారలపను దారతమ్యము గలదు.

క. కేవలశరీరదృష్టిన, దేవతల న్వేఱు కలుగఁ ♦ దెలిసినజడులన్
నావాసుదేవతాస్థితి, భావింపనిపూజ సాంత♦ఫలమై త్రిప్పున్. 52

టీ. కేవలశరీరదృష్టిన-కేవల=ముఖ్యముగ, శరీర=ఇతరదేవతల శరీరములయొక్క, దృష్టిన=చూచుటచేతనే, దేవతలన్=అస్మచ్ఛరీరభూతులైన యితరదేవతలను, వేఱు కలుగఁ=ప్రత్యేకముగ నున్నట్లు, తెలిసినజడులన్=ఎఱిగినయజ్ఞులను, నావాసుదేవతాస్థితి - నా = నాయొక్క, వాసుదేవతా=వాసుదేవత్వముయొక్క, శ్లో. 'సర్వత్రాసౌ సమస్తంచ వసత్యత్రేతివైయతః, అతోఽస్యవాసుదేవేతి విద్వద్భిఃపరిపఠ్యతే' అని విష్ణుపురాణము. స్థితి=ఉంటను, భావింపని=తలంపని, పూజ=ఆరాధనము, సాంతఫలమై-సాంత=అంతముతోఁగూడిన, ఫలమై=ఫలముగలదై, త్రిప్పున్=మళ్లించును.

తా. ముఖ్యముగ నితరదేవతలందఱు నా శరీరంబులే, కాన నట్టిదేవతలు నాకు వేఱుగా నున్న వారనియును, ప్రత్యేకఫలప్రదులనియును, చెలిసికొనియున్న యజ్ఞులను నా వాసుదేవత్వస్థితిని చెలియనిపూజ యల్పఫలప్రదాయకమై యనేక జననమరణరూప దుఃఖములం ద్రిప్పుచుండు నని భావము.

ఏ. మఱియు నీరహస్యంబుఁ దెలియ కబ్భూపతి తామసుండై మామకీ
నంబు లగు జనంబుల సామాన్యబుద్ధిం జూచుచుఁ దద్వృత్తుల కగు
నుపద్రవంబుల నుపేక్షించుచు రక్తోవిముఖుండై యుండ వీక్షించి
కలియుగంబునఁ ద్రవిడమండలంబునఁ గృతమాలా తామ్రపర్ణీతటం
బుల మద్భక్తులు తఱి చగుటను దద్దేశంబున కొడయం డతం డగు
టను రక్తుణశిక్తుణంబులు రాజముఖంబునం గాక నేన సాక్షాత్కా
రించి చేయమియుఁ దద్రక్తుణేచ్ఛ యస్మదాభిముఖ్యంబునం గాని
పొడమమియు నాయాభిముఖ్యంబు సంవాదంబునం గాని వుట్టమియు
నే విచారించి తదాభిముఖ్యకరణార్థంబుగ నాస్థానం బెక్కి వాది
జయంబు సేయవలయు ననుతలం పవ్విప్రకుమారునకుం బుట్టింప
నతం డేగి నానాదేశాగతదీనానాథవృద్ధభూసురకుటుంబంబులకు
ధాన్యాజినపట్టాదులు వటువులకుం బెండ్లిండ్ల కనుపనీతుల కుపనయ
నంబులకుఁ బంగ్వంధబధిరాదులకు సౌరభేయాదియానంబులు మఱి
యుఁ జెఱువు గడమబడియె ననియుఁ బేదగుడులకుఁ బూజ నడువ
దనియు నెడవునం జలిపంది రిడియెద మనియుఁ దిధి చిక్కు నని
యుఁ దీర్థయాత్రఁ జనియెద మనియును స్రక్తోద్యాపన కనియును
వ్యాధి మాన్పుకో ననియును జెప్పి పంప నారాణివానంబు గుప్తాగు
ప్తప్రకారంబులం బంపుద్రవ్యంబుఁ దెచ్చి యిచ్చుముదున భృగు
వర్షధరులచేతులకుం గ్రందుకొని చే సాఁచిన సందిటితోరణంబులై
తోఁచునేకదండిత్రిదండిబ్రహ్మచారుల యున్నమితదండంబులనిండా
రుకాషాయకద్రువస్త్ర కౌపీనపరంపరలం గ్రమ్మి *కావళ్లపడగల జా
డఁ గొని కేవలకార్పణ్యంబ విద్యగాఁ దక్కినవిద్య లెఱుంగక వేఁడు
నీదృగ్విధానేక ప్రాణుల కాధారం బగు పడమటిద్వారంబుఁ జేరి ప్రతి
దినాస్మత్పాదభజనకథాశ్రుతపూర్వ యగునాయుర్వీధవ దేవి కాశీ

* కావళ్ళపడగల ఒడిగొని.

ర్వచనాశ్రితంబులు చెవారికముఖంబునం బంపి వైదేశికుండ వైష్ణవ వటుండ వాదిగలిగిన విష్ణుత త్త్వంబె పరత త్త్వం బని వాదించి గెలి చెద వసుధావరుండు విష్ణుభక్తివిముఖుండు గావున వైష్ణవునిమనవి విన్నవింప నెవ్వారు వెఱతురు నీవు విష్ణుభక్తిపరాయణవు పతిహి తాచారవుం గావున నీకు విన్నవించి పంపితి నీవిభుఁడు నీకు విధే యుండు విన్న వించి నన్ను రప్పించి వాదంబు సేయింప నోపుదేని వాదించి గెల్చి నీదుభర్తకు భగవద్భక్తి బుట్టించి కృతార్థుం గావిం చెద నని విన్నవింపం బంచిన. 53

టీ. సుతీయు, నీరహస్యంబుక్ = సర్వము నేననియెడి యేకాంతమును, తెలియ క్ = ఎఱుంగక, అబ్భూపతి = ఆరాజు, తామసుండై = తమోగుణముగలవాడై, మామకీ నంబులను = మద్భక్తులైన, జనంబులక్ = మనుజులను, సామాన్యబుద్ధిఁజూచుచు = సాధా రణజనులని తలంచుచు, తద్వృత్తులకుఁ - తత్ - అభక్తులయొక్క, వృత్తులకుఁ = మాన్యత్వేక్షిత్రాగులకు, ఆసు నుపద్రవంబులక్ = కలిగినబాధలను, ఉపేక్షించుచు = నివా ర్తింపఁజేయక, రతిఁదివిముఖుండై - పాలించుటకుఁ బరాఙ్ముఖుండై, ఊరంక్ = నర్తిం చుచుండఁగా, వీక్షించి = చూచి, కలియుగంబునక్ = కలికాలమందు, ద్రవిడమండలం బునక్ = ఆఱవదేశమునను, కృతమాలా తామ్రపర్ణీతటంబులక్ - కృతమాలా - కృతమాల యను నదియొక్కయు, తామ్రపర్ణీ = తామ్రపర్ణీయనునదియొక్కయు, తటంబులక్ = తీరములయందు, మద్భక్తులు = నాకు దాసులైన భాగవతోత్తములు, తిఅచగుటక్ = విస్తరిల్లియుండుటచేతను, శ్లో. 'కలౌఖలు భవిష్యంతి నారాయణపరాయణాః, క్వ చిత్క్వచిన్మహాభాగ ద్రావిడేషు చభూరిశ' యని శుకయోగీంద్రునిచేతను. తద్దేశం బునకుక్ = ఆదేశమునకు, ఒడయండు = రాజు, ఆతండగుటక్ = ఆ పాండ్యరాజ గుటచేతను, 'ఒడయఁడేలక యెకిమీఁడు పుడమి' అని యాంధ్రనామ సంగ్రి హము. రక్షణశిక్షణంబులు - రక్షణ = పాలించుటయు, శిక్షణంబులు = శాసించుటయు ను, రాజముఖంబునంగాక = పార్థివునిపలనేకాని, నేన = నేనే, సాక్షాత్కరించి = ప్రత్యక్షమై, చేయుటయుక్ = చేయుకొండుటయును, తద్రక్షణేచ్ఛ - తత్ = అభిగవ ద్భక్తులయొక్క, రక్షణేచ్ఛ = పాలనాభిలాషము, అస్మదాస్యముఖ్యంబునంగాని - అస్మత్ = నాయొక్క, ఆస్యముఖ్యంబునంగాని = సన్నిధియందేకాని, పొడమమి యక్ = పుట్టనియును, నాయాభిముఖ్యంబు - నా - నాయొక్క, అభిముఖ్యంబు = అనుకూల్యము, సంవాదంబునంగాని = సంవాదాత్పారిమాణ్యంబను న్యాయముచేతనే కాని, పుట్టమియుక్ = జనింపకుండుటయును, విచారించి = తలపోసి, తదాభిముఖ్యకిర ణార్థంబుగక్ - తత్ = ఆరాజాయొక్క, అభిముఖ్య = అభిముఖుఁడగుటయొక్క, కిరణా

ర్థంబుగఁ=చేయుటకును, ఆస్థానంబెక్కి=సభను ప్రవేశించి, వాదిజయంబు-వాది=వాదులయొక్క, జయంబు=గెలుపును, చేయవలయుఁ=ఒనరింపవలయును, అను=అనునట్టి, తలంపు=ఆలోచనను, అవ్విప్రముఖులనుఁ=ఆబ్రాహ్మణులకును, పుట్టింపఁ=జనింపఁజేయుఁగా, అతండు=అవిప్రుఁడు, ఏగి=వెళ్లి, నానా...కుఁ - నానాదేశాగత=బహుదేశములనుండి వచ్చినట్టియు, దీన=దరిద్రులైనట్టియు, అనాథ=దిక్కులేనట్టియు, వృద్ధ=వృద్ధులైనట్టి, భూసురకుటుంబములకుఁ=బ్రాహ్మణసంసారులకు, ధాన్యాజినపటాంబులు-ధాన్య=వడ్లును, అజిన=కృష్ణాజినములును, పటాంబులు=వస్త్రములలోనగువానిని, ఎటువులకుఁ=బ్రహ్మచారులకు, పెండ్లి ల్లికును=వివాహములకును, అనుపనీతులకుఁ=జందెములేనివారికి, ఉపనయనంబులకుఁ=ఉపనీతులుగా నొనర్చుటకును, పంగ్వంధబధిరాదులకుఁ - కుంటుగ్రుడ్డు చెవిటివాండ్రకు, సౌరభేయానియానంబులను=ఎడ్లు మొదలగు వాహనంబులను, (సురభి యనఁగాఁ గామధేనువు దాని పెలనఁ బుట్టినది. సౌరభేయ మనఁగా నెద్దు, ఆది మొదలైనవి యని విగ్రహార్థము.) మతియుఁ=వెండియును, చెఱువుగడమఁబడియెననియు = చెఱువుగుంటల పని ముగియకున్నదనియు, పేదగుడులకుఁ బూజనడుపెడనియు = నీరవడియున్న దేవాలయములోని దేవతలకు ధూపదీపనైవేద్యములకు లేకయున్నదనియు, ఎవరునఁ=ఎడారిని, చలిపందిరిడియెదమనియుఁ = పానీయశాలనేర్పఱిచెదమనియు, తీర్థ=పైత్యకము, చిక్కనియుఁ = దిగఁబడునని యు, తీర్థయాత్రిజనియెదమనియు = పుణ్యతీర్థంబుల సేవించుటకు వచ్చెదమనియును, ప్రతోద్యాపనకినియు = శాస్త్రసిద్ధకర్మంబులఁ గుదిముట్టించుటకనియును, వ్యాధిమాన్పఁబోసెనియు = రోగముఁ బోఁగొట్టుకొనెనియును, చెప్పింపఁ=వారించియంపఁగా, ఆరాణివాసంబు - రాజుదేవి, గుప్తాగుప్తప్రకారంబులఁ - గుప్త=రహస్యమైనట్టియు, అగుప్త=ప్రకటమైనట్టియు, ప్రకారంబులఁ=రీతులచేతను, పంపుద్రవ్యంబుఁ - పంపు = అనిపినట్టి, ద్రవ్యంబు = సామగ్రులను, తెచ్చి=తీసికొని వచ్చి, ఇచ్చు...కుఁ - ఇచ్చు=ఇచ్చుచున్నయట్టి, ముదుసళ్ళును=వృద్ధులైనట్టి, నర్మధరులఁ=మిండులయొక్క, చేతులకుఁ=హస్తములకు, క్రమ్ముకొని=సందడిగొని, చెసాచిన = హస్తప్రచారంబు చేయుచున్న, సంచితిత్రోరణంబులై=సందిళ్ళితోరణములగట్టిన తోరణములై, తోరము...లఁ - తోరము=కినరబడుచున్న, ఏకదండి=స్తార్తసన్న్యాసులయొక్కయు, త్రిదండి = వైష్ణవసన్న్యాసులనఁగా జీయ్యరులయొక్కయు, బ్రహ్మచారుల-ఎటువులయొక్కయు, ఉన్నమితి=ఎత్తబడ్డ, దండంబులఁ=కఱ్ఱలయంను, నిండా...లఁ - నిండారు=వ్యాపించుచున్న, కిసాయ=ఎఱ్ఱనైనట్టియు, కిగ్రు = పచ్చనైనట్టి, ని. 'రంగద్రవ్యేకిసాయోస్త్రీ నిర్యాసేపారదే రసే, పిళ్ళోకిగ్రుఎడ్డిళ్ళో' అని యాదవామరములు. వస్త్రకాన పగంపరలఁ - వస్త్ర=శాటులయొక్కయు, (దండములపం గట్టు ముద్రవస్త్రములనుట.) కాపెన =

గోచులయొక్కయు, పరంపరలక్ = సమూహములచేతను, క్రమ్మి=కప్పి, కొవి
ర్పడగలజాడఁగొని - కావళ్ళ = కొవలియున్న స్థానములందలి, పడగల = పెక్కె
ములయొక్క, జాడఁగొని = వైఖరిఁదెలిసి, (కొనళ్ళ=వివిధములయొక్క, పడగల
= పొసలవలెను, జడగొని=మెలికలుగొని,) కేవల కోర్వ్యాంబ=ఒక్క దీనత్వమే,
విద్య కొక్ = చనువుగా, తెక్కిన విద్యలెఱుంగక = వేఱుచనువు లెఱుఁగక,
వేఁడు...కుక్ - వేఁడు = యాచించుచున్న, ఈప్సగ్విగ్ధ = ఇత్తెఱంగుననున్నట్టి,
ఆనేక = లెక్క్కకు మిక్కుటంబైన, ప్రాణులకుక్ = చేతనులకు, ఆధారంబగు =
ఆస్పదమైన, పశ్చిమద్వారంబుక్ = వెనుకనున్న గుమ్మమును, (ఆనఁగా డిడ్డివాకిలి
ననుట.) చేరి = ప్రవేశించి, ప్రతిదిన = దినదినమందును, ఆస్మత్పాద = నాచర
ణములయొక్క, భజనకథాశ్రుతిపూర్వ్యయగు = ముందువినఁబడిన భజన గాథలుగల
దైన, (పూర్వము వినఁబడినవి శ్రుతిపూర్వములు, దేనిచేత నా పాద భజనకథలు ముందు
వినఁబడియున్నవో ఆదియని విగ్రహార్థము. భగవత్పాదారవింద ధ్యాననిరస్తురాలనుట.)
ఆయుర్వీధృదేవికిక్ = ఆపాంచ్యరాజభార్యకు, ఆశీర్వచనాత్మతంబులు=మంగళా
సనపూర్వకాత్మతిలను, దోవారికముఖంబునంబంపి=ద్వారపాలునిచేతఁ బంపి, వైదేశి
కుండక్ = పరదేశిని, విష్ణుభక్తిగల బ్రహ్మచారిని, వాదిగలిగినక్ = విద్యావాదము
చేయువాఁడున్నయెడ, విష్ణుతత్త్వంబు= నారాయణస్వరూపమే, పర
తత్త్వంబని=పరమార్థమని, వాదించి=ప్రసంగమొనరించి, గెల్చెదక్ = జయించెదను.
ఏసుధానరుండు = రాజు, విష్ణుభక్తివిముఖుండు కావునక్ = నారాయణునియందుఁబూజ్య
ప్రతిపత్తిలేనివాఁ డగుటఁజేసి, వైష్ణవునిమనవి = విష్ణుభక్తుఁడైనవాని యొక్క విజ్ఞాప
నమును, విన్నవింపక్ = ఎఱిఁగించుటకు, ఎన్నఁగను=ఆలంబించు, వెఱతురు=భయపడు
దురు. నీవు, విష్ణుభక్తపరాయణవు - విష్ణుభక్తియందాసక్తిగలవానవు, పతిహితాచారవుం
గావున=భర్తకనుకూలంబగు సద్వృత్తిగలదానవునగుటకు, నీకుక్ = నీకొఱకు, విన్న
వించి=విజ్ఞాపనముచేసి, పంపితిక్ = ఆనిపితిని. నీ పిఱుఁదు - నీ భర్త, నీకు విధే
యుండు=నీకునెయ్యుండు, విన్నవించి=విన్నపమొనరించి, నన్నుక్, రప్పించి=పిలువఁ
బంచి, వాదంబు=ప్రసంగమును, చేయింపక్ = చేయించుటకు, ఓపుదేనిక్ = సమర్థు
రాలవైతివా, వాదించి=ప్రసంగించి, గెల్చి=ప్రతివాదులను జయించి, నీయుభర్తకుక్
= నీపతికి, భగవదాశ్రిక్ = శ్రీమన్నారాయణునియందాసక్తిని, పుట్టించి=జనింపఁ
జేసి, కృతార్థున్ = కృతకృత్యుఁడగా, కావించెదక్ = చేసెదను. అని=ఇట్లని, విన్న
వింపంబంచినక్ = విన్నపము చేయఁబంపఁగా.

తా. పండియు నీ రహస్యం బెఱుంగక పుడమి యేఁడుజన్మంబు లైన నాభక్తులను
సామాన్యజనులమాడ్కిం జూచుచు వారల దనరంబులకుం గలుగు నుపద్రవంబులను
వారింపకయుండం జూచి నాయం దమరక్తి లేని యీరాజును వాదమున మెప్పించి

నాభక్తుండగావింపనియెడఁ గలియుగంబునం గృతమాలాతామ్రపర్ణీ తీరములయందు దండిగ వాసముజేయు నాభక్తుల నద్దేశము నేలుచున్న యితండు సమ్మానింపఁడని విచారించి వాదమున జయించి రాజును విష్ణుభక్తుం గావింపవలయునను తలం పయ్యామునాచార్యునకు నేఁబట్టింప నతం డచ్చటి కరిగి యనేకదేశముల నుండివచ్చు బహువిధ యాగనకతండంబుల కిష్టార్థంబుల నిచ్చుచు మత్పాదసేవయుం దనరక్తురాలై యున్న యాభూపతిదేవియొద్దకు దౌవారికముఖంబున మంగళాశాసనాత్మతలం బంపి వాఁడు గలిగినయెడ విష్ణుతత్త్వంబె పరతత్త్వ మని సిద్ధాంత మొనరింపఁగలవాఁ డయ్యాము విష్ణుభక్తివిముఖుండైన రాజునకు నామనవి విన్నవింపవాఁ డేకయుండుటండేని విష్ణుభక్తురా లగునీకు విన్నవించితిని నీవు విష్ణుభక్తియు, పతిభక్తియునుఁ గల దానవగుటఁ జేత నీభర్త నీకు వశ్యుఁడైయున్నవాఁడు గాన విన్నపముఁజేసి నన్నుఁ బిలువనంపి ప్రపంగముఁ జేయింపఁగలదాన వైతివేని వచ్చి సభయందుఁ బ్రసంగించి వానులను జయించి నీ పతికి శ్రీవిష్ణుభక్తిఁ బుట్టించి ధన్యునిం జేసెద నని విన్నవింపు మని పంచెనఁటఁ.

తే. గ్రీష్మసమయనిరుత్సాహ కేకిరమణి
నవఘనధ్వని కలరుచందమున నలరి
*యేకతపు నర్మగోష్ఠిఁ బ్రాణేశుతోడ
నతని విధ మెఱిఁగింప నిట్టట్లు వడుచు. 54

టీ. గ్రీష్మ...ణి-గ్రీష్మసమయ=వేసవికాలమందు, ని. 'సమయా శ్చోపధాచార కాలసిద్ధాంతసంవిదా' యని యమరము. నిరుత్సాహ-సంతోషరహితయైన, కేకిరమణి=మయూరమునకు, నవఘనధ్వనికిఁ-నవ=క్రొత్తయైన, ఘనధ్వనికిఁ=మబ్బుమునకు, అలరు నందమున-సంతసించుటవలె, అలరి=ఆనందించి, ఏక...ష్ఠిఁ-ఏకతపు=ఏకాంతమందైన, నర్మ=వినోదార్థమును, గోష్ఠిఁ-ముచ్చటించుటపుడు, ప్రాణేశతోడఁ=పెనిమిటితోఁ, అతనివిధము-అతని=అయ్యామునాచార్యునియొక్క, విధము = ప్రసంగమొనరించెదనన్నరీతిని, ఎఱిఁగింపఁ=తెలుపఁగా, ఇట్టట్లుపడుచుఁ=ఆశ్చర్యపొందుచును.

తా. పిమ్మట నారాజుభార్య వేసవికాలమునం దుత్సాహము లేకయున్న యాఁడునెమలి నూతనమేఘధ్వని విని యానందించు పోలిక నుబ్బి యుత్సహించి యే కాంతంబున సరససల్లాపము లాడువేళం దనప్రాణవల్లభునితో నయ్యామునాచార్య కార్యం డానతిచ్చినవిధం బెల్ల నెఱిఁగింప నయ్యో ర్వీనాథుండాశ్చర్యము నొందుచు.

* ఏకతమ.

క. భూవల్లభుఁ డెట్టెట్టూ
తా వాదముఁ జేసి శివమతంబు జయింపం
గా వచ్చెనో చూతముగా
రావింపు మటన్న నాఁటిరాత్రి చనంగన్. 55

టీ. భూవల్లభుఁడు=రాజు, ఎట్టెట్టూ=ఏలాగేలాగను, తాన్=తాను, (బ్రహ్మచారియనుట.) వాదముఁజేసి=వాదించి, శివమతంబున్=శైవమతమును, జయింపంగా వచ్చెనో=గెలువవచ్చెనో, చూతము గా=వీక్షించెదము గాని, రావింపుము=పిలువనంపుము, అటన్నన్=అట్టనఁగా, నాఁటిరాత్రి=ఆ రాతిరి, చనంగన్=వెళ్లఁగా.

తా. ఆ భూకాంతుం డేలాగున నా బ్రహ్మచారి వాదమొనరించి శివమతమును జయింపఁగలఁడో మాతము పిలువఁ బంపు మనుటయు, నింతలోఁ దెల్లవాఱఁగా నని భావము.

వ. ప్రభాతంబునం బరిమితాస్థానంబునం గొలువున్నభర్తమ్రోలఁ దానుండి యయ్యిందువదన యతనియనుమతిం బ్రతిహారిచేతఁ బిలువఁ బంచిన నబ్భూనిలింపకుమారుండు. 56

టీ. ప్రభాతంబునన్=ప్రాతఃకాలమందు, పరిమితాస్థానంబునన్=మితిజనముగలసభయందు, కొలువున్న=కూర్చుండియున్న, భర్తమ్రోలన్=పెనిమిటియెదుటను, ఉండి=నిల్చుండి, అయ్యిందువదన=చంద్రునివంటి మోముగలయారాజుభార్య, ఆతని=ఆరాజుయొక్క, అనుమతిన్=సమ్మతిచేత, ప్రతిహారిచేతిన్=ద్వారపాలకునిచేత, పిలువఁబంచినన్=రమ్మనిచెప్పిపంపఁగానే, అబ్భూనిలింపకుమారుండు=ఆపుణ్యమి వేల్పుకొమరుఁడు.

క. ద్వారంబు సొచ్చి కీలిత
గారుడమహిన వజ్రవేదికం జివురులఁ గెం
పారు నొకపిప్పలముఁ గని
యా రావి న్వాదసాక్షికై వలగొనుచున్. 57

టీ. ద్వారంబు=తలవాకిలిని, సొచ్చి=ప్రవేశించి, కీ...హిన్=కీలిత=చెక్కఁబడిన, గారుడ=మరకతమయమైన, మహిన్=భూమియందు, వజ్రవేదికన్=రత్నవేదికతో గట్టినతిన్నెయందు, చివురులన్=చిగుళ్ళచేతను, కెం...మున్=కెంపారు=ఎఱ్ఱనగుచున్న, ఒక పిప్పలమున్=ఒకయశ్వత్థవృక్షమును, కని=చూచి, ఆ రావిన్=ఆయశ్వత్థమును, వాదసాక్షికై=ప్రసంగమునకుసాక్షిగా నుండుటకై, వలగొనుచున్=ప్రదక్షిణముగా మొనరించుచు నని యుత్తరపద్యముతో నన్వయము.

తా. పిమ్మట హజారముండి నగరుఁ బ్రవేశించి పచ్చలచేతఁ జెక్కఁబడి యున్న భూమియందును మిగుల వెలగల రనలచేతఁ గట్టంబడిన వేదికయుఁ దెల్లనైన చిరు ళ్లచేత నొప్పుచున్న యశ్వత్థవృక్షమును జూచి తాను జేయంబూనిన వాదమునకు దానిసాక్షిగాఁ గైకొని నిచ్చలోఁ బ్రవక్షిణ మొనరించుము ము.

సీ. పసిఁడిగచ్చమర సోఁపానముల్ మూఁటఁ దుం,
గితవిశాలితయుఁ జి౽త్రితయు నైన
సభ మహాకుథముపై ౽ శార్దూలచర్మకం,
థావృతుల్ జటిలులు ౽ నైన జరఠ
మాహేశ్వరులు చుట్టి ౽ రాహారసంధిరు,
ద్రాక్షాయుతముఁ దాల్చి ౽ యళికభూతి
సురటిగాడ్పులరాల ౽ నరుణాయతాక్షుఁడై,
కుఱుగడ్డె బిల్లఁ బ్ర౽కోష్ఠ మునిచి
నంది ముద్రితపాణి ౽ యందుఁ జెక్కూఁది యూ,
గమములు విచుచు హే౽మము పొదివిన

తే. యలఁతిరుచురాకగమికుట్టు౽లందు మెఱయ
వెలిదపారంబు మించ దు౽వ్వలువ గప్పి
యడపమును వాఁడివా లొక్క౽యతివ దాల్పు
భార్య వింజామ రిడ నొప్పు ౽ పాండ్యుఁ గనియె. 58

టీ. పసిఁడి=బంగారముయొక్క, గచ్చు=పూత, అమరఁ=ఒప్పుచుండఁ గా, సోపానముల్=మెట్లు, (అనఁగా నంతస్తు లనుట.) మూఁట=మూఁటిచేత, సుంగిత=పొదుగింపఁబడినది, విశాలితయుఁ=వైశాల్యముగలదిగాఁజేయఁబడినట్టియు, చిత్రితయుఁ=చిత్తువులు గలదియును, ఐన సభ=ఆస్థానమండపమందు, మహత్=ఆధికమైన, కుథమున్=ఆస్తరణమునందు, శార్దూలచర్మకం=పులిచర్మము, వృతుల్=కప్పఁబడినట్టియు, జటిలులు=జడలుగలిగియున్నట్టి, జరఠ=వృద్ధులైన, మాహేశ్వరులు=లింగధారులు, చుట్టిరా=పరివేష్టింపఁగా, హారసంధి=హార=ముక్తాలసేరులయొక్క, సంధి=సంపులయందు, రుద్రాక్షయుతముఁదాల్చి=రుద్రాక్ష=రుద్రాక్షములయొక్క, ఆయుతముఁదాల్చి=పెక్కులుధరించి, ని'శతంసహస్రమ్ అయుతంలక్షమావంత్యవాచక'మ్మని వచనము. అళికభూతి=ముఖమునందలిభస్మము, సురటిగాడ్పులన్=వింజామరలగాలిచేత, రాలన్=పడుచుండఁగా, అరుణాయతాక్షుఁడై=ఎఱ్ఱనై దీర్ఘము

లైనట్టి కన్నులుగలవాఁడై, కుఱుగద్దిక=కుఱుచపీఠమునందు, బిల్లక=పట్టువైన తలగడయందు, ప్రకోష్ఠమునిచి=మోఁచేయాని, నందిదుక=నందిముద్రిత=వృషాంకితాంగుళీయకరముగల, పాణియంగుక=హస్తమునందు, చెక్కొఁది=గండస్థలమునుజేర్చి, ఆగమములువినుచు = శైవాగమము లాలకించుచు, హే...మి = హేమము పొదివిన=పైఁడిపొదిగిన, ఆలఁతి=సన్నములయిన, రుద్రాక్ష=రుద్రాక్షములయొక్క, గమి=సమూహము, కుట్టులంగుక=ఆంటుపోఁగులను, మెఱయక=వెలుంగఁగా, వె...బు-వెలి=తెల్లనైన, తపారంబు=పాగాను, మించక=అతిశయించునట్లుగా, దువ్వలువక=గుప్పటిని, కప్పి=అచ్చాదించికొని, ఆడపమును = తాంబూలపుసంచిని, వాడివాలు=పదునుగలఖడ్గమును, ఒక్కయతివతాల్పక=ఒక స్త్రీధరించియుండఁగా, భార్య=రాజపత్ని, వింజామగ, ఇడక = విసరఁగా, ఒప్ప-చెన్నొందుచున్న, పాండ్యక=పాండ్యరాజును, కనియెక=చూచెను (ఇది పంచపాదనీసమని కొందఱును, చతుష్పాద మని, మతికొంద ఱైదవపాదములేకయు వక్కాణింతురు).

తా. పసిండివన్నెపూఁతచే నొప్పి మూఁడంతస్తులమెట్లును మిగుల పొడవువెడల్పునుంగల్గి పలుదెఱంగులయిన చిత్తరువులచేఁ జెన్నొందియున్న సభామంటపమునందు గొప్పయాస్తరణంబునం బులితోళ్లును బొంతలును గప్పుకొని జడలు ధరించిన వృద్ధులగు లింగధారులు దన్నుఁ బరివేష్టించియుండ రత్నహారములయొక్క నడుమనడుమను రుద్రాక్షములం గూర్పించి ధరియించి నొసటంబెట్టిన విభూతి వింజామరల గాలికి రాలుచుండఁ గన్నులెఱ్ఱఁజేయుచు చిఱుతగద్దియయందు బిల్లదిండుమీఁద మోచెయ్యించి నంది ముద్రితంబులైన యుంగరములుగల హస్తమునఁ జెక్కిలియుంచికొని మాహేశ్వరులు వరుసశైవాగమముల నాలకించి వినుచుఁ గుందనపు బంగారముచేఁ గట్టఁబడిన సన్నరుద్రాక్షల కుట్టుపోఁగులుగల్గి తెల్లనిపాగాను ధరించి నాణ్యపుగుప్పటి గప్పుకొని ఒకప్రక్క నడపమును వాఁడియైనకత్తి చేతంబట్టినయొక స్త్రీ తన్ను సేవింపం బట్టపుదేవియైన తనభార్య వింజామగ విసుచుండం బ్రకాశించుచున్న యప్పాండ్యరాజుం గనియె నని భావము.

వ. కని వినతుండై చేర నరిగి యజ్ఞోపవీతంబు గానుకిచ్చి కూర్చున్న నాదరింపక సంరంభియై యవ్విశ్వంభరాభర్త యిట్లనియె. 59

టీ. కని=చూచి, వినతుండై=నమ్రుఁడై, చేరనరిగి = సమీపమునకుఁబోయి, యజ్ఞోపవీతంబుకానుకిచ్చి=జంచె ముపాయనంబుగ నొసంగి, కూర్చున్నక=ఆసీనుఁడు కాఁగా, ఆదరింపక=మన్ననచేయక, సంరంభియై=ఉద్రేకముగలవాఁడై, అవ్విశ్వంభరాభర్త=ఆ రాజు, ఇట్లనియెక=ఎత్కుమాణక్రమంబునఁ బలికెను.

తే. సంగతియె యోయి యిసుమంత ♦ టింగణావు
తత్త్వనిర్ణయవాదంబు ♦ దరమె నీకు
నోడితేనియుఁ బట్టి మొట్టో యనంగ
లింగమును గట్ట కుడుగ మో♦ టెంగి నొడువు. 60

టీ. ఓయి=ఓ బ్రహ్మచారీ! సంగతియె=యుక్తమా, ఇసు...వు - ఇసుమంత= ఇంచుకంత, టింగణావు = పిన్నవాఁడవు, తత్త్వనిర్ణయవాదంబు = స్వరూపనిశ్చయ ప్రసంగము, తరమె నీకుఁ=నీకు శక్యమా, ఓడితేనియుఁ = పరాజితుండవైతివేని, పట్టి=బలాత్కరించి, మొట్టో యనంగఁ=ఆర్తధ్వని చేయఁగా, లింగమును గట్టక్=శిసమూర్తిబంధింపక, ఉడుగము=మానము, ఎటెంగి = విచారించుకొని, నొడువు= మాటలాడుము.

తా. అప్పుడప్పాండ్యుఁడు ఓ బ్రహ్మచారీ! న్యాయమా, నీవు మిక్కిలి చిఱుత వాఁడవుగాన స్వరూపసిద్ధాంత మెట్లొనర్పఁగలవు. వాదమునఁ బరాజితుండవైతివేని మొట్టో యన్నను వదలక పట్టి లింగముఁ గట్టించి పంపుదుము; విచారించి మాటలాడుమనియె.

తే. వాదుల మటంచుఁ జెప్పించి ♦ వత్తు రోట
మైన దయ నీరె యేమైన ♦ నని విలజ్జ
జూటుదనమున సభ లెక్కు♦ చొరవకాండ్రు
పాఱువారలసుద్ది సె♦ప్పంగ నేల. 61

టీ. వాదులమటంచుక్=ప్రాసంగికులమని, చెప్పించి = వర్తమానముఁ బంపి, వత్తురు=ఏతెంచెదరు, ఓటమైనక్=ఓడినను, దయక్=కృపచేత, ఏమైనక్=కొంచెమైనను, ఈరె=ఇయ్యరా, అని=ఇట్లని, విలజ్జక్=సిగ్గు లేకుండుటచేతను, జూటుదనమునక్=మోసముచేతను, సభలు=అస్థానములను, ఎక్కు = ప్రవేశించునట్టి, చొరవకాండ్రు = ప్రవేశించు స్వభావముగల సాహసికులైనవారు, వత్తురను క్రియతో నన్వయము. పాఱువారల=బ్రాహ్మణులయొక్క, సుద్ది = వృత్తాంతమును, చెప్పంగ నేల=వచించుట యెందులకు.

తా. మఱియేము నారాజు ఏమియు నెఱుంగని బ్రాహ్మణులు నాము వాదమందోడినను, గరుణించి కొలచెపుయిన నీయురా చూత మని తలపోసి ప్రాసంగికుల మని చెప్పికొనుచు వచ్చుచున్నారు. ఇట్లు లజ్జలేక మోసకారితనమున సభలను బ్రవేశించునట్టిసాహసికులగు వా విప్రుల వృత్తాంత మేమని వచింపుదు నని నిందించెనని భావము.

వ. అని పలికి దరహాసంబుతోఁ దేవీదసుఁ జూచి యిట్లనియె. 62

టీ. ఆని పలికి=ఈలాగునఁ జెప్పి, దరహాసంబుతోఁ = చిఱునవ్వుతో, దేవి దెసఁ=భార్యదిక్కును, చూచి = వీక్షించి, ఇట్లనియెఁ = వక్ష్యమాణక్రమంబుగ వక్కాణించెను.

క. అస్మన్మతస్థుఁ డోడిన
భస్మము రుద్రాక్షములును ♦ బాసి యతనిచే
విస్మయముగఁ దప్తపుముర
ఘస్మరచక్రాంకితుండఁ ♦ గాఁ గలవాఁడఁ. 63

టీ. అస్మన్మతస్థుఁడోడినఁ=నాకిష్టమైన శైవమతస్థుఁడు పరాజితుఁడాయెనా, భస్మము=విభూతిని, రుద్రాక్షములును=రుద్రాక్షములను, బాసి=త్యజించి, ఇతని చేఁ=ఈ వటువుచేతను, విస్మయముగఁ - ఆశ్చర్యముగా, తప్త...డఁ=తప్తపు=తపింపఁబడిన, మురఘస్మర = మురాసురుని భక్షించిన విష్ణుదేవునియొక్క, చక్ర = చక్రముచేతను, అంకితుండన్=చిహ్నితుఁడను, కాఁగలవాఁడన్=అయ్యెదను. ని. 'భక్ష్మోఘస్మరోద్మర'యని యమరము.

తా. ఇపుడు నడునఁబోయెడి వాదమున నాకభిమతుండయిన శివమతస్థుఁ డోడినేని విభూతి రుద్రాక్షములం బరిత్యజించి నే నీ బ్రహ్మచారిచేతఁ జక్రాంకితుండయ్యెద ననియె.

తే. ఉవిద యీనీదువిద్వాంసుఁ ♦ డోడెనేని
నీకు నితనికి నన్నపూ♦నికయ యన్న
నొప్పితిమి దేవరానతి ♦ దప్పకున్నఁ
జాలు మఱి పంచభూతము ♦ ల్సాక్షిగాఁగ. 64

టీ ఉవిద=ఓ స్త్రీ, ఈ నీదువిద్వాంసుఁడోడెనేని = ఈ నీపండితుఁడు పరాజితుఁడాయెనా, నీకుఁ=నీకును, ఇతనికిన్ = ఈ యామునాచార్యునకును, అన్న=నే నన్నట్టి, పూనికయ=ప్రతిజ్ఞయే, అన్నఁ=ఇట్లనఁగా, ఒప్పితిమి=యేము సమ్మతించితిమి. దేవర=తాము, ఆనతిఁ=చెప్పినమాటను, తప్పకున్నఁ = ఆక్రమింపకయుండిరా, చాలును=పర్యాప్తము. మఱి=మఱియును, పంచభూతములు=పృథ్వ్యాప్తేజోవాయ్వాకాశములు, సాక్షిగాఁగఁ=నిష్పక్షపాతముచేతి జూచువారలుగాఁగా, తప్పకుండినఁ జాలునని క్రిందికన్వయము.

తా. ఓ వనితామణీ! నీపండితుఁడోడెనా నీయును నీ యామునాచార్యుఁడును నే జెప్పినట్లే శైవదీక్ష వహింపవలసి యుండుననఁగా విని, యా రాజుభార్య "యో స్వామీ మీయాజ్ఞకొడంబడితిమి మీరును పంచభూతములు సాక్షిగా నానతిచ్చిన మాటను దప్పి నడవఁబోకుఁడు" అని ప్రత్యుత్తరమిచ్చి నుంట.

వ. అని పలుకు నయ్యిరువుర ప్రతిజ్ఞలాకర్ణించి. 65

టీ. ఆని=ఇట్లని, పలుకు=నుచించుచున్న, అయ్యిరువుర = ఆయిద్దఱయొక్క, ప్రతిజ్ఞలు=శపథములను, ఆకర్ణించి=విని.

తే. అతఁడు మృగకృత్తి పెళపెళ ♦ యనఁగ బసపు
గోచి గట్టిన మోదుగ♦కోల నెగయఁ
బ్రాంజలి వినీతుఁడై విన్న♦పం బటంచు
నర్థముక్తాసనత నిట్లు ♦ లనియెఁ బతికి. 66

టీ. ఆతఁడు=ఆ యామునాచార్యుఁడు, మృగకృత్తి=కృష్ణాజినము, పెళపెళ యనఁగన్=పెళ పెళయాడఁగాను, పసపుగోచిన్=హరిద్రాకాపీనము, కట్టిన = కట్టఁబడిన, మోదుగకోల=పలాశదండమును, ఎగయఁ=చలింపఁగా, ప్రాంజలి = చేతులుజోడించినవాఁడై, వినీతుఁడై, విన్నపంబటంచున్=నేను శ్రుతిపఱచునట్టి వాక్యము నాలకింపుమటంచును, అర్ధముక్తాసనతన్=సగము విడువఁబడిన యాసనము గలవాఁడై, పతికిన్=రాజునుగూర్చి, ఇట్టులనియెన్=ఈలాగనియెను.

తా. ఆట్లయ్యిరువురు నిర్ణయించుకొనిన శపథముల నాకర్ణించి యామునాచార్యుండు పసుపుగట్టియుంచి మున్ను కృష్ణాజినము పెళపెళలాడఁగా బాలాశదండమునందు నుంచఁబడిన గోచి నలుమనట్లు సగము విడువఁబడ్డ యాసనముగలవాఁడై చేతులుజోడించి విన్నవించిన నాకర్ణింపుమని రాజునుగూర్చి పలికెనంట.

క. దేవా యిట్లని యానతి
యీ వల దే గడుపుగూటి ♦ కిట రా నాడన్
బ్రోవారిఁ బ్రోవ భిక్షౌ
జీవిక వర్ణికిని విధి సృ♦జించెను గాదే. 67

టీ. దేవా=ఓరాజా! ఇట్లని=ఈలాగని, ఆనతియీవలను=ఆజ్ఞయియ్యనిలను, ఏన్=నేను, కడుపుగూటికిన్=పొట్టనటకునకు, ఇటరాన్ = ఇక్కడికిరాను, నాడబ్బు=నాద్రవ్యము, ఏవారిన్ బ్రోవన్=ఎవ్వారిని రక్షించుటకొఱకు, వర్ణికిన్ = బ్రహ్మచారి, భిక్షౌజీవికిన్=భిక్షాజీవనము, విధి = బ్రహ్మ, సృజించెనుగాదే = సృష్టించియున్నాఁడుగా.

తా. ఓయిరాజా నీవిలాగున నెలవియ్యవలదు; నేనుకడుపుకూటినిమిత్తమైవాఁడవుఁజేసెదనని చెప్పి వచ్చినవాఁడనుకొనుము. నే నెవ్వారిని రక్షింపనలసియున్నది; బ్రహ్మచారికి బ్రహ్మ భిక్షాన్నమునే సృజియించియుండలేదా యనిభావము.

తే. ఎవ్వఁ డీసర్వభూతస్థుఁ ♦ డిత్తెఱంగు
నకును బ్రేరేచె నతనియా♦నతియె తెచ్చె
నెఱిఁగినవి నాల్గు నడవ నె♦ల్లని లెస్స
యతఁడ బొంకిన నేమిసే♦యంగ వచ్చు. 68

టీ. ఎవ్వఁడు=ఏభగవంతుఁడు, ఈసర్వభూతస్థుఁడు=ఈసర్వాంతర్యామియై, ఇత్తెఱంగునకున్ = ఈప్రకారమునకు, (వాదార్థమైయనుట.) ప్రేరేచెన్=ప్రేరణచేసెనో, ఆతని=ఆదేవునియొక్క, ఆనతియె=ఆజ్ఞయే, తెచ్చెక్ = తీసికొనివచ్చెను, అతఁడ=నన్ను దెచ్చినభగవంతుఁడె, బొంకినన్=అబద్ధమాడినను, ఏమిసేయంగవచ్చున్=ఏమిసేయఁగలను,ఎఱిఁగినవి=నాకుఁదెలిసినవి, నాల్గు=నాలుగుయుక్తులను,నొడువన్ = చెప్పఁగా, ఎల్లని=ఏలాగైనను, లెస్స=యోగ్యమె.

తా. సర్వాంతర్యామియైన యేదేవుండు నన్నిట్లువాదముసేయుమని ప్రేరేపించెనో యట్టిభగవంతుండే బొంకినపుడు నేనేమిసేయంగలవాఁడను. నాకుం దెలిసియున్న నాలుగుయుక్తులనుజెప్పెద దానిపై నేలాగైనను యోగ్యమేయనిపలికెననుట.

తే. పంతమైనను గానిమ్ము ♦ పార్థివేంద్ర
యుక్తులను నిగ్రహస్థాన ♦ మొదవె నేని
యమ్మ దెచ్చినవిద్వాంసుఁ ♦ డనఁగ వలవ
దెట్లు గావింప వలయు నట్లట్ల చేయు. 69

టీ. పార్థివేంద్ర=ఓయిరాజా! పంతమైనను=నీవాడినప్రతిజ్ఞనైనను, కానిమ్ము = జరగనిమ్ము, యుక్తులను=ప్రతివాదియుక్తులచేతను, నిగ్రహస్థానము=ఓడుట, ఒదవె నేని=వచ్చెనేని, ఆమ్మ=దేవరదేవి, తెచ్చినవిద్వాంసుఁడు = రావించినపండితుఁడు, అనఁగవలదు=అనివిచారింపకుము, ఎట్లు గావింపవలయున్=ఏలాగునఁజేయవలయునో, అట్లట్ల చేయుము=అలాగునచేయుము.

వ. అని యలుకు విడిచి పలికి మగుడం గూర్చుండి యతని యనుమతి వాదంబునకుం దొడంగి. 70

టీ. అని=ఈలాగని, అలుకు=భయమును, విడిచి=త్యజించి, పలికి=వాక్రుచ్చి, మగుడన్=మరలను, కూర్చుండి=ఆసీనుఁడై, ఆతనియనుమతిన్=ఆరాజుయొక్కయాజ్ఞచే, వాదంబునకున్=ప్రసంగమునకు, తొడంగి=ఉపక్రమించి.

తా. ఓయిరాజా! నేఁబ్రతివాదియుక్తులకు నోడితినేని మీరానతిచ్చినట్లుప్రతిజ్ఞనైనను బఱగింపుఁడు; అమ్మగారు పిలువంబంచిన విద్వాంసుం డని మన్నింపక మీకిష్టమొ సెచ్చినయట్ల చేయింపుఁడని పల్కెనఁట.

సీ. అందులో నొకమేటి • కభిముఖుండై యాతఁ,
డనినవన్నియును ము • న్ననువదించి
తొడఁగి యన్నిటి కన్ని • దూషణంబులు వేగ,
పడక తత్సభ యొడఁబడఁగ బల్కి
ప్రక్కమాటల నెన్న • కొకొక్కమాటనె,
నిగ్రహస్థాన మ • నుగ్రహించి
క్రందుగా రేఁగినఁ • గలఁగ కందఱఁ దీర్చి,
నిలిపి యమ్మొదలి వా • నికినె మగిడి

తే. మతి శ్రుతిస్మృతిసూత్ర సా • మాజమునకు
నైకకంఠ్యంబు గల్పించి • యాత్మమతము
జగమెఱుంగఁగ రాద్ధాంత • మున నొనర్చి
విజితుఁ గావించి దయ వాని • విడిచిపెట్టి. 71

టీ. అందులోన్ = అవాదులలో, ఒకమేటికి=ఒక ప్రౌఢవాదికి, అభిముఖుఁడై = ఎదురుగానున్నవాఁడై, ఆతఁడనినవన్నియును =ఆతండు చెప్పినయుక్తులనన్నిటిని, మున్ననువదించి=ముందనువాదముఁజేసి, తొడఁగి=ఉపక్రమించి, అన్నిటికి=ఆతఁడు చెప్పినయుక్తులకన్నిటికిని, అన్నిదూషణంబులు=అన్ని దోషంబులు, వేగపడక = త్వరపడక, 'ప్రథమావై భక్తికమార్చింసుశ్చ మహాన్పతిక్రియార్థేషు' అనుసూత్రముచేత ముపర్ణకలోపము. తత్సభ=ఆసభ్యులు, ఒడఁబడఁగన్ = సమ్మతించునట్లుగా, పల్కి = సంభాషించి, ప్రక్కమాటలన్ = పార్శ్వములున్నవారు చెప్పనట్టియుక్తులను, ఎన్నక =గణనచేయక, ఒకొక్కమాటనె=ఒకొక్కయుక్తిచేతనే, నిగ్రహస్థానమును గ్రహించి=నిగ్రహస్థానమును బొందించి, యనుగ్రహించి, ('నిగ్రహస్థాన' మనఁగాఁ బ్రసంగదోషములకుఁబేరు.) క్రందుగారేఁగిన=దొమ్మిగాఁ బ్రసంగింపరాఁగా, కలఁగక=తొట్రుపాటుపడక, అందఱన్ = ఎల్లరను, తీర్చి=సమాధానపఱచి, నిలిపి=ఉంచి, ఆమొదలివానికినె=ఆ మొదలి విద్వాంసునకే, మగిడి=తిరిగి, మతి=మతీయము, శ్రుతి=వేదములు, స్మృతి=ధర్మశాస్త్రములు, సూత్ర=వ్యాససూత్రములు, వీనియొక్క, సమాజమునకున్ = సమూహమునకు, ఏకకంఠ్యము=ఏకగ్రీవత, కల్పించి=చేసి, ఆత్మమతము=స్వమతము, జగమెఱుంగఁగన్ = లోకమెఱుంగునట్లు, రాద్ధాంతము గన్ = సిద్ధాంతముగా, ఒనర్చి=చేసి, విజితుఁగావించి=ఓడించి, దయన్ = కరుణచేత వానిన్ = అతని, విడిచిపెట్ట.

తా. ఆ వానులలో నొక్కప్రౌఢవాది కభిముఖుండై యతఁడు చెప్పినయుక్తుల ను ముందనువాదముఁజేసి యుపక్రమించి పిమ్మట నా యుక్తుల కన్నిదూషణంబులను దాను త్వరపడక సభ్యులు మెచ్చునటులఁబల్కి యిరుప్రక్కలనున్నవారు చెప్పుమన్న మాటలచెన్నకయొక్కుకయుక్తిచేతనిగ్రహస్థానములోఁదవిన నమగ్రహించి సభ్యులు దొమ్మిగానిచ్చి,ప్రసంగింపఁ బాఁదోఁట్రుపడకి యతఁడను సమాధానపతీచియుంచి యామొదలివిద్వాంసునకే మరల వేదశాస్త్ర బ్రహ్మసూత్రములకు నేకవాక్యతఁ గల్పించి చెప్పి పిమ్మట స్వమతేము సిద్ధాంతి మని లోకి మెఱుంగునట్లుగఁ జేసి యోడించి జయతేభ వాని విడిచి పెట్టును.

క. నీ వేమంటివి రమ్మం, చావలివానికిని మగిడి ♦ యట్లనె వానిం
గావించి యొకఁడొకఁడు రా,నావిప్రుఁడు వాదసరణి♦నందఱఁగెలిచెన్.

టీ. నీ వేమంటివి=తొలుతఁదొమ్మిగఁ బ్రసంగింపనచ్చిన వారలలో నొక్కనిం జూచి యీవునల్కినదేమి, రమ్మంచు=రమ్మనియోడించి, ఆవలివానికిని--ఆవలనున్న యతీయొకనికిని, మగిడి=అభిముఖుండై, వానిన్=ఆ వానిని, అట్లనె=మొదలివాదినవలెనే, గావించి=చేసి, మతీయు నీప్రకారముగన్, ఒకఁడొకఁడు=ఒకనివెంట నొకఁడు గా, రాన్=రాఁగాను, ఆ విప్రుఁడు=ఆయాముసాచార్యుఁడు, వాదసరణిన్=వాదముఖమున, ఆందఱఁన్=వారులనెల్లను, గెలిచెన్=జయించెను.

తా. ముతీయొకనిచిట్లు తిరిగి నీ వేమంటివి రమ్మని ప్రసంగించి యోడఁగొట్టి యాపిలివానికొఱ్ఱి వానిని నోడఁగొట్ట యీరీతి నొక్కొక్కనిఁదగ రాఁగా వాని ప్రుఁడు ప్రసంగించి యందఱఁ బ్రసంగింపసమయమున నోడఁగొట్టెను.

వ. ఇట్లు జయించి విష్ణుదేవుండై పరతత్త్వం బనియు విశిష్టాద్వైతంబ మతంబు నగుటం బ్రతిష్ఠించిన. 73

టీ. ఇట్లుజయించి=ఇవ్విధమున గెలిచి, విష్ణుదేవుండై--శ్రీమన్నారాయణుండై, పరతత్త్వంబని యున్=పరబ్రహ్మమనియును, విశిష్టాద్వైతంబ=జీవేశ్వరులకు భేదప్రతిపాదనమగుటయె, మతంబున్=సిద్ధాంతమును, అనుటన్, ప్రతిష్ఠించినన్- స్థిరపఱుపఁగా (స్థూల చిదచిద్విశిష్ట పరబ్రహ్మమునకును, సూక్ష్మ చిదచిద్విశిష్ట పరబ్రహ్మమునకును ఆభేదమనిచెప్పుటయు విశిష్టాద్వైతార్థమునట.)

క. ఆయెడను నొక్కపలు కెదు
ర్కై యుండెడు పెప్పలమున ♦ నాయెను విన నో
హో యిది నిక్కము నృప నా
రాయణుఁడై పరంబు గొల్వ ♦ మతని నటంచున్. 74

టీ. ఆయెడన్=ఆసమయమందు, ఎ...నక్=ఎదురైయుండెడు=పురోభాగమునన్నున్నట్టి, పిప్పలమునక్=రావిచెట్టునందు, వినక్=ఆందఱు వినునట్లుగ, ఓహో=ఓయీ, నృప=రాజా! ఇది=ఈ యామునాచార్యుఁడు చెప్పినది, నిక్కము=యథార్థము. నారాయణుండే=విష్ణుదేవుండె, పరంబు=పరబ్రహ్మము, అతనిక్=ఆనారాయణుని, కొలువుము=సేవింపుము. అటంచుక్=ఈ లాగందును, ఒక్క=పలుకు=ఒకవాక్యము, ఆయెక్=వినఁబడెను.

తా. ఇట్లయ్యామునాచార్యుండు సిద్ధాంతమొనర్చిన సమయంబున నెదుటనున్న రావిమ్రానిలోనుండి, యోయిరాజా యీబ్రహ్మచారిచెప్పినది నిజము శ్రీమన్నారాయణుండే పరబ్రహ్మమగుటంజేసి యద్దేవుని సేవింపుమటంచు నొక్కశబ్దమెల్ల వారలచే వినఁబడియె నని భావము.

వ. అప్పలుకులు విని ఖిన్నుండై యకూకూడినపాషండషండంబు దలవంచుకొని పోయిన నాయుర్వీధవుండు నతని మాహాత్మ్యంబునకు సంతోషించి సాష్టాంగమెఱఁగి హర్షాద్భుతరసోత్తరంగితాంతరంగుండై భుజగశయనచరణకుశేశయభక్తి వోడమి కృతార్థతం బొంది పాండ్యమండలమునకు భాగినేయుండ పట్టార్హుండు గావునఁ బుత్రంబని బ్రహ్మచారి యగునతనికిఁ దనకడగొట్టు చెలియలిం బరిణయంబు సేసి యరణంబుగ నమ్మహాత్మునకు ధారాపూర్వకంబుగా నర్ధరాజ్యం బిచ్చి యువరాజుం జేసి యధీతసాంగవేదుం డగునతనికి నధర్వశిరస్సభ్యస్తం బని యెఱింగి యందు దివ్యాస్త్రమంత్రంబుల కలిసియుం దెలిసి యమ్మహాత్మున కెచ్చరించి దుస్సాధం బగువిరోధియర్థంబు సాధింపు మని దండయాత్రఁ బనిచిన నయ్యాముసుండసన్నద్ధుం డగుతఱిఁ దత్పురోహితప్రధానమంత్రివర్గంబు సనితంబు లగునివ్వార్షికదినంబులు గడపి శరత్సమయంబున దిగ్విజయాభిలాషుండై కటకంబు వెడలి యనేకదేశంబులు సాధించి తత్సమ్మతంబున నిలిచె నంత.

టీ. ఆప్పలుకులువిని=ఆ వాక్యము లాలకించి, ఖిన్నుండై = ఖేదమునకూకూడిన పాషండషండంబు=వాదమునకు నాయత్తపడినచ్చిన యాపాషండసమూహము, తలవంచుకొని=ఆనతశిరస్కమై, లేచిపోయినక్=ఊర్ధ్వి అయుర్వీధవుండును=ఆ రాజును, అతనిమాహాత్మ్యంబునకుక్=ఆయ్యాప్రభావంబునకు, సంతోషించి=హర్షించి, సాష్టాంగమెఱఁగి=ఎనిమిది

నమస్కారమొనర్చి, ఉరస్సు, శిరస్సు, దృష్టి, మనస్సు, వచస్సు, కాళ్లు, చేతులు, చెవులు, ఈ యెనిమిదింటితోఁ జేయునమస్కారము సాష్టాంగము (దండవత్తుగా భూమిపయిం బడుట సాష్టాంగమండ్రు.) 'ఎరగఁ జేమో డ్చె నన నమస్కృతియొనర్చి, ననుట కివి యాఖ్యలై చెల్లు' నని యాంధ్రనామసంగ్రహము. హ...డ్రె-హర్షాద్భుతరస=సంతోషరసముచేతను, ఆశ్చర్యరసముచేతను, ఉత్తరంగితే=ఉప్పొంగింపఁబడిన, అంతరంగుండై=హృదయముగలవాఁడై, భు ..క్తి-భుజగశయన=శేషశాయియొక్క, చరణకుశేశయ=పాదపద్మములయందు, భక్తి=భజింపవలయు నన్నయాసక్తి, పొడమి = పుట్టి, కృతార్థతంబొంది=కృతకృత్యుఁడై, పాండ్యమండలంబునకుఁ=పాండ్యదేశమునకు, భాగినేయుండై=మేనల్లుఁడై, పట్టార్హుండుగావున=ప్రభుత్వమునకుఁ దగినవాఁడుగాన, పాత్రంబని=యోగ్యుఁడని, బ్రహ్మచారియగుతనికిఁ = నటువైనట్టి యయ్యామునాచార్యున్ను, తనకడగొట్టుచెలియలిఁ=తనపిన్నకనిష్ఠస్వసను, పరిణయంబుసేసి=వివాహము గావించి, ఆరణంబుగఁ=కట్నముగ, (ఆరణంబనఁగా బెండ్లికొలమంచు మామగారల్లుని కిచ్చునట్టిద్రవ్యము.) ఆమ్నాతృత్తునకుఁ=ఆ నటువునకు, ధారాపూర్వకంబుగాఁ=దానముగాను, ఆర్ధరాజ్యంబిచ్చి = సగముదేశమునొసంగి, యువరాజుంజేసి = పిన్నరాజుగా నియమించి,ఆధీతసాంగవేదుండగు=ఉడంగవేదవేత్తయును, ఆతనికిఁ=ఆయ్యామునాచార్యునకు, ఆధర్వశిరస్సు=ఆధర్వశిఖ, అభ్యస్తంబని=చదువఁబడినదని, ఎఱింగి=తెలిసి, ఆంగ = ఆ యాధర్వవేదమందు, దివ్య = మహిమగల, అస్త్రసంత్రంబుల=బ్రహ్మాస్త్రము మొదలగు నస్త్రంబులయొక్కయు, శస్త్రాస్త్రాకారము చేయుమనువులయొక్కయు, కలిమియుఁ=కలిగియుండుటను, తెలిసి=ఎఱింగి, అమ్నాతృత్తునకు=ఆతనికి, ఎచ్చరించి=ప్రస్తావనమొనరించి, దుస్సాధంప=సాధింపరాక్యమునాని, విరోధియూహంబుఁ = శత్రుసమూహమును, సాధింపు =జయింపుమని, దండయాత్రిఁ=యుద్ధయాత్రను, పనిచినఁ=చేయుమనఁగా, ర్యమునుండు=ఆయ్యామునాచార్యుండు, కన్నద్దుఁబగుతఱిఁ = ప్రయాణోద్యుక్తమైన సమయమునను, తత్పు...ర్గంబు - తెఱఁ - అయ్యామునాచార్యునియొక్క, ఖాత=పురోధస్సులయొక్కయు, ప్రధాన=మహాసంత్రుల (దివానుల) యొక్కయు, మంత్రి=అమాత్యులయొక్కయు. వర్గంబు=గణంబు, సన్నిహితగణంబులగు=సమీపస్థులగు, ఇన్నాస్థికిదగ్గఱువు = ఈ వానాకాలపుసెలసంబులు, కడపి=వెళ్ళఁజేసి, రుంబునఁ = వెళ్ళియుండఁగా క్రితిమాసములయందు, విద్విషత్సంహారంబు కునులంబరిమార్చుటకు, విజయంబుసేయుమనుటయు-చనుండనఁగా, ఆ తెఱ గాకాలప్రయుక్తవిరోధమును, రాజునకుఁ=ప్రభువునకు, ఎఱింగించి= స్తుతంబునఁ=ఆ రాజుయొక్కయనుమతిచేతను, నిలిచెఁ=వెళ్ళకయుండఁజేయఁబడియుండుటను.

తా. అపుడట్లుచితంబుగ నుత్పన్నంబులైన వాక్యంబులను విని చేయునది యులేక యాసభయందున్న పాషండులగు చుర్వాదులు ఖిన్నులై లేచిపోవంజూచి, రా జయ్యామునాచార్యు మహత్త్వంబునకు మెచ్చి సంతసించి యవ్విప్రునకు దండవ త్ప్రణామం బాచరించి శ్రీవిష్ణుదేవునియందు భక్తినించుటవలన గృతకృత్యుండై తనరాజ్యము మేనల్లునికిం బట్టముగట్టునట్టిసంప్రదాయముగలది యగుటంజేసి యతనికిం దనముద్దుచెలియలినిచ్చి వివాహంబొనర్చి యావివాహకాలమున ధారాపూర్వకం బుగ దనరాజ్యమున నర్ధరాజ్యంబిచ్చి యువరాజుగా నియమించి తరువాత నధీతనిఖి లాస్త్రుడగు సతనిం బిరికాలముగ దనకసాధ్యులైయున్న శత్రురాజుల సాధిం పుమని నియోగింప నంగుల కియ్యామునాచార్యుం డొడంబడి యుద్ధయాత్ర వెళ్లుట కుద్యుక్తుండై యున్నంజూచి మంత్రిపురోహితులు మొదలగువార లిప్పుడు సంప్రాప్తిం చియున్న నక్షాకాలమువెళ్లగానే దండయాత్ర యొనర్చుట యుక్తమని విన్నవించిన న విన్నయం బారాజునకుం దెలిపి యతని యనుజ్ఞనొడసి నిలిచియుండె నింతలో ననిభావము.

ఉ. కర్కశుఁ డంట కోర్వ కుదగంబులు వాపతి గూర్చినట్లు న
య్యర్కుఁడుఁ దాను గూర్చి మతియాసలిలాధిపచిహ్నవాహతం
బేర్కలుగంగ నాతఁ డెలమి స్మకరస్థితిఁ గన్న నీర్ష్యఁ దాఁ
గర్కటకస్థుఁ డయ్యె ననఁ ♦ గర్కటకస్థితిఁ గాంచె నత్తటిక్. 76

టీ అర్కుఁడు=సూర్యుఁడు, కర్కశుఁడంటకున్=ఉగ్రుఁడైనవాఁడనుటకు, ఓర్వక=సహింపక, ఉదకంబులు=జలములను, వాపతిగూర్చినట్లు=వరుణుఁడుసంగ్ర హించినట్లు, ఆయ్యర్కుఁడుక్=ఆసూర్యుఁడును, తాను గూర్చి=తాను జలసంగ్ర హముఁజేసి, మతి=తరువాతను, ఆ...తిక్=ఆసలిలాధిపచిహ్న=వరుణునియొక్క యా గుర్తు, వాహతక్=తనకువాహనమగుటచేతను, ఏర్కలుగంగక్=ప్రసిద్ధపడునట్లుగా, అతఁడు=ఆసూర్యుఁడు, ఎలమిన్=ప్రీతిన్, మకరస్థితిన్=మకర=మొసలియందు, స్థితిక్=ఉండుటను, కన్నన్=పొందఁగా, ఈర్ష్యక్=ఆసూయచేత, తాక్=తాను, కర్కటకస్థుఁడయ్యెననన్=కుళీరమందుఁబ్రవేశించెనో యన్నట్లు, అత్తటిన్=ఆసమ యమందు, కర్కటకస్థితిఁగాంచెన్=కుళీరమందుఁబ్రవేశించెను. (సూర్యునకు సహజ మైన కర్కాటకరాశిప్రవేశమునకు మకరస్థసూర్యుఁడీర్ష్యాకృతత్వము నుత్ప్రేక్షించుట వలన నుత్ప్రేక్షాలంకారము.) ఆనఁగా సూర్యుఁడు కర్కాటకమును ప్రవేశించెనని చెప్పుటవలన వర్షాకాల మారంభమాయె నని భావము.

తే. వనతతివరాహవాహారివాయుభుగ్వి
రోధివారిణవ్వర్షాభులాధఁ బొందఁగ

నెండ్రి రవి చేర మూఁడవఁయెడకుఁజేరు
తరణి ధరణిం బ్రమోదసంధాయి గాఁడె. 77

టీ. వన...ధిక్-వనతతి = వనసమూహమును, వరాహ = ఆడవిపందులును, వాహారి=మహిషములును, వాయుభుగ్విరోధి = మయూరములును, వారణ=ఏనుంగులును, వర్షాభులు=కప్పలును, ఆధిదోఁగెఁ=మనోవ్యథమానెను. ని. 'వరాహస్యూకరోత్ఖృష్టిః, నీలకణ్ఠోభుజఙ్గభుక్, కుఞ్జరోవారణః కరీ, లులాయోమహిషో వాహాద్విపత్కాసరైరిభాః, భేకేమండూకవర్షాభూః' అని యంతట నమరము. రవి=సూర్యుఁడు, ఎండ్రిక=కర్కాటమును, చేరక=ప్రవేశింపఁగా, మూఁడవయెడకున్=జన్మలగ్నతృతీయస్థానమునకు, చేయ=ప్రవేశించునట్టి, తరణి=సూర్యుఁడు, ధరణిన్=భూమియందు, ప్రమోదసంధాయి=సంతోషమునిచ్చువాఁడు, కాఁడె=కాఁడా! అగును.

తా. 'షష్ఠ్యాదశస్థోభానుః' అని జన్మరాశికి మూఁట నాఁటింట బదింటనున్న సూర్యుఁడు శుభఫలప్రదుఁడు గాన వనతతి, వారాహ, వాహారి, వాయుభుగ్విరోధి, వారణ, వర్షాభులనామాద్యక్షరము లొకారమగునటులన 'వోవా వీవో రోహిణీ' అని నామాద్యక్షరముచేత వీనికి రోహిణీనక్షత్రమాయెను గాన, గృత్తికా త్రిపాదం రోహిణీ మృగశిరార్ధం వ్యుభ మని వ్యుభఫలగ్నమాయెను. ఆవ్యుభఫలగ్నమునకు మూఁడనదియైన కర్కాటకమందు రవి ప్రవేశింపఁగానే వర్షములు కురిసినంగన యాఁటింటకిని సంతోషకరుఁడాయెనని చెప్పి సామాన్యముచేత విశేషమును సమర్థించినంగనఁ దద్రూపంబగు నర్థాంతరన్యాసాలంకారము. అనఁగా నెల్లప్పు డుదకములను గోరుచుండువనము మొదలగు నాఁటింటికని సూర్యుఁడు కర్కాటకమును ప్రవేశింపఁగానే వర్షాకాలము గనుక వానలుగురిసి మిగుల సంతోషకరముగా నుండె ననిభావము.

తే. వనధిగమనజగర్భార్కజనిత ఘృణులు
మతి ప్రసూతికి నతని స్థామంబు జేరె
ఘనతఁ జొచ్చినయిండ్లను దనయ లుండి
కాన్పునకుఁ బుట్టినిల్చేరుక్రమము గనమె. 78

టీ. వ...లు-వనధి=సముద్రమునియొక్క, గమన=పొంగుటచేతను, జ=పుట్టిన, గర్భ=చూలుగల (ఆనగా నుదకములోపలఁ గలిగినటువంటి), అర్క=సూర్యునివలన, జనిత=పుట్టినటువంటి, ఘృణులు=కిరణములు, మతి=తదనంతరమందు, ప్రసూతిక=ప్రసవించుటకు, ఆతనిధామ బుక=ఆసూర్యునియొక్క స్థానమును, చేరక=ప్రవేశించెను. ఘనతక=ఆధిక్యముచేతను, చొచ్చినయిండ్లక=ఆత్తవారిండ్లను, తనయలు = కూఁతుర్లు, ఉండి=కాపురముండి, కాన్పునకు=ప్రసవమునకు, పుట్టినిల్చేరుక్రమము=తల్లిగారింటికి వెళ్లుసంప్రదాయము, చూడమా=చూచుచున్నామనుట.

తా. సూర్యకిరణములే మేఘము లని ప్రసిద్ధిగాన నట్టిసూర్యునివలనబుట్టిన మేఘములు సముద్రునింబొందుటచేతఁ గలిగిన, లోపల నిమిడియున్న యుదకములను గర్భములఁదాల్చి ప్రసవమునకుఁ దమజన్మస్థానమైన సూర్యునిఁజేరుచున్న నన్నట్లు వర్షించుచున్ననిమిషు గొప్పనమముచేత నత్తవారింటఁ గాపురముచేయుచున్న కొమార్తలకు గర్భముగలుగఁగానే బిడ్డలంగనుటకుఁ బుట్టినిల్లు చేరుచుండుమర్యాద యందఱు గుర్తెఱిఁగినదేయనియము భావము. మేఘములు సముద్రోదకముచేత గర్భమును ధరించి లోకమునంతట వర్షించుచున్నవని ప్రతీతిగనుక నిట్లు వర్ణింపఁబడియె.

తే. ఉర్వీ గాదంబినుల యలయుష్మనీరు
దొరుగఁ గేకులు కేకలు ♦ తోన నేసె
ద్విజత నారణ్యకధ్వని ♦ వినఁగఁ జేసి
గర్భము సుఖచ్యుతము సేయఁగడఁగె ననఁగ. 79

టీ. ఉర్వీ = పుడమియందు, కా...రు-కాదంబినుల = మొయిళ్లగుంపుల యొక్క-, అల=ప్రసిద్ధమైన, ఉష్మనీరు=ఉబ్బనీరు, తోరుగఁ=ప్రవింపఁగా, ద్విజతఁ=ద్విజత్వముచేతను, ని. 'వసతివిప్రాణ్డజోద్విజః' యని యమరము. ఆరణ్యకధ్వని=అటవికజనము వర్షమురాఁగా నర్షమనచ్చెనని రూఢిచేయునుగనుక నదియనువారణ్యకశాఖయొక్క ధ్వనిని,వినఁగఁజేసి=శ్రుతిపటిచి, గర్భము సుఖచ్యుతముసేయుఁ= సుఖప్రసవము గల్లునట్లొనర్చుటకు, కడఁగెనఁగఁ= ఉపక్రమించెననఁగా, కేకులు= నెమిళ్లు, కేకిలు=కేకాస్వనములను, తోన=వెంబడింగాన, చేసెఁ = ఒనర్చెను. ఇచ్చట మేఘోదకమువలన సంతసించిన మయూరములయొక్క కేకలను సుఖప్రసవార్థమైన యారణ్యకశాఖాధ్వనికి హేతువని యుత్ప్రేక్షించినందున నుత్ప్రేక్షాలంకారము.

తా. లోకమునందు వేకటగలయువిదలకుఁ బ్రసవసమయంబునఁ గల్గునుష్మనీరు గానుపింపఁగా నక్కడనుండుస్త్రీలుగానిఁజూచి ప్రసవకాలంబనియూహించి తమలోఁ దాము గొలగొల లాడుట ప్రసిద్ధముగావున నావిధముగా నెమళ్లు మేఘోష్మలనుండి యుబ్బునీరు ప్రవింపఁగాఁ దాము ద్విజులగుటంజేసి సుఖప్రసవార్థ మారణ్యకశాఖ నధ్యయనముఁజేసి వినుపించుటకు నుపక్రమించెనో యన్నట్లు వెంబడించి కేకానాదములం జేసెను.

మ. అలపజ్జన్యుఁడు భానుఁ డన్కొలిమిలో ♦ నభ్రింపుఁ బెన్గొప్పరిఁ
జల మాఁగఁ బడుగుక్కు జాత్యపుటయ♦స్కాంతంబు నత్తున్కలో
పలఁ జూపు స్మహిమోడలోహరజముం ♦ బైఁ బర్వి నా లేచె వా
త్యలఁ బ్రాగ్వనమషు ల్మొగి ల్మొదల గ్రఁ♦ద్రంతై దివిం బర్వినఁ. 80

టీ. ఆ...డు-ఆల=ప్రసిద్ధుఁడైన,పర్జన్యుఁడు=దేవేంద్రుఁడు (కమ్మరవాఁడు), భానుఁడక్=సూర్యుఁడనియెడు, కొలిమిలోక్=ఆయోగోళమందు, ఆభ్రంపుఁబెన్గొ ప్పెరక్ = మేఘమను పెద్దనీళ్లకోఁగును, జలమాఁగక్ = ఉదకములనింపుటకై, పి...బు - పిడుగు=ఆశనియను, ఊక్కు-=లోహముయొక్క, జాత్యపు=సజాతీయమై న,ఆయస్కాంతంబు=నూదంటుతాతియొక్క, అత్తున్నక్=ఆశకలముసు,లోపలక్ =అంతర్భాగమందు, చూపక్=అతికింపఁగా, మ...మున్-మహిమీఁది=భూమండల ము మీఁదనున్న, లోహరజమున్=ఉక్కు-పొడి, పైక్=పైకి, పర్వెక్=ఎగసి వ్యా పించెక్, నాక్ = ఆసునట్లు, వాత్యలక్ = సుడిగాడ్పులచేత, ప్రాగ్దావమహుల్-ప్రాగ్దావ = మొదలివైన కార్చిచ్చులయొక్క, మహుల్ = బూడిదలు, మొగిల్= మేఘము, మొదలక్=ప్రప్రథమమందు, గ్రద్దంతై=గృధ్రపరిమాణముగలదై,దివిక్= ఆంతరిక్షమందు, పర్వినక్=వ్యాపింపఁగా, లేచెక్=ఎగసెను.

తా. తొల్దొల్త మేఘము గృధ్రమాత్రమై యంతరిక్షమున నుండునప్పుడు భూమి యందున్న కార్చిచ్చుల మషీసమూహములు సుడిగాడ్పులచే నెగురఁగొట్టఁబడి పై కెగసి యందున్న స్వల్పమేఘమును గలయునపుడు పర్జన్యుండను కమ్మరవాఁడు సూర్యుఁ డనుకొలిమియందు మేఘమను నీళ్లకోఁగును నీరు కొఱకుండుటకై పిడుగుయొక్కనకు సజాతీయమైన నూదంటుతాత తునుకిను లోపల నతుకుఁబెట్టఁగాఁ బుడమియందున్న లోహరజఃపుంజములన్నియుం బయికి నెగసి యా మేఘము నావరించి వృద్ధిఁబొందిం చునట్లుండెనని భావము. రూపకోత్థాపితమైన యుత్ప్రేక్షాలంకారము.

తే. ఇలకు డిగి చుట్టిచుట్టి దుమ్మెత్తి యెగసి
పోయి తము ముంచుసుడిగాలిఁపుక్కిరముల
గడలినీ రభ్రికలభము ల్గ్రాసె ధరణి
నభ్రికరిశిక్షి దివి గాంచినట్టికరణి. 81

టీ. ఇలకుడిగి=భూమికిదిగి, చుట్టిచుట్టి=గిరగిరందిరిగి, దుమ్మెత్తి = ధూళినిగ్ర హించి, ఎగసి=మీఁది కెగిరిపోయి, తమున్ = తిమ్మను (అనఁగా మేఘములనను ట), ముంచు=కప్పుచున్న, సుడిగాలి = తిరుగుడువాయువును, పుక్కిరములన్ = తొండ పుకొనలచేత, ఆ...ల్-ఆభ్రి=మేఘములనియెడు, కలభముల్=ఏనుఁగులున్నలు, కడ లినీరు=సముద్రమునఁ బానముఁజేసియున్న నీటిని, ధరిణిన్=భూమియందు, గ్రాసెన్ = వెళ్ళఁబల్లెను, అభ్రికరి=విరాఁపెలమయొక్క, శిక్షిన్ = నేర్పుటను, దివిన్=ఆంతరి క్షమందు, కాంచినట్టికరిణిన్=పాంచెనో యన్నట్టుండలె నీరు వెళ్లగాఁ జెనని క్రిందికి నన్వయము.

తా. లోకమునం దేనుంగులు దొండంబుల కొనలచేత దుమ్మెత్తి పైకించల్లుట యును నీటింబీల్చి మరల వెళ్ళఁజిమ్ముటయును బ్రసిద్ధముగావున, మేఘము లనుసేనుం గు గున్నలు భూమియుంగులేచిన సుడిగాడ్పులను తుండంబులచేత సముద్రోదకమును పానముఁజేసి యైరావతముయొక్క సాహచర్యముచేత నంతరిక్షమం దభ్యాసముఁ జేసిన విద్యచేతనో యన్నట్టుంబలె మరల వెళ్ళఁజిమ్మెను. ఇది రూపకోత్థాపితమైన యుత్ప్రేక్షాలంకారము.

తే. కృతపయఃపాననవమేఘపృథుకములకు
రాలె నొయ్యన వడగండ్లపాలపండ్లు
మతి బలాకాద్విజాళినంప్రాప్తి గలిగెఁ
బెరుఁగఁ బెరుఁగంగ ధ్వనియు గంభీరమయ్యె. 82

టీ. కృ...కున్-కృత=చేయఁబడిన, పయఃఉదకములను క్షీరములయొక్క, 'పయఃపానీయ శుద్ధయోః' యనిరత్నమాల. పాన=త్రాగుటగలిగినట్టి, నవ=క్రొత్త లైన, మేఘ=మొయిళ్ళనియెడు, పృథుకములకున్=పసిబిడ్డలకు, 'పృథుకశ్చాబకశ్శిశుః' అని యమరము. ఒయ్యనన్ = మెల్ల మెల్ల గా, వడగండ్లపాలపండ్లు=వర్షోపలములను బాల్యదంతములు, రాలెన్=పడెను, మతి=వెనుకను, బలాకా = కొంగలనియెడు, ద్విజాళి=పలునెరుసయొక్క, సంప్రాప్తి=ప్రాప్తించుట, కలిగెన్ = సంభవించెను, పెరుఁగఁబెరుఁగంగన్=నానాఁటి వృద్ధిఁబొందఁగా, ధ్వనియు=శబ్దమును, గంభీరమయ్యెన్=మిగుల నతిశయించెను.

తా. స్తన్యపానముఁజేయు పసిబిడ్డలకు మెల్లమెల్లనఁ బాలపండ్లు రాలి, మరల పండ్లు మొలవఁగా నానాఁటి వృద్ధిఁబొంది స్వారమతిశయించుచున్నట్లుపానము గల నూతన జలధరములకు వడగండ్లను బాల్యదంతములు రాలి, పిమ్మటఁ గొంగలను దంత పఙ్క్తి గల్గి క్రమముగా వృద్ధిఁజెందఁగా గంభీరధ్వని యతిశయిల్లెననుట. రూపకాలంకారము.

మ. తనతోయం బినరశ్మి లెత్త నిల వాఁత్యారేణుమూర్తి న్మహో
ద్రునకుం జెప్పఁగ మ్రుచ్చు బట్ట దివమంటు న్వి ల్లుటింపం భయం
బునఁ దద్రశ్మిసహస్రము న్వెస డిగెం బో డాఁగి వే గ్రుమ్మరిం
పనం ధారలు దోఁచె మించు వెలిఁగింపన్మబ్బుల న్వెల్లిపై. 83

టీ. త...బు-తన=భూమియొక్క, తోయంబు = నీటని, (తోయమనుశబ్దము దేశ్యమగుటవలన ముఖ్యవస్తువును బోధించుచున్నదిగాన శ్రేష్ఠమైనపదార్థమనుట.) ఇన రశ్ములు=సూర్యకిరణములు, ఎత్తక=ఆపహరింపఁగా, ఇల=భూమి, వా...ర్తిక-

వాత్స్యా=సుడిగాలివలన నెగసినట్టి, రేణు=పరాగరూపమయిన, మూర్తి=శరీరము చేత, మహేంద్రునకున్=దేవేంద్రునకు, చెప్పఁగన్=ఎఱింగింపఁగా, అయిద్రుండు, క్రుచ్చుక్=దొంగను, పట్టన్=పట్టుటకై, దివమంచున్=అంతరిక్షమందు, విల్లు టింపక=ధనుస్సునుబూనఁగా, భయంబునన్ = భీతిచేత, తద్రశ్మి...మున్-తత్=ఆ సూర్యునియొక్క, రశ్మి=కిరణములయొక్క, సహస్రమున్=వేయును, వెసన్=వేగముచేత, డాఁగి=కొనరాకయుండి, వేన్=త్వరితముగా, వెల్లిపైన్=ప్రవాహము మీఁద, క్రుమ్మరింపన్=వర్షించుటకు, డిగెంబోలు=ఏఁగెను గాఁబోలు, అనన్=అనునట్లు, మించు=మెఱపు, వెలిఁగింపన్=కనుపించునట్లు వెలుఁగుచేయఁగా, మబ్బులన్=మేఘములయందు, ధారలు=నీటిధారలు, తోఁచెన్=కనఁబడెను.

తా. భూమి తనయుదకములను ముఖ్యనిస్తువులను సూర్యకిరణములు హరించి కొనిపోయినవని సుడిగాలిచే రేపఁబడిన పరాగరూపము దాల్చి యింద్రునితో మొఱవెట్ట నాయింద్రుఁ డంతరిక్షమం దాదొంగలను బట్టుటకై తనధనుస్సును గనుపఱుపఁగా నంగులకు భయమంది సహస్రకిరణములు నేకకాలమున వానిం గ్రుమ్మరింప నుద్యమించినవోయనునట్లు మేఘములనుండి వచ్చు నుదకధారలు మెఱపుల వెలుంగునఁ గాననచ్చుచుండెను.

చ. తొలితొలివచ్చుధారల కెదురొక్కని తచ్చటఁ దీఁగెచుట్టుగా
సలముచు ధాత్రి లేచి పొలుపారె మలీమసబాష్పవల్లు ల
త్తొలితొలి ధారకే వెఱచి తోనె ఘనౌఘము వానకాళ్ళకుం
బలరిపుఁ డాలయాభ్రములఁ భంగినె సంకెల లూన్చెనో యనన్.

టీ. తొలితొలివచ్చు = ముంచుముంచుగవచ్చుచున్న, ధారలకున్=నీటిధారలకు, ఎదురొక్కని=ఎదిరించి, తచ్చటన్=అధారాసమూహమును, తీఁగెచుట్టుగాన్=లతాపరివేష్టనమన్నట్లుగా, అలముచున్=చుట్టుకొనుచు, ధాత్రిన్ = భూమియందు, లేచి=ఉత్థితమై, ఘ...లు-మలీమస=నల్లనైన, బాష్ప-పాగలయొక్క, వల్లులు=తీఁగెలు, బలరిపుఁడు=ఇంద్రుఁడు, ఆత్తొలితొలిధారకే=ముంచుముంచుగురిసినయుదకధారకే, వెఱచి=మిగుల వర్షించునని జంకి, తోనె = వెంబడిసె, ఘ...కున్-ఘనౌఘము=మేఘసమూహమయొక్క, వానకాళ్లకున్=ధారలను పాదములకు, ఆ=ప్రసిద్ధమయిన, లయ=ప్రళయకాలమందలి, ఆభ్రములభంగినె=పుష్కలావర్తాది మేఘములవంబలె, సంకెలలు=నిగళబంధములు, ఊన్చెనోయనన్ = ఒనర్చెనోయన్నట్లు, పొలుపారెన్=ఒప్పుచుండెను. ని. 'సమితి ర్మండలీ పిండీ రించోళిఃపటలీ ఘటా, మలీమసంతు మలినం కచ్చరం మలదూషితం, బాష్పోనేత్రజలోష్మణోశ్చ, వల్లీతు వ్రతతి ర్లతా' అని యంతట నమరము.

తా. నేలమీఁదఁ జిక్కులు రాలఁగాఁ జేయుంచున్నవేఁడిమి పొగరూపమై పైకెగయుట ప్రసిద్ధముగావున ముంచు ముంచు నిర్మించు నుదకధారలచేతనైన గ్రీష్మతప్తభూమియొక్క పొగతీఁగ లెదుర్కొనుచుండ దేవేంద్రుండు తొలుదొల్తఁ గనుపడినయుదకధారలకు వెఱచి ముందు విశేషముగావర్షించునన్న శంకచేత మున్ను ప్రళయకాలమేఘములలైన పుష్కరావర్తాంబుదులు నిర్భంధించినవిధమున నీమబ్బులకును సంకెలలు దగిలించెనో యన్న ట్లొప్పుచుండెనుట.

చ. ఎడపక మున్ను మింటిపయి ♦ నేతెగులంబును లేక మూకతఁ
వెడలెడుచోఁ గఠోరఘన♦బృందము లడ్డముఁవడ్డ వానిమే
యిడియ జవోష్మఁ బాఱెడుర♦వీందులదట్టపుబండికండ్లచ
ప్పుడుగతి మోసె రేవగలు ♦ భూరిభయంకరగర్జ లత్తఱిన్. 85

టీ. ఎడపక=ఎడతెగక, మింటిపయిన్=ఆకాశమందు, మున్ను = నర్వాకాలమునకుఁ బూర్వమునందు, ఏతెగులంబును లేక=ఏప్రతిబంధమునులేక, మూకతఁ=చప్పుడులేనట్లు, వెడలెడుచోఁ=పోవువేళలందు, కఠోర...లు-కఠోరదట్టమైన,ఘన=మబ్బులయొక్క, బృందములు-గుంపులు, అడ్డమువడ్డఁ=నిరోధింపఁగా, వానిమేఘముల శరీరము, ఇడియఁ=చూర్ణమగునట్లు, (ఇడియ నన్నది ద్రావిడదేశీయము.) జవోష్మఁ=వేగముచేత వేఁడిమిచేత, పాఱెడుర...తి-పాఱెడుర = పరువిడుచున్న, రవిరథుల=సూర్యసంబంధులయొక్క, దట్టపు=సాంద్రమైన, బండికండ్ల=రథచక్రములయొక్క, చప్పుడుగతి=ధ్వనివలె, రేవగలు=ఆహోరాత్రములు, భూరి...లు-భూరి=అధికమగునట్లు, భయంకర=భీకరములైన, గర్జలు=ఉఱుములు, అత్తఱిన్=ఆసమయమందు, మోసెన్=శబ్దించెను.

తా. నిర్వాకాలమునకుఁ బూర్వమున నాకాశము వెడలెడుక యేలాటి ప్రతిబంధము లేమిఁజేసి నిశ్శబ్దముగఁ బోవునప్పుడు దట్టమైన మబ్బులచా శ్చిడ్డముగాఁగా వానికాయంబును చూర్ణంబు లగునట్లు వేగము చేతి వేఁడిమితోఁ బరువిడుచున్న దివాకర తీవ్రాకృతులయొక్క యరదముల చప్పుడులనుగీఁది నయ్యవసరంబున నహోరాత్రంబు లత్యంతభయంకరంబు లైన యుఱుము లుతీమెను.

చ. దినములవెంబడిం జడనిధి న్మును గ్రోలిననీరులోనఁ బే
రినలవణంపుఘట్టముల ♦ దృప్యదిరమ్మదరావము ల్దవు
ల్కొని పెటలించునార్భటు లలోఁకో యనఁగా సతటిద్భయంకర
స్తనితములఁ నృజించె నతి♦సాంద్రఘనాఘనగర్భగోళముల్. 86

టీ. దినముల వెంబడిఁ=దినాలవరుసను, జడనిధిఁ=సముద్రమందు, మున్నుగ్రోలిననీరులోనఁ=మున్నుదాగిన యుదకములోపల, పే...లఁ - పేరిన-ఘనీభవిం

చిన, లవణంపుఱుట్లములక్ =ఉప్పుబిళ్ళలను, కృ...ల్ - దృప్యత్ =అతిశయించినట్టి, ఇరుప్రద=మేఘజ్యోతియనెడు, దావముల్ =కార్చిచ్చులు, తవుల్కొ=ని=ఆంటుకొని, పె...తో ఆనఁగాక్ -పెటలించు=పెట్లునట్లుగఁ జేయునట్టి,ఆర్భటులొకో యనఁగాక్ =ప్రయత్న ములొయన్నట్టు,స...లక్ -సతటిద్భయంకర=మెఱుపులతోఁగూడిభయం కరములైన, స్తనితములక్ =ఉఱుములను,ఆతి...ల్ -అతిసాంద్ర=మిగులదట్టమైన,ఘ నాఘన=వానకొలపు మొయిళ్ళొయొక్క, గర్భగోళముల్ =ఉదరప్రదేశములు,స్పృ జించెక్ =కావించెను, 'వార్షికొద్భో ఘనాఘనఃయని యమరము.ఉత్ప్రేక్షాలంకారము.

తా. మేఘములు నానాఁటసముద్రమంనుఁ ద్రావిన నీరు లోపలఁ జేరి యుప్పు బిళ్ళలు కాఁగా వానిని మేఘాగ్నులు దహింప నందుఁ బుట్టిన పెటపెటధ్వనులో యున్నట్లు మించులచేత భయంకరములైయున్న యుఱుము లామేఘములయం దొప్పు చుండె నని భావము.

మ. ఇనరశ్మ్ల్ లృష వార్ధిఁ జేరి జల మొఁక్కింతాన నాత్మోష్మఁ జు
య్యని వెంటం బొగముంచికోఁ నెగసి వాఁతాధూతతత్సంధులం
గన నొచుం గళదశ్రులై వడకురేఁఖం దిక్తటప్రోత్థిత
స్తనయిత్నుచ్చటఁ జంచల ల్మెఱసె నాఁసారంబు దోరంబుగక్.

టీ. ఇనరశ్మ్ల్ =సూర్యకిరణములు, తృష్ -దప్పిచేత, వార్ధిక్ చేరి=సము ద్రమునుబొంది, జలముఒక్కింత ఆనక్ -ఉదకమును గొంత పానముచేయఁగా, ఆ తోష్మక్ =స్వకీయమైన యుబ్బచేత,చుయ్యని=చుయ్యుమని ధ్వనిపెట్టి, వెంటక్ = వెంబడిగా, పొగముంచికోక్ =ధూమముగప్పుకొనఁగా, ఎగసి=ఆంతరిక్షమునకెగసి, వా...లక్ -వాత=గాలిచేతను, ఆధూత=కదలింపఁబడిన, తత్సంధుల్క = ఆమబ్బు లొయొక్క సంధులయందు, కననొచుక్ =ఆగపడుచు,గ...లుచు-గళత్ =జాఱుచున్నట్టి, ఆశ్రులై=కన్నీళ్ళుగలవై (వడదగిలినపుడు కన్నుల నీరుగాఁబాట ప్రసిద్ధము.),వడకురేఖక్ =కంపించుచందమున, ది...టక్ -దిక్తట=దిగంతములయందు, ప్రోత్థిత = పుట్టినట్టి, స్తనయిత్నుచ్చటక్ =మొయిళ్ళగమిఱుందు, ఆసారంబు=ముసురువాన, తో రంబుగక్ =అతిశయింపఁగా, చంచల్ =మెఱుపులు, మెఱసెక్ = వెలిఁగెను. ని. 'స్తనయిత్నుర్వ్యలావాకఃు, ధారాసంపాత ఆసారఃు చఞ్చలాచపలాపిచ' యని యంతట నమరము.

తా. సూర్యుని కిరణరూపంబు లగుమేఘములు సముద్రోదకమును బీల్చుతఱి దమయొక్క యూష్మముచేతఁ జుయ్యుమని శబ్దించుచుండ, వెంటనే పొగచుట్టికొ న్నందువఁ బైకెగసి వాయువుచేతఁ గదలింపఁబడినందువలనఁ, దమయందు గానవచ్చు చుఁ గాఱుమన్నళ్ళనీరు గలవై కంపించుచందంబుననున్న మెఱుపులు దిగంతముల

యందు జనించిన మేఘములయందు జడివాన గురియుచుండఁగాఁ బ్రకాశించెనని భావము.

మ. ఇలకుం గల్గినజీవనంబుల నిజాఁనిష్ఠోగ్రమూ ర్తండమం
డల మానం దనవైరివైరి నఖుఁ డోఁటం దడ్గివిం బీల్చి యు
య్యిల కొక్కుమ్మడిఁ గ్రుమ్మరింపఁ దగుఁ దాఁ నెంతైన నంతైనమం
డలముఁ రాహుపొసంగఁదాల్చుగతి మింటం బర్వె నీలాభ్రముల్.

టీ. ఇలకుక్=భూమికి, క...లక్-కల్గిన=ఉన్నటువంటి, జీవనంబులక్=ఉదకములను, ని...ము-నిజ=రాహువునకు, అనిష్ట=శత్రువైన, ఉగ్ర=తీక్ష్ణమైన, మా ర్తండమండలము=సూర్యుని బింబము, అనక్=పానము నేయఁగా, త...రి-తన=తనయొక్క, వైరివైరి=పగవాని పగవాఁడు, నఖుఁడోటక్=మిత్త్రుఁడగుట చేతను, (అనఁగా లోకమంతఁ దన శత్రుశత్రువు దనకు మిత్త్రుఁడౌట ప్రసిద్ధముగాన భూమియందున్న జలముల నపహరించిన సూర్యునకు శత్రువైన రాహువునకును భూమికిని మైత్రి యనుట.) తద్రవిక్=ఆసూర్యుని, పీల్చి=ఊటుకొని, (ముందు సూర్యుఁడు హరించిన యుదకములను మరల నాకర్షించి యనుట.) ఆయిల్లకుక్=ఆభూమికి, ఒక్కుమ్మడిక్=ఒకపర్యాయమే, క్రుమ్మరింపక్=కురియుటకు, తాక్=ఆరాహువు, ఎంతైనక్=ఎంతటి యాకృతిగలవాఁడైనను, తగుక్=సమర్థుఁడగునో, అంతైనమండలముక్=అంతఁగా బెరుఁగుచున్న బింబమును, రాహు=సైంహికేయుఁడు, పొసంగక్=సరిపడునట్లు, తాల్చుగతిక్=ధారణ మొనరించెనో యన్నట్లు, నీలాభ్రముల్=నల్లమబ్బులు, మింటక్=ఆకాశమంతు, పర్వెక్=వ్యాపించెను.

తా. ఆకాశమంతటి వ్యాపించియున్న నల్లమబ్బులను జూడఁగా భూమి తనజీవనంబులను సూర్యుండు పానముఁజేసి హరింపఁగా దాని మరల గ్రహింపుశ్రవలయు నన్న యభిప్రాయముతో సూర్యునకు విరోధియైన రాహువుతోఁ బెప్పనతఁడు భూమికి మిత్త్రుఁడౌటంజేసి యాసూర్యకిరణములయందున్న యుదకములను గ్రహించి వర్షించుట కుద్యమించిన రాహుమండలమో యన్నట్లుండెను.

తే. పుట్ట వెడలి నభోభి త్తిఁ బట్టుశక్రి
కార్ముకపుఁబెద్ద పలువన్నెఁ గట్లజెట్టి
దైన నడచెడు కాళ్ళగుంపనఁగ గాలి
కొండ్రొక్కని దిగంతముల వానఁకాళ్లు నడచె. 89

టీ. పుట్టవెడలి=వల్మీకమునుండి బయలుదేటి, శ్లో. 'వల్మీకాగ్నిత్పభవతి ధనుః ఖండి మాఖండలస్య' యని కాళిదాస ప్రయోగము. నభోభిత్తిక్=ఆకాశమని

యెడుగోడను, ప...ది.పట్టు=ఆవలంబించునట్టి, శక్రకార్ముక=ఇంద్రధనుస్సనియెడు, పెద్ద=గొప్పదైన, పలువన్నె=నానావర్ణములగల, కట్లపెట్టిది = కట్లుగలశతపది సంబంధి, ఐన, న...పు-నడచెడు=చనుచున్నట్టి, కాళ్ళగుంపు అనఁగఁ=పాదముల చాళ్లనునట్లు, గాలిక=వాయువుచేత, కారొక్కని=నల్లనిదై, వానకాళ్లు=వర్షధారలు, దిగంతములక=దిక్తటములయందు, నడచెక=ప్రవర్తించెను.

తా. వల్మీకమునుండి వెడలి యాకాశమునుగోడ నాశ్రయించి నడచుచున్న యింద్రధను స్సనియెడు బహువిధముల వన్నెలుగల కట్లు గలిగియున్న పెట్టికాళ్ళ యనునట్లు నలుగడలయందును వర్షధారలు కానఁబడెను.

చ. ఒకచినుకు నసస్య యగు ♦ నుర్వికి డిగ్గఁగ నీవు మూఁగి చా
తకము లటంచు లోఁ గనలి ♦ దట్టముగా నలమేఘుఁ డాడుచుం
డక చన నూఁదఁగాఁ దొరఁగు ♦ నాళపుటుండలు వోలె రాలెఁ ద
క్కకపడు వర్షధారల ముఖస్థము లై కరకానికాయముల్. 90

టీ. ఒకచినుకుక=ఒక్కబిందువును, నసస్య = పయిరుతోఁగూడినది, అసఁ ఉర్వికిన=ఐనభూమికి, చాతకములు=స్తోకకపక్షులు, మూఁగి = చుట్టుకొని,డిగ్గఁగ నీవు=జాఱనీయవు (తామే వర్షబిందువుల నన్నిటిని పానము చేయుదుమను) అటంచుక= ఈలాగనుచును, అల=ప్రసిద్ధుఁడైన, మేఘుఁడు=జలధరుఁడు, లోక = లోపలను, కనలి=కోపించి, దట్టముగాన=నిబిడముగాను, ఆడుచుఁడక=సంచరింపక, చనక= పోవునట్లు,ఊఁదఁదఁగాక=వెళ్ళనూఁదఁగా,తొరఁగు=పడుచున్న, నాళపుటుండలువో లెక=క్రోవియందలియుండలనలెను, (లోకమునఁ బిట్టలు పట్టువారు నోటిలో నుండలు వేసికొని గొట్టముతో వానిఁ బిట్టలపైఁ బడునట్లూఁదుట ప్రసిద్ధముగానఁ బ్రయోగించినాఁడు.) కిరకానికాయముల్=ఏడగండ్లరాసులును, తక్కక=ఎడతెగక, పడు =పతనమగుచున్న, వర్షధారల=వానకాళ్ళయొక్క, ముఖస్థము లై=అగ్రములయందు న్నవై, రాలెన=పడెను. శ్లో. 'సర్వంసహాపతితమంబు నచాతకోనా'మని యున్న ప్రకారము భూసంస్పృష్టజలము చాతకములకు రోగహేతువుగాన నంతరాళమునసే గ్రహించుట ప్రసిద్ధము.

తా. చాతకపక్షులలాగ బిందువైనను భూమియందుఁ బడనీక పానముఁజేసి గుంపై యూరుచుండఁ జూచి మేఘుఁడు డాత్మలోఁ గోపించి యీచాతకపక్షులు గొట్టు బట్టకై పిట్టలం బట్టువాఁడు నోటనించిన యుండలను గొట్టముద్వారా వెళ్లిగొట్టసంధి బున నెడతెగకుండ వర్షధారాముఖంబున వర్షింపఁగ ఏడగండ్లు రాలె నని భావము.

సీ. ఎలగోలుజల్లు ము ♦ న్నెళ్ళపెళ్ళి నేటవా
ల్పడిగాలి నట్టిండ్లఁ ♦ దడిపి చనఁగ

నట్టెతోఁ వడగండ్లఁ ♦ గట్టావులు దుమార,
మావులు రేచి రెం♦డవదియుఁ జన
మఱి మూఁడనది నిల్చి ♦ మెఱసి బిట్టుఱమి శీ,
కరవారిసృష్టిఁ జే♦కటిగ నలమ
నుయ్యెలచేరుల ♦ యోజఁ బైపైఁ వెండి,
జల్లుపైఁ జల్లు పై ♦ లల్లుకొనఁగ
తే. భూభిదాపాది దుర్భరాం♦భోధరంపు
వడి మరుష్ణుంఖుఁ దెరలక ♦ కడవ వంచి
నట్లు హోరని ధారౌఘ ♦ మైక్య మొంది
విన్ను మన్నును నొకటిగా ♦ వృష్టి బలసె. 91

టీ. ఎలగోలుజల్లు=మొదటనచ్చినవానజల్లు, ముఁ = ప్రథమమందు, పెళ్ళెపెళ్ళఁ=పెళపెళధ్వనితో, ఏటనాల్పడి=సంపుగా వాలి, గాలిన్=వాయువుచేతను, నట్టెండ్లన్=గ్రీష్మభూములను, తడిపి=నాన్చి, చనఁగన్=పోఁగా, ఆట్టె=అప్రకారమే, తోన్=వెంబడిగానే, వడగండ్లఁ=వర్షోపలములయొక్క, కట్టావులు = అవిసులు, దుమారము=పరాగమును, మావులు=ఊబ్బలను, రేచి=ఎసరఁజేసి, రెండవదియున్=రెండవసైనవాన జల్లును, చనఁగన్=పోఁగా, మఱి=పిమ్మట, మూఁడనది=తృతీయమైనవానజల్లు, నిల్చి=నిలువబడి, మెఱసి=మించులను వెలిఁగించి, బిట్టుఱమి=మిగుల గర్జించి, శీకర=తుంపరలతోఁగూడిన, వారిన్=ఉదకముచేత, సృష్టిన్=ప్రపంచమును, చీఁకటిగ నలమన్=అంధకారమగునట్లు చుట్టుకొనఁగా, ఉయ్యలచేరులయోజన్=డోలయొక్క గొలుసులవలెను, పైపైన్=మీఁదమీఁదను, (వెంటవెంట ననుట.) వెండి=మతియును, జల్లుపైఁ=వర్షముమీఁదను, జల్లు=వర్షము, పెల్లు=అతిశయముగ, అల్లుకొనఁగాఁ=క్రమ్ముకోఁగా, భూ...న్=భూభిదాపాది=భూ=భూమియొక్క, భిదా=భేదమును, ఆపాది=ప్రశ్నపాదించుచున్న, నిర్భర=భరింపశక్యముగాని, అంభోధరంపు=ఉదకాతిశయముయొక్క, వడిన్=వేగముచేతను, మరుష్ణుంఖుఁ=జంఝామారుతముచేతను, 'ఝంఝావాతస్సస్యసృష్టికృ' యని యమరము. తెరలక=తెమలక, కడవ నించినట్లు=బానకుమ్మరించినవై ధరని, హోరని=హోరుమనుధ్వనితోఁగూడి, ధారౌఘము=ధారాసమూహము, ఐక్యమొందఁ=ఏకీభవించి, విన్నుమన్నునొకటిగా=ఆకాశభూములు రెండునొక్కటియైనట్లు, వృష్టి=వర్షము, బలసెన్=సమృద్ధిఁబొందెను.

తా. ఆఱుము ఝంఝామారుతశ్రమము లేకయుండునట్లు హోరుమనుధ్వనితో నెడతెగక వర్షము గురియుచుండెనని.

మ. అలపర్జన్యుఁడు కేకిపాత్రములగుం ♦ పాడించుచో మేఘమం
డలపుల్ మద్దెల గ్రుంగ లేవను మరుత్సార్ధంగికుం డర్థి నె
త్త లలి న్నేలకు వ్రాలుచు న్నెగయుచుం ♦ దారాడునత్తెల్లజ
ల్లులుఁ గెంగుచ్చులు నయ్యె ధారలును దళ్లోలేంద్రగోపంబులుల్.

టీ. అలపర్జన్యుఁడు=అయింద్రుఁడు, కే...పు-కేకి=మయూరములనియెడు, పాత్రములన్=నటులయొక్క, గుంపు=సమూహమును, పాడించుచోన్=నాట్యమాడించుతఱి, మరుత్సార్ధంగికుండు=వాయువనెడు మద్దెలకాఁడు, లలిన్=విలాసముగా, ఆర్థిన్=ప్రియముతో, మేఘమండలపుల్ మద్దెల=మబ్బులగుంపను మృదంగము, క్రుంగన్=వంగఁగా, లేవను=ఊర్ధ్వముకాఁగా, ఎత్తన్=పైకెత్తఁగా, ధారలును=ఉదకధారలును, నేలకున్=భూమికి, వ్రాలుచున్=వంగుచును, ఎగయుచున్=మీఁదికి నెగయుచును, తా...లుల్-తారాడు=జీరాడుచున్న, ఆత్తెల్లజల్లులున్=అధవళమయిన జాలరులును, తల్లోలేంద్రగోపంబులున్-తత్=ఆ వర్షధారలయంచు, లోల=చలించుచున్న, 'చలల్లోలంచలాచల'మని యమరము. ఇంద్రగోపంబులున్=ఆర్ద్రీపురుగులును, కెంగుచ్చులన్=ఎఱ్ఱనికుచ్చులును, అయ్యెన్=ఆయెను. రూపకాలంకారము.

తా. ఆ ట్లమోఘముగా వర్షించుసమయంబున నాప్రసిద్ధుండగుపర్జన్యుఁడు మయూరము లనునటుల నాడించునవసరంబున మేఘములు మృదంగములుగా, వాయువు మద్దెల వాయించువాఁడుగా, జలధారలు జాలరులుగా, వానియందు జలించుచున్న యార్ద్రీపురుగులు గెంగుచ్చులునుగాఁ గన్పట్టెనని భావము

ఉ. ఓహరిసాహరిం బ్రథమ ♦ మొలెక్కడుధారల గాడ్పు లేతవా
ల్గా హతి నీడ్చి వీఁగుప్రజలం గలఁప నొగ్గు లొందె నంబుభృ
ద్వాహచలద్రథత్వము మొఁద లెక్కుఁగ ధ్వజ మెక్క నోటగా
నాహ్వదనం జెలంగుజన ♦ మాంతము నూళ్ళకుఁ బోవ రామియ్యెన్.

టీ. ఓహరిసాహరిన్ = తఁడోపతండముగాను, ప్రథమము = ముందఱగా, ఒలెక్కడుధారల=కురియుచున్న నీటిధారలను, గాడ్పులు=వాయువులు, హతిన్=తమయొక్క కొట్టుచేత, ఏటవాల్గాన్=చేటచేయ్పగా, ఈడ్చి=ఆకర్షించి, వీగుప్రజలన్=మఱుగులయందుఁ దాఁగినజనులను, కలఁపన్=తడిపివ్యాకులపెట్టఁగా, మొగులు=మేఘము, ఆం...ము-ఆంబుభృద్వాహ=దేవేంద్రునకు, 'ఊరా పాణ్మేఘవాహనుఁ' యనియమరము. చలద్రథత్వము-చలత్=కదలుచున్న, రథత్వము = స్యందనభావమును, ఒందెన్ = పొందెను, ఈజనమింతకుముందేల వెళ్లక నిశ్చయముండెననుశంకను వారించుమన్నాఁడు.—మొదల్=తొలుత, మెఱుఁగన్=ధ్వజము=మించనియెడు టెక్కెము, ఎక్కనోటగాన్=ఆరోహణముచేయఁగా, ఆహ్వదనన్=ఆధ్వజారోహణ

సమయమంను, చెలంగుజనము=ఉన్నప్రజలు, ఆంతము=కడవఱకును, 'ఆజీవపదర్థేభి వ్యాప్తా సీమార్థేధాతుయోగజే' యని యమరము. ఊళ్లకుక్=గ్రామములకు, పోవరా మియుక్ = వెళ్ళుటకు యుక్తముకానంచున, (వానవెలియువఱకనుట.) రథత్వము నొందెనని పూర్వముతో నన్వయము.

తా. ముందుగఁ దండోపతండంబులుగాఁ గురియుచున్న వర్షధారలను గాడ్పులు విసరుచున్న వేగముచేతఁ జీటచేర్పుగా లాగి,మఱుఁగునదాఁగినట్టి ప్రజలను గ్లేశపెట్టఁగా, మేఘము లింద్రునకు జలప్రభమగుటను బొందెననియు; లోకము నం దుత్సవాగులలో ధ్వజారోహణకాలమందున్న జనులు ధ్వజారోహణమువఱకు నచ్చటనే యుండుట ప్రసిద్ధముగాన, మించనియెడు ధ్వజము నెత్తగానే యచ్చటను న్న జనులు తుదవఱకు నుండిరో యన్నట్లు కదలుటకు యత్నములేక యావర్షమునంచుఁ దడిసిరనియును భావము. మేఘము లింద్రునికి రథముగాను, వర్షధారలు తేఱుమోకులు గాను, మఱుఁగున వంగినప్రజలు రథమిడ్చువారుగా ననుత్ప్రేక్షింపఁబడెను.

తే. మిగుల నామని బచ్చచాం పేయకముల
నమ్మి కడపళ్ళఁ దము వైచి నాఁడు మగుడ
నాసపడువారి నవ్వినట్లల్ల విచ్చెఁ
గలయ మూతులు కేతకీగహానతతులు. 94

టీ. మిగులక్=మిక్కిలియును, ఆమనిక్=వసంతఋతువునంచు, పచ్చచాం పేయకములక్ - పచ్చ=పసుపనెన్నగల, చాంపేయకములక్=సంపెగలను, 'భండీ రోప్యథచాంపేయ శ్చంపకోహేమపుష్పకః' యని యమరము. నమ్మి=నిశ్చయమని విశ్వ సించి, కడపళ్లక్=కడపటను, (కంచెలోననుట.) తము=కేతకులను, వైచి = పడ వయిచి, నాఁడు=వర్షర్తువునంచు, మగుడన్=తిరిగియును, ఆసపడువారిక్=ఆశించెడు వారిని, నవ్వినట్లు=ఆపహసించినట్లు, అల్లక్=మెల్లగా, కేతకీగహానతతులు=మొగలి తోటవరుసలు, కలయక్ = అంతటను, మూతులు = ముఖములు, విచ్చెక్ = వికసించెను.

తా. ఆ వర్షర్తువు దంతట వికసించియున్న మొగిలిపుష్పములనుజూడఁగా వసంత ఋతువునందఁ బ్రబలియున్న సంపంగిపుష్పములను నమ్మి తమ్ముఁ గడపట వేసి యిపు డాసంపంగులు లేకపోవుటచేత మరల నపేక్షించుచున్న జనులను జూచి నవ్వినట్లుండె ననియు నాపత్తనమునందుఁ దోటలచుట్టును మొగిలిపూవు లుండుట ప్రసిద్ధముగాన, గడపట వేసినట్లు వర్ణించె ననియును భావము.

చ. అనయము నందనంబు దివియందున యుండఁ బ్రసూనవాసనల్
గని పఱతెంచిపోవు నలకారుమెఱుంగులె పోవ రాక చి

క్కెనో వనగంధలుబ్ధభుజఁగీపరివేష్టన నామొగిళ్ళిపిం
డునఁ జెలఁగెం బసిండితగఁటుం దెగడుం బువు రేకు మొత్తముల్.

టీ. ఆనయము=ఎల్లప్పుడును, నందనంబు=ఇంద్రోద్యానవనము, దివియంచున = ఆకసమునందె, ఉండన్=ఉండఁగా, ప్రసూనవాసనల్=నందనోద్యాన కుసుమా మోదములను, కని=పొంది, పఱి తెంచిపోవు=వర్షించుటకు భూమికిదిగివచ్చిన మేఘ ములతోడను వచ్చి మరలిపోవుమన్నట్టి, అల=ప్రసిద్ధమైన, కొరు మెఱుఁగులె=తొలకరి మెఱుపులై, నవ=క్రొత్తదైన, గంధ=పరిమళమునందు, 'గంధేగంధకి ఆమోదే దేశే సంబంధగర్వయోగ' యని విశ్వము. లుబ్ధ=లోభపడుచున్న, భుజగీ= ఆడు నాగుఁబా ములయొక్క, పరిష్వంగ=చుట్టుకొనుటచేతను, పోవరాకచిక్కెనో = చనఁజాలక పట్టుపడెనో, నా=ఆనునట్లు, మొగిళ్ళిపిండునన్=మొగిలిసనమందు, పసిండితగటుల్= బంగారువన్నెను, తెగడుల్=తిరస్కరించుచున్న, పువు రేకు మొత్తముల్ = పువ్వుల రేకులసమూహములు, చెలఁగెన్ = ప్రకాశించెను. హేతూత్ప్రేక్ష సస్తూత్ప్రేక్ష.

తా. ఆ దేశమునందుఁ గంచెలసరసలనుండెడు మొగిళ్ళియందుఁ బొక్కపుబం గారువన్నెగలపువ్వుల రేకులఁజూడఁగా గగనంబునఁ నె యనునరతమునుండునందనోద్యా నవనప్రసూన పరిమళంబుల గ్రహించి తమకొధారంబులగు మొయిళ్ళెంట నర్షించుట కై భూమికినరుగుచెంచి మనల పోవుచున్న మెఱుపు లానవగంధమునం బాసక్తముల యిన శ్రీసర్వములచేతఁ బట్టఁబడి కదలఁటకు శక్తిలేక నిలువఁబడియున్నవో యన్నట్లుండె నని భావము.

చ. బలుసెగ నించువిల్లడుగుఁ బట్టినదే యిపు డాకుబూదిగెం
పులఁ ద్రిరుచిత్వ మూది మరుఁముష్టి బిగిం దివిఁ గ్రాయు మూ క్షికం
బుల జడి దీన నందఱికుఁ బో యిది యింద్రునిదేని పుట్ట రా
గెలనమొ నాఁగ బో ల్విలుజఁగిం గరకాస్రుతి నోప్పె మేఘముల్.

టీ. బలుసెగ=మిక్కుటమగువెట్టచేతను, (గ్రీష్మకాలమందనుట.) ఇంచు విల్లు=చెఱకువిల్లు, ఆడుగుబట్టిన=భూమినిఁబడవేసిన దే, (అనఁగా మొలుపువేసినచెఱ కేయనుట.) ఇపుడు = ఈవర్షాకాలమందు, ఆకుబూదిగెంపులక-ఆకు = పచ్చనియా కులచేతఁ బసరుపర్ణము, బూది=నడుమునుండు తెలుపు, కెంపుల్=చెఱకునకుండెడియె ఱుపును, వీనిచేత, త్రిరుచిత్వమును=హరిత శ్వేత రక్తము లనియెడు త్రివిధకాంతులుగలి గి యుండుటను, ఊఁది=పొంది, మరుముష్టిబిగి=మన్మథుఁనిపిడికిటిబిగిచేతను, దివిక్ = ఆకసమునందు, మూ క్షికంబులజడి=మృత్యుపువర్షము, దీనిక్ = ఈ ధనుస్సును, క్రాయుక్=వెళ్లగ్రాయును, అందఱికుక్ పో=ఎల్లవారికిని పోవునుజుమీ, ఇది = ఈ ధనుస్సు, ఇంద్రునిదేని=ఇంద్రునిదైన పక్షమున, పుట్టరా గెలనమొ=పుట్టలోనుండి

యేలవచ్చెను, నాఁగక=అనునట్లుగా, పోలు=చూడఁదగిన, విలుజిగిక=ఇంద్రధనుస్సు కాంతిచేత, కరకాఁర్చుతిక=ఎడగండ్లవానచేత, మేఘముల్=మొయిళ్లు, ఒప్పెక=చెన్నొందెను.

తా. గ్రీష్మకాలమందు వెట్టచేత నిత్తుధనుస్సు నేలం బడియుండి యిప్పు డాకు బూది కెంపు లనియెడు మూఁడువర్ణములు గలిగినదై మరునిమృష్టివిగిచే వెలుపలికి మూర్తికముల నిర్మించుచున్నదిసుమా ' అట్లుగాక ఇంద్రునిదైన నీధనుస్సు పుట్టనుండి రావలసిననిమిత్త మేమని తోఁపింపఁజేయుచున్న యింద్రధనుష్కాంతితోఁగూడిన ఎడగండ్లచేత మేఘము లొప్పుచుండెనని భావము. శుద్ధాపహ్నవానుప్రాణితోత్ప్రేక్షాలంకారము.

చ. అతిజల మబ్ధిఁ గ్రోలె నితఁ డంతయు రా నతివృష్టిదోషమా
మితి నిపు డబ్దతం బరిణమించినతోయమె చాలుఁ బంట క
న్మతి నలధాత గట్ట గగనంబున వర్తులత న్సమంతతో
వృత మగు సేతుమండలము శ్రీపరివేషము సుట్టె భానునిక. 97

టీ. ఇతఁడు=ఈ సూర్యుఁడు, అబ్ధిక=సముద్రమందు, అతిజలము=మిక్కిలి నీటిని, క్రోలెక=పానముచేసెను. అంతయుక = పానముచేసిన యుదకమంతయును, రాక = వచ్చినపక్షమున, అతివృష్టిదోషమూక = అతివృష్టిరూపమగు నీతిబాధయగును, మితిక = తగుమాత్రముచేతను, ఇపుడు = ఈ సమయమందు, అబ్దతక= మేఘత్వముచేత, పరి...మె - పరిణమించిన=పరిణమించిన, తోయమె=ఉదకమే, పంటకుక=సస్యములు ఫలించుటకు, చాలుక=పూర్ణమగును, అన్మతిక=అనునట్టితలంపు చేత, అలధాత=ఆ బ్రహ్మ, కట్టక=కట్టగట్టఁగా, గగనంబునక=ఆకాశమందు, వర్తులతక=వలయాకృతిచేతను, స...ము అగు - సమంతతక=అంతటను, వృతమగుక=చుట్టికొనియున్న, సేతుమండలము=మండలాకారము కట్టయొక్క, శ్రీక=కాంతిచేత, పరివేషము=వరదగుడి, భానునిక=సూర్యుని, చుట్టెక=చుట్టుకొనెను.

తా. సూర్యునిఁ జుట్టికొనియున్న పరివేషమునుఁజూడఁగా నీ భానుం డధ్వయందతిశయముగ నుదకపానము మొనరించియున్నవాఁడు గాన నితనికిరణము లీవల నావలవచ్చేనేనియతివృష్టిదోషము ఘటించును. మేఘరూపమునపహించి యిపుడు మిక్కుగ వర్షించినయుదకము సస్యములకుఁ జాలియున్నయది యని ధాత తనమనంబున నాలోచించి యానూర్యునికిరణములకుఁ గమనంబులేక యుండుటకై పరివేషమునుమిషచేత నాసహస్రాంశుని బంధించెనో యన్నట్లుండెను.

తే. గగనరంగస్థలంబున మిగులఁ బ్రౌఢి
మమునఁ గాళిక నిల్చి కోలము నటింపఁ

బొరి మొగంబున రాలు నిప్పుక లనంగ
గుంపులై రాలె మహి నింద్రగోపతతులు 98

టీ. గ...నక్ - గగన = ఆకాశమనియెడు, రంగస్థలంబునక్ = నాట్యభూమి యందు, మిగులక్ = మిక్కిలి, ప్రౌఢిమమునక్ = దిట్టతనముచేత, కాళిక = మబ్బులసుంపనెడి కాళికాశక్తి, 'మేఘజాలేపి కాళికా' యని యమరము. నిల్చి = నిలువంబడి, తోలుమనటింపక్ = నాట్యమొనరింపఁగా, పొరిక్ = ఆధిక్యముగా, మొగంబునరాలు = ముఖమునుండి పడుచున్న, నిప్పుకలనంగక్ = అగ్నికణములో యన్నట్లు, ఇంద్రగోపతతులు = ఆర్ద్రిపురువులు, గుంపులై - మొత్తములై, మహిక్ = భూమియందు, రాలెక్ = పడెను. రూపకానుప్రాణితోత్ప్రేక్షాలంకారము.

క. ద్యుమణికరాళి మొగుళ్లై
యమవస శశి గలయఁ గూర్చి హాద నౌటయు న
య్యమృతపుబిందులె క్రమ్మఱ
నుమిసెడు ననఁ గలయఁ గరక లుడుగక రాలెన్. 99

టీ. ద్యు...ళి-ద్యుమణి = సూర్యునియొక్క, 'ద్యుమణి స్తరణిర్మిత్రః' యని యమరము. కరాళి = కిరణపఙ్క్తి, మొగుళ్లై = మేఘములై, అమవస్ = దర్శయందు, శశి = చంద్రమా, కలయక్ = తమతోఁ గలియుటనెలన, కూర్చి = అమృతబిందువులనుగూడఁ బెట్టికొని, (చంద్రుం డమృతకిరణుండగుటచేత ననుట. అమావాస్యనాఁడు చంద్ర సూర్య లేకస్థానగతులౌట ప్రసిద్ధము.) 'దర్శసూన్వ్యోర్యుసంగమః' యని యమరము. హాదనౌటయున్ = వేళరాఁగానే, ఆయ్యమృతబిందులె = ఆయ్యమృతకణములనే, క్రమ్మఱక్ = మగుడను, ఉమిసెడునన్ = వెల్లఁగ్రక్కుచున్నవో యన్నట్లు, కలయక్ = ఆంతటను, కరకలు = ఎడగండ్లు, ఉడుగక = ఎడతెగక, రాలెక్ = పతనమాయెను.

తా. ఆవిచ్చిన్నముగా నర్షముతోఁగూడ రాలుచున్న రుచ్యంబులగు నడగండ్లను జూడఁగా సూర్యకిరణములు మేసములై యమావాస్యయందుఁ జంద్రునితోఁగూడి గ్రహించికొని కూడఁబెట్టియున్న యమృతబిందువులను సమయము తటస్థింపఁగా మరల వెల్లఁగ్రక్కుచున్నవో యన్నట్లుండెను.

చ. స్ఫురణ మొగుళ్ళపై మొదలఁ బొల్చి జలస్రుతి నాఁడునాఁటికిం
గరఁగుచుఁ బుట్టుచుండుమణికార్ముకరశ్మి యెల్ల వెల్లిఁ గె
న్నురుగులు గట్టినట్లులు గనుంగొన నయ్యె సురేంద్రగోపముల్
గరఁగినవింటియప్పసరుకై వడిఁ దెట్టెలు పెట్టుపచ్చికన్. 100

టీ. స్ఫురణన్ = ప్రకాశముచేత, మొగుళ్ళపైన్ = మేఘములమీఁద, మొదలన్ = ప్రథమమందు, పొల్చి = ఒప్పి, జ...తిన్ - జల = ఉదకముయొక్క, స్రుతిన్ = స్రవణముచేతను, నాఁడునాటికిన్ = దినదినమునకు, కరఁగుచున్ = కరఁగిపోవుచు, పుట్టుచున్ = ఉత్పత్తియగుచు, ఉం...మ ఎల్లన్ - ఉండు = ఉన్నటువంటి, మణికార్ముక = ఇంద్రధనుస్సుయొక్క, ర క్తిమ ఎల్లన్ = అరుణ్యమంతయును, వెల్లిన్ = వఱదయందు, కెన్నురుగులుగట్టినట్టులు = రక్తవర్ణముగల ఫేనములయినట్లు, కనుగొనన్యోన్ = చూడసాంపై యుండెను, కరఁగిన = ద్రవించి స్రవించిన, వింటియప్పసరుకై ఎడిన్ = ఆమణిధనుస్సుయొక్క- యాకుపచ్చవర్ణమువలె, తె...కన్ - తేట్లలు పెట్టు = గుంపులైయున్న, పచ్చికన్ = పచ్చికపట్లయందు, సురేంద్రగోపములు = ఆర్ద్రపురుగులు, కనుఁగొనన్ ఒప్పెన్ - అని క్రిందికి నన్వయము.

తా. ఇంద్రధనుస్సుకరఁగఁగా సైనర క్తిమము గెన్నురువునలె ఆర్ద్రపురుగులును, కరఁగినపసరునలె పచ్చికలును కానవచ్చునని భావము. ఉత్ప్రేక్షాలంకారము.

చ. పెళపెళ మబ్బు బిట్టుఱుమ ♦ భీతి విదూరశిలాంకుర *చ్ఛటో
త్పులకినియై ప్రియు న్నిదుర ♦ వోవుహరి స్వడిఁ గౌఁగలింపఁగాఁ
దలరి ధరిత్రి సాఁచుగఱుఁ ♦ దాల్చినకే లనఁ గంకణంపుమ్రోఁ
తలఁ బులు దేల వండు పయిఁ ♦ దాల్చి నదు ల్వడిఁ జొచ్చెవారిధిన్.

టీ. మబ్బు = మేఘము, పెళపెళన్ = పెళపెళమను, బిట్టుఱుమన్ = విశేషముగా గర్జింపఁగా, భీతిన్ = భయముచేతను, వి...నిల - విదూరశిలా = వైదూర్యములయొక్క, అంకుర = మొలకలయొక్క, ఛటా = సమూహముచేతను, (ఫల యనుపాఠమున వ్యాజముచేతనని యర్థము.) ఉత్ = ఉద్గతమైన, పులకినియై = రోమాంచముగలదై, మేఘములుఱుమఁగా వైదూర్యాంకురములు పుట్టుట ప్రసిద్ధము శ్లో. 'విదూరభూమిర్న వమేఘశబ్దా దద్భిన్నయా రత్నశలాకయేవ' అని కాళిదాసమహాకవిప్రయోగము. ప్రియుఁ = ఇష్టుఁడైనట్టియు, ని...రిన్ - నిదురఁబోవు = నిద్రించుచున్న, హరిన్ = శ్రీకృష్ణస్వామిని, ఎడిన్ = వేగముచేత, కౌగిలింపఁగాన్ = ఆలింగనమొనరించుటకొఱకు, తలరి = త్వరపడి, ధరిత్రి = భూమి, చాఁచు...లు - చాఁచు = ప్రసరింపఁజేసినట్టియు, గఱుఁదాల్చిన = పులకాంకురితమైనట్టి, కేలుఅనన్ = హస్తమోయన్నట్లు, కంక...లన్ - కంకణం పు = కంకణపక్షులనియెడు ఏలయములయొక్క- (జాత్యేకవచనము.) మ్రోతలన్ = శబ్దములచేతను, పులు = పచ్చికసవు, తేలన్ = మునుంగకపైనుండునట్లు, ఏండు = బురద, పయిన్ = మీఁదను, తాల్చి = ధరియించి, నదుల్ = ఏట్లు, ఎడిన్ = వేగముతో, వారిధిన్ = సముద్రమందు, చొచ్చెన్ = ప్రవేశించెను. ఉత్ప్రేక్షాలంకారము.

---

* చ్ఛలో.

తా. మేఘములు పెళపెళమని యుఱుమఁగా భూదేవి భీతినొంది నిద్రవో వు తనభర్తయగు శ్రీమహావిష్ణువును గాఁగిలించుటకొఱకుఁ జాఁచిన గఱుఁదాల్చినట్టిహస్త మో యన్నట్లు కంకణధ్వనులు విస్తరిల్లఁగా వండునీళ్లతోఁ బచ్చికసవును బైనిఁదాల్చి ప్రవాహములు సముద్రమును బ్రవేశించె నని తాత్పర్యము.

తే. కేకిషడ్జంబె తక్కఁ గోఁకిలపుపంచ
మం బఱుటఁ దోయిపదరులు ♦ మది పౌనఁగమి
నదియుఁ బ్రియుఁ గూర్ప నదులచో ♦ నమృత మయ్యెఁ
బ్రోషితల చేరికకు నంపుఁబోటివోలె. 102

టీ. కేకిషడ్జంబె తక్కన్ = నెమలియొక్క షడ్జస్వరముదప్ప, ని. 'షడ్జో మయూరో నదతి పికఃకూజతి పఞ్చమం' మ్మని యమరము. కో...బు - కోకిలపు= కోయిలయొక్క, పంచమంబు=పంచమస్వరము, అఱుటన్=లేకపోవుటవల్ల, తో... లు - తోయి=మేఘములయొక్క, పదరులు = ధ్వనులు, (ఱురుములనుట.) మదిన్ పౌనఁగమిన్=మనంబునకుఁ దగనివై యుండుటనెలన, ఆదియున్=ఆషడ్జస్వరమును, ప్రియున్=వల్లభుఁడైన సముద్రుని, కూర్పన్=కూర్చుటకై, నదులచోన్ = సరిత్తులపట్లను, అమృతమయ్యెన్=సుధారసమాయెను. (హితమాయె ననియర్థము.) ప్రోషితలన్ =విరహిణులయిన స్త్రీలను, చేరికకున్ = నాథులపాలునకు, అంపు...లెన్ - అంపు=పంపునట్టి, బోటివోలెన్ = మందయానవలె, హితమయ్యెనని క్రిందికినన్వ యము. శ్లో. 'దేశాంతరగతే కాంతే ఖిన్నాప్రోషితభర్తృకా' యని వారిలక్షణము.

తా. పర్ణశాలమునందు నెమిళ్ళయొక్క షడ్జస్వరముదప్ప కోయిలలయొక్క పంచమస్వరంబు లేమిం జేసి మేఘములయొక్క గర్జనధ్వను లుల్లంబునకు నిష్టములుగాక యాషడ్జస్వరమే విరహిణులైయున్న వామలోచనలను దమహితమనాథులచెంతకుఁ జేర్చు నట్టిబోటివలె నదులకు వానికిం బ్రియుండయిన సముద్రునిఁగూర్చుట విపయమై యిష్టమాయెననుట. ఇచ్చట మయూరమునకు నదీసముద్రములకు సౌత్యవర్ణనముఁ జేయుటనెలన దూతీసామ్యము చెప్పఁబడెను గనుక నుపమాలంకారము.

తే. తతతనువురాహు సోమామృ♦తంబు మ్రింగఁ
జక్రి దునిమినమెడగంటి♦చాయఁ బూలిచె
నసితమేఘుస్థమణిధను ♦ వాసుదర్శ
నం బనఁగ నింగిఁ బ్రతిసూర్య♦బింబ మడరె. 103

టీ. అ...వు-ఆసిత=నల్లనైన, మేఘుస్థ=మేఘమందున్న, మణిధనువు=ఇంద్ర ధనుస్సు, త...హు-తత=విస్తారమయిన, తనువు=దేహముగల, రాహువు=సైంహికే

యుండు, సోమామృతంబు=చంద్రసుధను, క్రిందగక్=కబళింపఁగా, చక్రి=శ్రీమహావిష్ణువు, తు...యక్=తునిమిన=ఖండించిన, మెడ=కంఠమందలి, గంటి=గాయము యొక్క, చాయక=పోలికచేత, పాలిచెక్=ఒప్పెను, ప్రతినూర్యబింబము=ప్రతిఫలితనూర్యబింబము, ఆసుదర్శనంబనఁగన్=తునినియాయంకనిలిచియున్న చక్రమో యన్నట్లు, నింగిన్=ఆకాశమందు, ఆడరన్=ప్రకాశించెను.

తా. మితిలేని శరీరముగల రాహువు చంద్రునియందున్న యమృతకళా గ్రసింపరాఁగా శ్రీమహావిష్ణువుచేత ఖండింపఁబడిన కంఠమందలి గాయముమాడ్క మేఘమధ్యమందు నిండ్రధనుస్సును ఆరాహుకంఠమును ఛేదింపఁబెచ్చియున్న చక్రమువలెఁ బ్రతినూర్యబింబమును గానవచ్చుచుండె నని భావము.

చ. స్వరుఖరతాబ్రసాహరిపుఁజాలమదాచిరరుక్షిఖప్రభా
కరకబకాతివాస్త్రితికిఁ ♦ గా లవణేక్షుసురాజ్యదధ్యదా
కరములు దుగ్ధశుద్ధజలఁకంధులు *నాఁ గలయట్టిసప్తసా
గరములు మేఘుఁ డానె నొకొ ♦ కా యనఁగాఁ గనుపట్టె వీనిచేఁ.

టీ. వీనిచేఁ = స్వరుఖరతాదిగుణములు గలిగియుండుటచేత, స్వ...కిఁ-కాక్-స్వరు=పిడుగునకు, ఖరతా=తీక్ష్ణతగలుగుటకొఱకును, అబ్ర...స-ఆప్=ఉదకమునకు, రస-మాధుర్యముగల్గుటకొఱకును, అహారిపుజాల=సెమిళ్ళగుంపులకు, మద=గర్వముగలుగుటకొఱకును, అచిరరుక్=మెఱుపులనియెడు, శిఖి=అగ్నికి, ప్రభా=దీప్తిగలుగుటకొఱకును, కరక=ఎడగఁడ్డకొఱకును, బక=కొంగలకొఱకును, ఆతివాస్త్రి తికిఁగాన్=శుద్ధోదకమును వర్షించుటకొఱకును, ని. 'శతకోటిస్వరుశ్చంబోదంభోళిరశనిర్ద్వయోః, నీలకంతోభుజంగభుక్, వర్షోపలస్తుకరకః, అపస్త్రీభూమ్ని వార్వారి' యనియంతట నమరము. మేఘుఁడు=అభ్రము, లవణ=ఉప్పయొక్క-యు, ఇక్షు=చెఱకుపాలయొక్క-యు, సురా=కల్లుయొక్క-యు, ఆజ్య=నేతియొక్క-యు, దధి=పెరుగుయొక్క-, ఉదాకరములు=సముద్రములును, దగ్ధ=పాలయొక్క-యు, శుద్ధజల=మంచినీళ్ళయొక్క-యు, కంధులు=సముద్రములు, నాన్ కలయట్టి=అనుపేళ్ళతోనుండునట్టి, (లోనగునట్టియను పాఠములు పాసఁగియుండమిఁజేసి దిద్దుపాటుచేయఁబడెను.) సప్తసాగరములన్=సప్తసముద్రములను, ఆసెనొకొ=పానముచేసెనాయేమి, అనఁగాన్=అనునట్లు, కనుపట్టెన్=చూపట్టెను. హేతూత్ప్రేక్షాలంకారము.

తా. మేఘములయందు స్వరుఖరతాది గుణములు గనుపట్టుటఁజేసి తత్తద్గుణహేతుభూతంబులైన సప్తసముద్రములయందు నీ జలధరంబు లుదపాన మొనరించి యెచ్చెనో యన్నట్లు గానంబడుచుండెననుట.

---

* లోనగునట్టి.

మ. తనిమం బచ్చమెఱుంగుగోచియు మణీఁధనోజ్జ్వలాషాఢముం
గొని వుట్టం గొడు గబ్బ నెమ్మిపురియాఁకు ల్విప్పి శబ్దంబు మిం
చ నతస్ఫారరజోబలిత్వమున నుఁచ్చస్ఫూర్తి మిందన్ని వే
ఘననీలాంగుఁడు గాంచెఁ బాద*సలిలౌఘంబుఁ మరుత్సృష్టముఁ.

టీ. తనిమన్=సూక్ష్మత్వముతోఁగూడిన, ప...యుఁ- పచ్చ=పచ్చని, మెఱుంగు=మెఱుపనియెడు, గోచియుఁ=కౌపీనమును, మ...ముఁ-మణీధన్వ=ఇంద్ర చాపమనియెడు, ఉజ్జ్వల=వెలుంగుచున్న, ఆషాఢముఁ=దండమును, 'పాలాశో దండ ఆషాఢ' యని యమరము. కొని=వహించి, పుట్టంగొడుగ బ్బఁ=పుట్టగొడుగు లనుగొడుగులు గలుగఁగా, నె...ల్- నెమ్మిపురి=నెమలిపింఛ మనియెడు, ఆకు ల్విప్పి=పొత్తమందలియాకులువిచ్చి, శబ్దంబుమించఁ=ఉఱుములనియెడు వేదవాక్య ములు బయలుదేఱఁగా, (కేకొధ్వనులనియెడు వేదవాక్యములనియెనఁ జెప్పనెచ్చును.) న...నఁ- నత=ఆడఁగిన, స్ఫార = అతిశయమైన, రజోబలిత్వమునఁ=పరాగమను బలిచక్రవర్తిగలుగుటచేతను, ఊ...ర్తిఁ- ఊచ్చ=ఉన్నతమైన, స్ఫూర్తిఁ=పటిమ చేతను, వే=శీఘ్రముగ, మిందన్ని=ఆకాశమందునిలిచి, ఘననీలాంగుఁడు=ఘన=మేఘ మనెడు, నీలాంగుఁడు = వామనుఁడు, మరుత్=దేవతలచేతను వాయువుచేతను, సృ ష్టముఁ = కల్పింపఁబడిన, పాదసలిలౌఘంబున్ = పాద్యోదక ప్రవాహమును (వానకాళ్ళను), కాంచెఁ = పొందెను. రూపకాలంకారము.

తా. మేఘుఁడు మెఱుపు మొదలగు లక్షణములను వహించియుండఁగాఁ బసపు గోచి మొదలగువానిని ధరించియున్న వామనస్వామిగా రూపింపఁబడెను.

క. ఘనవృష్టికృతన ఘణు లే
పున నలవల్మీకరంధ్రములు మూయఁగ నె
త్తినగొడుగు లనఁగ ఛత్రా
కనికాయం బవని నెల్ల నొడలం బొడమెఁ. 106

టీ. ఘనవృష్టికృతనఁ=ఎక్కుడు వానగల్గుటచేతను, ఘణులు = సర్పములు, ఏపునన్=ఉదుటుచేతను, అల=ప్రసిద్ధములయిన, వల్మీకరంధ్రములు - వల్మీక=పుట్టల యొక్క, రంధ్రములు=బిలములను, మూయఁగన్=కప్పుటకొఱకు, ఎత్తిన=పైనినిలి పిన, గొడుగులనఁగన్ = ఛత్రములనునట్లు, ఛత్రాకనికాయంబు = పుట్టగొడుగుల యొక్క సమూహము, అవనిఁ=పుడమియందు, ఎల్లకడలన్ = సకలదిక్కులయం దును, పొడమెన్=పుట్టెను.

---

* పతితో.

తా. మిక్కుటంబగు వర్షములు గురియుచుండఁగా సర్పములు దమ నివాస స్థానంబులయిన పుట్టలకలుఁగు మూయుటకై యెత్తిన ఛత్రములో యున్న ఱెల్లదిక్కులయంచును బుట్టగొడుగులు కానవచ్చెనని భావము. ఉత్ప్రేక్షాలంకారము.

ఉ. సారెకు మింట మేఘుఁడు నిఁజస్ఫురణం బఱిఁ గ్రూర మూ
పురోంగారకయోగమూఁది తిరుఁగ నన్నకుటుంబముఁ దద్గృహంబు నెం
తే రుష ద్రొబ్బ నంతలును ఁ నింతలునై పడుతన్నభశ్శ్యేతాం
గారశిశుప్రతానములఁ కైవడి రాలె సురేంద్రగోపముల్. 107

టీ. మేఘుఁడు=ఏలాహకుఁడు, మింటన్=ఆంతరిక్షమందు, సారెకున్=మాటి మాటికిని, ని...బు - నిజ=తనయొక్క, స్ఫురణంబు=స్ఫూర్తి, అఱిన్=చెడునట్లు, క్రూరమూ=కఠినమైనట్టి, పురోంగారకయోగమూఁది = పురోంగారకమను నవయోగముఁహించి, తిరుగక్ = ఆన్వటనుండి మరలఁగా, శ్లో. 'పురోంగారేత్వనావృష్టిఃపురశ్శుక్రే ప్రవర్షతి' అని జ్యోతిశ్శాస్త్రమునందున్నది. సకుటుంబముక్=దారపుత్త్రాదులతోనున్న, తద్గృహంబుక్=ఆ యంగారక గ్రహమును, ఎంతేరుషక్=అధికమైన కోపముచేతను, ద్రొబ్బక్=క్రిందికిఁ బడఁద్రోయఁగా, అంతలు నింతలునై=ఇంతంతయునై, పడు=పడుచున్నట్టిలు, త...డిక్-తన్న భఃశ్యామవర్ణమువలనను, శ్యామ=జాతిన, అంగార=అంగారకునియొక్క, శిశుప్రతానములకైవడిన్=పిల్లలగుంపుల వలె, ని. 'అంగారకోశ్యామసుతోల్కకే' యని రత్నమాల. సురేంద్రగోపముల్=ఇంద్రగోపపురుగులు, రాలెక్=పడెను.

తా. ఇంద్రగోపపురుగులు భూమియంగారాలఁగా మేఘుఁడంతరిక్షమునందుఁ దనమహిమను నంగారకగ్రహము పురోంగారకయోగమును వహించి యడంచుచుండఁ జూచి,పిమ్మట నా యోగమును వదలి వెళ్లుమన్న యా యంగారకగ్రహమును, దార పుత్త్రాదులతో నత్యంతరోషముచేత భూమిపయిం బడద్రోయఁగాఁ దుత్తుమురులై పడుచున్న దానిపిల్లలో యున్న ట్లుండె నని భావము.

క. కాకోదరాహితుల వ
ల్మీకంబులఁ దూర్చె మెఱసి ఁ మేఘుం డని గుం
పై కవ గూడి పోగడె నన
భేకధ్వను లెసఁగె వృత్తఁభేదానుకృతిక్. 108

టీ. కాకోదరాహితులక్ - కాకోదర=సర్పములనియెడు, అహితులక్ = శత్రువులను, మెఱసి=మెఱుపుల మెఱయఁజేసి, మేఘుండు=ఘనుఁడు, వల్మీకంబులక్ = పుట్టలను, తూర్చెక్=ప్రవేశింపఁజేసెను, అని=ఈలాగని, గుంపై=మొత్తములై,

కవగూడి=జోడుజోడుగాఁ గూడినవై, పొగడెనవ=స్తోత్రముచేసెనో యనునట్లు, వృత్తభేదానుకృతిన్-వృత్తభేద=మండూకాది వృత్తభేదములయొక్క, అనుకృతిన్ = అనుకరణముచేసిన, భేకధ్వనులు=కప్పకూతలు, ఎసఁగెన్=అతిశయించెను.

తా. ఆపుడు మండూకాదివృత్తభేదముల ననుకరించు భేకధ్వనులు గలుఁగగా మేఘుఁడు దమకు శత్రువులైన సర్పములను మెఱపుల మెఱయించేసి పుట్టలలోఁ బ్రవేశింపఁ జేసెనని తలంచికొని సంతోషించి గుంపుగూడి యా మేఘమును బొగడుచున్నవో యన్నట్లుండెననుట. క్రియానిమిత్తక్రియాస్వరూపోత్ప్రేక్ష.

తే. మొగులు మై చీఁకటుల నెక్కు-జిగిమెఱుఁగుల
బగలు రాతిరి రాతిరి ♦ పగలు చేసె
సకలమును నిద్రఁ బుచ్చుకే♦శవుని నిద్రఁ
బుచ్చుఘనునకు నిట్టి ద♦ద్భుతమె *తలఁప. 109

టీ. మొగులు=మేఘుఁడు, మై చీఁకటులన్ - మై=శరీరమయొక్క, చీఁకటుల=అంధకారముచేతను, ఎక్కు-జిగిమెఱుఁగులన్=అధికమైనకాంతిగల మెఱుపుల చేతను, పగలు=దినమును, రాతిరి=రేయిగా, రాతిరి=నిశను, పగలు = దివముగాను, చేసెన్=కావించెను. సకలమును=సర్వప్రపంచమును, నిద్రబుచ్చు = ప్రళయకాలమందుఁ దనయురంబుననునిచికొని నిద్రింపఁజేయునట్టి, కేశవునిన్=శ్రీమహావిష్ణువును, ని...కున్ - నిద్రబుచ్చు=సుప్తిఁబొందించుచున్న, ఘనునకున్=మేఘునకును, అధికునకును, (భగవంతుండు వర్షాకాలమందు యోగనిద్రాసక్తుఁడని ప్రసిద్ధముగాన నిద్రఁ బుచ్చునని ప్రయోగించెను.) ఇట్టిది=పగలు రాత్రి,రాత్రిపగలుగాఁజేయుట, తలఁపన్ = విచారింపఁగా, అద్భుతమె=ఆశ్చర్యమా! (కాదనుట.) అర్థాపత్త్యలంకారము.

తా. పెనుచీఁకటిచేతను మొక్క-పుమెఱుపులచేతను మేఘుఁడు రాత్రిని బగలుగను బగటిని రేయిగ నొనర్చ ననఁగా నంధకారము గ్రమ్ముకొనునట్లుగాఁ జుట్టికొని వర్షించుచు మెఱుపులు మెఱయుచుండె నని భానము.

తే. ధూళి యడఁగిన మఱిమింటఁ ♦ దోఁచె శంప
జలధరద్రోణి మన్ను పఁర్జన్యుఁ డెత్తి
ఖనదిఁ ద†చ్ఛ్రీవిభూషేచ్ఛఁ ♦ గడుగ మెఱయు
మృదుమహీగతవసురజో♦దేహ యనఁగ. 110

టీ. ధూళి=దుమ్ము, ఆడఁగినన్=ఆడఁగఁగా, మఱి=పిమ్మటను, మింటన్ = అంతరిక్షమందు, శంప=మెఱుపు, తోఁచెన్ = కనుపించెను, పర్జన్యుఁడు =

* యనఁగ. † శ్రీ.

ఇంద్రుఁడు, జ...ణిక్-జలధర=మేఘుమనియెను, ద్రోణిక్=దోనెయందు, (అనఁగా జలగడుగువాఁడు మసికట్టుకడిగెడు పలకయనుట.) మున్నక్=భూమియందలి ధూళి రూపమైన మృత్తికను, ఎత్తి=ఉంచికొని, ఖనడిక్ = ఆకాశగంగయందు, తచ్ఛ్రీవిభూషేచ్ఛక్-తచ్ఛ్రీ=ఆగగనలక్ష్మికి, విభూషేచ్ఛక్=భూషణముకొఱకైన యిచ్ఛ చేతను, కడుగక్=తొళగునుచేయఁగా, మెఱయు=జ్వలించుచున్న, మృగుమహీగత =మృదువైనభూమియందున్న, వసు=బంగారమయొక్క, రజఃక్=రేణువులయొక్క, రేఖ యనఁగక్=చాలనఁగా, తోఁచెనని క్రిందటి కన్వయము.

తా. వర్షమాచేత భూమియందలి మృత్తుఁడగంగాఁ బిమ్మటఁ గాననిచ్చినవిస్ఫుల్ల తపర్జన్యుఁడు మేఘు మనుదోనెయందు భూపరాగము నెత్తికొని గగనలక్ష్మికి భూషణ ములు చేయఁబలయునన్న యిచ్ఛచేత నాకాశగంగయందుఁ గడుఁగఁగాఁ బ్రకాశించు చుండెను.

తే. స్థూలపరిపక్వకాననో౽దుంబరాగ్ర
రంధ్రముల వానినీరు సొఁరంగ వెడలె
మశకపఙ్క్తులు దావధూ౽మంబు లడఁగ
రచ్చ సేయంగ వెడలె విశ్రాంతి కనఁగ. 111

టీ. స్థూ...లక్-స్థూల=గొప్పలై, పరిపక్వ=పండియున్న, కానన = అడవి యందలి, ఉదుంబర=మేడి పండ్లయొక్క, అగ్ర=తుదలయందున్న, రంధ్రములక్= బెజ్జములయందు, వానినీరు సొరంగక్=నిర్భేదకముప్రవేశింపఁగా, మశకపఙ్క్తులు= దోమలచాళ్ళు, దావధూమంబులడఁగక్=కాఁబుచిచ్చులపొగలణఁగఁగా, విశ్రాంతికిన్ =శ్రమసుభోగొట్టుకొనుటకొఱకు, రచ్చసేయంగక్=కొలువుసేయుటకు, వెడలెనన గక్=బయలుదేఱెనన్నట్లు, వెడలెక్=బయలుదేఱెను.

తా. మెండువానలు గురియుటచేత నడవియందలి పరిపక్వములైన మేడిపండ్ల నుండి దోమలగుంపులు వెడలఁగాఁ గాఁబుచిచ్చులు చల్లాఱుటంజేసి విశ్రాంతికొఱకుఁ గొలువుచేయ నాలోచించి బయలువెళ్లినో యన్నట్లుండెను.

స్రగ్ధర. గ్రావాళిం గేతకీకోరకకుటజరజోరాజిదూర్వాంకురశ్రీ
తో వీక్షింపం దినానుత్రుటి మఱుపడుచుం దోఁచు చిల్లా తిరోభా
వావిర్భావంబులం బొలయక పొరయ నభస్స్రభ్రము ల్లప్పి పై నెం
తే విప్పై ప్పించికల్ బర్హ్మాణులు దిరుగఁ బెల్లింద్రజాలంబుఁ జూపెన్.

టీ. గ్రావాళిక్-గ్రావ=పర్వతములయొక్క, ఆళిక్=సమూహమందు, ని. 'అద్రిగోత్రగిరిగ్రావాచలశైలశిలోచ్చయాః' యని యమరము. కే...జీ-కేతకీకోరక=

మొగిలిమొగ్గలయొక్కయు, కుటజ=కొండమల్లెమొగ్గలయొక్క, ని. 'కలికాకోరకః పుమా'ననియు, 'కుటజో గిరిమల్లికా' యనియు నమరము. రజోరాజి=పరాగపఙ్క్తి-, దూ...తోక-దూర్వాంకుర=గరిక మొలకలయొక్క, శ్రీతోన్=సంపదతో, వీక్షిం పన్=చూడఁగా, ది...టిన్ - దిన=పగటియొక్క, అనుత్రుటిన్=ప్రతిక్షణమందును, 'స్త్రీయూంమాత్రాత్రుటిః పుంసి' యనియమరము. మఱుపడుచుక=కనుపడక యుండుచును, తోఁచుచుక=కనుపడుచును, ఇట్లౌ=ఈప్రకారమయిన, తిరోభావావిర్భావంబులక్-తిరోభావ=కనుపడకయుండుటను, ఆవిర్భావంబులక్=కనుపడుటను, పాయక=ఎడతెగక, పారయక=పొందఁగా, నభస్సు=శ్రావణమాసము, అభ్రీముల్=మేఘములను, కప్పి=పఱపి, పైక=మీఁద, బర్హిణుల=నెమిళ్లు, పించికల్=పురుషులు, ఎంతేవిప్పై-మిక్కిలి వ్యాప్తులై, తిరుగక=ఆడుచుండఁగా, పెల్లు=అధికంబైన, ఇంద్రజాలంబుక=ఇంద్రజాలమనుశాబరవిద్యను, చూపెన్=కనుపఱచెను.

తా. వర్షాకాలంబునఁ బుష్పించుచున్న కుటజకేతకీసుమల పరాగములును గరిక కొంతులును గొంతవడిఁ గన్పట్టియుఁ గొంతసేపు గన్పడకయు నిట్లు తిరోధానావిర్భావంబుల నెడతెగక పొందఁగా శ్రావణమాసం బంతయైంద్రజాలికుఁడు మేఘుంబులను తెరవేసి నెమిళ్ళయొక్క వెడల్పులైన పించములు వ్యాపింపఁజేసి యతిశయంబైన యింద్రజాలవిద్యను గనుపఱచెనని తాత్పర్యము. భస్మమును దూర్వయును నెమిలిపించము నింద్రజాలసాధనములు. తిరోధానావిర్భావము లింద్రజాలగుణములు. ఇవి యన్నియు నప్పుడు కలిగియున్న సొగసు.

తే. గిరులతటజంబుతరువులఁ ♦ దొరఁగుపండ్లఁ
బుట్టె జంబూనదులు గాన ♦ బొదవుమొయిలు
మేన నవి సోఁకునెడలుగా ♦ మిఱిఁ దటిచ్ఛ
లంబునను శుద్ధజాంబూనదంబు లయ్యె. 113

టీ. గిరుల=కొండలయొక్క, తట-చరుల యంగుఁబుట్టిన, జంబుతరువులక్=నేరేడుచెట్లనుండి, తో...క్-తొరఁగు=రాలుచున్న, పండ్లక్=ఫలములవలన, జంబూనదులు=నేరేడుపండ్లరసపుష్టేళ్లు, పుట్టెక=ఉదయించెను, కానక=అడవియందు, పొ...నక-పొదవు=ఆలముకొన్న, మొయిలు=మేఘముయొక్క, మేనక=శరీరమందు, అవి=ఆ జంబూనదులు, సో...గా - సోఁకు=తాఁకునట్టి, ఎడలుగా=తావులేకదా, మిఱిక=మేరదప్పక, త...ను-తటిత్=మెఱుపనియెడు, చ్ఛలంబునను=వ్యాజముచేత, శు...లు-శుద్ధ=చొక్కములైన, జాంబూనదంబులు=సువర్ణములు, అయ్యెక=అయెను.

తా. మేఘములయందుండు మెఱుపును జూడఁగాఁ గొండలయందలి చరులయందు జనించియున్న నేరేడుచెట్లనుండి రాలుచున్న పండ్లయందుఁ బుట్టిన జంబూనదు లడవియందెల్లదిశలనుండఁగా నందలముకొన్న మేఘములయొక్క. దేహములందునవి సోఁకి నందున జంబూనది ప్రవహించినచో స్వర్ణమగునట్టి మర్యాదదప్పక తటిత్తు లనువ్యాజమును పొంది మెయిపుట్టు శుద్ధజాంబూనదమయంబు లాయెననుట. ఆపహ్నవాలంకారము.

తే. సురభిబడిఁ జన్నసప్తలాశోకకమల
కువలయామ్రాళికిఁ గదంబకుటజనీప
కకుభయూధికలను సాయకములు మరున
కేను గల్గి గేదఁగిసురఁ దొక్కుఁడయ్యె. 114

టీ. సురభిబడిక్=ఏసంతునివెంబడిగా, చన్న=పోయినటువంటి, ని. 'సురభిస్తుగవిస్త్రీయాం, ఏసంతశ్చైత్రయోఃపుంసి త్రిషు సౌమ్యసుగంధినోఃఁ' ఆని రత్నమాల. సప్తలా=విరజాజియొక్కయు, 'సప్తలానవమాలికా' యని యమరము. ఆశోక=కింకేళియొక్కయు, కమల=పద్మముయొక్కయు, కువలయ=కలువయొక్కయు, ఆమ్ర=చూతమునొక్కయు, ఆళికిక=సమూహమునకు, క...లు-కదంబ=కడిమిపుష్పమును, కుటజ=కొడిసెపుష్పమును, నీప=కిడపపువ్వును, (అమరమున గదంబనీపములు పర్యాయములుగాఁ జెప్పఁబడియున్నను శుకుల'బిల్వనకుళాఁమ్రకదంబనీపాఁ' ఆన భిన్నజాతిగాఁ బ్రయోగించియున్నారు గనుక నీ గ్రంథకర్తయును రెంటిని వేఱుగాఁ జెప్పెనని యెఱుఁగఁదగును.) కకుభ-మద్దిపువ్వును, 'ఇంద్రద్రుఃకకుభోఽర్జునఃఁ' యని యమరము. యూధికలు=ఆడవిమొల్లయును, 'గణికాయూధికాంబష్ఠా' యని యమరము. ఆను=అనునట్టి, సాయకములు=బాణములు, మరునకున్=మన్మథునకు, ఏనుకిల్గి=పంచబాణములకుఁ బ్రతినిధి పంచబాణములగల్గియు, గేదఁగిసుర=మొగలిపొఁకను సురియొక్క, ఎక్కుఁడయ్యెక్=ఱ్ఱెక్కుమాయెనని యర్థము. అజిహ్మయోధమాయెనని భావము.

తా. ఏసంతునితోడ నరిగిన సప్తలాశోకాది పంచబాణములకు బదులుగా నీ ఐశ్వర్యమందుఁ గదంబకుటజాది పంచసాయకములు గల్గియుఁ గేతకీకుసుమం బొక్కుఁడయ్యె ననఁగా నీ ఋతువు ఏసంతర్తువుకింటె నతిశయముగా స్మరోద్దీపకమాయెననుట.

క. నటనపరకేకిపాత్ర
స్ఫుటయవనికలన మొగుళ్లు • పొదవెఁ భూభృ

త్తటుల నవి యాకు దిను చిట
పొటరవము సెలంగెఁ దాళఁములచప్పుడునై. 115

టీ. న...లుఆనక్ – నటన=నాట్యమునందు, పర = ఆసక్తములైన, కేకి= నెమళ్లనియెడు, పాత్ర=నాట్యస్త్రీలయొక్క, స్ఫుట = వ్యక్తమైన, యవనికలనక్= నీలితెరలోయనఁగా, 'ప్రతిసీరాయవనికాస్యాత్తిరస్కరణీచసా' యని యమరము. భూభృత్తటులక్=కొండలచరులయందు, పొదవెక్=వ్యాపించెను, అవి=ఆ మేఘ ములు, ఆకునిను=పర్ణములను దినుచున్న, చిటపొటరవము=చిటపొటయనుధ్వని, తాళ ములచప్పుడునై=తాళధ్వనియై, (నాట్యోపయోగితాళంబులనుట.) చెలఁగెక్= ఒప్పెను. రూపకానుప్రాణితమైన యుత్ప్రేక్షాలంకారము.

తా. ఆప్పుడు నెమళ్లనియెడునాట్యస్త్రీలు నర్తనంబుసేయఁగా మబ్బులు కొండలలోని యాకులు మేయుచుండఁ గల్గిన చిటపొటధ్వనులు తాళంబులుగా నా మేఘములు నీలపుతెరగుడ్డలుగా నొప్పుచుండె ననుట.

చ. జలధర ముప్పతోఁ బులు సొఁసంగురసం బని యప్పయోధి నిం
పొలయఁగఁ గ్రోలి పై దధిపఁయోధియుఁ గ్రోలఁగఁ బ్రాఁచి దాటఁబె
న్బులుసుఁగఱుళ్లఁ గ్రాయ నవె ♦ పో వడగండ్లన రాలెఁ గాని నాఁ
డిలఁ బడువానిఁ దిన్నయపు♦ డే చలిఁ బండ్లు వడంగ నేటికిక్. 116

టీ. జలధరము=మేఘము, ఉప్పతోక్ = లవణముతోఁగూడిన, పులుసు= ఆమ్లము, రసంబు=రుచిని, ఒసంగునని=ఇచ్చునని, అప్పయోధిక్ = ఆ లవణసముద్ర మును, ఇంపొలయఁగక్=ప్రీతిగల్గునటుల, క్రోలి=పానముఁజేసి, పైక్=ఆ పిమ్మ టను, దధిపయోధియుక్=పెరుఁగుసముద్రమును, క్రోలఁగక్=త్రాగఁగా, ప్రాఁచి దాటక్ = అది ప్రాచీనమైనదిగాన, (పులిసినపెరుఁగనుట.) పె...ళ్లక్=పెన్బు లుసు=మిగులఁ బుల్లనైన, కఱుళ్లక్=పెరుఁగుగడ్డలను, క్రాయక్=వెల్లగక్కఁగా, ఆవెపో=ఆట్లువెల్వఁడగక్కఁబడిన పెరుఁగుగడ్డలే, ఎడగండ్లనక్=కరకలనుట్లుగా, రాలెక్=పతనమొందెను, కానినాఁడు = ఈ ఎడగండ్లు దధికణములు కాకపోయె నేని, ఇలక్=భూమియందు, పడువానిక్=పతనమగచున్న యాఎడగండ్లను, తిన్న యపుడే=తినఁగానే, పండ్లు=దంతములు, చలివడంగ నేటికిక్=జిల్లుమని స్పల్పపడవల సిన నిమిత్తమేమి?

తా. ఆప్పుడు రాలుచున్న ఎడగండ్లను నోటిలోవ్రేయఁగాఁ బండ్లు జివ్వనితీపు గలవై పులుసు దగిలిన దంతములమాడ్కి నెస్వస్వంతరముల నమలుటకు శక్తి చాలకుండు టంజేసి మేఘము పులుసుతో నుప్పగలిపినట్లయిన మిక్కిలి రుచిగా నుండు నని తలంచి ముందు లవణసముద్రమున నీరు ద్రావి యాపిమ్మట దధిసముద్రమును బానముచేయుఁ

గా నది ప్రాఁచిదొటవలన మిక్కిలి పులుసుగా నుండెను గాన దాని వెళ్ళఁ గ్రక్కఁ గానే యాగడ్డలే పడగండ్లనవ్యాజమున రాలుచున్న ఏని యుత్ప్రేక్షించినాఁడనుట.

తే. అవు డనళ్లకు డిగక మేఘూళి పొదవు
నచలములపైనె నొడ్డికట్టగుమృగాలి
చూడఁ జూపట్టె మీఁదిపఁర్జన్యధన్వి
సృపున కగు తెరవేటయాయితమనంగ. 117

టీ. ఆపుడు=ఆ వర్షాకాలమునందు, అనళ్లకుడిగక=బురదలలోడిగక, మేఘూళి=మబ్బులచాళ్లు, పొదవు=చుట్టుకొన్న, అచలములపైనె=కొండలమీఁదనె, దొడ్డికట్టగు=దగ్గడ్డలలోఁ దోలఁబడినవానివలె నిలిచియున్న, మృగాళి=లేళ్లగుంపు, (ఇదికర్తృపదము.) చూడఁక=వీక్షింపఁగా, మీ...న్వి - మీఁదిపయినున్న, పర్జన్య=ఇంద్రుఁడనియెడు, ధన్వి=ధనుర్ధరుఁడైన, నృపునకున్=రాజునకు, అగు=అయినటువంటి, తెరవేటయాయితము=సిద్ధమయిన తెరవేట, అనంగఁ=అనునట్లు, చూపట్టెఁ=కానవచ్చెను. (తెరవేటయనఁగా గొప్పయధికారులు వేటకు వెడలు సవసరంబున ననుగతులయిన వేటకొండ్రచేత మృగము లొక్కచోటఁ గూడియుండునట్లుగఁ జుట్టును తెరవేసి సమకూర్చుట).

తా. ఆ వానకాలమునందు జడిసి బురదలకు డిగ్గక మబ్బులగుంపుచేఁ జుట్టును వ్యాపింపఁబడియున్న కొండలపైని దొడ్డికట్టుగా నిలువఁబడియున్న మృగములను జూడఁగాఁ బర్జన్యుం డనువిలుకాఁడగు దొడ్డరాజునకై సిద్ధపఱఁబడిన తెరవేటయో యన్నట్లుండెను.

చ. తడి తల డిగ్గి ముంప జడఁతం దుద జెప్పలఁ గన్ను విప్పి పు
ల్పొడుచుచు నీరు ముంగఱలఁపోలిక ముక్కునఁ గూడ నోటిఁ గొం
తొడియుచు గూఁటికట్ట సగ మొత్తుచు త్రెక్కవిదిర్పు మున్నుగా
వడఁకుచు కాక చేష్టపడిగె వఱ్ఱము పక్షులు జానువుల్ చొరఁ.118

టీ. తడి=నీరు, తలడిగ్గి=తమశిరంబులనుండిదిగి, ముంపన్=ముంచుకొనఁగా, (అనఁగా వర్షము దొల్లఁ బక్షులశిరంబులుదడిపి పిమ్మట వానిశరీరంబులను దడుపఁగానునుట.) జడతన్=జాడ్యముచేతను, తుదరెప్పలన్=పక్ష్మాగ్రములచేత, కన్నువిప్పి=నేత్రములువిచ్చి, పుల్పొడుచుచు=కన్నులపులకరించుచును (అనఁగాఁ దెఱవఁగూడని కన్నుల నతిప్రయత్నమునఁదెఱచి లోనినీళ్లు వెలువరించుచు), నీరు=వర్షోదకము, ముంగరలపోలికన్=ముక్కు అలకైవడి, ముక్కునఁగూడన్=నాసికలయందు వ్రేలఁగా, నోటన్=ఏదనము చేతను, కొంతొడియుచు=కొంతస్వీకరించుచును, గూఁటికట్టన్=గూటిపుడకియంసు, సగము=అర్ధము, ఒత్తుచున్=తుడుచుచును, పక్షులు=పట్టలు,

జానువుల్ = తమమోఁకాళ్ళు, పక్షము = ఎద, చొరక = చొచ్చియుండఁగా, వడఁకు పెకాక = కంపమొందుటయేకాక, ఱెక్క = విదిర్పు మున్నుగాన్ = పక్షవిధూననము మొదలయిన, చేష్ట = వ్యాపారము, ఱడిగెక = మానెను.

శా. అసమయంబునఁ బిట్టలు గూండ్లయందు ముద్దలుగాఁ దడుపంబడి చలికి వడంకుట దక్క నొండుచేష్ట లుడిగి యుండె ననుట.

క. చెందు నెఱసంజ కుంకుమ
క్రందునఁ గెంపెక్కుదివికిఁ ♦ గాశ్మీరత రా
నిందుశిలాత్వము రవి గని
యెం దోయముఁ గురియ నేల ♦ యిటు గాకున్నన్. 119

టీ. చెందు = ప్రాప్తమైన, నెఱసంజ = పూర్ణసంధ్యారాగమనియెడు, కుంకుమ = కుంకుమపువ్వుయొక్క, క్రందువక = అతిశయముచేత, కెం...కిక = కెంపెక్కు = ఎఱుపెక్కిన, దివికిక = ఆకాశమునకు, కాశ్మీరత = కాశ్మీరదేశత్వము, రాక = రాఁగా, రవి = సూర్యుఁడు, ఇందుశిలాత్వము = చంద్రకాంతమణియాటను, కనియెన్ = పొందెను. ఇటుగాకున్నన్ = సూర్యుఁడు చంద్రశిల గాకుండెనేని, తోయముక = జలమును, కురియ నేల = వర్షింప నిమిత్తమేమి?

శా. సంధ్యాకాలమునందు వర్షించుచుండఁగా నెఱుపుఁజెందినసంధ్య యను కుంకుమపువ్వుచేత నెఱ్ఱనైన యాకసంబునకుఁ గాశ్మీరదేశత్వముగాఁగా సూర్యుఁడు తద్దేశోద్భవం బని ప్రసిద్ధికెక్కిన యిందుశిలాత్వమును బొందెను. ఆటుగాకపోయె నేని యాసూర్యుఁడుదకంబుల వర్షించుటకు హేతు వేమని ప్రజలు తలంచునట్లుండెనని భావము.

చ. అలజలరాశి నీటఁ బగ ♦ లర్కకరావళి చూలు దాల్పఁగా
నలమిన యార్ష్యరాత్రి ధవళాంశుకరావళి దాము దాల్పఁ ద
జ్జలముల నాన మూఁగికొనుఁచాడ్పున నాడి వహించెఁ జూలు మ
బ్బుల నిల ముంచ సీలఘనపుంజమువల్ల బలాకమాలికల్. 120

టీ. అల = ప్రసిద్ధమైన, జలరాశి = సముద్రముయొక్క, నీటక = ఉదకముచే, పగలు = పవటియందు, అర్కకరావళి = సూర్యకిరణసమూహము, 'బలిహస్తాంశపకరాయనియమరము. చూలుదాల్పఁగాక = గర్భముధరియింపఁగా, అలమినయార్ష్యక = జనించిన యసూయచేత, రాత్రిక = రేయియందు, ధవళాంశుకరావళి = చంద్రకిరణసమూహము, తాముక = తామును, తాల్పక = గర్భములుధరియించుటకొఱకు, తజ్జలములక = ఆసముద్రోదకములను, ఆపక = పానముచేయుటకై, మూఁగికొనుచాడ్పునక = చుట్టుకొనినట్లుండఁగలే, ఆడి = సంచరించి, బలాకమాలికల్ = తెల్లకొంగలచాళ్ళు,

'బలాకాబిసకంఠిక'యని యమరము.మబ్బులక్=చీఁకట్లచేతను, ఇలక్ = భూమిని, ము...ల్లక్ - ముంచు=కప్పుచున్న, నీలఘన = కాలమేఘములయొక్క, పుంజమువల్లక్=సమూహములవలనను, చూలు=గర్భమును, వహించెక్=ధరియించెను.

తా. తెల్లకొంగలు రాత్రులయందు నంధకార మనునట్లు భూమియందుఁ గప్పియున్న నల్లమబ్బులను మాలికలుగాఁ జుట్టికొని యానీళ్ళుత్రాగి గర్భము ధరింపఁగా సూర్యకిరణములు పగటియందు సముద్రోదకముచేత గర్భముధరియింపఁజూచి యీర్ష్యగలవియై చంద్రకిరణములు దామును గర్భముల ధరియించుటకొఱకు నాసముద్రోదకములం నీల్చుటకై తిరుగుచున్నట్లుండె ననుట.

క. ఊఱుము విని యలకక్కై దివి
వెఱఁ బఱచుమరాళపటలి ♦ విడిచినఁ బడు న
క్కఱచిన బిసలవవిసరము
తెఱఁగున వడగండ్లు ధవళదీధితి రాలెక్. 121

టీ. ఊఱుమున్=గర్జితమును, విని=ఆలకించి, అలకక్కై=అలకాపురమునకుఱై, దివిక్=అంతరిక్షమునందు, వెఱక్=భయముచేత, ప...లి-పఱుచు = పఱవిడుచున్నట్టి,మరాళపటలి=ఆంచలగుంపు, విడిచినక్=వదలఁగా, పడు=పతనమునొందుచున్నట్టి, ఆ...నక్-ఆక్కఱచిన=ఆయంచలుగొఱికిన, బిసలవవిసరము = తామరతూఁడుతునుకలసమూహమువొక్క, తెఱఁగునక్=చందమునను, వడగండ్లు=వర్షోపలములు, ధవళదీధితిక్ = తెల్లనికాంతితోడను, రాలెక్ = పడెను.

తా. సుగమము.

క. తటిదుత్సారితఫణిభృ
త్పటలీ నిరన్నంబు లయ్యుఁ ♦ దక్కువ బర్హుల్
నటన మతిహర్ష హేతూ
త్కటలాభం బిడునె మది తుదఁ ధ న్నీర్ష్యట్టక్. 122

టీ. బర్హులు=నెమళ్లు, త...లిక్ - తటిత్=మెఱుపులచేత, ఉత్సారిత=పోఁదోలఁబడిన, ఫణిభృత్=పాములయొక్క, పటలిక్=సమూహముచేత, నిరన్నంబుల య్యుక్=నిరాహారములైనప్పటికిని, నటనము=నాట్యమాడుటను, తక్కువ = మానవు, ఆ...బు-ఆతిహర్ష=అత్యంతసంతోషమునకు, హేతు=కారణమయొక్క, ఉత్కటము=అధికమైన, లాభంబు=ప్రాప్తి, మదిక్=మనంబునందు, తుదక్=అకలిని, నీర్ష్యట్టుక్=దప్పిని, ఇడునె=కలుగఁజేయునా? (చేయదనుట).

తా. సంతోషము సగము లా వెన్నానుడిప్రకారమనుట. అర్థాంతరన్యాసాలంకారము.

సీ. రవిఁ జూచి కుడుచువారలకును గృకలాస,
ములకును దృష్టి మిన్నులనె నిలిచె
సంధ్యార్ఘ్యదాయిద్విజశ్రేణి కిలు సేరు,
మొదవులకును భ్రాంతి • మది జనించె
హలజీవినందోహములకు బలాకికా,
విసరంబులకు మంచి • వెదలు దొరకె
నెలమిఁ బొల్పగుయూథికలకు సంతలకూట,
ములకును మతి విచ్చు మొగ్గ లొదవె

తే. నతిథినంఘంబునకు నీనినట్టియెనువ
కదుపులేఁగలగమికి వాకట్టు లెసఁగె
మంటిమిద్దెలవారికి • మరుపనులకు
నెలఁత వాసినవారికి • నిదుర చెడియె. 123

టీ. రవిక=సూర్యుని, చూచి=వీక్షించి, కుడుచువారలకును = భోజనము సేయువారికిని, కృక...సములకును = లొండలకును, 'సరటఃకృకలాసస్స్యా' త్తనియమరము. దృష్టి=చూపు, మిన్నులనె=ఆంతరిక్షమందే, నిలిచెక=ఉండెను. (ఆదిత్యునిఁజూడక భుజింపమను నియమముగలవారలకుఁ బద్దర్శనాపేక్ష చేతను, దొండలకు వానిపాలసుసంచున నీరుచొచ్చిన వాని దేహము లూడుచున్నవిధానఁ గొమ్మలం దూర్ధ్వముగ నిలిచియుండుటచేతను గనుమాపు లంతరిక్షమందె యుండుననుట.) సం...కిక=సంధ్యార్ఘ్యదాయి-సంధ్యా=సాయంకాలమునందు, అర్ఘ్యదాయి=అర్ఘ్యప్రదానము చేయునట్టి, ద్విజశ్రేణికి=పుడమివేల్పులసంఘమునకును, ఇలుసేరు మొదవులకుక=ఇండ్లకువచ్చుచున్న పసులకును, భ్రాంతి=సాయంకాలమనుభ్రమము, మదిక=బుద్ధియందు, జనించెక=పుట్టెను. హలజీవినందోహములకుక = వ్యవసాయముఁజేయు జనసమూహమునకును, బలాకికావిసరంబులకుక = తెల్లకొంగలగుంపులకును, మం...లు-మంద=అనుకూలమైన, వెదలు=నల్లఁబడ్డచేలు, చక్కఁగా మొలచుటయు=గర్భధారణమును, దొరకెక=ప్రాప్తించెను. శ్లో. 'గర్భం బలాకాదధతేఽబ్దయోగాన్నాకేనిబద్ధావలయం సమంతా' త్తని కర్ణోదయమంయఁ బ్రయోగము. ఎలమిక = ఉత్సాహముతో, పొ...కుక=పొల్పగు=ఒప్పుచున్న, యూథికలకుక=మొల్లల భేదములకును, సంతలకూటములకును = సంతలకువచ్చి కూడియున్న జనములకును, (సంతయనఁగా గ్రామాంతరములనుండి వర్తకులు నానావిధంబులైన సరకులందెచ్చి బస్తీగా నుండుగ్రామ్యునకు వెలపలనునిచి యాపస్తువులను విక్రయించెడు బజారు.)

మతీ=మిక్కిలియును, విచ్చుమొగ్గలు=పరువిడుటయు, మొగ్గలువిచ్చుటయును, ఒదవెక్=కలిగెను. (అనఁగా వర్షాకాలమునందుఁబుష్పించునట్టియూధికలు వికసించినవనియు, వర్షమురాఁగా సంతకువచ్చినప్రజలూళ్ళకువచ్చిపోయిరనియు భావము. అతిథిసంఘంబునకున్=అతిథిసమూహమునకును, ఈ...కిక్-ఈనినట్టి, ఎనుప=గేదెలయొక్క, కదుపు=సంఘముయొక్క, లేఁగలగమికిన్ = దూడలసమూహమునకును, వాకట్టులు=వాగ్బంధనములు, ఎసఁగెన్=అతిశయించెను, (మేరదప్పినవగ్గముగురియుచుండఁగా సంచరించుట కుపాయమొందని యతిశ్రులకు నన్నములేనంగునకు-గేదెకొకకుపుల లేఁగలకుఁ జలిచేత దనడలుమూసికొని పాలుగుడుచునఁగూడనంగొనను వాగ్బంధనములాదవె ననుట.) మంటిమిద్దెలవారికిన్=మంటితోమేడలేర్పఱచుకొన్నవారికిని,మరుపనులకు=మన్మథవ్యాపారములకు, నెలఁతన్=స్త్రీలకు,(ఇది జాత్యేకవచనము.) పాసినవారికిన్=ఎడఁబాసినవారికిని, నిదురచెడియె=నిద్రలేకపోయెను (అనఁగా మంటిమిద్దెలుగలవారికిఁ బైనున్నమన్ను వర్షముచేతఁగఱఁగి యింటిలోనురియుటచేతను, మన్మథవ్యాపారములకు స్త్రీలులేనివారికి విరహవేదనగల్గుటచేతను నిదుగలేకయుంట ప్రసిద్ధము. మఱుపనులకు నెలఁతఁబాసినవారికనుదాని కితరవ్యాపారార్థము స్త్రీలనెడఁబాసినవారికని కొన్ని వ్యాఖ్యానములలోనున్నది. మఱుపనులకును నిద్రలేకపోయెననియైనం జెప్పవచ్చును. అపశ్రుతిని నది యధికముగా జరగెనని భాసము.)శ్లో. 'వర్ణ్యానామితరేషాం వాధర్మైక్యం తుల్యయోగితా' యను లక్షణముచేత నొప్పియున్న తుల్యయోగితాలంకారము. చండవృత్తిని భ్రాంతిమదలంకారము.

ఉ. కాలునిదున్న నందినయి ♦ గంటలుదున్నక మంటినా మహా
కాలునినందిదున్ననయి ♦ కర్దమమగ్నత లేక మంటి నా
హాలికు లెన్నఁడుం దెగని ♦ యారులచేలును జొడుమళ్లునుం
గా లలి నేరు సాఁగి రిల ♦ గల్గుపసింగొని పేద మున్నగన్. 124

టీ. కా...న్న-కాలుని=యమునియొక్క, నున్న = వాహనమైనమహిషము-'కాలోదండధరశ్చార్ద్ధదేహ' యని యమరము. నందినయి=నృపభృత్యమై, గంటలు=ఆవురుబ్బలను, నున్నక=కృషిచేయక, మంటినాన్=బ్రబికితిననఁగా, మహాకాలునినంది=రుద్రునకు వాహనంబైనవృషభము, 'మహాకాలోమహానటః' యని యమరము. దున్ననయి=నున్నపోతైన, కర్దమమగ్నతలేక=బురదలయందుఁ గాళ్ళుదిగఁబడలేక - 'పంకోస్త్రీ కర్దమోద్వా' యని యమరము. మంటినాన్=బ్రబికితిననునట్లుగ, హాలికులు=కృషీవలులు, ఎ...ను-ఎన్నడుం దెగని=ఏ దినమందును నుడుగని, చేలును=గంటలుగల చెలికలును, చొడుమళ్లునుంగాక=ఊసరములగు కేదారములుగా, లలిక్=అస్తికిచేసి, పేదమున్నగాన్=దరిద్రుఁడు మొదలుగా, ఇ...సిక్కొని - ఇలఁగల్గు=

భూమియందున్న, పసిండిగొని=పశుమాత్రమునంతయును గూర్చి, ఏపుసాగిరి=మడక కట్టెదున్నిరి.

తా. మున్నపోతులకు వెలిచుక్కి కష్టముగనుక యమునికి వాహనమగుటవల్ల దున్నక సుఖించితినని యామహిషంబును, ఎద్దులకు రొంపి దుక్కి కష్టముగనుక నీళ్ళ రునకు వాహనంబైనందున మున్న పలసినదిలేదని యాపృషభంబును నెంచునట్లుగాఁ బుడమియం దెల్లెడలనుండు పశువులందెచ్చి బీదలు మొదలగు హాలికులు బీటిచేలు చవటికయ్యలుగూడ మున్ని రనుట.

క. వరజుబడి రొంపిఁ ద్రొక్కం
జరణంబులఁ బెనఁగి పసిఁడిఁచాయకడుపులం
బొరి నీరుకట్టె లమరెను
బిరుదులు హాలికులు దున్నఁ ఁ బెట్టిరొ యనఁగన్. 125

టీ. వరజుబడిన్=గనిమనెంబడిని, రొంపిఁద్రొక్కన్=మడిలోనీరువెళ్ళకుండునట్లు బురదనుద్రొక్కఁగా, చరణంబులన్=పాదములను, పెనఁగి=చుట్టి, పసిఁడిచాయకడుపులన్=బంగారుపసుపగల యుదరములతోఁగూడిన, నీరుకట్టెలు=నీరుతొట్టుపాములు, పొరిన్=పొందత్వముచేతను, హాలికులు=కర్షకులు, మున్నన్=దున్నుట యందు, బిరుదులు=శమకు సరియెవ్వరును గారని గండపెండెరములు, పెట్టిరొయనఁగన్=ధరియించిరో యనట్లు, అమరెన్=ఒప్పెను.

క. నాని శిఖి వంటచెఱకుల
చే నఱి నవి వెండి వంటఁచెఱకులె యగుటం
బోనంబు ప్రజకు జక్కుల
బోనంబులె యయ్యెఁ బ్రాయి ఁ బొగయమి వృష్టిన్. 126

టీ. శిఖి=అగ్ని, వంటచెఱకులచేన్=వంటకట్టెయలచేతను, నాని = తడిసి, అఱిన్ = చల్లఱఁగా, (ఎడతెగని వానలచేతఁ బడిసియున్నకట్టెలను నిప్పమీఁదవేయఁగానే యాయగ్ని చల్లనౌనను.) అవి=అయింధనములు, వెండి=మతియును (అనఁగా విచారింపఁగాననుట.) వంటచెఱకులెయగుటన్ = వంటకుయోగ్యమయిన చెఱకులని యన్వర్థము లగుటచేతను (అనఁగా చల్లనువెండుటకుఁ దగిన చెఱకులు రసమునములైయుండి గానిగయందుంచి త్రిప్పఁగా నెట్లు రసమును వెల్లఁగ్రక్కునో యాతీరుననే ప్రాయిలోనఁ బెట్టఁగానే కట్టెయలు నీరు పడియుటంజేసి వంటచెఱకులన్నపేరు సార్థక మాయెనను.) బోనంబు= అన్నము, ప్రజకున్=జనమునకు, జక్కులబోనంబులెయయ్యెన్ = కామేశ్వరునిఁగొల్చు జక్కులవాండ్ర యన్నమాయెను. అనఁగా శూద్రులయొక్క పెండిలిమొదలగు నుత్సవములయందు జక్కులవాండ్రు,

ఆరివేణిపెట్టిన శూన్యభాండములను దలమోఁదమోచికొని బోనాలుబోనా లనిపల్కుట ప్రసిద్ధముగానఁ దత్తుల్యంబాయె నని భావము. ప్రాయ్యి=అధిశ్రయణి, పృష్టిక్=వర్షముచేతను, పొగయమిక్=రాఁజకయుండుటచేత నని క్రిందికన్వయము.

సీ. ఇల్లిల్లు దిరుగ నొక్కిం తబ్బు శిఖ యబ్బె, ✓
నే నింటిలోఁ బూరి ♦ యిడి విసరక
రాఁజదు రాఁజన ♦ *రవులుకొల్వాసలె,
గాని కల్గదు గూడు ♦ దానఁ గలిగె
నేని కూ రగుట మం ♦ దైనఁ బెన్పొగ సుఖ,
భుక్తి కేకూర దా ♦ భుక్తకిడినఁ
బ్రాగ్భోక్తలకె తీరు ♦ బహుజనాన్నము దీర,
నారుల కొదవ్వు బు♦నఃప్రయత్నె

తే. మాజ్యపటముఖ్యులయ మెన్న ♦ రాలయాంగ
దారులయమెన్న రంతిక♦కారజనిక
పచన నాంధ్రోగృహిణీ రామిఁ ♦ బడిక మరుఁడు
వెడవెడనె యార్వ నొగిలి రం♦జడిని గృహులు. 127

టీ. ఇల్లిల్లు=ప్రతిగృహమునకును, తిరుగక=వర్షింఁగా, శిఖ=అగ్గి, ఒక్కింత=కొంచెము, అబ్బుక్=దొరకును, ఆబ్బె నేని=లభించినా, ఇంటిలోఁబూరి=ఇంటిపైకప్పును, ఇడి=దానిపైనునిచి, విసరక రాఁజదు=వీజనముసేయక యింటికొనదు. రాఁజనక్=అంటికొనినను, రవులుకొల్వాసలె కొని=ప్రజ్వలింపఁజేయు నపేక్షయొకటిదక్క, దానక్=అమఁటవలన, కూడు=అన్నము, కల్గక=దొరకదు (రవులుకొల్వాసలఁగాని యసు పాకమునందు గృహములలోని వాసములను విచీచి పెట్టక గాని రగులదని యర్థము.) కలిగెనేని=అన్న మైనప్పటికిని, కూరగుట=శాకపగుట, మందు=ఔషధము (అనఁగా దుర్లభమనుట.) ఐనక్=శాకమైనను, పెన్పొగక్=ప్రబలంబైన భూమిచేతను, సుఖభుక్తి కేకూరదు=సుఖకరమైనభోజనముదొరకదు. అభుక్తికిడినక్=అభోజనమున కొసంగినను, బహుజనాన్నము=ఇంటిలోనున్నవారలకెల్ల వండిన యన్నము, ప్రాగ్భోక్తలకే=తొలుబంతి భోజనముఁ జేయువారలకే, తీరుక్=సరిపోవును (ఆకొలమునకువచ్చిన యతిథులఁ బరిహరింపరామిండేసి వారలకిడుటచేఁ బక్వాన్నము సరిపోవు ననుట.) తీరక్=సరిపోఁగా, నారులకు=ఉపవసులకు, పునఃప్రయత్నె ము=మరలవండుటయొనర్చుట, ఒదవ్వుక్=కలుగును, అంతికక్కుక్=ప్రాయ్యికి, నా...ము - ఆజ్య-సేచేత ఁ దగుపఁడిన, పటముఖ్య-కోకిలు లోనైన

* రవులుకొల్వాసలఁ.

వానియొక్క, లయముఎన్నరు=నష్టమువిచారింపరు, అ...ము - ఆలయ=ఇంటియొక్క, ఆంగడారు=వాసాలయొక్క, లయము = నాశమును, ఎన్నరు = లెక్కింపరు (ప్రొయ్యిమండుటకై నేతిలో బట్టలుదడిపివైచియు వాసాలు పెట్టికివైచియును వానినష్టమును లెక్కింపకుండిరనుట.) అ...ణి - ఆరజనిక=రాత్రివిఱుకును, పచన=పాకమునేయుటచేతను, నాంధ=అన్నములేకయుండిన, గృహిణి = ఇల్లాలు, రామిక్=రాకపోవుటవలన, పడకక్=శయ్యాయందు, మరుఁడు = పచ్చవిల్తుఁడు, పెడపెడనె=పెళపెళమని, ఆర్వక్=వేగిరింపఁగా, ఆజ్జడిక్=ఆముసారునందు, గృహులు=గృహస్థులు, కొగిలిరి=కృశించిరి. (ఆనఁగా దొట్రుపడి రనుట.)

తా. ఆసమయంబునందు నెల్లదిక్కులనుండు సతీపతులంద తాహారమజ్జనశయనాదులయందుఁ గ్లేశము నొందున ట్లెడతెగక జడివానలు గురియుచుండె ననుట.

చ. పిడుగుల కల్కి లోఁ దొలిచి ♦ భీరులు కంచముఁ జల్లుదీధితు
ల్లడపల వెళ్ళిరాఁ బొగలఁ ♦ గావిరిబ్రుంగెడు పుల్గృహంబు లె
ల్లెడఁ గనుపట్టె నూళ్ళ నిల ♦ యెల్లను ముంచి రసాతలంబుపై
విడియఁగ దండు డిగ్గిన సఁవిద్యుద్దురుస్తనయిత్నులో యనఁ. 128

టీ. పిడుగులకుఁ=ఆశనిపాతములకు, అల్కి-వెఱచి, భీరులు=భయస్వభావముగల స్త్రీలు, 'భీరుర్బిభ్యద్భరాజ్ఞా' యని నిఘంటువు. కంచము=భోజనపాత్రమును, లోఁకొలిచి-కడపలకులోపలనేకడిగి, చ...ల్-చల్లు=త్రొప్పినీరుపైటఁ జల్లఁగాఁబుట్టిన, దీధితుల్=కాంతులు, కడపలవెల్లిరాఁ=దేహములదాఁటిరాఁగా, పొగలక్=ధూమములచేతను, కా...లు-కావిరిబ్రుంగెడు=ధూమ్రవర్ణము గప్పినట్టి, (సర్వాకాలమందుఁ దడిసిన గృహములకుఁ బొగచుట్టికొనియుండుట ప్రసిద్ధము.)పుల్గృహంబులు=పూరి యిండ్లు, ఎల్లెడక్=ఏదెసఁజూచినను, ఊళ్ళక్=గ్రామములయందు, ఇలయెల్లను=భూమియంతయును, ముంచి=వానినీళ్ళచేత నిండింపఁజేసి, రసాతలంబుపైక్=పాతాళముమీఁద, విడియఁగిక్=ఆక్రమింపనెలయునని, ద...లో ఆనన్-ఊహ=గొప్పలయిన, దండుడిగ్గిన=భూమియంతసేనాసమేతమైవిడిసిన, సవిద్యుత్=మెఱుపులతోఁగూడిన, స్తనయిత్నులో=మేఘములో, యనునట్లు, కినుపట్టెక్=చూపట్టెను. ఉత్ప్రేక్ష.

చ. గొడుగుల గాలిఁ గూల్చి మతి ♦ కోలలతోడన పాఱి నాన్చఁ జే
డ్డడ జడి మేఘుఁ డట్లకట ♦ పాంథులపైఁ దన కెంతవైరమో
తడిసిన మేన నింకి యది ♦ దారవియోగజవహ్నిఁ గొంత కొం
తుడిపె విధాతరీతి విష ♦ మొక్కొకమా టమృతంబు సేయఁగిక్.

టీ. మేఘుఁడు=జలధరుఁడు, గొడుగులక్=ఛత్రములను, గాలిక్=వాయువు చేతను, కూల్చి=ఎగురఁగొట్టి, మతి=పిమ్మట, కోలలతోడన=గొడుగుకఱ్ఱలుమాత్రము చేఁబట్టి, పాఱక్=పఱువిడుచుండఁగా, జడిన్=వర్షముచేతను, చేడ్పడక్=బాధపడునట్లుగ, నాస్పెన్=తడిపెను, అట్లు=అలాగుతడుపునట్లు, ఆకట = అయ్యో, తనకుక్=మేఘునికి, పాఱులపైక్=పథికులమీఁద, ఎంతవైరమో=ఏపాటివిరోధమో (నాస్పెనని క్రిందికన్వయము.) విధాతరక్ష=విరించియొక్క రక్షణము, విషము=గరళమును, ఒక్కొక్కమాటు=ఒక్కొక్కపర్యాయము, అమృతంబుసేయఁగన్ = సుధగాఁ జేయుటవలన, ఆది=ఆవర్షము, తడిసిన మేనక్=నానినశరీరమంఁదు, ఇంకిక=ఇగిరి, దారవియోగజనిహ్నన్=భార్యలవిరహమువల్లఁబుట్టినయగ్నిని, కొంతికొంతుడిపెన్=కొంతతపడిఁబోఁగొట్టెను. ఈపద్యమునందుఁ బూర్వార్థంబున వ్యాఘాతాలంకారంబు నుత్తరార్థంబున విచిత్రాలంకారము. శ్లో. 'స్యాద్వ్యాఘాతో తథాకారి తథాకార్యక్రియేతచేత్, విచిత్రంయత్ప్రియత్నేశ్చే ద్విపరీతఫలేప్సయోఃా' అని వానికిలక్షణము.

తే. దవులఁ జల్లని దూఱి నంతకమునుపటి
జల్లునీరాని వచ్చునాఁజల్లు మొదలి
గాలి యెలగోలుచేఁ గొమ్మఁగదలి జల్లు
దలపడకమున్ను వంగుళ్లఁ దడిపెఁ దరులు. 130

టీ. తరులు=వృక్షములు, దవులన్=దూరమునందు, జల్లని = వానయనుకొని, దూరన్=వానిక్రిందికిబోఁగా, అంతికమునుపటిజల్లు=దూరముననుండి వచ్చువానకంటెమున్నుగురిసియున్నవానయొక్క, నీరాని=ఉదకముగలవై, వచ్చునాజల్లు=దూరమున వచ్చుచున్నయావానయొక్క, మొదలి=ముందుగవచ్చిన, గాలియెలగోలుచేన్=ఎలగోలుగాలిచేతను, (దండునకు ముందుగాఁబోయి హెచ్చరికచేయుటకు నెలగోలని చెప్పుట ప్రసిద్ధము.) కొమ్మగదలి=శాఖచలనమునొంది, జల్లుదలపడకమున్న=వచ్చుచున్నవర్షము రాకమునుపే, వంగుళ్ళన=నమ్రములైయున్న కొమ్మలు మొదలగువానిచేతను, తడిపెన్=నానెను, పథికుల ననిపూర్వపద్యముననుండుకర్మనధ్యాహరింపవలయును.

చ. రయమున వృష్టికై యొదిఁగి రచ్చలపై విధియింతు రుగ్రతన్
హాయపతిమీఁద దంతిపతి నాతనిపై నృపతిం గజాదిని
ర్ణయముల మొత్తులాడుదురు మబ్బొక యించుక విప్ప విచ్చుమొ
గ్గయి మతి పాఱి పోదురు సమస్తదిశాగతు లైనయధ్వగుల్.131

టీ. స...స్త=సమస్తదిశ=సకలదిశలనుండి, ఆగతులైన=వచ్చినట్టి, అధ్వగుల్=తెరువరులు, రయమునన్=వేగముచేతి, వృష్టికై=వానకై, ఒదిగి=పొంటుచాలకి యు

డంగికొని, రచ్చలపైన్=ధర్మపుచావిళ్ళ యరుఁగులమీఁద,హయపతిమీఁదన్=అశ్వపతిపైని, దంతిపతిన్=గజపతిని, ఆతనిపైన్=ఆగజపతిమీఁదను, నృపతిక్=నరపతిని (అశ్వపతి ప్రబలుఁడు, వానికంటె గజపతి ప్రబలుఁడు,గజపతికంటె నరపతి ప్రబలుఁడనియనుట.) ఊగ్రతన్=కోపముతోడను, విధియింతురు=నిర్ణయింతురు, గజాదినిర్ణయములన్-గజ=యేనుఁగులు, ఆది= మొదలగువానియొక్క, నిర్ణయములన్=నిశ్చయించుటలయందు, మొత్తులాడుదురు=కలహపడుదురు (అనఁగా నశ్వపతియొక్కఁడనియొక్కండును, గజపతియ ప్రబలుండని మతియొక్కండును, నందఱకంటె నరపతి యధికుండనియన్యుండును, వానికంటె వీనికి నశ్వము లెక్కువనియు, వీనికంటె వానికి గజంబులు తక్కువనియు, నీ మొదలగు గజాదిసంఖ్యానిర్ణయాభినివేశములచేతఁ గలహించుచుండుచునుట.) మబ్బు = మేఘము, ఒకయించుకవిప్పక=కొంచెము విడువఁగా, మతి= పిమ్మట,విచ్చు మొగ్గియి=ప్రోగువీడినవారలై, పాతిపోరురు = ఎవ్వరిదారిని వారు వెళ్ళుదురు.

తా. బాటసారులకుఁ గ్రోవి జరగకుండునట్లు జడివానలు గురియుచుండె ననిభావము.

క. తనరె బలిభుక్తతులు నిం
డినగ్రామశ్రీల కతితి ♦ నీలము లగుటం
గనియెఁ దృణగ్రాహిత ననఁ
గొనుకసవులఁ జైత్యతరుల ♦ గూండ్లడుభ్రమలక్. 132

టీ. బలిభుక్తతులు = కాకులగుంపులు, 'ధ్వాంక్షోత్కుళూపపరభృత్కబలిభుగ్వాయసాఆవి'యని యమరము. నిండిన గ్రామశీలకుక్=సంపూర్ణగ్రామలక్ష్ములకు, అతితి= కింపమునందున్న, నీలములగుటక్=ఇంద్రనీలమణులౌటచేత, తనరక్ = ఒప్పెను, చైత్యతరులక్=ఉద్యానపాదపములందు,'చైత్యమాయతనేబుద్ధా బింబేచోద్యానపాదపే' యని విశ్వము. గూండ్లడుభ్రమలక్-గూండ్లడు= గూండ్లుపెట్టుటకొఱకు, భ్రమలక్=తిరుగుటచేతను,కొనుకసవులక్=పట్టికొనిపోవుతృణములచేతను, తృణగ్రాహిత్వక్ = తృణగ్రాహిత్వమును, కనియెక్=పొందెను, అనక్=అనునట్లు, తనరె ననిక్రిందికన్వయము.

తా. నీలములు తృణగ్రాహులుగాన నావిధంబుగఁ గాకుల గుంపులు గ్రామసమీపమునసుండు నుద్యానమందలి చెట్లయందుఁ గూండ్లు గట్టికొనఁజాలకున్న యిచ్చచేఁ గఱచికొనిపోవుచున్న కసవులం జూచఁగా వడియైన గ్రామలక్ష్ములు కింపమునందు గరియించిన హారినుందలి నీలమణులు తృణంబులను గ్రహించుచున్నవో యన్నట్లుగా నొప్పె ననుట.

మ. వసతు ల్వెల్వడి వానకై గుడిసె మోవక రాక తా నాని యే
వసగా నిల్చినజమ్ముగూడఁ బొల మంబ ల్మోయుచుం బట్టి పె
న్ముసురం దీగెడుకాఁపుగుబ్బెతలపెఁన్గుబ్బ ల్పునాస ల్వెలిం
బిసికిళ్లుం బిసికిళ్లు హాళికుల కఁర్పించె న్నభస్యంబునన్. 133

టీ. వసతుల్వెల్వడి=గృహములు బయలువెళ్లి, వానకై = వర్ష బాధానివర్తికొ
ఱకు, గుడిసెమోవన్ రాక=పాలములోఁ గాపునిమిత్తమై వేయఁబడ్డకుటీరముదగిలికొ
నఁగా లోపలికిరాక, తా=తాను,ఆనియే=తగిలికొనియే,పసగా=ఒప్పిదముగా,
ని...డక=నిల్చిన=నిలుపంబడియున్న, జమ్ముగూడ=జమ్ముచేగట్టఁబడ్డగూడను,(జమ్ము
గూడకావలిగుడిసెలోనికి రాక గుడిసెదగిలి నిలిచియుండఁగానను.)పొలమంబోమ్మ
యుచుక = కృషి సేయుభూమికి నంబలిమోచికొనుచు, పట్టి = ధరియించి, పెన్ముసు
రంచున్=జడివానయంచు, ఈ...ల్-ఈగెడు=గుడిసెలోపలం దూరునట్టి, కాఁపు
గుబ్బెతల=కాఁపువాండ్రవనితలయొక్క, పెన్గుబ్బల్=గొప్పనైనకుచములును, పున
స్=పూర్వసస్యంబులైన సజ్జలుమొలయినవియును (పునర్వసుకార్తెయందుఁ జల్లఁ
బడ్డధాన్యములు గనుకఁ బునాసలని వ్యవహారము.) వెలిన్ = వెలుపలను, హాళికులకున్
= కృషిఁజేయు భూద్రులకు, పిసికిళ్లున్=కుచగ్రహణంబులును, పిసికిళ్లు = కంకులు
నల్పటలును, నభస్యంబునన్ = భాద్రపదమాసమునందు, ఆర్పించెన్=ఒసంగెను.

మ. గురుగుం జెంచలి దుమ్మి లేఁదగిరిసాఁకుం దింత్రిణీపల్లవో
త్కరముం గూడఁ బొరంటి నూనియలతోఁ * గట్టావికుట్టారికో
గిరము *లెక్కి తమిం గొమల్పాలము వోఁగ్రేవు ల్మెయు ల్మాకమేఁ
కెరువుం గుంపటి మంచ మెక్కిరి ప్రభుం*ల్వేకాస్తి రెడ్లజ్జడిన్.134

టీ. గురుగున్=కురకటశాకమును, చెంచలి=తుదిన్నకశాకము, దుమ్మి=ద్రోణ
శాకము, లేఁదగిరిసాకున్ = కోమలమైన తంచెపుకూరయును, తింత్రిణీపల్లవోత్క
రమున్=చింతచిగురును, కూడన్=వానితోఁగలిపి, నూనియలతోక్=తైలములతో,
పొరంటి=పొరఁటి, కట్టావి = చుట్టు నావిరి బాటి మిగుల వేఁడియయిన, కుట్టారికో
గిరముల్=కుఱుచయారికకూర్లు, (మూడు సెలలకుఁ బండువవి కుఱుచయారిక అనియు
నయిదుసెలలకుఁ బండువవి పెద్దారికలనియుం జెప్పుదురు.) మెక్కి=తిని,తమిన్=రాత్రి
యందు, కొమల్=కొమకులు,(చెట్లకు శాఖలనంటివారు గనుక నిట్లు చెప్పవచ్చును.)
పాలముపోన్=చేలుగాయుఁబోగా, రెడ్లు = పెత్తనముచేయుకాపులు, ప్రభుల్వే
కాస్తిన్ = అధికారమొకటియబ్బుటచేత, అజ్జడిన్ = ఆ మునుసునంచు, క్రేపుల్ =

* లేమిసి.

దూడలు, మెయుల్=దేహములను, నాకక్=లేహనమొనరింపఁగా, మేఁకెయువుం గుంపటి=మేఁకలయెడుపున పొత్తియుంచిన కుంపట్లుగల, మంచమెక్కి=ఖట్వమారో హించిరి, (వానకుఁదడియు ననిదూడలను మంచపుఁగోళ్లకుంగట్ట నవి దేహములను నాఁకుచుండఁగా శయనించిరనుట).

సీ. మణియష్టిఁ గేలిబ్ఘ్నిణషడ్జసుధ వీను,
లోలాడఁ బ్రొద్దెక్కి ♦ మేలుకాంచి
ఘమఘమవత్నుమఁగంధరాజాంగమ,
ద్దనస్థఁ జిరోష్ణమఁజ్జనము లాడి
మిసిమిదువ్వలువ బఁన్నసరంబు మొగలిజే,
కులఁ దాల్చి జా మెక్కి ♦ కొలు వొసంగి
జాంగలామిషముతో ♦ శాల్యన్న మధికహ,
య్యంగవీనంబుగా ♦ నారగించి

తే. మృగమదము మించుతములంపుటిఱుల మోవి
దలముగా సాగరుహసంతి వెలుఁగ సాధ
శిఖరవాతాయనాగతాఁ చిరరుగంగు
నతదృగవరోధములతోడ ♦ నగిరి నృపులు. 135

టీ. మణియష్టిక్ – మణిమయమైనదండమునంగొన్న, కే...గ్ధ – కేబిర్ఘ్నిణ= పెంపుడుపెనుశ్వపాకుఁడు, షడ్జ=షడ్జస్వరమనియెడు, సుధ = అమృతము, వీనులో లాడక్ – చెవులులనిండఁగా, ప్రొద్దెక్కి – సూర్యోదయంబైన మఱి కొంతసేపటికి, మే లుకాంచి=నిద్రలేచి, ఘ...పైక్ – ఘమఘమవత్=ఘమ్మనినాసించుమన్న, సుమ గంధరాజ=ఈపేరిటి ద్రవ్యమునొక్క, అంగమర్దనపైక్ = నలుఁగుపెట్టినమీఁదట, చిరోష్ణ=మిక్కిలివేడిమిగలయుదకములచేత, మజ్జనములు=జలకములు, ఆడి=సలిపి, (చిరోష్ణమజ్జనముఁజేయుటయున్నందున నుష్ణోదకమని యర్థముఁజెప్ప నిలయును.) మిసిమిదువ్వలువక్ – సరిగ తళతళలాడునుప్పటిని, బన్నసరంబున్ = బన్న సరములను హారములను, మొగలి పోకులక్ = మొగిలిపుష్పాలను, తాల్చి=ధరియించి, జా మెక్కి=జాముప్రొద్దెక్కినవెనుక, కొలువొసంగి=సభఁజేసి, జా ..తోక్ – జాం గిల=మృగభూమియందలి, ఆమిషముతోక్ = మాంసముతోడను, (అనఁగా మృగ భూమియందు సంచరించెడు కోఁజు, పూరేఁడు, ఉడుము, ఏఁదఁబంది మొదలగు వాని మాంసమునుట.) 'పలలంక్రవ్యమామిష'మ్మని యమరము. శాల్యన్నము=రాజనపు పాదమును, అధికహయ్యంగవీనంబుగాక్=అప్పుడు వెన్నగాఁచిననేయి యెక్కుడు

గాఁ గలుగునట్లు 'తత్తుహాయ్యంగవీనం యద్ద్రోగోదోహోద్భవంస్యాత్' అన్నమని యుమరము. ఆరగించి=భోజనముఁజేసి, కస్తూరిమదముమించు=కస్తూరియొక్కసొగఁగుల, తములంపుటిరులు=విడెములుకొనుతులు, (కస్తూరి యధికమగుటనలన నల్లగానుండుట చేత నిరులనుట.) మోవిదళముగాక=పెదవిదట్టముకొఁగా, సాగరుహసంతివెలుఁగన్=అగరుచెక్కతో నించినకుంపట్లు ప్రజ్వలించుచుండఁగా, సౌ...న్-సౌధ=ఉప్పరిగె లయొక్క, శిఖర=వైయుంతస్తులయందున్న, వాతాయన=గవాక్షములనుండి, అగత=వచ్చినట్టి, అచిరరుక్=మెఱుపులయొక్క, అంశు=కాంతులచేతను, నత=వంపఁబడిన, దృక్=చూపులుగల, ఆవరోధములతోన్=అంతఃపుర స్త్రీలతో, 'శుద్ధాంతశ్చావరోధశ్చ' అని యమరము. స్నపులు=రాజులు, నగిరి=అనందించిరి.

వ. ఇట్లు సాంద్రసలిలధారాసారమాసరంబు లగు వార్షికవాసరంబులు ప్రశాంతం బగుటయుఁ దదనంతరంబ. 136

టీ ఇట్లు=ఇవ్విధంబుగా, సా ..లు - సాంద్ర=ఘనమైన, సలిల = ఉదక ములయొక్క, ధార=ధారలయొక్క, ఆసార = సమ్యక్పర్వినిర్వర్షణములచేతను, మాస రంబులు=వ్యాప్తములైన, వార్షికవాసరంబులు=వానాకాలపుదినములు, ప్రశాంతంబగు టయున్=శాంతింపఁగా, తదనంతరంబ=అటుపిమ్మట.

ఉ. రాజమరాళలబ్ధగిరిరంధ్రము శాలివనీశరావలీ
వైజననంబు యజ్వహుతవాజహుతాశము భాస్వదిందిరాం
భోజసమాగమం బుదితభోధభుజంగశయోపచార నీ
రాజనపుల్లహల్లకసరం బుదయించె శరద్దినం బిలన్. 137

టీ. రా...ము - రాజమరాళ=రాజహంసలచేత, లబ్ధ = పొందఁబడిన, గిరి రంధ్రము=క్రౌంచపర్వతముయొక్క బిలము, అగ్నినట్టిది, (అంచలు మానససరోవరం బున వర్షాకాలమువెళ్లఁబుచ్చి శరత్కాలమువచ్చినఁగాఁ క్రౌంచపర్వతపుబిలములోఁబడి పశార్థాదిదేశంబులకువచ్చుట ప్రసిద్ధము.) శాలినీ=రాజహంసీలకు, శరావళీ=రల్లుగం టలసమూహమునకును, వైజనన=ఈయునెలయైనది యును, 'సూతేమాసోవైజననః' యని యమరము. యజ్వ = విధ్యుక్తప్రకారము జ్ఞానుఁజేసినవారిచేత, హుత=హోమముచేయఁబడ్డ, వాజి=హవిస్సుగల, హుతాశము = శ్రౌతాగ్నిగలదియును, (అగ్నిష్టోమయాజులు నూతనాన్న భోజనముకొఱకు వాగ్రయణేష్ట్యాదికి ముఁజేసిన టట, లేక, వాజివాజపేయము గలయవియైనఁ జెప్పవచ్చును. శరద్వాజపేయము ప్రసిద్ధము.) భా...బు - భాస్వత్=వెలుంగుచున్న, ఇందిరా=లక్ష్మికి, అంభోజ=

కమలములతోడి, సహాగమంబు=కలయికగలదియును, (శరద్ఋతువునందుఁ గపలము లకు వికసనముగల్గుటంజేసి వానియందే లక్ష్మి నివసించె ననుట.) ఊ...బు-ఉదిత= జనించిన, బోధ=మేల్కొనుటగల, భుజంగశయ=దానోదరునకు, ఉపచార=పూజ నార్థమైన, నీరాజన=నివాళియయిన, ఫుల్ల=పూచియున్నట్టి, హల్లక=చెంగల్వలు గల, సరంబు=కొలంకులుగ లిగినట్టి, 'హల్లకంర క్తసంధ్యక'మ్మని యమరము. ఆనఁగాఁ జాతుర్మాస్యము లప్పటికిఁ గడచినవిగాన భగవంతుండు నిద్రమేలుకొనఁగా శరల్లక్ష్మి నీరాజనమెత్తెనోయన్నట్టుంబలెఁ జెన్నొందియున్నయెఱ్ఱచెంగల్వలతో నొప్పియున్న కొలంకులు గలదనుట.) శరద్దినంబు=శరద్వాసరము, ఇలన్=భూమియందు, ఉదయించెన్=కనుపడెను, వికసించినచెంగల్వలను నిద్రమేలుకొన్న యీశ్వరునకు శయనోపచారనీరాజనముగా నర్పించినందున నుత్ప్రేక్షాలంకారము.

తా. ఏర్షర్తుధర్మములయిన వర్షించుట మొదలగు చిహ్నములు మాని శరద్ఋతుధర్మములు గానవచ్చె నని తాత్పర్యము.

క. కరము పొగ రెక్కొ నంబర
మురువిద్యుద్దీపకళిక ♦ లుమిసిన ధూమ
స్ఫురణ బొగచూరె ననఁగా
హరిమణిజంబూఫలాసి♦ తామలరుచులన్. 138

టీ. కరము=మిక్కిలి, అంబరము=గగనము, ఊ...ల్లు - ఊరు=ఆధికమైన, విద్యుత్=మెఱుపులనియెడు, దీపకళికలు=దీపాంకురములు, ఉ...ణన్-ఉమిసిన=చిమ్మినటుంటి, (శ్లో. 'నిష్ధూమ్యాతోర్ధ్వవాంతాదిగౌణవృత్త్యోపాశ్రయమ్, అతిసుందరమవ్యక్తక్రమ్యకిత్యోవిగాహతే'అనిఆచార్యదండి చెప్పియున్నారుగాన నుమిసిన-అనునది మొదలగువానికి గౌణార్థములెకాని ముఖ్యార్థములు చెప్పఁగూడదు.) ధూమ=పొగయొక్క, స్ఫురణన్=స్ఫురించుటచేత, పొగచూరెనఁగాన్=ధూమిత మాయెనో యన్నట్లు, హ...లన్-హరిమణి=ఇంద్రనీలములవలెను, జంబూఫల=నేరేడుపండ్లవలెను, ఆసిత=నల్లనై, అమల=స్వచ్ఛములైయున్న, రుచులన్=కాంతులచేతను, పొగరెక్కెన్=మదించెను. ఉత్ప్రేక్షాలంకారము.

ఆ. సాంధ్యరాగలహరి ♦ సామిరంజితములై
తిరిగె మింట నిదుర ♦ దెలిసినట్టి
యిందిరాధిపతికి ♦ నెత్తుకర్వూరనీ
రాజనంబు లన శ♦రద్ఘనములు. 139

టీ. శరద్ఘనములు=శరత్కాలమేఘములు, సా...లవి - సాంధ్య=సంధ్యాసంబంధియయిన, రాగ=రక్తిమయొక్క, లహరి=తరంగములచేతను, 'మహత్యుల్లోలకల్లో

తా లమార్యత్రలికేసమే' అని యమరశేషము. సామి=సగము, రంజితములై=కెంపువర్ణములుగలవిగాఁ జేయఁబడినవై, ని...కిన్-నిదురదెలిసినట్టి=నిద్రమేల్కాంచిన, ఇందిరాధిపతికిన్=లక్ష్మీరమణునకు, ఎ...నన్-ఎత్తు=పట్టినటువంటి, కర్పూరనీరాజనంబులనన్=ఘనసారపునివ్వాళ్ళలోయన్నట్లు, మింటన్=ఆంతరిక్షమునందు, తిరిగెన్=సంచరించెను, 'సామిత్వర్థేజుగుప్సనే' యనియు, 'ఇందిరాలోకమాతామా' యనియు నమరము. ఈ త్ప్రేక్షితాలంకారము.

చ. అలిగరుదంచలామల తఁదంతరబింబిత యయ్యెఁ బొకని
ర్గళితమహాఫలౌఘహరితచ్ఛదకర్కరికాపనాలి నాఁ
గలమవన భృమచ్ఛకని కాయములోపల సాంధ్యరక్తిమం
బలఁతిగఁ దాల్చి మింటఁ గనఁనయ్యె విపాండుపయోదఖండముల్.

టీ. వి...ల్-విపాండు=మిగులఁ దెల్లనైన, పయోద=మబ్బులయొక్క, ఖండముల్=శకలములు, కం...ము-కలమునన=పండినరాజనపుచేలమీఁద, భృమత్=తిరుగుచున్న, శుకనికాయము=చిలుకలగుంపు, లోపల=శరత్తాలమేఘములలోపల, సాం...బు-సాంధ్య=సంధ్యాకాలసంబంధియైన, రక్తిపుంబు=ఆరుణ్యమును, అలఁతిగ=కొంచెముగా, తాల్చి=ధరియించి, పాం...లి-పాక=పండుటచేతను, నిర్గళిత=మిక్కిలి విరిసిన, మహత్-గొప్పవైన, ఫల=పండ్లయొక్క, ఔఘ=సమూహముగల్గియు, హరిత చ్ఛద=పచ్చనియాకులుగల, కర్కరికానాలి=దోసతోఁటలగుంపు, అం...త-ఆలి=తుమ్మెదలయొక్క, గరుత్=అక్షులయొక్క, అంచల=కొనలనలెనున్న, అమల=నిర్మలమయిన, తత్=ఆకాశమయొక్క, అంతర=నడుమును, బింబితయయ్యె నాన్=ప్రతిఫలించెనో యన్నట్లు, కనన్నయ్యెన్=చూడనొప్పెను. ఈ త్ప్రేక్షితాలంకారము.

తా. పండినపైరులమీఁద సంచరించుచున్న చిలుకలగుంపును దమయం దించుకంతసంధ్యాకాలికరక్తిమము ధరియించిన తెల్లని మేఘఖండములును బరిపక్వములై పండి విరిసిన గొప్పపండ్లను బచ్చనియాకులునుం గల దోసతోఁటలు ద్విరేఫముల యొక్కలయొనలనలె సైగిన్యము గలయయ్యాకాశమునందుఁ బ్రతిఫలించెనో యన్నట్లుండెననుట.

క. ఘుణగణవిహరణఁ జివికిన
మణిధసువునఁ దొరఁగు నుసి సంమానములై ద
ర్వణనిభనభమునఁ బరిణత
శ్రేణకణహారిణములు పాండు జలదము లొలసెన్. 141

టీ. ఘు...ణన్-ఘుణ=నుసిపురుగులయొక్క, గణ=సమూహముయొక్క, విహరణన్=సంచారముచేతి, చి...నన్-చివికిన=వానలపుఁదడిసి శిథలమయిన, మణి

ధనువునక్=ఇంద్రధనువునంయుండి,తో...లు ఐ-తొరఁగు=పడుచున్నటువంటి,నుసిస మూనములై=పరాగసదృశములై, పరి...లు-పరిణత=పరిపక్వములయిన, శణ=జనపనారయొక్క, కణ-లేశములవలెను, హరిణములు=తెల్లనైనటువంటి, పాండుజలదములు=తెల్ల మబ్బులు, ద...నక్-దర్పణ=ఆద్దముతోడను, నిభ = సమానమయిన, నభమునక్=ఆకాశమందు, ఒలసెక్=సంచరించెను. శరత్కాల మేఘము లను మణిధనువుయొక్క పరాగములని యుత్ప్రేక్షించినఁగను నుత్ప్రేక్షాలంకారము.

క. రవిశశిముకురములు శర
ద్యువతి మెఱుఁగుఁబెట్టుభూతి యో యనఁ బర్వెన్
బవనాహతస్పష్టచ్ఛద
నివహపరాగంబు దివికి నిర్మలకాంతిన్. 142

టీ. ర...లు-రవిశశి=చంద్రసూర్యులనియెడు, ముకురములు = ఆద్దములను, శరద్యువతి=శరద్ఋతువనుజవరాలు, మెఱుఁగుఁబెట్టు=కాంతిఁగలుగఁజేయునట్టి, భూతి యో యనన్=భస్మమో యనఁగా, ప...బు-పవన=వాయువుచేతను, ఆహత=ఎగురఁగొట్టఁబడిన, స్పష్టచ్ఛద=ఏడాకుల యురంట్లయొక్క, నివహ=సమూహముయొక్క, పరాగంబు=పుప్పొడి, దివికిన్ = ఆంతరిక్షమునకు, ని...తిన్-నిర్మల = స్వచ్ఛమయిన, కాంతిన్=తేజస్సుచేతను, పర్వన్=వ్యాపించెను. ఈ త్ప్రేక్షాలంకారము.

తా. లోకమునం దద్దమునకు నచ్చిన మాలిన్యమును భస్ముచేతఁ దుడుచుట ప్రసిద్ధముగాన నటు వర్షాకాలమందుఁ జంద్రసూర్యు లనునద్దములకు నైర్మల్యము దక్కునపడఁగా వానికి మెఱుఁగెక్కించి చక్కఁబఱచుటకై శరద్వనిత యుంచిన విభూతియో యనునట్లాసమయమందు స్పష్టచ్ఛదపరాగములు గాలిచేత నెగరఁగొట్టంబడి యంతరిక్షమున వ్యాపించె ననుట.

స్రగ్ధర. సంభూతజ్ఞప్తివాతాశనశయనము విశ్వంభరుం డూఁదిలేవం
గంభీరప్రక్రియామగ్నత డిగు జగతిం గ్రమ్మగా దోఁచు వర్షా
దంభోళిస్థూలరంధ్రోద్గతసితపృథుపా తాళజాతాంబుధారా
స్తంభంబు ల్పోలె నెన్నం బ్లవళరుచిశర స్తంభపఙ్క్తిం జనించెన్.

టీ. స...ప్తిన్-సంభూతి=జనించినట్టి, జ్ఞప్తిన్=మెలకువచేతను, వాతాశన శయనమున్=శేషపర్యంకమును, విశ్వంభరుండు=శ్రీమహావిష్ణువు, 'విశ్వంభరః స్థిర ధీర్జి ష్ణ్వి'వత్యాదిసంజ్ఞాతః యనియమరము. ఊఁదిలేవన్=ఊనికొనిలేవఁగా,గం...తన్-గంభీరప్రక్రియా=నిమ్న ప్రకారమునవట్లు, మగ్నతన్=మునుంగుటవల్లను, డిగు=క్రిందికినడఁగినట్లై,జగతిన్=భూమియందు, క్రమ్మగాన్=పట్టముగా, తో...ల్-తోఁ మ=కొనఁబచ్చున్న,వర్షా=వానాకాలమందలి,దంభోళి=పిడుగులయొక్క,-,స్థూలరంధ్ర

= గొప్పబెజ్జములవలన, ఉద్గత=బయలుదేఱిన, పృథు=గొప్పలైన, సిత=తెల్లనైన, పాతాళజాత = పాతాళలోకమందుఁబుట్టిన, అంబుధారా స్తంభంబుల్‌పోలెన్ = స్తంభములవంటి యుదకధారలవలె, శర స్తంభప జ్ఝిక=అల్లుకొండలవరుసయందు, ఎన్నుల్=కంకులు, ధవళరుచిక=తెల్లనికాంతితో, జనించెన్=పుట్టెను. ఇందు తొల్లి యొక్క యెన్నులను బిడుగులరంధ్రములనుండి బయలువెళ్ళినట్టి పాతాళజలధారా స్తంభములుగా నుత్ప్రేక్షించినగనున నుత్ప్రేక్షాలంకారము.

తా ఆశరద్భతువునం దేదిక్కునఁ జూచినను తొల్లుపొదలు ఎన్నులు దీసి తెల్లగాఁ బ్రకాశించుచుండె ననుట.

తే. నీరజేక్షణుఁడవ్వేళ ♦ నిద్ర దెలిసి
యడుగుఁ దనమీఁద మోప నో♦యవనిరమణి
కంటకితగాత్రి యయ్యె నాఁగా విపాక
పరుషకంటకశాలిమం♦జరులు వొలిచె. 144

టీ. నీరజేక్షణుఁడు=విష్ణుదేవుఁడు, అవ్వేళన్ = ఆ శరత్సమయమునందు, నిద్రదెలిసి=నిసురమేల్కని, అడుగున్ = పాదమును, తనమీఁదన్ = భూమిపైని, మోపనో=ఉంచఁగానో, అవనిరమణి=భూదేవి, కంటకితగాత్రియయ్యెనాఁగాన్ = పులకితాంగియయ్యెనన్నట్లు, విపాక=పండుటచేత, ప...లు - పసిమి = వాడియై యున్న, కంటక=ముండ్లుగల, శాలిమంజరులు = సన్నవరియన్నులు, పొలిచెన్ = ఒప్పెను. హేతూత్ప్రేక్షాలంకారము.

తా. పండి ముసురైనందున వాడిమి గలిగియున్న ముండ్లతోనుండు సన్ననరి యెన్నులం జూడఁగా నా శరద్భతువునందుఁ గమలాప్తుండు నిద్ర లేచి యడుగుఁ దనమీఁద నుంచుటచేత నాభూదేవి కంటకితగాత్రి యాయె ననునట్లుండె ననుట.

మ. స్ఫుటభూయోహృతిశంక వార్ధి నినగ♦శ్మి ల్మిన్ను చేర్పం దటి
చ్ఛట లౌర్వంబుగఁ గారుగొంచు ఘనమై♦తొ్మ్రగ దీర వర్షింప న
చ్ఛోటనుం దోఁచి గ్రసింపఁ బోలుఁ గలశీ♦సూనుండు గాకున్న నో
కొ్కటఁ దారాగ్రహభాస్కరేందుమణిశు♦క్తుల్వ్యక్తమై తోఁచునే.

టీ. స్ఫు...కన్ - స్ఫుట=వ్యక్తమైన, భూయోహృతిశంకన్=అగస్త్యుండు మరలఁబోనముఁజేయు ననుభయముచేత, 'శంకాహితర్కభయయోగాఃఁ' అని యమరము. ఇనరశ్ముల్=సూర్యకిరణములు, వార్ధిన్=సముద్రమును, మిన్నుచేర్పన్ = అంతరిక్షమును బొందింపఁగా, (సూర్యకిరణములు సముద్రోదకములను మేఘములందుఁ జేర్పఁగానగును.) తటచ్ఛటలు=విద్యుత్సమూహములు, ఔర్వంబుగన్ = బడబాగ్నిగా,

కారుకొంచక్ = నల్లనిదై, ఘనమై = మేఘమై, క్ష్మాక్ = భూమిని, తీరవర్షింపక్ = ఉదకమంతయు వానలుగురియఁగా, ఆంధ్రోటనుక్ = ఆ యాకాశమునందును, గలశీ సూనుంచు = అగస్త్యుఁడు, తోఁచి = కనుపించి, గ్రసింపఁబోలుక్ = సముద్రోదక మును భానముఁజేసెఁగాఁబోలు, కాకున్నక్ = అట్లుగాకుండెనేని, ఒక్కటక్ = ఏకరీతిఁగా, తా...ల్ - తారా = చుక్కలను, గ్రహ = అంగారకాదిగ్రహములను, భాస్కర = సూర్యుఁడును, ఇందు = చంద్రుఁడును, (ఆనియెడు) మణి = రత్నములను, శుక్తుల్ = ముత్యపుచిప్పలను, వ్యక్తమై = స్ఫుటమై, తోఁచునే = కానవచ్చునా, కాన రాఁపనుట

తా. శరత్సమయమున నంతరిక్షమందు మేఘములు లేక, నక్షత్ర సూర్యేందు వులు స్ఫుటముగఁ బ్రకాశించుటను నగస్త్యోదయంబగుటను జూడఁగా బూర్వ మగ స్త్యునికి వెఱచి మేఘరూపమును వహించి యాకాశమును దిందియున్న సముద్రుని నగ స్త్యుండు మరలఁ బానముజేసియుండును. లేకపోయెనేని యందందు తారాగ్రహము లనియెడు రత్నములను సూర్యచంద్రు లనుముత్యపుచిప్పలను గానవచ్చుటకుఁ గారి ణంబు లేదనునట్లు తోఁచుచుండెననుట.

చ. అలమలయాద్రి గుంభభవుఁ డన్కతకంబు శరద్ఘకుండమం
డలిఁ బ్రతిబింబకై తవముఁనం దమ కిచ్చిన వారిదేవత
ల్లోలఁకుల కేలఁ దాఁప నిడి ♦ తోమఁ గలం కడఁగెం దదీయత
ప్తులతకు హ్రస్వ మాఁకె కరి ♦ తారక లంబువుఁ దేర్చునే యనక్.

టీ. అ...న్ - అల = ప్రసిద్ధమైన, మలయాద్రిక్ = పటీరపర్వతమునందున్నట్టి, కుంభసంభవుఁడు = అగస్త్యుఁడని, 'అగస్త్యః కుంభసంభవః' యని యమరము. అక్ = కత కంబు = అనుచిల్లగింజను, 'కతకఃకతకీఫలమ్ కాంతికృత్తన్నిరత్నేమాల. శ...క్ = శర త్తు = శరదృతువునను, కుండమండలిక్ = సరస్సుమూహములందు, ప్రతిబింబకై తవముక్ = ప్రతిఫలనవ్యాజముచేతను, తమకున్ = ఆవారిదేవతలకు, ఇచ్చినన్ = ఇయ్యఁగా, వారి దేవతల్ = జలదేవతలు, తోఁ = ఒడిలి కేలన్ = తెరంగిములను హస్తములచేతను, తాఁపనిడి = మెట్టుగాఁదిమిరాఁదఁ బట్టి, తోమన్ = ఆరగిఁదీయఁగా, కలంకడఁగెన్ = కాలుష్యము దీఁచెను, తదీయ = ఆ యగస్త్యుని సంబంధియైన, తప్తులతకున్ = ఆ చిల్లగింజాలకు, హ్రస్వమాఁకె = చిన్నదాఁటెనే, కరి = సాఁకీ, (చిల్లగింజ నకుక్కనే తాచినంచన హ్రస్వమాయె ననుట.) (అట్లుగాకుండెనేని) తారకలు = నక్షత్రములు, అంబువున్ = ఉదకమును, తేర్చునే = తేటగాఁజేయునా, చేయవనుట. అనక్ = అనునట్లు, కలం కడఁగె నని క్రిందికన్వయము యూపకాష్ఠప్రాణితాపహన్త్యుత్థాపితోత్పేక్షాలం కారము.

చ. ఇలకు సుధాసమత్వము వహింప శరజ్జలజాక్షీ కుండమం
డలి సలిలంబు కల్మష మడంగ మొగు ల్వీరియెండ గాయుచో
జిలుకు నిశారజఃపటలి ♦ చెన్ను వహించె దరంగపఙ్క్తిపై
దళదరవిందకైరవక♦దంబకడారపరాగపూగముల్. 147

టీ. తరంగపఙ్క్తిపైక్=కదుళ్లబంతిమీద, ద...త్ - దళత్=వికసించుచున్న, అరవింద=పద్మములయొక్కయు, కైరవ = కలువలయొక్కయు, కదంబ=సమూహములయొక్క,కడార=పచ్చనైనటువంటి, 'కడారకపిలపింగ' యని యమరము.పూగముల్=సమూహములు,'పూగోవితానంప్రకర' యని యమరము ఇలకున్=భూమికి, సుధాసమత్వము=అమృతసామ్యము, వహింపక్=పొందునట్లు, శరజ్జల జాక్షి=శరత్కాలమను స్త్రీ,కుండమండలిక్=కొలంకులయందు,'కుండంపిశరేతోయాధారవిశేషేచవహ్నిగర్తేచ, కుండోజారాజ్ఞాతస్యభర్తృకాయాం కమండలౌ కుండీ' యని రత్నమాల. సలిలంబు=ఉదకము, కల్మషమడంగక్ = కలుషముపోవుటకు, మొగుల్=మబ్బులు, విరి=విరిసిన, ఎండగాయు నోక్=ఎండతపింపఁగా, చి...లి=చిలుకు=చల్లఁబడినటువంటి, నిశారజఃపటలి = పసపుపొడిరాశియొక్క, చెన్ను=సౌందర్యమును, వహించెక్=పొందెను.

తా. ఆసమయంబున వికసించిన తామరలయొక్కయుఁ గలువలయొక్కయుఁ బరాగములు తరంగముల పైఁ బడి శరద్ఋతు వను స్త్రీ యుదకములోని కల్మషము మడఁగించి రుచిఁబుట్టించుటకొఱకుఁ జల్లిన పసపుపొడివలె నుండె ననుట.

ఉ. హేచ్చినమైత్రిఁ బద్మినుల ♦ కెల్ల ఘనాత్యయకారకుండు సౌ
మ్మచ్చుపడంగఁ జేయుటకు ♦ నై యలక్రించనగంబుపేరిక
మ్మచ్చున నీడ్చుశర్వగిరి ♦ యందలి వెండిశలాకపిండు నా
వచ్చి మరాళమాలికలు♦వ్రాలెఁ గొలంకులఁ జక్రవాకతిక్. 148

టీ. హేచ్చినమైత్రిక్=అతిశయించినస్నేహముచేత,పద్మినులకెల్లక్=తామరలొలంకులను (పద్మినీస్త్రీల) కంతయును, ఘనాత్యయ = మేఘావసానమునెడు (అనఁగా శరద్ఋతువునందు.) కారకుండు=ఆగసాలవాఁడు, సౌమ్యు = భూషణము, అచ్చుపడంగక్=సముచితముండులాగున, చేయుటకునై=తీఁగెగా నొనరించుటకై, అల=ప్రసిద్ధమైన, క్రౌ...నక్ - క్రౌంచనగంబుపేరి = క్రౌంచపర్వతమనియెడు పేరుగల, కమ్మచ్చునక్ - వెండిబంగారు తీఁగెతీయునట్టి యొక్కకమ్మచ్చువలెక్క=ప్రజముండు, ఈ...నాన్-ఈడ్చు-లాగెడు, శర్వగిరియందలి = కైలాసపర్వతమునందున్న, వెండిశలాకపిండునాన్=రజతపుతీఁగసమూహమో యనునట్లు, మరాళమాలి

కలు=హంసలబంతులు, వచ్చి=ఏతెంచి, కొలంకులన్=సరస్సులయందు, చ...తిన్-చక్ర=సుడిగాలియొక్క, ఝంకృతిన్ = ఝంకారముతోడను, వ్రాలెన్ = దిగెను. (ఆనఁగా విస్తరించి హంసలు వచ్చె నని భావము).

తే. కుంభజుఁడు వార్ధితోఁ గ్రోలి ♦ కుక్షి నున్న
మించుముక్తాచ్ఛటలె క్రుమ్మరించె ననఁగ
జలజదళములఁ దేటలుఁ ♦ జవులునయిన
యంబుకణములు వొలిచెఁ బద్మాకరముల. 149

టీ. కుంభజుఁడు=అగస్త్యుఁడు, వార్ధితోఁగ్రోలి=సముద్రముతోఁగూడఁ బానముచేసి, కుక్షినున్న=ఉదరములోనున్న, మించు=అతిశయించిన, ముక్తాచ్ఛటలె-మౌక్తికసమూహములే, క్రుమ్మరించెనఁగ-మనుడదిగునపుడుబోసెనోయనఁగ, జలజదళములన్=తామరాకులయందు, తేటలు-స్వచ్ఛమైనటువంటియు, చవులునైన=రుచిగలవియునైన, (ముత్యాలలో నొక్కలెక్కకు చవియునిపేరుగనుక నవియనియు నర్థము.) అంబుకణములు=ఉదకబిందువులు, పద్మాకరములన్-పద్మ=తామరలకు, ఆకరములన్=గనులైన కొలఁకులయందు, పొలిచెన్=ఒప్పెను.

చ. కెరలుస్రవంతిపైయిసుక ♦ క్రిందగువేళ నినుండు మేఘపుం
దెర సనఁ జల్లఁగా విరహఁదీప్తకరస్ఫుత మౌసజీరకో
త్కరగుడ మట్ల పద్మినులఁ ♦ గ్రమ్మునకేసరమాధ్వి పొల్చెఁ బ్రై
గర మరుదారె దేంట్లు సెకఁగందినముత్తెపుసేసలో యనన్. 150

టీ. కె...క - కెరలు=ప్రవహించుమన్న, స్రవంతి=నదులయందు, 'స్రవంతీ నిమ్ను గాపా'యని యమరము. పైయిసుక=ప్రవాహవేగముచేత నీళ్లతోఁగలిసి పైగాఁ బ్రవహించుచున్నయిసుక, క్రిందగువేళన్ = ఆముగుఁబట్టినప్పుడు, (వేగముతగ్గినప్పుడిసుక క్రిందఁబడుట ప్రసిద్ధము.) స్రవంతియనఁగా నిసుకపోసియుండు ఘటికాయఁ త్రమునకును బేరుగనుక దానిలోఁ బైయిసుక క్రిందికిరాఁగాననియు నర్థము) ఇనుఁడు=సూర్యుఁడనునాయకుఁడు, 'ఇనస్సూర్యేప్రభౌ'యని యమరము. మేఘపుందెరసన=మేఘమును తెరదీయఁగా, చల్లఁగాన్=చిలుకరింపఁగా (ఉంచగాననుట.) వి...ముత్తెట్లు - విరహ-వియోగవేదనచేత, దీప్త=వెచ్చనైన, కర=హస్తమందు, ప్లుతమౌ=తేలుమన్న, సజీరకోత్కర=జీలకఱ్ఱతోఁగూడిన, గుడమ-బెల్లమునలె, పద్మినులన్=తామరదీగెలనియెడుపద్మినీజాతిస్త్రీలయందు, క్రు...ధ్వి - క్రమ్ము=వ్యాపించినట్టి, సకేసరమాధ్వి = కేసరములతోఁగూడినమకరందము, పొల్చెన్=ఒప్పెను, 'పద్మినీకరిణీశ్రీ స్త్రీ సనోజనలినీషుచ' యని రత్నమాల. (విరహతాపతప్తమైన హస్త

మంగుడ మించఁగాఁ గరఁగి సాకమైనట్లు మకరంద ముండెననుట.) తేంట్లు=భ్రమరములు, సెకక్ = తాపముచేతను, కం...లోఅనక్ - కందిన = కమలినటునెంటి, ముత్తెపుసేసలోయనక్ = ముత్యాలతలంబ్రాలోయనునట్లు, పైక్ = ఊపరిభాగమంగు, కరము=మిక్కిలి, ఆరుదారెక్ = ఒప్పెను. ఉత్ప్రేక్షాలంకారము.

చ. జలజదళస్థతోయములు ♦ సందుల క్రిందుగఁ దోఁచుమింటిసీ
డలుఁ గనుపట్టె నత్తెఱఁ దఁటాకముల న్లఘిమంబు రెంటిలోఁ
దెలియఁ దరంగఁ బైకెగయు ♦ తేఁటులచేరులఁ దూన్పఁ దోయము
ల్పలుచనఁ దేలె మిన్నడుగుఁబట్టెఁ గడుం దళవాటనో యనక్.

టీ. జ...లు - జలజదళ=పద్మపత్త్రిములయంగు, స్థ=ఉన్నటునంటి, తోయ ములు=ఉదకములును, సం...గక్ - సంగుల = ఆ పద్మపత్త్రిములసందులయొక్క, క్రిందుగక్=ఆధోభాగమునంగు, తో...లు - తోఁచు=కనుపించుచున్న, మింటి నీడలుక్—ఆకాశముయొక్క ప్రతిఫలనములును, ఆ త్తెఱక్=ఆ శరత్సమయమునంగు, లఘిమంబు=చులకదనము, రెంటిలోక్=ఆకాశజలములలోను, తెలియక్—ఎఱుంగు టకొఱకు, తరంగఁబైకెగయు=కెరళ్లిచేతఁ బైకెగయుచున్న, తేఁటుల—తుమ్మెదలని యెడు, చేరులన్—దారములచేతను, తూన్పక్=తామరాకులనియెడు తూనికసిబ్బల యంగుఁ దూఁపగా, తోయముల్=ఉదకములు, పలుచనక్ - తేలికయగుటనెల్ల, తేలెక్—పైకిదేలెను. మిన్ను=ఆకాశము, కడుగ్—మిక్కిలినియును, దళవాటనో=సందవాటచేతనో, అడుగుబట్టెన్=క్రిందికిబోయెను. అనక్—అనఁగా, తఁటాక ములక్=సరస్సులయందు, కనుపట్టెక్=చూపట్టెను.

తా. తామరాకులసయినుండు నీరును, వానిసంగులయంగుఁ బటాకములోని యుదకమునఁ బ్రతిఫలించిన యాకాశముయొక్క నీడలనుజూచి, యాకాశము తేలికో, లేక యుదకములు తేలికయో, చూత మను సంకల్పముచేతఁ దెంట్లను వారములు గల పటాక మనుతక్కి చయంగుఁ దూనికవేయఁగా నుదకములు పలుచన గనుక మిగిలికి నెచ్చెను ; మిన్ను దళవాటగనుక నడుగుఁబట్టెను.

మ. ఇలకు న్వేగిగుఁగ బండుతీరవన పుం♦డ్రేక్షుచ్ఛట ల్దీపు ల
గ్గలమై వ్రాల నురుస్వనంబు లెసఁగం♦గాఁ ద్రిప్పు రాట్నంపు గుం
డ్రలు నాఁ దేనెకొలంకులం బొరలి పాఁర న్విచ్చు పంకేరుహం
బుల నాడెం దొలుసంజఁ దేటివలయం ♦ బుల్లారఘుంకారముల్.152

టీ. ఇలకున్=భూమికి, వ్రేగుగన్=బగువగునట్లు, పరి...ల్ - పండు = పరి పక్వమైన, తీర=వరియందలి, వన = ఉద్యానవనమంచెన్న, పుండ్రేక్షుచ్ఛటల్ = చామాలచెఱకుగుంపులు, 'రసాలఇక్షుస్తద్భేదాः పుండ్రకాంతారకాదయः' అని య

మరము.) తీపులు=మాధుర్యములు, అగ్గలమై=అతిశయమై (రసమువిస్తరించియనుట), వ్రాలన్=మీఁదవంఁగా, ఉరుస్వనంబులు=అధికమైనధ్వనులు, ఎసఁగంగా=ఒప్పఁగా, త్రిప్ప=త్రిప్పఁబడుచున్న, రాట్నంపుగుండ్రలునాన్=చెఱకుగానిగయొక్క కోలలో తుఁగా, తేనె=మకరందము, కొలంకులన్=సరస్సులయందు, పొరలిపాఱన్=లుంఠితమై ప్రవహింపఁగా, విచ్చు=వికసించుచున్న, పంకేరుహంబునన్=పద్మములయందు, తారఝంకారముల్=గంభీరములయినధ్వని విశేషములుగల, తేటి... బుల్-తేటి=తుమ్మెదలయొక్క, వలయంబుల్=మండలాకారభ్రమణంబులు, తొలుసంజన్=ప్రాతస్సంధ్యయందు, అడెన్=తిరిగెను. ఉత్ప్రేక్షాలంకారము.

తా. తీరమందలి చెఱకులు వంగి తటాకములలోనున్న కమలములమీఁదఁ బడియుండ నా కమలంబులయందలి మకరందములు సరస్సులలోఁ బొరలి పాఱుచుండఁగా నందు మండలాకారభ్రమణంబులు సేయుచున్నతుమ్మెదలయొక్క ధ్వనులు చెఱకుగానిగకోలలధ్వనులవలె నుండెను.

సీ. హాలనమత్కదళికాంధాభతిర్యఙ్ముఖా,
స్యమునఁ గొమ్మొకటి మోఁసనఁగఁ గ్రుంగఁ
గటముల డిగి చిబుకమున రేఁ బేరిన,
మద మంజనగ్రంథిమాడ్కి మెఱయ
ఛిద్రోత్థహతవలత్కద్రూజ మనఁ జుట్టు,
తో విప్షతో దరిఁ దొండ మాడ
తెల్లుపెల్లలు నీటఁ ద్రెళ్లి ఫేనము వండు,
నయి పునఃప్రావృడాశయము నొసఁగ

తే. ఘనరజోవృష్టికై మీఁదికన్ను మొగుడఁ
గటిదెనలు నిక్క బరితోలు గదలఁ గీలు
మదము తిక్కత నదులకేఁ దదనుకృద్వృ
షాలితోఁ దేంట్లు పఱవఁ గోరాడఁ గరులు. 153

టీ. హ...నన్ - హల=నాఁగేటినుక్కి చేత, నమత్=వంగుచున్నటువంటి, కదళికాంధాభ=అనంటెనుంపసామ్యముగల, తిర్యక్=అడ్డముఁగా, ముత=వంగినటువంటి, ఆస్యమునన్=ముఖమందు, కొమ్మొకటి=ఒకవిషాణము (దంతమనుట), మోసనఁగన్=ఆకువిప్పనియరటిమొలక యునునట్లు, క్రుంగన్=వంఁగఁగా, కటములన్=గండస్థలములుండి, డిగి=జాఱి, చిబుకమునన్=గడ్డమందు, రేన్=రాత్రియందు, పే...ము=పేరిన=ఘనీభవించిన, మదము=దానము, అంజనగ్రంథిమాడ్కిన్=కాటుకకడబ్బి

వలెను, మెఱయక=ఒప్పఁగా, భి...ము - భిద్రోత్థ=రంధ్రమువలన బయలువెడలి నట్టియు, హత=కొట్టఁబడినదిగనుక, వలన్=మట్టుకొనుచున్న, కద్రూజముఆనక=సర్పమో యనఁగా, చుట్టుతోక=పెనఁచికొనుటతోడ, విప్పతోక=విడఁదీయుటతోడను, దరిక=నదీకూలమందు, తొండము=శుండాదండము, ఆడక=చలించుచుండఁగా, ఱెల్లు=శరములు, పెల్లలు=మంటిగడ్డలును, నీటక = ఉదకమునందు, త్రెళ్లి=పడి, ఫేనము=నురుఁగును, పండును=ప్రవాహముతోఁగూడిపోవుచున్న బురదయును, ఆయి=ఆయినదై, పు...మున్-పునఃమరలను, ప్రాపృడాశయముక=వర్షాకాలమనుబుద్ధిని, ఒసఁగక = పుట్టింపఁగా, (అనఁగాఁ దెల్లనిఱెల్లు నురుఁగుగా మంటె పెల్లలు వండునుగానున్నంచున వర్షాకాల మను బుద్ధిని బుట్టించెననుట.) ఘనరజోవృష్టికి-ఘన=అధికమైన, రజఃపరాగముయొక్క, వృష్టికి=వర్షమువలన (చల్లుట వలన ననుట.), మీఁదికన్ను=పైనేత్రము, మొగుడక=మూయఁబడఁగా, కటితెసలు=మొలప్రక్కలు (పిఱుఁదు ప్రక్కలనియుం జెప్పదగును), నిక్కన్-పైకెగయఁగా, బరితోలు=పార్శ్వమందున్న చర్మము, కదలక=చలింపఁగా, కీలు=స్రవించుచున్న, మదము=దానోదకము, తిక్తకత=సౌగంధ్యమును, నదులకుక=సరిత్తులకు, ఈక=ఒసఁగఁగా, 'కటుతిక్తకషాయాస్తుసౌరభ్యే2పిప్రకీర్తితాఃయని యాదనము. తెత్త=తెమ్మును, అనుకృత్=అనుకరించుచున్న (పోల్చినయనుట.), వృషాలితోక=వృషభసమూహముతోఁగూడను, 'సుకృతేవృషభేవృషఃయనియమరము. తేంట్లు-తుమ్మెదలు, పఱపెక=తమవ్యాపారమునకు వెఱచి పాతిపోఁగా, కిరులు=ఏనుఁగులు, కోరాడను=తిర్యగ్దంతప్రహారముఁజేసెను. ఉత్ప్రేక్షాలంకారము.

శా.గండద్వంద్వగళత్కరాళమదరేఖల్ ఫుల్లసప్తచ్ఛదా
ఖండశ్రోదసిత ల్పికీర్ణకములై ◆ కర్ణద్వయి న్మించఁగాఁ
గొండ ల్పిల్విన మన్ను కత్తులగతిం ◆ గొమ్మొం గొన ల్ముంపవే
దండంబు ల్చవుదంతు లౌటఁ దెలిపెం ◆ దండెత్తి భూపాలికిక.154

టీ. గం...ల్-గండద్వంద్వ=కపోలద్వయమువలన, గళత్=జాఱుచున్న, రాళ=దట్టమైన, 'కరాళోదంతురేతుజ్జే'యని రత్నమాల. మదరేఖల్ = దానప్రవాహపుచాల్లు, ఫుల్ల...ల్-ఫుల్ల=విచ్చినటువంటి, సప్తచ్ఛద=ఏడాకులయపఁట్లయొక్క, అఖండ=అధికమైన, శ్రోణ-పుబ్బొడిచేత, సితల్=తెల్లనైనవై, ప్రకీర్ణకములై చామరములై, 'చామరంతుప్రకీర్ణక'మ్మనియమరము. కర్ణద్వయిన=శ్రోత్రయుగము, మించఁగాన=అతిక్రమించికొమ్ములపర్యంతమురాఁగా, కొండల్ద్రవ్వినమన్ను=పర్వతములుకోరఁడినమట్టి, కత్తులగతిన్=ఒరలతోనున్న ఖడ్గములరీతిని, కొమ్మొంగ

నల్ =దంశాగ్రములను, ముంపన్ =కప్పఁగా, వేదండంబుల్ =మత్తేభములు, భూపాలికిన్ = రాజమండలమునకు, దండెత్తన్ =యుద్ధయాత్రకొఱకు, చవుదంతులొటన్ =చతుర్దంతదంతావళములొటను, తెలిపెన్ =చూపెను. చామరసదృశము లైనమదరేఖలు కొమ్ములమాడ్కి నుండెను.

తే. అప్పు డన్యోన్యవిజిగీషు లైనదొరల
కవ దొనలనుండి లబ్ధలక్ష్యంబు లైన
స్వాన్వయశరాళిచేఁ గీర్తి చాలఁ గనెనో
యన వనాళీ బ్జిఫుల్లశ్రేణి మెఱసె. 155

టీ. అప్పుడు=ఆశరత్సమయమునందు, అన్యోన్యవిజిగీషులైన = ఒండొరుల జయింపనిచ్ఛగల్గినలువంటి, దొరల=నృపులయొక్క, కవ=రెండైన, దొనలనుండి=తూణీరములనుండి, లబ్ధలక్ష్యంబులైన=పొందఁబడినగతిగలవియైన, 'లక్ష్యంలక్ష్యంబెగిన్యా'మ్మనియమగము, స్వాన్వయశరాళిచేన్-స్వ=తమయొక్క, అన్వయ=వంశమునల, (తొలు శరగ్రిబ్బగాచ్యులు నిలుకనుట.)శరాళిచేన్ బాణసమూహముచేత, కీర్తి చాలఁగ ననో=ఆధిక మైనయు స్సునుబొందెనోయనఁగా, వనాళిన్=ఆరణ్య పద్మిణులయొక్క, ప్ర ..ళిన్-ప్రపుల్ల=వికసించిన, శ్రేణి=కొనకుసుమపంక్తి, మెఱసెన్ వలిఁగొను. శ్లేషానుప్రాణితోత్ప్రేక్షాలంకారము.

తా. కీర్తి తెలుపని కవిసమూహము గాన తెల్లపుష్పాలం దెల్లగుటంజేసి యిట్లు పలికి విస్తరించి యిన్నిరూపు లైనకీర్తిని బాణములు పొందెనో యన్నట్లుండ నంట.

తే. దరులతడినండు పొదపున్నూఁగుపురము లంటు
తెల్లగంటల నాఁబోతు లుల్లసిల్లె
గిరుల మోరుల సవి సముద్గీర్ణసలిల
జలధరచ్ఛేదములు వ్రాలఁ జెలఁగుకరణి. 156

టీ. ద...లు-దరుల-నదీహ్రదములందలి, తెడివండు=కర్దము, పొదవు=వ్యాపించిన, మూఁపురములు=కుత్సితదేశములను, అం...లన్-అంటు = తగిలికొనునట్లు, తెల్లగంటలన్- పూచినతెల్లగంటలతో, ఆఁబోతులు-అచ్చువేయఁబడినపోలెలు, ఉల్లసిల్లెన్=మిసిమిలనొప్పెనుగా, గి...ల-గిరుల- కొండలయొక్క, మోరులనవిన్=గమములను బుద్ధిచేత, స...ణ-సముద్గీర్ణ=పరియుఁబడిన, సలిల=ఉదకకములగల, జలధరచ్ఛేదములు మబ్బుగుంపులు, వ్రాలఁ-పైఁ బరియుండఁగా, చెలఁగుకరణిన్ ... పై వ్రాలినంబోలిన ... తెల్లసిల్లె నని క్రియాధికిస్వయము. ఉత్ప్రేక్ష.

తే. గగనలక్ష్మీ నిజోరు నక్షత్రమాలి
కలు వియన్నది జలములఁ ♦ గడుగఁ బిసుక
నెఱయు కుంకుడుపండుల♦నురు వనంగఁ
బలపలని పాండురాంబుద♦పఙ్క్తులమెఱఁ. 157

టీ. గగనలక్ష్మీ=ఆకాశలక్ష్మీ, ని...లు - నిజ=స్వీయమైన, ఉరు=గొప్పలైన, నక్షత్రమాలికలు=చుక్కలపంక్తులనియెడు నిరుపదియేడు ముత్యములుగల హారములు 'సైవనక్షత్రమాలాస్యాత్సప్తవింశతిముక్తికా' యని యమరము. వి...లఁ - వియన్నది=ఆకాశగంగయందలి, జలములఁ=ఉదకములయందు, కడుగఁ=ముంచికొనెత్తుటకొఱకు, పిసుకఁ=నలఁపఁగా, నె...వు ఆనంగఁ - నెఱయు = వ్యాపించినట్టి, కుంకుడుపండుల=ఫేనిలపుపండ్లయొక్క, నురువనంగఁ=ఫేనములో యనునట్లు, పలపలని=పలుచనైన, పాండుర=తెల్లనైనట్టి, అంబుదపఙ్క్తులు=నబ్బులచాళ్లు, అమరఁ=ఒప్పెను. శ్లేషానుప్రాణితమైన యుత్ప్రేక్షాలంకారము.

శా. అప్పు ల్వారిధిచేతఁ బుచ్చికొని కార్యంబైన ము న్లొన్నయ
యప్పుల్దో చనియు న్సవృద్ధికముగా ♦ నవ్వార్ధికే తీర్పఁగా
నప్పణ్యాతివిశుద్ధజీవుఁడు నిజ♦చ్ఛాంగంబులం దోఁచు న
ట్లొప్పారె న్సశిబింబగర్భితములై ♦ దోఁచాఁకు భ్రాభ్రముల్. 158

టీ అప్పుల్=ఋణకములు, ముణములను, వారిధిచేఁ=సముద్రునిచేత, పుచ్చికొని=కైకొని, కార్యంబైనఁ=పనితీఱఁగా, ము...న్ - మున్లొన్న=ముంచు పుచ్చికొనినట్టి, అయ్యప్పుల్=ఆ యుదకములను ఋణములను, చనియుఁ=దూరదేశములు వెళ్లియును- వానికాలము గడచియును, సవృద్ధికముగాఁ=ఆధికముగాన వడ్డితోఁ గూడెను, ఆవ్యార్ధికే = ఆ సముద్రునికే, తీర్పఁగాఁ = సరిపుచ్చఁగా, ఆ...డు - అప్పణ్య=అఋణకృద్రూపసుకృతము చేతను, అతివిశుద్ధ = మిగులఁ బరిశుద్ధుఁడైన, జీవుఁడు=ప్రాణి, ని...లన్ - నిజ=స్వీయములైన, అచ్ఛ=స్వచ్ఛములైన, అంగంబులన్=అవయవములందు, తోఁచినట్లు=ఆగపడునట్లు, సశిబింబగర్భితములై=చంద్రబింబముదరమందుఁ గలవియై, దో...లో - దోఁచారి=ఆంతరీక్షమున సంచరించుచున్న, శుభ్రాభ్రములు=తెల్లనిమబ్బులు, ఒప్పారెన్=ఒప్పిదమాయెను.

తా. 'శ్లో. బ్రహ్మహా మద్యపశ్చైవ సువర్ణాపేక్షి ఋణీ తు నక్తగాచన' యన్నట్లు ఋణమపరిహార్యమైన పాపము గనుక నట్టిపాపముచేఁ బిముక్తుఁడైనమనుజునిమాడ్కిఁ జంద్రగర్భితములైన మేఘములు వెలిఁగ గనుట శ్లేషానుప్రాణితమైన యుత్ప్రేక్ష.

చ. విశదపయోదపుంబొరలఁ ♦ వేష్టనచే నొక్కమై నభోమణిక్
లశునపటత్వమొందుట మఁసంబున నారసి కాంచి విష్ణుఁ డ

య్యుశివతకై పదంబు వలయంబునఁ బాపి యవస్తులోభక
త్కశతఁ బ్రబోధ మొంది సిరిఁగాంచి చెలంగెఁ బయఃపయోనిధిఁ.

టీ. వి...చేన్ - విశద=తెల్లనైన, పయోదపు = మేఘములవైన, పొరల=ఆవరణములయొక్క, వేష్టనచేన్=వ్యాప్తిచేత, ఒకమైన్=ఒక ప్రదేశమునందు, నభోమణిన్=(సూర్యుని)అకౌశమందలి మణిని, లశునపటత్వమొందుటన్=లశునపటమను దోషము పొందుటను, మనంబునన్=చిత్తమందు, ఆరిసి=విచారించి, కాంచి=చూచి, విష్ణుఁడు=లక్ష్మీరమణుఁడు, అత్యుశివతకై=ఆ దోషనివృత్తికై, (తుల మెత్తుగల కెంపు నకు మణి యని సంజ్ఞ గాన దానికిఁ గలుగు లశునపట మనుదోషము ద్యుమణియైన సూర్యు నికి శరత్కాలపు మేఘరూపముతోఁ గలుగఁ గాఁ జూచి శివంకరము గాదు గనుక దన్ని వృత్తికై యనుట.) పయఃపయోనిధిన్=పరివేషమునలను (ఆంగ్లేయులను), పదంబు=పాద మైన యాకౌశమును, పాపి=విడిపించి, (అప్పుడు పరివేషముండదనుట.) అవస్తులోభ కర్కశతన్=కూడనివస్తువునందు లోభముచేతఁ గఠినుండు కాకపోవుటవలన,(అనఁగా దోషవస్తువులయం దాసక్తిలేనివాఁ డౌటవలన నను.)ప్రబోధమొంది=జాగ్రత్తనొంది, వేలుకొని, పయఃపయోనిధిన్=పాలసముద్రమునందు, సిరిఁగాంచి=సంపద నొంది, శ్రీమహాలక్ష్మిని బొంది, చెలంగెఁ=ఒప్పెను.

ఉ. అంబరవాసు లగ్నిక్రియకై ద్యుమణిస్ఫటికోపలంబునం
దుం బడయ స్వర్ణజ్వలదతూలపరంపరఁ గొంత పై ఘటిం
పం బెలుచం జనించి మతి మట్టున నిల్వక యాక్రమించె గా
కం బరితాపమూనె ననఁ గాసె మొగుల్వీరియెండ లత్తఱిన్. 160

టీ. అంబరవాసులు=దివిజులు, అగ్నిక్రియకై=నిమ్నోదబుట్టించుటకై, (వర్షర్తువునందు క్షీణమైనదానిననుట.),ద్యుమణిస్ఫటికోపలంబునందున్=ద్యుమణి=సూర్యుఁడనియెడు, స్ఫటికోపలంబునందున్=స్ఫటికశిలయందు, పడియకై=సొందుటకొఱకు, శ...రఱ - శరజ్వలదతూలపరంపరన్ = శరత్కాలమున వెలియెడు, తూలపరంపరన్ = దూదిప్రోగును, కొంత=కొంచెము, పైఘటింపన్=మీఁద నుంచఁగా, పెలుచన్=జనించి = విస్తరించి యగ్నిపుట్టి, మతి=పిమ్మటను,మట్టునన్=కొద్దిగా, నిల్వక=నిలిచియుండక, కాఁకన్=వేఁడిమిచేత, పరితాపమూనన్ = వ్యాకులత్వమును బొందినట్లు, ఆక్రమించెన్ = వ్యాపించెను. అనన్ =అనఁగా, ఆ తత్తఱిన్ = ఆసమయమున, మొగిల్వీరియెండన్=మబ్బువిరిసిన యెండలు, కాసెన్=తపించెను.

క. కంజహితాస్తోదయ మఱి
సంజ కడల సడుమఁ గిప్పు ♦ సంధిల మిన్నన్

పైం జూడఁ బ్రకృతిశబరీ
గుంజానాసావిభూషఁకొమరు భజింపక్. 161

టీ. కం...జ – కంజహిత=సూర్యునియొక్క, ఆస్తోదయపు=అస్తమయోదయములయొక్క, ఎఱసంజ=ఎఱ్ఱసంధ్యారాగము, కడలన్=దిక్కులయందును, కప్పు=పైల్యము, నడుమక్=మధ్యప్రదేశమందును, సంధిలక్=వ్యాపింపఁగా, మిన్ను=ఆంతరిక్షము, ప్ర...రు – ప్రకృతిశబరీ=మూలప్రకృతియనుచెంచితయొక్క, గుంజానాసావిభూష=గుతిగింజముక్కుఅయొక్క, కొమరుక్=సౌందర్యమును, భజింపక్=పొందునట్లుగా, చూడక్=వీక్షింపఁగా, ఒప్పెక్=చెన్నొందెను.

తా. సంధ్యాకాలములయందు దానిరక్తిమముఁ దిగంతములవఱకు వ్యాపించియుండఁగా నంతరిక్షమునడుమ నల్లనై ప్రకృతి యను కిరాతస్త్రీయొక్క ముక్కుఅయంగు నలుపుపైపైపుగానుంచి యడ్డముగాఁ గ్రుచ్చిన గుతిగింజవలెఁ జూడనొప్పెననుట. రూపకానుప్రాణితోత్ప్రేక్షాలంకారము.

తే. గూండ్లకై శాలిమంజరు ♦ ల్గొనుచు మూఁగి
యంబరంబునఁ బఱచు కీ♦రాళి వ్రాలిచెఁ
బసరుటొంటొంటియాకుతోఁ ♦ బండఁ బాటి
ఛేదభయమున నెగసిన♦చే లనంగ. 162

టీ. గూండ్లకై=కులాయములకై, శాలిమంజరులు = వరియొన్నలు, 'వల్లరీమంజరీస్త్రీయా' మ్మని యమరము. కొనుచు=గ్రహించికొనుచు, మూఁగి=గుంపులుగూడి, అంబరంబునక్=ఆకాశమునందు, పఱచు=ఎగసిపోవుచున్న, కీరాళి = శుకపంక్తి, 'కీరశుకా సమూ' అని యమరము. పసరుటొంటొంటియాకుతోఁ = పసరువర్ణముగలయొక్కొకపర్ణముతోడను, పండఁబాటి=పరిపక్వములై, ఛేదభయమునక్=తెమ్ముఁగోసివేయుదురన్న భయముచేత, ఎగసినచేలనంగక్ = పైకెగిరినపైరుచేలోయన్నట్లు, పాలిచెక్=ఒప్పెను. ఉత్ప్రేక్ష.

సీ. శ్రీలు దా రాట నా♦శ్రితపద్మకర్ణికా,
కృతిఁ జెవు లక్కమలక♦ర్ణికల మెఱయ
నతనుసారథ్యకృ♦ద్రతిరేఖ మంచపై,
నదలించు రొదఁ జిల్క ♦ పదుపు పర్వఁ
దొగలమొగ్గలవైవ ♦ దూరమేగమిఁ బెట్టు,
చప్పట్లఁ జన్నులు ♦ జడలు గదల

వెడత్రోవ మును చెప్పి ♦ వడి నవ్వ దిరుగు న,
ధ్వగులకొలఁది యప♦త్రపయు మరల
తే. నధరరదనప్రసాదంబు ♦ నడుగ నోరు
దెఱచెనో యన వ్రీలి ము♦త్తెములు తోఁచు
చెఱుకుజంఘులఁ బోలమి ♦ శిరసు వాంచు
రాజనముఁ గాచు గోపికా♦రాజి పొలిచె. 163

టీ. తారు=శ్రోత్రములు, శ్రీలు = శ్రీకారములు, లత్తుకలును, బొటన్=అయినంగువలన, ఐ...శిన్-ఆశ్రిత=ఆశ్రయించిన, పద్మకర్ణికాకృతిన్=తామరమిద్దెల వలెను, చెవుల్=కర్ణములు, కమలకర్ణికలన్=తామరమిద్దెలతో, మెఱయన్=వెలుంగఁగా, ఆతనుఁ=పెనిమిటియైన మన్మథునకు, సారథ్యకృత్=రథమునడుపుచున్న, రతిరేఖన్=మన్మథునిభార్యయయిన రతివలె,(సారథ్యముచేయుచు రతీదేవి చిలుకగుఱ్ఱము నెక్కుదలించునో యట్లనుట.) మంచపైన్=మంచమోఁదను, ఆదలించురోదన్=నివారించుధ్వనిచేత, చి...న్-చిల్క-పగుపు = కీరపంక్తి, పర్వన్ = పగువిడుచుండఁగా, తొ...లన్-తొగల-కలువలయొక్క, మొగ్గలన్=కుట్మలములను, వైవన్ = విసరివేయఁగా, దూరమేగిమిన్-ఆచిలుకలు దవ్వుగా వెళ్ళినందున, పెట్టుచప్పట్లన్-చేతుల తట్టుటలచేసెను, నన్నులు=కుచములును, జడలు=కేశపాశములును, కదలన్=నలింపఁగా, మును-పూర్వము, నెఱత్రోవన్-దబ్బఅమార్గమును, చెప్పి-పల్కి, నవ్వన్=హాసముచేయఁగా, వడిన్-శీఘ్రముగా, తిరుగు-మరలనచ్చుచున్నటువంటి, ఆగ్వగుల కొలఁది=పథికులతోడనే, అపత్రప యుఁ-సిగ్గును, మరలఁ=మళ్లఁగా, (పథికులకుఁ దప్పుదారి జెప్పి నవ్వగా నది గ్రహించి యా పథికులు మళ్లిరాఁగా లజ్జ వి రమును.) అ...బుఁ-ఆధన = పెదవియొక్క-యు, రదన-దంతములయొక్క-యు, ప్రసాదంబుఁ=అనుగ్రహమును, అడుగఁ - యాచించుటకొఱకు, నోరు దెఱచెనోయనఁ=వదనమువిప్పెనోయనఁగా, వ్రీలి-పగిలి, ముత్యములు=మౌక్తికములు, తోఁచు=కనుపడునట్టి, చెఱుకుఁ=ఇక్షువునను, జంఘులఁబోలమిఁ = తొడపిక్కలను సరిపోలనందున, శిరసువాంచు-తలవంచికొనిన, రాజనముఁ-శాలిసస్యమును, కా...జి-కాచుఁగక్షించుచున్న, గోపికారాజి= చెలికాపరిస్త్రీలవరుస, పొలిచెఁ-ఒప్పెను.ఉత్ప్రేక్ష.

తా. చెఱుకులతేమయందలి రసమాధుర్యముకంటె నాచెఱుకు తోఁటకాచుస్త్రీలయొక్క యధర రసమాధుర్య మధికమనియుఁ, రసములోనున్న ముత్యముల చక్కఁదనముకంటె నాస్త్రీలయొక్క పలువరుసల చక్కఁదన మతిశయమనియుఁ, నధరరదనములకునోడి పరాజితులయినవారు నో రిగిలించి వేడుకొన్నట్లుంబలె కనుపులు పగిసి గర్భగతములయిన ముత్యములు గన్పట్టుచెఱుకును, తమపైని పొట్ట లాస్త్రీల పిక్కలకు

సాటిరావందున సిగ్గుచే దలవాంచికొన్నట్టుంబలెఁ బండివంగియున్న రాజనపుచేలను గామచున్న స్త్రీలు శ్రీమహాలక్ష్మికి నాశ్రయస్థానమైన కమలకర్ణికలు బహిర్నిర్గతము లయినందున శ్రీసదృశములయిన శ్రోత్రములుగనుక వాని నవి యాదరించినట్లుగఁ జెవులయందుఁ గమల కర్ణికలు ధరించికొని మన్మథరథరథ్యంబులయిన చిలుకల నదలించు రతీదేవిమాడ్కి- జిలుకలందోలుచుఁ గలునపువ్వులతోఁ దోలఁగా నవి దూరము పోనందున చప్పట్లు గొట్టుచు నధ్వగులకు వెడత్రోవఁ జెప్పి నవ్వఁగా వారు మళ్లుట తోనే సిగ్గు గలవారయియొప్పి రనుట.

తే. నింగి యత్తఱిఁ దన్మహానీలమైన
గరిమకుం దగఁగాఁ దృణగ్రాహి యయ్యె
ననఁగఁ బరిణతకలమాది యవనరాశి
తతులు గిరు లన నభ్రంకషతఁ జెలంగె. 164

టీ. నింగి=ఆకాశము, ఆత్తఱిన్ = ఆశరదృతువునందు, తత్ = ప్రసిద్ధమైన, మహానీలమైన=మిసుల నల్లనై నట్టియు నీలమణియొనట్టియు, గరిమకున్=అధిక్యమునకు, తగఁగాన్=ఆర్హమగునట్లు, తృణగ్రాహి=కసవును గ్రహించునది, ఆయ్యె ననఁగన్= ఆయెనో యన్నట్లు, పరిణత = పండియున్న, కలమాది = వరిమొదలగువానియొక్క, యవనరాశి=గడ్డివామలయొక్క, తతులు=వరుసలు, గిరులనన్ = కొండలోయను నట్లు, అభ్రంకషతన్=ఆకాశమునొగసిపొనుటచేత, చెలంగెన్=ప్రకాశించెను. పరిణామోత్ప్రేక్షాలంకారములు.

మ. అయనిష్క ధవళాతపత్త్రిదగు నాయ్యాగంబు సాగంగ నం
దు యమిశ్రేణులు రాఁగఁ బుంగవకకుత్స్థుం డల్ల వచ్చాదినా
త్యయరామాముండు సలక్ష్మణుం డినున కోజోవాప్తిగా విల్లు ని
ర్దయతం ద్రుంపఁ బ్రభగ్నశాల్యవని సీతాలబ్ధి గాకుండునే. 165

టీ. అయనిష్కన్ = శుభావహవిధినిష్ఠచేతను, 'ఆయశ్శుభావహో విధిః' యని యమరము. ధవళాతపత్త్రిదగు=తెల్లదామరగొడుగులగల శరదృతువుదైన, ఆయ్యాగంబు=ఆరాకయును, ధవళాతపత్త్రిదగు=తెల్లని గొడుగుగల జనకునిదైన, ఆయ్యాగంబు=ఆ యజ్ఞమును, (ఇచ్చట ధవళశబ్దముచేఁ బుండరీకములు లక్షింపఁబడును. 'పుండరీకాతపత్త్రిస్తం వికసత్కాశచామర' మ్మనిరఘువంశమునశరదృతువర్ణనమున్న ది.), సాగంగన్=జరగఁగా, అంగన్=ఆ శరత్కాలమందును, ఆ జన్నమునందును, యమిశ్రేణులు = హంసపంక్తులును, యోగిబృందములును, (యమిశబ్దమునకు బుసు లర్థము అబుసులకు హంసలను పేరుగలదు గనుక లక్షితలక్షణచేత హంసలన్న యర్థము.), రాఁగన్=వచ్చుచుండఁగా, పుంగవకకుత్స్థుఁడు=ఎడ్లయొక్కమూఁపుర

ములయందున్నట్టియు, కకుత్స్థులలో శ్రేష్ఠుఁడైనట్టియు, పుంగవుడు లుత్తరపదములై శ్రేష్ఠార్థమునిచ్చునవియైన నిచ్చట శ్లేషనిమిత్తము పూర్వపదమాయెను. 'పాత్రిధాన్యే రాజలింగేచ పృషాంగే కకుద స్త్రీయా' మ్మని యమరము. ఆల్ల=ప్రసిద్ధమైన, వర్షా ...డు-వర్షాదినాత్యయ=శరదృతువైనయెడు, రాముండు=శ్రీరాముఁడు, సలక్ష్మణుండు= ఆఁడుబెగ్గురులతోఁ గూడినవాఁడును, సుమిత్రానందనునితోఁ గూడినవాఁడును, 'సారసస్యాతు లక్ష్మణా' యని యమరము. సారసపక్షులు వర్షర్తువునందుఁ బిల్లలు పెట్టి శరత్కాలమునందు వ్యాపించునవియనుట. ఇనునకున్ = సూర్యునకును, జనకునకును, ఓజోవాప్తిగాన్=తేజమును, గీర్తియను గలుగునట్లుగా, విల్లు = మణిధనుస్సును, శివధనుస్సును, నిర్దయతన్ త్రుంపన్=సంకోచింపకవిఱుచఁగా, ప్రభగ్న శాల్యవనిన్=కొయ్యఁబడిన రాజనాలుగల భూమియందు, సీతాలబ్ధికాకుండునే = నాఁగేటిచాలుయొక్క లాభము కలుగకుండునా (పొలమున వరిగొయ్యఁగానే మరల దున్నిరనుట.),'సీతాలాంగలపద్ధతి' యని యమరము.ప్రభగ్న=విఱుచుటచేత, శాలి= ఒప్పుచున్న, అవనిన్ = భూమియందు, సీతాలబ్ధికాకుండునే=వైదేహిప్రాప్తి కాకపోవునా? (కలుగుననుట.) రూపకానుప్రాణిత శ్లేషాలంకారము. 'నానార్థసంశ్రయ శ్లేషో వర్ణ్యావిర్ణ్యో భయాస్పద' యని శ్లేషలక్షణము.

క. మొగులు విరియెండ వెండియు
నిగుడ శుకశ్రేణి పసరు ♦ నింగి న్నిండన్
బెగడెఁ బ్రజ హరితవాజుల
గగనమణిస్యందనంబు ♦ గదిసెనో యనుచున్. 166

టీ. మొగులు = మేఘములు, విరియెండ = విరిసినయెండ, (శరత్కాలాతపమనుట.) వెండియున్=మిక్కిలియును, నిగుడన్=వ్యాపింపఁగా, శుకశ్రేణి=చిలుకలపసుపుయొక్క, పసరు=పచ్చనిచాయ, నింగిన్=ఆకాశమంను, నిండన్ = పూర్ణమగుచుండఁగా, హ...బు-హరితవాజుల=పచ్చడాలుగల గుఱ్ఱములుగల, 'హాలాశ్వో హరితోహరిత్, వాజివాహార్వ గంధర్వా' యనియు నమరము. గగనమణిస్యందనంబు=సూర్యరథము, కదిసెనో యనుచున్=సమీపించివచ్చెనో యని, ప్రజ=జనము, బెగడెన్=జడిసెను. అతిశయోక్త్యలంకారము.

తే. భువి సరఃకైరవశ్రేణి ♦ పోవఁదోల
దివిఁ గన స్గ్రీహానక్షత్రదీప్తి దఱుమఁ
గృష్ణపక్షపువాసిలే ♦ కిరులు దనదు
నలుపునను గూడెనన నైల్యమొలసె నభము 167

టీ. భువిన్=భూమియందు, స...సరఃకొలకులయందున్న, కైరవశ్రేణి = తెల్లనికలువబంతి, 'సితేకుముదకైరవే' యని యమరము. పోఁదోలన్ = వెళ్లఁదోలఁగా, దివిన్=ఆంతరిక్షమందు, కనత్=ప్రకాశించుచున్న, గ్రహ=ఆంగారకాదులయొక్కయు, నక్షత్ర=అశ్విన్యాదులయొక్క, దీప్తి = కాంతి, తఱుమన్=వెళ్లఁగొట్టఁగా, ఇరులు=ఆంధకారములు, కృష్ణపక్ష పువాసిలేక = బహుళపక్షపుశేలబలిమిలేక, తనదునలుపునను=తనసైన్యముతోడను, కూడెనన్ = కలిసెనోయన్నట్లు, నభము = ఆకాశము, సైన్యమొలసెన్ = అతిసైన్యమును బొందెను. ఉత్ప్రేక్షాలంకారము.

క. క్రేపుదలఁచి పసి మేయుచుఁ
జేపినపాల్గలయ నెండఁజేఁ బొంథజనుల్
దూపింపమి కజుఁ డంపిన
యూపాగా యనఁగ నదుల ♦ నంచలు మెఱిసెన్. 168

టీ. పసి=పశుసమూహము, మేయుచున్=పాలముకసవ్వుదినుచును, క్రేపుతలఁచి = లేఁగదూడలను తలంచికొని, చేపినపాలు = వెలికుబికి ప్రవించినక్షీరములు, కలయన్=నద్యుదకములతోఁజేర్చఁగా, ఎండఁచేన్=ఆతపముచేతను, పాంథజనులు = అగ్నగులు, దూపింపమికిన్=పానముసేయనంచునకు, (ఎండలోఁ దప్పిగొన్నవారు పాలుద్రావకుంటప్రసిద్ధము.) అజుఁడంపిన=ఆనదులలోనిక్షీరనీరములు వేఱుపఱుపుమని బ్రహ్మదేవుఁడనిపిన్నట్టి, ఆ పూగాయనఁగన్=తనవాహనపంక్తియో యనునట్లు, ఆంచలు = హంసలు, మెఱిసెన్=వెలిఁగెను. ఉత్ప్రేక్షాలంకారము.

తే. వెదమొదవుఁగూడఁబోలేమి ♦ వెచ్చఁగ్రొవ్వు
న్వల్ప మెడసూప వెడలెనో♦యనఁగ నెట్ట
కేలకును గ్రుంగి తెచ్చు అం♦కెలు నిగుడఁగ
మందగతి గుస్కె వృషభము ♦ ల్మంద పిఱుద. 169

టీ. వెదమొదవున్=బుతువైనధేనువును, కూడన్=కలియుటకు, పాలేమిన్=నడువలేనందున, వెచ్చన్=తాపముచేత, క్రొవ్వు=కండమువఱకున్నమదము, స్వల్పము=కొంచెము, ఎడసూపఁగాన్=సంచువిప్పఁగా, వెడలెనోయనఁగన్ – బయలుదేఁగెనోయనఁగా, ఎట్టకేలకున్=కొంతడబడునకు, క్రుంగి – భూమికినంగి, తెచ్చు అంకెలు=రప్పించెడు వ్యుష్టిభగ్నములు, నిగుడఁగన్=సాగఁగా, వృషభముల్=ఆఁబోతులు, మందపిఱుదన్=పసులగుంపువెనుకి, మందగతిన్ = మెల్లనినడకతో, గుస్కెన్=కొంచెముగాఁ బఱుపుపెట్టెను.

తే. శరధిజలమెల్ల రిత్తగాఁ ♦ గురియ నుప్పు
డొక్కఁ బేరిన నత్తెల్పె ♦ చిక్కి మీఁద
గాన నగుచున్న దచ్ఛత♦చే ననంగఁ
బఱచు శరదభ్రములమేని ♦ పాండి మమరె. 170

టీ. శరధిజలముఎల్లక్ = సముద్రోదకమంతయు, రిత్తగాగురియక్ = శూన్యము నుపట్లువర్షింపఁగా, ఉప్పు = జలమునందు లవణాంశము, డొక్కక్ = పేరినక్ = కడుపులో ఘనీభవింపఁగా, అత్తెల్పెచిక్కి = అలవణముయొక్క ధానళ్యముమాత్రము మిగిలి, అచ్ఛతచేఁ = నైర్మల్యముచేత, మీఁదక్ = మేఘముపై, కాననగుచున్నది = చూడఁబడుచున్నది. ఆనంగన్ = అనునట్లు, పఱచు = పరువిడుచున్న, శ...మ = శరదభ్రముల = శరత్కాలమేఘములయొక్క, మేని = దేహముయొక్క, పాండిమ = ధావళ్యము, అమరెన్ = ఒప్పెను. ఉత్ప్రేక్షాలంకారము.

క. శరనిధి మున్నుగ్రోలినని
ర్ఝరజలములు గురిసి మేఘ♦భావం బతి య
క్కరములు కరములె కా జిగి
నొరిమె ననక్ రవియు మెఱసె♦నుడిగెను మొయిలుక్. 171

టీ. శరనిధిన్ = సముద్రమునందు, మున్నుగ్రోలిన = మున్ను పానముచేసిన, నిర్ఝరజలములు = అధఃకోదకములు, కురిసి = వర్షించి, మేఘభావంబటి = జలధరత్వమును బోఁగొట్టికొని, అక్కరములు = అ సూర్యకిరణములు, కరములెకాన్ = సూర్యకిరణములుగానెకాఁగా, రవి = సూర్యుఁడు, జిగిక్ = తేజస్సుచేత, ఒరిమెనన్ = తీక్ష్ణుఁడాయె నన్నట్లు, మెఱసిక్ = ప్రకాశించెను. మొయిలుక్ = మేఘమును, ఉడిగెక్ = శాంతించెను. హేతూత్ప్రేక్ష.

క. ప్రాశించిన నీరంతయుఁ, బో శరదభ్రములు మగుడఁ ♦ బూరింపఁగనా
వేశించెఁ గొలంకుల ననఁ, గాశ ప్రతిబింబపటలి ♦ కడు నొప్పారెక్.

టీ. శరదభ్రములు = శరత్కాలమేఘములు, ప్రాశించినీరంతయుక్ = మునుపు దాము గ్రోలినయుదకమంతయు, పోక్ = వెళ్ళఁగా, మగుడఁబూరింపఁగక్ = మరల నిండించికొనుటకు, కొలంకులక్ = సరస్సులయందు, ఆవేశించెక్ = ప్రవేశించెను. ఆనన్ = అనునట్లు, కాశప్రతిబింబపటలి = అల్లపువ్వుల ప్రతిమానసమూహము, కడుఁ = మిగులను, ఒప్పారెక్ = చెన్నొందెను.

తే. కొలనఁ గరిదంపతులు పద్మ♦కళిక లొకటి
కొకటి యీ నెత్త మకరంద♦మొలుక నమరె

నివి శరత్పద్మనిలయకు ♦ నెలమితోడఁ
గవల నభిషేకమున కెత్తు ♦ కడవ లనఁగ. 173

టీ. కొలనక్=సరస్సులయందు (జాత్యేకవచనము), కరిదంపతులు=గతీపతులైనగజద్వంద్వము, పద్మకళికలు=ఆఱవిరితమ్మిమొగ్గలు, ఒకటికొకటి యాసెత్తక్=పరస్పరమిచ్చటకై పైకెత్తగా, మకరందము=పూఁదేనె, ఒలుకక్=క్రుమ్మరించుచుండఁగా, ఇవి=ఈ పద్మముకుళములు, శరత్పద్మనిలయకుక్=శరల్లక్ష్మికి, ఎలమితోడన్=సంతోషముచేతను, కవలక్=జోడుగా, అభిషేకమునకెత్తు = స్నానమొనరించుటకుత్సుకమైనట్టి, కడవలనఁగక్=కుంభములో యన్నట్లు, ఆమరెక్=ఒప్పెను.

తా. తామరికొలంకులయందుఁ గ్రీడించుచున్న గజమిథునముఁజూడఁగా, శ్లో. 'లక్ష్మీర్ధివ్యైర్గజేంద్రై ర్మణిగణఖచితైఃస్నాపితా హేమకుంభైఃʼ అన్న శ్లోకంగులు శ్రీమహాలక్ష్మికి హస్తంబులయందు సువర్ణకుంభములను ధరించి యభిషేకమొనరించు చందంబునఁ గానవచ్చుచుండెను.

తే. పంక మడుగంటి తేటిన ♦ బావు లెల్లఁ
బంకములె చేసెఁ గ్రమ్మఱఁ ♦ బంకజములు
గళితమకరందయుతరజ ♦ కర్దమమునఁ
గారణగుణంబు గలుగదే ♦ కార్యమునకు. 174

టీ. పంకము=అడుసు, అడుగంటి=అధఃప్రదేశమునఁబట్టి, తేటిన బావులెల్లక్=స్వచ్ఛోదకములుగల్గినకొలంకులంతయును, పంకజము=కమలములు, గ...నక్=గళిత=జాతీనటుపెంటి, మకరందయుత=పూఁదేనియతోఁగూడిన, గజకర్దమమునక్=పరాగపంకముచేతను, క్రమ్మఱక్=మగుడను, పంకములె=కర్దమయుక్తములైనవిగానే, చేసెక్=ఒనర్చెను. కారణగుణంబు = కారణముయొక్కగుణము, కార్యమునకుక్=క్రియకును, కలుగదె. (కలుగుననుట).

తా. కమలములు పంకజములుగాన నీళ్ళను బంకయుక్తములుగాఁ జేసె ననుట. సామాన్యముచేతి విశేషమును సమర్థించిన యర్థాంతరన్యాసాలంకారము. శ్లో. 'క్షేయస్సోఽర్థాంతరన్యాసో యస్తుప్రస్తుత్యకించన, తత్సాధనసమర్థస్య న్యాసోయోఽన్యస్యవస్తునఃʼ అని తానిలక్షణము.

క. ఒనఁగి రగస్తార్ఘ్యములం
గొసరి జను ల్వార్ధి నీరు ♦ గ్రోలితి వీనిం
బసిగై మా కిమ్మని కి
న్నిసనుడుగం గావ నప్పు♦గించెడుమాడ్కిన్. 175

టీ. జనుల్=మనుష్యులు, కొసరి=వేడికొనుచును, వార్ధి=సముద్రమందలి, నీరు=ఉదకము, క్రోలితి=పానముచేసితివి. వీనిన్=మాకుపయోగమైన యీయుదకమును, పసికై=పశువులకొఱకై, మాకున్=మా కొఱకు, ఇమ్మని=విడువుమని, కన్కి=సరుడుగన్=కోపప్రయుక్తమైన నేత్రదోషము నివర్తించుటకై, కొనక=ఆయుదకమును గ్రావకరక్షించుటకొఱకు, అప్పగించెదుమాడ్కిన్=ఇదిగో రక్షింపుమనియొప్పగించినరీతిని, అగస్త్యార్ఘ్యములన్ - అగస్త్య=అగస్త్యునికి, అర్ఘ్యములన్=జలాంజలులను, ఒసంగిరి=ఇచ్చిరి. హేతూత్ప్రేక్ష. శరదృతువునందు నగస్త్యునికిచ్చునట్టి యర్ఘ్యముల నిట్లుత్ప్రేక్షించెను.

క. పరుషాతపతప్తం బగు
ధరణీపాత్రమునఁ బడుట ♦ దళ మయ్యెఁ జుమీ
పరిపక్వంబై యనఁగా
శరదిందుజ్యోత్స్న రేల ♦ సాంద్రత గాసెన్. 176

టీ. ప...నన్=పరుష=కఠినమైన, ఆతప=ఎండచేతను, తప్తంబగు=కాగినటు వంటి, ధరణి=భూమియనెడు, పాత్రమునన్=ఆధారమందు (పెనముమీఁదనునుట), పడుటన్=పతనమగుటచేత, దళమయ్యెఁజుమీ=దట్టమాయెనుజుమీ, అనఁగాన్=అనునట్లు, పరిపక్వంబై=పండినదై, శరదిందుజ్యోత్స్న=శరచ్చంద్రునిఁ డ్రికి, రేలన్=రాత్రులయందు, సాంద్రతన్=దట్టముగా, కాసెన్=వెలిఁగెను.

తే. వృష్టితతి నిడ్డజెనఁ ద్రావఁ ♦ గ్రిందనుండి
తేట నది నీటఁ దనవెంటఁ ♦ దేలుమీన
తళుకుతోఁ నాఁచులతదోఁచె ♦ వెలికి జమిలి
వెండి మీఁ లెక్కు వెండ్రుక ♦ విల్లువోలె. 177

టీ. వృష్టితతిన్=వర్షాకాలమునందు, ఇడ్డన్=పెట్టిన, జెనన్=చేఁపలయొక్క జెనను, త్రావన్=పానముసేయుటకొఱకు, క్రిందనుండి=అడుగునఁబట్టి, తేట=నిర్మలమైన, నదినీటన్=ఏటియుదకమందు, తనవెంటన్=ఆనాఁచుతీఁగవెంబడి, తే...తోన్=తేలు=పైకివచ్చుచున్న, మీన=మత్స్యములయొక్క, తళుకుతోన్=కాంతితోడ, వెలికిన్=పైటికి, జ...ఁ-జమిలి=జోడుతోఁదయిన, వెండిమీలు=రజతముచేతఁజేయఁబడినమత్స్యములు, ఎక్కు=పైకెగయఁగా, వెండ్రుక విల్లువోలెన్=గుఱ్ఱపుతోఁకి వెండ్రుకలచేఁజేసినధనుస్సోయన్నట్లు (ఇది బాసరివాండ్రు వాయించువాద్యమని గు దీనిపేరు కొమాచి యని యుఁ జెప్పుదురు.) నాఁచులతదోఁచెన్=ప్రాఁచితీఁగగన్పించెను.

తా. వానకాలమంకుఁ జేఁపలు నాఁచుతీఁగవెంటగ్రుడ్లు విడిచియుండ వానిం దినుటకు నీళ్లనుండి యానాఁచుతీఁగ వెంబడిని మత్స్యములు పైకి రాఁగా, నదిదాసరి వాఁడు గుజ్జుపువెండ్రుకలచేత వింటిబద్దకట్టి వానిమీఁద వెండితగుళ్లిచే మత్స్యముల నేర్పుఁజి వాయించునప్పు డవి పైకెగయుటవలెఁ గన్పట్టెనుట.

క. హంసము క్రౌంచము తో లి రా
మాంసలరుచి వచ్చెఁ దానుఁమలయము శిఖఁబొ
ల్వాంస విఱువ నీ ర్విజిచెను
హంసమున కగస్తి పరమఁహంసం బగుటన్. 178

టీ. హంసము=ఆంచపిట్ట, క్రౌంచముతోలిరాఁ=క్రౌంచపర్వతబిలమునను ండిరాఁగా, తాను=ఆయగస్త్యుఁడును, మలయముశిఖఁ=మలయపర్వతాగ్రమునను ండి, మాంసలరుచిఁ=అధికకాంతిచేతను, 'బలవాన్మాంసలోంసలః' యని యమరము. వచ్చెఁ=ఉదయించెను, హంసమునకుఁ=చక్రౌంచమునకు, అగస్తి=అగస్త్యమహర్షి 'అగస్త్యోఽగస్తిరిత్యపి' యని ద్విరూపకోశము. పరమహంసంబగుటఁ=పరమహంస యనుబుషియగుటచేత, హంస=ఆంచ, పాల్=క్షీరమును, విఱువఁ=నీరముతో వేఱు పఱుపఁగా, నీర్విజిచెను=తానునీళ్ళలోనిబురదను బోఁగొట్టెను.

తా. హంసలు పాలునీళ్ళు నేర్పఱుప నగస్త్యుండు నీరుబురద నేర్పఱిచినందున పరమహంస యనునట్లు శరదృతువునందు నుదకంబులంతయు నిర్మలంబు లాయెననుట.

తే. క్రౌంచ మొకకొన్ని గ్రుడ్డులు ♦ గాంచె మింట
నవి యహంసచ్ఛదాచ్ఛాదఁనానుభూతి
హంసతతు లయ్యెఁ గావన్న ♦ నరుణచూడ
గు ప్తభుజగాశనాండము ♦ ల్గురులు గావె. 179

టీ. క్రౌంచము=కొంచగుబ్బలియంచున్నరంధ్రిము, ఒకకొన్నిగ్రుడ్డులు=కొన్ని ఆండములను, మింటఁ=తనపైభాగమంచు, కాంచెఁ=వహించెను. (పరశురాముని బాణముచేతఁ దొలఁచఁబడిన క్రౌంచాచల రంధ్రిమునుండి హంసలు మానససరో వరంబునకుఁ జనుటయు, మరలి వచ్చుచుండుటయునుం గలదని సంప్రదాయము.) అవి=ఆక్రౌంచాచలములోని గ్రుడ్డులు, అహంస=చానియందురాకపోకలుగల హంసే తరములైన పక్షులయొక్క, ఛద=ఈకలయొక్క, అచ్ఛాదన=కప్పటయొక్క, అనుభూతిఁ=అనుభవముచేత, హంసతతులయ్యెఁ=అంచలగుంపులాయెను, కావన్నఁ=హంసగ్రుడ్లనితరపక్షులుపొదిగిన హంసపిల్లలుగానేరవన్నట్లాయెనా, అ...ల్=అరుణచూడ = కోళ్ళచేతను, 'కృకవాకుస్తామ్రచూడఃకుక్కుటశ్చరణాయుధః' యని యమరము. గుప్త=పొదుగఁబడిన, భుజగాశన=నెమళ్ళయొక్క, ఆండములఁ=గ్రుడ్డులు,

గుఱులుగావె = చిహ్నములుకావా (ఆవుననుట.) ఇంకు సామాన్యముచే విశేషమును సమర్థించిన యర్థాంతరన్యాసాలంకారముచేత నుత్థాపితంబైన యసంబంధమైన సంబంధముఁ గలుగఁజేసిన యతిశయోక్త్యలంకారము.

చ. కలయఁగ వారిదేవతలు ♦ గాంచుసరోవరదంభదర్పణం
బులుపయి దట్టపుంజిలుము ♦ వోవఁగఁ దారలకంచు గీయఁగా
బలె నలువంకలం గలయఁ ♦ బాయక తేలుచుఁ బద్మరేణువు
ల్కెలఁకులఁ బాసిపోఁజెలఁగె ♦ గ్రేంకృతు లిచ్చుమరాళమాలికల్.

టీ. వారిదేవతలు=జలాధిదేవతలు, కలయఁగఁ=ఆంతటను,కాంచు=చూచుచున్నటువంటి, సరోవర=కొలంకులనియెడు, దంభ=వ్యాజముగల, దర్పణంబులపయిఁ=ఆద్దములమీఁదను, దట్టపుంజిలుము=సాంద్రమైన మాలిన్యము, పోవఁగఁ=పోవునట్లు,తారు=ఆజలాధిదేవతలు,అలకంచుఁ=ఆయద్దమైనకంచును,గీయఁగాబలె=తోమిగీతఁబెట్టినంచు నలననోయన్నట్లు, నలువగంకలుఁ = నాలుగుదిక్కులయందును, కలయఁ=వ్యాపించునట్లు, పాయక=విచ్చిన్నముగాక, తేలుచుఁ=పోవకమీఁదనేయుండుచు, పద్మరేణువుల్=నలినపరాగములు, కెలఁకులఁబాసిపోఁ=ప్రక్కలకువిడిపోవునట్లు, క్రేం...ల్ - క్రేంకృతులిచ్చు=క్రేంకారములుచేసెడు,మరాళమాలికల్=అంచలబంతులు,చెలఁగెఁ=ఒప్పెను.ఆపహ్నుత్యుత్థాపితోత్ప్రేక్షాలంకారము.

సీ. అర్కమండలి కభ్రీమడ్డమై నంతనె,
యెఱి మాని మోము బిఱ్ఱ్తి చూచి
ఘుమఘుమధ్వని గాలిగుహా జోరఁబురి యొసఁగ,
చుక విచ్చి కని తలంచుకొని వంచి
నిష్పుష్ప కేతకీ నేత్రాంబు వొత్తి భే,
కపు లొంకి పడియచోఁగర్ణ మొగ్గి
కేకకుఁ ద్యావనతగ్రీవమై రాక యొ,
క్కిం తార్చి వాత నేమేమొ కమిచి

తే. వెడలు పేరెండకును శరద్వృత్తి ముడిగి
వార్షికమె యొక్కి త్రోటినిర్వంకపఱ్ఱ
తులను నివురుచు వెట్టిచూపున నురంబు
కెలఁకులఁ గనుంగొనుచు గానఁ ♦ గేకు లుండె. 181

టీ. అర్కమండలికిఁ=సూర్యమండలమునకు, అభ్రము=మేఘము, అడ్డమైనంతనె=కొంచెమాచ్ఛాదకముకాఁగానే, ఎఱిమాని=మేఁతవిడిచి, మోము=ముఖమును,

బిట్టెత్తి=పొడవుగానెత్తి, చూచి=వీక్షించి, (వానకాలమునుభ్రాంతిచేఁజూచి యనుట.) ఘుమఘుమధ్వని=ఘుమఘుమశబ్దముచేత, గాలి=వాయువు, గుహాఁజొరఁ=గుహలోఁబ్రవేశింపఁగా, పురియొకించుకవిచ్చి=పింఛమునుగొంచెమువిచ్చి,(గాలిచేతఁగల్గిన ధ్వనిని మేఘధ్వని యనిభ్రమించియనుట.)కని=చూచి,తలంచుకొని=ఆదియుఁయుముగాదనివితర్కించి, పంచి=పింఛమునుమరలనడంచి, నిమ్ప్సిక్కేకిన్=త్రాంబువొత్తి=పువ్వులులేని మొగలిచెట్లయొక్కకన్నీరుదుడిచి, భేకపుఁజెంక=కప్పలకునికిపట్టైన, పడియచోఁ=పల్వలములోనిసెతియక్రి,కర్ణమొగ్గి=చెవినించి(కప్పకూఁతలుగలిగినవర్షముగలదన్న ప్రతీతినిఁబట్టియనుట), కేకకుఁ=తనవాక్కునకు,త్ర్య...ది-త్ర్యవనత=మూఁడుమాఱులువంచఁబడిన, గ్రీవమై=మెడగలదై, రాక=ఱిక్కేకొధ్వనియునువెడలక,ఒక్కింతార్చి=కొంచెముధ్వనిసేసి, వాతఁ=నోటిచేతను, ఏమేమొక్కమించి=ఎమేమోచప్పరించుకొనుచు, వె...కుఁ - వెడలు=కలిగిన, పేరెండకుఁ = తీక్ష్ణాతపనివృత్తికొఱకు, శరద్వృక్షముఁ=ఏడాకు లరటిచెట్టును, డిగి=విడిచిపెట్టి, వార్షికమెయ్యొక్కి=గుమ్మమునారోహించి, 'శారదోవిషమచ్ఛదఃవార్షికంత్రాయమాణాస్యా'త్తని రెంటికి నమరము. (వర్షాకాలమున నెక్కియున్న వృక్షమున నెక్కినవర్షము కలుగునని శరద్వృక్షమును విడిచి వార్షికవృక్షమున నెక్కినటు) త్రోటిఁ=ముక్కుచేతను, 'చంచుస్తోటియ భేస్త్రీయా'మ్మని యమరము.ఇగ్వంకపక్షతులను=ఉభయపార్శ్వపక్షములను,'స్త్రీపక్షతిఃపక్షమూల'మ్మని యమరము. నివురుమక్=వెండ్రుకలు దువ్వికొనుచు, వెట్టిచూపునఁ=వికృతదృష్టిచేత, ఊరంబుఁ=ట్రోమ్మును, కెలఁకులఁ=ఇరుప్రక్కలను, కనుంగొనుమఁ=చూచికొనుచును, కానఁ=అరణ్యమునందు, కేపులు=సెమళ్ళు, ఉండెఁ=నివసించెను.

క. వెలుతు రస లంటి యెండియు
లలి విప్పమిఁ జెడక శిఖికలాపము వని వ
ర్తిలెఁ బర్జన్యుఁడు నటన
మ్ములఁ మెచ్చి మెఱుంగుఁ గాసె ♦ ముద్రించె ననఁ. 182

టీ. శిఖికలాపము-శిఖి=సెమిళ్లియొక్క, కలాపము=పురి, అసలంటి=బురదదగిలి,వెలుతురు=మబ్బువిడిచినయెండచేతను,ఎండియుఁ=ఆతియును,లలివిప్పమిఁ=ఎప్పటికినివిడఁజేయకపోవుటవలన,(సామాన్యముగాఁ దడిసినపురులు, విప్పరావు; బురదయంటియెండియున్నట్లున్న వనుట.) చెడక=చెడిపోక,వనిఁ=అడవియందు, పర్జన్యుఁడు=వర్షదేవత, నటనమ్ములఁ=నాట్యములను, మెచ్చి=శ్లాఘించి, మెఱుంగుఁగాసెఁ=ప్రకాశించుచున్న చిత్రవస్త్రమును, ముద్రించెనఁ=ముద్రవేసినోయన్నట్లు, వర్తిలెఁ=ఉండెను. (వానకాలపుబురదలు తమకలాపములఁగనంటి యెండచేత నిగిరి

నందున శరత్కాలమునందు నెమిళ్లు పించములు విప్పి యాడకయుండఁగా వర్షాదేవత నెమిళ్ళయొక్క నృత్యములకు మెచ్చి తననటులు మటియొకచో నాడకుండునట్లు ము ద్రవేసెనో యన్న ట్లుండెననుట.)

సీ. చక్రస్తనప్రకాశమునకు ఫేనంపుఁ,
గొం గిడి గొనకొన ♦ గోళ్ల గొణిగి
యశ్మనితంబంబు ♦ హంసహారమును బ,
రాగరేఖాస్వర్ణ ♦ రశనముగను
జలశాటిపులినంపు ♦ జఘనంబుపైఁ జాఱి,
వ్యస్తవేతసభుజ ♦ స్వస్తిక మిడి
తనిమతో వెచ్చనై ♦ తటశరప్రతిబింబ,
హాసాలి బొమ్మ లు ♦ చ్ఛ్వాసములకు

తే. నగుచుఁ జెందొవకంటను ♦ నలిగి తమ్ము
లంటు కై యొత్తు పదనతి ♦ నలరి కువల
మధులహారి నబ్ధిపైఁ జెంది ♦ మగతనముల
నొక్కెఁడలఁ గూడుచు స్రవన్తు ♦ లుబ్బు పెనఁచె. 183

టీ. స్రవంతులు=నదులు, 'స్రవంతీనిమ్న గాపగా' యనియమరము. ఉచ్ఛ్వాస ములకుక్=పరీవాహము లనునిట్టూర్పులకు, 'జలోచ్ఛ్వాసాపరీవాహ' యనియమరము. అగుచుక్=అయినవై, చెం...టక్-చెందొవ=ఎఱ్ఱగలువయనియెడు, కంటక్=నేత్ర ముచేత, ఆలిగి=కోపగించి, (శరత్కాలమందుఁ బ్రవాహములుతక్కువైనందునఁ బెని మిటిరైన సముద్రునితోఁ దమకు సంపర్కము లేమిఁజేసి ప్రణయకోపమునొంది యనుట.) తమ్ములంటు=పద్మములనంటుచున్న, కైయొత్తు=సముద్రుకొలనల పొంగుట యనెడు, కై=హస్తమునుచేతను, ఒత్తు=పట్టుటగల, పద=పాదములయందు, నతిక్= నమస్కారముచేతను, ఆలరి=సంతసించి, చ...కుక్-చక్రస్తన = కోకములనియెడు కుచములయొక్క, ప్రకాశమునకుక్=కిసుపించుటకొఱకై, ఫేనంపు=నురుఁగనియెడు, కొంగు=సైటుచెఱఁగు, ఇడి= విడిచి,(భర్తకుఁ గుచంబులుగన్పించుటకై పైటచెఱఁగు నొలంగించెననుట,) గొనకొన=ఆవ్యక్తముగా, కోళ్ళక్ = జలకుక్కుటములను వ్యాజముచేత (బొల్లికోళ్ళనుట.) గొణిగి- జల్పించుముజేసి (ఆనఁగా మణితేములనుట) ఆశ్మనితంబంబుక్ = పాషాణములనుకటిపశ్చాద్భాగమును, 'పశ్చాన్నితంబఃశ్రోణ్యా'మ్మని యమరము. హంసహారమును=మరాళములనుముక్తాలసరమును, ప...ను-పరాగరేఖా=పద్మరేణువులబంతియే, స్వర్ణరశనమును=బంగారు మొలనూలుగాను, జలశాటి-జల = ఉదకములనియెడు, శాటి=వస్త్రము, పులినంపు = ఇసుకదిన్నెయని

యెడు, జఘనంబుపైఁ=కటిపూర్వభాగముమీఁదనుండి, జాఱఁ=గళితముకాఁగా, 'క్లీ చేతుజఘనంపుర' యని యమరము. వ్య...ముఇడి-వ్యస్త=వేఁబెనట్టి, వేతస=ప్రబ్బలి చెట్లనియెడు,భుజ=బాహువులయొక్క,స్వస్తికమిడి=స్వస్తికబంధమునుంచి,(భుజస్వస్తికమనఁగా భర్తనాలింగన మొనర్చుటకై చేయునట్టి భుజబంధవిశేషము.)తనిమతోఁ=నూత్నరూపముతోడ, వెచ్చనై=వేఁడియై,త...లు-తట=తీరమందున్న,శర=అల్లపుష్పులయొక్క, ప్రతిబింబ=ప్రతిఫలనములనియెడు, హాస=నవ్వుచు, ఆలి=తుమ్మెదలనియెడు, బొప్పలు=సకజ్జలానఁగబొప్పములుగలవియై, కువలమధులహారిఁ - కువల=కలువలయొక్క, 'కువాలంకువలంకువ' మ్మనినానార్థరూపకోశము. మధు=మకరందమయొక్క, లహరిఁ=ప్రవాహముచేతను, ఆబ్ధిపైఁ=సంద్రముమీఁద, చెంది=పొంది, (మకరందముదకములపైఁ దేలునుగనుక బైఁదొందియనుటయుక్తము.)మగతనములఁ=పురుషాయితరతులచేత, ఒక్కొడలిఁ=ఒకొక్కకప్పుడు, కూడుచుఁ = కలయుచును, ఉబ్బుపెనఁచెఁ=సముద్రుని నుప్పొంగించెను.

తా. (సముద్రముయొక్క సమీపమునకుఁ గలనమకరందప్రవాహముతోనచ్చి శరత్కాలమందుఁ బ్రవాహములులేమిఁజేసి కూటమిలేకుండుటవలనఁ బ్రణయకోపప్రయుక్తంబైన నేత్రరక్తినులు గల్గిన ఫ్లెట్టకిలువలచే నొప్పుచు నుప్పకాలువల పోటనియెడు హస్తములతో నొత్తుటచేత స్త్రీత్వమునకు సంతసించి యొకానొకప్పుడు గూడుచుఁ బురుషాయితరతులచేత నదులు సముద్రునిసంతోషమును బొందించెననుట.) ఈ పద్యమువఱకుఁ బెక్కండ్రు పెక్కువిధములుగ నర్థనర్ణనంబులు చేయుదురు. అవియున్నియు మిగులరసయుక్తంబులుగా నుండనందున గ్రంథవిస్తరభీతిచేత నిందుపేక్షింపంబడియె. పురుషాయితలక్షణము. 'నటనుత్తుంగపయోధరంబు గతమందాక్రియోదారమ, స్ఫుటవాగంకురమక్షికోణనివసత్పుష్పేషుదర్పంబునం, ఘటితాలింగనవామనీకృతకుచాగ్రప్రౌఢరోమాంచమై, విటుఁజొక్కించెఁ బ్రఫుల్లపద్మనయనా వీరాయితంబెంతయున్.' అని నరసభూపాలీయమున నున్నది. రూపకాలంకారము.

వ. ఇట్లు శరత్సమయం బైనంగీకృతక్షత్త్రిధర్ముండు గావున దిగ్విజయయాత్ర ధర్మం బని యానీతబలసట్కంబు నాకృష్టసామంతరాట్కంబుగా వెడలి. 184

టీ. ఇట్లు=ఈయుక్తక్రమంబున, శరత్సమయంబు=శరదృతువు, ఏసఁగినఁ=ఒప్పఁగా, (యాముసాచార్యుండు), అంగీకృత=అంగీకరింపఁబడిన, క్షత్త్రిధర్ముండు గావునఁ=క్షత్త్రియులుగలవాఁడౌటచేత,దిగ్విజయయాత్ర - దిక్=తూర్పుమొదలగు దిశలయొక్క, విజయ=గెలుపునిమిత్తమై, యాత్ర=తర్లిపోవుట, ధర్మంబని=న్యాయమని, ఆనీత=పిలుపింపఁబడిన, బలసట్కంబు = షడ్విధంబైన సైన్యము గిలుగునట్లును

(మూల్యభృత్యాదిరూపముగ బలము పడ్వీధము.) శ్లో. 'పడ్వీధంబలమాదాయప్రతస్థే దిగ్విజిగీషుయా' యని కాళిదాసుని ప్రయోగము. ఆకృష్ట=ఆకర్షింపఁబడిన, సమస్త=ఎల్ల వారైన, సామంతరాట్కుంబుగాఁ=తనదేశమునకుఁ జుట్టుప్రక్కల నుండురాజులు గల్గునట్లును, వెడలి=యుద్ధయాత్రకు బయలువెడలి.

మహాస్రగ్ధర. గజఘోటస్యందనాళీకబళితధరణిం గాద్రవేయాధిరాణ్మూ
ర్ధజరత్నశ్రేణి లంతర్మణులసవతులై మ్రగ్గఁ బాదాతకుంత
ధ్వజవాతాహూతఘూర్ణద్వనధులరవళు ల్వాద్యము ల్మీఱఁగాఁద
ద్విజరాజన్యుండువిద్వీడ్విదళన మనిఁ గాఁవించె దిగ్జైత్రయాత్రక్.

టీ. గ...ణిక్–గజ=ఏనుంగులయొక్కయు, ఘోట=గుఱ్ఱములయొక్కయు, స్యందన=ఆరదములయొక్కయు, ఆళీ=సమూహముచేత, కబళిత=క్రమింగఁబడిన, ధరణిక్=భూమియందు, కా...ల్–కాద్రవేయ=పాములకు, ఆధిరాట్=దొరయయిన శేషునియొక్క, మూర్ధజ=తలయందుఁబుట్టిన, రత్నశ్రేణులు=రత్నాలపజ్కులు, అంత ర్మణులసవతులై=భూమి రత్నగర్భయనుకొఁదామాభూమిలో నున్న రత్నములలో సమా నములైయనుట.) మ్రగ్గక్=ఆవిసిపోఁగా, పా...ల్–పాదాత=పదాతిసేనాసంబంధి యైన, కుంత=ఈటెలయందున్నటువంటి, ధ్వజ=కెక్కిపుబట్టలయొక్క, వాత=గా లియొక్క, ఆహూత=తాఁకుడుచేతను, ఘూర్ణత్=పొంగుచున్నటువంటి, వనధుల=సము ద్రములయొక్క, రవళుల్=ధ్వనులు, వాద్యముల్=మద్దెల, డోలు, వీణె, సన్నాయి మొదలగువానిని, మీఱఁగాఁ=అతిశయింపఁగా, తద్విజరాజన్యుండు=విప్రుఁడైన యారాజు, (యాముని ఆచార్యుఁడనుట.), దిగ్జైత్రయాత్రక్=దిగ్విజయయాత్రయందు, అనిన్=యుద్ధమందు, పద్వీద్విదళనముక్=పగతురయొక్క సంహారమును, కావించెక్=ఒనర్చెను.

క. జన్నములు చేసి దానము
ల న్నానాదేశవిప్రులం దనిపి సుసం
పన్నత ననిశము బహుభో
గోన్నతుఁడై యాదమఱచి యుండె నశంక. 186

టీ. జన్నములు=యజ్ఞములు, చేసి=కావించి, దానములన్=ఉదకధారాపూ ర్వకంబుగ నిచ్చినయీనులచేతను, నానాదేశవిప్రులన్ = బహుదేశములనుండివచ్చిన బ్రాహ్మణులను, తనిపి=తృప్తినొందించి, సుసంపన్నతన్=సకలసమృద్ధిగలవాఁడొట చేత, అనిశమున్=ఎల్లప్పుడును, బహుభోగోన్నతుఁడై=ఎక్కుడైనసుఖములచే నశిం యించినవాఁడై, ఆశంకన్ = వెఱపులేనట్లు, ఆదమఱచి = పరాకునొంది, ఉండెన్ = వసించెను. రాజ్యమేహముచేతి జ్ఞానభక్తివైరాగ్యములు మఱచి యుండె ననుట.

వ. మఱియు నతనిరాజ్యంబునఁ గసవుఁ గఱచి చేయెత్తి మొఱఁబెట్టుట కరులయంద, యట్లు నట్లువడ మెడఁ బట్టి త్రోయుట వెడవెడం బోవుపల్లవులం బండువతలంబులకు నింటికిం దెచ్చుపణ్యాంగనాభాగ్యతల పరిహాసచేష్టలయంద, సున్న మెత్తుటయుం బట్టుకారులం బట్టుటయు సౌధసౌవర్ణభూషాదినిర్మాణంబులయంద, కాసెచుట్టుటయుఁ గత్తి గట్టుటయుఁ గృకవాకులకలహంబులయంద, యతుల్యతులనాదిఘర్షణాదిదోషంబులు జాంబూనద పరీక్షోదులయంద, యేదేనియుం గన్నువేయుటమృదంగాదివాద్యత్రంబులయంద, ధాతువాదంబులు తఱి చగుట శాబ్దికులయంద కాక, యితరస్థలంబుల లేకుండ రాజ్యపరిపాలనంబు సేయుచుండె. 187

టీ. మఱియుఁ=వెండియు, అతనిరాజ్యంబునఁ= అయ్యామునాచార్యునిదేశమందు, కసవుఁగఱచి=తృణముగఱచి, చేయెత్తిమొఱఁబెట్టుట=హస్తమునుబైకెత్తియెలుఁగిడుట, కరులయంద=ఏనుంగులయందె, (చెయ్యనఁగాఁగరము, ఆది గలది కరియని వ్యవహారము.), అట్లునట్లువడఁ=ఆయాలాగునఁ బతనమగునట్లు, మెడఁబట్టిత్రోయుట=గళమఁబట్టి యావలికిఁద్రోబ్బుట, వెడవెడంబోవు=మెల్లమెల్లనెడచుచున్నట్టి, పల్లవులఁ=విటులను, 'షిద్గఃపల్లవివిోవిటఃయని యమరము. పండువతలంబులకున్= సంవత్సరాదిపండువ మొదలగు సంతోష దినములయం దభ్యంగనము సేయుటకొఱకు, ఇంటికిందెచ్చు=గృహమునకు రావించుచున్న, పణ్యాంగనాభాగ్యతల = వేశ్యాసహోదరులయొక్క, పరిహాసచేష్టలయంద=ఎగతాళివ్యాపారములయందె, సున్న మెత్తుటయుఁ=సుధాలేపమును, పట్టుకౌఁలంబట్టుటయుం = కంసాలవానికొఱకుట్లలో నొకవిధమైనవాని చేతంబట్టుటయు, సౌధసౌవర్ణభూషాదినిర్మాణంబులయంద - సౌధ= మేడలయొక్క, సౌవర్ణ=సువర్ణమయములైన, భూషాది = ఆభరణాదులయొక్క, నిర్మాణంబులయంద=చేయుటయందె, (సున్నముఁబూయుట మేడలకును, బట్టుకౌరులంబట్టుట స్వర్ణభూషాదులకు ననుట) కాసెచుట్టుటయుఁ=లాగుమీఁద గోకకట్టుటయు, కత్తిగట్టుటయుఁ=ఖడ్గబంధనమును, కృకవాకులకలహంబులయంద= పుంకుట్టుయుద్ధంబులయందె, అ...లు-అతుల్య=సరిగానివస్తువుతో, తుల నా = తూచుట, (పోల్చుటయని యొకయర్థము.) ఆది=లోనగు, ఘర్షణాదిదోషంబులు=ఒరయుటమొదలైనవి, జాంబూనదపరీక్షోదులయంద=స్వర్ణశోధనాదులయందె, 'గుక్కుంకార్తస్వరఁజాంబూనదమట్టాపకోశ్రీయా'మ్మసియమరము ఏదేనియుఁ=ఏవస్తువునైనను, కన్ను వేయుట=ఆశించుట,మృదంగాది వాద్యత్రంబులయంద=మద్దెల మొదలగువాద్యములయందె,(మద్దెలకు వేయుమట్టికన్ను కిరణీయని చెప్పఁబడును.) 'చతుర్విధ

మిదంవాద్యం వాదిత్రాతోద్యనామక'మ్మని యమరము. ధాతువాదంబులు దఱచగుట =మోసములు మెండగుట యును, భూవాదధాతువులవిషయమైనవాదములు విస్తరిల్లుట యును, శాబ్దికులయందకాక=వైయాకరణుల యందెకొని,(ఈ కొకయను పదమన్ని సావధారణసప్తమ్యంతములతో నన్వయింపనలసినది.) ఇతరస్థలంబులక్=వేఱుచోట్లను, లేకుండక =లేక యుండునట్లు, రాజ్యపరిపాలనంబు=ప్రజాపాలనము, చేయుచుండెక్=ఒనరించుచుండెను.

తే. తత్పితామహుఁ డైననాథమునిశిష్యుఁ
డైనశ్రీపుండరీకాక్షుఁననుఁగుశిష్యుఁ
డైన శ్రీరామమిశ్రాఖ్యుఁ డార్తిఁ దనదు
పరమగురుపౌత్త్రినకు నిట్టిబంధ మెట్లు. 188

టీ. తత్పితామహుఁడు=ఆయ్యామునాచార్యునికిఁదండ్రితండ్రి, అయిన=అయినటువంటి, నా...డు-నాథమునిని=ప్రేమన్నాథమునికి.శిష్యుఁడు=అంతేవాసి, అయిన=అయినట్టి, శ్రీ...డు -శ్రీపుండరీకాక్షుఁ=యోగియగునప్పుండరీకాక్షునకు,(ఈయనపేరు ద్రవిడభాషయందు ఊయ్యకొండారని యందురు.)ఆనుఁగుశిష్యుఁడు=ప్రియచ్ఛాత్రుఁడు, 'ఛాత్రాంతేవాసినౌశిష్యః' యనియమరము. ఆయిన -= అయినటువంటి, శ్రీరామమిశ్రాఖ్యుఁడు = శ్రీరామమిశ్రుఁడను నామముగలయోగి, (ద్రవిడభాషచేత నీయనపేరు మణక్కాల్‌నంబియందురు.) ఆర్తిఁ -= బొదచేత, తనదు = తనకు, పరమగురు = పరమాచార్యుఁడైన నాథమునికి, పౌత్త్రినకు = మనుమఁడైన యామునాచార్యునకు, (ఇందును కుదాహరణము. శ్లో. 'పితామహానాథమునిం విలోక్య ప్రసీద ముష్ణత్త మచింతయిత్వా' యని యామునాచార్యుని ప్రయోగము. అనుంగుశిష్యుఁడైన శ్రీరామమిశ్రాఖ్యుఁడన్నచో శ్రీరామమిశ్రునికి నాచార్యుఁడు శ్రీపుండరీకాక్షుఁడు అయినను నాచార్యుఁడు శ్రీమన్నాథమునిగనుక నాయన యాచార్యునకు నాచార్యుండు పరమాచార్యుండు గానఁ బరమగురు పౌత్త్రుఁడని ప్రయోగింపఁబడెను) ఇట్టి బంధమెట్లు = ఇటువంటి రాజ్యప్రాప్తిరూపమైన ప్రతిబంధక మేలాగు సంభవించెను.

వ. యోగసామ్రాజ్యంబు మఱచి సామ్రాజ్యంబునం దాసక్తుఁ డయ్యె నట్టిమహాత్మునంశంబునం బుట్టినట్టి యితం డిట్లగుట యతివ్యతిక్రమంబు. 189

టీ. యోగసామ్రాజ్యంబుమఱచి- ఐశ్వర్యరూపమైనభక్తియోగ ప్రపత్తియోగములను విడిచి, సామ్రాజ్యంబునం దాసక్తుండయ్యెక్=సమ్రాట్టుయొక్క భావము సామ్రాజ్యము, 'ఖాస్తియశ్చాజయారాజ్ఞ స్సమ్రా' ట్టని యమరము. అట్టిమహాత్ము

వంశంబునఁబుట్టినట్టి = ఆటువంటి మహాపురుషుని కులమునందు జన్మించిన, ఇతండు= ఈ యాముననాచార్యుండు, ఇట్లగుట=రాజ్యాసక్తుండౌట, అతివ్యతిక్రమంబు=మిగుల నక్రమము.

సీ. వృషశైలశిఖరవారిఁ ద్రివిషవణస్నానంబు,
నిష్ఠఁ గావించి యూహ్నికముఁ దీర్చి
యేకాంతగుహా తత్తటీకుశాసనమున,
నుండి లక్ష్మీశాంఘ్రిపుండరీక
మంకురత్పులక హర్షాశ్రునై దహరపు,
ష్కరమున భావించి సవిత దిరుగ
యజ్ఞోపవీత పద్మాక్షమాలికతోడి,
యోగపట్టికఁ గూడి యురము మెఱయ

తే. శౌరిఁ దద్ధరణీధ్రవాస్తవ్యఁ గొలిచి
సతియు నాలర్కశాకమంచితము వండ
నిల్లుకుందున కర్పించి వేల్కఁ దీర్చి
యిట్లుతనుయాత్ర నడపు మున్నితనితాత. 190

టీ. వృషశైలశిఖరవారిన్ - వృషశైల=వృషటికాచలముయొక్క, (దీనికి ద్రవిడ భాషయందు తిరుమల యని నామము. నారాయణాద్రి వృషభాద్రి వృషాద్రి యనిపర్యాయములు గాను వ్యవహారము గలదు.) శిఖరవారిన్ =సెలయేటియుదకమందు, త్రివిషవణస్నానంబు=మూఁడువేళలయందును జలకములాడుటను, నిష్ఠన్ = నియమము చేత, కావించి=చేసి, ఆహ్నికమున్=సంధ్యావందనాది కృత్యమును, తీర్చి=ఒనర్చి, ఏ...హన్ - ఏకాంత=రహస్యమైన, గుహ=గుహలుగల, తత్ = ఆ వృషశైలము యొక్క, తటీ=చతియందు, కుశాసనమునన్ =దర్భాసనమునందు, ఉండి=కూర్చుండి, లక్ష్మీశ=శ్రీపతియొక్క, అంఘ్రిపుండరీకము=పాదపద్మమును, అంకురత్ - మొలకు చున్న, పులక=రోమాంచమును, హర్షాశ్రువై =ఆనందబాష్పములు గలవాఁడై, దహర పుష్కరమునన్ = హృత్పుండరీకమందు, 'పుష్కరంకరిహస్తాగ్రేవాద్యభాండముఖే జలే, వ్యోమ్నిఖడ్గేఫలేపద్మేతీర్థాఽధి విశేషయోఃి' అని యమరము. భావించి=ధ్యానించి, సవితదిరుగన్ = ప్రొద్దుపడమటికిమళ్లఁగా, యజ్ఞోపవీత = జందెముతోడను, పద్మాక్షమాలికతోడి = తామరపూసలతోడను గూడిన, (ఇది తులసిపూలదండల కుపలక్షణము. శ్లో. 'యేకంఠలగ్నతులసీ నళినాక్షమాలా యేబాహుమూలపరిచిహ్నిత శంఖచక్రాఃి, యేవాలలాటఫలకే లసదూర్ధ్వపుండ్రా స్తేవైష్ణవాభువనమాశు పవిత్రయంతి'యని యున్నది. యోగపట్టికన్ =యోగులుజందెముగా వేసికొనునట్టి యల్లిక

పట్టుపట్టెడను, కూడి=కలిసి, ఊరము=తొమ్మ, మెఱయక్=వెలుంగఁగా, తద్ధర ణీధ్ర=ఆ పృషత్శైలమంను, వాస్తవ్యక్=ఉన్నటువంటి, శౌరిన్=సుందరబాహువును, కొలిచి=సేవించి, సతియున్=నాథమునిభార్యయును, అంచితము=ఒప్పైన, ఆలర్క శాకము=ముండ్లముస్తెకూరను, వండక్=పచనముఁ జేయఁగా, ఇల్లకుంచనకున్=తన యింట నారాధింపఁబడు కమలనాభునకు, అర్పించి=సమర్పణముచేసి, వేల్తిన్ = బొపాసనాదిహోమములను, తీర్చి=ఒనర్చి, మున్ను = పూర్వమందు, ఇతనితాత = ఈ యామునాచార్యునికిఁ బితామహుండైన శ్రీమన్నాథమునిని, ఇట్లు = ఉక్తక్రమం బుగా, తనుయాత్రన్=శరీరయాత్రను, నడపున్=కడపును.

క. తొడిఁబడ విషయాతురు నవి
విసువు మనుటకంటెఁ గలదె ♦ వేఱే పగనే
ర్పడరఁ గథాదుల నొకటం
బడి దోఁపం బలికి మైత్రి ♦ వాపుట యొప్పున్. 191

టీ. తొడిఁబడన్=స్వీకరపడి, విషయాతురున్=స్రక్చందనాదివిషయములయుం దాసక్తుఁడైన వానిని, అవి=ఆ విషయములను, విడువుమనుటకంటెన్ = విడిచి పెట్టు మనుటకంటె, వేఱేపగ=అన్యమైనవిరోధము, కలదె=ఉన్నదా,(లేదనుట.) నేర్పఁ= చతురత్వము, అడరన్=ఒప్పఁగా, కథాదులన్=భారతాదికథలయందఁగు, ఒకిటన్= దేనిచేతనైన నొకదానిచేత, బడిదోఁపక్ = పూర్వులక్రమముదోఁచునట్లు, పలికి = తెలిపి, మైత్రి=విషయములయందున్న స్నేహము, వాపుట=విడల్చుట, ఒప్పున్ = తగును.

క. వసుధం బుత్పాదికకుఁ
దుర్వ్యసనము సైతమును దండ్రి ♦ వారించుటకున్
వసపడ దఁట మఱి రాజ్య
వ్యసనము వారింప నెంత♦వాఁ డెవ్వాఁడున్. 192

టీ. వసుధన్=భూమియందు, పుత్పాదికిన్=సుతులు మొదలగువారియొక్క, దుర్వ్యసనము సైతమును=స్త్రీద్యూతాదిచింతయైనను, తండ్రి=జనకుఁడు, వారించు టకున్=నివర్తింపఁజేయుటకు, వసపడదఁట=శక్యముగాదఁట, మఱి=ఇఁకను, రాజ్య వ్యసనమున్=దొరతనపుచింతను, వారింపన్=నివర్తింపఁజేయుటకు, ఎవ్వాఁడున్ = ఎవ్వఁడును, ఎంతవాఁడు=ఎంతటవాఁడు, (ఎట్టివాఁడైనను మాన్పలేఁడనుట.)

ఆ. నల్ల గ్రోల నిచ్చి ♦ మెల్లనె చివ్వంగి
నోరి జింకఁ దివియు ♦ నేరు పొదవు

వేఁటకాఁడువోలె ♦ విషయాళివలనఁ ద
త్తృష్ణఁ దీర నిచ్చి ♦ త్రిప్పు టురువు. 193

టీ. నల్లన్=రక్తమును, క్రోలనిచ్చి=త్రాగనిచ్చి, మెల్లనె=తడివుగానె, చి...కఁ - చివ్వంగి=తరత్తువుయొక్క, నోరి=నోటియంచున్న, జింకన్=లేడిని, తి...లెన్ - తివియు=తీయునట్టి, నేర్పుపదవు=నైపుణ్యముగల్గినట్టి, వేఁటకాఁడువోలెఁ=మృగయావుఁలె, విషయాళివలనఁ=శబ్దాదివిషయసమూహమందు, తత్తృష్ణఁ=ఆ యమూము నాచార్యునియొక్క యాశను, తీరనిచ్చి=ముగియనిచ్చి, త్రిప్పుట = మళ్లించుట, ఉరువు=మంచిది.

వ. కావున నట్లయిన నితని నింక నుపేక్షింప రా దుపాయంబునఁ
జొచ్చి యొక్కరీతిం ద్రిప్ప వలయు నుర్వి నాహారదోషంబు విజ్ఞాన
నాశంబునకు మూలం బని వితర్కించి. 194

టీ. కావునఁ, అట్లయినఁ=అలాగైనచో, ఇతనిఁ=ఈయాము నాచార్యుని, ఇంకఁ=ఇఁకమీఁదను, ఉపేక్షింపరాదు. (అలక్ష్యముసేయరాదు.) ఉపాయంబునఁ జొచ్చి=నేర్పుతోఁబ్రవేశించి, ఒక్కరీతిం ద్రిప్పవలయుఁ=ఒకానొకప్రకారముచేత మళ్లింపవలయును, ఉర్వి=భూమియందు, ఆహారదోషంబు=భోజనమువలనిదోషంబు (అనఁగాఁ బాపమనుట. ఆశ్రయనిమిత్తజాత్యపురూప గుప్తాహారవర్జనంబువలనఁ గాయశుద్ధియనియున్నది గావున), విజ్ఞాననాశంబునకుఁ=మతిచెడుటకు, మూలంబని=కారణంబని, వితర్కించి=ఊహించి.

క. ముల్లుదలకొనని నవకపు, పల్లవములతోడ ముక్తిభామచెవులకుం
బల్లేరుపువ్వులగుపువు, లుల్లసిలునలర్కశాక ♦ మొదుగుగఁగొనుచున్.

టీ. ముల్లుదలకొనని=కంటకముపుట్టని, నవకపు = లేఁతలైన, పల్లవములతోడఁ=చిగుళ్లతో, ము...కుఁ - ముక్తిభామ=మోక్షాంగనయొక్క, చెవులకుఁ=కర్ణములకు, పల్లేరుపువ్వులగు, (అనఁగాఁ బల్లేరుపువ్వులనెడు భూషణములవలెనున్నవియనుట.) పువులు=పుష్పములు, ఉ...ము-ఉల్లసిలు=ఒప్పుచున్న, అలర్కశాకము=మండ్లమున్తెకూర, ఒదుగుగఁ=విస్తారముగా, కొనుచున్ = సంగ్రహించికొనుచు, శ్లో. 'ఆయస్నతో యామున మాత్మదాస మలర్క పత్త్రార్పణ నిస్కృతేయం, యస్త్రీతవా నాస్థితయావరాజ్యం నమామి తం రామ మమేయసత్త్వమ్' అని ప్రసిద్ధము.

తే. తెచ్చి యొకవైష్ణవుఁడు గానుఁకిచ్చె ననుచు
బాననపుబాడబులచేతఁ ♦ బంపుటయును

నతఁడు ప్రియపడి వండించి ♦ యారగింపఁ
దెచ్చు నిచ్చఁ గొన్నాళ్లిట్లు ♦ తెచ్చుచుండ. 196

టీ. ఒకవైష్ణవుఁడు=ఒకవిష్ణుభక్తుఁడు, తెచ్చి=తీసికొనివచ్చి, కానుకిచ్చెనను చుక్=ఉపహారమొసంగెనని, బానసపుబొడబుల చేతక్=వంటబ్రాహ్మణుల చేతను, పంపుటయును=అంపఁగా, 'ఆథద్విజాత్యగ్రజన్మభూదేవ బొడబాఃʼ అని యమరము. అతఁడు=ఆ య్యామునాచార్యుండు, ప్రియపడి=ఇష్టపడి, వండించి=పచనము చేయించి, ఆరగింపక్=భోజనముచేయఁగా, ఇచ్చక్=ప్రియముతో, తెచ్చుక్=మరలఁదెచ్చి యిచ్చును. కొన్నాళ్లు=కొన్ని దినములు, ఇట్లు=ఈప్రకారముగా, తెచ్చుచుండక్=తెచ్చియిచ్చుచుండఁగా.

వ. ఒక్కనాఁ డతండు భోజనసమయంబున సకలశాకాస్వాదనంబు నేయుచు వచ్చి తచ్ఛాకంబు నంజుచుం దలంచుకొని యేతదానీత యగుభాగవతు భోజనానంతరంబ మమ్ముం గాన్పింపుం డనిపలికి పాణిప్రక్షాళనాచమనానంతరంబ యతనిం గాన్పించుకొని నమ స్కరించి వచ్చిన ప్రయోజనం బడుగుటయు నతం డిట్లనియె. 197

టీ. ఒక్కనాఁడు=ఒక్కదినమునందు, భోజనసమయంబునక్=ఆరగింపుతఱి, స...బు - సకల=సమస్తమైన, శాక=వ్యంజనములయొక్క, ఆస్వాదనంబు=రుచిచూచుటను చేయుచు, నచ్చి=క్రమముగావచ్చి, తచ్ఛాకంబక్=ఆముండ్లముస్తెకూరను, నంజుచుక్=ఆస్వాదించుచును, తలంచుకొని=జ్ఞప్తి తెచ్చుకొని, ఏతదానీతయగు=ఈకూరదెచ్చినట్టి, భాగవతుక్=భగవద్భక్తుని, భోజనానంతరంబ=ఆరగించినవెనుకనే, మమ్ముంగాన్పింపుండని=మమ్మును గనుఁగొనఁజేయుమండని, పలికి=నుడివి, పాణిప్రక్షాళనాచమనానంతరంబ=చేయిగడిగి యుపస్పర్శుచేసినపిమ్మటను, అతనింగాన్పించుకొని=ఆమహాభాగవతుని గానిపుఁడఁజేసికొని, నమస్కరించి=సేవించి, వచ్చినప్రయోజనంబడుగుటయు=ఆగమనకార్యమును బృచ్ఛసేయుఁగా, అతండు=ఆ శ్రీరామమిశ్రుఁడు, ఇట్లనియెక్=వక్ష్యమాణప్రకారమునను బల్కెను.

క. మీపెద్దలు గూర్చినని, శ్లేషమొకటి సహ్యజనిత♦సింధుజలాంత
ర్ద్వీపమున నుండ నీకుం, జూపంగా వచ్చితిని వసుమతీనాథా. 198

టీ. వసుమతీనాథా=ఓయిరాజా! మీపెద్దలు=వృద్ధులయిన మీపితృపితామహులు, కూర్చిన=కూడఁబెట్టినట్టి, భక్తినేత సేవించినట్టియు, నిశ్లేషమొకటి=పాతిపెట్టినయొకనిధి, స...నక్ - సహ్య=సహ్యపర్వతమునందు, జనిత=పుట్టినటువంటి, సింధు=కావేరియొక్క, జలాంత=ప్రవాహవ్యయమధ్యమునన్న, ద్వీపమునక్=

దీవిగడ్డయందు, ఉండక=ఉండఁగా, నీకుక=నీకు, చూపంగాక=కనుపఱుచుట కొఱకు, వచ్చితిని=ఏతెంచితిని.

క. నా కేటికి నిక్షేప మ,నాకు నిధియు నాకరంబు ♦ నరనాథులసొ
మ్మే కాన విన్నవించెద, నాకర్ణింపుము తదీయ♦మగువిధ మెల్లక.199

టీ. నిక్షేపము=ధననిధి, నాకేటికి = నాకెందులకు, అనాకు=అనిపలుకకుము, నిధియుక=నిక్షేపమును, ఆకరంబుక=గనియును,నరనాథులసొమ్మేకానక=రాజుల ద్రవ్యమేగనుక, విన్నవించెదక=తెలిపెదను, తదీయమగు=ఆనిక్షేపసంబంధియైన, విధమెల్లక=స్వరూపమంతయును, ఆకర్ణింపుము=వినుము.

సీ. స్ఫటల మణు ల్మీఱి ♦ శాంతమై శ్వేతమై,
నట్టిత్రాఁ చొక్కటి ♦ చుట్టియుండు
రత్నోగృహీత మ♦న్వీథ తొల్లి గల దది,
పొలయ దం దేఁడాఱు♦నెలలు గాని
యేపాటిబలి యైనఁ ♦ జేపడుఁ బ్రాణిహిం,
సాదిపూజనముల ♦ కాసపడదు
తనవెలుం గొగి నిరం♦జనదృష్టికినె లక్ష్యమై
యుండు నయ్యు నిం♦తంత గాదు

తే. రత్న మొక్కటి పై నపూ♦ర్వింబు మెఱయుఁ
గలదు పద్మంబు శంఖంబు ♦ పలుకు లేటి
కడ్డు య మనంత మాద్య మే♦కాంతమందు
భూప నీ కొక్కనికె కాక ♦ చూపరాదు. 200

టీ. స్ఫటలక=పడగలయందు, మణులు=రత్నములు, మీఱక=అతిశయించఁగా, 'స్ఫటాయాంతు ఫణాద్వయోఃఁ' అని యమరము. శాంతమై=ఓర్పుగల్గినదై, శ్వేతమైనట్టి=తెల్లనైనటువంటి, త్రాఁచొక్కటిక=ఒకకృష్ణసర్పము, చుట్టియుండుక=పరివేష్టించియుండును (ధననిక్షేపమును సర్పము చుట్టికొనియుండుట ప్రసిద్ధముగానఁ బ్రకృతమందు రంగనాయకుని యాజ్ఞానాచార్యునియొక్క పూర్వులుంచిన నిక్షేపముగా రూపించిచెప్పినంగన వ్యక్తిగా శ్రీరంగేశ్వరునియందలి ధర్మములను నిధి ధర్మములుగాను, నాయన శేషశాయియగుటవల్ల నర్చాకాలములకు నిధులని వ్యవహారము లగుగనుక నట్టినిక్షేపమునకు సర్పము చుట్టికొనియున్నట్లును జెప్పుట యుక్తము). ...ము - రత్న-రక్కసునిచేత, గృహీతము-స్వీకరింపఁబడ్డది, అక = ఆనెడు, ప్రథ=ప్రసిద్ధి, తొల్లి-పూర్వమునందు, కిలఁ=కిద్దు, ఖ్యాతి=ప్రసిద్ధి, అందుక=అ

నిధియందు, ఏడు=సంవత్సరమునకైనను, ఆఱు నెలలుగాని = షణ్మాసములకుంగాని, పొలయదు=పొందదు (నిక్షేపమునకు రాక్షసగృహీతత్వముండునగనుక నట్లిక్కడ శ్రీరంగనాయకుఁడు పూర్వము విభీషణునిచేత స్వీకరింపఁబడినను విభీషణుఁడాఱు మాసములకు నొకపర్యాయముగాని సంవత్సరమునకు నొకపర్యాయముగాని పూజ యొనర్చుచుండుట ప్రసిద్ధముగాన నిప్పు డా నిక్షేపమునకు రాక్షసగృహీతత్వము నిరంతరములేదు సులభముగా గ్రహింపవచ్చుననుట). ఏపాటిబలియైనఁ=నిశ్చలచిత్తుఁడై యెంతమాత్రముపూజచేసినను, చేపడుఁ=ఆనుగ్రహించును. 'బలిఃపూజోపహారయోః' అని యమరము. ప్రాణి=జంతువులయొక్క, హింసాది=కాయక్లేశాదులవలన, పూజనములకుఁ=ఆర్చనలను (ద్వితీయార్థమంగుషష్ఠి), ఆసపడదు=ఆపేక్షింపదు (లోకమునందు నిక్షేపమును బొందువారలు ప్రాణిహింసాది బలులొసంగి దానింగొనుట ప్రసిద్ధముగాన నట్లుగాక మూఁట్మబలిచేత నబ్బు ననిచెప్పుటవలన సులభోపాయముచేతనే శ్రీరంగేశుఁడు ప్రసన్నుఁడొనును), తన=ఆనిక్షేపముయొక్క, వెలుంగు=జ్వలించుట (అనఁగాఁగనుపించుటయగుట), ఒగిఁ=ప్రయత్నముచేత, నిరంజనదృష్టికినె=కొంటు కఁబెట్టనికన్నులుగలవానికి, లక్ష్యమైయుండుఁ=చూడఁదగినదై యుండును (ధన నిక్షేపాదులఁజూచువారు గడటఁ గాటుకఁబెట్టిచూచుట ప్రసిద్ధమైన నీనిక్షేపమును జూచుటకు నది యక్కరలేదనుట), తనవెలుంగు=స్వప్రకాశము, ఒగిఁ=యత్నముచేత, నిరంజన=బంధరహితమైన, దృష్టికినె=జ్ఞానముగలవానికి, లక్ష్యమైయుండుఁ=చూడఁదగినదై యుండును (కేవలచర్మచక్షుస్సులకు గోచరము గాదనుట), ఆయ్యుఁ=కనుపించునదయ్యును, ఇంతింతగాను=ఇంతమాత్రమని లెక్కింపరాదు, (ఆనిధి యింతయనియు శ్రీరంగనాయకులమహిమం బింతయనియుం జెప్ప శక్యంబుగాదనుట), పైన్=ఆ నిక్షేపమున్మీఁదను, రత్నమొకటి=ఒకమణి, మెఱయుఁ=వెలుగొందును, శంఖంబు పద్మంబు=శంఖపద్మాది సంఖ్యగలద్రవ్యము, కలదు=కద్దు (శ్రీరంగనాథునియందు శంఖము నాభియందు పద్మముండుట ప్రసిద్ధము). పలుకు లేటికి=మాటలెందులకు, అత్యయము=నాశరహితము, అనంతము=అంతములేనిదియు, దోషకృతికౌశలకృతపరిచ్ఛేదములేనిదియు, అద్యము=బహుకాలమునగనుండియున్నదియు, సర్వభూతాదియు, ఏకాంతము=రహస్యమైనదియును, అందుఁ=అనిచెప్పదను. భూప=వీయివిప్రప్రభుఁడా, నీకొక్కనికొకొక = నీకుమాత్రమేకొని, చూపరాదు = అన్యులకుఁ జూపఁగూడదు అనఁగా నితరులుచూడఁగూడదనుట (అసాధారణభగవద్భక్తిఖని యైన నాథమునిమనుమఁడవు గనుక నీ కాయోగ్యతగల దని భావము).

వ. అని విన్నవించిన సంతసించి సేనానాథుండై యతండు మున్నుగా శ్రీరంగంబున కరిగి కావేరీచంద్రపుష్కరిణులఁ దీర్థం బాడి రంగ

నాథు సేవించి సాభిప్రాయంబుగా నతనిం గటాక్షించిన నతం డిట్లనియె. 201

టీ. ఆని=ఇట్లని, విన్నవించినన్=విజ్ఞాపనముచేయఁగా, సంతసించి=సంతోషించి, సేనాసమేతుండై = సేనతోఁగూడుకొనినవాఁడై, ఆతండు=ఆ శ్రీరామమిశ్రుఁడు, మున్నుగాన్=ముందుగాను, శ్రీరంగంబునకు రిగి=శ్రీరంగ మను దివ్యక్షేత్రమునకు వెళ్లి, కావేరీ చంద్రపుష్కరిణులన్=కావేరీ చంద్రపుష్కరిణులయందు, తీర్థమాడి=స్నానముఁజేసి, రంగనాథున్=రంగనాయకుని, సేవించి=నమస్కరించి, సాభిప్రాయంబుగాన్=అభూతసహితమునట్లు, ఆతనిన్=ఆశ్రీరామమిశ్రుని, కటాక్షించినన్=చూడఁగా, ఆతండు=ఆశ్రీరామమిశ్రుఁడు,ఇట్లనియె=వక్ష్యమాణక్రమంబుగఁబలికెను.

క. మీపెద్దలు గూర్చినని
క్షేప మ్మిది గొమ్మటంచు ♦ శ్రీరంగపతి
శ్రీపదయుగ్మముఁ జూపిన
నాపృథివీపతిహితాదఁ పాస్తభ్రీముఁడై. 202

టీ. మీపెద్దలు = మీపూర్వికులయిన నాథమునిప్రభృతులు, కూర్చిన=సంపాదించిన, నిక్షేపమ్ము-ధనని క్షేపము,కొమ్మటంచున్=దీనింబరిగ్రహింపు మని, శ్రీరంగపతి=శ్రీరంగనాయకునియొక్క, శ్రీపదయుగ్మమున్=శ్రీభాష్యుక్తమగు పదద్వంద్వమును, చూపినన్=కనుపింపఁజేయఁగా, అపృథివీపతి=ఆయామునాచార్యుఁడు, హ ...డు ఐ - హితాత్=ఆదరపాటున, 'ప్రసహ్యతుహితార్థక' యని యమరము. అపాస్త=పోఁగొట్టఁబడిన, భ్రముఁడై=భ్రాంతిగలవాఁడై.

వ. అగ్రక్కునఁ దనపూర్వదశఁ దలంచి యిన్నాళ్లు దనప్రమాదంబున కుం బరమ నిర్వేదనొంది నీ వెవ్వండ వనుటయు, నే మీపితామహుం డగునాథముని ప్రశిష్యుండ, నయోగివరుండు భావిభవజ్జన్మం బెఱింగి భాగవతవతంసంబ వగునీచేత నివ్విశిష్టాద్వైతంబు సకలభూతహితంబుగా వెలయం గల యది యని నిశ్చయించి నీకు ద్వయం బుపదేశింపు మని తనశిష్యుఁడగు పుండరీకాక్షున కుపదేశించిన నతండు భోగాసక్తుండ వైన నిన్నుపాయంబునఁ దెలిపి నీ కుపదేశింపు మనుటయుఁ బనివింటి ననిన సాష్టాంగంబుగాఁ బ్రణమిల్లి యతనిచేతం బంచసంస్కారసంస్కృతుండై యంతనిలువక తురీయాశ్రమంబునకు రాఁగలవాఁడై స్కంధావారంబునకు మగుడి వచ్చి కుమారునందు రాజ్యభారంబుఁ బెట్టి బంధుమిత్రామాత్య సమేతం

బగు బలచతుష్టయంబును బ్రకృతవర్గంబును నతని కొప్పగించి యిట్లనియె. 203

టీ. గ్రక్కునక్ = శీఘ్రముగా, తన...శక్ - తన=తనయొక్క, పూర్వదశక్=బూర్వమైనస్థితిని, తలంచి=స్మరించుకొని, ఇన్నాళ్లు=ఇన్ని దినములు, తన=తనయొక్క, ప్రమాదంబునకుక్ - మఱపునకు, పరమనిర్వేదనక్ = అధికమైన విషాదమును, ఒంది=చెంది, నీవెవ్వండవనుట యున్ = నీవెవ్వండవనఁగా, నేక=నేను,మీపతామహుండగు=మీతండ్రితండ్రియైన, నాథమునిప్రశిష్యుండక్=నాథమునియొక్క. యనుంగశిష్యుఁడయిన పుండరీకాక్షునకంతేవాసిని, ఆయోగివరుండు=శ్రీమన్నాథముని, భూ...బు - భూవి=కాఁగల, భవత్ = మీయొక్క, జన్మంబు = అవతారమును, ఎఱింగి=తెలిసి, భాగవతవతంసంబనగు = భగవద్భక్తశిరోభూషణంబయిన, నీచేతక్ - ఇవ్విశిష్టాద్వైతంబు (స్థూలచిదచిద్విశిష్టపరమాత్మను సూక్ష్మచిదచిద్విశిష్టపరమాత్మకు నభేద మనిచెప్పుటయేవిశిష్టాద్వైతశబ్దార్థము)సకల...కాక్ - సకలధూత - నిఖిలప్రాణులకును, హితంబుగాక్ - మేలగునట్లు, వెలయంగలయది=శోభింపఁగలది, అని నిశ్చయించి= అట్లనిరూఢిజేసి, నీకు ద్వయంబుపదేశింపుమని = నీకుమంత్రరత్నదానముఁజేయుమని, నినశిష్యుండగు పుండరీకాక్షుఁడు కుపదేశించినక్ =తనయంతేవాసియైన పుండరీకాక్షునకు ద్వయమంత్రదానము చేయఁగా, అతండు- ఆపుండరీకాక్షుండు, భోగాసక్తుండనయిన- అర్థకామాదులయం దిచ్ఛగలవాఁడనయిన, నిన్నుక్ =నిను, ఈపాశంబునం బడిపి - నేర్పుచేత నెఱింగించి, నికుపదేశింపుమనుటయుక్ - నీకుద్వయమంత్రదానముఁజేయుమనఁగా, శ్లో. ఁనేతృత్వం నిత్యయోగం సముచితగుణజ్ఞానం నామ్నాం ప్రపంచం కర్తవ్యభాగం త్వథమిథ్యనపరం ప్రాప్యమేనం ప్రసిద్ధం, స్వామిత్వం ప్రార్థనాంచ ప్రబలతరవిరోధిప్రహాణంచ శేషత్వం తాదర్థ్యలాభాయతిచ్ఛేత్యనిగతనియమం పుట్టదోయం ద్విఖండ'మ్మనిద్వయమంలక్షణము. పనివింటిననినక్ =నిచ్చినఁగా, సాష్టాంగంబుగాఁ బ్రణమిల్లి=అష్టాంగయుక్తమగునట్లు నతియొనర్చి, ఆతనిచేతక్ =ఆశ్రీరామమిశ్రునిచేతను, పంచసంస్కారసంస్కృతుండై=అయిదు శోధనలచేతి శోధింపఁబడినవాఁడై, పంచసంస్కారములనఁగా,శ్లో.'తాపఃపుండ్రస్తథా నామ మంత్రో యాగశ్చ పంచమఃఅమీ పరమసంస్కారాఃపరమైకాంతిహేతవఃయని దానిలక్షణము అంతినియుక్త=అంతిమాత్రైమునిచేతి వినిమింపక, తుదియాశ్రమం బనకు రాఁగలవాఁడై = చతుర్థాశ్రమమునకువచ్చుటకుయుక్తుండై (అనఁగా యాశ్రమమునకినుట),సకలంధావారంబునకుక్ = బఁడుదిగి యున్న స్థలమునకు, పుండఱించి- బరిగెచ్చి, 'స్వకంధావారోనివేశ'మ్మనినిశుంటువు కుమారునంబుక్ రాజ్యభారంబుఁ బెట్ట- రాజ్యంబునఁ బుత్త్రునకిష్టకృత్యజేసి, బంధుమి

క్ష్మాత్యసమేతంబగు=బాంధవమిక్ష్మాత్యులతోఁ గూడియున్న, బలచతుష్టయం బుగు=చతురంగసైన్యముగు, ప్రకృతినర్గంబును=ప్రజాసమూహమును, అతనికిక్=ఆకుమారునికి, ఒప్పగించి=ఆధీనముఁజేసి, ఇట్లనియెక్=వక్ష్యమాణక్రమంబునఁ బల్కెను. 'రాజ్యాంగాని ప్రకృతయః పౌరాణాం శ్రేణయోఽపిచ' యని యమరము.

క. ఏపట్టున వినువక ర
మ్మోపరుఁడవు గమ్మ్ర ప్రజలఁచక్కి విపన్ను
ల్గూపెట్టిన విని తీర్పుము
కాపురుషులమీఁద నిడకు ♦ కార్యభరంబుల్. 204

టీ. ఏపట్టునక్=ఏసమయమునంగును, వినువక=వేసరక, ప్రజలచక్కిక్=జనులపట్లను, రమ్మోపరుఁడవుగమ్ము=రక్షణపరతంత్రుఁడ వగుము, విపన్నుల్=ఆపద నొందినవారలు, కూపెట్టినక్=మొఱపెట్టఁగా, విని=ఆలకించి, తీర్పుము=వారియాపదలఁదొలంగఁజేయుము, కార్యభరంబుల్=గొప్పపనులను, కాపురుషులమీఁదక్=పుణ్యతజనులయందు, ఇడకుము=ఉంచకుము.

తే. రాష్ట్రివర్ధన మెదఁ గోరు ♦ రాజు మేలు
రాష్ట్రిమును గోరుదానఁ గార్య మెయనంగ
రాదు బ్రహ్మోత్తరము లైన ♦ ప్రజలయేక
ముఖపుఁగోర్కిఁ దదంతరాత్ముం డొనఁగఁడె. 205

టీ. రాష్ట్రివర్ధనము=ప్రజాభివృద్ధిని, (రాష్ట్రి మనఁగా దేశ మనియుం జెప్పవచ్చును.) ఎనక్=హృదయమందు, కో...లు-కోరు=ఆపేక్షించుమన్నటునంటి, రాఁ=ఏలికయొక్క, మేలు=శ్రేయస్సు, రాష్ట్రిమును=ప్రజలను, కోరుక్=ఆపేక్షించుము. దానక్=అట్లుకోరుటనెలను, కార్యమె=ప్రయోజనమేమి, అనంగరాదు=అనఁగూడదు, బ్రహ్మోత్తరములైన=బ్రాహ్మణులలోనగు, ప్రజల=జనములయొక్క, ఏకముఖపుఁగోర్కిక్=ఒకరూపమయినకోరికను, తదంతరాత్ముండు=వారి యంతర్యామియయిన శ్రీమన్నారాయణుఁడు, ఒసఁగఁడె=ఇయ్యఁడా (ఇచ్చునటు).

ఆ. ఆజ్ఞవలయు నృపతి ♦ కాభీరభిల్లాది
కంపకోల నూల ♦ నాజ్ఞ చెల్లు
నంట సార్వభౌముఁ♦డైన భూపతియాజ్ఞ
కెల వారుఁ దల్ల♦డిల్లవలదె. 206

టీ. నృపతికిక్ = రాజునకు, ఆజ్ఞ = సెలవు, వలయుక్ = వాలాయముకొవల యును, ఆ...కిక్ - ఆభీర = గొల్లలకును, భిల్లాదికిక్ = చెంచువాండ్రుబోయవాండ్రు మొదలగువారికి, 'భేదాఃకిరాతశబరపులిందాహ్లేచ్ఛజాతయః, గోపీగోపాలగోసంఖ్య గోధుగాభీరవల్లవాః' యని రెంటికినమరము. ఆంపకోలక్ = ఆంపకట్టుచేత, నూలక్ = దారపుపోగుచేతను, ఆజ్ఞచెల్లునంట = ఉత్తరువుచెల్లుబడియగునఁట, (ఆడవులయందు ండెడు పశుప్రాయులైన పాశిగాండ్రుసహిత మెవనికైన నభయదానముచేసిన వాని చేత నొకయంపకట్టెగాని నూలుపోగుగాని తమ ముద్రగా నిచ్చినపత్రమున మతి యతనిని జోరు లంట రనిప్రసిద్ధము.), సార్వభౌముఁడైన = సకలభూమండలమునేలు చున్న, భూ...కుక్ - భూపతి = రాజులొక్క, ఆజ్ఞకుక్ = ఉత్తరువునకు, ఎల్ల వారుక్ = సకలజనులు, తిల్లడిల్లనలఁ దె = వెఱవవలదా, భూమండలమునకంతయుఁ బ్రభు త్వముచేయుచుండు రాజున కెల్లవారును భయముతోఁగూడి వశంవదులై యుండవల యుననుట.

క. దుర్గము లాప్తద్విజవర, వర్గమునకె యిమ్ము దుర్గవత్తతి కత్యర్గళధరాధిరాజ్యవి, నిర్గతసాధ్వసత పొడమఁనిలుపకు కొలఁదిక్.

టీ. దుర్గములు-స్థలజలగిరిననదుర్గములను, ఆ...కె - ఆప్త = ప్రియులయిన, ద్విజవరవర్గమునకె = బ్రాహ్మణోత్తమ సమూహమునకె, ఇమ్ము = ఇయ్యఁగావలయును; (దుర్గాధిపత్యంబులనుట.) దుర్గవత్ = స్థలదుర్గానులుగల, తత్తతికిక్ = ఆద్విజబృందము నకు, అత్యర్గళ నివారింపశక్యముగాని, ధ...తక్ - ధరాధిరాజ్య = భూమండలాధి పత్యముచేత, వినిర్గత = పోయినటువంటి, సాధ్వసత = భయముగలుగుట, పొడమక్ = జనించునట్లు, కొలఁదిక్ = కొద్దిని, నిలుపకు = ఉంచకుము. 'భీతిర్భీస్సాధ్వసంభయం' అని యమరము.

తా. దుర్గాధిపత్యమును బొందినవాఁ డేపాటిశత్రువువచ్చినను వెఱపక యెది రించుటకు యుక్తమైన బలస్తోమములం గూర్చి వానిం భరియింపు మనుట.

ఆ. మొదలఁ బెనిచి పిదపఁ గుదియింప నెవ్వాఁడుఁ
దనదు తొంటిహీనదశఁ దలంపఁ
డలుగుఁ గాన శీల మరయుచుఁ గ్రమవృద్ధిఁ
బెనిచి వేళవేళఁ బనులు గొనుము. 208

టీ. మొదలక్ = ప్రభుమంత్రి, పెనిచి = వృద్ధిచేసి, పిదపన్ = వెనుక, కుది యింపక్ = తగ్గింపఁగా, ఎవ్వాఁడుక్ = ఎటువంటివాఁడయినను, త...శక్ - తనదు = తనయొక్క, తొంటిహీనదశక్ = ముందటితక్కువస్థితిని, తలంపఁడు = స్మరింపఁడు, అలుగుఁగానక్ = రోషించువుగనుక (అనఁగా దొర తన్నుఁదగ్గించినాఁడని రోషగింప

నుగాని తానున్న తక్కువస్థితిని దలంపఁడనుట.), శీలమరయుచుఁ = వానివానినడనడి నెఱింగికొనుచును, (స్వభావము ననియైనఁ జెప్పవచ్చును.) 'శీలస్వభావే సద్వృత్తే' యని యమరము. క్రమబుద్ధిఁ జెనిచి = పర్యాయముగా వృద్ధినొందించి, వేరువేరఁ = ఎల్లసమయములయందును, పనులుగొనుము = కార్యములు తీసికొనుము.

ఆ. అనభిజాతుఁ గీకటాలయు నశ్రుతు
నలుకువాని బొంకు ♦ పలుకువాని
నాతతాయి గడుసు ♦ నన్యదేశ్యు నధర్మ
విదుము విప్రునేల ♦ వేఁడితేని. 209

టీ. అనభిజాతున్ = హీనకులముగలవానిని, కీకటాలయున్ – కీకట = శబరపల్లి యందు, ఆలయున్ = గృహముగలవానిని, ఆశ్రుతున్ = పాండిత్యము లేనివానిని, అలుకువానిన్ – పిరికిని, బొంకుపలుకువానిన్ = వబ్బరలాడువానిని, ఆతతాయిన్ = ద్రోహచింతకుని, శ్లో. 'అగ్నిదోగరదశ్చైవ శస్త్రపాణిర్ధనాపహః, క్షేత్రదారాపహర్తాచ షడేతే ఆతతాయినః' యని యాతతాయిలక్షణము. గడుసున్ = అపవాదభయములేనివానిని, అన్యదేశ్యున్ = దేశాంతరస్థుని, అధర్మున్ = ధర్మశూన్యుని, విప్రునిన్ = ఇట్టిబ్రాహ్మణుని, ఏలవేఁడితేని = ఉద్యోగమిచ్చి పోషింపఁదలంచితివేని, విదుము = నెఱుఁగుము. ఇట్టివారలు బ్రాహ్మణులైనను బరిహరింపుమనుట.

క. తక్కుము మిగులఁ బథచ్యుత
పక్కణవర్ధితులఁ దొల్లి ♦ భ్రష్టగువిప్రుం
డొక్కం డలుగఁడె ప్రోచిన
కొక్కెరపై నొక్కపూట ♦ కూటికిఁగాఁగన్. 210

టీ. మిగులన్ – మిక్కిలి, పథిచ్యుత = స్వవృత్తిభ్రష్టులై గుష్ట సంసర్గములఁ, పక్కణవర్ధితులన్ = శబరవాటికలయందుఁ బెరిగినటువంటి బ్రాహ్మణులను, తక్కుము – విడువుము. తొల్లి = పూర్వమునందు, భ్రష్టగు = చెడిపోయినట్టి, విప్రుండొక్కండు – బ్రాహ్మణుఁడొక్కఁడుండు, ప్రోచిన = తన్నుఁగాపాడినట్టి, కొక్కెరపయిన్ – కొంగమీఁద, ఒక్కపూటకూటికిఁగాఁగన్ = ఏకకాలాహారమునకుఁగా (మాంసార్థియై మేలుమఱచి యనుట.), అలుగఁడె – కోపింపఁడా. ఈకథ మహాభారతమందలి శాంతి పర్వంబున రాజధర్మమందుఁ జెప్పఁబడియున్నయది.

తా. బ్రాహ్మణుఁడై జన్మించినను మధ్యమాంసముల మఱిగి భ్రష్టుఁడైనవాఁడు నిరంతరము దానికై కులాచారములు మొదలగువానియందు లక్ష్యముంచక స్వేచ్ఛను సారముగ వర్తిల్లుచుండుఁగనుక నట్టివాని కధికార మియ్యఁగూడదనుట.

చ. చదివి యధర్మభీరు నృపశాస్త్రవిధిజ్ఞతల న్వయస్సు డె
బ్బదిటికి లోను నేఁబదికి భాహ్యమునై యరుజన్నపూర్వులై
మద మతి రాజుప్రార్థన నమాత్యతఁ గైకొని తీర్చుపాఱువా
రొదవిన నంగము ల్మిగుల నూర్జితమాటకుఁ బూటసాలదే. 211

టీ. చదివి=శాస్త్రములం బఠించి, అధర్మభీరు నృపశాస్త్రవిధిజ్ఞతలక్=అన్యాయభీతితోను రాజనీతి పరిజ్ఞానముతోనుగూడి, వయస్సు=ప్రాయము, 'ఖగభాల్యాది నోర్వయ' యని యమరము. డెబ్బదిటికిక్=సప్తతి సంవత్సరములకు, లోనున్=లోపుగాను, ఏఁబదికిక్=పంచాశ ద్వర్షములకు, బాహ్యమును=వెలపటిదిగాను, ఐ=కలవాఁడై, అరుజక్=రోగములేనివాఁడై, స్వపూర్వులై=తమ పెద్దలనాటనుండి కనిపెట్టియున్నవారై, మదమతి=మాత్సర్యాదులు లేక, రాజు=నృపునియొక్క, ప్రార్థనక్=వేఁడుకొనుటచేత, అమాత్యతక్=ప్రధానత్వమును, కైకొని=అంగీకరించి, తీర్చు=కార్యనిర్వాహముచేయునట్టి, పాఱువారు=బ్రాహ్మణులు, ఒదవినక్=లభించిరేని, అంగముల్=రాజ్యాంగములు, 'స్వామ్యమాత్యసుహృత్కోశ రాష్ట్రదుర్గబలానిచ, రాజ్యాంగాని'యని యమరము. మిగులక్=మిక్కిలిగాను, ఊర్జితమాటకుక్=వృద్ధిబొందుటకు, పూటచాలదె=అబ్బదినముచాలదా, నీతిశాస్త్రమందుఁ జెప్పంబడియున్న లక్షణములుగల మంత్రి దొరకినట్లాయె నేని శీఘ్రమున రాజ్యమభివృద్ధి నొందుననుట.

వ. అట్టిమంత్రివర్గంబు దొరక దేని. 212

శా. నీతిం దాన తలంచి చేయఁ బని గానీ కాకపోనీ బల
వ్రాతార్థాధ్యత నెమ్మి నుండ కొరుఁ బ్రోవ న్మంత్రి యంచుం గుణా
తీతుం గుమ్మడికాయ యంత యగుము త్తెంబై మనం బేర్పఁ న
ట్లీ తా నాతనిచేతిలో బ్రదుకువాఁడే యీ జుమీ నీఁదటక్.

టీ. నీతిక్=రాజన్యాయమును చేతను, తానతలంచి=తానేయోజించి, చేయక్=రాజ్యపాలనమొనరింపఁగా, పనిగానీ=కార్యముతీరనీ, కాకపోనీ=కార్యముతీరకపోనీ, బ...తక్=బలవ్రాత=సేనాసమూహముచేతను, అర్థ=ధనముచేతను, ఆధ్యతక్=ఒప్పియుండుటచేతను, 'ఇభ్యఆఢ్యోధనీస్వామి' యని యమరము. (ధనబలములుగల్గి స్వతంత్రుఁడై యుంటచేతనుట.) నెమ్మినుండక=నెమ్మదినుండక, గుణాతీతుక్=సద్గుణముల నతిక్రమించినట్టి (అనఁగాగుణశూన్యుఁడనుట), ఒరుక్=మఱియొకపురుషుని, మంత్రియంచుక్=అమాత్యుఁడని, ప్రోవక్=రక్షింపఁగా, గుమ్మడికాయయంతయగుము త్తెంబై=కూష్మాండప్రమాణమైన మాత్రకై (గుమ్మడికాయయంతము త్తెమనఁగా శరీరమును ధరింపఁగూడదనుట), మనం బేర్పన్=మనోవ్యధనీయఁగా (స్వాధీనుఁడుగాక

యనుట.) ఆజ్ఞే=ఆలాగునసనే, తాఁ=పరాధీనుఁడయినతాను, అతనిచేతిలోఁ=అస్వవశుఁడుగానిమంత్రిహస్తములో, మీఁదటఁ=వెనుకను, బ్రదుకువాఁడేయోఁజుమీ=అతఁడు చెప్పినట్లు వినుకొని జీవింపవలయుఁజుమా. (అనఁగాఁ దగినమంత్రి దొరకనపుడు నీతిశాస్త్రపరుఁడై తానే యెల్లపనులు జూచికొనుచు స్వతంత్రుఁడైయున్న రాజు సుఖపడును.

క. ఒక్కనివిరివికిని దొర
లెక్కండ్రీ నొక్కనొకని ♦ వెంబడి ననుఁగు
లెక్కండ్రు నిలువఁ బనులగుఁ
గక్కసము గుదింపఁ బెంపఁగాఁ గాకుండున్. 214

టీ. ఒక్కనివిరివికిని=ఒకనికివిస్తరించియిచ్చుదానికి, దొరల్=ఉద్యోగిస్థులు, పెక్కండ్రనీని=అనేకులయి వేని (అనఁగా నొకయధికారమనేకుల కిచ్చినప్పుడనుట), ఒక్కనొకనివెంబడిన్=వారిలో నొకనొకనివెంట, అనుఁగుల్ = వారివారి స్నేహితులు, పెక్కండ్రు=అనేకులు, నిలువఁ=నిలిచియుండఁగా, పనులు = రాజకార్యములు, అగున్=అనుకూలములగును, కుదింపఁ=తగ్గింపఁగా, కక్కసము=కఠినము, పెంపఁగాన్=వృద్ధిసేయఁగాను, కిక్కసముగాకుండున్=కఠినముగాకుండును.

క. ధనముఖ్యము కేవల మే
పనికిన్ రాదాస్థగలిగి ♦ పలువురు ప్రభువుల్
పనిసేయక తద్వశ్యం
బునకు నలోభానృశంస్య♦ముల్ భూతముఁ జెలుల్. 215

టీ. పలువురు=పెక్కండ్రైన, ప్రభువులు=గొప్పయుద్యోగస్థులు, పనిసేయక=ముంచినిలువంబడి శ్రద్ధలోఁ గార్యమొనర్పక, ధనముఖ్యము=ధనప్రాధాన్యము, కేవలము=ముఖ్యముగా, ఏపనికిన్ రాదు=ఏప్రయోజనమునకును రాదు, తద్వశ్యంబునకున్=వారు స్వాధీనులౌటకు, అ...ల్-అలోభ=లోభరాహిత్యమును, అనృశంస్యముల్-క్రూర్యరాహిత్యమును, భూతముఁ=సత్యమును, చెలుల్ = స్నేహితులును, (ఉండ వలయునని యధ్యాహారము.)

తా. అనఁగా రాజునకు ధనమొక్కమాత్రముండి యుపయోగింపకు, గొప్పవారి సాహాయ్యమును ముఖ్యముగ నుండవలయును గాన, వారు స్వాధీను లగుటకై యోదార్యమును, క్రూర్యము లేకయు, సత్యప్రవర్తనమును గల్గి మిత్త్రులతోఁగూడి యుండవలయు ననుట.

క. భాండాగారహయాద్యము
లుండియు ననువగుమనుష్య ♦ లొదవమి సవియుఁ

మండలము నవయ నరిగొని
గుండిన సింహాసనంబు ♦ లుర్వి న్వినమే. 216

టీ. భాం...లు-భాండ=మూలధనముయొక్క, అగార = గృహమును, (బొక్క-స మనుట.) 'స్యాద్భాండమభ్యాధరణే మంత్రిమూల వణిగ్ధనే'యని యమరము.) (ఇచట వణిగ్ధనమునాకుండినను మూలధనమాత్రపుం దే ప్రయోగము.)హాయాద్యములు =గుఱ్ఱములు మొదలగునవి, ఉండియుక=ఉండినను, అనుపగమనుష్యులు = తగినమనుజులు, ఒదవెమిక=లేనందువలనను, అవియుక=అయార్థబలములు రండును, మండలముక=రాష్ట్రమును, నవయుక=నశించిపోఁగా, అరికిక=శత్రునను, ఒదిగుండిన=మూలవిగుమున్న, సింహాసనంబులు=వానినధిష్ఠించురాజులను (అనఁగా సంస్థాములనను ట), ఉర్వికి=భూమియందు, వినమే=వినకున్నామా (అనఁగా నెవ్విధంబున నయినను మంచి మనుష్యులం గూర్చికొనియుంటలయుక్తమనట).

తే. బాహుజాంఘ్రిజముఖవిడం♦బనకు నయిన
గొలిచి మనువిప్రధర్మంబు ♦ దెలిసియైన
బూని సంకటముల నిల్చుఁగానఁ దఱుచు
బ్రాహ్మణునిఁ బ్రభుఁ జేయుట ♦ పతికి హితము. 217

టీ. బా...కుక-అయినక-బాహుజ=క్షత్త్రియులను, 'మూర్ధాభిషిక్తో రాజన్యో బాహుజ క్షత్త్రియోవిరా'ట్టని యమరము. అంఘ్రిజ=శూద్రులను,ముఖ=మొదలగువారిని, విడంబనకుక అయినక=అనుకరింపవలయుననియైనను, కొలిచి=పూర్వమందు రాజసేవయొనర్చి,మ...బుక-మను=కొలమునుగడపిబ్రమనుకుచున్న,విప్ర=బ్రాహ్మణులయొక్క, ధర్మంబుక = ఆచారమును, తెలిసియైనక = గ్రహించియైనను, ఆతఁడు=అవిపుత్రుఁడు, సంకటములక=ఇక్కట్లువేళలయందు, పూని=పహించుకొని, నిల్చుఁగానక=నిలునంబడుచున్నాఁడుగనుక, పతికి=రాజునకు, తఱుచు=విస్తారముగా, బ్రాహ్మణునిక=విపుత్రుని, ప్రభుఁజేయుట-అధికారిగా నియమించుట, హితము =అనుకూలము.

ఉ. ఆయతికాని కిచ్చు మమ♦రాలయముఖ్యము లాతఁ డర్థతృ
ష్ణాయతుఁడై నిజోర్వి నగు♦నష్టికిఁ దద్ధనముం దొరల్చి రా
జాయతనంబుఁ జేర్చు మతి♦యట్టి దపథ్యము దాన నొంటిఁ గా
డే యధికారి గావలయు ♦ నించుక తిన్నను వాఁడె రూపఱున్. 218

టీ. ఆయతికానికిక=ధనమురాఁబట్టువానికి, అమరాలయముఖ్యములు=దేవాలయము మొదలగువానిని, (అనఁగా దేవబ్రాహ్మణ ధనాధికారిములనుట.) ఈ

ము=ఇయ్యకుము, అతఁడు=ఆయుద్యోగస్థుఁడు, ఆర్థతృష్ణాయుతుఁడై=దర్వ్యాశతోఁ గూడినవాఁడై, నిజోర్వినగునష్టికిఁ=తానుద్యోగముఁ జేయునట్టి దేశమునందైన నష్టికి, తద్ధనముఁ=ఆదేవబ్రాహ్మణులయొక్క ద్రవ్యమును, దొరల్చి=హరించి, రాజాయ తనంబుఁ=నృపునియింటిని, చేర్చుఁ=చెందించును, మతి=ఆనంతరమందు, ఆట్టిది= ఆదేవబ్రాహ్మణద్రవ్యప్రాప్తి, అపథ్యముగానఁ=రాజునకుఁగీడుగావున, ఒంటిగాఁ డై=ఒక్కఁడై, అధికారిగావలయుఁ=ఉద్యోగస్థుఁడుగా నుండవలయును (దేవబ్రా హ్మణ ద్రవ్యలోభముగలసినను రాజునకుఁ బాతకముగాన నది కలియకుండునట్లధికారిని వేఱుగా నేర్పఱుచుటయుక్తం బనుట). ఇంచుకతిన్నను=అల్పం నియమింపఁ బడినవాఁ డు కొంచెము భక్షించినను, వాఁడె=ఆదేవబ్రాహ్మణ స్వీకృత్యధికారియే, రూపఱున్ =నశించిపోవును.

చ. మును దనసీమ చేసికొని ∘ ముల్లిడి గ్రుద్దట వెండి చేనిమె
త్తనకయి వేరు వెల్లఁకియుఁ ∘ ద్రవ్వెడుకర్షకునట్లు శత్రుతో
నెనసియయైన దుర్గబల ∘ మేకొనియైన నిజాత్మ చింతలే
క నెగడఁ జేసి లోన మతి ∘ కంటకశోధనఁ జేయు టొప్పుగ. 219

టీ. (రాజైనవాఁడు) మును=ప్రథమమందు, తనసీమచేసికొని = తనయావరణ ముకొవించికొని, ముల్లిడి=చుట్టును గంచెవేసి, వెండి=మతియును, గ్రుద్దట=గ్రు ద్దలిచేత, చేనిమె త్తనకయి=పరిమొదలగునవి ఫలించునట్టి ప్రదేశమునన్ను మన్ను మృగువగుటకై, వేరు=వృక్షొషధులమూలమును, వెల్లఁకియి=మోట్లును (జాత్యేక వచనము.), త్రవ్వెడు=ఖననముచేయుచున్న, కర్షకునట్లు=కాఁపువానివలె, శత్రుతోఁ=పగఱునితోడ, ఎనసియయైన=కపటస్నేహము చేసియైనను, దుర్గబలమే కొనియైనఁ=స్థలజలాది దుర్గములం గైకొనియైనను, తనసీమచేసికొని = రాష్ట్రీయు తన యధీనముచేసికొని, నిజాత్మ=తనహృదయమును, చింతలేక=పరునిచేత నుపద్రవము గలుగునను విచారములేక, నెగడఁజేసి=ఒప్పఁజేసి, లోనఁ=ఆరాజ్యమందు, మతి= బుద్ధిపూర్వముగా, కంటకశోధనఁ = క్షుద్రశత్రునిరసనమును, 'సూచ్యగ్రే క్షుద్రశత్రోశ్చ రోమహర్షేచకంటకే' యని యమరము. చేయుటొప్పుగఁ=చేయుట యుక్తము.

తా. రాజ్యమును స్వాధీనము చేసికొనుటకయి క్షుద్రశత్రు నిరసనము చేయఁ గూడ దనుట.

క. మొదలనె యొరుదలకానిం
జెదరంగా నాడ కాత్మఁ ∘ జింతింపు పదిం
బదిగ మృష యేని మతి విడు
ముదమొందఁగాఁ గాక యుండ ∘ నొక్కమతమునఁ. 220

టీ. ఒరుదలకొనిక్ = పిశునుని(కొండెగానినటు), మొదలసే=ప్రథమమందె, చెదరంగానాడక=చెదరిపోవునట్టు చెప్పక, ఆత్మక్ = మనస్సునందు, పదింబరిగక్ = తెస్సగా (పదిపర్యాయములనుట), చింతింపుము=విచారింపుము, మృషయేని = అబద్ధమాయెనా, మతి=పిమ్మట, ఒక్క_మతమునక్ = ఒకపక్షమునను, ఉదస్తుఁగాఁగాక యుండక్ = పరాభూతుండు గాకుండునట్లు, విడుము=నెడలుము.

తా. కొండెగాఁడు దూలనాడిన రాజునపు రహస్య వృత్తాంతములు తెలియవు గనుక చెదరనాడఁగూడ దనుట.

క. ధరణి నసాధ్యనగాటవు
లిరవుగ భూపీడ సేయు నెఱుకుల పొరుగూ
ళ్లిరవుగ నస్థితిశూరుల
కెరవుగ నిచ్చునది మిథము నెట్లయిన నురుక్. 221

టీ. ధరణిక్ = భూమియందు, అ ..లు - అసాధ్య= సాధింపనలవిగాని, నగ= కొండలును, ఆటవులు=అరణ్యములును, ఇరవుగక్ = మెంకిచేసికొని, భూ...ళ్లి - భూపీడసేయు=భూమినుపద్రవము చేయుచున్న, ఎఱుకుల=ఈపేరుగలనీచజాతివాండ్రయొక్క, పొరుగూళ్ళు = సమీపగ్రామములను, ఆస్థిత= స్థితిదప్పినవారనంటి, శూరులకు=శౌర్యముగలపురుషులకు,(విదేశములనుండి స్థితిదప్పివచ్చిన శూరులకనుట.)ఇరవుగక్ = ఊనికిపట్టుగా, ఎరవుగన్ =మనోవృత్తికిగాను, ఇచ్చునది=ఇయ్యనలయును, మిథముక్ = పరస్పరమును, ఎట్లయినన్ =స్పర్థచేత నేలాగైనను, ఊరుక్ = మేలగును.

తా. ఇట్లూరక్షితిలేని వైదేశికులైన శూరులు చెడినను మిగుల హానిలేదు, అటవికులు చెడిరేని యది మిక్కిలియు మేలే యనుట.

వ. విశేషించియు నప్పార్వతీయబలంబు లోనం గూడుకొన్న రాజునకుఁ బ్రజాబాధదఱుగ దెల్లని బెదరు వాపి వారలం జేకూర్చుకొనవలయు నవిశ్వాసంబును విశ్వాసంబును నలుకయు నెలమియు నతివైరంబును నత్యానుకూల్యంబును నల్పులగుట నల్పంబునన యుగునెట్లంటేని. 222

టీ. విశేషించియుక్ = మిగులఁగా, ఆప్పార్వతీయబలంబు=ఆయ్యాటవికసేన, లోనం గూడుకొన్నక్ = ఆడవిలో మెండైయుండినా, రాజునకున్ =మండలాధిపతికి, ప్రజాబాధతఱుగదు=జనపీడతక్కువపడను (రాజునకుం దియగంబడి పోరులేకవాని దేశమునకుపద్రవము చేయుచుండునటు),ఎట్లేనిక్ = ఏలాగైనను,బెదరువాపి= జడుపుఁదీర్చి, వారలక్ = ఆయాటవికులను, చేకూర్చుకొనెలయున్ =అనుగ్రహముచేసికొనెలయిను, అవిశ్వాసంబును=నమ్మకిపోవుటయును, విశ్వాసంబును=నమ్ముటయును,

అలుకయుక్=కోపమును, ఎలమియుక్=ఆర్ద్రహృదయత్వమును, అతివైరంబుక్=అత్యంతవిరోధమును, అత్యానుకూల్యంబును=అత్యంతసహకారిత్వమును, అల్పులగుటక్=తుచ్ఛజాతులగుటవలన, అల్పంబున=స్వల్ప కార్యముచేతనే, అగున్=కలుగును, ఎట్లంటేని=ఏవిధంబంటివా.

శా. విల్లుం దానును భిల్లుఁ డొక్కఁ డరుగ ∗ న్వీం దింట దుగ్ధాన్నముక్
భిల్లుం డన్యుఁడు వెట్ట నార యుసుక ∗ స్వీకించి దొ బ్బంచు వాఁ
డెల్ల న్వమ్ముగఁ జేసి త న్ననుపరా ∗ నెందేఁ దెగం జూడఁగా
నుల్లం బై చన నంపు నార చెడు నా ∗ నూహించి పో నంపఁడే.223

టీ. విల్లుక్=తానును=వింటిబద్దయును దానును (విల్లుచేతఁబట్టియునుట), భిల్లుఁడొక్కఁడు=ఒకి బోయవాఁడు, అరుగక్ = పోఁగా, భిల్లుఁడన్యుఁడు=మఱియొక బోయవాఁడు, ఇంటక్=తనగృహమందు, గుగ్ధాన్నమున్=పాలన్నమును, విందు = ప్రీతిపూర్వకమైనభోజనమును, పెట్టక్=ఇడఁగా, నారయుడుకస్వీకించి=వానియింటిజానకి క్రొత్తికొఱకై ప్రాయిమీఁదఁ బక్వమగుచున్న పట్టతాటలపై నెట్టఁగాఁ బొంగిననీటినిజూచి, దొబ్బఅంచుక్=మాంస మనియెంచి, (ఇది తనకుఁబెట్టకపోయెఁ గదాయని కొంచెపుపనిగా విచారించి కోపించియనఁట.) వాఁడు=ఆతఁడు, ఎల్లక్=దీనినంతయును, వమ్ముగఁజేసి=వ్యర్థపఱచి, తన్ననుపరాక్=వాఁడు దన్ననుపుటకొఱకుఁ గొంతదూరముపోఁగా, ఎందేక్=ఎక్కడనైనను, తెగంజూడఁగాక్=చంపఁబడఁగా, ఉల్లంబై=మనస్సునఁగలవాఁడై, చననంపుము=పోనంపుము, నారచెడునాన్=క్రొయిమీఁద నుడుకఁబెట్టిపెంచినత్వక్కు చిమిడిపోవుచున్నదివెల్లనఁబనఁగా, ఊహించి=ఆ పిమ్మట నుడుకునని నారగాని మాంసముకొఱకని విచారించి, పోనంపఁడే=పోవునట్లుసెలవిచ్చి పంపఁడా, (చంపకయె పోనిచ్చె ననుట.)

శా. అల్పుల కతవై రాత్యానుకూల్యము లల్పకార్యములవలననే పుట్టుచున్న వనిభావము.

క. ఆపాలుగూటనే నిజ, మేపాటియుఁ దప్ప రాడి ∗ రే నెరసునఁ గొం
తేపాటిగన్న నలుగుదు, రీపని యెంతనక వెడఁగు∗ లెద నాటవికుల్.

టీ. ఆటవికుల్ = భిల్లపులిందాఁలు, ఆ పాలుగూటనె= ఆ క్షీరాన్నముఁ బెట్టుటచేతనే, ఆడిరేక్=పలికిరా, నిజమేపాటియుఁ దప్పరు=తామాడినయథార్థమైన పలుకు సెంతమాత్ర మతిక్రమింపరు. నెరసునన్=తప్పిదము విషయమై, కొంత=కొంచెము, ఏపాటిగన్నన్=ఏ మాత్రము చూచినను, ఈపని=ఈ కార్యము, ఎంతనక=

ఎంతమాత్రమని యొంచక, వెడఁగుపెడక = వెట్టిమనస్సు చేతను, అలుగుమరు = కోపగింతురు.

తా. బోయవాండ్రు మొదలగు నల్పజనులు కారణములంబట్టి ప్రసాదని గ్రహములు గలవారగుదురుగాని గొప్పకార్యములకుఁ దగినట్లు గొప్పగా యోజింపరనుట.

తే. ఆటవికవశ్యకలన సత్యమున వైరి
మనుజపతిమైత్రి దూతసమ్మానమునను
గూర్మి దతి భృతిఁ గాల్వురఁకును సపారి
తోషికపుసేవ నెలమి రౌతులకుఁ గలుగు. 225

టీ. ఆ...న-ఆటవిక=పులిందాదులయొక్క, వశ్యకలన=స్వాధీనకరణము, సత్యమునన్=యథార్థము వచించుటచేత, కలుగున్=ఆగును, (సత్యవాక్యముచే వశ్యులగుమరనుట) వై...త్రి-వైరి=శత్రువైన, మనుజపతి=నృపునియొక్క, మైత్రి=స్నేహము, దూతసమ్మానమునన్=వారిరాయబారులను బహుమానించుటచేతను, కలుగున్=సంభవించును, తతిన్=కోరిన సమయమందు, భృతిన్=జీవికమిచ్చుటచేతను, కాల్వురకును=పదాతులకు, కూర్మి=మైత్రి, కలుగున్=సంభవించును, 'భృతిర్భరణమాల్యయోః' యని రత్నమాల. సపారితోషికపుసేవన్=బహుమానములతోఁగూడఁ గొలిపించుకొన్నంతనెల్లను, రౌతులకున్=ఆశ్వారోహులకు, ఎలమి=సంతోషము, కలుగున్=సంభవించును.

తా. రాజైనవాఁడు సమయములనుబట్టి వారివారికిఁ దగినట్లు నడపింపవలయునను.

క. మే లగుఘోటకమును శుం
డాలంబును నాప్తసుభటుఁనకె యిమ్ము తతిన్
మే లగుమేపున మందుర
శాలింపుము దొరలపాలు పఱపకు మెపుడున్. 226

టీ. తతిన్=ఆయా సమయములయందు, మేలగుఘోటకమును=గొప్పయశ్వమును, శుండాలంబును-ఏనుగును, మందురన్=వాజిశాలయందు, 'వాజిశాలాతు మందురా'యని యమరము. (ఇది గజశాలకు నుపలక్షణము.) మేలగుమేపునన్=మంచి మేతచేత, పాలింపను=సంరక్షింపను, ఆ...ట-ఆప్త=ఇష్టుఁడైన, సుభటునకె=మంచి రౌతునకె, ఇమ్ము=ఒసంగుము, ఎపుడున్=ఏ సమయమందును, దొరలపాలుపఱపకుము=గొప్పయధికారులవశము చేయకుము.

తా. గజాశ్వాదులకు సుఖరక్షణము చేయఁదలంచితివేని దానినొప్పి సెఱుంగక యూరోహణముఁజేయునట్టి గొప్పయుద్యోగస్థుల కధీనముచేయక యాప్తుఁ డైన బంటున కధీనము సేయుమనుట.

తే. కార్య మొక్కఁడు గనిన మాత్సర్యమున నొ
కండు గా దని ఖండించుఁ గ న్నెఱింగి
యిరువురను గా దనక కొల్వు విరిసి మీఁద
నల్ల వాఁ డెన్ననది సేయ నగు శుభంబు. 227

టీ. ఒక్కఁడు=ప్రధానపురుషుఁడు, కార్యము = పనిని, కనినన్ = తెలిసి చెప్పఁగా, మాత్సర్యమునన్=ఆట్లుచెప్పిన వానిమీఁది ద్వేషముచేతను, ఒకండు = మఱియొకఁడు, కాదనిఖండించుట=ఆతఁడు చెప్పినట్లు కాదని భంగపఱచును. కన్నెఱింగి = వారిద్దఱిలోని యాలోచనక్రమము నెఱింగి, ఇరువురను = ఆలాగున జెప్పిన వారిద్దఱను, కాదనక=నిషేధింపక, కొల్వువిరిసి=సభఁజాలించి, మీఁదన్ = పిమ్మటను, అల్లవాఁడు=మాత్సర్యములేక తొల్లిహితము జెప్పినవాఁడు, ఎన్ననిసేయన్=విచారించిన కార్యమునేచేయఁగా, శుభంబు=మంగళము, అగున్=ఔను.

క. పగ వెలిఁ గని లోదస్యులఁ
జిగురింపఁగఁ జేసి నృపతి చిక్కుపడఁ బను
ల్దెగి సేయక తా రే ది
క్కుగ నడతు రశంక నల్లి కొని దుస్సచివుల్. 228

టీ. పగవెలిఁగని=రాజానకుసమనంతరదేశమునంగుండునట్టి విరోధుల నుండఁ జూచి, లోదస్యులన్ = స్వరాష్ట్రమునందలి క్షుద్రశత్రువులను, 'దస్యుఃక్షుద్రవశత్రౌ' యని యమరము. చిగురింపఁగన్=పల్లవింపఁగా, చేసి=ఒనర్చి, నృపతి = రాజు, చిక్కుపడన్ = గ్రహింపఁబడునట్లు, పనుల్ = రాచకార్యములను, తెగిచేయక = సాహసించి యొనర్పక, తా రేదిక్కుగన్=వేఱుమంత్రులులేక రాజానకుఁ దామేయాధారమగునట్లు, దుస్సచివుల్=దుష్టమంత్రులు, అశంకన్=భయములేనట్లు, అల్లుకొని=కొందఱంగట్టుకొని,(ఏకీభవించియనుట.) నడతురు=ప్రవర్తింతురు, (కావున నట్టిదుర్మంత్రులు లేక యుండునట్లుగఁ బ్రభుత్వము సేయునలయము ననుట).

క. ఇప్పింతు రాత్మవశులకుఁ
దప్పింతురు పగుల కాడి తప్పింతురు రా
జిప్పగిది వాఁడె యని వే
చెప్పినఁ బెరవారు నమ్మి చేరక యుండఁ. 229

టీ. ఆత్మవశులకున్ = తమకు స్వాధీనులై యుండువారలకు, ఇప్పింతురు = వలయువస్తువుల నియ్యఁజేయుదురు, పరులకున్ = తమ కనుబంధము లేనివారలకు, తప్పింతురు = ఇయ్యకుండునట్లు చేయుదురు, అడిగిప్పింతురు = రాజుపలికినమాట దొలఁగునట్లుచేయుదురు, వే = వేయివిధములుగా, చెప్పినన్ = పలికినను, రాజు = ఱేఁడు, ఇప్పగిదివాఁడెయని = ఈలాగునఁజెప్పి తప్పెడువాఁడేయని, పెరవారు = అన్యులెవ్వరును, నమ్మి = విశ్వసించి, చేరక యుండన్ = దగ్గఱనిచ్చిచేరకుండునట్లు, రాజుచేతవాడితప్పింతురని క్రిందికన్యాయము.

ఆ. వాఁడిఁ బొదలు జఠరవైశ్వానరుఁడు గఫ
ప్రముఖదోషయుక్తి ♦ బలిమిచెడిన
వెలి మహౌషధంబు ♦ బల మిచ్చుగతిఁ బ్రతి
సేయ వారిమదముఁ ♦ జెఱచుఁ బరుఁడు. 230

టీ. వాఁడిన్ = తీక్ష్ణముచేత, పొ...డు-పొదలు = ప్రబలుండైన, జఠరవైశ్వానరుఁడు = జీర్ణాగ్ని, కఫప్రముఖదోషయుక్తిన్ = శ్లేష్మాదిదోష సంబంధముచేత, బలిమిచెడినన్ = సత్త్వహీనుఁడుకాఁగా, వెలిన్ = వెలుపలనున్న, మహౌషధంబు = శ్రేష్ఠమైనభైషజ్యము, బలమిచ్చుగతిన్ = జఠరాగ్నికి సత్త్వముగలుగఁజేయునట్లుంబలె, ప్రతిసేయన్ = బదులుగా నొకసమర్థుని నియమింపఁగా, పరుఁడు = ఆ యధికారమునకు నెచ్చినపురుషుఁడు, వారిమదమున్ = ఆ యమాత్యులయొక్క మదమును, చెఱుచున్ = ఆడఁచును.

వ. వారిమిగిలి ప్రతిసేయ నెట్లుంజేసి. 231

టీ. వారిమిగిలి = పూర్వమునఁదమన్న యీమంత్రుల నతిక్రమించి, ప్రతిసేయను ఏలాగున నితరపురుషునిఁదేనెచ్చును, ఆంజేసి = ఈలాగంటివా చెప్పెదను.

క. భండారముతో హాయమద
శుండాలఘటాళి దనదు ♦ సొమ్మై పాగా
నుండిన నంతటఁ బాయదె
పండితుఁడును బిరుదున్నైన ♦ పతికిని బయలై. 232

టీ. భండారముతోన్ = బొక్కసముతోడన, హా...హాయ = గుఱ్ఱములయొక్కయు, మదశుండాల = మదపుటేనుంగులయొక్క, ఘట = గుంపులయొక్కయు, ఆళి = వరుస, తనదుసొమ్మై = తనయధీనమై, పాగానుండినన్ = శాలయందుండఁగా, అంతట = అటుపిమ్మటను, పండితుఁడును = ఎఱుకగలవాఁడును, బిరుదున్నైన = శూరుఁడునైనటి ఎంటి, పతికిన్ = రాజునకు, బయలై = మంత్రివ్యాపారము నివృత్తమై, పాయఁబోదా, (పోవుననుట).

క. కుడుపునఁ నొకకడి దఱిఁగినఁ
జెడఁ జూచుఁ బె కాక పతికిఁ ♦ జెలియుం గలఁడే
యిడ నని విడువం జెల్లునె
నడప వలయు నేర్చినట్లు ♦ నమ్మకయె కృపన్. 283

టీ. కుడుపునక్ = భోజనమందు, ఒకకడి=ఒక్క కబళము, తఱిఁగినక్ = తక్కువ ఐనఁగా, చెడఁజూచుఁ బెకాక = రాజునకుఁజెఱుపుతలంచువారే కాని, పతికిక్ = రాజునకు, చెలియుఁ = మిత్రుఁడును, కలఁడే = ఉన్నాఁడా, (లేఁడనుట.) ఇడనని = ఇట్టి వీరులకుఁ బెట్టనని, విడువక్ = త్యజించుట, చెల్లు నె = తగునా, (విడువంగూడదనుట.) నేర్చినట్లు = తగినయట్లు, నమ్మకయె = వారియందు మనంబున విశ్వాసముంచకయె, కృపన్ = దయచేతను, నడపవలయున్ = పోషింపవలయును, (సేవకులకుఁ దక్కువపడ నట్లు పోషింపకున్న స్వప్రయోజనములు జరగవుగానఁ జక్కఁగాఁ బోషింపవలయు ననుట.)

చ. ఒకటికి రోయకుంటఁ గను ♦ మున్న వియుం ద్రుపదుండు మారణే
ష్టికిఁ బసిఁ జూపి వేఁడ మునిఁ♦సింహుఁ డొకండు తమన్న వేల్చుఁబం
డొకఁ డపవిత్రభూమిఁ గని ♦ యొల్లకయే చనఁ దా గ్రహించె రో
యక నియెఁ గాన నల్లెఱుఁగ ♦ నెఁ బోజను సర్వముఁ గాన శక్యమే.

టీ. ఒకటికిన్ = ఒకయకృత్యమునకు, రోయకుంటన్ = అసహ్యపడకుండుట చేత, ఉన్నవియున్ = తక్కినవడిసెకి లను, కనుము = తెలిసికొనుము, గ్రుపదుండు = పాంచాలుండు, మారణేష్టికిన్ = హింసారూపమైన హోమమునకై, పసిన్ = పెక్కు గోవులను, చూపి = ఆగపటిచి, వేఁడన్ = ఇచ్చెదనని ప్రార్థింపఁగా, మునిసింహుఁడొ కండు = ఉపయాజుఁడు ఆమునిశ్రేష్ఠుండొకండు, 'స్యురుత్తరపదే వ్యాఘ్రపుంగవర్షభ కుంజరాః, సింహశార్దూలనాగాద్యాః పుంసి శ్రేష్ఠార్థగోచరాః' యని యమరము. తమన్న వేల్చున్ = తమజ్యేష్ఠభ్రాతయైన యాజుఁడు పాపకర్మమనిరోయక హోమము నేయును, ఆచెల్లుంచేని, పండొకఁడు = ఒకఫలమును, అపవిత్రభూమిన్ = అపరిశుద్ధస్థ లమందు, కని = పడియుండఁగాఁజూచి, ఒల్లక = అఫలమునుగ్రహింపక, నేన్ = నేను, చ నన్ = ఆపనికిఁబోఁగా, తాన్ = మాయన్నయైన యాజుఁడు, రోయకి = ఏవగింపక, గ్ర హించెన్ = పుచ్చుకొనెను, అనియెఁగానన్ = అలాగనెనుగనుక, (అనఁగా ఫలాపేక్ష గలవాఁడుగనుక నాయనయొద్దకు వెళ్లిన నీమారణయజ్ఞమును జేయించునుగాన నన్ను వెంటికి వెళ్లు మని ద్రుపదునితోఁ బల్కెను గనుక ననుట.) అల్లెఱుఁగ నెన్ = స్థాలీపులా కన్యాయముచేత నల్లెఱుఁగనిపనియును, చనుసర్వమున్ = జరిగువానినన్నిటిని, కానన్ = పరీక్షించిచూచుట, శిక్యమె = సాధ్యమా. (కాదనుట.)

క. వీఁ డెడరునఁ గీ డెన్నిన
వాఁడని జయమైన హింస ♦ వదలికొనుము శ్రీ
పోఁడి మహి యేమిగొఱఁత
ల్వాఁడి సెడిన నట్టిదయకు ♦ వైరియు నమ్ముఁ. 235

టీ. వీఁడు = ఈపురుషుఁడు, ఎడరునఁ = ఇక్కట్టుసమయమునందు, కీడు = అనిష్టమును, ఎన్నినవాఁడని = తలంచినవాఁడని, (గూఢశత్రువును, తదవష్టబ్ధుఁడైన బలవద్విరోధియు ననుట.) జయమైనన్ = ఈపాయముచేత గెలిచినపిమ్మట, హింసవదలి = చంపఁదలఁపక, శ్రీ = విశ్వర్యముయొక్క, పోఁడిమి = అతిశయమును, కొనుము = వారిం పుము, ఆహి = పాము, కొఱబల్వాడిసెడినన్ = పంటికొత్తుక్రమడంగినపిమ్మట, ఏమి కొఱ = ఏమిచేయఁగలదు, వైరియున్ = శత్రువును, అట్టిదయకున్ = అటువంటివిరోధిని జంపకవిడిచినకృపకు, నమ్ముఁ = విశ్వసించును, (హింసాపరుఁడు గాకుండెనేని శత్రు వైనను నమ్మునను ట)

తే. దేశవైశాల్య మర్థసిద్ధికిని మూల
మిల యొకింతైన గుంటగాఁ ♦ల్వలు రచించి
నయము వేదకు నరిఁ గోరు ♦నను నొనంగి
ప్రబలఁ జేసిన నర్థధ ♦ర్మములు పెరుఁగు. 236

టీ. దేశవైశాల్యము - దేశ = రాష్ట్రీయముయొక్క, వైశాల్యము = విప్పుగల్గుట, అర్థసిద్ధికి = ధనాదాయమునకు, మూలము = హేతువు, ఇలయొకింతైన = (అట్లు విస్తారముగాక) భూమికొంచెమైనను, గుంట = తటాకములు, కొల్వలు = ఎఱువదకొలు వలు, రచించి = కలుగఁజేసి, వేదకు = దర్భలుఁడైన కారపువానికి, అరిఁ = పన్నునం దును, గోరునను = వారకమంచును, నయము = మేలు, ఒసంగి = కలుగఁజేసి, ప్రబలఁ = వృద్ధిబొందునట్లు, వేసినఁ = ఒనర్చినట్లాయెనా, అర్థధర్మములు = ధర్మార్థములు, పెరుగు = వృద్ధినొందును.

తే. ప్రజ లవసి చన్నఁ బిలువ కం ♦పసులఁ గొలుచు
నమ్మి యిం డ్లింధనంబున ♦ కాయె ననెడు
కలని నక్కైన యధికారి ♦ గలనృపతికి
నేడుదీవులు గొన్న సం♦మృద్ధి లేదు. 237

టీ. ప్రజలు = తనరాష్ట్రీయులుంచదేశజనులు, అవసి = నొగిలి, చన్నఁ = లేచి పోఁగా, పిలువకే = మరలవారిని నొడంబఱచి మేటఁగెట్టుకొనికాక, అప్పసులఁ = వారి పశువులను, కొలుముఁ = ధాన్యమును, అమ్మి = విక్రయించి, ఇండ్లు = వారిగృహములు,

ఇంధవంబులకొయ్యె=వంటచెఱుకునకొదిగెను, ఆసెడు=ఆసునట్టి, కలనినకొక్కిన = పోరిలోని జంబుకమువలె నశుభమును గోరుచున్న, అధికారిగల=ఉద్యోగస్థుడు గల్గినట్టి, నృపతికిక=రాజునకు, ఏడుదీవులు=సప్తద్వీపములను, కొన్నక = గ్రహించినప్పటికిని, సమృద్ధిలేదు=సంపదచేకూఱదు.

మహాస్రగ్ధర.

ఉర వౌచాగంబు భోగంబు భయము నొకపాలుగ్రసేనావనార్థం
బిరువాల్నిండారుభండారిలుచొర నొకపాలిట్లుగా నాయమొప్పం
జరదృష్టి నైవరిపక్షేత్రణము సచినముఖ్యస్వపక్షేత్రణంబుం
ధరణీనాథుండొనర్పందగుఁ దగు దునుమందస్కరాళిన్నిజోర్విక.

టీ. రాజు వనకుచ్చునట్టి యాయతిని నాలుగు పాళ్లుచేసి, ఉరవు = అధికము, ఔచాగంబు=వినత్యాగమును, (ఇది త్యాగశబ్దభవము) భోగంబు=స్వానుభవమును, ఉభయముక=రెంటికిని, ఒకపాలు=ఒకభాగము, ఉ...బు-ఉగ్ర=ప్రతాపశాలియైన, సేనా=చతురంగబలమునొక్క, ఆసనార్థంబు=రక్షణముకొఱకు, ఇరువాల్=రెండుభాగములును, నిం ..లు-నిండారు=సంపూర్ణమయి, భండారిలు=కోశాగారమును, చొరక=ప్రవేశించుటకై, ఒకపాలు-ఒకభాగమును, ఇట్లు గాక=ఈచతుష్పరిమాణములుగా, ఆయమొప్పక=ఆర్థాగమమేర్పడియుండఁగా, 'అర్థాగమోభవేదాయ'మని యమరము. చరదృష్టిక=చారులనియెడు నేత్రముచేత, 'అపసర్పశ్చరస్పశే'యనియమరము. వైరిపక్షేత్రణము=శత్రుపార్శ్వదర్శనమును, సచినముఖ్యస్వపక్షేత్రణంబుక=మంత్రులులోనగు స్వపక్షజనదర్శనమును, ధరణీనాథుండు = రాజు, ఒనర్పందగుక=చేయఁదగును, నిజోర్వికక=తనరాజ్యమునందు, తస్కరాళిక=చోరసమూహమును, తునుమందగుక=చంపుట యోగ్యమగును.

క. లాలన నారతులగమి
నేలి తెలిసి మ్రుచ్చు నాజ్ఞయిడ కతఁడు చెరం
బో లాతి నిడ నయశే మెం
తేలేవడె శూలపృథువణిజ్న్యాయమునన్. 239

టీ. లాలనక=బహుమానముచేత, ఆరతులగమిక=తలవరులగుంపును, ఏలి=పోషించి, తెలిసి=ఎఱిగి, మ్రుచ్చుక=దొంగను, ఆజ్ఞయిడక = వెంటనెఱిపింపక, చెరక=బందిఖానాలోనుండి, ఆతఁడు=ఆదొంగ, పోక = పాఱిపోఁగా, లాతిని డక=వాఁడుపలాయితుఁడైనంగవఁ దలవరులు తమకాజ్ఞ ఇచ్చునని యన్యునిఁ దెచ్చి యూచెఱసాలలోనుంచఁగా, శూలపృథ్వణిజ్న్యాయమునక=కొట్టినవేయఁబడిన పెద్దకోమటిశెట్టి న్యాయ్యమునఁ బోలె, ఆయమెంతేలేవడే = అపకీర్తియధికమగదా,

(ఏమ్మనినుట.) ఆదెట్లన, నపరాధముఁజేసినవానిం గొట్టునవేయుట లోక వివేకములేని రాజాజ్ఞ చేయఁ గా, గొట్టునవేయునవసరంబునఁ బెద్దకొట్టునం దపరాధినివేయు నెడఁ దగియుండఁగు మూడవచ్చిన యీపెద్దకోమటిసెట్టి తగియున్నాఁ డని యొకండుచెప్పఁ గా యుక్తమనియెంచి యట్లుపెద్దసెట్టినే కొట్టునవేయించిన రాజున కెంతయపకీర్తిగలి గెనో యంత యపకీర్తి గల్గునినుట.

చ. ఎఱుఁగ నగుఁ స్వశక్తి నవనీశుఁడు నాలుగుపాళ్లి మూఁడుపా
ళ్లెఱుఁగక మోచినట్టిపని ♦ కిష్టసుహృత్ప్రతి దెల్ప నొక్కపా
లెఱుఁగ నగు న్నయూధ్యమతి ♦ నిట్లు నిరాగ్రహుఁడైనఁ జేయునె
ప్రతతి విపద్దురందరపరంతంత్రుఁడు గాక చిరంబు రాజ్యముఁ. 240

టీ. అవనీశుఁడు—రాజు, నాలుగుపాళ్లిఁ = తెలియుండఁగల నాలుగంశముల యందు, స్వశక్తిఁ=తనసామర్థ్యముచేత, మూఁడుపాళ్లు=మూఁడంశములను, ఎఱుఁగనగుఁ = తెలియఁదగును, ఎఱుఁగక మోచినట్టిపనికి—ఎఱుకపడనట్లు దాఁచియుంచిన విషయమునకు, ఇష్ట=ఆప్తులైన, సుహృత్ప్రతి—మిత్రిబృందము, తెల్పఁ = ఎఱుకచేయఁగా, ఒక్కపాలు = ఆయొకభాగమును, ఎఱుఁగనగుఁ = తెలిసికొనవలయును, నయూధ్యమతిఁ=నీతియుక్తమైన బుద్ధిచేత, ఇట్లు=ఉక్తప్రకారముగా, నిరాగ్రహుఁడైనఁ=కోపములేనివాఁడాయెనా, ఎత్తటిఁ=ఏసమయమునందును, వి...డుఁగాక—విపత్తనుకగిలినయాపదకును, ఉగ్రదండ=అపరాధులవిషయమైన భయంకరింబగుదండమునకును, పరతంత్రుఁడుగాక—పరాధీనుఁడుగాక (ప్రభావదండముసేయకయుండుట.), చిరంబు=బహుకాలము, రాజ్యమున్=రాజ్యపరిపాలనము, చెయుఁన్=ఒనర్చును.

తే. కన్నొకటి నిద్ర వోఁ బెఱుఁగంట జాగ
రంబు గావించు భూరుహాగ్రంబుమీఁది
యచ్ఛభల్లంబుగతి భోగ ♦ మనుభవించు
నెడను బహిరంతరరులపై ♦ దృష్టివలయు. 241

టీ. కన్నొకటి=ఒకనేత్రము, నిద్రపోన్=నిద్రింపఁగా, పెఱుఁగంటన్=రెండవనేత్రముచేతి, జాగరంబుగావించు = మేలుకొన్నటువంటి, భూరుహాగ్రంబుమీఁది=చెట్టుయొక్కొనమున్న, ఆచ్ఛభల్లంబుగతిన్=భల్లూకమువలె, 'ఋక్షోచ్ఛభల్ల భల్లూకా'యని యమరము. భోగిమనుభవించు నెడను=రాజ్యసుఖానుభవముఁ జేయునప్పుడు, బ...పైన్—బహిరంతరి=బాహ్యాంతరములయందున్న, అరులపైన్ = శత్రులమీఁద, దృష్టివలయున్=చూపునుగనునలయును.

ఉ. అత్యురపక్షపాతమున ♦ నర్థము నూఁడి నొసంగ నుబ్బునఁ
భిక్షుజటాధరాదికులు ♦ భిన్నసజాతులు లోదు రైన దు

ఋక్షరుజా శిశుచ్యుతులు ♦ పెక్కగుభక్తియ చాలు దానశీ
తత్తుభితత్వమే యఘముముఁ ♦ దార్వదు శంకఁ దలంగు మియ్యెడ.

టీ. ఆ...నన్ - అక్షర=నాశమునొందని, (విద్యాప్రదమును గానైనఁ జెప్పవచ్చు ను.)పక్ష పాతమునక్=దాక్షిణ్యముచేత, (చెడనియనుగ్రహముచేతి ననుట. అక్షరముఁ జదివియున్నారన్న పక్ష పాతముచేతనియుం జెప్పవచ్చును.) ఆర్థమున్=ధనమును, ఊళ్ళక్=గ్రామములను, ఒసఁగన్=ఈయఁగా, ఈబ్బునక్=పొగరుచేతను, భి...లు-భిక్షు-సన్న్యాసులు, జటాధర=జడలు ధరించినవారును, ఆదికులు-లోనగువారు, భిన్ననిజవ్రతు లౌదురు=నియమభ్రంశములవారౌదురు, ఐనక్=అట్లగుటనిజమున, దు...లు-దుర్భిక్షమ్=క్షామమును, రుజా=ముక్కుడిమొదలగు వ్యాధులును, శిశుచ్యుతులు= బాలారిష్టములును, పెక్కగున్=విస్తరిల్లియుండును, భక్తియచాలున్ = వారిపట్లఁ బూజ్యానురాగమేచాలును, దాననొక్=ఆ యర్థగ్రామాదుల నియ్యనందును,అగు తత్ క్షుభితత్వము = అగునాసన్న్యాసులఁ మొదలగువారు క్షోభపడుట, ఏయఘమున్= ఏ పాపమును, తార్వదు=రాజును బొందింపదు, ఇయ్యెడక్ = ఈపట్ల, శంకక్= భయమును, తలంగుము=విడువుము 'శంకావితర్క భయయోః' యని యమరము.

క. వినుమా వారత్రయవిజ్ఞా, పన కోర్వుము వధ్యకోటిపట్టున బెదరం
దనకప్పుడె కీడగు ననుఁ,జనముంబట్టుటకుమునుపశస్త్రము చాలున్.

టీ. వినుము=ఈచెప్పెడిహితము వినుమనుట. వధ్యకోటిపట్టునక్ - చంపఁ దగిన ప్రజలపట్లను, వా...యక్=వారత్రయ=మూఁడుమాఱులు, విజ్ఞాపనకున్=విన్న పమునకు, ఓర్వుము=సహించుకొనుము.(మూఁడు నేరములను గావుమనుట.) చెదరక్ =వాఁడు గప్పించికొనివెళ్లినా, తనకున్=రాజునకు, అప్పుడె=విడువఁగానే, కీడు= అనిష్టము, అగునను=సంభవించునని తోఁచెడు, జనమున్=మనుష్యులను, పట్టుటకున్ =పట్టుకొనిచ్చుటకు, మునుప=ముందె, శస్త్రము=శస్త్రమె, చాలున్=పర్యాప్తము.

తా. పట్టుబడిన శత్రువును విడిచిపెట్టిన హానికరంబని తోఁచినా యప్పుడ హతుని గావింపు మనుట.

క. శూరాలాపములకు నతి
శూరుఁడు దా నయ్యు నృపతి ♦ సోకోర్వఁ దగు
న్వారుబ్బదు రందున నిజ
శూరత దోరలందుఁ గనుట♦సూ కార్య మిలన్. 244

టీ. నృప=రాజు, తాను అతిశూరుఁడుఅయ్యున్=మిగులఁ బరాక్రమవంతుఁ డైనప్పటికిని, శూరాలాపములకున్=వీఁగుఁడాడిశౌర్యవాక్యములకు, ఓర్వఁదగున్ = శూరాలాపప్రభవజన్యమైన యహంకృతి సహించియుండఁదగును, అంగునన్ =

ఁుటవలన, వారు=ఆశూరులు, ఉబ్బుగురు=ఉత్సాహమునువిడువరు, ఇలక్ ఎయందు, నిజశూరతక్=స్వీయశూరత్వమును, దొరలంచుక్=తనకు సరియైన ప్రభువులందు, కనుట=చూచుట, కార్యముసూ=యుక్తముసుమీ. (అనఁగా దన భటుల శూరాలాపంబుల నోర్వవలయుననుట.)

శా. రేవు ల్మావు మతంగజంబులు మణిశ్రీఖండముక్తాదియుక్
రావాణిజ్యము పెంచి యేలఁగ నగు నన్వర్షంపుఁబెవ్వక్ రుజక్
హోవళ్ళంచిగు నన్యభూ ప్రజలరాఁజాయాయిజాత్యోచితిక్
బోవింగాఁ దగుఁ దోఁట దొడ్డిగను లాఁప్తు ల్చూడఁ బంపం దగున్.

టీ రేవుల్=ఓడలుదిగునట్టి కరవాకపట్టణములందె, (సప్తమ్యర్థమందుంబ్రథమ.) మా...లు-మావు=ఆశ్వములును, మతంగజంబులు=ఏనుఁగులును, మణి=రత్నములును, శ్రీ...యుక్=శ్రీఖండ=చందనము మొదలగు పరిమళద్రవ్యములును, ముక్తాదియుక్=ముత్యములు మొదలగునవియును, రా=వచ్చునట్లుగా, వాణిజ్యము పెంచి=వైరము పెంపుసేసి, ఏలఁగనగుక్=పాలింపవలయును, వర్షంపుఁబెవ్వక్=శ్రమముచేత, రుజక్=రోగముల చేతను, హోవళ్లిక=ఆలసటలచేతను, దిగు=చేరినటువంటి, అన్యభూప్రజలక్=దేశాంతరప్రజలను, రాజా=ప్రభువు, ఆయాయిజాత్యోచితిక్=వారివారి కులములకుఁ దగినట్లుగా, బ్రోవంగాఁదగుక్=రక్షింపవలయును, తోఁట=ఉద్యానవనములు, దొడ్డి=పశువులమందను, గనులు=రత్నములుండు నాకరములును, ఆప్తుల్=తనకు హితమునుఁగోరుచున్న వారు, చూడఁబంపందగుక్=పరామర్శచేయుటకై పంపుటయుక్తము.

శా. సముద్రతీరమునందు పట్టణములకుఁ గురుఁగగజమణి శ్రీఖండాదులు వచ్చునట్లు వర్తకము వృద్ధిఁజేయించి యోడలలోని సరకులు సులభముగా దిగునట్లుగా నవతరణమార్గంబులం గావింపవలయుననుట.

ఆ. హాదను వచ్చుదాఁకఁ బరాధిపై రోష
మాఁగి చెఱిపవలయు హాదను వేచి
లక్ష్యసిద్ధిదాఁక లావున శర మాఁగి
కాఁడ విడుచు వింటివాఁడుఁ బోలె. 246

టీ. హాదనువచ్చుదాఁకక్=తనకు సమయమువచ్చువఱకును, అపరాధిపైక్=తప్పుచేసినవానిమీఁద, రోషముక్ = కోపమును, ఆఁగి = ఆడంచికొని, హాదను=సమయమును, వేచి=కనిపెట్టి, లక్ష్యసిద్ధిదాఁక=గురి తనకులోనయ్యెడు పర్యంతము, లావునక్ = తనబలిమిచేతను, శర మాఁగి = బాణమునాకర్షించిపట్టి, కాఁడవిడుచు=

బాణమును దిగఁబడునట్లు పదలుచున్న, వింటివాఁడువోలెఁ = ధానుష్కునివలె, చెఱపవలయుఁ = నిగ్రహింపవలయును.

శా. పోవం బోలు లఘుప్రయాణము దినంబుల్గొన్ని యొండొంట నే
కావైరిక్షితి కంబువు *ల్పిఱుఁద రాఁగా నిల్చు జాలుంబలెం
ద్రోవఁ సైన్యము గూడ వైరిబలసాంద్రుం డైనఁ బూజాదులం
బోవం బోలుఁ జరోక్తిచేత ననఁదే ఁబో కావరింపం దగున్. 247

టీ. (రాజు) కావైరిక్షితికిఁ = కుత్సితశత్రునియొక్క భూమికి, లఘుప్రయాణము = కొంచెపుపైనములుగ, దినంబుల్గొన్ని=కొన్నిదినములు, ఒండొంటనే = ఒకటొకటిగా, అంబువుల్ = ఉదకములు, పిఱుఁదరాఁగా = వెంబడిరాఁగా, (నఱుదరాఁగా ననుపాఠమునఁ బ్రవాహమురాఁగా), నిల్చుజాలుంబలెఁ=ముందుపోవుచున్న కొంచెము నీళ్లు వెనుక మెండుగవచ్చునీళ్లు కూడువిధమున నిలుచుచందమున, త్రోవఁ=మార్గమందు, సైన్యముగూడఁ – తనసేనకలిసికొను పర్యంతము, పోవంబోలుఁ= వెళ్లఁదగును, వైరి=ఆశత్రువు, బలసాంద్రుండైనఁ=బలవంతుఁడాయెనా, పూజాదులఁ=వారుసేయునట్టి యుపచారములకే, పోవంబోలుఁ = మళ్లికొని వెళ్లవలెను, చరోక్తిచేతఁ=వేగులవారివేగుచేతను, ఆసదేఁ = వాఁడు స్వల్పుఁడని వినఁబడినా, పోక=వెనుకకు మళ్లిక, ఆవరింపందగఁ = చుట్టుకొనవలయును.

చ. ద్రవిణము నొవ్వఁ గొంట నొఱఁ ద్రాబలతో నిడుచుంట భూమి గొం
తవలికి నిచ్చుచుంట ప్రథమాప్తతఁ జూడక శంక నుంట లో
బొవయు నృపాళికై యభయము స్మణిభూషలు గుప్తిఁ బంపి భూ
ధవుఁ డరియం దిడం దగు భీదం దనయం దివి మాన్పుకోఁదగున్.

టీ. ద్రవిణము=ధనమును, నొవ్వఁగొంట = తనరాజ్యమందలి ప్రజలునొచ్చునట్లు పుచ్చుకొనుటయు, 'హిరణ్యం ద్రవిణంచ్యవ్మ' మ్మని యమరము. ఒఱఁ=అలోచనను, ద్రాబలతోఁ = సంబలతోడ, ఇడుచుంట = చేయుచుండుటయును, భూమి కొంత=కొంతదేశమును, ఆవలికిఁ=వెలుపలికి, ఇచ్చుచుంట=ఒసంగుచుండుటయును, (శత్రువులు బలాత్కరించి తనభూమి నాక్రమింపఁగా మంచిపని యని సమ్మతించియుండుటయనుట. ఈమాఁడు రాజదోషములను), ప్రథమాప్తతఁ=ముఖ్యముగా నిష్ఠలోటును, చూడక = విచారింపక, శంకనుంటఁ = ఆహితముఁజేయునన్న సంశయముతో నుండుటచేత, లోఁ=లోపల, పొవయు=పొగరాఁజూచున్నట్టి, నృపాళికై =శత్రువునొద్దనుండు రాజులకొఱకు, ఆభయముఁ=ఆళీఁదానమును, మణి=రత్నములను, భూషలు=ఆభరణములను, గుప్తిఁ=రహస్యముగా, పంపి = ఆనిపి, భూధవుఁ

* వఱద.

డు=రాజు, భిదక్=భేదోపాయముచేతను, అరియందిడందగుక్=శత్రువునందుంచఁదగును, ఇవి=ఈచెప్పఁబడిన మూఁడురాజదోసములు, తనయందు మాన్పుకోఁదగుక్=తనయొద్ద లేకుండఁజేసికొనవలయును.

తా. శత్రురాజు తనకుఁ బరమాప్తులయిన సామంతరాజులయం దపనమ్మకపడఁగా నందుచేత వారు గోపల దుఃఖించుచుండు సమయమున, వారి కభయదానముచేసి, మణిభూషణములిచ్చి, భేదపఱచి, శత్రురాజతనిరాజ్యమునందలి ప్రజలునొచ్చునట్లు పన్ను పుచ్చుకొనులాగునను, దుష్టులతో నాలోచించునట్లును, వైరులు దనభూమి నాక్రమించుకొన్నప్పుడు సోమరితనమునతో కయ్యమునకు వెఱచియో కొంతభాగము నిచ్చులాగునను, జేయుమఁ, దనరాష్ట్రమునందు నివి పుట్టకుండునట్లు విచారించుకొనుచుండవలయు ననుట.

క. అహితుఁడు వేఁడిన నేలెడు
మహి సగమే నిచ్చి తెగనిఁమైత్రి గొని విభుం
డహిభయము మాన్పికోఁ దగు
నహిభయ మహిభయముకంటె ఁ నధికము గాదే. 249

టీ. అహితుఁడు=శత్రువు, వేఁడినక్=అడిగినచో, ఏలెడుమహిక్ = తాను రాజ్యముఁజేయుమన్నట్టిభూమిని, సగముఇచ్చియేక్=అర్ధమిచ్చియైనను, తెగనిమైత్రి గొని=విడువని స్నేహము సంపాదించి, విభుఁడు=రాజైనవాఁడు, అహిభయముక్=స్వపక్షభీతిని, మాన్పికోఁదగుక్=నివారించుకొనఁదగును, 'మహీభుజా మహిభయం స్వపక్షప్రభవం భయ' మ్మని యమరము. అహిభయము=స్వనక్రభీతి, అహిభయముకంటెక్=సర్పభీతికంటెను, అధికముగాదే = అతిశయముకాదా.

తా. రాజులు స్వపక్షమువలననే భయమువచ్చునప్పుడు పగవానికైనను ప్రియముచెప్పి యతఁడు సగమురాజ్యము గోరిన నిచ్చి స్వపక్ష భయమును మానుపుకోవలయును.

చ. పలుకులు వేయు నేమిటికిఁ ♦ బార్థివుఁ డాత్మభుజాభృతక్షమా
తలమునఁ గుట్టుపేదు బహుధా యరయించి యడంచి చంచలా
తులగమిలో మెలంగు పురుషుండును బోలె నశంక నించుచుక్
మెలగఁడ యేని రాజ్యఫల ♦ మేయది రాజ్యము దుఃఖలబ్ధికే. 250

టీ పలుకులు=మాటలు, వేయునేమిటికిక్=వేయియెందులకు, పార్థివుఁడు=రాజు, అ...నక్-ఆత్మభుజా=తనబాహువుచేతను, భృత=వహింపఁబడిన, 'దోర్దోషాచ భుజ'మని ద్వ్యర్థాపకోశము. క్షమాతలమునక్=భూతలమందు, కుట్టుపేదు = గూఢశత్రువును, (తనరహస్యమును బయలుపఱచువాఁడనుట) (వియోగినీ సముత్కర్షముల కీడ్చు చూచుటకు దర్పకుఁడే పెదు కుట్టుపే డని వారాహప్రయోగము.) బహుధా=అనేక

ప్రకారములచేత, ఆరయించి=వెదకించి, (తెలిసియనుట.) ఆడంచి=ఆడఁచిపెట్టి, చంచలాత్ములగమిలోక=స్త్రీసంఘములోపల, మెలఁగుట=సంచరించుచున్న, పురుషుండునుబోలెక=నరునిచందంబున, (స్త్రీలసమక్షమునందుఁ బురుషుండేలాగున నిర్భయుండైయుండునో యట్లనుట.) ఆశంకనించుచుక=నిర్భయముఁ జేసికొనుచు, మెలఁగఁడయేనిని=సంచరింపకపోయెనా, అది=అట్లుండఁట, రాజ్యఫలమే=దొరతనముఁ జెల్లించుటకుఁబ్రయోజనమా, రాజ్యము = దొరతనము, సుఖలబ్ధికే = అసుఖప్రాప్తికొఱకా(గనుక లోపల సహిత మాచరించువారిని మట్టుఁ బెట్టవలఁయు ననుట).

తే. బెదరి చేరని బలియుని ♦ బిగియఁ బట్ట
కతనిమై వడినేవచ్చి ♦ హత్తఁజేత
క్రమము పెనఁగెడు బలుమీను♦త్రాటఁ జేదు
నొడ్డుగాలంపువేటకాఁ ♦ డుపమ గాఁడె. 251

టీ. బెదరి=ఉలికి, చేరనిబలియునిక = దేశమునకురాకయున్న ప్రబలశత్రువును, బిగియఁబట్టక=క్రమపడిగ్రహింపక, అతనిమైవడినేనెచ్చి=తనకుఁదానేవచ్చి, హత్తఁజేత=తనకుఁబట్టుపడులాగునఁజేయుట, క్రమము=యుక్తము, పెనఁగెడు=లాగులాడుచున్న, బలుమీను = గొప్పమత్స్యమును, త్రాటక=త్రాటిచేత, చేదు=చేఁగుచున్నటుపంటి, ఒడ్డుగాలంపువేటకాఁడు=గట్టుననున్నట్టి బడిశధారియగు లుబ్ధకుఁడు, (గాలమును మత్స్యముపట్టఁగానే వడితోలాగిన నానూత్రము తెగును గాన నట్లు గాకుండ లాగుచును వదలుచును మెల్లఁగా జేఁకుకొనుచున్న బడిశధారియనుట.), ఉపమగాఁడే=దృష్టాంతముగాఁడా.

తా. కావున నెట్టికార్యమునైనను నేర్పుతో సాధింపవలయు ననుట.

సీ. దండపారుష్యంబు ♦ కొండొంబున నతర్క్య,
మరిసంధి కెడయీక ♦ మరలఁబడుట
యవలిత్పెన్నిక ♦న్న విదేశ్యుఁ జెఱచుట,
ప్రతిప్రవర్తకున కే♦ర్పడఁగఁ జేత
జనులవిశ్వాసంబు ♦ గనుఁగొని మెలఁగుట,
విశ్వాసనీయుల ♦ వేర్పఱచుట
మోమోట మంత్రంబు♦చో మిక్కిలిడుకొంట,
మంత్రభేత్తకు నాజ్ఞ ♦ మఱచియుంట

తే. వింత పుట్టినఁ గనుగల్గి ♦ చింతసేయ
కుంట మాన్యులపట్టున ♦ నొక్క చూపు

చూడకుంట విహీనులఁ ♦ గూడుకొంట
వ్యసనియైయుంట చలముంట ♦ వలదు పతికి. 252

టీ. దండపారుష్యంబు=కిరినశిక్షయు, కొండెంబునక్=పైశున్యమంగు, అతర్కము=చర్చచేసిపరీక్షింపకుండుటయు, ఆరి=శత్రునితోడ, సంధికిక్=సమాధానపడుటకు, ఎడయొక=సంధియొక, మరలఁబడుట=తిరుగుబాటగుటయు, ఆవలితప్పెన్నికన్న=దేశాంతరమంగుండి తనకక్కడి స్వామిచేసినయపరాధమునెంచి తన్ను నమ్మి చూడవచ్చిన, విదేశ్యుక్=వైదేశికుని, చెఱుచుట=చెడగొట్టుట, ప్రాప్రవర్తకునకుక్=ప్రతికూలఁడైనప్రధానికి, ఏర్పడఁగక్=శ్లేషపడునట్లు, చేత=ఆలోచనసేయుటయు, జనులవిశ్వాసంబు=ప్రజలకుఁగల యప్రీతిని, కనుంగొని=తెలిసికొని, మెలఁగుట=వారితోఁగూడియుంటయు, విశ్వసనీయులక్=నమ్మఁదగినవారలను, వేర్పఱుచుట=భేదముగలవారిని యెన్నికొనుటయు, మోమోటక్=ముఖప్రీతిచేత, మంత్రంబుచోక్=ఆలోచించుస్థలమంగు, మిక్కిలిశుకొంట=ఆలోచనకుఁదగనివారినిఁ జేర్చుకొనుటయును, మంత్రభేత్తికుక్=ఆలోచనవెల్లడిచేసినపురుషునకు, ఆజ్ఞ=శిక్షవిధించుటను, మఱచియుంట=విస్మరించియుండుటయు, వింతపుట్టినన్=ఉత్పాతములుజనింపఁగా, కనుగల్గిమెలఁకువగలవాఁడై, చింతసేయకుంట=వానికిఁ బ్రతికారంపనాలోచింపకుండుటయు, మాన్యులపట్టునక్=పూజ్యులవిషయమై, ఒక్కచూపె=ఏకరీతిగా, చూడకుంట=పూజసేయకుండుటయు, హీనులక్=దుష్టులతోడ, కూడుకొంట=సహవాసముఁజేయుటయు, వ్యసనియైయుంట=స్త్రీద్యూతమృగయాదిచిత్తలులనలవాఁడైయుండుటయు, చలముంట=పట్టుసలకలిగియుండుటయును (ఆనఁగా మాత్సర్యము కలిగియునుట), పతికిక్=రాజునకు, వలదు=కూడదు.

తా. రాజైనవానికి నీపద్యమునందుఁ జెప్పంబడియున్న దండపారుష్యాదిదుర్గుణములు లేకయుండెనేని చిరకాలము రాజ్యసుఖమనుభవించుచుండు ననుట.

క. త్రివిధోత్పాతము లొదవిన,నవనివిభుఁడు విడువవలయు♦నధికద్రవ్యం
బవనీసురముఖసురముఖ,పవనసఖముఖముల భుక్తి♦బలిహోమవిధిక్.

టీ. త్రివిధోత్పాతములు=దివ్యభౌమాంతరిక్షములనియెడు మూఁడు తెఱంగులైతెలియవచ్చునట్టిక్షోభ్లు, ఒదవినక్=జనింపఁగా, అవనివిభుఁడు=రాజు, అవనీసురముఖ=బ్రాహ్మణముఖమందును, సురముఖ=దేవతావదనమందును, పవనసఖముఖములక్=అగ్నిముఖమందును, భుక్తి=భోజనములచేతను, బలి=పూజోపహారములచేతను, హోమవిధిక్=ప్రేల్చుటచేతను, అధికద్రవ్యంబు=పెక్కుధనమును, విడువవలయుంక్=వినియోగము చేయవలయును. క్రమాలంకారము.

తా. త్రివిధోత్పాతలక్షణము. వృద్ధవసిష్ఠుడు చెప్పియున్నాడు. 'దివిజాయే ఋుత్పగ్రహాస్తేదివాఖ్యా మహోత్పలాఃా, పరివేషేంద్రధనురుల్కా గంధర్వ నగరనిర్ఘాతాఃా, గగనవికారజ మేతన్మధ్యమఫలదం తథాంతరిక్షంచ, భూమిభవాభ్రోమాస్న్యే ష్వరస్థిరా వస్తుసంభవాయేచ, ఏతేఽధమఫలదాస్న్యా స్తేషాంకథయామి ఫలానిరూపాణి. ఆబాలవిద్వజ్జనసుప్రసిద్ధం యద్వస్తురూపంప్రకృతంతత్తోన్యత్, ఉత్పాతమాద్యాస్త్రీవిధంవదంతి దివ్యాంతరిక్ష భౌమజన్మభేదం.' తదుత్పత్తికారణము వృద్ధవసిష్ఠుడు చెప్పియున్నాడు. 'ఆధర్మతస్త్వసత్యాచ్చ నాస్తిక్యా దతిలోభతఃా, అనాచారాన్నృణాం నిత్య ముపసర్గాఃప్రజాయతే, తద్భేదా స్త్రీవిధోత్పాతా జాయంతే దుఃఖహేతవఃా, దివ్యాంతరిక్షభౌమాఃా వికారా ఘోరరూపిణాఃా' ఏరావతోక్తి.'మనుజానామపచారా దపరక్తా దేవతాస్సృజంత్యేతాఃా, తత్ప్రతిఘాతాయన్నపశ్యాతిరాష్ట్రేప్రయుంజీత.' గార్గ్యుడిచెప్పెను.'ఆకృత్యాశాంతికం రాజా దుఃఖాంభోధానిమజ్జతి,పురే జనపదే కోశే వాహనేషు పురోహితే,స్త్రీస్వాత్మనిచ పుత్రేషు పశ్యత్యే చైవమప్పసు' అనియున్నందున, రా జట్టి యుత్పాతంబులు గలుగకుండునట్లు పాలింపనలయు,నొకవిధంబున నవి గలిగెనేని, యన్యాపేహితముగా దనచ్ఛాంతి యైనను జేయవలయును.

ఉ. స్పర్ధ పరస్పరంబు దొర ♦ పట్టున యోధులపట్టున న్నృపుల్
వర్ధన మొందఁ జేయఁ దగు ♦ వారహితాహితచర్య లొంద వం
తర్ధి మిథోవ్యథావహ హి♦త ప్రథమానసమానతాప్రథా
ధూర్ధరతాదులం దగిలి ♦ ద్రోహపుఁజింతఁ దలంప రేమియున్. 264

టీ. నృపుల్=రాజులు, దొరలపట్టునన్=గొప్పయుద్యోగస్థులవిషయమునను, యోధులపట్టునన్=వారిక్రింద నుండుభటుల విషయమునను, పరస్పరంబు=ఒండొరులకు, స్పర్ధ=విరోధము, వర్ధనమొందఁజేయఁదగున్=వృద్ధిఁబొందునట్లుగా, చేయఁదగున్=చేయవలయును (ఆట్లుకలహముపుట్టించినట్లయినను), వా...లు - వారి=వారలయొక్క, హితాహితచర్యలు=మంచిచెడ్డనడతలు, అంతర్ధి=దాఁగుటను, ఒందవు=పొందవు, మి...లన్ - మిథఃఆన్యోన్యము, వ్యథానహ=దుఃఖహేతువగు, హిత = ఇష్టులని, ప్రథమాన=ప్రసిద్ధులై, సమానతా=సములై యుండుటచేతనైన, ప్రథా=ప్రసిద్ధియొక్క, ధూర్ధరతాదులన్ = ధురంధరత్వాదులయొందలగువానియందు, తగిలి = తగులుకొని, ఏమియున్=ఇంచుకంతైనను, ద్రోహపుఁజింతన్=చెడుచింతను, తలంపరు=స్మరింపరు. (ఆందఱును హితాచరణమునం దాసక్తులై యుండుదురనుట.)

చ. ధరణిపుఁ డెందునేఁ దగదు ♦ తాఁ జన నూఱట కొక్కనిం దగుం
దొర నొనరించి వంప నరి ♦ దుర్బలుచేఁ జెడఁ డాతఁ డర్థభూ

కరితురగర్ద్ధి లేక కొఱ ♦ గాఁ డటు సేయ ద్విజాన్యుఁ డల్క కొ
నెరపు నతండునుఁ బలయు ♦ నిండినదుర్గబలోర్వి యీఁ దగుఁ. 255

టీ. ధరణిపుఁడు=రాజు, ఎంచనేఁ = ఎచ్చటికిచ్చటికేనియును, తాఁ=తాను, చనఁదగదు=చనరాదుకనుక, ఊరటకుఁ = తనకుసహాయముగానుండుటకు, ఒక్కనిఁ=ఒక్కని, దొరఁ=ప్రభువునుగా, ఒనరించి=చేసి, పంపఁ = ఆఁపుట, తగుఁ=యుక్తము, అరి=ప్రబలశత్రువు, దుర్బలుచేఁ=బలహీనునిచేత, చెడఁడు=సాధింపఁబడఁడు (కావున), అతఁడు=ఆయధికారపురుషుఁడు, ఆ...ర్థి - ఆర్థఁ=రొక్కముయొక్కయు, భూ=పలయునట్టి భూమియొక్కయును, కరి = ఏనుంగులయొక్కయు, తురగ=గుఱ్ఱములయొక్కయును, బుద్ధి=సమృద్ధి, లేక=లేకయుండెనేని, కొఱగాఁడు=పనికిరాఁడు, ఆటు సేయఁ=ఆట్లు పెంపుఁజేసినడపుటకు, ద్విజాన్యుఁడు=క్షత్త్రియుఁడులోనగువాఁడు, అలక్క=అలుకులేక, నెరపుఁ = తగినవాఁడై నిలుచును, అతఁడునుఁ=ఆబ్రాహ్మణుఁడును, వలయుఁ=రాజునకాప్తుఁడై యుండవలయును, నిం...ర్వి - నిండిన=నిండారిన, దుర్గబలోర్వి=దుర్గమును గజతురంగబలములును భూములును, ఈఁదగుఁ=ఇయ్యందగును.

తా. దుర్గస్థలములు బ్రాహ్మణుల కీయక క్షత్త్రియాదులకిచ్చిన వారు మళ్లీఁ బడి పోరుదురనుట.

క. అడవులు గడిదేశములవి
దడములుగాఁ బెంపు మాత్మ ♦ ధరణీస్థలికిఁ
నడుములవి పొల్లుపొల్లుగఁ
బొడిపింపుము దస్యుబాధ ♦ పొందక యుండఁ. 256

టీ. గడిదేశములవి=గడిస్థలములయందుఁగల, అడవులు=విపినములను, దడములుగాఁ=బలువిడిగా, పెంపుము=సృద్ధిఁబొందింపుము, ఆ...కిఁ - ఆత్త=తనయొక్క, ధరణీస్థలికిఁ=దేశమునకు, నడుములవి=మధ్యమునసుండునట్టి యడవులను, దస్యుబాధ=దొంగలవలనియుపద్రవము, పొందకయుండఁ=కలుగకుండునట్లు, పొల్లు పొల్లుగఁ=తునుకలుగా, పొడిపింపుము=నఱికింపుము.

తా. నీయేలుబడిదేశమునందు మధ్యమునసున్న యడవులను బోరబాధ లేకయుండుటకై పొడిపొడిగాఁ గొట్టివేయింపు మనుట.

చ. తుమఁ గుఱుమన్నెపుంగహన♦చారిజనం బెడ దోషదృష్టి కు
డ్యముఁ గడుగంగఁ బూన్కి దెగ ♦ దల్గిన సర్వము భూన నీగి వ
శ్యముగ నొనర్పఁ దాడికగు ♦ నొగడి కొల్లలకు స్వతాపరా
ధమును సహస్రదండము నతర్క్యము సర్వము నేలువానికిఁ. 257

టీ. క్షమక్=భూమియందు, కుఱుమన్నె పుంగవానచారిజనంబెడన్=కొంచెపాటిమన్నె తిక్కమగల యాటవికజనులపట్ల, దోషదృష్టి=దోషమెంచుట, కుడ్యమున్=మంటిగోడను, కడుగంగఁబూన్కి=మన్ను లేవకుండఁగడుగుటకు దొరకొన్నచందము, ఆల్గినన్=వారిపట్లఁగోపగించినను, సర్వము చెగదు=మొదలంట తెగదు, బాసన్=సత్యవాక్యము చెప్పుటచేత, ఈగిన్=వాహనాదులనిచ్చుటచేతను, వశ్యముగన్=తనకువారువశనర్తులగునట్లుగా, ఒనర్పన్=చేసికొన్నట్లయిన, దాడికిన్=శత్రువుల మీఁదదండెత్తుటకు, అగుక=పనికివచ్చును, గడిదొల్లలకుక=గడిదేశములుకొల్లఁబెట్టుటకును, ఔక=పనికివచ్చును, సర్వమున్=సమస్తమును, ఏలువానికిన్=పరిపాలనముఁజేయురాజునకు, శతాపరాధమును=అనేకులుచేయునట్టి యపరాధమును, సవాస్రదండమున్=అనేకజనులను శిక్షించుటయును, ఆతర్క్యము=తలంచుటయుక్తముకాదు.

తే. సింధుర మహాశ్వముఖ్యము ♦ ల్చేర్చు దూల
దీవి వణిజుల కూళ్లు సద్గృహములు పురిఁ
గొలుపుఁ దేజంబు వెల మేలు ♦ గలుగఁ బ్రీత
వారిఁగాఁ జేయు మరి నవి♦చేరకుండ. 258

టీ. సిం...ల్-సింధుర=ఏనుఁగులను, మహాశ్వ=గొప్పయశ్వములు, ముఖ్యుల్=లోనగువానిని, చే...కున్-చేర్చు=తెచ్చుమన్నట్టి, దూల=దూరముననున్న, దివిణిజులకున్=ద్వీపములయందలి వర్తకులకు, ఊళ్లు=గ్రామములు, పురిన్=నీపట్టణంబు, సద్గృహములు=మంచియిండ్లును, కొలువున్=నిత్యమునీసేవయును, తేజము=హుమానములును, వెల మేలు=వారికొనుమొదలుమీఁదనగదాయమును, కలుగన్=లుగునట్లుగా, (చేసి యనుపదమధ్యాహార్యము.) అవి=ఆగజాదివస్తువులు, ఆరిన్=నీళ్కువును, చేరకుండన్=చెందకయుండునట్లు, ప్రాఁతవారిఁగాన్=వారలను నీవారినిగాను, చేయుము=ఒనర్చుకొనుము.

తే. గడి నృపులరాయబారుల♦ యెడఁ గొలువున
సరసనల్లాపములు రాజు ♦ సలుపవలయుఁ
గార్యఖడ్గము లనుచరు ♦ ల్లానఁ బలుక
వలయు నవి మైత్రిఁ దాఁ దేలఁ ♦ బలుకవలయు. 259

టీ. రాజు=ప్రభువు, గ...డన్-గడినృపుల=తనభూమికి సమనంతరదేశాధిపతియొక్క, రాయబారులయెడన్=నియోగులపట్లను, కొలువునన్=తనకచ్చేరియందు, రససల్లాపములు=రసయుక్తములగు మంచిమాటలె, సలుపవలయున్=ఆడవలయును, కార్యఖడ్గములు=కార్యసమాచారములను ఖడ్గసమాచారములను, అనుచరుల్=సమీపస్థులు, కానన్=తెలియునట్లు, పలుకవలయున్=పచింపవలయును. అవి=చారులచేతి

నట్లు చెప్పఁబడినమాటలను, తాన్=రాజు, మైత్రిన్=స్నేహాభిప్రాయముచేత, తేలఁ బలుకవలయున్=ఆమాటలు తప్పిదము లైనవికావని తేలఁబలుకవల యును.

తే. తా నవంబుగ దొరఁజేయు వానిమంత్ర
మునకు వేగమె లోఁజేయఁ జనదు వాఁడు
క్రొత్తమన్నన రహి ననుఁ గులకుఁ జెప్ప
నయిన నదిచెడు మఱివాఁడు నడఁగు గాన. 260

టీ. (రాజు), తాన్=తాను, నవంబుగన్=క్రొత్తగా, దొరఁజేయువానిన్=దొరతనమిచ్చి పెంపుఁజేసినవాని, మంత్రమునకున్=ఆలోచనకు, వేగమె=వేగిరముగా, లోఁజేయఁజనదు=కూర్చికొనఁగూడదు, (ఆట్లుచేర్చుకొనినట్లాయెనా) వాఁడు=ఆక్రొత్తయుద్యోగస్థుఁడు, క్రొత్తమన్నన=నూతనపుబహుమానములకు సుప్పొంగి, రహిన్=తేజముతో, ఆనుఁగులకున్=తనసెయ్యిరకు, చెప్పన్=చెప్పఁగా, అయినన్=కొనసాగినను, అది=ఆకార్యము, చెడున్=కాకపోవును, మఱి=ఇంతియకాక, వాఁడున్=ఆట్లు మంత్రమును పైటఁబెట్టినవాఁడును, అడఁగున్=చెడిపోవును, కానన్=కావున, (మంత్రమునకు లోఁజేయఁగూడదని యన్వయము.)

సీ. హితబహుశ్రుతధర్మరత శూరతాస్వపూ,
ర్వతల మన్వ్వింజుల దుర్గముల నిలిపి
పులిజున్ను మొదలుగాఁ బురుషాయుపావధి,
కం దుండ సవరణ లొప్పందుపఱిచి
చీమంత యైనను సామంతకోటికి,
మితము దప్పక యుండ ఱీతు లొసంగి
యా యాధికవ్యయా నధికంబునుం బ్రజా,
విరుజంబుగాఁగ బం డరువుఁ గూర్చి
తే. క్షీణరిపుధాత్రి జరదృష్టిచేతఁ జూచి
బకగతి హితాద్గ్రహించి తాఁ బ్రజయు నొవ్వ
కయ పగఱుగాత్రములనె చీకాకుపఱచు
నృపతి డెందానఁ జేయిడి నిద్రవోవు. 261

టీ. హిత...లక్-హితకుశలచింతచేతను, బహుశ్రుత=విశేషశాస్త్రపరిచితి చేతను, ధర్మరత=న్యాయాసక్తిచేతను, శూరతా=మగఁటిమిచేతను, స్వపూర్వతలన్=తనవంశక్రమానుగత్వముచేతను, (కూడి) మన్=ద్విజులన్=వృద్ధియగుమన్న బ్రాహ్మణులను, దుర్గములన్=దుర్గస్థలములయందును, నిలిపి=ఉంచి, పులిజున్ను మొదలుగాన్=

పులిజాన్ను మొదలైన నిధులంబగు నపూర్వవస్తువులును, పురుషాయుషావధికిన్=నూఱు సంవత్సరములవఱకును, ఆందుండక=ఆశ్చర్యములయందుండునట్లు, సవరణల్=పద్ధతులు, పొందుపఱచి=కలుగఁజేసి, సామంతకోటికిన్=తన్ను ఁగొలుచుచుండుమన్నె గాండ్రకు, చీమంతయైనను=కొంచెమైనను, మితముక్=ఆడుకొన్న రీతిని, తప్పకయుండన్=తప్పిపోకుండ, క్షీతులు=భూములు, ఒసంగి=ఇచ్చి, ఆయాధికవ్యయానధికంబును=ఆదాయ మెక్కు-డుగాను వ్యయము తక్కు-నగాను, ప్రజావిరుజంబుగాఁగన్=తనదేశ ప్రజలకు నొప్పనియట్లుగా, బండపున్ కూర్చి=బొక్క-సమునించి, క్షీ...త్రిన్-క్షీణరిపు=క్షీయిష్ణువైనశత్రుని యొక్క-, ధాత్రిన్=దేశమును, చరదృష్టిచేత=వేగు వాండ్రచేతను, చూచి=ఎఱింగి, బకగతిన్=కొంగచందమునంబొంచియుండి, హితాద్రిహించి=సమయము తటస్థింపఁగా నొక్క-దాఁటున నాక్రమించి, తాన్=తానును, ప్రజయున్=తనయొక్క-ప్రజలును, నొవ్వకయ=నొప్పిఁబొందకయే, ప...నె-పగఱి=తనశత్రువులయొక్క-, గాత్రములనె=దేహములనే, చీ...తి-చీకాకుపఱచు=కలఁకపడునట్లుచేయుచున్న, నృపతి=రాజు, డెందానన్=మొమ్మున, చేయిడి=హస్తమునుంచుకొని, నిద్రపోవున్=సుఖముగా నిద్రించును.

తా. ఇంకు జెప్పంబడియున్నవిధముగా రాజు ప్రవర్తించెనేని యెంతేనియు ఖేదమునొందక సుఖంబుల ననుభవించుచుండు ననుట.

క. ఎచ్చో గజఘోటక్రయ, తచ్చర్వణసుభటజీవితద్విజసురపూ
జోచ్చనిజభోగములకగు, వెచ్చము వెచ్చంబు గాదు విత్తంబునకున్.

టీ. విత్తంబునకున్=రాజార్జించినధనమునకు, ఎచ్చోన్=ఏకాలమందును, గ...లకున్-గజ=ఏనుంగులయొక్క-క్రయ, ఘోట=ఆశ్వములయొక్క-క్రయ=కొనుటకును, తచ్చర్వణ=వానిమేపునకును, సుభటజీవిత=మంచిరాణువకునిచ్చునట్టి జీతములకును, ద్విజ=బ్రాహ్మణులయొక్క-క్రయ, సుర=దేవతలయొక్క-క్రయ, పూజా=పూజలకును, ఉచ్చనిజభోగములకున్=ఉన్నతములైన తనయనుభవములకును, ఆగు=అగునటువంటి, వెచ్చము=వ్యయము, వెచ్చంబుకాదు=వ్యయముకాదు.

తా. పైని చెప్పఁబడినవానివిషయమై వ్యయ మవశ్యముగాఁ జేయవలయుఁగాన నిది దుర్వ్యయ మని తలంపరాదు.

ఆ. ప్రతిన వలదు వైరిపట్టున నృపతికి
దండువెడలఁ దీఱి కుండుఁ దీఱు
గాక యుండియుండి కాలాంతరమున నో
గార్యకాఁడొ యంకగాఁడొ నృపుఁడు. 263

టీ. నృపతికిన్=రాజునకు, వైరిపట్టునన్=పగతునిపట్టున, ప్రతిన=ప్రతిజ్ఞ, వలదు=ఎప్పటికిని కూడదు, దండువెడలన్=యుద్ధయాత్రకుఁబోయినను, తీరకుండున్=నిర్ణయించుకొన్న సమయమునకు ముగింపుకాకపోవును, తీరున్=ముగింపగును, కాకయుండియుండి=ఆప్పటికిఁ గాకుండనుండియుండి, కాలాంతరమునన్=మఱియొకసమయమందు, ఔన్=అవును, నృపుఁడు=రాజైనవాఁడు, కార్యకాఁడో=కార్యపరుఁడో, ఆంకగాఁడో=సమరశీలుఁడో (అనఁగాఁ గాకువుచేతఁ గార్యపరుఁడె యనుట.)

క. పోరానిపట్లఁ బొడుచుట, వైరిబలము దిరుగ జయము స్వర్గము నగునా
నారూపయంత్రతత్పా, కారాదులపట్లఁ బ్రజనెఁకవియింపఁ దగుఁ.

టీ రాజు, పోరానిపట్లన్=శత్రువులుపైకివెళ్లుటకు సనఁదలేకయున్న సమయములను, పొడుచుటన్=పోరునఁ గొట్టుటచేత, వైరిబలము=శత్రుబలము, తిరుగన్=ఏవంకఁబోవ నశక్యమై తెగించి తిరుగుబాటుకాఁగా, జయము=గెలుపైనను, స్వర్గమున్=వీరస్వర్గమైనను, అగున్=సిద్ధమౌను, (అనఁగాఁ ద్రోపఁలేక యిక్కట్టుననున్న శత్రువులబలమును దెనకరా దనుట.) నానారూపయంత్ర=పలుదెఱంగులగు నాయుధవిశేషములపట్లను, తత్=ఆ శత్రురాజులయొక్క, ప్రాకారాదులపట్లన్=కోటలుమొదలగువానియందును, ప్రజనె=తనబలమునె, కవియింపఁదగున్=కవియునట్లుచేయవలయును గాని తాను బోఁగూడ దనుట.

చ. మనమున కొండు రెండు మఱు మంత్రముల న్సరిపోవఁ జెప్పినం
జనపతు లాతనిం బిలువ సాగుదు రాగతి సారెఁ బిల్చిన
చ్చనువున కే ధనాది గొని సంగతి గానివి క్రొవ్వి చేయఁ జె
ప్పు నృపతి దద్బహిశ్చరితముం జరుచేఁ బరికింపఁగాఁ దగున్.265

టీ. మనమునకున్=రాజులయొక్కయుల్లమునకు, ఒండురెండుమఱు=ఒకటి రెండుమాఱులు, మంత్రములన్=ఆలోచనలను, సరిపోవన్=సరిపడునట్లు, చెప్పినన్=చెప్పినట్టాయెనా, జనపతులు=రాజులు, ఆతనిన్=అట్లుదమమనంబునకు సరిపడఁ జెప్పియున్నవానిని, పిలువసాగుదురు=పిలువనారంభింతురు, ఆగతిన్=ఆతీరునను, సారెఁ బిల్చు=మాటిమాటికిఁబిలువనంపినట్టి, అచ్చనువునకే=ఆచొరవకే, ధనాది=రొక్కము మొదలగువానిని, కొని=వారినెలన సంపాదించికొని, క్రొవ్వి=మదించి, సంగతిగానివి=అసంగతములయిన కొన్నిపనులను, చేయన్=ఒనర్చుటకై, చెప్పున్=నిర్ణయించును, (అట్లుగావున), నృపతి=రాజు, తత్=ఆయాలోచనఁజెప్పువానియొక్క, బహిశ్చరితమున్=వెలినడపడిని, చరుచేన్=వేగువానిచేత, పరికింపఁగాఁదగున్=తెలిసికొనవలయును,

తా. రాజైనవాడు రెండుమూడు ఆలోచనలకే బేలుపోయి వానినమ్మియుండక వీడు పరహితుడై యోజనలు చెప్పుచున్నవాడో, లేక తనకు హితబుద్ధినిఁ జెప్పుచున్నవాడో, యని వాని వెలినడవడి నితరులచేఁ దెలిసికొనవలయు ననుట.

క. గడివాఁడు చెడునెయేఁ దగుఁ
జెడఁజేయుట చెడఁడయేని ♦ చెల్మిమె తగుఁ బై
గడివాఁ డేపని కగుఁ దన
గడివాఁ డరియైనఁ దనకె ♦ గడికావఁబడున్. 266

టీ గడివాఁడు=తనపగవానిమానిసియై తనగడిసరిహద్దుననుండువాఁడు, చెడునెయేఁ=చెడునట్లుతోఁచినపక్షమున, చెడఁజేయుట=అట్లుపొడిచిచెఱుపుట, తగున్=యుక్తము, చెడఁడయేని=చెడఁడనితోఁచినట్లాయెనా, చెల్మిమెతగున్=వానితో మైత్రియొనర్చుటయెమంచిది, తనగడివాఁడు=తనయొక్కయొల్లయందుఁ గావలియుండువాఁడు, అరియైనన్=తనకుశత్రువైనట్లాయెనా, పైగడివాఁడు=పరునిసీమయొక్కగడికావువాఁడు, ఏపనికిగున్=ఏమికార్యమునకు నెచ్చును, తనకే=తనకొఱకే, గడికావఁబడున్=గడిరక్షింపఁబడును.

తే. రాష్ట్ర మెరియింపుకొనుము దుర్గములు తదవ
రోధ మగపడ్డఁ బుట్టింటిరూఢి నడపు
పరుషములు తద్రిపులరాయఁబారులెదుటఁ
బలుకకుము సంధి యొకవేళ ♦ వలసియుండు. 267

టీ. రాష్ట్రము=నీశత్రురాష్ట్రమును, దుర్గములు = వారిదుర్గస్థానములను, ఎరియింపుకొనుము=హరింపుము, తదవరోధము = వారిస్త్రీలు, అగపడ్డన్=దొరకికేనిపుట్టింటిరూఢి=ఆ స్త్రీలు పుట్టినింటనుండఁగా నేమిమర్యాద నడుచునో యట్టిమర్యాదను, నడపుము=జరగింపుము, త...టన్-తద్రిపుల=ఆశత్రువులయొక్క, రాయబారుల=సంధిమాటలాడువారియొక్క, ఎదుటన్=ముందరను, పరుషములు=కఠినవాక్యములు, పలుకకుము=వచింపకుము, ఒకవేళన్=ఒకసమయమునందు, సంధి = సమాధానము, వలసియుండున్=కావలసియుండును గనుక పరుషము లాడఁగూడ దని పూర్వముతో నన్వయము.

ఆ. అభిచార ఘనగ♦రాంబుదూషితరుజ్ఝి
రంతరాద్రిగహన♦దంతురోగ్ర
కీకటోర్వి మేరు ♦ గిరిసమార్థము వచ్చు
నేని చోరకు మంపు ♦ మిడుము కొనఁగ. 268

టీ. అభిచార=అభిచారక్రియలు చెయుజనులచేత, ఘన = నిబిడమైయున్నట్టియు, గరాంబు=విషజలములచేతను, దూషిత = దుష్టమైనట్టియు, రుజ్ఝిరంతర =

వ్యాధిబహుళమైనట్టియు, ఆద్రి=కొండలచేత, గహన=కౌఁడవులచేతను, దంతుర=ప్రవేశింప నశక్యమైనట్టి, ఉగ్రకీకటోర్వి = ధూర్తులగుమ్లేచ్ఛులయొక్క-భూములను, మేరుగిరి=హేమాద్రితో, సమ=తుల్యమైన, అర్థము=ద్రవ్యము, వచ్చునేని=లభించునట్లుండినను, చొ రక=నీవువెళ్లక, ఇమ్మనుకొనఁగన్ = ఆదేశముల నాక్రమించునట్లు, అంపుము=దళములనుమాత్రము పంపుము.

క. రాణింపఁ బల్కి తనపని
జాణై కొనుఁ గొలుచు సంత॰సపుఁదఱిఁ దొలఁగుం
ద్రాణ చెడఁ గపటమానిసి
నాణె మెఱుఁగ బచ్చు గాఁగ ॰ నరపతికిఁ దగుఁ. 269

టీ. కపటమానిసి = కుత్సితుఁడైన మనుష్యుఁడు, రాణింపన్ = ఇంపుపుట్టునట్లుగా, పల్కి=మాటలాడి, జాణై=చతురుఁడై, తనపనిన్=స్వప్రయోజనమును, కొనున్=కాఁజేసికొనును, సంతసపుఁదఱిన్=దొర లుత్సాహవంతు లై యున్నసమయంబునను, కొలుచున్=కొలువుఁజేయును, త్రాణచెడఁ=దొర కించుక బలిమిదప్పి దిగులొందఁగా, తొలఁగున్=దాఁటిపోవును, నాణెము=మంచిచెడ్డలను, ఎఱుఁగఁ=తాఁదెలిసికొనుటను, బచ్చుగాఁగన్ = కోమటివానివలె నుండుట, నరపతికిన్=ఱేనికి, తగున్=ఆమరియుండును.

సీ. తద్జ్ఞమండలిఁ గూర్చి ॰ ధాతువుల్ దెలిసి హే,
మాదులఁ గొని ప్రకృ॰త్యనుగుణాల్ప
జీవనాహృతులచేఁ ॰ జెలఁగి మహాబలో,
ద్రేకంబు మర్దన ॰ రి త్తఁ జేసి
స్నేహోర్వీ డగుచు న॰శేషంబుఁ బోషించి,
నరవర్ణములతప్పు॰సరణు లుడిపి
సతతద్విజప్రతి॰ష్ఠాశాలియై బలి,
యించుపట్టులు బలి॰యించి పలుచఁ

తే. జేయుపట్టులు పలుచఁగాఁ ॰ జేసి తేజ
మెసఁగ శోధన మఱవక ॰ యెసఁగ వలయు
సాంగరాజ్య మొకెత్తుగ ॰ స్వాంగరాజ్య
మొక్కయెత్తుగ నృపతి యా॰యువ్యపరత. 270

ఆవ. ఈపద్యమునందు స్వాంగరాజ్యమును బాలించుఠింగి సాంగరాజ్యమును రాజైనవాఁడు పరిపాలింపనలయునని రెండర్థములు వచ్చునట్లు చెప్పుచున్నాఁడు.—

టీ. తద్జ్ఞమండలిక=వైద్యులను, అభిజ్ఞులను, కూర్చి=కలయఁజేసి, ధాతువుల=సప్తధాతువులను, సువర్ణాదిజనకములైనధాతువులను, తెలిసి=ఎఱింగి, హేమాదులుగొని=సువర్ణభస్మము మొదలగువానిఁబుచ్చుకొని, ఆధాతువులయందుఁడు సువర్ణరజతాదులను స్వీకరించి, ప్ర...చేక=ప్రకృతి=తనశరీరప్రకృతికిని, ప్రజలకును, అనుగుణ=తగునట్లు, అల్పజీవన=మితమైనయన్నోదకములయొక్కయు, మితమైనద్రవ్యములయొక్కయు, అహృతులచేక=పుచ్చుకొనుటచేత, చెలంగి=ఒప్పి, మహాబలోద్రేకంబుక=వాయువుయొక్కప్రకోపమును, ప్రబలశత్రువుయొక్కయూర్ధ్వత్వమును, మర్దనక=ఆంగమర్దనచేతను,దండింపుటచేతను,రిత్తఁజేసి=వట్టుపఱిచి,స్నేహార్ద్రోడసన్=అభ్యంజనమును, ప్రేమయుఁగలవాఁడై, ఆశేషంబులక=సకలాపాయసమూలను, సమస్తప్రజలను, పోషించి=పెంపొందఁజేసి, నరక=పలితమును, వర్ణములతప్పుసరణులు=దేహమం దాయాస్థానముల నెన్నెలు మాఱుటను, నరవర్ణముల=మనుష్యులయొక్కబ్రాహ్మణాదివర్ణములయొక్క, తప్పుసరణులు=శాస్త్రవిరుద్ధాచారములను, ఱూపిడి=తగుచికిత్సలచేతనుమాన్పి, సతతద్విజప్రతిష్ఠాశాలియై=ఎల్లప్పుడుఁబలుపఱుసలకును, బ్రాహ్మణులకును దార్ఢ్యప్రతిష్ఠలను సంపాదించుటచేనొప్పుచున్నవాఁడై, బలియించుపట్టులు బలియించి=హస్తముష్ట్యాసనములను, చర్మములను బలియఁజేసి, పలుచఁజేయుపట్టులు బలుచఁగాఁజేసి = ఉదంశములను, మధ్యదేశమునందలి యడవులను బలుచఁగాఁజేసి, తేజమెసఁగక=ఇంద్రియప్రతాపము లభిన్నబుద్ధియగునట్లు, శోధనక =వస్తి శోధనను, నగరశోధనను, ముఱవిక=విస్మృతిఁజెందక, నృపతి=రాజు, ఆయుష్యపరతక = ఆయుర్వృద్ధియం దాసక్తుఁడౌటచేతను, స్వాంగరాజ్యము=తనశరీరము, ఒక్కయెత్తుగక=ఒకవఁతుగాను, సాంగరాజ్యము=సప్తాంగములతోడిరాజ్యము, ఒక్కయెత్తుగక=ఒకవంతుగాను, ఎసఁగనలయుక=పెంపొందనలయును.

సీ. సాఖశాయనిక భీమకూష్మాండకము కాల్య,
వేళఁ గార్తాంతిక ద్విజులగోష్ఠి
జాము లోప నమాత్యసామంతపూర్వకం,
బర్థార్జనస్థకాయస్థగోష్ఠి
దినమధ్యమమున మర్దనమల్లపూర్వకం,
బగుసూనసూపకృన్మృగయుగోష్ఠి
యపరాహ్ణమున దేవతార్చనాపూర్వకం,
బార్యధర్మాధికృద్వ్యతులగోష్ఠి

తే. భుక్తిమోద విదూషకపూర్వకము పు
రాణకవిగోష్ఠి చారపూర్వకము సంజ

జాముగాయకగోష్ఠి నిశేష సుషుప్తి
పూర్వకము ప్రేయసీగోష్ఠి పొసఁగుఁ బతికి. 271

టీ. పతికిన్=రాజునకు, కాల్యవేళన్=ప్రభాతసమయమునందు, 'ప్రత్యూషో వార్తుఖంకల్య'యనియమరము. సౌ...ము-సౌఖ్యాయనిక=సుఖశయనమాయనియడుగువారును, 'భృగ్వాదీనసుగృహ్ణంతుసౌఖ్యాయని కానృషీ'ననిరఘువంశమునందుఁ గవిపుంగవుఁడైన కాళిదాసునిప్రయోగమున్నది. భిషక్=వైద్యులను, పూర్వకము=మొదలుగా, కౌర్తాంతికద్విజాలగోష్ఠి=జ్యోతిశ్శాస్త్రవిదులైన విప్రులయొక్క సంబంధమును, జాములోఁ=జాముప్రొద్దెక్కినవెనుకను, అ...బు-అమాత్య=మంత్రులును, సామంత=ఆమరగాండ్రును, పూర్వకంబు=మొదలుగా, ఆ...ష్ఠి-ఆర్థార్జనస్థ=ద్రవ్యార్జనాధికారమునందుండువారలయొక్కయు, కాయస్థ=కరణాలయొక్కయు, గోష్ఠి=సంబంధమును, దినమధ్యమునక్=మధ్యాహ్న సమయమునందు, మ...బు-మర్దన=అంగమర్దనముఁజేయునట్టి, మల్ల=జెట్టివాండ్రు, పూర్వకంబుగన్=లోనుగా, సూ...ష్ఠి-సూద=వంటకములవండువారియొక్కయు, సూపకృత్=పప్పుకూరలు వండువారలయొక్కయు, మృగయు=వంటవారికి మాంసముదెచ్చియిచ్చునట్టి వేఁటకొండ్రయొక్కయు, గోష్ఠి=సాంగత్యమును, అపరాహ్ణమునన్=పగటిచతుర్థభాగమునందు, దేవతార్చనాపూర్వకంబు=దేవపూజమొదలుగా, ఆర్య=పూజ్యులయొక్కయు, ధర్మాధికృత్=ధర్మాధికారులయొక్కయు, యతుల=జ్ఞానము నుపదేశించుచున్న మౌనులయొక్కయు, గోష్ఠి=సభయును, భుక్తిమీఁదన్=భోజనముఁజేసినపిమ్మట, విదూషకపూర్వకము=వికటకవులుమొదలుగా, పు...ష్ఠి-పురాణ=పౌరాణికులయొక్కయు, కవి=కవీశ్వరులయొక్కయు, గోష్ఠి=సభయును, సంజజాము=సాయంకాలమునందు, చారపూర్వకము=వేగులవారు మొదలుగా, గాయకగోష్ఠి=పాఠకులయొక్కగోష్ఠియును, నిశన్=రాత్రియందు, సుషుప్తిపూర్వకము=నిద్రవోవుట మొదలుగా, ప్రేయసీగోష్ఠి=తనప్రియురాలిగోష్ఠియును, పొసఁగున్=ఒప్పును.

క. హితులు హితాహితులు సదా
హితులును నై రాజునెడల నిటు త్రివిధమునన్
ఖ్యాతి ననుచరు లుందురు సం
తతముఁ బుజీ వారిఁ దెల్పెదన్ వినుమనఘా. 272

టీ. ఈపద్యార్థము వెనుకటిపద్యమున స్పష్టమగునుగనుక దీనికి టీక్రాయలేదు.

చ. హితులు భిషగ్గ్రహజ్ఞబుధబృందకవీంద్ర పురోహితు ల్హితా
హితులు ధనార్జనాదినృపకృత్యనియుక్తులు, నెండి కేవలా

హితులు దశావశార్పితసమృద్ధరమాభరణేచ్ఛు, లాట నా
హితమును నట్ల కాఁ జతుర వృత్తిఁ జరించుట నీతి త్రేనికిన్. 273

టీ. భి...ల్-భిషక్=వైద్యులను, గ్రహజ్ఞ=జ్యోతిషికులను, బుధబృంద=విద్వత్సమూహమును, కవీంద్ర=కవివరులను, పురోహితుల్=పురోహితులను, హితులు=ఇష్టులు. ధ ..లు-ధనార్జనాది=ద్రవ్యముపొగుచేయుటమొదలగు, నృపకృత్య=రాచకార్యములయందు, నియుక్తులు=అగ్ర్యత్వులుగా నియమింపఁబడినవారలు, హితాహితులు=హితులుగా నహితులుగానుందురు. వెండి=మతియు, దశావశార్పిత=అయాదశావశముచేత నగరికియ్యఁబడినట్టి, సమృద్ధరమాభరణేచ్ఛులు=సమగ్రమైన తమయైశ్వర్యములను సమయభేదములయందు మరలఁ బొందవలయునని కాచియుండువారలు, కేవలాహితులు=కేవలశత్రువులు. లాటన్=ఆట్లగుటనలన, ఆహితమును=వారిపట్ల రాఁజేసినహితమును, అట్లకాన్=తనయనుగుణమగునట్లుగా, చతురవృత్తిన్=నైపుణిచేత, చరించుట=వర్తించుట, త్రేనికిన్=రాజానకు, నీతి=తగినది.

ఆ. పాత్రభూతు లెస్సఁ బరికించి యతఁ డడు
గకయు నొకఁడు సెప్పఁకయు మునుపుగఁ
బనసపండ్లు దిగినపరిగ స్వప్నము గన్న
నెటిగ నోసఁగి వెఱఁగుపఱచు టొప్పు. 274

టీ. పాత్రభూతుల్=సత్పాత్రమైనవానిని, లెస్సక్=చక్కఁగా, పరికించి=తెలిసి, అతఁడు=అయోగ్యపురుషుఁడు, ఆడుగకయుక్=అడుగుటకును, ఒకఁడు సెప్పకయు = మఱియొక్కఁడు చెప్పనికి దాన మిమ్మని తనతోఁ జెప్పుటకును, మునుపుగక్=మున్నుగా, పనసపండ్లు దిగినపరిగక్=మొత్తములుగాఁ బనసపండ్లొకసారిదిగినచందముగా, స్వప్నముగన్న నెటిగక్ = కలలో సకలవస్తుజాతముల నొక్క-పర్యాయముగాఁ జూచినరీతిని, ఒసంగి=ఒక్కసారిగానే హేరాళిముగానిచ్చి, వెఱఁగుపఱచుట=అసత్పాత్రము నద్భుతమొందఁజేయుట, ఒప్పక్=తగును.

క. పితృదేవక్రియలనువిధిఁ, బితృక్రియలె సూక్ష్మలగుటఁబితృభక్తుఁడవై
శ్రుతిశీలతపశ్శాంతా, చ్యుతభక్తులలోసఁగి పనుపు మున్నతగతికిన్.

టీ. పితృ-పితృదేవతలయొక్క-యు, దేవ=దేవతలయొక్క-యు, క్రియలన్=కర్మములయందు, విధిన్=విధిశాస్త్రముచేతను, పితృక్రియలె = పితృప్రీతికరములైన కర్మములె, సూక్ష్మలగుటన్=బుద్ధిమంతులచే విచారింపఁదగిన యతిశయము గలవి యగుటచేత, పితృభక్తుఁడవై=నీవును పితృభక్తి గలవాఁడవై, శ్రుతిశీలతపశ్శాంతాచ్యుత

భక్తులకుక్=శాస్త్రాధ్యయనముచేతను మంచినడకలచేతను వయస్సుచేతను శాంతులై యచ్యుతునిభక్తిగల్గియున్నవారలకు, ఒసంగి=ఆభీష్టనస్తువులనిచ్చి, ఉన్నతగతికిక్=పితృలనూర్ధ్వలోకములకు, పనుపుము=ఆంపుము.

క. దానము ద్విజరక్షణకును
జ్ఞానము నిజరక్షణకుఁగ ♦ శరణముఁ జొరు మెం
తే నారాయణు 'రాజ్యాం
తే నరకం ధ్రువ' మటంట ♦ దీరునె యెయింటక్. 276

టీ. (బ్రాహ్మణసంరక్షణము రాజధర్మమనుటంజేసి) దానము=శాఁజేయునట్టి దానములు, ద్విజరక్షణకును=బ్రాహ్మణసంరక్షణకొఁఅకనియు, జ్ఞానము=శ్రీపతిసర్వోత్కృష్టుఁడనియు నీ సమస్తచేతనులు నతనికి దాసభూతులనియు నెఱుంగుట, నిజరక్షణకుగక్=తనరక్షణార్థమనియును,(తెలిసి),ఎంతేక్=మిక్కిలి,నారాయణుక్=శ్రీమన్నారాయణుని, శరణముఁజొరుము=లెస్సఁగా శరణువేడుము, రాజ్యంతేనరకం ధ్రువమటంట=రాజునకు రాజ్యంతమునందు నరకము నిశ్చయమను లోకోక్తిగలదుగావునది,ఒంటక్=మతియొక్కదానిఁబలన,తీయునె=తొలఁగునా,(తొలఁగదనుట.)

తే. ఆలు పతిభక్తి స్త్రీపుంసపాళి వావి
యతి వశిత్వము దిగుజాతు ♦ లగ్రజాతి
ననుసరించుట హితవృత్తి ♦ నధిపుపనికి
భృత్యుఁ డొదవుట నృపదండభీతిఁ జుమ్ము. 277

టీ. నృప=ఓయిరాజా! ఆలు=భార్య, పతిభక్తి=భర్తవిషయమైనపూజ్యానురాగమును, స్త్రీ...ళి - స్త్రీపుంస=స్త్రీపురుషులయొక్క, పాళి=పద్ధతి, వావి=వరుసలను, యతి=జడదారి, వశిత్వము=ఇంద్రియనిగ్రహమును, దిగుజాతులు=తక్కువజాతివారు, అగ్రజాతిన్=మొదటిజాతివారిని, అనుసరించుట=భక్తియుక్తులై యనుసరించియుండుటయు, అధిపునికిన్=ఏలెడువానికార్యమునకు, హితవృత్తిన్=మంచినడతగలవాఁడై, భృత్యుఁడు=బంటు, ఒదవుట=ఉపయోగపడుటయును, దండభీతిఁ జుమ్ము=దండభయముచేతఁజుమీ.

శా. ఇట్లుండుటఁజేసి రాజులకు యుక్తదండ మవశ్యకర్తవ్య మనుట.

ఆ. చంపి ధార్మికుండు ♦ సతిఁ బొంది మతి బ్రహ్మ
చారి బొంకి సత్యశాలి యూర
గించి సదుపవాసి ♦ కేడించి శూరుఁడు
చింది ధనియు నగు విఁచిత్రనరణి. 278

టీ. చంపి=దుష్టులనుమచ్చమాపి, ధార్మికుండు=ధర్మాత్ముడును, సతిన్=తన ధర్మపత్నిని, కూడి=బుతుకాలములయందుఁగలిసి, బ్రహ్మచారియు=బ్రహ్మచర్యము సల్పువాఁడును, బొంకి=పరులకు మేలుగలుగుపట్ల దబ్బఱలాడి, సత్యశాలి=యథార్థ వాది, ఆరగించి, (ఆవేళయందు భుజింపక)'సాయంప్రాతర్ద్విజాతీనా'మను విధినను సరించి యినుమాఱుమాత్రము భోజనము చేసి,సదుపవాసి=ఆహారరహితుఁడును, కేడించి=గురుజనాదులతో వారియనుమతిని సంప్రాప్తమగుయుద్ధముపట్లవిముఖుఁడై చాలించి, శూరుఁడు=వీరుఁడును, చింది -- సత్పాత్రమందు మెండుగ వ్యయముజేసి, ధనియన్=ధనికుఁడును, విచిత్రసరణిన్=ఆశ్చర్యరీతిని, ఆగున్=అవును. (కావున ధర్మమూర్త్యమును దెలిసి నడవవలయుననుట).

తా. దుష్టుల ముక్కడంచువాఁడు ధర్మాత్ముండనియును; బుతుకాలములయం దుమాత్రము భార్యాసంగమముచేయువాఁడు బ్రహ్మచారియనియును ; పరులకు మేలు కల్గునిమిత్త మబద్ధములాడువాఁడు సత్యసంతుఁడనియును; దినమున కినుమాఱులు భోజనముచేయువాఁడు సదోపవాసియనియును; పెద్దలయనుమతిచే శత్రువునుజయింపకయే యుద్ధమునుండి మఱలినవాఁడు శూరుఁడనియును ; ధనమును సద్వినియోగమొనర్చువాఁడు ధనికుఁడనియును భావము.

ఆ. ప్రణిధి స్వపురగృహియు ♦ భాషావిదుఁడు ప్రణి
ధ్యంతరావిదుండు ♦ నగునతండు
లింగమాత్రకృశుఁడు ♦ లిప్సాధికద్రవ్య
దానధనియుఁ గాక ♦ తతియఁ జొరఁడు. 279

టీ. ప్రణిధి=వేగువాఁడు, 'ప్రణిధిఃప్రార్థసేనరే' యనియమరము. స్వపుర గృహియు=తనపట్టణమునందుఁ గాపురముండువాఁడును, భాషావిదుఁడు=నానాభాషలుదెలిసినవాఁడును, ప్రణిధ్యంతరావిదుండు = దేశాంతరపువేగరులను దెలిసినవాఁడును, లింగమాత్రకృశుఁడు=ఏచిహ్నమును లేనివాఁడును, లి...యు-లిప్సా=తాఁగోరినంతకంటె, అధికద్రవ్య = ఆధికద్రవ్యమును, 'వాంఛాలిప్సామనోరథః' యని యమరము. దాన=దొరయిచ్చుటచేత, ధనియు=ధనవంతుఁడును, కాక=కాని వాఁడై, తతియఁజొరఁడు=ఆవృత్తికిఁ బ్రవేశింపఁడు.

క. తనుభృశ దమనజ సుకృతము
ధనదత్తినె కొనఁగవలయుఁ ♦ దత్తదృతుకమ
ర్దనమజ్జనభోజనలే
పన వనన ప్రసవ వహనఁపరతం బతికిన్. 280

టీ. త...ము – తను=శరీరమును, భృశ=మిక్కిలి, దమనజ = ఉపవాసాదిలుండి శోషింపఁజేయుటచేత సంపాదించునట్టి, సుకృతము=పుణ్యము, పతికిక్ =రాజునకు, ధనదత్తిని=ద్రవ్యము నమితముగా నిచ్చుటచేతనే, కొనఁగపలయున్ =గ్రహింపవలయును, త...తక్ –తత్తదృతుక=ఆయాకాలములకు ననుకూలములైన, మర్దన=అంగమర్దనము, మజ్జన=స్నానము, భోజన=ఆభ్యవహారము, లేపన=మైపూఁతయు, వసన=వస్త్రము, ప్రసవ=పుష్పము, వహనపరతన్ =వీనియొక్క సేవతోనుండికొనవలయునని పూర్వపద్యముతో నన్వయము.

క. నానావిధపాడబములు
నాను నృపాహార మెపుడు ♦ నపరాహ్ణమునం
గాని మఱి శుద్ధకోష్ఠపు
గానితమి నుక్తి యెపుడుఁ ♦ గడు బథ్య మగున్. 281

టీ. నృపాహారము = రాజులుభోజనముచేయువంటకము మొదలగునది, ఎపుడున్=ఏకాలమందును, నా...లలు – నానావిధ=పలుతెఱంగులైన, పాడబములన్= రుచులతోడను, అనున్=కూడియుండును, అపరాహ్ణమునంగాని = అపరాహ్ణమందేకాని, మఱి=ఆటుగాక, శుద్ధకోష్ఠపు=గర్భగోళశుద్ధి, కానితమిన్ = కాకుండునట్టి త్వరచేత, భుక్తి=భోజనము, ఎపుడు=ఏసమయమందును, కడున్=మిగులను, పథ్యము= హితము, అగున్=ఔను.

తా. అనఁగా నపరాహ్ణమునందు భోజనము చేసినట్టాయెనా శరీరమునకు సౌఖ్యకరముగా నుండు ననుట.

క. వినువర్గ సమత నృపుఁడు
న్నను ధర్మాంశంబె హెచ్చెఁనా పెఱ మడికై
త్తిననీరును దెగి యలరా
జనపుమడికి నెక్కినట్లు ♦ చను ముదమందన్. 282

టీ. నృపుఁడు = రాజు, వర్గసమత – ధర్మార్థకామములనియెడు త్రివర్గసంపదయందు సమత్వముతో, ఉన్నన్ = ఉండగా, ధర్మాంశంబె = అందు ధర్మమువాత్రము, హెచ్చెనా=అతిశయించెనా, పెఱమడికిన్=మిగిలినమళ్లకు, ఎత్తిన=కట్టఁబడిన, నీరును=ఉదకమును, తెగి=గండిచేసికొని, రాజనపుమడికిన్=వరిపైరుకయ్యకు, ఎక్కినట్లు=పాఱినచందముగా, ముదమందన్=సంతోషించుట, చనున్=తగును.

క. వెలయించునట్టి యొకమణి
వైలుఁగాళం గొనుము ధరణి ♦ వెండి వేపో

జ్జ్వలతకు వలదే వాసర
ముల మణులవిభూషణములు । భూపతి దాల్పన్. 283

టీ. వెలయించునట్టి = నిర్దోషమైవెలుఁగునట్టి, ఒకమణిన్=ఒకరత్నములలో నేరత్నమునైననొక్కటిని, వెలుఁగాశన్=కాంతియందుఁగల యపేక్ష చేతను, కొనుము=విడువక ధరియింపుము, వెండి=ఇంతియేగాక, ధరణిన్=భూమియందు, భూపతి=రాజు, సువేషోజ్జ్వలతకున్=సువేషము=మంచియలంకారమయొక్క, ఉజ్జ్వలతకున్=ప్రకాశించుటకు, వాసరములన్=ఏడువారములయందును, తాల్పన్=ధరియించుకొనుటకు, మణులవిభూషణములు=మణుల=రత్నములచే జెక్కఁబడిన, విభూషణములు=సామ్మలు, వలదె=వలదా, అవశ్యముగ ధరియింపఁదగునని కాకువు (అనఁగా నేజాతియందైనను ఘనమైన రత్నమొకటి ప్రకాశార్థమై నిరంతరము ధరియింపవలయుననియు, రుతియు నేడు వారాలలోఁ గ్రమంబుగ నాయావారాధిపతులైన గ్రహములకుఁ జెప్పఁబడిన రత్నములసామ్మల నాయాదినములయం దలంకరించుకొనవలయుననియు భావము.)

క. చేయునది రాజ్య మఁట యఘ
మే యవధిగ నీగువార మే మనఁ జన దా
మ్నాయంబు నశక్యాను
ష్ఠేయముఁ జెప్పదు స్వశక్తి జేయఁగఁ జెప్పున్. 284

టీ. చేయునది=చేయుచుండునది, రాజ్యమఁట=ప్రభుత్వమఁట, అఘము=ఈపాపమును, ఏయవధిగన్=ఎన్నాళ్లకు, ఏము=మేము, నీగువారము=పోఁగొట్టుకొనఁగలవారము, అనఁజనదు=అని తలపఁగూడదు, ఆమ్నాయంబును=వేదమును, స్వశక్తిన్=శక్త్యనుసారముగా, చేయఁగన్=చేయవలయునని, చెప్పున్=విధించునుగాని, అశక్యము=సాధ్యముగాని, అనుష్ఠేయమున్=కృత్యమును, చెప్పదు=విధింపదు, (అనఁగా శక్త్యనుగుణముగ ధర్మమాచరించి యధర్మపరిహార మొనర్చినం బాపంబు లంటవనుట.)

ఉ. మనుదండధరాదులు విశేషించి దోషం బెఱింగి దండించియె ధర్మపరు లనఁబరఁగిరి ప్రజాపరిపాలనంబు పనిగాఁ బ్రజానాథుండు బహుముఖంబులం బుట్టింపం బుట్టి విరాట్సమ్రాట్స్వారాట్భృతి వేదోదితశబ్దవాచ్యుండై దేవసదృశుం డగుమూర్ధాభిషిక్తుఁడు సోకోర్చియిలకు నగునలజల్లు తీర్చినంగాక జన్మంబు సఫలం బగునె కేవలేంద్రియ ప్రీతి బందీకృత పరకళత్రపథికి పరిషత్స్వీహరణప్రాప్తవిత్తమ్ములఁ బొటచ్చర

ప్రభులకు జరగదే యింత లాంఛట్య మేమి పని యని యవనియెడ నవన వైముఖ్యంబు చెల్ల దెట్లనినఁ దొల్లి కృతయుగంబునఁ గృతవీర్య నందనుం డగునహస్రబాహుం డాత్మీయదోస్తంభ సంభృత యగు సీవిశ్వంభర నేద్వీపంబున నేనాఁట నేవీట నేత్రోవ నేక్రేవ నేవేళ నెవ్వఁ డేమి సేయం దలంచు నప్పు డందందు నసి ముసల చాపాది శస్త్రాస్త్రధారియై తోఁచి యూజ్జయిడు నట్లూజ్జయిడ నంతిమం బగు నీయుగంబున యాగానుసారంబుగా మితసారం బగురాజలోకంబున కు శక్యంబుగాదుగదా యొక్కరాజలోకంబున కననేల యిక్కాలం బునందలిభూసురులకు నక్కాలంబు నందలి భూమిదివిజులకుఁ గలశక్తి యున్నదె యొక్కఁ బొడబుండు కడలినీరుగ్రక్కఁగొనియె నొక్కవిప్రుం డు సృష్టసృష్టికిఁ బ్రతిసృష్ట యయ్యె నొక్కబ్రాహ్మణుండు బ్రహ్మదం డంబున బ్రహ్మత్వంబు వారించె నట్టియనుష్ఠానంబు మాకు లే దెం దేమి ప్రయోజనం బని శక్త్యనుష్ఠానంబు వీరికి విడువవచ్చునే వీ రితరుల కుపాసనీయులు గాక పోయిరె కావున సావధానుండవై శక్త్య నొలఁది శ్రుతదృష్టంబు లుపేక్షింపక రక్షణశిక్షణంబు లాచరించుచు నశేక్యంబున కార్తశరణాగతరక్షకుం డగుపుండరీకాక్షుమీఁద భారం బిడి యనహంకృతిఁ బ్రవర్తిల్ల నెల్ల సంసిద్ధులు కరస్థంబు లగు నడ యట్లుండె నట్లయిన పట్టబద్ధుండగు రాజు ధర్మంబునంద దృష్టి యిడి నడవ వలయు వరుణవైశ్రవణ వాయు వైశ్వానర వాసవాదుల జన్మం బులును బవాభవారబ్ధక్రియాలబ్ధంబుల భూర్భువస్స్వరాదు లగునిజ్జ గంబులును ధర్మప్రతిష్ఠితంబులు కావునఁ దదాచరణచణుండవై ఋ ణత్రయంబును నీఁగి సమానులం దుత్తమశ్లోకుండవై రాజ్యపరిపాల నంబు సేయు మని యభిషిక్తుం జేసె నిది మదీయభక్తప్రభావంబని యంబుజాలయ కానతిచ్చెఁ. 285

టీ. మనుదండధరాపులు=మనువు యముఁడు మొదలగువాఁగు,విశేషించి దోషం బెటిఁగి దండించియె=మిగులదోషంబులఁ దెలిసిశిక్షించియె, ధర్మపరులనఁబరగిరి--ధర్మాసక్తచిత్తులని నుతికెక్కిరి, ప్రజానాథుండు=చతురాననుండు, ప్రజాపాలనంబు పనిగాఁ=ప్రజాసంరక్షణార్థము గా, బహుముఖంబులఁ=ఇంద్రాదిదిక్పాలకులయం శంబులందు, పుట్టింపఁగ=జననమొందింపఁగా, పుట్టి=జనించి, వి...డుచి - విరాట్=

విరాట్టు, సమ్రాట్=సమ్రాట్టు, ప్రభృతి=మొదలగు, వేద=ప్రాఁజదువులయందు, ఉదిత=చెప్పఁబడిన, శబ్ద=వాచకపదములకు, వాచ్యుండై=అభిధేయుండై, దేవసద్మ శుండగు=దేవతలతోసరియగు, మూర్ధాభిషిక్తుండు=రాజు, సోకోర్చి=కష్టమునుసహించి, ఇలకు=భూమికి, అగు=కలుగుచున్న, అలజళ్లు=ఉపద్రవములను, తీర్చినంగాక= నివారింపఁజేయకగాని, జన్మంబు=పుట్టుక, సఫలంబగునె=సార్థకమగునా, కే...తి - కేవల=ముఖ్యముగా, ఇంద్రియ=కర్మేంద్రియములయొక్క, ప్రీతి=తృప్తి, బ...లక్ - బంధీకృత = చెఱసాలలోనుంచఁబడియున్న, పర = ఇతరులయొక్క, కళత్ర = స్త్రీలచేతను, పథిక = తెరువరులయొక్క, సమిత్ = సమూహమును, ప్రహారణ= కొట్టుటచేతను, ప్రాప్త = లభించినటువంటి, విత్తములక్ = ధనములచేతను, పాట చ్చరప్రభులకున్ = దొంగదొరలకును, జరగదె = కొలముగడవలేదా, ఇంతలాం పట్యమేమిపని యని = ఇంతటియాయాసమెందులకని, అవనియెడక్ = భూమిపట్ల, అ...బు - అవన = రక్షించుటయందు, వైముఖ్యంబు = విముఖభావము, చెల్లదు = కూడదు, ఎట్లనిన=ఏలాగఁటివా, తొల్లి=పూర్వకాలమందు, కృతయుగంబునన్ = కృతయుగమందు, కృత్యవీర్యనందనుండను = కృతవీర్యునిపుత్త్రుండైన, సహస్ర బాహుండు = సహస్రబాహుఁడనువాఁడు, అ...త్ - అగు - ఆత్మీయదోస్స్తంభ= తనభుజములచేతను, సంభృతయగు= భరింపఁబడినదైయున్న, ఈవిశ్వంభరన్ = ఈభూ మిని, ఏద్వీపంబునన్=ఏదీవియందు, ఏనాటన్ = ఏదినమందును, ఏపీటన్=ఏపట్టణ మందు, ఏత్రోవన్=ఏమార్గమందును, ఏక్రేవన్=ఏకార్యమందును, ఏవేళన్=ఏసమ యమందును, ఎవ్వాఁడు=ఎట్టివాఁడు, ఏమిసేయందలఁచున్ = ఏమియొనర్చుటకుఁ జిం తించుచుండునో, అప్పుడు=అప్పుడేవానినంతయు నెఱింగి యక్కడక్కడ, అ...రివి-అసిముసలచాపాది=కత్తి, రోఁకలి, విల్లులోనుగాఁగల, శస్త్రాస్త్రధారియై =శస్త్రాస్త్రములధరించినవాఁడై, తోఁచి=కనఁబడి, అజ్ఞయిడున్=దండించును, అట్లా జ్ఞయిడన్=అలాగుపదండించుటకు, అంతిమంబగు = కడపటిదైన, ఈయుగంబునన్= ఈకలియుగమందు, యాగానుసారంబుగాన్=యజ్ఞములకుఁదగినట్లు, మితసారంబ గు=స్వల్పబలముగల, రాజలోకంబునకున్ = నృపవర్గమునకు, శక్యంబు గాదుగదా, ఒక్క-రాజలోకంబునకున్=ఒకక్షత్త్రియజనమునకు, అనసేల=చెప్పనేమిటికి, ఇక్కా లంబునందలి = ఇప్పుడున్నటువంటి, భూసురులకు = బ్రాహ్మణులకు, ఆక్కాలంబు నందలి=అప్పుడున్నటువంటి, భూమిదివిజులకున్=భూసురులకును, కలశక్తి - కల= కలిగియున్న, శక్తి=నిగ్రహసామర్థ్యము, ఉన్నదె - కలదా, ఒక్క-బాడబుండు=ఒకపు డమితోఁడు, కడలినీరు=సముద్రోదకమంతయును, గ్రుక్కంగొనియెన్=పుక్కిలియం దిమిడ్చెను, ఒక్క-విప్రుండు=విశ్వామిత్రుఁడనుకొకద్విజుఁడు, సృష్టసృష్టికిన్=బ్ర హ్మసృష్టికి, ప్రతిసృష్టయయ్యెన్=మాఱుసృష్టిచేయువాఁడాయెను, ఒక్క-బ్రాహ్మ

ణుండు=వసిష్ఠుండని నుతికెక్కి–నయొక మునివర్యుండు, బ్రహ్మదండంబునక్=బ్రహ్మదండమునుచేత, బ్రహ్మాస్త్రంబుక్ = చతురాననాస్త్రమును, వారించెక్ = పుట్టుపఱచెను, అట్టియనుష్ఠానంబు=ఆటువంటి తపశ్చర్య, మాకులేదు=మాయందుఁగనఁబడదు,ఎందేమి ప్రయోజనంబని=దేనియందేమికార్యమని, వీరికిక్=ఈద్విజాలకు, శక్త్యనుష్ఠానంబు=యథాశక్తినాచరించుట, విడువవచ్చునె=త్యజింపఁదగునా, వీరు=ఈబ్రాహ్మణులు, ఇతరులకుక్=క్షత్త్రియాదులకు, ఉపాసనీయులుగాక పోయిరే=పూజ్యులుగాకయున్నారా, కావునక్=ఆట్లుండుటచేత,సావధానుండవై =జాగ్రత్తగలవాఁడవై, శక్తికొలఁది=సామర్థ్యానుగుణముగా,శ్రుత=వినఁబడినవానిని,దృష్టంబులు=చూడఁబడినవానిని, ఉపేక్షింపక=అశ్రద్ధచేయక,రక్షణశిక్షణంబులు=శిష్టసంరక్షణదుష్టశిక్షణంబులను, ఆచరించుచుక్=చేయుచును,ఆశక్యంబునకుక్=నీకు నలవిగాని కార్యవిషయమై,ఆర్తశరణాగతరక్షకుండగు=దీనజనసంరక్షణబద్ధదీక్షుండగు,పుండరీకాక్షుమీఁదక్=శ్రీమన్నారాయణునిమీఁద, భారంబిడి=బరువుంచి, అనహంకృతిన్=అహంకారరాహిత్యముచేత, ప్రవర్తిల్లక్=సంచరింపఁగా, ఎల్లసంసిద్ధులు = సకలకార్యసిద్ధులును, కరస్థంబులగుక్=అఱచేతిలోనుండునవియగును, అదియట్లుండె=అదియాలాగుండెను. ఆపైన =ఆవిధమైన, పట్టబద్ధుండగు=పట్టముగట్టఁబడిన, రాజు=ప్రభువు, ధర్మంబునందఁ=ధర్మమునందే,దృష్టియిడి=జ్ఞప్తియుంచి, నడపనెలయున్=ప్రవర్తింపఁజాలయును, వ...లు-వరుణ వైశ్రవణ వాయు వైశ్వానర వాసవాదుల=వరుణ కుబేరానిలధనంజయేంద్రాదుల యొక్క, జన్మంబులును=ఉత్పత్తులును, బ...ల-బహుభవార్జిత=ఆ నేకజన్మములయందాచరింపఁబడిన, క్రియా=యాగాదిక్రియలచేతను, లబ్ధంబుల=పొందఁబడిన, భూర్భువస్సువ్వరాదులను, ఇజ్జగంబులును=ఈలోకములును, ధర్మప్రతిష్ఠితంబులుకావున= ధర్మమునందెయుండునవిగనుక,తదాచరణచణుండవై=దానినాచరించుటయందుదక్షుండవై, ఋణత్రయంబును=ఋషిదేవపితృఋణములను, నీఁగి=తీర్చి, సమానులందుక్ =నీతోడివారలలో,ఉత్తమశ్లోకుండవై=కీర్తికిరుండవై, రాజ్యపరిపాలనంబు=ప్రజాపరిపాలనంబు, చేయుమని=ఒనర్పుమని, ఆళ్వికి క్తుఁజేసెన్=పట్టాభిషిక్తుఁగావించెను, ఇది=నాచేతఁజెప్పఁబడినయీసంగతి,మదీయభక్తప్రభావంబని=నాభక్తునిప్రభావమని, అంబుజాలయకున్=లక్ష్మీదేవికి, ఆనతిచ్చెన్=తెలియునట్లుసెలవిచ్చెను.

శా. దుగ్ధాంభోధిమహాగృహోత్సక సుధాంధోబృందచూడామణీ
రుద్ధారాశబలీకృతాంఘ్రియుగ కారుణ్యాంబుసింధూభవ
ద్దగ్ధామా ధృతమంథ సింధురవరా ర్తిచ్ఛేపిదోశ్చక్ర శ్రీ
ముగ్ధాలాపరసాదరా కృతపలాన్మార్చస్వనోదదరా. 286

టీ. దు...క-దుగ్ధాంభోధి=పాలసముద్రమనియెడు, మహాగృహ=గొప్ప మందిరమంను, ఉత్సుక=ఆసక్తుఁడవైనస్వామీ, సుధాంధోబృంద=వేల్పులసుంపులయొక్క, చూడామణీ=శిరోరత్నములయొక్క, రుగ్ధారా=కాంతిపరంపరచేతను, శబలీకృత=శబళవర్ణముగాఁ జేయంబడిన, అంఘ్రియుగ=పాదయుగళముగలవాఁడా, కా...మా-కారుణ్యాంబు=దయారసమునునీటికి, సింధూభవత్=సముద్రమగుచున్న, దృక్=చూపులకు, ధామా=ఊనికిపట్టైనవాఁడా, ధృ...థ-సిం...క్ర-ధృత=మోయఁబడిన, మంథ=కవ్వపుఁగొండగలవాఁడా, సింధురవర=గజేంద్రునియొక్క, ఆర్తి=ఖేదమును, క్షేపి=పోఁగొట్టుచున్నటువంటి, దోః=భుజమందలి, చక్ర = చక్రాయుధముగలస్వామీ, శ్రీ...రా - శ్రీ = లక్ష్మీదేవియొక్క, ముగ్ధాలాప = ముద్దుపలుకులయంచును, రస=శృంగారాదిరసములయందును, ఆదరా=ఆదరముగలయోస్వామీ, కృ...రా-కృత=చేయఁబడిన, పలాత్=రక్క-సులయొక్క, మూర్ఛ = మూర్ఛగల, స్వన=ధ్వనిచేతను, ఉద్యత్=విజృంభించుచున్న, దరా-శంఖముగల యోస్వామీ యని యీశ్వాసాంతమున భగవత్స్తోత్రము.

క. కరధృతదరారివితరణ
పరిపాలిత తొండమాన్నృపాలక పునరు
త్తరిత నరనప్తృబాలక
శరణాగతసేవధీ భుజంగాశరథీ. 287

టీ. క...క-కరధృత = హస్తముచేతఁగరింపంబడిన, దరారి=శంఖచక్రముల యొక్క, వితరణ = ఇచ్చుటచేత, పరిపాలిత=రక్షింపంబడిన, తొండమాన్నృపాలక=తొండమాన్‌చక్రవర్తియను రాజుగలవాఁడా, (తొండమాన్ చక్రవర్తికి శంఖచక్రము లిచ్చెననుట ప్రసిద్ధము),పు...క-పునరుక్తరిత=మరలఁబ్రతికింపంబడఁగ, నర=విజయునికి, నప్తృ=మనుమండైన, బాలక=చిన్నవాఁడుగలవాఁడా, శ...ధీ - శరణాగత=శరణుఁబొందినవారికి, సేవధీ=నిధియైన యోస్వామీ, భు...థీ-భుజంగాశ=గరుత్మంతునిచేత, రథీ=రథముగలస్వామీ.

మత్తకోకిల. కుండలిద్విషదుగ్రకేతన ♦ గోత్రభిద్భ్రమహారిదో
ర్దండమోత్పులకీకృతాంగక ♦ సత్య దాత్యకురూక్తవా
క్పండితత్వ యశోనిధీకృత ♦ పాండవేయ కపర్దికో
దండఖండన పాటవాంచదుదారదారనమాగమా. 288

టీ. కుం...న-కుండలి=సర్పములకు, ద్విషత్ = శత్రువైన గరుత్మంత ఉగ్ర=భయంకరమైన, కేతన=ధ్వజముగాఁగలవాఁడా, గో...త్స-గోత్రభిత్

ద్రునియొక్క, ద్రుమ=వృక్షమును, హరి=హరించినటువంటి, దోః = భుజములయొక్క, చండిమ=అతికోపముచేతను, ఉత్పలకీకృత=పులకాంకురయుక్తముగాఁజేయఁబడిన, అంగక=అవయవములుగల, సత్య=సత్యభామగలవాఁడా, దై...య-దైత్య=దూతభావముచేతను, కురు=కౌరవులవిషయమందు, ఉక్త = పలుకఁబడిన, వాక్=మాటలయందు, పండితత్వ=పాండిత్యముచేతను, యశోనిధీకృత=కీర్తిమంతులుగాఁజేయంబడిన, పాండవేయ=పాండుకుమారులుగలస్వామీ, క...మా-కపర్ది = శివునియొక్క, కోదండ=వింటియొక్క, ఖండన=విఱుచుటయందలి, పాటవ = నేర్పుచేత, అంచత్=ఒప్పుచున్నటువంటి, ఉదార=గొప్పదియైన, దారసమాగమా=సీతాసంయోగముగల స్వామీ.

శా.ఇది సింహాచలదంభకేసరిపదాభీష్టార్చనాపుణ్యాల
బ్ధదురుట్టంకణ పొట్టునూరివిజయ స్తంభోపలోట్టంకితాం
కదృఢేష్టాక్షర కృష్ణరాయనృపసంజ్ఞాస్మృత్యకృతాముక్తమా
ల్యద నాశ్వాసవరంబు నాలవది హృద్యంబై మహిం బొల్పగున్.

టీ. ఇది, సిం...దన్-సింహాచల=సింహాద్రియందలి, దంభకేసరి=మాయానృసింహుఁడైనస్వామియొక్క, పద=పాదములయొక్క, అభీష్ట = ఇష్టములైన, అర్చనా=పూజలచేతనైనట్టి, పుణ్య=సుకృతముచేత, లబ్ధ=పొందఁబడినటువంటి, దురుట్టంకణ=ప్రయత్నముచేనాటఁదగినటువంటి, పొట్టునూరి=పొట్టునూరియందలి, విజయ స్తంభోపల=జాతిజయ స్తంభమందు, ఉట్టంకిత=వ్రాయఁబడినటునంటియు, అంక=బిరుదైనటువంటియు, దృఢ=శాశ్వతమైనటువంటి, ఇష్టాక్షర=అభిమతవర్ణములుగల్గిన, కృష్ణరాయనృపసంజ్ఞ=కృష్ణరాయధరణీకాంతుఁడనియెడు పేరుగల్గిన, అస్మత్=నాచేత, కృత=రచియింపఁబడిన, ఆముక్తమాల్యదన్=ఆముక్తమాల్యద యను ప్రబంధమందు, నాలవది=నాలవదియైన,ఆశ్వాసవరంబు=శ్రేష్ఠమైనయాశ్వాసము, హృద్యంబై=సకలకవిజనమనోహరంబై, మహిన్=భూమియందు, పొల్పగున్=ప్రసిద్ధమౌను.

గద్యము. ఇది శ్రీ దక్షిణామూర్తి మంత్రోపాసనా సమాసాదితాఖండ సాహితీ ధురీణుండు నాత్రేయ గోత్ర పవిత్రుండును వావిళ్ళవంశపయోరాశి రాకాసుధాకరుండునగు రామస్వామిశాస్త్రిచేత నసేక పూర్వవ్యాఖ్యానాభిప్రాయంబులఁ బర్యాలోచించి రచియింపఁబడిన రుచిసమాఖ్యానం బగు నాముక్తమాల్యద వ్యాఖ్యానంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీ ర స్తు.

ఆ ము క్త మా ల్య ద

స వ్యా ఖ్యా న ము.

ప ం చ మా శ్వా స ము.

క. శ్రీ నీళా జాంబవతీ
మానస తామరస విహర ణమణిఖిందా
భా నద్యుదయ కళిందా
నానాంఘ్రిశిరోఘ్ర శేష నగ హర్యక్షా. 1

టీ. శ్రీ...దా - శ్రీ=లక్ష్మీదేవియొక్క-యు, నీళా=నీళాదేవియొక్క-యు, జాంబవతీ=జాంబవతీదేవియొక్క-యు, మానస=మనస్సులనియెడు, తామరస=తామరపూవులయందు, విహరణ = విహరించుచున్న, మిళిందా=భృంగమా, భా...దా - భా=శరీరకాంతియునియెడు, నదీ=యమునానదియొక్క-, ఉదయ=ఉత్పత్తికి, కళిందా=కళింద మనుపేరుగల పర్వతమా,(కాళిందీనది కాంతివంటి శరీరకాంతిగల వాఁడనుట.), నా...క్ష - నానా=అపరిమితములైన, అంఘ్రి=పాదములును, శిర=శిరములును, అక్ష=కన్నులును గలవాఁడా, (ఇది పురుషసూక్తప్రశస్తము.), శే...క్షా-శేషనగ=శేషాచలమందు, హర్యక్షా=సింహమా, అని స్వామికి విశేషణములు.

వ. అవధరింపు మవిష్ణుచిత్తుండు. 2

టీ. అవధరింపుము=చిత్తగింపుము, అవిష్ణుచిత్తుం డనుకర్తృపదము ముందటి పద్యమున కన్వయింపఁగలదు.

మహాస్రగ్ధర.

ఒకనాఁడా మ్రాంకు రాశుం బురు కుసుమ కుడుం గోదరశ్రోణీ దల్ప
ప్రకరం బై కాంక్షచే ముం న్పతులఁబదరిపైఁ బ్రాఢి వాటించి నిట్టూ
ర్పెకదొట్టండస్సి వీరాఁయిత మతి మతి తా రెల్ల మున్నట్లయౌనా
యికలం గందర్పుఁడోటం బెటిఁగి తఱమి వీఁ పేసె నానంటుకోఁట్క.

టీ. ఒక నాఁడు=ఒక్క దినమందు, (ఇచ్చట సప్తమికిఁ బ్రథమ.), ఆమ్రాంకుర =మామిడిచిగుళ్లయొక్క, ఓఘంబు=సమూహము, ఉరు=గొప్పలగు, కుసుమకుడుం గ=పూవులపాదలయొక్క, ఉదర=అంతఃప్రదేశములయందలి, క్ష్మోణిక = భూమి యందు, తల్పప్రకరంబై - తల్ప=పెజ్జలయొక్క, ప్రకరంబై=పరంపరయై, కాంక్ష చేక=కోరికచేత, ముక=ప్రథమమందు, పతులక=తమనాయకులను, పదరి=రజ్జు లాడి, పైఁబ్రాఢి=ఉపరతిని, పాటించి=ఉపక్రమించి, నిట్టూర్పు = ఉచ్ఛ్వాసము, ఎకదొట్టక=ఉద్గతముకాఁగా, డస్సి=అయాసపడి, వీరాయితము=అయుపరతిని, ఆతిఁ=ఊడిగి, మతిఁ=పిమ్మట, తారు=తామె, (అనాయికలనుట.),మున్ను = ఉపరతికిఁ బూర్వమందు, ఎట్లు=ఏవిధమో, అట్లయూక=అవిధముగానేయుగుక, (మరలఁగ్రిందై రనుట.), నాయికలక=స్త్రీలను, కందర్పుఁడు=మన్మథుఁడు, ఓటంబు=ఓడిపోవు టను, ఎఱిఁగి=తెలిసి, తఱిమి=వెంబడించి, వీఁపేసెనాక = వీఁపునఁగొట్టెనోయనఁ గా, అంటు = అంటుకొన్న, తోఁటక = ఉద్యానమునందు, ఈ పద్యమునందు ఆమ్రాంకుకోషం బనునది కర్తృపదము,అంటు అను ధాతువుతోడ నన్వయింపఁదగి నది. మఱియు విష్ణుచిత్తుం డను కర్తృపదముతో నన్వయింపఁదగిన క్రియాపదము పై పద్యమం దున్నది.

తా. మామిడి చిగుళ్ల శయ్యాలయందు స్త్రీపురుషులు చేరి యుపరతమందుఁ బురుషుల నోడించునట్లు నాయికలు పంతగించి తాము పురుషులపైఁ జేరి యుపరతి సల్పుచు నాయాసమువలన రోఁజుచు సుపరతిఁ జాలించి పూర్వము తా మెట్లు కిందై యుండిరో యట్లే మరలఁ బురుషులకుఁ గ్రిందైరి. కావున నా సం దెఱిఁగి మన్మథుండు స్త్రీలు ఉపరతి చాలించి యోడినందులకుఁ గుఱుతుగా నోడిన వారిని వీఁపునఁ గొట్టుట ప్రసిద్ధ మగుటవలన వారిని వీఁపునఁ గొట్టఁగానైన గాయములో యను నట్లు మున్ను శయ్యగాఁ బఱచికొన్న యాచిగుళ్లే చెమ్మటలుగల స్త్రీల వీఁపున నంటు కొని యుండెను. ఇట్టివినమం దొక్క నాఁడు విష్ణుచిత్తుఁడు, అని వెనుకపద్యముతో నన్వయము.

ఉ. వింగడ మైన యొక్కవసవీథిఁ గనుంగొనె నీడ సున్నపుఁ
రంగుటరంగు పచ్చలయరం గయి పో వెలిదమ్మి బావికిం
జెంగట నుల్లసిల్లు తులసీ వన సీమ శుభాంగి నొక్కబా
లం గురువింద కందళ దళప్రతిమాంఘ్రికరోదరాధరన్. 4

టీ. వింగడము = విశాలము, ఐన, ఒక్కవనవీథిక = ఒకకృంగారవనశ్రేణి యందు, సున్నపుఁరంగుటరంగు=సున్నపురంగుగల తెల్లనితిన్నె, నీడఁక=వనచ్ఛాయ చేత, పచ్చలయరంగయిపోఁక=మరకతమయవేదిక యగుచుండఁగా, వెలిదమ్మిబావి

కిఁ=తెల్లదామరపూవులుగలవాపికి, చెంగటఁ=సమీపమందు, ఉల్లసిల్లు=ప్రకాశించుచున్న, తులసీవనసీమఁ=తులసీవనప్రదేశమందు, శుభాంగిఁ-శుభ=శుభలక్షణయుక్తములగు, అంగిఁ=అవయవములు గలిగినట్టియు, కు...రఁ-కురువింద=కురువిందమను పేరుగల యొకజాతి కెంపులయొక్క, సీ.'సలలిత మత్తకోకిల లోచనద్యుతిఁ దనరారుఁ గురువింద మనెడు కెంపు' అని రత్నశాస్త్రము. కందళ=మొలకలయొక్క, దళ=చెక్కలతోడ, ప్రతిమ=సరియైన, అంఘ్రికరోదర=పాదతలహస్తతలములును, అధరఁ=మోవియుఁగల, ఒక్కబాలఁ=ఒకబాలికను, కనుంగొనెఁ=విష్ణుచిత్తుఁడు చూచెను.

తా. విష్ణుచిత్తుఁడు శృంగారవనవీథిలో నీడలు దేఁబెడు తెల్లని సున్నపురఁగుగల యరఁగు చెట్టుల నీడలచేత మరకత మయమైనట్లు కనఁబడు చుండఁగా దాని సమీపమునందలి తెల్లదామరకొలని చెంగట నొక్క తులసీవనమందు శుభలక్షణలక్షితురాలగు నొక స్త్రీశిశువును జూచెనని భావము.

చ. కనుఁగొని విస్మయం బొదవఁగా గదియం జని సౌకుమార్యముఁ
దను రుచియు న్సులక్షణవి తానముఁ దేజముఁ జెల్వుఁ గొంత సే
పనిమిష దృష్టిఁ జూచి యహహా యనపత్యున కమ్ముకుందుఁడే
తనయఁగ నాకు నీశిశువుఁ దాఁ గృప సేసె నటంచు హృష్టుఁ డైన.

టీ. కనుఁగొని=చూచి, విస్మయంబొదవఁగాఁ=ఆశ్చర్యమంకురింపఁగా, కదియంజని=సమీపించిపోయి, సౌకుమార్యముఁ=సుకుమారత్వమును, తనురుచియుఁ=దేహకాంతియును, సు...ముఁ-సులక్షణ=శుభలక్షణములయొక్క, వితానముఁ=సమూహమును, తేజముఁ=తేజస్సును, చెల్వుఁ=సౌందర్యమును, కొంతసేపు=కించిత్కాలము, అనిమిషదృష్టిన్=ఱెప్పపాటులేనిచూపుచేత, చూచి=వీక్షించి, అహహా=ఆశ్చర్యము, అమ్ముకుందుఁడే=విష్ణుదేవుఁడే, అనపత్యునకున్=సంతానములేనివాఁడనగు నాకు, తనయఁగన్=కూఁతుఁగా, ఈశిశువున్=ఈబిడ్డను, తాన్=తాను, విష్ణువసుట, కృపసేసెన్=దయచేసెను, అటంచు=అనుకొని, హృష్టుఁడైన=హర్షముగలవాఁడై

క. కొనిపోయి ధర్మగేహిని
కనురక్తిన్ సంగఁ బొంగి యాయమయును జే
పు నిజస్తన్యంబులచేఁ
బెనిచెన్గో మొప్ప నిట్లు పెరుగఁ గ్రమమునన్. 6

టీ. కొనిపోయి=ఆశిశువును దీసికొనిపోయి, ధర్మగేహినికిన్=తనభార్యకున్, అనురక్తిన్=అనురాగముతో, ఒసఁగన్=ఇయ్యఁగా, పొంగి=సంతోషించి, ఆయమ

యును=ఆయమ్మయు, చే...చేన్ – చేఁపు=ఉద్రేకించుచున్న, నిజస్తన్యంబులచేన్–నిజ=స్వకీయములను, స్తన్యంబులచేన్=చనుఁబాలచేతను, గోము=గారాము, ఒప్పున్=పొందికయగునట్లు, పెనిచెన్=సాఁకెను, ఇట్లు పెరుఁగన్=ఈవిధమున బెరుఁగుచుండఁగా, క్రమమునన్=క్రమక్రమముగా నని ముందటి పద్యమున కన్వయము.

సీ. వాతెఱ తొంటికై ♦వడి మాటలాడదు,
కుటిలవృత్తి సహించె ♦ గుంతలంబు
లత్తులు సిరులురా ♦ నఱచూడ్కి గనుఁగొనె,
నాడించె బొమగొని ♦ యాననంబు
ననుగొమ లెగయ వఁ♦ముపేక్షఁ గడకొత్తెఁ,
బాణిపాదము లెఱ్ఱ♦వాఱఁ దొడఁగె
సారెకు మధ్యంబు ♦ దారిద్ర్యములచెప్పె,
ఱొచ్చోర్వ కిటులోఁగఁ♦జొచ్చె మేను

తే. పట్టగాంభీర్య మొక్కఁడు ♦ వెట్టుకొనియె
నాభి నానాఁటి కీగతి♦నాఁటిపొందు
చవుక యైనట్టి యిచ్చటఁ ♦ జనదు నిలువ
ననుచు జాఱీనకరణి బొ♦ల్యంబు జాఱె. 7

టీ. వాతెఱ=ఆధరోష్ఠము, తొంటికైవడిన్=పూర్వమువలె, మాటలాడదు=సంభాషింపదు, (యౌవన ప్రాదుర్భావము కోఁగానే రాజసము హెచ్చె నమట.), కుంతలంబులు=తలవెండ్రుకలు, కుటిలవృత్తి=కుటిలవ్యాపారమును, సహించెన్=ధరియించెను, (పూర్వమువలె సాధారణముగ నుండక కొటిల్యమును దాల్చె నని యర్థము, వంకర లాయె నని భావము.), అత్తులు=కన్నులు, సిరులురా=సంపదలు దమకు రాఁగానే, ఆనచూడ్కి=సగముచూపు చేత, కనుఁగొనెన్=చూచెను. (చిన్ననాఁటి వలెఁ జూడ దని యర్థము, యౌవనాతిశయముచేత రక్తశ్వేత నీలవర్ణములు గలిగి మెఱుఁగైక్కి విలాసములు గలిగె నని భావము.), ఆననంబు=ముఖము, బొమగొని=కనుబొమముడిపైచి, ఆడించెన్=కదలించెను. (పరిహాసమునకు బొమలాడించెనని యర్థాంతరము. మొగము చిట్లించుకొనె నని యర్థము, జవ్వనమునఁ గనుబొమలకుఁ గాంతియొక్కి– నని భావము.), చనుఁగొమల్=స్తనాంకురములు, నెగయన్=ఎగయుఁగా, ఎత్తము=ఱొమ్ము, ఉపేక్షన్=ఒప్పరికించుటచేత, కడకొత్తెన్=ఆవలద్రోఁచెను, (స్తనములనియెడు వస్త్వంతరములుగలఁగఁగానే తన్ను వేఱొంచి చేర నీయక మూలకుఁ ద్రోచె నని యర్థము. జవ్వనమందుఁ జన్నులు చెమ్ము మీఱె నని భావము.), పాణిపాద

ములు=కరపాదములు, ఎఱ్ఱవాఱదొడఁగెన్=కినుకచేత నరుణవర్ణము వహించెను, (యౌవనము రాఁగానే కాలు సేతులు మిగులఁ దొగరు జిగియెక్కి నని భావము.), సారెకు=మాటిమాటికి, మధ్యంబు=నడుము, దారిద్ర్యముల=తనలేములే, చెప్పెక్=ఉచ్చరించెను. (తన లేమియే తెలుపునుగాని పిన్ననాటివలెఁ గలిమిఁ దెలుపదని యర్థము, నడుము పన్నమయ్యెనని భావము.), మేను=శరీరము, అల్లోలోర్వక=ముసుపటివలె మాలిన్యమునోర్వక, ఇటు=ఈప్రకారముగా, లోఁగఁజొచ్చెన్=సంకోచింప నారంభించెను, (సంపడికోర్వదని యర్థము, నాగరకము హెచ్చయ్యెనని భావము.), నాభి=పొక్కిలి, పట్టిగాంభీర్యమొక్కఁడు = ప్రయోజనములేనియొక్క గంభీరతను, పెట్టుకొనియెన్ = ఉంచుకొనెను. (తొల్లింటియట్లుగాక పెట్టుగానుండెనని యర్థము. మిక్కిలి లోఁతాయెనని భావము. నానాటికిన్ = నాఁడునాటికి, ఈగతిన్ = ఈవిధముచేత, నాటిపాంపు = అలనాఁటిస్నేహము, చవుకయైనట్టి = ఎల్లిదమైనట్టి, ఇచ్చటన్ = ఈయయశరీరమందు, నిలువఁజనదు = ఉండఁగూడదు, అనుచు=ఇట్లని, జాతీనకరణిన్=పదలిపోయినట్లుగా, బాల్యంబు = పసితనము, జాఱెన్=తొలఁగిపోయెను.

శా. హేమాభాంగవిభా ధరారుణిమవక్త్రేందుప్రభాశ్రీలఁ ద
ద్భామారత్నము నొందదయ్యె మును దత్తద్వర్ణయుక్తాఖ్యలన్
శ్యామాత్వం బళిగర్వధూర్వహకచచ్ఛాయాచ్ఛటం గాంచె నో
గా మున్నుర్వి శిరఃప్రధాన మనువాక్యం బెమ్మెయిం దప్పనే. 8

టీ. తద్భామారత్నము=ఆకన్యారత్నము, మును=మొదలును, హే...లన్=హేమాభాంగవిభా - హేమ=బంగారుయొక్క, ఆభా = కాంతివంటికాంతిగల, అంగ=నెమ్మేనియొక్క, విభా=పచ్చనికాంతియొక్కయు, అధరారుణిమ=అధర = వాతెఱయొక్క, అరుణిమ=ఎఱ్ఱనికాంతియొక్కయు, వక్త్రేందుప్రభా - వక్త్ర=నెమ్మొగముయొక్క, ఇందుప్రభా=చంద్రకాంతియొక్కయు, శ్రీలన్=సంపదలచేత, తత్తద్వర్ణయుక్తాఖ్యలన్ - తత్తత్=ఆయా, వర్ణ=పీతరక్తాదులగు వన్నెలకు, యుక్త =తగినట్టి, ఆఖ్యలన్=నామధేయములను, పొందదయ్యెన్=పొందనియదియయ్యెను. ఆ...టన్ - అళిగర్వధూర్వహ-అళి=తుమ్మెదలయొక్క, గర్వ=గర్వముయొక్క, ధూ=భారమును, వహ=వహించిన, కచ=క్రొమ్ముడియొక్క, ఛాయా = నీలకాంతులయొక్క, ఛటన్=సముదాయముచేత, శ్యామాత్వంబు=శ్యామలవర్ణముగలిగినదనుటను, 'శ్యామాయావన మధ్యస్థా' యని యయినికిం జేసి యౌవన మధ్యస్థభావమనుట. కాంచెన్=పొందెను, ఓగాయుక్తమేకదా, మున్ను = పూర్వమందు, ఉర్విన్=భూమియందు, శిరఃప్రధానమను=శిరస్సేప్రధానమనియెడు, వాక్యంబు=

మాట, 'సర్వస్యగాత్రస్య శిరఃప్రధాన' మ్మనియెడు వాక్యము. ఎమ్మెయిన్=ఏరీతిచేసైనను, తప్పనే=తప్పనా, తప్పదనుట.

తా. ఆకన్యక శరీరము బంగారువన్నెగలిగి యున్నదానివలన నొండె, ఆగ్రోష్ఠ మెఱ్ఱగానుండినదానివలన నొండె, నెమ్మోము చంపురువన్నెగలిగి యుండిన దానివలన నొండె, తత్తద్వర్ణానుసరణముగా హేమాంగి, బింబోష్ఠి, చంద్రముఖి యనియెడు నిట్టి నామములు వహింపక తేటులతో దీటగు నల్లని తలవెండ్రుకల కాంతి కనుగుణముగ శ్యామ యను నామము వహించె ననియును, శ్యామయున యీనన మధ్యస్థురాలనియును సర్వశరీరమందు శిరమే ప్రధాన మగుటచేత నా శిరఃకాంతియే ప్రధానముగా నాపేరు వచ్చె ననియును భావము.

క. ఆయతభుజైకచక్రుం
డాయదుపతి దొమ్మిఁ గెలువ ♦ నడరు మరుని కా
లాయసచక్రపరంపర
లో యన నుంగరపుఁగురులు ♦ యువతికి సమరున్. 9

టీ. ఆ...డు - ఆయత=నిడువయగు, భుజ=భుజమందు, ఏక=ఒక్క-లైన, చక్రుండు=సుదర్శనచక్రముగల, ఆదుపతిన్=ఆప్రసిద్ధుఁడగు శ్రీకృష్ణుని, దొమ్మిన్=క్రొమ్మకయ్యమునుచేతను, గెలువన్=జయించుటకొఱకు, అ...లో - అడరు=విక్రమించుమన్న, మరుని=స్మరునియొక్క, కాలాయసచక్రపరంపరలో-కాల=నల్లనైన, ఆయస=ఉక్కుతోఁజేయఁబడిన, చక్ర=చక్రములయొక్క, పరంపరలో=సమూహములో, అనన్=అనునట్లు, ఉంగరపుఁగురులు=కుటిలకుంతలములు, యువతికిన్=అయువిదకు, అమరున్=ఒప్పును.

తా. ఈ గోదాదేవి శ్రీకృష్ణుని మోహింపఁ గలడియై యున్నది గావున నొక్క-చక్రము మాత్రము గలిగిన యా శ్రీకృష్ణుని గెలుచుటకై యుద్యోగించిన మన్మథుని యొక్క-చక్రముల గుంపులో యున్న ట్లా యువతియొక్క యుంగరములుగాఁ బ్రకాశించుచున్న తలవెండ్రుక లొప్పు నని భావము.

తే. సకలసీమంతినీ లోకసమతిశాయి
భాగ్యవర్ణావళులు వ్రాసెఁ ♦ బద్మగర్భుఁ
డనఁగఁ గర్పూరతిలక రంజోవదాత
ఫాలమునఁ గుంతలశ్రేణి ♦ పడఁతి కమరు. 10

టీ. పడఁతికిన్=ఆస్త్రీకి, పద్మగర్భుఁడు=బ్రహ్మదేవుఁడు, స...లు - సకల=సమస్తమైన, సీమంతినీ=స్త్రీలయొక్క, లోక=జనములను, సమశాయి=మిక్కిలి యతిశయించుమన్న, భాగ్య=భాగ్యములగల, వర్ణ=అక్షరములయొక్క, ఆవళులు=

పట్టులను, వ్రాసెనవగన్=లిఖియించెనోయనునట్లు, కర్పూరతిలక=కర్పురంపుఁదిల కముయొక్క, రజః=పరాగముచేత, ఆపదాత=ధవళీకృతమగల, ఫాలమునన్=నెన్ను దుటియందు, కుంతలశ్రేణి=ముంగురులగుంపు, ఆమరున్=ప్రకాశించును.

తా. కర్పూరతిలకముయొక్క పరాగముచేతఁ బెల్లగైన లలాటమందు నల్లని ముంగురు లాలయు చుండఁగా నీయము యొల్ల పల్లవాధరలకంటె నధిక తమ భాగ్యము గలది యగు నని తమ్మిచూలి వ్రాసిన శుభాక్షరములవలె నుండు నని భావము. వస్తూత్ప్రేక్ష.

శా. సైరంధ్రీ ల్వయి కెత్తి కజ్జలముఁ బక్ష్మశ్రేణికం దీర్ప వా
లారుంగన్నులమీఁదఁ జూచుతఱి ఫాలాంచచ్చతుర్థీనిశా
స్పారేందుం గనె వక్త్రి మక్కనుటఁగా బర్వేందుఁ డాత్మప్రభా
చోరుం డుండఁగఁ దన్నుఁ దద్గతవిభాచోరంబనున్ లోకముల్. 11

టీ. వక్త్రిము=ముఖము, సైరంధ్రీలు=ఆలంకరించెడు స్త్రీలు, పయికెత్తి=ముఖమును పైకెగయసెత్తి, కజ్జలముక=కాటుకను, పక్ష్మశ్రేణికక=తొంగలిఅప్పలయందు, తీర్పక=దిద్దుచుండఁగా, వాలారుంగన్నులక=నెఱిసోగలగు నేత్రముల చేత, మీఁదక=ఊర్ధ్వభాగమందు, చూచుతఱిక=ఈక్షించునప్పుడు, ఫాల=లలాటమనియెడిం, ఆంచత్=ఒప్పుచున్న, చతుర్థీనిశా=చవితినాఁటిరాత్రియంగు, స్ఫారేందుక=స్ఫార=ప్రకాశించుచున్న, ఇందుక=చంద్రునని, కనెక=చూచెను. ఆక్కనుటఁగా=అిచూచుటచేత నేకదా, పర్వేందుఁడు=పున్నమనాఁటి చందమామ, ఆత్మప్రభాచోరుండు=ఆత్మ=తనయొక్క, (ముఖముయొక్కయనుట.), ప్రభా=కాంతులయొక్క, చోరుండు=మ్రుచ్చు, ఉండఁగక=కానవచ్చుచుండఁగా, తన్నుక=ముఖమునను, లోకములు=జనములు, తద్గతవిభాచోరంబనుక=తత్=అిచంద్రుని, గత=పొందిన, ప్రభా=కాంతియొక్క, చోరంబనుక=దొంగయనును.

తా. సైరంధ్రీలు ముఖమును బైకెత్తి యెప్పలయందుఁ గాటుక పెట్టు చుండఁగా విశాలము లగు నేత్రములచేత స్వభావముగాఁ బైని జూచునప్పుడు లలాటఫలనియెడు చవితినాఁటి చంద్రుఁడు గనఁబడుటం జేసి యా దోషంబున నీ మొగంబుఁ జూచిన వారెల్ల ముఖకాంతి దొంగిలిన పూర్ణచంద్రుఁడటుండఁగా నీ మొగమే చంద్రుని కాంతిని దొంగలించిన దని వచింతు రనియును నించువలనఁ గాంతిచే ముఖచంద్రుల కభేద మనియును భావము.

చ. కనుఁగవఁ దన్నుఁ గెల్వఁగ మృగం బలసూడున కిందు రేతు నే
నని రుచిదక్కఁ దత్పరిమళాధ్యత లేమి నతండు గొంకఁ దా

నినుపఁ జన న్బగం దనదు ♦ నెత్తుటఁ బొట్టిడుకొంటకాక వా
సనక యన నొ్మగం బమరుఁ ♦ జామకు ఫాలము పచ్చికస్తురిన్. 12

టీ. మొగంబు=ముఖము, కనుఁగవన్=నేత్రద్వయముచేత, తన్నున్=మృగం బుననుట, గెల్వఁగన్=జయింపఁగా, మృగంబు=ఇట్టి, ఆలనూఁతునకున్=అవిరోధ మునకు, నేను=మృగమనుట, ఇందున్=చంద్రుని, రేతున్=ప్రేరేపుసును, అని= అనుచు, రుచికన్=కాంతిదప్ప, తత్పరిమళాధ్యత-తత్=ఆముఖమందలి, పరి మళ=పరిమళమువంటిపరిమళముచేత, ఆధ్యత=చాలియుండుట, లేమిన్=లేకపుండుట చేత, అతండు=అచంద్రుఁడు, కొంకన్=సంకోచింపఁగా, తాన్=ఆమృగము, నిను పన్=నింపుటకు, (నిండించుటకనుట.), చనన్=పోనఁగా, పగన్=చలముచేత, తన నుఁ=ఆమృగముయొక్క, నెత్తుటన్=రక్తముచేత, బొట్టిడుకొంటకాక=తిలకముపెట్టు కొనుటేకాని, వాసనక=వాసనకొ, అనన్=అనునట్లుగా, ఫాలముపచ్చికస్తురిన్= ఫాలము=లలాటముయొక్క, పచ్చికస్తురిన్=ఆర్ద్రికస్తూరిచేత, చామకు=ఆశ్యామకు, అమరున్=ఒప్పును.

తా. ఆశ్యామయొక్క ముఖము లలాటమందలి కస్తూరితిలకముచేఁ బ్రకా శించుచుండఁగా, నాముఖము తనయందలి కన్నుదోయిచేత నిట్టిని జయింపఁగా నా పగఁ దీర్చికొనుటకుఁ జంద్రునితోఁ గలిసికొని యీ మొగమును గెల్చుటకు నతనిఁదో డురమ్మన, ముఖమునకువలెఁ దనకును గాంతియున్నదే కాక, పరిమళము లేమించేసి యతఁడు సంశయించుచుండఁగా నా మృగమనఁగా గస్తూరీమృగమును గావునఁ దన పరిమళమును నతనికొసంగఁ బూనుకొనఁగా నిదియంతయు సహింపక యీ మొగము మృగమునెత్తుటిచేఁ దిలకముంచుకొనెనేకాక వాసనకొఱకుఁ గాదనియును సమస్త పరిమళములు ముఖమందుఁ గలిగియున్నవనియును భావము.

తే. కడిఁది విలు చేఁది గుఱికీల ♦ కఱుచి నిలుపు
మరుని కువలయశరము కం ♦ పములబోలుఁ
దార కడకంటికై సారె ♦ చేరిచేరి
వేగ మగుడ సలజ్జదృ ♦ గ్విభ్రమములు. 13

టీ. తార=కనుగ్రడ్డు, కడకంటికై=నేత్రాంతమునఱకు, సారఁ=మాటిమాటికి, చేరిచేరి=ప్రవేశించిప్రవేశించి, వేగన్=మగుడన్=శీఘ్రముగా మరలుచుండఁగా, సల జ్జదృగ్విభ్రమములు-సలజ్జ=సిగ్గుతోఁగూడిన, దృక్=చూపులయొక్క, విభ్రమములు= విలాసములు, (ఇదికర్తృపదము), కడిఁదివిలు-కడిఁది=బలువైన, విలు=ధనుస్సును, చేఁ ది=ఆకర్షించి, గుఱికీన్=లక్ష్యసిద్ధికొఱకు, (ఇచ్చటఁజతుర్థికి షష్ఠి), ఈలకఱుచి=పదు

ధిగియఁబట్టుకొనిని...లన్ పోలున్ - నిలుపు=నిల్వబట్టిన, మరుని=మన్మథునియొక్క, పనలయశరము=కలువతూపుయొక్క, కంపములఁబోలున్=చలనములను బోలును.

తా. అపెలఁత మెఱుఁగెక్కిన కడకంటిచూపులు మన్మథుఁడు పెద్దవిల్లు వూని తివిచి గుతికుదుయనంతకు నల్లెత్రాటికి ధనుర్దండమునకు నడుమఁ జలింపించుచున్న కలువబాణములవలె నుండె నని భావము.

తే. నవ వయస్సీధుమదముచే ♦ శ్రవణకూప
ములఁ బడెడు శంక నలువ చాఁపలము లుడుగ
నిడిన శృంఖల లనఁ గాటుఁకిడిన దీర్ఘ
పక్ష్మరేఖలఁ గనుదోయి ♦ పడఁతి కలరు. 14

టీ. నవ=నూతనమైన, వయఃవయస్సనియెడు, సీధుమదముచేఁ=మద్యమదముచేత, 'మైరేయమాసవ స్సీధు'వని యమరము. శ్రో...లన్-శ్రవణ=చెవులనియెడు, కూపములకు=నూతులయందు, పడెడుశంకఁ = పడునను సంశయముచేత, నలువ=చతుర్ముఖుఁడు, చాపలములుడుగఁ = నేత్రముల చంచలభావములు తగ్గునట్లుగా, ఇ...నఁ-ఇడిన=ఉనిచిన, శృంఖలలనఁ=సంకెళ్లనునట్లు, కా...లఁ - కాటుకిడిన=కాటుకపెట్టుకొనిన, దీర్ఘ=నిడుదలగు, పక్ష్మ=ఱెప్పలయొక్క, రేఖలఁ = రేఖల చేతనే, కనుదోయి=నేత్రద్వయము, పడఁతికిఁ=ఆగోదాదేవికి, అలరుఁ=ప్రకాశిం చును. ఈపద్యమందు సీధుమద మనఁగా గజమద మని యర్థము చేసిన పక్ష్మమున సీధుకూప పతన శృంఖలాది పదములవలన గజము నుద్యోత్యమాన మగుచున్నది గాన, నది యధ్యాహార్యము. ఆపక్ష్మమున సీధు వనఁగా గజనేత్ర మదమునకుఁ బేరైనను వంశ కరీరకరికలభాది శబ్దంబుల నలె గ్రహింప వలయును.

తా. ఆ పడఁతియొక్క నిడువాలిక లగుచు వీనుల వెఱుకు నున్న కాటుక కన్నులు తమయందలి యౌవన మను సారాయి మదము చేతఁ జెవులను నూతులలోఁ బడకుండ ననియు, సీధువనఁగా గజనేత్రమద మను నర్థమున నేనుఁగులు మదించినప్పుడు నేత్రములలో మదముచేతఁ గన్నెఱుంగక నూతులలోఁ బడినట్లే యీకన్నులును శ్రవణ కూపములందుఁ బడునో యను సంశయముచేత వాని చాంచల్య ముడుగునట్లుగా నేనుఁగులకుం బోలెఁ జతుర్ముఖుఁడు సంకెళ్లు వేసెనో యన్నట్లు తీఱిన వెండ్రుకలుగల లొంగలి ఱెప్పలతోఁ గూడి ప్రకాశించు చున్నవని భావము. అలం. రూపకానుప్రాణితోత్ప్రేక్ష. శ్లో. 'దానం కపోలయో స్సీధు రక్షోశ్మశ్రితోస్తు సాగరః, కరాగ్రే సీకర స్సిక్థం స్తనాగ్రే మేహనే మదః. హృదయే ఘర్మ సలిలం మేఘస్తు చరణాబ్జే, సంజ్ఞా యాష్టమదాహ్యేతే జాయంతే భద్ర దంతినః' అని గజ మదవిశేష మెఱుఁగవలయును.

చ. అనయము రాగమొప్ప సహజాననచంద్రకటాక్షపంక్తి ప
ర్విన నఘశంక గర్ణ మను శ్రీ మఱు వెట్టుఁ జెలంగి చెండుఁగొ
ట్ట నవనిఁబడ్డ కమ్మ మగుఁడం గొనునంతకు నంసపాళి నం
గన యిడి దాఁచు పేరఁ బెర కర్ణము కమ్మపయిం దళుక్కనన్.15

టీ. అనయముక్=ఎల్లప్పుడును, రాగము=అనురాగము, ఒప్పక్=స్ఫుటమ
గాఁగా, స...క్తి=సహజ-తోఁబుట్టువగు, ఆననచంద్ర=ముఖచంద్రునియొక్క, క
టాక్ష=క్రేగంటి చూపులయొక్క, పంక్తి=చాలు, పర్వినక్=వ్యాపింపఁగా, అఘశం
క్=పాపమువచ్చునని యెడుసందియముచేతి, కర్ణమును=వీననియెడు, (కర్ణము శ్రీకార
ముఁబలెనున్నది గనుక ను శ్రీకారము లక్ష్మీరూపము గనుక ను ఇట్లు రూపకము చేసెను.)
శ్రీక్=సిరిని, అంగిన=అయింతి, చెలంగి=విజృంభించి, చెండుగొట్టక్=కంటుక క్రీ
సలుపుచుండఁగా, అవనిఁబడ్డ=భూమిపైఁబడిన, కమ్మ=కర్ణభూషణమును, మగుడక్
=మరల, కొనునంతకుక్=గ్రహియించుటకు, అంసపాళిక్-అంస=భుజాగ్రమునొ
క్క-, పాళిక్=ప్రదేశమందు, ఇడి=ఊనిచి, దాఁచుపేరక్=గుప్తముచేసెడు నెపమ
చేత, పెఱకర్ణముకమ్మ=రెండవవీనుతాటంకము, పయిక్=ఉపరిభాగమందు, తళు
క్కనక్=తళుక్కని మెఱయఁగా, మఱువెట్టుక్=మఱుఁగుపెట్టును. ఆపహ్నవముచే
నుత్ప్రేక్షగలిగియున్నది. ఆది గమ్యకర్ణశీయన్నది రూపకాలంకారము.

తా. లోకమందుఁ బుణ్యాంగన యగుసహోదరి పట్టి చెవుల నుండఁగాఁ బ
రుషుఁడు చూడఁగూడఁదు కావున,నీయంగన శ్రీకారమువంటి తన కర్ణ మనెడు లక్ష్మీ
తాను జొరకు గొట్టునప్పు డదరి క్రిందఁబడిన కమ్మను దాను మరలఁ దీసికొనుటకు నా
చెవికి సహోదరుఁడగు మొగమరియెడు చంద్రుఁడు సూడకుండ నాచెవిం దన భుజా
గ్రమందుంచి దాఁచుచున్న దనియెడు నెపముచేతి నాకర్ణమును గనఁబడకుండఁ జేయు
ననియును, శిరము ప్రక్కకువంచి భుజాగ్రముచే నొకిచెవి దాఁచినప్పు డొండవచే
కమ్మపైఁ దళుక్కని మఱుఁగుచున్నదనియు భావము.

శా. నాసాచంపకతన్నగంధ మచటక్ రా భృంగముల్ గ్రోల సం
త్రాసం బందియుఁ బల్కుచో నలము వక్త్రిం బేల నా నేల యం
దే సౌరభ్యము లేదు కుందములుగా వే దంతము ల్గానినా
డా సక్తిక్ బ్రతిబింబదంభమున నేలా వ్రాలఁ దజ్జాతికిక్. 16

టీ. నాసాచంపకతక్-నాసా - నాసికయనియెడు, చంపకతక్ - సంపెఁ
పువ్వుగలుగుటచేతి, సుగంధము=ఆ సంపఁగివాసన, అచటక్=అముఖమందు, రాక్
=వచ్చుచుండఁగా, భృంగముల్-తుమ్మెదలు, క్రోలక్=ఆస్వాదించుటకు, సం(త్రా
సంబు=భయమును,అందియుక్=చెందియును, పల్కుచోక్=అయువిదపలుకునప్పుడ

వక్త్రింబు=ముఖమును, అలమునేల=ఏటికిమునుకొనును, నాన్=అనఁగా, ఏల=ఏటికి, (తుమ్మెదలకు సంపఁగివాసనవిరోధమనుట.), అందు=ఆముఖమందు, ఏసౌరభ్యములేదు=ఏ పరిమళములేదు (అన్ని పరిమళములునున్నవనుట.), దంతములు=రదనములు, కుందములుగావే=మొల్లమొగ్గలుగావా, కొనినాఁడు=కొనియెడల, తజ్జాతికిన్=ఆభృంగజాతికి, అసక్తిన్=శ్రద్ధచేత, ప్రతిబింబ=ప్రతిఫలన మనియెడు, దంభమునన్=నెపముచేత, వ్రాలన్=వ్రాలుట, ఏలా=ఏమియక్కఱ.

తా. ఆయువిదనాసిక సంపెఁగపూవునలె నుండు ననియును, ముఖమందు నా సంపెఁగ వాసనలకు భయంపడి తుమ్మెదలు మునుర నెఱుఁగక మరల మాటలాడు నప్పుడు మతియొక పరిమళము రాఁగా దానికొఱకు మునురనిరాయును, సర్వ పరిమళములు ముఖమందుఁ గలవనియును, దంతములు మొల్ల మొగ్గలనలె నుండు ననియును, ఆ మ్మెదలు ముఖము మీఁదఁ దిరుగునప్పు డాదంతములమీఁదఁ బ్రతిఫలించుననియు భావము. వ్యాజోక్తి, భ్రాంతిమదతిశయోక్తి, రూపకాలంకారములు.

తే. శంఖసామ్యంబు రా మున్ను జలజభవుఁడు
సరసిరుహపత్త్రినేత్ర కంధర యొనర్చె
జవ్వనము పచ్చి వెండి సాతొత్కరించు
శంఖమున చేసె నును గంధసారచర్చ. 17

టీ. జలజభవుఁడు=తిమ్మిచూలి, మున్ను=పూర్వమందు, శంఖ...బు-శంఖ=శంఖముతోడి, సామ్యంబు-సరియగుట, రాన్=నెచ్చెనట్లు, సరసిరుహపత్త్రినేత్ర-తమ్మిరేకులవంటి కన్నులుగల యాబాలఁతియొక్క-, కంధర=కంఠమును, ఒనర్చెన్=నిర్మించెను. జవ్వనము=యౌవనము, పచ్చి-ప్రాయగర్భమించి, వెండి-మరిల, సా...నన=సాగు, సాతొత్కరించు-ప్రత్యక్షమైనట్టి, శంఖమున=శంఖముచే, ను...ర్చన్=నును=మృదువైన, గంధసారనర్చ-గంధసార=మంచిగంధముయొక్క, చర్చ=పూత చేతను, చేసెన్=ఒనర్చెను.

తా. ఆసరసిజాక్షి కంఠము శంఖముతో సమ మగునట్లు బ్రహ్మ మున్నొనర్చ ననియును, యౌవనమునచ్చి గంధము పూతచేత ధవళోన్నతమును గలుగఁజేసి ప్రత్యక్ష శంఖమునే చేసెనని యును, దీనినలన బ్రహ్మకంటె యౌవనమే యధిక తరమని యును భావము. ఆలం. ఉపమా. గమ్యోత్ప్రేక్షలు.

క. కమలదళేక్షణ సంగీ
తమున నెగడుమంద్రమధ్య తారత్రిస్థా
సములకుఁ దీర్చిన రేఖల
క్రమమగు రేఖాత్రయముసఁ గంఠం బమరున్.

టీ. క...నక్-కమలదళేక్షణ = తామరరేకులవంటికన్నులుగల యాసెలతయొక్క, సంగీతమునక్=గానమందు, సె...కుక్-సెగడు=ప్రశస్తులను, మంద్రమధ్యతార=మంద్రము, మధ్యము, తార మనియెడి, త్రి=మూఁటియొక్క, స్థానములకున్=ప్రదేశములకు, తీ...నక్-తీర్చిన=దిద్దినట్టి, రేఖలక్రమమగు=గుఱుతురేఖలక్రమమగల, రేఖాత్రయమునక్=ఎళ్ళిత్రయముచేతను, కంఠంబు=కంఠము, అమరుక్=ఒప్పును.'మంద్రస్తు గంభీరే తారోఽత్యుచ్చైస్త్రయస్త్రిషు, విలంబితం ద్రుతం మధ్యం' మని యమరము. 'యస్యాస్తిస్రోగళే రేఖా దృశ్యంతే సా పతివ్రతా' యని సాముద్రికశాస్త్రము.

తా. ఆయమ పాటఁబాడు నప్పుడు మంద్ర మధ్య తారము లనియెడు స్వరములు మూఁడు పుట్టుటకు స్థానములయిన మని గుఱుతు కొఱకు మూఁడు రేఖలున్నవో యనునట్లు కంఠమున మూఁడు నెఱులు ప్రకాశించు నని భావము ఉత్ప్రేక్షాలంకారము.

తే. లలన మృదుబాహుబిసయుగళతలు గడఁగి
బిసలతాశ్రీలనెల్లను వెస హరించె
మతి హరింపంగఁ గా యవి నెఱులు విఱిగి
సారె దనుయాత్ర దంతులఁ జరపుచుండు. 19

టీ. ల...లు-లలన=ఆస్త్రీయొక్క, మృదు=మెత్తనగు, బాహు=భుజములనియెడు, బిస=తామరతూఁడులయొక్క, యుగ = జంటయొక్క, తలతు=తీఁగెలు, కడఁగి=యత్నపడి, బిసలతాశ్రీలనెల్లను - బిసలతా = లోకమందలితామరతూఁడులయొక్క, శ్రీలనెల్లను = సంపదలనన్నిఁటిని, వెసక్=వేగముగాను, హరించెక్=కైకొనియెను. మతి=మరల, హరింపంగఁగా = గ్రహింపఁగానేకదా, అవి=తూఁడులు, నెఱులు=పూర్ణత్వములు, విఱిగి = విరిసిపోయి, సారె=పలుమాఱును, తనుయాత్రక్=దేహయాత్రను, (శరీరపోషణమును ననుట.), తంతుల=నూలిపోఁగులచేతను, జరపుచుండుక్=కడపుచుండును.

తా. ఆయువయొక్క కోమలము లగు బాహువు లనియెడు తామరతూఁడులు చెలరేఁగి యెల్లతూఁడుల కాంతిసంపదల నపహరింపఁగా నవి గుంపు చెదరి మతియొక విధముచే బ్రతుకఁ జాలక నూలిపోఁగులు నడికికొని శరీరయాత్ర గడపు ననియును,దామర తూఁడులు విఱిగెనేని వానిలో నూలిపోఁగు లుండు ననియును భావము. అలం. రూపకానుప్రాణితోత్ప్రేక్ష.

మ. తళుకొత్తు న్నుజసంధి వజ్ర ఘృణి సూత్రస్యూతహారస్ఫుర
త్కలికా చిత్ర కుచద్వయోపరిగళాభస్వల్పవిస్తారదై

ర్ఘ్యలన తిర్యగురస్తటం బనువివాఁహించన్మనోజాత పా
టల దంతచ్ఛదబోడబాసికము దండలోలేఁ గేల్లింతికిఁ. 20

టీ. ఇంతికిఁ = ఆస్త్రీకి, కేల్లు = హస్తములు, భు...ఘ్యణి - భుజకీర్తి= బాహుపురులయందలి, వజ్ర = సుగజాలయొక్క, ఘ్యణి = కాంతులనియెడు, సూత్ర = దారములచేత, న్యూత = కూర్పఁబడిన, హార = పూవులపేయలయందు, స్ఫురత్ =ప్రకాశించుచున్న, కలికా= మొగ్గలచేత, చిత్ర = చిత్రవర్ణముగలయట్టియు, కుచవ్యయ=చనుదోయికి, ఊపరి=పైఁగాను, గళాధఃగళ = కంఠమునకు, ఆధఃక్రిందుగాను, స్వల్ప=ఆల్పమైన, విస్తార=వెడల్పుచేత, దైర్ఘ్య=పొడవుచేత, లసత్ =ఒప్పుచున్నట్టియు, తిర్యక్ =అడ్డమగు, ఉరస్తటంబను=వక్షస్థలమనియెడు, వివా ...చ్ఛద - వివాహ=పెండ్లియందు, ఆంచత్ =ఒప్పుచున్న, మనోజాత=మన్మథుని యొక్క, పాటల=ఎఱ్ఱనగు, దంతచ్ఛద=వాతెఱగల రతీదేవియొక్క, బోడబాసిక ము=శిఖరములేని బాసికమయొక్క, దండలోలేన్ = ఇరుగడలవ్రేలుచున్న దండల వలె, తళుకొత్తుక = మెఱయును.

తా. అయింతియొక్క కంఠమునకు దిగువగాను గుచముల కెగువగా నున్న ప్రదేశము కొంచెము వెడలుపును బొడువును గలిగియున్న దనియును, భుజకీర్తులయం దలి వజ్రకాంతు లావక్షఃప్రదేశ మందలి పూల దండలయందుఁ బ్రతిఫలింపఁగా నా మొగ్గలచేత నది విచిత్ర వర్ణముగలది యై మన్మథుఁడు రతీదేవిని వివాహమైనప్పు డా రతీదేవి ముఖమందుఁ గట్టిన బాసికము వలెనే యుండె ననియును, హస్తములు రెండు నా బాసికమునకు రెండుపార్శ్వములయందు వ్రేలు చున్న దండలో యనునట్లును ఉండె నని భావము.

చ. ఒదవెడు జవ్వనంబు వెలిఁగొ త్తఁగఁ బయ్యెద సిగ్గుఁ గూడి బి
ట్టదుమఁగ లేతలౌట దిగ ♦ నాఁకకుమీఅను లేక వక్షపుం
జదుపునఁ బ్రక్కల న్మెఱసి ♦ చప్పటలై మఱి లావుగూడఁ బ్రౌఢ
బొదలె ననంగఁ బిక్కటిలె ♦ బొల్తుక చన్నులు నాఁడునాఁటికిఁ.21

టీ. పొ...లు - పొల్తుక=ఆ పొలఁతియొక్క, చన్నులు= స్తనములు, (ఇది కర్తృపదము. ఒ...బు - ఒదవెడు=పుట్టుచున్న, జవ్వనంబు=యౌవనము, వెలిగొత్తఁగ=పైటఁద్రోయఁగా, పయ్యెద=పైటచెఱఁగు, సిగ్గుఁగూడి — లజ్జనుగూడికొని, బిట్టు=గట్టిగా, ఆదుమఁగ — లోపలికిఁద్రోయఁగా, లేతలౌట=తరుణములౌట చేత, దిగ=దిగివచ్చుటకును, ఆఁకకుమీఅను=ఆజ్ఞకుశిక్రమింపను, లేక=చాలక, వ...నఁ - వక్షస్థ=వక్షస్థలసంబంధియగు, చదుపునఁ=సమ్మర్దముచేత, ప్రక్క లఁ=పార్శ్వములందు, మెఱసి=ప్రస్ఫుటములై, చప్పటలై=ఆడఁగినవై, మఱి =

పిమ్మట, లావుగూడక్ = బలమురాఁగా, పైఁబొదలెనఁగక్ = పైకివ్యాపించినవో యన్నట్లు, నాఁడునాఁటికిక్ = దినక్రమమున, పిక్కటిలెన్ = విస్తరిల్లెను

తా. ఆ యుగ్మలి కుచములను యౌవనము బయిటఁ ద్రోయు చుండఁగాను సిగ్గు వచ్చి పైఁట చెఱఁగుతోఁ గూడి మరల లోపలికిఁ ద్రోయఁగా నవి లేతవి గావున దిగి వచ్చుటకును బై కెగయుటకును నేరక యురస్స్థలమందె యొత్తిడిం బడి పార్శ్వముల కొఱిగి ఆడఁగి చప్పటలై పిమ్మటఁ గ్రమక్రమముగా లేతతీకము నెదలఁగానే బలము నిచ్చి పైకిఁ బిక్కటిల్లె ననియును, యౌవన ప్రాదుర్భావము కాఁగానే చనుదోయి కొనఁబడి ననియును, లజ్జ దోఁచె ననియును, పరువాతిఁ గురుచలు గట్టి యుఁదరమెల్ల నాక్రమించి క్రిక్కిఱిసి పిక్కటిల్లె ననియును భావము.

తే. వృతరఘూ త్తమ శాప మొఁక్కిం త విడిచి
విడిచి కడకేఁగ నప్పు డప్పుడ కవిసెడు
చక్రయుగ మన ఱొమ్మొయ్య ♦ నాక్రమించి
కొమిరె చన్నులు పృథు చూచుకముల సమరె. 22

టీ. వృ...ము - వృత=ఆవరించిన, రఘూత్తమ=శ్రీరామునియొక్క, శాపము=శపించుట, ఒక్కిఱత=ఒక కొంచెము, విడిచివిడిచి=వదలివదల, కడకేఁగక్=తొలఁగిపోఁగా, అప్పుడప్పుడ=తతాలమందే, కవిసెడు = కూడుకొనియెడు, చక్ర = జక్కవలయొక్క, యుగము అనక=కవయో యనునట్లు, ఱొమ్ము=నెఱ్ఱస్థలమును, ఒయ్యన్=మెల్లఁగా, ఆక్రమించి=వ్యాపించి, కొమిర=ఆ శ్రీయొక్క యనికొని, కొమిరె చన్నులు=ఉన్నటుకుచములనికొని, పృథు=కొంచెము పెద్దవియగు, చూచుకములక్=చనుమొనలచేత, ఆముకఁ=ఒప్పును. చక్రవాకములకు రాత్రియెల్లవియోగముగలుగునట్లు శ్రీరాముఁడు సీతాదేవి వియోగమనుభవించునప్పుడు శాపమిచ్చుట పురాణప్రసిద్ధము.

తా. చక్రవాకద్వయము తమకు సంభవించిన శ్రీరామ శాపమునందలి యప్పుడప్పుడే కలియుచుండిన చెట్లుంగు నో యా రీతిగానే నిట్టువలై యొండొంటికిఁ జేరువలై కుచద్వయము ఱొమ్ము నాక్రమించె ననియును, ఆపత్తిల ముక్కులవలెనే చనుమొన లున్న వెనియును భావము.

క. తా రెట్లుగఁ దమ్ముం
జేరిన ముష్టింపుసరులఁ ♦ జేడియచన్నుల్
లోరెంట లుడిపె ఘనమగు
వారు నిజార్జినముఁ జేరు♦వారిఁ నీరే. 23

టీ. చేడియచన్నుల్ = ఆబాలికస్తనములు, తా రట్లు = తామెట్లో, అట్లుగక్ = ఆరీతిగానే (అనఁగా రండుస్తనములు వేఱుగా చూగిమునుండి నానాఁటఁ

జేయువకుపచ్చి యొరసికొన్నట్లనుట), తమ్ముఁజేరిన = తమ్మునాశ్రయించిన, ముత్తెం పుసరులక్ = ముక్తాహారములను, లోఁగెంటలు = లోపలిజంటలకు, ఊడిపెక్ = పోఁ జేసెను, ఘనమగువారు — ఘనతగలవారు, నిజార్జనము - నిజ = స్వకీయమగు, ఆర్జవము=ఒయ్యారమును, చేరువారికిక్ = తమ్మునాశ్రయించినవారికిని, ఈరే=ఇయ్యరా (ఇత్తుగనుట).

తా. కుచములు తాము మధ్యభాగమున సందు లేక కడిసియున్నవి గావున నందుఁ జేరిన హారములకు గుచమధ్యమందు విగళముగ నుండుటకు తావులేక కుచ ములయం దన్నిపేట లొక్కటఁ గూడి యుండు ననియును, ఘను లైనవారు దమ నెలనే యుండుటకుఁ దమ యాశ్రితులకుఁ దమ సుగుణము లిత్తురనియును భానము. అర్థాంతరన్యాసాలంకారము.

తే. విరహితతిమీఁది కోపాన ♦ మరుఁడు దివియ
వేగమై పైఁడియొఱతోన ♦ విసరఁ గుట్లు
దునిసి బైటికి నసిధార ♦ దోఁచె ననఁగ
గనకరుచి మధ్యలత నారు ♦ కాంత కలరు. 24

టీ. కాంతకుక్ = అయింతికి, అరు=నూఁగారు, (ఇదిక ర్మపదము.)వి...నన్ - విరహి=వియోగులయొక్క, తతిమీఁది=సమూహముపైనున్న, కోపానక్ = కోపము చేత, మరుఁడు=స్మరుండు, తివియక్ = ఒఱలోనుండితీయుటకు, వేగమై=వేగము గలవాఁడై, సీ. 'ఆప్సరోనిషధుంబమాటులుఁ బాటలు సైవినోదింపంగ నమరగణ' మని యును, క. 'కాచికొనిచ్చితగనా, నేచినయట్లచటనచట నిలిపితిమునినా, థాచేటును భంగంబును, సైచి త్తముశోకమునకు నగ్గంబయ్యెక్' అనియు నున్న భారత్రప్రయోగం బుల కలిమి నగుధాతువునకు కలిమిఅర్థము. పైఁడియొఱతోన=కనకమయమగునొఱతోఁ గూడనే, విసరక్=నఱుకుటకువిసరఁగా, గుట్లు=అయొఱకుట్లు, తునిసి=తెగి, బైటికిన్ =బాహ్యప్రదేశమునకు, ఆసిధార=కత్తివాదర, తోఁచెక్ ఆనఁగక్=కొనవచ్చెనను నట్లుగా, కనకరుచి=బంగరుకాఁతిల, మధ్యలతక్=కాఁదీఁగెయందు, అలరుక్=ప్రకాశించును.

తా. మన్మథుఁడు విరహులపైఁ దన కధికమగు కోపము రాఁగా నా కోపా తిశయముచేతఁ గత్తి బైటికిఁ దీయు నంత తడవులేకవేగము పడి పసిఁడి యొఱతోనే యాఖడ్గమును విసరఁగా నా వేగమునలన నొఱనుఁ గుట్టి యున్న కుట్లు తెగి యా సం దున నా కత్తివాదర కనఁబడినట్లు బంగారు నెన్నెగల కాఁదీఁగెయందు నల్లనికాంతి గల నూఁగారు ప్రకాశించె నని భావము. అలం. ఉల్ప్రేక్ష.

క. అండజగామిని యూరుపుఁ
బిండువలపు లాన నాభిబిలము వెడలిచ

న్గొండల నడుమను బ్రాఁకెడు
కుండలియో యనఁగ నారు । కొమరొప్పారున్. 25

టీ. ఆం...లు-ఆండజగామిని = ఆహంసయానయొక్క, డొరుపుబిండు=ఉచ్ఛ్వాసవాయుసమూహముయొక్క, వలపులు=పరిమళములను, ఆనన్ =ఆస్వాదించుటకు, నాభిబిలము=పొక్కిలియనుబిలమునుండి, వెడలి=బయలుదేఱి, చన్గొండలనడుమను=కుచగిరులమధ్యమున, ప్రాఁకెడు=ప్రాకుచున్న, కుండలియో యనఁగన్=వ్రాఁచుఁ బామో యనునట్లు, ఆరుకొమరు - ఆగు=రోమరాజియొక్క, కొమరు=సౌందర్యము, ఒప్పారున్=తనరును.

తా. మఱియు నా హంసయాన యొక్క నూఁగారు పరిమళముగల యుచ్ఛ్వాసవాయువుల నాస్వాదించుటకై నాభియనియెడు బిలములోనుండి వెలువడి చన్నులనియెడు కొండలనడుమ సెగఁబ్రాకుచున్న కొలసర్పమో యనున ట్లున్నదనియును, సర్పములు వాయుభక్షణము సల్పు ననియును, వాని కున్నత పర్వములనుండుఁ బ్రాఁకుటయందుఁ బ్రయాసము గావున మెల్లగఁ బ్రాఁకు చుండునని యును భావము.

క. అంగన నిలిచిన బాహువు
లుం గానును నేఱుపఱుచు । లోకమునకు ర
త్నాంగద కాంచీభేదము
లుం గెళవుల నడిమియనుకు । లున్నూఁగారున్. 26

టీ. ఆంగన=ఆయింటి, నిలిచిన = నిలుచున్నప్పుడు, లోకమునకున్=చూచెడుజనమునకు, రత్నా...లును-రత్న=మణిమయములైన, అంగద = బాహుపురుల యొక్క యు, కాంచీ= మొలనూలియొక్కయు, భేదములు=వేఱుపాటులును, కె...లున్ - కెళవుల=పార్శ్వములయందలియును, నడిమి=మధ్యప్రదేశమందలియును, ఉనుకులున్=ఉండుటలును, నూఁగారున్=రోమావళియును, బాహువులున్ = బాహువులను, కానును=నడుమును, ఏఱుపఱుచున్=వివరించును.

తా. నడుమును రోమలములగు బాహువులును సమకృశము లై యున్నవి గావున, జూచు వారి కాభేద మెఱుక పడకుండఁగా భుజకీర్తులును భార్యాద్వయమందు నిలుచుటలును బాహువుల వెలుపుననియును, మొలనూలు నడుమ నుండుటయును, నూఁగారు నీమూఁడును ఇది నడుమని తెలుపుననియును, నట్లుగానియెడల జేతు లెయ్యివియో నడు మెద్దియో తెలియనేర వనియును భావము.

క. తనుమధ్యవళీభంగము
లను గూర్చుఁగ నవియుఁ దత్కు । లములయగుటఁ గం

తుని యిడిన పత్తిఱేకనఁ
జను నొడ్డాణమున నడుము ♦ చామకు నమరున్. 27

టీ. చామకున్=ఆశ్యామకు, త...ను - తను=సూక్ష్మము, మధ్య=నడుముయొక్క, వళీ=త్రివళులనియెడు, భంగములను = వియుగులను, పూర్వగన్=ఆదుకూటకు, అవియున్ = ఆవళులును, తత్కులములయగుటన్ = ఆబంగారుజాతిగలవేయవుటచేత, కం...నన్-కంతుని=మన్మథుఁడనియెడు నగసాలెవానియొక్క, ఇడిన=ఊనిచిన, పత్తిఱేకనన్=పత్తికట్టునిమిత్తముంచినబంగారు ఱేకోయనునట్లు, చను=ఒప్పుచున్న, ఒడ్డాణమునన్=కాంచీగుణముచేతను, నడుము=మధ్యము, అమరున్=చెన్నగును.

తా. సూక్ష్మము నడుముయొక్క వళులనియెడు తునుకలకు మన్మథుఁడనుకపెట్టఁ దలఁచి బంగారు బంగారుతోనే యదుకుంగావున నావళులు బంగారుతునుకలేయగుట నా మధ్యవళుల నడుమఁ దన పత్తిఱేకను బంగారు ఱేకు వేసి యదికి బిగించెనో యనునట్లున్న యొడ్డాణముచేత నడుము పొల్పగు నని భావము. అలం. రూపకోత్థాపితోత్ప్రేక్ష.

క. లేఁగొఁదీఁగె నితంబము
వ్రేఁగునఁ ద్రెవ్వుటయుఁ గని విఱించి బిగింపన్
లోఁగి ముడియిడియె వదలుగ
నాఁ గోకస్తని గభీర♦నాభి చెలంగున్. 28

టీ. లేఁగొఁదీఁగె = లేతయగుమధ్యలత, ని...నన్ - నితంబము=పిఱుఁదుయొక్క, వ్రేఁగునన్=భారముచేతను, త్రెవ్వుటయున్=తెగిపోఁగా, కని=చూచి, విఱించి=బ్రహ్మదేవుఁడు, బిగింపన్=బిగియించుటకు, లోఁగి=సందేహించి, వదలుగన్=బిఱ్ఱులేకుండ, ముడియిడియెనాన్ = ముడివేసెనోయనునట్లు, కోకస్తని - ఆచక్రవాకస్తనియొక్క, గభీరనాభి=లోఁతైనపొక్కిలి (ఇదికర్తృపదము), చెలంగున్=ప్రకాశించును.

తా. సృష్టికర్తయగుబ్రహ్మదేవుఁడాకోకస్తనియొక్క పిఱుఁదుల భారముచేత లేత కాను దీఁగె లాగఁ బడి తెగుటఁ జూచి మరల సంధించుటకు యత్నపడి బిగియించిన మరలఁ దెగునేమో యని సందేహించి వదలు వదలుగా ముడి వేసి మరల సంధించిన ముడియో యన్నట్లు నాభి ప్రకాశించు నని భావము. అలం. ఉపమోత్థాపితోత్ప్రేక్షాలంకారము.

క. వెలఁది కటిపేర నిల నొక
పులినము దిగఁబడియె సింధుఁపులినపుఁబ ట్కిన్

నలువ యది వడఁగఁగాదే
తెలియుట కం దంచపదము ♦ దిరముగ నిలిపెఁ. 29

టీ. సింధు...పక్కిఁన్-సింధు=నదీసముద్రములయొక్క, పులినపు=ఇసుక దిన్నెయలయొక్క, పక్కిఁ=శ్రేణియందు, వెలఁదికటిపేరఁ-వెలఁది=ఆ స్త్రీయొక్క, కటి=పిఱుఁదనియెడు, పేరఁ=వ్యాజముచేత, ఇలఁ = భూమియంగు, ఒక పులినము=ఒక్కయిసుకదిన్నెయ,దిగబడియెఁ=తప్పిపోయెను. నలువ=చతుర్ముఖుఁడు, ఆది=ఆపులినము, బడఁగఁగాదే=తప్పిపోవుటచేతనేకాదా, తెలియుటకు=ఎఱుఁగుటకొఱకు, అంచు=ఆసింధు పులిన పక్కియందు, అంచపదముఁ = హంసపాదమును, తిరముగఁ=స్థిరముగా, నిలిపెఁ=ఉనిచెను.

తా. ఆయమ పిఱుఁదు ఇసుక తిన్నియలె నున్నదనియును, మున్ను బ్రహ్మదేవుఁడు సముద్రతీరములయందును నదీతీరములయందును సైకతములు సృజించునప్పుడా పక్కిలో నీయమ పిఱుఁదను నిసుక దిన్నె చేరక దిగఁబడియెను గాన నదియెటిఁగి యట్టర పక్కిలో దిగఁబడిన యట్టరమునకు గుఱుతుగా నక్కడ హంసపదము పెట్టుట ప్రసిద్ధము గావున, నట్టి విధముగానే యిది దిగఁబడుట తెలియుట కొఱ కా పులిన పక్కియందు సంచరించెడు హంసలయొక్క పదచిహ్నములనియెడు హంసపాదము పెట్టె నని భావము. అలం. వ్యస్తరూపకానుప్రాణితహేతూత్ప్రేక్ష.

తే. కదళి దివియించె నగ్రాంఘ్రికంబు దొడల
పెనుపు నెట్లన్నఁ బూరల శోభన నడంచు
కొన్న యాఁదోఁకపాటును ♦ గొప్ప విప్ప
మెఱయు గోర్మిచ్చులును గెంపు ♦ గుఱులు గావె. 30

టీ. కదళి=అరటిచెట్టు, అగ్రాంఘ్రికంబు=పాదాగ్రముయొక్కయు, తొడల=ఊరువులయొక్కయు, పెనుపు=అతిశయమును, తివియించెఁ = లాగికొనెను. ఎట్లన్నఁ=అది యేవిధమునన్నఁగా, పూరల = అరటిపట్టలపూరలయొక్క, శోభనఁ = శోధించుటచేత, (దొంగదగ్గఅనుండు ఏస్త్రీలులోని పూరలసందుల సోదా చూచుటయనుట.), అడంచుకొన్న=దాఁచుకొన్నట్టి, ఆఁదోఁకపాటును=గోపుచ్ఛాకారమును, (ఇదితొడల పెనుపు), కొప్పవిప్పఁ = అరటిపుష్పవిప్పఁగా, (దొంగ సిగముడి విప్పఁగాననుట.), మెఱయు=బయటఁబడునట్టి, గోర్మిచ్చులును=గోళ్లనుదొంగలును, (అరటిపుష్పలోని తెల్లనిసుసుమలలోఁ గొన్ని గోళ్లవలెనుండును వాని నిచ్చటఁ జౌర్యసాధకనఖాకారాయుధములుగాఁ జెప్పినాఁడు. ఆయరటిపుష్పమందే మఱియొకవిధమయిన పసుపుమలకు దొంగలని పేరుకలదు), కెంపు=పద్మ

రాగమును, ఆరుణకాంతియును, (దొంగ సిగవిప్పినప్పుడు కెంపుగనుపడెననుట.), గుఱులు=నిదర్శనములు, కావె=కావా, ఆవుననుట. (ఈ పద్యమునందుఁ గ్రమవ్యత్యయమయినను దోషావహంబు గాదు ప్రయోగములు గలవు).

తా. ఈయమతొడల సౌందర్యమును, బాదాగ్రముల యొప్పిదమును, ఆరఁటిచెట్టు క్రుచ్చిలింపఁగా నది యెట్లొయుంగ నచ్చెననఁగాఁ, బొరలు విప్పఁగాఁ దొడలయందలి సౌందర్యమును; పువ్వినియెడు కొప్పు విప్పఁగా, నందలి కెంపును గేసరములను పాదతల రక్తకాంతియును నఖాకారి శత్రములను సాఱులై యుండఁగా వేఱు నిదర్శనముతో నక్కఱ లే దని భావము.

తే. వసుధలో నెట్టి శ్రీ గల ♦ వారివేని
కరభములు దాస్యములు చేయ ♦ సరసిజాక్షి
యూరువుల కెట్ల టన్నఁ బై ♦ దారు మోచు
గొడుగులును నల్లకలశముల్ ♦ గుఱులు గావె. 31

టీ. వసుధలోక=భూమిలో, ఎట్టి శ్రీగలవారివేని=ఏవిధమైనసంపద గలవారినైనను,కరభములు=హస్తభాగవిశేషములు, ఊరువులకుక=పెందొడలకు,దాస్యములు=పరవుడములు, చేయుక=ఒనర్చును, అటు=అవిధము, ఎట్లన్నక=ఎట్లనఁగా, పైక=తమమీఁద, దారు=తాము, మోచు=వహించెడు, గొడుగులును=ఛత్రములును, అల్లకలశములు=ప్రసిద్ధములగు పూర్ణకుంభములును, (దాస్యములుచేసెడువారు తమహస్తములయందు గొడుగులను జలాహరణమునకుఁ గలశములను దాల్తురినుట.), మఱియు నుత్తమస్త్రీల హస్తములయందు ఛత్రకలశాదిరేఖలుండు ననుట. శ్లో. 'అంకుశాంకుండలం ఛత్రంయస్యాఃపాణితలేభవేత్, పుత్త్రీంప్రసూయతే నారీ సనరఃపృథివీపతిః. యస్యాఃకరతలే పద్మం పూర్ణకుంభంతథైవచ, రాజపత్నీత్వమాప్నోతి పుత్త్రైశ్చసహమోదతే.' అవి సాముద్రికశాస్త్రము. గుఱులుగావె=ఆడియాలములుగావా.

తా. లోకమందలి యెంత సంపదగల స్త్రీల కరభములైన నాయమ యూరుపులకు దాస్యము సేయునే కాక,యాయమ యూరువులతోడ సామ్యముఁ జెందనేరదనియును; అవి దాసులై యుండుటకు గుఱుతు లేమనిన, నాహస్తములయందు రేఖాకారములగు ఛత్రములును గలశములు గావా యనియును; అట్టి రేఖలుగల భాగ్యవంతులుగాపుఁ సేయీ యమ్మవారికి దాస్యములు సేయుటకుఁ గలుగుననియును; సాధారణస్త్రీలకిది దొరకదనియును భావము. ఉత్తమస్త్రీల చేతులయందుండు ఛత్రకలశరేఖలనూరు సేవార్థము ధరించిన ఛత్రకలశములుగా నుత్ప్రేక్షించినాఁడు గనుక నుత్ప్రేక్షాలంకారము.

క. వలరాజుకుటుంబము న, గ్గలముగఁ బోషించుకలమఁగర్భములయ్యెఁ
బొలఁతుక జంఘ లతిశ్యా, మల మంజీరస్థ నిబిడ మరకతకాంతిఁ. 82

టీ. పొ...లు - పొలఁతుక=ఏపొలఁతియొక్క, జంఘలు=పిక్కలు, ఆ...తిఁ - ఆతిశ్యామల=మిక్కిలి శ్యామలవర్ణములుగల, మంజీరస్థ=అందియలయందున్న, నిబిడ=దట్టములగు, మరకత=పచ్చలయొక్క, కాంతిఁ=ప్రకాశముచేత, వ...ముఁ - వలరాజు=మన్మథునియొక్క, కుటుంబముఁ=సంసారమును, అగ్గలముగఁ=అధికముగా, పో...లుఅయ్యెఁ - పోషించు=ప్రోచెడు, కలమగర్భములయ్యెఁ = వరిపొట్టలయ్యెను, శ్యామలహరిద్వర్ణముల కభేదంబగుటకు 'మరకతమణిస్తంభగంభీరబాహు' వని శ్రీకృష్ణకర్ణామృతమునందును, 'శుకాంకనీలోపలనిర్మితానాం' అని మాఘకావ్య తృతీయ సర్గమందును, సీ. 'ఆభినవ జలధర శ్యామంబు లగుచోటు లాకు జొంపంబుల ననుకరింప' అని విరాటపర్వంబున నునికిం జేసి మరకతంబులయందు శ్యామల వర్ణము గలుగునట్లు నిచ్చటఁ జెప్పఁబడియె.

తా. ఆ పొలఁతి పిక్క లతి నిర్మలము లై యుండుటం జేసి పాద కటకముల యందలి దట్టమగు పచ్చలకాంతిచే వ్యాప్తము లై వరి పొట్టలవలెఁ బచ్చని నన్నె గలిగియున్న వనియును, లోకమునందు రాజపుఁ బొట్ట లెవ్వరి కేని పోషణార్థము ప్రయోగించుఁ గావున నీ వరి పొట్టలు మన్మథుని కుటుంబ పోషణమునకు మిక్కిలి యుపయోగ మగు చున్న వనియును భావము.

తే. ఉవిద నిద్దంపుజంఘల ♦ సవతుఁ గోరి
కలమగర్భంబు లడఁచు లోఁ ♦ గంటకములు
చాతురుల మించి మతి దివ ♦ సక్రమమున
నిలువ కవి బాహిరము లైనఁ ♦ దలలు వంచు. 83

టీ. ఉ...తుఁ - ఉవిద=ఆయువతియొక్క, నిద్దంపు=స్నిగ్ధములగు, జంఘల=పిక్కలయొక్క, సవతుఁ=సాపత్న్యమును, కోరి=ఆపేక్షించి, కలమగర్భంబులు=రాజపుఁబొట్టలు, కంటకములు = తనయందలిదోషములు, (వెరికి జుంజుఱుముండ్లు గలిగి యుండుట ప్రసిద్ధము.), చాతురులఁ = నేర్పులచేత, మించి = అతిశయించి, లోఁ=తనలోనే, అడఁచుఁ=దాఁచుకొనును, మతి=పిమ్మట, అవి=ఆకంటకములు, నిలువక=లోపలనిలువక, దివసక్రమమునఁ=నానాఁటఁ, బాహిరములైనఁ=బయల్పడఁగా, తలలువంచుఁ=సిగ్గుచేత శిరములువంచును.

తా. నిద్దములగు నాయువిద పిక్కలతో రాజపుఁ బొట్టలు సామ్యము రాఁ గోరి తమ యంతర్దోషములు బయల్పడనీక నేర్పుచేత దాఁచెనే కాక మతికొన్ని దినములలోనే యా కంటక దోషము గనఁబడఁగా నా వరిపొట్టలు సిగ్గుచేఁ దలలు

వంచుకొనును, అనఁగా నాయమపిక్కలు మిక్కిలినుపుగలిగియున్న పనియును వరిపొట్టలు మొదట సామ్యమునకు వచ్చినను వెనుక వెన్ను తీయఁగానే ముండ్లు బయలఁబడుటయు భారముచేఁ దలలు వంచుటయును బ్రసిద్ధమని భావము.

చ. ఇలఁగల వస్తు సంతతుల ♦ కెల్లను గచ్చిడు మత్స్వభావ పా
టల రుచి యింక వేఱ యొకఁడా లిడ వచ్చు నె లక్కనీట మ
మ్మలమిన దెంత ముగ్ధ యిది ♦ యంచు బదాబ్జము లంగుళీముఖం
బుల నగు నట్లు మించు,నఖ♦ము ల్మెఱయఁ గొమరారు నింతికిఁ.

టీ. ఇలఁ=భూమియందు, క...కుఁ ఎల్లను - కల=ఉన్నట్టి, నస్తుసంత తులకెల్లను=సమస్త నస్తుసముదాయములకు, మ...చి-మత్=మాయొక్క, స్వభావ= ప్రకృతిచేతనే, పాటల=ఎఱ్ఱని, రుచి=కాంతి, గచ్చిడుఁ = పెన్నెఁబెట్టును, ఇంక వేఱ-మఱియితరమగు, ఒకఁడాలు=ఒకవర్ణమును, ఇడనెచ్చునే=మాకుఁబెట్టనచ్చునా, ఇది=ఈయమ, లక్క-నీటఁ=లాక్షారసముచేత, మమ్ముఁ=మము, అలమినది=పూ సినది, ఎంతముగ్ధ=ఎంతతెలియనిది, అంచుఁ=అనుచు, పదాబ్జములు=ఆడుగుదమ్ములు, (ఇదికర్తృపదము.), అంగుళీముఖంబులఁ-అంగుళీ = వ్రేళ్లనియెడు, ముఖంబులఁ= మొగములచేత, నగునట్లు=పరిహసించునట్లు, మిం...ల్ - మించు=అతిశయించునట్టి, నఖముల్=గోళ్లు, మెఱయఁ=ప్రకాశింపఁగా, ఇంకికిఁ=అయమకు, కొమరారున్= ఒప్పును, ముగ్ధ యన్నించుకు, "శ్లో. ముగ్ధేత్యాద్యాదశం శ్రీణాం మధ్యేత్యాష్టాదశం స్మృతమ్, అత ఊర్ధ్వం ప్రగల్భేతి న్యవస్థాత్రయ ముచ్యతే." అని యూహారము.

తా. అయము పాదాబ్జములకు మంగళార్థమై లాక్షారసమిడఁగా నప్పు డాపాదములు లోకమందలి సమస్తవస్తువులకు నెన్నఁ బెట్టెడు మాకు వేఱొకవెన్నఁ బెట్ట వచ్చునా యది యెఱుంగక యీ ముగ్ధ మాకు లక్కనీరయినఁ బని వ్రేళ్లనియెడు ముఖములచేతఁ బకపక నవ్వుచున్నవో యన్నట్లు గోళ్లు తెల్లఁగా మెఱయుచుండఁగా నాపాదము లొప్పు నని భావము.

క. లలనోపరిపదకచ్ఛప
ములు బలిమిమెయిఁ గజప్రభూతగతి శ్రీ
విలసనముఁ గొనఁగఁగాదే
కలిగెఁ గజకచ్ఛపోగ్రకలహం బుర్విఁ. 35

టీ. ల...లు - లలనా=అయమయొక్క, ఉపరిపద = మీఁగాళ్లనియెడు, కచ్ఛపములు=తాఁబేళ్లు, బలిమిమెయిఁ=బలాత్కారముచేత, గజ = ఏనుఁగులయొక్క, ప్ర...లు - ప్రభూతగతి=ఒయ్యారపునడకయొక్క, శ్రీ-సంపదయొక్క, విల

సనముక్=విలాసమును, కొనఁగఁగాదే=గ్రహింపఁగాఁగదా, ఊర్వి=భూమియం చు, గజకచ్ఛపోగ్రకలహంబు-గజ=ఏనుఁగుయొక్కయు, కచ్ఛప = తాఁబేటియొ క్క, ఉగ్ర=భయంకరమయిన, కలహంబు=పోరాటము, కలిగెన్=ఉదయించెను.

తా. ఆ లలనయొక్క మీఁగాళ్లు తాఁబేళ్లపలె నున్నవనియును, గజ గమన ముపంటి గమనము గలిగియున్నవనియును, ఆకచ్ఛపములు గజముయొక్క గమన సం పదను హరింపఁగా దానివలన నా యేనుఁగునకును దాఁబేటికిని గలహము సంభవిం చెననియును, దానిచేతనే భూమియంపు గజకచ్ఛప సంవాద మను సామెత పుట్టి ననియును భావము.

తే. తరుణి తను కాంతి యెదుట నూఁతనహరిద్ర
తులకు రాలేక యత్యంతమలిన యయ్యె
నాటఁగా రాత్రి యన నిశ యనఁ దమిస్రి
యన నిశీథిని యన ఱుప యనఁగఁ బరఁగె. 86

టీ. నూతనహరిద్ర=పచ్చిపసపు, తరుణి=ఆలేమయొక్క, తను=శరీరముయొ క్క, కాంతియెనుటన్=ప్రకాశమునుండఁబట్టి, తులకురాలేక=సామ్యమునకురాలేక, (ప్రకాశమునకు రాలేకయనుట.), అత్యంతమలినయయ్యెన్=మిక్కిలి మాలిన్యమునొందె ను. (పచ్చిపస పెండిన పిమ్మటఁ జైన నల్లగానగును), నాటఁగా=కాఁబట్టియేకదా, రాత్రియనన్, నిశయనన్, తమిస్రియనన్, నిశీథినియనన్, ఱుపయనన్ (ఇవియన్ని యు రాత్రికి నామములు. ఈశ్లేషపసుపునకును జెల్లును. 'నిశాఖ్యాకాంచనీపీతా హరి ద్రా వరవర్ణినీ' అని నిఘంటువు; కాన నీపేరుల చేత నా పసుపు),పరఁగన్=ఒప్పెను. కిరఁగెనను పాఠమును గలదు. పసుపురాచినఁ గరఁగుట ప్రశస్తము.

సీ. అయ్యిందువదన ధఁరాంగన గావునఁ,
బ్రాజ్ఞత్రిఁ బొరుగులఁభాగవతుల
గృహములందు మరాళిఁకైకావళీ హరి,
ణీ మనోజ్ఞా సగ్విణీ సమాఖ్య
లమర జనించి వఁయస్యలై నాగక,
న్యలు పుత్రికావివాహములయందుఁ
బాడు పద్మాలయా ఁ పరిణయా మేయగే
యముల ననంతక ఁఖ్యాణగుణము
తే. లద్భుతం బొప్ప విని విని ఁయతనిఁ గవయు
బుద్ధి ప్రాగ్జన్మసంస్కారఁమున జనింప

దదవతారామేయకథాసుధాను
కలిత లీలానుకృతుల వర్తిలుచు నుండి. 37

టీ. అయ్యింగువదన = ఆచంద్రముఖి, ధరాంగనగావునకు = భూదేవియు గుటచేత, ప్రాజైత్రతకు = పూర్వజన్మస్నేహముచేత, నాగకన్యలు = భుజంగకన్యలు, పా...దుకు - పారుగుల=సమీపములయందలి, భాగవతుల = భగవద్భక్తులయొక్క, గృహములందుకు=తిరుమాళిగలయందు, మరాళికా, ఏకావళీ, హరిణీ, మనోజ్ఞా, సర్గిణీ అనియెడు, సమాఖ్యలమరకు=నామధేయము లొప్పుచుండగా, జనించి =అవతరించి, వయస్యలై=ఆయమకు నెచ్చెలులై, పుత్తికావివాహములయందున్=బొమ్మలపెండ్లింపుల్లయందు, పా...లకు - పాడుగానముచేసెడు, పద్మాలయాపరిణయ = లక్ష్మీకళ్యాణమనియెడు, ఆమేయలేక్కకుమీటిన, గేయములకు = పాటలయందు, ఆనంతకళ్యాణగుణములు - అనంత=విష్ణువుయొక్క, కళ్యాణ = మంగళకరములగు, గుణములు=గొనములు, అబ్భుతంబొప్పక=ఆబ్బురముగలుగునట్లు, వినివిని, ఆతని=ఆ విష్ణుదేవుని, క...ద్ధి - కవయు=కూడెడు, బుద్ధి = మనీషి, ప్రాగ్జన్మసంస్కారమునకు - ప్రాగ్జన్మ = పూర్వజన్మసంబంధియగు, సంస్కారమునకు = సంస్కారముచేత, (ఇచ్చటఁ దృతీయార్థమున సప్తమి.),జనింపకు = పుట్టఁగా, తదవతారామేయకథాసుధానుకలిత లీలానుకృతులకు - తత్=ఆస్వామియొక్క, అవతార = రామకృష్ణాద్యవతారములయొక్క, అనుమేయ=ఊహింపఁదగిన, కథాసుధా = అమృతమువంటి కథలతోడ, అనుకలిత=కూడికొన్న, లీలా = విలాసములయొక్క, అనుకృతులకు =అనుకారములచేత, (ఇచ్చట,తదవతారకథాగోష్ఠిఁ దదవతారకలిత లీలానుకృతుల వర్తిలుచునుండి; అనియును భావాంతరము గలదు).

సీ. తమతండ్రి శ్రీశ దత్తశ్రీలు గృహమునఁ,
ద్రవ్వి తండములయ్యుఁ దనదు తొంటి
సర్గిణినిర్మాణదాస్యంబ నుత్సేకత,
జరపుచుఁ బ్రహ్మవై ష్ణవపురాణ
సంహితావ్యాఖ్యారచనఁ బ్రొద్దుఁ గడపుచు,
గట్టెడుకమ్మచెంగలువ విరుల
తోమాలె లలకలు దువ్వి కంతునకు *నా,
ర్ద్రనిబద్ధఖేటకం బనఁగ నీల
తే. వృషకకుద్రేఖ నెడమకొక్కింతయొఱగ,
నిడిన ధమ్మిల్ల వలయంబు నడుగునందుఁ

* కూర్పరబద్ధ.

గొంతసే పర్థిఁ గీలించి ♦ కూపవారి
నీడ వీక్షించి కిమ్మఱి ♦ గూడ నునుచు. 88

టీ. తమతండ్రి = ఆవిష్ణుచిత్తుఁడనుట, గృహమునఁ = తమయింటియంద, శ్రీశదత్తశీలు - శ్రీశ = శ్రీయఃపతిచేత, దత్త = ఇయ్యఁబడిన, శ్రీలు = సిరులు, 'శ్రీ భాసంపత్తిపద్మాసులక్ష్మీ శ్రీరితికథ్యతే' యని హలాయుధము. త్రవ్వితండములయ్యున్ = తఱుఁగకయుండినను, తనసు = తనసంబంధియగు, తొంటి = తొల్లింటి, సగ్విసిర్మాణ దాస్యంబు - సగ్విక్ = పుష్పమాలికలయొక్క, విసిర్మాణ = కూర్చుటయనియెడు, దాస్యంబు = కైంకర్యంబు, అనుత్సేకతఁ = గర్వములేమిని, జరపుచుఁ = చేయుచును, ప్రజ్ఞఁ = జ్ఞానముచేత, వైష్ణవ...నఁ - వైష్ణవపురాణసంహితా = శ్రీవిష్ణుపురాణ సంహితయొక్క, వ్యాఖ్యారచనఁ = వ్యాఖ్యానముఁజేయుటచేత, ప్రొద్దుగడపుచుఁ = కాలక్షేపముఁజేయుచు, కట్టెడు = కూర్చుచుండెడు, కస్తు = సుగంధముగల, చెంగలువవిరుల = ఎఱ్ఱగలువపూలయొక్క, తోమాలలు = దండలు, (ఇచ్చట ద్వితీయార్థమందుఁ బ్రథమ.), ఆలకలు = కురులు, దువ్వి = వ్యుదసించి, కంతునకుఁ = మన్మథునకు, ఆర్ద్రి = సేమలిఁ జెక్కలచేత, నిబద్ధ = కూర్పఁబడిన, ఖేటకంబనఁగఁ = కేడెమోయనునట్లు (కూర్పరబద్ధ యను పాఠమున మోచేతఁగట్టఁబడిన యనియర్థము.), నీలవృషకకుద్రేఖన్ - నీలవృష = నల్లనియాఁబోతుయొక్క, ककुत् = మూఁపురముయొక్క, రేఖఁ = ఆకారమువంటియాకారముచేత, 'వృషా జ్జేకకుదంత్రిషు' అని యమరము. ఎడమకు = వామపార్శ్వమునకు, ఒక్కింత = ఇంచుకంత, ఒఱిగ = ఒఱిగఁగా, ఇడిన = ఉనుచుకొనిన, ఆనఁగా దిద్దిన, ధమ్మిల్లనిలయంబు - వల్లుటయగు కొప్పయొక్క, 'ధమ్మిల్లస్సంయతౌ కచాఃʼ అని యమరము. ఆడుగునందుఁ = అంతర్భాగమందు, కొంతసేపు, ఆర్థిఁ = కోరిక్ - చేత, కీలించి = తుఱుముకొని, కూపవారిఁ = నూతినీటియందు, నీడవీక్షించి = నీడఁజూచుకొని, క్రమ్మఱి = మఱిమఱి, గూడఁ = తమతండ్రియుంచినపుష్పముల పుటికలోను, ఉనుచుఁ = ఉంచును. 'గూడ' అనఁగా వైష్ణవపరిభాషయందు బుట్ట అనియర్థము.

తా. ఆచంద్రవదన తనతండ్రియగు విష్ణుచిత్తుండు శ్రీయఃపతి కృపవలన నధికతర సంపదలు గలిగినను గర్వింపక పూర్వమునాలెనే పుష్పమాలికాకైంకర్యముఁ జేయుచు శ్రీవిష్ణుపురాణవ్యాఖ్యానముచేతఁ గాలక్షేపముఁ జేయుచుఁ గూర్చెడు చెంగలువదండలను దాను కొప్పలోధరించి నూతిలో నీడఁజూచుకొని మరల వానినిగూడ బుట్టలో నునుచు ననియు నాకొప్పు నెడమ ప్రక్క కొఱిగి యుండు ననియు భావము.

ఉ. * ఆ నవలా యలంతి పనుఁపాడి దుకూలముఁ దాల్చి గుబ్బచ
గోనలఁ దావు లుప్పతిలఁ ♦ గుంకుమ తేటల నిగ్గుదేర గ

---

* ఆనవలావలంతి.

స్నానన నాభిఁ దీర్చి పితృబద్ధ లతాంతము లర్థిఁ గొప్పనం
బూని యొకింత నేపునిచిపుచ్చి చెలిం గని వెచ్చ నూర్చుచున్. 39

టీ. అనవలా=అయింతి, (అన్యదేశ్యమగుటంజేసి దీర్ఘాంతరము.),ఆ...డి-అలం తి=స్వల్పముగు, పసుపాడి=పసుపుతోడి స్నానముచేసి, (అనవలావలంతి యనుపాఠ మున శ్రీరత్న మనియర్థము.), గుకూలము=ధౌతవస్త్రమును, శాల్చి=ధరించి, గుబ్బ చన్గోనలక్=గుబ్బచనుగొనలయందు, (కోణశబ్దమునలనఁ గోన కొన అనురూపములు గలుగును లేక స్తనములు పర్వత సమములు గనుకఁ దత్పదేశములను గోన లన వచ్చును.), తావులు=పరిమళములు, ఊప్పతిలక్=ఉదయించునట్లు, కుం...గ్లు-కుంకు మతేటల=కుంకుమకాంతులయొక్క, నిగ్గు=నిగారింపు, తేరక్=కొనరాఁగా, కప్రా నన=కర్పూరముచేతనే, నాభిక్=తిలమణిని, తీర్చి = దిద్ది, పితృబద్ధలతాంతములు-పితృ=తండ్రియనువిష్ణుచిత్తునిచేత, బద్ధ=కట్టఁబడిన, లతాంతములు = పుష్పములను, ఆర్థిన్=కోరికచేత, కొప్పనక్=ధమ్మిల్లమందు, పూని=ధరించి, ఒకింతనేపు, ఊనిచి= ఉంచుకొని, పుచ్చి=మరలఁదీసి, చెలిక్=చెలికత్తెను, కని=చూచి, వెచ్చక్=వేడి మిగాఁగ, ఊర్చుచుక్=ఊర్చ్వసించుచు నని ముందటిపద్యముతో నన్వయము.

క. మీపాడిన హరిచందము
లేపాడిగఁ దలఁప వచ్చు ♦ నితఁ డేనతులం
గాపాడినవాఁ డనుఁగై
త్రోపాడినఁ దన్ను వలచి ♦ తొయ్యలులారా ? 40

టీ. తొయ్యలులారా = స్త్రీలారా, మీపాడిన హరిచందములు=మీయొక్క-పాటలలోని స్వామియొక్కరీతులు, ఏపాడిగ=ఏమర్యాదగాను, తలఁపవచ్చున్ = ఊహింపవచ్చును, ఇతఁడు = ఈహరి, తన్నువలచి=తన్ను మోహించి, త్రోపాడినన్ =వెంబడించినను, అనుఁగైవారికిఁబ్రియుఁడై, ఏసతులక్ = ఏస్త్రీలను, కాపాడిన వాఁడు. ఈప్రశ్నవలన నాస్వామి పుర్యాదలేనివాఁడనియును, దన్ను మోహించిన స్త్రీలనైనను దాను స్నేహించి కాపాడ లేదనియును, బరిహసించుట.

తే. తాను సురమాని నృపతనుల్ ♦ దాల్చి యకట
కామినీతతి నుడిగించుఁకంటె నట్టె
గండెయును నల్లదాసరి ♦ గాఁడు కిరియు
హరియు నై పోవుటయ మంచి ♦ దనుయుగంబు. 41

టీ. తాను=అహరి, సు...ల్ - సురమాని=వామన పరశురామ బుద్ధులయొ క్కయు, నృప=శ్రీరామునియొక్కయు, తనుల్=శరీరములు, శాల్చి = వహించి,

ఆకట=అయ్యయో, కామినీతతిక్=స్త్రీ సమూహమును, ఉడికించుకంచెక్ = తపింపఁజేయుటకంచెను, అట్టె = ఆప్రకారమే, (మరల నవతారాంతరముఁ బొందకుండునట్లనుట), గండెయును=మత్స్యమును, అల్లదాసరిగాఁడును=కూర్మమును, కిరియుక్=వరాహమును, హరియు=సింహమును, అయి, అనుయుగంబు=ప్రతియుగమందును, పోవుటయు=పోవుటే, మంచిది=మేలు.

తా. ఆ హరి వామన పరశురామ బుద్ధ రామావతారములయందు స్త్రీలను దపింపఁ జేయుటకంటె మత్స్య కూర్మ వరాహ సింహ రూపములతోనే ప్రతియుగమందు నుండుటయే మేలనియును, నిట్లు తిర్యగ్జాతిరూపములతో నుండిన స్త్రీలెవ్వరును మోహింపరు గావున వారికిఁ దాపము లేదనియును భావము.

క. ఆతనువుల లేఁగదా
నాతులు మతి కాక కలిగిఁన స్వగ తిర్య
గ్జాతికి నీజాతికిఁ గల
యీతీవ్రత గలదె యెఱుఁగ ♦ కి ట్లే లంటిక్. 42

టీ. ఆతనువులక్=ఆమత్స్యకూర్మాన్యవతారములయందు, నాతులు=స్త్రీలు, లేఁగదా, మతికాక=వెండియునటుగాక, కలిగినక్=స్త్రీలుండినను, 'విష్ణోర్దేహానురూపాం వై కరోత్యేషాత్మనస్తనుం' మనియున్నది గనుకఁ దిర్యగ్జాతి స్త్రీలుండవచ్చునను.), ఇగ=ఖేదము, తిర్యగ్జాతికిక్=ఆమత్స్యకూర్మాదితిర్యక్స్త్రీజాతికి, ఈజాతికిక్=ఈమనుష్యజాతికిఁ గలిగిన, ఈతీవ్రత=ఈశ్వరపాటు, కలదె=కలుగునా, ఆనుమరల, ఎఱుఁగక=తెలియక, ఇట్లేలంటి=ఈవిధముగా నేమిటికంటి నని ముందటి పద్యముతో నన్వయము.

తే. 'ఆత్మవత్సర్వభూతాని' ♦ యనుట బొంకె
ముద్దియల కైన వలవంత ♦ ముచ్చటలను
నాటపాటలఁ గతలఁ గొంత♦డఁగుఁ గాని
నోరు లేనిజంతువులకు ♦ నొప్పి ఘనము. 43

టీ. ఆత్మవత్సర్వభూతాని - సర్వభూతాని=సమస్తభూతములును, ఆత్మవత్=తనవలెనే, అనుట=అనిచెప్పుట, బొంకె = అసత్యమా, (సత్యమేయనుట.), 'మాతృవత్పరదారాణి పరద్రవ్యాణిలోష్టవత్, ఆత్మవత్సర్వభూతాని యఃపశ్యతి సపశ్యతి.' యని శ్లోకము. ముద్దియలకుక్=మనుష్యస్త్రీలకు, ఐన=కలిగిన, వలవంత=విరహతాపము, ముచ్చటలను = ఒండొరులకుఁ జెప్పుకొనుటచేత, ఆటపాటలక్=నృత్యగానములచేత, కతలక్=ఆహారికథలచేతను, కొంతడఁగుఁగాని=కొంత సట్టు

పడునుగాని, నోరులేనిజంతువులకుఁ = మాటలాడలేనిజంతువులకు, నొప్పి=ప్రయాసము, ఘనము=అధికము.

తా. పై పద్యమందు నెఱుఁగక యని మరలఁ దెలిసి మనుష్యస్త్రీలకు ముచ్చటలు మొదలయిన వానిచేతఁ గొంత విరహతాప మాఱునుఁ గాని, యీ మత్స్యకూర్మాది తిర్యగ్జాతి స్త్రీలకే తాప మధిక మని యెఱిఁగి చెప్పె నని భావము.

మ. ధరపై నీతఁడు పూర్వకల్పముల సంక్తస్త్రీవిశాలాంబకాం
బురుహశ్రేణి జలంబుమైఁ బులకలుఁ బూరించుచుఁ బెంచు దు
ర్భరకర్మం బలమంగ వచ్చుజలచారస్తబ్ధరోమత్వకే
సరితల్ సాం డవతారదంభమున నాఁచ్చాదించుఁ దాఁ బ్రౌఢిమఁ.

టీ. ఈతఁడు=ఈహరి, ధరపైఁ=భూమిమీఁద, పూర్వకల్పములఁ=పూర్వయుగములయందు, స...ణిఁ-సక్త=తనయందుమోహముగల, స్త్రీ=స్త్రీలయొక్క, విశాల=వెడఁదలగు, ఆంబకొంబురుహ=కమలములవంటినేత్రములయొక్క, శ్రేణిన్=పఙ్క్తియందు, జలంబు = ఉదకమును, మైఁ = శరీరమందు, పులకలుఁ= రోమాంచములును, పూరించుచుఁ=నిండించుచును, పెంచు=వృద్ధిఁబొందఁ జేసెడు, దుర్భర = భరింపరాని, కర్మంబు = సంచితకర్మము, అలమంగఁ = వ్యాపింపఁగా, వచ్చు = సంభవించునట్టి, జలచారస్తబ్ధరోమత్వకేసరితల్ = నీటఁదిరుగుటయు, నిట్టవొడిచినరోమములు గలుగుటయు, (మెడమీఁదఁ గొనవెండ్రుకలు గలుగుటయును), తాఁ=ఆహరి, ప్రౌఢిమఁ=నేర్పుచేతను, పొందు=ఇతరములను, (ఇది యొండనుశబ్దము పకారాదిగానుండునెట్లన్నను, ఒచ్చెము, పొచ్చెము, ఊను, పూను, ఒనరించు, పొనరించు, ఇత్యాదులవలెనని యెఱుఁగవలయు.), అవతారదంభమునఁ= అవతారమనియెడునెపముచేత, ఆచ్ఛాదించుఁ=మఱుగుపఱుచును, కైతవాపహ్నవాలంకారము. 'కైతవాపహ్నుతిర్వ్యక్తా వ్యాజార్థాన్హ్నుతిఃపదైః' అని దానిలక్షణము.

తా. ఆ హరి పూర్వయుగములయందు భూమిమీఁదఁ దన్ను మోహించిన స్త్రీల కోరికలు దీర్పక వారిని విరహమందు మునుఁగఁ జేసి చుక్కలు పెట్టినాఁడు. కావున నా కర్మపరిపాకము దన కనుభవమునకు రాఁగా 'శుభకృచ్ఛుభ మాప్నోతి పాపకృత్పాపమశ్నుతే' యన్న ట్లాస్త్రీలకుఁ గన్నీరు గలుగఁజేసిన హేతువువలన నా కన్నులతో సరియగు మీనుమేనుతోఁ దాను నీటిలోఁ దిరుగుచు క్రీడింపఁగా నది మత్స్యావతారముగాను, మఱియు నా స్త్రీలశరీరములయందు గగుర్పాటు గలుగఁజేసిన హేతువువలనఁ దనకు నట్లు నిక్కఁ బొడిచిన రోమములురాఁగా నది వరాహావతారముగాను, మఱియు దానివలననే తనకు మెడమీఁదఁ గొనవెండ్రుకలు గలుగఁగా నర

సింహ ముఖము గల యవతారముగాను సేర్పడెను. కావున నది యా కర్మానుభవ మని తెలియరాకుండ మఱుఁగు పెట్టు నని భావము.

క. అనిమిషమని మనుజాధిప
జననంబుల నీతఁ డెట్లు ♦ జలజాక్షులఁ గూ
ర్చిన వారి నేఁచె దయలే
కనిన వినుఁడు మీదు పాట ♦ లంద తెలిపెదఁ. 45

టీ. అనిమిషముని=వామన పరశురాములయొక్కయు, మనుజాధిప=శ్రీరాముని యొక్కయు, జననంబులఁ=అవతారములయందు, ఈతఁడు=ఈహరి, కూర్చినవారిఁ=ప్రేమపడినవారైన, జలజాక్షులఁ=స్త్రీలను, దయలేక=కృపమాలి, ఎట్లేఁచెనని=ఏరీతిచే శిక్షపెట్టెననఁగా, మీదు పాటలందఁ=మీసంబంధులగు పాటలయందే, తెలిపెదఁ=ఎటేఁగించెదను, వినుఁడు=వినుండు.

చ. మొదల నుపేంద్రుఁడై యితఁడు మోహనహేతిఁ భృగుపత్ని ద్రుంచియ
మ్మొదుసలి గేహినీ విరహాముం దన యట్లన పొందు మన్న నా
కదియును దేవకార్యమున ♦ కయ్యెడు నంచు వహించి త్రోచు లా
వెద వటు వయ్యు లచ్చి మది ♦ కెన్నఁడుఁ బాయని జాలి నింపఁడే! 46

టీ. ఇతఁడు=ఈహరి, మొదలఁ=ప్రథమమందు, ఉపేంద్రుఁడై=వామనుఁడై, ఆమోఘహేతిఁ=బీఱువోనిప్రేటుచేత, భృగుపత్నిఁ=భృగుమహాముని భార్యను, త్రుంచి=సంహరించి, ఆమ్మొదుసలి=ఆపృద్ధయినభృగువు, తనయట్లన=తనవలెనే, గేహినీ విరహమున్=భార్యావిరహమును, పొందుమన్నఁ=అనుభవింపుమనఁగా, నాకదియును=నాకాభార్యావియోగము, దేవకార్యమునకుఁ=దేవతలకార్యముకొఱకే, అయ్యెడునంచుఁ=అవునని, వహించి=అశాపమునువహించి, త్రోచు=కొలమునుగడపునట్టి, లావెదఁ=దృఢమయినమనస్సుచేత, వటువయ్యుఁ=తానుబ్రహ్మచారియయ్యును, లచ్చిమదికిఁ=లక్ష్మీదేవిమనస్సునకు, ఎన్నఁడుఁ=సంతతమును, పాయని=విడువని, జాలి=విచారమును, నింపఁడే=నిండింపఁడా? వ్యతిరేకప్రశ్న.

తా. భృగుభార్యను దునిమి యా వృద్ధాసంగిన శాపము దేవతల కార్యముకొఱ కగు నని తాను సమ్మతిగా వహించి వామనుఁడై యవతరించి బ్రహ్మచారియై యుండి యును వివాహము చేసికొనక నిత్యానపాయిని యయిన లక్ష్మికి సెడఁబాటువలని వ్యసనమును గలుగఁ జేసె నని భావము.

మ. ప్రళయార్కోగ్రకుఠారకోణము నృప♦త్రైవిధ్యవత్పీఠికా
ఖ్యలఁ ద్రిస్థానము లేదుమార్లు వరుస♦ న్ఘట్టించు దోర్దండ గీ

ర్తిల సద్వల్లకి మ్రోయ రక్తయయి యెం తే వశ్యయా భూసతీ
తిలకంబుం దుదఁ ద్రోవఁ గశ్యపున కార్తిం బిడ్డయై పోవ దే? 47

టీ. ప్ర...ము - ప్రళయార్క = విలయసూర్యునివలె, ఉగ్ర = తీక్ష్ణమను, కుఠార = గండ్రగొడ్డలియనియెడు, కోణము = వీణవాయించెడుకడ్డిని, 'కోణాపీణాదివాదన' మ్మనియమరము. నృ...లక - నృపలరాజులయొక్క, త్రైవిధ్యవత్ = శత్రుమిత్రోదాసీనభేదములచేత మూఁడువిధములుగల, సీతికా = సింహాసనములనియెడు, ఆఖ్యలక = పేళ్ల చేత, త్రిస్థానములు = మంద్రమధ్యతారకములనియెడు మూఁడుస్థానములను, ఏడుమార్లు = సప్తవారములు, ఏసుసక = పడ్డాదిసప్తస్వరక్రమముగా, ఘట్టించు = కొట్టెడు, వాయించెడు, దోర్భక్తిక = భుజశక్తిచేత, కీర్తిలసద్వల్లకి - కీర్తి = యశమనియెడు, లసత్ = ఒప్పుచున్న, వల్లకి = వీణ, మ్రోయుక = ధ్వనిసేయఁగా, రక్తయై = ఆసురశక్తిగలిగినదైయునియును, రాజరక్తముచేఁ దడుపఁబడి యెఱ్ఱనిదై, ఎంతేక = మిక్కిలి, వశ్యయా = స్వాధీనపడిన, భూసతీతిలకంబుక = భూదేవి యనెడు పతివ్రతారత్నమును, తుదఁద్రోవక = కడకుఁద్రోయఁగా, కశ్యపునకుక = కశ్యపుఁడనుఋషికి, ఆర్తిక = ఆయాసముచేత, బిడ్డయై = పుత్రికయై, పోవదే = పోవెదా, పోయెననుట. (త్రైవిధ్యవత్తనుతావునఁ బూర్వవ్యాఖ్యానముల ననుసరించి శత్రుమిత్రోదాసీనభేదముచేత నని వ్రాసితిమిగాని శత్రు, శత్రుమిత్ర, మిత్రశత్రుభేదముచేత మూఁడువిధములుచెప్పుట యుక్తమని తోఁచుచున్నది.)

తా. పరశురాముఁడు కుఠారమనెడు కడ్డిచేఁ ద్రివిధనృప సింహాసనములనియెడు మంద్రాదిస్థానముల నేడు మాఱులు ఘట్టింపఁగా మూఁడేళ్ళిరువదియొక్క మాఱయ్యెఁ; నట్లు దోర్బలముచేత వాయించఁ గావునఁ గీర్తియనెడు వీణెయొక్క మ్రోఁత విని, యసుర క్షత్రాలను భూమిని దా నేలక కశ్యపునకు ధారవోసిన, నాపె పతివ్రత గనుక నతనిఁ బొందక యతనికి బిడ్డయై కాశ్యపి యని పిలువఁబడె ననిభావము.

మ. తనసౌందర్యము చెప్పఁగాఁ గరఁగి పద్మాకాంత రప్పించి మో
హన కంజంబున వైచి తియ్యమిడు నెయ్యం బొప్పఁ బైకొన్న మీ
ఱి నృశంసత్వమునం దొఱంగి చని వెఱ్ఱిం జేసె గాకుత్స్థుఁ డై
న నిలింపారివిదారిచందములు డెందాన న్విచారింపుఁడా. 43

టీ. త...ము - తన = ఆహారియొక్క, సౌందర్యముక = చక్కఁదనమును, చెప్పఁగాక = జనులుచెప్పఁగా, కరఁగి = ప్రియపడి, పద్మాకాంత = శ్రీదేవి, రప్పించి = రావించి, మోహనకంజంబునక = మోహమునుగలుగఁజేసెడుపద్మముచేత, వైచి = విసరివేసి, తియ్యమిడు = మాధుర్యమొసఁగెడు, నెయ్యంబొప్పక = ప్రేమమించఁగా,

పైకొన్నక్ = కాగిలింపరాగా, మాటి=ఆయమ నతిక్రమించి, నృశంసత్వమునక్ = క్రౌర్యముచేత, తొఱంగి=విసర్జించి, చని=పోయి, పెట్టించేసెక్ = ఉన్మత్తురాలిని జేసెను, కాకుత్స్థుడైన=ఆకాకుత్స్థవంశజాతుడైన, నిలింపారివిదారి = రాక్షసాంతకునియొక్క, చందములు=చర్యలు, డెందానక్=మనస్సునందు, విచారింపుడా =ఆలోచింపుడు.

తా. శ్రీరాముల సౌందర్యమును విని శ్రీదేవి పిలిపించి విలాసముగా దన చేతికమలము చేత వైచి యతిప్రేమచేఁ గౌగిలింప రాగా, నది తప్పుఁజేసి యొప్పక కతినచిత్తుడై తొలఁగి యా యమను పెట్టినిగా జేసిన యా రామునిచందము మీరే మదిలో విచారింపుఁడని భావము.

చ. చెలువముఁ దాల్చి త స్లవయఁ ♦ జేరిన రాగిణి రావణస్వసక్
నలువురు నవ్వ నత్తెఱ గొ♦నర్పక యేలిన వియ్య మై యతం
డలుగఁడు సీత కిట్టి తలఁ♦పాత్మఁ దలంపక యాయమ స్మృథా
కలహమునం దనుం దొఱఁగు ♦ కాకకు నాకకు లోను సేయఁడే.

టీ. చెలువము=సౌందర్యమును, తాల్చి=తానువహించి, తక్ = తన్ను, కన యక్=కూడుటకు, చేరిన=సమీపించిన, రాగిణిక్=అనురాగముగల, రావణస్వసక్= రావణుని తోఁబుట్టువగు శూర్పణఖను, నలువురు = చూచిననలుగురు, అనఁగా సర్వ జనులనుట, నవ్వక్=పరిహసింపఁగా, అత్తెఱఁగు=ఆరీతిని, (ముక్కు-చెవులు గోయు టననుట.), ఒనర్పక=చేయక, ఏలినక్ = పాలించినను, వియ్యమై = సంబంధియై, (అనఁగా భావమఱదియైయనుట.), అతండు=ఆరావణుఁడు, సీతకుక్=సీతాదేవికి, అలుగఁడు=కోపింపఁడు, ఇట్టితలఁపు=ఈ యాలోచనను, ఆత్మక్ = బుద్ధియందు, తలంపక=ఆలోచింపక, అయమక్=అమెను, అనఁగా సీతాదేవిని, వృథాకలహము నక్=రిత్తకయ్యముచేత, తనుక్=తన్ను, తొఱఁగు = ఎడఁబాసెడు, కాకకుక్= తాపమునకును, ఆకకుక్=రావణునింటచెఱలోనుండుటకును, లోనుసేయఁడే=లోఁ బడఁజేయలేదా.

తా. ఆశ్రీరాముఁడు దానుసుందరుఁడు గావునఁ దన్నుఁ జూచి మోహించి వచ్చిన శూర్పణఖను నలుగురు నవ్వున ట్లూఫింగిఁ జేయక యేలికొనెనేని, దానికి సోద రుఁడగు రావణుండు దనకు బావమఱదియై సీత నిమిత్తము కోపింపఁడుగదా. ఈ సంగతి యాలోచింపక పట్టి పోరు పెట్టుకొని, సీత, తన్నెడఁబాసి తాపముఁ జెందు నట్లును, రావణుని నిర్బంధమునకు లోఁబడునట్లును చేసినాఁ డని భావము.

శా.ఫీట్కార స్రవదస్రమై పెదవి గంపిం పొ్మఱి లిట్టి ప్రా
వృట్కాలాంబుద గర్జ గెల్వఁగ వల♦చ్చీ ఖండశాఖాసిత

త్విట్కుంభీనసరేఖఁ గే లసిలతా ధృద్బాహు వేష్టింప ముఁ
రాట్కుంఠీరవమై యొనర్చె వడి సోణాలంట ఘోణాచ్ఛిదఁ. 50

టీ. ఫీ...మై-ఫీట్కార=ఫీట్కనుధ్వనితోడ, స్రవదస్రమై - స్రవత్=కొఁ
చున్న, అస్రమై=నెత్తుటగలదై, పెదవి=ఓష్ఠము, కంపింపఁ = వడఁకుచుండఁగా,
మొఱల్=ఆర్తనాదములు, కిట్టి=సమీపించి, ప్రావృట్కా-లాంబుద=వర్షాకాల మే
ఘముయొక్క, గర్జ=ఉరుమును, గెల్వఁగఁ=జయింపఁగా, వ...ఁ-వలఁ=చుట్టు
కొనుచున్న, శ్రీఖండ=చందనవృక్షముయొక్క, శాఖా = కొమ్మయందలి, అసిత=
నల్లనగు, త్విట్=కాంతిగల, కుంభీనస=త్రాఁచుబామయొక్క, రేఖఁ = పోలిక
చేత, కేలు=ఊర్వణఖాహస్తము, అసిలతా=లతవంటిఖడ్గమును, ధృత్ = ధరించు
చున్న, బాహుఁ=భుజమును, తే. 'నేలనాలుగు చెఱఁగుల నృపులకొలువు, లం
దు నేను వర్తించితి నవనినాథ, యగ్గలించి నాయెదుఱి బావాప్పలించి, కడఁగఁజా లె
డు మల్లులం గానరెందు.'అన్న పద్యమందుఁ దృతీయపాదమున పుఱర్ణకము లేనియట్లు
సోమయాజి విరాటపర్వంబునం బ్రయోగించెఁ గావున నిచ్చటను పుఱర్ణకము లేక
యే చెల్లుబడియయ్యెఁ. వేష్టింపఁ=చుట్టుకోఁగా, మున్ = పూర్వమందు, రాట్కుం
ఠీరవమై = రాజసింహమై, ఘోణాచ్ఛిదఁ = నాసికాఛేదమును, సోణాలంటఁ=
నాసామూలమునందుండు నెముక లంటునట్లు, వడిఁ = వేగముచేత, ఒనర్చెఁ =
చేసెను.

తా. మున్ను దాను రాజసింహమై శ్రీబాధఁ జేయుచుండెడు నియమము గల్గి
యు, ఊర్వణఖయొక్క నాసికను శల్యము దగులునట్లు ఛేదింపఁగా నాముక్కుఁదెగు
నప్పుడు ఫీట్కనుధ్వనితోఁగూడ రక్తము గాఱుచుండఁగా దానిపెదవి వడఁకు
చుండఁగా మొఱ్ఱో యను నార్తనాద ముతీమి నట్లుండఁగా దానిచేయి దనచేతిని
బట్టుకొనఁగా నతి వేగముగా దాని ముక్కు సెవులు గోసె ననిభావము. లక్ష్మణుఁడు
గోసిన నయ్యాజ్ఞ తనదిగావునఁ దానే యని తాత్పర్యము.

తే. ఒల్లఁ బొమ్మన్నఁ బోదె? తా నుల్లసముల
నేఁప నది రక్కసియ యాట * నెగ్గె? వలచి
స్త్రీలు దలవంపఁ దానవఁ చ్చె నది చాల
కాఁడుదాని † బఁజీతు సేయంగ నగునె? 51

టీ. ఒల్లఁ=నేనిష్టపడను, పొమ్మన్నఁ = పొమ్మనిచెప్పఁగా, పోదే=ఆఊ
ర్వణఖపోదా, తాను=ఆరాముఁడు, ఉల్లసములఁ=పరిహాసములచేత, ఏఁపఁ=తపింపఁ
జేయుఁగా, అది=ఆఊర్వణఖ, రక్కసియాటఁ=రాక్షసియేయాటచేతను, ఎగ్గె=

* యెగ్గె. † బజాఱు.

తప్పిదమూ, (పొటయొగ్గె యనుపాఠమున రాక్షసియాటయె తప్పిదమా యనియర్థము.),వలచి=మోహపడి, స్త్రీలు=విన్నకన్న స్త్రీలు, తలపంపక=శిరములుపంపకొనుటలు, తానపచ్చెక=ఊర్వణఖ తానేపచ్చెను, ఆదిచాలక=అట్లుపచ్చుటయేచాలక, ('ఏనిత తనంతఁ దానలచిపచ్చినఁ జూల్కనగాదెయేరికిక్' అని మనుచరిత్రమున నున్నది.),ఆడుదానిక=స్త్రీని,బడితునేయంగక=రచ్చసేయుఁగా, అగునే=తగునా.

తా. శ్రీరాముఁడు శూర్పణఖ మోహించి వచ్చినప్పుడు వలదు పొమ్మని తాను జెప్పెనేని యది పోదాయిట్లు సేయక దానిని పరిహాసములచేత నడియాసలు గల్పించి మిగుల వగలం బొగిలించె ననియును, ఆది మోహము గలిగినది గాపున నట్లుపచ్చుట దానికిఁ దప్పుగాదనియును, లోకమం దీవార్త స్త్రీలు విని, తలలు పంచునట్లు దనం తన తాను పచ్చుటచాలక పురల దాని నిట్లు రచ్చలఁ బెట్టవచ్చునా యనియునుభావము.

మ. తనుఁ నంటక సతు లొటఁ గోరు మునిబృందంబుం దదాపాదిప
ద్మనజశ్రోదము గల్గియు న్నెఱజిం ఁదా వల్లవ స్త్రీలఁగా
జననం బందఁగఁ జేసి కూడియును సం క్తస్వాంతలం గాందిసీ
తనయప్రేరణఁ బాసె భోజపుర యాత్రాదంభ సంరంభియై. 52

టీ. తనుక=తన్ను, ఆంటక = కవియుటకు, సతులొటక = స్త్రీలగుటను, గోరు=అభిలషించెడు, మునిబృందంబుక=ములుసమూహమును, త...ము - తదాపాది-తక=ఆ స్త్రీత్వమును, ఆపాది=కలుగఁజేయునట్టి, పద్మనజ=పాదపద్మముయొక్క, శ్రోదము=పరాగము,'పదంఘ్రిశ్చరణోస్త్రియా'మ్మనియు,'చూర్ణోద్రస్సుత్పింజ' యనియు నమరము. కల్గియుక=తానుగలిగియుండియును, పెఱజనిక=మఱియొకజన్మమందు, తాక=తాను, వల్లవస్త్రీలఁగాక=గోపాంగనలఁగా, 'గోధుగా ధీరవల్లవాఃయని యమరము. జననంబందఁగఁజేసి = పుట్టునట్లుచేసి, కూడియును= సంభోగించియు, సక్తస్వాంతలక - సక్త=తనయంయందగిలిన, స్వాంతలక=చిత్తములుగలయా స్త్రీలను, కొందినీతనయప్రేరణక=అక్రూరునిప్రేరణచేత, (అక్రూరుని తల్లిపేరు కొందిని.), భోజపురయాత్రాదంభసంరంభియై-భోజపుర=మధురాపురము నకు, యాత్రా=ప్రయాణ మునెడు, దంభ = నెపముచేతను, 'కపటోస్త్రీవ్యాజదంభో పధయు శ్చద్మకైతవే'యని యమరము సంరంభియై=ప్రయత్నముగలవాఁడై, పాసెక=విడిచెను.

తా. శ్రీరామావతారమందు 'రామస్సర్వాంగసుందరః' యనినట్లును, 'రూపౌదార్యగుణైఃపుంసాం దృష్టిచిత్తాపహారిణమ్' అనునట్లును, గలిగిన తన సౌందర్యమును జూచి మునిజనులుఁ దన్నుఁ గవియుటకై స్త్రీత్వము నపేక్షింపఁగా నప్పుడే వారలను స్త్రీలనుగాఁ జేయక, అవఁగా సీతని సాతినిగాఁ జేసినవాఁడనుట. అట్టిపాదపద్మ

పరాగము గలిగియుండియు నప్పుడట్లు చేయక, తానొక యవతార మెత్తి యా కృష్ణావతారమందు వారిని గోపికలఁగా బుట్టఁ జేసి యప్పుడు వారితోఁ గలసియు సంతత మట్లుండక తన్ను మరిగియున్న స్త్రీలను విడిచి యాక్రూర ప్రేరణవలన మధురాపట్టణమునకుఁ బోఁడా? అట్లు పోవుటవలన నా స్త్రీలకు వెత గలిగెనని భావము.

చ. హతల నొనర్చె మోహితల నల్ల యయోముఖి నాపుల స్తన్యభూ
సుతను విరూపలౌట ననుఁచో ముసలి న్బెద నిట్ట తాడువం
టితివరమించెఁ దా ముసలి యయ్యు రహి న్మఱుగుజ్జు ప్రేష్యకై
ధృతిసెడి యుగ్రసేనునకు బ్రేష్యత నొందియు దిద్ది యేలఁడే. 53

టీ. మోహితలక్=వలచిన, అల్లయయోముఖిక్=ఆప్రసిద్ధినొందిన యయోముఖియను రాక్షసస్త్రీని, ఆపుల స్తన్యభూసుతను=పుల స్తన్యనందనుఁడగువిశ్రవసునికూఁతురగు భూర్ణఖను, విరూపలౌటక్=రూపహీనలగుటచేత, హతలనొనర్చెక్=భంగపఱిచెను, అనుచోక్=అనెడుపట్ల, (వారు సౌందర్యము లేనివారుగనుక భంగపఱిచెనందమాయనిన ననుట), ముసలిక్=వృద్ధైనదానిని, పెదన=పెద్దదియగు, నిట్టతాడువంటి=నిడుతాటిప్రమాణంవంటి, ఆశినిక్=రేవతీదేవిని, (ఇచ్చటఁ బదాదిగణపఱిత సంధి వికల్పము), తాన్=తానును, ముసలియయ్యున్=ముసలివాఁడయ్యును, రమించెన్=భోగించెను, (యుగాంతరమునుండి వృద్ధయైనదియుఁ బెద్ద పాడవగలదియు నైన రేవతీదేవిని దాను ముసలమను నాయుధము గలబలరాముఁడయ్యును మోహించి రమింపఁడా? స్వరూపముచేత నానుయాప్యముఁ గలుగఁ జేసికొని రమింప లేదా! అని భావము 'తాలాంకో ముసలీహలీ' యనియమరము. మఱుగుజ్జుప్రేష్యకై=కుబ్జయగుపరిచారికకై, ధృతిసెడి=ధైర్యములేక, ఉగ్రసేనునకున్=ఉగ్రమైనసేవగలవానికి, (ఉగ్రసేనుఁడనుపేరుగల కంసజనకుని కనుట.), ప్రేష్యతన్=పరిచారకత్వమును, ఒందియున్=తానుబొందియును, (దానికనురూపుఁడైయనుట.), దిద్ది=దానికుబ్జత్వమును దీర్చి, ఏలఁడే=పరిపాలింపఁడా.

తా. ఓచెలులారా! ఆయోముఖియు భూర్ణఖయు మోహించి రేవతియు వారు లావణ్యవతులు గాదు. కావున వారిని దానేలుకొన లేదని మీరంటిరేని, బలరాముఁడు దాను ముసలియయ్యును నిడుపాటితాటిచెట్టునంటి ముసలిది యగు రేవతిని రమింపలేదా! కృష్ణుఁడుగ్రసేనునకిఁ బరిచారకుఁడయ్యును మఱుగుజ్జు త్రివక్రను బక్కఁగా దిద్ది యతఁడు రమింపఁడా యనుటచేత నతనికిఁ బక్షపాతమేకాక లావణ్యాదిగుణములతో నక్కఱలే దని భావము.

తే. తనకు నందఱుఁ గూర్చు బృందావనమున
నొకతె రతిఁ దేల్చి కాక నొండొకతెఁ బేర్చి

యంత రాధకు మేలువాఁడై మురారి
యెల్ల సతులకు నెద నుడుఁకే యిడండె. 54

టీ. తనకుఁ=ఆ కృష్ణునకు, ఆందఱుఁ=వల్లవపల్లవాధరలెల్లను, కూర్పఁ=మోహపడియుండఁగా, బృందావనమునఁ=బృందావనమందు, ఒక తెఁ = ఒక్క గోపికను, రతిఁదేల్చి=సురతసుఖమనుభవింపఁజేసి, ఒండొక తెఁ=మఱియొక గొల్లతను, కొఁకఁ=విరహతాపముచేత, ద్రేల్చి=తపింపఁజేసి, అంతఁ = అనంతరమందు, రాధకు=రాధ యనుప్రసిద్ధగోపికకు, మేలువాఁడై=అనుకూలుఁడై, మురారి=అరిశృష్ణుఁడు, (ఇదికర్తృపదము.), ఎల్లసతులకుఁ=సర్వదర్వీకరవేణులకును, (రతిఁదేలినట్టియు రతిఁదేలనట్టి వారి కందఱి కనుట), ఎదఁ = హృదయమందు, (జాత్యేకవచనము.), ఉడుుకేఁ=తాపమునే, ఇడండెఁ=ఉనుపఁడా.

వ. అని యిట్లు త్రపాభరంబున నుపాలంభదంభంబుగాఁ జేయు పునఃపునస్స్మరణంబున నంతఃకరణరాగంబు తేటపడం దెలిసి బోటు లీబోటి కైటభారియెడ నాటుకొన్న కన్నెకూర్మి లజ్జా వశంవద యై వెలివిరియంగానీక పుటపాక నికాశం బగుకాఁక జీకాకుపడి నాఁడునాఁటికి నగుచున్నట్ల కిటకిట నగుచున్న దింత నియ్యింతి యెరవు మాన్చి యింగితం బెఱుక పఱచుకొని చింతాపనోదంబు సేయ కున్నం బ్రమాదం బని నవ్వుచు నర్మగర్భంబుగా నిట్లనిరి.౬౬

టీ. అనియిట్లు=ఈపూర్వోక్తప్రకారంబుగా, త్రపాభరంబునఁ=సిగ్గుప్రేగుచేత, ఉపాలంభదంభంబుగాఁ=నిందావ్యాజముగా, చేయు = చేయుచున్న, పునఃపునస్స్మరణంబునఁ=సారెసారెకనుస్మరణముచేత, అంతఃకరణ=మనస్సునందలి, రాగంబు=కృష్ణునివిషయమున ననురాగము, తేటపడఁ=బయల్పడఁగా, తెలిసి=ఎఱిగి, బోటులు=చెలులు, ఈబోటి=ఈయువతి, కైటభారియెడఁ = కృష్ణునియందు, నాటుకొన్న=పాదుకొనినట్టి, కన్నెకూర్మిఁ=వివాహమునకుముందు గలిగినయనురాగమును, లజ్జావశంవదయై=లజ్జాపరవశురాలై, వెలివిరియంగానీక = బయల్పడనీయక, పుటపాకనికాశంబగు=పుటమువేసినపాకమువలెసరియగు, కొఁకఁ = ఆంతస్తాపముచేత, చీకాకుపడి=చికుఱువడి, నాఁడునాఁటికిఁ=నానాఁటికి, నగుచున్నట్ల=నవ్వుచున్నట్లే, కిటకిటనగుచున్నది=సంకటపడుచున్నది, ఇంతఁ=ఇంతట, ఇయ్యింతి = ఈయువతియొక్క, ఎరవుమాన్చి=అయాసమునడంచి, ఇంగితంబు = అభిప్రాయమును, 'ఇంగితం హృద్గతోభావ' అని యమరశేషము. ఎఱుకపఱచుకొని=ఎఱిఁగింపఁజేసికొని, చింతాపనోదంబు-చింతా=వివారముయొక్క, ఆపనోదంబు=పరిహారమును,

చేయకున్నన్=చేయక యుంటిమేని, ప్రమాదంబని = మోసమగు నని తలంచి, నవ్వుచున్=హసించుచు, నర్మగర్భంబుగాన్=విలాసగర్భమగునట్లు, ఇట్లనిరి=ఈవిత్థమాణక్రమముగాననిరి.

ఉ. ఎవ్వరు నట్లపో నెరసు ♦ లెన్నకమానరు ప్రాణభర్తలం
దవ్వుల నున్న కాఁకకత♦న న్మజి వారలు వశ్యులైనఁ దా
రెవ్వరి నొల్ల కొక్కటయి ♦ యింద్రుఁడు చంద్రుఁ డటంద్రు బోటి దా
నివ్వలఁ దేరకత్తె యగు ♦ నిట్టివి నీతలవేగనే చెలీ. 56

టీ. ప్రాణభర్తలన్=ప్రాణేశ్వరులను, దవ్వులనున్న=దూరమునవున్నట్టి, కాఁకకతనన్=తాపహేతువుచేత, నెరసులు=తప్పులను, ఎన్నకమానరు=లెక్కింపకపోవరు, ఎవ్వరున్=ఎల్లవారును, అట్లపో=అప్రకారమే, మఱి=పిమ్మట, వారలు=ఆ ప్రాణభర్తలు, వశ్యులైనన్=స్వాధీనపడిరేని, తారు=స్త్రీలు, ఎవ్వరినొల్లక=ఎవ్వరిని నైన నిచ్చగింపక, ఒక్కటయి=సతీపతులకమై, ఇంద్రుఁడు చంద్రుఁడటంద్రు=ఆభర్త నింద్రుఁడు చంద్రుఁ డనియంరు, ఇవ్వలన్=ఈవిలను, బోటి=చెలికత్తె, తాన్=తాను, తేరకత్తెయగున్=అన్యురాలవును, ఇట్టివి=ఇట్టివార్తలు, నీతలవేగనే=నీతల మీఁదనే యుదయించెనా, సర్వత్రకలవనుట. చెలీ యని సంబోధనము.

తా. దూరమందుఁ బ్రియు లున్నప్పుడు లోకమందలి స్త్రీ లందఱును భర్తల తప్పు లెన్నక పోరు. వారు సమీపించి వశపడినప్పుడు వారి నింద్రుఁడు చంద్రుఁడని భూషించుచు నేక మై యుందురు. పూర్వము ప్రియునిఁ బిలుచుట మొదలగు పనుల యందు నక్కఁ-అ గలిగి యున్న చెలికత్తె యప్పుడు తేరకత్తెయగు నిట్టి పనులు నీకే కలిగినవా? యంతటఁ గలిగి యున్ని వని భానము.

క. అనుటయు నెలనగ వడఁచుచుఁ
గన లించుక తెచ్చి యూఁదుఁగఱచుచు నయ్యం
గనలక్ కందుకనికరముఁ
గొని వ్రేయుచుఁ గెలను చూచుఁ గొనుచుం బలికెన్. 57

టీ. అనుటయున్=ఇట్లనిన, ఎలనగవు=లేతనవ్వు, ఆడఁచుచున్=బయలు మొలయనీకమాటుపఱచుచు, కనలు=కోపము, ఇంచుక=కొంచెము, తెచ్చి=బయలు పఱిచి, ఔదుగఱచుచున్=ఓష్ఠముదంతపంక్తిచే గఱచుకొనుచు, ఆయ్యంగనలన్=ఆ స్త్రీలను, కందుకనికరమున్=చెండులపిండును, కొని=గ్రహించి, వ్రేయుచున్=కొట్టుచును, కెలను=పార్శ్వమును, చూచుకొనుచున్=ఈక్షించికొనుచు, పలికెన్=(ఆయింతి) పలికెను.

క. విడువక మీగానము సాగ
సిడుటయు మతి పాడుఁ డనుట ♦ యెగ్గే? పాసెం
బడిగిన వారే వేదలె?
కొడిమలు గట్టకుఁడి యతనిఁ ♦ గొని పని యేలా? 58

టీ. విడువక=ఎడతెగక, మీగానము=మీయొక్క పాట, సాగసిడుటయున్=ఇంపొసంగినను, మతి=ఇంకను, పాడుఁడనుట=గానముసేయుఁడని చెప్పుట, ఎగ్గే=తప్పా, పాసెంబు=పాయసము, అడిగినవారే=వేఁడినవారే, వేదలే=దరిద్రులా, (పాయసము మధుర మైయుండిన దానినడిగినవారు దరిద్రులా అమాధుర్యము గ్రోలనిచ్చగించినవారే యనుట), కొడిమలు=లేనినిందలు, ('ఎవ్వో రీ కొడిమను గట్టి పెండ్లి కొడుకుం గడియారము మోవఁ జేసిరి' అని పిల్లలమఱ్ఱి పినవీరభద్రన్న చైమిని భారతమందుఁ బ్రయోగించియున్నాఁడు). కట్టకుఁడీ=పెట్టకుఁడు, అతనిఁగొని=ఆకృష్ణుని గ్రహించి, పనియేలా=యేమియక్కఱ అగలదు.

శా. పోనిం డన్న వయస్య లిట్లని రగుం ♦ బో నిక్క మిం కెప్పుడే
కాని మ్మిం కొక కొంతనేపునకు నే ♦ గానీ సఖు ల్మెచ్చియే
కానీ నీనుడిఁ దన్మనోజ్ఞగుణము ♦ ల్గానీ తదన్యాయము
ల్గానీ డిండిమఁ జింత నీ కతనిపైఁ ♦ గా కెవ్వరిం దేల్చెదే? 59

టీ. పోనిండన్నక్=ఆయమ పోనిండనిచెప్పఁగా, వయస్యలు=చెలులు, ఇట్లనిరి=ఈవక్ష్యమాణక్రమముగాననిరి, అగుంబో=కానుపో, నిక్కము=నిశ్చయమే, ఇంకిప్పుడేకానిమ్ము=ఇంకమీఁద నిప్పుడేకాని, ఇంకొకకొంతసేపునకునేఁగానీ=ఇంకొకకొంతకాలమునకేకాని, (ఇచ్చట నవధారణార్థకమగునేకారము పక్షీవిభక్త్యంతమ్ము ద్రుతముమీఁదవచ్చినది), సఖీ=ఓచెలీ, ఎల్లియేకానీ=ఏపేకాని, నీనుడిక్=నీవాక్యమందు, తన్మనోజ్ఞగుణముల్ గానీ=ఆస్వామియొక్క మనోహరములగు గుణములుగానీ, తదన్యాయము ల్గానీ - తత్=ఆస్వామియొక్క, అన్యాయములుగానీ = వేరములయినఁగానీ, డిండినక్=జాతిన, (నీనోరవచ్చెనేసి యనుట), చింత=విచారము, నీకు, ఆతనిపైఁగాక=ఆస్వామిమీఁదనేకాని, ఎవ్వరిందేల్చెదే = మతియెవ్వరిని బ్రస్తావింతువు?

తా. ఎక్కడి ప్రసంగము లవి పోనిం డని యాయమ చెప్పఁగా, చెలులనును, నీమాట నిక్కమే కాని, యింకమీఁద నిప్పుడే కాని, మతికొంతసేపువకేకాని, అంపే కాని, నీనోట నా శ్రీకృష్ణుని మంచిగుణములేకాని, చెడుగుణములేకాని, వచ్చెనా, యప్పుడు నీమది యతనియందుఁ దగిలియుండునుగాక; మతి యెవ్వరిని దలంతు వనిభావము.

సీ. నఖముఖోజ్ఝితపరాఙ్ముఖముక్తబాష్పాంబు,
పటిమ దీపపుఁజిటఁచిటలు దెలుపఁ
బొరి రహస్యోత్సృష్టఘూత్కృతు ల్కృశమధ్య;
పార్శ్వముహుఃప్రకంపములు దెలుప
నొదవెడుగాద్గద్య మదరుపాటునఁ బల్క,
రింపఁ బుట్టెడు కేకరింత దెలుప
వలవంత వినువు కాంతల పుట్టు దూషించు,
కారణంబుల తొంటికథలు దెలుప

తే. నలఁతఁ బానుపుపైఁ బొరలాట దెలుపఁ
దెగువ లోలోననే నవ్వు నగవుదెలుపఁ
గలఁక మామీఁదిపనిలేని కసరుదెలుపఁ
బాలఁతి రేలు నీయున్కియే ఫలుఁగుగాదే. 60

టీ. మఱియు సశేషవాక్యము, న...బు - నఖముఖ=గోనగోళ్లచేత, ఉజ్ఝిత=విడలింపఁబడినట్టియు, పరాఙ్ముఖ=ఆవలిమొగమై, ముక్త=విడువఁబడిన, బాష్పాంబు=కన్నీళ్లయొక్క-, పటిమ=పటుత్వమును, దీపపుఁజిటచిటలు=దీపమువలనఁబుట్టిన చిటచిట ధ్వనులు, తెలుపఁ=ఎఱిఁగింపఁగా, (అయిమ యావలి మొగమై కన్నీరు విడుచుచు నాబాష్పాంబులు గోనగోళ్లి విదిలింపఁగా నవి దీపముమీఁద బడి చిటచిట యనుచుండఁగా జలసంబంధము లేక దీపమంఁటఁ జిటచిటధ్వని పుట్టుట గనుక నిదియు జ్ఞాపకమయ్యెనను), పొరిక=మిక్కిలియు, ర...ల్-రహస్య=రహస్యముగాను, ఉత్సృష్ట=విడువఁబడిన, ఘూత్కృతుల్=పూత్కారములను, కృ...లు - కృశ=కృశించిన, మధ్య=నడుముయొక్క-, పార్శ్వ=ప్రక్కలయందలి, ముహుఃప్రకంపములు=సారెసారెకుఁగదలుటలు, తెలుపఁ=తెలియఁజేయఁగా, (ఎవ్వరికినిఁదెలియకుండ రహస్యముగా నాయాసముచేత బుసలువిడువఁగా బ్రక్కలు గదలుననుట), ఒ...ము-ఒదవెడు=జనించెడు, గాద్గద్యము=డగ్గుత్తుకపడుట, ఆదరపాటునఁ = హఠాత్కారముగా, పల్కరింపఁ=మేనుపల్కరింపఁగా, పుట్టెడు=ఉదయించెడు, కేకరింత = కుత్తుక సుడుముకొనుట, తెలుపఁ=తెలుపఁగా, (చెలిక త్తెలు హఠాత్తుగాఁ బిలిచినఁ బలుకఁబోఁగా నాయమకుఁ గలిగెడు డగ్గుత్తుక యాచెలులకుఁ దెలియకుండఁ గేకరించెడు నెపముచేత మఱుఁగు పఱుచు ననుట), వ...వు - వలవంత=విరహతాపమువలననైన, వినువు=వేసటను, కాంతలపుట్టు=స్త్రీజన్మమును, దూషించు=దూషించెడు, కారణంబుల=హేతువులుగల, తొంటి కథలు=పూర్వకథలు, తెలుపఁ=తెలియఁజేయఁ

గా, (స్త్రీలపైపుట్టఁగూడదని యనేకపూర్వకథా దృష్టాంతములు చెప్పనగుట.), అలఁత=ఆయాసమును, పానుపుపైక=శయ్యామీఁద, పొరలాట=పొరలాడుట, తెలుపక=తెలుపఁగా, (విరహాతిశయముచేతఁ బడకపుదురక పొరలు ననుట.), తెగువ=ప్రాణత్యాగమువఱకుసాహసమును,లోలోననేనవ్వు=లోలోపలనే యపహసించెడు, నగవు=హాసము, (నడచుననడకలు, పలుకుపలుకులు అను వ్యవహారము ననుసరించి నవ్వు నగవన్న ప్రయోగము), తెలుపక=తెలియఁజేయఁగా,('మరణేసతి కిం భయ'మ్మనిన రీతిగాఁ జెంపుఁజేసి లోలోపలనే ప్రచ్ఛన్నముగా నవ్వునను ట), కలఁక=కలంగుటను, మామీఁది=మాపైఁగలిగిన, పనిలేని=కారణములేని, కసరు = గద్దించుట, తెలుపక=తెలియఁజేయఁగా,(మనస్సు తాపాతిశయముచేతఁ గలుషించి యుండుటవలనఁ జెలులను గారణములేక కసరివైచు ననుట), పొలఁతి=ఓయింతీ, రేలు = రాత్రుల యందు, నీయున్కి=యేఁ=నీవర్తనమే, పులుఁగుగాఁ=గుర్తుగాదా.

చ. ఎఱుఁగరుగా యొకద్భుతము ♦ నీచెలి దీర్ఘికఁ దీర్థ మాడ నా
యఱుతఁ దగిల్చి పోవుఁ దన♦హారము వోయిన నేను బోవుదుఁ
మఱవక వెంటఁ బోవ జల♦మగ్నత నో నది సున్నమైనఁ దాఁ
గఱకటిఁ బెట్టి సొమ్ముడుగుఁ ♦ గాని నిజార్థి యెఱుంగ దేమియున్.

టీ. ఒకసఖి తక్కినసఖులతో ననుమాట,—ఒకద్భుతము = ఒకయబ్బురము, ఎఱుఁగరుగా=తెలియరుగా, ఈచెలి = ఈసఖి అనఁగా గోదాదేవియనుట, దీర్ఘికఁ=డిగ్గియుండు, తీర్థమాడఁ=స్నానముసేయుటకు, తనహారము=తనముత్తియపుఁజేపు, నాయఱుతఁ = నాకంఠమందు, తగిల్చి=ఉనిచి, పోవుఁ = చనును, పోయినఁ=తానటుపోయిన, నేనుబోవుదుఁ=నేనునుబోనును, మఱవక=విస్మృతిలేక, వెంటఁబోవఁ=వెంబడిఁబోఁగా, జలమగ్నతఁ = నీటియందుమునుఁగుటచేత, ఆది=ఆహారము, సున్నము=చూర్ణము, ఔనా=అవును, ఐనఁ=అట్లు సున్నముకాఁగా, తాఁ = తాను, అనగా నీయము, కఱకటిఁబెట్టి = బాధించి, సొమ్ము=తనహారమును, అడుగుఁగాని=వేఁడునుగాని, ఏమియుఁ=కొంచైనను, నిజార్థి=తనప్రయాసమును, ఎఱుంగదు=తెలియనేరదు, ముగ్ధయగుట నని భావము.

తా. ఈయమ విరహతాపముచేతఁ గృశించుటవలన శరీరమందలి ముక్తాహారములు పెటెలి యుండిన వనియు, నవియే చెలికత్తియ యాయమతోఁ జీట మునిఁగి నప్పుడు విరిసి సున్నమాయె ననియు,నంతతాప మీయమ యనుభవించు చున్నదని యను భావము.

చ. అనిన మరాళి పల్కు వినఁ♦వా హరిణీ యొకనాఁడు కస్తురిం
గొని యిడు బొట్టునా కనుచుఁ ♦ గూర్మి నొసఁగినఁ బెట్టు చుండఁ జు

ట్టినుచు మొగంబు వేసినటు లా తనయూర్పుల నింకి యింకి పో
యిన పలు బేంట్లు గోరఁ గొని యెత్తనె పట్టెను మాటిమాటికిఁ.

టీ. అనినఁ = ఇట్లనఁగా, మరాళి = మరాళియనియెడిచెలి, పల్కుఁ = పలుకును, హరిణీ, వినవా = వినుమనుట, ఒక నాఁడు = ఒకదినమందు, కస్తురిం గొని = కస్తూరినిదీసికొని, ఇడుబొట్టు నాకు చుకఁ = నాకుఁ దిలకముఁ బెట్టుమని, కూర్మిఁ = ప్రేమచేత, ఒసంగినఁ = కస్తూరినీయఁగా, పెట్టుచుండఁ = తానుబొట్టుపెట్టు చుండఁగా, చుట్టును = చుట్టుమని, మొగంబు వేసినటు లా = మొగమడఁచినట్లగు నట్టి, తనయూర్పులఁ = తనయుచ్ఛ్వాసవాయువులచేత, ఇంకియింకిపోయిన = మిక్కిలి తడియాఱిన, పలు బేంట్లు = కస్తూరియొక్క పెక్కుబీటికలు, మాటిమాటికిఁ = సారెసారెకు, గోరఁగొని = గోటిచేగ్రహించి, ఎత్తనె = ఎత్తివేయుటకే, పట్టెను = ప్రొద్దుసరిపోయెను.

తా. మరాళి హరిణితోఁ జెప్పెడు పల్కు:—వినవే చెలీ! యీ యమ నొక నాడు నాకుఁ గస్తూరి తిలకముఁ బెట్టుమనఁగా నా మొగ మడఁచినట్లు దన వేఁడి నిట్టూర్పు లెగయఁగా వాని వేఁడిమిచేత నానుటి తిలకము పెట్టునప్పు డేయెండి పోవు చుండఁగా నానీటికలు దన గోటితోఁ మాటిమాటి కెత్తనే కాలము సరిపోయెను గాని బొట్టుపెట్టుటకుఁ గాలము చాలక పోయె నని యాయమ తాపాతిశయము.

మ. అనిన న్నగ్వినిఁ వలెఁ దన్నుఁ జెలులా రా నే లతాడోలఁ జి
క్కన నూపం దెగి వాల దీని చనుదోఁకం బేక్రియం దాల్తునో
యని పట్టం దిన మధ్య మార్క రుచి ఖద్యన్మంజరుల్వోని వా
డిన పాలిండ్లను బెండు బొమ్మగతి నుండెన్ సందిటం జుల్కనై. 61

టీ. అనినఁ = అనఁగా, స్రగ్విణి = స్రగ్వినీయనుచెలి, పల్కఁ = పల్కుమాణరీతిచేతఁబలికెను, చెలులారా = సఖులారా, తన్నున్ = ఈయమను, నేఁ = నేను, లతాడోలఁ = తీఁగయుయ్యెలయందు, చిక్కనఁ = దృఢముగా, ఊపఁగాఁ = ఊఁగింపఁగా, తెగి = అలత ఈయమశరీరతాపముచేతఁ దెగి, వ్రాలఁ = ఈమె దిగువఁబడఁగా, దీని = ఈయమయొక్క, చనుదోఁకంబు = స్తనభారము, ఏక్రియన్ = ఏరీతిగా, తాల్తునో, ధరింతునో, అని = అనుకొని సంశయించుచు, పట్టన్ = ఈయమ నుబట్టుకొనఁగా, ది...ను = దినమధ్యమ = పట్టపగటి, ఆర్క = సూర్యునియొక్క, రుచి = ఎండచేత, ఖద్యత్ = వాడుచున్న, మంజరుల్వోని = పూలగుత్తులవలెనున్న, వాడిన = మ్లానములగు, పాలిండ్లను = పయోధరములచేత, బెండుబొమ్మగతిఁ = బెండుతోఁ జేసినబొమ్మవలె, సందిటఁ = నాకొఁగిటియందు, చుల్కనై = లఘువై, ఉండెన్ = నిలిచెను.

తా. ఆ వియోగతాపముచేఁ గృశించి శరీరము తేలిక యయ్యెనని భావము.

వ. అని తన యవస్థఁ దోఁప నాఁడిన ననాదరయుం భోలె వారల కిట్లనియె. 64

టీ. తనయవస్థన్ = తనవిరహదశను, తోఁపనాఁడినన్ = బయల్పడఁబలుకఁ గా, అనాదరయుంబోలెన్ = ఆదరములేనిదానివలె, వారలకిట్లనియె.

క. ఆర్పఁగఁ దీర్పఁగ మిక్కి-లి
నేర్పు గల వయస్య లట్లు ∘ నెలఁతలు మీ మీ
నేర్పునఁ బలికెద రక్క-ఱి
యేర్పడ మీ కీ విచార∘మేటికిఁ జెపుఁ డీ. 65

టీ. ఆర్పఁగన్ = పోఁబుచ్చుటకును, తీర్పఁగన్ = విడ్డుటకును, మిక్కి-లి = అధికముగా, నేర్పుగలవయస్యలట్లు = పోఁడిమి గల చెలులవలెనే, నెలఁతలు = స్త్రీలారా, మీమీ నేర్పునన్ = మీమీసామర్థ్యముచేత, పలికెదరు = చెప్పెదరు, అక్క-ఱి = అవశ్యకము, ఏర్పడన్ = కుమురుటట్లు, మీకీవిచారమేటికి = మీకీచింతయేల, చెపుఁడీ = చెప్పుఁడు.

తా. ఆర్పఁదీర్ప నేర్పుగల చెలులవలెనక్క-ఱి గలిగినట్లు మీమీచాతుర్యముల కొలఁదిఁ బలికెదరుగాక మీకీయాలోచన మేల? చెప్పఁ డని భావము.

వ. అని మేలంబు నేసికొని తేలిపోఁ బలికి పుటపాక ప్రకారం బగు వియోగ దవధుభరం బవ్వధూరత్నం బడంచికొని యుండియు నుండలేక నిశాసమయంబుల నొక్కొ-క్కమాటు తనలోన. 66

టీ. అని = ఇట్లని, మేలంబునేసికొని = పరిహాసముచేసికొని, తేలిపోఁబలికి = అలక్ష్యముగామాటలాడి, పుటపాకప్రకారంబగు = పుటముచేసినలోపలఁగుములుచున్నట్లగు, వియోగదవధుభరంబు = విరహతాపాతిశయమును, అవ్వధూరత్నంబు = అబోటిమేటికి, అడంచికొనియుండియున్ = మఱుఁగుపఱుచుకొనియుండియు, ఉండలేక = నిలువఁజాలక, నిశాసమయంబులన్ = రాత్రులయంను, ఒక్కొ-క్కమాటు = ఒక్కొ-క తూరి, తనలోన = తనంతటనే, ఈ వక్ష్యమాణప్రకార మనుకొనుచుండు నని మీఁది కన్వయము.

సీ. అభినవ కువలయ∘శ్యామ కోమలమైన,
డామూఁపు మకరకుం∘డలముఁ దాల్చి
నిస్తు లాస్యశ్రీ వ∘య స్తంభ నిక్షి ప్త,
నింబచ్ఛదభృవ∘ల్పంబు నిక్క-

బరువంపు మంకెనఁవిరి వంపు నరవంపు
వాతెఱ చెంద్రంపుఁవాన గురియ
నందంపు మెఱుఁగువాఁలారు కన్గవ చూడ్కి
శ్రవణ కుండల కాంతి ఁ సవతుగాఁగ
తే. సప్తభువనాంగనానురంఁజనకు నప్త
విధ పరీవాహముగ గానఁసుధ వెలార్చు
మాడ్కి వేణువుపై వ్రేళ్లు ఁ మార్చిమార్చి
మరులు కొలిపితె గోవింద ఁమందసతుల. 67

టీ. అ...ము-అభినవ=అప్పుడువికసించిన,కువలయ=నల్లకలువవలెనే,శ్యామ=చామనచాయకలిగినదై, కోమలము=మృదువు, విన, డామూఁపు=ఎడమభుజశిఖరము, మకరకుండలముక్ = వామకర్ణ మకరకుండలమును, తాల్పన్ = వహింపఁగా, (వేణు గానము సేయు నప్పుడు మెడ యొఱగ నిడఁగా వెడమ భుజము మీఁదికిఁ గుండలమువచ్చె ననుట.), నిస్తుల = సరిలేని, ఆస్యశ్రీ = ముఖకాంతియొక్క, వయఃవయస్సును, స్తంభ=నిల్పుటకొఱకు, నిక్షిప్త = దృష్టిదోషములేకుండ ననుపఁబడిన, నింబచ్ఛద=వేఁపాకువంటి, భృగువు = కనుబొమ, (ఈశబ్దము మధ్యస్థాంతము నగును, 'భృగికుటిరాభ్రికుటిభ్రూయుగ్మ' అని అమరము.) అల్పంబు = ఇంచుకంత, నిక్కఁ=నిక్కుచుండఁగా, (సంస్కారవిశేషముచేత వేఁపాకు వయస్తంభకరమని ప్రసిద్ధము. కనుబొమయెగురవేయుచు గానముసేయు నెడల ముఖకాంతి వయస్సుతీక్ష్ణింపకుండ దృష్టిదోషమురానియట్లుంచిన వేఁపాకువలె నాకనుబొమయుండెననుట), ప...రి - పరువంపు=లెస్సవికసించిన, మంకెనవిరి=బంధూకపుష్పమును, వంపు=నమ్రముగాఁజేయుచున్న, అ...అ - ఆరవంపు=సగమువంచిన, వాతెఱ=అధరోష్ఠము, చెం...నక్-చెంద్రంపు=సిందూరసంబంధియగు, వానక్=వర్షమును, కురియక్=వర్షింపఁగా, (పెదవి సగము మడిచి పిల్లఁగ్రోవి నూఁదుచున్నాఁడనుట.), అం...డ్కి - అందంపు=అందమగు, మెఱుఁగు=నిద్దమగు, వాలారు=నిడుదయగు, కన్గవ=నేత్రద్వయమునొక్క, చూడ్కి=దృష్టి, శ్ర...తి - శ్రవణకుండల=కర్ణకుండలమునొక్క, కాంతి= కాంతికి, సవతుగాఁగక్=సమానముగనుండఁగా, (ఆ గానమప్పుడట్టి చూడ్కి కర్ణాంతాయతములగు నేత్రముల కొనలను వ్యాపించియుండె ననుట), స...కక్ - సప్తభువన=భూర్భువస్సువరాది సప్తలోకములయందున్న, అంగనా=స్త్రీలయొక్క, అనురంజనకుక్=అనురక్తిగలిగించుటకు, సప్తవిధపరీవాహముగక్=ఏడువిధాంగులగు ప్రవాహము లగునట్లు, 'జలోచ్ఛ్వాసాపరీవాహా' అని యమరము. గానసుధక్=గానామృతమును, వెలార్చుమాడ్కిక్=పైకుబుక్కఁజేసెడురీతిగా,

వేణుపుపైక=పిల్లఁగ్రోవిమీఁద, ప్రేళ్లు=ఆంసుళములను, మార్చిమార్చి=పరివృత్తిఁ జేసి, గోవిందా=ఓయి శ్రీకృష్ణుఁడా, మందసతులక=గోపికాస్త్రీలను, మరులుకొలిపి తె=మోహపడఁజేసితివే, శ్రీకృష్ణుని వేణుగానవినోదము ననుసంధించుమన్నదని భావము.

ఉ. అక్కట రాధ నీకుఁ దగఁవా మగవారల నత్తమామలం
దక్కి ముకుంద వేణుకల ♦ నాదపు టీలకు లేటిమొత్తమై
త్రెక్కొనుకాఁకచే నడికి ♦ రే లరుదెంచిన గోపికావళిన్
బొక్కఁగ జేసి తద్రుచిరభోగము గుత్తగ నీవ కైకొనన. 68

టీ. రాధ=ఓ రాధికా, మగవారలక=భర్తలను, అత్తమామలక=శ్వశ్రూశ్వశురులను, తక్కి=కికురించి, ము...కుఁ - ముకుంద=శ్రీకృష్ణునియొక్క, వేణు=పిల్లనగ్రోవియొక్క, కల=అవ్యక్తమధురమగు, నాదపుటీలకుఁ = గానమనునీలకు, (ఈల యనఁగా జారస్త్రీలాండొరులకుఁ దెలుపుకొను సంకేతనాదము), లేటిమొత్తమై=మృగీసమూహమువలెనై, త్రె...చేఁ - త్రెక్కొనుట=భరింపఁగూడదని, కాఁకచేఁ=తాపముచేత, నడికి రేలు = ఆర్ధరాత్రులయందు, ఆ...ళిన్ - అరుదెంచిన=వచ్చినట్టి, గోపికావళిన్ = గోపికాసమూహమును, పొక్కఁగఁజేసి=పరితపింపచున్లొనర్చి, తద్రుచిరభోగము-తత్ = ఆ కృష్ణునియొక్క, రుచిర=ఇంపైన, భోగముఁ=అనుభవమును, గుత్తగ=గుత్తఁజేసినట్లు, నీవ=నీవే, కైకొనఁ=గ్రహించుట, నీకున్=నీకు, తగవా=మర్యాదయే, ఆకట=అయ్యో, (ప్రథమపాదమందుఁ బ్రాగ్నికలిత దీర్ఘయతి).

తా. తాను దాప మనుభవించుచు రాధ నుద్దేశించి శ్రీకృష్ణ సంభోగము సమస్త గోపికలకు లేకుండఁ జేసి గుత్తఁ జేసి నట్లు నీ వొక్కతెవే యనుభవింప నెచ్చానాయని దూఱు చున్న దనట.

ఉ. అక్కమలాక్షుఁ డొక్కతె నిఁజాంసమునం దిడి కుంజపుంజపుం
జక్కిఁకిఁ గొంచుఁ బోవఁ బెఱ ♦ చాన లినాత్మజవెంట వ్రేఁగున
న్నిక్కిలి డిగ్గు పాదసరణిం జని రోయుదు రట్టి రోసి తా
రక్కడఁ గాంచు టేమి వల ♦ దా యభిమాన మొకింత యింతికిన్?

టీ. అక్కమలాక్షుఁడు=ఆ కృష్ణుఁడు, ఒక్కతెక=ఒక స్త్రీని, నిజాంసమునందుక=తనమూఁపునందు, ఇడి=ఉనిచికొని, కుంజపుంజక్కిఁకిఁ=పొదరింట్లగుంపు తావునకు, కొంచుఁబోవఁ=తీసికొనిపోవఁగా, పెఱచానలు=ఇతరస్త్రీలు, ఇనాత్మజవెంటక=సూర్యతనయయగు యమునానదివెంబడి, వ్రేఁగునక = భారముచేత, మిక్కిలి=అధికముగా, డిగ్గు=దిగఁబడియున్న, పాదసరణిక = కాలిబాటను, చని=

పోయి, రోయుదురు=వెడకుదురు, ఆట్టి = అప్రకారమే, రోసి = వెడకి, తారు= తాము, అక్కడక=ఆపొదరిండ్లప్రదేశమందు, కాంచుచేమి=చూచుటయేమున్నది, ఇంతికిన్ = స్త్రీకి, అభిమానము = ఈలువు, ఒకింత = కొంచెమైనను, వలదా= ఉండవలదా.

తా. శ్రీకృష్ణుడు గోపికల వంచించి యొక్కచానిచే దనభుజము మీదఁ గూర్చుండఁ బెట్టుకొని పొదరిండ్ల చాటునకుఁ బోఁగా, నాగోపికలందఱును కృష్ణునిం గానక స్త్రీని మోచికొనిపోవుచున్న భారము చేత నాయన పాదములు యమునా నది సికతాతలంబుల మిగుల దిగఁబడియుండిన నాజాడను బోయి వెదకెదరుగాక; యట్లు వెదకి శ్రీకృష్ణునిఁ జూచుటవలన నాగోపికతోఁగూడి యున్నప్పుడు దమకేమిపనియని యును, (స్త్రీకిఁ గొంచెమైన నభిమానముండవలదా యని చూచె ననియును భావము.

చ. ఇలుగలనైన వెల్వడని ♦ యీలువుటాండ్రకుఁ దాఁపికత్తెవై
యులు కెడలించి శౌరి తను ♦ యోగపు వాచవిఁ జూపి మీఁదఁ బె
ల్లలము వియోగవహ్ని భవ♦దంతర సైకతపజ్జిఁ బొంత వం
తలఁ బొరలించి తెందు శమ♦నస్వస యుగ్రమయూఖనందనీ? 70

టీ. ఉగ్రమయూఖనందనీ = తీక్ష్ణకిరణములుగల సూర్యునియొక్కకూఁతుర వైన యో యమునానదీ, ఇలు=గృహమును, కలసైనక=స్వప్నమందేని, వె...వక్ - వెల్వడని=వెడలిరాని, ఈలువుటాండ్రకుక=మానవతులగుగోపికలకు, తాఁపికత్తెవై= కుంచెనకత్తెవై, ఉలు కెడలించి=(వారల) భయముదీర్చి, శౌ...విక్ - శౌరి=శ్రీకృష్ణునియొక్క, తను=శరీరముయొక్క, యోగపు = సంయోగమనియెడి, వాచవిక్ చూపి=వాగ్రుచిఁజూపి, (విటునియొద్దనుండి మధురవస్తువులుకొనివచ్చి స్త్రీలకిచ్చి రుచిఁబుట్టించి యనుకూలపఱుచుట దూతికకు యుక్తమేగనుక వాచవియని ప్రయోగించి నాఁడు.), మీఁదక=అనంతరమందు, పెల్లు=అధికముగా, ఆ...హ్నిక - ఆలము= వ్యాపించుచున్న, వియోగవహ్నిక = విరహాగ్నిచేత, భ...తక - భవత్ = నీయొక్క, అంతర = మధ్యప్రదేశమందలి, సైకత=ఇసుకదిన్నెలయొక్క, పజ్జిక= సమూహమునొక్క, పొంతక=సమీపమందు, వంతలక=తాపములచేత, పొరలించితి = వారినిఁబొరలునట్లుచేసితివి, శమనస్వసవౌదు = యమునితోఁబుట్టువగుదువు, 'యమునా శమనస్వసా' యనియమరము.

తా. ఓ యమునానదీ! నీవు జగములఁ దపింపఁజేసెడు సూర్యునికిఁ గూతురవై యంతకుం డగు యమునికిఁ దోఁబుట్టువైతివి గావున, నీకతిన గుణమునకుఁ దగినట్లు స్వప్నమందైన నిల్లు వెడలని మానవతులగు గొల్ల సతుల కెడకత్తెవై యిల్లు వెడలించి భయము వాపి మొదల నతనితోఁ గూడున ట్లొనర్చి యారుచిఁ జూపి పిమ్మట నా

కృష్ణుని నెడఁ బాపి నీ యిసుకదిన్నియలమీఁద వారలు విరహాగ్నిచేఁ బొరలాడు నట్లు చేసితివి గదే? యెంత కఠినాత్మురాల వని దూఱి నని భావము.

వ. అని యొంటి పాటునం దనలోనం బలుకు పలుకు లాలించి పొంచి యున్న వయస్య లాస్యంబు లపహాస్యచంద్రికాతుందిలంబులుగాఁ దోఁచి భామ యే మేమి నీ మనం బెఱిఁగియే కదా మును మున్న యతనిమాటలు మానలేవంటిమని మూదలించినం గించి దవన తాననయై నెమ్మొగంబు వెలవెలపాటు లేనగవున నడంచి మఱి మొఱంగ ననువుపడక యందంబుగూడుకొని వారికిట్లనియె. 71

టీ. అని=ఈరీతిగా, ఒంటిపాటునన్=ఏకాంతమందు, తనలోనంబలుకుపలుకులు=తనలోఁదానననియెడుమాటలు, ఆలించి=విని, పొం...లు - పొంచియున్న=డాఁగియున్న, వయస్యలు=సఖులు, ఆస్యంబులు=మొగములు, ఆ...గాన్ - అపహాస్య=మేలంపు నవ్వులనియెడు, చంద్రికా=వెన్నెలచేత, తుందిలంబులుగాన్=పిక్కటిల్లునట్లుగా, తోఁచి=కనఁబడి, భామ=ఓయింతీ, ఏమేమి, ఎఱిఁగియేకదా=తెలిసియేకదా, మునుమున్న=ప్రప్రథమమందే, ఆతనిమాటలు=అస్వామివార్తలు, మానలేవంటిమని=విడువఁజాలవంటిమనుచు, మూదలించినన్=ప్రస్తావింపఁగా, (తాఁక నాడఁగా ననుట.), కించిదవనతాననయై=కొంచెముదలవంచుకొన్నదై, నెమ్మొగంబు=ముఖమునొక్క, వెలవెలపాటు=సిగ్గుచే దెల్లఁబోవుటను, లేనగవునన్=లేత నగవుచేత, ఆడంచి=మట్టుపఱిచి, మఱి=ఇంకను, మొఱంగన్=దాఁపఁగా, అనువుపడక=వలనుగాక, ఆందంబుగూడుకొని=వారినిగలపికొని, వారికిట్లనియె=ఆచెలుల కిట్లనియెను.

తే. నాఁడు మన మున్న నెట్లో పూఁబోఁడులార
యనిన వారలు మగుడ నాయమకు ననిరి
యింతి నాఁ డుండ కెందుఁ బోయితివి నీవ
టన్న నచ్చెరువడి వారి కతివ పలికె. 72

టీ. పూఁబోఁడులార=ఓ చెలులారా, నాఁడు=ఆగోపికాకృష్ణులక్రీడాకాలమందు, మనమున్నన్=నేనుమీరునుండినను, ఎట్లో=ఏవిధమగునో, అనినన్=అనఁగా, వారలు=ఆచెలులు, మగుడన్=మరల, ఆయమకున్=ఆమెకు, అనిరి=చెప్పిరి, ఇంతీ=ఓచెలీ, నాఁడునీవుండిక=ఆకాలమందునీవుండక, ఎందుఁబోయితివి=ఎక్కడఁబోయితివి, అట్లన్నన్=ఆప్రకారమనఁగా, అచ్చెరువడి=ఆశ్చర్యపడి, అతివ=ఆయింతి, వారికిఁ బలికెన్=ఆచెలుల కనియెను.

తే. సకియలార త్రైకాలిక జ్ఞానవంతు
లైన ఋషులల్ల పలికెద రంత యెఱుక
యెదఁ గలిగెనేని యెఱిఁగింపుఁ డేను మొదల
నెవ్వఁ తె నటన్న మఱి వారి లిట్టు లనిరి. 73

టీ. సకియలారా=సఖులారా, త్రై...లు - త్రైకాలిక = భూతభవిష్య ద్వర్త మాన కాలత్రయసంబంధియగు, జ్ఞానవంతులు=జ్ఞానముగలవారు, వినఁ,ఋషులట్లు=మునీ శ్వరులవలె, పలికెదరు=వచించెదరు, అంతయెఱుక=తాదృశజ్ఞానము, ఎదఁ=హృ దయమందు, కలిగెనేని=ఉండెనేని, ఏను=నేను, మొదలఁ=ప్రథమమందు, (పూర్వ జన్మమందనఁట), ఎవ్వఁతెను, ఎఱిఁగింపుఁడటన్న=తెలుపుఁడనఁగా, మఱి=పిమ్మట, వారు=ఆచెలులు, ఇట్టులనిరి.

మ. దివిజద్రు ప్రసవంబుఁ గాంచిన సపత్నిం జూచి చూపోప కిం
తవుజిల్లుంబని యంతసేసి మది నీర్ష్యాక్రోధము ల్నందడిం
ప విరిం బోక ద్రుమంబుఁ గైకొని పతి నన్మందన్న మాన్నెల్లఁ దే
నవధిం బెట్టిన సత్య వీ వహహా కావా? భామినీ నావుడున్. 74

టీ. ది...త్నిన్ - దివిజద్రు=కల్పవృక్షముయొక్క, ప్రసవంబున్=పుష్పము ను, ని.'స్యాదుత్పాదేఫలేపుష్పేప్రసవోగర్భమోచనే' యని. కాంచిన=పొందిన,సప త్నిన్=సవతాలగురుక్మిణిని, చూచి=కాంచి, చూపోపక=ఓర్వలేక, ఇంతవుజిల్లుం బని=ఇంతైనచిన్న పనిని, అంతసేసి=అంతఁగాఁజేసి, మదిన్=మనస్సునందు, ఈర్ష్యా క్రోధముల్ - ఈర్ష్యా=ఈసును, క్రోధముల్=కోపమును, సందడింపన్=పెనఁగొన ఁగా, విరిన్=పుష్పమునుచేత, పోక=చనక, ద్రుమంబునన్=వృక్షమును, కైకొని=గ్ర హించి, పతిన్=భర్తయగుశ్రీకృష్ణుని, మందన్నన్=ఔషధమనఁగా, మ్రాన్నెల్లన్= వృక్షమెల్లను, తేన్=తెచ్చునట్లు, అవధింబెట్టిన = శ్రమపెట్టినట్టియు మేరఁబెట్టినట్టి, సత్యవు=సత్యభామవు, ఈవు=నీవు, కావా, అహహా = ఆశ్చర్యము, 'అహహేత్య వ్యయే' యనియమరము. భామినీ=ఓయింతీయనిసంబోధనము, ('కోపనాస్యైభా మినీ' యనియున్నది గనుక, గోపముగలదానా యనుట), నావుడున్=అనఁగా.

తా. ఓభామినీ! నీసవతియగు రుక్మిణీదేవి శ్రీకృష్ణునిచేతఁ బారిజాత పుష్పము గ్రహింపఁగా నీవు చూచి యోర్వఁజాలక యీసును జలంబును మెఱయ స్వల్పమగ నశ్రూదకంబు నెంతోఁ గొప్పఁ జేసి యలిగి యా పుష్పమునుమాత్రమేగాక స్వర్గము నుండి పారిజాత వృక్షమునే తెప్పించి, మందనిన మ్రాన్నెల్లఁ దెప్పించునట్లు తలంచి యాప్రకారము శ్రీకృష్ణుని శ్రమ పఱిచిన సత్యభామవు కావా యనిరని భావము.

వ. గ్రక్కునం బ్రత్యుత్పన్నవిజ్ఞానయై గృహదీపికారోపణంబునం గృహగత పదార్థంబు లొక్కమాఱు దృగ్గోచరంబు లగునట్లు జన్మాంతరంబున నయ్యనంతునితోడి క్రీడాప్రపంచంబు సద్యస్సమనుభూతంబైన తెఱంగునం దోఁచిన. 75

టీ. గ్రక్కునక్ = త్వరగా, ప్రత్యుత్పన్నవిజ్ఞానయై - ప్రత్యుత్పన్న = ఊదయించిన, విజ్ఞానయై = విశేషజ్ఞానముకలదై, గృహదీపికారోహణంబునక్ = నిలయమందు దీపముంచుటచేత, గృహగతపదార్థంబులు = ఇంటిలోనున్న వస్తువులు, ఒక్కమాఱు = ఒకసారియె, దృగ్గోచరంబులగునట్లు = దృష్టివిషయములయినభంగిని, జన్మాంతరంబునక్ = పూర్వజన్మమందు, అయ్యనంతునితోడి = ఆశ్రీకృష్ణస్వామితోడి, క్రీడాప్రపంచంబు = విహారవైపుల్యము, సద్యస్సమనుభూతంబయిన తెఱంగునక్ = అప్పుడు తెస్సగా ననుభవించినమాడ్కిని, తోఁచినక్ = అగపడఁగా.

ఉ. వాలిక కన్నులం బొడము ♦ వారి సకజ్జల మాశ్రితశ్రవో
గోళక మై తదంతికపు ♦ గుంతలవల్లికిఁ దల్లిఁదోడుగా
మైలవలి న్నగ ల్నిగుడు ♦ మైఁ బులక ల్పొడమక శ్లథాంగియై
సోలినఁ జూచి డెందములు ♦ సుట్టున హోయనిబోఁటు లర్మిలిక్. 76

టీ. వాలిక = నిడుదలగు, కన్నులక్ = నేత్రములయందు, పొడము = ఉదయించెడు, వారి = బాష్పము, సకజ్జలము = కాటుకనీటితోఁ గూడినదియై, ఆశ్రిత = ఆశ్రయింపఁబడిన, శ్రవఃగోళకము = చెవులనియెడు, గోళకములుగలదై, తదంతికపు = ఆకర్ణసమీపమునందున్న, కుంతలవల్లికిన్ = తలవెండ్రుకలు అనుతీఁగెకు, తోడుగాక = తల్లియుఁదోఁబుట్టువుగాఁగా, (కాటుకతో నల్లనైయున్నదిగావునఁ గురులకు సమానమైనదనుట.), మైలవలిక్ = శరీరమనియెడియేలకితీఁగెయందు, (లవలి = వెన్నెలతీఁగయనికొందము), నగల్ = పుష్పములు, నిగుడుమై = పుట్టెడిరీతిచేత, పులకల్ = రోమాంచములు, పొడమక = పుట్టఁగా, శ్లథాంగియై = బెందువడినదేహముగలదియై, సోలినక్ = మూర్ఛిల్లఁగా, చూచి = వీక్షించి, బోఁటులు = చెలికత్తియలు, డెందములు = అంతరంగములు, చుట్టునక్ = చుఱుక్కనఁగా, హోయని = ఆహ్యోయనియంగలార్చి, ఆర్మిలిక్ = కూర్మిచేత, ఆయమయందలి ప్రేమచేత నని ముందటి పద్యముతోనన్వయము.

తా. ఆయమ కన్నీరు నింపుచుండ నది చెవులునిండి తలవెండ్రుకలు దడుపఁగా నామేను గగుర్పొడుపఁగా సోలివఁగాంచి డెందంబులంగంది తోడి పూఁబోఁడులు ప్రేమంబున నిట్లని రని భావము.

ఉ. ఎంతకుఁ దెచ్చెనే సరసిఁ జేటిణ చెయ్దము లిందుమోఁద జ
న్మాంతర వర్తనంబు హృదయంబున కిత్తతి నెచ్చరించి గో

రంతలు గొండలంత లగునట్లుగఁ జేసితి మించుఁ జేటికా
వాంత సతాశ్వవృంత మృదువాత హిమాంబుకణాళిఁ దేర్చినన్.

టీ. స...ల్-సరసిజేక్షణ=పద్మాక్షీయగునీయమయొక్క, చెడ్డముల్=వ్యాపారములు, ఎంతకుఁదెచ్చేనే=ఎంతవఱకుఁదెచ్చెను, ఇంయమీఁదక్=ఈకష్టముమీఁద, జన్మాంతరవర్తనంబు = పూర్వజన్మ వ్యాపారము, హృదయంబునకుక్=ఎదకు, ఇత్తఱిన్=ఈసమయమందు, ఎచ్చరించి = ఎఱుకపఱిచి, గోరంతలు==గోరంతస్వల్పములగుకార్యములు, కొండలంతలగునట్లుగన్ = పర్వతోపమానము లగునట్లుగా, చేసితిమంచున్ = కావించితిమని, చేటికా = పరిచారికలచేత, వాంత = వీవఁబడిన, సతాశ్వవృంత = వీవనలతోఁగూడిన, మృదువాత = మందమారుతముగల, హిమాంబు=పన్నీటియొక్క, కణాళిన్=బిందుపరంపరచేత, తేర్చినన్=మార్చుఁదెల్పఁగా, (విసనకఱ్ఱలమీఁదఁ బన్నీరు చిలుకరించి చెలికత్తియలు పరిచారికలచేత వీఁఁ జేసి నేదఁ దేర్చిరనుట).

క. తెలిసి కను దెఱచి వెండియ
జలజేక్షణ తన్ముకుంద చరణస్మృతిని
శ్చలతఁ గనుమొగిచి మఱి య
శ్రులు తెప్పలఁ దోఁపఁ దెఱచి చూచి సఖులతోఁ. 78

టీ. తెలిసి=తెలివొంది, కనుదెఱచి = నేత్రమువిచ్చి, వెండియుఁ = మరలను, జలజేక్షణ = అనాయిక, తన్ముకుంద చరణస్మృతినిశ్చలతఁ - తన్ముకుంద = అశ్రీకృష్ణునియొక్క, చరణస్మృతి=పాదస్మరణమును, నిశ్చలతఁ = స్థైర్యముచేత, కనుమొగిచి = నేత్రములుమూసి, మఱి=పిమ్మట, అశ్రులు = బాష్పజలములు, తెప్పలఁ = పక్ష్మములయందు, తోఁపఁ=కొనరాఁగా, తెఱచి = కనుదెఱచి, చూచి= వీక్షించి, సఖులతోఁ = చెలులతోడ. అని మందతికన్యయను.

క. మీ రెవ్వ రనుటయును శ్యం
గారిణి మే మురగకన్యకల మింతకు ము
న్ధారుణి కే తెంచితి మన
నారామలఁ గౌఁగిలించి యార్తి న్బలికెఁ. 79

టీ. మీరెవ్వరనుటయును = మీరెవ్వరనఁగా, శ్యంగారిణి = ఓసుందరీ, మేమురగకన్యలము = మేమునాగకన్యలము, ఇంతకుముఁ = ఈజన్మమునకుముందు, ధారుణికేతెంచితిమనఁ = భూలోకమునకువచ్చితిమనఁగానే, ఆరామలఁ = ఆస్త్రీలను, కౌఁగిలించి = ఆలింగనముఁజేసికొని, ఆర్తిఁ=మనస్తాపముచేత, పలికెఁ = వచించెను.

ఉ. అట్టి మురారికప్పుడనుఁ ♦ గై మతి యీకలివేళఁ గ్రమ్మఱిం
బుట్టి వియోగవేదనలఁ ♦ బొక్కెడు సీ తను వేల తండ్రి దా
నిట్టగు నన్ను నింకొకని ♦ కియ్యక తోల్తన యోగశక్తిఁ బోఁ
బెట్టెద దీని వెండియు నుఁ♦పేంద్రపదాంబురుహంబు పట్టెదన్. 80

టీ. అట్టిమురారికిన్ = అట్టిశ్రీకృష్ణునకు, అప్పుడు = ఆకాలమందు, అనుఁ గై=ప్రియురాలనై, (ఇచ్చట అనుఁగునై యని యుండవలసినను ఆది వైకల్పికవిధిగా న అనుఁగై అనియునుండవచ్చును.), ఇట్లు ఆదిపర్వంబున - గీ. 'కారవుల కెల్ల గురు వైన కారణంబు' అనిప్రయోగింపఁబడియున్నది. మతి=పిమ్మటను, ఈకలివేళన్= ఈకలియుగకాలమందు, క్రమ్మఱిన్ = మరల, పుట్టి=జనించి, వియోగవేదనలన్= విరహవేదనలచేత, పొక్కెడు=పరితపించెడు, ఈతనువేల=ఈశరీరమేటికి, తండ్రి= మాజనకుఁడు, తాను=అయిన, ఇట్టగు=ఈరీతిగలిగియున్న, నన్నున్=నను, ఇంకొక నికిన్=మఱియొకనికి, ఈయక=తోల్తన=ఇయ్యకముందఱనే, దీనిన్=ఈశరీరమును, యోగశక్తిన్=యోగబలముచేత, పోఁబెట్టెదన్=విసర్జించెదను, వెండియున్=మఱి, ఉపేంద్ర = అత్రివిక్రమునియొక్క, పదాంబురుహంబు = చరణసరోజమును, పట్టెదన్=ఆవలంబించెదను.

తా. అట్టి శ్రీకృష్ణునకుఁ దొల్లి ప్రియురాలనై యుండియు నీకలివేళ మరల జనించి వియోగతాపముచేఁ గ్రాఁగెడు నీదేహమును మాతండ్రి నన్నొకని కియ్యక మున్నే యోగశక్తిచేత విడిచి మఱిడి యాయుపేంద్రు పాదపద్మంబ యవలంబించెద నని భావము.

క. అది యొండె భక్తి యెవ్వతె
యెద విశ్లేషైకభీరుఁవృత్తిన్ బ్రియలా
భదశన్నెయిఁ దొఱఁగించును
హృదనున నదిగాకయున్న ♦ నవి వైశికముల్. 81

టీ. ఎవ్వతె=ఏస్త్రీయైన, ఎదన్ = హృదయమందు, వి...త్తిన్-విశ్లేష= వియోగమువలన, ఏక =ముఖ్యమగు, భీరువృత్తిన్ =భయంపడినవర్తనముచేత, ప్రియలాభదశన్ = ప్రియునియొక్కలాభదశయందే, హృదనునన్ = మంచిసమయమందు, మెయిన్=శరీరమును, తొఱఁగించును = జార్చునో, అది=ఆశరీరత్యాగవ్యాపారము, ఒండె=ఒకటే, భక్తి=పతిభక్తి, అదిగాకయున్నన్=అట్లుగాకుండినను, అవి=మిగు లునట్టిభక్తులు, వైశికముల్=''విత్తమాత్రోపాధిక సకలపురుషపరిభోగా పామాన్య' యనునట్లు, వేశ్యాభక్తియేకాక నిక్కము గాదనుట.

తా. ఏయింతి తనప్రాణనాథుఁడు దానుపనుండినప్పుడే యితనితో వియోగము గలుగు నేమో యను భయముచేత మంచిసమయము గనుఁగొని శరీరత్యాగము సేయుటో యూహపెదే పతిభక్తిగాక యితరములైనవి వేశ్యాభక్తివంటి వని భావము.

తే. అనిన వారలు పల్కి రాయదువతంస
మెందుఁ జన్నాఁడు వినుఁ రంగమంద నిల్చె
వేగపా టేల? యతఁడ నీవిభుఁ డగుటకు
నర్చనాదుల నివ్వీటిహరి భజింపు. 82

టీ. అనినఁ = ఇట్లుచెప్పఁగా, వారలుపల్కిరి=ఆచెలు లీవత్యుపాణక్రమముగా వచించిరి, ఆయదువతంసము=ఆయాదవవరత్న మగుశ్రీకృష్ణుఁడు, ఎందుఁజన్నాఁడు = ఎక్కడ నేఁగినాఁడు, వినుము = ఆలకింపుము, రంగమందఁ=శ్రీరంగక్షేత్రమందే, నిల్చెఁ = నివసించెను, వేగపాటేల = త్వరపడుటయేటికి, అతఁడ=ఆస్వామియే, నీవిభుఁ డగుటకుఁ=నీభర్తయగుటకు, ఇవ్వీటిహరిఁ=ఈశ్రీవిల్లిపుత్తూరాయన నున్న స్వామిని, అర్చనాదులఁ=పూజాదులచేత, భజింపుము=సేవింపుము.

తా. ఆ శ్రీకృష్ణుఁడిప్పు డెచ్చటికిఁబోలేదు, శ్రీరంగమందే యున్నాఁడు గావున నతఁడు నీ భర్తయగుటకు నీయూరనున్న నగపెరుంగోయి లుడయు ననుస్వామినిఁ బూజనాదులచేతఁ గొల్వు మని భావము.

చ. అలుకకుమన్న నేతి మతి యంతటనుండియు వేళవేళ నె
చ్చెలు లిడు తెల్పుల న్మగుడఁ జింతల సంతమసంబుల న్సమా
కలితత మించె సొమ్మిడని కార్శ్యమునఁ హృదయంబున న్సదా
పలపలగాక నీలముల బన్నసరంబయి నిర్మలాంగికిఁ. 83

టీ. అలుకకుమన్నఁ=వెఱవకు మనిచెప్పఁగా, తేతి=తెలివొంది, మతి=అనంతరమందు, అంతటనుండియుఁ=అప్పటినుండియు, వేళవేళఁ=ప్రతికాలమందు, నెచ్చెలులు=చెలికత్తియలు, ఇడు=ఉనిచెడి, తెల్పులఁ=జ్ఞానము లనెడు ధావళ్యములతోడను, మగుడఁ=మరల, చింతల=విచారము లనియెడు, సంతమసంబులఁ=చీఁకటులతోడను, సమాకలితత=కూడుకొనుట, (ఇదికర్తృపదము.), నిర్మలాంగికిఁ=స్వచ్ఛశరీరముగల యాయువిదకు, సొమ్మిడని=భూషణముధరింపని, కార్శ్యమునఁ=కృశింపుటచేత, హృదయంబునఁ=ఎదయందు, సదా=ఎల్లప్పుడును, పలపలగాఁ=పలచనగాఁ, నీలములబన్నసరంబయి=నీలములతోడఁ గూర్చిన ముక్తాహారమై, మించెఁ=ఒప్పెను.

తా. ఆయమకుఁ గృశత్వము చేత సొమ్ము లిడకుండినను హృదయమందుఁ జెలుల మాటల తెల్పులను, మరలఁ గలిగెడు చింతాభరంబులను చీఁకటులును, గూడి

కొని నీలములతోఁబోల్చిన ముత్తెపు సరమువలె నుండె ననియును, దీనికిఁ జింతాసంతమ సంబులు నీలములవలెను, చెలుల మాటలవలనఁ గలిగెడు తెలుపులను తెలుపులు ముత్తెములవలె నుండెననియును, లో నున్న భావము నిర్మలాంగియాట బయలఁ దోఁచె ననియును భావము.

తే. ఎలసి యేప్రొద్దుఁ గనువొందఁనీక మరుఁడు
కలహమున కంకకాఁడయి ♦ కాలు ద్రవ్వఁ
బొండుబహుళశుక్లపాపరం♦పరలు వెడల
కింటిలో నేఁదుముల్ల య్యె ♦ నిందుముఖికి. 84

టీ. ఎలసి=కనుపెట్టుకొని, ఏప్రొద్దుక=సంతతమును, కనువొందనీక=కన్ను మూయనీక, మరుఁడు=స్మరుఁడు, కలహమునకుక=పోరాటమునకు, అంకకాఁడై=విరుదుగలవాఁడై, (ఇది విటకాఁడు మొదలగుశబ్దములవంటిది), కాలుద్రవ్వక=కాలు ద్రవ్వుచుండఁగా, పా...లు-పాండుబహుళశుక్లపా=శుక్లపక్ష బహుళపక్ష రాత్రుల యొక్క, పరంపరలు=వరుసలు, వెడలక=కడవక, ఇందుముఖికి=ఆచంద్రముఖికి, ఇంటిలోక=గృహమందు, ఏఁదుముల్లయ్యెక=ఏఁదుఁబందిముల్లుండినట్లో యాయెను.

తా. మన్మథుఁ డెడతెగక యప్పుడుఁ గనువైచి నిద్రఁబట్టనీకుండఁ గచ్చుకుఁ గాలుద్రవ్వుచుండఁగా శుక్లపక్ష రాత్రులను బహుళపక్ష రాత్రులు నొక్కఁడుగానే చక్కఁగా జరగక యేఁదుముల్లింటిలో నండిన నాయింటి వారికెట్లు క్షేమములేక నిద్దుర పట్టక పోవునో, యారీతిగానే యాయమ శ్రమపడు నని భావము. కల్యమృగరోమ మింటనున్న నాయింటఁ గలహము కలుగునంట ప్రసిద్ధము. ఇచ్చట శుక్లపక్ష రాత్రులు దెల్లగాను కృష్ణపక్ష రాత్రులు నల్లఁగా నుండును గనుక వానిపరంపర యేఁదుఁబందిముల్లుఁగాఁ జెప్పఁబడెను. ఆరోప్యమాణమయిన యేఁదుఁబంది ముల్లు కలహమును గలుగఁజేయుట కుపయోగించెను గనుక పరిణామాలంకారము.

మ. తలిరుంగైదువుజోదునానతి వధూ♦ధైర్యంపుఁ బెన్గోట గం
దళితాహర్ముఖయంత్రకారుఁ డలుక ♦ న్నానాఁటికిం ద్రెళ్ళఁ గో
మలమూర్తండమరీచిదీపకళికో♦మ్మం జూడి యేయుం దళ
ద్దళపాథోరుహలోహనాళకుహరో♦ద్యచ్చంచరీకాళ్మముల్. 85

టీ. కందళితాహర్ముఖయంత్రకారుఁడు = అంకురించినప్రాతఃకాలమనియెడు పిరంగికారు, త...తిక -తలియంగైదువు=చిగురుటాకుబాకుగల, జోదు=యోధయగు మన్మథునియొక్క, ఆనతిక=ఆజ్ఞాప్తిచేత, వ...ట - వధూ=అవనితయొక్క, ధైర్యంపు=ధైర్యమయిమగు, పెన్గోట=పెద్దకోట, నానాటికిక=దినక్రమముగా, త్రెళ్ళక=కూలుటకు, కో...మ్మక-కోమల=మృదువులగు, మార్తండ=బాలసూర్యునియొక్క,

మరీచి=కిరణములనియెడు, దీపకళికా=మొగ్గవంటిదీపములయొక్క, ఉష్ణ=వేడి మిచేత, చూడి=ముట్టించి, ద...ల్ - దళిత్=వికసించుచున్న, దళ=తేకులుగల, పాథోరుహ=కమలములనియెడు, లోహనాళ=పిరంగులయొక్క, కుహర=బిలముల నుండి, ఉద్యత్=వెడలుచున్న, చంచత్=మదించిన, చంచరీక=తుమ్మెదలనియెడు, ఆశ్మముల్=గుండ్లను, ఆలుకన్=కోపముచేత, ఏయున్=ప్రయోగించును.

తా. ప్రాతఃకాలమనెడు పిరంగికారుడు మన్మథుఁడను యోధవరుని సెలవొంది యాయమ ధైర్యమనియెడు కోట నానాఁటికిఁ గ్రిందఁ గూలుటకై, బాల సూర్యకిరణములు సోఁకుటవలన వికసించుచున్న కమలము లనియెడు పిరంగులలోనుండి వెడలెడు గండుచుమ్మెద లనియెడు గుండ్లను బారు సేయుననియును; నప్పుడాకిరణజ్వాలయే జెనకి ప్రాతఃకాలమంగనను లేదాయె ననియును; ఆయమకు రాత్రులు ధైర్యము లేదాయెఁగదా ప్రాతఃకాలమంగనను లేదాయె ననియును; సాయంకాలము లంచుఁ గమలములు ముకుళించు నప్పుడు తుమ్మెద లా కమలములలోఁ జొచ్చియుండి సూర్యోదయము కాఁగానే వికసిల్లిన వానిలోనుండి వెడలు చుండె ననియును భావము.

తే. పొంత ఘటయంత్రసరముఁ ద్రిప్పుచు జపించు
మగువధృతి మూల మధ్యాహ్నమంత్రవాది
సురుచిరపితానదంభకౌసుంభధారి
తుహినధారాగృహంగి * బిందువులు సెదర. 86

టీ. మధ్యాహ్నమంత్రవాది=మధ్యాహ్నమనియెడిమాంత్రికుఁడు, మ...తి - మగువ=ఆయువయొక్క, ధృతి=ధైర్యము, మూల=చలించుటకై, సు...రి - సురుచిర=ప్రకాశించుచున్న, వితాన=మేలుకట్టనియెడు, దంభ=వ్యాజముగల, కౌసుంభ=కాషాయవస్త్రమును, ధారి=ధరించినవాఁడును, తు...గి - తుహినధారాగృహ=మంచువంటిధారలుగల గృహమనియెడు, అంగి=శరీరముగలవాఁడుసై, (ఇవిరెండును మధ్యాహ్నమంత్రవాదికి విశేషణములు), బిందువులు=ధారాబిందువులు, (బిందువులనఁగా ధైర్యములయొక్క ప్రాణము లనికొందఱు, బంధువులని మఱికొందఱు.), ఆప్పుడును ప్రాణములనియే యర్థము. 'బంధుర్బంధూకపుష్పేస్యాత్ప్రాణిబంధ్వోశ్చభర్తరి' అని విశ్వము. చెదరక=పడుచుండఁగా, ఘ...ముక - ఘటయంత్ర=కుంభయంత్ర మనియెడు, సరముక=జపమాలికను, త్రిప్పుచుక=పరివృత్తిఁజేయుచు, పొంతక=సమీపమున, జపించుక=జపముసేయును.

---

* బంధువులు.

తా. తొగరద్దిన చందువలనియెడు కాషాయములను ధరించి మంచుపలెధారలు గురిసెడు గృహమనియెడి శరీరము భస్మధూసరిత మైనట్లు తెల్లఁగా నుండఁగా, జలము వెదఁజల్లుచుఁ దియగుచున్న ఘటయంత్ర మనియెడు జపమాలిక ద్రిప్పుచు మధ్యాహ్న మనియెడు మాంత్రికుఁడు మగువ ధైర్యము చెడి పోవుటకుఁ దన నోటి తుప్పరలు రాలునట్లు జపముఁ జేయుచుండు నని భావము. దీనివలనఁ జాపోపశమ నార్థమై నీటి తుంపురులు సెగయుచున్న ఘటయంత్రములుగల యింటిలో నాయమ యుండఁగా, నక్కడను దాప మధిక మాయె నని తోఁచుచున్నది. ఘటయంత్రమనఁ గా నొక మోకు వెంటఁ గడవలు గట్టి బావిలోఁ జేయుచు రాఁగాఁ గొన్ని మునుఁగు నవియు మఱికొన్ని నీరు గ్రుమ్మరించునవియై యుండును.

ఉ. తామరసాప్తతామ్రముఖిదంప్తిత విస్ఫుట మల్లి హల్లక
స్తోమరజచ్ఛటాంగక మధుద్యుతితారవియద్ద్రిచంక్రమో
ద్దామ పితృప్రసూ ప్లవగిదైన్యరుతోత్థ రథాంగ పోత చిం
తామయ నిద్రలం బొలసి తాపమునేయఁ దొడంగె నింతికిన్. 87

టీ. తా...ఖి-తామరసాప్త=కమలాప్తుఁ డనసూర్యుఁ డనియెడు, తామ్ర=ఎఱ్ఱనైన, ముఖ=మొగముగలయట్టియు, దంప్తిత=కోఁలుగాఁ జేయఁబడిన, విస్ఫుట=వికసించిన, మల్లి=మల్లెపువ్వులు గలిగినట్టియు, హల్లక = ఎఱ్ఱగలువలయొక్క, స్తోమ=సమూహముయొక్క, రజఃపుప్పొళ్లియొక్క, ఛటా=ప్రోగనియెడు, అంగక=శరీరముగలయట్టియు, మధు=మకరందముయొక్క, ద్యుతి = కాంతివంటి కాంతి గల, తార=నక్షత్రములనెడు కనుగ్రుడ్లుగలట్టియు, (శ్లిష్టరూపకము), వియత్=ఆకసమనియెడు, ద్రు=వృక్షమందు, చంక్రమ=సంచరించుటయందు, ఉద్దామ=అడ్డపాటులేనియదియును నగు, పితృప్రసూ=సాయంసంధ్యయనెడు, ప్లవగి = ఆఁడుకోతి, 'సాయంసంధ్యాపితృప్రసూ' అని యమరము. దైన్యరుత=దీనాలాపములతోడ, ఉత్థ=లేచినట్టి, రథాంగ=చక్రవాకములనియెడు, పోత=పిల్లలుగలదియై, చింతామయ=చింతావికారములను, నిద్రలక=నిద్దురలయందు, పొలసి=కనఁబడి, ఇంతికిక=ఆయమకు, తాపమునేయక=తాపము గలుగఁ జేయుటకు, తొడంగెక=ఉపక్రమించెను.

తా. 'స్వప్నేమయాయం విక్రీతోఽద్యదృష్ట శ్శాఖామృగశ్శాద్వలగతైర్నిషిద్ధః' అని సుందరకాండమందును, 'స్వప్నే వానరమార్జాల భల్లూకాదుసహాహితః' అని గ్రంథాంతరమున నున్నట్లు, స్వప్నమందు వానరదర్శనము శుభావహముగాదు గావున 'కోయం తామ్రముఖఃకపి' అనినట్లు ఆ స్తమింపఁబోయెడు సూర్యుఁ డనియెడు సైఱ్ఱని ముఖము గలిగి, సాయంకాలమందు వికసిల్లుచున్న మల్లెమొగ్గలనియెడు తెల్లని కోఁలు గలిగి, యెఱ్ఱ గలువ పుప్పొడి తప్ప యనియెడు పచ్చని శరీరము గలిగి 'పిఙ్గాక్షం

పురతస్థిత' మన్న ట్లాపూలమకరందమువలె పింగళ వర్ణము గల నక్తమ్రము లనెడు కను గ్రుడ్లు కలిగి యాకస మనియెడు చెట్టుమీఁదఁ దిరుగుచు నస్తమయకాలమందు నొండొంటిఁ బాసి దీనాలాపములు సేసెడు జక్కవ లనియెడు పిల్లలలోఁ గూడిన సాయంసంధ్య యనియెడు నాఁడుకోఁతి, యాయమకు నిద్రలు లేకున్నను శరీర మెఱుఁగరాని చింతామయ నిద్రలలోఁ దోఁచుచుండుఁ గావున, నాయమ మిగులపగలం బొగిలెనని భావము.

వ. ఇత్తెఱంగున సకల కాలంబుల నారటంబునకు నూఱటఁ గాన కుం
డియు నప్పుండరీకాక్షి యందుండు నప్పుండరీకాక్షు నారాధనం
బున నా రాధారమణుం గ్రమ్మఱఁ జెంద డెందంబునం దలంచి.88

టీ. ఇత్తెఱంగునన్ = ఈ ప్రకారముగాను, సకలకాలంబును = ఆహోరాత్ర ములు, ఆరటంబునకు = పరితాపమునకు, ఊఱటఁగానకుండియు = ఉపశాంతి పొందకుం డియు, అప్పుండరీకాక్షి = ఆనాయిక, అందుండు = ఆశ్రీవిల్లిపుత్తూరుననుండు, పుండరీ కాక్షు = విష్ణువుయొక్క, ఆరాధనంబునన్ = పూజచేయుటచేతను, ఆ రాధారమణున్ = ఆ శ్రీకృష్ణస్వామిని, క్రిమ్మఱించెందన్ = తిరిగిపొందుటకు, డెందంబునన్ తలం చి = మనస్సున నెంచుకొని.

సీ. పద్మాస్య ప్రతిదిన•ప్రత్యూషమును మౌన,
నియతి మేల్కాని సఖీ•చయము మోదాల
హేమపాత్రిక హరి•ద్రామలక్యాదిక,
స్నానీయవస్తువ్ర•జంబుఁ గొనుచు
ధౌతాంశుకంబులు • తడి యొత్తులును దేర,
నంతఃపథంబున • నరిగి నిజగృ
హారామదీర్ఘిక • ననుసంహితద్రావి,
డామ్నాయయై స్నాన • మాచరించి
తే. పర్జనీలేఖ పూర్ణసౌ•భాగ్యదాంగ
ధూతి చకచక లీరెండ•తోడ మాఱు
మలయ నిడువెంద్రుకలగుంపు • మలచినైచి
వేగ వెడవెడ దడియొ.త్తి • విధియుతముగ. 89

టీ. పద్మాస్య = ఆకమలముఖి, ప్రతిదినప్రత్యూషమును = ప్రతిదినప్రాతఃకాల మందును, మౌననియతిన్ = మౌనవ్రతముచేత, మేల్కాని = నిద్దురలేచి, సఖీచయము = చెలుల మొత్తము, మ్రోలన్ = తనయుందఱు, హేమపాత్రికన్ = బంగారుపళ్లెరమునఁదు,

హ...బున్-హరిద్రా=పసుపును, అమలక్యాదిక=ఉసిరికపిండిమొదలగు, స్నానీయ=స్నానమునకుఁదగిన, వస్తు=ద్రవ్యములయొక్క, వ్రజంబున్=సమూహమును, కొనుచున్=గ్రహించికొనుచు, ధౌతాంశుకంబులు = ఉదికిన-చీరలను, తడియొత్తులును=తడిఁదుడుచుకొను వస్త్రములును, తేరన్ = తెమ్మచుండఁగా, అంతఃపథంబునన్ = పెరటిత్రోవను, అరిగి=పోయి, ని...యవి-నిజగృహ=తమయింటి సంబంధియగు, ఆరామ=ఉద్యానమందలి, దీర్ఘికన్=డిగ్గియయిందు, అనుసంహిత=అనుసంధానముసేయఁబడిన, ద్రావిడామ్నాయయై=ద్రావిడవేదముగలదియై, 'నమామ్యహం ద్రావిడవేదసాగరమ్' అనియు, ' ద్రవిడోపనిషద్గాథాం పఠితేస్య ద్విజస్యవై, యోవై పాదోదకం పాతి సపూనాతి ఏసుంధరామ్' అనియున్నది గనుక ద్రవిడ వేదానుసంధానముఁ జేసెననుట. స్నానమాచరించి=తీర్థమాడి, ప...లు-పర్జనీలేశ=పసపుపొడికి, పూర్ణ=మొందుకొన్న, సౌభాగ్య=సౌబగుదనమును, ద=ఇచ్చునట్టి, అంగ=శరీరముయొక్క, ధూతి=వడఁకుటయొక్క, చకచకలు=చాకచక్యములు, ఈరండతోడన్=బాలాతపముతోడ, మాఱుమలయన్=ప్రతిస్ఫుటింపఁగా, ని...పు-నిడు=దీర్ఘములగు, వెండ్రుకలగుంపు=కేశములసమూహము, మలఁచివైచి=వెనుకకువేసికొని, వేగన్ = శీఘ్రముగా, వెడవెడన్=అసమీచీనముగా, తడియొత్తి=ఒడలుదుడిచి, విధియుతముగన్=శాస్త్రవిధిప్రకారముగా నని ముందటికన్వయము. ' అలాఁపే కేశవ ధ్యాయే' త్తని యూర్ధ్వపుండ్ర ప్రకరణమందున్నది గనుక విధియుతే మని ప్రయోగింపఁబడెను.

ఉ. కుందరదాగ్ర నెన్నొనల ♦ గుమ్మడిగింజ తెఱంగు పాండుమృ
ద్బిందువుఁ దీర్చి చెందిరము ♦ పేచకశీర్షముపైఁ బలె స్ఫటిం
జందురుకావిజీ బమరఁ ♦ జల్లని రేయిటి తట్టుపుస్గళు
ల్విందులఁదేల నూనెముడి♦వెండ్రుకలం దడి తావు లీనఁగన్. 90

టీ. కుందరదాగ్ర = మొల్లమొగ్గలవంటిదంతాగ్రములుగల యాయువతి, నెన్నొనలన్=లలాటమందు, పాండుమృత్ = తిరుమణియొక్క, గుమ్మడిగింజతెఱంగు=హుళ్ళాండ బీజముయొక్కరీతిగా, బిందువున్=తిలకమును, తీర్చి=దిద్ది, చెందిరము=సిందూరము, పేచకశీర్షముపైఁబలెన్=గజముస్తకమువలె, 'పేచకఃపేచకీతథా' అని ద్వయరూపకోశమందును, 'సామజఃపేచకీశీర్ష శ్రుతిశ్వేదండ' అని యమరమున నున్నదిగనుకఁ బేచకిశీర్ష మన్నపాఠమును గ్రాహ్యము. చందురుకావిబీబు = చంద్రకావిల్లుచీర, కటిన్ = పిఱుందున, అమరన్ = ఒప్పఁగా, చల్లని= శీతలమగు, రేయిటి = రాత్రియలదిన, తట్టుపుస్గు = సాంకవవిశేషము, ఆకుల్ = తుమ్మెదలు, విందులఁదేలన్ = విందుభోజనములు సేయఁగా, నూనెముడి వెండ్రుకలన్=నూనెగలిగి ముడివేయఁబడిన కేశపాశమునందు, తడితావులీనఁగన్=ఆర్ద్రీపరిమళములు సృజింపఁగా అని ముందటికన్వయము.

తా. తిరుమణిని శ్రీచూర్ణమును బెట్టుకొని, చంద్రకాంచీర ధరించి యుండె ననియు, రాత్రి శరీరమును ధరించిన పున్ను వాసనలకుఁ దుమ్మెదలు గ్రమ్ముకొనుచుండె ననియు, మెఱుఁగు రాచియున్న వెండ్రుకలు ముడియిడఁగా నొక వింత పరిమళము సమ్మచుండె ననియు భావము.

తే. బోటి గట్టిన చెంగల్వఁపూవుఁ బెత్తుఁ
దరు పరిణ తోరు కదళి మంఁజరియుఁ గొనుచుఁ
బోయి గుడి నంబి విజనంబుఁ జేయఁ జొచ్చి
మ్రొక్కి వేదికఁ బలువన్నె ముగ్గు బెట్టి. 91

టీ. బోటి=చెలికత్తె, క...త్తు - కట్టిన=కూర్చిన, చెంగల్వపూవు పెత్తు=ఎఱ్ఱకలువ పూవులచండ, త...యున్ - తరు=వృక్షమునందే, పరిణత=లెస్సగాఁబండిన, తరు=పెద్దదైన, కదళి=అరటిపండ్లయొక్క, మంజరియున్ = గెలయును, కొనుచు=గ్రహించుచు, పోయి=చని, నంబి=అర్చకుఁడు, గుడిన్=కోవెలను, విజనంబుఁ జేయన్=జనరహిత మగునట్లు గావింపఁగా, చొచ్చి=ఆచ్చటఁ బ్రవేశించి, మ్రొక్కి=స్వామికి దండమునమస్కరించి, వేదికన్=తిన్నెయందు, ప...గ్గున్ - పలువన్నె=పెక్కురంగులు గల, ముగ్గున్=రంగవల్లిని, పెట్టి=తీర్చి.

తే. కపిలగవి సర్పిఁ బృథు దీపకళికఁ దీర్చి
ద్వయముతోఁ వక్షమునఁ గల్వఁదండనేర్చి
యగరు ధూపంబు లిడి శర్కరాఁజ్యయుక్త
హృద్యకదళీఫలాళి నైవేద్య మిచ్చి. 92

టీ. కపిలగవి = కపిలధేనువుయొక్క, సర్పిన్ = నేతిచేత, పృథు = పెద్ద యగు, దీపకళికన్=దీపజ్వాలను, తీర్చి = వెలిఁగించి, ద్వయముతోన్ = ద్వయమని యొడు మంత్రోచ్చారణముతోడ, వక్షమునన్=స్వామివక్షస్థలమందు, కల్వదండ=చెంగల్వమాలికను, చేర్చి=సమర్పించి, అగరుధూపంబులిడి = అగరుచెక్క పొడితో ధూపములువేసి, శ...లిన్ - శర్కరా=చక్కెరతోడను, ఆజ్య=నేతితోడను, యుక్త=కూడియున్న, హృద్య=మనోహరములగు, కదళీఫల=అరటిపండ్లయొక్క, ఆళిన్=సమూహమును, నైవేద్యము=అరగింపును, ఇచ్చి=సమర్పించి.

క. ఖండిత పూగీ నాగర
ఖండంబులు ఘన శశాంకఖండంబులచే
హిండితములు గావించి య
ఖండస్థిరభక్తి నొసఁగి కదలి చెలులతోఁ. 93

టీ. ఖం...లు-ఖండిత=కత్తరింపఁబడిన, పూగీ=పోకలయొక్క-యు, నాగర=సొంటియొక్క-యు, ఖండంబులు=తునుకలను, ఘు...చేన్ - ఘన=గొప్పలగు, శశాంక ఖండంబుల చేన్=కర్పూరశకలములచేతను, 'ఘనసారశ్చంద్రసంజ్ఞ:' అని నిఘంటువు. హింసితములుగావించి = కలియఁగూర్చి, అఖండ = కొదవలేని, స్థిర=తిరమయిన, భక్తిన్=భక్తిచేత, ఒసఁగి=స్వామికిసమర్పించి, కదలి=అచ్చటనుండి వెడలి, చెలుల తోన్=సఖులతోడ ననిముందరి కన్వయము.

తే. చెలువ గర్భగృహ ప్రదక్షిణముఁ జేసి
వినతయై నూళి శఠకోపమును ధరించి
చరణతీర్థముఁ గొని తత్ప్రసాదలబ్ధ
మయిన మాల్యముఁ దాల్చి గేహమున కరుగు. 94

టీ. చెలువ=ఆసుందరి, గ...మున్-గర్భగృహ=గర్భగృహమునకు, ప్రదక్షిణముఁ జేసి=వలగొని, వినతయై=నమ్రయై, నూళిన్ = శిరమునందు, శఠకోపమును= శ్రీశఠకోపమును, ధరించి = వహించి, చరణతీర్థమున్ = ఆస్వామివారి శ్రీపాదతీర్థమును, ధరించి=వహించి, కొని=పుచ్చుకొని, త...మున్ - తత్=ఆస్వామియొక్క-, ప్రసాద = ప్రసన్నత్వముచేత, లబ్ధమయిన = లభించిన, మాల్యమున్ = పూదండను, తాల్చి=ధరించి, గేహమునకున్=తనయింటికి, అరుగున్=పోవును.

క. ప్రతిదినము నిట్లు చని య
చ్యుత పూజ యొనర్చి వచ్చి సుదతి వియోగ
చ్యుతధైర్య యగుచు నయ్యదు
పతిగుణములు ద్రవిడభాషఁ బాడుచు నుండున్. 95

టీ ప్రతిదినమున్ = అనుదినమందును, ఇట్లు = ఈరీతిగా, చని = పోయి, అచ్యుతపూజ=ఆస్వామిపూజనము, ఒనర్చి=చేసి, వచ్చి=మరలనింటికివచ్చి, సుదతి= అతివ, వియోగ = విరహముచేత, చ్యుత = జాతిన, ధైర్యయగుచున్ = ధైర్యము గలదియై, అయ్యదుపతి=ఆ శ్రీకృష్ణునియొక్క-, గుణములు=కల్యాణగుణములను, ద్రవిడభాషన్=ద్రావిడభాషయందు, పాడుచునుండున్=గానముచేయుచుండును. ఈయమ స్వయముగా తిరుప్పావైను ద్రవిడప్రబంధము చేసి దానిని గానము చేసె ననుట.

తే. మొదల నాముక్తమాల్యద మదనతాప
తరణి పెనువెట్ట వేగిన దక్షిణాశ
మత్కృతోత్కకుఁ దుదముట్ట మాఁడు ననుచుఁ
దొలఁగె ననఁ నుత్తరాశకుఁ దొలఁగెఁ దరణి. 96

టీ. మొదలన్ = ప్రథమమందు, ఆముక్తమాల్యద - ఆముక్త=ధరించివిడువఁబడిన, మాల్య=పుష్పమాలికలను, ద=స్వామికిచ్చిన చూడికొ్కడుత్త నాచ్చియారనియెడు నాయమ్మయొక్క, మదనతాప - మదన=మన్మథునిచేతనైన, తాప=విరహతాప మనియెడు, తరణి=సూర్యునియొక్క, పెనువెట్టన్ = అధికోష్ణముచేత, వేఁగిన=పరితపించిన, దక్షిణాశ=దక్షిణదిక్కు, మత్క=నాచేతఁజేయఁబడిన, ఊష్మకున్=వేడిమికి, తుదముట్టన్=పరిసమాప్తమగునట్లు, మాఁడుననుచున్= మాఁడిపోవునని, తొలఁగెనన్=తొలఁగెనో యనునట్లు, తరణి=సూర్యుఁడు, ఉత్తరాశకున్=ఉత్తరదిక్కునకు, తొలఁగెన్=సంచలించెను, ఉత్తరాయణగతుఁడాయెననుట.

తా. ఇప్పుడె చూడికొ్కడుత్తనాచ్చియారయొక్క విరహతాపమనెడు సూర్యదీప్తిచేత నీదక్షిణదిక్కు వేఁగుచున్నది; దీనిపై నేను వేడిమిఁ జేసితినేని యీదిక్కుమాఁడి పోవు నని తలంచి సూర్యుఁడాదిక్కునుండి తొలంగెనో యనున ట్లుత్తరాయణప్రవేశమాయెననియు, నాచూడికొ్కడుత్తనాచ్చియారు ధనుర్వాసమం దీవ్రతముఁబూని ముప్పది దినములు ముప్పది పాటలుగాఁ దిరుప్పావై పాడెననియును, భిన్నట మకరసంక్రమణము ప్రవేశించె ననియును భావము. రూపకోత్థాపితహేతూత్ప్రేక్ష.

చ. తెలియఁగ వచ్చె నట్టితఱిఁ దిగ్మకరుండు ధనాధిపాశకై
తొలఁగిన కారణం బతివ దుర్వహ దీర్ఘవియోగవహ్ని పె
ల్లలమిన తద్దిశం దగిలి నట్టి తనూష్మ ఘనీభవన్మహా
జలమయశంకర శ్వశుర శైలము కోనల చల్వఁ దీర్వఁగన్. 97

టీ. అట్టితఱిన్=అసమయమందు, తిగ్మకరుండు=తీక్ష్ణకిరణుండగు సూర్యుఁడు, ధనాధిపాశకై = కుబేరదిక్కునకై, తొలఁగినకారణంబు = తొలఁగిచనినహేతువు, అ...హ్ని - అతివ=అచూడికొ్కడుత్తనాచ్చియారయొక్క, దుర్వహ=సహింపఁగూడని, దీర్ఘ=పొడువగు, వియోగవహ్ని=విరహాగ్ని, పెల్లు=అధికముగా, అ...శన్ - ఆలమిన=వ్యాపించినట్టి, తద్దిశన్=అదక్షిణదిశయందు, త...ష్మన్ - తగిలినట్టి=తనకు వంటినట్టి, తనూష్మన్ = శరీరతాపమును, ఘ...ల్వన్ - ఘనీభవత్=కరుడుగట్టిన, మహాజలమయ=మహోదకవికారమగు, శంకర=ఈశ్వరునకు, శ్వశుర=మామయగు, శైలము=హిమవత్పర్వతముయొక్క, కోనల=చరులయందలి, చల్వన్=శైత్యముచేత, తీర్వఁగన్=పొఁగొట్టుకొనుటకని, తెలియఁగవచ్చెన్=ఎఱుకపడనచ్చెను.

తా. సూర్యుఁడు దక్షిణ దిక్కునుండి యుత్తరదిక్కునకుఁ జనుటకుఁ గారణమేమనఁగా, దక్షిణ దిశయందుఁ జూడికొ్కడుత్తనాచ్చియారుండెఁ గావున వాయుమతాపమాదిక్కెల్ల వ్యాపింపఁగా సూర్యుఁ డచ్చట నుండఁగా నతనికి నా వేడిమి దాఁకుట

కతంబున హిమవత్పర్వతము చటీయలలోని శైత్యముచేత నాకాంక్ష నడంచుకొనుటకై యీ యుత్తర దిశకుఁ బోయె నని భావము. కావ్యలింగానుప్రాణితఫలోత్ప్రేక్ష.

తే. కినిసి వలఱేఁడు దండెత్తఁ గేతు వగుట
మీన మిలఁ దోఁచు టుచితం బఁ మేష మేమి
పని యనఁగనేల? విరహాఖ్యఁ బాంథయువతి
దాహమున కగ్ని రాఁగఁ దత్తడియు రాదే? 98

టీ. కినిసి=కోపించి, వలఱేఁడు=మన్మథుఁడు, దండెత్తన్=విరహులమీఁద దండెత్తిరాఁగా, కేతువగుటన్=పెక్కెకావటచేత, మీనము = మత్స్యము, (మీనసంక్రాంతియనుట.), 'ప్రస్యున్మోన్మీనకేతనః' అని యమరము. ఇలన్ = భూమియందు, తోఁచుట=కనఁబడుట, ఉచితంబు=తగినదియే, మేషము=మేఁక, (మేషసంక్రాంతియనుట), ఏమిపనియనఁగ నేల=ఏమిపనికివచ్చెననుటయేల, విరహాఖ్యన్=విరహమనెడుపేరిచేత, పాం=కున్ - పాంథ=వియోగినతులగు, యువతి=ఈవిదలయొక్క, దాహమునకున్=దహింపఁబడుటకై, అగ్ని=అగ్ని, రాఁగన్=వచ్చుచుండఁగా, తత్తడియున్=వాహనమును, రాదే=రాదా.

తా. మన్మథునకు మీనము పెక్కెము గావున నతఁడు దండెత్తి వచ్చునప్పుడది కనఁబడుట సరియేగాని, మేషమేల వచ్చెననఁగా నగ్ని మేషవాహనుఁడుగావున నతఁడు విరహమను నామముచేత వియోగినులను దహింపుటకై రాఁగా నతని వాహనము వచ్చె ననియును,మీన సంక్రాంతి నిచ్చి యాసెల గడచి మేషసంక్రాంతి వచ్చెననియును భావము. శ్లేషచేత మీనమేషములకు సంతాపకరత్వము చెప్పినాఁడు గనుక నలంకారముచేత వస్తుధ్వని.

చ. ప్రియ పరిరంభణ ద్రఢిమ మెల్లిఁకఁ జైత్రుఁడు వచ్చి చేయుఁగా
వ్యయ మని సీతునంద చెలువ లెవ్వదవు ల్దడుపంగ వచ్చెఁ దా
రయమునఁ జేర్చి యీ ఋతువు రాఁ జలి విచ్చి తొఱంగి రయ్యవ
స్థయుచితమే కదా విపది ధైర్య మనం జనుమాట యింతకున్.

టీ. ప్రి...ల్లు-ప్రియ=ప్రియులయొక్క, పరిరంభణ=ఆలింగనములయొక్క, ద్రఢిమ=దార్ఢ్యమునయొక్క, పెల్లు=అధిక్యమును, ఇఁకన్ = భవిష్యత్కాలమందు, చైత్రుఁడు = మధుమాసము, వచ్చి = ఆసన్నుఁడై, వ్యయముసేయుఁగా = నాశము జేయునుగదా, అని = అనుకొని, సీతునంద = చలికాలమందే, చెలువల్ = సుందరులు, పెదవుల్దడుపంగన్ = భయముచేత పెదవులుఁదడుపుకొనుచుండఁగా (చలి

చేతఁ బగిలిన పెదవులను నాలుకలచేఁ దడుపుచుఁ గనుక దానిని భయానుభావముగాఁ జెప్పినాఁడు.), ఆ ఋతువు=ఆవసంతర్తువు, తాన్=తాను, రయమునన్=వేగముచేతను, పేర్చి=అతిశయించి, వచ్చెన్=ప్రవేశించెను, రాన్=ఆట్లురాఁగా, చలివిచ్చి=చలిదీతి, (భయములేకయనుటయును వసంతర్తువురాఁగానే చలిపోయెననుట), ఆయ్యువస్థ=ఆట్లుభయపడి పెదవులుదడుపుటయును, చలిచేతఁదడుపుచుండుటయును, తొఱఁగిరి=విడిచిరి. ఇంతపనిన్=ఇంతపనికిని, విపదిధైర్యమనంజను=ఆపదయందు ధైర్యముండవలయు ననఁగా నొప్పమన్న, మాట=వాక్యము, 'విపది ధైర్యమథాభ్యుదయేమాసు' అను వాక్యమనుట, ఉచితమేకదా=తగినదేకదా.

భా. స్త్రీలందఱు తమ ప్రియుల బిగి కౌగిలింత లింకఁ జైత్రుఁడు వచ్చి యిప్పటివలెనుండనీక నశింపఁ జేయునని చలి కాలమందే భయపడి పెదవులు దడిపి కొనుచుండఁగా నతఁడు రానే వచ్చెను; ఆట్లు రాఁగా వారు చలిదీతి యా యవస్థవిడిచిరి, విపది ధైర్య మనుమాట యీపని కుచితమే కదా యనియును, చలికాలములో వలెఁ జైత్రమాసములో గాఢాలింగనము లుండవనియును, చలిచేతఁ బెదవులు పగులఁగా నాలుక కొనలచేఁ దడుపుకొందు రనియును, వసంతర్తువు రాఁగానే చలి తగ్గెననియును, వారా పెదవులు దడుపుట మాని రనియును భావము. హేతూత్ప్రేక్ష. శ్లేషము.

ఉ. స్పృష్ట బహువ్రణం బయిన సీతున కల్కి నిజోష్ఠపల్లవో
చ్ఛిష్టముఁ గొన్న దిమ్మధు వి సీయన కింతులు మోవిఁ దన్మధూ
చ్ఛిష్టముఁ గొన్న యొచ్చె మఱఁ జేసిన వారు కృతం బెఱింగి వి
స్పష్టముగా నొనర్చిరి వసంతున కూఱట దోహదంబులన్. 100

టీ. ని...మున్ - నిజోష్ఠపల్లవ-నిజ=తమయొక్క, ఓష్ఠపల్లవ=మోవిచిగురుల యొక్క, ఉచ్ఛిష్టమున్=ఎంగిలిని, కొన్నది=గ్రహించినది, ఇమ్మధువు=ఈతేనియ, ఇసీయనక=చీయనక, ఇంతులు=స్త్రీలు, సృ...బు - సృష్ట=సృజింపఁబడిన, బహువ్రణంబు=పలుగాయములుగలది, విన, సీతునకున్=చలికాలమునకు, ఆలిన్=వెఱచి, మోవిన్=అధరోష్ఠమునందు, తన్మధూచ్ఛిష్టమున్-తత్=తమచేతనిరసింపఁబడినట్టి, మధు=తేనియకు, ఉచ్ఛిష్టమున్=ఎంగిలియైనమయిననును, 'మధూచ్ఛిష్టంతు సిక్థకమ్' అని యమరము. కొన్న=గ్రహించిన, ఒచ్చెము=లోపము, అఱఁజేసినన్=పోవునట్లొనర్పఁగా, వారు=ఆస్త్రీలు, కృతంబెఱింగి=ఉపకారమెఱిఁగి, వసంతునకున్=మధుమాసమునకు, దోహదంబులన్=దశవిధదోహదములచేత, 'తిరుగుల్లతాదీనా మకాలే కుశలైః కృతం, పుష్పాద్యుత్పాదకం ద్రవ్యం దోహదంస్యాత్తు తత్క్రియా' యని దోహదప్రకారము. ఱూఁటన్=విశ్రాంతిని, విస్పష్టముగాన్=ప్రకటమగునట్లు, ఒనర్చిరి=చేసిరి.

తా. స్త్రీలు మున్ను లేనియద్రావుసెడ నది యోష్ఠ పల్లవములయందలి మాధుర్యమును బుచ్చుకొన్నదిగానఁ దమయొంగిలి తిన్నదని తెలిసియు దానికి రోఁతపడక చలికి వెఱచి తమ పెదవులయం దున్నట్టి లేనియు కెంగిలి యగు మయినమును జలిపుండ్ల కడ్డముగాఁ బెట్టుకొనియుండి రనియును; వసంతర్తువు రాఁగానే చలి పోయెను గావున, వార లా మయినము వదలునట్లు, అనఁగా తమ నా చిన్నతనము నీ వసంతుఁడు పోఁగొట్టె నని యుపకారస్మృతి గలిగి, యందులకుఁ బ్రత్యుపకారముగా వసంతుని సౌర్య మగు పుష్పింపఁజేయుటను దానే దోహదములచేతఁ గనఁబఱిచి యతనికి నూఁట గలుగఁ జేసి రనియును భావము. పరిప్యత్యలంకారము.

మ. మునుపే చంద్రబలంబు గల్గి మలయం౦పుం గమ్మ లేగాడ్పుఁ దే
రున నే లెంచు లతాంత బాణునకు సూ౦ర్యుండు న్మహిం గ్రొత్తగా
ననుకూలించెఁ గలంబున న్విరహిణీ ప్రా౦ణాపహారంబు సే
యన యూహించు విధాత కృత్య మది యే౦లామాను నెప్పట్టునన్?

టీ. మునుపే=పూర్వమే, చంద్రబలంబుగల్గి=గ్రహచార రీతిచేతఁ జంద్రబలంబుగల్గి, (మన్మథునికిఁ జంద్రుఁడు స్నేహితుఁడనుట), మ...నన్ - మలయం౦పు=మలయపర్వతసంబంధియైనట్టియు, కమ్మ=పరిమళించునట్టి, లేగాడ్పు=మందమారుతమనియెడు, తేరునన్=రథమందు, ఏ...మున్ - ఏలెంచు=వచ్చునట్టి, లతాంతబాణునకున్=పుష్పాస్త్రీడగు మన్మథునికి, సూర్యుండున్=సూర్యుఁడును, మహిన్=భూమియందు, క్రొత్తగా=నూతనముగా, అనుకూలించెన్=చాలివచ్చెను. (సూర్యుఁడు మేషమునఁ బ్రవేశించి వసంతర్తువును తేఁగా నది మన్మథునకు సాహాయ్య మయ్యెనని యయ్యెను; చంద్ర సూర్య లనుకూలించి రనుటవలనను, మహిననుటవలనను, గాల దేశములు మన్మథునికి మేలిమివై యుండెనని యును భావము.) చలంబునన్=దీర్ఘక్రోధముచేత, విరహిణీ ప్రాణాపహారంబు - విరహిణీ=పాంథస్త్రీలయొక్క, ప్రాణ=ప్రాణములయొక్క, అపహారంబు=అపహరణమును, చేయన=చేయుటకే, (అవధారణము), ఊ...ము - ఊహించు=సంకల్పించెడు, విధాత=బ్రహ్మయొక్క, కృత్యము=కార్యము, ఆది=అట్టిది, ఎప్పట్టునన్=ఎచ్చోటనైన, ఏలామానున్=ఏమిటికి విరమించును, కొనసాగునను. అర్థాంతరన్యాసాలంకారము.

క. మలయ కట కోటజస్థిత
కలశీసుత నేవ నిట్లు ♦ గనెనో తదాశా
నిలుఁడనఁగ వలనవృత్తిన
మెలఁగుచు నాపోశనించె ♦ మిహికాజలధిన్.

టీ. మ...వన్ - మలయ=మలయపర్వతముయొక్క, కటక=చఱియయుండలి, 'కటకం వలయే సానా రాజధానీనితంబయోః' అని నిఘంటువు. ఉటజ=పర్ణశాల యందు, స్థిత=ఉండిన, కలశీసుత = కలశసంభవుఁ డగు నగస్త్యమహాముని యొక్క, సేవన్=శుశ్రూషచేత, తదాశానిలుఁడు- తత్=ఆదక్షిణపుదియగు, ఆశా = దిశయం దలి, అనిలుఁడు=వాయువు, ఇట్లు=ఈవక్ష్యమాణక్రమముగా, కనెనోయనఁగన్= పొందెనో యనునట్లు, అలసవృత్తిన- అలస=సోలుమాలిన, వృత్తిన=వర్తనముచేతనే, మెలఁగుచున్=సంచరించుచు, మిహికాజలధిన్ - మిహికా=మంచనియెడు, 'ప్రాలేయం మిహికా చసా' అని యమరము. జలధిన్=సముద్రమును, ఆపోశనించెన్=ఆపోశనము చేసెను.

తా. సముద్రపానముచేసియున్న యగస్త్యుఁడు నిసిసించెడు దక్షిణ దిశయం దే మలయమారుత ముండును గావున, నాయనయొద్ద శుశ్రూషచేసి తానును దనగురువువలెనే మంచనియెడు కడలినిద్రావె ననియును 'మీసేశీతినివారణ' మ్మని యున్నది గావునఁ, క్షైత్రమాసమంగు మంచు ఇనికిపోయె ననియును,మంద మారుతము వీచెనని యును భావము.

క. మలయతరు న్యాయమ యిలఁ
గల తరువులకెల్లఁ జేయఁగా బొలసెఁ జుమీ
యలరించు నెపంబునఁ బరి
మళితములుగ ననఁగ సచటిమారుత మొలసెన్. 103

టీ. మ...మ-మలయతరు=మలయపర్వతమందలి చందనవృక్షములయొక్క, న్యాయము=న్యాయమే, (పరిమళగుణమే యనుట), ఇలన్=భూమియందు, కలతరువులకెల్లన్=ఉన్న సమస్తవృక్షములకును, చేయఁగాన్=చేయుటకై, అలరించునెపంబునన్=పుష్పించెడువ్యాజముచేత, పరిమళితములుగన్=సంజాత పరిమళములగునట్లు, పొలసెఁజుమీ=వీచెనుజుమీ, అనఁగన్=అనునట్లు, ఆచటిమారుతము=ఆమలయపర్వతమందలి వాయువు, ఒలసెన్=పొలసెను.

తా. మలయ పర్వత మందలి చందన వృక్షములకుఁ గల పరిమళగుణమే భూమియందలి యెల్ల చెట్లకుఁ గలుగఁ జేసెడు నిమిత్తము వానిఁ బుష్పింపఁ జేసెడు వ్యాజముచేతఁ బరిమళము గలిగె ననిపించి సంచరించెనో యనునట్లు, మలయ మారుతము వీచెను. ఎల్ల తరువులు లెస్సగా పుష్పించి పరిమళించు చున్న వని భావము.

ఉ. కుప్పసము ల్వదల్చి రిఖి ♦ గుబ్బల నొత్తిలి హత్తి వేగుజా
మిప్పలలర్చు గాడ్పుల కధీశుఁ గ్రమంబున ఘర్మ శంకమై

నుప్పతిలంగ దోమతెర లుప్పర మెత్తిరి దక్కి రూమ్మముల్
దెప్పరమైన లోహశకటీ ప్రకటీకరణంబుఁ గామినుల్. 104

టీ. కామినుల్=వలపుగలయింతులు, కుప్పసములు=కూర్పాసములను, (అవి కలననుట), వదల్చిరి=సడలించిరి, ఇతిగుబ్బలన్ = క్రిక్కి_తిసిన గొప్పచన్నులచేత, (వలిగుబ్బల ననుపాఠమున శీతలస్తనములచేత ననియర్థము. 'కూపోదకంబటచ్ఛాయా తాంబూలంస్తనమండలం, శీతకాలే భవేదుష్ణ ముష్ణకాలేతుశీతల' మ్మని యున్నది. ఆధీశున్=తమప్రియుని,ఒత్తిలి=ఒత్తిగిలి, హత్తి=ఆలింగనము చేసికొని,క్రమంబునన్= కొంతసేపునకు, మైక=శరీరమందు, ఘర్మశంక = చెమ్మటపోసె ననుసందియము, ఉప్పతిలంగక=ఉత్పత్తికాఁగా, వేసజాము=వేసవిజాముసందు, ఇప్పలలర్చు=ఇప్పచెట్ల బుష్పింపఁజేసెడు, గాడ్పులకున్=వాయువులకుఁగా, దోమతెరలు=మశకబాధా నివృత్త్యర్థముగావేసియున్న తెరబట్టలను, ఊప్పరమెత్తిరి=పైకెగయవేసిరి, ఊష్మ ముల్=కోఁకలు, దెప్పరమైనక=అతిశయముకొఁగా, లో...బుక-లోహశకటీ= ఇనుపకుంపట్లయొక్క, ప్రకటీకరణంబుక=బయల్పఱుచుటను, తక్కిరి=మానిచేసిరి.

తా. కామినులు చలికాలమంచువలె అవికలు దొడుగక యవి సడల్చి తా మెత్తిగిలి నాధులం గాఁగిలించుకొని తమక్రిక్కి_తిసిన గుబ్బలు వారి లొమ్ములుదాఁకున ట్లునిచికొని కొంతసేపునకు శరీరమందుఁ జెమట వోసె నని సంశయించి ప్రభాత సమయమందు నిప్పపూల విప్పఁ జేసెడు వాయువులు మెల్లన వీచుచుండఁగా మంచ ముల దోమతెరలు పైకెగయ నెత్తిరి గాని, తొల్లింటి యట్ల యినుపకుంపటులు గదలింప కైరని భావము. స్వభావోక్త్యలంకారము.

మ. అరుణాంశుండు హిమర్తువక రజనిడీ లై క్రుంకి పుష్పర్తు వా
సర కల్యోదితుఁ డౌచు మున్న యిడుట న్యాయమాకుచాలేప సం
కరసాంద్రాగ్నిశిఖారుణ ప్రభఁ గొనెక గాకున్నఁ గాలజ్ఞప
త్ర రుతం బెట్లు చెలంగు మానకుపిత స్త్రీ కర్ణ దంభోళియై. 105

టీ. అరుణాంశుండు=అరుణకిరణుండగు సూర్యుఁడు, హి...నిక - హిమ ర్తువక=హేమంత ఋతువనియెడుం, రజనిక=రాత్రియందు, డీలై=దుర్బలుఁడై, క్రుంకి=అస్తమించి, ల్లో. 'ఉపచితేషు పరేష్వసమర్థతాం వ్రజతి కాలవశా ద్బలవా నపి, తపసి మందగభస్తి రభీశుమా న్న హి మహాహి మహానికరోభవేత్.' అన్నట్లు హేమం తర్తువునందు సూర్యుఁడు బలహీనుండనియును రాత్రియందు బలహీనుండై యస్తమించి యనియును భావము. పు...డు-పుష్పర్తు=వసంతర్తువనెడి, వాసర=దినమయొక్క, కల్య =ప్రాతఃకాలమంచు, 'ప్రత్యూషోవార్మ్యఖంకల్యమ్' అని యమరము. ఉదితుఁడౌమున్ =ఉదయించుచు, మున్నయిడుటన్=మునుపు నిలచియుండుటచేత, శ్యా...భిన్ -

శ్యామా=చామలయొక్క, కుచ=గుబ్బలయందలి, ఆలేప = కలపముతోడను, సంకర=కూడియున్న, సాంద్ర=దట్టమగు, అగ్నిశిఖ = కుంకుమపువ్వసెడి యగ్ని జ్వాలయందలి, అరుణప్రభన్ = ఎఱ్ఱనగుకాంతిని, కొనెన్ = మరలగ్రహించెను. 'కామినీస్తనభర గిరిదుర్గసీమ్ని నిర్భయ నిలీన నిదాఘ భార' అన్నట్లు స్త్రీల కుచములయందుఁ జలికాలమున నగ్నిదాఁగుట ప్రసిద్ధము. సూర్యుఁడస్తమించునప్పుడు దన తేజ మగ్నిలో ననుచుట 'దినాంతే నిహితం తేజ స్సవిత్రేవ హుతాశన' అన్నట్లు ప్రసిద్ధము. మఱియు 'కుంకుమేగ్నిశిఖం సుతమ్' అను నిఘంటువుచేత నగ్నిశిఖ మను నామముగల కుంకుమపువ్వు స్త్రీలు కుచములయందు హేమంత సమయమం దలఁది కొని యుండిరి గనుక నాకుంకుమపువ్వు నందలి యరుణకాంతి యనుట. హిమర్తు వను రాత్రి చని, వసంతర్తు వను మఱునాఁటి ప్రభాతము వచ్చెననుట. కొకున్నన్=ఆట్టురాకున్న, కో...బు-కోలజ్జపత్తి=కుక్కుటములయొక్క, రుతంబు=నాదము, మా...ళి-మానకుపిత స్త్రీ=నాఁగునితప్పనఁ గోపించియున్న స్త్రీలయొక్క, కర్ణ=చెవులకు, దంభోళివి=వజ్రాయుధమువలెఁగఠోరమై,ఎట్లుచెలంగున్=ఏభంగి విజృంభించును. కోలజ్జపత్తియనఁగాఁ గాలం వసంత కోలం జానాతి పేత్తితికోలజ్జ అను వ్యుత్పత్తి చేతఁ గోకిలము. 'కోలజ్జో పికకుక్కుటౌ' అని శాశ్వత నిఘంటువున నున్నది గనుక 'వసంతకోలేసంప్రాప్తే కాకఃకోకఃపికఃపికఃపిక' అని యన్నట్లు, కోయిలలు గూసెననుటయుఁ, దెల్లవాఱు జామునఁ గోడికూసినఁ బొలయలుకఁ బూనియున్న పొలఁతులకు భయ మగుననుటయును, వసంతర్తువునందుఁ గోయిల కూయఁగానే మానకుపితురాలగు స్త్రీకి విరహము గలుగుననుటయు ప్రసిద్ధములు.

తా. సూర్యుఁడు చలికాలము వదలి వసంతకాలమందు లెస్స ప్రకాశించెఁగావున,నాహేమంతర్తు వతనికి రాత్రిప్రాయ మై యుండె ననియు; నప్పుడతని కరుణకాంతి హిమప్రచ్ఛన్న మై యుండు ననియు; వసంతర్తువు ప్రాతఃకాలము వలె నుండె ననియు;నప్పుడు స్త్రీలు స్తనములయందుఁ గుంకుమ పువ్వులకొనుట మానిరి గావున నది సూర్యసంబంధియగు నరుణకాంతియై యుండి యా స్త్రీల స్తనములయందలి యగ్నికి నొప్పగింపఁబడి మరల గ్రహియింపఁబడి నట్లుండెననియు, నా వసంతర్తువు సూర్యోదయకాలము గానిపట్ల కోలజ్జములగు కోయిలలయొక్కయు, కోళ్లయొక్కయు కూఁతలేల వినవచ్చునని యు; నవి విని మానకుపితలగుయువతులు భయంపడుటకుఁ గతంబేమి యనియును భావము. అనుమానానుప్రాణిత రూపకాలంకారము.

తే. మృగమదాలేపమును మాని ♦ రగరుకలనఁ
జన్నుఁగవ మీఁది కొప్పిరి ♦ బన్నసరము
లొంటి కురువేరు పోఁచకుఁ ♦ గంటగింప
ఠీరి తుఱిమెడు నరవువ్వోలం దతివలు. 106

టీ. ఆతివలు = స్త్రీలు, మృగమదాలేపమును = కస్తూరి యులఁదుకొనుటను, అగరుకలనన్ = అగరుగంధ మలందుకొనుటను, మానిరి = విసర్జించిరి, చన్నుఁగవమీఁదికిన్ = కుచద్వయోపరిభాగమునకు, బన్నసరములు = ముత్యాలహారములు, ఒప్పిరి=సమ్మతించిరి, తుఱిమెడు=తమకురులయందుఁ జొక్కెడు, సరపుష్పులందున్ = దండలుగట్టిన పుష్పములయందు, ఒంటికురువేరు పోఁచకున్=ఒక్కఁడైనలామజ్జకశేషమునకు, కంటగింపరైరి=ఏవగింపరైరి. ఏవగింపక ధరించి రనుట. ఇవి యన్నియు సమశీతోష్ణము లగు నుపచారములు. స్వభావోక్త్యలంకారము.

చ. చిలువసుధారసాధరల ♦ చెల్వపుఁ బుక్కిటితావిఁ దీయనై
వలపులనందు తత్ప్రియుల ♦ వక్త్రవిషజ్వలనోష్మ నొఱ్ఱనై
వెలువడి దగ్ధుణద్వితయ ♦ వేధఁ జుమీ యన మ్రానుపట్టులన్
తలిరులు పుట్టుటల్ గలుగఁ ♦ దారొక్కనెఁ జందనశైల వాతముల్.

టీ. చందనశైలవాతముల్=మలయమారుతములు, చి...విన్ - చిలువసుధారసాధరల = అమృతరసమువంటి యధరోష్ఠములుగల నాగకన్యకలయొక్క, చెల్వపు=సుందరమగు, పుక్కిటితావిన్=పుక్కిళ్లపరిమళముచేత, తీయనై=మధురమై, వ...ష్మన్ - వలపులనందు=ప్రేమసహ్యులయిన, తత్ప్రియుల = ఆయాఁడుబాములమగలగు మగపాములయొక్క, వక్త్రవిష=పుక్కిళ్లవిషమనియొడు, జ్వలన = అగ్నియొక్క, ఊష్మన్=వేఁడిమిచేత, ఒఱ్ఱనై=తీక్ష్ణమై, వెలువడి=బయలుదేఱి, తత్=ఆ, గుణ=మాధుర్యతీక్ష్ణత్వగుణములయొక్క, ద్వితయ=ద్వంద్వమునలన నయిన, వేధన్ =వేధచేత, చుమీ=చుమా, అన=అనఁగా, మ్రానుపట్టులన్=అవాయువులుసోఁకుటవలన శరీరములు నిశ్చేష్టితములగుటయు, అకులురాలి మ్రాఁకులుమాత్ర మగపడుచుండుటయు, (ఇది విషాగ్నిగుణము), తలిరులుపుట్టుటల్=చెట్లయందుఁ జిగు ళ్లుదయించుటయును, (ఇది యధర మాధుర్య గుణము), కలుగన్=కలుగునట్లుగా, తారొక్కనెన్=విసరెను.

తా. మలయమారుతము నచ్చునప్పు డాఁడుబాములు మగపాము లాపర్వతము మీఁద నీ వాయువును భక్షించుటచేత రెండు గుణములు గలిగి యాఁడుబాముల పానముచేతఁ జిగుళ్లుపుట్టుటయును మగపాముల పానముచేత మ్రాన్పాటుటయును గలుగు నని భావము. (ఈ పద్యమునందు వ్యుత్క్రమము దోషావహంబుగాదు 'ఊర్ధ్వపుండ్రం త్రిపుండ్రంవా మధ్యేచ్ఛిద్రంతు ధారయేత్, శ్రుణు షణ్ముఖతన్మధ్యే ఉమయాహం క్రియాహరిః.' అని యున్నది.

మ. మదనస్యందనతా స్వవృత్తిఁ దెలిపెం ♦ బాటీర భూభృద్వల
న్మృదువాతం బతిపక్వ పాదప లతా ♦ వృంతావళీ మూలరం

ధ్వనిదళ త్పంకజకర్ణికాగణహరిద్రాభంగ భాభాసుర
చ్ఛదన చ్ఛద్మవివర్తికాంచన కనత్చక్రచ్ఛటాచ్ఛీత్కృతిన్. 108

టీ. పాబు - పాటీరభూభృత్=మలయపర్వతమందు, వలత్=నుడియుచున్న, మృదువాతంబు=మందమారుతము, ఆతిన్-అతిపక్వమిగులఁబండిన, పాదప=వృక్షములయొక్కయు, లతా=తీఁగెలయొక్కయు, వృంత = పూఁదొడిమలయొక్క, 'వృంతంబ్రసవబంధన'మ్మని యమరము.ఆవళీ=పఙ్క్తులయొక్క, మూలరంధ్ర=మొదళ్లగండ్లనుండి, దళత్=విరియఁబడుచున్న, పంకజకర్ణికా = తామరమిద్దెలయొక్క,గణ=సమూహమునొక్కయు,హరిద్రాభంగ=పసుపుఁజిందఱలయొక్కయు, భా=కాంతివంటికాంతిచేత, భాసుర=ప్రకాశించుచున్న, ఛదన = ఆకులనియెడు, ఛద్మ=వ్యాజముచేత, వివర్తి=గిఱగిఱగిటిగొనుచున్న, కాంచన = బంగారుచేత, కనత్=ప్రకాశించుచున్న, చక్ర=బండికండ్లయొక్క, ఛటా=గుంపుయొక్క, ఛీత్కృతిన్=ఛీత్కారముచేత, మ... త్తిన్-మదన=మన్మథునికి, స్యందనతా=రథమగుటయందు, స్వవృత్తిన్=తనవ్యాపారమును, తెలిపెన్=ఎఱుకపఱిచెను.

తా. చెట్లమీఁదనుండియుఁ దీఁగెలమీఁదనుండియుఁ బండుటాకులు దొడిమలూడి తామర మిద్దెలవలెను బసపుఁజిందఱలవలెను బచ్చనై కొంచెము ధ్వనితో గిఱగిఱఁ దిరుగుచుండె ననియు, నవి యట్లగుట వాయువు మన్మథునికి రథమగుటకు గుఱుతుగా నాబండి బంగారు చక్రములు దిరుగుచున్నవో యన్నట్లుండె ననియు భావము. 'మందానిలస్యందనః' అని దక్షిణవాయువునకు మన్మథరథత్వము ప్రసిద్ధము. శ్లేషవాలంకారము.

వ. తదనంతరంబ. 109

సీ. శ్లేష్మ వశా రక్త రాంకవ మరణ్యానిమ,
ధూది తారుణిమవల్లూరగరసని
ష్కోద్గతి తరుగరుత్కుద్గరు ద్గణ ముద్భ,
దాహార్యజీమూతరోహితంబు
నవ మిళిందప్రావృణికనిమంత్రణ శోభ,
నాతతప్రతితివాయన విభక్త
పరభృతౌఘప్రాప్త పత్త్రిక మాలతీ,
త్రాసామయావహార్ద్రీకృతజము
తే. పరిమదవన వనదేవతానముదయాంగ
రాగ మినజ హరిజ్జగత్ప్రాణ శాణ

కమణదళితదళాంతనం క్రాంతకాంతి
ఘనమణిశలాకచిసురాకు గలయ మొలిచె. 110

టీ. క్ష్మా...ము-క్ష్మా=భూమియు నెడు,నశా=ఆఁ డేనుఁగునకు,'కరణీధేనుకావశా' అనియమరము. రక్త=ఎఱ్ఱనగు, రాంకవము=బూర్ని సును,' రాంకవంమృగరోమజమ్' అని యమరము. అరణ్యాని=మహారణ్యమునకు, 'మహారణ్యమరణ్యానీ' అని యమరము. మధు=వసంతర్తువనుమద్యముచేత, ఉదిత=పుట్టినట్టి, అరుణిమ=ఎఱుపును, వల్గ్యరగ=తీఁగెలనియెడుపాములయొక్క, రసనికా=నాలుకయొక్క, ఉద్గతి=బయలువెడలుటయును, తరు...ము-తరు=వృక్షములనియెడు, గరుత్మత్=గరుత్మంతులయొక్క, గరుత్=ఱెక్కలయొక్క, గణము = సమూహంబును, ఉ...బు - ఉద్భిత్=పొదలనియెడు, ఆహార్యజీమూత=కల్పితమేఘములకు, రోహితంబు=కొరడును, 'ఇంద్రాయుధంశక్రధనుస్తదేవఋుురోహితమ్' అని యమరము. న...తి-నవ = నూతనమగు, మిళింద=తుమ్మెదలనియెడు, ప్రాహుణిక=అతిథులయొక్క, నిమంత్రణ=విందునకుఁ బిల్చుటయందు, శోభనాక్షత=శుభాక్షతములయొక్క, ప్రతతి = సమూహంబును, వా...క-వాయస=కాకులతోడ, విభక్త=వేఱుపడిన, పరభృత=కోయిలలయొక్క, ఓఘ=గుంపుచేత, ప్రాప్త=పొందఁబడిన, పత్త్రిక=విభాగపరిష్కార పత్త్రికయును, (వసంతఋుువు రాఁగానే కాకులతోఁ గోకిలలు వేఱుపడుట ప్రసిద్ధము.), మా...ము-మాలతీ=జాజిచెట్టునకు, ప్రాశ=భయమునెడు, ఆమయ=రోగమును, అపహా=కలుగఁజేయునట్టి, ఆర్ద్రిక్షతజము=పచ్చిరక్తంబును, ప్ర...ము-ప్రమదవన=క్రీడోద్యానములయందలి, వనదేవతా=వనదేవతలయొక్క, సముదయ = సమూహములయొక్క, అంగరాగము=కుంకుమంపుమైపూఁతయును, ఇనజ=సూర్య పుత్త్రిఁ డగుయమునియొక్క, 'ఇనస్యాత్మేప్రభావపి' అని నిఘంటువు. హరిత్ = దిక్కుసంబంధిణియగు, జగత్ప్రాణ=వాయువనియెడు, ఘాణ=సానతోడి, కషణ=ఒఱిపిడిచేత, దళిత = రాల్పఁబడిన, దళ=ఆకులనెడుపొరలయొక్క, అంత=నాశముచేత, 'అంతోనాశోద్వయోర్మృత్యు' అని యమరము. సంక్రాంత=నెరసినట్టి, కాంతి=దీప్తిగల, ఘన=గొప్పయగు, మణిశలాక=రత్నపుకణికయునను, చిసురాకు=పల్లవములు, (జాత్యేకవచనము.), కలయన్=ఆంతటను, మొలిచెన్=మొలసినవెను.

తా. భూమియనియెడు నాఁడేనుంగుపైఁ గప్పిన యెఱ్ఱబూర్నిసువలెను, మహారణ్యమునకు వసంటఋుువను మద్యముచేఁ దోఁచిన రక్తకాంతివలెను, తీఁగెలనియెడు పాములు దమ నాలుకలు వెడల నిడెనో యనునట్లును, వృక్షములనియెడు గరుడ పక్షుల ఱెక్కలో యనునట్లును, పొదలనియెడు కల్పిత మేఘములకుఁ గొరడులను పగిదిని, తుమ్మెదలను వభ్యాగతులనుఁ గ్రొత్తఁగ బిలుచుట కై యునిచిన శోభనాక్షతముల చందంబునను, కాకులతోడఁ గూడియుండి యప్పుడు వేఱుపడిపోయెడు

కోకిలముల కొదవిన విభాగ పత్త్రికల యందంబునను, జాజిచెట్లకు భయంకరోగమును గల్పించు క్రొత్తసెత్తుటి భంగిని, క్రీడోద్యాన వనదేవతలు సెమ్మోముల బూసికొన్న కుంకుమంపు మైపూత భాతిని, మలయ మారుతం బను సానతో నొఱయంబడి రాలిన యాకులచేతఁ గానఁబడిన మెండగు దీప్తి గలిగిన గొప్ప రత్నశలాకలబోకయనం దగి చిగురాకు మొనసి కనఁబడియె నని భావము.

తే. శరనిధుల మాహ్యములు దీఱె ♦ మరున కట్టి
యడరున జయింతు మని కదా ♦ యద్దినాళిఁ
గూ్రరతిథిఁ గృష్ణరజనిఁ ద♦ద్వైరిఁ గనియుఁ
బెద్ద లివురాకుఁ బట్టున ♦ పెట్టువడిరి. 111

టీ. మరునకున్=స్మరునకి, శరనిధులన్=అంపదొనలయంచు, మాహ్యములు=మొల్లపువ్వు లనియెడు బాణములు, తీఱెన్=సమసిపోయెను, (వసంతర్తువులో మొల్ల లుపూయవచుట.), అట్టియడరునన్=ఆసంకటమునందు, (బాణములేనివేళనగుట), పెద్దలు=వృద్ధులు, (యోగులనుట), జయింతుము=మన్మథునిఁ గెల్తుము, అనికదా=అనియె కాదా, అద్దినాళిన్=ఆమాఘదినపరంపరయంచు, క్రూరతిథిన్=క్రూరతిథియైన, కృష్ణ రజనిన్=బహుళపక్ష చతుర్దశీ రాత్రియందు, (శివరాత్రినాఁడనుట.), తద్వైరిన్=ఆమన్మథవైరి యగుశివుని, కనియున్=చూచియు, (సేవించి యనుట.), ఇవురాకుఁ బట్టెన=చిగురాకనియెడు పట్టాకత్తిచేతనే, పెట్టువడిరి=దెబ్బఁదినిరి.

తా. పెద్దలగువారు మన్మథునికి మొల్లములుకులు లేని తఱి వేచి, యాయిఱకట మున నతని గెల్తమని తలంచి, యతని విరోధియగు శివునిఁ గ్రూరతిథియగు చీఁకటి రాత్రియందుఁ జూచియుఁ బ్రయోజనము లేక పోవుటయేకాక, యా మన్మథుఁడు తనకు బాణములు లేకుండినను జిగురాకనియెడు పట్టాకత్తిచేతనే వసంతర్తు ప్రారంభకాల మునందు వారలఁ బ్రహరించి జయము గొనెను.

తే. అవని నపుడు నవోదితుం ♦ డైన యట్టి
మరునకుం గుసుమర్తు వ ♦ న్మంత్రసాని
బొడ్డుగోసిన కొడవలిఁ ♦ బోలె విరహి
దారకం బయ్యెఁ గింశుక♦కోరకంబు. 112

టీ. అవనిన్=భూమియందు, అపుడు=తత్కాలమందు, నవోదితుండైన=నూతనముగా నుదయించిన, (అభ్యుదయమొందినయనుట), అట్టి=ఆప్రసిద్ధుఁడగు, మరున కున్=స్మరునకు, కుసుమర్తువన్=వసంతర్తువనియెడు, మంత్రసాని=సుఖప్రసవముచేయించునట్టిస్త్రీ, బొడ్డుగోసిన=నాళికాశాళ్ళ్చేదముఁజేసిన, కొడవలిఁబోలెన్=లవిత్రము

వలెనే, కింశుకకోరకంబు=మోదుగుమొగ్గ, విరహి=వియోగులకు, దారకంబయ్యెన్=భేదకమాయెను.

తా. వసంతర్తువునందు మోదుగులు పుష్పింపఁగా నామొగ్గ వంకరగా నెట్టిదై యుండుట వలన నప్పుడు పుట్టిన మన్మథుని బొడ్డు గోసిన నెత్తురుతోడి లిక్కి కొడవలి వలె నుండెననియు, నది విరహులకు వేధఁ జేయునదియై యుండె ననియు భావము.

చ. కుసుమములెల్లఁ గామినుల ∘ కొప్పుల నుండ నటుండ లేమి సి
గ్గైనఁగఁగ వంగినట్లు జని∘యించె నన ల్మతి వంగి జీవితే
శ సమితి గొమ్ములం గరఁచి ∘ చల్లఁ గుచ తుణి కాంగరాగ మా
టనఁదె యటంచు రాగిలిన ∘ యట్టులు రాగిలి విచ్చెఁ గింశుకిక్. 113

టీ. కుసుమములెల్లన్=సమస్తపుష్పములను, కా...లన్ - కామినుల=యువతులయొక్క, కొప్పులన్=ధమ్మిల్లములయందు, ఉండన్=ధరింపఁబడి యుండఁగా, అటుండలేమిన్=తామట్లుండలేకపోవుటచేత, (నిగ్గంధములగుటచేతనని.), సిగ్గైనఁగఁగ=లజ్జ యతిశయింపఁగా, వంగినట్లు=నమ్రములైనటువలె, ననల్=మొగ్గలు, జనియించెన్=పుట్టెను, మతి=పిమ్మట, వంగి = ఆట్లేవంగియుండి, జీవితేశసమితి - జీవితేశ=ఆస్త్రీలప్రాణనాథులయొక్క, సమితి=సమూహము, కరఁచి=రసముదీసి, గొమ్ములన్=చిమ్మనగ్రోవులచేత, చల్లన్=చిమ్ముచుండఁగా, (మోదుగుపూమొగ్గల రసముదీసి వసంతములాడుదురనుట), కు...ట - కుచ=స్తనములయందు, తుణిక=తూణీరమాత్రముండెడు, అంగరాగమాట=మైపూఁతయగుట, అనఁదె=స్వల్పమా, (అన్ని పుష్పములవలెఁ గొప్పలయందుండుటకంటె జన్ములకైఁ జేయట సామాన్యము గాదనుట), అటంచున్=అనుకొని, రాగిలినయట్టులు=రంజిల్లినభంగి, రాగిలి=రక్తిగలిగి, కింశుకిక్=మోదుగచెట్టునందు, విచ్చెన్=వికసించెను, ఎట్టనై మోదుగుఁబువ్వులు వికసిల్లెననుట.

ఉ. నైపుణిఁ జందనాద్రి గహ∘నద్రుమ సౌరభ వీచిఁ దామ్రప
ర్ణీపరిలబ్ధ మౌక్తికమ∘ణిప్రకరంబులు దోఁచి దక్షిణా
శాపవనుండు నల్లు వెదఁ ∘ జల్ల జనించెన కాక వీనికే
లా పొడమంగ నప్పొలప ∘ మప్పుడు నా వనిఁ దోఁచెఁ గ్రొన్ననల్.

టీ. దక్షిణాశాపవనుండు=దక్షిణదిగ్వాయువు, నైపుణిన్=నేర్పుచేత, తామ్రపర్ణీ=తామ్రపర్ణినదియందు, పరిలబ్ధ=గ్రహింపఁబడిన, మౌక్తికమణి=ముక్తామణులయొక్క, ప్రకరంబులు=సమూహములను, చం...చిన్ - చందనాద్రి=మలయపర్వతమునొక్క, గహన=అరణ్యమందలి, ద్రుమ=చందనవృక్షములయొక్క, సౌరభ=పరిమళముయొక్క, వీచిన్=తరంగమందు, తోఁచి = తోఁపఁజేసి, (తడిపి

యనుట), చల్లువెదక్=చల్లెడువెదయందు, (లోకమందు గొర్రివెద, చల్లువెద యని రెండువిధములు. వానిలో వరుసగా నేర్పడియుండునది గొర్రివెదయును, అంతట వ్యాపించియుండునది చల్లువెదయును గనుక చల్లువెదయన్నాఁడు.), చల్లక్=విత్తనము వేయఁగా, జనించెనకాక=మొలిచెనేకాని, అప్పుడు=అవసంతకాలమందు, వీనికిక్=ఈమొగ్గలకు, అపాలపము=అపాలుపు, (ముత్తెములవంటి రూపమును బరిమళమునట.), పొడమంగక్=పుట్టుటకు, ఏలా = ఏమిపని, నాక్ = అనునట్లు, క్రొన్ననల్ = క్రొత్తమొగ్గలు, వనిక్=వనములయందు, (జాత్యేకవచనము.), తోఁచెక్=కనుపడెను.

తా. వనములయందు ముత్తెములవంటి రూపము గలిగి పరిమళముతోడ మొగ్గలు పుట్టఁగా మలయమారుతము తామ్రపర్ణినదిలోని ముత్తెములేఁతి యవి మలయపృష్ఠ పరిమళ లహరీతరంగములలో నేర్పుగా ముంచి యవియే వెదఁబెట్టి చల్లిన కారణము చేత మొలకలెత్తినవేకాని లేనియెడ నీచెట్లమీఁది మొగ్గల కా శృంగార మేలవచ్చునని భావము. ఇట్లు చెప్పుటచేత మలయమారుత మొంకకర్షకుఁ డని ధ్వనించుచున్నది.

క. వీరుద్భిమిథునమేళన
కై రతిపతి యేయ దుస్సి ♦ హారితద్యుతిఁ బై
నా రెగయఁ బూటమరించిన
నారసముల మొనలనంగ ♦ నన లవి మించెక్. 115

టీ. వీ...కై - వీరుత్=లతలయొక్కయు, ద్రు = వృక్షములయొక్కయు, మిథున=ద్వంద్వముయొక్క-, మేళనకై=సంపర్కముకొఱకు, రతిపతి = మన్మథుఁడు, ఏయక్=బాణము వేయఁగా, దుస్సి=నాటి యీవలసుండి యావలికిఁబోయి, హరితద్యుతిక్=పచ్చనికాంతిచేత, పైక్=ఉపరిభాగమందు, నా రెగయక్=నారయొగసిపోవునట్లు, పూటమరించిన=అంకురించిన, నా...గక్ - నారసముల=నారాచములనియెడు బాణములయొక్క-, మొనలనంగక్=అగ్రములోయనునట్లు, నవలవి=అమొగ్గలు, (వ్యస్తవిశేషణము.), మించెక్=అతిశయించెను.

తా. లతావృక్షసంపర్కమునకై మన్మథుఁడాలతలను వృక్షములను దన నారసములచే నేయఁగా నవి యాలతావృక్షశరీరములలోఁదూఁతి వెన్నులయందు మొనలఁ జూపుచున్నవో యన్నట్లు మొగ్గలు బలిసెనని భావము.

చ. తనయుదరంబునం బొడమి ♦ తామ్రరుచిచ్ఛట లుల్లసిల్లఁ గో
ల్కొ-ను ధరణీజ సంతతికిఁ ♦ గోరక దంతము లించుకంత ని
క్కి-నయది యాదిగాఁగఁ జెలఁ♦గెక్ వనలక్ష్మి గడుం జెలంగఁగాఁ
జనుఁ బ్రియుఁడైన మాధవుని ♦ సంగతి మీఁదటఁ జాలఁ గల్గుటక్.

టీ. తనయుదరంబునక్ = తనగర్భమందు, పొడమి = పుట్టి, తా...లు - తొత్ర రుచి = ఆరుణకొంతులయొక్క, ఛటలు = సమూహములు, ఉల్లసిల్లగ = ప్రకాశింపఁగా, కో...కిక్ - కోల్కాను = వృద్ధిఁబొందుచున్న, (శిశువులుపుట్టినప్పఁ డెట్టిగానుండుటయు నానాఁటికి వృద్ధియగుటయుఁ బ్రసిద్ధము), ధరణీజ = వృక్షములనియెడు, సంతతికిక్ = సంతానమునకు, కో...లు - కోరక = మొగ్గలనియెడు, దంతములు = పండ్లు, ఇంచుకంత = కొంచెము, నిక్కినయది = అంకురించినది, అదిగాఁగక్ = మొదలుకొని, వనలక్ష్మి = వనలక్ష్మీయనియెడు పొలఁతి, కడుక్ = మిక్కిలి, చెలఁగెక్ = సంతోషించెను, ప్రియుఁడు = ఇష్టుఁడు, ఐన, మాధవుని = వైశాఖమాసమనియెడు పురుషునియొక్క, సంగతి = సాంగత్యమనియెడుసంపర్కము, మీఁదటక్ = భావికాలమందు, చాలక్ = చాలనట్లు, కల్గుటక్ = కల్గునను హేతువుచేతను, చెలంగఁగాఁజనుక్ = సంతోషింపఁదగును.

తా. లోకమందలి స్త్రీలు దమ సంతానమునకుఁ బండ్లు మొలిచెడువఱకు బాలింతలై పురుషసాంగత్యము లేకుండి పండ్లు మొలవఁగానే పురుషులు దమతో సంభోగింతురని సంతోషపడినట్లుగానే, వనలక్ష్మియు వృక్షములు చిగిర్చి వృద్ధియై మొగ్గలు పొడమిన కారణంబున వృక్షములు బిడ్డలనియును, మొగ్గలు వారిపండ్లనియును, వైశాఖమాసము తన పురుషుఁడనియును, ప్రకాశము సంతోషమనియును, నన్నట్లు చెలువయ్యె నని భావము. వనలక్ష్మియనియు, మాధవునిసంగతి యనియుఁ జెప్పుట వలన, లక్ష్మికి మాధవసాంగత్యము యుక్తమే యని భావము. బాలింతలకు బిడ్డలకు దంతములు మొలచు నంతఱవఱకుఁ బురుషసంపర్కము గూడదని స్మృతులయందుఁ బ్రసిద్ధము.

సీ. మును నన లక్ష్మిఁ బట్టి ♦ ముంగాళ్లముక్కుఁజో,
డనలఁ బీలిచి పసఁరొక్కినన విడిచి
పరువంపు విరి గొందు ♦ లరసి చాలై త్రోవఁ,
బెట్టి యీరము లీఁగు ♦ పిండుఁ దగిలి
క్రొవ్విరి దొలుత నొక్కఁడు గని యది వ్రాలు,
తఱి దాని నిలఁబడఁ ♦ దాఁకి గ్రోలి
యాకురాలుపుగండ్ల ♦ నానెడు నాస నిం,
తడుగూది బం కంటి ♦ యంగలార్చి

తే. యెట్టకేలకు నొకఁ డబ్బఁ ♦ బొట్టనిండ
గ్రోలి యది గాలిఁ గదలినఁ ♦ గూలు నగుచు

బ్రమదవనపాలికలు వేడ్క ♦ బట్ట నగుచు
మధుదినాదిక్షుధాభ్రీమ ♦ న్మధుపచయము. 117

టీ. మ...ము-మధుదినాది=వసంతర్తుప్రథమదినమందు, క్షుధా = ఆఁకలిచేత, భ్రీమత్=క్రమ్మరుచున్న, మధుపచయము=తేఁటిగుంపు, మును=మొదలను, ననల్=మొగ్గలను, తమికఁ=మోహముచేత, ముంగాళ్లఁ=అగ్రాంఘ్రులచేత, పట్టి = అవలంబించి, ముక్కు-బోడనలఁ=నాసికాబిలద్వయములచేత, పీలిచి=దూఁటికొని, పసరొక్కినఁ=పసరువాసనరాఁగా, విడిచి=వానివిసర్జించి, ప...లు-పరువంపు=పర్వములను, విరి=పూలుగల, గొంచులు=మూలమూలలు, ఆరసి=వెదకి, చాలై = గుంపుగొని, త్రోవఁజెట్టి=పోవుటను మార్గమఁబెట్టి, ఈరములీఁగ = పొదలుదూఁడు, పిండుఁ=సమూహమును, తగిలి=వెనుమట్టి, లోలుతఁ=ప్రథమమందు, క్రొవ్విరిఁ=క్రొత్తపుష్పమును, ఒక్కఁడు=ఒకభృంగము, కని = చూచి, ఆదిప్రాలుతీఁ= ఆదిమునరికొనునప్పుడు, దానిఁ=ఆభృంగమును, ఇలఁబడఁ = భూమియందుఁబడునట్లు, తాఁకి=తగిలి, క్రోలి=మకరందముఁబానముసేసి, ఆకురాలుపుగండ్లఁ=ఆకులురాలిన తొడిమలమొదళ్లియందు, ఆసెడునాసఁ=పానముసేసెడునాళచేత, ఇంత=కొంచెము, ఆడుగూఁది=పాదమునిలిపి, బంకఁ=ఆవృంతీమూలనిర్యాసము, అంటి = స్పృశించికొని, అంగలార్చి=కాలువెలుపలికిరాకభ్రీసపడి, ఎట్టకేలకుఁ=కొంతసేపునకు, ఒకఁడబ్బఁ=ఒకపుష్పముదొరకఁగా, పొట్టనిండఁ=కడుపునిండునట్లు, క్రోలి=మకరందపానముసేసి, ఆది=ఆపుష్పము, గాలిఁ = వాయువుచేత, కదలినఁ=చలింపఁగా, నగుచుఁ=నవ్వుచును, ప్రమదవనపాలికలు=శృంగారవనములను బరిపాలించెడు పొలఁతులు, పట్టఁ=పట్టుకొనుటకు, ఆగుచుఁ=చుర్చలములై వళపడుచు, కూలుఁ=క్రిందఁబడును.

సీ. మరుదూఢ మలయాహి ♦ గరధూమ్య లనుగళ,
న్మనసిజ రథపదాం♦జనకళికలు
త్రాసధావచ్ఛిశి♦రత్య క్తభావ్యముల్,
పికపంచమస్వరో♦ద్భేద వీణ
లబ్ధాగమస్మరం♦దాసార జంబువుల్,
హిందోళ సాక్షాన్ము♦కుందరోచు
లభిసారికాంతుకో♦ద్యన్నీల గుళికలు,
జాత్యసుల్లసనాత్త♦శాపతతులు

తే. చైత్రసంజీవనౌషధీజాతచేత
నాత్మజని హేతు తరుపునఁర్యాయి యువతి
కరవిధూతహసంతికేంగాలచయము
లళుల పబ్బుకలు వనుల నట్లాడఁ దొడఁగె. 118

టీ. మ...మ్య-మరుత్=వాయువుచేత,ఊఢ=వహింపఁబడిన,మలయ=మలయ పర్వతమందలి, అహి=సర్పములయొక్క , గర=విషమయొక్క, ధూమ్యలు=ధూమ సమూహములైనట్టియు, (వాయువశముచేతనే పొగలెగయుననియు విషధూమములు మిగుల నల్లనై యుండుననియు భావము.),అ...లు-అనుగళిత్=విడువకజాఱుచున్న, (ఇది యుంజన కళికలకు విశేషణము.), మనసిజ=మన్మథునియొక్క, రథపద=బండిచక్రములయందలి, అంజనకళికలు=కంటెనముద్దలయినట్టియు, (వసంతర్తువునందుఁ గ్రొత్తగా మరుఁడు వెడలెఁ గావునఁ దేనుచక్రముల కప్పుడు కంటెనవేయఁగా నాచక్రములు దిరుగునప్పు డా కంటెనముద్దలు జాఱుననుట.), తా్...ల్-త్రాస=భయముచేత, ధావత్=పాఱిపోవుచున్న, శిశిర=శిశిరర్తువుచేత, త్యక్త = విడువఁబడిన, బాష్పముల్=కన్నీళ్లైనట్టియు, (శిశిరర్తువు వెడలినప్పుడు దుఃఖించెననుట.), పి...లు-పిక=కోయిలలయొక్క, పంచమస్వర=పంచమ స్వరముయొక్క, ఉద్భేద=పుట్టుటకు, వీణలు=కస్తూరివీణలైనట్టియు, 'పికకూజితపంచమమ్' అని నిఘంటువు. వీణయందు పంచమస్వరముండుటకు 'శ్రుతిభ్యస్స్యు స్వరాష్షడ్జర్షభ గాంధార మధ్యమాః, పంచమో ధైవతశ్చాధ నిషాద ఇతిసప్తధా, తేషాం సంజ్ఞా స్సరిగమ పధనీత్యపరామతాః' అని సంగీతశాస్త్రము. అబ్దాగమత్ = వర్షాకాలమువలె నాచరించుచునున్న, మరంద=మకరందములయొక్క, అసార=ధారాసంపాతమునకు, జంబువుల్=నేరేడు పండులైనట్టియు, (వర్షాకాలమందు నేరేళ్లుఫలించుననుట, అబ్దాగమమనఁగా సంవత్సరాగమము, అబ్దాగమమే అబ్దాగమని శ్లిష్టరూపకము.), హిం...లు-హిందోళ=ఆకాలమందుఁ బాడఁదగిన విష్ణుప్రియమైనహిందోళరాగమునకు, సాక్షాత్=ప్రత్యక్షమయిన, ముకుంద=కతీవేల్పులయొక్క, రోచులు=శరీరకాంతులయినట్టియు, 'శిశిరస్య వసంతస్య సంధా హిందోళరాగకమ్' అని సంగీతశాస్త్ర ప్రసిద్ధము. కావున నప్పు డా రాగమునకు సంతోషించి ప్రసన్నుఁడైవచ్చి గోవిందుని శరీరకాంతులవలె నుండెననుట. అ...లు-అభిసారికా=ప్రియులకొఱకు సంకేత స్థానములను గూర్చి పోవుచుండెడు స్త్రీలయొక్క, 'కాంక్షార్థి నీతు యాయాతి సంకేతం సాభిసారికా'అని యమరము. అంశుక=వస్త్రములకు, ఉద్యన్నీలగళికలు = సద్యోవైళ్య సంపాదక ఘుటికా విశేషములు,(అభిసారికలు తమ గోపనార్థమై నీలవస్త్రములుధరింతురనుట), జా...లు - జాతి = జాజులవలన, అనుల్లసన = ప్రకాశములేకుండుటంబట్టి, అత్త=

పొందఁబడిన, శాప=తిట్లయొక్క, తతులు =సమూహములైనట్టియు, (వసంతర్తువందు జాజులు వికసిల్లవు గావున నవి వసంతుని దిట్టఁగా నాశాపములే యిట్లు వచ్చెననుట), చై...లు-చైత్ర=చైత్రమాసమనియొడు, సంజీవనౌషధీ=సంజీవనౌషధమునేత, జాత = ఉదయించిన, చేతన = చైతన్యముగల, ఆత్మ = తమయొక్క, జని = జన్మమునకు, హేతు=కారణములగు, తయ=వృక్షములనుగూర్చి, పునర్యాయి=మగిడిపోవుచున్న, యువతి=ఊవిదలయొక్క, కర=హస్తములచేత, విధూత=పాఱఁజల్లఁబడిన, హసంతికా=కుంపట్లయుందలి, ఇంగాల = బొగ్గులయొక్క, చయములు = సమూహములైనట్టియు, 'నిర్ధూ మాంగారధిరిత హసంతికాయంత్రస్యచ' అనిభోజరాజన్నట్లు, చలికాలమందు స్త్రీలు కుంపట్లెత్తియుండి వసంతర్తువు రాఁగానే చలిదీసిఱి గావున నాకుంపట్లు పారఁ జల్లగా నంబలి నల్లబొగ్గులకు వసంతర్తువనెడు సంజీవనౌషధము దగిలి ప్రాణములువచ్చి తమ జన్మములకు హేతువులగు వృక్షములను గూర్చి మరలఁ బోవుచున్న ట్లుండెననుట. ఆకులపక్కలు=తుమ్మెదలగుంపులు, వనులక =వనముల యందు, అట్టాడక=సంచరించుటకు, తొడఁగెక=ఉపక్రమించెను.

తే. ద్విజతఁ గాంచియు మధుసేవ ♦ విడువలేక
జాతిఁ బాసిన తేంట్లని♦స్వనముఁ గూడు
కొనుటనో యనఁ గోకిల♦స్వనము సెలఁగెఁ
దనకు మఱి పంచమత్వంబు ♦ దప్పకుండ. 119

టీ. ద్విజతఁగాంచియు = విప్రత్వమును బొందియును, 'పంతవిప్రాణ్డజా ద్విజా' అని నిఘంటువున్నదిగానఁ దుమ్మెదలు నండజము లగుటచేఁ బక్షులయ్యె ననుట. మధుసేవక=మద్యపానమును, విడువలేక = విసర్జింపలేక, (మకరందపాన మనుటయు నిది కోకిలపర్యాయ మైనప్పుడు ద్విజత్వమును వసంతర్తు సేవయనుట.), జాతిక=తమద్విజజాతిని, పా...క - పాసిన=విడిచిన, తేంట్ల=తుమ్మెదలయొక్క, నిస్వనముక=నాదమును, కూడుకొనుటనో = సంయోగించుటచేతనో, (తుమ్మెదలు మధుసేవవలనఁ గులభ్రష్టము లయినవనియును, (జాతినివిడిచె ననుట.), అనక=అనునట్లు, కోకిలస్వనము=పికస్వరము, తనకు, మఱి=పిమ్మట, పంచమత్వంబు = పంచమస్వరత్వమును, ఐదవ మహాపాతకుఁడగుటయును, 'పికశకూజితిపంచమమ్' అన్నట్లు పంచమ స్వరత్వమునుటయుఁ 'దత్సంయోగీచ పంచమ' యనున ట్లయిదవవాఁడ గుటయు ననుట, తప్పకుండక=తప్పిపోకుండునట్లు, చెలఁగెక=ఒప్పెను, (కోకిలము లకుఁ బంచమస్వరము స్ఫుటముగా వచ్చెననుట.)

ఉ. పూచినమావులం దవిలి ♦ పూవిలుజోదున కమ్మె మాధవుం
డేచిన కంక నాతఁ డవి ♦ యేకొనియే పథికావళీజయ

శ్రీచణుఁ డయ్యె నట్టిద యఁకృత్యముచే నగునట్టిపీడయుం
గోచరమౌ నై దైవ మనుఁకూలము నై పరుమేలు దీతీనఁ. 120

టీ. మాధవుండు=వసంతుఁడు, పూ...లఁ-పూచిన = శరీరముపూచిన, మా వుల=గుల్లములను, తవిలి=అంటి, ఏ...కఁ - ఏచిన=అతిశయించిన, శంకఁ= అనర్థశంకచేత, పూవిలుఁబోడునకుఁ=కుసుమకోర్కులకును, అమ్మెఁ=విక్రయించెను, (గుల్లములకు శరీరములు పూచెనేని యవి కీడుసేయుట యశ్వశాస్త్రప్రసిద్ధ మను టయుఁ బూచిన మామిళ్లనుటయును),అవియేకొనియేఁ=ఆ పూచిన మావులనే కొనియే, అతఁడు=అమన్మథుఁడు, ప...డు-పథికోపలీ=విరహిసమూహములొక్క, జయశ్రీ =జయసంపదయందు, చణుఁడు అయ్యెఁ=సమర్థుఁడయ్యెను, అట్టిద=అట్టిదేకదా, అకృత్యముచేఁ=దుష్కార్యముచేత, ఆ...యఁ-ఆసనట్టి=కలిగినట్టి, పీడయిన్ =ఆర్తియను, దైవమనుకూలమునై=దైవమనుకూలించియుండియు, పరుమేలు - పర= శత్రువులయొక్క, మేలు=మంచికాలము, తీతీనఁ=సమాప్తికాఁగా, గోచరమౌ నై= తనకుఁ గనుపడునా,(మావుల నమ్మినవాఁడు మాధవుఁడుగనుక దైవ మనుకూలమై యని చెప్పెను, దైవానుకూల్యమున్నప్పుడు జయ మెవ్విధమునానైనఁ గలుగునునుట.)

తా. వసంతర్తువునందు మామిడిచెట్లు తెస్సగాఁ బూచెనినియును,మన్మథుఁడా పువ్వులచేతఁ బథికులను జయించె ననియును భావము.కీడు చేయవలసిన పూచినమావులు జయప్రదము లయినట్లు చెప్పుటవలన వ్యాఘాతాలంకారము. 'స్యాద్వ్యాఘాతో తథాకారి తథాకారిక్రియేత చేత్' అని దానిలక్షణము. అవ్యాఘాతాలంకారము మావు లను తావున శ్లేషమూలకాభేదాతిశయోక్తిచేత ననుప్రాణితము గనుక నా రెంటికిని సంకరము దీని కర్థాంతరన్యాసాలంకారముతో సంసృష్టి.

మ. ఉరుళక్తి న్మధుమాసదోగ్ధ పిదుకఁ, జ్యోత్స్నగవీచంద్రమన్
స్ఫుర దూధఃపరివిముక్తమైన నిబిడఁజ్యోత్స్నాపయఃపూరముఁ
ద్వరియంబౌజీనగొజ్జెఁగ ల్గురియ ముఁన్నీరైన యక్కమ్మనీ
రు రహిం గూడిన నేర్పరించుగముఁలై, రోలంబకాదంబముల్.121

టీ. మధుమాసదోగ్ధ - మధుమాస = వసంతర్తువనెడు, దోగ్ధ = పాలుపిదుకు వాఁడు, ఉరుళక్తిఁ=మహాబలముచేత, పిదుకఁ=పిండఁగా, జ్యో...ముఁ - జ్యో త్స్నఁ=వెన్నెలరాత్రియనెడు, గవీ=గోవులయొక్క, చంద్రమఃచంద్రమామయనెడు, స్ఫురత్ = గొప్పదైన, ఊధఃపొదుఁగువలన, ప్రవిముక్తమైన=కురిసిన, నిబిడ= దట్టమైన, జ్యోత్స్నఁ=వెన్నెలయనెడు, పయః = పాలయొక్క, పూరముఁ = సమూహమును, వి...ల్-విరియంబౌజీన=వికసించిన, గొజ్జెఁగల్ = గొజ్జంగిపూలు, ఘరియఁ=వర్షింపఁగా, మున్నీరైన = సముద్రప్రాయమయిన, అక్కమ్మనీరు =

అమకరందమును, రహిన్ = సొంపుగా, కూడినన్ = కలిసికొనఁగా, రోలంబకాదంబముల్ - రోలంబ=తుమ్మెదలనియెడు, కాదంబముల్=కలహంసలు, గములై = గుంపులై, ఏర్పరించుచున్ = ప్రత్యేకపఱుచును. (వెన్నెలయందు గొజ్జెఁగపూఁదేనెను దుమ్మెదలు గ్రోలెననుటయు, హంసలు పాలు నీరు వేఱు పఱుచుటయు ప్రసిద్ధములనుట). రూపకాలంకారము.

ఉ. దిగ్గియ నంచ దూఁడు గొని ♦ తీర వనేతువువంకమీఁదుగా
నగ్గెడ ఫుల్ల కేసరముఁనందు వసింపఁగ నెక్కునూలిను
స్వగ్గము నం దనారత మఁరంద సరస్యరవిందగోష్ఠికిన్
వెగ్గల మాడుతేంట్లు మరుఁవింటికిఁ బూనె గుణద్వయత్వముఁ.122

టీ. దిగ్గియన్=దీర్ఘికయందు, (రూ. డిగ్గియ), అంచ = హంస, తూఁడు= కమలనాళమును, కొని = గ్రహించి, తీ...గాన్ - తీర = దరియందలి, వన = వనమయొక్క, ఇక్షువు = చెఱుకుయొక్క, వంకమీఁదుగాన్ = వంపుమీఁదుగా, అగ్గెడన్ = అగ్రాంతమందు, ఫు...దున్=ఫుల్ల = పుష్పించిన, కేసరమునందున్= పొన్నచెట్టునందు, 'పున్నాగఃపురుషస్తుంబుఃకేసరోదేవవల్లభః' అని నిఘంటువు. వసింపఁగన్ = వ్రాలఁగా, ఎ...మున్ - ఎక్కు=అచెఱుకునకెక్కినట్టి, నూలి=ఆ బిసనాళ తంతు సంబంధియగు, నున్ = నునుపైన,ప్రగ్గమున్ = సూత్రంబు, అందు =ఆపొన్నచెట్టున, ఆ...కిన్ - ఆనారత = ఎడతెగని, మరంద = మకరందమయొక్కయు, సరసీ=ఆడిగ్గియయందలి, అరవింద = కమలములయొక్క, గోష్ఠికిన్ = సమాజమునకును, వెగ్గలము = అధికముగా, ఆడు = సంచరించుచున్న, తేంట్లు = తుమ్మెదలును, మరువింటికిన్ = మన్మథుని ధనువునకు, గుణద్వయత్వమున్ - గుణ = గొనయములయొక్క, ద్వయత్వమున్ = జంటతనమును, పూనెన్ = వహించెను.

తా. ఒక సరస్సులోనుండి హంస తామరతూడు ద్రుంచుకొని దాని దరినున్న చెఱుకు వంకమీదుగా బొన్నచెట్టుమీద వ్రాలఁగా నాబిసనాళతంతువు లాచెఱుకునకుఁ దగులుకొని యది యొక యల్లెత్రాడుగాను, మఱియు నా పొన్న పూలమకరందము కొఱకు నా సరస్సునందలి కమలముల మకరందము కొఱకు నెడ తెగక చాలుగట్టి యాచెఱుకువంకమీదుగానే తిరుగుచున్న తుమ్మెద లొక్క యల్లె త్రాడుగాను, ఈరెండును రెండల్లెత్రాళ్లుగా మన్మథునికిధనుస్సయిన యా చెఱుకున కమరెనని యును, బాంథ విజయమునకై మన్మథుఁడు తన వింటికి బటువుగా రెండల్లె త్రాళ్లు వేసికొనె ననియు భావము.

చ. నిడుద మధూళిక ల్నడుమఁనే కొని తీఁగెలు సాఁగఁ జుట్టుకొం
* చడవిఁ గడార కాచకటఁకాకృతి సుళ్ళ మెలంగె గాడువుల్
జడగతి నధ్వనీనపరిఁమత్పటునిశ్వసితానలం బెదు
ర్పడ మఱి సార్చులై సుఱసుఁఱుం దుద సుళ్లుగ స్రుక్కెనో యనఁ.

టీ. ని...ల్ - నిడుద = పొడువులగు, మధూళికల్ = మకరందధారలను, నడుమనే=భూమినిబడకుండమధ్యభాగమున నే, కొని=గ్రహించి, తీఁగెలుసాఁగఁ= మకరందము జిగటగావునఁ దీఁగెలు సాఁగునట్లు, చుట్టుకొంచుఁ = వలయితములౌచు, గాడువుల్ = వాయువులు, అ...బు - అధ్వనీన=పథికులయొక్క, పరిషత్ = సమూహములయొక్క, పటునిశ్వసిత = నిట్టూర్పులయొక్క, అనలంబు = అగ్ని, ఎదుర్పడఁ = తనకెదురుగాఁగా, మఱి = పిమ్మట, సార్చులై = మంటలతోఁగూడినవై, సుఱసుఱుఁ=సుఱసుఱుయునఁగా, తుదఁ=అగ్రమందు, సుళ్లుగ=ఆవర్తములుగలుగఁగా, స్రుక్కెనో యనఁ=శోషించెనో యనునట్లు, ఆడవిఁ=అరణ్యమందు, కడార=కపిలవర్ణముగల, 'కడారఃకపిలఃపిఙ్గ' అని నిఘంటువు. కాచకటఁ=గాజుచుట్టయొక్క, ఆకృతి=ఆకారమువంటి యాకారముగల, సుళ్లిఁ = ఆవర్తములచేత, జడగతిఁ=మందగమనముచేత, మెలంగిఁ = సంచరించెను.

తా. పుష్పములనుండి జాలెడు మకరంద ధారలు క్రిందఁబడకుండ నడుమనే గ్రహించి తీఁగెలు సాఁగునట్లు వలయితములై గాజులవలెఁ గపిల వర్ణము గలిగి యడవులయందు వాయువులు సంచరింపఁగా విరహులయొక్క నిట్టూర్పుచి చ్చెదు అంపడఁగా మండుచున్నగ్రముల సుళ్లవలె ముడుఁచుకొని సుఱసుఱ స్రుక్కెనో యన్నట్లుండె నని భావము.

చ. కురిసిన క్రిందిపుప్పొడులఁ గొంచు నగంబుల మ్రోఁదిగై పిళం
గరుచులఁ గొన్ని పె ల్లెగసె గాడ్పులను శ్వేతి మాధవుండు రా
నెరవుగఁ బూవు సొ మ్మిడి వఁనేందిర భూమికి వెండి మెట్టదా
మరరవణంబు రాఁ గొన భృఁమద్గతులౌ మలుచుట్టులో యనఁ.

టీ. కు...లఁ - కురిసిన = పుష్పములనుండి రాలినట్టి, క్రింది = వృక్షముల క్రిందనున్న, పుప్పొడులఁ=పుష్పరజములను, కొంచుఁ=గ్రహించుచు, అగంబుల మ్రోఁదిగై=వృక్షములపైకిఁగాను, పిళంగరుచులఁ = పచ్చనికాంతులచేత, కొన్ని= కతిపయములను, గాడ్పులసుళ్లు = వాయువులయొక్క యావర్తములు, (కర్తృపదము.), పతి = భర్తయగు, మాధవుండు = విష్ణుఁడు, (వైశాఖమాసమునను), రాఁ = రాఁగా, ఎనేందిర = పనలక్ష్మి, పూవుసొమ్మి = పుష్పము లనియెడు,

* చడరి.

మి...బు-మెట్టదామర=స్థలకమలమనియెడు, రవణంబు=భూషణము, రాఁ=రాఁగా, భూషణము, భూమికి=నేలకు, ఎరవుగనిడి=ఎరవుగాఁబెట్టి, వెండి=మతీయు, కొనఁ=తీసికొనఁగా, భ్రిమద్గతులౌ-భ్రిమత్=తిరుగుచున్న, గతులౌ=గమనములుగల, మలుచుట్టులోయనఁ=చీలలోయనునట్లు, పెల్లు=అధికముగా, ఎగసెఁ=ఉద్గమించెను. సుల్లనుకర్తృపదమునకు 'సలోలోశ్చ' అను సూత్రముచేత నుల్లోపమై యీరూపము వచ్చెను.

తా. భూమికిని దనకును భర్తయగు మాధవుఁడు రాఁగా, వనలక్ష్మి తనకుఁగల పూవుసొమ్మును భూమికెరవుగాఁబెట్టి భూమికిఁగల మెట్టదామరయను వేఱొక వింతసొమ్ము తాను బెట్టుకొనఁగా మరలు దిరుగుచున్న మరచుట్టులో యునునట్లు చెట్లకొమ్మలం దాలిన పుష్పాడులు రేఁపికొని పచ్చని ఏన్నెగలిగి కొన్ని నుడిగాడ్పులు చెట్లపై కెగసె నని భావము.

చ. తరుణు లదోనిదాన మధుఁధార నన ల్వకుళాళి నింపఁగాఁ
దరుణుల మేము గామె యని తద్గతలై వనదేవత ల్సురం
ధర వకుళౌఘు మెల్లను నఁన లగ్నఁ గ్రాయఁగ నించుబుగ్గలఁ
దొరసె మధుప్రపూర్ణత మఁధూకముల బృథు పాండు పుష్పముల్.

టీ. తరుణుల్=యువతులు, అ...రఁ-అదోనిదాన-అదఃఈపుష్పములకు, నిదాన=ఆదికారణమయిన, మధుధారఁ=మద్యధారచేత, వకుళాళిఁ=పొగడచెట్లపఙ్క్తి-యందు, ననల్=పుష్పములను, నింపఁగాఁ=నిండింపఁగా, 'వకుళోముఖసీధు నా' అన్నట్లనుట, ఏము=మేము, తరుణులముగామె=యువతులముగామా, అని=అనుచు, తద్గతలై-తత్=ఆ వనమును, గతలై=పొందినవై, వనదేవతల్ = వనదేవతలు, సురఁ=మద్యముచేత, (మకరందముచేతననుట.), ధరఁ=భూమియందు, వకుళౌఘుము=పొగడలగుంపు, ఎల్లను=సమస్తమును, ననల్లనఁ=మొగ్గలుచేయునట్లు, క్రొయ్యఁగఁ=ఉమియుటకై, నిం...లు-నించు=నిండించియున్న, బుగ్గలు=పుక్కిళ్లు, అన్న ధూకములఁ=అను ఇప్పచెట్లయందు, పృ...లు-పృథు=పెద్దవియగు, పాండు=తెల్లనగు, పుష్పములు=పువ్వులు, మధుప్రపూర్ణతఁ - మధు=మకరందముచేత, ప్రపూర్ణతఁ=మిక్కిలి నిండియుండుటచేత, దొరసెఁ=పోలెను.

తా. ఇప్పపువ్వులు మిగులఁ దెల్లనై మకరంద భరితములై యుండఁగా దశవిధదోహదములలో నొకఁడైన ముఖసీధువుచేఁ దరుణులు పొగడచెట్లను బుష్పింపఁ జేయఁగాఁ జూచిన వనదేవతలు తామును దరుణు లగుట నారీతిగానే సమస్త వకుళ పృథుములను బుష్పింపఁ జేయుటకై యత్నపడి యుమియుటకై తెల్లని మద్యముఁ బుక్కిళ్లఁ బట్టియుండఁగా నా బుగ్గలవలెనుండె నని భావము.

చ. తరుణుల కొఁగిట న్ననుచుఁతమ్ము వృథా విరులెత్తి చేసె మో
పరులుగఁ జైత్రుఁ డంచుఁ దదఁభావమనోభవవహ్ని వెచ్చి ని
ర్భరమధుపాళిధూమము పఁరాగపు నీఱును దేనెగట్టెచా
దరుదుగఁ దాల్పఁగాఁ గొరవులైయొఱుగంబడెఁ గొన్నిభూజముల్.

టీ. త...టక్-తరుణుల=ఊనిదలయొక్క, కొఁగిటక్=ఆలింగనముచేత, న...మ్ముక్-ననుచు = పుష్పించునట్టి, తమ్ముక్=తమ్మును, (గోరింటలను), 'ఆలిఙ్గనా త్కృరవక' అన్నట్లనుట. వృథా=వ్యర్థముగా, విరులెత్తి=పుష్పములెత్తి, చైత్రుఁడు =వసంతర్తువు, మోఁపరులగక్=బరువుమోసెడువారిఁగా, చేసెక్=ఒనర్చెను, ఆంచుక్ =అనుచు, త...హ్నిక్-తత్ = ఆయువత్యాలింగనముయొక్క, అభావ=లేమిచేత, మనోభవ=మన్మథసంబంధియయిన, వహ్నిక్=అగ్నిచేత, వెచ్చి = దగ్ధములై, ని...ము-నిర్భర=నిబ్బరములైన, మధుప=తుమ్మెదలయొక్క, ఆళి=పఙ్క్తి=యసెడు, ధూమ ము=పొగయును, పరాగపు=పుష్పరజోమయమగు, నీఱును=భస్మమును, తేనెకట్టె చాఁదు=మకరందమనియెడు కట్టెచాఁదును, (పచ్చికట్టె కాలునప్పుడు లోపలినీరు పైకుబికి చాఁదుగట్టునటుట), ఆరుదుగక్=వింతగా, తాల్పఁగాక్=ధరింపఁగా, కొ న్నిభూజముల్=కొన్నిచెట్లు, కొఱవులై=ఆలాతములై, (కొరవులనఁగా గురువకము లు) ఒఱుగంబడెక్=నేలవ్రాలెను. (తాపభరముచే ననుటయుఁ బుష్పభరముచే ననుటయు.) ఆలాతమనునర్థమున శకటరేఫము. శ్లేషయందు రేఫద్వయము వ్రాశ్యము.

తా. కురవకశబ్దభవములై కొరవు లని చెప్పఁబడియెడు గోరింటలు స్త్రీల యాలింగనములచేతనే మేము పూయుదుమే యట్టి మమ్ము నీ చైత్రుఁడు బరువుచే టఁగాఁ దాను వృథా పుష్పింపఁజేసెనని యా స్త్రీల యాలింగనము లేకుండుటవలని మదనాగ్ని చేతఁ దపింప బడినందులకుఁ జిహ్నముగాఁ దుమ్మెదలు పొగ లెగసినట్లు ను, బుబ్బొడి బూదిరాలినట్లును, మకరందము దానిలోని నీరుపేరిన ల్లఁబడి చాఁదుగట్టి న ట్లుండఁగాఁ గొఱుగఁబడి తమపేరు సార్థక మగునట్లు కొఱవులవలె నుండెననియును, నాకులు మొదలగునవి కనుపడకుండునట్లు లెస్స పూచి యుండె వనియును భావము. ఆలం. గమ్యోత్ప్రేక్ష.

ఆ. ఫలశలాటు లురుల నళులకై తమకూడు
చెఱుప మావు లంటి చెలువ పిండు
మగుడ ననలు నింప మొగము గన్నులు నెట్టి
బాతె మిగుల శోక మైకములకు. 127

టీ. చెలువపిండు = సుందరీసమూహము, ఫలశలాటులు = పండ్లుగాయలు, ఉరులక్=రాలిపోవునట్లు, ఆళులకై=తేఁటులకొఱకు, తమకూడు=తము యాహారము

చఱుపక్=చెఱుపుటకై, మావులు=మామిడిచెట్లను, అంటి = స్పృశించి, 'కరస్పర్శేనమాకందా'యనునట్లనుట. మగుడక్ = మరల, ననలు=పుష్పములను, నింపక్=నిండింపఁగా, కోకపైకములకుక్ = చిలుక కోకిలల గుంపులకు, మొగము = ముఖమును, కన్నులు = నేత్రములును, మిగులక్ = అధికముగా, ఎఱ్ఱఁబాఱక్=కోపముచేత నెఱ్ఱనయ్యెను, (చిలుకలకు ముఖమును గోయిలలకుఁ గన్నులును వసంతర్తువు నందు మిక్కిలి యెఱ్ఱనైయుండుట ప్రసిద్ధమనుట). అలం. హేతూత్ప్రేక్షగవ్య.

మ. అతులప్రేమరసార్ద్ర యైోర్తు ప్రియహాస్యక్రీడ సంకేత వం
చితయై తత్క్షణజాంగజజ్వరమిళ్ళించ్చిత్తభ్రమం బూని నా
పతి నోవృత్తుమ కానవే యన సపుష్పం బయ్యెఁ గోఁ గంతలో
నతఁడు న్దోఁచిన నవ్వుడు న్వారిసెఁ బ్రాంతాంచన్న మేరుద్రువుక్.

టీ. అ...ర్ద్ర -అతుల=సమానమునలేని,ప్రేమరస=ప్రేమముడిచేత, ఆర్ద్ర=సరస యైన, ఓర్తు=ఒక్కఁ-నాతి, ప్రి...డక్-ప్రియ=తననాథునియొక్క, హాస్యక్రీడక్= పరిహాసక్రీడయందు, (దాఁగిలిమూఁతయనుట), సంకేత = సంకేతస్థానమందు, వంచితయై=మోసపోయినదై, త...బు-తత్క్షణజ=అప్పుడే పుట్టిన, అంగజ్వర=విరహజ్వరముతోడను, మిళిత్=కూడికొన్న, చిత్తభ్రమంబు=మనశ్చాంచల్యమును, ఊని=ధరించి, ఓవృత్తుమ=ఓచెట్టా, నాపతిక్=నానాథుని, కానవే=చూడవా, అనక్= అనిపలుక్కఁగా, గోఁగు=కర్ణికారము, సపుష్పంబయ్యెక్ = పుష్పములతోఁ గూడిన దయ్యెను, 'సల్లాపతఃకర్ణికారః' అన్నట్లనుట. అంతలోక్ = అపలుక్కొనునంతలో, అతఁడుక్ = ఆ ప్రియుఁడును, తోఁచినక్ = కానరాఁగా, నవ్వుడుక్ = నవ్వఁగానే, (ఆస్త్రీయనుట), ప్రాంతాంచన్న మేరుద్రువుక్-ప్రాంత=చేయవను, ఆంచక్=ఒప్పుమన్న, నమేరుద్రువుక్=సురపొన్నచెట్టును, విరిసెక్=పుష్పించెను. 'నమేరుర్వాసితేనచ'

తా. ఒకస్త్రీ తన నాథునిఁ గనుమఱించి వెదకుచు నొక కొండగోఁగును బలుకరింపఁగా నదియును, తననాథుఁడు గనిపించిన నాయింతి నవ్వఁగానే యాచేర వనున్న సురపొన్నచెట్టును బుష్పించె నని భావము.

తే. స్థాణు వొక్కండు మగవాఁడు ♦ దలక కుమియ
ఫల మొసఁగె నట్టె కినియక ♦ పద్మవదన
వదన సురఁ గూర్మి నొసఁగ నీవలదె పువ్వ
మైన ననుమాడ్కి నుమిసిన ♦ ననిచెఁ బొగడ. 129

టీ. స్థాణువు = మొద్దును, శివుఁడును, ఒక్కఁడుమగవాఁడు = ఒక్కపురుషుఁడు, తలఁకక=సంకోచింపక, ఉమియక్=ఉమ్మివేయఁగా, కినియక = కోపిం

పక, ఫలమొసఁగెక్ = పండిచ్చెను, (లోకనిచ్చెను), 'స్థాణూరుద్రఉమాపతిః' అని అమరము. స్థాణువుపైఁ బోయ కన్నప్ప యనువాఁడు పూజార్థము పుక్కిటి సుర నుమియఁగాఁ గోపగింపక కామితఫలమిచ్చెనఁట. ఇది శ్రీకాళహస్తి మాహాత్మ్యప్రసిద్ధము. అట్టె=అప్రకారమే, పద్మవదన=తమ్మివంటి మొగముగల యువిద, వదన సురక్ = తనసోటియందలిమద్యమును, కూర్మిక్ = ప్రేమచేత, ఒసఁగక్ = ఇయ్యఁగా, పుప్పమైననీవలదే=పూజేనియునీవలదా, అనుమాడ్కిక్ = అనియొడంబరితిచేత, ఉమిసినక్ = ఉమియఁగా, పొగడ=బకుళవృక్షము, ననిచెక్ = పుష్పించెను. 'బకుళో ముఖసీధుసా'

తా. ము న్నొక్క మగవాఁడు స్థాణువు పై నుమిసిన నతనికి ఫలమొసఁగి యుండఁగాఁ, దామరవంటి మోముగల యువతి పుక్కిటి సుర యొసఁగఁగాఁ బువ్వైన నియ్యవలదా? యున్నట్లు, పొగడపై నొకమనువ యుమియఁగా నది పూచెననిభావము.

తే. మధువుఁ గాంతలపుక్కిటి ♦ మధువుఁ బేళ్ల
యార్ష్యఁ బన సూఫఁ బొగడపై ♦ నెలయ దాన
విరిసెఁ దొల్లిటి దళములు ♦ విరులు జడిసె
దీన నగ్గెల్పునకు నుబ్బి ♦ తేటు లార్చె. 180

టీ. మధువుక్ = వసంతమాసమును, కాంతల = స్త్రీలయొక్క, పుక్కిటి= బుగ్గలయందలి, మధువుక్ = మద్యమును, పేళ్ల=సమాననామములచేతనైన, ఈర్ష్యక్ = ఈసుచేత, పస=తమతమ హెచ్చులను, చూపక్ = కనఁబఱుచుటకై, పొగడపైక్ = పకుళవృక్షముమీఁద, ఎలయక్ = వ్యాపింపఁగా, దానక్ = ఆవ్యాపించుటచేత, తొల్లిటి దళములు = మున్నున్నసైన్యములు, (ఆకులనుట), 'దళంశ స్త్రేభఛేచదే' అని నిఘంటువు. విరిసెక్ = విచ్చెను, (రాలెననుట), విరులు = తొల్లింటిపువ్వులు, జడిసెక్ = భయపడెను, (క్రొత్తపువ్వులు జడిగొనెననుట), దీనక్ = ఈహేతువుచేత, అగ్గెల్పునకుక్ = ఆవసంతవిజయమునకు, ఉబ్బి=సంతసించి, తేటులు = తనపక్షమునన్నతుమ్మెదలు, ఆర్చెక్ = సింహనాదముచేసెను. (ధ్వనిచేసెననుట)

తా. మధువను నామము వసంతర్తువునకును మద్యమునకుఁ జెల్లునుగావున, నా నామైక్య వైరముచేఁ దమతమ పస పొగడచెట్టుపైఁ గనుపింపఁగా, నువిదల పుక్కిళ్లి మధువుచేఁ బెరిగించి పుష్పించియున్న యాకులను బువ్వులను రాలిచి, వసంతర్తువు పొగడను మరలఁ బుష్పింపఁజేసెననియుము; మరలఁ బూచినపూల కలరి తుమ్మెదలు మ్రోసెననియును భావము.

ఉ. మేలొని కాంచినం భృగువు ♦ మెచ్చిన వానికి మర్త్య భార్యయా
శ్రీకి నివాస మై చెలిమి ♦ నేయుట నిట్టిప్రశాంతిగల్గె నో

కాకన నాతి దన్నవిఁ గానము నొంది వనస్థలస్థితా
శోకము సేసె మెచ్చునఁ బ్రసూనరజఃకనకాభిషేకముఁ. 131

టీ. తాఁచినఁ = తన్నినను, మేకొని=అంగీకరించి, భృగువుఁ = భృగుమహాముని, మెచ్చిన వానికిఁ = మెచ్చుకొన్నయా వెన్నునకు, మ...ర్య-మర్త్య=మనుష్యుఁడైనరామావతారమందలి, భార్య = గృహిణి, శ్రీ శ్రీకిఁ = ఐన శ్రీదేవియుగు సీతకు, నివాసమై=ఉన్కిపట్టై, చెలిమిసేయుటఁ=స్నేహముచేయుటచేత, ఇ...తి - ఇట్టి=ఈవిధమయిన, ప్రశాంతి = ఆధికశాంతి, కల్లైనోకాక=కలిగినదోకాక, అనఁ=అనునట్లు, నాతి=ఒకయింతి, తన్నినఁ=తన్నఁగా, వికాసమునొంది=వికసిల్లి, 'ఆశోకశ్చరణాహత్యా' యన్నట్లనుట. వ...ము - వనస్థల=వనప్రదేశమందు, స్థిత=ఉన్నట్టి, ఆశోకము = ఆశోకవృక్షము, మెచ్చునఁ=సంతుష్టిచేత, ప్ర...ముఁ-ప్రసూనరజఃపుష్పాడియనియెడు, కనకాభిషేకముఁ, చేసెఁ=ఒనర్చెను.

తా. తొల్లి భృగుమహాముని తన్నఁగాఁ గోపింపక మెచ్చుకొన్న విష్ణుదేవునికి, రామావతారమందు భార్యయైన సీతాదేవికి లంకయందు నివాసస్థానమై చెలిమిచేయ నా సంబంధముచేతఁ దనకు నట్టి శాంతగుణము గలిగెనో యనునట్లశోకవృక్షము దనొక్క నాతి దన్నఁగా బుష్పించి పచ్చని పుష్పాడిచేత నాయింతికిఁ గన కాభిషేకముఁ జేసి నట్లుండె నని భావము.

మ. అళు లేతద్వదనేందురాగ మిళనా ప్రాదుర్భవత్కోరకం
బుల తేనెల్నుధ లంచు రా నొకతె నెమ్మోమెత్తఁ జైత్రంపుఁ బు
వ్వులలోఁ దద్గుణు లయ్యె గంధఫలిఁ బూవ్వుల్పట్టి పోఁదోలె నా
చ్చెల చేనై తఱి చెందుఁ దల్లి బడికో లట్లాటయే కామహిఁ. 132

టీ. ఒకతె=ఒక్కనాతి, నెమ్మోమెత్తఁ = ముఖమెత్తఁగా, అళులు = తుమ్మెదలు, ఏ...ల్-ఏతద్వదనేందు-ఏతత్ = ఈనాతియొక్క, వదన=ముఖమనియెడు, ఇందు=చంద్రునియొక్క, రాగ=రక్తితోడ, మిళనా=కూటుటచేత, ప్రాదుర్భవత్=పుట్టుచున్న, కోరకంబుల=మొగ్గలయొక్క, తేనెల్=మకరందములు, సుధలంచుఁ=అమృతములని, (తియ్యనై యుండు నని యనుట), 'ముఖరాగేణచంపకః' అనునట్లనుట చైత్రంపు బువ్వులలోఁ=చైత్రుఁడువికసింపఁజేసిన పుష్పములలో, తద్గుణులయ్యెఁ=ఆకాంతాముఖగుణములే కలవియయ్యెనా యనికాకువు, (కాలేదనుట), గంధఫలిఁ=సంపెఁగయందు, పువ్వుల్పట్టి=పుష్పము లుదయించి, చేదై=తిక్తమై, పోఁదోలెఁ = వెడలఁగొట్టెను, ఒచ్చెల=ఇదిభేదోక్తి, ఎంచుఁ = ఎచ్చటనైనను, మహిఁ=భూమియందు, తఱిచు=బహుళముగా, తల్లిబడికోలట్లపుటయే కాఁ=తల్లివలె

నగుటయొక్కటా, (ఈ పద్యము ప్రథమపాదమందాబుపక్లేపముచేత యతినిర్వహింప వలయును).

తా. ఒక్కస్త్రీ మొగమెత్తఁగా దాని ముఖచంద్రసంయోగమువలనఁ బుట్టిన సంపెంగ మొగ్గలలోని మకరందము చంద్రసుధవలెనే తియ్యఁగా నుండునని తుమ్మెదలురాఁగాఁ జెట్టునఁ బుట్టుటచేఁ బూర్వపు గుణమే కలిగి సంపెంగ పువ్వులు తుమ్మెదలకు మిక్కిలి చేఁదై చేరకుండఁ బాఱిపోలేను; బిడ్డలకుఁ దల్లి గుణమే యుండునని భావము.

చ. అలరెఁ బ్రియాళు వోర్తు ప్రియమాట వసంతముఁ బాడ నప్పు డ
వ్వేలఁది సపత్ని భక్తికిని వేల్పులు మెత్తురు గాన రాగమ
ఖ్ఖలమునఁ దన్నుఁ బాడఁగ వసంతుఁడు దా దయచేసెఁ గాక యా
యెలె నిజశక్తి నా యనుచు నీపసకుం గొదవైఱ్ఱె నీసునఁ. 133

టీ. ఓర్తు=ఒక్కఁటె, ప్రియమాటక్ = తనకిష్టమాటవలన, వసంతముక్ = వసంతరాగమును, పాడక్ = గానముసేయఁగా, ప్రియాళువు = ప్రేంకణపుఁజెట్టు, అలరెక్=పుష్పించెను, 'వసంతస్సహాయస్తు వసంతర్తుప్రియస్తే' అనుసంగీతశాస్త్ర సంప్రదాయమునఁ బాడఁగా, 'గీత్యాప్రియాళు ర్నితరాం' అన్నట్లు పుష్పించె ననుట. అప్పుడు = అకాలమందు, అ...త్ని - అవ్వేలఁది=అపాడినచేడెయొక్క, సపత్ని=సవతి, వేల్పులు=దేవతలు, భక్తికిని, మెత్తురుగానక్=మెచ్చుకొందురుగావున, రాగము=వసంతరాగము, అక్ఖలమునక్=అను నెపముచేత, తన్నుక్=ఆవసంతుని, పాడఁగక్=గానముసేయఁగా, వసంతుఁడు, తాక్=తాను, దయచేసెఁగాక=కృపచేసెనుగాని, ఈప్రియాళువును బుష్పింపఁజేసెనుగానియనుట. నిజశక్తినా-నిజ=ఈ విడయొక్క, శక్తినా = పాపర్థ్యముచేతనా, ఆయెలె = అప్పడేయాయెలే, ఇది నిస్సారార్థకము. అనుచుక్ = అనిపల్కుచు, ఈపసకుక్ = ఈ పాటఁబాడి పుష్పింపఁజేసినసారస్యమునకు, ఈసునక్=సవతియందలి యీర్ష్యచేత, కొదవైఱ్ఱెక్=కొఱఁతను ఆరోపించెను.

తా. ఓర్తు వసంతరాగముఁ బాడఁగాఁ బ్రేంకణము పూచెను; దానికిఁ గాస్త్రీయొక్క సవతి మెచ్చుకొనక యీసుచేత వేల్పులు భక్తికి మెత్తురు గావున, వసంతమునియొడు తనపేరుగల రాగముచేతఁ దన్నుఁ బాడఁగా, నావసంత దైవతమే యీచెట్టును బుష్పింపఁ జేసెనుగాని, యీపె కింత సామర్థ్యమా యని నిరసించె నని భావము.

తే. ఆధరసుధఁ బ్రాణి జతఁబ్రాణి ♦ యగుచు మాక్తి
కాండమాలిక నిడెను నాసాగ్రమాక్తి

కంబ యనఁబూలు ననలిచ్చె ♦ గతజరత్పు
మంపు వావిలిమొగ మూర్పు ♦ నింప నోర్తు. 134

టీ. ఓర్తు=ఒక్క-తె, మొగమూర్పు=మొగమునందలి యుచ్ఛ్వాసమును, నింపఁ=నిండింపఁగా, 'సిందువారోముఖానిలాత్' అనునట్లనుట. ఆధరసుధఁ=ఆధరమందలి యమృతస్పర్శముచేత, ప్రాణిజతఁ=ప్రాణముగల ముత్తెపుఁ జిప్ప ఎలనఁ బుట్టినదగుటచేత, ప్రాణియగుచు=తానును ప్రాణము గలదగుచు, నాసాగ్రమౌక్తికంబ-నాసా=ఆపాలఁతిముక్కు-యొక్క-, అగ్ర=కొనయందలి, మౌక్తికంబ=ముక్తాభూషణమె, మౌ...కీఁ - మౌక్తికాంత=ముత్తెంపుగ్రుడ్లయొక్క-, మాలికఁ=పఙ్క్తిని, ఇడెను=పెట్టెను, అనఁ=అనునట్లు, గతజరత్పువంపు-గత=రాలిపోయిన, జరత్=ముదురుమైన, సువంపు=పువ్వులుగల, వావిలి=నిర్గుండీవృక్షము, చాలునన లిచ్చెఁ=శ్రేణిగానుండు మొగ్గలనీ సెను.

తా. ఒక్క- మగువ నిట్టూర్పు నింపఁగా దానివలనఁ బువ్వులు రాలిపోయిన వావిలి చెట్టునంనుఁ గ్రొత్తగా శ్రేణిగట్టి మొగ్గలు గనిపించె ననియు; నవి యాస్త్రీ యొక్క- యధరమందలి యమృత స్పర్శముచేతఁ బ్రాణముగల ముత్తెపు జిప్పలో దాను బుట్టియున్న కతంబునను, దానును ప్రాణముగలదై యా సెలఁత నాసాభూషణ మగు మౌక్తికము పాలుగా ముత్తెపు గ్రుడ్లు పెట్టి నట్లుండె ననియును భావము.

చ. ఘనమగు నాకురాలి తిలకం బతిరిక్తత నున్న నోర్తు లోఁ
గనికర మూని కన్నుఁగవఁ ♦ గాయజుఁ డిల్లడ యిడ్డ తూపులే
యనువుగ నించెఁగాక మఱి ♦ యంటక ముట్టక యొక్క-చేష్టలే
క నెగడెఁ జూడ్కి- నంట యిది ♦ గల్ల నఁగా నలరించెఁ జూపులక.135

టీ. ఓర్తు=ఒకయింతి, ఘనమగు=దట్టమైన, ఆకురాలి, తిలకంబు=బొట్టుగు చెట్టు, అతిరిక్తతఁ=మిక్కిలిదారిద్ర్యముచేత, ఉన్నఁ=ఉండఁగా, లోఁ=మన స్సులో, కనికరము=కారుణ్యమును, ఊని=వహించి, కన్నుఁగవఁ=తనశ్రేత్రద్వయ మందు, కాయజుఁడు=పూవిల్తుఁడు, ఇ...లే-ఇల్లడయిడ్డ=దాఁచియుంచిన, తూఁపు లే=బాణములే, అనువుగఁ=సొగసుగా, నించెఁగాక=ఈపె నిండించెఁగాని, మఱి= లేనియెడ, అంటకముట్టక=తగులకతాఁకకయే, (ఇదిజాత్యుక్తి), ఒక్క-చేష్టలేక= ఒకవ్యాపారములేక, చూడ్కి-క=చూపుచేత, నెగడెనంట=వృద్ధియయ్యె ననుట, ఇది=ఈపల్కు, కల్లనఁగా=అసత్యమునట్లుగా, చూపులఁ=వీక్షణములచేత, అలరిం చెఁ=పుష్పింపఁజేసెను, 'తిలకోవీక్షణేనచ' యన్నట్లనుట.

తా. ఒక బొట్టుగుచెట్టున నాకులు రాలి బీదగిలి యుండఁగా, నోర్తు కరంబు గనికరంబున దానిఁ జూడఁగా నప్పుడే తప్పక విప్పగల గొప్పపువ్వు లుప్పతిల్ల, నది

మదనుని యింప గుదలు దాఁచియున్న యాచకోరలోచన లోచనంబులందలి యా
ములుకులు మరల వెడలించి యీ తిలకంబుపై నెలయించెఁ గాని, లేకున్న నీశోక
నటకముట్టకయే చిట్టలుం చెట్టకయు యుట్టిపడ్డట్లు లిట్టు పువ్వులు పుట్టుట కల్లయని
యెల్ల రను నట్లొప్పియుండె నని భావము.

తే. సాంద్రమకరందవృష్టి రసాతలంబుఁ
దొరఁగు పువ్వుల భువియుఁ బూధూళి నభము
నీక్రమత్రయి మాధవుఁ డాక్రమించె
నురువిరోచనజనిత మహోష్మ మడఁగ. 136

టీ. సాం...ష్టి - సాంద్ర = తఱుచైన, మకరంద = పూఁదేనియలయొక్క, వృష్టి=వానచేత, రసాతలంబుక్ = పాతాళమును, తొరఁగు=రాలుచున్న, పువ్వులన్ =పుష్పములచేత, భువియుక్ =భూమిని, పూధూళిక్ =పుష్పరజముచేత, (మిశ్రసమాసము), నభముక్ =ఆకాశమును, ఈక్రమత్రయిక్ -ఈ=ఈ చెప్పఁబడినమకరందపుష్పరజము లనియెడు, క్రిమ=పాదవిక్షేపములయొక్క, త్రయిక్ =మూఁటిచేత, మాధవుఁడు=ఏసంతుఁ డనియెడు త్రివిక్రముఁడు, ఉ...ము-ఉరు=విస్తారమైన, విరోచన=సూర్యునిచేత, జనిత=పుట్టింపఁబడిన, మహోష్మము=మహాతాపము, విరోచనజనిత=విరోచనసుతుఁడగు బలిచక్రవర్తియొక్క, మహోష్మము=మహాప్రతాపము, ఆడఁగక్ =కాంతిఁబొందునట్లు, ఆక్రమించెక్ =త్రిలోకముల నాక్రమించెను.

తా. మాధవుండని విష్ణునకుఁ దగిన పేరుగల వసంతుఁడు, సూర్యప్రతాపము బలిప్రతాపమువలె నడఁగునట్లు, పాతాళమర్త్య స్వర్గలోకములను వరుసగా మకరందపుష్పరజములచేత మూఁడడుగులచేత నాక్రమించెనని యును, వసంతర్తువనఁగ సూర్యుఁడంత విస్తారముగా వేఁడిమిఁ జూపఁడనియును భావము. ప్రకృత వసంతవర్ణనముచేత నప్రస్తుత త్రివిక్రమ పరిస్ఫూర్తి గలుగుటవలన సమాసోక్త్యలంకారము.

క. ఓడుకొనఁ బడు మధూళిక
యోడికలకుఁ గ్రిందఁ గ్రిమ్మియుండెడు తేంట్లక్
నీడలు దరిగియుఁ దిరుగని
జాడఁ దరు ల్వాలిచె నవ్వసంతపువేళక్. 137

టీ. ఓడుకొనక్ =భూమియూటపట్టునట్లు, ప...కక్ -పడు=నశించుమన్న, మధూళిక=మకరందధారలయొక్క, ఓడికలకుక్ =ప్రవాహములకు, క్రిందక్ =అధోభాగమందు, క్ర...ట్లక్ - క్రిమ్మియుండెడు=ముసరుకొన్న, తేంట్లక్ =తుమ్మెదలచేత, నీడలుదిరిగియు=ఛాయలు ప్రొద్దువెంబడి మఱియొకదిక్కునకుఁ దిరిగియును,

తిరుగనిజాడక=తిరుగనిరీతిగానే, తరుల్=వృక్షములు, అవ్వసంతపువేళక=ఆవసంత కాలమందు, పొలిచెక=ఒప్పెను.

తా. ఆవసంతర్తువునందు మకరంద మధికమై స్రవింపఁగా నావాసనకుఁ జెట్ల క్రింది భూమిమీఁదఁ గుమ్మెదలు గ్రమ్ముకొని లేవక నల్లనై యుండెఁ గావున బ్రొద్దు వెంట నీడలు దిరిగినను దిరుగనియట్లే యొచోట్లు నీడలవలె నుండె నని భావము.

చ. శతదళమంజరీ ధవళ ♦ చైత్ర నిశామల చంద్రికోష్ణముల్
వృత వియదంత కేళి వన ♦ వృక్ష లతాంతరజచ్ఛట స్ఖళం
కిత గని కామినీ కమన ♦ కేళియుఁ బోఁ జెడవా నగాటవీ
కతక పరాగ మొక్కఁ డెసఁ ♦ గ్రమ్మి యనచ్ఛత మాన్పకుండినక.

టీ. శ...ల్-శతదళ=తెల్లదామరపుష్పములయొక్క, మంజరీ = గుత్తులవలెనే, ధవళ=తెల్లనైన, చైత్ర=చైత్రమాససంబంధినులగు, నిశా=రాత్రులయందలి, అమల=స్వచ్ఛమైన, చంద్రికా=వెన్నెలయొక్క, ఓష్ణముల్=జలప్రవాహములు, 'ఓష్ణోవితానే వేణ్యాంచ' అని నిఘంటువు. వృత=ఆవరింపఁబడిన, వియదంత=ఆకాశప్రదేశముగల, కేళివన=ఉద్యానవనములయందలి, వృక్ష=చెట్లయొక్క, లతాంత = పుష్పములయొక్క, రజఃపరాగములయొక్క, ఛటక=సమూహమునెత్తి, కళింకిక = బురుదగలుగుటను, కని=పొంది, న...ము - నగాటవీ - నగ=పర్వతములయందలి, ఆటవీ= ఆడవులయందలి, కతక=చిల్లచెట్లయొక్క, పరాగము=రజము, ఒక్కఁడెసక = ఒకదిక్కునందు, క్రమ్మి=వ్యాపించి, ఆవచ్ఛతక=స్వచ్ఛముగాకుండుటను, మాన్పకుండినక=పోఁగొట్టకుండుటచేత, కామినీకమన=వితీవిటులయొక్క, కేళియుక = క్రీడయును, పోక=పోవునట్లుగా, చెడవా=చెడిపోవా, (పోవునఁట).

తా. తెల్లనైన చైత్రమాస రాత్రులయందలి వెన్నెల లనియెడు నిర్మలోదక ప్రవాహము లుద్యానవనములలోని పుప్పొడుల తిప్పలచేతఁ గలఁగినవై యుండఁగా నవి తేఱుట కొకమూలను గొండల యడవులలోని చిల్లచెట్ల పుప్పొడులు వ్యాపించి యా కలఁక దీర్చి యా నీరు దేర్చిన వెన్నెలయుండునే కాక, యట్లు చేయకుండిన నాప్రవాహములు వితీవిటుల క్రీడల కుపయోగింపక తాముం జెడిపోవు నని భావము. (బురదనీటిలోఁ బిల్లపాఁడిరాల్చిన నీరుతేఱుట ప్రసిద్ధము).

సీ. శైత్యపాండిమలు దుఃషారాంతమునఁ జేరె,
నిరులుఱొ ద్దాగ్రహపంధిరుల విరుల
వలయగానముల యుక్తకార్శ్యమునఁ జేరె,
మలయంపుఁ గమ్మవీఁవలులనలుల

సౌరభోల్లాసముల్జాతి గ్రుంగఁగఁ జేరె,
నలరారు గొదమ కోయిలలను నెలను
స్ఫుట జటామస్కరంబులు శ్రుతిచ్యుతిఁ జేరె,
నందన ప్లక్ష సంతతుల వృతుల
తే. స్వభృతపరభృత వినుత రసాలపరిష
దవహరమాక్ష్ణప బహుచరహఃప్రహరవిహర
మాణ మానవతీ పరిష్వ్లానిమాని
వారి వారిజ వనగంధవాహ మెలసె. 139

టీ. తుషారాంతమునకు-తుషార=మంచుయొక్క, అంతమునకు = వాళ్ళకాల మంను, (శిశిరర్తువుగడవఁగాననుట), శైత్యపాండిమలు=చల్లఁదనమును దెల్లఁదనమును, (ఇవి మంచిగుణములు), ఇరులుకొఁక =చీఁకట్లు గ్రమ్మఁచునున్న, ద్రాక్షపందిరులక్ = ద్రాక్షా కాయమానములయందును, వియులక్=పుష్పములయందు, చేరెక్ = ప్రవేశించెను. (ద్రాక్షపందిళ్లు బలసి యల్లికొనెఁ గావున నచ్చటఁ జల్లదనమును, పుష్పములు వికసిల్లఁగా నందు దెల్లఁదనమునుజేరె ననుట),ఆ...నక్ - ఆయుక్తుల=ప్రియులతోఁ గూడికొనిన విరహముగలస్త్రీలయొక్క, కార్శ్యమునకు = కృశించుటయందు, వలయుగానములు=వారియొక్కకంకణములును సంగీతములును, మలయుంపు=మలయ పర్వతసంబంధులగు, కప్ప్ర=పరిమళించుచున్న, వీవలులక్ = వాయువులయందును' ఆలులక్=తుమ్మెదలయందును, చేరెక్=ప్రవేశించెను, (విరహముచేత స్త్రీలు కృశింపఁగా వారి కంకణములు దూసి పోయెననియుఁ, జింతచేత గానములు మానిరనియు, నా చిహ్నములు వరుసగా సుడిగాడ్పులయందుఁ గంకణత్వమును దుమ్మెదలయందు గానమును జేరెననుట,) జాతి = జాజి, (జాత్యేకవచనము), క్రుంగఁగక్ = అడఁగిపోఁగా, సౌరభోల్లాసముల్ = వానియొక్క పరిమళ ప్రకాశములు, అలరారు= పుష్పించుచున్న, కొదమకోయిలలను=గున్నలయిన కోవిదెచెట్లయందును, (పరిమళమనుట), నెలను=చంద్రునియందును, (ప్రకాశమనుట), చేరెక్ = ప్రవేశించెను, ప్రతిచ్యుతిక్-ప్రతి = సన్న్యాసులయొక్క, చ్యుతిక్ = జాఱుటచేత, (వసంతర్తువురాఁగానే సన్న్యాసులు ప్రతిమను గాపాడుకోఁజాలక పోయిరనుట), స్ఫుట=స్పష్టములగు, జటా=వారియొక్కజడలును, మస్కరంబులు = వేణుదండములును, నందన= ఉద్యానములలోని, ప్లక్ష=జువ్విచెట్లయొక్క, సంతతుల్ = సమూహములయందు, (జటా స్వరూపములుగ నూడలు దిగెననుట), వృతులక్=ఆవరణములయందు, (వేలుగులవెదుళ్లు గానవచ్చెననుట), 'వేణుమస్కరతేజసా' అనియును 'ప్రాచీనంప్రాంతోవృత్తి' అనియు నిఘంటువులు. చేరెక్ = ప్రవేశించెను, స్వభృత = తమచేతఁ

బోషింపఁబడిన, పరభృత = కోయిలచేతను, వినుత = శ్లాఘింపఁబడిన, రసాల= తియ్యమామిళ్లయొక్క, పరిషత్=గోష్ఠులయందు, ఆహరహఃదినదినమును, క్లృప్త= చేయఁబడిన, బహు=ఆనంతములగు, రహః = ఏకాంతములందలి, ప్రహర=జాముల యందు, విహరమాణ=విహరించుచున్న, మానవతీ = ఈలుపుటాఁడియొక్క, పరిమ్లానిమ=హొసైచ్చనబడలికను, అనివారి = మిక్కిలినివారించుచున్న, వారిజవనగంధ వాహము=కమల వనములమీఁదుగా వీచెడు వాయువు, ఒలసెక్=విసరెను.

శా. మామిడితోఁటయుండఁ గోయిలలు చిగుళ్లఁగొఱకు గుంపులు గూడి హా యఁచుండఁగా నవియనియెడు గడియారములచేఁ బ్రొద్దులు గడపుచు స్త్రీలుండఁ గా వారి బడలికలు వాయుపుట దీర్చునని భావము. కడమ సుగమము. పర్యాయాలం కారము. 'పర్యాయోయదిపర్యాయేణైకస్యానేకవర్ణన' మ్మని దానిలక్షణము.

ఉ. సారెకుఁ గీరము ల్పలరఁ సాలము శాఖలలోనఁ ద్రిమ్మరం
గా రహిఁ దన్మధూళికకుఁ గా నళిపఙ్క్తులు వెంట గ్రుమ్మరం
గా రొదమించె నందుఁ జిలుఁక ల్వనలక్ష్మియుఁ దద్వచస్సుధాం
ధోరుచు లానఁగా నరపఁణు ల్జనుల ట్లిడి పెంపఁగా బలెఁ. 140

టీ. సారెకుఁ = మాటిమాటికి, కీరములు = చిలుకలు, ఫల = పండియున్న, రసాలము = తియ్యమామిడియొక్క, శాఖలలోనఁ=కొమ్మలలోపల, త్రిమ్మరంగాఁ=సంచరించుచుండఁగా, రహిఁ=శృంగారమును, తన్మధూళికకుఁగాఁ=తత్=ఆఫలములయొక్క, మధూళికకుఁగాఁ=రసధారకుఁగాను, అళిపఙ్క్తులు= తేటిచాల్లు, క్రుమ్మరంగా=తిరుగఁగా, అందుఁ = ఆవనమందు, వనలక్ష్మియుఁ= తద్వచస్సుధాంధోరుచులు-తత్=ఆచిలుకలయొక్క, వచఃపలుపలనెడు, సుధాం ధఃఆమృతరూపమగునన్నమియొక్క, రుచులు = చవులను, ఆనఁగా = ఆస్వాదించుటకై, జనులల్ల = భూప్రజలవలెనే, సరపణుల్ = గొలుసులను, ఇడి=మనిచి, చిలుకల్=చిలుకలను, పెంపఁగాబలెఁ=పెనుచుచున్నట్లు, రొద=ధ్వని, మించెఁ= అతిశయించెను.

శా. పండిన తియ్యమామిడి కొమ్మలలోఁ దిరుగుచున్న చిలుకల వెంబడి తుమ్మెదలు మెఱలఁగా నవి సరపణులనలె నుండెఁ గావున, వనలక్ష్మియుఁ జిలుకల పలుకులు విని యిలరుటకై మనుష్యులవలెనే చిలుకలకు గొలుసులు వేసి పెనుచు చున్నట్లుండఁగాఁ జిలుకలు రొదసేసె నని భావము.

సీ. వ్రతిహంతృతాత్తకీటత చన్న భృంగసం,
ఘపుటంగములచేతఁ గాయమెత్తి

యమదిశాగత మరుఁత్పాణియై *దదళిరం,
గస్థలాబ్జినిఁ దమ్మిఁకన్ను దెఱచి
ప్రాంతపుల్లామ్ర సంశ్రయి తచ్చటాహూతా,
ద్గతి లేచి చెలిఁ జైత్రుఁ గౌఁగిలించి
యురు పరాగపుశాటిఁ నుద్దండ వాప్యుత్స,
లసద్వతీధు రఁత్యసృముడిపి
తే. క్రమ్మఱిఁ బలాశ కటకాముఁఖమునఁ గీర
చలితశాఖాస్ఫుటాశోకఁకరముఁ గూర్చెఁ
దద్ర్పతికిఁ గాగఁ జలికాలఁ దన్నిమంచు
పాండురాంగుండు విడిచిపోఁ బ్రదికి మరుఁడు. 141

టీ. మరుఁడు = మన్మథుఁడు, ప్రా...త - ప్రతి=ప్రతములుగల వారియొక్క, హింతృతా=హత్యచేతను, ఆత్త=సంభవించిన, కీటత=పురుగగుట, చన్నక=పోఁగా, భృం...తక-భృంగసంఘపు=తేఁటిగుంపులనెడు, ఆంగములచేత = అవయవముల చేత. కాయమెత్తి=(తాను), దేహమెత్తి,(సన్న్యాసులను జంపుటచేఁ బురుగు జన్మము పచ్చెనను), ముు...ణి-ఐ - యమ=యమునియొక్క, దిశా = దిక్కువలన, ఆగత=వచ్చినట్టి, మరుత్ =వాయువుచేత,ప్రాణి ఐ=ప్రాణములుగలవాఁడై, త.. ళిక-తదళి=మున్ను చెప్పఁబడినతుమ్మెదలకు, రంగస్థల = నృత్తస్థలమైన, అబ్జినిక=కమలలతయంను, తమ్మి=తామరయనియొడు, కన్ను = నేత్రమును, తెఱచి=విచ్చి, (ఆందఱు ప్రాణములు దీయువాఁడు యముఁడు మరల నీ మరుని ప్రాణములను బంపెననుట, పుట్టినపిదప శిశువు గన్ను దెఱచునను), ప్రాం...తిక - ప్రాంత=సమీపమందలి, పుల్ల=పుష్పించిన, ఆమ్ర=మామిడిచెట్టును, సంశ్రయి = ఆశ్రయించినట్టియు, తచ్చటా-తత్ =అతుమ్మెదలయొక్క, చటా = సమూహముయొక్క, హూతాద్గతిక=ఆలపోకచేతను, లేచి=ఉద్గమించి, చెలిక=ప్రేమహితుఁడైన, చైత్రుక=వసంతమాసమును, కౌఁగిలించి=ఆలింగనముచేసికొని, (ఎడఁబాసి యాపదఁజెందినవారు తమచెలినిఁజూడఁగానే కౌఁగిలించుకొనుటప్రసిద్ధము), ఉ...టిక - ఉరు = విస్తారమగు, పరాగపు=పుప్పొడిరూపమగు, శాటిక=వస్త్రమునుచేత, ఉద్దండ=అధికమగు, వాపి=డిగ్గియయందలి, ఉత్పల=కలువపుష్పములను, సద్వత్ =జూఱుచున్న, సీధు=మకరందమనియొడు, రత్యసృము - రతి=తనభార్యయగురతీదేవియొక్క,ఆసృము=కన్నీటిని,ఉడిపి=తుడిచి, (తన విరహముచేత రతీదేవి దుఃఖించు చుండఁగా మరల నదయించి యాయమకన్నీరు

* వికచరంగత్స్థలా.

నుడిచెననుట), క్రమ్ముఱిక్=మరలను, పసనక్=పలాశ=మోసుగబువ్వనియొడు, కటకాముఖమునక్ = కటకాముఖమనుహస్తమును, 'తర్జనీమధ్యమామధ్యే పుంభోగస్యేనపీడ్యతే,యస్మిన్నన్నామికాయోగాత్ సహస్తకటకాముఖమ్'అని తల్లక్షణము. కీ...మున్-కీర=చిలుక చేత, చలిత=కదలింపఁబడిన, శాఖా=కొమ్మయందు,స్ఫుట=వికసించిన, అశోక=అశోక పుష్పమనియొను, శరమున్=బాణమునకు, కూర్చెక్=సంధించెను, మ...డు-మంచు = శిశిరర్తువనియెడు, పొండురాంగుండు = తెల్లనిశరీరముగల శివుడు, తద్రతికిఁగాఁగన్ = అట్టిరతిదేవికొఱకు, చలికొలన్ = చలియనుపాదము చేత, తన్ని = తాఁచి, విడిచి = ఇతనినంతటవిసర్జించి, పోన్ = పోఁగా, బ్రదికి = జీవించి, కూర్చెననుదానితో నన్వయము. చలికొల మనియెడు శివుఁడీ మన్మథునిమదమట్టుఁ జంపక, కాలఁ దన్ని రతీదేవియందుఁ గరుణించి,యూపెకై వీని విడిచెఁగావున, బైఁ జెప్పినట్లు బ్రదికి యిట్లాయె ననుట.

చ. చిగురుఁ బికాళికి న్ఫలముఁ ♦ జిల్కలగుంపునకు న్మధూళిఁ దేఁ
టిగమికిఁ దావి గాలికి వినోవినతకోటికిఁ బువ్వులుం దలం
బుగఁ గృప సీనియు న్సురభిఁపుంస్త్వముఁ బొంధలచోటఁ బూనె న
ట్లగుఁ బ్రజ కోర్కలిచ్చుతన ♦ కాత్మఁ దలంచినవబ్బదేయనన్.142

టీ. సురభి=వసంతర్తువు, (కామధేనువు ననియుం జెప్పఁదగు), పికాళికిన్= కోయిలచాలునకు, చిగురు = పల్లవమును, చిల్కలగుంపునకున్ = శుకసమూహమునకు, ఫలమున్=పండును, తేఁటిగమికిన్ = భృంగచయమునకు, మధూళిన్ = మధుధారను, గాలికిన్ = మలయమారుతమునకు, తావిన్ = పరిమళమును, వినోవినతకోటికిన్ = కామినీకమనసమూహాయమునకు, పువ్వులున్=పుష్పములును, దలంబుగన్= దట్టముగా, కృపన్ = దయచేత, ఈనియున్ = ఇచ్చియొను, (ఈనుట స్త్రీధర్మముగనుక నది గలిగియు నని పుంస్త్వవిరోధము), అట్లగున్=అరీతియగును, ప్ర...బు-ప్రజ = జనమొయిక్క, కోర్కలు = కామితములను, ఇచ్చు = ఒసఁగునట్టి, తనకున్, ఆత్మన్ = బుద్ధియందు, తలంచినది = ఊహించినది, అబ్బదే = లభింపదా, అనన్ = అనునట్లు, పొంధలకోటన్ = విరహులవిషయమున, పుంస్త్వమున్ = మగతనమును, పూనెన్ = ఏపించెను, (విరహులనుమాత్రము బాధించెననుట).

తా. సురభి యనఁగా వసంతర్తువును గామధేనువునుగాన, నది స్త్రీవ్యక్తియైన నండఱకుఁ గోరిక లిచ్చునట్టి సామర్థ్యము గలిగి యున్న తనకు నిసుగతనము గోరినచో రాదా యనునట్లు పుంస్త్వముం దాల్చె నని భావము.

సీ. సహకార ఫలరస ♦ సారభ్యములఁ గూడి,
మాధ్వీ మోవులఁ గదంబముగ వలవ,
మలయజోదరత జం♦భల ఫలత్వగ్గత,
శ్రీ మించుచెవులఁ గొ♦జ్జెఁగలు మెఱయ
శశి కదళోదర♦చ్ఛదపుఁ బావడలూరు,
చకచకఁ బట్టి పా♦లికిఁ బెనంగి
ద్రొక్కు తేంట్లకుఁ గాఁక ♦ లెక్కింపఁ జెరివిన,
గంధఫలీప జ్జ్కిఁ ♦ గబరు లలరఁ

తే. గేలఁ గలవంటకపుదావి♦కిని బులిమిన
ఘుసృణములు మించి ననల బే♦ రెసగెడు వన
ములు నమేరుర జోవృష్టిఁ ♦ బూదిఁ జఱువ
నింతు లెనసిరి పూఁబొద♦రిండ్లఁ బతుల. 143

టీ. స...లక్ - సహకారఫల = తియ్యమామిడిపండ్లయొక్క, రస = రస ములయొక్క, సారభ్యములక్ = పరిమళములను, కూడి=కలిసికొని, మాధ్వీ = తేనె, మోవులక్=వాతెఱలయందు, కదంబముగక్ = కలపముగా, వలవక్ = పరిమళింపఁ గా, (మామిడిపండ్లరసమును మద్యమును స్త్రీలు గ్రోలుదురనుట), మ...తక్ - మల యజ = చందనము, ఉదరతక్ = లోపలఁగల్గియుండుటచేత, జం...శ్రీక్ - జంభల ఫల = దూదినిమ్మపండ్లయొక్క, త్వక్ = చెక్కలను, గత = పొందిన, శ్రీ=కాంతి వంటికాంతిచేత, మించు = అతిశయించుచున్న, చెవులక్ = శ్రోత్రములయందు, గొజ్జెఁగలు = గొజ్జెఁగపూలు, మెఱయక్ = ప్రకాశింపఁగా, స్త్రీలు గొజ్జెఁగపూలను కర్ణభూషణములుగా ధరించికొనిరనుట), శ...లు - శశికదళ = కర్పూరపుటరటి చెట్టుయొక్క, ఉదర = గర్భమందలి, ఛదపు = మోవువంటి, పావడలు=ఆంగర ట్టములు, ప్రావారములు, ఊ...కక్ - ఊరు = తొడలయందలి, చకచకక్ = మెఱసెడుకాంతిని, పట్టి = ఆవలంబించి, పాలికిఁబెనంగక్ = భాగమునకుఁ బెనఁగ లాడఁగా, (లేత యరటి మోవులవంటి పావడలు గట్టుకొని రనుట), త్రొ...కున్ - త్రొక్కు = (వాసనలకై తమతలలు), ద్రొక్కుచున్న, తేంట్లకుక్=తుమ్మెదలకు కాఁకలు=తాపములను, ఎక్కింపక్=అతిశయింపఁజేయుటకు, చె...క్తిక్ - చెరివిన= తుఱిమినట్టి, గంధఫలీపత్తిక్ = సంపెఁగపూలచాలుచేత, కబరులు=త్రొమ్ములు అలరక్ = ప్రకాశింపఁగా, (తమ తలలమీఁద వ్రాలుచున్న తేఁటులకోటుపడ వానికి భయముకొఱకు సంపెఁగపూలు నుఱిమి రనుట), కేలక్ = హస్తమందు

క...కిక్ - కలవంటకపు = చిత్రాన్నములయొక్క, తావికిక్=మరిమళముపోవుటకు గాను, పు...లు - పులిమిన = పూసికొనియున్న, ఘుసృణములు = కుంకుమపుఁబూఁతలు, మించక్=అతిశయించఁగా, (శర్క-రాన్నము (చక్కెరపొంగలి) మొదలగు కలవంటకములను భుజింపఁగా నావాసన తెలియకుండుటకుఁ జేతులయందుఁ గుంకుమ పూవుఁ జీర్చిరనుట), ననలక్=పుష్పములచేత, పే...లు - పేరసఁగెడు = మిక్కిలి యొప్పుచున్న, వనములు=తోఁటలు, న...ష్టిక్ - నమేరు=సురపొన్నలయొక్క, రజః=పుప్పొడులయొక్క, వృష్టిక్=కురియుటచేత, బూదిక్=భూతిని, (దుమ్మునను ట), చఱవక్=పూయుచుండఁగా, (స్త్రీలమీఁదఁ బుప్పొడులు రాలుచుండు ననుట), ఇంతులు=యువతులు, పూఁబోదరిండ్లక్=పూచిన నికుంజములయందు, పతులక్=తమ నాథులను, ఎనసిరి=పొందిరి.

తా. స్త్రీలు లెస్సగా నలంకరించుకొని నికుంజగృహములయందుఁ దమ నాథులతోఁ గ్రీడించిరని భావము.

వ. అట్టి వసంత సమయంబున. 144

ఉ. కామిని మేఘురంజి మధుఁగర్వ మడంతు నటంచు లో నిజ
శ్రేమముఁ గోరి పాడి మణిఁచిత్ర మరుత్తృణతా చిరద్యుతి
స్తోమ వలాహకావలులు ♦ దోఁచి ప్రఫుల్ల కదంబ కేతకో
ద్దామ సమీరణాహతులఁ ♦ దాపము సీ నొఱగు న్వి చేష్టతక్.145

టీ. కామిని=చూడికుడుత్తనాచ్చియారు, మధుగర్వము-మధు = వసంతర్తువు యొక్క, గర్వము=ర్వ్వును, అడంతునటంచక్=ఆడఁచెదనని, లోక్=ఆంతరంగమందు, నిజశ్రేమముక్=తనసేమమును, గోరి=ఆపేక్షించి, మేఘురంజిక్=మేఘురంజి యనియెడురాగమును, పాడి=గానముచేసి, మ...లు - మణి=మణిమయమైనట్టియు, చిత్ర=నానావర్ణములుగల, మరుత్తృణత=దేవగడ్డివు, ఆనఁగా నింద్రచాపమును, ఆచిరద్యుతి=మెఱుపులయొక్క, స్తోమ=సమూహమునుగల, వలాహక = మేఘముల యొక్కయు, బెగ్గురుపులుఁగులయొక్కయు, ఆవలులు=పఙ్క్తులు, తోఁచి=కనఁబడి, ప్ర...లక్ - ప్రఫుల్ల=వికసిల్లిన, కదంబ=కడిమిపూవులయొక్కయు, కేతక=గేదఁగులయొక్కయు, ఉద్దామ=అధికమగు, సమీరణ=వాయువులయొక్క, ఆహతులక్ =వీచుటలచేత, తాపము=సంతాపమును, ఈక్=కలుగఁజేయుఁగా, విచ్చేష్టతక్= చేష్టలుడుగుటచేత, ఒఱగున్ = సోలును, (ఇచట మూర్ఛారూపమయిన మన్మథావస్థ చెప్పఁబడినది.)

తా. వసంతర్తువు వచ్చి యుండుటచేత దానిమద మడంతునని తనశ్రేమముఁ గోరి మేఘురంజిరాగము నా చూడికుడుత్తనాచ్చియా రాలాపముఁ జేయఁగా, నంత మేఘోదయమై పెంటనే యాచిహ్నము లన్నియుఁ గల్గి యార్తర్తువందుఁ బుష్పిం

చెడు కడిమి గేదగి పూలమోదుగా వాసువులు విసరుటవలన మిక్కిలి తాప మొ దవఁగా నాయపు చేష్టలు దక్కి మూర్ఛ మునిఁగె నని భావము.

తే. అతివ పూర్ణేందుభీతిఁ దఁదశ్మశాలఁ
దెండి యతఁ డందు నినుమడి ♦ తీండ్రఁ దోప
మింటి పయినుంట గా దని ♦ యింటిపైకిఁ
దెచ్చుకొంటి నటంచుఁ బెఁ♦తిచ్చు వెడలు. 146

టీ. అతివ=అయింతి, పూ...తిఁ- పూర్ణేందు=నిండుచందురునివలన, భీతిఁ=భయముచేత, తదశ్మశాలఁ=అచంద్రకాంతశాలయందు, తెండి=తెన్నండి, (శయనించియనుట), అతఁడు=ఆ చంద్రుడు, అందు=ఆ చంద్రకాంతశాలయందు, ఇ...ద్రఁ-ఇనుమడి=ద్విగుణమయిన, తీండ్రఁ=వేండ్రముగా, తోఁపఁ=కనబడఁగా, మింటిపైఁ=ఆకసముమీఁద, ఉంట=ఉండుట, గాదని=కూడదని, ఇంటిపైకిఁ=గృహముమీఁదికి, తెచ్చుకొంటిఁ, (ప్రతిబింబరూపముగా ననుట), అటంచుఁ=అని, పెఁతిచ్చుఁ=మిక్కిలిచీఁదఱఁచేత, వెడలుఁ=ఆ చంద్రకాంతశాలనుండి వెడలును.

తే. భ్రమర గీతిక మాయ వి♦పంచి మీట
దాన శ్రుతిఁగూడి మిగులఁ దఁద్రక్తి హెచ్చ
వే నివారించి లేచి దై♦విక ము నెదుట
యుక్తులు ఫలింప వనుచు బి♦ట్టూర్చి నవ్వ. 147

టీ. భ్రి...క - భ్రిమర=తేఁటులయొక్క, గీతిక = పాట, మాయఁ=మాయటకు, (వినరాకుండుటకనుట), విపంచిఁ=వీణను, మీటఁ = వాయింపఁగా, దానఁ=ఆమీటుటచేత, శ్రుతిఁ=సుతియందు, కూడి=కలసికొని, మిగులఁ=ఆధికముగా, తద్రక్తి=ఆభృంగగానానురక్తి, హెచ్చఁ=అతిశయింపఁగా, వే=వేగముగాను, నివారించి=చాలించి, లేచి, దైవికము నెదుటఁ=దైవయత్నమునుండఱి, యుక్తులు=మనయుక్తులు, ఫలింపవనుచుఁ = తుదముట్టవని, బిట్టూర్చి = నిట్టూర్పువిడిచి, నవ్వఁ = హసించును, పూర్వపద్యమున నున్న యతివ యను కర్తృపదమున కన్వయ వృత్తి చేసికోవలయును.

తే. వెలఁది కతితాపదం బయ్యె ♦ విరులపాన్పు
మును దదంఘ్రిహతాది భ♦ర్త్సనలు గన్న
తరులఁ బొడమిన వ్యాఖ్యట ♦ దన కొనఁగునె
పొంచి తటవేచి మిగుల నో♦ప్పించుఁగాక. 148

టీ. పెఱఁదికి=అయింతికి, విరులపాన్పు=పుష్పశయ్య, అతిశాపదంబయ్యెఁ=మిక్కిలిశాపముచేసెను, మును=పూర్వము, త...లు - తదంఘ్రిహతాది - తత్=అయుమయొక్క-, అంఘ్రిహత=కాలితన్నులే, ఆది=మొదలగు, భర్తనలు=తిరస్కారములను, క...లఁ - కన్న=పొందిన, తరులఁ = వృక్షములయందు, పొడమినవి=పుట్టినయాపుష్పములు, పొంచి=వంచించి, తతివేచి=సమయముఁగనిపెట్టి, మిగులఁ=అధికముగా, నొప్పింపఁగాఁ=నొప్పిగలుగఁజేయుచుండఁగా, తనకు, డూఁబట = సుఖమును, ఒసఁగునె=ఇచ్చునా, (ఇయ్యవనుట) అనఁగా, దోహదములయందు, తనచే 'ఆశోకశ్చరణాహత్యా నకుశో ముఖసీధునా' అన్నట్లు, పాదతాడనాదులగు తరస్కారములఁజెందిన యశోక వృక్షము మొదలనగునవి సుఖమునీయువనుట.

శా.పూఁబోడిం బ్రభమున నబ్బరాకుమెయి ము ♦ న్నీఁబోఁడి నేర్పొందిచే
తోఁజాతానల మార్ప శాస్త్రసరణిఁ ♦ దూలి స్వారి న్వాసి ల
జ్జాజాడ్యాకులదృష్టిఁ బ్రత్యవయవేఁక్షం జేయుచో వెండి వ
క్షోజాగ్రిదృశిమఁ గాంచి తల్లడిలు నీఁసు న్దాపముఁ మీఱఁగన్.

టీ. పూఁబోఁడి = అవనిత, పూజాదంభమునఁ = పూజయనెడు వ్యాజముచేత, పరాకుమెయిఁ = హెచ్చరికలేనియట్లు, ముఁ=మొదలను, నేర్పు = సామర్థ్యమును, డూఁది=ఆనెలంబించి, చేతోజాతానలము=మన్మథాగ్నిని, ఆర్పఁ = మాన్పుటకు, శాస్త్రసరణిఁ=శాస్త్రమార్గముచేత, తూలిఁ=తూలికచేత, హరిఁ=క్రీయఁపతిని, వ్రాసి=లిఖించి, ల...ష్టిఁ - లజ్జా=సిగ్గుచేతనయిన, జాడ్య=జడభావముచేత, ఆకుల=వ్యాకులమగు, దృష్టిఁ = చూడ్కిచేత, ప్రత్యేవయవ = అవయవము లన్నింటియొక్క-, ఈక్షఁ=చూచుటను, చేయుచోఁ = ఒనర్చునెడ, వెండి=మరల, వ...మన్ - వెక్షఁ=అస్వామివెక్షస్థలమందు, జాగ్రత్=విలసిల్లుచున్న, రమఁ =శ్రీదేవిని, కాంచి=చూచి, ఈసుఁ = (సపత్నీభావముననగు) నీర్ష్యయును, (ఇదియీర్ష్యాశబ్దార్థము), తాపముఁ=సంతాపమును, మీఱఁగఁ = అతిశయింపఁగా, తల్లడిలుఁ=పరితపించును.

తా. ఆ లేమ తనవిరహ మార్పఁ దలఁచి శాస్త్రోక్త మార్గముగా వెక్షస్థలమందు శ్రీదేవి గలుగునట్లు, స్వామియొక్క- రూపమును బూజావ్యాజముచేతఁ బరాకుఁగా జిత్తరువునందుఁ గలముతో వ్రాసి,పిమ్మట లజ్జనొంది,యాస్వామియొక్క-ప్రత్యవయవసౌష్ఠవమును జూచుచున్నప్పుడు వెక్షస్థలమందుఁ దాను వ్రాసిన లక్ష్మీదేవిని చూచి, తన సవతియగుట నీసును దాపము వతిశయింపఁ దల్లడిల్లు చుండునని భావము.

చ. కుముదసర స్తట స్ఫటిక కూల వనోత్పలశయ్య వ్రాలి పూ
ర్ణిమలఁ బికాళిఁ గుట్టుసుఱు ద్రిక్కఁగ ధర్మపుదార వట్టు శే
షము రెయి మల్లి కాళి గుతి సక్కఁగఁ జేయకయుండ నిల్పు నా
యమ మఱునాఁటికిం గలుగఁ సాంతగళ చ్ఛ్రుతి గుంభితాశ్రువుల్.

టీ. కుముదసరఃస్తట = వెలిగలువడిగ్గియయొక్క, తట = దరియందలి, స్ఫటిక = స్ఫటికమణివికారమగు, కూల = తీరమందలి, వన = ఉద్యానమందు, ఉత్పలశయ్యా = కలువపూలపాన్పునందు, వ్రాలి = సారఁగి, పూర్ణిమలన్ = పున్నమలయందు, పికాళిన్ = కోయిలసంపుచేత, గుట్టు = మర్మము, మానమనుట, కుట్టుసుఱుపత్ముమ (కొంచెమ్ముప్రాణము), ఊసుఱు = ప్రాణమును, త్రిక్కఁగన్ = మిసలునట్లు, ధర్మపు దార = ధర్మోదకధారను, ప...ము = ప్రహించునట్టి, శేషము = మిగిలియున్న దాని, రెయి = రాత్రియందు, మ...తి = మల్లికాళి = మల్లెపూలయందలి, ఆళి = తుమ్మెదల యొక్క, గుతి = ధ్వని, చక్కఁగఁజేయకయుండఁ = కడతేర్పకుండునట్లు, ఆయమ = = ఏమె, మఱునాఁటికిన్ = మఱుచటిదినమునకు, కలుగన్ = ఉండుటకు, సాం...ల్ = సాంత = మిక్కిలియు, గళత్ = జాఱుచున్న, శ్రుతి = చెవులయందు, గుంభిత = నింపఁబడిన, ఆశ్రువుల్ = కన్నీళ్లు, నిల్పున్ = నిలుచునట్లుసేయును.

తా. ఆమె పున్నమలయందుఁ దెల్ల కలువని డిగ్గియ దరులయందు స్ఫటికమయ తీరములయందుఁ గలువపూసెజ్జయందు మేనువ్రాచి యుండఁగాఁ బగలు కోయిల గుంపులు ప్రాణమానములను క్షీణింపఁజేయుచుండఁగా వాని యాచించి ధర్మోదక ధారం బట్టి కొంచెము మిగులఁ జేసికొనఁగా నా మిగిలిన దానిని రాత్రియందు మల్లె పూలపైఁ దిరిగెడు తేఁటుల వ్రాఁత నిరవశేషముఁ జేయకుండ రండనఁనాఁటికుండు టకై చెవుల నిండఁ గన్నీరు నించును. అనఁగా నావ్రాఁత వినకుండ నా నీ రడ్డపడు ననియు, సుఖించుమన్నప్పుడు నేత్రకోణములనుండి జాఱిన యశ్రువులు వీనులు నిండె ననియు భావము. ఇచట నామెకు సాత్త్వికభావము చెప్పఁబడెను. శే. 'సత్త్వమన మనోవృత్తిజంబులైన, భావములు సాత్త్వికము లష్టభావితములు.' 'స్తంభరోమాంచ బాష్ప వైస్వర్యకంప, నలయ వైవర్ణ్యఘర్షజాడ్యలఁ దనర్చి' అని దానిలక్షణము.

శే. నెలఁతఁ గుచకుంభ యుగళ ముండియు వియోగ
జలధి యీఁదింప లే దయ్యె సఖులు వంచు
చున్న పస్నీటి వెల్లిలోఁ గొన్నకతన
ముంప కది లాఘవమునఁ దేఁలింపఁగలదె. 151

టీ. కుచకుంభయుగళము = కుచ = పాలిండ్లనియెడు, కుంభ = కుంభములయొ క్క, యుగళము = ద్వంద్వము, ఉండియున్ = కలిగియు, నెలఁతన్ = ఆ కోమలిని,

వియోగజలధిక్ = విరహసముద్రమును, ఈఁదింపలేకయ్యెక్ = ఈఁదజేయులేక పోయెను, సఖులు=ఆమెచెలులు, వ...నక్-వంచుచున్న=కుమ్మరించుచున్న, పన్నీటి వెల్లిక్=పన్నీటి ప్రవాహమును, లోఁగొన్నకతనక్=ముంచినహేతువుచేత, ఆది=ఆ కుంభయుగము, ముంపక=మునుఁగఁజేయక, లాఘవమునక్=తేలికగా, తేలింపఁగలదే =తేలఁజేయఁగలదా.

తా. ఆమెకుఁ దాపోపశమనముకొఱకుఁ జెలులు పన్నీ రమితముగా వంచుచున్నారనియును, దానిచేతనైనను దాపము దీఱక యది యొక సముద్రప్రాయ మై యున్నదనియును భావము.

ఉ. చంచలనేత్రదాల్చు జలజాతమృణాల సరంబు వేగ స
ల్లించినఁ బాఱు తెంచి కబళించి తదూష్మకు నంగలార్చు రా
యంచ కుచేష్టఁ గాంచి యిఁకనైన ననుగందుమొ యంచు మోమె వీ
క్షించినఁ దోఁచు లేనగవు నేరుచు బోంట్ల కొకింత ప్రాణముక్.

టీ. చంచలనేత్ర=అచంచలాక్షీ, తా...బుక్ - తాల్చు=ధరించిన, జలజాత మృణాల=తామరతూఁడులయొక్క, సరంబుక్=మాలికను, వేగక్=తెల్లవాఱఁ గానే, సల్పించినక్=సడలించి యీవలవేయఁగా, పాఱు తెంచి=పఱువెత్తివచ్చి, కబళించి=మ్రింగి, తదూష్మకుక్-తత్ = ఆవిసనాళసంబంధియగు, ఊష్మకుక్=(శరీర స్పర్శచేతనైన) వేఁడిమికి, అం...ట్టక్ - అంగలార్చు = వగర్చుచున్న, రాయంచ= రాజహంసయొక్క, కుచేష్టక్=వెట్టిచేష్టను, కాంచి = చూచి, ఇఁక నేనియు, కందు మొయంచుక్=నవ్వునుజూతుమేమోయని, మోమె=ఆమెముఖమునె, వీక్షించినక్= తామెచూడఁగా, తో...వు - తోఁచు=ఆగపడిన, లేనగవు=ఆమెయొక్క చిఱునగవు, బోంట్లకున్ = చెలులకు, ఒకింత = ఇంతకంత, ప్రాణముక్, చేరుచున్=ఒడఁగూర్చును.

తా. ఆమె తాపోపశమనార్థమై తామరతూఁడుల సరములు ధరించి యుండి మఱునాఁడు తెల్లవాఱినవెనుక నవి వీడఁదీసి పాఱవైచిన, నప్పటి పెంపుడు హంస వచ్చి యామృణాళమును గబళించి వెంటనే (యవి యామె విరహతాపముచేత వేఁడిమియెక్కి యున్నవి గావున నాహంసకు గొంతులోఁ గనరెత్తఁగానే), ఊమియుచు నంగలార్చుచుమండెఁ, గావున నావింతఁ జూచియైన నీయము నవ్వునా యని యామె మోమే చూచుచుండఁగా, నామె నవ్వెను. అచిరునగవు పలనఁ జెలులకుఁ బ్రాణము వచ్చి ధైర్యము గలిగియుండిరని భావము. ప్రాణసంశయము గలిగినప్పుడు నవ్వువచ్చెనేని బ్రదుకుట ప్రసిద్ధము.

ఉ. శీఘ్రగతి మీఁది గీతముల ♦ ప్రేమ విపంచిక నంటఁ బాణి సం
తాపము సోఁకి మెట్లమయి ♦ నంబు గరంగిన డించి పాడు నా
లాపినిఁ దాల్చి పెజ్జెనటల స్మతీ తంత్రులు జజ్వగాఁ గలా
లాపిని దాన పాడును గళంబును గద్గదమైన మ్రాన్పడున్. 153

టీ కలాలాపిని - కల = అవ్యక్తమధురములను, ఆలాపిని = ఆలాపములుగల యామంజుభాషిణి, శ్రీ...మన్ - శ్రీపతిమీఁది = శియఃపతిమీఁది, గీతముల=గీతముల యందలి, ప్రేమన్ = ప్రేముడిచేత, విపంచికన్ = వీణను, ఆంటకున్ = స్పృశింపఁగానే, పాణిసంతాపము = విరహముచేతనైన చేతులవేఁడిని, సోఁకి = తగిలి, మెట్లమయినంబు = వీణమెట్లకు వేసియున్న మైనము, కరంగినన్ = కరఁగిపోఁగా, డించి = ఆవీణనుదించి, లాపినిన్ = తంబుతాను, తాల్చి = ధరించి, పాడున్ = గానముచేయును, మతీ = పిమ్మటను, పెజ్జెనటలన్ = ఆయాసమువలనఁగలిగిన యెక్కుడుచెమ్మటలచేతను, తంత్రులు = తంబుతాతంతులు, జజ్వగాన్ = నానిజజ్వపడఁగా, తాన = తానే, పాడునుఁ = గాత్రమునఁబాడును, గళంబును = కంఠమును, గద్గదమైనన్ = డగ్గుత్తుకపడఁగా, మ్రాన్పడున్ = చేష్టయుడుగును, (నానాఁటికి విరహమధికమాయెననుట), ఇదియు పాత్వీక భావములే

తే. ప్రతికుసుమతల్పమునఁ జాతి ♦ పడిన తప్త
వలయ మలినాంకయుగము వఁర్తులతఁ బొలిచెఁ
జూడ నిఁక మాన ధైర్యము ♦ లున్నవి లనుచు
సుదతి బోంట్లకుఁ ద్రపవ్రాసి ♦ చూపెననఁగ. 154

టీ. సుదతి = మంచిపలువయసుగలయాయువిద, చూడన్ = ఆలోచింపఁగా, ఇఁకన్ = భావికాలమందు, మానధైర్యములన్ = మానమును దాలిమియు, సున్నలనుచున్ = పూజ్యములని, (లేవనుట), త్రపన్ = సిగ్గుచేత, బోంట్లకున్ = చెలులకు, వ్రాసిచూపెననఁగన్ = లిఖించి కనుపఱిచె ననునట్లు, ప్రతికుసుమతల్పమునకున్ = ఆన్నిపూలపాన్పులందును, జా...ము - జాతిపడిన = కృశత్వముచేత వీడిపడిన, తప్త = శరీరతాపముచేతఁ దపింపఁబడిన, వలయ = కంకణములయొక్క, మలిన = నల్లబడిన, ఆంక = చిహ్నముల యొక్క, యుగము = ద్వంద్వము, వర్తులతన్ = వట్రువగుటచేత, పొలిచెన్ = ఒప్పెను.

తా. పూలపాన్పులు శరీర తాపముచేత వాడిపోవు చుండఁగా వేఱువేఱ మరలఁ బఱుచుమండఁగా నట్టి ప్రతిపాన్పునందును జాతి పడిన కంకణద్వయముయొక్క మలినములగు గుండ్రని గుఱుతులు సుదతి తన కీఁకమీఁద మాన ధైర్యములు రెండు లేవని తాను సిగ్గుచేతఁ జెప్పలేక చెలులకుఁ దెలియునట్లు వ్రాసి చూపెనోయనునట్లు గనిపించె నని భావము.

ఉ. ఆ వనజాక్షి కాఁకఁ బొరలాడ నలంగిన సొమ్ము జీరలుఁ
వేవిన నూడ్చి యూడ్చి మఱి వేఱ వహించుట వార్క్లప్తముల్
గా వనమాలి నేవ యెడఁ గాంక్ష నొదుంగక కల్ల తెల్వితో
నే వలవంత దాఁగఁ జరియించిన డాఁగమిఁ జూచి నెవ్వఁగఁ. 155

టీ. ఆవనజాక్షీ=అపద్మాక్షీ, కాఁకన్ = విరహతాపముచేత, పొరలాడన్=పొరలఁగా, నలంగిన = తుణ్ణము లైనట్టి, సొమ్ము = భూషణమును, చీరలున్=వస్త్రములును, నేవినన్=తెల్లవాఱఁగానే, ఊడ్చియూడ్చి=పరిహరించిపరిహరించి, (అతిశయంబున ద్విరుక్తి.), మఱి=ఆపల, వేఱ=ప్రత్యేకమయినవాని, వహించుట=ధరించుటయే, వార్క్లప్తములన్ = అవసరనిర్ణీతము లగునట్లుగా, వనమాలి నేవయెడన్ = భగవత్సేవపట్టున, కాంక్షన్ = ఆసక్తిచేత, ఒదుంగక = వెనుదీయక, కల్ల తెల్వితో నే=లేని తెలివితోడనే, వలవంత = విరహతాపము, దాఁగన్ = ప్రచ్ఛన్నమగునట్లు, చరియించిన = సంచరించినను, డాఁగమిన్ = దాఁగకుండుటచేత, చూచి=పీక్షించి, (దీనికి వెనుకటిపద్యమునన్నున్న విష్ణుచిత్తుఁ డన్నది కర్తృపదము), నెవ్వగన్ = ఖేదముచేత, (ముందటిపద్యముతో నన్వయము.)

తా. ఆమె విరహాతిశయముచేఁ బొరలి పొరలి నలఁగిన సొమ్ములును వలువలును వనలివదలి మరల ధరించుట యనునది, శృంగారము కొఱకును నట్లు, గనుపఱిచి, భగవత్సేవయందుఁ గాంక్షామాత్రక లేని తెలివిని దెచ్చుకొని, తనతాపము దెలియకుండునట్లు సంచరించిన, నా విరహము దాఁగక బయల్పడఁగా జూచి విష్ణుచిత్తుఁడు ఖేదపడు నని భావము.

క. పుత్త్రియుఁ దాఁ గామిని నొక
పుత్త్రియు నట్లుండుటకు నఁబుద్ధేఱుధనుఁ
పత్త్రియగు విష్ణుచిత్తుఁ డ
పత్త్రపలే కదియు నేతఁపంబో యనుచుఁ. 156

టీ. తాఁ = ఆవిష్ణుచిత్తుఁడు, పుత్త్రియుఁ=పుత్త్రవంతుఁడును, కామిని = కాకుండుటచేతను, ఒకపుత్త్రియుఁ=తనయొక్క యొకకూఁతురును, అట్లుండుటకుఁ=ఆరీతిగనుండుటకును, అబుద్ధేఱుధనుఁపత్త్రి - అబుద్ధ=ఎఱుంగఁబడని, ఇఱుధనుఁ=చెఱకువిల్తునియొక్క, పత్త్రి=ములుకులుగలవాఁడును, అగు విష్ణుచిత్తుఁడు=అను నాపెరియాళ్వారు, అపత్త్రపలేక=లజ్జలేక, అదియుఁ, ఏతపంబో=ఏమితపస్సో, అనుచుఁ=అనియెంచుచు.

తా. ఆ విష్ణుచిత్తుఁ డెన్నఁడును మదన శరప్రహార మెఱుఁగనివాఁడు గావున శాయమకుఁ గల్గినది విరహమని యెఱుఁగక యూఁపె యట్లుండుటయు నొక తప మేయని తలఁచె నని భావము.

వ. తలపోసి దినదిన ప్రవర్ధమాన తనయా తనుగ్లాని కత్యంత దుఃఖితుం డై తత్కారణం బెఱుంగక వల దని మూర్ధ్వంబున వారించి చూచి యంత కంత కగ్గలం బగుడు గుడికిం జని పూజాంతిమ నమస్కార ణానంతరంబునఁ, దన మనో నిర్వేదనం బన్నగరి వెన్నునకు విన్న వింపం బున ర్నమస్కృతిఁ జేసి, దేవా దేవర దాసియగు మదీయ పుత్రి యేమి గుఱించి యో విచిత్రంబగు వ్రతచర్యం గాత్రశోషంబు సేయుచున్నది, వలదన్న విన దపుత్రికుండ నగునాకుఁ బుత్రియైనను బుత్రికుండైనను దాన యే నేమి సేయుదు, మఱి తన తపశ్చర్య తెఱుంగు మా తపశ్చర్య తెఱుంగు గాదు, ఏము భవద్దివస భవజ్జనిది వస రాత్రులం దక్క గణరాత్ర జాగరంబు లెఱుంగ, మేము బినబీ జాఢ్య వలయంబులు దక్క బిసవలయంబు లెఱుంగ, మేము ప్రసా దకుసుమంబుఁ జెవిఁ జెరువుటఁ దక్క నవి గప్పుకొన నందు శయ నింప నెఱుంగ, మేము చెంబుల భవత్తీర్థంబు గోరిలినఁ దా నంగంబు లు దడిపి కొను, నేము చాంద్రాయణంబులఁ జంద్రవృద్ధి బడిఁ గడి యెక్కించినఁ దాడించు, నేము నిదిధ్యాన నిశ్వాస నిరోధంబు నేసి నం దాఁ దద్ధ్యానదశ వెలికి నిగుడించు, నేము చిన్ముద్రకై హృద యంబునం గేలు నేర్చినం దాఁ గపోలంబునం జేర్చు, వల్కలోత్త రీయంబు లేము వహించినం దాఁ గినలయో త్తరీయంబులు వహిం చు, నేము సితపటా నూత్నేందుఁ గీర్తించినం దాఁ బూర్ణేందు ను పాలంభించు, నిట్లుగాఁ బ్రవర్తిల్లు చున్నయది, యిది యేటితపం బున్మాదంబు గానోపు, నెంత భవదీయ భక్తిగలిగిన మాదృశులకుఁ బ్రకృతి సంబంధంబు విడువ దంతర్యామివి నీవెఱుంగని యది లేదు, దీని తెఱుం గెఱిఁగింపవే యనవుఁడు, ననుకంపాతిశయంబునఁ దచ్ఛాం దనంబునకు మందస్మితంబు సేసి మందరధరుం డిట్లనియె. 157

టీ. తలపోసి=పైఁ జెప్పిన ట్లాలోచించి, ది...కిన్ - దినదినప్రవర్ధమాన = నానాఁటికి వృద్ధియగుచున్న, తనయా తనుగ్లానికిన్ = కూఁతుయొక్క శరీర కృశత్వ

మునకు, అత్యంతదుఃఖితుండై=మిక్కిలిదుఃఖించినవాడై, తత్కారణంబు = ఆ విరహహేతువును, ఎఱుంగక = తెలియక, వలదని, మూఢ్యంబునన్ = మూఢభావము చేత, వారించి = నివారించి, చూచి, అంతకంతకున్ = అప్పటప్పటికి, అగ్గలంబగుదున్ = విరహము దుస్సహముకొఱకై, గుడికింజని = స్వామిలోవెలకేగి, పూ ...నన్ - పూజాంతిమ = పూజాంత్యమగు, నమస్కరణానంతరంబునన్ = నమస్కారమైన పిమ్మట, తనమనోనిర్వేదనంబు = తనమనఃఖేదమును, అన్నగరివెన్నునకున్ = శ్రీవిల్లిపుత్తూరిలోని మన్నారుస్వామికి, విన్నవింపన్ = విజ్ఞాపనముచేయుటకు, పుర్వమస్కృతిఁ జేసి=మరలనెఱిగి, దేవా=ఓస్వామీ, దేవరదాసియగు = దేవరవారి దాసురాలగు, మదీయపుత్రి=నాకూఁతురు,ఏమిసుతించియో=ఏఫలమునుగూర్చియో, (విరించిగుతించి తపంబుసేసె నని భారతప్రయోగము కలిమించేసి యిది కర్మప్రవచనీయార్థక మగుదేశ్యపదము), విచిత్రంబగు = వింతయైన, వ్రతచర్యన్=నియమాచరణముచేత, గాత్రశోషంబు = శరీరశోషణమును, చేయుచున్నది = కావించుచున్నది, వలదన్న వినదు, అపుత్రికుండనగునాకున్=పుత్త్రులులేనివాకు, పుత్త్రియైనను బుత్త్రికుండైనను తానకూఁతులేనియు గొడుకేనియుఁ దానే, ఏనేమిసేయుదుఁ = నేనేమి యాచరింతును, మఱి=ఇంకను, తనతపశ్చర్య తెఱంగు = తానుదపముచేసెడురీతి మాతపశ్చర్యతెఱంగుగాదు, (విలక్షణతపమనుట), ఏము=మేము, భ...న్-భవద్దివస= దేవరవారి దినముయొక్క, (హరివాసరమనుట), భవజ్జనిదివస=దేవరవార లవతరించిన జయంతుల దినములయొక్క, రాత్రులందక్కన్ = రాత్రులయందేకాక, గ...లు-గణరాత్ర = పెక్కురాత్రులయందు, జాగరంబులు = నిద్రలేకుండుటలు, ఎఱుంగము (విరహాతిశయమున నామెకు రాత్రులయందు నిద్రలేదనుట, ఈరీతిగానే ముందఱను తెలియఁదగును),ఏము బిసబీజాక్షవలయంబులుదక్క=మేము తామరపూసలమాలికలుదక్క, ఇది భాగవతలక్షణము. 'యే కంకలగ్నతులసీ నలినాక్షమాలా యే భాహు మూలపరిచిహ్నిత శంఖచక్రాఃా, యేవా లలాటఫలకే లసదూర్ధ్వపుండ్రా స్తేవైష్ణవా భువనమాశు పవిత్ర యంతి' యని యున్నది. బిసవలయంబులెఱుంగము = తామరతూఁడుల మాలిక లెఱుంగము, (తాపోపశమనమున కామెధరించె ననుట), ఏము ప్రసాదకుసుమంబుఁ జెవిఁ దెరువుటఁదక్క=మేము ప్రసాదలబ్ధమగుపూవుఁ గర్ణమందు జెక్కికొనుటేకాక, అవి గప్పకొన నంసశయనింప నెఱుంగము = పూలు మేనఁ గప్పకొనుటను బూలపైఁ బవ్వళించుట నెఱుంగము. (ఆమె యట్లుసేసె ననుట), ఏము చెంబులక్ భవత్తీర్థంబుగ్రోలినక్ = మేము పానసౌత్రములచేత దేవరవారి యభిషేకతీర్థంబు పానముసేసినను, తా నంగరంబులు దడిపికొనుక్ = తానము దడుపుకొనును, (తాపశాంతి కనుట), ఏము = మేము, చా లక్ = చాంద్రాయణము అనియెడు వ్రతములయందు, చంద్రన

వృద్ధిపెంటను, కడియొక్కించినన్=అన్నకబళమువృద్ధిఁజేసిన, తాన్డించున్=తాను దగ్గించును, (విరహాతిశయముచేతనటు), ఏము = మేము, నిదిధ్యానసనిశ్వాసనిరోధము నేసినన్=బ్రహ్మధ్యానమందు నిశ్వాసములనిల్పినను, తాన్=తాను, తద్ధ్యానదశన్=ఆ బ్రహ్మధ్యానదశయందు, వెలికినిగుడించున్=బహిర్గతములఁజేయును, (తాప మోపలేక నిట్టూర్పునిగుడించుననుట), ఏము=మేము, చిన్నుద్రకై, హృదయంబునన్=ఎదయం దు, కేలు=హస్తమును, చేర్చినన్=ఉంచిన, తాన్=తాను, కపోలంబునన్=చెక్కిటి యందు, చేర్చున్ = ఉంచును, (చింతచేత ననుట), ఏము, వల్క=లోత్తరీయంబులు= నారచీరలు, వహించినన్ = తాల్చిన, తాన్, కిసలయోత్తరీయంబులు = తలిరాకుఁ బీరలు, వహించున్=ధరించును, (తాపశాంతికనుట), ఏము, సితపక్షనూత్నేందున్= శుక్లపక్షనంబునందలి క్రొన్నెలను, కీర్తించినన్=కొనియాడిన, తాన్, పూర్ణేందున్= నిండుచందురుని, ఉపాలంభించున్=దూషించును,(ఉద్దీపకుఁడగుటచేత ననుట),ఇట్లు గాన్=ఈరీతిగా, ప్రవర్తిల్లుమన్నయది, ఇదియేటితపంబు, ఉన్మాదంబుకానోపున్= పెట్టిపైయుండవచ్చును, ఎంతధవదీయభక్తిగలిగినన్ = మీయందు భక్తియెంతయుండి నను,మాదృశులకున్=మావంటివారికి,ప్రకృతిసంబంధంబు=మాయాసంబంధము,(తన యాది మమకార మనుట), విడువను=వదలదు,అంతర్యామివి నీ వెఱుంగని యదిలేదు =శుర్వాంతర్యామివగు నీకుఁ దెలియనిదిలేదు, దీనితెఱంగు=ఈపడుచునడవడి, ఎటిం గింపఁజే = తెలియఁజేయవే, ఆనవుఁడున్ = అనఁగా, అనుకంపాతిశయంబునన్= దయాతిశయముచేత, తచ్ఛాందసంబునకున్ = అవిష్టుచిత్తుని వైదికత్వమునకు, మంద స్మితంబుసేసి=చిఱునగవునవ్వి, మందరధరుఁడు=గట్టుదాల్పువేల్పు, ఇట్లనియెన్ = ఈపథ్యమాణ క్రమముగాఁ బలికెను.

ఉ. కంధర నీలవర్ణ మధుకైటభ నాగ సుపర్ణ యోగిహృ
ద్బంధిభిదోత్థ భోగివనిఁతాస్వసనచ్ఛ్వసనస్రవచ్ఛిర
స్సంధి వసన్నిశాపతిరస స్రుతి దుగ్ధపయోధివీచికా
మంధరకేళికాదరసమాశ్రిత పద్మ్మశిరోధిసోదరా. 158

టీ. కంధర=జలధరమువలె, నీల=నల్లనైన, వర్ణ=మైవన్నెగలవాఁడా, మధు కైటభ=మధుకైటభ రాక్షసులనెడు, నాగ=పాములకు, సుపర్ణ=గరుత్మంతుఁడగు వాఁడా, యోగి=అష్టాంగయోగములుగల మునులయొక్క, హృద్బంధి=హృదయ గంధియొక్క, భిదా=భేదించుటచేత, ఉత్థ=ఎగసినట్టి, భోగివని తా=ఆదిశేషు డా, (కుండలినీశక్తి శక్తిః కుండలినీనామ విసతంతునిభా శుభా' యని వామ గ్రంథము). స్వనవత్=ధ్వనిగల్గిన, శ్వసన=నిట్టూర్పుచేత, స్రవత్=స్రవిం చుచున్న, పయోధి=పాలసముద్రమందు, వసత్=వసించుచున్న, నిశాపతిరస=అమృతము

యొక్క, ప్రసూతి=ప్రసవమునెడు, దుగ్ధపయోధి=పాలకడలియొక్క, వీచికా=అలలయొక్క, మంథర=మెల్లనైన, కేళికా=క్రీడయందు, ఆదర=ఆదరణముగలవాఁడా, సమాశ్రిత=ఆశ్రయించిన, పద్మ్మ-శిరోధి=పద్మ్మకంఠుఁడగు రావణునియొక్క, సోదరా=తోఁబుట్టువగు విభీషణుఁడు గలవాఁడా.

క. కరధృత దరారి వితరణ ... ... *

(ఇది పూర్వాశ్వాసాంతమున వచ్చినపద్యముగనుక నిక్కఁడ వ్రాయలేదు.)

తోటక వృత్తము.

ద్రుహిణాండకరండక ధూర్వహ గ
ర్భహరార్భక దుర్భర పక్వతపఃక
కుహనార్భక వార్భృత కోనిరి హా
రి హిరణ్మయహర్మ్య చరిష్ణుపదా. 159

టీ. ద్రుహిణాండకరండక=బ్రహ్మాండకటాహములయొక్క, ధూర్వహ=భారమువహించిన, గర్భ=కడుపుగలవాఁడా, హరార్భక=కుమారస్వామియొక్క, దుర్భర=భరింపఁగూడని, పక్వ=పరిపక్వమైన, తపఃక=తపముచేత, కుహనార్భక=కపటబాలుఁడవై యవతరించినవాఁడా, వార్భృత=నీరు - వాఃఉదకములచేత, భృత=నిండిన, కోనిరి=స్వామి పుష్కరిణియందు, హరి=ఒప్పుచున్న, హిరణ్మయహర్మ్య=స్వర్ణమయ మంటపమందు, చరిష్ణు=సంచరించెడు, పదా=పాదములుగలవాఁడా.

మ. ఇది యంధ్రోక్తియథార్థనామ యవనా సృక్పూర్ణ కెంబావి వా
రిదపద్ధత్యవరోధి వప్రవలయ శ్రేణీవిఘాతక్రియా
స్పద సేనాగ్రద కృష్ణరాయ మహిభృ త్సంజ్ఞస్మదాముక్తమా
ల్యద నాఖ్యాసము పంచమం బమరు హృద్యంబైన పద్యంబులన్.

టీ. ఇది=ఈగ్రంథము, ఆంధ్రోక్తి=ఆంధ్రభాషచేత, యథార్థనామ=అన్వర్థనామముగల, యవనాసృక్=మ్లేచ్ఛరక్తముచేత, పూర్ణ=నింపఁబడిన, కెంబావి=కెంబావియను పట్టణముయొక్క, (దీనికే యాంధ్రోక్తి యథార్థనామము), వారిదపద్ధతి=మేఘమార్గమును, అవరోధి=అడ్డగించుచున్న, వప్రవలయ=వలయములవంటి కోటయొక్క, శ్రేణి=పఙ్క్తులయొక్క, విఘాత=పడఁగొట్టుటయొక్క, క్రియా=మునకు, అస్పద=కారణమగు, సేనా=దండునకు, అగ్రద=అగ్రేసరుఁ
యమహీభృత్సంజ్ఞ=కృష్ణరాయ భూపాలుఁడను పేరుగల, ఆ

ఆముక్తమాల్యదన్=ఆముక్తమాల్యద యను ప్రబంధంబునందు, హృద్యంబైన=మనోహరము లగునట్టి, పద్యంబులన్ = పద్యములచేతను, పంచమంబు = ఐదవది యగు, ఆశ్వాసము, అమయన్=ఒప్పును.

గద్యము. ఇది శ్రీవత్సగోత్రామాత్యమంత్రోపాసనా సమాసాదిత శాఖండ సాహితీధురీణుండు నాత్రేయ గోత్ర పవిత్రుండును వావిళ్లవంశపయోరాశి రాకాసుధాకరుండు నగు రామస్వామికాత్మజుచేత నానేక పూర్వ వ్యాఖ్యా నాభిప్రాయంబులఁ బర్యాలోచించి రచియింపఁ బడిన రుచిసమాఖ్యానం బగు నాముక్తమాల్యదా వ్యాఖ్యానంబునందుఁ బంచమాశ్వాసము.

శ్రీ ర స్తు.

ఆ ము క్త మా ల్య ద

స వ్యా ఖ్యా న ము.

ష ష్ఠా శ్వా స ము.

గ్రం. శ్రీకారి కృపార్ద్రేక్షణ
వైకుంఠ యకుంఠభ క్త వరద పదాబ్జా
స్తోక మరందాయిత గం
గా కాకోదరనగోద యస్థ పతంగా.

టీ. శ్రీ...ణ - శ్రీకారి=లక్ష్మీకరమగు, కృపా=దయచేత, ఆర్ద్ర ఈక్షణ=దృష్టిగలవాఁడా, వైకుంఠ=వైకుంఠవాసుఁడా, అ...ద - అ లేనియట్లు, భక్త=భక్తులకొఱకు, వరద=వరములొసంగెడువాఁ కమలమునకు, ఆస్తోక=సమృద్ధమైన, మరందాయిత=మకరం గా = గంగానదిగలవాఁడా, కాకోదరనగ=శేషుఁడైనమని పర్వతమందు, స్థ=ఉన్నట్టి, పతంగా=సూర్యుండైన వాఁ

వ. అవధరింపు మనంతర వృత్తాంతంబు.

చ. కలఁ డొకరుండు పేరుకొనఁ గాని క
య్యిల మును వాఁడు వామనత
దుల కొకయోజనత్రయపు
శిలఁ జనుదెంచి పాదు వ

టీ. పే...బు-పేరుకొన
నాదను, భక్తుఁడు, ఒకరుండు
అతఁడు, మును=తొల్లి, వామన
వసియించిన=నివసించినట్టి, పుణ్య
దేశము తిరుక్కు_రుంగుడి యను
డుయోజనములు దూరము

బ్రాహ్మముహూర్తములయందు, (తెల్లవాఱు నాల్గు గడియలు గలదవఁగా ననుట) చను దెంచి=వచ్చి, మంగళాశాసనైకికిన్=మంగళాశాసనైకికి యను రాగముచేత, లాలనన్ =ఆదరముచేత, మముక=మమ్ము, పాడున్ = గానముసేయును.

తా. పంచమకులమునుఁ బుట్టిన మాధక్కుఁ డొక్కఁడు గలఁ, డతండు తొల్లి శేము వామనాపకారముచేత వసించిన దివ్యదేశమునకు మూఁడామడ దూరమం దొక గ్రామమందు వసించి ప్రభాతసమయములయందు మంగళాశాసనైకిచేత మమ్ము గానము సేయుచుండు నని భావము.

వ. అహరహంబు నమ్మహాత్ముండు. 4

క. జాత్యుచితచరిత్రమ మ
త్ప్రీత్యర్థం బూఁది తనదు హృదయము శుచితా
నిత్యంబుగఁ దత్తనుసాం
గత్యము మసిపాత మానికంబై యొదుఁగన్. 5

జా...మ - జాత్యుచిత=తనజాతికిఁ దగినట్టి, చరిత్రమ=నడవడియే, మత్ప్రీతి సంతోషముకొఱకు, బూఁది = వహించి, 'శ్రేయాన్ స్వధర్మో విగుణఃపరధర్మాత్' అను గీతావాక్యము ననుసరించియనుట. తనదు హృదయము శుచిత్వరంగము, శు...గన్ - శుచితా = పరిశుద్ధత్వముచేత, నిత్యంగా, త...ను - తత్తను=ఆచండాల శరీరములయొక్క, సాంగత్యము = మసిగుడ్డయందలి, మానికంబై=మాణిక్యమై,

ఇట్లు మాకు పర్ణాశ్రమాచారములయందుఁ బ్రీతిగావున నీకుఁ బోక, తన కులోచితాచారమందే నిలిచి, తన సాంగత్యము మసిగుడ్డకు గట్టిన మాణిక్యము వ్యయము.

కును ని,
ఱఁ
ఁమ్ము,
ం దనర
గు,
యఁ

జిటిశాళములు సంక ♦ పుటిక నొక్కొక్కమాటు,
గతిరయంబునఁ దాఁకి ♦ కలసి మొరయ
తే. వలుద వనమాలకంఠెయు ♦ మలిన తనువు
బట్టితిరుమన్ను బెదరుఁ గెంబుట్టూ జూపుఁ
బసపుఁబొటితోలు పల్లంబు ♦ నెసక మెసఁగ
వచ్చు సేవింప సురియాళు♦వైష్ణవుండు. 6

టీ. చమురైన=చమురంటిన, తోల్లుబుసంబు=చర్మకూర్చాసము, (తోలు చొక్కాయనుట), పెంకియు=కుళ్లాయియును, ఇ ..లు-ఇత్తడి=అరకూటసుయములగు, శంఖచక్రకుండలములు=శంఖ చక్రముల చెవులపోఁగులు, అమరన్=ఒప్పుచుండఁగా, దివెదారికొమ్మ ' గసుడగంబమును, లేక, దీపమునకుం బోయు వేతిచేత నించిన పసరపు కొమ్మయుం జెప్పవచ్చును. తోల్తిత్తియున్ = చర్మపుఁ దిత్తియును, జోడమ్ము = ధనుస్సునఁజీర్ఘకపాడిచెడుబాణమును, ' చాపానపేక్షిత శరమొప్ప జోడమ్ము' ని దేశ్యనామార్థకోశము. జొడమ్ము యనేకపుస్తకపాఠము. అప్పుడు ములుకులేని బోడి బాణ మని యర్థము. మె...గున్ - మెడమీఁది=ఆంసముమీఁద నున్న, మొగలాకుగొడుసు = కేతకీపత్త్రిముల ఁగూర్చినచత్రమును, తనరన్ = ప్రకాశింపఁగా, (మొగలాకును నెడ మొగలి+ఆకు పరిమిత్యర్థకము పర మగునపుడు వలె నాక్ష్వాదులు పరమగు నపుడును నిత్యసంధి), మత్సాదరక్షయు=మా పాచకయును, మా...కన్ - మావు=గుఱ్ఱముయొక్క, వెన్నెఱకన్ = మెడమీఁది వెండ్రుకలచేత, కు...ను - కుట్టిన=కూర్చినట్టి, ఓటి=ఓడువాసిన, తిపిరం డెయును=సారకాయదండెయు, మెఱయన్ = ప్రకాశించుచుండఁగా, చిటిశాళములు=చిఱుశాళములు, చంకపుటికన్ = చంకనున్న భవనాశిని, ఒక్కొక్కమాటు=ఒక్కొక్కతూటి, గతిరయంబునన్ = గమనవేగముచేత, తాఁకి=తగిలి, కలసి=ఏకమై, మొరయన్ = ధ్వనిచేయుఁగా, ఎ...యున్ - నలుద=వట్టువయసు, వనమాలకంఠెయున్ = తులసిపూసలపేరును, (కుతికంటనుట), మలినతనువున్ = మాసిన శరీరమును, (దేహాభిమానిగాఁడనుట), పట్టితిరుమన్ను = పట్టెలుగా స్ఫుటమైన శ్రీమృత్తికయును, బెదరుఁ గెంబుట్టూ జూపున్ = బెదరుచు నెఱ్ఱనైపుట్టుచున్న చూడ్కియు, (ఎఱ్ఱనిబెదురుజూపు లనుట) పసపుఁబొటితోలుపల్లంబున్ = పసపుఁ బట్టించిన కుఱుచయగు చర్మపుఁ జన్నిదమును, (పసపుతోడి వలువయు నని యొక పాఠము), ఎసక మెసఁగన్ = ఒప్పుచుండఁగా, వైష్ణవుండు = ఆ మాలదాసరి, సేవింపవచ్చున్ = సేవార్థమై వచ్చుచుండు
నియుం బొలము కలగు. ఆపత్కమున నవలంబించిన యని యా

శా. గండాభోగముల న్ముదశ్రులహరు ♦ ల్లప్ప న్నుతు ల్పాడి యా
దండ న్వేగులు డించి భక్తి జనితో♦ద్యత్తాండవం బాడు నా
చండాలేతరశీలుఁ డుత్పులకియై ♦ చాండాలిక న్మీఁటుచుఁ
గుండు ల్నీరుగ నెండ గాలి పసి తాఁ♦కుం జూడ కాప్రాహ్ణముఁ.

టీ. ఆ చండాలేతరశీలుఁడు = చండాలురకంటె నితరులగు సజ్జనులయొక్క-శీలమువంటి శీలము గల యతఁడు, 'శ్వపచోఽపి మహీపాల విష్ణుభక్తో ద్విజాధికః, విష్ణుభక్తివిహీనస్తు ద్విజోఽపి శ్వపచాధమః' అన్నట్లనుట. గండాభోగములన్-గండ=చెక్కిళ్ళులయొక్క, ఆభోగములన్ = పరిపూర్ణత్వములయందు, 'ఆభోగః పరిపూర్ణతా' అని నిఘంటువు (అనఁగా అంతట వనుట), ము...ల్ - ముదశ్రు=ఆనందబాష్పములయొక్క, లహరుల్=ప్రవాహములు, కప్పన్=ఆచ్ఛాదించుచుండఁగా, నుతు ల్పాడి=కీర్తనలుపాడి, ఆదండన్=ఆసమీపమందు, వేగులు=తనబంధువులు, డించి=దించి, ఉత్పులకియై=గగుర్పాటుగలవాఁడై, గుండుల్=పాషాణము, నీరుగన్=గానర కిత్తేఱ గరఁగి నీరగునట్లు, చాండాలికన్=తనవీణను, 'చాండాలికా తు కండోలవీణా చండాలపల్లకీ' అని నిఘంటువు. మీఁటుచున్=వాయించుచును, ఎం...కున్ - ఎండ=ఆతపమయొక్క యు, గాలి=వాయువయొక్క యు, పసి=అఁకలియొక్క యు, తాఁకున్=వేధను, చూడక=లక్ష్యముసేయక, ఆప్రాహ్ణమున్=అపరాహ్ణమును దనుక, భ...బు - భక్తిజనిత్=భక్తిచేతఁబొడమిన, ఉద్యత్=లెస్సైన, తాండవంబు=నాట్యమును, ఆడున్=ఆడును. ఆప్రాహ్ణమనుచోటఁ బ్రాహ్ణమనఁగా నహస్సులో పూఁడవభాగమని అనఁగా పదిగడియలప్రొద్దెక్కుసఁ కని కొందఱందురు.

తే. అట్లు దడవుగఁ గొల్చి సాష్టాంగ మెఱిఁగి
గర్భమంటపిఁ గడిగిన ♦ కలఁకజలము
లోని ఛాతొట్టి నిండి కాఁలువగఁ జాఁగి
గుడి వెడలి వచ్చు నది శూద్రుఁ ♦ డిడఁగ నోలి. 8

టీ. అట్లు=ఆప్రకారము, తడవుగన్=అలస్యముగ, కొల్చి=సేవసేసి, సాష్టాంగము=కర చరణ వక్షో లలాట భుజములతోఁ గూడునట్లు, ఎఱిఁగి = నమస్కరించి, గర్భమంటపిన్=గర్భగృహమును, కఁ...ము - కడిగిన = ప్రోక్షణము జేసిన, కలఁకజలము=కలుషోదకము, లోని=లోపలనున్న, ఛాతొట్టి=ఛాతితొట్టి, నిండి=పూర్ణమై, కాఁ=కుల్యగాను, చాఁగి=ప్రవహించి, గుడి=కోవెలనుఁ, వెడలివచ్చు=వెలువడి వచ్చునుదకము, శూద్రుఁడు=నాలవజాతివాఁడు, ఇడఁగన్=ఒసఁగఁగా,

షష్ఠాశ్వాసము.

తా. ఇట్లు తడవుగా సేవించి సమస్తరించి గర్భగృహముఁ గడిగిన సంమార్జోదకము లోపలి తొట్టి వెలువడి బైటికిరాఁగాఁ, దాను పంచమకులీనుఁడుగావున, నాయుదకమునంటక శూద్రుని నొక్కని యాచించి, యతనిచేతఁ జెప్పించుకొని పానముజేసి యని ముందటి కన్వయించును.

ఉ. ఆతఁడు ముఖ్యజాతిఁ గని ♦ నంతన పాయుచు నెండ గాలి నెం
తో తడవుం బ్రసాద వినియోగము వార్చి వసించుచుం ద్విజ
క్షేత్రరజాతి మెచ్చి దయ ♦ నిడ్డ ప్రసాదము దండెసాఁచి శ్ర
ద్ధాతిశయంబునన్ వినతి ♦ నంది భుజించుఁ గొనుం దదంబువున్. 9

టీ. ఆతఁడు=ఆదాసుఁడు, ముఖ్యజాతిన్ = శ్రేష్ఠజాతిగలవానిని, ((బ్రాహ్మణాదులనగుట), కనినంతన = చూచినమాత్రనే, పాయుచున్ = తొలఁగుచును, ఎండన్=ఆతపమందును, గాలిన్=వాయువునందును, ఎంతోతడవున్=ఎంతోసేపు, (చిరకాలమనుట), ప్రసాదవినియోగము – ప్రసాద=ప్రసాదమయొక్క, వినియోగము= పంచిపెట్టుటను, వార్చి=నిరీక్షించి, (ఉ. 'ఇంతన నేలయేను భుజగేశ్వరుఁడాయ వార్చి నాఁడ నా, కంతవు నంతకుం గుడువ నాఁకలి నీరులు ద్రావఁ దృష్ణ యొ, క్కింతయు లే'దనియును; తే. 'ఆనిన నీరాక వార్చి మహీశతోడ, నున్న విప్రునికోర్కి నీ వొక్క భంగి' ననియును; 'అవశు నారాక వార్చి నీ వధికనిష్ఠ, నిట్టులునిన్నికిఁ గారణంబేమి కోర్కి' యనియును; ఇత్యాది శాంతిపర్వ ప్రయోగము లుండుట నిచ్చట గొందఱుపేక్షార్థక మని చెప్పుదురు.)వసించుచున్ =నివసించుచును,త్రివర్ణేతరజాతి=త్రివర్ణ= బ్రహ్మక్షత్త్రియ వైశ్యులకంటె, ఇతర=అన్యుఁడైన, జాతి=శూద్రజాతిగలవాఁడు, మెచ్చి= హర్షించి, దయన్=తనయందలికృపచేత, ఇడ్డ=ఒసఁగిన, ప్రసాదమున్, దండెసాఁచి=చేతనున్న దండెసాఁచి, శ్రద్ధాతిశయంబునన్=అత్యాసక్తిచేత, వినతిన్=వినయము చేత, అంది = అందుకొని, భుజించున్=సాపడును, తదంబువున్=వానిచే నియ్యఁబడినతీర్థమును, కొనున్=గ్రహించును.

తా. ఆతఁడు గర్వ మించుకేని లేనివాఁడును, బ్రసాదాదులయం దత్యంత శ్రద్ధ గలవాఁడు ననియును భావము.

వ. ఇట్లు దన దివాకీర్తిజని నగు పరమార్థి నైచ్యంబు సకలజన శ్లాఘ్యంబుగా గుడి లాఁపరా తూఁపరాణి కడ నిలిచి బహిరావరణ ప్రదక్షిణంబ కావించి ప్రొద్దెక్క నిజపక్కణంబునకుం బోవు చుండు నిట్లుండి యొక్కనాఁడు. 10

టీ. ఇట్లు=ఈరీతిగా, త...నిన్ – తన=తనయొక్క, దివాకీర్తిజనిన్=నిశ్చలభక్తిపంచమజన్మముచేత, 'నుండాలప్లనమాతిథ్ని దివాకీర్తిజనంగమాఁ' అనియనురము.

...బు - ఆగు=కల్గినట్టి, పరమా ర్థి = ఆధికమగుసా ర్థివల్లనైన, సౌఖ్యంబు = నీచ సావము, (జాత్యుచిత వినమ్రభావమనుట), స...గాన్ - సకలజన = ఎల్లవారలకు, సౌఖ్యంబుగాన్=క్లేశార్హ ముగాఁగను, (ఇతనిఁ జూచి యందఱు జాలింబడి కనికరిం తురనుట),గు...డన్ - గుడి=తోవెలయొక్క, లాఁపరా=చదరమగుపలకతాలుగల, తూపరాణికడగ్ = ఒలచారిదాపున, నిలిచి=నిలుచుండి, కొలిచి = సేవించి, బహి రావరణ ప్రదక్షిణంబ కావించి = బహిఃప్రాకారమున కావల వలగొని, (తాను బంచముఁడగుటచేత గుడిలోపలికిఁ జనండనుట), ప్రొద్దెక్కన్ = పొద్దుపోఁగా, ని...కున్ - నిజ=స్వకీయమగు, పక్క=ణంబునకు=పల్లెకు, 'పక్క=ణశ్చ్యాబరాలయఃʼ అని నిఘంటువు. పోవుచుండున్=చనుచుండును, ఇట్లుండి=ఈరీతి వచ్చుచుం బోవు చుండి, ఒక్క=నాఁడు=ఒక్క=దినసంబున.

క. అద్దమ రే యద్దానరి
యద్దండ బిడాలగాహి ♦ తాలయ కృకవా
కూద్దండ రవము విని చను
ప్రొద్దాయె నటంచుఁ బొడఁ ♦ బోవుచుఁ దోర్వ్. 11

టీ. ఆద్దమరే=అర్ధరాత్రమునందు, ఆద్దానరి = అదానుఁడు, ఆద్దండన్=ఆస మీపమంచ, భి...ము - బిడాల=పిల్లిచేతను,' ఓతు ర్బిడాలో మార్జాలఃʼ అనినిఘం టువు. గాహిత=ప్రవేశింపఁబడిన, ఆలయ=ఇంటియందలి, (కోళ్లగుడిసె యనుట.) కృకవాకు = కోళ్లయొక్క, ఉద్దండ=ఆధికమైన, రవము=రవళిని, విని=ఆకర్ణించి, చనుప్రొద్దు=తాను నిత్యము బోయెడు సమయము, ఆయెనటంచుక్ = ఆయ్యెనను కొని, పొడఁబోవుచుక్ = గానముసేయు నేఁగుచును, త్రోవక్=మార్గమందు.

తా ఆర్ధరాత్రసమయమందుఁ గుక్కుటాలయములోనికిఁ బిల్లిచొరఁగా నవి విఱిచి కూత లిడిన దాను విని వేకువ కోడికూత లని తలంచి తాను నిత్యముగాఁ బాడ నేఁగెడు సమయ మాయె నని బయలుదేఁతపోవుచు మార్గమందు. ఇది ముందటి కన్యాయ మగును.

ఆ. మరులుదీఁగె మెట్టి ♦ యిగు లన్ననో యని
యెడు తమిస్రఁ గాడు ♦ పడి పొలంబు
లెల్లఁ దిరిగి తూర్పు ♦ దెల్ల నౌతఱి నొక్క
శూన్యగహనవాటిఁ ♦ బొంచి చనుచు. 12

టీ. మరులుదీఁగ=వెట్టితీఁగెను, మెట్టి=ఆదాసరిత్రొక్కి, ఇయలన్నక్=చీ కటు లనిపిలువఁగానే, ఓ యనియెడు=ఓ యని పలికెడునట్టి, (కటికిచీఁకటియనుట)

తమిస్రక=చీఁకటి రాత్రియందు, తమిస్ర
పడి=త్రోవదప్పి కలువరపోయి, పొలంబులెల్ల
దిమ్మదిరిగి, తూర్పు=ప్రాగ్దిశ, తెల్లనౌతఱిక=తె
యమునట), ఒక్క=శూన్యగహనవాటిక = ఒక
చొచ్చి = ప్రవేశించి, చనుచుక=పోవుచు.

సీ. ఇడిసిన యిడుపుల॥యెడలఁ బొక్రే ను—
రేను గసెంద కో॥రింద పొదలఁ
గెడసిన గరిసెల॥కిందఁ లాఁగలఁ గ్రుస్సి,
యదవకాఁపురముండు ॥ నాఖుతతుల
సగముదుమ్మునఁ బూడి ॥ చిగిరింత వామాయఁ,
బెరిఁగిన నూతిపాఁ॥తర బొతియలఁ
జీమలు వ్రాలీడ్వఁ ॥ జివికిన వెలుగుప,
ట్టునఁ బండి యెండి క్రుం॥గిన గునుకులఁ
తే. బెంటదొగ్గళ్లలోఁ గడు॥పంటి శ్మశ్రు
చలనములఁ గ్రుక్కు జీర్ణోతు॥వులఁ బొలంబు
దుండుగల మళ్ల యూరులఁ ॥ దూలి రాడు
చిక్కు నేతాల పాడరి॥సీమఁ జనుచు. 13

టీ. ఇ...లక-ఇడిసిన=విరిగిన, ఇడుపుల యెడలక=వాకిళ్లి యుభయ పా
ర్శ్వములయందు, పొ...లన్-పొక్రేను=చిటిరేగుచెట్లయొక్కయు, ఉ త్తరేను=ఆ
పామార్గములయొక్కయు, కసెంద=కొసమర్దములయొక్కయు, కోరింద=కోరింద
చెట్లయొక్క, పొదలక=పొదరులచేత, కె...దక-కెడసిన=క్రిందికొతీగినట్టి,గరిసెల
క్రిందన్=గాదెబొట్టలక్రిందను, లాఁగలక=బొక్కలయందు, క్రుస్సి=కృశించి, ఆద
వకాఁపురముండు = కోనగాఁపురమున్నట్టి, ఆఖుతతులక=మూషకములగుంపులచేత,
సగము=ఆర్ధభాగము, దుమ్మునన్=గాలిదున్వచేత, పూడి=పూడ్వఁబడి, చిగిరింత=చిగి
రింతగడ్డి, వామాయన్=మొగముమూయ, పె...లన్-పెరిఁగిన=ఎదిగినట్టి,నూతి=చేదు
డుబావులయొక్కయు, పాఁతర=పాఁతరలయొక్కయు, బొతియలన్ = బొందల
చేత, (నూతి పాఁతర గుంటలు సగముపూడి యదిమొదలు గడమచిగిరింత బలసియు
న్నదనుట),చీమలు=పిపీలికలు, వ్రాలు = బిభ్యమును, ఈడ్వన్=ఆకర్షింపు కొని
పోఁగా, చి...నన్-చివికిన=జీర్ణమయినట్టి, వెలుగుపట్టునన్=దొడ్డికంపలపట్టున, పండి
= పచ్చఁబారి, ఎండి=శుష్కించి, క్రుం...లన్ - క్రుంగిన=అడఁగిపోయిన, గునుకు

* న్=పెంటలమీఁదిదొగ్గలిచెట్లయందు, కడు
, (ఆశనములేక నకనక లాడుననుట), శ్మశ్రు
ఁ = కడలుటలచేత, క్రు...లన్ - క్రుక్కు =
ముసలిపిల్లులచేఁతను, 'తద్బృందేశ్మశ్రుపుంఖే,
ఁనిఘంటువు.పొ...లన్-పొలంబు=పొలమయొక్క,
శను, మళ్లే=పరిమళ్లయొక్క, బొరులన్ = బొరుగనవు
ండుటచేతఁ బొలములందు దుండిగములును, పరిమళ్లయందు
చినవనుట),తూలి=నేలకువ్రాలి,రాదుచిక్కు=నిట్రాడుమాత్ర
,తాల=ఏతములుగల, పొడరిసీమన్=పా డడచిన భూమియందు,
ము గనుపడుచు జలయంత్రములు దుమ్మునఁ బూడిపోయిన పాడు
), చనుచున్=పోవుమను.

ఁమార్గత నరుగుచు మా
ర్గపు ధామార్గవపుఁ గంటకంబులఁ గాళ్లన్
విపరీతత నూడ్చుచు నే
రుపున న్బల్లేరు లీడ్చి తోయముఁ జనుచున్. 14

టీ. ఆపమార్గతన్=త్రోవదప్పుటచేత, అరుగుచున్=పోవుచు, మా...లన్-మార్గపు=తానుబోయెడిమార్గమందలి, ధామార్గవపు=ఈ త్తరేనిచెట్లసంబంధులగు, 'అ పామార్గశ్శిఖరికో ధామార్గవమయూరకా'యనినిఘంటువు. కంటకంబులన్=ముండ్లను, కాళ్లన్=పాదములయందు, విపరీతతన్=ఎదురుతెగుట చేత, ఈడ్చుచున్=పోరాల్చుచు, నేరుపునన్=ఈ పాయముచేతి, పల్లేరు=పల్లేరుగాయలు, ఊడ్చి=నేలమీఁదఁ గాళ్లీడ్చి, త్రోయముచున్=త్రోయుచును, చనుచున్=పోవుచును.

శా. కాంచె నై వ్ణవుఁ డర్ధయోజన జటాఘూటోత్థశాఖోపశా
ఖాంచద్ఘూటచరన్మరుత్ప్రియ దవీయఃప్రేషితోద్యచ్ఛదో
దంచత్పీటకృత వ్రణచ్ఛలన లీఢ్యాపాదితా ధ్వన్యని
స్సంచారా త్తమహాఫలోపమఫలఃస్థాయ ద్వటక్ష్మాజమున్. 15

టీ. వైష్ణవుఁడు=అభాగవతుఁడు, ఆర్ధయోజన = రెండుపరుగులదూరమునఁ
కుఁగల, జటా=ఊడలయొక్క, ఘటీ=సమూహమందు, ఉత్థ=మొలిచినట్టి, శాఖా=
కొమ్మలయొక్కయు, ఉపశాఖా=ప్రక్కకొమ్మలయొక్కయు, అంచత్=ఒప్పుచు
న్న, ఘటా=గుంపులయందు, చరత్=సంచరించుచున్న, మరుత్=వాయువుయొక్క,
రయ=వేగముచేత, దవీయఃదవ్వుగా, ప్రేషిత=చిమ్మఁబడినట్టియు, ఉద్యత్=ఎగురు

చున్నట్టి, ఛద=ఆకులయందు, ఉదంచత్=స్ఫుటములగుచున్న, కీట=పురుగులచేత, కృత=చేయఁబడిన, వ్ర=బొందలనియెడు, ఛలన=వ్యాజములగల, లిపిన్=అక్షరము లచేత, ఆపాదిత=సంపాదింపఁబడిన, అధ్వన్య = మార్గస్థులయొక్క, నిస్సంచార=. సంచారాభావముచేత, ఆత్త=పొందఁబడిన, మహాఫల-మహత్=శ్రేష్ఠమైన, ఫల= పుణ్యఫలముతోడ, ఉపమ= సామ్యముగల, ఫల=పండ్లచేతను, స్ఫాయత్ = వృద్ధిఁ బొందుచున్న, పటత్త్రిజమున్=మట్టిచెట్టును, కాంచెన్=చూచెను.

తా. అభాగవతుఁ డామార్గమందు రెండుక్రోసులవెడలుపున నూడలుదిగి యూ డలయందే యనేక శాఖోపశాఖలు గలిగి యాశాఖలయందలి యాకులమీఁద బురు గులు దొలిచిన బొందలతోఁ గూడ నవి పీడి వాయువశముచేత దూరముగాఁ గొట్టు కొనివచ్చి యెగురుచుండఁగా నావృక్షమచ్చట బ్రహ్మరక్షస్సున్నది, యిత్రోవను రావలదని మార్గస్థులకుఁ దెలియుటకు నాయాకులనెడు జాబులమీఁదఁ బురుగులచేఁ దొలువఁబడిన గీత లనియెడు నక్షరములు వ్రాసి పంపుచున్నదో యన్నట్లును, దాని వలన మార్గస్థు లా మార్గమున సంచరింపకుండుటంజేసి, మహాపుణ్యఫలముచేఁ గలిగె ననుటకు సమానముగా గొప్పలగు పండ్లచేత నొప్పుచున్న యొక్క పెద్దమట్టిచెట్టును జూచె నని భావము.

ఆ. కాంచి యాతఁ డొక్క కాలిత్రోవయు నంతఁ
గాంచి యందుఁ దెరువుఁ గాంచినదియ
పరమలబ్ధి గాన ద్వరితంపుగతి నవ్వ
టావనీజ మంత నంతఁ గదిసి. 16

టీ. కాంచి=అవ్యక్షమునట్లుచూచి, అతఁడుక్=అధక్తుఁడు, ఒక్క కాలిత్రోవ యున్=ఒక కాలిమార్గమును, అంతఁగాంచి=అంతటఁజూచి, అందున్=అపాదడచిన సీమయందు, తెరువుఁగాంచినదియ=మార్గముఁజూచుటయే, పరమలబ్ధిగాఁగక=పరమ లాభముగా, త్వరితంపుగతిక=శీఘ్రగమనముచేత, అవ్వటావనీజము=అమట్టిచెట్టును, అంతనంతక=అంతటంతను, కదిసి=చేరవచ్చి.

సీ. ఎలనీటి బొండలం బులఁ బోలె మెదడెల్ల,
జుఱ్ఱి వైచిన డొల్లు పుట్టె గములు
నెఱిచి గీజిన జీఱ లేర్పడఁ దుదముట్టఁ,
జీఁకిన నులిపచ్చి కీకసములు
దొనదొనయను నీఁగె తుట్టెల రూ పేరు,
పడక కంపలను వ్రేలెడు కరుసులు

ధూళ్లమక్కిక్కి మంగళ్లతిప్పలు రేగు,
వడువున గాలి నా డెడు నెఱికలు
తే. దునిసిన వరాంగకమ ులు బొత్తులను గమిచి
పోక యొండొంటితోడ బీఱుపీకులాడు
శ్వాపదంబులుఁ బదహతి ప్రస్ని వలుచు
వరుగు దఱచగు మురుత్రోవ నరిగి యెదుట. 17

టీ. ఎ...లెక్క -ఎలనీటి=లేతనీరుగల, బొండలంబులఁబోలెక్క=చెంకాయ బొండ్లములవలెనే, మదడెల్లక్క=మస్తిష్క-మంతయు, జుట్టి=ఊటుకొని, వైచినక్క=పరిహరింపఁగా,డ్లు=దొరలాడుచున్న, పుట్టెగములుక్క =నరకపాలసమూహములను,(ఎళనీరుద్రావి పారవైచిన చెంకాయ బొండ్లములవలెనే తలకాయల మెదడు జుట్టి వేయఁగా నా పుట్టెలు డొల్లుచున్న వనుట),ఎఱచిగీటినజీఱులు=మాంసముగీచుకొన్న గీఱలు,ఏర్పడన్=కినుపడునట్లు,రుదమట్టక్క=కడవెడలునట్లు,చీకిన=చప్పరించిన,ను...లు-నులిపఁచ్చి=కొంచెముపచ్చిగల, కీకసములు=ఎముకలను'కీకసంకుల్యమస్థిచ' అని నిఘంటువు,దొనదొనయను=దొనదొన యనియొడు ముసరికొనుచప్పడుగల, ఈఁగెతుట్టెలక్క=మక్షీకారాసులచేత, రూపేరుపడక=రూపము దెలియరాక, కంపలను = కంపవెలుగులయందు, వ్రేలెడు=వ్రేలాడుచున్న, కరుసులు=పచ్చిచర్మములను,ధూళ్లిక్క=చుమ్ములచేతను, మక్కిక్కి = మక్కడువారి, మం...లు - మంగళ్లి=శ్మోరకులయొక్క, తిప్పలు=పెంటలు, రేఁగునెడువునక్క=రేఁగినట్లు, గాలిక్క=వాయువుచేత, ఆ...లు-ఆడెడు=చలించుచున్న, ఎఱికలు=వెండ్రుకలును, తు...లక్-తునిసిన=ఖండింపఁబడిన,నర=మానవులయొక్క, అంగకములన్=అవయవములను, బొత్తులను=కూడ, కమిచి=కబళించి, పోక=ఆవలజరగక, ఒండొంటితోన్=పరస్పరమును, పీఱుపీకులాడు = వాదులాడుచున్న, శ్వాపదంబులుక్క = దుష్టమృగవిశేషంబులును, పదహతిక్క=కాలితన్నుచేత, ప్రస్ని=ప్రయ్యలై, వ...గు-వలచు=కంపుగొట్టుచున్న, నరుగు=మాంసపువరుగును, (వరుగనఁగా గృధ్రవిశేషములనియుఁ జెప్పవచ్చును),తఱచగు =దట్టముగాఁగలిగిన, ముసుత్రోవక్క=మాంసములుమురిగియున్న దుర్గంధమార్గమున, అరిగి=పోయి, ఎదుటక్క=ముందఱ.

తా. ఆబ్రహ్మరక్షస్సునేకులను బట్టి చంపుచుండుం గాన నాప్రదేశమందు మెదడు జుట్టివైచిన కపాలములును,శల్యములు మాంసముతోడ నోటఁగఱచి పండ్లగీటిన పారవేసినయవియును, శరీరములు చర్మములాలిచి కంపల మీఁద వేయఁగా నీఁగలు మూఁగి రూపు గానరాకుండునవియును,బవళింకలుగా నసేకులఁ జంపుటచేత వారి తలలవెండ్రుకలు కుప్పలైపడియుండి ధూళిచేఁ గొంత బ్రుంగుడువడి గాలిచేత

ముంగాళ్లపెంటలురేగినట్లు రేగుచుండు నవియును,దునిగిపోయిన మానవావయవముల నవ్వల నివ్వలఁ గబళించి దుష్టమృగములు పీకులాడుచుండునవియును, గాళ్లఁదన్ని బ్రద్దలుచేసి యొండవేసిన వరుగులను గలిగి, యిట్టిభీభత్సరసాస్పదంబైన యీ మురు మార్గమున నతఁడరుగు చుండెనని భావము.

సీ. ముంగాళ్లఁ జాఁగిపై ♦ ముచ్చుజూపులు వర్వ,
బొమిక లెత్తుచుఁ బాఁతి ♦ పోవు శునులఁ
బలలతోరణములు ♦ పట్టి బిట్టెగయ శా,
ఖాధూతి నెగయు కం ♦ కముల రొదల
నడ్డంబు దిరిగి తి ♦ లాహతిఁ బడి రొండి,
హస్తంబు లిడి యంగ ♦ లార్చుకపుల
డబ్బాటుమై నొక్కి ♦ డలు సూపి యవి మాయ,
నడఁగ వేఱెడఁ జూపు ♦ వ్యాపృతులను

తే. నెవ్వఁడో యొక్కఁ డున్నవాఁ ♦ డిందు వాఁడు
నరుఁడు గాఁ డింధనాధికా ♦ హరణమునకు
వేళయును గాదు పొలగాలి ♦ వీచెఁ దెరువు
నెడ పనుచు జాలిగొని సంశ ♦ యించువేళ. 18

టీ. ముంగాళ్లన్=ముందటికాళ్లచేత, చాఁగి=చాఁగిలిపడి, పైన్=ఊపరిప్రదేశమున, ముచ్చుఁ జూపులు=దొంగచూపులు, పర్వన్=వ్యాపింపఁగా, బొమికలు=శల్యములను, ఎత్తుచు=ఎత్తుకొనుచు, పా...లన్ - పాతిపోవు=పరుగులిడుచున్న, శునులన్=కుక్కలచేతను, పలలతోరణములు=మాంసపుదోరెములను, పట్టి=కఱచుకొని, బిట్టు=పెల్లుగా, ఎగయ=ఎగసిపోవఁగా, శాఖాఘాతిన్ = కొమ్మలు గదలుటచేత, ఎ...లన్ - ఎగయ=పుట్టుచున్న, కంకముల = రాబులుగలయొక్క, 'లోహపృష్ఠస్తుకంకస్సాత్' అని నిఘంటువు. రొదలన్=శబ్దములచేతను, అడ్డంబుదిరిగి=అబ్రహ్మార్థమ్మున కడ్డాలుంచి, తిలాహతిన్ = అంచేత్రిప్పిటను, పడి = పొంది, (దెబ్బదినియనుట), రొండిన్=కటిప్రదేశమందు, హస్తంబులిడి=చేతులిడుకొని, ఆంగలార్చు=మిడుకుచున్న, కపులన్=కోతులచేతను, డబ్బాటుమైన్=వాతాకారముగా, ఒక్కొడలుచూపి=ఒక్కొదిక్కు గానుపించి, అవి=ఆ ప్రదేశములు, మాయన్=టక్కుచేత, అడఁగన్=కనఁబడకపోఁగా, వేఱెడన్=మఱియొక్కదిక్కును, చూపు=కనఁబఱుచుచున్న, వ్యాపృతులను=వ్యాపారములచేతను, ఇందు=ఈ ప్రదేశమందు, ఎవ్వఁడోయొక్కఁడున్నవాఁడు, వాఁడు, నరుఁడుగాఁడు= మనుష్యుఁడుగాఁడు, ఇం...

కుక్ – ఇంధన=శుష్కములు, ఆదిక=మొదలుగాఁగలవన్యవస్తువులయొక్క, అవాగ్ణమనకుక్=తెచ్చుటకును, వేళయునుగాదు=సమయంబునుగాదు, పొలఁగాలి=మాంసపుగాలి, పీచెక్=విసరెను, తెరువుక్=మార్గంబును, ఎడపు=ఎడాకి, అనుచుక్=అనితలఁచుచు, జాలిఁగొని=దిటముచెడి, సంశయించువేళక్=సందియపడునప్పుడు.

సీ. మృతమర్త్య రెంటాన ♦ నిడ్డఁ జాలక నెత్రు,
రంజిల్లు పెనుపొట్ట ♦ ముంజివానిఁ
బల్లచీమల వక్ర♦భల్లాతకియుఁబోలె,
నెట్టదుప్పటి నొప్ప ♦ కత్తెవాని
వ్యత్యస్త హస్తిమ♦స్తాభఁ బాయగు గడ్డ,
మును దంష్ట్రికలుఁ బొల్చు ♦ మొగమువానిఁ
గడుదుర్ల నిడుతుట్టె ♦ గతిఁ జోఁగలోఁ బాండు,
రత మించు కపిలకూ♦ర్చంబువాని

తే. నెఱుకుఁదెఱువరిఁ గన శాఖ ♦ లెక్కఁ జాఱు
వ్రేవుజండెంబుఁ గసరి సై ♦ బెట్టువాని
వ్రేలు డగుబొజ్జ గల బూర♦గాలివానిఁ
జెంబుతలవాని నవటు క♦చంబువాని. 19

టీ. మృతమర్త్యుక్=చచ్చినమానవుని, రెంటానక్=మడచి, ఇడ్డక్=ఉంచుకొనఁగా, చాలక=పాడవుసాలక, నెత్రురంజిల్లు=రక్తమంటియున్న, పెనుపొట్ట=పెద్దకడుపునందలి, ముంజివానిక్ = కటినూత్రముగలవానిని, (శవమును గోపీనముగాఁ బెట్టుకొన్న నది పాడవుసాలక యిడ్చియిడ్చి మొలత్రాటిలో దోఁపుకొనఁగా వాని నెత్తురు పొట్టకంటెనగును), పల్లచీమలక్=బాఁపనచీమలచేత, వక్రభల్లాతకియుఁబోలెక్=వంకరజీడిచెట్టువలె, ఎట్టదుప్పటి=రక్తవర్ణముగల దుప్పటిచేతను, ఒ...నిక్ – ఒప్ప=ఒప్పుచున్న, కత్తెవానిక్ = నల్లని మేనుగలవానిని, వ్య...ధక్ – వ్యత్యస్త=క్రిందుమీఁదయిన, హస్తి=ఏనుఁగయొక్క, మస్త=తలయొక్క, ఆభక్=రీతివంటి రీతిచేతను, పాయగు=పాయయైనగడ్డమును, దంష్ట్రికలుక్ = కోఱలును, పొల్చు=మెఱయుచున్న, మొగమువానిక్=ముఖముగలవానిని, (కుంభికుంభస్థలము తలక్రిందు జేసిన శాకుంభస్థలములవలెఁ బాయవడ్డ గడ్డమును నాదంతి దంతములవంటి కోఱలును గలిగి యున్న ఏనుట), క...తిక్ – కడుఁదుర్ల=కణుఁదురీఁగెలయొక్క, నిడు=నిడుదయైన, తుట్టెగతిక్=పెటనలె, చోఁగలో=గుంతలో, (చొంగలోననుట), పాండురతక్=తెల్లఁదనముచెక్కొమిం...నిన్-మించు=అతిశయించుచున్న, కపిల=కడార

వర్ణముగల, కూర్చంబువానిన్=భూమిమధ్యదేశముగలవానిని, 'కూర్చమ స్త్రీభుగ్విధో ర్మధ్యమ్' అని నిఘంటువు. ఎఱుకదెఱుంగరిన్ = ఎఱుకవాఁడగుమార్గస్థుని, కనన్=చూచుటకొఱకు, శాఖలెక్కన్=కొమ్మలనెక్కఁగా, జాఱు = జాతిపోవుచున్న, ప్రేవుజందెంబున్=ప్రేగులజన్నిదమును, కసరి=గద్దించుకొని, పైఁ జెట్టువానిన్=భుజముమీఁదికిద్రోచికొనువానిని, ప్రేలుడగు=ప్రేలాడుచున్న, బొజ్జగల = బొట్టగలిగిన, బూరగాలివానిన్=ఊఁచకాళ్లవాని, చెంబుతలవానిన్ = చెంబువలె నున్నపైబట్టగట్టిన శిరముగలవానిని, అవటుకచంబువానిన్ - అవటు=ముచ్చెనగుంటయందు, 'అవటుర్ఘాటా కృకాటికా' అని నిఘంటువు. కచంబువానిన్=జుట్టుగలవానిని, (కర్తృపదక్రియాపదము లీపద్యమందు లేవుగానుగుళికము, 'క్వచి త్కుళికసంఖ్యా దావృత్తవాహిత కృద్బవేత్' అని యథర్వణోక్తి).

తే. కండకన్నులవాని నాఁకటను బండ
తిట్ల బేతాళికల సారెఁ ♦ దిట్టువాని
నగగరిమవాని నన్వర్థనామముఁ గుంభ
జాను వనునొక్కద్విజనిశాచరునిఁ గనియె. 20

టీ. కండకన్నులవానిన్=కండపెరిఁగిన కన్నులుగలవానిని, ఆఁకటను=ఆఁకటిచేతను, 'ఔపవిభక్తికనామ్నామత్వంస్యాత్సప్తమీతృతీయార్థే' అను సూత్రముచేత నత్వము. బండతిట్లన్=బూతుఁదిట్టులచేత, బేతాళికలన్=ఆఁడుదయ్యాలను, సారన్=పల్మఱును, తిట్టువానిన్=తిట్టుచుండెడువానిని, నగగరిమవానిన్ - నగ=పర్వతముయొక్క, గరిమవానిన్=గురుత్వమువంటి గురుత్వముగలవానిని, (కొండంతవాఁడనుట), అన్వర్థనామున్=సార్థకనామధేయముగలవానిని, కుంభజానువువున్=కుంభజానువనుపేరుగల, (కుంభజానువనఁ గుండలనంటి మోఁకాళ్లు గలవాఁడనుట), ఒక్కన్=ఒక్కఁడైన, ద్విజనిశాచరునిన్=బ్రహ్మరాక్షసుని, కనియెన్=చూచెను.

ఉ. వాఁడును గంటిఁ బోకు మని ♦ వ్రాలె మహిన్ నిటపాలి నుగ్గుగా
వీఁడును మున్ను రే వగటి♦వేళకు మానిసియాట బోరిలో
వాఁడిమిఁ గొంతకాల మిల ♦ వ్రాలుట లావరియాట నిల్చి యా
వాఁడిశరంబుచే నడువ ♦ వాఁ డది ద్రుంపుడు వీఁడు నుద్ధతిన్. 21

టీ. వాఁడును=ఆ బ్రహ్మరాక్షసుఁడును, కంటిన్=చూచితిని, పోకుమని=పోవకుమని, నిటపాలి=చెట్టుకొమ్మలసంపు, నుగ్గుగాన్=చూర్ణమగునట్లు, మహిన్=భూమియందు, వ్రాలెన్=దుమికెను, వీఁడును=ఈదాశరియును, మున్ను = పూర్వమందు, రేపగటివేళకున్ = రాత్రియొక్కపగటియొక్కసమయమునకు, మానిసియాటన్=తగినమనుష్యుఁడెటచేత, బోరిలోన్=యుద్ధమునందు, వాఁడిమిన్ = పరాక్రమముచేత,

కొంతకాలము=కొన్నాళ్లు, ఇలవ్రాలుటకై=భూమియందుఁ దిరుగుటచేతను, లావరి యూటకై=బలముగలవాఁడౌటచేతను, నిల్చి = ఎదిరించి, అవాఁడిశరంబుచేఁ=అమున్నదానుదెచ్చిన బోడమ్మనియెడు బాణముచేత, ('సంస్కృతపదేన పరిమితమాంధ్రి పదం కర్మధారయో భవతి'అను సూత్రముచేత, మఱియు 'నాంధ్రిం షడ్వర్ణపర్యంతం సంస్కృతేన సమస్యతే'అను నధర్వణో క్తిచేతను 'వాఁడిమయూఖము,ల్గలుగువాఁడపరాంబుధిఁజేరినేటికివ్రాడు కచుఁడు'అను వాగనుశాసనప్రయోగముచేతను సాధువు.) అడుఎఁ=కొట్టఁగా,వాఁడు=ఆరక్కసుఁడు, ఆది=బాణమును,'ఇతరత్రచ ద్వితీయా తస్యాఃప్రథమాచబడపదానాం స్యా' త్తనుసూత్రముచేత ద్వితీయకుఁబ్రథమ. త్రుంపుడుకఁ=విఱిచివేయఁగా, వీఁడును=ఈదానవుడును, ఉద్ధతిఁ=రభసముచేతను.

సీ. తిరిగిన నడుగులు ♦ దెమలక ఱొ మ్మప్ప,
ళించి యవ్వలికిఁ జం♦డించి దాఁటి
చఱచిన వంచించి ♦ చరమభాగమునకై,
తిరిగి తత్క్రియ కగు ♦ దృష్టి నిలిపి
పైఁబడ్డఁ జనుమర♦పట్ల కొడ్డుకయుండు,
పిడికిళ్లి బలిమి లోఁ♦ బడక నిలిచి
చొరఁజూడ గ్రుంగి ము♦ష్టులబిగి కోటఁగాఁ,
జొరవీక తిరిగెడుఁ♦ చోన తిరిగి

తే. యసుర వధసాధనము రోయు♦నపుడు గ్రుద్ది
తాఁచి తిరిగినఁ గృతముష్టి♦దండ నిలిచి
యెడకొలఁది * వెనుక నడు మొయ్య♦ నడచియడచి
మత్పదస్మృతి యాత్మ నే♦మఱక యతఁడు. 22

టీ. తిరిగినఁ=ఆరాక్షసుఁడుదన్ను వఁబడలాగినను,అడుగులుదెమలక=తనయడుగులుగదలక, ఱొమ్ము=వక్షఃస్థలము, ఆప్పళించి=ఆస్ఫాలించి, అవ్వలికిఁ = ఆవలికి, చండించి=ఎగసి, దాటి=లంఘించి, చఱచినఁ=ఆరాక్షసుఁడుచేత్రవేసినను, వంచించి=కికురించి, చరమభాగమునకై=వెనుకదిక్కునకై,తిరిగి=మరలి, తత్క్రియకగు= మఱలఁజరచుటకైన, దృష్టి= చూపు, నిలిపి, పైఁబడ్డఁ=ఆయసుర తనపైఁబడిరాఁగా, చనుమరపట్లకున్= ఱొమ్ము మీఁదికి, ఒడ్డుకయుండు = ఒడ్డుకొనియుండెడు, పిడికిళ్లిబలిమిన్=ముష్టిబలముచేత,లోఁబడక=లోఁకువగాక, నిలిచి, చొరఁజూడఁ= ఆయసురచొచ్చిరాఁబోఁగా, క్రుంగి = తానువంగి, ముష్టులబిగి = పిడికిళ్లిబిగుఁ

* వెనుక నడుఁగొయ్య.

కోటగాక=వప్రముగా, చొరవీక=చొరవయియ్యక, తిరిగెడుచోన=అయసురతిరిగెడుచోటనే, తిరిగి, అసుర=అరక్కసుఁడు, ఏపసాధనము=తన్ను జంపెడునుపాయమును, రోయునపుడు=వెదకునప్పుడు, గ్రుద్ది=పిడికిటఁబొడిచి, తాఁచి = తన్ని, తిరినిగక=వాఁడుదిరుగఁగానే, కృత=ఆమర్షఁబడిన, ముష్టి=పిడికిటియొక్క, దండక=ప్రాపున, నిలిచి, ఎడకొలఁది=సందుచిక్కినకొలఁదియు, వెనుక=వానివీపును, నడుము=మధ్యదేశమును, ఒయ్యక=క్రమముగా, ఆడచియడచి=కొట్టికొట్టి, ('వెనుకనడుగొయ్యినడచినడచి' అనియును బాఠమునందు అప్పుడు వెనుకకుఁబోయియనుట.) మత్పదస్మృతి = మాపాదానుచింతనమును, ఆత్మన్ = బుద్ధియందు, ఏమఱక = మఱచిపోక, ఆతఁడు = ఆదాసరి, (ఇదికర్తృపదము). అసురయనుచోట 'స్త్రీత్వ బహుత్వేసురాదీ రసమాసే' అను సూత్రముచేత నది సురాదిగణపఠితమైన నేకవచన మందు స్త్రీత్వము. కం. 'చంపునొకో యక్కట కా, రింపం దలఁచునొకొ లఘు చరిత్రంబులకుం, బంపఁగడంగునొకో శం, కింపం డిక కజుకుటసుర గీ డొనరింపక.' అని నిర్వచనోత్తరరామాయణప్రయోగము.

తే. తాఁచి పోఁజూడఁ దనరాక్షసీచయంబు
నెల్లఁ జీరిన డిగ్గి వా ♦ రేఁగుదేరఁ
బోయె నదె వాఁడు రారె రా ♦ రే యటంచుఁ
పాతి వారును దానును ♦ బట్టికొనుఁడు. 23

టీ. తాఁచిపోఁజూడక = ఆదాసరితట్టివైచిపోవనుద్యోగింపఁగా, తనరాక్షసచయంబుసెల్లక=తనరాక్షసస్త్రీలనందఱను, చీరినక=పిలువఁగా, డిగ్గి=చెట్టుదిగి, వారేఁగుదేరక=వారురాఁగా, వాఁడు=ఆమనుష్యుఁడు, పోయెనదె=ఆదిగోపోయెను, రారెరారేయటంచుక=రండురండనుచు, 'ఏదో తొయ్యతిరేకా దపసంప్రార్థనపరాక్రియాణాంస్త' అనునూత్రముచేత వ్యతిరేకరూపము; మీఁది యేకారము సంప్రార్థనపరము. పాతి=ఉటికి, వారును=ఆయాఁడు రక్కసులును, తానును=కుంభజానుఁడును, పట్టికొనుఁడుక=ఆదాసరిని బట్టుకోఁగానే.

క. పెంబో తద్దాసరి యప
డ్డుం బదహతులను గపోణిఁపోటుల నిరుమే
నం బొడుచుచుఁ బెనఁగుచుఁ బో
వం బట్టి వటంబుఁ జేర్చి ♦ వాఁ డిట్లనియెక. 24

టీ. పెంబోతు=పెనుబోతగు, (బలసినవాఁడనుట; బంబోతనికొందఱుదురు) తద్దాసరి=ఆదాసుఁడు, అప్డుక = అప్పుడును, 'పోళ్చతాద్యర్థవాచకేషూత' అను సూత్రముచేతఁ బుచ్ఛోపరివిద్యమానమగు నుత్వమునపు లోపంబును 'తద్ధ్రితంచ బిందు

స్స్యత్' అని చెప్పఁబడిన నూత్రముచేత ప్రథమాసమశబ్దముమీఁద సముచ్చయార్థక మగు ద్రుతంబునకుఁ బూర్ణబిందువును వచ్చినది. పదవాతులను = కాలితన్నులచేతను, కపోణిపోటులక్ = మోఁకొటిపోటులచేతను, ఇరుమేనక్ = రెండుప్రక్కలయందును, (ఇది యిరువంక యిరుదెస యిరుగెడ యిరువాఁగు ద్విగు వేకవచనాంత మగుచుఁ దనకు, అన్నట్లు ద్విగు సమాసము.) పొడుచుచుక్ = పెనఁగుచుక్, పోవక్ = పోవఁగా, పట్టి = అదాసరినిబట్టుకొని, పటంబుఁజేర్చి = మట్టిచెట్టుదాపునఁజేరిచి, వాఁడు = అయుసుర, ఇట్లనియెక్.

శా. సారాస్వాదనఁ బ్రాణపంచకము తృష్ణం బాసి సంతర్పణ
న్మూరింబో నసిఁ ద్రుంచి పొంగెడు భవన్ముండంబు ధారోష్మమిం
పారం గ్రోలి పిశాచి నీదు కటుకు ట్లుండీ నదస్తాలకాం
తారాంతర్నృకపాల కుండవిగళ న్నై రేయముం గ్రోలెదక్.

టీ సారాస్వాదనక్ = నీక్రొవ్వుఁజవిచూచుటచేత, ప్రాణపంచకము = నాపంచప్రాణములను, తృష్ణక్ = దప్పిని, పాసి = విడిచి, సంతర్పణక్ = తృప్తిచేత, మూరింబోక్ = సంతోషింపఁగా, (క. 'మదిలోన నన్నుఁదలఁచుచు, బదరీఫలమాత్ర హవ్య భాగము నలునం, దొదవించి తేనియును న, భ్యుదయము సేసొంది మూరి బోవఁగె చెపుమా.' అనియును; గీ. 'గాడ్పుమురిపెంపు సెందునుగర్ణియెల్ల, వారిమనసులు వేడ్కలమూరిబోయె' ననియును, మూరివంశమునం దెట్టిప్రగడగారిప్రయోగము.) ఆసిక్ = కత్తిచేత, త్రుంచి = ఖండించి, పొం...ము - పొంగెడుం = పొంగుచున్న, భవన్ముండంబు = నీబోడితలయొక్క, ధారోష్మము = వెచ్చనిరక్తధారను, ఇంపారక్ = ఇష్టముదీఱునట్లు, క్రోలి = పానముఁజేసి, పిశాచి = ఈయాఁడుపిశాచము, నీదు = నీసంబంధియగు, కటుకుట్లు = కడ్డితోఁగట్టికాల్చినమాంసఖండములను, అందీక్ = అందియియ్యఁగా, (క. 'నమ్ముము కైనువ మోఁపగు, జమ్మి వెసం బ్రాఁకి విడిచి చాపము నా కం, దిమ్మనుడు సేయునది లే, కమ్మగ్గం డమ్మహీజ మలసత సెక్కెక్.' అని విరాటపర్వము నందును; క. 'ఇతఁడు నుదీయ పురోహితుఁ, డితనికిఁ దగ సెల్ల పనులు సెలఁగిం చిపుఁడే, ధృతరాష్ట్రికడకుఁ బనుపుఁడు, చతురవచనరచనఁ గఱపి సంప్రీతి మెయిక్.' అని యుద్యోగపర్వమందును; సోమయాజిగారును ప్రయోగించినారుగాన నీక్త్వార్థకయిత్వసంధి సాధువు.) అ...ముక్ - ఆడఁ = ఈ, తాలకాంతార = త్రాటితోపుయొక్క, అంతఃలోపలనున్న, నృ = నరులయొక్క, కపాల = పుటీయలనియెడు, కుండ = కుండలనుండి, విగళిత్ = జాఱుచున్న, నైరేయముక్ = మద్యమును, క్రోలెదక్ = త్రాగెదను.

క. నన్నిం తలయించిన ఖలు
నిన్నుఁ బుజవిధి వధింతు నే యని యూర్పుల్
మి న్నందగ బున కొట్టుచు
నన్నీచుఁడు వొగరు వెడలు నవ్యక్తోక్తిఁ. 26

టీ. నన్ను=నను, ఇం తలయించిన=ఇంతకష్టపెట్టిన, ఖలుఁ = దుష్టుఁడైన, నిన్నుఁ=నిను, బుజవిధిఁ = మృగువైనరీతిచేత, వధింతు నే=చంపుదునా, (చంప ననుట), ఆని=అనుచు, ఆర్పుల్=బొబ్బరింతలు, మిన్నందగఁ=ఆకసమంటఁగా, బుస కొట్టుచుఁ=నిట్టూర్పువిడుచుచు, ఆన్నీచుఁడు=అరాక్షసుఁడు, వొ...క్తిఁ - వొగరు వెడలు=మదము బయల్వడునట్టి, అవ్యక్తోక్తిఁ=ఉన్మత్తభాషణముచేతను.

తే. అసియుఁ బాత్రియుఁ దేఁ బంచి యాంత్రవల్లిఁ
గోలుగొక్కెరఁ దోయ నక్కుజముతోడ
నోఱిగి రక్కసుతో దైన్యవిరహితముగ
ధర్మ మెఱిఁగించుసూక్తి నాతండు వలికె. 27

టీ. అసియుఁ=ఖడ్గమును, పాత్రియుఁ = రక్తముఁబట్టుటకుఁబాత్రమును, తేఁ=తెచ్చుటకై, పంచి=ఆజ్ఞాపించి, ఆంత్రవల్లిఁ=తీఁగెవంటిప్రేగుచేత, కోలుగొక్కెరఁ=మూటకట్టుగా,(పసరమును బడదీసెడునట్లనుట), తోయఁ=పడఁద్రొబ్బఁగా, అక్కుజముతోడఁ=అమట్టిచెట్టుతో, ఒఱిగి, రక్కసుతోఁ=రాక్షసునితో, దైన్యవిరహితముగఁ=విన్నఁబాటులేనివిధమున, ధ...క్తిఁ - ధర్మమెఱిఁగించు= ధర్మపద్ధతినిఁజెలిపెడు, సూక్తిఁ=మంచిమాటచేత, ఆతండు=ఆహరిదాసుఁడు, పలికెఁ=నవిించెను.

తా. అసురియాశుని బ్రహ్మరాక్షసుఁడుకట్టి మట్టిచెట్టునకొనింపఁగా,నతండు ధైర్యముతో నారాక్షసునింబూచి యిట్లనియె నని భావము.

చ. విను మొకమాట రాత్రిచర వేగిర మేటికినిఁ జయింతురే
యనిమిషులైన భాజనగ తాన్నము నే నిఁక నెందుఁ బోయెదఁ
బెనఁగక ప్రాణరక్షణ ముపేక్ష యొనర్చుట పాప మిందు కై
కన లకు నాకు మేనియెడఁ గాంక్షయు లే దిది వోవుఁ డీయురుఁ.

టీ. రాత్రిచర=ఓరక్కసుఁడా, ఒక మాటవినుము=ఒకవచన మాకర్ణింపుము, వేగిరమేటికిఁ=వేగమేల, అనిమిషులైనఁ=దేవతలేని,నిఁ జయింతురే=నిన్ను జయింపఁ

గలరా, (గెల్వలేరనుట), భా...ము-భావిజనగత=కంచములోకిపచ్చిన,అన్నము=ఆశన మను, నేను, ఇఁకన్=ఇఁకమీఁద, ఎంచఁబోయెదఁ=ఎచ్చటికిఁ బోఁగలను (భావి క్రియ) పెనఁగక, ప్రాణరక్షణము=స్వజీవపరరక్షణము, ఉపేక్షయొనర్పుట=ఒప్ప రికించుట, పాపము, 'హంతు మభ్యాగతం శత్రుం యశ్శక్త్యానివారయేత్, సఆత్మ ఘ్నుఇతిఖ్యాతో రౌరవం నరకంవ్రజేత్' అనియున్నది.) ఇంచుకై=ఈపనికై,(ఇందను నది యేతదర్థకమగు దేశ్యపదముగావున దీనిమీఁద, జతుర్థీవిభక్త్యర్థకమగు కైనర్ణకము వచ్చెను కావునసే యిందుమీఁద నించుచేత మొదలగునవి గలుగును.) కనలకు=ఆలు గకు, నాకు, మేనియెడఁ=శరీరముపట్ల, కాంక్షయుఁ=అపేక్షయుఁ, లేదు, ఇది= ఈమేను, పోవుటే=నశించుటే, ఊరఁ=మేలగును.

ఆ. హీనజన్మ మఱుట ♦ రెవ్వఁడే నొకప్రాణి
సంతసిలుట ముక్తి ♦ పొంత గనుట
మేలెకాదె శిబియ ♦ మేల్బంతిగాఁడె న
శ్వరపు దేహ మమ్మి ♦ పరము గొనుట. 29

టీ. హీనజన్మను=చండాలజన్మము, ఆఱుట=పోవుటయును, ఎవ్వఁడేని= ఎవ్వఁడైనను, ఒకప్రాణి=ఒకపురుషుఁడు, (ఏనిశబ్దమున కికారలోపము), సంతసిలుట= సంతోషించుటయు, ముక్తిపొంత=మోక్షసమీపము, కనుట = పొందుటయు, మేలెగాదె=మంచిదేకదా, న...ము - నశ్వరపు=శాశ్వతముగాని, దేహము=తన శరీరమును, అమ్మి=వెలపుచ్చి, పరముగొనుట=మోక్షము గ్రహించుటయందు, శిబియ= శిబిచక్రవర్తియే, మేల్బంతిగాఁడె=మార్గప్రదర్శకుఁడుగాఁడా, (అగుననుట).

చ. తెవు లయినం గ్రహం బయినఁ ♦ దే లయినం గర మైన నాత్మపెం
దెవు లయిన స్థలం బయినఁ ♦ దెక్కలియైన మృగాగ్ను లైన మే
ల్తవు లయిన వ్యాధిణం బయినఁ♦దాఁ చయిన న్నిమఁ గైనఁ దీర్చు బే
లవు తను వూర కే చెడ కీల స్థళు నొక్కనిఁ బ్రోచు టొప్పదే.

టీ. తెవులయినన్ = వ్యాధియేనియు, గ్రహంబయినన్ = పిశాచమేనియు, తేలయినన్=వృశ్చికమేనియు, గరమయినన్=విషమేనియు, ఆత్మ పెంతెవులయి నన్=పెద్దమనోవ్యాధియేనియు, జలంబయినన్=ఉదకమేనియు, తెక్కలియైనన్= చోరుఁడేనియు, మృగాగ్నులైనన్=మృగములేనియు నగ్నియేనియు, మేల్తవులయి నన్=శ్రీఘ్రవ్యాసంగమైనను, వ్రణంబయినన్=పుండేనియు, క్రౌర్యమయినన్=సర్ప మేనియు, పిడుగైనన్ = ఆశనియేనియు, బేలవు = బేలయగు, (నిష్ప్రయోజక

శమనుట) తనువు=శరీరమును, తీర్చుట=నశింపఁజేయుట, ఊరకే=అట్లు వ్యర్థముగానే, చెడక=చెడిపోక, ఇలకు=భూమియందు, కృశుఁడు=ఆఁకొన్న, ఒక్కనిన్=ఒక పురుషుని, ప్రోచుట=పోషించుట, ఒప్పదే=తగదా, (ఒప్పననుట).

తా. రోగాదులచేత నీ తనువు నశింపకుండ నాఁకలిగొన్న యొక్కనికిఁ దృప్తిగా నిచ్చుట మంచిదని భావము.

వ. అది యట్లుండె నింకొక్క హితంబు సెప్పెద నదియును బ్రాణభయంబున నాడు కార్యవశంపు మాటగాఁ దెలియక మాధ్యస్థంబు కాఁ దెలిసి వినుము. వినకున్న భూతహితంబుఁ గోరి యుచ్చరించు మాట కీశ్వరుండైన మెచ్చుఁగదా? వ్యాఘ్ర సింహ వరాహ వృక జంబుకాది శరీరులయం దొక్క తిర్యక్కవుగావు; దేవమానవులు, నీకును మాకుంబలెఁ గర చరణ ముఖోపమనంబులు గలవు; మాటలను మాయట్ల యకర్తవ్యకర్తవ్యతావిచారంబులు సమానంబ, హేమఱుచి యంటి; స్థావరంబులకంటెఁ గీటాదులకు, వానికంటె మఱి మృగాదులకు, వానికంటె మఱి పశు పతంగాదులకు, వానికంటెను మాకును, మాకంటెను మీకును, మరణ కళేబరాది పాటవం బెక్కుడు, విజ్ఞానంబును, ఘనం బిట్టి నీ కేకాంత కుత్సావహంబగు భీభత్స *పథ్యాపథ్య భక్ష్యాభక్ష్య పేయాపేయవివేకంబులు లేకునికి యుక్తమే, రుచిగాదు శుచిగా దీదురాహారం బిదియు సకల దురితావతంస యగు హింస నొనగూడునది, హింస పరలోకంబునం గదా బాధకంబు, పరలోకంబు ప్రాణాంతంబునంగదా చిరస్థిరప్రాణుల మగు మా కేల హింసాభయం బనవలదు; ప్రాణభయంబు మనుష్యుల మగుమాకు నేఁడైన, మీకు మఱునాఁడైన నవలి నాఁడైనఁ దుద యుగాంతంబునందైన నిడుపు గుఱుచల నెప్పుడుఁ దప్ప దంతవత్త్వంబునకుఁ దారతమ్యం బేమి? మున్నిటనైనను మునుంగుట సరియగుటఁ బర్వతంబునకుం బరమాణువునకు నేమి యంతరంబు, మీఁదు విచారింప వలవదే, తపోలబ్ధవరాదులం బూర్వంబునం గీర్వాణుల మదం బడంచి హెచ్చిన హిరణ్యకశిపు దశముఖాదులు శతసహస్ర సంఖ్యాక సంవత్సరంబులు జీవించియుం బంచత్వం

* పథ్యాపథ్య.

బుఁ బొంది తారు మున్ను జయించిన జముచేతనే చిక్కరే? యి క్కడికి మీరు బ్రబలులనైన నక్కడికి వాఁడు ప్రబలుండు, సకల భూత తారతమ్యంబును నిజ నిజస్థానవిశేషంబునన వచ్చు, నచ్చం డాంశు సుతుని వీట మేర దప్పిన మాకుం దప్పనియట్ల బాధ మీకుం దప్పదు, మీరు నాసారిముఖ బర్హిర్ముఖులు జాతిఁ దలపో య భ్రాత లట్లయ్యుం బరంబున మీరు వారు బాధ్యబాధకతల నొరిదు చున్నా రీజైజనంబగు తారతమ్యంబునకుం దమస్సత్త్వం బులు హేతువులు, వాని కాహృతులు హేతువులు, వ్యాహృతులం గ్రతువుల చరుపురోడాశాహుతులభుక్తులం బవిత్ర లై యమర్త్యత మీకంటె నతిదీర్ఘ కాలంబు వారు జీవించెద రప్పావనత చూచి కదా సదా చతుర్ముఖాంశజుం డగుసుధాంశుండు గఅంగి నకల రసముల కవధి యగు సుధారసంబున నాప్యాయనం బొనరించు చున్నవాఁ డేతదర్థంబు మా కుచ్చరింపరాదుగాని వేదంబు ప్రథమ కళ యనలుండు త్రావు నని చెప్పు, మతియు నాయాకళ లాయా వేల్పులకుం గ్రమంబునం జెప్పు, నింత విచారించి రుచించినట్ల నడు వు మనినఁ గహకహా నవ్వి యద్దానరికి సురద్రోహి యిట్లనియె. 31

టీ. అదియట్లుండెఁ=ఆనీతియూరీతినుండెను,ఇంకొక్క-హితంబుసెప్పెదఁ= మతియొకహితము వచించెదను, ఆదియును=ఆమాటయును, ప్రాణభయంబునఁ= ప్రాణభీతిచేత, ఆ...గాఁ-ఆడు=వచించెను, కార్యవశంపు=పనిగడపుకొఱకైన, మాటకొఁ=పలుకుగా, తెలియక = తలంచక, మాగ్ధస్థంబుకొఁదెలిసి = మధ్యస్థపుమాటగాఁదెలిసి, వినుము=ఆలకింపుము, వినకున్నఁ=నీవువినకుండినను, భూత హితంబుఁగోరి=లోకోపకార మపేక్షించి, ఉచ్చరించు మాటకుఁ=వచించెడుపలుకునకు, ఈశ్వరుండైనఁ=పరమాత్ముఁడైనను, మెచ్చుఁ కదా=హర్షించునుగదా, వ్యాఘ్రసింహవరాహనృకజంబుకాది = పులిసింగము పంది తోఁడేలు నక్క మొదలగు, శరీరవులయందుఁ = ఘాతుకజంతువులయందు, ఒక్క-తిర్యక్-వుకొవు=ఒకతిర్యగ్జంతువుగావు, దేవయోనివి=దేవతలలో నొక భేదమైనవాఁడవు, 'విద్యాధరోప్సరో యక్ష రక్షోగంధర్వకిన్నరాః, పిశాచోగుహ్యకస్సిద్ధో భూతోమీదేవయోనయః' అని యమరము. అనఁగా,రక్షఃపిశాచములును దేవయోనులేయనుట. నీకునుమాకుంబలెఁ= నీకును మాకువలెనే, క...లు - కరచరణముఖ=కాలుసేతులుమొదలగు, అపభ్రంశం బులు = అవయవములు, 'అంగప్రతీకోవయవో ఽవయునోథక లేబరే' అని యమరము.

కలవు=ఉన్నవి, మాటలున మాయట్లు=సంభాషణములునుమాపలెనే, అ...లు-ఆకర్త వ్యకర్తవ్యతా=చేయరాని చేయవచ్చిన పనులగుటయొక్క-, విచారంబులు=ఆలోచనములు, సమానంబ=సమమే, హా=అహహా, మఱచియంటి=మఱచిపోయి యిట్లు పలికితిని, స్థావరంబులకంటెన్=వృక్షాదిస్థావరంబులకంటెన్, కీటాదులకున్=పురువులు మొదలగువానికిని, వానికంటెన్=ఆకీటకాదులకంటె, మఱి=ఆధికముగా, మృగాదులకున్=మృగములు మొదలగువానికిని, వానికంటెన్ = ఆమృగాదులకంటె, మఱి, పశుపతంగాదులకున్=పశుపక్ష్యాదులకును, వానికంటెను=ఆపక్ష్యాదులకంటెను, మాకును, మాకంటెమీకును, కరణక్షీణతాదిపాటవంబు=ఇంద్రియశరీరాది పటుత్వము, ఎక్కుడు=ఆధికము, విజ్ఞానంబును=విజ్ఞాణంబును,ఘనంబు=ఆధికము,ఇట్టిసీకు,ఏ...బు-ఏకాంత=ముఖ్యముగ, కుత్సా=నిందకు, ఆవహంబగు=సంపాదకమైన, 'కుత్సా నిందాచ గర్హాణే' అనియమరము. భీ...లు-భీభత్స=ఘోరతయైన, పథ్యాపథ్య=హితాహితములయొక్క-యు, (పథ్యానపథ్య యనుపాఠమునఁ బథ్యపదగిన చంపదగని యని యర్థము), భక్ష్యాభక్ష్య=తినదగినవియు, తినరానివియును అయినట్టి వాని యొక్క-యు, పేయాపేయ=త్రాగఁదగిన త్రాగరానివానియొక్క-యు, వివేకంబులు=జ్ఞానములు, లేకునికి=లేకుండుట, యుక్తమే=తగునా, (తగదనుట) ఈదురాహారంబు=ఈదుర్భోజనము, రుచిగాదు=చవిగాదు, శుచిగాదు=పవిత్రముగాదు, ఇదియు=ఈదురాహారమును, సకలదురితావతంసయగు=సమస్తపాపశేఖరమైన, హింస=హింసింపుట చేత, ఒనగూడునది=సంభవించునట్టిది, హింస=అట్లుహింసించుట, పరలోకంబునఁగదా=లోకాంతరంబునంగదా, బాధకంబు=బాధకము, పరలోకము=అట్టిలోకాంతరము, ప్రాణాంతంబునంగదా=ప్రాణావసానమైనప్పుడుగదా, చిర=బహుకాలము, స్థిర=తిరముగానుండునట్టి,ప్రాణులమగు=ప్రాణములుగలమాకు, ఏలహింసాభయంబనఁబడదు=హింసవలనవచ్చెడువెఱపేలయనఁగూడదు,ప్రాణభయంబు=ప్రాణభీతిమనుష్యులమగుమాకు, నేడైనన్ =నేఁడుగలిగిన, మీకు,మఱునాఁడైనన్, ఆవలినాఁడైనన్= ఆపఱునాఁడైనను, తుదన్ = చివరను, యుగాంతంబునందైనన్ = యుగప్రళయమప్పుడేనియయును, నిడుపుగొఱుచలన్ = దీర్ఘహ్రస్వకాలముగా, ఎప్పుడుఁదప్పదు, అంతవత్వంబునకున్ = చావుగలుగుటకు, తారతమ్యంబేమి = కాలముయొక్క-హెచ్చుతగ్గులేమి, మున్నీటనైనన్ = సముద్రమందైనను, 'మువ్వన్నె ముద్రాద్దు మున్నీరు ముక్కొఁక ముచ్చు చ్చనఁగఁ గబ్బములను మఱియు, నిరువంక యిరుదెస యిరుగెడయిరువాగు ద్విగుపవేకవచనాంత మగుచుఁ దనరు.' అనుటచే నేకవచనాంత ద్విగుసమాసము. మునుంగుటసరియగుట=మునిఁగిపోవుట సమానముగావున, పర్వతంబునకున్=కొండకును, పరమాణువునకున్ = దృగ్గోచరముకానినలుసునకు, ఏమియంతరంబు=ఏమిభేదము, 'కోమజ్జతోరణకులాచలయో ర్విశేష' అన్నట్లు సముద్ర

మందుఁ బర్వతమేనియు బరమాణువేనియు మునుఁగుననుట) మీఁదు=ముందఱకలుగు నది, విచారింపఁబడదే = ఆలోచింపఁబడదా, తపఃతపములచేత, లబ్ధ=పొందఁబడిన, వరాదులక్=వరములు మొదలగువానిచేత, పూర్వంబునన్=తొల్లిటికాలమందు, గీ... బు-గీర్వాణుల=దేవతలయొక్క,మదంబు=పొగరు,ఆడంచి,హెచ్చిన=అతిశయించిన, హి...లు-హిరణ్యకశిపు, దశముఖ=రావణాసురుఁడు, ఆనులు=మొదలగువారు, శ... లు-శతసహస్రసంఖ్యాక=నూఱువేలులెక్కఁగల,వత్సరంబులు=ఏండ్లు,జీవించియుక్= బ్రదికియుండియును, పంచత్వంబుఁబొంది=మృతినొందిన, తారుమున్ను జయించిన= తాముపూర్వముజయించినట్టి, జముచేతనేనిక్=రే=యమునిచేతనే పట్టుపడరా, 'ఈజ ముఁడనునది సంస్కృతభిన ప్రాకృత తత్సమము. 'జడామోముఖసమాడయాఃప్రాకృత తత్సమా' యనియును; సీ. 'జడయను జముఁడను శబ్దము సంస్కృత ప్రాకృత సమప్రశస్తిఁగాంచు'వన్నట్లనుట. ఇక్కడకిక్=ఈలోకమునకు, మీరు, ప్రబలులరై నక్=బలవంతులరైనను,అక్కడికిక్=ఆలోకమునకు, వాఁడు=ఆయముఁడు, ప్రబలుఁ డు=బలవంతుఁడు,స...లను-సకలభూత=సమస్తభూతములయొక్క,తారతమ్యంబును =ఎక్కువదక్కువలును, ని...న - నిజనిజ=తమతమ, స్థానవిశేషంబునన=స్థానబలము చేతనే,ఎచ్చుక్=ఎచ్చును, అ...టక్-అచ్చండాంశుసుతుని=ఆయష్టకరునికుమారుఁ డగు యమునియొక్క, పీటక్=పట్టణమందు, మేరదప్పినక్=గురాచారముఁజేసిన, మాకుందప్పనియట్లు=మనుష్యులమగుమాకును దప్పనట్లుగానే, బాధ=నరకయాతన,మీ కుక్=తప్పదు=మీకునుదప్పదు,(పాపఫల మందఱఁబొందక్కఁజేయునుట), మీరుక్= రాక్షసులైనమీరును, ఆసౌరిముఖబర్హిర్భుజులు=ఆయముఁడు మొదలగు దేవతలు, జా తిఁదలపోయక్=జాతిని విచారింపఁగా, భ్రాతలు=అన్నదమ్ములు, అట్లయ్యుక్, పరం బునక్=పరలోకమునందు, మీరువారును, బాధ్యబాధకతలక్=బాధ్యబాధకభావము లను, ఒందుచున్నారు,(మీరు బాధింపఁబడువారును వారు బాధించెడువారు నగుట), ఈతేజసంబగు=ఈతేజస్సంబంధియగు, తారతమ్యంబునకుక్=హెచ్చుతగ్గులకు, తమ స్సత్త్వంబులు=తమ స్సత్త్వగుణములు, హేతువులు=వసగాఁగారణములు,వానికి= అట్టి తమస్సత్త్వగుణంబులకు, ఆహృతులు=ఆహారములు, హేతువులు=కారణములు, వ్యాహృతులక్ = భూర్భువఃరాదిమంత్రములచేత, క్రతువులక్ = యజ్ఞములయందు, చ...లక్ - చరు=అన్నముయొక్క, పురోడాశ=హవిస్సుయొక్క, ఆహుతు ల=హవనములయొక్క, భుక్తులక్=భుజించుటలచేత, పవిత్రులై = పావనులై, అమ ర్త్యతక్=చావులేకుండుటచేత, మీకఁటెక్, అతిదీర్ఘకాలంబు=మిక్కిలి నిడుపైన కాలము, వారు=ఆదేవతలు, జీవించెదరు=బ్రదికెదరు, ఆప్యాయనత = ఆపవిత్రత్వ మును, చూచికదా=ఈఱీఁచియేకదా, సదా=నిరంతరమును, చతుర్థాంశజాండగ =బ్రహ్మాంశసంభూతుఁడైన, సుధాంశుఁడు= అమృతకరుండగు చంద్రుఁడు, కఱంగి=

తాను గఱఁగి, సకలరసములకుఁ=సకల మాధుర్యములకు, ఆవధియగు = పరమావధి యగు, సుధారసంబునఁ=తేన యమృతరసముచేత, ఆప్యాయనంబు = తృప్తిని, ఒన రించుచున్న వాఁడు=చేయుచున్నవాఁడు, ఏతదర్థంబు=ఈయర్థము, మాకుఁ బ్రతిపరాదు గాని=మాకుఁ జెప్పఁగూడదుగాని, వేదంబు=శ్రుతి, ప్రథమకళ = చంద్రుని ప్రథమ కళను, అనలుండు=అగ్ని, త్రాఁవునని=పానము సేయునని, చెప్పుఁ = ప్రతిపాదించును, మఱియుఁ = ఇంకను, ఆయాకళలు, ఆయాదేవతలకుఁ = ఆయాదేవతలకు, క్రమంబునఁ=వరుసగా, చెప్పుఁ, ఇంత=నేఁజెప్పినయీయాయవదర్థమును, విచారించి =ఆలోచించి, రుచించినట్లు=నీకింపగునట్లె, నడుపుమనినఁ = ప్రవర్తిల్లమనఁగా, కవికవి, (ఇదియనుకరణశబ్దము) నవ్వి=హసించి, అద్దాసరికిఁ, సురద్రోహి = బ్రహ్మరాక్షసుఁడు, ఇట్లనియె.

క. చంపకు చదువుల మేము ప
ఠింపనిశాస్త్రములె? మాపఠింపని శ్రుతులే?
యింప వవి నమ్మవే ' బ్రథ
మాంపిబ తేవహ్ని ' యనెడు ♦ మాటవుఁ గాదే. 32

టీ. చదువులఁ=చదువులచేత, చంపకుము=బాధింపకుము, మేము, పఠింపని=చదువని, 'భవతిక్రియాపదానాం త్రివిధానామించుగాగమ' అను సూత్రముచేఁ బఠించుచు నని రాఁగా, 'వ్యతిరేకాదా భావినిచాత్స్యా' త్తను సూత్రముచేత నా చువర్ణకమున కత్వమువచ్చియా చవర్ణమునకు 'వ్యతిరేకాదికేచ్చోఽపస్యా' త్తను సూత్రముచేఁ బత్వమును దానిపైఁ బ్రతిషేధవాచినాం ని యను సూత్రముచేత నివర్ణకమును వచ్చెను. శాస్త్రములె=చదువులా, (అన్నియు మేము చదివితిమనుట) మా...లే - మా=మాయొక్క, పఠింపనిశ్రుతులే=చదువనివేదములా (ప్రథమార్థమందు షష్ఠి. సీ. 'తెల్లంబు గాదె మీకెల్ల సుయోధను చేసినకుటిల విచేష్టితములు' అని యుద్యోగ పర్వము) అవి=ఆవేదశాస్త్రములు, ఇంపవు=మాకు రుచింపవు, (ఇంచు అనుటకు మధురమగునని యర్థము. దీనికి; అ. 'జిహ్వా మరలఁ బడఁగ జిలుకల కగ్నిశ, పించె సురల చెవుల కించునట్టి, పలుకు వాని కొసఁగిరి' అని యానుశాసనికపర్వప్రయోగము కావునసే యించువిల్కాఁడని తియ్యవిల్తునకుఁ జెప్పుదురు; దీనికి వ్యతిరేకార్థమందనా పత్వము వచ్చెను) నమ్మవేఁ=నమ్మవేని, ప్రథమాంపిబ తేవహ్నిఁ=ప్రథమాంపిబతేవహ్ని ర్ద్వితీయాంపిబతేరవి రిత్యాదివిచనము. 'లోపో నము ఆదికే విసర్గస్య అనుసూత్రముచేత విసర్గలోపము. అనెడు=అనునట్టి, (ఇది='అనుకృతేఽస్తివాక్యంతు వను సూత్రానుసరణముగా ననుకరణము,) మాటవుఁ=, కాదె=అటుగాదా.

మ. నిలు మోహో మము వారి భ్రాత లనుచుఁ ♦ నీవంటివార ల్సుధా
శులపూతాశులు గా రటంటి ప్రతిప♦త్సోమాంశము ల్రోలు ముఁ
జ్వలనుం డం టిఁక నొండు ని న్నడిగెదఁ ♦ సర్వాశిగాఁడా? యతం
డిలఁ దన్నా య్యయ మచాలు మాకు నఘు మే!♦వృద్ధానుచారం బిఁకఁ.

టీ. నిలుము=నిలువుము, (కం. 'నిలువుము పిలువుము కొలువుము, గెలువును విడువు మనఁగాఁ దగినబహుశబ్దా, బులకుం డృతియు నెర్ణము, దొలఁగిన దోషం బులేదు తుహినాంశుధరా.' అని యడిదము సూరయ కవిసంశయవిచ్ఛేదంబునం జెప్పి వీనికి నుదాహారణంబులఁ జెప్పినాఁడు) ఓహో=పరిహాసార్థకము, ముక=మమ్మును, వారిభ్రాతలనుచుఁ=ఆదేవతల తోఁబుట్టువులనుచును, నీవంటి=నీవుచెప్పి తివి, వారల్=ఆదేవతలు, సుధాశులు=అమృతాశనులు, అపూతాశులుకారు=అపవి త్రాహారులుగారు, అటంటి=అలాగంటివి, ప్ర...ముఁ-ప్రతిపత్=పాడ్యమినాఁటి, సోమాంశముఁ=చంద్రకళను, జ్వలనుండు=అగ్ని, ముఁ= మున్ను గాను, క్రోలు నంటి=పానముఁజేయునంటివి, ఇఁక=ఇంకను, 'నిత్యమను త్తరపురుష క్రియాస్వీత' యనుసూత్రముచేత నిత్యసంధి. ఒండు=ఒకసంగతి, నిన్నడిగెదఁ, ఆతండు=ఆ యగ్నిహోత్రుఁడు, సర్వాశిగాఁడా=అన్నిటితిండికోఁడుగాఁడా, ఇలఁ=భూమియం దు, తన్నా య్యయమే=అన్యాయమే, మాకుఁ, చాలు=ఆచారము (పర్యాప్తమనియు నుడెప్పనచ్చును) ఇఁక=ఇంకను, వృద్ధానుచారంబు=పెద్దలపాలె, నడుచుట, అఘు మే=పాపమా, (కొదనుట).

తే. హరికి సఖుఁడును రథమును ♦ నగు గరుడుఁడు
దొరకి నమృతంబు సురలకు ♦ మరల నిచ్చి?
యహులు గూడుగ వరమున ♦ నడిగికొనఁడె?
యమృత మైనను జవుల జా♦త్యన్న సమమె? 34

టీ. హరికిఁ=విష్ణునకు, సఖుఁడును=చెలికాఁడును, రథమును=వాహనము ను, 'నాగాంతకోవిష్ణురథః' అని యమరము. అగు = అయినట్టి, గరుడుఁడు=గరు త్మంతుఁడు, దొ...బు - దొరకిన=తనకులబ్ధమైన, అమృతంబు=సుధను, సురలకుఁ =దేవతలకు, మరలనిచ్చి=క్రమ్మఱనొసంగి, అహులఁ=సర్పములు, కూడుగఁ=తనకా హారముగా, వరమునఁ=వరముచేత, అడిగి=యాచించి, కొనఁడె = గ్రహింపఁడా, అమృతమైనను=సుధయేనియు, చవులఁ = రుచులచేత, జా...మె - జాత్యన్నా = ద్యమ తమ జాత్యుచితాహారమునకు, సమమె = సరియగునా. (కొదనుట.)

చ. నిదురయుఁ గూడుఁ బోఁ జదివి ♦ నే నిటఁ గన్నదియేమి యెవ్వఁ డీ
చదువుల యర్థవాదపు మృషల్వని బేల్పడు నీవు మాయెడం
జదువుల మాటలాడి కనఁ ♦ జాల వొకానొక మెచ్చు నొక్కఁ డీ
చదివిన కూర వింతచవి ♦ చాలఁగఁదెమ్మను మెచ్చు దక్కఁగన్. 55

టీ. నిదురయుఁ=నిద్రయును, కూడుఁ=అన్నమును, పోఁ = పోవునట్లు, చదివి=పఠించి, నేను, ఇటఁ=ఇచ్చటను, కన్నది=పొందినది, ఏమి = ఏమిగలదు, ఎవ్వఁడు=ఏపురుషుఁడు, ఈ...ల్ - ఈచదువుల=ఈశాస్త్రములయొక్క, అర్థవాదపు=అర్థవాదసంబంధులగు, మృషల్=కల్లమాటలు, విని=ఆకర్ణించి, బేల్పడున్=బేలుపోవును, (ఎవ్వఁడును బేల్పోఁడనుట), ఈవు=నీవు, మాయెడన్ = మాపట్లను, చదువులమాటలాడి=శాస్త్రార్థప్రసంగముజేసి, ఒక్కఁడు=ఒక్కటి, ఈ...ర - ఈ చదివిన, పఠించిన, (చదివినయన్న పాఠమున నెనిచినయనియర్థము) కూర=శాకము, వింతచవి=క్రొత్తరుచిగలది, చాలఁగఁదెమ్ము=చాలునంతతే, అను = ఇట్లనియెడు, మెచ్చు=శ్లాఘు, తక్కఁగన్=వినా, ఒకానొక మెచ్చున్=ఒకానొక్కఁడైనశ్లాఘును, కనఁజాలవు=పొందఁజాలవు.

తా. ఈ శాస్త్రప్రసంగముల వలన నేమి ప్రయోజనము లేదు. దీనికి బేలు పోవువాఁ డెవ్వండును లేఁడు. ఈ చదివిన కూర క్రొత్త రుచిగలది; యా కూరనే మతియుం నింత పెట్టుమంచును. నీ కీ చదువులచేత నావలన నంతకంటె నే మేలును గలుగ దనియును, నీ వెన్ని చదివినను నిన్ను వధింపక విడువ ననియును భావము.

వ. అని గీర్వ్మతి మతం బవలంబించి నిజాలాపహేళనపరుండైన రక్కసు కుతరోక్తులకుం గృష్ణస్మరణంబు సేసి, యిందులఁ బొందుపడు ప్రత్యుత్తరంబుల వీనిఁ గెలకిన బుద్ధిక్షోభంబుగా నింతకంటె నేమి యబద్ధంబులు వినంబడునో, మీఁదఁ గార్యంబు గల మాకు దీనిఁ గాదనం బని లే దని యందంబుఁ గూడుకొని ఛందోనువర్తనపరుండై సీచసంస్మృతికిఁ రోసి, తన్ముఖోల్లాసంబునకు శబ్దచలంబున నంతర్గతంబున సుగతు నిడుకొని నీవు సర్వజ్ఞుండ, వేను నడుఁడ, హీనకులుండ, ననభ్యస్తశాస్త్రుండ, నీకుత్తరం బీశక్తుండ నే, మద్వచనస్థాలిత్యంబులు సహించి దయచేసి నమ్మి మత్ప్రార్థనంబు గావింపుము.

టీ. అని=ఇట్లని, గీ...బు-గీర్వతి=బృహస్పతియొక్క, మతంబు=మతమును వలంబించి, ని...డు - నిజ=స్వకీయములగు, ఆలాప=పల్కులయొక్క, హేళన=కూసించుటయందు, పరుండుడైన=ఆసక్తుఁడైన, ర...కుఁ - రక్కసు=రాక్షసుని

యొక్క,కుతర్క=కుశంకలయొక్క,ఉక్తులకుక్=మాటలకు,కృష్ణస్మరణంబు నేసి= కృష్ణకృష్ణ యనుకొని,ఇంపులకుక్=ఈ నీ తర్క్ములకు, పాం...న్-పాందుపడు = సమాధానకరములగు, ప్రత్యుత్తరంబులక్=బదులుమాటలచేత, వీనిఁగెలఁకివక్ = వీనిఁగెరలించినను, బుద్ధిక్షోభంబుగాక్ = మనఃక్లేశమగునట్లు, ఇంతకంపెక్=విన్న దానికంపెను, ఏమియుబద్ధంబులు = ఏమివినరానిని, వినఁబడునో, మీఁదక్ = తరువాతను, కార్యంబుగలమాయ = భగవత్సేవయనుపగిగలిగినమాకు, దీనిక్=వీఁడు పెట్టినయీమాటకు, కొదనం బనిలేదని=కొదవట కక్క్-ఱ లేదని, అందంబుఁగూడుకొని=ఊల్లాసముఁదెచ్చుకొని, ఛందోనువర్తనపరుండై - ఛందఃవానియిష్టము యొక్క, అనువర్తన=అనుసరించివర్తించుటయుఁను, పరుండై = అసక్తుఁడై, నీదసంస్మృతికిక్=హీనస్మరణమునకు, రోసి=ఏవగించి, తెమ్మళ్లోల్లాసంబునక్=వానిముఖప్రీతికొఱకు,శబ్దచలంబునక్=శబ్దవ్యాజముచేత, అంతర్గతంబునన్=మనస్సునందు,సుగతునిడుకొని=బుద్ధదేవుననిచికొని, నీపుసర్వజ్ఞుండవు = నీవన్నియు నెఱింగినవాఁడవు, 'సర్వజ్ఞస్సుగతోబుద్ధః' అని నిఘంటువు.సర్వజ్ఞశబ్దమున కర్థాంతరము బుద్ధుఁడనుట. ఏను=నేను, నరుండ=మనుష్యుఁడను, హీనకులుండక్ = నీచజాతివాఁడను, అ...డక్ - అనభ్యస్త=అభ్యసింపఁబడని, శాస్త్రుండక్=శాస్త్రములు గలవాఁడను,నీ యుత్తరంబీశక్తుండనే=నీకుఁబ్రత్యుత్తరమిచ్చుటకుసమర్థుఁడనా,(కానుట). మత్=నా యొక్క, వచఃపటుకులయుందలి, స్ఖలిత్యాబుంధ=తప్పులను, సహించి = సైరించి, దయచేసి=కృపయుంచి, నమ్మి=విశ్వసించి, మత్ప్రార్థనంబు=నావేఁడుకోలును, కావింపుము=చేయుము.

శా. ప్రఖ్యాతుండవు దైత్యులందు మునుపా ధ్యై నొక్క నీకా యశో
భిఖ్యన్నేమను జేర్తు మే యొసఁగఁ దఁప్పింప న్వ్రతం బొక్కఁడే
ముఖ్యుండై యొరులింతు దాని సఫలంబు న్జేయఁగా లేవుగా
'సఖ్యంసాప్తపదీనమన్మన మిథ స్సాద్గత్య' మూహించుచున్. 37

టీ. మునుపు=మొదలనే, దైత్యులందుక్=రక్కసులయందు, ప్రఖ్యాతుండవు=ప్రసిద్ధుఁడవు, ఆపైక్=అంతమీఁద, ఒక్కఁడైన, యశోభిఖ్యక్=కీర్తికాంతిని, 'అభిఖ్యానామశోభయోః' అని యమరము. నేమను, చేర్తుక్=సంపాదింతును, మే యొసఁగక్=నాశరీరమునీకిచ్చుటకు, తప్పింపక్ = తప్పఁజేయను, వ్రతంబొక్కఁడే=ఒక్కవ్రతమే, ముఖ్యుఁడై=ముఖ్యముగాఁగలిగి, 'ఆప్సరోనికురుంబమాటలు పాటలు, సై వినోదింపఁగ నమరగణము' అనియును;'ద్వాదశదినము లాతఁడు గారవింపఁగ వర్తించి పండ్రెండుపత్సరముల, ప్రాయమై రాజ్యసంప్రాప్తికి నేతెంచి యర్థనియుక్తయుఁబు నస్తమయము, నఘోల్లు పొలిమేర లైన' అను నీ మొదలగు శాం

పర్వప్రే బును; కం. 'కాచికొని వచ్చి తగవా, నేచిన యట్లచట నచట నిలిపితి మునివా, ఫా చేటును భంగంబును, సై చిత్తము శోకమునకు నగ్గం బయ్యెక్.' అని మహాసలపర్వప్రయోగంబును గలిమించేసి అనుధాతువునకు కలిమి అర్థముగాఁ జెప్పవలయును. ఒనరించుక్=చేయుచును, దానిక్=ఆ వ్రతమును, సఖ్యంసాప్తదీనమును=సఖ్యంసాప్తదీనంస్యాత్తనువాక్యప్రకారమగు, (ఏడుగులుతోఁడ నడచిన స్నేహము గలుగుననుట) మ...ము-మన=మనయొక్క, మిథస్సాంగత్యము=ఒండొరులసెలిమిని, ఊహించుచుక్=తలంచుచును, సఫలంబుక్ = ఫలముతోఁగూడినదానిఁగా, చేయఁగాలేవుగా=చేయఁలేవా. ఆనిప్రార్థన.

తా. మన మిరువురము చెలికాండ్ర మగుటవలన నావ్రతమును సఫలముఁ జేయుమని భావము.

వ. అది యెద్దియంటేని. 38

క. ఈకుఱుఁగటి యీకురుగుడి
వైకుంఠునిఁ బాడి వత్తు ♦ వ్రతముగఁ దల్సే
వాకృతి కడపట నశనము
నీ కాదు న్ముఖ్య మిదియ ♦ నేఁ డగుతుదకుక్. 39

టీ. ఈ...నిక్ - ఈ కుఱుఁగటి=ఈ సమీపమందలి, ఈ కురుగుడి=ఈ తిరక్కురుంగుడియొక్క, వైకుంఠునిక్=వెన్నుని, వ్రతముగక్ = నియమముగా, పాడివత్తుక్=గానముచేసివచ్చుచుందును, త...తిక్ - తల్సేవా=ఆకొలువనియెడు, కృతి=కార్యమునియొక్క, కడపటక్=అంతమునందు, అశనమునీకాదుక్ = నీ కాహారమగుదును, నేఁడగుతుదకుక్=నేఁటితుదకు, ఇదియ=ఇట్లగుటయే, ముఖ్యము=శ్రేష్ఠము, వ్రతముగ, కడపటనగుననశనము, నీకానుననిపాఠాంతరముగల దల్సేని, తల్సేవే=ఆభగవంతునికొలువే, కడపటక్=అంత్యమందు, అగుక్=అగును.

ఉ. అంచు సతండు వల్క దరహాసతఁ జెక్కిలిఁగొట్టి లెస్స పం
డించితి వోయి దాసరి వనిం దెరవాటులు గొట్టికొట్టి మే
న్వించి విరక్తి దాసరివి ♦ నిన్నఁగదా యయినాఁడ వీమముక్
గొంచెముఁ జేసి త్రాడ్గొ ఆకిఁకోఁ దల పోసెదు మెచ్చితి న్నినుక్. 40

టీ. అంచుక్=ఇట్లనుచు, అతండు=ఆదాసుఁడు, పల్కక్=చెప్పఁగా, దరహాసతక్=చిఱునగవుగలుగుటచేతను, చెక్కిలిఁగొట్టి=చెంపఁగొట్టి (చిఱునగవునఁ జెంపమీఁదమెల్లనఁగొట్టెననుట) ఓయిదాసరి, లెస్సపండించితివి=చక్కఁగాఁబొంకముఁజేసితివి, వనిక్=ఆడవియంచు, తెరవాటులుగొట్టికొట్టి=త్రోవద్రొంగతనములుగొట్టికొట్టి,

మేన్వించి=శరీరము బెంచుకొని, విరక్తిక్=వైరాగ్యముచేత, ని. =నిన్నటి దినమున నేకదా, దాసరివయి వాఁడవు, ఈమువుక్ = ఇట్టి మమ్మును, కొంచెముఁజేసి= తగ్గుపఱచి, క్రొడ్డొంటికిరోక్=ఉచ్చుగొఱుకుకొనుటకు, (తప్పించుకొనిపోవుటకనుట, క్రొడనుపదంబున డువర్ణముమీఁది యుత్వమునకు లోపము వచ్చినది) తలపోసెదు= ఆలోచించెదవు. నినుక్=నిన్ను, మెచ్చితిక్ = మెచ్చుకొంటిని, (ఇట్లు పరిహసించె ననుట).

శా.ఏరాజ్యంబు నరుండు నోరి కడివో ♦ నీబోధ మాలించు నిం
కేరాజ్యంబు నరుండు బాసకయి మే ♦ నీఁ దాన యే తెంచుఁ దీ
పార న్నేఁ జననీమియు న్మగిడి నీ ♦ వారామియుం దెల్ల మే
లా రంతు ల్పలుపల్కు లంత్యకుల యేఁలా చింత లేలా వగల్. 41

టీ. ఏ...డు - ఏరాజ్యంబు = ఏదేశమందలి, నరుండు = ప్రాణి, నోరికడి వోక్=నోటికందిన కబళముపోవునట్లు, ఈబోధము=ఈయుపదేశమును, ఆలించుక్= వినును, (ఎవ్వఁడు వినఁడనుట) ఇంకక్=మతియును, ఏరాజ్యంబునరుండు = ఏసీమ పురుషుఁడు, బాసకయి=ప్రమాణమునకై, మేను = శరీరమును, ఈక్=ఇచ్చుటకు, తాన=తనకుఁదానే, ఏతెంచుక్=వచ్చును, ((ప్రమాణముఁ జేసితినేయని యెవ్వండును రాఁడనుట) తీపారక్ = రుచిమాఱఁగా, (ప్రీతిచేతననుట) నేక్ = నేను, చననీమి యుక్=పోనియ్యకుండుటయును, మగిడి=తిరిగి, నీవు, ఆరామియుక్=ఆరాకుండు టయును, తెల్లము=స్పష్టము, ఆంత్యకుల=చండాలుఁడా, ఏలారంతుల్=రచ్చలేమి టికి, పలుపల్కులు=పెక్కుమాటలు, ఏలాచింతలు = విచారములేల, ఏలావగల్= దుఃఖములేల.

తా. ఏదేశమందైనను దన నోటి కందిన యాహారమును విడిచెడువాఁడును లేఁడు, బాసయిచ్చి వచ్చితినని తనశరీర మొక్కనికి కాహారముగా నొసఁగినవాఁడును లేఁడు, కావున నిన్ను విడుచుటయు లేదు, నీవు మరల వచ్చుటయును లేదు, చండా లుఁడా, నీ మాట నమ్ముకునా, యింక నీ యబద్ధపులతోడను విచారములతోడ నధిక ప్రసంగములతోడను డక్కులతోడను బ్రయోజనము లేదని భావము.

తే. అనినఁ జెవి మూసి నారాయణా యటంచు
నతఁడు ననుఁ నమ్మవే పిశి♦తాశి యొక్క
శపథమున నమ్ము మని వాఁడు ♦ నమ్మఁ దింప
వేనవే ల్సత్యములు వల్క ♦ వినకయున్న. 42

టీ. అనినక్=ఇట్లనఁగా, చెవిక్ = కర్ణమును, మూసి = అచ్ఛాదించుకొని నారాయణాయటంచుక్, అతఁడు=అదాసుఁడు, పిశితాశి = ఓరాత్సుఁడా, ననుఁ

నమ్మవే=నన్ను నమ్మవా, ఒక్కశపథమునక్=ఒక ప్రమాణము చేత, నమ్మమని=విశ్వసింపుమని, వాఁడు, సమ్మతింపక్=ఒప్పకొనునట్లు, వేనవేల్సత్యములు=వేవేలు సత్యములు, షల్కి=వచించి, వినకయున్నన్=వాఁ డంగీకరింపకుండఁగా.

ఉ. ఎవ్వనిచూడ్కిఁజేసి జనియించు జగంబు వసించు నిజ్జగం
బెవ్వనియందు డిందు మఱి యెవ్వనియం దిది యట్టి విష్ణుతో
నివ్వల నొక్కవేల్పు గణియించిన పాతకినౌదు నేఁడ నే
నెవ్విధినైన నిన్గదియఁనేని యన న్విని బంధ మూడ్చినన్. 43

టీ. ఎవ్వనిచూడ్కిఁజేసి=ఏపురుషుని వీక్షణముచేత, జగంబు=జగత్తు (అంత్యహల్లోపమై జగం బనియయ్యె),జనియించుక్=కల్గునో, ఎవ్వనియందుక్=ఏపురుషునియందు, ఇజ్జగంబు=ఈజగము, వసించుక్ = నిలుచునో, ఇది = ఈజగము, మఱి=పిమ్మటను, ఎవ్వనియందుక్ = ఏపురుషునియందు, డిందుక్ = లీనమగునో, ఆ... తోక్ - అట్టి=తాదృశుఁడైన, విష్ణుతోక్ = వాసుదేవునితో, ఇవ్వలక్=ఈవలను, ఒక్కవేల్పుక్=మఱియొకదేవతను, గణియించిన=సరిగా లెక్కఁబెట్టిన, పాతకినౌదుక్=పాపముగలవాఁడనౌదును,(విష్ణునితో మఱియొకదైనము సమాన మని చెప్పుట కంటె నధికమగు పాపము లేదనుట) నేఁడ=నేఁటిదినమే, నేక్=ఏను, ఎవ్విధినైనక్=ఏచొప్పనైనియును, నిక్గదియనేని = నిన్నుఁజేర రాకపోతినా, (ఇది పూర్వముతో నన్వయము) అనక్=ఇట్లనఁగా, విని=ఆలకించి, బంధమూడ్చినక్=కట్టు విప్పఁగానే.

తా. నేఁటిదినమే నిన్ను నే నేప్రకారముగానైనఁ జేర రాకపోతినేని విష్ణునితోడ సరియగునొక దేవుఁడున్నాఁ డని చెప్పెడు వాని పాపమునఁ బోఁగలవాఁడ ననియాదాసుఁడు ప్రమాణముఁ జేయఁగా నారక్కసుఁడు మాఱు వల్కక కట్టు విడిచెనని భావము.

చ. అతఁడు తదల్పపాపఫల మందుట సుంకము దీర్చి పోయి త
చ్ఛతదళపత్త్రినేత్రునకుఁ జాఁగిలి మ్రొక్కి రణద్విపంచియై
స్తుతికలితప్రబంధములఁ జొక్కఁగఁ బాడి యనత్యభీభర
ద్రుతగతి వచ్చి రాత్రిచరుతో వ్రతపూర్తి గదార్తి నిట్లనున్. 44

టీ. అతఁడు=ఆదాసుఁడు, త...ము-తదల్ప=ఆలొంచెమైన, పాప=పాపము యొక్క్, ఫలము అందుట=ఫలమునుభోగంబటయనెడు,సుంకము=ఆభ్యంతరము,(బంధింపఁబడినఫలమనుట) తీర్చి=చెల్లించుకొని పోయి, తచ్ఛతదళపత్త్రినేత్రునకుక్=ఆకమలదళనయనుఁడగు తిరుక్కురుంగుడిస్వామికి, చాఁగిలి మ్రొక్కి = దండప్రణామముఁజేసి, రణద్విపంచియై - రణత్ = మ్రోయుచున్న, విపంచియై=వీణగలవా,

డై, స్తు...లక్-స్తుతి=నుతులలోడను, కలిత=కూడుకొన్న, ప్రబంధములక్=గ్రంథములచే, చొక్కఁగక్=స్వామిసంతోషించునట్లు, పాడి=గానముఁజేసి, అ...తిక్-అసత్యభీభర=అప్రమాణ భయాతిశయముచేత, ద్రుత=వేగముగల, 'అఘుఖీ ప్రమరం ద్రుతమ్' అని యమరము. గతిక్=గమనముచేత, వచ్చి, రాత్రిచరతోక్=రాక్షసునితో, వ్రతపూర్తి=వ్రతపూరణముచేత, గత=పోయిన, అర్తిక్=పీడచేత, ఇట్లనుక్=ఈ ప్రకారమనును.

తా. వ్రతపూర్తిచేత మనఃఖేదము లేక శీఘ్రముగా వచ్చెనని భావము.

ఉ. నీ చెఱఁ బాసి పోయి రజనీచర చక్రి భజింప ముక్తి పొం
దే చెర యే చెఱం దవుల నే నిఁక నుండఁగఁ జూడు పంచుచో
నేచరణంబు లేయుదర మేయుర మేశిర మేకరంబు లీ
వాచరణంబు లాయుదర మాయుర మాశిర మాకరంబులున్. 45

టీ. రజనీచర=ఓయిరేద్రిమ్మరీ. నీచెఱక్=నీనిర్బంధమును, పాసి=విడిచి, పోయి=చని, చక్రిక్=స్వామిని, భజింపక్=సేవింపఁగా, ముక్తి=మోక్షము యొక్క, పొందు=స్నేహము, ఏచెర=హెచ్చేనురా, ఏక్='నేను, ఇఁకక్=ఇఁక మీఁద, ఏచెఱక్=ఏనిర్బంధమంనును, తవులక్=చిక్కుపడను, పంచుచోక్=నన్నుఁబనుపునప్పుడు, ఏచరణంబులు=ఏపాదములో, ఏయుదరము=ఏకడుపో, ఏయురము=ఏవక్షఃస్థలమో, ఏశిరము=ఏశిరస్సో, ఏకరంబులు=ఏహస్తములో, ఆచరణంబులు, ఆయుదరము, ఆయురము, ఆశిరము, ఆకరంబులుక్, ఈవు=నీవు, ఉండఁగఁజూడు=ఉండఁజూచికొనుము.

తా. నీ చెఱ వదలి పోయి స్వామి సేవఁ జేసి యెల్ల బంధములు వదలి నచ్చినాఁడను, నీవు నన్నుఁ బంపు నప్పు డే కాళ్లేకడుపు నేవక్ష మేశిర మేహస్తములు గలిగియుంటినో యాకాళ్లు మొదలగునవి యిప్పుడుండఁ జూచుకొమ్మని చెప్పె నని భావము.

తే. అనినఁ దత్సత్యమునకు నేత్రాంబు లురులఁ
బ్రమద పులకితగాత్రుఁ డై పాఱు టసుర
యినుని మధ్యందినపుఁటెండ దనదు పెద్ద
బట్టతల మించఁ బ్లవు జేరఁ బొఱు తెంచి. 46

టీ. అనినక్=ఇట్లనఁగా, తత్సత్యమునకున్ - తత్=అదాసరియొక్క, సత్యమునకుక్=నిక్కువమునకు, నేత్రాంబులు=ఆనందబాష్పములు, ఉరులక్=ప్రవింపఁగా, ప్ర...డు-ప్రమద=సంతోషముచేత, పులకిత=గగుఱుపాటిన, గాత్రుఁడై=శరీరముగలవాఁడై, పాఱుటసుర=బ్రహ్మరాక్షసుఁడు, (తే. 'పాఱుఁడల్లుఁడున్మత్తుఁ

న్పదములోలి, దగు సమాసములైన డుత్వములు వాయు, నల్లువాం డ్రనఁ బాఱు వాం డ్రనఁగఁ దమ్మఁ, గుట్టి లనఁ దెన్గుపదములు గొన్ని యిట్లు' అని యడిదము నూరయగాయ కవిసంశయువిచ్ఛేదంబునఁ జెప్పిరిగావున నిది సంగతమయ్యె) ఇ...డ- ఇనుని=సూర్యునియొక్క-, మధ్యందినపు టెండ = మధ్యాహ్న సంబంధియైనయెండ, త...లక-తనసు=తనసంబంధియగు, పెద్దబట్టతలక=బట్టతలయందు, మించక=తళతళమెఱయుచుండఁగా, ప్లవుక = ఆసురియాళుని, 'చండాలప్లవమాతంగ దివాకీర్తి ర్జినసంగమాఃʼ అని యమరము. చేరక=సమీపించునట్లు, పాఱుతెంచి=పఱువెత్తి.

ఉ. కొండయుఁబోలె భక్తి వలఁగొంచునె వాఁడు నిజద్రుమభృమీ
హిండన వ్రాలుపాకలపుఁ జేనుఁగుఁబోలె నొన లదంఘ్రిలం
దుండ రొద న్మహాగిరులు, హోరనఁ బ్రస్తుతి వాలి దండ్రికా
దండము లెత్తి పట్టిన పఁదం బొకఁ డొక్కఁడ నెత్తి జేర్చుచున్.

టీ. కొండయుఁబోలెక=పర్వతమునలె, భక్తిక=భక్తిచేత, వలఁగొంచునె=ప్రదక్షిణముసేయుచునె, వాఁడు=ఆరాక్షసుఁడు, ని...నక-నిజ=తన్నుఁగట్టిన, ద్రుమ=వృక్షములయొక్క-, భృమిం=చుట్టు తిరుగుటయొక్క-, హిండనక = ఆవృత్తిచేత, వ్రా...లెన్-వ్రాలు=పడునట్టి, పాకలపు=పాకల మనురోగముగల, (ఆరోగమువచ్చినప్పుడుమదముచేత శిరస్సునగులు నందురు. 'గజరోగస్తు పాకల'యని నిఘంటువు.ఏనుఁగుఁబోలెగజమువలెనే, నొసల్=ఆరాక్షసునిలలాటము, తదంఘ్రిలందున్=ఆదానుని పాదములయందు, ఉండనన్=తగిలియుండునట్లు, రొదన్ = తనకంఠధ్వనిచేత, మహాగిరులు=పెద్దకొండలు, హోరనన్=ప్రతిధ్వనియియ్యఁగా, ప్రస్తుతి = స్తోత్రముచేతను, వ్రాలి=ప్రణామముచేసి, దండ్రికాదండము=దండములవంటి నిడుకోలలు, ఎత్తి=మీఁదికెత్తి, పట్టిన=తాను బట్టుకొన్న, పదంబు=ఆదాసరిపాదమును, ఒకఁడొక్కఁడ=ఏకైకముగా, నెత్తిన=తనశిరమునందు, చేర్చుచున్=ఉంచుకొనుచు.

తా. కొండవంటి శరీరముగల యారక్కసుండు హరిదాసునకుఁ బ్రదక్షిణము సేయుచుఁ దనప్రాణాంతకచేత నద్రులు మాఱ్మోరయఁగాఁ బ్రస్తుతిసేయుచు నా దాసరి పాదముల వ్రాలఁగా నేనుఁగు దనకట్టు కంబముచుట్టు తిరిగి బృంహితధ్వనితో నేల వ్రాలినట్లుండెననియును, మఱియు నాబ్రహ్మరాక్షసుఁ డాసురియాళువైష్ణవుని పాదమొక్కఁడొక్కఁడెమెల్లన నెత్తి భక్తిచేతనెత్తిమీఁదఁబెట్టుకొనెననియును భావము.

శా. ఈసర్వంసహ దేవదానవమహీభృన్మానివాచాతప
శ్శీసర్వస్వము నేతదన్యకృతులం జెప్పంబడు న్ఘోర మా
నీసత్యం బురరీకృతాంత మిల నెం తే వృద్ధనై మంటి
నాసత్యం బిఁక సిన్నబోలెఁ గృతసంధా ఘూర్వాఃʼ

టీ. ఈసర్వంసహా = ఈభూమియందు, దే...ముక్ - దేవ=వేల్పులయొక్క-యు, దానవ=రక్క-సుల యొక్క-యు, మహీభృత్ = పుడమి తేండ్రయొక్క-యు, మౌని=జడదారులయొక్క-యు, వాచాతపః=వచనరూప తపస్సులయొక్క-యు, శ్రీ=సంపదలయొక్క-, సర్వస్వముక్ = అంతయును, ఏ...లక్ - ఏతత్ = ఈశరీర దాన వాఙ్మయముకంటె, అన్య=ఇతరములైన, కృతులక్ = కార్యములయందు, చెప్పం బడుక్=వచింపఁబడును, (దేవాదులంద ఔతరవిషయములయందు సత్యములు చెల్లిం చుకొనిరేకాక యిట్లు మేనువిడుమటకై నెఱవేర్చుకొనరనుట) ఘోరమా=భీయంకర మైన, 'ఘోరంభీమంభయానక' మ్మని యమరము. నీసత్యము = నీబుత్తము, ఉరరీకృ తాంతము- ఉరరీకృత=అంగీకృతమగు, అంతము=ఆవధిగలది, (రాద్ధాంత మనుట) ఇలన్=భూమియందు, నేను, ఎంతేన్=మిక్కిలియు, వృద్ధన్=పెద్దవాఁడనై, (తే. 'ఉత్తమజ్ఞాన వృద్ధనా నుండెనేని,బాలుఁడయ్యిను బూజ్యుండు బ్రాహ్మణుండు' అని సభాపర్వంబునను; అ. 'నుష్టబుద్ధి నీచు దుర్యోధనుండు నీ, మాటవినెడు దురభిమానధనుఁ'డని యుద్యోగపర్వంబునను;చ. 'అవినయబుద్ధి వై హరికి నర్ఘ్య మయోగ్యము యంటినీవుమూ,ర్ఖవు శిశుపాల యింక బలుక న్వలసె న్సభలోన'ని సభాపర్వం బునను; ఉ. 'అదిఁ దొడంగి మూఁడుకృతు లంద్రకవిత్వ విశారదుండు వి,ద్యాదయి తుం డొనర్చె మహితాత్ముఁడు నన్నయభట్టు దక్షతన్.' అని విరాటపర్వంబునను బ్రయోగంబులుండుటంజేసి వృద్ధు సాధువయ్యె.)మంటిని=బ్రతికితిని, ఇఁకన్=ఇంతటి నుండి, నిన్నుభోలెన్=నీవలెను, కృ...కిన్-కృత=చేయఁబడిన,సంధా=ప్రమాణము యొక్క-, ధూర్వహుల్ = భారమునిర్వహించుకొనువారు, లేమికిన్=లేకుండుటకు, నాసత్యంబు=నాప్రమాణము, (నేను ప్రమాణముఁ జేసెద ననుట).

తా. దేవతిలయందును, రాక్షసులయందును, మునులు రాజులు మొదలగు వారి యందును, నీసత్యము లేదనియును; నీసత్యమే సిద్ధాంత మనియును; దీనికి నేనుబెద్ద వాఁడను గావున నీతో సమానులగు సత్యవంతులు లేరని ప్రమాణముఁ జేసెదనని చెప్పె ననియును భావము.


చ. ఇతరులు నీకు నీడె మఱి యీధృతి నీస్మృతి నీయు తేరిత
స్థితగతి నీమురారిపద*సేవన *జీవనవన్మతిక్ సమా
దృత కలగాన †సింధు లహరీ ప్లవన ప్లవభావ భా గురు
మతి తత బద్ధ తుంబికిఁ గురుంగుడినంబి కృపావలంబికిన్. 49

సమాదృత=ఆదరింపఁబడిన, కల=అవ్యక్తమధుర మగు,గాన=పాటయనె దియొక్క-, 'సింధుర్నా సరితి స్త్రియామ్' అనియమరము. లహరీ=ప్రవాహ=తేలుటయందు, (విహరత్ అనుపాఠమున విహరింపుచున్న యని

విహరత్.

యర్థము). ప్లవభావ=తెప్పయాటను, 'ఉడుపంతుప్లవఃకోల' అనియమరము. భాక్=పొందిన,ఊరు=అధికమైన,శ్రుతి=సుతిచే,తత=వండెయంను,'తతం వీణాదికంవాద్య' మ్మని మయరము. బద్ధ=కట్టఁబడిన,తుంబికిక=సొరకాయగలిగినట్టియు, కురుంగుడి=కురుంగుడి యను నామధేయముగల దివ్యదేశమందలి, నంబి=నంబియను తిరునామము గల స్వామియొక్క, కృపా=దయను, ఆవలంబించినయట్టి, నీకున్, ఈదృతిన్=ఈధైర్యముచేతను, ఈసృజన్=ఈజ్ఞానముచేతను, ఈయుతేరిత=ఈసత్యవాక్యము యొక్క,'సత్యంతథ్యమృతం సమ్యక్'అనియమరము.స్థిత=నిలుకడయైన,గతిన్=ప్రాప్తి చేతను, ఈయుదారపద సేవన=ఈశ్రీకృష్ణపాదసేవచేత, జీవనవత్=బ్రతుకుగల, (నీవన వత్తనుపాఠమున భగవత్సేవానిత్య సంబంధముగలయనుట) మతిన్=బుద్ధిచేతను, మతి యితరులు=మతియన్యులు, ఈడె=సమానమా, (ఎవ్వరును సమానులు గారనుట).

తా. జలప్రవాహములయం దీతకాయలు తేల్చువట్లే గానరసప్రవాహమందు మునుఁగకుండ నీ వీణకాయయుఁ దేల్చు నని భావము. కడమ సుగమము.



తే. అనిన నాతనిఁ గౌఁగిట ననుచి పలికె
వ్రత మొనర్పించె నని భాగవత వతంస
మోయి రజనీచరేంద్ర నీయురుకృపాక
టాక్షమునఁ జేసి ధన్యుఁడనైతి ననఘ. 50

టీ. అనివక=ఇట్లనఁగా, భాగవతవతంసము=ఆపరమభాగవతుఁడగు దాసరి, వ్రతము=తన గానవ్రతమును,ఒనర్పించెనని=ఆరాత్సుఁడు నెఱవేర్పించెనని, ఆతనిన్=ఆరక్కసుని, కౌగిటనునిచి=ఆలింగనముచేసికొని, పలికెక=వచించెను, ఓయిరజనీచరేంద్ర=ఓరాత్సశ్రేష్ఠుఁడా, నీ=నీయొక్క, ఉరు=అధికమగు, కృపా=దయతోడి, కటాక్షమునఁజేసి=క్రేగంటిచూపుచేత, అనఘ=ఓయి పాపరహితుఁడా, ధన్యుఁడనైతిక=కృతార్థుఁడనైతిని.

ఉ. బాసలు బండికండ్లు గుతి ప్రాణభయంబున లక్షసేసినం
గ్రాసము గృచ్ఛ్రలబ్ధ ముడుఁగ న్వసమే యిది నీక చెల్లెనో
భూసురవంశ్య పుణ్యజన పుణ్యజనాంకము దావకీనమే
పో సమకూరెడిం గులము పొత్తున దైత్యులకెల్ల నంకతక. (51)

టీ. బాసలుబండికండ్లు=ప్రమాణములు చక్రములవంటివి (లేదా బాసలుబండికండ్లన్నది,తొయిరప్ప,త్రొళ్లు తగుల్లను వానివలె నాడెడుమాట.) మతి=ఆధికముగా, ప్రాణభయంబునక=ప్రాణభీతిచేత, లక్షసేసినక=నూఱువేలు చేసినను, కృచ్ఛ్రలబ్ధము=ప్రయాసముచేత వచ్చినట్టి,'స్యాత్కష్టంకృచ్ఛ్రమాఖిలమ్' అనియమరము.గ్రాసము=ఆహారమును, ఉడుగన్=విడుచుటకు,వసమే=వశమా (శక్యముగాదనుట),ఇది=

ఇట్లువిడుచుట, నీకచెల్లెల్ = నీకేయొప్పెను, ఓభూసురవంశ్యపుణ్యజన=ఓబ్రాహ్మణవంశమునఁ బుట్టినపుణ్యాత్ముఁడా, లేక, ఓబ్రహ్మరాక్షసుఁడా, (‘యాతుధానః పుణ్యజనః’ యని నిఘంటువున్నది కావున బుణ్యజనశబ్దమునకు రాక్షసుఁడు నర్థమగును) పుణ్యజనాఁకము=పుణ్యజనుఁ డనెడుబిరుదు, తావకీనమేపో = నీసంబంధియైనదే, కులము పొత్తున్ = కులసామ్యముచేత, దైత్యులకెల్ల్ = రక్కసులకెల్లను, ఆంకతల్ = నామధేయమగుటచేత, సమకూరెడిన్ = కలుగుచున్నది.

తా. నీవింతపుణ్యాత్ముఁడవుగావున బుణ్యజనుఁడను బిరుదు నీకు చెల్లెను; ఇంతియకాక, నీకులమువారగుటవలన రాక్షసుల కంచఆకును నీసవచ్చిన పుణ్యజనామమే వచ్చె నని భూషించెనుట.

చ. కడుపు మహోద్ధ న్నకన॥కంబడ నన్గృతకృత్యుఁ జేయఁ బో
విడిచితి వేము జాత్యముగ॥ వేధవిధించిన కూడు మీకు నీ
యెడ నొకకీడు గల్గ దిఁక॥ నే మనిన న్మతి నీకు నానసూ
బడలిక దీఱ ని త్తనువుఁ॥ బారణ నేయుము మైత్రిగల్గినన్. 52

టీ. కడుపు=నీయుదరము, మహోద్ధత్=పేరాకలిచేతను, నకనకంబడన్=సొటసొటలఁబోవఁగా, (ఇవి జాతి సాధారణభాషలు) నన్=నన్ను, కృతకృత్యున్=కృతార్థునిఁగా, చేయన్=ఒనరించుటకు, పోవిడిచితివి=విడిచిపెట్టితివి, ఏము=మేము, మీకు, జాత్యముగన్=జాత్యుచితముగా, వేధ=బ్రహ్మదేవుండు, విధించిన=నిర్ణయించిన, కూడు=ఆహారము, (మీకు మానవులమైనమేమే యాహారమనుట) ఈయెడన్=ఈకార్యమునందు, ఒకకీడుగల్గదు=మీకొకదోషము లేదు, ఇఁక నేమనినన్=ఇంతటనీవే మేనియుఁ జెప్పినను, మతినీకు నానసూ = మతినీకు నొట్టుసుమా, మైత్రిగల్గినన్=నాయందు స్నేహముండెనేని, బడలిక దీఱన్=నీశ్రమదీఱునట్లు, ఇత్తనువున్=ఈనాదేహమును, పారణము నేయుము=భుజింపుము.

క. ఈమాట నొచ్చరపొచ్చెము
లేమికి నీశ్వరుఁడ కరి ని॥లింపవిరోధీ
నామెయి మేదోమయ దృ
ష్టామిషములు మెసవు మన్న ॥ నతఁ డను నార్తిన్. 53

టీ. నిలింపవిరోధీ=ఓయిరాక్షసుఁడా, ఈమాటన్=ఈవాక్యమందు, పొరపొచ్చెము=కపటము, లేమికిన్=లేకుండుటకు, ఈశ్వరుండు=ఆంతర్యామియగు పరమాత్ముఁడే, కరి=సాక్షి, నామెయి=నాశరీరమందలి, మేఁ...లు-మేదోమయ=మెదడుగల, దృష్ట=క్రొవ్వియున్న, అమిషములు = మాంసములను, మెసవుమన్నన్=మెక్కుమనఁగా, అతఁడు=ఆ రాక్షసుఁడు, ఆర్తిన్=జాలిచేత, అనున్=ప్రత్యుత్తరమిచ్చెను.

శా. ఎట్లో యిట్లగునయ్య పల్క దయలే ♦ కిన్నాళ్లు నీకూడె యీ
పొట్టం బెట్టి మహాఘులబ్ధి దనువుం ♦ బోషించి యెన్నాళ్లకే
నెట్టే నొక్కతపస్వి యొక్కవ్రతి రాఁడే చూడఁడే తత్కృపన్
బుట్టు న్నీ గెద దీనినా నొదవి యో ♦ పుణ్యాత్మ యెట్లంటివే. 54

టీ. ఎట్లో=ఎట్లెట్లో, (ప్రశ్నార్థకము) ఇట్లు=ఈప్రకారము, దయలేక=కృప మాలి, పల్క=నగునయ్య=పల్కవచ్చునటయ్యా, ఇన్నాళ్లును = జరిగినంతకాలమును, ఈకూడె=ఈమనుష్యమాంసాహారమే, ఈపొట్టంబెట్టి = ఈనింద్యమైనడొక్కలోఁ బెట్టుకొని, మ...బ్ధిన్ - మహాఘు = మహాపాపమునొక్క, లబ్ధిన్ = ప్రాప్తిచేత, తనువున్=ఈనాశరీరమును, పోషించి = పెంచుకొని, ఎన్నాళ్ళకేని = ఎన్ని దినముల కైనను, ఎట్టేని = ఏరీతిగానైనను, ఒక్కతపస్వి = ఒకతపసి, ఒక్కవ్రతి = ఒక నియమముగలవాఁడు, రాఁడే = రాఁడా, చూడఁడే = వీక్షింపఁడా, (ఇవి వ్యతిరేకప్రశ్నార్థకములు) తత్కృపన్ = వానిదయచేత, దీనిపుట్టున్ = ఈజన్మమును, ఈగెదనాక = పాపికొనియెద ననితలఁచుచుండఁగా, ఒదవి = అట్లులభించి, ఓపుణ్యాత్మ=ఓయిపుణ్యాత్ముఁడా, ఎట్లంటివే=ఏవిధముగానంటివే.

తా. ఇదివఱలోఁ గలకాలము నీ మానవ మాంసమే యాహారముగాఁ గొనుచుండి మేను పెంచుకొని యెన్నఁటికైన నొక్క సన్న్యాసియైన రాఁడా, యొక్కభక్తుఁడైన రాఁడా, నన్ను చూడఁడా, యీయనదయచేత నీపాపపుజన్మముఁ బోఁగొట్టుకొందునని యున్నంతలకు నీ వట్లునచ్చియు నే మంటి వని భావము.

క. మీవంటి భాగవతులుం
బావనులుగఁ జేయరేని ♦ మఱిగతి యేదీ
మావంటివారి కిఁక మీ
యీవము వెనుకటిది చూడ ♦ కీక్షింపు కృపన్. 55

టీ. మీవంటి భాగవతులు, పావనులుగన్=పవిత్రులగునట్లుగాను, చేయరేని= చేయకుండిన, ఈమావంటివారికి, మఱిగతి = గత్యంతరము, ఏది=ఎద్ది? ఇఁకన్=ఇంతటను, వెనుకటిది=పూర్వముగలిగిన, మీయీవము=మీదేయమును, (ఆకృత్యమనుట) చూడక=ఆలోచింపక, కృపన్=దయచేత, ఈక్షింపుము=చూడుమా.

తే. స్వధితియైనను ద్విజుఁ దిన్న ♦ శత్రు మైన
సరియకాఁ గాంచనమ చేయుఁ ♦ బరుసవేది
యీ యసాధారణన్యాయ ♦ మెన్నవలదె
మాదృశులచోటఁ గదియు భ ♦ వాదృశులకు. 56

టీ. పరుసవేది=స్పర్శవేధి యనియెడునసిద్ధరసము, స్వధితియైనను=గొడ్డలియైనను, 'ద్వయోఃకుఠారస్స్వధితి' అని యమరము. ద్వి...నక్-ద్విజుక్=విప్రుని, తిన్న=సంహరించిన, శస్త్రమైనన్=ఆయుధమైనను, సరితుకొన్=సమానముగానే, కాంచనముచేయున్=బంగారమే చేయును,(స్పర్శవేధి యినుమునుబంగారముచేయుట ప్రసిద్ధము) మాదృశులకొఱన్=మావంటివారియెడల, కఁ...కున్-కదియు=చేరవచ్చునట్టి, భవాదృశులకున్ = మీవంటివారికి, ఈయసాధారణన్యాయము = ఈవిశేషన్యాయమును, ఎన్నవలదె=గణింపవలదా ? అనఁగా గణింప వలయుననుట.

తా. పరుసవేది యినుమును సువర్ణమునుజేసినట్లే మీరు మమ్ముఁబవిత్రులను జేయవలయు నని భావము.

తే. అనిన దేహార్పణము నొల్ల ♦ కార్తి బలుకు
కృపణత కతఁ డభిప్రాయ ♦ మెద్ది యనిన
నిత్తుఁ దను వంట యనుకంప ♦ యే మదాత్మ
కసటుఁ బాపుటయే యను ♦ కంపగాక. 57

టీ. అనినన్=ఈరీతిఁబలుకఁగా, దేహార్పణమున్ = శరీరమునిచ్చుటను, ఒల్లక=ఇచ్చగింపక, ప...కున్-పలుకు=ఆరక్కసుండుపలుకుచున్నట్టి, కృపణతకున్=దైన్యమునకు, ఆతఁడు=ఆదానరి, అభిప్రాయము=రాక్షసుఁడ వైనశీతాత్పర్యము, ఎద్దియనినన్=ఏదియనఁగా, మదాత్మ=నాయాత్మయొక్క, కసటున్=బ్రహ్మరక్షస్స్వరూపమను మాలిన్యమును, పాపుటయే = పోఁగొట్టుటయే, అనుకంపగాక = దయగాని, 'కృపాదయానుకంపాస్యాత్' అని యమరము. తనువు = శరీరమును, ఇత్తునంట=ఇచ్చెదననుట, అనుకంపయే=కనికరమా, (కాదనుట).

తా. దేహసమర్పణము నొల్లక జాలిఁబడి వేఁడుకొన్న యారక్కసునిఁగాంచి,యాదానరి నీయభిప్రాయ మేమని యడుగఁగా, వాఁడు నా బ్రహ్మరక్షస్స్వము వదల్చుటయే దయగాక శరీర మిచ్చెద ననుట దయగా దని చెప్పెనని భావము.

శా.ఘంటాకర్ణుని మించుకర్మ మొకొ నా ♦ కర్మంబు మానీంద్రులం
దుంట ల్సేయఁడె మాన్పి యీఁడె భగవం ♦ తుం డట్టి శ్రీ యట్టి శ్రీ
కంటె న్భాగవతుండు మించ నొనఁగం ♦ గా లేఁడె యీ మేలు నా
కంటింప న్మతి రాదె పూజనము గా ♦ దా ప్రాణిమే ల్చక్రికిక్. 58

టీ. నాకర్మంబు=నేఁజేసినచెడ్డపని, ఘంటాకర్ణునిన్=ఘంటాకర్ణుఁడనువాని, మిం...కొ-మించు=అతిశయించెడు, కర్మమొకొ=కర్మమేమోకా, మానీంద్రులన్=మునిశ్రేష్ఠులను, తుంటల్సేయఁడె=వాఁడునతికిపేయలేదా, భగవంతుండు=షడ్గుణైశ్వర్యసంపన్నుఁడగు శ్రీయనపతి, మాన్పి=అపాపము నుడిపి, అట్టిశ్రీ = అట్టిసంపదను,

ఈఁడె=ఈయుఁడా, (మోక్షపదవినిచ్చెననుట) అట్టిశ్రీకంటెన్ = అటువంటిసంపద కంటెను, మించిన్=అధికమగునట్లు, భాగవతుండు = ఆభగవద్దాసుఁడు, ఒసఁగంగా లేఁడె=ఇయ్యలేఁడా, మఱి=ఇంకను, ఆమేలు = అట్టియుపకారమును, నాకు, ఆంటింపఁ=రాఁదె=కలుగునట్లుచేయఁగూడదా, ప్రాణిమేలు=ప్రాణికొఱకునుపకారము, చక్రికిన్=శ్రీయుసపతికి,పూజనముగాదా=పూజించుటగాదా,('సంతోషంజనయేత్స్వాస్థ్యం జ్ఞానస్తదీశ్వరపూజనమ్' అన్నట్లుగా జనులకుసంతోషముఁజేయుటేయీశ్వరునిఁబూజించుట యనుట. దీనికి, 'జనస్యాశయమాలక్ష్య యో యథా పరితుష్యతి,తం తథైవానువర్తేత పరారాధన పండితః' యని ఆప్తాంగహృదయమందుఁ బ్రమాణాంతరమును గలదు).

తా. ఘంటాకర్ణనికంటె నేనెక్కుడగు పాపము నేయలేదనియును;శ్రీయుసపతి యాతనిపాతకము లడంచి చెప్ప నలవిగానియట్టి మహోన్నతపదవి నొసంగలేదా,యా భగవంతునికంటె నెక్కుడుగా భాగవతులు నొసంగలేరా, యట్టి యుపకారము నీవు నాకుఁ జేయఁగూడదా,యొకప్రాణికి మేలు సేయుటయే పరమేశ్వరునిఁ బూజించుట కాదా, కావున ననుఁ రక్షింపు మని యా రాక్షసుఁడు వేఁడికొనె నని భావము.

వ. అనిన విని మాతంగుం డాతెఱం గేతెఱంగైన సంగతం బగు ననిన నాతం డే నొక్క బ్రహ్మరాక్షసుండఁ గుంభజానుసంజ్ఞుఁడ నుగ్ర కర్ముండనై యీన్యగ్రోధం బాశ్రయించి వంచనం బధికపంచజన చర్వణంబు సేయుచుండుదుం. పూర్వంబున సోమశర్మ యను భూబ ర్హిర్ముఖుండఁ బ్రాగ్జనిద్విజుండఁ గాన దయనీయుండన యొక్క దుష్కర్మంబున నిట్లైతి నీవు కైటభారిం బొడిన నేటి పాటఫలంబు సజలంబు గా నాకిచ్చి తేని భీభత్సకుత్సార్హం బగు నీజన్మంబు వేగు, నీకు నా ర్తరక్షణంబున నగు సుకృతం బనంతంబుసిద్ధించు, నత్యంత ధర్మసాధనం బగు నిమ్మేను నిల్లుసేరు ననిన, నమ్మేని మాటలకుఁ గల కల నవ్వి యవ్విష్ణుదానుం డిట్లనియె. 59

టీ. అనినవిని=ఇట్లనఁగా నాలించి, మాతంగుండు=అసురియాఁడు, ఆతెఱంగు= ఆరీతి, (బ్రహ్మరక్షస్త్వనివృత్తియనుట) ఏతెఱంగైనన్=ఏవిధమైనను, (ఏమిచేయఁగా ననుట) సంగతంబగుననినన్ = అనుకూలించుననఁగా, ఆతఁడు, ఏనొక్క-బ్రహ్మరాక్ష సుఁడన్, కుంభజానుసఁజ్ఞుండన్=కుంభజానువను పేరుగలవాఁడను, ఉగ్రకర్ముండనై= ఉగ్ర=ఘోరములగు, కర్ముండనై = కృత్యములు గలవాఁడనై, ఈన్యగ్రోధంబాశ్ర యించి=ఈమఱ్ఱిచెట్టునఁ జేరికొని, వంచన=మోసముచేత, ప...బు - పథిక.=మార్గస్థు లగు, పంచజన=మనుష్యులయొక్క--, చర్వణంబు=నమలుటను, చేయుచుండుదున్=

కొనించుచుండును; (మనుష్యులను భక్షించుచుండుననుట) పూర్వంబునక్ = పూర్వకాలమందు, (ఈ బ్రహ్మరాక్షసుఁడను గాకమున్ననుట) సోమశర్మయను = సోమశర్మయను పేరుగల, భూబర్హిర్మఖుండక్ = భూమిసురుండను, ప్రాగ్జన్మద్విజుండగానక్ = పూర్వజన్మ బ్రాహ్మణుఁడను గావున, దయనీయుండన = దయనీయదగినవాఁడనే, ఒక్కదుష్కర్మంబునక్ = ఒక దుష్కార్యముచేత, ఇట్లైతిక్ = ఈవిధముగా నైతిని, నీవు, కైటభారిక్ = శియసతిని, పాడిన = గానముచేసిన, నే...బు - నేఁటి = ఈదిన మొయొక్క, పాటఫలంబు = గానఫలము, సజలంబుగాన్ = ఉదక ధారాపూర్వకంబుగా, నాకిచ్చితేనిన్ = నాకు నొసంగితివా, భీభత్స కుత్సార్హంబగు - భీభత్స = ఘోరతకును, కుత్స = నిందకును, అర్హంబగు = తగినట్టి, ఈజన్మంబు = ఈబ్రహ్మరాక్షసజన్మంబు, వేసన్ = కడతేరును, నీకును, ఆర్తరక్షణంబుననగు = దీనసంరక్షణచేత గలిగెడు, సుకృతంబు = పున్నియము, అనంతంబు = మితిలేనిదై, సిద్ధించున్ = ఒనఁగూడును, అత్యంత = మేరమీఱిన, ధర్మ = ధర్మమునకు, సాధనంబగు = ఉపాయమగు, ఇమ్మేనున్ = ఈనీశరీరమును, 'శరీర మాద్యంఖలు ధర్మసాధనమ్' అని ప్రమాణము. ఇల్లు సేరుననినన్ = నీయిల్లు సేరునఁగా, ఆమ్మేనిమాటలకున్ = ఆశరీరముకొఱకగు మాటలకు, కలకల (ఇది యనుకరణ శబ్దము) నవ్వి = పరిహసించి, అవిష్ణుదాసుఁడు = అభాగవతుఁడు, ఇట్లనియెన్ = ఈవక్ష్యమాణ క్రమముగా నిట్లనియెను.

తా. శరీరము నీయిల్లు సేరు ననిరక్కసుఁడనియెఁ గావున, తనశరీరమందపేక్ష లేని యాదానుఁడందులకు నవ్వెనని భావము. కడమ సులభము.

క. ఇటువంటివి యిట కెక్కుడు
నిట దిగుడువి యొంద నెన్నియే నిదియును నో
క్కటి యొకనాఁటిద కా దొక
త్రుటి గీతఫలంబు నొసఁగుఁదునె యిమ్మెయికిన్. 60

టీ. ఇటువంటివి = ఇట్టిశరీరములును, ఇటకెక్కుడున్ = ఇంతకధికములగు శరీరములును, ఇటదిగుడువి = ఇంతకుఁ దక్కువగు తనువులును, ఎన్నియేనిన = ఎన్నియైనను, ఒందన్ = పొందను, (అనేకతనువులు దాల్చియున్నాననుట) ఇదియును = యీదేహము, ఒక్కటి = ఇదినఱకుఁ బొందినవానిలో నొకటి, ఇమ్మెయికిన్ = ఈశరీరమునకై, ఒక్కనాఁటి దకాదు = ఒకనాఁటి పాటఫలమేకాదు, ఒక్కత్రుటి = ఒక చిటిక వేయునంతకొలము యొక్క, గీతఫలంబున్ = గానఫలమును, ఒసఁగుదునె = ఇత్తునా, ఇయ్యనునుట.

తా. ఇటువంటి శరీరములు నింతకు మించినవియును దక్కువైనవియు ననేకములెత్తియున్నాఁడను గావున, నాశరీరములలో నిది యొక్కఁటేకాని, దీనికొఱకు నా

పాటఫల మొక్క-నాటిదే కాదుగదా యొక్క ప్రేల్మిడి ఫలమైన నియ్యనని చెప్పె నని భావము.

సీ. దిక్పాలతను వెత్తి ♦ తిరిపంపుఁ దనుఁ దోన,
యెన్ని మార్లెత్త మీ ♦ యేను నీవు?
మాతంగ తను వెత్తి ♦ మశకంపుఁ దనుఁ దోన,
యెన్ని మార్లెత్త మీ ♦ యేను నీవు?
కేసరి తను వెత్తి ♦ కీటంపుఁ దనుఁ దోన,
యెన్ని మార్లెత్త మీ ♦ యేను నీవు?
ధరణీశ తను వెత్తి ♦ దాస్యంపుఁ దనుఁ దోన,
యెన్ని మార్లెత్త మీ ♦ యేను నీవు!

తే. సోమయాజుల మెన్ని మా ♦ ర్లాము శ్వపచ
ఖగకులుల మెన్ని మాఱులు ♦ గాము పాము
గాములము యెన్ని మాఱులు ♦ గాము వెండి
కంసరిపుభక్తుల మొకండె ♦ కాము గాని. 61.

టీ. కం...ము-కంసరిపు=కృష్ణునికి, భక్తులము=సేవకులము, ఒకండె=ఒక్కఁడే, కాముగాని, ఈయేమును=ఈనేనును, ఈవు=నీవును, ది...వు - దిక్పాల=ఇంద్రాద్యష్టదిక్పాలకులయొక్క, తనువు=శరీరమును, ఎత్తి=తాల్చి, తోన=వెంటనే, తి...నుఁ - తిరిపంపు=భిక్ష మెత్తెడు, తనుఁ=శరీరమును, ఎన్నిమార్లు=ఎన్ని పర్యాయములు, ఎత్తుము=ధరింపము, (ఇంద్రాదులమై సంపద లనుభవించియుఁ బుణ్యక్షయము కాఁగానే మరల భిక్షుకులమై నీవును నేనును బెక్కుమాఱులు భూమిపైఁ బుట్టితిమనుట) ('తోనయెన్ని మార్లెత్త మీయేమునీవు' అనునర్థమునే తిక్కన మూఁడుపాదంబులందును ప్రహించునది) మా...వు - మాతంగ=ఏనుంగుయొక్క, తనువు=శరీరమును, ఎత్తి,మశకంపుఁదనుఁ=దోమశరీరమును, (కడమసుగమము) కేసరితనువు=సింహశరీరమును,ఎత్తి,కీటంపుఁదనుఁ=పురుగురూపమును(కడమ సుగమము),ధరణీశతనువు=రాజశరీరమును,ఎత్తి, దాస్యంపుఁదనుఁ=బానిసరూపును (కడమసుగమము), సోమయాజులము=యజ్ఞములను జేసినవారము, ఎన్నిమార్లాము = ఎన్ని మాఱులు గాలేదు, (అనేకపర్యాయము లైతిమనుట)శ్వపచ=శునకమాంసభక్షకులము, ఖగకులులము=పక్షిజాతులము, ఎన్నిమాఱులుగాము = ఎన్నిపర్యాయములైయుండలేదు, పాముగాములము=సర్పప్రభవములము, (గామన్నది ప్రభవశబ్దభవము) ఎన్నిమాఱులుగాము=ఎన్నిపర్యాయములై యుండలేదు.

తా. నీవును నేనును దిక్పాలా ద్యనేకజన్మము లెత్తినామేకాని, యేజన్మ మందేని విష్ణుభక్తిగలవారముగాము, కావున మరలమరల నాజన్మములు వచ్చుచుండె ననియును, విష్ణుభక్తిగలిగిన పిదప జన్మము లేదనియును భావము.

ఆ. పూఁతనీరు చెలఁదిఁ నేత మూ టాయిటి
దూది యెండ పసుపు ♦ దొట్టి యక్క-
రంబు మేను దీని♦రహిఁ బుణ్య ముమ్మ్మాట
కప్పురంబు వెట్టి ♦ యుప్ప గొనుట. 62

టీ. మేను=శరీరము, పూఁతనీరు=ఆలికిపూసిననీరు, (ఈతనీరను పాఠమునం జేఁపలఁ బట్టు సాధన మగు నూతిలోని జల మనియర్థము) చెలఁది నేత=సాలెపుర్వు నేసిన నేతతోఁగట్టిన, మూట, అయిటిదూది=ఎండకాలము గాలిలోఁబెట్టినదూది (బూరుగుదూది యని కొందరు) ఎండపసుపు=ఎండలోనునిచినపసుపు, (ఎండలో నునిచిన పసుపునకు వర్ణము చెడు ననుట; మఱియును సాయంప్రాతఃకాలములయందు సెండలో నునిచినపస్తు వాక్షణము మాత్రము పచ్చగానుండు నావల నుండదుగాన నా వర్ణమని కొంద అందురు) తొట్టియక్క-రంబు=బోసినోటివాఁడుచ్చరించినయక్షరము, (పురుఁగు దొల్చిన యక్షర మని కొందఅందురు) [అనఁగా మేను వీనివలెనే శాశ్వతముగాక నష్ట మగుననుట] దీనిరహి=దీనిప్రకాశమునుగూర్చి, (కర్మప్రపంచనీయకము లేకయే కేవలద్వితీయమిాఁద నాయర్థము వచ్చును. అంనులకు, ఆ. 'ఆరుగు దెంచి యన్న యుడుగులఁ గడు నార్త, నాఁద మడరఁ ద్రెల్లి నాళుఁ బనవి, యేడ్చు చున్న నల్ల యెత్తి యమ్మ్మిద్దియఁ, దడవి కన్ను నీరు దుడిచి యతఁడు.' అని యీ తర్వరామాయణమునందు సోమయాజిప్రయోగమును మఱికొన్నియుం గలవు.) పుణ్యముమ్మ్మాట= పుణ్యము విక్రయముచేయుట, కప్పురంబు=కర్పూరమును, వెట్టి=ఇచ్చి, ఉప్ప=లవణమును, కొనుట=గ్రహించుటయే.

తా. ఈయస్థిర మగు శరీరముకొఱకుఁ దన పుణ్యమును వ్యయము సేయరాదని భావము.

వ. అనిన దనుజుం డిట్లనియె. 63

క. సంగీతఫలంబునఁ గో
సంగీ సగమైనఁ దయపొసఁగ నీవే మాక్
మ్రింగినగ్రక్క-న్వారధి
కిం గొఱఁతయె కొదయె విష్ణుకీర్తన కనిన. 64

టీ. గోసంగీ=ఓగోసంగిదాసరీ, (మాతంగదాసుఁడనుట) సంగీతఫలంబునక్=సేటిగానఫలమందు, సగమైనక్=అర్ధభాగమైనను, దయపొసఁగక్=దయయొప్ప

నట్లుగా, ఈవే=ఇయ్యవే, (వ్యతిరేకార్థకముమీఁద నేకారముచచ్చిన సంప్రార్థనపర క్రియ) మిన్=మీనము, మింగిన=ఆహరించిన, గ్రుక్కన్=గ్రుక్కెడునీటిచేత, వారిధికిన్=సముద్రమునకు, కొఱఁతయె=తక్కువగునా, విష్ణుకీర్తనకున్, కొదయె=నీకుఁ దక్కువగునా, (సముద్రమున కుదకము దఱుగనియట్లు నీకు హరికీర్తన తఱుగ దనుట) అనినన్=ఇట్లనఁగా.

శా. ఏలా నొంచె దదేయ మిట్లడిగి యెం తే భాన మేనం బలం
బో లీలావటు గీతకీ ర్తనఫలం బో నీయెడ న్మున్ను పా
తాళ ప్రశ్నలు మాని మేన్గొనుము భే తాళచ్ఛలో క్తిన్ రుషం
దూలింపం దలఁ తేని *పుట్టు మతి నూతు ల్ద్రవ్వ బే తాళముల్.

టీ. అదేయము=ఇయ్యఁగూడనిదాని, ఇట్లుఅడిగి=ఈరీతినియాచించి, ఏలానొంచెదు=ఏలనొప్పించెదవు, మున్ను=మున్ను, నీయెడన్=నీపట్ల, ఎంతే=ఎంతయును, భానము=నాప్రమాణము, మేనన్=పలంబో=దేహమందలిమాంసమో, లీ...బో-లీలావటు=మాయాబ్రహ్మచారియగు వామనునియొక్క, గీత=గానముసేయఁబడిన, కీర్తన=కీర్తనలయొక్క, ఫలంబో=ఫలమో, (మున్ను నేను శరీరమిచ్చెదనని ప్రమాణముఁ జేసితినే కాని గానఫలమిచ్చెద ననిచేయలేదనుట) పాతాళ ప్రశ్నలు=అగాధప్రశ్నములను, (పాతాళమం దిప్పఁడేమున్నదని యడిగినట్లనుట) మాని=విడిచి, మేన్గొనుము=నాశరీరమును గ్రహియింపుము, భేతాళచ్ఛలోక్తిన్ - భేతాళ=మీ భేతాళసంబంధియగు, ఛలోక్తిన్=దంభపుమాటచేత, రుషన్=రోషముచేత, (నాకు రోషముపుట్టించియనుట) తూలింపన్=తూలఁజేయుటకు, తలఁతేని=తలఁచినట్లాయెనా, మతి=ఇంకను, నూతుల్ త్రవ్వన్=కూపములు త్రవ్వఁగా, (ఇంకి నిట్టి ప్రశ్నలు సేయుఁగాననుట) భేతాళముల్=మతికొన్ని భేతాళగ్రహములు, పుట్టును=ఉత్పత్తియగును, 'బావి త్రవ్వఁబోఁగా భూతము బయలుదేఱెను' అన్న సామెత యర్థము నిక్కఁడె జెప్పినాఁడు. మతియును తూలింపం దలఁతేని బుద్ధిమతినూతుల్ద్రవ్వనాతాళముల్. అని కొందఱు పాతాంతరముగాఁ జెప్పి దానికిఁ ద్రాటిచెట్ల ప్రమాణమున బావులు ద్రవ్వవలయు ననియెడు బుద్ధివంటి దని యర్థము చేయుదురు.

తా. ఇంకఁ బాతాళ ప్రశ్నలు మాని, నేను జేసిన ప్రమాణప్రకారము నాశరీరమును భిక్షింపుము, తడవుఁ జేసి నన్నలఁత పెట్టనలయునని తలంచి మతియుఁ ద్రవ్వితివా మతికొన్ని భేతాళములు ఎచ్చి నన్ను భిక్షించుఁ గావున, మన మాటచొప్పున నీవే భిక్షింపు మని చెప్పె నని భావము.

వ. అనిన సాలకటంక లేయుండు సాలఁ గటకటంబసి కాశ్చర్యచ్ఛం గన్నీరు
గ్రుక్కుకొని కటకటా! కైటభారి కనుంగులగు డింగరీలు దయాళు

---

* బుద్ధి మతి నూతుల్ ద్రవ్వ నాతాళముల్.

వులు గావలవదే? తొల్లి దర్శన ప్రవర్తకుండై వైయాసికంబు లగు సూత్రంబులు వివరించి విష్టరశ్రవు నద్వైతవైశిష్ట్యంబుఁ బ్రతిష్ఠించిన లక్ష్మణాఖ్యయోగీంద్రుండు చిరకాలసేవ సంతుష్టుండై నిజదేశికుం డగు పూర్ణాహ్వయుం డనధికారుల కీకు మని విధియుక్తంబుగాఁ దనకుఁ బ్రసాదించిన గీతాచరమార్థంబుఁ గృపాతరంగితుండై రంగేశధామ దామోదరనామ చామీకరగోపురం బెక్కి యుచ్చైస్వనంబున నుచ్చరించిన గురుం డలిగిన, దేవా! దేవరయాజ్ఞ మీఱి యొక్కరుండ రౌరవంబునం బడకుండుట మేలో? భాగవతపరిషత్తునకుఁ బరమపద మగపడుట మేలో? యని వితర్కించి నీ వుచ్చరించుట గా నుచ్చరించితి నని తదభినందితుం డయ్యె, నతండ నిజచాత్రసత్రంబునకుఁ బ్రత్యహంబును గల్యంబున మూల్యం బొల్లక గవ్యంబు సమర్పించి వేఁడిన వల్లవీనల్లవులకుఁ బరమ పదంబుఁ బ్రసాదించె, నతండ బంధముక్తుం డయ్యు నవతారాంతరంబునఁ గాలాంతరంబున సంకుచితజ్ఞానులై విషయపరు లగు నరులకుం బరమునందలి తీపొదవ సుందరజామాతృ నామంబున నర్చిరాదిగతి విశదీకరించె, నతండ యిటమీఁద యాదవగిరి కెంకణంబు పాషండసంకులంబుగా వచ్చినఁ దచ్ఛ్రుతికి శఠకోపసమాఖ్య సంభవించి నీరంధ్రవాదంబున సంధ్యాదివిషయ విద్వజ్జనంబుల నధ్యోక్షజవిషయవాదభిక్షు వేఁడి దిగ్విజయంబు సేసి గరుడకుథర గుహాకుంభ నృకంఠీరవంబు కుహనాత్రిదండియై బ్రసీ *కుసుంభాంబరాంభఃకుండిక లొసంగ నం గీకృతాంతిమాశ్రముం డై ఫణిప కణభు గఢ పాద బాదరాయణ కపిల జైమిని శాసనంబులు మఠ మహాసన మహీనురులు మున్నుగా నెంతేవాసి నంతేవాసులకుఁ దెలివి పఱుపం బరమహంసానుష్ఠాన పరాకాష్ఠయై పదయుగ ప్రపన్న భువనప్రపంచపంచజనహృదయ భవనంబులం బద్మాపద్మాక్షులు పల్లేర్లు దుడిచి †పాడెక్కఁ భక్తి బోధించి భూతలంబుఁ బావనంబు సేయంగలవాఁడు, మఱియు హయవదనపదారాధకుండై వేంకటేశుం డను నింకొక్క మసీషి మధుమథనమతప్రతిపాదకం బగు ప్రబంధశతంబు రచించి శిలోంఛవర్త

* కాసుంభరాంభకుండిక. † పాడెక్క.

నంబునం దపంబు సేయం దనకు జరచ్ఛదన శాకదానంబు నగస్త్యో
ర్వీసుహంబునకు నిర్వాణం బొసంగం గలం డిట్టి యేష్యంబులు మదీ
య దివ్యబోధంబున నెఱింగియుండు నేతాదృశం బగు త్రైకాలిక
జ్ఞానంబు కలిమి నిమ్మేను మానసీయంబుగదా యంచేని యది జా
త్యంబుదకక్కఁ దపస్సత్యశమదమాది లబ్ధంబు గాదు; నిషాది భవిష్య
దర్థంబులఁ జెప్పుచున్నది, అదిశుచియే ? కౌశికంబు డబ్బగాటిగబ్బు
లుఁగు గాళికనుంబెంటి పైఁడికంటి లోనగు తిర్యక్కులు భావిప్రయో
జనసూచకంబు లై యున్నయవి యవి తపస్సులే ? యట్ల మావిజ్ఞా
నంబును నెట్లనిన, నా స్తిక్యంబువలన శా స్త్రంబులెడ నధీతిబోధం
బులు దక్క నాచరణప్రచారంబులు లేమి ధర్మంబు దూరం బది
నిమిత్తంబుగా నిత్తెఱం గెఱుంగక భవోత్తారకంబుగాదు, గావునఁ
గలుష రహిత కాయంబునంగాని కల్యాణంబు లబ్ధంబుగాదు,గాఁబట్టి
యివ్విరూపవిగ్రహం బనుగ్రహంబున నుడిపికృతార్థం జేయు మని
పాదంబులవ్రాలి పాటంబాతికపాలేని యీవే యనిన,నతం డదియును
నీలేనన్న, బోని మ్మా ప్రభాతసమయంబునం బాడిన చరమగీతంబైన
నిచ్చి ప్రపన్నుండగు నన్నవిపన్నుం జేయుమని లేవకున్నం, బరమ
దయార్ద్రుండై, 'యట్ల కానిమ్ము లే మ్మని యతని లేవ నెత్తి, యత్త
నుప్రాప్తిప్రకారంబు నవిస్తరంబుగాఁ జెప్పుమనిన నవధరింపు మని
యప్పాలదిండి దుఃఖార్తుండై యిట్లనియె. 66

టీ. అనిన=ఇట్లనఁగా, *సాలకటంకటేయుండు=సాలకటంకటా వంశస్థుఁ
డగు నారాత్రసుఁడు,చాలన్ కటకటంబడి=మిక్కిలిదుఃఖించి,కాశ్యేచ్ఛ=ప్రయో
జనాభిలాషచేత, కన్నీరు, గ్రుక్కు=కొని=ఆడఁచుకొని, కటకటా = అయ్యయ్యో,
శ్రీపతికి=శ్రీపతికి, అనుంగులగు=హితులగు, డింగరీలు=పెద్దలు, (సమర్థులనికొం
దఱు), దయాళువులు=కృపగలవారు, కావలవాడే=కావలదా, మొల్లి=పూర్వమందు,
దర్శనప్రవర్తకుండై=మతనిర్వాహకుఁడై, వైయాసికంబులగు=వ్యాసప్రోక్తంబులగు,
సూత్రంబులు=వేదాంతసూత్రములు, వివరించి=వ్యాఖ్యానమొనరించి, వి...బు-విస్తర

* ఈ సాలకటంకట హేతిప్రహేతు లను నాదిమ రాక్షసులలో నొకఁడైన హేతికిఁ గుమారుఁ డగు విద్యుత్కేశునకు భార్యయును సుకేశుఁ డను రాక్షసునకుఁ దల్లియు సంధ్య యనుదానికిఁ గూఁతుయ నైనది.—ఈ కథ శ్రీమద్రామాయణోత్తర కాండమునందుఁ బ్రసిద్ధము.

శవు=నారాయణునియొక్క,, అవైత్వతవైశిష్ట్యంబు=విశిష్టాద్వైతమును,ప్ర...డు-ప్రతిష్ఠించిన=సిద్ధాంతముఁజేసినట్టి(నూత్నచిదచి ద్విశిష్టబ్రహ్మము జగత్కారణమనియు, స్థూలచిదచిద్విశిష్టబ్రహ్మము కార్యమని యనుట), లక్ష్మణాఖ్యయోగీంద్రుండు=రామానుజాచార్యులనెడు యోగిశ్రేష్ఠుఁడు, (ఎంబెరుమానారులనుట),చిరకాలసేవక= బహుకాలశుశ్రూషచేత, సంతుష్టుండై, నిజ=తనయొక్క,, దేశికుండు=ఆచార్యుఁడు, ఆగు పూర్ణాహ్వయుండు=పిన పెరియనంబిగా రనియెడు ద్రవిడ నామముగల పూర్ణాచార్యులు, అనధికారులకుక=యోగ్యతలేనివారికి, ఈకుము అని=ఇయ్యకు మని, విధియుక్తముగాక=శాస్త్రోక్తప్రకారముగా, తనకుక, ప్రసాదించినక = అనుగ్రహింపఁగా, గీతాచరమార్థంబు=భగవద్గీతాచరమశ్లోకార్థము,కృపాతరంగితుండై-కృపా= దయచేత, తరంగితుండై=సంజాతతరంగములుగలవాఁడై, రం...బు-రంగేశ=శ్రీరంగనాయకులయొక్క,, ధామ=కోవెలయందలి, దాశోదరనామ=దాశోదర మనుపేరుగల, చామీకర=స్వర్ణమయమను, గోపురంబు, ఎక్కి,, ఉచ్చైస్స్వనంబునక=గంభీరకంఠనాదముచేత, ఉచ్చరించి=పలికి,(తిరుమంత్రద్వయచరమార్థములను గోపురమెక్కి చాటినాఁడనుట) గురుండు=తమయార్యులగుపూర్ణాహ్వయులు, ఆలిగినక=కోపింపఁగా, దేవ=స్వామి, దేవరయాజ్ఞమీఱి=దేవరవారియాజ్ఞలుల్లంఘించి,ఏనొక్కరుండ= నేనొక్కఁడనే,రౌరవంబునక=నరకమునందు,పడకుండుట=కూలకుండుట,మేలో= మంచిదో, భాగవతపరిషత్తునకుక=భాగవతసమూహమునకు, పరమపదంబు=మోక్షస్థానము, ఆగపడుట=లభించుట, మేలో=మంచిదో,అని=యిట్లని, వితర్కించి=తలపోసి, నీవుచ్చరించుటగాక=మీరేయుపదేశించినట్లుగా, ఉచ్చరించితిని=అనిచెప్పితి నని,తదభినందితుండయ్యెక-తత్=ఆ పెరియనంబిగారిచేత, అభినందితుండయ్యెక= మెప్పించుకొనియెను, అతండ=ఆరామానుజగురుఁడే, ని...కుక-నిజ=తనయొక్క,, ఛాత్ర=శిష్యులయొక్క,, 'ఛాత్రాంతేవాసినా శిష్యా' యని యమరము. సత్రంబులకుక = రామానుజకూటములకు, 'సత్రిమాచ్ఛాదనేయజ్ఞే సదాదానేవనేపిచ' అని విశ్వము. ప్రత్యహంబును=ప్రతిదినమును, కల్యంబునక = తెపడక నె, 'ప్రత్యూషోహ్నస్కాలం కల్య' అని యమరము. మూల్యంబు=వెలను, 'మూల్యంబస్నో ఽప్యనర్ఘ్యయః' అని యమరము. ఒల్లక=ఇచ్ఛయింపక, గవ్యంబు=గోసంబంధియైనపాలు పెరుఁగు నేయి, సమర్పించి, వేఁడినక=యాచింపఁగా, వల్లవీవల్లవులకుక = గోపికాగోపకులకు, పరమపదంబుక, ప్రసాదించెక=కృపనొసఁగెను, ఆతండ= ఆ యుడయవరులే, బ...య్యక-బంధ=కర్మబంధములవలన, ముక్తుండయ్యక = విడువఁబడినవాఁడైనను, అవతారాంతరంబునక=మఱియొక యవతారమందు, కాలాంతరంబునక=మఱియొక కాలమందు, సం...లై-సంకుచిత=తక్కువపడిన, జ్ఞానులై=ఎఱుకగలవారై, విషయపరుల=శబ్దాదివిషయాసక్తులు, అసునరులకుక = పినమానవులకు, పరమునందలి=మోక్షమునందలి, తీపు=రుచి, ఒదవెక=పుట్టునట్లుగా, సుం...నన్-

సుందరజామాతృ=సుందరజామాతృఁడనియెడు, నామంబునన్=నామధేయముచేత, అర్చిరాదిగతి=అర్చిరాదిమార్గగమనము, (ముక్తులగువారు సూర్యమండలమును భేదించుకొని పోవు మార్గప్రకారము ననుట) విశదీకరించెన్=తేటపఱచెను, అతండ=అయెంబెరుమానారే, ఇటమీఁదన్=భవిష్యత్కాలమందు, యాదవగిరిచెంగణంబు=యాదవాచలప్రాంతము, (తిరునారాయణపురప్రాంతమనుట), పా...పాషండ = వేదబాహ్యులచేతను, సంకులంబు=సంకరము, కావ్చినన్, తచ్చ్యుతికిన్ - తత్=ఆ పాషండులయొక్క, చ్యుతికిన్=నాశమునకు, శతకోపసమాఖ్యున్=శతకోపులను నామధేయముచేత, సంభవించి=అవతారమెత్తి, నీరంధ్రీవాదంబునన్ = ఎడతెగనిప్రసంగముచేత, ఆం...లన్-ఆంధ్రాదివిషయ=ఆంధ్రదేశము మొదలగుదేశములందలి, విద్వజ్జనంబులన్=విద్వాంసులను, ఆ...క్షున్-ఆధ్యక్షజవిషయ=భగవద్విషయమగు, వాద=ప్రసంగమనియెడు, భిక్షున్=భిక్షను, వేఁడి=అడిగి,దిగ్విజయంబునేసి=దిక్కులను గెలిచి, గ...డున్ - గరుడకుధర=గరుడాచలమయొక్క, గుహాయందున్, (ఆహోబిలమనుట),అ...బు-ఆకుంఠ=ఆప్రతిహతుఁడైన, నృకంఠీరనంబు=నరసింహస్వామి, కుహనాత్రిదండివి=కపటసన్న్యసియై, బ్రు...లు-బ్రూసీ=జపాసనమును, 'వ్రతినామాసనం బ్రూసీ' అని యమరము. కుసుంభాంబర=కాషాయమును,ఆంభనకుండికలు= కమండలువును, 'కాసుంభరాంభకుండికలు' అను పాఠమున రాంభమనఁగా వేణుదండమని యర్థము; కడమసుగమము. ఒసంగన్ = ఇయ్యఁగా, ఆం...డువి-ఆంగీకృతి = గ్రహింపఁబడిన, ఆంతిమ=కడపటిదైన, ఆశ్రముండై = యత్న్యాశ్రమముగల వాఁడై, ఘ...లు-ఘణిప = శేషునియొక్కయు, కణభుక్ = కణాదునియొక్కయు, అక్ష పాద = గౌతమమునియొక్కయు, బాదరాయణ = వ్యాసునియొక్కయు, కపిల=కపిలునియొక్కయు, జైమిని=జైమినియొక్కయు, శాసనంబులు=విధులు,(వీరిమతములనుట), మ...లు - మత = తమమతముయొక్క, మహానస = పాకసమందలి, మహీసురులు = బ్రాహ్మణులు, (పాచకులనుట.), మున్నుగాన్ = మొదలుగా, ఎంతేవాసిన్ = మిక్కిలిచక్కఁగా, అంతేవాసులకున్ = శిష్యులకు, తెలివిపఱుపన్=బోధించుటకై, ప...స్థవి-పరమహంస=యతీశ్వరులయొక్క, అనుష్ఠాన=ఆచారమునకు, పరకాష్ఠవి=పరమావధియై, ప...ల-పదయుగ = తమపదద్వంద్వమునకు, ప్రపన్న=ప్రపత్తిజేసినట్టి, భువన=లోకములయొక్క, ప్రపంచ=లోకమందలి, పంచజన = నరులయొక్క, 'పంచజనాఃపురుషాఃపూరుషానరాఃఁ అనియమరము. హృదయ=మనస్సులనియెడు,భవనంబులన్=గృహములయందు, పద్మాపద్మాక్షులు= శ్రీశ్రీపతులు, పల్లేర్లు=కామక్రోధాదులనియెడు కంటకములను, తుడిచి=ఊడ్చివైచి, పాడు=శూన్యములగువానిని, ఎక్కన్=ప్రవేశింపఁగా, 'పాడెక్కను' అనిపాఠాంతరము ఆల్లెనఁ బాడుకొనఁగా ననియర్థము, భక్తిబోధించి=భక్తినుపదేశించి,భూతలం

బుక్=భూప్రదేశమును, పావనంబుసేయంగలవాడుం=పవిత్రముఁజేయఁగలఁడు, మతియుం=ఇంకను, హయవదన = హయగ్రీవస్వామియొక్క, పద = పాదములయొక్క, ఆరాధకుండై = పూజించెడువాఁడై, వేంకటేశుండను = వేంకటేశాపరనామముగల వేదాంతదేశికుఁడనుట. ఇంకొక్క-మనీషి=మతియొక్క విద్వాంసుఁడు, మ...బు - మధుమథన=మధుసూదనుఁడగు శ్రీపతియొక్క, మత=మతముయొక్క, (శ్రీమన్నారాయణుఁడే పరతత్త్వమనియనుట) ప్రతిపాదకంబు, ప్రబంధశతంబు=నూఱుప్రబంధములను, రచించి=ఏర్పఱిచి, శిలోంఛవృత్తంబునక్=శిలోంఛవృత్తులచే జీవించుటచేతను, (శిలోంఛము లనునవి ప్రత్యేకవృత్తు లనవలయును. శిల మనగా నియమగృహోపాదానము; ఉంఛమనఁగా రాలిన నీవారాదులని గ్రహించునది.), తపంబుసేయక్=తపస్సుచేయుచుండఁగా, తనకు=ఆవేదాంత దేశికునకు, జ...బు - జరచ్ఛదన=ముదురాకులనియెడుం, శాకదానంబుసేయు, అగస్త్యోర్వీరుహంబునకు=అగిసెమ్రానికి, (ఇచ్చట నలకోర్వీరుహంబునకని కొందఱనుచు దానికి ముల్లుచ్చితఁచెట్టని చెప్పికొండ్రు) నిర్వాణంబు=పరమసుఖమును, ఒసఁగంగలండు=కృపసేయఁగలఁడు, ఇట్టిదేయ్యంబులు=భవిష్యదర్థంబులు, మ...నక్ - మదీయ=నాసంబంధియగు, దివ్యబోధంబునక్=దివ్యజ్ఞానముచేత, ఎఱింగియుండుటన్=తెలిసికొనియుండును, ఏతాదృశంబు=ఇటువంటిది, అగు, త్రై...మిక్ - త్రైకాలిక = భూతభవిష్యద్వర్తమానకాలత్రయసంబంధియగు, జ్ఞానంబు=తెలివియొక్క, కలిమిక్=ఉన్నిచేత, ఇమ్మేనుఁ=ఈశరీరము, మాననీయంబుగదా=పూజ్యమేకదా, ఆంచేని=ఆంటివా, ఆది=అజ్ఞానము, జాత్యంబుదక్కక్=జాతిప్రయుక్తముగాని, తపస్సత్యశమదమాది లబ్ధంబు - తపఃతపమును, సత్య=నిక్కమును, (సత్త్వమనికొందఱు) శమ=మనోనిగ్రహమును, దమ=బహిరింద్రియనిగ్రహమును, ఆది=మొదలగువానిచేత, లబ్ధంబు=పొందఁబడినది, కాదు, నిపాది=ఎఱుకుది, భవిష్యదర్థంబులన్=కాఁగలకార్యములను, చెప్పచున్నది=వచించుచున్నది, ఆది=అగద్దెచెప్పనది, శుచియే=పవిత్రురాలా, (కాదనుట), కాశికంబు=గూబయు, డబ్బగాటి గబ్బులుఁగు, ఇవిపక్షివిశేషములు, గాళి=బల్లి, కనుంబెంటి, పైడిగంటి, లోనగు=మొదలైన, తిర్యక్కులు=తిర్యగ్జంతువులు, భూ...లు - భూవిప్రయోజన = ముందటిపనులకు, సూచకంబులై = తెలియఁజేయునవియై, ఉన్నయవి=ఉన్నవి, అవి=ఆకాశికాదులు, తపస్వులే=తపస్సంపన్నములా, మావిజ్ఞానంబును=మావిజ్ఞానమును, ఆట్లు=ఆప్రకారమే, ఎట్లనినన్=అది యేప్రకారమనఁగా, నాస్తిక్యంబువలనన్=నమ్మకములేకుండుటవలన, శాస్త్రంబులెడన్=శాస్త్రములపట్ల, ఆధీతిబోధంబులు=చదువుట తెలియుటలు, తక్కన్=తప్ప, ఆ...లు - ఆచరణ=ఆచరించుటయు, ప్రచారంబులు=ఆచరింపఁజేయుటలును, లేమిన్ = లేకుండుటచేత, ధర్మంబు, దూరంబు=మాకులేఁదు, ఆదినిమిత్తంబుగాన్=ఆదికారణముగా, ఇత్తెఱంగుఎఱింగక=

ఈమార్గముఁదెలియక, భవోత్తారకంబు=సంసారోద్ధారంబు, కాదు, కావునన్=కాఁబట్టి, క...ని - కలుష=పాపముచేత, రహిత=విడువఁబడిన, కాయంబునంగాని=శరీరముచేఁగాని, కల్యాణంబు=మోక్షశుభము, లబ్ధంబుగాదు=లభింపదు, కావునన్=కాఁబట్టి, ఇ...బు - ఇవ్విరూప=ఈవికృతరూపముగల, విగ్రహంబు=నాశరీరమును, అనుగ్రహంబునన్=ప్రసాదముచేత, ఉడిపి=పోఁగొట్టి, కృతార్థున్ చేయుమని=ధన్యునిం జేయుమని, పాదంబులవ్రాలి=పాదాక్రాంతుఁడై, పాటన్=గానమందు, పాతికపాలేని=పాదాంశమైనను, ఈవేయనినన్=ఇయ్యవేయనఁగా, ఆతండు=ఆదాసరి, అదియును=ఆపాతికపాలైనను, ఈలేనన్నన్=ఇయ్యలేననఁగా, పోనిమ్ము=పోనీ, ఈప్రభాతసమయంబునన్=నేఁటిప్రాతఃకాలమందు, పా...నన్ - పాడిన=గానముసేసిన, చరమగీతంబైనన్=కడపటిపాటయైనను, ఇచ్చి=ఒసంగి, ప్రపన్నుండన్=శరణాగతుఁడను, ఆనునన్ను, అవిపన్నుంజేయుమని=ఆపదలేనివానిఁగాఁజేయుమని, లేవకున్నన్=పాదములపైనుండిలేవకుండిన, ప...డుఁబి - పరమదయా=ఉత్కృష్టదయచేత, ఆర్ద్రుఁడై=చల్లనివాఁడై, అట్లకానిమ్ము, లెమ్మని, అతనిన్=ఆరాత్రసుని, లేవనెత్తి, అ...బున్ - అత్తను=ఆరాత్రసశరీరమునొక్క, ప్రాప్తి=వచ్చుటయొక్క, ప్రకారంబున్=రీతిని, సవిస్తరంబుగాన్, చెప్పమనినన్, అప్పాలదండి=ఆమాంసభక్షకుండగురాత్రసుఁడు, దుస్సహార్తుండై=దుస్సహపీడితుండై, ఆపదరింపుమని, ఇట్లనియె.

* * *

ఉ. ఉండుదుఁ జోళభూమి నొకయూరఁ గళల్వదునాల్గు నేర్చి వా
క్ఖండిమఁ జర్చగెల్తు ఘట † శాసుల శ్రోతులఁ దప్పవట్టుదున్
ఖండల ముష్టి విప్పఁ గని † నవ్వుదు వెండి ప్రయోక్తలన్నధీ
మండలి గ్రాంథికత్వ మని † మానముసేయుదుఁ జల్వవాది నై. 67

టీ. చోళభూమిన్=చోళదేశమందు, ఒకయూరన్=ఒకగ్రామమందు, ఉండుదున్=నివసింతును, కళల్=విద్యలు, పదునాల్గు=చతుర్దశసంఖ్యాకములగువాని, 'అంగానివేదా శ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః, పురాణం ధర్మశాస్త్రంచ విద్యా హ్యేతా శ్చతుర్దశ' అనియును, అంగములాఅనుటకు, 'శిక్షా వ్యాకరణం కల్పో నిరుక్తం జ్యోతిషం తథా, ఛంద శ్చేతి షడంగాని' అనియు ప్రమాణము. నేర్చి, ఘట శాసులన్=తార్కికులను, (ఘటశాస్త్రీలనుపాఠమున నిదేయర్థము), వాక్ఖండిమ=వాక్ప్రచండత్వమునొక్క, చర్చన్=ఆక్షేపముచేత, గెల్తున్=జయింతును, శ్రోతులన్=యాగతంత్రజ్ఞులను, తప్పవట్టున్=స్ఖలిత్యములుపట్టుదును, వెండి=

* * * ఇచ్చటఁ గొన్ని ప్రక్షిప్తపద్యములు గలవు. వానిని ఆశ్వాసాంతమునఁ గనండగు. † శాస్త్రీల.

మతీయును,ప్రయోక్తలక్=పోడశకర్మాధికారులను, ఖం...ష్టి-ఖండల=ఖండకారికల యొక్క,ముష్టి=సంచికను, విప్పక్=విప్పఁగా, కని=చూచి, నవ్వుదుక్=పరిహసింతును, సు...ము - సుధీ=విద్వాంసులయొక్క, మండల = సమూహముయొక్క, గ్రాంథికత్వము=గ్రంథనిపుణతను, జల్పవాదిసై = జయించ్చుచేత కథలను వాదించువాఁడనై, ఆపమానముసేయుదును.

వ. ఇన్నడవడిం బ్రభిన్నగండంబగు వేదండంబునుంబోలె మదాంధుండనై యల్పవిద్యాలబ్ధి విడువ ముడువ వేసరని వీసంబుగల రెడ్డియుంబోలె నచ్చదువె పరబ్రహ్మంబై పెద్దలం జెనకి యోడియు నరియైతి ననియును సరిపోయి జయించితి ననియు సబద్ధంబు లాడి చిల్లరప్రభువులం భ్రమియించు చుండి దీక్షితులం జూచి యియజ్ఞ మొండమి ద్రవ్యభిక్షార్థినై మధురకుం బోయి యప్పురంబున. 68

టీ. ఇన్నడవడిక్=ఈనడతచేత, ప్రభిన్నగండంబు - ప్రభిన్న=మదముకొఱుచున్న, గండంబు=చెక్కులుగల, ఆగు, వేదండంబునుంబోలె=ఏనుంగువలె, మదాంధుండనై=మదముచేత మత్తుఁడనై, అ...బ్ధిక్-అల్పవిద్యా=కొంచెపువిద్యయొక్క, లబ్ధిక్=ప్రాప్తిచేత, విడువక్=మాటవిచ్చుటకును, ముడువక్=మరలమాటఁగట్టుటకును, వేసరని=విసువని, వీసంబు=వీసముకొసులుకల, రెడ్డియుంబోలెక్=రెడ్డివానివలెనే, అచ్చదువె=నాకు వచ్చియున్న యాచనచేనే, పరబ్రహ్మంబై, పెద్దలక్ = వృద్ధులను, చెనకి=ప్రసంగమునకుఁ గదలించి, ఓడియు=అపజయముపొందియు, సరియైతిననియు=సమముగాఁ బ్రసంగించితిననియు, సరిపోయి=వారితోసరియై, జయించితిననియక్=గెల్చితిననియును, అబద్ధంబులాడి=దబ్బరలాడి, చిల్లరప్రభువులను, భ్రమియించుచుండి=భ్రమియింపఁజేయుచుండి, దీక్షితులంజూచి = ఆహితాగ్నులను గాంచి, ఇయజ్ఞ=యజ్ఞమును జేయవలయునను నిచ్ఛ, 'యష్టు మిచ్ఛా ఇయజ్ఞ' అని వ్యుత్పత్తి, పొండమి=అంకురించి, ద్రవ్యభిక్షార్థినై=ద్రవ్యభిక్షను గోరినవాఁడనై, మధురకుక్=మధురాపట్టణమునకు, పోయి, అప్పురంబునక్=ఆమధురాపట్టణమందు.

సీ. బహివడ్డద్విజున కల్పపుఁ బాచితం బిడి,
పసిఁడికై తా వాని బంతిఁ గుడిచి
కలసి వణిక్పురోధలతోడఁ బుణ్యాహ,
ములఁ బియ్యములకు నై మొత్తులాడి
శశి రవి గ్రహ జపస్నానాదికము లెల్ల,
దొరలవాకిండ్ల కేఁదొడ్డ యిచ్చి

*పచ్చిట్టితో ల్బట్టె ♦ చుచ్చాల మెట్లంది,
కొనఁ దాన యూరెల్లఁ ♦ గుత్తవట్టి
తే. దర్భపోటులఁ దిని లేని♦తఱుల మైత్రి
నంటి పితృశేషము భుజించి ♦ యదియు నెడల
నక్కవాడల నరకూళ్ళు ♦ మెక్కి మీఁద
వీని శేఖర మొకతులా♦ర్త్విజ్యము కొని. 69

టీ. బ...కుఁ - బహిష్కృతుఁడైన, ద్విజునకుఁ = విప్రునకు, అ... బు - అల్పపు=కొంచెమయిన, పాచితంబు=ప్రాయశ్చిత్తమును, ఇడి=పెట్టి, పసిఁడికై =ధనముకొఱకు, తాఁ=తాను, వానిబంతిన్=వాని పక్షియందు, కుడిచి = భుజించి, ఏ...డన్ - వణిక్=కోమట్లయొక్క, పురోధలతోడన్=పురోహితులతో, కలసి=చేరుకొని, పు...కై - పుణ్యాహముల = కోమటిండ్ల పుణ్యాహవాచనముల యొక్క, బియ్యములకు=తండులములకొఱకు, మొత్తులాడి=కలహించి, శ...లుఎల్లన్ - శశి = చంద్రునియొక్కయు, రవి =సూర్యునియొక్కయు, గ్రహ = గ్రహణముల యందుఁ జేయునట్టి, జప=జపములు, స్నాన=స్నానములు, ఆదికములెల్లన్ = మొదలగునవి యెల్ల, దొరలవాకిండ్లకే = ప్రభుద్వారములకే, దొడ్డయిచ్చి = కొల్లయిచ్చి, (దానములకొఱకై తాను జేసిన నవగ్రహజపము మొదలగునవి ధనికుల వాకిండ్లనే ధారఁబోసె ననుట),ప...లు - పచ్చి=ఆర్ద్రమగు, ఇట్టితోలు=కృష్ణాజినమును, బొత్తి చుచ్చాల మెట్లు=ఎనుము మేక ఆవు వీని ఎరుసలను, అందికొనన్=దానమువట్టుటకై, తాన=తానే, ఊరెల్లన్=ఆపట్టణమెల్లను, గుత్తవట్టి = గుత్తచేసి, (పచ్చిట్టితోల్పట్టి చిచ్చులనని పాఠాంతరము. అట్లయిన పచ్చి జీవకతోళ్ళం గ్రహించి వేసవికాలములయం దనియర్థము.),దర్భపోటులన్=నిమంత్రణములయందు, తిని=భక్షించి, లేని తఱులన్=ఆబ్రాహ్మణార్థములు లేని కాలములయందు, మైత్రిన్ = స్నేహముచేత, అంటి=చేరి, పితృశేషము=తద్దినపుగూడు, భుజించి=మెసవి, ఆదియున్ = ఆపితృశేషమును, ఎడలన్=దొరకకపోఁగా, అక్కవాడలన్=ఆమ్మలక్కల వీథులయందు, అరకూళ్లు=చాలిజాలని యర్థాశనములను, మెక్కి=తిని, మీఁదన్=అనంతరమందు, వీని=ఈకార్యముయొక్క, శేఖరము=శిరోభూషణమగు,ఒక...ము-ఒక=ఒకటియైన, తులా=తులాభారముయొక్క, ఆర్త్విజ్యము = ఋత్విగ్భావము, (తులాభారదానమనుట), కొని=గ్రహించి.

తా. ఈపైనిచెప్పినవన్నియును బాపహేతువులు గాన నింద్యము లయిన నర్థాతురత్వమును బట్టి యన్నియుం జేసె ననిభావము.

---

* పచ్చిట్టితోల్పట్టి చిచ్చుల.

ఉ. ఇట్లొనఁగూర్చి వైశ్యునకు ♦ నిచ్చి చనన్మఱి వుచ్చి చౌకము
లెట్లుచు వడ్డిలెక్క లటు♦వెట్టుచు ధారణవాసికై కొదల్
పెట్టుచు వాఁడు రేఁగి మఱి♦పెట్టుదుఁ బెట్ట ననంగ మిట్టఁ గూ
పెట్టుదు నిట్టు పోరఁ గని♦పెట్టుక యొక్కరుఁ డుండి వెండియున్. 70

టీ. ఇట్లు=ఈప్రకారము, ఒనఁగూర్చి=కూడఁబెట్టి, వైశ్యునకున్=కోమటికి, ఇచ్చి=వడ్డికిచ్చి, చనన్=మరల నూరికి పోవుటకై, మఱి=పిమ్మట, వుచ్చి=తీసికొని, చౌకములన్=ఊడ్డలు, (నాలుగేసి యనుట) పెట్టుచున్=ఇడుచు, వడ్డి లెక్కలు, అటు పెట్టుచున్=అప్రకారము వేయుచును, ధారణవాసికై=బియ్యము మొదలగువాని ధర వారడికై, కొదల్పెట్టుచున్=తక్కువలు సేయుచు, వాఁడు=ఆకోమటి, రేఁగి=చెల రేఁగి, మఱి=పిమ్మటను, పెట్టుదుఁ బెట్టనని=ఇత్తునీయనని చెప్పఁగా, మిట్టన్=రచ్చ మిట్టయందు, కూపెట్టుదును=కూఁతలుపెట్టుదును, ఇట్టుపోరన్=ఇట్లు పోరుచుండఁ గా, ఒక్కరుఁడు=ఒకమానిసి, కనిపెట్టుకయుండి=కాచుకొనియుండి, వెండియున్=మరలను.

తా. ఇట్లు కూడఁబెట్టిన ధనము కోమటికి వడ్డికిచ్చి నే నమ్మిన బియ్యము మొదలగు వాని ధర వారడికొఱకును బిల్లర వడ్డికొఱకును బీకులాడి రచ్చలలోఁ జెప్పు కొను చుండఁగా నొక్క దొంగ కనిపెట్టుకొని యుండె నని భావము.

సీ. దెలివాడఁ బనిక్రొత్త♦మలకవా ల్గొని నూనె,
యిడి తంగెడాకుగ♦ట్టెడు తహతహ
కూర్చంబు గొరిగించు♦కొని యుష్ణతోయంపు,
టంగడిఁ దలయంటు♦కాడి దడవు
వంట పుట్టింటి కె♦ప్పంటికంపెను బాలు,
పెరుఁగు నే గూర లం♦పెడు తెగువలు
సంబెళ విదలించి ♦ తాంబూలదళ పూగ,
నివహంబుఁ జాలంగ ♦ నించు నుబ్బు
తే. బ్రహ్మచారిభుజంబు మా♦త్రకు సడింపు
బ్రాలు నాలికి మేలుచీ♦రలు గొనియెడు
సంభ్రమంబును బెఱిపాంథ♦జనులఁ బయిన
మడుగు ప్రశ్నంబులను మత్పి♦యాణ మెఱిఁగి. 71

టీ. దెలివాడన్=చండాలవాటికయుండు, పని=పనితరముగల, క్రొత్తమలక వాల్=క్రొత్తపాదరక్షలు, కొని=వెలచేసి, నూనెయిడి=నూనెఁబూసి, తంగెడాకు,

క్షేత్రేడు=అపాదరక్షలకుఁగట్టుబట్టి, తవతవ=త్వరపాటును, కూర్చంబు=కనుబొమల సందు, 'కూర్చమస్త్రీభ్రువోర్మధ్యమ్' అనినిఘంటువు. గొరిగించుకొని=క్షౌరముఁ జేయించుకొని, సొగసునకుఁ గనుబొమలసందుమాత్రమే గొరిగించుకొనె ననుట, ఉష్ణతో యంపు=వేడినీరమ్మెడు, అంగడిక=నుకొణమందు, తలయంటుకొడి = అభ్యంగము సనుయముదైన, తలయంటుకొడు అనుపాఠమున నభ్యంగముఁ జేసికొని తిరిగెడు, తడవు=ఆలస్యమును, సెంటపుట్టి=సెంటఁజేసిపెట్టెడు పెద్దమ్మయొక్క, ఇంటికిక=గృహమునకు, ఎప్పంటికరంబెను=పూర్వముకరంబెను, పాలు పెరుఁగుసేగూరలు=పాలును, పెరుఁగును, నేయిని, శాఖములును, అంపెడు=పంపునట్టి, తెగువలు=ఔదార్యములను, సంబెళ=వక్కాకుపెట్టె, విదలించి=విప్పి, తాంబూలదళ=తమ్ములపాకులయొక్క, పూగ=పోకలయొక్క, వివహంబుక=సమూహమును, చాలంగక=చాలునట్లు, నించు=నిండించునట్టి, ఉబ్బు=ఉత్సాహమును, బ్రహ్మచారి=శిష్యునియొక్క, భుజంబు=మూపుననున్న, మాత్రకుక=ఆసికి, సడింపుబ్రాలు=దంపుడుబియ్యమును, ఆలికిక=భార్యకుఁగాను, మేలుచీరలు=మంచిమంచిబోకలను, కొనియెడు=గ్రహించెడి, సంభ్రమంబు=చిడిముడిపాటును, పెఱ=ఇతరులగు, పాంథజనులక = మార్గస్థులను, పయనమడుగు=ప్రయాణ మెప్పుడనియడిగెడు, ప్రశ్నంబులను=ప్రశ్నలచేతను, మత్ప్రియాణము=నాపయనము, ఎటిఁగి=తెలిసికొని.

తా. పైనిచెప్పినప్రకారము ప్రయాణసన్నాహము గాఁగా దొంగ లెస్సఁగా తెలిసికొన్నాఁడని భావము.

క. హత్తుకొని యొక్కకొందఱ
నత్తెఱవుం గట్టఁ బనిచి ♦ యందఱ క్రియఁ దాఁ
ది త్తోకటియుఁ గొని తే
యుత్తర ముత్తర మటంచు ♦ నొక ప్రొద్దుకడక. 72

టీ. హత్తుకొని=వెంబడించికొని, ఒక్కకొందఱక=మతికొందఱక, అత్తెఱవుక=అమార్గమును, కట్టఁబనిచి=ఆతీకట్టఁబనిపి, అందఱక్రియక=అందఱవలెనే, తాఁక=అదొంగ, తిత్తి=సంచి, ఒక్కటిముఁ గొనితేక=ఒక్కటి తీసికొనిరాఁగా, మతి=ఆనంతరమందు, ఉత్తరము త్తరమటంచుక=పోవలసినయుత్తరదిశయని, ఒకప్రొద్దుకడక=ఒకప్రొద్దువేళను. 'తిత్తియొకటికొని' అనుట సాధువు.

తే లేచి పోవంగఁ దత్తఱ ♦ మేచి తోడి
వారు సన నేను ముడిమోపుఁబటున కెత్తి
పోవ వాఁ డిందు రండని ♦ త్రోవ యడవిఁ
బెట్టి యొకవాఁగు డిగ నీల♦ వెట్టుటయును. 73

టీ. తేచిపోవంగన్ = తేచిపోవుచుండఁగా, తత్తఱమేచి = త్వరపాటతిశయించి, తోడివారుచనన్ = తోడిమార్గస్థులుపోఁగా, నేను, ముడిమోపు = మూటబరువు, వటునకై త్తి = బ్రహ్మచారికై త్తి, పోవన్ = పోవుచుండఁగా, వాఁడు = ఆచోరుఁడు, ఇందురండని = ఇటురండనుచు, త్రోవ = మార్గమును, అడవిఁబెట్టి = అడవిలోఁబెట్టి, ఒక వాఁగు డిగన్ = ఒక వంక దిగఁగానే, ఈలవెట్టుటయును = ఈలవేయఁగానే, (జార చోరు లీలవెట్టుట వారిసంజ్ఞ).

క. అఱచేతివ్రాలు గనున
త్తఱిఁ బడె నొకయంపకట్టె ♦ దానికి నిలువం
బిఱుబిట్టున తాలు వడెం
దెఱపియుఁ గనలేమి సాతు ♦ దిరుగుడువడియెన్. 74

టీ. అఱచేతివ్రాలు = అఱచేతిగీఱులు, కనునత్తఱిన్ = చూచెడుకాలమందు, (అరుణోదయకాల మనుట.), ఒకయంపకట్టె = అంపకోల, పడెన్ = వ్రాలెను, దానికిన్ = ఆయంపకట్టకు, నిలువన్ = మార్గమునడువకనిలువఁగా, బిఱుబిట్టునన్ = బిఱుసు బిఱుసుగా, తాలువడెన్ = పాషాణములుపడెను, సాతు = పథికసమూహము, తెఱపియున్ = పోవుటకుసందును, కనలేమిన్ = తెలియలేకుండుటచేతను, తిరుగుడువడియెన్ = కలగుండువడెను.

మహాసిద్ధర.

కవిసె న్లల్వాంతజంతు ♦ గ్రసన భృశ బుభు ♦ క్షోత్వర త్క్ష్యిళ పార్శ్వ
ప్లవమా నోత్పాతభూత ♦ ప్రకర పటిమ హా ♦ లాహాల స్పర్ధి హేతి
చ్ఛవిరే ఖానేకరాహూ ♦ చ్ఛలిత రవులు ర ♦ శ్మిచ్ఛమూ జిత్పుళింద
ప్లవబృందంబు ల్వని న్న ♦ ల్గడఁ బొడుపొడుమ ♦ న్పల్కులు న్మల్కులు
[న్రాన్.

టీ. కల్వాంత = ప్రళయకాలమందు, 'క్షయకల్వాంత ఇత్యపి' అనియమరము. జంతు = ప్రాణులయొక్క, గ్రసన = భక్షణమందు, భృశ = మిక్కిలియగు, బుభుక్షా = ఆఁకలియొక్క, 'భోక్తు మిచ్ఛా బుభుక్షా' త్వర = వేగముగలిగిన, క్ష్యిళ = ఫేలాతునియొక్క, పార్శ్వ = ప్రక్కలయందు, ప్లవమాన = పరువులెత్తుచున్న, ఉత్పాత = భయంకరములైన యుల్కాగులతోఁ గూడిన, భూత = భూతములయొక్క, ప్రకర = సమూహమునొక్క, పటిమన్ = సామర్థ్యమువంటి సామర్థ్యముతో, హాలాహాల = కాలకూటముతోడ, స్పర్ధి = కలహించెడు, హేతి = ఆయుధములయొక్క, ఛవి = కాంతులయొక్క, రేఖా = పఙ్క్తులనియెడు, అనేక = పెక్కులైన, రాహూ = రాహుగ్రహములచేత, ఉచ్చలిత = చలింపఁజేయఁబడిన, రవులు = సూర్యుఁడు గలిగిన ట్టి, రశ్మిచ్ఛమా = రాత్రిసేనను, జిన్ = జయించుచున్న, పుళింద = కిరాతకులయొ

క్కయు, ప్లవ=చండాలురయొక్కయు, బృందంబుల్ = సమూహములు, వనిక=అడవియందు, నల్లడక=నాల్గుదిక్కులయందు, పొడుపొడుమక=పొడు పొడు మని యెడు, (ఇది యూహాపోడిత ప్రాకృతార్థకము.), పల్కులుక = మాటలును, ములుకులుక=బాణములును, రాక=రాగా, కవిసెక=చుట్టుకొనెను.

శా. ప్రళయకాలసమీరుని నూరెలఁ బాఱు తెంచుచున్న మహాభూతములవలెఁ బటిమ గలిగి యనేక రాహువులనెడు బుద్ధిచేత సూర్యుఁడు భయంపడునట్టి యాయుధ కాంతులు కాలకూటమను మీఱుచుండఁగా ననేక కిరాతకులును జండాలురను గుంపులు గూడుకొని వాఁడితూపు లేయుచుఁ బొడుపొడు మని పల్కుచు నలుదిక్కులఁ గ్రమ్మికొని రని భావము.

వ. ఇట్లు చెట్లు వెడలి నిండ్లు వంచుకొని ముంచుకొను నన్నల్లప్రజం
జూచి హల్లకల్లోలం బై విఱుగంబడు నెడ. 76

టీ. ఇట్లు=ఈప్రకారము, చెట్లు వెడలి = అడవిలోనుండివెడలివచ్చి, విండ్లు=ధనువులను, వంచుకొని=ఎక్కుపెట్టివంచి, ముంచుకొనుచున్న, అన్నల్లప్రజక = ఆనల్లనిప్రజను, చూచి, హల్లకల్లోలంబై=పెద్దరంతై, విఱుగంబడు నెడక = విజృగిపోవు నప్పుడు

సీ. పనలేదు నిలరోయి ♦ పాతకులా రని,
దేవాయుధంబులు ♦ ఱువ్వువారు
పైడిబాసముఁ జెల్లు ♦ బడవైచి దుడ్డుపై,
ట్లకుఁ బాఱుచునె యెలె ♦ లై్వచువారు
బరువు డించి కటారి♦పరుఁజించి నిల్పి యిం,
దెందు వచ్చెద రని ♦ యెదురువారు
వజ్రంబు గొండు దో♦వర యోయి యిది చన్నఁ,
బ స్తని దయపుట్టఁ ♦ బలుకువారు
తే. కలవి మాముూఁక నిప్పింతుఁ ♦ దొలఁగుఁ డొకటి
యాఁడుదానిఁ జేనంటకుఁ ♦ డనుచుఁ బెద్ద
తనము నభిమానమును దెంపు ♦ గనఁగఁ బలికి
నిలిపి దోఁపిచ్చువారు నై ♦ తొలఁగి రవుడు. 77

టీ. పనలేదు=పలుమంది లేరు, (దొంగలుగొంచెమనుట), పాతకులారా = ద్రోహులార, నిలరోయి=నిలువుఁడోయి, అని, దేవాయుధంబులు=పాషాణములు దుంటకట్టెలును, (ఇక్కడ దేవశబ్దమునకు యజ్ఞ మని యర్థము చేసి దాని యాయుధములం

దారుమయములుగాను పాషాణమయములుగా నుండును గనుక ఱాలను గుంటక ట్లన్న వచ్చును.), ఱూవువారు=విసరువారును, పైడిపాసముక్=బంగారు మొదలగునది, (పైడిపాసమనునది నానుడుమాట), చెట్లన్=వృక్షములయందు, పడవైచి=పాఱవైచి, నుడ్డుపెట్లకుక్=నడ్డుకఱ్ఱలదెబ్బలకు, పాఱుచుసె=పరువిడుచుసే, ఒలెల్=వస్త్రములను, వైచువారు=పాఱవేయువారును, బరువు=తా మెత్తుకొన్న బరువును, డించి=దిగువెదించి, కటారిపరుఁజించి=కటారియమర్చుకొని, నిల్చి, ఇంద్రెందుపచ్చెదరని, ఎదురువారు=ఎదిరించెడువారును, నవ్వుంబుఁగొండు=ఈబట్టను దీసికొనుఁడు, ఇది=ఈమాట, దేవరయో యి=దేవతయోయి, చన్నక్=ఇదిపోయినట్లాయెనా, పస్తు=ఉపవాసముండనలసివచ్చు ను, అని, దయపుట్టక్=దయగలుగునట్లు, పలుకువారు=మాటలాడెడువారును, మామూ ఁక్=మాగుంపునందు, కల=కలిగినవస్తువులు, ఇప్పింతుక్=ఈఁబేసెదను, తొలఁగుఁడు=తొలఁగిపొండు, ఒకటి=ఒకటివినుఁడు, ఆఁడుదానిన్=స్త్రీని, చేనంటకుఁడు=చేతిఁ దాకవలదు, అనుచుక్=ఇట్లని, పెద్దతనముక్=(అగుంపులోఁ దమకుఁగల యధికారమనుట) అభిమానమును, (స్త్రీలయెడలఁగలపురుషనుట), తెంపు=తెగువ, (సొమ్ములు వోయినఁ బోవుఁగాక స్త్రీలను దాకకున్న మంచి దని తలంచుట), కనఁగక్=తెలియునట్లు, పలికి=చెప్పి, నిలిపి=గుంపును నిలువఁజేసి, దోఁపిచ్చువారునై=చూఱనొసఁగువారై, తొలఁగిరి=విముఖులైరి, ఆపుడు.

సీ. తొడువింటివాఁడు సంద్రోవఁ బోవక యెదు,
ర్వడువాండ్రఁ దొడిఁబడఁ ♦ బదరి పొడిచి
పినుఁ గీక పెనఁగినఁ ♦ బెద్ద నొంపక యెట్లు,
బాఱించి చేఁ గల♦పాటి *నాఁచి
యాయితంబై చించుఁకరిగెడువాఁ డేటు,
లవి మీఱి చన్న వెఱ్ఱి♦దవులు టుడిగి
పొదవు చే లేకయ ♦ పుటపుటయును నైన,
వాని శోధింప నవ్వలికిఁ బనిచి

తే. పొదలఁ దూఱిన నీఁటె చాఁపుల వెడల్చి
గట్టుబట్టలు గొని ప్రాత♦బట్ట దయను
గోచులకు నిచ్చి గనపరా♦కులు నిగిడ్చి
చెప్పుటట్టలు శోధించి ♦ సిగలు విప్పి. 78

* దోఁచి.

టీ. తొడువింటివాఁడు=ఆంబుదొడిగిన విల్లుగలవాఁడు, చన్నోవక్=పోయెడు త్రోవను, పోవక=ఏఁగక, ఎదుర్పడువాండ్రక్ = ఎదురైనవారిని, తొడిఁబడక్ = తొట్రుపడునట్లు, పదరి=హుంకరించి, పొడిచి, పినుఁగు=పీనుఁగు, (లోభియనుట.), ఈక=తనసొమ్మియ్యక, పెనఁగినక్=పెనఁగులాడఁగా, పెద్ద=మెండుగాను, నొంపక=నొప్పింపక, ఎట్టఁబాతించి=నెత్తురగాఁబొడిచి, చేఁగలపాటి=చేతనున్న మాత్రము సొమ్ము, నాఁచి=అపహరించి, అయిత్తంబై = అయత్నపడినవాఁడై, చించుక=గుంపును చించుకొని, అరిగెడువాఁడు=పోవునట్టివాఁడు, అవియేటులు=అదొంగల ప్రహారములను, మీఁదఁ=అతిక్రమించి, చన్నక్ = పోయినను, వెక్కదవులుట = వెంబడించుట, ఊడిగి=మాని, (మార్గస్థుఁ డెవ్వండేని గుంపుఁ జించుకొనిపోఁగా దొంగలు వానిఁ దఱుమ రనుట.), పొదవు=ద్రవ్యము, చేలేకయ=చేతలేకయే, పుటపుటయనుసైన వానిక్=బలిసిలావైనవాని, శోధింపక్ = వానిదాఁపున సొమ్ములుచూచుటకు, అవ్వలికిక్=ఆవలికి, పనిచి=పంపి, (బలముగలవాఁడు గుంపులోనున్నవాని నవ్వలికి దొంగలు పంపిరనుట), పొదలఁదూఱినక్=కొందఱు పొదలోఁదూఱఁగా, ఈటెచాపులక్=ఆపొదలమీఁదికిఁ బొడిచెదమని ఈఁటెలు చాచుటలచేత, వెడల్చి = వారిని బయలికి రప్పించి, కట్టుబట్టలు=కట్టుకొన్న వస్త్రములు సైతము, కొని=గ్రహించి, ప్రాతబట్ట=జీర్ణవస్త్రమును, దయను=దయచేత, గోఁచులకుక్=కోపినములకుఁగా, ఇచ్చి=ఒసఁగి, గనపరాకులు=గన్నేరాకులవంటియమ్ములయలుఁగులను, నిసుడ్చి=లోపలదూర్చి, చెప్పుటట్టలు=పాదరక్షలయట్టలు, శోధించి=వెదకి, సిగలు=జుట్లు, విప్పి, (మార్గస్థులు చెప్పుటట్టల సంచులను సిగలయంచును సొమ్ములు దాఁచియున్నారని దొంగలు వాని నెల్ల శోధించి రనుట).

వ. ఇట్లు పాటచ్చరులు పెచ్చువెరిగి విచ్చలవిడి నుచ్చావచంబులగు సార్థంబు నర్థంబు లపహరించు సంకులంబున. 79

టీ. ఇట్లు=ఈవిధముగా, పాటచ్చరులు=చోరులు, 'ప్రతిరోధిపరాస్కంధి పాటచ్చరమిల్లుచా' అని యమరము. పెచ్చువెరిగి = చెలరేఁగి, విచ్చలవిడిక్ = స్వేచ్ఛచేత, ఉచ్చావచంబులగు=అనేకవిధములను, 'ఉచ్చావచం నైకభేద' మ్మని యమరము. సార్థంబు=బాటసారులయొక్క, అర్థంబులు=ధనములు, అపహరించు=దోఁచుకొనెడు, సంకులంబునక్=సందడియందు.

సీ. కటినుండి చనుమర ♦ గడిగాఁగ బిగియించి,
కట్టిన నిడు నీలి♦కాసె మెఱయ
బిల్లిగడ్డము మించఁ ♦ బెరిఁగి మీసలు కుఱ్ఱు,
గోళంబుమీఁద నుఁయ్యాల లూఁగ

బూఁది బ్రుంగిన మొగంబున వడిగట్టు మై,
నవుమైల ప్రాఁజాఁదు ∘ నాఁ జెలంగఁ
జిటిక్రేలి పూనపై ∘ ఘటియిల్లు వెడఁబట్టు,
చిమ్ముల సురియ డా ∘ ల్మ్మమ్మరముగ
తే. నూరనుండియుఁ గనుపెట్టు∘కుండువాఁడు
దప్పిపో ననున్ను డబ్బాటు ∘ దాఁ బొడగని
యట్టివేళఁ గాకశ్మశ్రు ∘ వనెడు నొక ప్ర
చండ చండాల చోరభ∘టుండు దఱిమి. 80

టీ. కటినుండి=పిఱుఁదుదగ్గఱనుండి, చనుమర=అొమ్ము,గడిగాఁగ=హద్దుగా, బిగియించి=బిగించి, కట్టిన, నిడు=పొడువైన,నీలికాసె=నీలిదట్టి, మెఱయక=ప్రకాశింపఁగా, పిల్లిగడ్డము=పిల్లిగడ్డమును, మించక=అతిశయించునట్లు, పెరిగి, మీసలు=మీసాలు, కుటీగోళంబుమీఁదక=గుండ్రనికడుపు మీఁద, ఊర్యాల లూఁగక=డోలాయమానములగుచుండఁగా, బూదిక=తానుబూసికొన్న బూడిదచేత, బ్రుంగిన=కప్పఁబడిన, మొగంబునక=ముఖమందు, వడిఁగట్టు=వడియఁగట్టిన, మైనపుమైల=మఘూచ్ఛిష్టమాలిన్యము, ప్రాఁజాఁదునాక=ప్రాఁతచాఁదుచుక్కయునట్లు, చెలంగక=ఒప్పఁగా, (వడియఁగట్టిన మైనపుమైలను జాఁదుచుక్కవలెఁ బెట్టుకొన్నాఁడనుట), చిటిక్రేలి=కనిష్టికాంగుళియొక్క, పూసపైక=గనుపుమీఁద, ఘటియిల్లు=సంగతమైన, వెడఁబట్టు=దపిలిగాఁబట్టుటయొక్క, చిమ్ముల = విసరుటలుగల, సురియ=సురకత్తియొక్క, డాల్=కాంతి, ముమ్మరముగక=అతిశయిల్లఁగా, ఊరనుండియు=నేనువెడలినగ్రామముననుండియును, కనుపెట్టుకుండువాఁడు=వేచియున్నవాఁడు, తప్పిపోక=తప్పించికొనిపోఁగా, నన్ను, డబ్బాటు=అదాటున, (హఠాత్కారముగా ననుట), తాక=అమొదలిచోరుఁడు, పొడగని=గుఱుతుఁజూచి, అట్టివేళక=అసమయమందు, కాకశ్మశ్రువనెడు = కాకశ్మశ్రువనుపేరుగల, ఒక=ఒక్కఁడైన, ప్రచండ=మిక్కిలియుద్దండుఁడైన, చండాల=మాలఁడైన, చోర=దొంగయగు, భటుండు=బంటు, తఱిమి=వెంబడించి.

చ. కవ వటు డించి యేగునుకఁ ∘ గా సురేఁ గొంకులఁ దార్చి కూలుడు
న్నివిడిన బొజ్జపై మిగులు ∘ నిద్దపు దోవతి దట్టి డొల్లిరా
దివిచి పెనంగ వల్లువముఁ ∘ ద్రెంచి యనంతుని గంట్ల కూనపుం
జెవులుగ గాదఁ గట్టు గసె∘చేరుల కెక్కియు దోపునొల్చి పో్.

టీ. కవ=నాకు జకేయను, ఎటుక=బ్రహ్మచారిని, డించి=డిగ్గవిడిచి, ఏక=నేను, గనుకఁగాక=గనుకపురుగై తఁగా,(తప్పించుకొనిపోవఁగానగుట), సురక=వానికత్తిని, కొంకులక=నాజానుసంధులయందు, తార్చి=అంటఁబెట్టి, (క్రొంకులఁగూర్చి యనికొందఅండ్రు), కూలుదుక=క్రిందఁబడఁగానే,నివిడిన=నిగిడినట్టి,(పైకు బికినట్టియనుట), బొజ్జపైక=ప్రేలెడుకడుపుమీఁద, మిగులు=వ్యాపించియున్న,(ముల్లెయున్నదని తెలియునట్లుబ్బుకొనియున్నదనుట), నిద్దపు=స్నిగ్ధమగు, దోవతి=దోవతియొక్క, దట్టి=కట్టును, డొల్లిరాక=జాతివచ్చునట్లు, తివిచి=ఈడ్చి, పెనంగక=నేనుబెనఁగులాడఁగా, వల్లవము=వరహాలమల్లె, క్రేంచి=తెగఁగోసికొని, అనంతుని గంట్లుక=కుట్టుపోఁగులకుఁ బైగానున్నగణుపులఅకు, (నాగుఁబడిగపోఁగులుగల బొందలవఅకనియునుఁజెప్పవచ్చును.), ఊనపుక=తెగిపోయినట్టి, చెవులుగక=చెవులుగలుగునట్లుగా,(చెవులుదెగునట్లుగాబోఁగులుఁదెంపినాఁడనుట.), గొదక=తొలువుల క్రింగుగా, కట్టు=కట్టుకొనియున్న, కసెచేరుల=బొంచెచేరులుగల, పెక్కియుక=కుళ్లాయియు, దోఁపునొల్చి=దోఁచుకొని, పోక=పోవుచుండఁగా.

క. నోరిసని నుండ కే నో
రోరి యకట మా సమీప పూరనె మనియుం
దూరము వోయితివే సొ
మ్మేరీతిని నీకు దక్కు నేనే కానీరా. 82

టీ. నోరిసనిక=నోటిశనిచేత, ఉండక=ఊరకుండక, ఏను=నేను, ఓరోరి, (ఇది నీచసంబుద్ధి), అకట=అయ్యో, మా=మాయొక్క, సమీపపు=దాఁపుననున్న, ఊర నే=గ్రామమందే, (తములపాకు మొదలగు పదములకుఁబలె పుగాగమము), మనియుక=బ్రదికియుండియు, దూరమువోయితివే=దూరమేఁగితివా, సొమ్ము=ఈధనము, ఏరీతిని=ఏవిధముచేతనైనను, నీకుదక్కు నే=నీకు నిచ్చియుండునా, కానీరా=కానిమ్మురా.

తే. అనిన నలఁతిగఁ గోల్పోక యతఁడు రెడ్డి
రాజుఁ గను నని కొదయుఁ దీర్పంగ మగిడి
యంత పరియును బైప్రజ కలికి పాటి
పోవ వాఁడును వెడపోట్లు వొడిచి చనియె. 83

టీ. అనినక=ఇట్లనఁగా, అలఁతిగక=కొంచెముగా, కోల్పోక=నశింపక, అతఁడు=అయన, రెడ్డి=పటేలును,అనఁగా గ్రామాధికారిని, రాజుక=ప్రభువును,కను నని=చూచునని, కొదయుక=కొఱతయును, తీర్పంగక=తీర్చుటకై,(చంపుటకై యనుట.), మగిడి=మరలివచ్చి, అంత=సమస్తమైన, పరియును = తనతోడిగుంపును,

పైప్రజకున్=పైఁగావచ్చెడువారికి, అలికి=భయపడి, పాటిపోవన్=పరుషైత్తఁగా, వాఁడును=ఆకొకశ్మశ్రుండును, పెడపోట్లు=తప్పపోట్లు, పొడిచి, చనియెన్=పోయెను.

ఉ. అంతటఁ బొంత బెన్దరువు౽నం దరుదెంచు పిఱిందిమంది మ
త్కాంత సహోదరుండును నొ౽కం డరుదెంచుచు సాతు వడ్డ వృ
త్తాంత మెఱింగి నన్నరసి ౽ తాఁ గని యార్తి నొకండు దా నతి
శ్రాంతుని నన్నుఁ గావట దిఁసంతులు గొట్టుచు మోచు కేఁగుచోన్.

టీ. అంతటన్=తదనంతరము, పొంతన్=సమీపమందు, పెన్దెరువునందున్=రాజమార్గమందు, అరుదెంచు=వచ్చుచున్న, పిఱిందిపుందిన్=వెనుకటిప్రజయందు, మత్కాంత సహోదరుండును=నాభార్యతోడఁబుట్టినవాఁడును, ఒకండు=ఒకపురుషుండు, అరుదెంచుచున్=వచ్చుచును, సాతు=సార్థము, (పథికసమూహమనుట.), పడ్డ=పొందిన, వృత్తాంతము=వార్తను, ఎఱింగి=తెలిసి, నన్నరసి=నన్ను విచారించి, తాన్=తాను, కని=చూచి, ఆర్తిన్=దుఃఖముచేత, తానొకండును=నామఱఁదియొక్కఁడే, ఆశ్రాంతునిన్=మిక్కిలిబడలియున్న, నన్ను, కావటన్=కావటిబుట్టయందు, మోచుక=మోచికొని, దిసంతులుగొట్టుచు=నాసేరములు పరిహాసముగా సెన్నుచు,(మఱఁదిగావున దుఃఖమందును దన యవివేకమునకుఁ బరిహసించె ననుట.), ఏఁగున్=పోవుచుండఁగా.

తా. అంతట సమీపమందలి పెద్దబాటను వచ్చెడు కొంతమందిలోఁ గలిసి తన యిల్లాలి తోఁబుట్టినవాఁడు వచ్చుచుండి త్రోవను దోఁపు వడిన ప్రజావార్త విని తన్ను విచారించి వచ్చి చూచి బగచి మిగులఁ బడలియున్న తన్నుఁ గావటిలో నునిచికొని తానొక్కఁడును మోచికొనుచుఁ దన్ను నేరము లెన్నుచుఁ బోయె నని భావము.

సీ. కొంగవా ల్నఱుకు లం౽గుళులఁ బట్టుక జబ్బ,
లంటఁ గుట్టిడ వెజ్జు ౽ నరయువారు
తలఁ బడ్డగుదియదెఁబ్బలఁ బాఁత మసి యిడి,
యంబలి గం జిండ్లఁ ౽ నడుగువారు
తమనేగిఁ జెప్ప లో ౽ దయమీఱి విని చీరఁ,
జిం చిచ్చువారి దీఁవించువారు
నోలఁబడ్డ నెపమునఁ ౽ గలలేని సిరిఁ జెప్పి,
చుట్టలపై దాడి ౽ వెట్టువారు

తే. నైన పాంథులచేతఁ గ్రం౽దైన యూళ్ల
జాడగా నిటఁ దెచ్చి యి౽న్నీడ డించి

పాఱు నీరానఁ బోవ నొ॰వ్వారి మగిడి
వచ్చునాలోన నీరూపు ॰ వచ్చె నాకు. 85

టీ. కొంగవాల్=కొంగవాలుగావంకలైన, నఱుకులు=గాయములు, (కొంగవాలనఁగా మాలవాని చేతి కత్తి. కం. 'సురియాకు చేతికత్తికి, నరులందఱు పేరువెట్టి నారు ధరిత్రి, న్మఱి కొంగవాలనంగను, దిరుమలపై నుండు దేవదేవ ముకుందా' అని దేశ్యనామార్థకోశమందుఁ జెప్పఁబడియున్నది; కొన, నల్లినఁ గొంగవాల్=ఆకత్తిచేతనైన, నఱుకులు=గాయములని చెప్పనది.) ఆంగుళులక్=వ్రేళ్లచేత, పట్టుక=బిగఁబట్టుకొని, జబ్బలను=తుంట్లను, అంటక=కదిసికొనునట్లు, కుట్టిడక=కుట్టుటకై, వెజ్జున్=వైద్యుని, ఆరయువారు=వెదకెడువారును, తలక=శిరమునంచు, పడ్డ=పడినట్టి, గుదియ=ముద్దుకట్టలయొక్క, దెబ్బలక=గాయములయందు, పాతమసియిడి=గుడ్డకాల్చిన మసియదిమి, ఆంబలి, గంజి, ఇండ్లక=ఇంటింటను, అడుగువారు=యాచించువారును, తమసేగి=తమకుఁగలిగినకీడును, చెప్పక=తెలియజేయఁగా, లోన్=అంతఃకరణము దు, దయ=కృప, మీఱక=అతిశయించునట్లు, విని=ఆకర్ణించి, చీరన్=వస్త్రమును, చించిచ్చువారిన్=చించియొసంగెడువారిని, (చించిచ్చు, 'చించియిచ్చు' క్త్వార్థఇత్తు నకుసంధి.) దీవించువారు=ఆశీర్వదించెడివారును, ఒలఁబడ్డ=ఒలువఁబడిన, (దొంగల చేత దోఁపుడు పోవుటయనుట. ఇందులకు స్త్రీపర్వమునందు, జలధరవృత్తము. 'గాసిగ నీడ్చి వల్వ లూడఁగా నలుకన్' అనిప్రయోగముగలదు), నెపమునన్=వ్యాజముచేత, కల=కలిగినట్టియు, లేని=లేనట్టియు, సిరిన్=తమసంపదను, చెప్పి, చుట్టలపైన్=బంధువులమీఁద, దాఁటఁబెట్టువారు=గండువెడలెడువారును, (తాము దోఁపుడుపోయిన సాకుచేతఁ గొంచెము వోయినను గొప్పగాఁ జెప్పుకొనుచుఁ జుట్టాల యిండ్లమీఁదికి భోజన వస్త్రాదులకుఁ బోయి రనుట), ఐన=ఈరీతి గలిగిన, పాంథులచేతన్=దోఁచఁబడినమార్గస్థులచేత, క్రందైన=సంచడిగల, ఊళ్లజాడగాన్=గ్రామములమీఁదుగా, ఇటఁదెచ్చి=నాముఁది నన్నిక్కఁడికిదెచ్చి, ఇన్నిడడించి=ఈమట్టిచెట్టుసీడను గావడిదించి, పాఱు=ప్రవహించెడు, నీరు=ఉదకమును, ఆనఁబోవక=పానముసేయఁబోఁగా, నొవ్వారి=నొప్పిఖనమై, మగిడివచ్చునాలోనక=తిరిగి వచ్చునంతలోనే, ఈరూపు=ఈబ్రహ్మరాక్షసరూపము, నాకు, నెచ్చెను.

వ. కయ్యంబునఁ బాఱఁబాఱఁ గాయంబు నేసి వెఱవేకిఁగొలిపిన కాక శ్మశ్రునామధేయచండాలు కరాళవేషంబు గన్నులం గట్టినట్లుండఁ గడఁగనుట నిట్టి కరాళవేషంబు గలిగెఁ గైశికిగాన ఫలదానంబున దీని మానుప వే! అనిన నతం డేను ఫలంబెఱుంగ, ఫలంబు పరమేశ

ముఖోల్లాసంబ యాజ్ఞాకైంకర్యంబులకు ననుమతి కైంకర్యంబులకు ఫలపరిమాణ గణన ప్రపన్నుల కెక్కడియదిఁ కాన బంధకం బగుట ఫలం బింతంత యందుఁ గొంతఁ గొ మ్మనవెఱతు భగవంతుండ రఙ్మించు నూఱడిలు మన్న ననోరిమాట నోరనయుండ నతండు.

టీ. కయ్యంబునన్ = మున్ను చోరులకును బథికులకును గలిగిన జగడమునందు, పాఱఁబాఱన్ = మిక్కిలి పరువెత్తఁగా, కాయంబు = నాశరీరమును, గాయంబుసేసి = రక్తసిక్తముఁజేసి, వెఱవేఁకి = భయజ్వరమును, కొలిపిన = కలుగఁజేసిన, కాకశ్మశ్రు నామధేయ చండాలు = కాకశ్మశ్రుఁడనుపేరుగల మాలనియొక్క, కరాళవేషంబు = భయంకరాకారము, కన్నులం గట్టినట్లుండన్ = ప్రత్యక్షముగాఁ బొడఁగట్టినట్లుండఁగా, కడఁగనుటన్ = పంచత్వమును బొందుటచేత, ఇట్టికరాళవేషంబు = ఈ విధమైన భీభత్సరూపము, కలిగెన్ = నాకు సంభవించెను. (అంత్యకాలమం దా చండాలునిరూపమే స్మరణకు వచ్చెనుగావునఁ దదనుగుణముగా నిట్టిరూపము వచ్చెననుట), కైశికిగానఫల దానంబునన్ - కైశికిగాన = మంగళకైశికిగానము యొక్క, ఫలదానంబునన్ = ఫలము నా కొసఁగుటచేత, దీనిన్ = ఈవికృతాకారమును, మానుపవే = పోఁగొట్టవే, అనినన్ = ఇట్లనఁగా, ఆతండు = ఆభగవద్దాసుఁడు, ఏను = నేను, ఫలంబెఱుఁగన్ = గానఫలము నెఱుఁగను, ఫలంబు = ఆఫలము, పరమేశ = శ్రీపతియొక్క, ముఖోల్లాసంబ = ముఖోల్లాసమే, ఆజ్ఞాకైంకర్యంబులకున్ = వేదశాస్త్రములచేత విధింపఁబడినకైంకర్యములకును, (సంధ్యావందనాదుల కనుట), అనుమతికైంకర్యంబులకున్ = భృత్యుఁడు సేయుకీర్తనాది కైంకర్యములకును, ఫలపరిమాణ = ఫలపరిమితియొక్క, గణన = లెక్క వెట్టుట, ప్రపన్నులకున్ = భగవద్దాసులకు, ఎక్కడియది = ఏపది, కానన్ = కాఁబట్టి, బంధకంబగుటన్ = ఆగణనము బంధకారణంబు గావున (పునర్జనన హేతువనుట.) ఫలంబు = ఆగానఫలము, ఇంతంత = ఇంతయంతయనియును, ఆంచున్ = ఆగానఫలమంను, కొంత = కొంతభాగమును, కొమ్మన వెఱతున్ = గ్రహింపుమనుటకు భయంపడుదును, భగవంతుఁడ = శ్రీపతియే, రఙ్మించున్ = కాచును, ఊఱడిలు మన్నన్ = స్వస్థచిత్తుండవుగమ్మనఁగా, అనోరిమాట, నోరనయుండన్ = నోట నేయుండఁగా, (అంతశీఘ్రముగా ననుట), ఆతండు = ఆబ్రహ్మరాక్షసుఁడు.

సీ. స్నిగ్ధ త్రిభాగ ముండిత శిరశ్శిఖతోడ,
హేమధవళోపవీతములతోడఁ
బుణ్యవస్త్రద్వితయోర్ధ్వోపుండ్రవల్లులతోడఁ,
దులసికాబ్జస్రగాపళులతోడఁ

గౌపీన కటిసూత్ర ◆ కాషాయయుగితోడ,
జలపూర్ణశుభకమం◆డలువుతోడఁ
బాణిస్థ దివ్యప◆బంధసంపుటితోడ,
నుత్తరవా క్పూర్వ◆ కోక్తితోడఁ
తే. బసిఁడిజిగితోడ బ్రహ్మవ◆ర్చసము లొల్చు
భాగవతలక్ష్మితో ధూమ◆పటలినుండి
వెడలు శిఖివోలె నమ్మేను◆ వెడలి చూడఁ
జూడ వైష్ణవుఁ డై నిల్చె◆ సోమశర్మ. 87

టీ. స్నిగ్ధ=నిద్దమైనట్టియు,త్రిభాగ=మూఁడు పాళ్లయందు, ముండిత=భద్రాకరణముఁ జేయఁబడిన,శిరః=శిరమునందలి, శిఖతోడక్ = జుట్టుతోడను,(శిరస్సుమూఁడు భాగముల శ్రేష్ఠమునై యొక్క భాగమందు శిఖయు నుండె ననుట.),హిమ=మంచువలెనే, ధవళ=తెల్లనగు, ఉపవీతములతోడక్ = జన్నిదములతోడను, పుణ్య = పవిత్రములగు, పుడ్వితయ=పండ్రెండైన, ఊర్ధ్వపుండ్రవల్లులతోడక్ = లతలవంటి యూర్ధ్వ పుండ్రములతోడను, తులసికా=తులసిపూసలయొక్కయు, అబ్జ=తామరపూసలయొక్కయు, స్రక్ =మాలికలయొక్కయు, ఆవళులతోడక్ = సమూహములతోడను, కౌపీన=గోవణముతోడను,కటిసూత్ర=మొలత్రాటితోడను, కాషాయయుగితోడక్ = రెండుకాషాయవస్త్రములతోడను,(ఇది ద్వంద్వసమాసమును 'సగోద్వంద్వో విభాషయైకవద్భవతి' అన్న సూత్రవనానాంతము. కాషాయయుగళితో ననియుం గొందఱందురు),జల=తీరముచేత,పూర్ణ=నిండిన, శుభ=మంగళమైన, కమండలువుతోడక్ = పాత్రతోడను, పాణిస్థ=హస్తమందున్న,దివ్యప్రబంధ=ద్రావిడవేదముయొక్క, సంపుటితోడక్ = పుస్తకముతోడను,(సంపుటముతో ననికొందఱు),ఉత్తరవాక్ = వ్యయమందలియుత్తరవాక్యమే, పూర్వక=పూర్వముగాఁగల, ఉక్తితోడక్ = సంభాషణముతోడ, (వ్యయానుసంధానముఁ జేయుచున్నాఁడనుట, ఇచ్చట నుత్తరవాక్యను నెడఁ జరమశ్లోకమని కొందఱనెదరు).పసిఁడిజిగితోడ=సువర్ణచ్ఛాయతోడను,బ్రహ్మవర్చసము=సదాచారాధ్యయనసమృద్ధి,పొల్చు=ఒప్పుమన్న,(బ్రహ్మవర్చసముఁ బ్రోమునని కొందఱందురు), ఆల్లెన, బ్రహ్మవర్చసముక్ = బ్రహ్మవర్చస్సును, ప్రోచు = రక్షించునట్టి, భాగవతలక్ష్మితోక్ = భాగవతికాంతితోడను, ధూమపటలినుండి = పొగగుంపులన, వెడలు=బహిర్గతుఁడగు, శిఖివోలెక్ = అగ్నిహోత్రునివలెను, ఆమ్మేను=ఆరాక్షసశరీరము, వెడలి=వెలువడి, చూడఁజూడక్ = చూడఁగాఁజూడఁగా, సోమశర్మ, వైష్ణవుఁడై=విష్ణుభక్తుఁడై, నిల్చెక్ =నిలిచెను.

వ. ఇట్లు భాగవతపరిచయప్రభావంబున బ్రాహ్మణ్యంబెకాక భాగవత శ్రీయునుం గలిగి యుప్పచింది యినుమడియగుచందంబునం బరమ హర్షభరితుండై స్వరూపానురూపంబుగా నతనికిఁ బూజఁ గావించి.

టీ. ఇట్లు=ఈప్రకారము, భాగవత=భగవద్భాసునియొక్క, పరిచయ = గుణ శీలురయొక్క, ప్రభావంబునన్=మహిమచేతను, బ్రాహ్మణ్యంబెకాక = విప్రత్వమే కాక, భాగవత శ్రీయునున్=భాగవతసంపదయును, కిలిగి, ఉప్పచింది, ఇనుమడియగు చందంబునన్ = ద్విగుణితమగునట్లు, (బ్రాహ్మణ్యము వైష్ణవత్వముచేత రెట్టించె ననుట.), పరమహర్ష = పరమానందముచేత, భరితుండై=పరిపూర్ణుడై, స్వరూపానురూపంబుగా=సంప్రదాయమునకుఁ దగినట్లుగా, ఆతనికి=ఆ నంబాడువా ననుభాగవతునకు, పూజన్=సపర్యను, గావించి=ఒనరించి.

సీ. జయ దురుత్తరణసంసరణాబ్జదళనీర,
జయజయ గాయక సార్వభౌమ
జయ శౌరి గాథా రసజ్ఞ పుణ్యరసజ్ఞ,
జయజయ తత్త్వసంశయ లవిత్ర
జయ *జనార్యాచీన జని సంగ వంచక,
జయజయ దేశిక చరణ శరణ
జయ యుక్తవాక్ప్రీతిస్మృతీక్షిత దేహ,
జయజయ భగవదాజ్ఞాకృతిష్ఠ
తే. జయ సకలజంతు సమచిత్త జయ దయార్ద్ర
జయ ముకుందాన్యదేవోస్థి శాస్త్రబధిర
జయచతుర్వ్యయభక్తిలక్షణచితాంగ
జయ మురారిప్రపన్నాంఘ్రిజలజమధుప. 89

టీ. దురుత్తరణ=తరింపశక్యముగాని, సంసరణ=సంసారమనియెడి, అబ్జదళ=తామరాకునందిలి, నీర=ఉదకమైనవాఁడా, (తామరాకుపై నీరు తద్దళము నంటకుండినట్లు నీవుసంసారమందుఁదగులవనుట.), జయ=సర్వోత్కర్షముగానుండుము, గాయక సార్వభౌమ=కీర్తనాపరులకుఁ జక్రవర్తివైనవాఁడా, జయజయ, శౌరి = శ్రీపతియొక్క, గాథా=కథలయొక్క, రస=సారస్యమును, జ్ఞ=తెలిసిన, పుణ్య=పవిత్రమగు, రసజ్ఞ=జిహ్వాగళవాఁడా, జయ, (నీ నాలుకి భగవద్గుణకథన మధుర రసమును దెలిసిన దనుట), తత్త్వసంశయ=పరబ్రహ్మ మేదో యను సంశయమునకు, పవిత్ర=కొండ

* జయార్యాచీన.

వలి వైనవాఁడా, (తత్త్వశబ్దము పంచవింశతి తత్త్వములకు నన్వయింపవచ్చును, అట్టివాని సందేహనివర్తకుఁ డనుట.), జయజయ, జన=జనులయందు, ఆర్వాచీన=తేకువఁగు, జని=జన్మముయొక్క, 'జనిరుత్పత్తిరుద్భవః' అనియమరము. సంగ=సాంగత్యముచేత, వంచక=మోసముపేయువాఁడా, (మహిమ గూఢము చేసి జాతిని బ్రకటించువాఁ డనుట. మఱియు జనులకు నీచజన్మములు రాకుండఁ జేసెడివాఁడనుట. జయ జయ ఆర్వాచీనజని సంగవంచక యనుపాఠమున, ఇఁకను వచ్చుజన్మముల సంబంధము లేనివాఁడని యర్థము.), జయ, దేశిక=ఆచార్యులయొక్క, చరణ=శ్రీపాదములే, శరణ=రక్షకముగాఁగలవాఁడా, 'శరణంగృహరక్షిత్రోః' అని యమరము. జయ జయ, ఉక్త=పలుకఁబడిన, వాక్=మాటయొక్క, ప్రతిష్ఠా=నిలుకడచేత, తృణీకృత=తృణ ప్రాయముగాఁ జేయఁబడిన, దేహా=నిజశరీరముగలవాఁడా, (సత్యమందు బుద్ధియునిచి దేహాభిలాష లేనివాఁడనుట.), జయ, భగవత్ = భగవంతునియొక్క, ఆజ్ఞా=ఆనతిని, కృతి=చేయుటయందు, స్థ=స్థిరపడినవాఁడా, సకల=సమస్తములైన, జంతు=ప్రాణులయందు, సమ=సరియైన, చిత్త = హృదయముగలవాఁడా, జయ, దయార్ద్ర=దయచేతఁ జల్లనివాఁడా, జయ, ముకుంద=మోక్షప్రదుఁడగు నారాయణుని కంటె, అన్య=ఇతరుఁడగు, దేవోస్తి=దేవుఁడున్నాఁడనెడు, శాస్త్ర=శాస్త్రమందు, బధిర=చెవిటివాఁడా, (విష్ణునికంటె నన్యదైవముగలదనుచదువు వినఁడనుట), జయ, చతుర్వ్యయ=ఎనిమిదివిధములైన, భక్తిలక్షణ=భక్తిచిహ్నములచేత, చిత=పృథ్వియైన, అంగ=దేహముగలవాఁడా, (ఇచట భక్తియెనిమిదివిధములనుటకుఁ బ్రమాణము. 'మద్భక్తజనవాత్సల్యం పూజాయాం చానుమోదనం, స్వయ మభ్యర్చనం చైవ మద్భక్తే దంభవర్జనం, మత్కథాశ్రవణేభక్తిః స్వరసేక్రాంతవిక్రియా, మమానుస్మరణం నిత్యం యచ్చమా ముపజీవతి, భక్తిరష్టవిధా హ్యేషా యస్మిన్మ్లేచ్ఛేపి వర్తతే, సవిప్రేంద్ర స్సచశ్రీమాన్ సయతి స్సచపండితః' యని యున్నది), జయ, మురారి=మురాసుర మర్దనుండగు శ్రీపతియొక్క, ప్రపన్న=ప్రపత్తిచేసిన భక్తులయొక్క, అంఘ్రిజలజ=పాదపద్మములకు, మధుప=భృంగమవైనవాఁడా, జయ.

వ. అని ప్రస్తుతించి ప్రదక్షిణంబు గావించి పునర్భవభయంబున భవన భార్యాప్రముఖ సుఖ విముఖుండై బదరీవనాదిపురుషోత్తమాధిష్ఠిత పుణ్యభూములఁ బొనఁపుణ్యంబుగం దీర్థయాత్రఁ జరించుచుఁ బరమ నిర్వృతిం బొందె నిప్పుణ్యకథ వహనసమయంబునఁ గుహానావరాహంబువలన మహీమహిళ మదీయ పూజోపచితోపచారంబుల విశేషఫలదంబు గానంబయన విని వైష్ణవియుం దాఁ గావునఁ దదాకలన కుతూహలంబునం గూఁతురై నీ లోదవి యహరహంబును

విప్రలంభదఁభేరితాగాధగాఢార్థసమేతగీతరసంబునం బ్రొద్దువుచ్చుటగాని వేఱొండుగా దేమి తపంబు సేయుచున్నదియో యం టింతకంటెఁ బరమపతపంబున్న దే? యన్నియును మేల య్యెడు, శ్రీరంగంబునకు రంగేశు సేవింపఁ దోడుగొనిపోయి రమ్మనుటయుఁ, బ్రసాదమ్మని ప్రణామమ్ము సేసి పసిండి పల్లకి నబ్బాలికారత్నంబు నునిచి పరిచారికా శతంబును భాగవతపరివృత్తునుం గొలువఁ బ్రయాణపర్యాయంబులఁ బరమానురాగంబునం బోయి. 90

టీ. ఆని=ఇట్లని, ప్రస్తుతించి=కొనియాడి, ప్రదక్షిణంబుగావించి=వలగొని, పునర్భవభయంబునక్=మరలజన్మముగలుగుననుభయముచేత, భవన=ఇల్లును, భార్యా=ఇల్లాలును, ప్రముఖ=మొదలగు, సుఖ=సుఖములవలన, విముఖుండై=పరాఙ్ముఖుండై, బదరీవనాది=బదరికారణ్యము మొదలైన, పురుషోత్తమాధిష్ఠిత - పురుషోత్తము=నారాయణునిచేత, అధిష్ఠిత=ప్రవేశింపఁబడిన, పుణ్యభూములక్=దివ్యదేశములయందు, పావనపుణ్యంబుగక్=మరలపుణ్యమును, తీర్థయాత్రఁజరించుచు=తీర్థయాత్రలయందు సంచరించుచును, పరమనిర్వృతిక్=పరమసుఖమైనమోక్షమును, పొందెక్=ప్రాపించెను, ఇప్పుణ్యకథ=ఈపవిత్రచరిత్ర, ఏవానసమయంబునక్=వరాహావతారమైనహించినప్పుడు, కువానావరాహంబుపలనక్=మాయావరాహమువలన, (వరాహావతారుఁడేయనుట.), మహీమహిళ=భూకాంత, మదీయ=నాసంబంధినులగు, పూజా=పూజలయందు, ఉపచిత=వృద్ధిఁబొందిన, ఉపచారంబులక్=కైంకర్యములయందు, విశేషఫలదంబు=హెచ్చుఫలము నొసంగునది, గానంబు యనక్=గానమే యనఁగా, విని=ఆకర్ణించి, తాక్=ఆభూకాంత, వైష్ణవియక్=విష్ణుసంబంధినియును, కావునక్=కాఁబట్టి, తదాకలన=ఆగానము సేయుటయందలి, కుతూహలంబునక్=వేడుకచేత, కూఁతురై=పుత్రికయై, నీకొదవి=నీకుఁగనఁబడి, ఆహారహంబును=ప్రతిదినమును, విప్రలంభ=వియోగమనియెడు, దంభ=వ్యాజముచేత, ఈరిత = పలుకఁబడిన, అగాధ=గంభీరములైన, గాథా=కథలయొక్క, ఆర్థ=అర్థముతోడ, సమేత = కూడియున్న, గీతరసంబునక్=గానరసముచేత, ప్రొద్దుపుచ్చుటగాని = కాలక్షేపముసేయుటగాక, వేఱొండుగాదు=మఱియొకటిగాదు, ఏమితపంబు సేయుచున్నదియోయంటి = ఏమితప మాచరించుచున్నదో యంటివి, ఇంతకంటెక్ = ఇట్లు గానము సేయుచుండుటకంటెను, పరమతపంబున్న దే = హెచ్చుతపస్సున్నదా, (లేదనుట), అన్నియును=యావత్కార్యములును, మేలయ్యెడుక్ = మంచి నగును, శ్రీరంగంబునకుక్ = శ్రీరంగస్థలంబునకు, రంగేశుసేవింపక్=శ్రీరంగనాయకునిసేవించుటక్కై, తోడుకొని=భయమును దోడ్కొని, పోయిరమ్మనుటయు = పోయిరమ్మనఁగా, ప్రసాదమ్మని =

నుహాప్రసాదమని, ప్రణామస్తుసేసి = నమస్కరించి, పసిండిపల్లకిక్ = కనకకాంతోశికయంచు, ఆభ్యాలికారత్నంబుక్=అగోదాదేవిని, ఉనిచి=ఇడికొని, పరిచారికాశతంబును=అనేకపరిచారికలును, భాగవతపరిషత్తును=భగవద్భక్తసమూహంబును, కొలువక్ = భజింపఁగా, ప్రయాణము పర్యాయంబులక్=పయనంపువరుసలచేత, పరమానురాగంబుక్=పరమానందముచేత, పోయి=అవిష్ణుచిత్తుఁ డరిగి.

తా. ఆనంబాడువాను చరిత్రము పూర్వము పరాశరావతారమున విష్ణుదేవుఁడు భూదేవికిఁ జెప్పఁగా, గానక్కైంకర్య మధికఫలదం బని, యట్లు పాడుటక్కై యాథూమియె యీ చూడికుడు త్తనాంచారాయె ననియు, నీయమను శ్రీరంగనాయకుని సేవార్థమై తీసికొని పాప్మని నడపెకుంగోయి లుడతువరు సెప్పఁగా నా విష్ణుచిత్తుం డట్ల చేసె నని భావము.

మ. చని కాంచె న్వీరజాభిధాంతర వపు ♦ స్సహ్యోద్భవాతీర నం
దనవాటీ వలయద్రుమావళి నశాంతర్దృశ్య పాపాళి భం
జన చాంపేయసుమాయమాన విషమ♦స్వర్ణావృతివ్రాత ర
శ్మి నభస్స్పృక్శిఖరాళి దీపకళికా ♦ శృంగంబు శ్రీరంగముక్. 91

టీ. చని=అవిష్ణుచిత్తుండరిగి, విరజా=విరజానదియు నెడు, అభిధాంతర=నుతియొక పేరుగల, వపుఃస్=దేహముగల, సహ్యోద్భవా - సహ్య = సహ్యపర్వతమువలన, ఉద్భవా=ఉదయించినకావేరినదియొక్క, 'కావేరీవిరజా సేయమ్' అని ప్రమాణము. తీర=దరియందలి, నందనవాటీ=వనవీథియొక్క, వలయ = మండలమందలి, ద్రుమ=వృక్షములయొక్క, ఆవళి = సమూహమునొక్క, దశ = ఆకులయొక్క, అంతఃసంగములనుండి, దృశ్య=చూడఁదగినట్టియు, పాప=దోషములనియెడు, ఆళి=తేఁటుల యొక్క, భంజన=భంగపఱుచుటయంగు, చాంపేయ=సంపెఁగలయొక్క, సుమాయమాన=పుష్పములవలెనుండెడు, విషమ=వేసియగు సప్తసంఖ్యాకములైన, స్వర్ణావృతి=సువర్ణప్రాకారములయొక్క, వ్రాత=సమూహమునందలి, రశ్మి=కాంతులచేత, నభస్స్పృక్=ఆకాశమునొరయుచున్న, శిఖర=శిఖరములయొక్క, ఆళి=పఙ్క్తి=లనియెడు, దీపకళికా=మొగ్గలనెంటి దివ్వెలయొక్క, శృంగంబుక్ = కొనలు గలిగిన, శ్రీరంగముక్=శ్రీరంగస్థలమును, కాంచెక్=చూచెను.

తా. విరజా నామాంతరముగల దేహముచేత నొప్పుచున్న కావేరీతీరమందు దట్టములగు వనములయందలి తరువుల యాకుల సందులఁ గానవచ్చుచున్న రేయిడు బంగారు ప్రాకారముల కాంతులు పాపములనియెడు తుమ్మెదలకుఁ దలదిమ్ము పుట్టించి పాఱఁదోలెడు సంపంగిపూలవలెనుండె ననియును, పై శిఖరములు దీపకళికలవలె మెఱయుచు మిన్నంటియుండె ననియును భావము.

క. చోళీ హల్లక చిత కచ
పాళీ పాళీభవ ద్విపంచీ స్వన భృం
గాళీ కవేరదుహితృ మ
రాళీ ధ్వను లెసఁగు గాడ్పు ♦ వ్రతి వడ యుడిపెక్. 92

టీ. చోళీ=చోళదేశస్త్రీలయొక్క, హల్లక=ఎఱ్ఱకలువలతోడ, చిత=కూర్చఁబడిన, కచ=క్రొమ్ముడులయొక్క, పాళీ=సమూహములకు, పాళీభవత్=పఙ్క్తిగట్టినట్టియు, విపంచీ=వీణెలయొక్క, స్వన=నాదమువంటినాదముగల, భృంగ=తేఁటులయొక్క, ఆళీ=సమూహములయొక్క, కవేరదుహితృ=కావేరియందలి, మరాళీ=హంసికలయొక్కయు, ధ్వనులు=కంఠనాదములు, ఎసఁగు=వీనెలఁచుటట్టి, గాడ్పు=వాయువు, వ్రతి=నియమమువంతుఁడగు నావిష్ణుచిత్తునియొక్క, ఎడ=మార్గాయాసమును, ఉడిపెక్=పోఁగొట్టెను.

తే. ఆతఁ డఘమర్షణస్నాన ♦ మమ్మరుదృష్ట
ధాంబునుల నాడి మాధ్యాహ్నిక♦కాదిఁ దీర్చి
స్నాతయు నలంకృతయు నౌ తనయను దోడు
కొనుచు వైష్ణవ పరిమత్తు ♦ గొలువ నరిగి. 93

టీ. ఆతఁడు=ఆవిష్ణుచిత్తుఁడు, అమ్మరుదృష్ట=అంబువులక్=ఆకావేరీ తీర్థములయందు, అఘమర్షణస్నానమాడి=అఘమర్షణనామక్తములను చెప్పుచు స్నానముచేసి, మాధ్యాహ్నికాదిక్=మాధ్యాహ్నిక బ్రహ్మయజ్ఞానుష్ఠానములను, తీర్చి=నిర్వర్తించి, స్నాతయుక్=స్నానముఁ జేసిన యట్టిదియు, అలంకృతయుక్=సర్వాలంకారశోభితురాలును, ఔ=అగునట్టి 'వాయిరవుర్వక్రతమా' అనునూత్రముచేత నిది వక్రతమము. తనయను=తనకుమారికను, తోడుకొనుచు=వెంటఁబెట్టుకొనుచు, వైష్ణవ=విష్ణుభక్తులయొక్క, పరిమత్తు=సమూహము, కొలువన్=సేవింపఁగా, అరిగి=పోయి.

సీ. చరణంపు సరపణి ♦ మెరపంబు విన్న *దం,
తులతోనె యెదురు నిం♦తులకుఁ దొలఁగి
యిడి నట్టి మణిముష్టి ♦ గృహుల యారతి కెంపు,
ఱాళ్లనే కలయ వా♦కిళ్లఁ జల్లి
ప్రసవాది తావికిఁ ♦ బ్రతిగ్రహేశార్థభ,
క్ష్యపువల్పునకె పోలె ♦ శ్వాస ముడిపి

---

* దంతుల కట్ల.

వృత్తగీతోత్థశౌరిస్తుతి కీరశా,
రి జయట్ల యర్ధోరరీకృతి విని
తే. వలభి రత్నాంశువులఁ గట్టు తెలుపు చిత్రి
మగుట కోర్వక ధిగధిగ నరిగి ధాన్య
ముడిగెడు విరక్తభాగవతాళి వలన
వెల్లదీవినిహోని యఁవ్వీడు సొచ్చి. 94

టీ. చరణంపు=స్త్రీలపాదములయందలి, సరపణి=భూషణవిశేషముయొక్క, మొరపంబు=ధ్వనిని, విన్నక=వినఁగానే, దంతులతోన=ఏనుఁగులతోడనే, ఎదురు=తమకెదురుపడెడు, ఇంతులకున్=స్త్రీలకు, తొలఁగి=ఓరనిల్లి, (స్త్రీలపాదభూషణ రవము వినఁగానే యందలి యశ్మయపాత్రపరులకు వైష్ణవు లేనుఁగులకుఁ దొలఁగినట్లే యా స్త్రీలకుఁ దొలఁగుదురనుట. శ్రీరంగమం దేనుఁగులను గలవనుట.), ఇడినట్టి=తమకు నిచ్చినట్టి, మణిముష్టి=మాణిక్యభిక్ష, గృహులఁ=అగ్నిహోత్రులయొక్క, ఆరతి=నీరాజనములయందలి, కెంపుతాళ్లనే=రత్నములయందే, కలయక్=కలియునట్లు, వాకిళ్లన్=వారి ద్వారములయందు, చల్లి=పారఁజల్లి, (వీరు పేదలని యైశ్వర్య వంతులను నచ్చటి గృహస్థులు వీరు వాకిండ్లయందుండఁగానే వీరికి రత్నభిక్షఁ బెట్టఁగా వైరాగ్యమువలన నవి యొల్లక మరల వారు వీరికి రత్నాలయారతి సమర్పించెడు పళ్లెరములలోనే కలియఁబోయుదురుగాక తండులములుదక్క మతియొకటి యుంట రనుట.), ప్రసవాది=పుష్పము మొదలగునదానియొక్క, తావికిన్=పరిమళమునకు, ప్రతి గృహేశార్థ=ప్రతి తిరుమాళిగల పెరుమాళ్లకొఱకైన, భక్ష్యపు=పణ్యారముల సం బంధియగు, ఎల్పునకెపోలె=వాసనకెనలె, శ్వాసముడిపి=ఊర్ధ్వశ్వాసమును జాలించి, (ఆభిక్షుకులు పుష్పాదులయం దాసక్తి కూడదని యందులకును తిరుపణ్యారములు స్వామి కొరగింపు గాకమునుపు మూర్ఛన్న నపచార మగునని యూవాసనకును బోకుండఁ దమ శ్వాసమును బిగఁబట్టుఁ రనుట.), నృత్త=నాట్యములయందును, గీత=పాటలయందును, ఉత్థ=కలిగిన, శౌరి=శ్రీపతియొక్క, స్తుతి=వినుతిని, కీర=చిలుక లవలను, శారి=గోరువంకలవలను, జయట్ల=పుట్టిన దానివలెనే, ఆర్ధోరరీకృతి = ఆర్ధాంగీకారముచేత, విని=ఆకర్ణించి, (ఆయశ్మయపాత్రపరులు విరక్తులుగావున నృత్త గానాదులయందు నాసక్తిలేకయుఁ గీరశారికాదిభాషలనువలెనే యందు భగవన్నామ ముండుటవలన దాని నర్ధాంగీకారముగా వించ్రడునుట.), వలభి=లోపలయందలి, రత్న =రతనములయొక్క, అంశువులన్=కాంతులచేను, కట్టు = తాము ధరించుకొన్న, తెలుపు=ధవళవస్త్రము, చిత్రమగుటకున్ = చిత్రవర్ణమగుటకు, ఓర్వక = సహింపక, ధిగధిగనరిగి=బిసబిసఁబోయి, ధాన్యము=తండులమును, అడిగెడు = యాచించునట్టి, విరక్త=విరక్తులగు, భాగవతాళివలనన్ = భగవద్భక్తసమూహము వలన, వెల్లదీవిని

పోని=శ్వేతద్వీపమువలెనున్న, ఆవీడు = ఆశ్రీరంగస్థలము, చొచ్చి=ప్రవేశించి, (ఆ శ్రీరంగమందు భిక్షమెత్తెడు భాగవతులు శ్వేతద్వీపమునుండి యవతరించిన నిత్యసూరులేకాక మనుష్యులు గాని యింద్రాది దేవతలుగాని గారు. ఇందులకుఁ బ్రమాణము. శ్లో.'దిదేవిషతిమానుషస్యచలితద్విభూషత్యసౌ శిశర్విషతిసర్వదా వివిధయిష్యతేతేనచ, మముక్తిషతిత్వగత్యవగతేస్య నిస్సంశయం నిని త్విషతి సర్వదా సచరిరంగభిత్తూషతిః.' అని శ్రీపరాశరభట్టరుశ్లోకోక్తిలము. దీనికిసరియగు తెనుఁగు మదీయము. చ. 'నరుఁ డమరత్వ మాయమరనాథతయాతఁ డతండు సెప్పడున్, గిరిశతఁ గొంక కాతఁడును గీర్వ్యపతీశతయాతఁ డెంతయున్, మురిప మెలర్ప ముక్తతయు ముక్తుఁడు నిత్యత నిత్యుఁడు న్నిరం, తరమును రంగభిత్తుకత దప్పక కోరుదు రోలి నాత్మలన్').

ఉ. గోపురకంద రాళికడఁకు న్శశివుమ్మరిణీకణార్ద్రి సం
తాపహరానిలంబులు *పఁతాకరణన్మణికింకిణీ కలా
లాపముల న్సుఖం బడుగ ♦ నాటిటఁ జొచ్చి యకాండ గాహనా
చాపలకృన్మరుద్గణముఁ ♦ జండుఁ డదల్చెడు లోనివాకిట. 95

టీ. గోపురకందరాళి=దరులవంటిగోపురములపజ్జ్రొయ్యొక్క, కడకున్=తుదవఱకు, శశిపుస్కరిణి=చంద్రపుష్కరిణియందలి, కణ=జలబిందువులచేత,ఆర్ద్రి=చల్లనైనట్టియు,సంతాపహర=నేఁదదేర్చెడు,అనిలంబులు=వాయువులు, పతాక=ధ్వజమందలి,(వితానమనిపాఠాంతరమున్లేని మేలుకట్లయందలి),రణత్=మ్రోయుచున్న,మణికింకిణీ=రతనంపుమువ్వలయొక్క, కల=జిలిబిలియను, ఆలాపములక్=ధ్వనులనియెడు షలుకులచేత,సుఖంబడుగక్=కుశల ప్రశ్నముసేయఁగా, ఆటిటఁజొచ్చి=ఆఱుప్రాకారములయందుఁబ్రవేశించి,అకాండ=అసమయమందు,'కాండోస్త్రీదండబాణార్థవర్గావసరవారిషు' అని నిఘంటువు. గాహనా=ప్రవేశించుటయందు, చాపలకృత్=త్వరపడుచున్న, మరుద్గణముక్=దేవతాసమూహమును, చండుఁడు=చండుఁడను ద్వారపాలకుఁడు, అదల్చెడు = రానీయదని యదలించుచున్నట్టి, లోనివాకిట=సప్తమగోపురద్వారమందు.

తా. విష్ణుచిత్తుఁ డరిగెడు నవసరంబున దేవతలు సేవింప వచ్చిన నది వారికి నసమయంబని యీ దేవతలను జండుఁ డను ద్వారపాలకుం డదలించుచు లోపలికి రాకుండఁ జేయునట్టి సప్తమప్రాకారద్వారమందుఁ జేరెనని భావము. కడమ సులభము.

ఉ. వేత్రముఁ గేలఁ బూని మణిపీఠి కుధంబు పయి న్నితాంబురు
హ్నేత్రుని ముద్రవ్రేల్మిఱియ ♦ నిశ్చలు లై యిరుమై మనాబ్జ మ

---

* వితాన.

ద్గాత్రుల దంతివక్త్రులశో౽తంబు వినీతి భజింప నొప్పు త
త్పుత్రవతీశు వందనము౽తోఁ గని యాతఁడు బూజ సేయఁగన్.

టీ. వేత్రము=బెత్తమును, కేల=హస్తమందు, పూని=పహించి, మణివేది=రత్నంపుటరుగునందలి, కుథంబుపయిన్=తివాచీమీఁదను, సితాంబురుట్=పుండరీకములవంటి, నేత్రుని=కన్నులుగల శ్రీపతియొక్క, ముద్రల్=ముద్రతోడి యుం గరముగలయంగుళము, మెఱయ=ప్రకాశింపఁగా, నిశ్చలులై=చలింపనివారై, ఇరు ప్రైన్=ఉభయపార్శ్వములయందు, మనాక్=ఇంచుకంత, 'కించిదీషున్నాగశ్చే' అని నిఘంటువు. నమత్=నమ్రములగు, గాత్రుల=దేహములుగలవారగు, దంతివక్త్రుల=గజముఖులయొక్క,శతంబు=నూఱు, (నూఱ్వురుగజముఖులనుట.),వినీతి=వినయముచేత, భజింపన్=సేవించుచుండఁగా, ఒప్పు=మెఱయుచున్న, తిత్=ఆప్రసిద్ధుఁడగు, సూత్ర వతీశున్=సూత్రవతీదేవినాథుఁడగువిఘ్నేశ్వరుని, (విఘ్నేశ్వరుండు గజముఖశతముచే బరివేష్టింపఁబడుటకుఁ బ్రమాణము. 'యస్యద్విరదవక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతం, విఘ్నాన్నిఘ్నంతిసతతంవిఘ్నేశ్వరం తమాశ్రయే' అనిగలదు.),వందనముతోఁగని=నమస్కారపూర్వకముగాఁ గాంచి, ఆతఁడు=ఆవిఘ్నేశ్వరుఁడు, పూజసేయఁగన్ = తన్నుఁ బూజింపఁగా.

తే. అవిదితపురందరాయుధం ♦ బైన కనక
శిఖరియనుబోలె నెఱుకల ♦ జిగులు దెసల
నింగి నీరెండఁ గాయ వేఁదాంగువినత
సుతుని నతిఁ గాంచి మగుడఁ దన్నతియుఁ గాంచి. 97

టీ. అవిదిత=ఎఱుఁగఁబడని, పురందరాయుధంబైన = సజినిద్రజముగిలయట్టి, కనకశిఖరియనుబోలెన్=మేరుపర్వతమువలెనే, (ఇంద్రునిచేత వజ్రాయుధంబు ప్రక్కలింపఁబడని బంగరుకొండవలెనున్నాఁడనుట.),ఎఱుకల=పక్ష్మములయొక్క,-,జిగులు=కాంతులు, దెసలన్=దిశలయందును, నింగిన్=ఆకాశమందుమ, నీరెండగాయన్=చల్లనియెండగాయు చుండఁగా,కొంతు లాతపమువలెనుండె ననుట. వేదాంగున్=ఛందోమయుఁడైన,'కాంతస్తేపురుషోత్తమః ఫణిపతిశ్శయ్యాసనం వాహనం వేదాత్మా విహగేశ్వరో యజ్ఞాంగాని యవిత్రకా మాయా జగన్మోహినీ' అనిప్రమాణము. వినతసుతుని=వైనతేయుఁడగు గరుత్మంతుని, నతిన్=నమస్కారముచేత, కాంచి=చూచి, మగుడన్=మరల, తన్నతియున్=ఆవైనతేయుని నమస్కారమును, కాంచి=పొంది.

వ. అతనిచే విజ్ఞాపనంబు సేయించి యనుమతిం గాంచి చతుర్భుజులు జలధరశ్యాములు శతపత్త్రిలోచనులు చపలాపిశంగవసనులు వన

మాలికాబద్ధభావుమధ్యులు నైన మధుమథన ప్రతిబింబంబులుం
బోని పారిపార్శ్వికులఁ బరాంకుశ ప్రభృతిముక్తుల సేవించుచుఁ దద
భినందితు లైచని మహావకాశంబును మణిమయస్తంభనంభృ
తంబును శాతకుంభకుంభ శోభిత శేఖరంబును నైచిత్రనేత్రవితాన
లంబమాన నానాప్రసూనదామ ముక్తాగుళుచ్ఛాచ్ఛచామరంబు
ను ద్వేలకాలాగరుధూపధూపితంబు నగు మహావిమానమధ్య
విధుకాంతవితర్దికాతలంబునఁ జరణముఖ తత్ప్రతీకాధిష్ఠిత ధర్మాది
సూరి పరిమదాత్మకంబును దేజోమయంబును నగు విపులవిమల పీఠం
బునఁ బరిమళాలోలరోలంబజాలం బగు నంబురుహంబు జాంబూన
దత్వి డుత్తమర్ణవి స్తీర్ణకర్ణికోపరివీథి నూధస్యపాథోనిధానంబునకుఁ
బ్రథమహేతుభూతం బగు భూతతన్మాత్రయుంబోలెఁ బొరద స్ఫటిక
బటీర పాండురుచి పుండరీకంబుల పనకు మనమసక లెసకొల్పు మిసి
మిగల భోగిభోగ భాగంబునకుం బరభాగంబు మిగులఁ దదాత్మకం
బ యగు నుపబర్హంబున మహార్హ కేయూరమణికర్బురం బగుకూర్ప
రం బూని మననపర ముని మనోరాగరస మార్జనంజేసి మిగుల నరు
ణిమ వహించెనోయనఁ జాలు కెంగేలు కపోలంబునం గదియం ద్రి
దళ తరు కుసుమ కంచుకిత కంచుకికంచుకాత్మకం బగు దుకూలని
చోళంబున నొత్తిగిలియున్న వానిం గరిం గఱుకతిఁబెట్టి బిట్టు దనచేతి
చక్రంబునం దెగిన నక్రంబు పూజ్యం బగు సాయుజ్యంబు నొందెనో
యన నుపరి పరిదృశ్యమాన గండస్థలస్థ మణిమకరకుండల ప్రతిబింబ
రుచి డంబరంబునం బరమ సౌందర్య మకరంద నిష్యందియగు ముఖా
రవిందంబున నందంబగు వాని నిర్నిమిషదృష్టినెట్టుకొని చూచుతఱి
సీలావదాతయు తెప్ప నట్లు తఱి బిట్టెదుర్కొను కలధౌత గౌర
గౌర మహామహఃపూరంబున మునింగి దుర్నిరీక్ష్యయు నగు
నిజ రుచిర మూర్తివలనఁ దనకు సాకార నిరాకారతలు వారికిఁ
జూపు రూపున దీపించు వానిఁ, గళత్రంబు లగు శ్యామా
ఛాయలచేత బ్రేముడిం బొదువంబడిన యట్లు కప్పులు దొంగలు
నగుపత్నికాలికల నొప్పు సోమ సూర్యాత్మకంబు లగు వెడంద నిడు
వాలు పెట్టుసెరల కన్నులం గెందమ్మి జేకుల వెదఁజల్లువాని మం కెన

విరి బింకంబు నింకించు నధరశోణిమ నెపంబున వెలుంగు ముఖజ
నితహుంకారశ్వాసతోఁ దత్సఖుం డగు గంధవహుం గూర్చు నిక్కెనన
నొక్కింత నిక్కి చొక్కంపుఁ బొటమలఁ జూపట్టి తిల కుసుమ విల
సనాపహాసి యగు నాస భాసమానుం డగు వాని నుదరజాత శ్వేత
ధామతామరసంబుఁ గనుంగొని మహదాశ్రయంబు గనిన పూర్ణి
మాశశాంకుండను శంక నాతనికి నాకు వైరంబు మాన్పు మని
తత్సహోదరిగావున రత్నకాంచనంబులు లంచంబులుగా నివేదించి
యడుగు లొత్తు నిందిరకు వరముం బడియున్న రాహు ననం గే
యూర కటక మణి ముద్రికాంకితం బగు దీర్ఘ బాహుపరిఘంబు
కటితటోత్సంగంబున మెఱయు వాని నురఃస్థల న్యస్త నిస్తులాస్తోక
కౌస్తుభ గభస్తి మండలంబున నిండోలగంబుండు పుండరీకనికేతన
తనుచ్ఛాయ యన నచ్ఛాచ్ఛం బగు శ్రీవత్సంబున లోచనోత్సవం
బుఁ గావించువాని విజితమృగనాభినాభి సౌరభ్యంబునకు * నెగయు
నుత్తుంగ భృంగ పాలిక యన మెఱయు నసిత వేశలతులసీపలాశ
దామంబున నభిరామ కోమలాలంకృతి యగువానిఁ గపట కరటి
విరోధియై యసుర యుసురం గొని మగుడ మనుజాంగంబు నంగీక
రించునెడఁ దలంపంబడమి నట్లన యుండె నన బడు గగు నడుము
పనఁ గడు నొడికె మగువాని ఘన జఘన చరమేతర ధరాధరాధి
త్యకాతలంబునం గాంచన కాంచికామణిమకుట గగనమణి గాయు
నీరెండ మొండనంబరఁగు మెఱుంగు పీతాంబరంబునం బొదువంబడి
దాని సన్నదనంబు వెలుపలం దోఁపఁ గనక పుష్యరాగంపుఁ దెర
వారు వైదూర్యమణిస్తంభయుగంబునుంబోలెఁ గించి దామాలిత
నీలిమంబగు నూరుయుగళంబువానిఁ దైర్విక్రమం బగు విగ్రహం
బుతో నాగ్రహంబున మీఁదికిం జాచు తఱిఁ జంక్రమణ రయం
బునం దగిలివచ్చిన మణిమయస్వర్భువనజాంబూనదప్రాకారవలయం
బనం దీండ్రించు నుద్దండ గండపెండెరంబునం బొడము నఖండ
ప్రభామండలంబునం బరిహిండితంబులై మట్టిపండుల వడవుగల
మడిమల బెడంగు పడి భావి నిజ కమతావతార సూచకంబులుం

* ఎఱుగు.

బోలెఁ గొదమతామ్మేళ్ల మేళ్లనగు మీఁగాళ్లతోఁ గోకనద మృదూ
దరంబు లమర మెఱుఁగు జుక్కల జిగి మొక్కపఱుచు నఖ చక్ర
వాళ చంద్రికల భక్తజన మనస్తమోవిదళనంబుఁ గావించుచు హాల
కులిశ కలశ కమల మకరాంకు శాంకితంబులై లక్ష్మీకుచకుంకుమా
కలన నరుణారుణంబు లగు చరణంబులం దాపత్రయాపహరణంబు
సేయువాని నారాయణుం బురాణపురుషుఁ బురుషోత్తముఁ బ్రణ
తార్తిహరు వాసుదేవు హృషీకేశు నీశనుతు విభీషణవరదు ననంగ
జనకు రంగరమణుం గాంచి సహ సమాగత భాగవత పరిషత్సమేతం
బుగాఁ దానుం దనుజాతయుం బ్రమద భయ భక్తిరసమగ్నులై
జయజయ శబ్దంబులతో సర్వాంగాలింగిత క్ష్మోణీతలంబు లగు నమ
స్కారంబులు గావించి నిలిచి నిటలతటఘటితాంజలియై యిట్లని
నుతియించె. 98

టీ. ఆతనిచేఁ=ఆసైనతేయునిచేత, విజ్ఞాపనంబుసేయించి=శ్రీరంగనాయకునకుఁ దనరాక విన్నపంబు సేయించి, అనుమతిఁగాంచి=సెలవునుబొంది, చతుర్భుజులు=నాలుగు భుజములుగలవారును, జలధర=మేఘమువలెనే, శ్యాములు=నీలచ్ఛాయగల వారును, శతపత్ర=తామరలవంటి, లోచనులు=కన్నులుగలవారును, చపలా=మెఱుపులవలెనే, పిశంగ పచ్చనైన, వసనులు=వస్త్రములుగలవారును, (పీతాంబరులనుట), వనమాలికా=తులసీవనమాలికలతోడ, బద్ధ=కూర్పఁబడిన, బాహుమధ్యులును=వక్షస్స్థలములు గలవారును, విన=ఆయినట్టి, మధుమథన=మధుసూదనుఁడైన శ్రీహరియొక్క, ప్రతిబింబంబులుఁబోని=ప్రతిబింబములవంటి, పారిపార్శ్వికుల=పార్శ్వపర్తుల గునట్టి, పరాంకుశ=నమ్మాళ్వారులే, ప్రభృతి=మొదలగు, ముక్తుల = ముక్తాత్ములను, సేవించుచు=భజించుచును, తదభినందితులై=వారిచేత నాదరింపఁబడినవారై, చని=అవలనరిగి, మహావికోశంబును=మహావిశాలమైనదియును, మణిమయ = రత్నవికారము లైన, స్తంభ=స్తంభములచేత, సంభృతంబును=భరింపఁబడినదియును, శాతకుంభకుంభ=బంగరు కలశములచేత, శోభిత=అలంకృతములైన, శేఖరంబును = శిఖరములుగలది యును, వి=ఆయినదై, చిత్ర = విశేషమైనవెలుఁగల, నేత్ర = నేత్రవస్త్రముల చేతనైన, 'స్యాజ్జటాంశుకితో ర్ణత్రమ్' అని యమరము. వితాన=మేలుకట్టయందు, 'ఆస్థాన వితానములోనఁ' అని నిఘంటువు. లంబమాన=వ్రేలుచున్న, నానా=అనేకవిధములను, ప్రసూనదామ=విరిసరులును, ముక్తాగుచ్ఛ=ముత్తెముల గుత్తులును, ఆచ్ఛచామరం బును=తెల్లని జల్లులుగలదియును, ఉద్వేల=మేరమీఱిన, కాలాగరు=కృష్ణాగరువు

యొక్క, ధూప=ధూపముచేత, ధూపితంబును=ధూపింపఁబడినదియును, అగు = అవు నట్టి, మహావిమానమధ్య=మహా గర్భగృహమధ్యమందలి, విధుకాంత = చంద్రకాంత ప్రాళ్లచేఁ జేయఁబడిన, వితర్దికాతలంబునన్=వేదికాస్థలమందు, చరణముఖ=పాదములు మొదలగు, తత్తత్ప్రతీక=ఆయాయవయవములయందు, ఆధిష్ఠిత=ఉన్నఁబడిన, ధర్మాది= ధర్మవర్మప్రముఖులగు, నూరి=నిత్యసూరులయొక్క, పరిషదాత్మకంబును = సమాజ స్వరూపమైనట్టిదియు, తేజోమయంబును = ప్రకాశస్వరూపమైనట్టిదియును, అగు = అవునట్టి, విపుల = పఱుపైనట్టియు, విమల = నిర్మలమగునట్టి, పీఠంబునన్ = సింహాస నమందు, పరిమళ = క్రొత్తావులకొఱకు, ఆలోల = సంచరించుచున్న, రోలంబ = తుమ్మెదలయొక్క, 'ఇందిందిరశ్చంచరీకో రోలంబోబంభరోపిచ' అనినిఘంటువు. జాలంబగు = సమూహముగల, ఆంబురుహంబు = కమలమయొక్క, జాంబూనద త్విట్ = బంగరురఁగునకు, ఉత్తమర్ణ = అప్పుసంగెడునట్టియు, విస్తీర్ణ = వెడలు పైన, కర్ణికోపరివీథిక=మిద్దియపైవెసయంను, ఊధస్యపాత్రోనిధానంబునకున్=ఱొమ్ము వారివాశికి,(ఊధస్య మనఁగాఁ బొదుఁగువలనఁ బుట్టినది గావున ఱొమ్ము మనఁట. ఈశబ్ద ము మానవజాతియంను స్తన్యముపలె నుండును.), ప్రథమహేతుభూతంబగు=ఆదికా రణమైన, భూతతన్మాత్రయుంబోలె=ఆదిభూతమువలెనే, (నూఱ్ఱొవస్థగల ఱొమ్ము వలెనునుట.), పారద=పాదరసమయొక్కయు, 'రసస్సూదశ్చపారదే' అని నిఘం టువు. స్ఫటికమణులయొక్కయు, పటీర = శ్రీగంధమయొక్కయు, పాండురుచి= చలివెలుంగయొక్కయు, (చంద్రుఁడనుట), పుండరీకంబుల=తెలి విరిదమ్ములయొ క్క, పసకున్=పేలిమికి, (ధావళ్యమున కనుట.), మసమసకలు=మాలిన్యమును, ఎసకొల్పు=అపాదించుచున్న, మిసిమిగల=కాంతిగలయట్టి, భోగిభోగ - భోగి=శే షునియొక్క, భోగ=శరీరముయొక్క, 'భోగస్సుఖేధనేచాహి శరీర ఫణయోర్మతః' అని నిఘంటువు. భాగంబునకున్ = ప్రదేశమునకు, పరభాగంబు=గుణోత్కర్షము, 'పరభాగోగుణోత్కర్షః' అని నిఘంటువు. మిగులన్=అతిశయించునట్లు, తదాత్మికం బయగు=ఆశేషశరీరమయమగు, ఊపబర్హంబునన్=తలగడయందు, 'ఉపధానంతూప బర్హమ్' అని నిఘంటువు. మఱియు శేషుఁడే యుపధానమగుటకు, శ్లో. 'నివాసశ య్యాసన పాదుకాంశుకోపధాన వర్షాతపవారణాదిభిఃశరీరభేదైస్తవశేషతాంగతో యథోచితం శేష ఇతీర్యతేజనైఃఅనియాళవందారుశ్రీనూక్తిప్రమాణము.), మహార్హ= మిక్కిలియుచితమగు, కేయూర=బాహుపురియందలి, మణి=రత్నములచేత, కర్బుర బగు=చిత్రవర్ణమైన, కూర్పరంబు=మోచేతిని, 'స్యాత్కూర్పరోణిస్తుకూర్పరః' అని నిఘం టువు. ఱొనిఁ=ఱొదుకొని, మననపర=ధ్యానపరులైన, మునిమునులయొక్క,మనఃమనస్సుల యందలి, రాగరస=అనురాగరసమయొక్క,మార్జనంజేసి=తుడుచుటచేత, (మునిమానసములకు విరక్తిగలుగఁజేసెననుట.), మిగులన్=అధికమగునట్లు, ఆయణీయ=

ఎట్టఁదనమును, ఏహిం చెనోయనన్ = తా చ్చెనోయనుటకు, చాలు=తగిన, కొంగేలు=ఎట్ట నిహస్తము, కపోలంబునన్ = చెక్కిటియందు, కదియన్ = సమీపింపఁగా, (చెంపక్రింద శ్రీహస్తముఁబెట్టుకొన్నారనుట.), త్రిదశతరు=కల్పవృక్షములయొక్క, కుసుమ=పువ్వులచేత, కంచుకిత=కప్పఁబడిన, కంచుకి=శేషనియొక్క, కంచుకాత్మకంబగు=కుబుసమేయైనట్టి, దుకూలనిచోళంబునన్ - దుకూల=వలిపమైన, నిచోళంబునన్ = సెజ్జ వలువయందు, (పడకచుప్పటియనుట.), ఒత్తిగిలియున్నవానిన్ = ఒంటిప్రక్కనుబవ్వళించియున్నట్టియు, కరిన్ = గజేంద్రుని, కఱకటేంబెట్టి = బాధపెట్టి, బిట్టు = కఠినముగాను, తవచేతిచక్రంబునన్ = సుదర్శనముచేత, తెగిన = ఖండితంబైన, నక్రంబు = మకరము, పూజ్యంబగు = పూజింపఁదగిన, సాయుజ్యంబున్ = భగవద్దివ్యమంగళవిగ్రహసాంగత్యమును, ఒంచెనోయనన్ = పొంచెనోయనునట్లు, ఊపరి = మీఁదిభాగమందు, పరిదృశ్యమాన = లెస్సగాకానవచ్చుచున్న, గండస్థల = చెక్కిటియందు, స్థ = ఉన్నట్టి, మణి = రత్నఖచితమైన, మకరకుండల = మకరాకారమగుకర్ణభూషణమయొక్క, ప్రతిబింబరుచి = ప్రతిఫలనకాంతులయొక్క, డంబరంబునకున్ = ఆధిక్యముచేత, పరమసౌందర్య = మిన్నయగుచెన్నెడు, మకరంద = పూఁదేనియను, నిష్యందియగు = కురియుచున్న, ముఖారవిందంబునకున్ = మోముదామరచేతను, ఆందంబగువానికిన్ = సుందరుఁడగునట్టియు, నిర్నిమిషదృష్టి = ఱెప్పవాల్పనిచూడ్కి చేతను, నెట్టుకొని = ప్రయాసపడి, (కథంచనార్థకము.), చూచుతఱిన్ = సేవించునప్పుడు, నీలావదాతయు = నల్లని తెల్లని వర్ణముగలిగినదియును, ఱెప్పవట్టుతఱిన్ = ఱెప్పవాల్పుగలిగి చూచునప్పుడు, బిట్టు = అధికముగాను, ఎసరొక్కను = నేత్రములకెదుటియొ్యెడు, కలధౌత = రజతమువలె, గౌరగౌర = మిక్కిలితెల్లనైన, మహత్ = అధికమైన, మహస్ = తేజమయొక్క, 'తేజోధామమహోవిభా' అని నిఘంటువు పూరంబునన్ = ప్రవాహమందు, మునింగి = అచ్ఛాదింపంబడి, నుర్ని రీత్యయున్ = చూడశక్యముగానిదియు, అగు = అవునట్టి, నిజ = స్వకీయమగు, రుచిర = మనోహరమైన, మూర్తిపలనన్ = దివ్యమంగళవిగ్రహమువలన, తనదు = తన, సాకార నిరాకారతల = ఆకారముతోఁ గూడియుండుటయును నాకారములేకుండుటయును, వారికిన్ = సేవించువారికి, చూపుచూపునకున్ = కనఁబడెడురీతిచేతను, దీపించువానికిన్ = వెలుంగుచున్నట్టిరూ, కళిత్రంబులగు = చంద్రసూర్యులభార్యలయిన, శ్యామా = రాత్రిచేత, ఛాయ చేతి = ఛాయాదేవిచేత, (రాత్రియు నలుపు ఛాయ గావున నాయమయు నలుపనుట.), ప్రేముడిక్ = ప్రేమముచేత, పొదువంబడినయట్లు = ఆలింగనముచేయఁబడినట్లు, కప్పులు = నల్లనివియు, లోంగలులుక్ = దీర్ఘములయినవియు, అగు = అవునట్టి, పక్ష్మ = ఱెప్పలయొక్క, కాలికలక్ = సైల్యములచేత, ఒప్ప = సుందరమగుచున్న, సోమసూర్యాత్మకంబులగు = చంద్రసూర్యమయములగు, వెడంద = విశాలములును, నిడువాలు = దీర్ఘములునైన, ఎఱ్ఱసెరల = రక్తరేఖలఁగల, కన్నులక్ = నేత్రముల

చేత, కొందమ్మి తీఁకుల=ఎఱ్ఱదామరపూఁతీఁకులను, వెదజల్లువానిక్=వ్యాపింపఁజేయుచున్నవాని, (స్వామికిఁ జంద్రుఁడొక్కఁడయినఁబును నూర్యుఁడొక్కఁడయినఁబగటిచేత వారిరువుర భార్యలయిన రాత్రియును ఛాయాదేవియును వచ్చి తమ నల్లనికొంతులు గానవచ్చునట్లు వాని నాలింగనముఁజేసికొని విసువకయుండినట్లు నల్లని తొంగలి అప్పలాపైనను.),మంకెనవిరి=బంధూకపుష్పముయొక్క,బింకంబున్=గర్వమును,ఇంకించు=ఇవ్వరఁజేసెడు, అధర=వాతెఱయొక్క,శోణిమ=అరుణకాంతియనెడు, సెపంబునక్=వ్యాజముచేత, వెలుంగు=తేజరిల్లుచున్న, ము...తోన్-ముఖ=సౌమ్యముఖుల, జనిత=ఉత్పన్నుఁడగు,హుతాశనుతోక్=అగ్నిహోత్రముతో,(ముఖముఖులనఁ జంద్రుండు నగ్నియుఁబుట్టుటశ్రుతిప్రసిద్ధము),తత్ప్రఖుండగు=ఆయగ్నిచేతియైన,గంధవహుఁగూర్చక=వాయువును గలుపుటకై,నికి్కనన=నిక్కినదోయునట్లు, ఒక్కింత=ఇంచుకంత, నిక్కి,చొక్కంపు=సుందరమ్మైన, పాటములక=పుటములచేత, చూపట్టి=దర్శనీయమై, తిలకుసుమవిలసనాపహాసియగు=నువ్వుబువ్వుమవ్వంపువ్వునట్టి, నాసక=ముక్కుచేత, భాసమానుండగువానిక్ = ప్రకాశించుచున్నట్టియు, (కొంచెమునికి్కనముక్కుపుటములలోనుండినట్టూపులువెడలుననుట.), ఉదరజాత=నాభియందుఁబుట్టిన, శ్వేత=తెల్లనగు, ధామ=కాంతికల, తామరసంబుక్ = కమలమును, కనుంగొని=చూచి, మహాదాశ్రయంబుగనిన = మహాదాశ్రయముగుబొందిన, 'నీచాశ్రయోనకర్తవ్యఃకర్తవ్యోమహాదాశ్రయః' అన్నట్లనుట. పూర్ణిమాశశాంకుండయశంక్ = పున్నమనాఁటిచంద్రుఁడను సందియంబున, (తెల్లనినాభీకమలముచంద్రునివలెనుండెననుట.), ఆతనికి=ఆచంద్రునికి, నాకు=రాహువునకనుట, వైరంబుమాన్పుమని=పగలేకుండఁజేయుమని, తత్సహోదరిగావున = ఆచంద్రునికిఁ దోఁబుట్టువగుటంజేసి, రత్నకాంచనంబులు = మణికనకములు, లంచంబులుగా నివేదించి=ఉపాయనములుగా సమర్పించి, ఆడుగులొత్తు = స్వామిపాదములొత్తుచున్న, ఇందిరకుక్=శ్రీదేవికి, (దీనికిఁ దక్ష్మహోదరి యనునది విశేషణము), వరమునుబండియున్న=ప్రాణాచారముపడియున్న, రాహువనక=రాహుగ్రహమనునట్లు, (చంద్రుఁడు తొల్లి దుర్బలుఁడై యుండి మహాదాశ్రయముఁ జేసినపిదప దనకుఁ జేటు గలుగునని యులికి రాహుగ్రహమిట్లు చేసిన ట్లుండెననుట.), కేయూర = భుజకీర్తులచేతను, కటక=కడియములచేతను, మణిముద్రికా=రత్నంపుముద్దుటుంగరములచేతను, అంకితంబగు=చిహ్నితమైన, బాహుపరిఘంబు=పరిఘాయుధమువంటి దీర్ఘభుజము, కటితటోత్సంగంబునక్=పిఱుందుప్రక్కమీఁదను, మెఱయుచునానిక్=ప్రకాశించుచున్నట్టియు, ఉరస్థల=వక్షఃస్థలమందు, న్యస్త=ఉనుపఁబడిన, నిస్తుల=సరిలేని, ఆస్తోక=స్థూలమగు,కాస్తుభ=కాస్తుభమణియొక్క,గభస్తి=కాంతులయొక్క,నుండలంబునక్=సమూహమందు, 'మండలంచక్రవాళకమ్' అని యమరము. నిండోలగంబుండు=నిండుసభ

దీతిన, పుండరీకనికేతన=కమలనివాసినియగులక్ష్మీదేవియొక్క, తనుచ్ఛాయయనన్=దేహకాంతియో యనునట్లు, అచ్ఛాచ్ఛంబగు=మిక్కిలిస్వచ్ఛమగు, శ్రీవత్సంబునన్=శ్రీవత్సమనుమచ్చచేత, లోచనోత్సవంబు గావించువానిన్=కన్నులపండువుచేయునట్టియు, విజిత=గెలువబడిన, మృగనాభి=కస్తూరికల, సౌరభ్యంబునకున్ = సౌరభ్యమునకు, సెగయు=వచ్చుచున్న, (ఎఱుగనిపాఠాంతర మట్లేని వాలుచున్న), ఉత్తుంగ=తఱుచైన, భృంగనూలికయునన్=తుమ్మెదవరుసయనఁగా, మెఱయు=తనరుచున్న, ఆసిత=నల్లనైన, పేశల=శోభయగు, తులసిపలాశ = తిరుతులసీదళములయొక్క, దామంబునన్=వనమాలిక చేత, ఆభిరామ=సుందరమగు, కోమల=మృదువైన, ఆలంకృతియగువానిన్ = ఆలంకారమగలయట్టియు, (ఆకృతియగువానినని కొందఱంచు ర.), కపటకరటివిరోధియై=మాయాసింహమై, అసుర = హిరణ్యకశిపునియొక్క, ఉసుఱుగొని=ప్రాణాపహారముఁజేసి, మగుడన్=మరల, మనుజాంగంబున్=మానవాకారమును, ఆంగీకరించుసెడన్=గ్రహియించునప్పుడు, తలంపంబడమిన్=జ్ఞప్తిరాకుండుటచేత, అట్లనయుండెననన్=అప్రకారమే యుండెననునట్లు, బడుగుబడుగగు=మిక్కిలినూత్నమగు, నడుముపసన్ - నడుము=మధ్యమునొక్క, పసన్=మేలిమిచేత, కడున్=మిక్కిలి, ఒడికమగువానిన్=శృంగారమైనట్టివానిని, ఘన=గొప్పైన, జఘన=పిఱుఁదనియెడు, చరమాచలధరాధర=ఉదయపర్వతమునొక్క, అధిత్యకాతలంబునన్=ఊర్ధ్వప్రదేశమందు, 'ఉపత్యకాద్రేరాసన్నా భూమిరూర్ధ్వమధిత్యకా' అనియమరము. కాంచనకాంచికా=బంగారుమొలనూలియందలి, మణిమకుట=మణిశ్రేష్ఠమునియెడు, గగనమణి=సూర్యుఁడు, కాయు=వ్యాపింపఁజేయు, నీరండమెండనన్=శాలాతపాతిశయమునునట్లు, పరఁగు=ఒప్పుచున్న, మెఱుంగు = కాంతివిశిష్టమైన, పీతాంబరంబునన్=కట్టుబంగరుపుట్టముచేత, పొదువంబడి=అచ్ఛాదింపంబడి, 'దాని=అవస్త్రముయొక్క, సన్నఁదనంబునన్=నలిపెదనముచేత, తననున్నదనంబు=తొడదోయినునుపు, 'పరుషాసరశ్చైవ సమాసేనుమతోభవేత్, ఆద్రుతాత్సరసాదంచు పట్టి హర్షివిధక్తిషు, తనేచకుత్రచిదతోవికారాచ్చాపికేచన' అనునధర్వణోక్తిచేత సమాఁగమము. వెలుపలందోఁపన్=బయటగానరాఁగా, కనకపుష్యరాగంపు=కనకపుష్యరాగములను మణులయొక్క (శేక), కనక = బంగారుయొక్కయు, పుష్యరాగంపు = పుష్యరాగములయొక్కయు సంబంధముగల, తెరవారు=తెరలుగలిగిన (శేక), తెరవారు = నూలిపోఁగులుపైదిరిగినట్లుండు, వైడూర్యమణి = వైడూర్యరత్నవికారములగు, స్తంభ = స్తంభములయొక్క, యుగంబునుంబోలె = జతవలెనే, అ. 'పగలు గొందిఁ గానఁబడెడు బిడాలంబు, కన్నువోలె వెలుఁగు గర్ణనూలు, తిరుగు నట్లు మీఁదఁ దెరవారు వైడూర్య, రత్నమున కిది ప్రయత్నమమరు.' అని వైడూర్యలక్షణము. కించిదామీలిత = కొంచెము గప్పఁబడిన,

నీలిమంబగు = సైల్యముగల, ఊరుయుగళంబువానిక్ = తొడదోయిగలయట్టియు, త్రైవిక్రమంబగు=త్రివిక్రమావతారసంబంధియగు, విగ్రహంబుతోక్ = నెమ్మేనితో డ, ఆగ్రహంబునక్ = కోపముచేత, మీఁదికిఁజాఁచుతఱిక్ = గగనంబునకుఁ బ్రసరింపఁ జేయునప్పుడు, చంక్రమణరయంబునక్ = ప్రసరణవేగముచేత, తగిలివచ్చిన=చుట్టి వచ్చిన, మణిమయ=రత్నవికారమైన, స్వర్భువన=స్వర్గలోకమందలి, జాంబూనద ప్రాకారవలయంబునక్ = వలయమువంటి బంగారుకోటయనునట్లు, తీండ్రించు=మెఱయుచున్న, ఉద్దండ=అధికమైన, గండపెండెరంబునక్ = పాదకటకమందు, పొడము =పుట్టునట్టి, అఖండ=ఎడతెగని, ప్రభా = కాంతులయొక్క, మండలంబునక్ = సమూహముచేత, పరిహిండితంబులై = కూర్పఁబడినవై, మట్టిపండువడువుగల=పట ఫలసౌందర్యము గలిగినట్టి, మడిమలక్ = పార్ష్ణిభాగములచేత, బెడంగువడి=ప్రకాశిం చి, భావి=కాఁగల, నిజ=స్వకీయమైన, క్రమశ్రావతార=కూర్మావతారమునకు, నూచ కంబులుంబోలె=నూచకములవలెనే, కొదమతాఁబేల్ల=లేతతాఁబేల్లయొక్క, (తాఁ బేలు దామేలనియునుం గలను), మేల్లక్ = మేలులను, నగు=వహించెడు, మీఁగాళ్ళ తోన్ = ప్రపదంబులతోడ, కోకనద=ఎఱ్ఱగలువవలెనే, 'రక్తోత్పలంకోకనదమ్' అని యమరము. మృగు=కోమలమ్మైన, ఉదరంబులు=గర్భములు, (ఆఁకొళ్ళనుట.), అ మరక్ = ఒప్పఁగా, మెఱుఁగుఁజాక్ష్మల = ప్రకాశముగల నక్షత్రములయొక్క, జిగి= కాంతిని, మొక్కపటుచు=భంగపఱుచునట్టి, నఖ=గోళ్లయొక్క, చక్రవాళ=మండల ములయొక్క, చంద్రికలక్ = వెన్నెలలచేత, భక్తజనమనఃభక్తులమనస్సులయందలి, తమఃశోకమను చీఁకటియొక్క, 'రాహుశ్చాధ్వాంతే గుణేశోకే తమశ్చన్ద్రో ఽభిధీయతే' అనినిఘంటువు. విదళనంబుక్ = ఛేదనమును, కావించుచు=చేయుచును, హలకులిశ కలశకమల మకరాంకుశ=హలకులిశాదితత్త్రిఖలచేత, అంకితంబులై=చిహ్నితములై, లక్ష్మీకుచకుంకుమాకలనక్ = కలుములజవరాలి పాలిండ్ల చెందిరంపుఁబూతచేత, ఆరు ణారుణంబులగు=తమ్ముకెంజాయగల, చరణంబులక్ = శ్రీపాదములచేత, (శ్రీదేవి స్వామి పాదములను దనయక్కునఁ జేర్చుకొనిన నవి మిగులఁ గెంపెక్కెననుట.), తాపత్రయాపహరణంబు సేయువానిక్ = ఆధ్యాత్మికాధిదైవికాధిభౌతికములను తాప త్రయమును రూపుమాపునట్టి, నారాయణుక్, పురాణపురుషుక్, పురుషోత్తమక్, ప్రణతార్తిహరుక్, వాసుదేవుక్, హృషీకేశుక్, కేశనుతుక్, విభీషణవరదుక్, ఆనందజనకుక్, రంగరమణుక్ = ఏవంవిధ నామధేయములుగల శ్రీరంగనాథుక్ స్వా మిని, కాంచి=దర్శనముసేసి, సహసమాగత = తనతోడవచ్చిన, భాగవత=భగవద్భ క్తులయొక్క, పరిపత్సమేతంబుగాక్ = సమాజముతోఁగూడ, తానుక్ = అవిష్ణుచిత్తుం డును,తనుజాతయుక్ = కూమార్తెయుసుచూడిక్రుడుత్తనాంచారయను, ప్రమదభయభక్తి నమస్సులై, జయజయశబ్దంబులతోక్ = జయజయయనువాక్కులతో, సర్వాంగా

లింగిత=సర్వావయవములచేత స్పృశింపఁబడ్డ, క్షోణితలంబులగు=భూతలములుగల, నమస్కారంబులు, కావించి,నిలిచి,నిటలతట=లలాటప్రదేశమందు, ఘటిత=కూర్పఁబడిన, అంజలియై=దోసిలిగలవాఁడై, ఇట్లని=ఈవక్ష్యమాణక్రమముగా, స్తుతియించెన్=వినుతించెను. (అవిష్ణుచిత్తుఁడనుట.)

తే. విధిగృహాక్షయవిత్తసేవధికి శరణు
చిరకృతేక్ష్వాకుపుణ్యరాశికిని బ్రణుతి
ధనపతి భ్రాతృకులదేవతకు జోహారు
నతమృడాదికసుమనస్సనకు నమస్సు. 99

టీ. విధి=చతుర్ముఖునియొక్క, గృహ=ఇంటియందు, అక్షయ=నాశములేని, విత్త=ధనమునకు, సేవధికిన్=నిక్షేపమయినవానికి, శరణు=నమస్కారము, (శ్రీరంగనాయకులు బ్రహ్మగృహమందలితిరువారాధన యనిప్రసిద్ధము.), చిర=తడవుగాను, కృత=చేయఁబడిన, ఇక్ష్వాకు=ఇక్ష్వాకుమహారాజుయొక్క, పుణ్య=సుకృతములయొక్క, రాశికిని=ప్రోవైననీకు, ప్రణుతి=వందనము,(తరువాత ఇక్ష్వాకుమహారాజునకుఁ దపస్ఫలమువై తోచితివనుట.), ధనపతి=కుబేరునకు, భ్రాతృ=తమ్ముఁడైనవిభీషణునకు, కుల దేవతకున్=కులదైవమైనీకు, జోహారు=జోహారు, (పిమ్మట శ్రీరాములవలన విభీషణునకుపచ్చితివనుట.), నత=నమ్రులైన,మృడాదిక=శివుఁడుమొదలగు, 'గిరీశోగిరిశోమృడః' అనియమరము. సుమనస్సనకున్=దేవతలుగలవానికి,'సుపర్వాణస్సుమనసః' అనియమరము. నమస్సు=నమస్కారము.

తే. కొలుతు సర్వేశు సర్వాత్మకుని ననంతు
నప్రకాశు నభేద్యు సమస్తలోక
సముదయాధారు ననుసమూహాములకును న
ణీయు నిన్ను ననాధారు నిత్యు సత్యు. 100

టీ. సర్వేశున్=సర్వప్రపంచనాథుఁడైనట్టియు, సర్వాత్మకునిన్=సర్వాంతర్యామియైనట్టియు, అనంతున్ = అంతరహితుఁడయినట్టియు, అప్రకాశున్ = చతుర్గోచరుఁడయినట్టియు, అభేద్యున్ = ఇయత్తా పరిమాణ విశిష్టుఁడని తెలియశక్యుఁడుగానియట్టియు, సమస్తలోక=సర్వలోకములయొక్క, సముదయ=వృద్ధికి, ఆధారున్=మూలాధారమైనట్టియు, అణుసమూహములకును = సూక్ష్మపదార్థములకంటె, అణీయున్ = పరమాణుస్వరూపుఁడైనట్టియు, నిత్యున్, ఆనాధారున్, సత్యున్, నిన్నున్, కొలుతున్ = సేవింతును, ఇక్కడ చెప్పిన అణీయస్త్వాదులు శ్రుతిప్రసిద్ధములు.

క. నారాయణు భూ ప్రభృతిక
గౌరవవద్వస్తువితతికంటె మిగిలి పెం
పారు గరిష్ఠతగల పర
పూరుషు శరణంబు వేఁడి పొగడెద నిన్నున్. 101

టీ. నారాయణుఁ=(నరసమూహము నారము. దానికి ఆయన మనియును, ఆది ఆయనముగాఁగలవాఁడనియును, వ్యుత్పత్తిద్వయము చేయుటచేత) ఆధారశ్వాభీయత్వములు గల యట్టివానిని, భూ = భూమి, ప్రభృతిక = మొదలుగాఁగల, గౌరవవత్ = గరిమముగల, వస్తువితతికంటెఁ=భూతసమూహముకంటెను, మిగిలి=అతిశయించి, పెంపారు = వృద్ధియగుచున్న, గరిష్ఠతగల = అతి గురుత్వముగలిగిన, పర పూరుషుఁ = పరమపురుషుఁడవైన నిన్నున్, శరణంబువేఁడి, పొగడెదఁ = కొనియాడెదను.

తే. అజశివాదిక మగునీసమస్తజగము
నెందుఁ బ్రభవించు వర్తించు డిందునట్టి
మహిమ కిమ్మైన నిత్యు నమస్తభూప
మయుఁ బరులకంటెఁ బరు మహామహునిఁ గొలుతు. 102

టీ. అజ = బ్రహ్మయు, శివ = శూలియు, ఆదికముగు = మొదలుగాఁగల యట్టి, ఈసమస్తజగముఁ = జగమెల్లను, ఎందు = ఎచ్చటను, ప్రభవించుఁ = పుట్టునో, వర్తించుఁ = సంచరించునో, డిందుఁ = లీనమగునో, అట్టిమహిమకుఁ = ఆమహత్త్వమునకు, ఇమ్మైన=స్థానమైనట్టి, నిత్యుఁ = శాశ్వతుఁడగువాని, (అజశివాదు లశాశ్వతులనట), సమస్తభూతమయుఁ = సర్వభూతాత్మకుఁడగువాని, పరులకంటెఁ = ప్రకృతి జీవులకంటెను, పరుఁ = విలక్షణుఁడగువాని, మహామహునిఁ =మహాతేజోరూపుఁడైన నిన్ను, గొలుతుఁ = సేవింతును.

సీ. పరపురుషునికంటెఁ బరుఁడుగాఁ జనువానిఁ,
బరమాత్ము ముక్తికి పరమయోగి
పరిషత్తుచే సదా భావింపఁబడువాని,
నెవ్వనియందుఁ బ్రాకృతము లైన
సత్త్వాదిగుణముల సందడి లేదట్టి,
విమలుని సర్వభూతములకంటె
నాద్యుఁడు శుద్ధుండు నగువాని విభుఁ గళా,
కాష్ఠానిమేషాది కాలసూత్ర

తే. మైన యెవ్వాని శక్తీంద్రియవితతికిని
గోచరము గాదె నిర్లేపుఁ డై చెలఁగుట
నతి విశుద్ధుఁడు దానయ్యు ◆ నౌపచార
వృత్తి బరమేశుఁ డగు నిన్ను ◆ విష్ణుఁ డలఁతు. 103

టీ. పరపురుషునికంటెక్ = జీవుని కంటెను, పరుఁడుగాక=అన్యుఁడుగా, చనువానిక్ = చెల్లునట్టివాని, 'ఉత్తమఃపురుష స్త్వన్యః పరమాత్మేత్యుదాహృత' అను గీతావాక్యప్రకార మనుట. పరమాత్మక్, ముక్తికి = మోక్షముకొఱకు, పరమయోగిపరిపత్తుచేక్=మహాయోగిసమాజముచేత, సదా = ఎల్లప్పుడును, భావింపఁబడువానిక్ = ధ్యానింపఁబడువాని, ఎవ్వనియందున్ = ఏనియందు, ప్రాకృతములైన = ప్రకృతిసంబంధులైన, సత్త్వాదిగుణముల = సత్త్వరజస్తమోగుణములయొక్క, సంబడి = సంపర్కము, లేదు = లేకుండునో, 'సత్త్వాదయోనసంతీశే యత్రచప్రాకృతాగుణాః' యను సంహితావచనముచొప్పున ననుట ఆట్టి, విమలుని=నిర్మలుఁడగువాని, సర్వభూతములకంటెన్ = ఆకాశాదిసకలభూతములకంటె, అగ్యుఁడు = మొదలివాఁడును, శుద్ధుండనగువానిన్, విభుక్ = వ్యాపకుఁడగువాని, కళాకాష్ఠానిమేషాది = కలుశ కొష్ఠలు నిమిషములుమొదలగు, కాల = కాలమునకు, సూత్రమైన=నడుపునదియైనట్టి, ఎవ్వానిశక్తి = ఏనిసామర్థ్యము, ఇంద్రియసమూహమునకు, గోచరముగాదు = కనఁబడదో, నిర్లేపుఁడై = అంటనివాఁడై, చెలఁగుటక్ = ప్రకాశించుటచేత, తాన్ = తాను, అతివిశుద్ధుఁడైనను, ఔపచారవృత్తిక్=ఉపచారవ్యాపారముచేత, పరమేశుఁడగు = పరమేశ్వరుఁడైనట్టి, విష్ణుక్, నిన్నుక్, తలఁతు.

వ. అని పరస్వరూప సురసేవ్య భవ్య దివ్యావతారలీలలం బ్రస్తుతించినఁ గాస్తుభాభరణుండు కరుణాతరంగితంబు లగు నపాంగంబుల నమ్మునిం గనుంగొని కుశలప్రశ్నంబుఁ గావించి కంకణాలంకార క్రేంకారంబు లంకురింప బదపంకజంబులకుఁ గుసుమాంజలులు సమర్పించు సకలసీమంతినీసీమంత ముక్తామణి యగు నాముక్తమాల్యదరూపు నెలఁతాభ్యాయంబు సాభిప్రాయంబుగాఁ జూచి తనలోన. 104

టీ. అని = ఈప్రకారము, పరస్వరూప = నిత్యముక్తసేవ్యమైన పరస్వరూపముయొక్కయు, సురసేవ్య = దేవ్యులచే భజింపఁదగిన, భవ్య=మంగళకరములను, దివ్యావతార = దివ్యావతారములయొక్క, లీలలక్ = విలాసములను, (లేక) 'లీలా విలాసక్రియయో' అని నిఘంటువు. ప్రస్తుతించినక్ = నుతింపఁగా, కాస్తుభాభరణుండు = శ్రీరంగనాయకులు, కరుణాతరంగితంబులను = కృపాతరంగయుక్తములను, అపాంగంబులన్=క్రీగంటిచూపులచేత, అమ్మునిన్=ఆ పెరియాళ్వారులను, కనుం

గొని = కటాక్షించి, కుశలప్రశ్నంబుఁ గావించి=క్షేమమా యనియడిగి, కంకణాలంకార = కంకణభూషణములయొక్క, క్రేంకారంబులు = నాదములు, అంకురింపన్ = మొలతేరఁగా, పదపంకజంబులకు = తమ తిరువడిత్తామరలకును, కుసుమాంజలులు=పుష్పాంజలులను, సమర్పించు=సమర్పించుచున్న, సకలసీమంతినీ=సర్వకాంతలయొక్క, సీమంత=పాపటలకు, ముక్తామణియగు=ముత్తైమైన, అముక్తమాల్యద = చూడికుడు త్తనాంచారుయొక్క, రూపుక=రూపమును, ఎలఁబ్రాయంబుక=లేతప్రాయమును, సాభిప్రాయంబుగాక=అభిప్రాయము గలిగినట్లుగాను, చూచి = వీక్షించి, తనలోన=ఆత్మగతంబున.

సీ. దీనిచూ పుదుఁబెక్కఁ♦ గానెకా సిరిపట్టి,
కిని బోర బిరుదు డొ♦క్కెంబు గలిగె
దీనికొ నల్లాడఁ♦ గానెకా గర్వించి,
యుర్వీ జైత్రునకుఁ గా♦ లూఁదఁ గలిగె
దీనిపాలిం డ్లుబ్బఁ♦ గానెకా రతిచేతి,
కిన్నెరమోగ్రీతకు♦ వన్నె గలిగె
దీనిమో మొప్పారఁ♦ గానెకా వాణి రా,
యంచలేమకుఁ గులా♦యంబు గలిగె

తే. దీనిపెన్నెఱు లేపారఁ♦ గానెకా ప్ర
పోషితమయూరికి విరాలి♦ పొందు గలిగె
దీనియడుగులు రంజిల్ల ♦ గానెకా పి
పాసఁ బడుతేఁటులకు మెట్ట♦వంట గలిగె. 105

టీ. దీని=ఈ యాముక్తమాల్యదయొక్క, చూపు=దృష్టి, ఉబుబెక్కఁగానెకా=విజృంభింపఁగానేకదా, సిరిపట్టికిని = మన్మథునికి, పోరక=యుద్ధమునందు బిరుదుడెక్కెంబు=బిరుదైనధ్వజము, కలిగెను (ఈకన్యక మీనలోచనయనియును, మన్మథుఁడు మీనకేతనుఁ డనియు ననుట.), దీని, కొనుఁ=నడుము, అల్లాడఁగానెకా=చలించుచుండఁగానేకదా, గర్వించి=మదించి, ఉర్వీ=భూమియందు, జైత్రునకున్=వసంతమాసమునకు, కాలూఁదఁగలిగెక = పాదమునిలుపుటకుఁగలిగెను, (మధ్యము లతవలెనుండెననియుఁ బలాదులనలనే వసంతునికిఁ గీర్తిగలుగునను.), దీని, పాలిండ్లు=పయోధరములు, ఉబ్బఁగానెకా=వృద్ధిఁబొందఁగానేకదా, రతిచేతి=రతీదేవి హస్తమునందున్న, కిన్నెర=వాద్యమునకు, వన్నెగలిగెక=ప్రశస్తి గలిగినది, (పాలిండ్లకుఁ గిన్నెరకాయలకు సామ్యమునకు 'పైపూఁతరుచిగాని ప్రతియొ

కిన్నెరకాయ లరిదిమేరువుతలయంపినిడిన'అని వసుచరిత్రము), దీని, మోము=ముఖము, ఒప్పారఁగానెకొ=ప్రకాశింపఁగానేకదా, వాణి=సరస్వతియొక్క, రాయంచలేను కుక=రాజహంసికకు, (సరస్వతికి హంసిక వాహనమనుట), కులాయంబుగలిగెక=నివాస మొదవెను,'కులాయోనీడమస్త్రియామ్' అని నిఘంటువు. (హంసకుఁ బద్మము నివాసమనియు నాయుమ పద్మముఖి యనియనుట.),దీని, పెన్నెఱులు=నిడుగుఱులు; ఏపారఁగానెకొ = బలిష్ఠములుగాఁగానేకదా, ప్రపోషితమయూరికిక=పెంపుడు నెమలికి, విరాలిపాంచుగలిగెన్=మోహసంగతికలిగెను, (పెంపుడుకలు మేఘమువలె నుండెననియు మేఘమునకు నెమలిసంతసించుననుట.), దీని, అడుగులు=పాదములు, రంజిల్లఁగానెకొ=విలసిల్లఁగానేకదా, పిపాసఁబడు=నీరుపట్టుగల, తేఁటులకున్=మధుకరములకు, మెట్టపంటగలిగెన్. (పాదములు మెట్టదామరవలె నుండెననియు తుమ్మెదల కత్తమ్ములు నెమ్మి యొదవించుననుట.), ఈపద్యమందు విషయినిగరణా లంకారము.

తే. అనుచు నువ్విళులూరి మురారి తమక
మాఁప లే కాత్మ దివ్యశుద్ధాంతసీమ
కన్నెలఁతఁ దార్చి యొక్కమాయావధూటి
నట్ల కావించి వా రున్నఁదనియ యుండ. 106

టీ. అనుచున్=ఇట్లునలంచుచు, ఉవ్విళులూరి=తోరికలుగోరి, మురారి=శ్రీరంగనాయకుఁడు, తమకము=మోహమును, ఆపలేక=నిలుపలేక, ఆత్మ=తనయొక్క, దివ్య=శ్రేష్ఠమైన, శుద్ధాంత=అంతఃపురమునొక్క, 'శుద్ధాంతశ్చావరోధశ్చ' అనినిఘంటువు. సీమకున్=ప్రదేశమునకు, ఆస్నెలఁతన్=ఆచూడికుడుత్తనాంచారును, తార్చి=ప్రవేశపెట్టి, ఒక్కమాయావధూటిన్=ఒకమాయసెలఁతను, అట్లు=ఆయాముక్తమాల్యదవలెనే, కావించి=చేసి, వారు=ఆవిష్ణుచిత్తుఁడు మొదలగువారు, ఉన్నదనియ=ఆయమ యుక్కడనే యున్నదనియే, ఉండఁగా.

వ. పూజకులచేఁ బాదతీర్థప్రసాదపరివేష్టనంబు లిప్పించి విడిది కనిపిన
గుడి వెడలి శాంబరీతనుసంభవం బొలకిం బెట్టి గృహంబునకుం జని
పంజరంబు సడలించి యచ్చంచలాక్షిం గానక. 107

టీ. పూజకులచేన్=నంబులచేత, పాదతీర్థప్రసాద = శ్రీపాదతీర్థప్రసాదములను, పరివేష్టనంబులు=పరివిట్టమును, (ద్వంద్వాంతమందుబహువచనము.), ఇప్పించి=ఒసఁగించి, విడిదికి=బసకు, అనిపినన్=పంపఁగా, గుడివెడలి=తోవెలఁగొనుండిబయలు దేరి, శాంబరీతనుసంభవన్=మాయాపుత్రికను, పాలకిన్ = పల్లకియందు, పెట్టి=

ఈనిచికొని, గృహంబునకుంజని=తిరుమాళిగకుఁబోయి, పంజరంబుసడలించి = పల్లకి గవిసెనఁదీసి, ఆచ్చంచలాక్షిన్=ఆచపలాక్షిని, కొనక.

శా.* అబ్రహ్మణ్యము లోన వైచు కొనె నన్యాయంబున న్మత్సుతం
దా బ్రహ్మాదుల మేర నిల్పియుఁ బ్రభుత్వం బూదియుం † దోర్తురే
యీ బ్రక్కం ద్విజుఁ జూడ రయ్య సభవా రీరంగ భర్తంచు దుఃఖాబ్ధిం బడి ‡ బాష్పకంఠుఁడు సముద్యద్దోసపలాలుండు నై.

టీ. అబ్రహ్మణ్యము = మొట్టో, 'అబ్రహ్మణ్యమవధ్యోక్తా' అని నిఘంటువు. (అబ్రహ్మణ్య మను పాఠమున నారంగనాథకులనుట. 'బ్రహ్మణ్యోదేవకీపుత్రః'యని యున్నది), ఈరంగభర్త=ఈ శ్రీరంగనాథుఁడు, తాక=తాను, బ్రహ్మాదుల=బ్రహ్మా మొదలగువారి, మేర=మర్యాదను, నిల్పియుక=ప్రతిష్ఠాపించియును, ప్రభుత్వంబూదియుక=దొరతనమునఁ దాల్చియును, మత్సుతక=నాకూఁతును, అన్యాయంబునక=ధర్మేతరవృత్తిచేత, లోనవైచుకొనెన్=లోపలవేసికొనెను, త్రోతురే=నను విసర్జింతురా,(ఇచ్చట దోఁతురే యుని పాఠాంతర మజ్జేని దోఁచుకొందురా యనియర్థము), సభవారు=సభ్యులు, ఈబ్రక్కక=ఈ పేదవాఁడైన, ద్విజుక=బ్రాహ్మణుని, చూడరయ్యా=కనరయ్యా, అంచుక, దుఃఖాబ్ధిక=దుఃఖసముద్రమందు, పడి, బాష్పకంఠుఁడు=డగ్గుత్తుకగలవాఁడును, సముద్యత్=పైకిలేచుచున్న, దోసపలాలుండునై=కరపల్లవములు గలవాఁడునై, 'పలాలఃపల్లవేస్వపూ' అని నిఘంటువు.

శా. ఎంతేవేడుకయైనఁ బెండ్లగుట కీ నే దేహము న్బాణిమున్
సంతానంబు నిశాంతము ద్గనము సస్యంబు ల్పశుశ్రేణు లే
కాంతస్వస్వజనార్చనంబునక కాఁదా కూర్చుటే మీ కయో
వింతే యీ బుడు తెంత నన్నుఱుచఁ గాఁవింపం దను న్మెత్తురే.109

టీ. ఎంతేవేడుకయైనక = తనకు మిక్కిలి ప్రియమైనను, పెండ్లగుటకుక = వివాహమగుటకు, ఈనే=ఈచిన్న దానినియ్యనా (ఇత్తుననుట), దేహముక, ప్రాణముక, సంతానంబుక, నిశాంతముక=గృహమును, ధనము, సస్యంబుల్ = ధాన్యములును, పశుశ్రేణులు=పసరములు, ఏక = నేను, కూర్చుటే = సంపాదించుటే, ఏకాంత=ముఖ్యమగునట్లు, స్వ=తనయొక్క, స్వజన=తనభక్తులయొక్క, అర్చనంబునక = పూజనమునకే, కొదా = అవుననుట, మీకు, అయో=అయ్యో, వింతే = ఇది యాశ్చర్యమా, ఈబుడు తెంత = ఈచిన్నది యనఁగా నెంత, నన్నుఱుచఁగావింపక = నన్నఁదక్కువపఱుపఁగా, తనుక = తన్ను, మెత్తురే = హర్షింతురా, (మెచ్చరనుట).

* అబ్రహ్మణ † దోఁతురే. బాష్పలోచనుఁడు సమ్యగ్దోసపలాలుండు,

తా. తన కంత వేడుక గలిగిన నేను పెండ్లిచేయనా? దేవాదిపశుపర్యంతము సమస్తద్రవ్యములు తనకొఱకుఁ దనభక్తులకొఱకే కదా సంపాదించుట? నాకూఁతు రనఁగా నెంత? నన్నమర్యాద చేసిన దనకు మెప్పవునా? యని విష్ణుచిత్తుఁడు చెప్పె నని భావము.

చ. శివుఁడు విరించి వాసవుఁడుఁ ♦ జెప్ప నశక్తులు గొల్చినట్టి వా
రవుట నిరంకుశుండ నని ♦ యక్కట పాడిఁ దొఱంగఁ జెల్లునే?
భువనములెల్ల నీవయినఁ ♦ బొంత దయానిధి యమ్మలేదె? భా
గవతులు లేరె? నా కొఱకుఁ ♦ గాఁగ వహించుకొనంగఁ గేళవా.

టీ శివుఁడు=శంభుఁడును, విరించి=చతుర్ముఖుఁడును, వాసవుఁడున్=దేవేంద్రుఁడును, కొల్చినట్టివారవుటన్=సేవించినవారగుటచేతను, (సేనకులనుట), చెప్ప నశక్తులు=మనవిసేయుశక్తులుగారు, నిరంకుశుండనని=అడ్డములేనివాఁడని, అక్కట=అయ్యో, పాడిన్=మర్యాదను, లొఱంగఁ జెల్లునే=విడువవచ్చునా, భువనములెల్లన్=లోకములన్నియు, నీవి=నీసంబంధులైనవి, అయినన్ = అయినేనియు, (లోకములన్నియు, నీవి గావున నీపక్షముగాఁ జెప్పేనేనియు ననుట.), పొంతన్=నీసమీపమందు, దయానిధి=అక్కటికంపుఁబ్రోవైన, అమ్మ=మాతల్లియైన లక్ష్మీదేవి, లేదె=సాక్షిగాలేదా. (ఉన్నదనుట) 'ఇందిరాలోకమాతా' అని నిఘంటువు. 'మాతా చ కమలాదేవీ పితాదేవోజనార్దనః' అనునది ప్రమాణము. కేశవా=బ్రహ్మరుద్ర జననకారణమగు శరీరముగలస్వామీ, నాకొఱకుఁగాఁగన్=నాకొఱకై, వహించుకొనంగన్=నీవైని వేసికొనిచెప్పుటకు, భాగవతులులేరే=శ్రీవైష్ణవులులేరా, (ఉన్నారనుట). లక్ష్మీదేవియు భాగవతులును పురుషకార పదులని ప్రమాణము.

ఉ. నెట్టన యల్ల లచ్చి యల ♦ నీళయు భూసతి యుండ నీకు నీ
నెట్టిక సీలపై మనసు ♦ నిల్చుట కేమనవచ్చు? వెఱ్ఱియా
నట్టుగఁ బేద నన్నుఁ బరిహాసము సేతకుఁ దక్క వింతచూ
పెట్టిది? దిద్దు నెవ్వఁ డిల ♦ నేఱులవంకలు వారిడొంకలున్. 111

టీ. నెట్టన=సిద్ధముగా, అల్లలచ్చి=ఆ లక్ష్మీదేవియు, అలనీళయు=ఆనీళాదేవియు, భూసతి=భూదేవియు, ఉండఁగా = ఉండఁగా, నీకున్, ఈ నెట్టికసీలపై=శుష్కోపవాస వ్రతముగల యీకిన్యకమీఁద, మనసునిల్పుటకు, ఏమనవచ్చున్, పేద=బ్రహ్మవాఁడనను, నన్నున్, వెఱ్ఱియానట్టుగన్ = పిచ్చివాఁడనవట్లు, పరిహాసము సేతకుఁదక్కన్=గేలిసేయుటకే కాని, వింతచూపు=నూతనదృష్టి, ఎట్టిది=మీకేలాగుది, ఇలన్=భూమియందు, ఏఱులవంకలు=నదులవక్రత్వములును, వారిడొంకలన్=తీరములమూర్ఖములును, ఎవ్వఁడు, దిద్దున్=చక్కఁదీర్చును, (ఎవ్వఁడును దీర్చఁ

డనుట, నావెట్టితన మానదీవక్రత్వము మొదలగువాని వంటిదనుట), ప్రబలులగు వారి నడకలను దిద్దుట నుర్వుట మని చెప్పనచ్చును.

వ. అని యిట్లు ధరణీసురుం డదవెట్ట భాగవతక్షోభంబునకు భువనభర్తయు భయంపడి తచ్ఛాందసంబునకుఁ గేలిసేయుచున్నవాఁడను భావం బతనికిఁ దోఁప మకరకుండలమండితంబు లగు గండదర్పణంబులం జిఱుత వ్వెలర్ప నిట్లనియె. 112

టీ. అనియిట్లు=ఈప్రకారముగా, ధరణీసురుండు=విష్ణుచిత్తుండు, అదవెట్టన్=మొఱపెట్టఁగా, భాగవతక్షోభంబునకున్=భగవద్భక్తుని నుపఖ్యమునకు, భువనభర్తయున్=లోకరక్షకుండగుశ్రీరంగనాథుండును, భయంపడి=జడిసి, తచ్ఛాందసంబునకున్=ఆవిష్ణుచిత్తుని యుపయోగములేనిమాటలకు, గేలిసేయుచున్నవాఁడనుభావంబు=పరిహాసముచేయుచున్నవాఁడను తాత్పర్యము, అతనికిఁదోఁపన్=ఆవిష్ణుచిత్తునకుఁ దోఁచునట్లు, మకరకుండలమండితంబులగు=నక్రాకారకర్ణవేష్టనములచేత నలంకృతములగు, గండదర్పణంబులన్=చెక్కుటద్దములయందు, చిఱుత వ్వెలర్పన్=మందహాస మంకురించునట్లు, ఇట్లనియె.

చ. ముది మదిఁ దప్పితోయి మునిముఖ్య! భవత్తనయ స్గృహంబునన్
బదిలము చేసివచ్చి మతి బట్టబయ ల్వేడదూరు దూరె దా
సదన మిఁ కొక్కమా టరసి చంచలలోచనఁ గాన కున్నదూ
రెదు మతి కాని బుద్ధివిపరీతతఁ బొందక పోయి చూడుమా. 113

టీ ఓయి మునిముఖ్య! ముదిమదిఁదప్పి, భవత్తనయన్=నీకూఁతును, గృహంబునన్=ఇంటిలోన, పదిలముచేసి=భద్రముచేసి, వచ్చి, మతీ=ఇంకను, బట్టబయల్=బహిరంగమందు, వెడదూరు=నట్టనింద, దూరెదు=నిందింతువా, ఆసదనము=ఆనీయింటను, ఇంకొక్కమాటరసి=ఇంకొక్కసారివెదకి, చంచలలోచనన్=అచపలాక్షిని, కాన కున్నన్=చూడకుంటివా, మతీ=పిమ్మట, దూరెదుకాని=నిందింతువుగాని, బుద్ధిన్=నీమదియందు, విపరీతతఁబొందక=మతియొక్కరీతిగాక, పోయి=చని, చూడుమా=వీక్షింపుమీ.

తే. *అనిన నాతండ్రి యిట్లని యనియె నే మె
ఱుంగమే యార్తిఁ గడువు చల్లంగఁ బలికి
కరుణచేసితి విజయివి గమ్మటంచు
బాష్పజల మూఁగి యింటికిఁ బరువువాఱి. 114

* అనిన నాతండ్రి యాయనే యాయనే యె, ఱుంగమే.

టీ. అనిపక్=ఇట్లనఁగా, ఆతండ్రి=అముని, ఇట్లనియనియెక్=ఇట్లని పచించెను, ఏయార్థిక్=ఏమనఃపమును, ఏమెఱుంగము=మేమెఱుఁగము, కడుపుచల్లంగన్=కడుపుచల్లఁబడునట్లు, పలికి=పచించి, కరుణచేసితి=దయచేసితివి, విజయివిగమ్ము=విజయవంతుఁడవు గమ్ము, (ఇది మంగళాశాసనము.), ఆటంచు, బాష్పజలము=కన్నీరు, ఆఁగి=నిల్పుకొని, ఇంటికిన్=తనబసకు, పరువువాటి=పరుగెత్తి.

ఆ. మ్రొక్కినట్టి తనయ మూర్ధంబు మూర్కొని
ప్రమదబాష్ప ములుల ♦ బ్రాహ్మణుండు
చేత వెన్ను నిమిరి ♦ నాతల్లి నినుఁ గంటిఁ
గా యటంచు నింటి♦కడ వసింప. 115

టీ. మ్రొక్కినట్టి = తనకుదండనుసమర్పించినట్టి, తనయ = కూఁతుయొక్క, మూర్ధంబు=శిరమును, మూర్కొని=ఆఘ్రాణించి, ప్రమదబాష్పము = ఆనందబాష్పము, ఉరులన్=స్రవింపఁగా, బ్రాహ్మణుండు=ఆవిష్ణుచిత్తుఁడు, చేతన్=తనహస్తముచేత, వెన్ను=ఆపృష్ఠమువీఁపును, నిమిరి = తడవి, నాతల్లి, నినున్, కంటిఁగా, అటంచున్, ఇంటికడన్=తనబసయొద్ద, వసింపన్=నివసించియుండఁగా.

తే. రంగపతి బ్రహ్మ రుద్రుల ♦ బ్రోహ్మి గౌరిఁ
దనకు నక్కన్య నడిగింపఁ ♦ బనుపుటయును
వారు నేనేశ సహితు లై ♦ వచ్చుటయును
విష్ణుచిత్తుండు సంభ్రమా♦న్వితుఁడు నగుచు. 116

టీ. రంగపతి=రంగనాయకుఁడు, బ్రహ్మరుద్రులన్, బ్రాహ్మిన్=సరస్వతిని, గౌరిన్, తనకున్=రంగనాయకులకు, ఆకన్యన్, అడిగింపన్, పనుపన్=పంపఁగా, వారు, నేనేశసహితులై=విష్వక్సేనునితోఁ గూడినవారై, వచ్చుటయును = రాఁగా, విష్ణుచిత్తుఁడు, సంభ్రమాన్వితుఁడునగుచు=సంతోషముతోఁ గూడినవాఁడగుచు.

వ. విష్వక్సేనపూర్వకంబుఁగా వినయంబున నాతిథ్యంబు లొసంగి యుచితాసనంబుల నాసీనులై యున్న వారి యాగమనప్రయోజనం బడిగి తెలిసి ప్రమదరస భరితాంతరంగుండై యిట్లనియె. 117

టీ. సులభము.

క. ధన్యుఁడ నైతిం దన కీ
కన్యక నీఁగాంచి భృగువు ♦ గౌరవముఁ బయో
ధిన్యాయము నొదవె నిటే
ననన్యాయంబే? చమూప♦హార విధులారా. 118

టీ. తనకున్, ఈకన్యకను=ఈ పిన్నపడుచును, ఈఁగాంచి=ఇయ్యఁగని, ధన్యుఁడనైతిన్, భృగువుగౌరవమున్=భృగుమహాముని గుయత్వమును, పయోధిన్యాయమున్=సముద్ర న్యాయమును, ఒదవెన్=ఉదయించెను, 'భృగోఃఖ్యాత్యాం సముత్పన్నా శ్రీఃపూర్వ ముదధేఃపున' యని శ్రీవిష్ణుపురాణవాక్యము ప్రమాణముగా 'భార్గవీ లోకజననీ క్షీరసాగరకన్యకా'యని యమరముగల మగావునఁదొల్లి లక్ష్మినొసంగిన భృగూదధుల గౌరవము నాకుఁగలిగెనంట), ఇటేని = ఇట్లడిగిపుచ్చుకొనుటేని, అన్యాయంబే= అన్యాయముగాదా, చమూపహారవిధులారా = విష్వక్సేన శివ బ్రహ్మలారా యని సంబోధనము.

క. వినుఁడీఁదగు సంబంధపు
ఔనయికఁ గని మోచి తెచ్చి ♦ యిచ్చె ననరె చు
ల్కని నరులు గాన మాపుర
మునకు న్విజయంబు నేయఁ ♦ బుత్తిక నిత్తున్. 119

టీ. వినుఁడు=ఆకర్ణింపుఁడు, ఈఁదగున్ = ఇయ్యఁదగును, చుల్కనినరులు, సంబంధపు ఔనయికన్=వియ్యపు పొందికను, కని=చూచి, మోచితెచ్చి=మోసికొని తెచ్చి, ఇచ్చెననరె=ఒసంగెననరా, కానన్=కాఁబట్టి, మాపురమునకున్=మాశ్రీవిల్లిపుత్తూరికి, విజయంబు నేయన్=వేంచేసినను, పుత్తికనిత్తున్=కొమార్తనొసఁగుదును.

తే. ప్రభుతఁ బరమేశ్వరుం డైనఁ ♦ బత్పిపన్న
జనమున కొసంగు మీకు నీ♦చనువు శౌరి
తానె కట్టిన భూమికఁ ♦ దాల్చు మాకు
ఘనత యిది మమ్ము జేయుట ♦ తనదుఘనత. 120

టీ. శౌరి=ఆశ్రీపతీ, ప్రభుతన్=ప్రాభవము చేత, పరమేశ్వరుండైనన్=సర్వాధికుఁడైనను, పత్=పాదములయందు, ప్రపన్న=ప్రపత్తి చేసినట్టి, జనమునకున్=జనులకు, మీకున్, ఈచనువు=ఈమచ్చికను, ఒసఁగున్=ఇచ్చును, (మీరుచెప్పిన వినుననుట.), తానెకట్టిన=తానే కలుగఁజేసిన, భూమికన్=శ్వశురవేషమును, తాల్చు=ధరించునట్టి, మాకు, ఇది, ఘనత=గొప్పతనము, మమ్ముఁజేయుట=మమ్మిట్లుగొప్పఅయిచుట, తనఘనత=తనగౌరవము.

తే. అనినఁ జని విన్నవింప దయారసార్ద్ర
చిత్తుఁడై విశ్వభర్త పఃక్షీప్రధాన
పావనాహ్వయంబు నెక్కి బ్ర♦హ్మాదిసురలు
బలసి తమతత్తడుల నెక్కి ♦ కొలిచి రాఁగ. 121

టీ. అనినన్=ఇట్లనఁగా, చని=వారు మరలఁబోయి, విన్నవింపన్=మనవిచేయఁగా, దయారస=కృపారసముచేత, ఆర్ద్రి=తడుపఁబడిన, చిత్తుఁడై=చిత్తముగలవాఁడై, విశ్వంభర=ఆరంగపతి, పక్షిప్రధానపు=గరుత్మద్రూపమైన, ఔపవాహ్యంబున్=లీలావాహనమును, ఎక్కి, బ్రహ్మాదిసురలు, బలసి=పరివేష్టించి, తమతమ=తమవాహనములను, ఎక్కి, కొలిచి=సేవించి, రాఁగన్=వచ్చుచుండఁగా.

క. నాసీరుఁ డగుచు సూత్రవ
తీసఖుఁ డుడుపీథిఁ బొఁజుఁ ♦ దీర్చిన ప్రజభూ
షాసి శతకోటి శతకో
టీ సవిత్రప్రభలు దిశల ♦ డెప్పర మలమన్. 122

టీ. సూత్రపతీసఖుండు=విష్వక్సేనుఁడు, నాసీరుఁడగుచున్=సేనమొగమగుచు 'సేనాముఖంతు నాసీర' నుని యమరము. ఉడుపీథిన్=నక్షత్రపీథియందు, పొఁజుఁదీర్చిన=వ్యూహముఁబన్నినట్టి, ప్రజ=జనములయొక్క, భూషా=భూషణములయొక్కయు, అసి=ఖడ్గములయొక్కయు, శతకోటి=పెజ్రాయుధములయొక్క, శతకోటి=నూఱుకోట్ల సంఖ్యగల, సవిత్ర=సూర్యులయొక్క, ప్రభలు=వెలుంగులవంటి వెలుంగులు, దిశలన్=దిక్కులయందు, డెప్పరము=అధికముగా, ఆలమన్=వ్యాపింపఁగా.

వ. శ్రీవిల్లిపుత్తూరికింజని విశ్వకర్మ మణిమయంబుగాఁ గట్టిన విడిది పట్టు న విడిసి యయ్యాదిమవరుండు దివ్యాప్సరసలు హరిద్రాదికస్నానీయ మంగళద్రవ్యమండనం బొనర్పఁ బెండిలికొడుకై దివ్యవాదిత్రంబులు నారదాది దివ్యమునిగానంబులు వెలయం గలధౌత ధవళ దివ్య ధారాధరంబులు గురియ సుధాధారల నభిషిక్తుం డై ముక్తావళీ క్లాస్తభాముక్త కంబుకంధరుండును గేయూర కంకణాలంకృతుండును మకరకుండల మకుటాది భూషావిభూషితుండును దివ్యాంగరాగ రూషితుండును బీతాంబరసంవీతుండును దులసీకల్పతరు ప్రసవస్ర గాశ్రితోరస్కుండు నై యుండు నంత నక్కడ నటకు మునుపగృహ ప్రవేశంబుసేసి నంభ్రమాయత్తుం డగు విష్వక్సేనుచిత్తప్రయత్నంబున.

టీ. శ్రీవిల్లిపుత్తూరికింజని, విశ్వకర్మ, మణిమయంబుగాన్, కట్టిన, విడిదిపట్టునవిడిసి=ప్రవేశించి, ఆయ్యాదిమవరుండు=ఆమొదలి పెండ్లికొడుకైనశ్రీపతి, దివ్యాప్సరసలు=వేల్పుటచ్చరలు, హరిద్రాదిక = పసుపుమొదలగు, స్నానీయ=స్నానముకొఱకైన, మంగళద్రవ్య=శుభవస్తువులతోడి, మండనంబు=అలంకారము, ఒనర్పన్=చేయఁగా, పెండిలికొడుకై, దివ్యవాదిత్రంబులు = దేవదుందుభులు, నారదాది దివ్య

మునిగానంబులు, వెలయన్ = ప్రకటముగాఁగా, కలధౌత = వెండివలెనే, ధవళ = తెల్లనైన, దివ్యధారాధరంబులు = దేవతామేఘములు, కురియు = వర్షించుచున్న, సుధాధారలన్ = అమృతధారలచేత, అభిషిక్తుండై = అభిషేకింపఁబడినవాఁడై, ముక్తావళీ = ముత్తెపుసరాలతోడి, కాస్తుభ = కాస్తుభ రత్నముచేతను, ఆముక్త = విడువఁబడని, కంబుకంధరుండును=శంఖమువంటి కంఠముగలవాఁడును, కేయూర = భుజకీర్తులచేతను, కంకణ = కడియములచేత, ఆలంక్రుతుఁడును = ఆలంకరింపఁబడినవాఁడును, మకరకుండల=మకరాకృతిగల పోఁగులు, మకుట=కిరీటము, ఆది = మొదలుగాఁగల, భూషా = భూషణములచేత, విభూషితుండును=మిక్కిలి భూషింపఁబడినవాఁడును,దివ్యాంగరాగ=దివ్యచందనమునుచేత, రూషితుండును=అలఁదఁబడినవాఁడును, పీతాంబరసంవీతుఁడు = బంగరు పట్టుపుట్టంబుఁ గట్టుకొన్న వాఁడును, తులసీ=తిరుత్తుళాయియొక్క, కల్పతరు ప్రసవ=కల్పవృక్షపుష్పముల యొక్క, 'స్యాన్నత్వత్తోఫలేపుష్పే ప్రసవో గర్భమోచనే' అనినిఘంటువు. స్రక్=మాలికచేత, అశ్రిత=పొందఁబడిన,ఊరస్కుండునై=వక్షముగలవాఁడై, ఉండునఁతన్ = ఉండునంతట, అక్కడ = అమ్మవారియొద్ద, అటకుమునుప = అంతకుమునుపే, గృహప్రవేశంబుసేసి=తమయిల్లుసేరి, సంభ్రమాయత్తుండగు=ప్రేమాధీనుఁడగుచున్న, విష్ణుచిత్తు=పెరియాళ్వారయొక్క, ప్రయత్నంబున.

క. శర్వాణీ వాణీ ముఖ
గీర్వాణీకోటి జానకీరఘుకులరా
ట్పూర్వాచరిత వివాహా
ఖర్వ సుగీతములు పాడఁగా విభవమునన్. 124

టీ. శర్వాణీ=పార్వతియు, 'శర్వాణీ సర్వమంగళా' అనియమరము. వాణీ=సరస్వతియు, ముఖ=మొదలగు, గీర్వాణీ=దేవతాస్త్రీలయొక్క, కోటి=సమూహము, జానకీరఘుకులరాట్=సీతారాములయొక్క, పూర్వాచరిత=తొల్లిఁజేయఁబడిన, వివాహ=కల్యాణమందలి, ఆఖర్వ=అతిశయములయిన, సుగీతములు=పాటలు, పాడఁగాన్=గానముసేయఁగా, విభవమునన్.

తే. నెమ్మి నేకావళియు స్రగ్విణియును జామ
రంబు లిరుగెడ నిడ హరిద్రాద్రవమునఁ
బెట్టిరి నలంగు లక్కన్యఁ బెండ్లికూఁతుఁ
జేయు ఋషిపత్ను లర్థి నాశీర్యుతముగ. 125

టీ. నెమ్మిన్=మైత్రిచేతను, ఏకావళియు=మున్ను చెప్పఁబడినచెలికత్తియలైన యేకావళియును, స్రగ్విణియును, ఇరుగెడన్=ఉభయపార్శ్వములయందు, (ఇది

యేకవచనాంత ద్విగుసమాసము.), చామరంబులు=వీచోఁపులు, ఇడక్=సమర్పింపఁగా, హరిద్రాద్రవమునక్=పసుపునీటిచేత, ఆర్థిక్=ఆసక్తిచేత,ఆక్కన్యక్=ఆ యాముక్తమాల్యదాకన్యకను, పెండ్లికూఁతుఁజేయు, ఋషిపత్నులు=ఋషిభార్యలు, ఆశీర్యతముగాక్=దీవనలతోడను, నలంగులుపెట్టిరి=ఉద్వర్తనము లాచరించిరి.

తే. అట్లు వైవాహికపుదీక్ష ♦ యమరఁ గమ్మ
నూనె దలయంటి నెఱులు గం♦దానఁ బులుమ
స్వర్ణమణికుంభహిమవారి ♦ జలక మాడి
నట్టి జగదీశ్వరికి వేల్పు♦టబలయోర్తు. 126

టీ. అట్లు=ఆప్రకారము, వైవాహికపుదీక్ష=వివాహసంబంధదీక్ష, అమరక్=ఒప్పనట్లు, కమ్మనూనెక్=సుగంధతైలముచేత, తలయంటి = శిరోభ్యంగముఁజేసి, నెఱులు=ఆకురులు, గందానక్=శ్రీచందనముచేత, పులుమక్=పులుమఁగా, స్వర్ణమణి=బంగరుతళాల వికారములగు, కుంభ=కలశములయందలి, హిమవారిక్=పన్నీటిచేత, జలకమాడినట్టి = మంగళస్నానమొనర్చినట్టి, జగదీశ్వరికిక్=ఆయమ్మకు, వేల్పుటబలయోర్తు=ఒక్కదేవతాస్త్రీ యని ముందటి కన్వయము.

క. తడి యొత్తి నన్నవలిపం
బిడి మణిపీఠస్థయైన ♦ యింతి మెఱుఁగు పె
న్నిడుదకురు లార్చి ధూపం
బిడఁ దుఱుము ఘటించె నొకమృ♦గేక్షణ నెమ్మిక్. 127

టీ. తడియొత్తి=తడిఁగుడిచి, సన్నవలిపంబిడి=సన్నచీరఁగట్టించి, మణిపీఠస్థయైన=రత్నపీఠమందుఁ గూరుచున్న, ఇంతి = ఆముక్తమాల్యదయొక్క, మెఱుఁగు=మెఱుఁగారుచున్న, పెన్నిడుదకురులు=మిక్కిలి వాలికలగుకురులు, ఆర్చి=తేమార్చి, ధూపంబిడిక్=ధూపమువేసెను, ఒక మృగేక్షణ = మటియొక్క కురంగలోచన, నెమ్మిక్=మైత్రిచేత, తుఱుముఘటించెక్=కొప్పఁబెట్టెను.

సీ. యావకద్రవమున ♦ నరుణాంఘ్రి నఖపఙ్క్తి,
లభ్యక్తములు సేసె ♦ నతివ యోర్తు
నయకల వేల్నిమ♦ట్టియలుఁ బిల్లాం డ్లిడి,
పాయవట్టముఁ బెట్టెఁ ♦ బై నొకర్తు
నెఱికవట్టి పసిండి♦నీటివాఁత చెఱంగు,
వెలిపట్టు రహిఁ గట్టె ♦ వెలఁది యోర్తు

కటిసీమఁ గనకమేఖలఁ జేర్చి తారహా,
రములు గీలించెఁ గంఠమున నోర్తు
తే. కటకములు హస్తసరము లంగదము లంగు
ళీయకములును బాహువల్లికల వ్రేళ్లి
నిలిపి తాటంకనాసామణుల సమర్చి
చొనిపె సీమంతవీథిఁ జేర్చుక్క- యోర్తు. 128

టీ. ఆతివయోర్తు=మతియొక దేవకన్యక, యావకద్రవమునన్=లత్తుక నీటిచేత, అరుణ=మును జే యొత్తుసైయున్న, 'నఖపఙ్క్తు-లు=గోళ్లిచాల్లు, అభ్యక్తములసేసెన్=తడిపెను, ఒకర్తు=మతియొకయంగన, నయకల=నాణెములగల, వ్రేళ్లిన్=పాదాంగుళులయందు, మట్టియలును, పిల్లాండ్లు, ఇడి, పైన్=మీఁదను, పాయపట్టము=పాదభూషణవిశేషమును, (పాగడము లనఁబచ్చును), పెట్టెన్ = ఊనిచెను, నెటిక వెట్టి=కుచ్చిళ్లుపట్టి, పసిండినీటివాఁతచెఱంగు = బంగారు సరిగచేతఁ జిత్రించియున్న చెఱఁగుగల, వెలిపట్టు=తెల్లపట్టుచీర, రహిన్=పొలుపుగాను, వెలఁదియోర్తు=మతియొక్క-కాంత, కట్టెను, ఓర్తు=మతియొక్క-పొలఁతుక, కటిసీమన్=పిఱుందుమీఁద, కనకమేఖలన్=బంగారుగంటలయొడ్డాణమును, చేర్చి=అలంకరించి, కంఠమునన్, తారహారములు=ముత్తెపుఁబేరులు, కీలించెన్=ఊనిచెను, ఓర్తు = మతియొక్క-త, కటకములు = కంకణములు, హస్తసరములు = చేసరపణులు, అంగదములు=భుజకీర్తులును, అంగుళీయకంబులు = ఉంగరములును, బాహువల్లికలవ్రేళ్లిన్=వరుసగా బాహులతలయందును, వ్రేళ్లియందును, నిలిపి, తాటంకనాసామణులన్ = కమ్మలు ముక్కరము లెత్తును, అమర్చి = పొసఁగించి, సీమంతవీథిన్ = పాపటత్రోవయందు, చేర్చుక్క- = ముక్తాభూషణమును, చొనిపెన్ =ఊనిచెను.

క. కలికి తెలిగన్నుఁగవఁ గ
జ్జలరేఖలు దీర్చి మేన ♦ సారంగమదం
బలఁది లలామక మిడి చెం
గలువలు క్రొవ్వెదకు వేఱొఁకర్తు ఘటించెన్. 129

టీ. కలికి=ఆ పెండ్లికూఁతుయొక్క-, తెలిగన్నుఁగవన్ = ధవళాక్షీద్వంద్వమందు, కజ్జలరేఖలు=కాటుకరేఖలు, తీర్చి=దిద్ది, మేనన్=శరీరమంగు, సారంగమదంబు=కస్తూరి, అలఁది=పూసి, లలామకము=చేర్చుక్క-, (బొట్టుమీఁద శిరమున నుంచుకొనెడు భూషణమైనదాని, 'ప్రభ్రష్టకం శిఖాలంబి పురోస్యస్తంలలామక'

అనియువరము.), ఇడి=శుంచి, వేఱొకర్తు=మఱియొక నాతి, క్రొవ్వెదకున్=క్రొమ్ము డికి, చెంగలువలు=ఎఱ్ఱగలువపువ్వులు, ఘటించెన్=కూర్చెను.

వ. ఇట్లలంకృత యైయుండ లగ్నం బాసన్నంబయ్యె నని విన్నవించుట యుఁ బన్నగశయనుండు మార్తండ మండలంబులు పండ్రెండును దివియలై వెలుంగఁ దారకలగుంపు జగజంపుగా శతపత్రశత్రుం డాతపత్రత యంగీకరింప సింధుపతి సౌగంధికదళోపహారసహితం బుగా విపణిఁ గలయంపిఁ జిలికింపఁ బ్రకృతికాంత క్రంత సురకాం తలం గూడుకొని నంతరింప వాతవహుం డగరుధూపంబు రేఁపఁ బర్జన్యుం డుల్లెడయిడఁ బ్రాచీనపాతరిబులు పాతకౌఘుంబు లయి బిరుదప్రబంధంబులు పఠియింప విధినందన ననందనాదులు సంగీత మాంగల్యంబున నంతరంగంబున కింపొనంగ విహంగపుంగవుండు మత్తమాతంగంబై ఖచితమణికిల్యాణం బగు పల్యాణం బంగీకరింప నప్రాకృతవైభవంబునం జని పరమసంభ్రమంబున భాగవతవతంసంబు భక్తికలితబహుప్రణామపూర్వకంబుగా నెదుర్కొన నెక్కిరింతడిగ్గి విష్వక్సేను కరం బవలంబించి కతిపయాంతరంబులం జంచలాశ్వులు గడుగు నడుగుల జలంబులకుం బయిపయిం బడి గీర్వాణ సిద్ధసం ఘంబు లహంపూర్విక నుర్వి నిర్వారిగా నూర్చికొని ప్రాశింపఁ బ్రవే శించి తదీయ సిద్ధిష్టం బగు జాంబూనదపీఠంబున నుపవిష్టుండై యతం డు వెండియు బంగారుభృంగారుకంబులఁ గనకభాజననిష్టప్తంబు లగు కుశేశయ పేశల పదకినలయంబులు గడిగి పొడశోపచారసహితం బును సపరిష్క్రియంబు నగు మధుపర్కంబు నొసంగం గొని య య్యాళ్వారు దేవేరియుం దానును ధారవోయ నాకన్యకారత్నం బుఁ బరిగ్రహించె ననంతరంబ. 130

టీ. ఇట్లు=ఈప్రకారము, అలంకృతయైయుండక్ = అలంకరింపఁబడినదై యుండఁగా, లగ్నంబు=వివాహముహూర్తము, ఆసన్నంబయ్యెనని=సమీపించెనని, విన్నవించుటయుక్ = విన్నపముసేయఁగానే, పన్నగశయనుండు = శేషశాయియగు రంగనాథుఁడు, మార్తండమండలంబులుపండ్రెండును=ద్వాదశాదిత్యమండలంబులు, దివియలై వెలుంగక్ =దివ్వటీలయి వెలుఁగఁగా, తారకలగుంపు=నక్షత్రసమూహము, జగజంపుగాక్ = కుచ్చులుకోఁగా (గొడుగుచుట్టునుండునవి), శతపత్రశత్రుండు= కమలవైరియైనచంద్రుఁడు, ఆతపత్రతయంగీకరింపక్ = ఛత్రముగాఁగా, సింధుపతి=

సముద్రుండు, సొగంధికదళోపహారసహితంబుగాఁ = ఎఱ్ఱగలువ
తోఁగూడ, విపణిఁ=అంగడివీథియందు, కలయంపిఁ = కల్లాపిని, ఁ
చల్లింపఁగా, ప్రకృతికాంత=మాయయనుసాతి, సురకాంతలంగూడుకొని =
స్త్రీలంగలిసికొని, క్రాంత=సమీపప్రదేశము, సంతరింపఁ=సవరణపఱుపఁగా,
ఏహుండు=అగ్నిదేవుడు, ఆగరుధూపంబు, రేపఁ=ఎగయింపఁగా, పర్జన్యుండు=
వర్షదేవుడు, ఉల్లెడయించఁ = ఉల్లాభముఁబట్టఁగా, ప్రాచీనపాఠంబులు = ప్రాఁ
జమువులు, (వేదములనుట), పాఠకాఘంబులై=ఎందిమాగధసంఘములై, బిరుదప్రబం
ధంబులు=బిరుదుఁగైవారములు, పఠింపఁ=చదువఁగా, విధినందన=నారదుండు, సనం
దన=సనందనుండు, ఆదులు=మొదలగువారు, సంగీతమాంగల్యంబునఁ=సంగీతమం
గళత్వముచేత, ఆంతరంగంబునకుఁ=మనస్సునకు, ఇంపొసంగఁ=మాధుర్యమొన
ర్పఁగా, వివాంగపుంగవుండు=గరుత్మంతుఁడు, మత్తమాతంగంబై=మదపుటేనుఁగై,
ఖచిత=కూర్పఁబడిన, మణి=రత్నములును, కల్యాణంబగు=బంగారుగలిగినట్టి, 'వసు
చంద్రంచార్జునంచ కల్యాణంభూరిశైరిక్'మ్మని నిఘంటువు. పల్యాణంబు=పల్లమును,
(చొడోలనుట) అంగీకరింపఁ=ఎహింపఁగా, ఆప్రాకృత=లోకవిలక్షణమైన, వైభ
వంబునఁ=సంపదచేత, చని=వేఁచేసి, పరమసంభ్రమంబునఁ=పరమానందముచేత,
భాగవతవత్సంబు=భాగవతోత్తముఁడగు భట్టనాథుఁడు, భక్తి=భక్తితోడ, కలిత=
కూడుకొన్న, బహుప్రణామపూర్వకంబుగాఁ=అనేకనమస్కారపూర్వముగా, ఎదు
రొఁకొనఁ = ఎదురుకొలుపుకురాఁగా, ఎక్కిరింతడిగ్గి = వాహనమునుదిగి, విష్వక్సేను
కరంబవలంబించి=విష్వక్సేనుని కైదండ గ్రహించి, కథ్యాంతరంబులఁ=ద్వారాంత
రాళములయందు, చంచలాక్షులు = సువాసినులు, కడుగు = ప్రక్షాళనము చేసెడు,
ఆడుగుల = శ్రీపాదములయొక్క, జలంబులకుఁ = తీర్థములకు, పయిపయింబడి=
మీఁదమీఁదఁబడి, గీర్వాణ = వేల్పులయొక్క, సంఘంబులు = గుంపులు, ఆహం
పూర్వికఁ = ఓహరి పాహరిచేత, ఊర్వి=భూమి, నిర్వారిగాఁ=నిర్జలమగునట్లుగా,
ఊర్చికొని = దూఁటుకొని, ప్రాశింపఁ = పానముసేయఁగా, ప్రవేశించి=చొచ్చి,
తదీయ = ఆభట్టనాథసంబంధులచేత, నిర్దిష్టంబగు = నిర్ణయింపఁబడిన, జాంబూనద
పీఠంబునఁ = బంగరుపీఁటయందు, ఉపవిష్టుండై = కూరుచున్నవాఁడై, ఆతండు,
వెండియుఁ = మరల, బంగారుభృంగారుకంబులఁ = బంగరుగిండ్లచేత, కనకభా
జన=పసిఁడిపళ్లెరంబునఁద, నిక్షిప్తంబులగు = ఉంపఁబడిన, కుశేశయ = తామర
పూలవలెనే, పేశల=మృదువులైన, పవకిసలయంబులు=ఆడుగుఁజిగురులు, కడిగి=ప్ర
క్షాళనముఁజేసి, పాడశోపచారసహితంబును = ఆవాహనాసనపాద్యార్ఘ్యాచమనీయ
స్నానవస్త్రయజ్ఞోపవీత గంధపుష్పధూపదీపనైవేద్యతాంబూలోత్తర నీరాజన మంత్ర
పుష్పకములగు షాడశోపచారములతోఁ గూడినట్టిదియు, సంపి[illegible]

మైనట్టి, మధుపర్కంబున్=గుడయుక్తదధిని, ఒసంగన్=సమర్పింపఁ
గ్రహించి, ఆయ్యాళ్వారు=అభట్టనాథుఁడు, దేవేరియున్=ధర్మపత్ని
నును, ధారవోయన్=ధారాదత్తముసేయఁగా, ఆకన్యకారత్నంబున్ = అ
న్యరత్నమగు నాముక్తమాల్యదను, 'పరిగ్రహించెన్ = పాణిగ్రహణముసేసెను,
అనంతరంబు=పదంపడి.

మ. కలధౌతద్రవ చిత్రము ల్మెఱయ ముక్తాస్యూత మా మేచకాం
చలపుం బెందెఱ వారి లగ్నము సమాసన్నంబుగా వేల్పుబె
ద్దలు వంపఁ గుడ జీరకంబులు సముద్యత్ప్రేమ ననోన్య మం
జులహస్తంబుల నుంచి రర్థి గనుమించు ల్చిట్టుము ట్టాడఁగన్.

టీ. కలధౌతద్రవ = బంగారునీటిచేతనైన, 'కలధౌతంరాజ్యహేమ్నో' అని
నిఘంటువు. చిత్రముల్=వింతపనులు, మెఱయఁగ=ప్రకాశింపఁగా, ముక్తా=ముత్తే
ములతోడ, స్యూతమా=కూర్పఁబడిన, మేచక=నల్లనగు, అంచలపు = అంచుయొగల,
పెందెఱ=పెద్దతెఱచుపటి, వారి=పట్టి, లగ్నము=ముహూర్తము, సమాసన్నంబు
గాఁ=మిసులడగ్గఱఁగా, వేల్పుఁబెద్దలు=బ్రహ్మాదిసురశ్రేష్ఠులు, వంపఁ=క్రిందికొన
ఁచియుండఁగా, గుడజీరకంబులు=బీలకట్టబెల్లములు, సముద్యత్ప్రేమఁ=అగ్గలం
పుఁబ్రేముడిచేత, అర్థిఁ=అసక్తిచేత, కనుమించుల్=నేత్రతారకతళ్కములు, చిట్టుముట్టా
డఁగన్=సందడింపఁగా, అనోన్య=ఒండొరులయొక్క, మంజుల=సుందరమగు,
హస్తంబులఁ=కరములయందు, ఉంచిరి=ఉనిచిరి.

చ. మఱి వసమాలి చూడమున మానిని ముత్తెపుఁబ్రాలు వోయుచో
మెఱయుఁ దదంగళీకిసల మేళనఁ జక్రి చెమర్పఁ రాలి మై
నతిముతి ఘర్మబిందువులు నమ్మణులు నొగులందునుండి డా
ల్గిటిగొన జాఱు ధారలబలె న్వడగండ్లబలె న్గనుంగొనన్. 134

టీ. మఱి=పిమ్మట, మానిని=అపెండ్లికూఁతురు, వనమాలిచూడమునఁ=స్వా
మి శిరమందు, ముత్తెపుఁబ్రాలువోయుచోఁ=ముత్తెములతలఁబ్రాలుపోయునప్పుడు,
తదంగళీకిసల - తత్=అయ్యమయొక్క, అంగళీకిసల = చిగుళ్లవంటి వ్రేళ్లియొక్క,
మేళనఁ=కూడుకొనుటచేత, చక్రి=స్వామి, చెమర్పఁ = చెమరింపఁగా, రాలి=
స్రవించి, మైఁ=స్వామి శరీరమందు, ఆతిముతి = తఱుచైన, ఘర్మబిందువులుఁ=
చెమ్మటచినుకులును, అమ్మణులఁ=అముత్తెములును, మొగులందునుండి=మేఘముల
లోనుండి, డాల్గిటిగొనఁ=కొంతి వ్యాపించుచుండఁగా, జాఱు = స్రవించుచున్న,
ధారలబలెఁ=వర్షధారలవలెను, ఐడగండ్లబలెఁ = కరకములవలెను, కనుంగొనఁ=
[illegible]=ప్రకాశించును.

తా. స్వామి శరీరము నీలమేఘమువలె నున్నదనియుఁ జెమర్చి చెమటచిను కులు రాలఁగా నవి వానచినుకులవలెను దలఁబ్రాలమొత్తెములు పడగండ్లవలె నున్న యనియును భావము

తే. ఇంతి దోయిట నేసఁబ్రా । లెత్తుచోట
గుబ్బపాలిండ్లక్రేవ గ్రక్కున మురారి
గన్నువేయుటఁ గని లజ్జఁగదుర బాహు
లెత్తక కరాగ్రములన పై । కెగరఁజల్లె. 133

టీ. ఇంతి=అనాఁది, దోయిట=అంజలిచేత, నేసఁబ్రాలు=తలఁబ్రాలు, ఎత్తు చోట=ఎత్తునప్పుడు, మురారి=రంగనాథుఁడు, గుబ్బపాలిండ్లక్రేవన్=ఉదుటుగఁ గుచములదిక్కున, గ్రక్కునన్=శీఘ్రముగా, కన్నువేయుట=కన్నువేసిచూచుట ను, కని=తానుఁజూచి, లజ్జగదురక=సిగ్గొలయుఁగా, బాహులెత్తక=చేతులుపైకెత్తక కరాగ్రములన=కొనచేతులనే, పైకిన్=స్వామిపైకి, ఎగరఁజల్లెన్.

క. గళమునఁ గట్టెను హరి మం
గళసూత్రము పులక లతివ । గాత్రముఁ బొదువ
న్నెలఁతయుఁ బతియును గర
ములఁ । జన్యోన్యంబుఁ. 134

టీ. హరి, ఆతివగాత్రముఁ=అయింతనెమ్మోమిని, పులకలు=రోమాంచములు పొదువఁ=న్యాపింపఁగా, గళమునఁ=కంఠమందు, మంగళసూత్రముఁగట్టెను, నెల తయుఁ=పతియును, అన్యోన్యంబుఁ=ఒండొరులకు, కంకణంబులు=ప్రతిసరములు కరములఁ=హస్తములయందును, అలవతిచిరి=అమర్చిరి.

సీ. లలనచే నిష్ఠతో । లాజలు వేల్పించి,
శార్జి మెట్టించెను । సప్తపదులు
తెఱవఁ గూడి యరుంధ । తీదర్శనముఁ జేసె,
బ్రహ్మరుద్రాది గీ । ర్వాణకోటి
యర్పించు నుడుగర । లనుకంపఁ గైకొని,
యనిచెఁ బ్రసాదభా । జనులఁ జేసి
* యాత్మపట్టణమున । కతివఁ దోడ్కొని విజ,
యంబు సేసెను మహో । ర్వ మెప్ప

* నతివై భిఒంబున నాత్మపట్టణమున, కతివఁ దోడ్కొ. ని విజ

తే. సహ్యకన్యాతటోద్యాన ♦ చందనద్రు
కుంజముల నీలకుంతలఁ ♦ గు స్తరించి
కంతుసామ్రాజ్య మేలించి ♦ కరుణఁ జిత్త
మొలయ జగములఁ బాలించు ♦ చున్నవాఁడు. 135

టీ. లలనచేన్=అయింతచేత, నిష్ఠతోన్, లాజలుచేర్పించి=లాజహోమముఁ జేయించి, కార్జి=స్వామి, సప్తపదులు, మెట్టించెను=త్రొక్కించెను, తెఱపన్, కూడి, ఆరుంధతీదర్శనముఁజేసె, బ్రహ్మరుద్రాదిగీర్వాణకోటి, అర్పించు = సమర్పించునట్టి, ఉడుగరలు=బహుమానములను, అనుకంపన్=కృపచేత, కైకొని, ప్రసాదభాజనులఁజేసి=అనుగ్రహపాత్రులనుజేసి, అనిచెన్=పంపెను, ఆత్మపట్టణమునకున్=శ్రీరంగమునకు, అతిపదోడ్కొని=చూడికుడుత్తనాచ్చియారునుదోడుకొని, మహాహర్షమొప్పన్, విజయంబుసేసెను=వేంచేసెను, సవ్యకన్యా=కావేరీనదియొక్క, తట=దరులయందలి, ఉద్యాన=శృంగారవనములందలి, చందనద్రు=శ్రీగంధవృక్షముల యొక్క, కుంజములన్=పొదరిండ్లయందు, నీలకుంతలన్=అముక్తమాల్యదను, కుస్తరించి=లాలించి, కంతుసామ్రాజ్యము=రతిపతిసామ్రాజ్యమును, ఏలించి=పరిపాలింపఁజేసి, (సురతక్రీడకుఁ బ్రవేశింపఁజేసినాఁడనుట), చిత్తము, కరుణన్ = దయచేతను, ఒలయన్=నిండఁగా, జగములన్=లోకములను, పాలించుచున్నవాఁడు=ఏలుచున్నవాఁడు.

ఉ. స్కందసరస్తటీరమణ ♦ కందర చందన కుందవాటికా
మందసమీరలోల వన♦మాలిక నిర్మలదివ్యవిగ్రహా
స్పందివిభాధరీకృత న♦భస్స్ఫుటకాళిక వల్లవాంగనా
బృందమనోభిమాన ధృతి ♦ భేదన పేశల వంశవాదనా. 136

టీ. స్కందసరఃస్వామిపుష్కరిణియొక్క, తటీ=దరియందలి, రమణ=మనోహరమగు, కందర=గుహలయందలియు, 'దరీతుకందరోవాస్త్రీ' అని యమరము. చందన=వారిచందనవృక్షములయొక్క, కుంద=మొల్లలయొక్క, వాటికా=శ్రేణులయందలియు, మందసమీర=మందమారుతముచేత, లోల=కదలుచున్న, వనమాలిక=తులసీపనమాల గలిగినవాఁడా, నిర్మల=స్వచ్ఛమైన, దివ్య=శరీరముయొక్క, విగ్రహ=ఆకారముయొక్క, స్పందివిభా=కొంతిచేత, ధరీకృత=క్రియుచేయఁబడిన, నభస్=ఆకాశముయొక్క, స్ఫుట=వ్యక్తమైన, కాళిక=నలుపుగలవాఁడా, వల్లవాంగనా=గోపికలయొక్క, బృంద=గుంపుయొక్క, మనస్=మనస్సులయందలి, అభిమాన=ఈఁబులువు
ధారలబ[illegible]=భేదించెడివాఁడా, పేశల=మృదువైన, వంశ=

పిల్లఁగోవియొక్క, వాదనా=వాయించుటగలవాఁడా. (ఈపద్యమునందు స్కంద పదము మొదలుగాఁ గాలికపదమువఱకు కొక్కసమాసముగాను, బిదప పెల్లవాంగవా శబ్దము మొదలుగాఁ దుదవఱకు కొక్కసమాసముగాను గొందఱు సెప్పుదురు.)

క. అగిధారాఖండిత మరు
దరిసంఘ విహంగవాహనా యుదరమహాం
బురుహ పుటభరిత మధుశం
బర భర జలమానుపాయమానద్రుహిణా. 137

టీ. ఆరి=చక్రమయొక్క, ధారా=అంచులచేత, ఖండిత = త్రుంపఁబడిన, మరుదరిసంఘ=రాక్షస సమూహములవాఁడా, వినంగవాహనా=గరుడవాహనా, ఉదర=నాభియందలి, మహాంబురుహ=పెద్దామరయొక్క, పుట=దొప్పయందు, భరిత=నిండింపఁబడిన, మధు=మకరందమనియెడు, శంబర=ఉదకమయొక్క, భర=అతిశయమందు, జలమానుపాయమాన=నీరుపానము లెనున్న, ద్రుహిణా=బ్రహ్మగల వాఁడా.

స్రగ్విణి. వాలినిర్భేదనా ! వారిజాతేక్షణా
శైలకన్యాస్తుతా ! శార్ఙ్గచంచద్భుజా
ఫాలదృక్పద్మభూ ! పాకభేదిస్ఫుర
న్మౌళిమాణిక్యరు ! జ్మండితాంఘ్రిద్వయా. 138

టీ. వాలినిర్భేదనా=వాలినిసంహరించినవాఁడా, వారిజేక్షణా=తామరవంటి కన్నులుగలవాఁడా, శైలకన్యాస్తుతా = పార్వతీదేవిచేస్తుతింపఁబడువాఁడా, శార్ఙ్గ చంచద్భుజా - చంచత్=కదలుచున్న, శార్ఙ్గ=ధనుస్సును, భుజా=భుజములుగలవాఁ డా, ఫాల...ద్వయా - ఫాలదృక్=శివునియొక్కయు, పద్మభూ=బ్రహ్మయొ క్కయు, పాకభేది=ఇంద్రునియొక్కయు, స్ఫురత్=ఒప్పుచున్న, మౌళి=కిరీటము లయందలి, మాణిక్య=రత్నములయొక్క, రుక్=కాంతిచేత, మండిత=అలంకరింపఁ బడిన, అంఘ్రిద్వయా=అడుగులు గలవాఁడా, అని సంబోధనము.

మ. ఇది సింహాచలదంభకేసరిపదా ! భీష్మార్చనా పుణ్యాల
బ్ధ దురుట్టంకణపట్టునూరివిజయ ! స్తంభోపలోట్టంకితాం
క దృఢాప్తాశ్వరకృష్ణరాయ ధరణీ ! శాంతాత్మదాముక్తమా
ల్యద నాశ్వాసవరంబు నాఱవది హృ ! ద్యంబై మహిం బొల్పగున్.

టీ. ఇది, సింహాచల=సింహాచలమందలి, దంభకేసరి=నృసింహస్వామియొక్క, [illegible]

బడిన, దుర్భట్టంకణ=ఉట్టంకింపశక్యముగాని, (ఎన్నరానివనుట.), పొట్టునూరి, విజయస్తంభ=విజయస్తంభమయొక్క, ఉపల=శిలయందు, ఉట్టంకిత=చెక్కఁబడినట్టి, అంక=సఱుతుచేత,దృఢ=దిట్టములైన,అష్టాక్షర=ఎనిమిదియక్షరములుగల,కృష్ణరాయధరణీకాంత=కృష్ణరాయధరణీకాంతుఁడను, అస్మదాముక్తమాల్యదక=నాయాముక్తమాల్యదయందు, ఆశ్వాసపరంబు,అఱసెదియుక, హృద్యంబై,మహిక=భూమియందు, పొల్పగుక=ప్రకాశించును.

గద్యము. ఇది శ్రీదక్షిణామూర్తిమంత్రోపాసనా సమాసాదితాఖండసాహితీ ధురీణుండు నాత్రేయగోత్రపవిత్రుండును వావిళ్లవంశపయోరాశి రాకాసుధాకరుండును నగు రామస్వామిశాస్త్రిచేత నానేక పూర్వవ్యాఖ్యానాభిప్రాయంబులఁ బర్యాలోచించి రచియింపఁబడిన రుచిసమాఖ్యానం బగు నాముక్తమాల్యదా వ్యాఖ్యానంబునందు సర్వంబును పఠ్ఠాశ్వాసము.

ఆముక్తమాల్యద, నవ్యాఖ్యానము

సమాప్తము

కొన్ని పుస్తకములలో దాసరి యడుగఁగా నతనితో బ్రహ్మరాక్షసుఁడు తన వృత్తాంతము చెప్పఁదొడంగునంతవఱకు నాఱవయాశ్వాసము సమాప్తముగాను, తక్కిన పద్యము లేడవ యాశ్వాసముగా నున్నది. అయినను, బూర్వవ్యాఖ్యాత లెవరు నాయాశ్వాసాంతపద్యముల కర్థము వ్రాయమిం జేసియు, అవి శబ్దదోషములును, యతిదోషములును, కలవియగుటంజేసియు, నీగ్రంథ మాత్రాశ్వాసములే యనిస్పష్టముగాఁ దెలియవచ్చుచున్నది కనుక నారీతిసే ముద్రింపఁబడియె. అయినను, ఆపద్యముల నిట్టిఁ బొందుపఱుచు చున్నారము.

(583 పుటచూడుఁడు).

* *

మ. అజ చౌర్యాపహృతాత్మ తార సముదా॰ యాభీరకాంతామణీ
వ్రజగోరాజిమనఃప్రమోదకర త॰ద్వత్సాప్తరూపానురూ
ప జని ప్రాభవ ప్రాభవోదరకన॰ద్బాణాగ్నివృత్తి ప్రకో
ప జలాసార సరోజ బాంధవ శశి॰ప్రాంచ ద్విశాలాంబకా!

ఉత్సాహ. నలముఖాది చక్రవర్తి॰నాధనవసమర్పితా
త్యలఘుమకుట ముఖ్యహార్ద్య॰పాయనాయనావిరా
జిల సురారిహారణ నిజవ॰శీకృతాఖిలాండ ని
ర్మలగుణా! యమేయరూప॰రంజితార్యపోషణా!

మ. ఇది నై రావనయామనామనిధవా॰హీనాభ్రచుంబిస్ఫుర
ద్విగితాభీల మణిగృహాళి దళనో॰ద్వేలోగ్రహ స్తివ్రజో
న్మదనీకాగ్రగకృష్ణరాయమహిభృ॰త్సంజ్ఞస్మదాముక్తమా
ల్యద నాశ్వాసవరేణ్య మాఱవది హృ॰ద్యంబైన పద్యంబులక్

* (ఇచ్చటనుండి సప్తమాశ్వాసము ప్రారంభము.)

క. శ్రీమదుమాసురుభాంగక
సామజహర నక్రదళన ॰ చక్రసదాళీ
హేమంకర చరణాంబుజ
హేమోజ్జ్వలవాస! వేంక॰టాచల రమణా!

వ. అవధరింపు మప్పొలసుదిండి దుఃఖార్తుండై యిట్లనియె.

చెన్నపురి : వావిళ్ళ. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
ఆదిసరస్వతీనిలయ ముద్రాక్షరశాలయందు ముద్రితము—1914.

తప్పొప్పులపట్టిక.

సంఖ్య.	తప్పు.	ఒప్పు.
5	వృజిని	వృజిన
9	వికారమునకు	నికారమునకు
16	భాషలలోనను	భాషలలోను
24	గాచిం	గాంచి
27	తరువాతనో	తరువాతనే
39	ధనస్సు	ధనుస్సు
45	ఆొండియందు	ఆొంటియందు
,,	ఉద్యానంబు	ఉద్యానంపు
46	ప్రశస్తము	ప్రసిద్ధము
52	తెలియఁజేయుచు	తెలియఁజేయు
57	తమలపాకు	తమలపాకు
65	గుప్తమన్వేషపతి	గుప్తమన్వేషతి
,,	శేషిత్వసంబంధము	భృత్యత్వసంబంధము
,,	శేషసంబంధము	స్వామిత్వసంబంధము
71	హేలాక	హేవాక
72	పాదవిక్షేపకము	పాదవిక్షేపము
,,	లయజం	మలయజం
75	తంకంబు	పంకంబు
84	పురిననుభవతకు	పురిననుభవముకు
90	గట్టుక	గట్టక
96	మర్మముచేతనే	ధర్మముచేతనే
99	భేదించెడురవి	భేదించెడునవి
102	నరవాల	వరవాల
105	షడ్భాపలను	షడ్భాధలను
109	పొడిగెను	పొడుగాయెను

పుటసంఖ్య.	తప్పు.	ఒప్పు.
109	నుండును	నుండెను
110	యెత్తినదో	యెత్తినవో
112	పాతశ్వేళల	ప్రాతశ్వేళల
115	వాచార	నాచార
124	పాడవెన	పాడవైన
127	నిల్పి	నిల్చి
139	వృధ్యాజీవో	స్నిధ్యాజీవో
146	నిత్యత్వ	తృణికత్వ
148	కాపోవుటకు	కాకపోవుటకు
149	వాసశ్శరణం	నివాసశ్శరణం
161		కోపమై ట్లనన్=కోపముసైనను
80 వ పద్యము టీక		గోపమై ట్లనన్=బాణముసైనను
169	కిణ్వవాక్యములు	కండువాక్యములు
177	ఆసపడుచుగు	ఆసపడుచుఁ
178	సత్త్వమతియు	స్వత్త్వమతియు
190	త్రిభావనస్వరూప	త్రిభావనాస్వరూప
192	పశుపతిన్	పశుతతిన్
196	జంఘరమణీయు	జంఘామనోజ్ఞు
197	మకరాంగములు	మకరాంకములు
198	సెప్పితివింక	సెప్పితినింక
207	సుసంగంబు	సుసంగతంబు
208	ఊన్నయందోళికను	ఊన్నయాందోళికను
,,	వాదమేమాయన్	వాదమేమాయెన్
209	రాజాకుమారులు	రాజకుమారులు
213	దివ్యమంగళము	దివ్యమంగళవిగ్రహము
220	యడవగు	యడగు
230	తిరువలికొ్కలల	తిరువళికొ్కలల
231	విధవిధకేదారంబులు	నవీనసవిధకేదారంబులన్
,,	పరిధట్టంబు	పరియట్టంబు
237	మిండమితండంబును	మిండతిండంబును
248	ఏకభక్తము	ఏకభుక్తము

పుటసంఖ్య.	తప్పు.	ఒప్పు.
250	వారంతయును	వారందరును
255	కలవాడయ్యును	కలవాడనయ్యును
269	కొమార్తలకు	కొమార్తెలకు
,,	నెమిట్లు	నెమట్లు
280	దేశే	వేశే
285	పాత్రములు	పాత్రము
298	యురంబున	యుదరంబున
290	పురులు	పురుషులు
291	పంచబాబములు	పంచబాణములు
293	ముక్కురల	ముక్కరల
295	బిసకంఠిక	బిసకంఠికా
302	గ్రామశీలకున్	గ్రామశ్రీలకున్
,,	బుద్ధో	బొద్ధే
308	నివర్తి	నివృత్తి
,,	గొప్పనైన	గొప్పనైన
307	జూగుప్సనే	జుగుప్సనే
311	మరాళి	మరాళ
312	గుడమ	గుడమట్లు
313	లోఅనన్	లోయనన్
314	పంకేరుహాంబునన్	పంకేరుహాంబులన్
318	కత్కశత	కర్కశత
320	జంఘుల	జంఘుల
333	ఆభ్యంగనము	అభ్యంగము
338	ముండ్లముస్తె	ముండ్లయుస్తె
343	కెలవారు	కెల్లవారు
345	శీలస్వభావే	శీలంస్వభావే
348	సంస్థాము	సంస్థానము
350.	ప్రష్టసృష్టికి	ప్రష్టృసృష్టికి
351	పుడమి తోడు	పుడమివేల్పు
352	స్వనోదదరా	స్వనోద్యద్దురా
353	పునరుక్తరిత	పునరుత్తరిత

పుటసంఖ్య.	తప్పు.	ఒప్పు.
388	ఒప్పున్	ఒప్పన్
394	దజాతికిన్	దజ్జాతికిన్
395	వ్యాజోక్తి	వ్యాజోక్తి
407	దదవతా నురా మేయ	దదవతారాను మేయ
409	దీర్ఘాంతరము	దీర్ఘాంతము
430	దీపికారోహణము	దీపికారోపణము
434	ఆరోహ్యమాణ	ఆరోహ్యమాణ
439	మంత్రోచ్చారణముతో	మంత్రముయొక్క ఉచ్చారణముతో
446	కొలజ్ఞపత్ర	కొలజ్ఞప్తి
451	గెల్తమని	గెల్తుమని
470	వలయు	ఎలయ
478	బాణమునకు	బాణమున్
480	శీప్రతి	శ్రీపతి
,,	శియఃపతి	శ్రియఃపతి
,,	లాపిని	ఆలాపిని
,,	గళంబులు	గళంబును
494	ఘాటీ	ఘాట
,,	ఆత్థ	ఊత్థ
495	లిపిన్	లిపి
515	గదార్తి	గతార్తి
528	మహాసన	మహానస
529	తపస్సులే	తపస్వులే
530	తోపడకనే	తోపకడనే
538	అనిమానము	అవమానము
547	తీరముచేత	తీర్థముచేత
548	పవిత్ర	లవిత్ర
550	మరలపుణ్యమును	మాటిమాటికి
,,	సంబంధినులగు	సంబంధములగు
558	క్షేత్రపత్రములు	పత్రములు
561	ఱరముబండియున్న	ఱరముంబడియున్న
565	భూపమయము	భూతమయము

ఆంధ్రగ్రంథములు.

శ్రీమదాంధ్రభారతము.

(పద్యకావ్యము.)

వ్రాతప్రతుల సహాయమున సుప్రసిద్ధులగు పండితులు చిరకాలమునుండి సంపూర్ణ పరిశ్రమముతో బరిశుద్ధపరిచియున్నారు. భారతముద్రణ పూర్తికాఁగానే ఎట్టాప్రెగ్గడ వారివంశమును ముద్రించెదము. కొద్దిప్రతులే ప్రకటింపఁబడును కావున నలయువారు త్వరలోనే మాకు తెలియఁజేయవలెను. ఆది, సభా, విరాట, ఉద్యోగ, శాంతి, అనుశాసనిక పర్వములు విడిగా దొరకును. గ్రంథము వాల్యములుగా మంచికాలికోబైండు చేయఁబడి, మేలుకాగితములపై స్ఫుటముగ అచ్చొత్తింపఁబడుచున్నది.

	ప్రతి 1-కి రూ. అ.
ఆది సభాపర్వములుగల సంపుటము ...	1 12
అరణ్యపర్వముగల సంపుటము ...	1 12
విరాటోద్యోగపర్వములుగల సంపుటము ...	1 12
ఆదిపంచకము, ఒకటే సంపుటము ...	5 0

తక్కినపర్వములు అచ్చగుచున్నవి.

ఉత్తరరామాయణము, కఁకంటె. పాపరాజకృతము, చక్కనికూర్పు.	1 8
భాస్కరరామాయణము, చక్కనిప్రతి ...	2 8
రంగనాథరామాయణము ,, ...	2 8
మొల్లరామాయణము ,, ...	0 8
అచ్చతెనుఁగురామాయణము ,, ...	1 4
ఆంధ్రభాగవతము, సాధారణప్రతి ...	3 0
,, మేలుప్రతి ...	4 0
,, 2 సంపుటములు ...	4 12
మనుచరిత్ర, సటీక, చిన్నసైజు ...	1 8
వసుచరిత్ర, సటీక ...	2 8
ఆముక్తమాల్యద, సటీక ...	3 0
కృష్ణరాయవిజయము, చక్కనిప్రతి ...	0 8
ప్రభావతీప్రద్యుమ్నము ,, ...	0 8
కళాపూర్ణోదయము ,, ...	1 8
రాఘవపాండవీయము, సటీక ,, ...	1 8

		ప్రతి 1-కి రు.
శృంగారనైషధము	చక్కనిప్రతి	... 0
నరసభూపాలీయము	,,	... 0
విజయవిలాసము	,,	... 0
సారంగధరచరిత్ర	,,	... 0
బిల్హణీయము	,,	... 0
వైజయంతీవిలాసము	,,	... 0
రంగారాయచరిత్ర	,,	... 0
రామాభ్యుదయము	,,	... 1
నీలాసుందరీపరిణయము	,,	... 0
రసికజనమనోభిరామము	,,	... 0
రుక్మిణీపరిణయము	,,	... 0
రాజశేఖరవిలాసము	,,	... 0
పారిజాతాపహరణము	,,	... 0
హరిశ్చంద్రోపాఖ్యానము	,,	... 0
అనిరుద్ధచరిత్ర	,,	... 0
విక్రమార్కచరిత్ర	,,	... 1
వేంకటాచలమాహాత్మ్యము	,,	... 0
పంచతంత్రము; నారాయణకవి	,,	... 0
జైమినిభారతము	,,	... 4
ఉత్తరహరివంశము	,,	... 1
వేమనపద్యములు	,,	.. 0
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకా సహిత క్రమణికా సహితము.		
అప్పకవీయము	...	
సులక్షణసారము	...	
ఆంధ్రభాషార్ణవము	...	0
శ్రీసురజాడ. శ్రీరామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు	...	2
శబ్దార్థచంద్రిక, అకారాది నిఘంటువు	...	2

ఇవి మొదలుగాగల సంస్కృతాంధ్ర గ్రంథములు అనేకము మాయొద్ద దొరకును.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
192, ఎస్ప్లనేడ్, చెన్నపురి.